
మహాభారతం


విచారణ

ఆంధ్ర మహాభారత సంశోధిత ముద్రణము-అది,సభా పర్వము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఆంధ్ర మహాభారతము

సంశోధిత ముద్రణము

ప్రథమ సంపుటము

ఆది - సభాపర్వములు

CONTENTS

భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః
భద్రం పశ్యే మాక్షభి ర్యజత్రాః

నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీంచైవ తతో జయ ముదీరయేత్.

—: o :—

శ్రీమదాంధ్ర మహాభారత సంశోధిత ముద్రణము

—: o :—

ఉపోద్ఘాతము

ఉస్మానియా విశ్వవిద్యాలయమందలి ఆంధ్రమహాభారత సంపాదక వర్గమునకుఁ జెందిన మేమాంధ్ర విద్వత్సంఘముల కాదిసభాపర్వములతోఁ గూడిన ఆంధ్ర మహాభారత సంశోధిత ముద్రణముయొక్క యీప్రథమ సంపుటము నందిచ్చుట కెంతయో సంతసించుచున్నాము. ఆంధ్రమహాకవుల కాద్యుఁడును, ఆంధ్రమహాభారత సౌధనిర్మాణ ప్రథమశిల్పియు నైన నన్నయభట్టారకుఁడు మహాభారత రచనారంభమున 'సత్సభాంతర సరసీవనంబుల ముదంబొనరం' గొనియాడియుండెను. కేతనకవియుఁ దన యాంధ్రభాషాభూషణమున,

క్రొత్తగ నాంధ్రభాషకును గొండొక లక్షణ మిట్లు చెప్పెనే
యుత్తమబుద్ధి వీఁడ యని యోరలుపోవక విన్నమేలు, మీ
రొత్తిన మీకు మాఱుకొని యుత్తరమిచ్చుట చాలవ్రేఁగు, మీ
చిత్తమునందు నన్నెరవు సేయకుఁడీ కవులార మ్రొక్కెదన్.

(ఆంధ్రభాషా భూషణము— 10.)

అని కవులకు మ్రొక్కియుండెను. వారియడుగుజాడల ననుసరించి యీ యుపోద్ఘాతమునకు మొదట మేమును విజ్ఞాననిధులైన విద్వద్వర్యులకు వినతిశతము లర్పించుచున్నాము.

ఆంధ్రులు — మహాభారతము

మహాభారతము భారతదేశ జాతీయేతిహాసము. ఆంధ్రులుకూడ దాని నట్లే భావింతురు. వారు దానినట్లు భావించుటయే కాక తమజీవితమునఁగూడ ననుసంధింతురు.

క్రీ. శ. 12వ శతాబ్దియందలి పల్నాటి యుద్ధమును బరికించిన నీవిషయము తేటతెల్లమగును. పల్నాటివీరులు మహాభారతమందలి సన్నివేశముల నొకవిధముగాఁ దిరిగి నటించిరా యనిపించును. మహాభారతయుద్ధమువలెనే పల్నాటియుద్ధము కూడ దాయాదులనడుమ జరిగియుండెను. కౌరవపాండవులు ద్యూతకారణముగాఁ బోరు సాఁగింప పల్నాటివీరులు కోడిపందెము మూలమున నాల మాచరించియుండిరి. పల్నాటి యుద్ధమందలి మందపోటును మహాభారత కథయందలి ఘోషయాత్రా గోగ్రహణములతో సరిపోల్చవచ్చును. పల్నాటివీరులలో నగ్రగణ్యుఁడైన శీలం బ్రహ్మనాయుఁడు పల్నాటి విష్ణువుగా స్తుతింపఁబడుచున్నాఁడు. క్రీ. శ. 15వ శతాబ్ది యారంభమందలి క్రీడాభిరామము ఓరుగల్లునగరమున పాండవుల కొకగుడి నిర్మింపఁబడినట్లు చెప్పుచున్నది. పాణిని "వాసుదేవార్జునాభ్యాం వుఞ్" అను సూత్రమున పాండవముఖ్యుఁడైన అర్జునుని యెడఁగల గౌరవమును సూచించియున్నాఁడు. ఆంధ్రమున వీరపూజ సర్వసామాన్యము. పల్నాటివీరు లట్టి వీరవర్గమునకుఁ జెందినవారే. మృతవీరులకు "వీరగల్లు"లని పిలువఁబడు శిలావిగ్రహములను స్థాపించి పూజచేయుట మధ్యయుగమందాంధ్రదేశమున మిక్కిలి ప్రచురముగా నుండెను.

మహాభారతకథ జాతీయ జీవితమున నొకభాగమై పోవుటచే దాని ననుసరించి పెక్కు లోకోక్తులుకూడ నేర్పడినవి. "తింటే గారెలుతినాలి, వింటే భారతం వినాలి; కర్ణుడులేని భారతం; మానదుర్యోధనుడు; శౌచగాంగేయుడు; ఉత్తరకుమార ప్రజ్ఞలు; సైంధవుడిలా అడ్డుపడ్డాడు; శకునిమామ; పంచపాండవుల్ని నేనెరుగనా మంచంకోళ్ళలా నలువురు" మున్నగునవిందుకుఁ దార్కాణములు. ఆంధ్రమున భారతమునెడ గౌరవాదరము లుండుట సామాన్యజనులకు మాత్రమే కాదు. పూర్వచాళుక్యవంశజుఁడైన రాజరాజనరేంద్రుని (1022–63) వంటి చక్రవర్తికూడఁ దనకొలువునందలి సభాసదులతో,

ఇవియేనున్ సతతంబు నాయెడఁ గరం బిష్టంబులై యుండుఁ, బా
యవు, భూదేవకులాభితర్పణమహీయః ప్రీతియున్, భారత
శ్రవణాసక్తియుఁ, బార్వతీపతి పదాబ్జ ధ్యాన పూజా మహో
త్సవమున్, సంతతదానశీలతయు, శశ్వత్సాధుసాంగత్యమున్.

అని నుడివియుండెను. మఱియును "హిమకరుఁ దొట్టిపూరు భరతేశకురుప్రభు పాండుభూపతుల్ క్రమమున వంశకర్త లనఁగా మహినొప్పిన" యన్వయమున పాండవులవలనే యతఁడును ఉద్భవించియుండెను. అట్టి వంశమునఁ బవిత్రులై పరమ సద్గుణశోభితులైన పాండవోత్తముల చరిత్ర సతతము వినవలెనను నభిలాష తనకుమిక్కుటముగా నుండునని యతఁడు తెల్పియుండెను. తమ పూర్వుల పవిత్రచరిత్ర వినవలెనను కుతూహల మెవరి కుండదు?

మహాభారతము— పంచమవేదము

మహాభారత శ్రవణాభిలాష కాతఁడు పైని పేర్కొన్నది వ్యక్తిగతమైన కారణము అంతకంటెను ప్రముఖతరము నుచితతరమునైన కారణము మహాభారతము

పంచమవేద మగుట. అది వేదమువలె గౌరవపాత్రమైనదే కాక ధర్మశాస్త్రము. మహాకావ్యము. వేదాంతము. రాజనీతివిధానము. మహేతిహాసము. అది కానిదేది? నన్నయభట్టు మహాభారతావతారికలో "ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని" యను పద్యమున (1-1-32) మహాభారత మహత్త్వమును చక్కగా నిరూపించి యున్నాఁడు. అతఁడు మహాభారతపఠనమువలన నపారమైన పుణ్యము కలుగుననియు నది వేదాధ్యయన, యజ్ఞాచరణ, తపో, బ్రహ్మచర్య, దానధర్మాదులవలనఁ గలుగు పుణ్యసంపద కెనయనియుఁ బెక్కుసారులు చెప్పియున్నాఁడు.

నన్నయ తరువాత భారతరచన కావించిన తిక్కనసోమయాజి మహాభారతముయొక్క వేదసమత్వమును,

వేదములకు నఖిలస్మృతి
వాదములకు బహుపురాణ వర్గంబులకున్
వాదైవచోటులను దా
మూదల ధర్మార్థకామమోక్షస్థితికిన్.   వి. 1-4

అనుపద్యమున మఱింత విశదముగా సూచించియున్నాఁడు. ఆధునికకాలమువఱకు నాంధ్రకవులును ఆంధ్రప్రజలును మహాభారతమునెడ నట్టి యధికగౌరవభావమునే ప్రదర్శించుచున్నారు.

ఆంధ్ర భారతము - ఆంధ్ర భాషకు మూల నిధానము

మహాభారత మాంధ్రుల గౌరవాదరముల నాకర్షించుటకు మఱికొన్ని హేతువులును గలవు. అవి లౌకికములైనవి. ఆంధ్ర మహాభారత మతిపురాతనమును, ఉదాత్తమును, జనసమ్మతమునైన కవిత్వమునకు నిధాన మగుటయు, అది సాంప్రదాయికవ్యాకరణమునకును, ఛందమ్మునకును, పదప్రయోగమునకును మూలప్రభవమగుటయు నందు ముఖ్యములైనవి. ఈవిషయములను బురస్కరించుకొని భారతమునుగూర్చి కొన్ని యంశములు చెప్పవలసి యున్నది. మహాభారత మాంధ్రమున నాదికావ్యము. క్రీ. శ. 9వ శతాబ్ది మధ్యకాలమున నుండిన తూర్పు చాళుక్య రాజగు తృతీయ విజయాదిత్యుని శాసనముల నాఁటి నుండియు నాంధ్రమునఁ బద్యరచనకు దృష్టాంతములు కానవచ్చుచున్నవి. కొంద ఱంతకుఁ బూర్వమునుండియు, అనఁగా తూర్పుచాళుక్యులకు ముందు రేనాడు (కడప మండలము) పరిపాలించిన రేనాటి చోళుల కాలమునుండియుఁ, దెనుఁగునఁ బద్యరచన కలదని చెప్పుచున్నారు. అప్పటిశాసనము లందలి యాస్వల్పభాగములను గవిత్వ మన వచ్చునా యని కొందఱు సందేహించుచున్నారు. ఏది యెట్లున్నను నన్నయభారతభాగమే తెనుఁగునందలి యుదాత్తమైన ప్రథమ రసవత్కవితా రచన యని చెప్పుటకు సందేహింప నక్కఱలేదు. నన్నయకుఁ బూర్వము కొందఱు జైనకవులాంధ్రమునఁ గవిత్వము వెలయించి రనియు, దానిని జైనేతరులు రూపుమాపి రనియుఁ జెప్పు వారి యభిప్రాయములను నిరూపించుట కాధారములు లభింపకున్నవి. ఆంధ్ర

జైనులు కొందఱు తమ కెక్కువ యనుకూలముగా నుండిన కన్నడదేశమునకు వలస పోయి తమ కవితా ప్రతిభను కన్నడభాష ద్వారా వెల్లడించినట్లు కనిపించును. కన్నడ వాఙ్మయమున రత్నత్రయమని పేరుగాంచిన పంప, పొన్న, రన్న యనువారిట్టివారే. అదిపంపఁడు ప్రస్తుత నిజామాబాద కరీంనగర మండలము లున్న వేములవాడ ప్రాంత మున నివసించినట్లు చెప్పుదురు.

ఆంధ్రభారతము నాంధ్రకవితా పరాకాష్ఠగాఁ బేర్కొనుట కిరువురు మహాకవులు దానిని రూపొందింప మూఁడవమహాకవి దానిని బ్రతిభాసంపన్నముగాఁ బూర్తిచేయు టయే కారణము. మహాభారతమునందలి వస్తువు యథార్థముగాఁ బరిశీలించినచో దేశీయము కానిమాట వాస్తవమే. కాని తెలుఁగుప్రజలు దానిని విశ్వజనీనబుద్ధితోఁ బరి కింతురనుట చిరకాలసత్యము. ఆంధ్రదేశమునందలి గ్రామములలో దాని నిప్పటికిని విరివిగాఁ బఠించి యానందించుచుందురు ఉదాత్తమైన వస్తువు, సహజసులభమయ్యు శక్తిమంతమైనశైలి, పదాడంబరానౌచిత్యరాహిత్యము, కృత్రిమములు కాని సన్నివేశ ములు నిండారియుండుటచే దానికట్టి విశ్వజనీనతయు జనసమ్మతత్వమును గలుగుటలో వింతలేదు. నన్నయ వర్ణనాదులలోఁ బరిమితత్వమును బాటించును. తిక్కన యారంభ పర్వములలో వర్ణనవిషయమునఁ గొంత స్వతంత్రముగా విహరించినను దరువాత వస్తువునందేకాక సంక్షిప్తత యందును వ క్తీకరణ పాటవమునందును నన్నయ మార్గ మునే యవలంబించెను. విజ్ఞతకు సంక్షిప్తతయే యాత్మయగుచోఁ దెలుఁగున మహా భారతమును దానికిఁ బరమోదాహరణ ని చెప్పవచ్చును.

భారతము — వ్యాకరణము

సాంప్రదాయిక వ్యాకరణవిషయమున నాంధ్రమహాభారతమునకుఁగల స్థాన ముదాత్తమును అద్వితీయమునైనది. మనవైయాకరణులలో విశాల దృష్టికలవారు కవిత్రయము వారందఱి ప్రయోగములు ప్రామాణికములును అనుకరణార్హములు నని భావించిరి కాని యీవిషయమున నన్నయ ప్రక్కతిక్కన యెఱ్ఱనలనుగూడ నిల్ప నంగీకరింపని వీరవైయాకరణులు కొందఱున్నారు తెలుఁగుభాషకు సంబంధించినంత వఱకు నన్నయగారి ప్రయోగములే ఆర్షములును బ్రామాణికములు నని వారి యభి ప్రాయము. ఆంధ్రకవు లెల్లరును శబ్దశుద్ధికిని, గ్రాంథికవ్యక్తీకరణమునకును నన్నయనే యాదర్శముగా గ్రహింపవలయు ననియు, నన్నయతో వారు భేదించు సందర్భముల నన్నయనే ప్రమాణముగా స్వీకరింపవలయు ననియు కవిరాక్షసుఁడను ప్రాచీన కవి యొకఁడు నియమము కావించినాఁడు.

ఉ. ఆదిని శబ్దశాసనమహాకవి చెప్పిన భారతంబులో
నేది వచింపఁగాఁబడియె నెందును దానినె కాని సూత్రసం
పాదనలేమిచేఁ దెనుఁగుపల్కు మఱొక్కటిఁ గూర్చిచెప్పఁగా
రాదని దక్షవాటి కవిరాక్షసుఁ డీ నియమంబుఁ జేసినన్.

(అప్పకవీయము — అవతారిక 45).

క్రీ. శ. 17 వ శతాబ్దియంతమున నివసించినవాఁడును, ఆంధ్రశబ్దచింతామణిపైఁ బ్రామాణిక వ్యాఖ్య రచించిన వాఁడునగు నహోబలపండితుఁడు కూడఁ బై యభిప్రాయమును బలపఱిచెను. తమకాలమునందలి శిష్టుల యభిరుచులకును వ్యవహారమునకును అనుగుణముగా పదప్రయోగమునఁ గొలఁది మార్పులు ప్రవేశపెట్టి యుండినను తిక్కన, పెద్దన, సూరన మున్నగు నాంధ్రమహాకవు లందఱును నన్నయయెడ నప్రతిమానమైన గౌరవమును బ్రదర్శించి యుండినవారే ఆంధ్రభాషకు సంబంధించిన సాంప్రదాయిక వ్యాకరణమును సరిగా నెఱుంగుటకు మహాభారత సంశోధితముద్రణ మత్యంతావశ్యకము.

భారతము— ఆంధ్రచ్ఛందస్సు

వ్యాకరణమునకు వలెనే మహాభారత మాంధ్రచ్ఛందః పరిజ్ఞానమునకుఁ గూడ మూలాధారమైనది. కవిజనాశ్రయము తప్ప మిగిలిన యాంధ్రచ్ఛందోగ్రంథము లన్నియు భారతము తరువాత వెలువడినవే. కవిజనాశ్రయ కర్తృత్వము వివాదాస్పదమైనది. అది నన్నయ కాలమునకు సమీపముననే రచింపఁబడినను అతనికిఁ బూర్వము దై యుండదని కొందఱి యభిప్రాయము. ఆంధ్రమహాభారతమున ద్విపద, రగడ, గేయము మున్నగునవి కనిపింపకపోయినను అది ఆంధ్రచ్ఛందః పరిశీలనమునకు మూల ప్రభవమని చెప్పుటకు సందేహింప నవసరములేదు. నన్నయభట్టు మార్గపద్ధతి ప్రవర్తకుఁ డనుట నిజమే కాని సామాన్యవృత్తములతో పాటు మధ్యాక్కర, తరువోజ, లయగ్రాహి మున్నగు దేశీయవృత్తములను గూడ వాడుటలో విశాలదృష్టి ప్రదర్శించెను. అతఁడు వాడిన సీసభేదములు పరిశీలనార్హములు. అట్లే అతని మధ్యాక్కరల లక్షణము యుద్ధమల్లుని బెజవాడ శాసనమునందుఁ గనవచ్చు ప్రాచీన మధ్యాక్కరల లక్షణమునకు సన్నిహితతరముగా గోచరించును.

అఖండయతివిషయ మాంధ్రచ్ఛందోరచయితల యందు చిరకాలము నుండి వివాదాస్పదమై యున్నది. అనంతామాత్యుఁడు (క్రీ. శ. 1420) మున్నగు ప్రాచీన చ్ఛందోగ్రంథకర్తలు దాని నంగీకరించినట్లు కన్పించును. మార్పు నిచ్చగింపని వాఁడగుటచే అప్పకవి (1656) దానికి సమ్మతిచూపియుండలేదు. రా. సా. గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు మున్నగు నాధునికవిద్వాంసు లీవిషయమున నతని విమర్శించి యుండిరి. శ్రీపంతులుగారును వారిమతమునకుఁ జెందిన మఱికొందఱును ఛందో విషయమునఁ దమకుఁగల యభిప్రాయముల కనుగుణముగాఁ బండితులు మహాభారత మందలి పాఠములను మార్చివేసిరని యభిప్రాయపడియుండిరి. మహాభారత సంశోధిత ముద్రణము సక్రమముగా నిర్వహింపఁబడుచో వివాదాస్పదములైన యిట్టి యంశములపై వెలుఁగు ప్రసరింపఁ జేయవచ్చును. తెలుఁగుకవిత్వమున యతిప్రాసలు రెండును గానఁబడును. వ్యాకరణమును గూర్చియు, ఔచిత్యమును గూర్చియుఁ దమకుఁగల యాశయముల కనుగుణముగా నుండునట్లు చేయుటకై మహాకవుల రచనలందలి ప్రయోగములను దిద్దివేయ యత్నించు నుత్సాహపరుల నరికట్టుటకీ యతిప్రాసలు కొంతవఱకుఁ దోడ్పడఁజాలును.

పద్యకావ్యములందలి ఛందోవిధానము విద్వాంసుల నెట్లాందోళింపఁ జేయునో సూచించుట కాదిపర్వ చతుర్థాశ్వాసమందలి యీ క్రింది పద్యము నుదాహరింప వచ్చును.

మధ్యాక్కర. అవసరజ్ఞుండయి వ్యాసుఁడేతెంచె నంత నత్తపసి
కవిలగడ్డంబును గవిలజడలును గవిలకన్నులును
దవిలియున్నవనల్లనై న దీర్ఘపుందనువును జూచి
యువిద గన్నుంగవ మొగిచి తెలవకయుండె భయమున.

ఆది– 4–254.

ఇందలి రెండవపాదమునందలి కవిలగడ్డంబునకు బదులు కొందఱు 'కపిలగడ్డం'బను పాఠమును గ్రహించిరి. ఈ పాఠము నంగీకరించుచో నన్నయ పవలకుఁ బ్రాసవేసెనని చెప్ప వలసి వచ్చును పవలకు యతియేకాని ప్రాసమును లాక్షణికు లంగీకరించి యుండలేదు. మఱియు కపిలగడ్డమను పాఠము విషయమున నింకొక యాక్షేపము కూడ నున్నది. ఈ సమాసమున గడ్డమను తెలుఁగు పదము కపిల అను సంస్కృతపదముతోఁ గూర్పఁబడినది. ఇది వ్యాకరణ సమ్మతమైన ప్రయోగము కాదు. వ్యాకరణ విషయమున నత్యంతశ్రద్ధ వహించు నన్నయవంటి విద్వత్కవి యి నియమభంగమున కొడిగట్టునా? ఆంధ్రవాల్మీకి యనఁదగిన నన్నయను వ్యాకరణవిరు ప్రయోగముచేసెనను నపకీర్తి నుండి కాపాడు టకై పండితులు తమ ప్రతిభా పాండిత్యములను, తెలివితేటలను వేయివిధముల నుపయోగించి యుండిరి. ఆధునికయుగమున నాంధ్రవ్యాకరణమునకు మార్గదర్శియైన పరవస్తు చిన్నయసూరి (19 వ శతాబ్ది) కపిలగడ్డమను పకార సహిత పాఠమునే గ్రహించి యది యనింద్యగ్రామ్యమనియు నార్యజన దృష్టంబులు గ్రామ్యంబులనియుఁ దెల్పి దానిని సమర్థించెను అది మిక్కిలి సరసమును ఉచితమునునైన విధానము. కాని యితర పండితులు సమంజసమైన యీ సమర్థనము నంగీకరింపక, ఆంధ్రనిఘంటువుల నన్నిటిని వెదకి, కొన్ని ప్రాఁతవడ్డ మాటలను వెలికి, దీసి నన్నయను వ్యాకరణభంగదోషము నుండి రక్షింప యత్నించి యుండిరి. ఇదంతయుఁ జూడ మహాకవి యశోరక్షణ పరాయణులైన యీ పండితుల సాహాయ్యము నిజముగా నన్నయకుఁ గావలయునా? వారి సమర్థనము వలన సహజవిద్వత్కవియైన నన్నయ గౌరవమున కెట్టి వన్నెయైనఁ జేకూరెనా? యని యాశ్చర్యము కలుగక మానదు. ఆంధ్రమహాభారత సంశోధిత ముద్రణ మిట్టి క్లిష్టసమస్యలను బరిష్కరింప వలయును కాని ఈ ముద్రణము వివాదతత్పరులైన యన్నిపక్షముల వారికిని సంతృప్తి నొసంగుట కవకాశము లేదు.

మహాభారతము– నిఘంటురచన

నిఘంటురచనా విషయమునఁగూడ నాంధ్రమహాభారతమున కుత్కృష్టమైన ప్రభావము కలదు. ఏదైన నొక తెలుఁగుపదము యొక్క యర్థమును సరిగా నిర్ణయింప వలసి వచ్చినప్పుడు నిఘంటుకారులును వైయాకరణులును భారత ప్రయోగమును బ్రమాణముగా నుద్ధరింతురు. గణపవరపు వెంకటకవి (1676) తన ప్రయోగరత్నాకరమున మొట్టమొదట నీపద్ధతి నవలంబించినట్లు కనిపించును. తాను బరిశీలించిన వ్యాకరణవిశేషముల కుపబలముగా నతఁడు మహాభారతమునుండి ప్రయోగములు చూపి

యుండెను. ఆంధ్రనిఘంటు రచన యాధునికరూపము నందినది క్రీ. శ. 19వ శతాబ్దిలోనే. ఛార్లెస్ ఫిలిప్ బ్రౌనుగారు తమనిఘంటువులో మహాభారత ప్రయోగముల నుద్ధరించి యున్నారు. ఈపని శబ్దరత్నాకరకర్తలైన శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యుల వారిచే సవిరమును సక్రమమును గావింపఁబడి తరువాత శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు సంపాదకులచే ననుసరింపఁబడినది. మహాభారత సంశోధిత ముద్రణ మాంధ్ర నిఘంటు రచనారంగమున నెన్నియోవిధములఁ దోడ్పడఁజాలును.

ప్రాచీనాంధ్రభాషా విషయమునఁ బ్రాముఖ్యము వహించు నిఘంటు రచనోపశాఖా క్రమ మింకొకటి యున్నది. ఇది సాధారణముగా 'బండి ఱ' యనఁబడు శకటరేఫము ప్రయోగమునకు సంబంధించినది. తెలుఁగున 'ర' యను ధ్వని లఘువుగను గురువుగను గూడ నుచ్చరింపఁబడును. ద్రావిడభాషలలో నీభేదము మౌలికమైనది. శకటరేఫ సహితరహిత పదముల కర్థమున భేదము కనిపించును. దీనికి భిన్నమైన లఘు రకారమును సాధురేఫమందురు. ప్రాచీనభాషలో నీ సాధుశకట రేఫలకుఁగల పార్థక్యమును మిక్కిలి శ్రద్ధగాఁ బాటింతురు కాని కాలక్రమమున నీరెండింటిని వేఱువేఱుగా నుచ్చరించు విషయమున జను లుపేక్ష వహించుటచే నాధ్వను లొండొంటిలో నంతర్భవించి పోయినవి. వాని పార్థక్యమును సక్రమముగాఁ బాటించుట కవులకుఁగూడ నసాధ్యమైనది. అందుచే శకటరేఫ సహితపదముల పట్టికలు తయారుచేయుట కావశ్యకమేర్పడినది. ఈకార్యము నత్యంతజాగరూకతతో నిర్వహింపఁబూనిన లాక్షణికులు లేకపోలేదు. వారు శకటరేఫ నిర్ణయమును గూర్చి ప్రత్యేక గ్రంథములు రచించిరి. ఈశాఖకు సంబంధించిన నిఘంటు రచనమునఁ బ్రామాణికులైన గ్రంథకర్త లందఱును మహాభారతము పైనే యాధారపడవలయును. నన్నయ యాంధ్రమునఁ బ్రథమ ప్రామాణికకవి యగుటచే వారు ప్రధానముగా నన్నయప్రయోగములకే యధికమైన ప్రాముఖ్యమొసంగుదురు. ఉచ్చారణ పార్థక్యమందలి వ్యత్యాసముచేఁ గొన్నిపదములకు శకట సాధురేఫములు రెండింటితోఁ గూడిన రూపములు కలుగుట సంభవించినది. అట్టి వివాదాస్పదాంశములతో మహాభారతము— అందును నన్నయ రచన— మిక్కిలి విశ్వాసపాత్రమును బ్రామాణికమునైన యాధారముగాఁ బరిగణింపఁబడుచున్నది. శకటరేఫ సహిత పదముల పట్టికలు సిద్ధముచేసినవారిలో సుప్రసిద్ధ వాగ్గేయ కారకుఁడైన అన్నమాచార్యుని తనయుఁడు పెదతిరుమలాచార్యుఁడు (1530) ప్రప్రథముఁడుగాఁ గనిపించును. అతఁడు రేఫ— ఱకారములను పేరనొక చిన్నపద్యనిఘంటువును నిర్మించెను. అతఁడు లక్ష్యనిరూపణమునకై మహాభారతమునుండి ప్రయోగముల నుద్ధరించి యుండలేదు. అప్పకవి తన అప్పకవీయ ద్వితీయాశ్వాసమున నుభయ రేఫద్వయములతోఁ గూడిన పదముల పట్టికల నొసంగియుండెను. ఇందతఁడు గురులఘురేఫోచ్చారణములు రెండును గల కొన్నిపదములు సూచించియుండెను దీనినిబట్టి నన్నయకును అప్పకవికిని నడుమ నుండిన ఆఱుశతాబ్దుల కాలమున రేఫధ్వనికి సంబంధించిన యుచ్చారణమునందుఁ గొంతమార్పు కలిగెనని తెలిసికొనవచ్చును.

గురులఘురేఫద్వయములను గూర్చి వ్రాయఁబడిన యితర గ్రంథములలో భారతము లక్ష్మీపతి సోమయాజిగారి శకటరేఫనిర్ణయమును, ఓగిరాల రంగనాథకవిగారి ద్విరేఫవర్ణదర్పణమును ముఖ్యములైనవి. లక్ష్మీపతి సోమయాజి తాను సిద్ధము చేసిన పద

పట్టికలకు మహాభారత మందలి ప్రయోగములే యాధారములని తెల్పి యందుండి పెక్కు పద్యముల నుదాహరించి యుండెను. అతఁడు మహా భారతమునకు వ్యాఖ్యానము కూడ వ్రాసి యుండుటచే నతఁడు చెప్పినది యథార్థమే యైయుండును. ఈ వ్యాఖ్యానము విషయము ముందు వివరింపఁబడును.

తెలుఁగు నిఘంటువులలో అచ్చతెలుఁగు నిఘంటువులకు సంబంధించిన యింకొక శాఖ యున్నది. నన్నెచోడుఁడు, పాల్కురికి సోమనాథుఁడు మున్నగు శైవకవులాంధ్రకవితాశైలియందుఁ బరివర్తనము కలిగింప నభిలషించిరి. ఉదాత్తసాంస్కృతిక శైలితోఁ గొంచెమించుమించుగా సమానమై మార్గపద్ధతి యనఁబడు శైలి వారికసంతృప్తి కలిగించెను. నన్నయభట్టును గాని యతని భారతమును గాని ప్రత్యేకముగాఁ బేర్కొనక పోయినను మార్గపద్ధతి యను నప్పుడు వారు నన్నయ శైలినే మనసునందుంచుకొని యుందురు. దీనికి వ్యతిరేకముగా వారు జానుతెనుఁగుతోఁ గూడిన దేశి పద్ధతిని బ్రశంసించి యుండిరి. జాను తెనుఁగున కింతవఱ కెవ్వరును సరియైన నిర్వచనమొసంగి యుండలేదు. కాని 'బలుపొడతోలు సీరయు' నిత్యాదిగాఁగల వృషాధిప శతకమందలి పాల్కురికి సోమనాథుని యేకైక పద్యమును బట్టి విమర్శకులు జాను తెనుఁ గనఁగా నచ్చతెనుఁగని యే యభిప్రాయ పడుచున్నారు. అచ్చతెలుఁగనఁగాఁ దత్సమ పదములు లేని తెలుఁగు భాష. తరువాత 16 వ శతాబ్దిలో నచ్చతెలుఁగు భాషలో సమగ్రకావ్యమే రచింపఁ బడెను. ఇది దృష్టిలో నుంచుకొని యాధునిక విద్వాంసులలో నొకరగు కొట్ర లక్ష్మీనారాయణ శాస్త్రిగా రచ్చతెనుఁగు నిఘంటువును నిర్మించిరి. వారు కూడ నాంధ్ర మహా భారతమునుండి లక్ష్యముల నుదాహరించి యుండిరి ఈ నిఘంటువు శబ్దరత్నాకరమున సేకరింపఁబడిన యుదాహరణముల పైనే యధికముగా నాధారపడి యుండినట్లు కనిపించును. ఇది ప్రత్యక్షముగాఁ గాక యితరాధారములద్వారా పరోక్షముగా మహా భారతము నుపయోగించుకొన్నదగుటచే సంశోధితముద్రణ నిర్మాణమున నంతగాఁ దోడ్పడఁ జాలదు.

సంశోధిత ముద్రణమున కావశ్యకము

ఆంధ్ర భాషా సారస్వతములందు మహాభారతమున కింత ప్రాధాన్య ముండుటచే గతశతాబ్ది యందలి విద్వాంసులును ఆంధ్ర భాషాభిమానులును మహాభారత సంశోధిత ముద్రణమునకై యభిలషింపఁ దొడంగిరి. తెలుఁగున ముద్రణ సౌకర్యము లేర్పడిన తరువాత నాంధ్ర భాషాభిమానులు కొంద ఱేకదేశముగను గొందఱు సంపూర్ణముగను మహాభారతమును బ్రచురించిరి నిజమున కది చాల పెద్దప్రయత్న మగుటచే నారంభము ద్రాపకులకు బహువిధములఁ గ్లేశము కలిగించి యుండును, ఆంధ్రమహా భారతమునందలి ప్రధానము లైన పదునెనిమిది పర్వములలో 21,516 గద్య పద్యములును 63 ఆశ్వాసములును ఉన్నవి కథను బర్వములుగా విభజించుటలో నాంధ్ర భారతము సంస్కృత భారతమునే యనుసరించుచున్నది. అనఁగా నాది సభాద్యష్టాదశ పర్వములందలి కథాభాగములు సంస్కృతాంధ్ర భారతము లందు సమానములుగానే యుండును. కాని పర్వములందలి కథావర్ణనాదులను సంతరించుటలో మాత్ర మాంధ్ర భారత కవు లధికమైన స్వాతంత్ర్యము ప్రదర్శించిరి. వారు తఱుచుగాఁ గథను సంక్షేపించి

యుండిరి; పెక్కుపాఖ్యానములను, తాత్త్వికచర్చలను, ఆర్థిక రాజకీయ ప్రసంగములను సంగ్రహించుటయో పరిహరించుటయో కావించి యుండిరి. ఈ కారణముచే నాంధ్రభారతము సంస్కృత భారతములోఁ గొంచెమించుగా సగమునకుఁ దగ్గుట సంభవించినది.

మహాభారత తాళపత్రప్రతులు

ముద్రణమునకుఁ బూర్వము మహాభారతము తాళపత్రములలో మాత్రమే లిఖితమై యుండెను. సి. పి. బ్రౌనుగారి యాదేశమున సిద్ధము చేయఁబడిన దాని కన్న ముందు వ్రాయఁబడిన కాగితపు లిఖితప్రతి మాకింతవఱకుఁ గనఁబడలేదు. తాళపత్ర ప్రతిని లిఖించుట బహు వ్యయప్రయాసలతోఁ గూడిన పని. జమీందారులును సంపన్నులైన పౌరులును మాత్రమే వానిని వ్రాయించుటకు సమర్థులై యుండిరి. తగిన పాండితీ ప్రకర్షలేని కారణమున లేఖకులు మహాభారత లిఖితప్రతిని జూచి వ్రాయుటను సరిగాఁ జేయఁజాలకుండిరి. వారి వ్రాఁతలలోఁ బెక్కు తప్పులు దొరలుచుండును. అక్కడక్కడ బుద్ధిమంతులైన లేఖకులు కూడఁ గనిపింతురు. వారందఱును దామొనర్చు దోషములకు క్షమాపణము చెప్పుకొనుచుందురు. తాళపత్రములందొకసారి వ్రాసిన దానిని జెఱిపివేసి సవరించి వ్రాయుటకు వీలులేకపోవుటచే మనము వారియెడ సానుభూతి వహింప వలయును

వర్ణక్రమ విధానములు

లిఖిత ప్రతులందలి వర్ణక్రమ విధానమును గూర్చి యించుక వివరింప వలసి యున్నది. ఒకే విధముగా నుండుటచే భ్రాంతి కలిగించు తెలుఁగునందలి నస, పవ, థధ మున్నగు వర్ణముల మాట యటుండ లిఖితప్రతు లందలి వర్ణక్రమ విధానమునఁ బెక్కు విశేషములు గోచరించును. పండితులు కాల్డ్వెల్ మెల్లినమ్ వల్లినమ్ రాలని పేర్కొను సాధుశకట రేఫములను గూర్చి మిక్కిలి పట్టుదల వహించి యుందురు. వాని సార్థక్యమును సూచించుటకై ప్రత్యేక లక్షణ గ్రంథములే వ్రాయఁబడినవి. కాని మన లిఖిత ప్రతు లీ విషయమున సంపూర్ణమైన యుపేక్ష వహించును. వానిలో సాధుశకట రేఫములు రెండింటికిని బదులు సాధురేఫమే (మెల్లినమ్ ర యే) గోచరించును. పండితులు మిక్కిలి పట్టుదల వహించి వివాదము చేయుచుండు మఱియొక వర్ణవిశేష మర్ధానుస్వారము. ఇది తాళపత్ర ప్రతులలోఁ గానరామి వింతగా నుండును. కాని అర్ధానుస్వార పూర్ణానుస్వారములను సూచించుటకొక పద్ధతి యవలంబింపఁ బడినది. అనునాసికధ్వని పూర్ణముగా నుద్దిష్టమైనప్పుడు లేఖకులు పూర్ణానుస్వారమును వ్రాసి తరువాతి హల్లును ద్విత్వయుక్తముగా సూచింతురు ఉదాహరణమునకు కుండ యనుపదము కుండ్డ యనునట్లు వ్రాయఁబడును. అనునాసికధ్వని యశ్రుతముగా నుండునప్పుడు కూడ పూర్ణానుస్వారమునే వ్రాయుదురు కాని తరువాతి హల్లును ద్విత్వయుక్తము కావింపరు. వాండు. కొన్ని సంయుక్తాక్షరములు తమకు సహజములైన ధ్వనులకన్న భిన్నముగా నుచ్చరింపఁబడుచుండును. ఉదాహరణమునకు జ్ఞ యను సంయుక్తాక్షరమున తాలవ్యానునాసికాధ్వని సంయోగ మున్నది. కాని సాధారణ భాషణమున నది

కంఠ్యము నాసికాధ్వని సంయోగముతోఁ గూడిన గ్న వలె నుచ్చరింపఁబడుట వినుచుందుము. ఈ భాషణ సంప్రదాయము నాధారముగాఁ జేసికొని కొందఱు కవు లొక క్రొత్త యతికిఁ దావొసంగి యున్నారు.

తాళపత్ర ప్రతులందలి లేఖనమున నింకను గొన్ని వర్ణక్రమ విశేషములు కనిపించును. ఉదాహరణమునకు ద్రుతము కొన్ని యెడల స్వరవిరహితమైన నకారపుపొల్లు రూపమును గూడఁ బొందుచుండును. ఒక్కొక్కప్పు డది కొన్నిపద్యముల చివర వచ్చుచుండును. అట్టియెడల నిజమునకు నకారపు పొల్లునే (న్) వ్రాయవలయును. కాని తాళపత్ర ప్రతులం దది స్వరవిశిష్టమైన స్వత్వ రూపముతో వ్రాయఁబడుచుండును. ఇట్లు వ్రాయుటచే గణభంగము వాటిల్లును. అందుచే చిన్నయసూరి తన బాలవ్యాకరణమున (సంధి–20) 'గుర్వవసాయి యగు పద్యంబు తుదను (ద్రుతమునకు) స్వత్వంబు లే'దని హెచ్చరిక కావించి యుండెను.

తాళపత్ర ప్రతులందలి వర్ణక్రమ విశేషములలో వలపలి గిలక మఱొకటి. రేఫ సంయుక్తాక్షరములలో రేఫమును సూచించుటకు వ్రాయు గుర్తు వలపలి గిలక. సంయుక్తాక్షరములలో రేఫము ప్రథమాంగమైనప్పుడు దాని బదులు వలపలి గిలకను వాడుదురు. ఉదా: కర్మ. కాని రేఫధ్వని ద్వితీయాంగమైనప్పు డిది యంగీకార్యము కాదు. ఉదా:– ఆశ్రమము. తాళపత్రప్రతులలో వలపలి గిలకకు వెనుక నున్న హల్లును వర్ణక్రమము ననుసరించి యవసరము లేకున్నను, ద్విత్వరూపమున వ్రాయుచుందురు. అనునాసికాక్షరములకు వెనుకఁ బూర్ణానుస్వారమును వ్రాయుట తాళపత్రప్రతులందలి మఱియొక లేఖన విశేషము. అన్న, అమ్మ మొదలగు శబ్దములను [అంన, అంమ] అనునట్లు పూర్ణానుస్వార యుక్తములుగాఁ గాక ద్విత్వయుక్తములుగా వ్రాయుట యిప్పటి పరిపాటి. కాని తాళపత్ర ప్రతుల లేఖకులు తఱచుగాఁ బూర్ణానుస్వారయుక్తరూపములనే వ్రాయుచుందురు. దీనికిఁ గొంత చారిత్రకపూర్వ రంగము లేకపోలేదు. ఆంధ్ర భాషా పరిణామమున నిదియొక దశను సూచించును. ప్రాఙ్నన్నయ యుగమునఁ గొన్ని పదములు సమీకరణ విధానము ననుసరించి మార్పు చెందెను. కంబురామ్ చెఱువను నొక గ్రామ నామము కమ్మరి చెఱు వనునట్లుగా సమీకృతమయ్యెను. సమీకరణమునకు ముందా పదమున ననుస్వార ముండుట యుక్తమే. కాని యది జరిగిన పిమ్మట ననుస్వార మనవసరము. అందుచేతనే ఆంధ్ర వైయాకరణులు "సంస్కృత సమేతరములయిన తెలుఁగు శబ్దముల యందు ఖచట సతళములకు ముందే బిందువు కానంబడుచున్న"దను సూత్రము (బా. వ్యా. సంజ్ఞా ౧౬) నేర్పఱచిరి. కాని లేఖకులు చిరకాలాగతమైన వర్ణక్రమ లేఖన పద్ధతిని విడువ నంగీకరింపరు. వైయాకరణులు వారట్లేయెందుకు వ్రాయుచుందురో గ్రహించి సానుభూతి వహింప యత్నింపరు.

లేఖకులు

ఆత్మప్రత్యయసంపన్నుఁడును లాక్షణికోత్తముఁడునైన అప్పకవి అమాయకులైన యీ లేఖకులను

నన్నయముఖ్యసత్కవి జనంబుల కావ్యములందు లేఖకుల్
గొన్నియుఁ బాఠకాధములు కొన్నియుఁ బోకడఁ బెట్టఁ దక్కువై
యున్నెడఁ గాంచి జానపదు లోడక దిద్దినతప్పుత్రోవలె
ల్లన్నిజమంచుఁ గైకొనిన లక్షణవేత్తలు సమ్మతింతురే.

అప్ప. ౩—౨౦౨

అని నిశితముగా విమర్శించి యున్నాఁడు. శ్రీకృష్ణ దేవరాయల భువనవిజయసభయందలి యష్టదిగ్గజములలో నగ్రేసరుఁడైన అల్లసాని పెద్దన యీక్రింది చాటుపద్యమునఁ గృతి రచన కావశ్యకమైన సాధన సామగ్రిలో లేఖక పాఠకోత్తములను గూడఁ జేర్కొనెను.

నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చి యిచ్చు క
ప్పురవిడె మాత్మకింపయిన భోజన ముయ్యెల మంచ మొప్పు త
ప్పరయు రసజ్ఞు లూహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్
దొరకినఁ గాక యూరక కృతుల్ రచియింపు మనంగ శక్యమే.

లేఖకులును బాఠకులు నుత్తములు కానిచోఁ గృతికి లాఘవ మేర్పడు నను భావ మిందు స్ఫురించుచున్నది. క్రీ. శ. 18 వ శతాబ్దికిఁ జెందిన కూచిమంచి తిమ్మకవి కూడ లేఖకుల మూలమునఁ బూర్వకవుల కావ్యములలో దోషములు చొచ్చిన వని తెల్పియున్నాఁడు. బమ్మెరపోతన ఆంధ్ర మహాభాగవతమందు యతి ప్రాసల విషయమున సాధు శకటరేఫములను గలపిన కతమున అప్పకవి యాదిలాక్షణికు లెల్లరు నాతనిఁ బ్రామాణిక కవిగా గ్రహించి యతని గ్రంథము నుండి యుదాహరణము లీయమానిరని యాక్షేపింప తిమ్మకవి యిట్లు సమాధానము చెప్పియున్నాఁడు.

సీ. ఘనుఁడు పోతనమంత్రి మును భాగవతము ర
చించి చక్రికి సమర్పించు నెడల
సర్వజ్ఞ సింగయ క్ష్మావరుం డది దన
కిమ్మని వేఁడిన నీకయున్న
నలిగి యాపుస్తకం బతని పాతించిన
జీర్ణి యందొక కొంత శిథిలమయ్యె
గ్రమ్మర నది వెలిగందల నారప
రాజును మఱి బొప్పరాజు గంగ

రాజు మొదలగు కవి వరుల్ద్రేజ మెసఁగ
జెప్పి రా గ్రంథముల యందె తప్పులొదవె
గాని పోతకవీంద్రుని కవిత యందు
లక్షణం బెందు దప్పదు రక్షపాలక.

సర్వ.సా.న. ౩—266.

పోతన ఆంధ్ర మహాభాగవతము పూర్తిగా రచింప నందుఁ గ్రిమిదష్టములై కొన్ని భాగములు శిథిలము లయ్యెననియు వాని నతని మిత్రులును శిష్యులును బూరించి రనియు నొక కథ కలదు.

ప్రక్షేపములు

లేఖకుల యజ్ఞతా లేఖనవైలక్షణ్యములను గూర్చి కవులును లాక్షణికులును బైవిధమున భావించిరి. విమర్శించునెడఁ గొందఱు తీవ్రతను గొందఱు సానుభూతిని బ్రదర్శించిరి. ఒక్కొక్కప్పుడు పాండిత్యహీనులును సాహసులును నైన లేఖకులు కవి పాఠములను దమ భావముల కనుకూలముగా దిద్దుచుందురు కొందఱు వేడుకకై సులభ చ్ఛందములలో నొండు రెండు పద్యములను దాము రచించి కవి పద్యముల నడుమఁ జొప్పింతురు. ఇట్టివానిని బ్రక్షేపము లందురు. అదృష్టవశమున సంస్కృత మూలము వలె నాంధ్ర మహాభారత మెక్కువగా నట్టి ప్రక్షేపములకు గుఱియై యుండలేదు. సంస్కృతభారతమున వాడఁబడిన యనుష్టుప్పులు సులభముగా వ్రాయఁదగిన వగుటచే నల్ప ప్రతిభ గల కవులు కూడ నట్టివి కొన్ని రచించి గుర్తించుట కవకాశము లేకుండ గ్రంథమునఁ బ్రక్షేపించుటకు వీలున్నది. అదియును గాక సంస్కృతభారతము సుమా రిరువది యైదు శతాబ్దుల కాలము నుండి పరంపరగా వచ్చుచున్నది. అందుచే నందుఁ బ్రాజ్ఞులయో యప్రాజ్ఞులయో చేయిపడి యుండె ననుటలో నాశ్చర్యము లేదు. ఆంధ్ర మహాభారత విషయ మట్లు కాదు. ఇంతవఱకు దాని జీవితము పదిశతాబ్దులు మాత్రము. అదియును గాక ఆంధ్ర భారత కవిత్రయమువారు మహాకవి శేఖరులు. బయలుపడకుండ వారి ననుకరించుట సులభము కాదు. మఱియు నారంభము నుండియు నది రాజసభ లందును జానపద సంఘము లందును గూడ నిరపవాదముగాఁ బరమగౌరవము నందు చుండెను. అందుచే నల్పులైన కవు లందు స్వేచ్ఛగాఁ బ్రక్షేపములను జొప్పించుట కవ కాశము లేదు. కాని పద్య భాగముల విషయమున నిది యథార్థమేయైనను గద్యభాగ ములు కొన్ని ప్రక్షేపములకు గుఱి కాకుండ లేదు ఛందోనియమము లేని కారణమున లేఖకులును జిన్నకవులును గూడ వీనియందుఁ గొన్ని చేర్పు మార్పు లొనరింప యత్నించి యుండిరి. వారు చేయు మార్పులు సాధారణముగాఁ బదభేదములయుఁ బర్యాయపదములయు రూపమున నుండును ఈ విధముగా నైన నాంధ్ర మహాభారత మందలి గద్యభాగములు కూర్పు చేర్పులకు గుఱియైనవని చెప్పక తప్పదు.

ఆంధ్రమహాభారతమునకు సంబంధించిన సమస్యలు

ఆంధ్రమహాభారతమున ప్రక్షిప్తములంత యధికముగా లేనిచో నింక దానివిషయ మునఁ బనిచేయు విద్వాంసుల నెదుర్కొను సమస్యలేవి? ఈ సందర్భమున సంస్కృత భారతమునుగూర్చి యపారపరిశ్రమ కావించిన శ్రీ. డా. సుక్తంకరుగారు నిరూపించిన పూర్వగ్రంథవిమర్శన లక్ష్యములవంకకు విద్వత్పాఠకులు తమదృష్టి ప్రసరింపఁజేయ వేఁడుచున్నాము "సాంప్రదాయిక భాషాశాస్త్రవేత్త లనుసరించు సాధారణ సూత్ర ములు నాలుగు: 1. (Heuristics) లిఖితప్రతుల తోడను సాక్ష్యములతోడనుగూడిన వస్తుసామగ్రినంతను సేకరించి వంశవృక్షమురూపమున సమకూర్చుట 2. (Recensis)

ప్రధానవర్గమునకుఁ జెందిన గ్రంథమును పునరుద్ధరించుట 3. (Emendatio) గ్రంథ కర్త పాఠములతోఁ గూడిన గ్రంథమును పునరుద్ధరించుట 4. (Higher Criticism) గ్రంథకర్త వినియోగించుకొన్న మూలములఁ బృథక్కరించుట" అని వారు చెప్పి యున్నారు. తెలుఁగు భారతమునకు సంబంధించినంతవఱకుఁ బై వానిలోఁ జివరి రెండును మనకెక్కువ యావశ్యకములుగా గోచరించును వానిని గూర్చి తరువాతఁ బరిశీలింతము.

ముద్రిత ప్రతులు

తెలుఁగున మొట్టమొదట ముద్రణమును బ్రవేశపెట్టినవారు క్రైస్తవమత ప్రచారకులు. వారు ముఖ్యముగా బైబులు యొక్కయుఁ దద్భాగముల యొక్కయు ననువాదములను బ్రచురించిరి. బెంజమిన్ ష్యూల్ ట్జ్, ఎ. డి. గ్రాన్ట్ వంటి మతప్రచారకు లీపనియందుఁ బాల్గొనిరి. తెలుఁగు—ఇంగ్లీషు నిఘంటువులో సి. పి. బ్రౌనుగారు "క్రి. శ. 1806తో తెలుఁగున ముద్రణ మారంభింపఁ బడెను గాని యది క్రి. శ. 1830 వఱకు నంతగా నభివృద్ధి నందలేద"ని చెప్పియున్నారు. క్రి. శ. 19వ శతాబ్ది యారంభ మునఁ బాఠశాలలకుఁ గావలసిన వచనగ్రంథము లెక్కువ ప్రచారములో నుండెను. సెంట్ జార్జికోట కళాశాలలోఁ బ్రధానాంధ్రపండితులుగా నుండిన రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారు విక్రమార్కుని కథలను పంచతంత్రకథలను సులభవచన శైలిలో రచించిరి. అందు మొదటిది క్రి శ. 1819 లోను రెండవది 1834లోను బ్రచురింపఁ బడినవి.

అట్టియెడ ఆంధ్రదేశ మహాభారత ప్రచురణమునకై యెదురుచూచుట సహజమే. దానిని మొట్టమొదటఁ బ్రచురించిన వారెవ్వరో చెప్పుటకింకను ఆధారములు లభింపకున్నవి. విద్వాంసులు ఉత్సాహవంతులునైన అలూరి ఏకామ్రజోస్యుల వారుప్రచురించిన మహాభారతమే (లండను ప్రతి) మొట్టమొదటి ముద్రణమని మేము కొంతకాలము భావించితిమి.

లండను ప్రతికాలము చాలా కాలమునుండి సందేహాస్పదమై యున్నది. స్పష్టమలైన వివరములు తెలియని కారణమున నది 1833వ సంవత్సరపు ముద్రణమని పిలువఁబడినది అధికమైన పరిశీలన చేయఁగా నది 1852 వ సంవత్సరమందలి కరాలపాటి రంగయ్యగారి ముద్రణముతో సమకాలీనమని తేలినది.

లండను ముద్రణమునకు సంబంధించిన కొన్ని విషయము లిచ్చుటఁ జెప్పుట యుక్తముగా నుండదు భీష్మపర్వముతో నారంభించు మహాభారత భాగమునకు ముందుపోద్ఘాతరూపమైన యొకపత్రమున్నది. అందిట్లు చెప్పఁబడినది, ఆలూరి ఏకామ్రజోస్యులు గారాంధ్రవాఙ్మయసేవా తత్పరులైన శ్రోత్రియవిద్వాంసులు. సాధారణ సంవత్సర మందలి ఆణిమాసమున (జూను, 1850) వారాంధ్రమహాభారతమును ముద్రింపవలెనని సంకల్పించి తన్నిర్వహణమునకై యుత్సాహవంతులతోఁ గూడిన యొకసంఘము నేర్పఱిచిరి. ఈ సంఘ మాదిసభాపర్వములను బ్రచురించెను. కాని దురదృష్టవశ

మున నాపసంఘమందు మనఃస్పర్థలు తలచూపుటచేఁ దరువాతిపని యాగిపోవుట సంభవించెను.

కాని మహాభారత విద్వన్ముద్రణమును వెలువరింపవలెనను నుత్తమసంకల్పము విషయమున ఏకాంబ్రజోస్యులవారు నిరుత్సాహపడి యుండలేదు. వారుత్సాహవంతులతోఁ గూడిన మఱొకసంఘము నేర్పఱిచి తత్ప్రచురణమున కారంభించిరి. ఈ ద్వితీయయత్నమున వారు మదరాసునందలి వర్తమానతరంగిణీ ముద్రణాలయాధిపతులైన పువ్వాడ వెంకటరావుగారి సహకారము పొందియుండిరి. జోస్యులగారికిఁగూడ జ్యోతిషకళానిధి ముద్రణాలయమనునొక స్వంతముద్రణాలయముండెను. ఈ క్రొత్త సంఘమువారు బహుశః అందలి సంపన్నసభ్యులలో నొకరైన దూర్వాసుల జగన్నాథరావుగారిపేర భారతము వెల్వరింప నంగీకరించిరి.

వర్తమానతరంగిణీ జ్యోతిషకళానిధి ముద్రణాలయములు రెండింటినుండి ఆంధ్రమహాభారతమును బూర్తిగా ముద్రించి ప్రచురింపవలెనని వారు తలంచి యుందురు. ఇట్లని యేపక్షమువారును స్పష్టముగాఁ జెప్పియుండలేదు. ఇది యూహామాత్రమే. ఇండియా ఆఫీసుమూ ణము (లండనుప్రతి) రెండుభాగములుగా నున్నది. ఆదిపంచకము, భీష్మపర్వాది ర్గారోహణ పర్యంతమైన భాగము. ఆదిపంచకము పువ్వాడ వెంకటరావుగారిచే ర్తమానతరంగిణీ ముద్రణాలయమున ముద్రింపఁ బడినట్లు కనిపించుచున్నది. ఈభాగమునకు ముఖపత్రము కాని విషయసూచిక కానిలేదు. వర్తమానతరంగిణీ ముద్రణాలయ ముద్రతోఁ గూడిన యొకపుటమాత్రమున్నది. ముద్రణ సంవత్సరము 1851 అని పేర్కొనఁబడి యున్నది.

భీష్మపర్వాదియైన భాగమునందు ముఖపత్రమును, భీష్మపర్వమునుండి తుదివఱకునుగల కథాభాగములను సూచించు విషయసూచికయును గలవు. ఇందు మహాభారతము మముక్షువుల లాభముకొఱకు జ్యోతిషకళానిధి, వర్తమాన తరంగిణీ అను రెండుముద్రణాలయములనుండి వెలువరింపఁ బడినట్లు తెల్పఁబడి యున్నది. ముద్రణ సంవత్సరమిచ్చట క్రీస్తుశకమునఁగాక శాలివాహనశకమునందును చాంద్రమానాబ్దమునందును సూచితమైయున్నది. ఆ శాలివాహనశకము క్రీ. శ. 1833నకు సమానమైన 1755. ఈ ముద్రిత సూచనమూలముననే యీ ముద్రణము ప్రచురింపఁబడిన సంవత్సరమునకు సంబంధించిన పొరపాటేర్పడినది. అట్టిపొరపాటు ముద్రణమున కెట్లెక్కినదో తెలియదు. ఇచ్చట సూచింపఁబడిన చాంద్రమానకాలము పరీధావి పుష్యశుద్ధ పాడ్యమీ సోమవారము. ఇది 1853 జనవరి 10వతేదికి సమానము.

చివరికి మనము లండనుప్రతికి 1833వ సంవత్సరమును విడిచి యందలి భీష్మపర్వమునుండి స్వర్గారోహణపర్వము వరకును గల యుత్తర భాగమునకు 1853 వ సంవత్సరము నంగీకరింప వలయును. ఈ ముద్రణమునకు సంబంధించిన సాక్ష్యము నంతను మన మీ క్రిందివిధమున సమన్వయింపవచ్చును.

సాధరణ సంవత్సరము ఆణిమాసమున (జూన్ 1850) ఆలూరి ఏకాంబ్రజోస్యుల వారి కాంధ్రమహాభారతమును ప్రచురింపవలెనను భావ ముదయించెను. అప్పుడు

వా రాదిసభాపర్వములను వెలువరించిరి అంతటితో నాప్రయత్న మాగిపోయెను. ఆ రెండుపర్వములు నేమయ్యెనో మనకుఁ దెలియదు ఏకామ్రజోస్యులవారు రెండవ యత్న మారంభించిరి క్రీ. శ. 1851 వ సంవత్సరమున పువ్వాడ వెంకటరావు గారిచే వర్తమానతరంగిణీ ముద్రణాలయమున ఆదిపంచకము ప్రచురింపఁ బడినది. మహాభారతమును పూర్తిగా రెండు ముద్రాలయముల ద్వారా ప్రచురింపవలెనను సమగ్రప్రణాళిక యందలి యేకదేశమిది. ఇందు ముఖపత్రము కాని విషయ సూచిక కానిలేవు. వెంకటరావుగారి కీ భాగస్వామ్యము విషయమునఁగాని సంయుక్త వ్యాపారమునఁగాని యెక్కువ యుత్సాహముండెనో లేదో తెలియదు. ఈ సర్వప్రయత్నమును గుఱించియు వారు మౌనము వహించిరి. కాని ఏకామ్రజోస్యుల వారు మాత్రము చాలవిషయములను తెల్పుటయే కాక ముఖపత్రమునందు రెండు ముద్రణాలయముల పేర్లుకూడ నొసంగిరి.

సంయుక్త వ్యాపారమును బలపఱుచు నంశ మొకటున్నది. సంపాదన కార్యమును నిజముగా నిర్వహించిన వారు 1. మా. వెంకటకృష్ణమాచార్యులు 2. రా వెంకట కృష్ణశాస్త్రి 3 తో. విజయరాఘవకవి అను ముగ్గురు పండితులు. ఈ మూఁడు పేర్లును భీష్మపర్వపుముఖపత్రమునందు ముద్రితములైనవి. వర్తమానతరంగిణీ ముద్రాలయముచేఁ బ్రచురింపఁబడిన ఆదిపంచకమునందు వారి ప్రసక్తి లేదు. కాని యీ విషయమునకు సంబంధించిన సూచనయొకటి లండనుప్రతికిఁ జేర్పఁ బడినది. ఇండియాఆఫీసు గ్రంథాలయమున భద్రపఱుచుటకుఁ బూర్తిముద్రణము సిద్ధము చేయఁబడిన తరువాతికాలమున నిది జరిగియుండవలెనని స్పష్ట మగుచున్నది. ఈభాగమునఁ గాలమును గూర్చికూడ నొక సూచన యున్నది. ఆ కాలము 1843, కాని యిది పొరపాటని స్పష్టముగాఁ దెలియుచున్నది. ముద్రింపఁబడిన కాలము శాలివాహనశకము 1755 అని యుండుటయే యందుకుఁ గారణము. 1833వ సంవత్సరమును విడిచిపెట్టుటకు మఱొక సాక్ష్యముకూడ నున్నది. భీష్మపర్వాది భాగమునందు సంగ్రహోపోద్ఘాతమని చెప్పఁగిన యొకముద్రితపుట యున్నది. ఇచ్చటనే ఏకామ్రజోస్యులవారి మహాభారతముద్రణ ప్రయత్నములు సంగ్రహముగాఁ దెల్పఁ బడినవి. ఈ సంగ్రహోపోద్ఘాతము చివర సంపాదకులు సుప్రసిద్ధుఁడైన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌనుగారికిఁ గృతజ్ఞతలు తెల్పియుండిరి. అందు బ్రౌనుదొరగారు తెలుఁగు వాఙ్మయమునకుఁ జేసిన సేవయు వారి గ్రంథాలయమునుఁ బ్రశంసింపఁబడినవి. దీనినిబట్టి తాళపత్రప్రతులతో సరిచూచి బ్రౌనుదొరగారు మహాభారతసంశోధితముద్రణ మనఁదగిన యొకప్రతిని సిద్ధము చేయుటకై యత్నించుచుండినట్లు జోస్యులవారును ఇతరులును ఎఱిఁగి యుండినట్లు స్పష్టమగుచున్నది లండనుప్రతిలో సి పి. బ్రౌనుగారు పేర్కొనఁబడుట దీనిని రూఢిచేయుచున్నది. అది 1851_53 సంవత్సరముల నడుమ ముద్రితమై యుండును. ఈవిధముగా నది కరాలపాటి రంగయ్యగారి ముద్రణముతో సమకాలీన మగుచున్నదే కాని మనము ముందు భావించినట్లు దానికొక తరము పూర్వమునై యుండదు.

లండనుప్రతి యిట్లు మహాభారత ప్రథమ ముద్రిత ప్రతియను ప్రాముఖ్యమును గోల్పోవుచున్నను అది మనకు చాల ముఖ్యమైనదే. క్రీ. శ. 19 వ శతాబ్ది మధ్య

భాగమున నివసించిన ప్రసిద్ధవిద్వన్మణి ఆబూరి ఏకామ్రజోస్యుల వారి పేరుతో నది సంబద్ధమై యుండుటయే యిందుకుఁ గారణము. ఈ ప్రతిని వారియందలి గౌరవ మును సూచించుటకై ఏకామ్రముద్రణము లేక జోస్యుల ముద్రణము అని పేరిడుట యుచితముగా నుండునని నా యభిప్రాయము. దాని పైఁ గల విద్వత్తాముద్ర నిర్వి వాదమైనది. దాని సంపాదకత్వమును ప్రచురణమును బరిశీలించుటకు ముగ్గురు పండి తులు నియోగింపఁబడిరి. ఇంతేకాక యీ ముద్రణమునకు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌనుదొర గారి పరిశ్రమలఫలితముకూడ లభించినది. కరాలపాటి రంగయ్యగారు బ్రౌను గారి లిఖితప్రతుల యెడఁ గృతజ్ఞతను దెల్పియుండలేదు

ఈ ముద్రణము యొక్క ముఖపత్రముమీఁద 1755 శకవత్సరము ముద్రితమై యున్నది. దీనినిబట్టి అది (1755+78) 1833వ సంవత్సరమునఁ బ్రచురింపఁ బడెనని యనుకొంటిమి. కాని పరీధావి నామ సంవత్సర పుష్యశుద్ధ పాడ్యమీ సోమవారమని తెలుఁగు తేదీకూడ నీయఁబడినది. ఇది క్రీ. శ. 1853వ సంవత్సరము జనవరి 10వ తేదీకి. సమానమగును. అందుచే మేము చివరికి మా విమర్శన సాధనసామగ్రిలో నొకటిగా నంగీకరించిన లండన్ప్రతికి 1853 వ సంవత్సరమే ప్రచురణకాలముగా గ్రహింపవలసి వచ్చినది. దీనిప్రతిని మేము లండన్నందలి ఇండియాఆఫీసు గ్రంథాలయమునుండి సంపా దించి యుండుటచే దీనిని లండనుప్రతియని పేర్కొంటిమి. క్రీ. శ. 1852 సంవత్సరము ప్రాంతమున కరాలపాటి రంగయ్యగారిచేఁ బ్రచురింపఁబడిన ప్రతినిగూడ మేమెఱు గుదుము. ఈ రెండింటికిని ముందాదిపర్వపు ముద్రణమొక్కటి వెలువడి యుండెనని తెలియుచున్నది. ఇది వైయాకరణము రామానుజాచార్యులవారిచేతను పరవస్తు చిన్నయసూరిగారిచేతను సంపాదింపఁబడి వచనముతోఁగూడ 1847వ సంవత్సరమునఁ వెలువరింపఁ బడినది. ఎంత ప్రయత్నముచేసినను దీనిప్రతి మాకు లభింపలేదు. రావు బహాదరు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు దీనిని తమ బాలకవి శరణ్యములోఁ బేర్కొని యుండిరి. వారు దానినిగూర్చి యీక్రింది వివరములొసంగియున్నారు. అది భారతవచనమని పేర్కొనబడినది. "వైయాకరణము రామానుజాచార్యులుగారును, పరవస్తు చిన్నయసూరిగారును ఆదిపర్వమును సంపాదించియుండిరి. భారత వచనము వారు సిద్ధముచేసిన ఆదిపర్వమునకు వచనీకరణము. అది 1847లో ముద్రితమైనది. రామానుజాచార్యులుగారు పచ్చయప్పమొదలి ఉన్నతపాఠశాలలో సంస్కృతాంధ్ర పండితులుగా నుండిరి."

హయగ్రీవశాస్త్రిగారి ముద్రణము

వివరములు తెలియని మఱొక ఆంధ్రమహాభారత ప్రతికూడ మాపరిశీలనములోఁ గానవచ్చినది. ఇది 19వశతాబ్దిలో జీవించిన పురాణం హయగ్రీవశాస్త్రిల వారి పేర నున్నది. దీనిని చదలువాడ సుందరరామశాస్త్రిలవారును దండిగుంట సూర్య నారాయణశాస్త్రులవారును పేర్కొనియుండిరి. వారు 1913 లో భారత సంజీవనియను

1. బాలకవిశరణ్యము (1933 ముద్రణము) 26, 46 పుటలు.

టీకతోఁ గూడ తిక్కన సోమయాజి విరాటపర్వమును ప్రచురించిరి. తరువాత 1915లో నన్నయభట్టు ఆదిపర్వమునుగూడ ఆపేరుతోడనే టీకాసహితముగాఁ బ్రచురించి యుండిరి. వారిరువురును సుప్రసిద్ధ విద్వాంసులు. ఈసంశోధితముద్రణమునందలి ఆదిపర్వమును సిద్ధము చేయునప్పుడు మాకు వారి టీక పెక్కువిధముల నుపయోగపడి యుండెను. వారు తమటీకకు వ్రాసిన యుపోద్ఘాతములో మహాభారతముద్రణమును మొదటఁ బ్రచురించినవారు పురాణం హయగ్రీవశాస్త్రిలుగారని పేర్కొని యుండిరి. విరాటపర్వ టీక కాంగ్లమున తొలిపలుకువ్రాయుచు మధురానివాసులైన దివాన్‌బహద్దరు యమ్. ఆదినారాయణయ్యగారు కావించిన యొకసూచనకూడ నీ యభిప్రాయమును బలపఱుచుచున్నది. ఈ దివాన్‌బహద్దరుగారు మదరాసులో సెటిల్‌మెంటు డిప్యూటీ కమీషనరుగాఁ బనిచేసి విశ్రాంతివహించిరి. విరాటపర్వ భారతసంజీవని తొలిపలుకులో (9–8–1913) వారిట్లు వ్రాసిరి. తెలుఁగున శ్రీమహాభారత ముద్రణము లనేకము లున్నవి. అందు మదరాసుప్రభుత్వ రాజధానికళాశాలలో నాంధ్రపండితులుగా నుండిన పురాణం హయగ్రీవశాస్త్రిలుగారు ప్రచురించినది మొట్టమొదటిది ఈ ముద్రణము సుమారేఁబదియేండ్లక్రిందఁ బ్రచురింపఁబడినది. ఆదినారాయణయ్యగారు చెప్పిన కాలమును బట్టి చూచినచో నా ప్రతి 163 ప్రాంతమున ముద్రింపఁబడి యుండును. 1860 ప్రాంతమున వెలువరింపఁబడిన పెక్కు తెలుఁగుభారత ముద్రణములను బ్రిటిషు మ్యూజియమ్ కాటలాగు పేర్కొనుచున్నది కాని యందెచ్చటను హయగ్రీవశాస్త్రిలు వారి పేరు కానవచ్చుట లేదు.

ఇప్పటికొక శతాబ్దిపూర్వము మాత్రమే నివసించిన హయగ్రీవశాస్త్రిలవారి విషయమే యింత అస్పష్టముగను అసంపూర్ణముగను దెలియవచ్చుట వింతగానుండును. 19 వ శతాబ్ది పూర్వార్ధమున నుండిన సుప్రసిద్ధవిద్వాంసులలో వారొక్కరు. వారు వివేకాదర్శమను ముద్రణాలయమునకధిపతులుగా నుండిరి అందులో భూగోళదీపిక యను భూగోళఖగోళ శాస్త్రములకు సంబంధించిన గ్రంథమొకటి ప్రకటింపఁ బడినది. 1847 లో రాజధానికళాశాలయందలి పండితపదవికి హయగ్రీవశాస్త్రిలవారు వరవస్తు చిన్నయసూరిగారితో పోటీచేసియుండిరని తెలియుచున్నది[2]. హయగ్రీవశాస్త్రిలుగారు సంస్కృతాంధ్రములందుఁ బెక్కు గ్రంథములను బ్రచురించి యుండిరి[1]. వారు

1. ఆంధ్రవచన వాఙ్మయము– పు. 99 శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు.

2. చిన్నయసూరి జీవితము పు. 39. శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు.

3. మాసంస్థలో పండితులుగాఁ బనిచేయుచున్న శ్రీ నిడుదవోలు సుందరేశ్వరరావుగారు శ్రద్ధతో వెదకి హైదరాబాదునందలి శ్రీకృష్ణదేవరాయ గ్రంథాలయమువారు సేకరించిన సంస్కృత ముద్రిత ప్రతులలో హయగ్రీవ శాస్త్రిగారిచేఁ బ్రచురింపఁబడిన సంస్కృత భారత ప్రతిని గుర్తించిరి. ఇది తెలుఁగు లిపిలోనున్నది. ఆదిపంచకమునందలి ముఖపత్రము నష్టమైనది. యుద్ధపంచకమునకు మాత్రము ముఖపత్రమున్నది. దీనినిబట్టి పురాణం హయగ్రీవశాస్త్రిలుగారు ధర్మప్రచారసేవార్థమై మహాభారతప్రచురణమునకుఁ బూనిరని తెలియుచున్నది. మహాభారత మద్వైతవేదాంతమును బోధించునని శాస్త్రిలవారి నమ్మకము. విద్వచ్చూడామణియైన

1855 లో ఆంధ్ర భాగవతమును ప్రచురించుట సుప్రసిద్ధమే. ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమీవారు ప్రచురించిన ఆంధ్రభాగవతమున సంపాదకులు హయగ్రీవశాస్త్రులవారి ముద్రణమును బేర్కొనియుండిరి. 1848 లోఁ బ్రచురింపఁ బడిన భాగవతప్రతి నొకదానిని బ్రౌను దొరగారు పేర్కొనియుండిరి. కాని యిది పైని పేర్కొనఁబడినదే యగునో తద్భిన్నమో తెలియదు. రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు కరాలపాటి రంగయ్య గారిని గూర్చి వ్రాయుచు ఆంధ్రకవులచరిత్ర తృతీయ భాగమున వారు తెలుఁగున భారత భాగవత రామాయణములను బ్రప్రథమమునఁ బ్రచురించి యుండినట్లు తెల్పియుండిరి. కరాలపాటి రంగయ్యగారు ప్రచురించిన భాగవతమునే బ్రౌను దొరగారు పేర్కొనియుండిరాయను విషయమును నిర్ణయించుట కాధారములు లేవు.

ఆచార్య పి. పి. యస్. శాస్త్రిగారు తమ మహాభారత దాక్షిణాత్య ముద్రణము యొక్క యుపోద్ఘాతమున పురాణం హయగ్రీవశాస్త్రిగారిని బేర్కొని యుండిరి. ''మదరాసునగరమున సంస్కృత మహాభారతము తెలుఁగులిపిలో నాలుగు మార్లు ముద్రింపఁబడినది. 1. 1850 లో వెంకటరాయ శర్మగారిచే. 2. 1855–60 సంవత్సరముల నడుమ ఈముద్రణమునకుఁ బ్రచురణకర్తలైన వావిళ్ళ ముద్రాలయాధిపతులకు బంధువులైన పురాణం హయగ్రీవశాస్త్రులవారిచే 3 1870 లో వెంకటసుబ్బశాస్త్రిగారిచే. 4. 1929 లో నీముద్రణమునకుఁ బ్రచురణకర్తలైన వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే.'' అని వారు వ్రాసియుండిరి. దీనినిబట్టి

వేంకటనారాయణగారును కౌశికగోత్రోద్భవమైన సావిత్రమ్మగారును హయగ్రీవశాస్త్రిగారి మాతా పితరులు. సావిత్రమ్మగారు వేంకట శేషయ్యగారి కుమార్తె. హయగ్రీవశాస్త్రిగారు ప్రాచీన విద్యాశాఖలన్నిటియందును నిష్ణాతులై యుండిరి. వారికి సర్వతంత్ర స్వతంత్రులను పేరుండెను. తండ్రిగారి దయవలన వారు హయగ్రీవమంత్రమును బడసిరి దాని నుపాసించుటచే వారు సంస్కృత ప్రాకృతములందును దేశభాష యందును మహాపండితులైరి.

మహాభారత ప్రచురణ విషయమునఁ దాముపొందిన శ్రమను వారిట్లు వివరించిరి. "తాళపత్రప్రతులు దేశమునందలి వివిధ ప్రాంతములనుండి తేబఁడినవి వైశంపాయన నీలకంఠుల వ్యాఖ్యానములు శ్రద్ధతోఁ బరిశీలింపఁబడినవి. శ్లోకసంఖ్య వేయఁబడినది. అర్థము గూఢమును సందేహాస్పదమునైనప్పుడు సందేహనివృత్తికై నీలకంఠవ్యాఖ్య యుద్ధరింపఁబడినది. భగవద్గీతవిషయమున శ్రీ శంకర భగవత్పాదుల వ్యాఖ్యానము చేర్చఁబడినది."

ఈవిధముగా మహాభారతము వారిచే స్వకీయ వివేకాదర్శ ముద్రణాలయమున రాక్షస సంవత్సర మాఘశుద్ధ పూర్ణిమనాఁడు ముద్రింపఁబడినది. ఆ సంవత్సరము క్రీస్తుశకము 1856 అయినది.

దీనినిబట్టి పురాణం హయగ్రీవశాస్త్రులుగారు చిన్నయసూరిగారికిని కరాలపాటి రంగయ్యగారికిని ఆలూరి ఏకామ్రజోస్యులగారికిని సమకాలికులని నిర్ణీతమగుచున్నది. కాని వారిచేఁ బ్రచురింపఁబడెనని తెలియుచున్న తెలుఁగుభారతమునకు సంబంధించిన యన్వేషణమింకను అనిశ్చితఫలముగనే యుండిపోయినది.

క్రీ. శ. 1860 ప్రాంతమున హయగ్రీవశాస్త్రిగారు సారస్వతకార్యకలాపమున నిమగ్నులై యుండినట్లు స్పష్టమగుచున్నది. కాని వారు ప్రచురించినట్లు చెప్పఁబడు చున్న తెలుఁగుభారతమునకు నిర్దేశమెచ్చటను గానవచ్చుటలేదు. హయగ్రీవశాస్త్రి గారు ప్రచురించిన సంస్కృతభారతమునే ఆదినారాయణయ్యగారాంధ్రభారతమని భ్రాంతిపడి యుందురా? అట్లయియుండదు, ఏలయన విరాటపర్వ టీకాకారులు కూడ నది తెలుఁగుభారతమేయని తెల్పియుండిరి. దీనినిబట్టి హయగ్రీవశాస్త్రిగారి తెలుఁగు భారతముకొరకు మనమింకను వెదకవలసియున్నదని తోచుచున్నది. అది వావిళ్ళవారి యాంధ్రభారత ముద్రణమునకు మూలమైయుండును.

క్రీ. శ. 1860వ సంవత్సరమునకుఁ బూర్వమున్న ముద్రణములు

1860 వ సంవత్సరమునకుఁ బూర్వముండిన ఆంధ్రమహాభారత ప్రతుల పరిశీలనము వలనఁ దేలిన సారాంశమిది.

1. చిన్నయసూరిగారిచేతను రామానుజాచార్యులుగారిచేతను వెల్వరింపఁబడిన ఆది పర్వము — 1847
2. ఆలూరి ఏకామ్రజోస్యులవారిచేఁ బ్రచురింపఁబడి మేము లండనుప్రతి యని పేర్కొన్న ముద్రణము. 1851 — 53.
3. కరాలపాటి రంగయ్యగారి ముద్రణము. 1852.
4. పురాణం హయగ్రీవశాస్త్రిగారి ముద్రణము దీని వివరములు తెలియలేదు.
5. సి. పి. బ్రౌనుగారి కాగితపు లిఖితప్రతి (అప్రకటితము).

పై వానిలో 2వ దానినిగూర్చి లండనునందలి ఇండియాఆఫీసు అధికారులు సూచనను వ్రాసి పంపియుండిరి. "తెలుఁగుది — 7. యుద్ధ పంచకము. ఆర్. వెంకట కృష్ణ శాస్త్రులుగారిచే సంపాదిత మైనది. జ్యోతిషకళానిధి ముద్రణాలయము. 1772 శక సంవత్సరము" ఈ సంవత్సరము క్రీ. శ. 1850 తో సమానము.

మూఁడవది ఆలూరి ఏకామ్రజోస్యులవారి ప్రయత్నముల సమగ్రఫలమైన ముద్రణము. దీనిని సిద్ధముచేసిన ముగ్గురు సంపాదకులలో పై యుద్ధపంచకమునకు సంపాదకులైన ఆర్. వెంకటకృష్ణశాస్త్రిలు గారుకూడ నొక్కరు. ఈ రెండు ప్రతులును జ్యోతిషకళానిధి ముద్రణాలయమందే ముద్రింపఁబడినవి. దాని యజమానులు ఆలూరి ఏకామ్రజోస్యులవారు. వారు 1853వ సంవత్సరముననేకాక 1850వ సంవత్సరమునఁ గూడ నొకయుద్ధపంచకమును బ్రచురించి యుండిరాయను విషయము సందిగ్ధముగా నున్నది.

సి. పి. బ్రౌనుదొరగారి కృషి

సి. పి. బ్రౌనుగారి సారస్వత కృషిని గూర్చి యిచటఁ గొంత చెప్పవలసి యున్నది. తమ తెలుఁగు — ఇంగ్లీషు నిఘంటువు నుపోద్ఘాతమునందు బ్రౌనుగా

రీట్లు వ్రాసియున్నారు. "1827 వ సంవత్సరము నా ధనముతో భాగవత పరిష్కృత ప్రతియొకటి సిద్ధము చేయఁ బడినది. మదరాసులో తెలుఁగు భాగవతము 1848 వ సంవత్సరమున ముద్రింపఁ బడినది." వారిందు తాము మహాభారత పరిష్కృత ప్రతిని సిద్ధము చేయించినట్లు తెలిపియుండలేదు. ఆ నిఘంటు కార్యమున వ్యాపృతులై యుండి నప్పుడు వారు బహుశః దానిని గూర్చి గాఢముగా నాలోచించుచుండకపోవచ్చును. కాని తరువాత వారా ప్రశంసనీయమైన కార్యము నారంభించి యుందురు. తెలుఁగు మహాభారతమునకు సంబంధించిన వారి కృషికి ఫలితమైన మహాభారతముయొక్క కాగితపు ప్రతులు [సం. 163 - 164] మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత భాండాగారమున భద్రపఱుపఁ బడి యున్నవి. అందు వారిట్లు వ్రాసిరి: "మహాభారత మిప్పుడు ఛార్లెసు ఫిలిప్ బ్రౌనుగారి నిర్దేశము ననుసరించి మొట్టమొదటిసారి సంఖ్యాక్రమానుసారముగాఁ గూర్పఁబడి వేఱువేఱు పంక్తులుగాను బద్యములుగాను వ్రాయింపఁ బడినది. ఈప్రతిలో కావింపఁ బడిన మార్పులు నేను సేకరించిన ప్రతులలోఁ గానఁబడు భిన్న పాఠములు."

బ్రౌనుగారు వ్రాయించిన కాగితపు ప్రతులు మంచి స్థితిలో లేవు. క్రిములందు చాల రంధ్రము లొనరించినవి. పాఠములు పంక్తికిఁ బంక్తికి నడుమ వ్రాయఁ బడినవి. వానిని జదువుట మిక్కిలి కష్టము. ఎన్నుకొనఁబడిన పాఠములు ప్రక్కపుటలలో వ్రాయఁ బడినవి. బ్రౌనుగారి నిర్దేశము ననుసరించి యంగీకృతములైన పాఠముల నెవరో ప్రక్క పుటలలో వ్రాసి యుందురు. 163 వ సంఖ్య గల ప్రతిలో మొదటి నుండి పంచమాశ్వాస మందలి 190 వ పద్యము వఱకును, 164 వ సంఖ్య గల దానిలో పంచమాశ్వాసము నందలి 191 వ పద్యము నుండి తుది వఱకును వ్రాయఁబడియున్నది. 193 వ సంఖ్య గల యింకొక ప్రతిపై 163, 164 సంఖ్యలు గల వాని శుద్ధప్రతి వలెఁ గానవచ్చుచున్నది. ఈ లిఖితప్రతులలో వేనియందును. శకటరేఫములు కాని అఱసున్నలు కాని కానరావు. ఇందలి ప్రధానవిషయ మేమన నాయా సందర్భములకుఁ దగినట్లు సంస్కృత భారతము నుండి నిర్దేశము లొసంగఁ బడినవి. బహుశః ఇది ముద్రణమునకై సిద్ధము చేయఁబడిన ప్రతి కావచ్చును. 201 వ సంఖ్య గల ప్రతిలో ఆది పర్వమునందలి చతుర్థాశ్వాసము వఱకు మాత్రమే కలదు. ఇందర్ధానుస్వారములు పెట్టుటకుఁ బ్రయత్నము చేయఁబడి నది.[1]

ఆంధ్ర భారతము విషయమున బ్రౌనుదొరగారు కావించిన కృషివైని పేర్కొనఁబడిన ఆదిపర్వపు ప్రతులతో ముగిసి యుండలేదు. భిన్నములైన D సంఖ్యలు గల 47 కాగితపు ప్రతులున్నవి. చివరి మహాప్రస్థాన స్వర్గారోహణ పర్వములు తప్ప మిగిలిన యన్ని పర్వములకు సంబంధించిన పాఠాంతరములు నందుఁ గలవు. అవి రెండును మిక్కిలి చిన్న పర్వములు. బహుశః అవి యితరములైన కట్టలలోఁ గట్ట కట్టఁబడి యుండును. బ్రౌను దొరవారు పదునెన్మిది పర్వములను తాళపత్ర ప్రతులతో సరి చూపించి పాఠాంతములు వ్రాయించి పరిష్కృతమైన ప్రతిని సిద్ధము

1. 17-9-64 వ తేదీని ఆచార్య బండవల్లి లక్ష్మీరంజనముగారు శ్రీ టి. శ్రీధరశర్మ గారితోడను శ్రీ నిడుదవోలు సుందరేశ్వరరావు గారితోడను గలసి మదరాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారమందలి బ్రౌనుదొరవారి లిఖిత ప్రతులను బరిశీలించి యుండిరి.

చేయించి యుండుటని స్పష్టమగుచున్నది. ఆదిపర్వమునకు సంబంధించి నంతవఱకుఁ దాము సరిచూచుట కుపయోగించిన తాళపత్ర ప్రతులనుగూర్చి వారేమియు వ్రాయక పోయినను తరువాతి కొన్ని పర్వములకు సంబంధించిన విషయము తెల్పియున్నారు. ఆదిపర్వమును 7 తాళపత్ర ప్రతులతో సరిచూచి యుండిరి. విరాటోద్యోగాది పర్వముల విషయమున తాము పరిష్కృతప్రతిని సిద్ధము చేయుటకై సరిచూచిన తాళపత్ర ప్రతులను గూర్చి వారు వ్రాసియుండిరి. విరాటపర్వమును వారీక్రింది తాళపత్ర ప్రతులతో సరిచూచినట్లు తెల్పి యున్నారు.

1.	రావు బ్రహ్మాజీ పంతులుగారి	తాళపత్రము.
2.	వేమూరి సుబ్బారావుగారి	,,
3	వద్దిపర్తి వెంకయ్య (సామర్లకోట)గారి	,,
4.	గుడిమెట్ట పల్లయ్యగారి (జగన్నాథపురము)	,,
5.	తాడిగడప వీరేశలింగము [పెనుగొండ]	,,
6.	మన్నె కనకయ్య (ఏనాము) గారి	,,
7.	వత్సవాయి బుచ్చిసీతయ్యగారి [పెద్దాపురము]	,,
8.	పెద్దపూడి అయ్యవారి	,,
9.	మాశేటి సర్వేశలింగము (ఏనాము)గారి	,,
10.	మొగలితుర్తి గ్రామమునసబు [మాజీ]	,,

విరాటము, ఉద్యోగము, శాంతి మున్నగు బహుప్రచారముగల పర్వములకెక్కువ సంఖ్యగల తాళపత్ర ప్రతులు లభించెడివి. ఇతర స్థలముల బ్రౌనుదొరవారు పెక్కుముఖ్యములైన విషయములను ఏమకూర్చియున్నారు. డి. నెం. 211 అరణ్యపర్వము క్రింద ఆశ్వాసక్రమమున గ్రంథపరిష్కరణ మెట్లు జరిగెనో వారు సూచించియుండిరి.

అ ర ణ్య ప ర్వ ము

బ్రౌను పరిష్కరణకాలము లిట్లు తెల్పినాఁడు.

I "విళంబినామ సం॥ మార్గశిర శుద్ధ ౧౫ ల్కు సరియైన ౧౮౩౭ సం॥ డిశంబరు నెల ౧ తేది అరణ్యపర్వం తీర్పు ఆరంభించి ఆ సంవత్సర పుష్య బ ౧౪ లు ౧౮౩౮ సం॥ జనవరి నెల ౧౪ తేది వరకు ౧ ఆశ్వాసం సమాప్తం."

II "విళంబి సం॥ ఫాల్గుణ శుద్ధ ౧ ల్కు సరియైన ౧౮౩౮ సం॥ ఫిబ్రవరి ౧౪ తేది వరకు ౨ ఆశ్వాసం సమాప్తం."

III "విరోధి సం॥ ఫాల్గుణ బ॥ ౮ ల్కు సరియైన మార్చి నెల ౮ తేది వరకు ౩ ఆశ్వాసం సమాప్తం."

IV "వికారి సం॥ చైత్ర శుద్ధ ౧౩ ల్కు సరియైన మార్చి నెల ౨౭ తేది వరకు ౪ ఆశ్వాసం సమాప్తం"

V "వికారి సం॥ వైశాఖ శుద్ధ ౨ ల్కు సరియైన ఏప్రిల్ నెల ౧౫ తేది వరకు ౫ ఆశ్వాసం సమాప్తం."

VI "వికారి సం॥ వైశాఖ బ. ౬ ల్కు సరియైన మే నెల ౪ తేది వరకు ఆశ్వాసం సమాప్తం."

VII "వికారి సం॥ అధిక జ్యేష్ఠ శుద్ధ ౧౪ ల్కు సరియైన మే నెల ౨౭ తేది వరకు ౭ ఆశ్వాసం సమాప్తం."

బ్రౌనుగారికార్యమునకు సంస్కృతపదమైన పరిష్కరణమునకు బదులు న్యాయస్థానములందు వాడఁబడు 'తీర్పు' అనుపదమును వాడియుండిరి. వారు చాలకాలము మండల న్యాయాధికారులుగా నుండిరి. అరణ్యపర్వముయొక్క పరిష్కరణము లేక తీర్పు 1838 డిసెంబరు 1వ తేదీ నారంభింపఁబడి 1839 మే 27వ తేదీని ముగిసెను. 1840 జూలై 20 నాఁటి కుద్యోగపర్వ పరిష్కరణము ముగిసెను. ఇట్లే యితర పర్వములు తీర్పు విషయముల కూడ వారు వ్రాసి యుండిరి. శాంతి పర్వ పరిష్కరణ సందర్భమున ప్రత్యేకమైన యొకపాఠమును సమర్థించుటకై తెలుఁగు భారతమును సంస్కృత మూలముతో సరిచూచు కార్యమున కొక పండితుఁడు నియమింపఁ బడినట్లు కనిపించును. ఆ పండితుఁడు మధ్య నొకచోట "ఈపాఠమును దొరగారితోఁ జరిపించి నిశ్చయింపవలె"నని వ్రాసియుండెను; ఆంగ్లేయ పరిపాలనకాలమున దొర యనుపద మాంగ్లేయుని సూచించుటకు వాడఁబడుచుండెను. ఇచ్చట దొరగారనఁగా బ్రౌను దొరగారని యర్థము.

ఆలూరి పకాౖమజోస్యులవారు 1853 వ సంవత్సరమునందలి భీష్మపర్వాదియైన భారత ద్వితీయసంపుటమున కుపోద్ఘాతము వ్రాయుచుఁ దాము బ్రౌనుగారి గ్రంథసంచయమును గ్రంథాలయమును వినియోగించుకొన్నట్లు కృతజ్ఞతాపూర్వముగాఁ దెల్పియున్నారు. దీనినిబట్టి బ్రౌనుగారి పరిష్కృత ప్రతి యప్పటికి రూపొందియుండినట్లు తెలియుచున్నది. 1852 వ సంవత్సరము నందలి తమ ముద్రణములో కరాలపాటి రంగయ్యగారు బ్రౌనుదొరగారిని కాని వారి పరిష్కృత ప్రతిని గాని పేర్కొని యుండలేదు. తెలిసియో తెలువకయో తరువాతి భారత ప్రచురణకర్తలు పలువురు బ్రౌనుగారి ప్రతిని పాఠములను వాడుకొని యుందురు. మేము మూలముగా నుపయోగించిన వావిళ్ళ ముద్రణము బ్రౌనుదొరగారి పాఠములకు సన్నిహితముగా నున్నది. వావిళ్ళవారు స్వార్థరహితముగా సారస్వతసేవ యొనరించిన యా దొరగారికిఁ గృతజ్ఞత తెల్పిరో లేదో తెలియదు. పకాౖమజోస్యులవారు మాత్రము పండితులకుఁ దక్కని సంప్రదాయము నేర్పఱిచి యుండిరి.

1860 తరువాతి ప్రతులు - బ్రిటిషు మ్యూజియము గ్రంథాలయము – మద్రాసు రికార్డు ఆఫీసు

1860 తరువాత ముద్రింపఁబడిన ఆంధ్రమహాభారత ప్రతులను గూర్చి తెలిసికొనుటకు మనకు రెండాధారములున్నవి. 1. కొన్ని ముఖ్యములైన ముద్రణములను బేర్కొన్న బ్రిటిషు మ్యూజియము గ్రంథ పట్టిక. 2. 1867 వ సంవత్సరమందలి రిజిస్ట్రేషను చట్టము ననుసరించి గ్రంథ ప్రచురణములను "రిజిస్ట్రారు ఆఫ్ బుక్సు" అను నధికారి కార్యాలయమున నమోజు చేయవలసిన యావశ్యక మేర్పడెను. అప్పటి నుండియుఁ బ్రచురింపఁబడిన గ్రంథముల ప్రతులచ్చట భద్ర పఱుపఁబడి యున్నవి.

1867 తరువాత ముద్రింపఁబడినమహాభారతప్రతుల ఆరోపములు కనఁబడుచున్నవి. అందులోఁ గొన్ని వర్ణితములైనవి; కొన్ని వర్ణనము లేకుండ నూరక పట్టికలోఁ జేర్పఁబడినవి.

బ్రిటిషు మ్యూజియము గ్రంథాలయాధికారులు మేమడిగిన వెంటనే తమయొద్ద భద్రపఱుపఁబడిన మహాభారత ప్రతులకు సంబంధించిన సర్వవిషయములును మాకుఁ దెల్పియుండిరి. వారికి మా కృతజ్ఞతలు. వారు పట్టి పట్టికయే కాక యున్నచోట ముఖపత్రముల యొక్కయు నొండు రెండాంతర పత్రముల యొక్కయు ఛాయా పటములను గూడఁ బంపి యుండిరి వాని వివరము క్రింద నొసంగఁబడుచున్నది.

1. ఆదిపర్వము సం. 14174 L – 12 రుధిరోద్గారి. మదరాసు క్రీ.శ. 1863.
2. మూఁడు సంపుటములుగా నున్న సంపూర్ణ మహాభారత ప్రతి. సం. 14174 – L – 16. వింజమూరి కృష్ణమాచార్య సంపాదితము. మదరాసు 1864.
3. ఉద్యోగపర్వము – సం. 14174 K – 33 – 1864.
4. సభాపర్వము సం. 14174 K 23 – 1865.
5. యుద్ధ పంచకము సం. 14174 L – 13 – మదరాసు. 1875.
6. మహాభారతము – రెండు సంపుటములు – సం. 14174 L – 14. భద్రాచలం తిరుమల నరసింహాచార్యులవారిచే సంపాదితము – మదరాసు 1881.
7. ఆదిసభాపర్వములు. సం. 14174 K – 57 నెల్లూరు – 1896.
8. సభాపర్వము. సి. జానకిరామయ్యగారి టీకతో – 1899 సం. 14174 – K – 45.
9. ఉద్యోగపర్వము. పనప్పాకం అనందాచార్యులవారి ఆంగ్లోపాధ్యాతముతోఁ గూడినది – 1900.

10. మహాభారతము. శతఘంటం వేంకట రంగ శాస్త్రి గారి తొలి పలుకుతోఁ గూడి నది. రావు బహద్దరు కందుకూరి వీరేశలింగముగారిచేతను రాయదుర్గము నర సయ్యశాస్త్రిగారిచేతను సంపాదింపఁ బడినది. 3 సంపుటములు మదరాసు. 1901 సం. 14175. B - 1.

11. ఆరణ్యపర్వము. షష్ఠ సప్తమాశ్వాసములు — F.A పాఠ్య గ్రంథమునకు శ్రీ దండిగుంట సూర్యనారాయణ శాస్త్రిగారిచేతను వ్రాయఁబడిన టీక.

12. భారతసార రత్నావళి. పి. వి. సుబ్రహ్మణ్యరెడ్డి మదరాసు - 1885.[1]

వింజమూరి కృష్ణమాచార్యుల వారిచే సంపాదితమైన 1864 వ సంవత్సరపు ఆంధ్రమహాభారత ముద్రణము మనముద్రితప్రతుల పురోగతిలో నొక దశను సూచించును గావున మనకుఁ బరిశీలనార్హమైనట్టిది. బ్రిటిషుమ్యూజియము గ్రంథాలయము వారు దాని ప్రతిని సమకూర్చుట కంగీకరించిరి. కాని దాని నింతవఱకుఁ దెప్పించుకొన లేకపోతిమి. ఈ గ్రంథాలయమున ఆదిపర్వమునకు సంబంధించిన యింకొక తాళపత్రి ప్రతి కూడ నున్నది. ఈ తాళపత్రప్రతి యందలి మొదటి తుదిపత్రముల ఛాయా ప్రతులను గ్రంథాలయాధికారులు మాకుఁ బంపియుండిరి.

అది నన్నయగారి యాశీర్వచన శ్లోకముతో నారంభించుచున్నది. ఈ యొక్క శ్లోకమునఁగూడ సామాన్యదోషములును పాఠాంతర భేదములును గలవు. ఆది పర్వాంతమున గద్య మొసంగఁబడినది. దాని తరువాత దానిని వ్రాయించుకొన్న వారిని గూర్చి లేఖకుఁడు వ్రాసిన సూచన యున్నది "విశ్వావసునామ సంవత్సర తులామాసాష్టమీ గురువారమునాఁడు (ఇది 23-10-1845కు సమానము) నుట్కూపురి నివాసులును, అత్రింతల గోత్రులును, మన్కరు నాయనివారి కుమారులునైన బంగారయ్యగారు చదువుకొనుటకు సెదమంగళం నివాసియు చెవ్వంది లింగయ్య క్షేమజుని [బహుళః వైద్యుఁడై యుండును] కుమారుఁడునైన చొక్కలింగముచే వ్రాయఁబడినది''.

డా. కట్టమంచి రామలింగారెడ్డిగారి జనకులు సుబ్రహ్మణ్యరెడ్డిగారు భారతము నుండియు భాగవతము నుండియు నీతితత్త్వమయములైన పద్యముల నేరి 1885 వ సంవత్సరమున భారతసార రత్నావళి, భాగవతసార రత్నావళి యను పేర్లతో రెండు గ్రంథములను బ్రచురించిరి. వానిని 1926 వ సంవత్సరమున రామలింగారెడ్డి గారు మరల ముద్రించి యందుఁ దమ తండ్రిగారిని గూర్చి సంగ్రముగాఁ దెల్పియుండిరి. విద్వత్కవులైన శేషాద్రిరమణకవులు దాని కుపోద్ఘాతము రచించిరి. వారందు సుబ్రహ్మణ్యరెడ్డిగారు భారత పద్యములను 1863 వ సంవత్సరమున మదరాసు వాణీ నికేతన ముద్రణాలయమునందుఁ బ్రచురింపఁబడిన ప్రతినుండి సంగ్రహించిరని తెల్పియుండిరి, ఆ సంకలనమున మహాభారతము నందలి యన్ని పర్వములకును సంబంధించిన పద్యములుండుటచే 1863వ సంవత్సరపు ప్రతి సంపూర్ణ ప్రతియే యని యూహింప

1. కట్టమంచి సుబ్రహ్మణ్యరెడ్డిగారని యుండఁదగును. వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయమున కుపాధ్యాయులుగా నుండిన డా. కట్టమంచి రామలింగారెడ్డిగారి జనకులు.

వచ్చును. ఈ ప్రతి మాకింకను లభించి యుండలేదు శేషాద్రిరమణకవులు భారత సార రత్నావళి ద్వితీయ ముద్రణమందలి పద్యములను ఆనందముద్రణాలయము వారి భారత ప్రతితో సరిచూచి పాఠములను గుర్తించియుండిరి. ఈ విధముగా భారత సార రత్నావళి యీ సంశోధిత ముద్రణమునకుఁ బరంపరగాఁ దోడ్పడవచ్చును.

ఇండియా ఆఫీసు గ్రంథాలయము

లండనునందలి ఇండియాకార్యాలయ గ్రంథాలయపు అధికారులు మేమడిగినంతనే చాల తక్కువ వ్యయముతో మహాభారతమందలి పదునెన్మిది పర్వములకును ఒక్కని ఛాయాప్రతిని దీసి పంపియుండుటచే వారికి మేమెక్కువగా ఋణపడి యున్నాము. లండను ముద్రణమని[1] పేర్కొనఁబడిన యీప్రతి మావిమర్శ సాధన సామగ్రిలో మిక్కిలి ముఖ్యమైనది.

ఇండియా కార్యాలయ గ్రంథాలయ మందలి ముద్రిత ప్రతుల పట్టిక.

1. తెలుఁగు డి. 67, 68. యం. వేంకటకృష్ణమాచార్యులు, ఆర్ వెంకటకృష్ణశాస్త్రి. టి. విజయరాఘవకవి అనువారిచే సంపాదింపఁ బడినది. ఆదిపర్వము నుండి ఉద్యోగపర్వము వఱకు. ప్రథమ సంపుటము, జ్యోతిషకళానిధి ముద్రణాలయము. మద్రాసు. శక, 1755.

   ద్వితీయ సంపుటము, భీష్మపర్వమునుండి తుదివఱకు. జ్యోతిషకళానిధి ముద్రణాలయము, మదరాసు. శక 1755.

2. తెలుఁగు డి 71. ఆంధ్రభారతము. యుద్ధపంచకము. భీష్మపర్వమునుండి సౌప్తిక పర్వము వఱకు ఆర్ వెంకటకృష్ణశాస్త్రులవారి సంపాదితము. జ్యోతిషకళానిధి ముద్రణాలయము, శక. 1772. 294.592 V4A

3. తెలుఁగు. డి. 83, 84 ఆంధ్రభారతకావ్యము, కనాలపాటి రంగయ్య గారిచే సంపాదితము, రెండు సంపుటములు కళానిధి ముద్రణాలయము. మదరాసు 1852. 15200

   సి. పి. బ్రౌనుగారి నిర్దేశమున సిద్ధము చేయఁబడినది. దీనికి వారు స్వహస్తముతో టీక వ్రాసియుండిరి. ACC NO. 4806

1. ఈ ముద్రణమందలి ఆదిపర్వముతో నారంభించు మొదటిసంపుటమున ముఖపత్రము లేదని యిదివఱకు వ్రాసియుంటిమి. లండనుప్రతిలో నదిలేనిమాట నిజమే. తరువాత ఆంధ్ర విశ్వవిద్యాలయమువారి ప్రత్యేక సంచయమున ఆలూరి ఏకామ్ర జోస్యులవారి ఆదిపంచకము లభించినది. అందు ముఖపత్ర మున్నది. అది సరిగా లండనుప్రతియందలి భీష్మపర్వాది యగు ద్వితీయ సంపుటము మొదట నున్నదానివలెనే యున్నది, జ్యోతిషకళానిధి వర్తమాన తరంగిణీ ముద్రణాలయముల పేర్లందుఁగూడఁ బేర్కొనఁబడినవి.

4. తెలుఁగు డి. 54 హరివంశ పురాణము శంభుదాసుఁడైన ఎఱ్ఱాప్రెగడ రచించినది. కరాలపాటి రంగయ్యగారిచే[1] సంపాదితము అసంపూర్ణము ఉత్తర భాగము 4 ఆశ్వాసముల వఱకు కళానిధి ముద్రణాలయము. మదరాసు. 18[illegible]8.
ఇండియా కార్యాలయ గ్రంథాలయమున కాగితపు లిఖితప్రతు లేవియు లేవు.

1. కరాలపాటి రంగయ్యగారిని గూర్చి వివరములను వీరేశలింగము పంతులుగారి ఆంధ్రకవుల చరిత్ర — తృతీయ భాగమునుండి గ్రహింపవచ్చును.

కరాలపాటి రంగయ్యగారు (1814 — 1863) వైష్ణవ మతావలంబులైన వైశ్యశ్రేష్ఠులు. వారు కవులై భూతపురిమాహాత్మ్యము. కవిజనమనోహరము అను రెండు కావ్యములను రచించియుండిరి. వారు పచ్చయ్యప్ప మొదలి ఉన్నత పాఠశాలయందును, రాజధాని ఉన్నత పాఠశాల యందును ఆంధ్ర సంస్కృత పండితులుగాఁ బనిచేసి యుండిరి. వాణీమండపమని వర్ణింపఁబడు మదరాసునందలి హిందూ బాలికోన్నతపాఠశాలలోఁ గూడ వారు ప్రధాన పండితులుగాఁ బనిచేసిరి రంగయ్యగారాంధ్ర భారత భాగవత రామాయణములను బ్రచురించునట్లు వీరేశలింగము పంతులుగారు తెల్పియుండిరి. పైనొసంగఁబడిన పట్టికనుబట్టి వారు హరివంశమును గూడ సంపాదించి ప్రచురించినట్లు తెలియుచున్నది. లేఖక ప్రమాదములను దొలఁగించి యాంధ్రభారతాది గ్రంథములను బ్రచురించిన వారిలో రంగయ్యగారే ప్రథములని వీరేశలింగము పంతులుగారి యభిప్రాయము. మహాభారతమునకు సంబంధించినంతవఱకు పకాల్రమ జోస్యులవారి ప్రయత్నముకూడఁ గనవచ్చుచుండుటచే వారి యభిప్రాయము కొంతవఱకు మాత్రమే నిజమై యుండును. రంగయ్యగారియు జోస్యులయు ముద్రణములు రెండును సకాలమున వెలువరింపఁ బడినవి.

జోస్యులవారికివలె రంగయ్యగారి కార్థిక క్లేశమంతగా లేనట్లుకనిపించును. జోస్యులవారు తెల్పిన ఆర్థిక క్లేశములను జదువునప్పుడు హృదయము విషణ్ణమగును. రంగయ్యగారికి వి (విలందూడ) సోమసుందరం పిళ్లెగారను సంపన్నుల సాహాయ్య ముండెను. మహాభారత ముఖపత్రమునఁ బ్రకటింపఁబడిన కొన్ని హృద్యములైన పద్యములలో రంగయ్యగారు వారికిఁ గృతజ్ఞత వెల్లడించి యుండిరి. సోమసుందరం పిళ్లెగారి జనకులైన ముత్తయ్యపిళ్లె గారు వృద్ధాచలేశ్వరుని యనుగ్రహమును బడసి యుండిరి. శ్రీమతి మీనాక్షి వారి ధర్మపత్ని. ఆ పవిత్ర దంపతులకు సోమసుందరం పిళ్లెగారు జన్మించిరి. వా రుదార హృదయులై శిథిలములైన తటాకములను, దేవాలయములను, ఆరామములను, నూతులను, గ్రీష్మకాల జలాధారములను బాగు చేయించినట్లే సోమసుందరం పిళ్లె గారు కవిత్రయము వారిచే రచింపఁబడిన ఆంధ్ర మహాభారతమును లేఖక ప్రమాదములు లేకుండ పండితులచేఁ బరిష్కరింపఁజేసి నిర్దుష్టముగ ముద్రించుటకుఁబూని 1852 డిసెంబరు 26 వ తేదీకి సమానమైన పరీధావినామసంవత్సర మార్గశీర్ష పూర్ణిమనాఁడు (శక 1775) ముద్రణమునుఁ బూర్తి చేయించిరి. ఇంతకు ముందు సోమసుందరంగారు భాస్కర రామాయణమును, ఉత్తరరామాయణమును గూడఁ బ్రచురించిరి. ఇవి పి. కుమారయ్యగారి కళానిధి ముద్రణాలయమున ముద్రింపఁ బడినవి.

ఈకాలమున కళానిధి, జ్యోతిషకళానిధి, వర్తమాన తరంగిణీ వివేకా దర్శ ముద్రణాలయములు నాలుగుమాత్రమే యాకాలమునందలి ప్రముఖ ముద్రణాలయములుగాఁ గనఁబడుచున్నవి. ప్రామాణిక గ్రంథ ప్రచురణవిషయమున నవి యొండొంటితో స్పర్థనహించు చుండెను. ముద్రణ కార్యమారబ్ధమైన యా తొలినాళ్ళలో నవి కావించిన కృషి కెంతయుఁ బ్రశంసింప వలసియున్నది. ఈ దినములలో ముద్రితములగు గ్రంథములకంటెఁగూడ నవి నిర్దుష్టతరములుగా నుండుట గమనింపఁదగిన విషయము.

డెన్వరు ప్రజా గ్రంథాలయము
(అమెరికా సంయుక్త రాష్ట్రములు)

అమెరికా సంయుక్త రాష్ట్రములందలి కొలొరేడోలోని డెన్వరు నగరమందున్న ప్రజా గ్రంథాలయమున నొక ఆంధ్ర మహాభారత తాళపత్ర ప్రతి యున్నట్లు మాకుఁ దెలిసినది. ఆ గ్రంథాలయాధికారులతో నుత్తర ప్రత్యుత్తరములు జరిపితిమి. దానిని గూర్చి యీయఁబడిన ప్రథమ వర్ణనను బట్టి యది యుద్ధపంచకమునకు సంబంధించినదని యూహించితిమి. అది 120 సంవత్సరముల క్రిందటిదనియు, క్రీ.శ. 1800 కంటెఁ బ్రాచీనతరము కాదనియు వారు తెల్పియుండిరి. మఱియు నా తాళపత్రప్రతి మూఁడుభాగములుగా విభజింపఁబడినది. ఆ మూఁడు భాగములను డెన్వరు నగరమందలి ప్రజా గ్రంథాలయమును, గ్రీవాయందలి కొలరేడో రాష్ట్ర కళాశాలయు, ఫోర్టుకాలిన్సు నందలి కొలరేడో రాష్ట్రవిశ్వవిద్యాలయమును బంచుకొన్నవి. తమకుఁ దెలియని లిపిలోను భాషలోను వ్రాయఁబడిన వ్రాఁత తాళపత్రప్రతిని మిక్కిలి జాగరూకతతోఁ భద్రపఱుచునట్లు చేసిన దూరగతములైన యా గ్రంథాలయముల విజ్ఞానతృష్ణ యెంతయు మెచ్చుకొనఁదగియున్నది. అవి యా తాళపత్ర ప్రతిని మూఁడు భాగములుచేసి పంచుకొనుట కూడ మా కాశ్చర్యకరముగ నున్నది. ప్రస్తుతము మే మారంభపర్వముల సంపాదన కార్యమున నిమగ్నులమై యుండుటచేఁ బై తాళపత్రప్రతి చరిత్ర నెఱుంగుట కింకను గాఢ ప్రయత్న మొనరించి యుండలేదు.

1900 తరువాతి ముద్రిత ప్రతులు.

1860 నుండి 1900 వఱకును బంచమ వేదమందలి గౌరవము చేతనో, వ్యాపార దృష్టి చేతనో పలువురు ప్రచురణకర్తలు మహాభారతము నేకదేశముగనో సమగ్రముగనో ముద్రించుటకు యత్నములు కావించినను తరువాత నట్టి ముద్రణముల సంఖ్య క్రమముగాఁ దగ్గిపోయెను. అనంత వావిళ్ళ ముద్రణాలయములు రెండు మాత్రమే మహాభారత ప్రామాణిక ముద్రణములఁ బ్రచురించు విషయమున ప్రాముఖ్యము వహించెను. ఈ మార్పునకుఁ గారణము నూహించుట సులభమే. సాధారణముగ నే దేశముననైన ముద్రణ వ్యాపారము మొదట నారంభింపఁ బడినప్పుడు ముద్రణము లసంఖ్యాకములుగా నుండును. తరువాత నూత్న ప్రయోగమునకు సంబంధించిన నవ్యత సడలిపోవుటచేఁ బ్రజలు పాండితీ సాంకేతిక నిర్వహణములు రెండింట నున్నత ప్రమాణములను వాంఛింపఁ దొడఁగిరి. అపరిష్కృతములును అసుందరములు నైన ముద్రణము

యందలి లోపములను అముద్రితగ్రంథ చింతామణివంటి యుత్తమ పత్రికలు తీవ్రముగా విమర్శింపసాగెను. ఈ తీవ్ర విమర్శ ప్రవాహముల నడ్డుకొనుట క్లిష్టకార్యమయ్యెను. అందుచే చిన్న ప్రచురణకర్తలు మహాభారతమువంటి యుద్గ్రంథములను బ్రచురించు పనికిఁ బూనుట సులభము కాదని గ్రహించి యా రంగము నుండి తప్పుకొనిరి.

ఈ ముద్రణములలోఁ గొన్నింటిని గూర్చి లభ్యములైన వివరముల ననుబంధములో నొసంగెదము. మనకింక ఆనంద వావిళ్ల ముద్రణములు రెండుమ మిగిలినవి. విద్వత్సంపాదకత్వ సుందర ముద్రణముల విషయమున నీ రెండు ప్రతులును సమముగనే పోటీచేయుచున్నవి.

వావిళ్ళ, ఆనంద ముద్రణములు

వీనిలో నేది మొదటిది యను సమస్య మనల నెదుర్కొనుచున్నది. వీని పరిణామ చరిత్ర మున్నగు విషయములను వివరించుటకు నిర్వివాదమైన సాక్ష్యములు లేవు. లభించు సాక్ష్యములతోనే తృప్తిపడవలయును. 1870 వ సంవత్సరమునందలి మహాభారతాది పర్వమునకు సరస్వతి తిరువేంగళాచార్యులవారితో సంయుక్తప్రకాశకులుగా వావిళ్ళ రామస్వామి శాస్త్రులవారి పేరు కూడ కనఁబడుచున్నది[1]. ఇది హిందూ భాషాసంజీవనీ ముద్రణాలయమున ముద్రింపఁబడినది. ఈ సంవత్సరముననే ఈ గ్రంథకర్తలపేరు మీఁదనే మఱియొక గ్రంథముగూడ గానవచ్చుచున్నది [19/1.71—1870]. ఈమూఁలు వారుద్యోగపర్వమును ప్రచురించిరి.

అది ఉద్యోగ మొక్కటే యగునా యను విషయము స్పష్టముగాఁ దెలియదు. పుటల సంఖ్య 470. అని యీయఁబడినది. బహుశః అది ఆదిపంచక మంతయుఁ గావచ్చును. ఇంక వేమూరి వేంకట కృష్ణయ్యచెట్టి అండ్ సన్సువారిచేఁ బ్రచురింపఁబడిన ఆనంద

---

[1] కీ. శే. వావిళ్ళరామస్వామి శాస్త్రిులుగారి జీవితసంగ్రహమునకు (1832–99) రక్తాక్షి సంవత్సర ఆశ్వయుజ మాసపు (1924) సారస్వత సర్వస్వము (సంపుటి సంచిక–) చూడుఁడు. వావిళ్ళ రామస్వామి శాస్త్రిగారు నెల్లూరునకు సమీపమందలి దండిగుంటయను గ్రామమున జన్మించిరి. వారు సాంప్రదాయిక విధమున విద్యాభ్యాసము కావించిరి. విద్వాంసులు తాళపత్ర ప్రతులతో పడు క్లేశముల నీక్షించి వారు ముద్రణ వ్యాపారము నవలంబింప నిశ్చయించిరి. క్రీ. శ. 1853లో వారొక చిన్నముద్రణాలయమును స్థాపించి ప్రామాణిక గ్రంథముల నత్యంతశ్రద్ధతో ముద్రించుటకు వారు జీవితకాలమంతయుఁ గృషి చేసిరి. వారు విజయనగరమహారాజులైన ఆనందగజపతి రాజు గారియొక్కయు వెంకటగిరిమహారాజులయొక్కయుఁ బ్రశంసల నందుకొని యుండిరి. ముద్రణ స్ఖాలిత్యములను దొలఁగించుటకై వార వలంబించిన విధానమునుగూర్చి యొకకథ చెప్పుదురు. ముద్రణమునకు సిద్ధముచేయఁబడిన ఫారమును వారు ముద్రణాలయము బయటఁ బ్రదర్శించి అందేదైన దోషమును గనిపెట్టిన యెవ్వరికైనను వారు దోషము 1కి 8 అణాలచొప్పున నిచ్చుచుండెడివారఁట.

ముద్రణమును గూర్చి పరిశీలింతము. అముద్రితగ్రంథచింతామణిలో నీవ్యాపారసంస్థ పేరు వినవచ్చుచున్నది. 1894 వ సంవత్సరపు సంపుటములో దాని సంపాదకులైన పూండ్ల రామకృష్ణయ్యగారీ వ్యాపారసంస్థచేఁ బ్రచురింపఁబడిన యాంధ్ర భాగవతమును గూర్చి ప్రశంసాపూర్వకముగా వ్రాయుచు "వేమూరి వెంకటకృష్ణయ్య చెట్టి అండ్ సన్సువారు భాగవతమును వలెనే ఆంధ్ర మహాభారతమునుగూడ నత్యంతప్రశస్తవిధమునఁ బ్రచురించి వారి ప్రతిష్ఠను బ్రోదిచేసికొందురని యాశించుచున్నా"మని వ్రాయుండిరి.

దీనినిఁబట్టి మహాభారతము యొక్క ఆనందముద్రణము 1894 తరువాతనే వెలువడెనని తెలిసికొనవచ్చును. ఈ సందర్భముననే యీ సంస్థవారిచేతనే 1901వ సంవత్సరమున రావుబహద్దరు వీరేశలింగంపంతులుగారును రాయదుర్గం నరసయ్యశాస్త్రిగారును[1] సంపాదకులుగాఁ బ్రచురింపఁబడిన ప్రసిద్ధ మహాభారతముద్రణమునుగూర్చి చెప్పవలసి యున్నది. ఈ ముద్రణము యొక్క ప్రతిష్ఠకు ప్రామాణిక విద్వాంసులతో దానికిఁ గల సంబంధమే కారణము. అప్పటినుండియు ఆనందముద్రణాలయమువారు బుక్కపట్టణం రామానుజయ్యగారు, తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్యగారు, పురాణం సూర్యనారాయణ తీర్థులుగారు మున్నగు పండితప్రకాండుల సహకారమును బడయుచుండినట్లు గోచరించును.

తరువాత వెలువడిన ఆనందముద్రణము లన్నియు నించుక చేర్పు మార్పులతో దీని పునర్ముద్రికలే. కాని అవి యెవ్వియును వీరేశలింగము పంతులుగారికిఁ గాని, నరసయ్యశాస్త్రిగారికిఁ గాని కృతజ్ఞతలు ప్రకటించినట్లు కనఁబడదు 1907 వ సంవత్సరపు ముద్రణమునందలి తొలి పలుకులో తంజనగరం తేవప్పెరుమాళ్ళయగారు 1901 సంవత్సరపు ముద్రణాలయము యొక్క సంపాదకులను గూర్చి యేమియుఁ జెప్పియుండలేదు. పురాణం సూర్యనారాయణ తీర్థులవారు తమ 1922 వ సంవత్స

1. రాయదుర్గం నరసయ్యశాస్త్రిల వారు 19 వ శతాబ్ది చరమ పాదమున నివసించిన సుప్రసిద్ధ విద్వాంసులలో నొకరు. సుబ్బలక్ష్మాంబా లక్ష్మీనరసార్యులు వారితలిదండ్రులు వారు మదరాసునందలి క్రైస్తవ కళాశాలలో పండితులుగా నుండిరి. వారు 1894 వ సంవత్సరముననే కాళిదాసుని అభిజ్ఞాన శాకుంతలము నాంధ్రీకరించిరి. కందుకూరి వీరేశలింగంపంతులుగారి యనువాదము 1883 వ సంవత్సరముననే వెలువడెను. సులకమైన శైలిచేతను, మనోహరమైన భావ వ్యక్తీకరణము చేతను వీరేశలింగం పంతులుగారి యనువాద మిప్పటికిని అధికమైన జనాదరముఁ బడయుచున్నది. నరసయ్యశాస్త్రిగారు నాటకవ్యాఖ్యాతలకు సాధ్యమైనంత సన్నిహితముగా నుండవలెనను నుద్దేశముతో క్రొత్తయనువాదము నారంభించి యుందురు. నాటకమున నీచపాత్రలకు వ్యావహారిక భాషను వాడిన వారిలో నరసయ్యగారే ప్రథములని చెప్పవచ్చును. తరువాత వేదం వేంకట్రాయశాస్త్రిగారు తమ ప్రతాపరుద్రీయనాటకమున నీ ప్రయోగమును జయప్రదముగ నిర్వహించియుండిరి. ఆనంద ముద్రణాలయమువారి సారస్వత ప్రచురణములతో నరసయ్యశాస్త్రిగారికి సన్నిహిత సంబంధము కలదు.

రపు ముద్రణతో దీని కించుక పరిహారము కావించిరి. వారిందుఁ గూర్చిన మెలుఁగులను కూడ మనము పరిశీలింప వలెను. వీరేశలింగంగారును, నరసయ్యగారును తాము గ్రహించిన పాఠములను స్థిరపఱచుటకై పరిశీలించిన తాళపత్రప్రతులను పేర్కొని యుండలేదు.

కాని వారేవో కొన్ని తాళపత్రప్రతులను పరిశీలించి యుందు రనుటకు సందే హము లేదు. ఆనంద ముద్రణమున తరువాతి సంపాదకులందరికంటె వెక్కువశాస్త్రీయ మైన పద్ధతి నవలంబించి యుండిరి. వారు తాము పరిశీలించిన తాళపత్ర ప్రతుల నక్షర సంజ్ఞలచే సూచించి యుండిరి. దీనివలన పాఠకు లాయా తాళపత్ర ప్రతులను బరిశీ లించి స్వీయాభిప్రాయముల నేర్పఱుచుకొనుట కవకాశముండుటచే నిది వెనుకటివాని కంటె నుత్తమమైన పద్ధతి. కాని యింతకంటెను మెలుఁగులు తీర్చిదిద్దుటకు వీలున్నది. ఆనందముద్రణపు విద్వాంసులు కూడ తాము సరిచూచుటకై ఉపయోగించిన తాళపత్ర ప్రతులను గాని, యా ప్రతులనే వారు ప్రత్యేకముగా నెన్నుకొనుట కవలంబించిన సూత్రములను గాని, యా ప్రతుల వర్ణనాదులుగాని తెలిపియుండలేదు.

సంశోధిత ముద్రణము యొక్క తటస్థ స్వభావము.

నిజమైన సంశోధిత ముద్రణము లక్ష్యములైన సాక్ష్యములన్నియు విద్వత్సంఘ ముల ముందుంచి ప్రత్యేకములైన పాఠముల నంగీకరించుటో, తిరస్కరించుటో వారు స్వయముగా నిర్ణయించికొనుట కవకాశ మొసంగవలయును. సంశోధిత ముద్రణము సాధ్యమైనంతవఱకు తటస్థముగా నుండవలయును. సంపాదకుఁడు తన కిష్టము వచ్చిన పాఠము నెన్నుకొన వచ్చుననుటలో సందేహము లేదు కాని, యతఁడు తన యభిప్రాయ ములచేఁ బాఠకులను ప్రభావితుల నొనరించుటకు యత్నింప రాదు. సంశోధిత ముద్ర ణము నందలి పాఠములను నిర్ణయించుటలో ప్రస్తుతసంపాదకులు తాళపత్రప్రతులందలి పాఠములకే ప్రథమ ప్రాధాన్యము నొసంగి యుండిరి. కేవల సంఖ్యను బట్టియే వారు పాఠములను నిర్ణయించిరని దీని యర్థము కాదు. ఉత్తమ పాఠ మేకైక తాళపత్ర ప్రతిలో మాత్రము లభించినను దోష భూయిష్ఠములును నల్పములునైన పెక్కితర పాఠ ములకంటె దానికే ప్రాధాన్యము నొసంగిరి. ఈ దృష్టితోఁ జూచినచో వీరేశలింగం గారియు నరసయ్యశాస్త్రిగారియు ముద్రణము పరంపరాప్రాప్తమైనదే కాని వర్ణనా త్మక మైనది కాదు. నిజమునకు పూర్వపు ముద్రణములన్నియు పకా్రమజోస్యుల వారిదైనను, కరాలపాటి రంగయ్యగారిదైనను, తదితరులదైనను నొక విధముగా పరంపరాప్రాప్తములైనట్టివే. బహుశః బ్రౌనుదొరగారి ముద్రణము సంశోధనాత్మక మైయుండి యుండును. కాని అది ప్రచురితము కాలేదు.

సంశోధిత ముద్రణ భావోదయము

మహాభారతమునకు సంశోధిత ముద్రణము కావలెనను భావమీ శతాబ్దియా రంభముననే యుదయించెను. గ్రాంథిక వ్యావహారిక భాషావాదము మహాభారత సంశోధిత ముద్రణ భావోదయమునకు దారి చూపెను. కీ. శే. రావు సాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషా ప్రచారమునకై వాదము

చేయు సందర్భమునఁ బూర్వమున్న లేఖన విధానముల నన్నిటిని బరిశీలింపఁ దొడంగిరి. ప్రాచీన లేఖనములలో వ్యావహారికభాష ప్రయోగింపఁబడినదేమో పరిశీలించుటకై వారు ప్రాంత లిఖిత ప్రతులనన్నిటిని గాలించిరి. దీనివలనఁ గొన్ని నూతన విషయములు వెలుఁగునకు వచ్చెను. భాషాపారిశుద్ధ్యము వాంఛించువారిచే వ్యావహారిక భాషలో వ్రాయఁబడిన పెక్కు భాగములు గ్రాంథికభాషగా పరివర్తనము పొందింపఁ బడినవని వారు కనుగొనిరి. పండితుల యీ నిరంకుశచర్యను వారు తీవ్రముగా నిరసించిరి.

ఈ సమయముననే రామమూర్తి పంతులుగారును వారి కుమారులైన డా. సీతాపతిగారును అప్పకవీయము వంటి ప్రముఖచ్ఛందో లక్షణ గ్రంథములకు విద్వన్ముద్రణములను సిద్ధము చేయుట యందు వ్యాపృతులై యుండిరి. అప్పకవివంటి లాక్షణికులు ఆంధ్రచ్ఛందస్సును గూర్చి తమకుఁగల యభిప్రాయముల కనుగుణముగా మహాభారతము నందలి పాఠములను మార్చివేసిరని గ్రహించి వారాశ్చర్య చకితులైరి. ఆంధ్ర మహాభారతము యొక్క ప్రామాణికత్వము నెల్లరు నంగీకరించిరి. ఈ ప్రామాణిక గ్రంథము నందలి పాఠములు చిరప్రతిష్ఠితములైన సిద్ధాంతముల కనుగుణముగాఁ జేయఁబడినచో నా సిద్ధాంతముల కెక్కువ ప్రాముఖ్యమును పావిత్ర్యమును గలుగును. ఈ విధానము వలన నన్నయయునితర భారతకవులును గావించిన ప్రయోగములను యథాతథముగఁ గాక యింకొక రూపమునఁ గనఁబడునట్లుచేసి తాను వారి నెంతో యన్యాయముచేసినట్లు పండితులు గ్రహింపలేకపోయిరి. ఈ సందర్భమున అచ్చునకును హల్లునకును యతిమైత్రి పాటించుటకు వీలున్న అఖండయతిని ముఖ్యోదాహరణముగా గ్రహింపవచ్చును. ప్రసిద్ధమహాకవుల పాఠములు విచక్షణావిహీనముగ మార్చి వేయఁబడుట గాంచి పంతులుగారు ముద్రిత గ్రంథముల నంతకంటెఁ బూర్వతరములైన లిఖితప్రతులతోఁ బోల్చి చూడవలసిన యవసరమెంతో యున్నదను నిశ్చయమునకు వచ్చిరి. అట్లు చేయుట వలన కవుల మూలరచనకు సన్నిహితముగా నుండు గ్రంథముల తొల్తటిరూపము ప్రతిష్ఠితమగుట కవకాశముండును.

శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు

గిడుగు రామమూర్తి పంతులుగారీ విషయమునఁ దమ యభిప్రాయము నిట్లు వెల్లడించిరి

"రాజరాజ నరేంద్రుని కీర్తికి పరమాధారముగా నన్నయ రచించిన భారతమున్నది. ఇది రాజమహేంద్రవరమందు వెలసినదవుటచేత దీనియందు అక్కడివారికి అత్యంత గౌరవముండుట ఉచితమే. వారితోపాటు తెలుగు వారందరున్ను దానిని ఆదరిస్తున్నారు. అయితే తెలుగు పాండిత్యము యొక్క దురదృష్టముచేత, నన్నయ భారతము పుట్టి తొమ్మిది శతాబ్దములయినా, నిర్దుష్టమై విశ్వసనీయమైన పాఠములు గల గ్రంథము దొరకదుగదా. ఇంతవరకున్ను తగిన ఉద్యమముచేసి ఈ పవిత్రగ్రంథము

రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక. పుట. 128. ప్రచురణ – 1928.

యథాస్థితి లోనికి ఉద్ధరించక ఉపేక్షించి భాషాభిమానులు దోషులయినారు ఇకనైనా ఆ పనికి పూనుకోకపోతే తెలుగువారి భాషాభిమానము మిధ్య అని తెలుగు వారికి అపకీర్తి కలుగుతుంది. మహానుభావులు, కార్యదక్షులు పట్టుదలతో పనిచేస్తే శీఘ్రము గానే ఉద్దేశము నెరవేరుతుంది. ఇప్పుడు విజృంభించిన దేశాభిమానమున్ను వాస్తవ మయితే ఈ కార్యము చేయబూనుకొన్నవారికి కావలసిన సాయము దొరకకపోదని నమ్ముతున్నాను."

మహాభారత సంశోధిత ముద్రణము కావలెననుట కిదియొక గంభీరమైన శంఖ ధ్వనియని చెప్పవచ్చును. సుమారు నలువది యాఁడేండ్ల క్రిందట చేయఁబడిన యీ ధ్వని యుపేక్షితమై వృథాగా పోలేదని సంతోషించుచున్నాము.

డాక్టరు డి. యస్. రెడ్డిగారి సమర్థమైన యాధ్యక్ష్యమున ముందంజ వేయు చున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ మా ధ్వని నాలకించి దానికి కార్యరూప మొసంగ నాయితమయ్యెను. మేమిప్పుడా ప్రవాహము యొక్క మధ్యభాగమున నున్నాము కూలము లింకను కన్నులకు గోచరించుటలేదు.

మహాభారత సంశోధిత ముద్రణమును గూర్చి కడచిన తరమునందలి విద్వాంసుల యభిప్రాయముల నెక్కువగా చెప్పవలసిన యవసరములేదు కీ. శే. డా. సి. ఆర్. రెడ్డిగారు కూడ మహాభారత సంశోధిత ముద్రణము కావలెనన్న యుద్దేశము నభిమా నించిన వారిలో నొకరు. మహాభారత మన్న వారికిఁ బరమప్రీతి.

సుక్తాంకరు స్మారకసంచికలఁ బ్రచురణమును బ్రశంసించుచు వారు వ్యక్తము చేసిన యభిప్రాయ మీక్రింద నొసంగఁబడుచున్నది.

"డాక్టరు ఆర్.జి. భండార్కరుగారి మరణానంతరము సంస్కృత ప్రాచ్యభాషా విజ్ఞానము విషయమున భారతదేశమునకు కలిగిన అపారనష్టములలో డా. వి. యస్. సుక్తాంకరుగారి ఆకస్మికమరణము మిక్కిలి తీవ్రమైనది. వారు కేంబ్రిడ్జిలో నాకు సమ కాలికులు. ఆధునిక భారతదేశమున నిర్వహింపఁ బడుచున్న మహాకార్యములలో సం స్కృత మహాభారత సంశోధిత ముద్రణము సుమారిరువదియేండ్లనుండి సాగుచున్నది. ఈ కార్యమునకుఁ గావలసి నయపారపరిశ్రమయు, తులనాత్మక పరిశీలనమును. విమర్శన సామర్థ్యమును ఊహకందనట్టివి" డా. రామలింగారెడ్డిగారు ఆంధ్రమహాభారతమునకుఁ గూడ నిట్టి సేవ జరుగుటకెంతయో వాంఛించిరని వేఱుగా ప్రసక్తవసరములేదు.

రామమూర్తి పంతులుగారు ఆంధ్రమహాభారత సంశోధిత ముద్రణముకావలె నని చెప్పుటతో నూరకుండక దానిని కార్యరూపమున నుంచుటకు,గూడ నారంభ మొన రింపఁ దొడఁగిరి. ఉత్తములగు ప్రాచీనతరములునైన పాఠములు బడయుటకై వారాదిపర్వమును లిఖితప్రతులతోఁ చూచుటకారంభించినట్లు కన్పించును. వారి పరి శ్రమలఫలము మేము సాధనసామగ్రిగా గ్రహించిన గి. గి$_1$ అను పాఠములతోఁ

సుక్తంకర్ స్మారక. సంచిక 2సం. తొలిపలుకు పుట – 7.

గూడిన సంపుటములో గోచరించును. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయ గ్రంథాలయములో భద్రపఱుపఁబడిన రామమూర్తి పంతులుగారి సొంతప్రతి. మధ్యమధ్య తెల్లకాగితములు వేసికుట్టి రామమూర్తిపంతులుగారు తాము సేకరించిన పాఠములు వందు గుర్తించిరి. వారి మరణానంతరము వారిగ్రంథము లాంధ్ర విశ్వవిద్యాలయమునకు బహూకరింపఁబడినవి. వారు సేకరించిన పాఠముల కాధారములను నిర్దేశించుచు నందొక సూచనయున్నది. పంతులుగారు 1914 వ సంవత్సరపు వావిళ్ళవారి ఆంధ్రభారత ముద్రణమును తమ తులనాత్మకపరిశీలనమునకు మూలముగా గ్రహించిరి. కొంచెమించుగా మే ముపయోగించిన ప్రతియునదియే. దీనిని వారు తంజావూరు నందలి సరస్వతీమహాలు గ్రంథాలయపు తాళపత్ర ప్రతులతోడను, 1847వ సంవత్సరమున ప్రచురింపఁబడిన ఆదిపర్వముతోడను సరిపోల్చియుండిరి. ఇందు మొదటిదానికి గి$_1$ అనియు, రెండవదానికి గి యనియు మేము పెట్టిన గుర్తులు. దీనినిబట్టి పంతులుగారు పాఠములను సరిచూచుటకొక ముద్రితప్రతితోపాటు (1847నాటి ముద్రణము), కొన్ని తాళపత్రప్రతులను గూడ నెన్నుకొని యుండిరని తెలియుచున్నది. వారెన్ని తాళపత్రప్రతులను గ్రహించిరో, ఏ సూత్రముల ననుసరించి వానినెన్నుకొనియుండిరో, వారిసూచనల ననుసరించి పనిచేసిన పరిశీలకులెవ్వరో మనకుతెలియదు. ఈపాఠము లాది పర్వమునకు మాత్రమే లభించుచున్నవి. సభాపర్వభాగము పాఠశూన్యమై యున్నది. ఈవిధముగా మహాభారత సంశోధిత ముద్రణమునకు రామమూర్తిపంతులుగారు నాంది వాక్యమును బఠించిరి. వ్యక్తిగతముగా తమకున్న పరిమిత ధనసౌకర్యముతో వారింత కంటె నధికము చేయఁజాలక పోయిరి.

జయంతి రామయ్య పంతులు గారు [1]

మహాభారత సంశోధితముద్రణమను ఘనకార్యమున నిట్టి తాత్కాలిక ప్రయత్న మభిలషించిన ఫలము నీయఁజాలదని తెలియవచ్చినది. దానికి దేశమంతయు వెతకి సేకరించిన తాళపత్ర ప్రతులును, కొన్ని ప్రాచీనములును నుండవలయును. ఈ కార్యము ధనసంపద పుష్కలముగా నున్న యొక పెద్దసంస్థ చేపట్టినఁగాని జయప్రదము కానేరదు. కాకినాడయందలి ఆంధ్రసాహిత్యపరిషత్తువారు దేశమంతయుఁదిరిగి తాళ

1. జయంతి రామయ్యపంతులు గారు (1860–1941) గ్రాంథికాంధ్ర భాషా వాదమునకు మూల స్తంభము వంటివారు. గిడుగు రామమూర్తి పంతులుగారు సారస్వతము నందే కాక విద్యావిధానమున నన్నిదశలందునుగూడ శిష్టవ్యవహారభాష ప్రవేశపెట్టవలె నని పోరుసాగించుచుండ రామయ్యపంతులుగారు గ్రాంథికభాషనే బలపఱుచుచు పర్వతము వలె స్థిరముగా నిలఁబడిరి. వారి గ్రాంథికాంధ్రభాషావాదము గ్రాంథికశైలి యావశ్యకమును నిరూపించు శక్తిమంతమైన ప్రయత్నము. ప్రధానముగా వారి ప్రయత్నము మూలముననే విశ్వవిద్యాలయములలో గ్రాంథికాంధ్రభాష నిలువఁజాలినది. రామయ పంతులుగారు చరిత్రపరిశోధనయందును, శాసన పరిశీలనమునందును గూడ నిపుణు యుండిరి. వారు భారతప్రభుత్వ పక్షమున పెక్కుశాసనములను సంపాదించి యుండి . ఆంధ్రసాహిత్యపరిషత్తును, సూర్యరాయాంధ్ర నిఘంటువును రామయ్య పంతులుగారి నామధేయము నాంధ్రులకు శాశ్వత స్మరణీయమొనరించును.

పత్రప్రతులు సేకరించుట కారంభించిరి. ఈ మహాకార్యమునకు సూత్రధారులని చెప్పదగినవారు కీ. శే. జయంతి రామయ్యపంతులుగారు. దీనికికావలసిన యార్థిక సాహాయ్యమును ఆంధ్రభోజ బిరుదాంకితులును పిఠాపురము మహారాజులును నైన కీ. శే. రావు సూర్యారావు బహద్దరువారు సమకూర్చియుండిరి కాకినాడయందలి ఆంధ్ర సాహిత్య పరిషత్తు గ్రంథాలయమందే బహుశః మహాభారతమునకు సంబంధించిన తాళపత్రప్రతు లధిక సంఖ్యాకముగాఁ గలవు.[1] మహాభారత సంశోధిత ముద్రణమును సిద్ధముచేయు సందర్భమున నీగ్రంథాలయము నుండియు మేము పెక్కుతాళపత్రప్రతులను తెప్పించుకొని యుంటిమి.

మహాత్మాగాంధిగారి సహాయనిరాకరణోద్యమముతో దేశమునందు ప్రాంతవిభువలన భారతీయ సంస్కృతిని పునరుజ్జీవింపఁజేయు కోరిక పొడసూపినది. వాఙ్మయరంగమున నది తాళపత్రప్రతులను ప్రాచీనగ్రంథములను సేకరించి భద్రపఱుచు రూపము నొందినది. పెక్కుసంస్థలీ కార్యమున కాదరము వహించినవి. ఐకమత్యముతోఁ గూడిన ప్రయత్నమును, సేకరించిన సారస్వతకోశములను భద్రపఱుచు కేంద్రగ్రంథాలయమును ఉండినచో ఆ ప్రయత్నమధికముగా ఫలవంతమైయుండినది. కాని ఆరెండును లేకపోయినవి. అందుచేఁ గొన్ని గ్రంథాలయములు తమంతతాము, కొన్ని తాళపత్రప్రతులను సేకరించినను ఆరంభమందలి ఉత్సాహమించుక తగ్గిన పిమ్మట వానిని సరిగా భద్రపఱుపఁజాలకపోయినవి. అందు కార్థికస్తోమతయే కాక అపారమైన శ్రద్ధకూడ నుండవలెను. ఉస్మానియా విశ్వవిద్యాలయాంధ్రశాఖవారు 1964 లో మహాభారత సంశోధిత ముద్రణప్రచురణమును సిద్ధముచేయ నిశ్చయించి తాళపత్రప్రతులను సేకరించుట కారంభించునాఁటికి వానిలోఁ బెక్కు శిథిలములై పోవుట సంభవించినది. దేశమున సరియైన ముద్రణవ్యాపారము సుమారు 135 యేండ్లకుఁబూర్వమే ప్రవేశఁబెట్టఁబడియుండుటచే ప్రత్యేకవ్యక్తులు తాళపత్రప్రతుల విషయమున శ్రద్ధవహించుట మానివేసి గ్రంథ పరిణామ విధానమునందలి యీదశను వారు పూర్తిగా విస్మరింప నారంభించిరి.

1. ఈ పరిషత్తున కధికారులకును, ముఖ్యముగా దానికి కార్యదర్శులైన శ్రీ దంటు భాస్కరరావు గారికి — ఆదిపర్వమునకు సంబంధించిన 127 తాళపత్రప్రతులను సభాపర్వమునకు సంబంధించిన 17 ప్రతులను, ఆరణ్యపర్వమునకు సంబంధించిన 19 ప్రతులను మాకుఁ బంపినందుకు మేమెంతయుఁ గృతజ్ఞులము. ఆరణ్యపర్వము అశుభప్రదముగా పరిగణింపఁ బడుటచే దానిప్రతులు వ్రాయుటకు ఎక్కువమంది ప్రయత్నించెడివారుకారు. అందుచే వానిసంఖ్య తక్కువగానున్నది. ఒక్క కాకినాడ పరిషత్తువారే ఈ పర్వమునకు సంబంధించిన 13 తాళపత్రప్రతులను మాకొసంగఁజాలిరి. ఇట్లే ముందుముందుకూడ నీపరిషత్తువారు విద్వాంసులును, పరిషదధ్యక్షులునైన శివశ్రీ బండారు తమ్మయగారి ఆశీస్సులతోపాటు సంపూర్ణసహకారముగూడ నొసంగుదురని విశ్వసించుచున్నాము

తాళపత్రప్రతి సంగ్రహణము

రాజమహేంద్రవరము నందలి గౌతమీ గ్రంథాలయమువంటి కొన్ని ప్రాంత గ్రంథాలయములు తాళపత్రప్రతుల నతి కష్టముమీఁద భద్రపఱుపఁగల్గినవి. గౌతమీ గ్రంథాలయమువారు మేమడిగినంతనే తమ యొద్దనున్న తాళపత్రప్రతులను దయతో మాకుఁ బంపియుండిరి. రాజమహేంద్రవరమునందలి ఆంధ్రదేశ–చరిత్ర–పరిశోధన సంఘము వారియొద్దఁ గూడఁ గొన్ని తాళపత్రప్రతు లున్నవి. కాని వానిని బయటి వారి కిచ్చుట వారి కభిమతము కాదు. వారు తమ యొద్ద నున్న తాళపత్రప్రతుల వర్ణనాత్మకపట్టికను ప్రచురించిరి. పిఠాపురమునందలి శ్రీ సూర్యరాయ విద్యానంద పుస్తక భాండాగారము వారు తమ యొద్ద నున్న తాళపత్రప్రతుల నుపయోగించు కొనుటకై మా కిచ్చియుండిరి.[1] కీ. శే. రావు సూర్యారావు బహద్దరువారు గొప్ప విద్యాపోషకులగుటచే పిఠాపురరాజసౌధమున నమూల్యములైన తాళపత్రప్రతు లెన్నో యుండునని మే మాశించితిమి. కాని నిరాశ పొందవలసి వచ్చినది. ప్రార్థనాపూర్వకములైన మా లేఖలకుఁ బ్రత్యుత్తరములు రాలేదు. జమీందారీలు రద్దు చేయఁబడిన పిమ్మట వచ్చుటఁగల పరిస్థితుల కిదియొక మంచి దృష్టాంతము. క్రీ. . 19 వ శతాబ్దిలో నివసించిన భారతము లక్ష్మీపతి సోమయాజిగారి భారత కూలంకషా వ్యాఖ్య కానరాకపోవుట తీరని నష్టములలో నొకటి. శ్రీ పిఠాపుర మహారాజులుంగారు తమ గ్రంథాలయము కొఱకు దానిని వ్రాయించియుండిరని చెప్పుదురు. తరువాత నది మహారాజుగారు సిద్ధము చేయించుచున్న సూర్యరాయాంధ్ర నిఘంటువు కార్యాలయమునకుఁ బంపఁబడినది. పిమ్మట నమూల్యమైన యాగ్రంథమదృశ్యమై పోయినదని చెప్పుచున్నారు. సుప్రసిద్ధ సారస్వతాభిమానులును, పిఠాపుర రాజవంశమునకు సన్నిహిత బంధువులునైన శ్రీ చెలికాని లచ్చారావుగారి నివాస గ్రామమైన చిత్రాడకు మా ప్రతినిధిని బంపియుంటిమి. కాని యాప్రయత్న మేవిధముగను ఫలించి యుండలేదు.

తెలంగాణము

1922 వ సంవత్సరమున తెలంగాణము కూడ గాఢనిద్ర నుండి మేల్కొల్పఁబడినది. పునరుజ్జీవనోద్యమ ప్రతిధ్వను లిక్కడఁ గూడ నస్పష్టముగా వినఁబడినవి. నిజామురాష్ట్రాంధ్ర మహాసభవారు సారస్వత సేవచేయుట కారంభించి సుప్రసిద్ధ విద్వత్కవులు శేషాద్రిరమణ కవులను తాళపత్రప్రతులను, శాసనములను సేకరించుటకై దేశమునందలి యన్నిభాగములకుఁ బంపియుండిరి. వారు సంగ్రహించిన తాళపత్రప్రతులే శ్రీ లక్ష్మణరాయ పరిశోధక మండలికి మూలబీజములు. ఈ మండలివారును హైదరాబాదు నందలి సారస్వతసంస్థలలో ప్రముఖమైన ఆంధ్రసారస్వత పరిషత్తువారును

1. మా పూర్వవిద్యార్థియుఁ బ్రస్తుతము నానక్రామ్ భగవాన్‌దాస్ కళాశాలలో నాంధ్రోపన్యాసకుఁడు నైన శ్రీ వి. సుబ్బారావు (శశాంక) గారి తాళపత్రప్రతులను మాకు సంపాదించుటలోఁ గావించిన ప్రయత్నముల నిచట సంతోషకృతజ్ఞతలతో స్మరించుచున్నాము.

మాకు కొన్ని తాళపత్రప్రతుల నిచ్చియుండిరి. ఇంతకంటె ప్రాచీనమైన హనుమ కొండ యందలి రాజరాజనరేంద్రభాషానిలయము నుండి మేమెక్కువ సాహాయ్యము వాశించితిమి. ఆ గ్రంథాలయమునఁ గొన్ని మంచి తాళపత్ర ప్రతులున్నమాట వాస్తవమే, కాని దురదృష్టవశమున మేము వానిని బడయఁ జాలమైతిమి. కరీంనగర గ్రంథాలయమున కధ్యక్షులైన శ్రీ వేంకట్రామారావుగారు మాకు కొన్ని మహాభారత తాళపత్రప్రతుల నొసంగియుండిరి. కడచినతరమునందలి కొన్ని ప్రముఖ సంస్థానముల లోని గ్రంథాలయముల శోచనీయ పరిస్థితులనిట చెప్పవలసియున్నది. ఈ సంస్థాన గ్రంథాలయ నిధానముల నుండి అవశిష్ట గ్రంథములనైన వెదకిరక్షింపవలయునని తత్తదధికారులకు విన్నవించుటకే యీ వాక్యములు వ్రాయుచున్నాము. గద్వాల వంటి ప్రసిద్ధ విద్యాకేంద్రము నుండి అట్టకట్టుకొనిపోయిన కొన్ని తాళపత్ర ప్రతులమ మాత్రమే మేము పొందఁజాలితిమి. శ్రీ వేంకటగిరి మహారాజులుంగారి అమూల్య తాళపత్రగ్రంథ సంగ్రహమునకు గూడ నిట్టిగతియే పట్టినదని విని మేము చాల విచా రించుచున్నాము. అచ్చటను తదితర స్థలములందును గూడ చెదపురుగులు తాళపత్ర ప్రతులకు చాల నష్టము కలిగించినవి. జనాదరపాత్రులును విద్వత్పరి పాలకులునైన ఆనందగజపతి మహారాజుగారు కొలువుతీర్చియుండిన విజయనగర దుర్గమునుండి మేమొక్క తాళపత్ర ప్రతినైన పొందఁజాలక పోతిమి.

విజయనగర దుర్గమునందలి గ్రంథాలయములో నుంచఁబడిన తాళపత్రప్రతులను గూర్చియు ప్రాచీనముద్రిత గ్రంథములను గూర్చియు కొన్ని వివరములిచ్చట చెప్పఁ బడుచున్నవి. ఆంధ్రవిశ్వవిద్యాలయములోఁ బనిచేయుచున్న శ్రీ యం. వి. సత్యనా రాయణగారు మాకీ వివరములను దెల్పిరి. కోటయందలి గ్రంథాలయమువారు తాళపత్ర ప్రతులనుగాని, గ్రంథములనుగాని బయటివారి కొసంగరు. భీష్మ ద్రోణ కర్ణ శల్య స్త్రీ శాంతి పర్వములకు సంబంధించిన తాళపత్ర ప్రతు లచ్చటఁ గలవు. కాని యవి శిథిలా వస్థలో నుండుటచే నుపయోగించుటకు వీలులేనిస్థితిలో నున్నవి.

ఒకవింత విషయమేమనఁగా నిచ్చట ఆదిపర్వమునందలి ద్వితీయాష్టమాశ్వాస ములు తప్ప మిగిలిన యాశ్వాసములును సభాపర్వమునందలి ద్వితీయాశ్వాసమును మాత్రముగల కాగితపు లిఖితప్రతులున్నవి. బ్రౌను లిఖితప్రతులుతప్ప మాకు లిఖిత ములైన మఱియేకాగితపు ప్రతులును లభింపలేదు. ఆదిసభాపర్వములు చిన్న నోటు పుస్తకములలో వ్రాయఁబడినవి. అవి యేకాలమునకు చెందినవో ఏమూలమునుండి వ్రాయఁబడినవో తెలిసికొనుట కవకాశములేదు.

1891వ సంవత్సరమున మదరాసు సరస్వతీవిలాస ముద్రాక్షరశాలలో ముద్రింపఁ బడిన యొక ఆదిపర్వపు ప్రతిగూడ నిచ్చటనున్నది. నేలటూరి పార్థసారథి అయ్యంగారిచే వ్రాయఁబడిన స్త్రీ, శాంత్యనుశాసనికపర్వములకు సంబంధించిన ఆమ్నాయకళానిధి వ్యాఖ్యానముకూడ నీగ్రంథాలయమునఁగల అమూల్యగ్రంథములలో నొకటి. ఇది 1892,94 సంవత్సరముల నడుమ మదరాసునందలి శశిరేఖా ముద్రణా లయమున ముద్రింపఁబడినది. భారత సంజీవనీ వ్యాఖ్యతోఁగూడిన 1916వ సంవత్స రపు ముద్రణము (వావిళ్ళవారిదా?) విజయనగరమందలి మహారాజావారి కళాశాలలో

నున్నదని మాకు తెలిపినది. భారతసంజీవని వ్యాఖ్య యెంత ప్రాచీనమైనదో ప్రస్తుతము చెప్పఁజాలము.

ఈవ్యాఖ్యాన కర్తలైన దండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారును, సుందరరామ శాస్త్రులవారును బ్రిటిష్‌మ్యూజియమ్ గ్రంథాలయ పట్టికలోఁ బేర్కొనఁబడియున్నారు. భారతసంజీవని ఆమ్నాయకళానిధి అను నీరెండు వ్యాఖ్యానములలో నేదిముందు వెల్వరింపఁబడినదో తెలిసికొనవలసి యున్నది.

ఆమ్నాయకళానిధి వ్యాఖ్యానకర్తనుగూర్చి మాకు తెలియవచ్చిన విషయములు కొన్నియిట వివరించెదను. ఈవ్యాఖ్యానకర్తయైన నేలటూరి పార్థసారధిఅయ్యంగారు వెంకటాంబికారాఘవులను పవిత్రదంపతుల ద్వితీయకుమారులు. వారితాత నరసింహుఁడు. ముత్తాత వెంకటరాయఁడు వారిది భారద్వాజ గోత్రము. పార్థసారథి అయ్యంగారి గురువులైన నరసింహతాతాచార్యులవారు ప్రసిద్ధవైష్ణవాచార్యులైన కోటి కన్యాదానం తాతాచార్యులవారి సంతతికి చెందినవారని చెప్పుదురు పార్థసారథి అయ్యంగారు ఆనందసరస్వతిగారి యొద్ద శాస్త్రాభ్యాసము కావించిరి వారు వీర వైష్ణవులై అద్వైతులను దూష్యులుగా భావించెడివారు. దీనిని బట్టి గత శతాబ్ది చివరిభాగమునఁ గూడ సంతశ్శాఖాభేదములు ప్రబలియుండెనని తెలియుచున్నది.

పార్థసారథిఅయ్యంగారు వారివ్రాఁతలనుబట్టి నెల్లూరువాసులని తెలియుచున్నది. తాము మనుస్మృతికాంధ్రటీక రచించి పండితుల ప్రశంసలఁ బొందినట్లు వారు తెల్పియున్నారు వారామ్నాయ కళానిధి వ్యాఖ్యానమును రచించిరి. అది 1894 జనవరిలో మదరాసునందలి కుప్పుస్వామిచెట్టిగారి ఎడింబరో ముద్రణాలయమున ముద్రింపఁబడినది. అప్పుడు పార్థసారథిఅయ్యంగారు మదరాసునందలి హిందూ థియలాజికల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రపండితులుగాఁ బనిచేయుచుండిరి. తరువాత వారు తమ సొంత జిల్లాయైన నెల్లూరికరిగి వెంకటగిరిరాజావారి ఉన్నతపాఠశాలలో ఆంధ్ర పండిత పదవి నిర్వహించిరి.

ఆమ్నాయకళానిధి వ్యాఖ్యానము 1894 జనవరిలో ఎడింబరో ముద్రణాలయము నందేకాక 1891 మేలో మరల శశిరేఖా ముద్రణాలయమునఁగూడ ముద్రింపఁబడినట్లు మాకు తెలిసినసంగతులనుబట్టి అనుకొనవలసి వచ్చుచున్నది. మాకాసంగతులు తెలిపినవారు పొరపాటు పడియుండవచ్చును లేదా మనమావిషయమిట్లు సమన్వయించుకొనవలసి వచ్చును. మతదృష్టిగలవారిచే మిక్కిలి తఱుచుగా పఠింపఁబడుచుండు మహాభారతపర్వములలో శాంతిపర్వమొక్కటి మోక్షధర్మములందు వివరింపఁబడియుండుట అందుకుఁగారణము. అందుచే దానిపై వ్రాయఁబడిన టీకమిక్కిలి జనప్రచారము పొందియుండును. ఆ కారణమున నొకసంవత్సరములోపలనే ఆమ్నాయ కళానిధి వ్యాఖ్యతోఁగూడ శాంతిపర్వమును రెండుసార్లు ప్రచురింపవలసిన యావశ్యక మేర్పడి యుండవచ్చును.

ఈ సందర్భమున రాయలసీమతో మాకు గల సంబంధమంత యధికమైనదికాదు. వయోవిజ్ఞానము లందు వృద్ధులును, దేశభక్తాగ్రగణ్యులునునైన పద్మశ్రీ కల్లూరి

సుబ్బారావుగారు తమ దగ్గర నున్న తాళపత్ర ప్రతులను గుంటూరున నున్న శారదానికే తన గ్రంథాలయమున కొసఁగిరి. మేము కార్వేటి నగరమునఁ గూడ యత్నించితిమి గాని లాభము లేకపోయినది. చిత్తూరుమండలము నుండి మాత్రము మా మిత్రులైన డాక్టరు నందూరి రామకృష్ణమాచార్యుల వారిద్వారా కొన్ని తాళపత్ర గ్రంథములను పొందఁజాలితిమి. చిత్తూరు జిల్లా లోని వాయలపాడునందలి [1] శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయము నుండి ఒక్క ఆదిపర్వము తప్ప మిగిలిన పర్వము లన్నియుఁ గల యొక మహాభారత ప్రతిని సంపాదింపఁ గలిగితిమి.

తాళపత్రప్రతులను నుచితరీతిని భద్రపఱుచుచున్న గ్రంథాలయములలో తంజావూరునందలి సరస్వతీమహాలు గ్రంథాలయమును, మదరాసునందలి ప్రభుత్వ ప్రాచ్య లిఖితగ్రంథాలయమును. అడయారునందలి దివ్యజ్ఞాన సమాజ గ్రంథాలయమును, ఆంధ్ర వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయములును ముఖ్యములైనవి. మేమచ్చట మాకొఱకు కొన్ని ముఖ్యములైన తాళపత్రప్రతులు పరిశీలింపఁ జేసితిమి. ఆంధ్ర వేంకటేశ్వర విశ్వవిద్యాలయముల వారు మా పరిశీలనముకై యొక్కొక్కసారి రెండేసి తాళపత్రప్రతుల చొప్పున దయతో నొసంగు చున్నారు. వారికి మేమెంతయు కృతజ్ఞులము.

సారస్వతాభిమానులు పలువురు తమ దగ్గర నున్న తాళపత్రప్రతులను ప్రాచీన ముద్రితప్రతులను మాకొసంగి మమ్ముకృతజ్ఞతా బద్ధుల నొనరించిరి. సమగ్రమైన వానిపట్టిక దాతలపేరులతోఁగూడ వేఱుచోట నొసంగఁబడి యున్నది.

1. గ్రామములలో కొన్నికుటుంబములయందు మహాభారతము, రామాయణము, భాగవతమువంటి గ్రంథములను మతగౌరవముతో పూజించు నాచారమున్నది. ఆ కుటుంబముల వారు వానికి గృహదైవతములకువలె గంధమాల్యాదులతోఁ గూడిన షోడశోపచార పూజ చేయుచుందురు. వాయలపాడునందలి కన్యకాపరమేశ్వరీ దేవాలయములో కొన్ని మహాభారత తాళపత్రప్రతులున్నట్లు మాకు తెలిసినది. కొందరు వైశ్యశిఖామణులా యుత్తమ దేవాలయమునకు ధర్మకర్తలుగా నుండిరి. కొంతకాలము త్తర ప్రత్యుత్తరములు జరిగినపిమ్మట 1964 వ సంవత్సరమున ఆచార్య శ్రీ లక్ష్మీరంజనము గారు స్వయముగా వాయల్పాడు గ్రామమున కరిగిరి. ఆ గ్రామాలయ ధర్మకర్తలు తామొక మహానిధానముగా భావించుచున్న మహాభారత తాళపత్ర ప్రతుల కట్టలను వారి కర్పించిన పరిస్థితులు హృదయద్రావకములుగా నుండును. ఆ తాళపత్రప్రతులు తమ దేవాలయావరణమునుండి బయటికి పోవునప్పు డాధర్మకర్తలు పొందిన వియోగ దుఃఖము శకుంతలను పంపునపుడు కణ్వమహర్షికూడ పొందియుండలేదు. ఈ సందర్భమున ఆ దేవాలయ ధర్మకర్తలకు ప్రస్తుతము వ్యవసాయశాఖామాత్యులుగా నున్న గౌ. శ్రీ పి. తిమ్మారెడిగా రిచ్చిన ఉపోద్ఘాత లేఖను కృతజ్ఞతతో స్మరించుచున్నాము.

పండితులు - మహాభారత పాఠములు.

తెలుఁగుదేశమున సారస్వత పత్రికలు వెలువడుచుండి నప్పటినుండియు పండితులు వానిలో మహాభారతపాఠములను గూర్చి చర్చించుచునే యున్నారు. వారి చర్చలు సాధారణముగా వ్యాకరణ చ్ఛందః పారిశుద్ధ్యము ననుసరించియు, రసౌచిత్యము ననుసరించియు ముద్రితప్రతుల యందలి పాఠములను పరీక్షించుట రూపమున నుండెడివి. అనువదించు సందర్భమున కవిత్రయము వారు సంస్కృత భారతముతో భేదించిన ఘట్టములను గూర్చి కూడ వారు తఱుచుగ చర్చలు సాగించుచుండిరి. కవిత్రయము వారి సారస్వత ప్రతిభను ప్రశంసించుచు వ్రాయఁబడిన వ్యాసము లసంఖ్యాకములుగా నున్నవి. వ్యాకరణచ్ఛంద స్సంబంధి వ్యాసములంత యసంఖ్యాకములు గాక పోయినను నవి కూడ అధికముగానే యున్నవి.

సంశోధితముద్రణమునందలి పాఠములను నిర్ణయించుట కుపయోగపడు నను మద్దేశముతో పై విమర్శ వ్యాసముల అనుక్రమణికను తయారుచేయుటకై మేము ప్రయత్నించితిమి. మొదట నీయుద్యోగమును చాల పట్టుదలతోనే ఆరంభించినను నడుమ దానిని విడిచి వేయవలసివచ్చినది.

మహాభారతమునకు సంబంధించిన విమర్శవ్యాసములకు తావొసంగిన పత్రికలలో అముద్రిత గ్రంథచింతామణి ముందు పేర్కొనఁదగినది తత్సంపాదకులైన పూండ్ల రామకృష్ణయగారు వెలుపులేని విమర్శకులు. వ్యాకరణచ్ఛందో విషయములనుగూర్చి యాపత్రికలో పెక్కు వైదుష్యపూరితములైన చర్చలు సాగుచుండెడివి. నన్నయ రచనగా భావింపఁబడుచున్న ఆంధ్రశబ్ద చింతామణిని గాని, చిన్నయసూరి బాలవ్యాకరణమును గాని, వ్యాకరణమునకు సంబంధించిన చర్చలలో వ్యాసకర్త లాదర్శముగా గ్రహించుచుండిరి.

ఈ క్రింది పద్యమొక మనోజ్ఞమైన వివాదమునకు దారి చూపినది.

క. కవదొనలును గాండీవము
నవలనిడం బనుపు ముంద అరదము డిగు మే
న(ను)విదప డిగియెద శుభకర
మవు నివ్విధమట్లు సేయు మనుడు నతండున్.

9 – 2 – 333.

ఈ పద్యము శల్యపర్వమున కృష్ణుఁ డర్జునునితో "నీవు ముందు తొందరగా రథము డిగుము. నేను తరువాత దిగెద"నని చెప్పు సందర్భము లోనిది. ఇందలి మూఁడవ పాదమున నొక వ్యాకరణ విశేష మున్నది. 'ఏను' అను పదము ద్రుతప్రకృతికము గావున దాని తరువాత వచ్చిన "పిదప'యను పదమునందలి 'పి' యను పరుషము 'బి' యను సరళముగా మాఱవలయును. 'పి' స్థానమున 'బి' యని వ్రాసినచో ప్రాస తప్పి పోవును. ఈ పద్యము రచించిన తిక్కన యట్టి దోషమును కావించునని భావించుటకు

వీలు లేదు. అందుచే ప, వలకు ప్రాసమైత్రి కలదని చెప్పవలసి వచ్చును. కొందఱు లాక్షణికులు వానికి యతిమైత్రినే యంగీకరింప లేదని చెప్పినచో ప్రాసమైత్రి సంగతి వేరుగా చెప్ప నవసరము లేదు. అప్పకవి సంధిగత ప్రాసమునకు లక్ష్యముగా నీ పద్య మొసంగి యున్నాఁడు 3—373. 'పిదప' అను పదమునకు పూర్వ మొక కళ యుండినచో నాతఁడు చెప్పినది సమంజసముగానే యుండును. కాని ఉత్తమ పురుషైక వచన సర్వనామమైన 'ఏను' ద్రుతప్రకృతికములలో గణింపఁ బడుటచే దాని తరువాత వచ్చిన పరుషము సరళముగా మాఱి తీరవలయును.

తిక్కన సోమయాజి కావించిన యీ ప్రయోగము పండితులలోఁ దీవ్రమైన వివాదమున కవకాశ మొసంగినది. అది యిప్పటికిని అపరిష్కృతముగానే యుండిపోయినది. 19 వ శతాబ్దిలో నివసించిన మండపాక పార్వతీశ్వర శాస్త్రి గారు దానిని నీవిధముగా సమర్థించిరి.

"ఉత్తమ పురుషైక వచనమందలి సర్వనామ రూపములైన ఏను, నేను, అను వాని కించుక భేదమున్నది. ఒకటి అజాది. రెండవది హలాది. అజాదియైన 'ఏను' అను దానిని మనము కళగా భావింప వలయును. అప్పుడు గసడదవాదేశసంధినిబట్టి 'పి' 'వి'గా మాఱుట సమంజసమే యగును" ఈ సమర్థనము చమత్కారవంతముగానే యున్నను ఉత్తమ పురుషైక వచన సర్వనామ మొకప్పుడు ద్రుతమును నొకప్పుడు కళయును నగు ననుట కాధారము లేదు.

మహాభారతమున వ్యాకరణచ్ఛందములకు సంబంధించిన యిట్టి క్లిష్టసమస్యలెన్నో యున్నవి. వాని విషయమున పండితు లిరు పక్షములుగా తీరి తీవ్రమైన సారస్వత సంగ్రామము నొనరించు చుందురు. కొన్ని సందర్భములలోన ఈ వివాదములు శుష్కప్రాయములుగా నుండెను.

హాస్య చమత్కార భాషణమునఁ బేరువడిన డా. సి, ఆర్. రెడ్డిగా రొకప్పుడు "ఈ పండితుల వాదములు పరుషములే కాని సరళములు కా"వని వ్యర్థిగా బల్కి యుండిరఁట. కాని కొన్ని అతి హృద్యములైన వివాదములును గలవు మహాభారత ప్రయోగములకు సంబంధించిన చర్చలు[1] మిక్కిలి వినోదకరములైనవి. ఇప్పటికిని అట్టివి పట్టుదలతో కొనసాగింపఁ బడుచునే యున్నవి. అముద్రితగ్రంథచింతామణి చిరకాలము క్రిందటనే ఆఁగిపోయినది. ఉదాత్తమైన సారస్వత విమర్శ కది తీరని లోటని చెప్పవచ్చును. ఇప్పుడు భారతి ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, ఉగాది సంచికలు పరిశోధన (ఇదియు నాఁగి పోయినది) మున్నగునవి దాని స్థానము నాక్రమించినవి.

మహాభారత భిన్న ముద్రణముల యుపోద్ఘాతములలోఁ గూడ నట్టి వివాదములు తావు చేసికొనుచుండెను. 1901 వ సంవత్సరపు. వీరేశలింగముగారి ముద్రణము నందలి యుపోద్ఘాతములో విద్వద్వర్యులైన శతఘంటం వేంకట రంగశాస్త్రిగా రిట్టి యంశముల నెన్నిటినో సూచించిరి. అట్లే అభినవవాగనుశాసన బిరుదాంకితులైన

1. ధనంజయ ప్రవరకరము. భారతి. నవంబరు 1960. పుటలు. 2-8.

మల్లాది సూర్యనారాయణ శాస్త్రులవారు వావిళ్ళవారు ప్రచురించిన మహాభారత ముద్రణమునకు (ప్రచురణ సంవత్సరము తెలియదు) ఉపోద్ఘాతము వ్రాయుచు కొన్ని పాఠముల సామంజస్యమును గూర్చి చర్చ సాగించిరి. వేఱుచోట్ల నితరవ్యాసములలో కూడ వారు నన్నయగారి సంస్కృత సమాసప్రయోగవైచిత్రినిగూర్చి చర్చించి యుండిరి. తమ షష్టిపూర్తిసంచిక యందలి 'నిరంకుశాః కవయః' అను వ్యాసమునందు సైతము వారట్టి ప్రయోగములను పరిశీలించి యుండిరి. (పుటలు 301 – 315). మహాభారతమునకు సంబంధించిన విమర్శ వ్యాసముల, ముఖ్యముగా వ్యాకరణచ్ఛంద స్సంబంధి వ్యాసముల, అనుక్రమణిక తయారు చేయవలసిన యావశ్యక మెంతైన నున్నది[1].

మహాభారత సంశోధితముద్రణమును గూర్చి గాఢముగా నాలోచించినవారిలో మదరాసు విశ్వవిద్యాలయాంధ్రశాఖాధ్యక్షులుగా నుండిన కోరాడ రామకృష్ణయ గారొకరు. వారు 'ఆంధ్ర భారత కవితా విమర్శన'మను గ్రంథమున తిక్కన సోమయాజి కవితాకౌశలమును గూర్చి విశదీకరించి యుండిరి. అదికాక వారు శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రిలవారితోఁ గలసి మదరాసు విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన పత్రిక 2వ సంపుటములో (1937 – 38) 'ఆంధ్ర భారత పాఠ నిర్ణయ పద్ధతి' అనునొక ఉత్తమ వ్యాసమును ప్రకటించి యుండిరి. రామకృష్ణయ్యగారు సమకాలీనశాసనముల సాక్ష్యమును గొనివచ్చి పాఠములకు సంబంధించిన వివాదమును బరిష్కరింప యత్నించిరి. వారు సూచించిన మార్గము సమంజసమే యైనను వారు చెప్పిన కొన్ని యంశములతో మనమేకీభవింపఁజాలము. ప్రయోగముల విషయమున నన్నయ తీవ్రవాదియని వారి యభిప్రాయము. నన్నయ ఆదికవి యగుటచే నతఁడు ప్రయోగ విషయమున సంకుచిత దృష్టి గాక విశాల దృష్టి వహించెనని భావించుటయే యుచితము. నన్నయలో స్వవర్గజప్రాసము తఱుచుగాఁ గానరాకున్నది. కాని యెక్కడనో 'శాదన కిట్టి పాటి యప కారము' (1–1–124) అను పద్యమునందువలె నవసరమైనచోట్ల నతఁడు దాని వాడి యుండెనని భావించుటలో దొసఁగు లేదు. రామకృష్ణయగారు సూచించిన పద్ధతి కంటె ఈ సంశోధితముద్రణపు సంపాదకు లవలంబించిన పద్ధతి అంత భిన్నమైనది కాదని చెప్పుటకు సంతోషించుచున్నాము. మహాభారత కవుల యొక్క, ముఖ్యముగా నన్నయయొక్క, ప్రయోగములను పరీక్షించుచున్న యెడ సమకాలీన శాసనము లందలి భాషనాదర్శముగా గ్రహింపవలెనను రామకృష్ణయగారి యభిప్రాయము సర్వాంగీకార యోగ్యమైనది. భారతమునకు సంబంధించిన వ్యాసముల పట్టికను సిద్ధముచేయుటవలెనే భారత కాలమునాఁటి శాసనములందలి ప్రయోగములను వర్గీకరించు నుద్దేశము గూడ మేము కార్యరూపమునఁ బెట్టఁజాలక పోతిమి.

ఆధునికులును, మహాభారత సంశోధితముద్రణమునకు సంబంధించిన సలహా సంఘము నందలి సభ్యులును అయిన శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు మహాభారతముతో నితర ప్రామాణిక గ్రంథములకుఁ గూడ, సంశోధితముద్రణములు సిద్ధము చేయుట యావశ్యకమని తలంచి యుండిరి. ఆ విషయమును గూర్చి భారతి పత్రికలో వారొక వ్యాసమునుఁ బ్రకటించి యుండిరి.

1. ఆంధ్రప్రదేశ సాహిత్య ఎకాడమీవారు సారస్వతవ్యాసాను క్రమణికను సిద్ధము చేయించుచున్నట్లు తెలియుచున్నది.

డా. చిలుకూరి నారాయణరావుగారు - గరుడోపాఖ్యానము.

కీ. శే. గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి శిష్యులైన డా. చిలుకూరి నారాయణరావుగారు మహాభారత సంశోధితముద్రణమునకు మార్గదర్శకమని చెప్పఁదగిన యొక యుత్తమప్రయత్న మొనరించియున్నారు. వారాదిపర్వమునందలి గరుడోపాఖ్యానమును సంపాదించి తమ ఆంధ్రభాషాచరిత్రగ్రంథమునఁ బ్రకటించిరి. ఆ కార్యమునకు వారు 92 తాళపత్రప్రతులను రెండు ముద్రితప్రతులను ఎన్నుకొని యుండిరి. ఈ రెండు ముద్రితప్రతులలో 1847 వ సంవత్సరమున చిన్నయసూరిగారును రామానుజాచార్యులుగారును సిద్ధముచేసిన దొకటి. రెండవది గిడుగు రామమూర్తి పంతులుగారు విశేషములు వ్రాసికొన్న వావిళ్ళ ముద్రణము. దీనిని మేమును మా విమర్శన సామగ్రిలో గ్రహించితిమి.

నారాయణరావుగారు తాళపత్రప్రతులను, ఏమండలము నుండి సేకరింపఁబడినవి, ఎవరు సేకరించిరి మున్నగు వివరములను సూచించుచు సయుక్తికమైన పద్ధతిలో విభజించి యుండిరి. లేఖకులు తమ పరిశ్రమ ముగిసిన పిమ్మట నొసంగిన వివరములను గూడ వారు సూచించియుండిరి. వా రుపయోగించిన తాళపత్రప్రతులలోఁ బెక్కు కాకినాడ యందలి యాంధ్రసాహిత్యపరిషత్తునందలివి. కొన్ని రాజమహేంద్రవరము నందలి గౌతమీ గ్రంథాలయము నుండి గ్రహింపఁబడినవి మిగిలిన వానిలోఁ గొన్ని నెల్లూరు, చిత్తూరు, అనంతపురము జిల్లాలకును గొన్ని గోదావరి జిల్లాలకును సంబంధించినవి. వారు తాళపత్రప్రతు లనేకములు దక్షిణదేశమునకు సంబంధించిన వని తెల్పియుండిరి. దక్షిణదేశమనఁగా వారిభావమేమో సరిగాఁ దెలియదు. ఆ తాళపత్ర ప్రతులన్నియు ఆంధ్రసాహిత్యపరిషత్తున భద్రపఱుపఁ బడినవి. వారి తాళపత్ర ప్రతులలో తెలంగాణమునకు సంబంధించినవి లేవు. తెలుఁగు దేశపుఁ బ్రాచీనభాగమైన తెలంగాణము నుండి కూడఁ గొన్ని తాళపత్రప్రతులను సేకరింపఁగల యదృష్టము మాకుఁ గలిగినది బ్రౌనుదొరగారి కాగితపుప్రతులను గాని, మదరాసు ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారము నందలి తాళపత్రప్రతులను గాని, విశ్వవిద్యాలయము నందలి వానిని గాని నారాయణరావుగా రుపయోగించినట్లు కనఁబడదు. ఇవన్నియు మా కందుపాటులో నుండుటచే వాని నన్నిటిని సాధ్యమైనంతవఱ కుపయోగించుకోఁ గలిగిన యవకాశము మాకు లభించినది. మా విమర్శన సాధనసామగ్రి విశాలతరమును వైవిధ్యశోభితమును

తమకు లభించిన స్తుత్య తాళపత్రప్రతుల సంచయము సాహాయ్యముతో నారాయణరావుగారు 120 గద్యపద్యములతోఁ గూడిన గరుడోపాఖ్యానమును సంపాదింపఁ దొడంగిరి. ఆ గరుడోపాఖ్యానమును జూచినంతనే నారాయణరావుగారు తాళపత్ర ప్రతులందలి వర్ణక్రమమునందలి యన్నివింతలతో వైలక్షణ్యములతో నట్లే యుంచివేయుటకు యత్నించినట్లు కన్నులకు గోచరించును. సామాన్య పాఠకు లది చూచి కలఁతనొంది వెంటనే దానిని జదువుయత్నమునుండి విరమింతురు. ఆ సంశోధిత ముద్రణము విద్వాంసులకొఱకే కాని సామాన్య పాఠకుల కొఱ కుద్దిష్టము కాలేదన్న మాట వాస్తవమే కాని మహాభారతమువంటి యుద్గ్రంథము ప్రస్తుతము ప్రచారమున లేని వర్ణక్రమ విధానముతో ముద్రితమైనచో నెట్టిప్రయోజనమును నిర్వహింపఁజాలదు.

అట్టి ముద్రణములు ప్రాచీన గ్రంథాలయముల నలంకరించుటకు మాత్రము పనికివచ్చును. అందుచే నీ సంశోధితముద్రణపు సంపాదకులు తాళపత్రప్రతులందలి వర్ణక్రమవిశేషముల నట్లే యుంచుట యావశ్యకమని తలంచి యుండలేదు. మిగిలిన విషయములలో నారాయణరావుగా రవలంబించిన పద్ధతికిని మేమవలంబించిన దానికిని అంతభేదము లేదు.

నన్నయభారత పఠనమునకు నారాయణరావు గారొనరించిన గొప్ప యుపకృతి వారు రెండువందలకుఁ బైఁబడిన పుటలలో క్రి. శ 11వ శతాబ్దియందలి యాంధ్ర భాషకు సంబంధించిన విశేషములను వివరించుట. అది నూత్నభాషా జ్ఞానమున కొక పెన్నిధానము. ప్రాఙ్నన్నయ యుగమునందలి భాషావిశేషములను గూడ వివరించి వారు దానికి మఱింత విలువ చేకూర్చినారు.

ఆచార్య శ్రీగంటి జోగిసోమయాజిగారుకూడ తమ ఆంధ్రభాషావికాసమున ప్రాఙ్నన్నయ యుగమునందలియు, నన్నయభారతమునందలియు భాషావిశేషములను గూర్చి పెక్కుమూల్యములైన విషయములను విశదీకరించి యున్నారు. నన్నయ భాషా విశేషములను వివరించు గ్రంథములు మఱికొన్నికూడ నున్నవి.[1]

ఆంధ్రమహాభారత వ్యాఖ్యలు

సంశోధిత ముద్రణమును సిద్ధముచేయుటకై మే ముపయోగించిన సాధన సామగ్రిలో ఆంధ్రమహాభారత వ్యాఖ్యలనుగూడఁ బేర్కొనవచ్చును. సారస్వతప్రశస్తి విషయమున తెలుఁగును రెండవతరగతికో మూఁడవతరగతికో చెందినదానినిగాఁ గణించి చిన్నచూపుచూచిన కాలమొకప్పుడుండెను. ఆదికవి నన్నయ యీవిషయమును బరోక్షముగా వ్యక్తము చేసియున్నాఁడు. తెలుఁగునుగాని దేశిమార్గమునకుఁ జెందిన దేనినిగాని లాఘవముతోఁ జూచుటకుఁ గొమ్ములు తిరిగిన సంస్కృతవిద్వాంసులు కొందఱు కారణమై యుందురు. క్రి. శ. 11వ శతాబ్దిలో నప్పుడే తప్పుటడుగులు వేయ నారంభించుచుండిన తెలుఁగునకును అంతకు కొన్నిశతాబ్దుల పూర్వమే సారస్వతపరాకాష్ఠ నందిన సంస్కృతమునకునుగల వ్యత్యాసమునుగాంచి కొందఱు సంస్కృతాభిమానులు తెలుఁగును గేలిసేయుటకో యం దుదాత్త సారస్వతమును సృష్టించుటకుఁజేయు ప్రయత్నముల నవహసించుటకో కడంగియుందురు నన్నయ కర్తృకమని భావింపఁ బడుచున్న ఆంధ్రశబ్ద చింతామణి యీ విషయమును జక్కఁగా బరిశీలించి "స్వస్థాన వేషభాషాభిమానులును రసప్రలుబ్ధధీకులునైన పండితులు లోకమున నన్యములవిడిచి వైకృతకావ్యములను బహుమానింతు"రని చెప్పియున్నది[2] ఇందలి యన్యము లప్పటికప్పుడే ప్రచారవిషయమున వెనుకంజవేయుచున్న సంస్కృతప్రాకృతములయియుండును.

1. నేను రచించిన ప్రాఙ్నన్నయ యుగము, నన్నయభారతము అను గ్రంథములు. ఆం. ప్ర. సాహిత్యఅకాడమివారు ప్రచురించిన నన్నయ పదప్రయోగకోశము.

2. స్వస్థాన వేషభాషాభిమతాస్సంతో రసప్రలుబ్ధధియః లోకేబహుమన్యంతే వైకృతకావ్యాని వాన్య దసహాయ అం. శ. చిం. సూ. 5.

ఆంధ్రమహాభారతాదిపర్వపుటవతారికలో నన్నయభారతాంధ్రీకరణ ప్రయత్నమునఁ దన్నెదుర్కొన్న క్లేశములను వానిని దానుత్తరించిన విధమును.

పాయక పాకశాసనికి భారతఘోరరణంబు నందు నా
రాయణునట్లు వానసధరామరవంశ విభూషణంబు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁడున్ దనకిష్టుఁడున్ సహా
ధ్యాయుఁడునైన వాఁ డభిమతస్థితిఁ దోడయి నిర్వహింపఁగన్. (1–1–25)

అనుపద్యమున సూచించెనని చెప్పుదురు. మృదువును గవితోచితమునై యున్నను ఇందాధ్వని కలదనుటలో సందేహములేదు. నన్నయ యానాఁటి సంస్కృత విద్వత్ప్రికాండుల భావవికారములను జాగరూకతతో గమనించి యారంభమున వినమ్రుఁడై వారికి వినతిశతము లర్పించి యుండెను

క్రీ. శ. 15 వ శతాబ్ది యారంభమందుండిన విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణిలోని యీక్రిందిపద్యమున సంస్కృతాభిమానుల యాధిక్యభావము నింత కంటెను విస్పష్టతరముగా నధిక్షేపించియున్నాఁడు

విలసద్భావరసాద్యలంకృతులచే విస్ఫారి గీర్వాణభా
షల కబ్బంబుల కెన్నిమంచితనము ల్సంధిల్లు నాచందమై
వళియుం బ్రాసము నంత కగ్గలములై వర్తిల్లు సత్కావ్యముం
దెలుఁగంచుం జెవిఁబెట్టలేమి యుడుపం దేఁగల్గునే మందిలా. (9–4)

క్రమముగా అప్పటినుండియుఁ గొన్నిశతాబ్దులు గడచిపోయెను. తెలుఁగు ప్రాముఖ్యము ప్రాపించెను. వసుచరిత్రవంటి తెలుఁగుకావ్యములు సంస్కృతములోని కనువదింపఁబడినవి. విద్వాంసులు మహాభారతమువంటి తెలుఁగు గ్రంథములు వ్యాఖ్యానము రచింపఁదగినవని భావించిరి.

ఇట్టి భావముతోడనే క్రీ. శ. 19వశతాబ్ది యారంభమునందుండిన భారతము లక్ష్మీపతి సోమయాజియను విద్వాంసుఁడు భారతకూలంకష వ్యాఖ్యానమును రచించెను. వారియింటిపేరే యాకుటుంబమునందలి విద్వాంసులు భారత పరిశీలనమునఁ బ్రత్యేక ప్రావీణ్యము గడించిరని చెప్పకచెప్పుచున్నది. వారు మహాభారతమును బురాణముగాఁ జెప్పుటయందుఁ బ్రఖ్యాతివహించియుందురు. ఇంతవఱకీ విద్వద్వరేణ్యుని జీవిత విశేషములను గూర్చి యేమియు సరిగాఁ దెలియవచ్చుటలేదు. భారతకూలంకష వ్యాఖ్యనే కాక లక్ష్మీపతి సోమయాజి శకటరేఫనిర్ణయమను[1] మఱొక గ్రంథమునుగూడ రచించి యుండెను. ఇది శకటరేఫసహితములు సాధురేఫసహితములునై పదములను గూర్చి.

1. శకటరేఫ నిర్ణయమను గ్రంథము ఏలూరునందలి మంజువాణీ ముద్రాలయమున ముద్రింపఁబడినది. అది మంజువాణియను పేరుగల పత్రికనుండి పునర్ముద్రింపఁబడినట్లు కనిపించును మాయొద్దనున్న ముఖపత్రపు భాగమువలన నది రాజా మంత్రిప్రగడ భుజంగరావు జమీందారుగారిచే విమర్శనోపోద్ఘాత పూర్వకముగా సంపాదింపఁబడినట్లు తెలియుచున్నది. ఉపోద్ఘాతభాగము మాయొద్దనున్న ప్రతిలోఁ గానవచ్చుట

వివరించును. లక్ష్మీపతి సోమయాజి యిందుఁ బలుచోట్ల కవిత్రయభారతమునుండి పద్యములనుఁ బ్రమాణముగా నుద్ధరించియుండెను.

భారతకూలంకష యంతకంటె విస్తృతరమును బ్రముఖతరమునైన రచన. లక్ష్మీపతి సోమయాజిగా రందు భారతములోని ప్రతిపద్యమును వివరించియుండ లేదు. వారు కొంత సంస్కృతమునను గొంత తెలుఁగునను దానిని గద్యవ్యాఖ్యగా వ్రాసియుండిరి. తా మొసంగిన యర్థమును సమర్థించుటకై వారు తఱుచుగా సంస్కృత భారతము నుండి శ్లోకముల నుద్ధరించుటయే కాక అలంకారములను వ్యాకరణ విశేషములను గూడ వివరించియుండిరి. వారు పాండవుల కథను గాలక్రమానుగుణముగా ననుసరించుటకు యత్నించి పాండురాజు మరణానంతరము పాండవులు

లేదు. ఎవ్వరైన లక్ష్మీపతి సోమయాజిగారినిగూర్చిన వివరములనుగాని అధమము రాజా భుజంగరావుగారి యుపోద్ఘాతమునుగాని సమకూర్పఁ జాలినచో నావిద్వద్వర్యుని స్మృతికర్హమైన సేవ గావించినట్లగును అట్లే భారతకూలంకష వ్యాఖ్యను సంపూర్ణముగఁగాని యే: దేశముగఁగాని మాకుఁ బంపఁగల్గినచోఁ దెలుఁగుభాషకంత కంటెను అధికమైన సేవ కావించినట్లగును

వారు రచించిన శకటరేఫనిర్ణయమునుండి సేకరింపఁగల్గిన స్వల్పవివరముల నిచ్చట నిచ్చుచున్నాము

వారు తమగ్రంథమును శివునికంకితము చేసిన భాగమును గ్రంథాంతమునఁ బునరుక్తము గావించియున్నారు.

వక్షామి శకటాన్ రేఫాన్ శృణుష్వాంధ్రే ప్రవర్తితాన్ ।
గౌరీపతేయతస్వప్నే ప్రవక్తుం మామ చూచుద॥ ॥ (1.)

ప్రీణీహి గిరిజాజానే జానీహిమం పునీహి మాం ।
యానీహి తాన్య హంత్వత్తో మానీహిత్వం దివౌకసామ్ ॥ (63.)

శకటరేఫ నిర్ణయములలో రచింపఁబడినది సాధుశకటరేఫ సహితములైన తెలుఁగుపదములందు సంస్కృతీకరింపఁ బడినవి. వానికొకవిధమైన టీక గ్రంథకర్తయే వ్రాసినట్లు కనిపించును లేనిచో నది నిగూఢమును అజ్ఞేయమునునైయుండును. తరువాత వా రుభయరేఫద్వములతో గూడిన మహాభారత పద్యముల నుద్ధరించి యున్నారు. ఉదాహరణమునకి క్రిందిశ్లోకమును బరికింప వచ్చును.

"ప్రాస్యైకారముఖం జ్ఞాన మాంసంవ్యాఖో గరున్నతిః"
జ్ఞానం— ఎఱుక. ఉదాహరణము.

ఎఱుకగలవారి చరితలు, గఱచుచుసజ్జనుల గోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిని. మఱవ కనుష్ఠించు నది సమస్థిరబుద్ధిః.
(1—3—208)

కౌరవుల కొలువున కరుదెంచునప్పటి యాసోదరుల వయస్సులను విశదముగా నిర్ణయించిరి. వారణాసి నివాసము, లాక్షాగృహదహనము మున్నగు తరువాతి సంఘటనల కాలమును సన్నిహితముగాఁ బరిశీలించిరి. వారు కావించిన కొన్ని వివరణములు వింతగాను దూరాన్వయముగాను ఉన్నవి. ఉదాహరణమునకు విరాటపర్వారంభము నందలి "వైదికమార్గనిష్ఠమగు వర్తనముండగ నిర్వహించుచుఁ" అను పద్యమునందలి వైదికశబ్దమునకువారు నియోగికి భిన్నుఁడగు వైదికుఁడను నర్థము చెప్పియుండిరి. తెలుఁగు బ్రాహ్మణులలోఁ గొందఱు ప్రభుత్వోద్యోగము లందు నియుక్తులగుటచే నియోగికులని పిలువఁబడుచుండిరి. నియోగికులనఁగా నియోగమును గ్రహించినవారని యర్థము. రెండవతెగవారైన వైదికులు పూర్వాచారపరాయణులై, ప్రభుత్వోద్యోగము లందాసక్తి వహింపక, వేదాధ్యయన యజ్ఞాచరణాదులతోఁ గూడిన సాంప్రదాయిక జీవితపద్ధతి నవలంబించియుండిరి. లక్ష్మీపతి గారొసంగిన యర్థము మామూలు వాడుకలో నున్నట్టిది. తాను వేదోదితములైన కర్మముల నాచరించుచుదివైదిక మార్గాను గుణమైన జీవితము పుచ్చుచుండెనని కవిభావము. అంతేకాని "నేను నియోగి కునికంటె భిన్నుఁడైన వైదికుఁడ" నని చెప్పుకొనుట యతని యభిప్రాయము గాదు.

లక్ష్మీపతిగారు ధర్మవేదాంతములకు సంబంధించిన యంశములను వివరించుట యందుఁ జాలశ్రద్ధ వహింతురు. వారు ధర్మశాస్త్రమున నిష్ణాతులుగాఁ గనిపింతురు. తెలుఁగు వ్యాకరణాంశములను సమర్థించుటకై వారుదాహరించు గ్రంథములు కొన్ని మన కపరిచితములు. ఒక్కొక్కప్పుడు వారు తమ్మే ప్రమాణముగా నుద్ధరించుకొను చుందురు.

> ఆ ఋషి కుమారు గట్టిన, చీరలు నతిమృదులములు విచిత్రములు మనో
> హరము లతని బృహత్కటిఁ, బారననందొక్క కనకపట్టము ప్రేలున్
> (3–3–104)

అను పద్యమును వ్యాఖ్యానించువారు "ఋకారో రేఫతాం యాతి కర్మధారయ మాత్రకే" యను సూత్రము నుద్ధరించిరి. ఇది యెచ్చటిదో తెలిసికొనుట కష్టము. ఇది వారి శకట రేఫనిర్ణయమునందలిదని యిప్పుడు తెలియవచ్చినది. (శ్లో. 60)

మొత్తముమీఁద భారతకూలంకష తెలుఁగు భారతమునకు విజ్ఞానపూరితమును, హృద్యమునునైన సంగ్రహవ్యాఖ్య. వారు తెలుఁగు భారతమునకు సంస్కృత వ్యాఖ్యానమున కర్తృమైనదను సారస్వత గౌరవము కల్పించుట మిక్కిలి ప్రశంసా పాత్రము. ఈ వ్యాఖ్యసంపూర్ణముగాఁ బ్రచురించుటకుఁ దగినట్టిది. కీ శే. పలూరు పాటి రామభద్రయ్యగారు సభాపర్వమునకు సంబంధించినంతవఱ కా వ్యాఖ్యను దమ సారస్వతసర్వస్వమునఁ బ్రచురించి మార్గమును జూపి యుండిరి.

చదలువాడ సుందరరామశాస్త్రిులుగారును, దండిగుంట సూర్యనారాయణ శాస్త్రిులుగారును రచించిన భారతసంజీవనీ వ్యాఖ్యనిదివఱకుఁ బేర్కొనియుంటిమి. అది ఆదివిరాటపర్వములకు మాత్రమే లభించుచున్నది. వారితరపర్వములకుఁ గూడ నావ్యాఖ్య రచించియుండిరేమో తెలియదు. వారు ముందుచిత పాఠములతోఁ గూడిన

గ్రంథము నిర్ణయించుకొని తరువాత వ్యాఖ్యానము రచించిరి. వారు గ్రహించిన పాఠములు పెక్కు సుపరీక్షితములును, యుక్తములునని మాకుఁ దోఁచినది. ఆది పర్వమును బరిష్కరించునప్పుడు మేము వారి వ్యాఖ్యను వినియోగించుకొని యుంటిమి. విరాట పర్వమునకు సంబంధించిన భారతసంజీవని మాకు లభింపలేదు.[1] ఈ వ్యాఖ్యలోఁ బ్రతి పద్యమునకును గద్యమునకును టీకాతాత్పర్యము లొసంగఁ బడినవి.

తెలుఁగు భారతమునకుఁ గల వ్యాఖ్యానములలో వెంకటగిరి యందలి మహారాజా వారి యున్నత పాఠశాలలోఁ బ్రధానాంధ్ర పండితులైన శ్రీ నేలటూరు పార్థసారథి అయ్యంగారు రచించిన దొకటి. దానికి 'ఆమ్నాయకళానిధి' యని పేరు. వారు మనుస్మృతికిని శాంతిత్రయమునకును గూడ వ్యాఖ్యరచించినట్లు తెల్పియున్నారు. ఆమ్నాయ కళానిధి సులభముగా నున్నది. ఇందలి తాత్పర్యభాగము మూలభావములను జక్కఁగా వెల్లడించుచున్నది. కాని వ్యాఖ్యాత వ్యాఖ్యానరచనమునకుఁ బూర్వము భారతసంజీవనీ వ్యాఖ్యాతవలె నుచితపాఠ పరిష్కారమునకై ప్రయత్నించినట్లు కన్పింపదు. వారు గ్రహించిన పాఠములు కొన్ని సుపరీక్షితములు కావు. 1926 వ సంవత్సరమున ముద్రింపఁబడినను ఈ గ్రంథమునఁ బద్యగద్యములసంఖ్య యొసంగఁ బడలేదు. వావిళ్ళ ముద్రణమునందలి పాఠములతోఁ బోల్చి చూచినచో నామ్నాయకళానిధి గ్రహించిన పాఠముల స్థితి తెలియవచ్చును

ధృతరాష్ట్రుండును బుత్రులుఁ వనము కుంతీనందనుల్ సింహముల్
మతినూహింప నసింహమైన వనమున్ మర్దింతు రెందున్ వనా
వృత వృత్తంబులు గాని సింహములకున్ వేగంబ చేటొందుఁగా
న తగం బొందుట కార్యమీ యుభయము న్సంతుష్టిమై నున్కికిన్.

5-1-358.

'మతినూహింప నసహ్యమైన వనమున్ మర్దింతు రెందున్' అనునది ఆమ్నాయ కళానిధి పాఠమునందుఁగల భేదము సువిదితమే. ఆమ్నాయకళానిధి పాఠమున నుపమానము సమగ్రముగాలేదు. ఇట్టివింకను మఱికొన్ని గలవు.

కీ శే.[2] ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రి గారాదిపర్వమునకు భారతఫక్కియను వ్యాఖ్యానమనుటకంటె నన్నయగారి అనువాదపద్ధతి పరిశీలనమనుట యుక్తముగా నుండును. అందు సంస్కృత భారతమునందలి భాగములు నన్నయగారి పద్యగద్యముల కెదురుగా ముద్రింపఁబడినవి. కవిత్రయమువారు మూలభారతమును యథాతథముగా ననువదించుటకుఁ గూడఁ బూనినట్లు కన్పించును. అందలి ఆదిభారయను భాగము

1. విద్వాంసులు కాని గ్రంథాలయములు కాని తమ యొద్ద విరాటపర్వమునకు సంబంధించిన భారత సంజీవనీ వ్యాఖ్యానముయున్నచో మాకుఁ బంపవేఁడుకొనుచున్నాము. ఆధునికయుగమున 2. ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు (1860—1916), శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, తాడూరి లక్ష్మీనరసింహం పంతులుగారు అను మువ్వురు పండితులు మహాభారతమును సమగ్రముగా ననువదించుటకు యత్నించినట్లు తెలియుచున్నది.

మాత్రము ముద్రితమైనది. సంస్కృత భారతమునంతను నిస్సహాయముగా ననువదింపఁ గల్గిన గౌరవము వ్యాసమూర్తిశాస్త్రిగారికి దక్కినది. వారి యనువాదమునకు శ్రీకృష్ణభారతమని పేరు. నన్నయగారు ప్రసన్నకవితార్థయుక్తియు, నక్షరరమ్యతయు, నానారుచిరార్థ సూక్తి నిధిత్వమును వెలయునట్లుగా సంస్కృత భారతము నాంధ్రీకరించి యుండిరి. కేవలానువాదమున నట్టియుత్తమాదర్శములకు సాఫల్యము కల్గించుట దుష్కరము.

విద్వత్కవిశేఖరులైన తిరుపతి వేంకటేశ్వరకవులు తాము రచించిన భారత విశేషములను చిన్నగ్రంథమున వ్యాసమూర్తిగారు భారత ఫక్కిలోఁ గావించిన కొన్ని యాక్షేపములకు సమాధానము లొసంగ ప్రయత్నించి యుండిరి.

భారత గ్రంథమాలవారు హస్తానుకూల పరిమాణముతోఁ బ్రచురించిన మహాభారత సంపుటములు కొన్నికలవు. ఇందు శ్రీ పళ్లె పూర్ణ ప్రజ్ఞాచార్యులవారు రచించిన టీకకలదు. భారతమంతయు నారూపముగాఁ బ్రచురింపఁబడినదో లేదో తెలియదు

ఆంధ్రమహాభారతమునందలి భాగములు విశ్వవిద్యాలయములందేకాక చిన్న తరగతులలోఁ గూడఁ దప్పక పాఠ్యములుగా నియమింపఁ బడుచుండును. మదరాసు విశ్వవిద్యాలయమువారు కొన్ని మహాభారత భాగములనుగూడఁ దమ పాఠ్యభాగ సంకలన గ్రంథములోఁ జేర్చియుండిరి ఈ భాగములను బరిష్కరించు కార్యము వారు సమర్థులైన విద్వాంసుల కొప్పఁ జెప్పియుండిరి. అందుచే నవి పాఠ పరిశీలనమునఁ గొంత వఱకుఁ దోడ్పడవచ్చును.

ఉస్మానియా విశ్వవిద్యాలయము — సంశోధిత ముద్రణప్రణాళికారంభము

1959 ఆగస్టు 12వ తేదీని అప్పుడు యూనివర్సిటీ గ్రాంట్సుకమీషన్ యూనిట్ కోఆర్డినేటింగు ఆఫీసరుగానుండిన శ్రీ డా. యన్. వి. సుబ్బారావుగారు తృతీయ

వారిలో కృష్ణమూర్తిశాస్త్రిగారొక్కరే పదునెన్మిది పర్వములను సంపూర్ణముగా ననువదింపఁ జాలిరి. తాడూరి లక్ష్మీనరసింహం పంతులుగారు విరాటోద్యోగ పర్వములు రెండింటినే యనువదింప యత్నించినట్లు చెప్పుదురు. అందేదియు ముద్రితము కాలేదు. వ్యాసమూర్తిశాస్త్రిగారు 13 పర్వములు రచింపఁ జాలిరి. కాని యందాదిభారయను నాదిపర్వభాగము మాత్రమే 1939 వ సంవత్సరమున పిఠాపురములో ప్రచురింపఁబడినది. వ్యాసమూర్తిశాస్త్రిగారు సంస్కృతాంధ్రము లందుఁ బేరెన్నికగన్న విద్వాంసులై రాజమహేంద్రవనగరమందలి ప్రభుత్వకళాశాలలోఁ బ్రధానాంధ్రపండితులుగాఁ బనిచేసియుండిరి. వారితర గ్రంథములు కూడ రచించిరి. వారికి వేదవ్యాసుని యపరావతారమని ప్రసిద్ధి. వారిశైలియర్థ గంభీరమైనను గ్లిష్టమైనట్టిది. అది విద్వదేకవేద్యము. ఆదిభారయందాదిపర్వమునందలి కథలున్నవి. వ్యాసమూర్తిశాస్త్రిగారు కథయందు నన్నయవిడిచిన బ్రహ్మ - గణపతి వృత్తాంతమును జొప్పించి యుండిరి.

ప్రణాళికా కాలమునఁ గార్యరూపమునొందించుటకుఁ దగినయభివృద్ధి పథకముల కార్థికపుటంచనాలతోఁగూడఁ బ్రతిపాదనలు పంపవలెనని యాహ్వానించి యుండిరి. అప్పుడాంధ్రశాఖాధ్యక్షులుగా నుండిన ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనము గారాంధ్రశాఖయందలి యితర సభ్యులతో నాలోచించి, సంస్కృతఅకాడమీలో నప్పుడు పనిచేయుచుండిన కురుగంటి సీతారామ భట్టాచార్యులవారితో నా విషయమును గూర్చి చర్చించుచు. "శ్రీ డా. కట్టమంచి రామలింగారెడ్డిగారు, రా. సా. గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు, జయంతి రామయ్య పంతులుగారు, వేటూరి ప్రభాకరశాస్త్రిులుగారు మొదలైన మహనీయులు కలలుగాంచిన మహాభారత సంశోధిత ముద్రణము సిద్ధముచేయుటకు యత్నింతము. వారే యీ ప్రయత్నముఁ గావించియుండినచో మిక్కిలి యాదర్శప్రాయముగా నుండెడిది. భారతమున కిట్టిసేవ గావించి యీ తరమువారు ధన్యతగాంతురను నుద్దేశముతో వారు దానిని విడిచియుందురు. నన్నయ తిక్కనాది మహాకవులు భారతాదుల ననువదించియు భాగవతము నంతఁ దృష్టి సారింపక దానిని దనకు విడుచుట తన్ను ధన్యునిగాఁ జేయు నుద్దేశముతోడనే యని బమ్మెర పోతనగారు భావించియుండలేదా? ఆంధ్రమునఁగల యీజాతీయేతిహాసమునకు సేవచేసినచో మనకు ధర్మమే కాక యించుక యశస్సును జేకూరు"నని సీతారామయ్యగారికి సూచించిరి. వారాయభిప్రాయమును మిక్కిలి ప్రశంసించి హృదయపూర్వకముగాఁ బ్రోత్సహించిరి.

ఆరంభముననే మేము పూనాయందలి భండార్కరు ప్రాచ్యపరిశోధన సంస్థవారు సంస్కృత మహాభారత సంశోధిత ముద్రణము సిద్ధము చేయుటలో నవలంబించిన పద్ధతులనే యీ సంశోధిత ముద్రణము విషయమునఁ గూడ ననుసరింప నభిలషించితిమి. మహాభారతమునంతను అనుక్రమణికాసంపుటముతోఁ గూడ నైదుసంపుటములుగా ముద్రించుటకు సుమారు రెండు లక్షల రూపాయలు కావలసియుండునని యంచనా వేసి 31–8–1959 వ తేదిని ప్రతిపాదనమును శ్రీ డా. సుబ్బారావుగారికిఁ బంపితిమి. దానినొక సంఘము వారు బాగుగాఁ బరిశీలించి, వ్యయమును రూ. 1,38 000 లకుఁ దగ్గించి ప్రణాళికను బలపఱచి యుండిరి. 25–2–1961 వ తేదిని జరిగిన సమావేశములో ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటుసభవారు దానిని బరిశీలించిరి కాని దానిని ద్వితీయ ప్రాధాన్యముగల ప్రణాళికా వర్గములోఁ జేర్చిరి. ఆర్థిక సాహాయ్యమునకై విశ్వవిద్యాలయ విరాళసంఘము వారికభ్యర్థన పంపఁబడెను. ఆ సంఘమున కధ్యక్షులైన శ్రీ డా. డి. యస్. కొఠారిగారు ఉస్మానియా విశ్వవిద్యాలయమును దర్శింప నరుదెంచినప్పుడు శ్రీ లక్ష్మీరంజనంగారు వారికి ప్రణాళిక విషయము విన్నవించిరి శ్రీ డా. కొఠారిగారు "ఇది చాల ఘనమైన ప్రయత్నము. ఈ దేశమున యోగ్యమైన యే ప్రయత్నమును ధనాభావముచేఁ గుంటువడియుండ తేదు. స్వయం సాహాయ్యముతో ముందంజవేయుఁ'' డని తగిన ప్రోత్సాహమొసంగిరి. యు.జి.సి. వారు మహాభారత ప్రణాళిక కార్థికసహాయ్యమొసగ భారతప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారమంత్రిత్వశాఖ వారిని మొదటఁ గోరవలెనని విశ్వవిద్యాలయము వారికి సూచించిరి. తదను గుణముగా నంచనాను బునఃపరిశీలనము గావించి యార్థిక సాహాయ్యమునకై భారతప్రభుత్వమునకును, ఆంధ్రప్రభుత్వమునకును గూడ విశ్వవిద్యాలయము వారు దరఖాస్తు పంపియుండిరి. రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించి

నంతవఱకప్పుడు సాంస్కృతిక వ్యవహారామాత్యులుగా నుండిన శ్రీ గౌ. యం. ఆర్. అప్పారావుగారును, కార్యదర్శులుగా నుండిన శ్రీ యల్.యన్. గుప్తగారును ఈ విషయమునఁ జాల శ్రద్ధ వహించిరి. రాష్ట్ర ప్రభుత్వము మొత్తము వ్యయములో (మొత్తము అంచనా రూ. 1,75.000 లు) సగము భరించుట కంగీకరించెను. తరువాత భారతప్రభుత్వము కూడ మిగిలిన సగము వ్యయమును మంజూరుచేసెను. ఇదంతయు 1964_65 సంవత్సరములలో జరిగెను.

ఉస్మానియా విశ్వవిద్యాలయోపాధ్యక్షులైన శ్రీ డా. డి. యస్. రెడ్డిగారు మొదటినుండియు నీ మహాభారత సంశోధిత ముద్రణము విషయమున శ్రద్ధాసానుభూతులు ప్రదర్శించుచుండిరి. వారు మాటలయిందుఁ గంటెఁ జేఁతల యందధికమైన విశ్వాసము కలవారు. వారు విశ్వవిద్యాలయముచే మొదటి వాయిదాగా రూ. 6500 లిప్పించిరి. ఈ విషయమున నప్పుడు రిజిస్ట్రారుగా నుండిన శ్రీ బి. పి. ఆర్ విఠల్‌గారు చాలఁ దోడ్పడియుండిరి ఇది 1963 వ సంవత్సరమున జరిగెను.

ప్రారంభము

శ్రీ లక్ష్మీరంజనంగారీ క్రింది కారణములచే సంశోధిత భారతముద్రణ ప్రయత్నమునకు శ్రీ కారముచుట్ట వలెనని యాత్రపడుచుండిరి.

1. ఇది చాల ధర్మ్యము నుత్తమమునైన కార్యము. ధర్మమధర్మమువలె నాలస్యము నోర్వఁజాలదు.

2. ఉస్మానియా విశ్వవిద్యాలయమందలి యాంధ్రశాఖలో పి. హెచ్. డి. పట్టమునకై పరిశోధనలు జరుపుట కవకాశములు కల్పింపఁబడినవి. పరిశోధన గ్రంథ ప్రచురణమునఁ దెలుఁగుశాఖ ముందంజవేయవలసి యున్నది. మహాభారత సంశోధితముద్రణమందు కర్హమైన యారంభము కాఁజాలును.

3. విశ్వవిద్యాలయోపాధ్యక్షులైన శ్రీ డా. డి. యస్. రెడ్డిగారి నామ మీజాతీయేతిహాస ప్రచురణముతో సంబద్ధమై యుండుట యుచితముగా నుండును. పూర్వము రెడ్డి రాజు లాంధ్రవాఙ్మయమున కపారమైనసేవ గావించియుండిరి. శ్రీ సదాశివ రెడ్డిగారభ్యుదయమందుచున్న విశ్వవిద్యాలయముల సమూహములో ఉస్మానియా విశ్వవిద్యాలయమున కుచితమైన స్థానము కల్పించియున్నారు.

బాహ్యమైన సాహాయ్యముకొఱకు వేచియుండక శ్రీ డా. కొఠారిగారొసంగిన స్వయంసాహాయ్య సందేశముపై నాధారపడి ఆంధ్రశాఖవారు 17-7-1961 తేదీని మహాభారత సంశోధితముద్రణప్రణాళికకు విఘ్నేశ్వరపూజ గావించిరి. ఆరంభవ్యయమునకై కొన్నివిరాళములు వసూలుచేసి వారు పనిచేయుట కారంభించిరి.

ఈప్రణాళికకు సంబంధించిన వివిధదశలలో ఉస్మానియా విశ్వవిద్యాలయాంధ్ర శాఖయందలి విద్యార్థులు చాల ఉపయోగపడియుండిరని చెప్పుటకెంతయు సంతసించు

చున్నాము. మొదటనే కుమారి బి. విజయభారతి, టి. సుశీల, సీత, శ్రీమతి కె. హేమ లత అను విద్యార్థినులు భారతాది సభాపర్వమునందలి పద్యముల ప్రథమపాదానుక్రమ ణికలను సిద్ధముగావించిరి. అనుక్రమణికా సంపుటమొకటి యుండవలెనని మేము మొదటినుండియు నాసించుచునే యుంటిమి. తరువాత మహాభారతమునందలి యితర పర్వములకుఁగూడ నట్టియనుక్రమణిక సిద్ధముచేయఁబడినది.

ఈప్రణాళికకు సంబంధించిన వివిధ విధానములలో ఉస్మానియా విశ్వవిద్యాలయ తదనుబంధ కళాశాలలందలి యాంధ్రోపన్యాసకులు పలువురు దమంతఁ దాముత్సాహ ముతోఁ దోడ్పడియుండిరి. వారేకాక నగరమునందలి ఉన్నతపాఠశాలలలోని యాంధ్ర పండితులుకూడ మాకు సాహాయ్యమందిచ్చిరి. వారికందఱికిని, ముఖ్యముగా శ్రీ పరాయితం కృష్ణమూర్తి, శ్రీ టి. వేంకటేశ్వరశర్మ, శ్రీ మూలంపల్లి చంద్రశేఖర శర్మగార్లకును, మా కృతజ్ఞతలు.

కా ర్య వి ధా న ము

మొట్టమొదటనే యీ సంశోధిత ముద్రణనిర్మాణ కార్యమున పూనాయందలి భండార్కరు ప్రాచ్యపరిశోధన సం వారి సంస్కృతమహాభారత సంశోధితముద్రణము నాదర్శముగా గ్రహించవలెనని ని యించితిమి. భండార్కరు ప్రాచ్యపరిశోధన సంస్థ వా రవలంబించిన శాస్త్రీయవిధా ముల తెప్పగానెఱుంగుటకై 1963వ సంవత్సరమున శ్రీమాన్ చెలమచర్ల రంగాచార్యులుగారిని విశ్వవిద్యాలయమువారు పూనా నగరము నకుఁ బంపియుండిరి. వారాసంస్థ యందలి మహాభారతశాఖ కధ్యక్షులైన శ్రీ డా. పి. యన్. వైద్యగారియొద్ద శిక్షణము పొందివచ్చిరి.

కా ర్య ద శ లు

1. మొదట నాంధ్రమహాభారతమునకు సంబంధించిన తాళపత్రప్రతుల కొఱకును, ప్రాచీన ముద్రితప్రతులకొఱకును ముద్రితవిజ్ఞప్తులు పంపియుంటిమి. ఇచ్చట మాకు మొట్టమొదటి తాళపత్రప్రతినిచ్చినవారిని మాత్రమే పేర్కొందును. వారు ప్రస్ తము ఓరుగల్లుకళాశాలలో నాంధ్రోపన్యాసకులుగానున్న శ్రీ వి. నరసింహారె గారు. వారిచ్చిన తాళపత్రప్రతిలో ఉద్యోగపర్వమొక్కటి మాత్రమే యున్న . ఇతరములైన వివరములును, గ్రంథదానములును అనుబంధమున వివరింపఁబడును.

2. తాళపత్రప్రతుల సంచయములున్న కొన్నిసంస్థలవారు తమయొద్దనున్న ప్రతులను బయటివారికీయ నంగీకరింపరు కావున నట్టిచోట్లకు ప్రతులవర్ణనాత్మక పట్టికలను సిద్ధముచేయుటకై కొందఱిని బంపియుంటిమి. మాయధీనముననున్న తాళపత్ర ప్రతులకుఁగూడ నట్టివర్ణనాత్మక పట్టికలను సిద్ధము చేయించితిమి.

3. దర్శనమాత్రముననే యేపర్వపుఁ బ్రతులెచ్చటనున్నవో వానిస్థితియెట్లున్నదో తెలిసి కొనుటకనువుగాఁ దాళపత్రప్రతుల పర్వానుగుణానుక్రమణికలను సిద్ధముచేయించి

తిమి. ఉన్నచోట కాలమును ఇండియన్ ఎఫిమెరిస్ సాహాయ్యమునఁ బరిశీలించి నిర్ణయించితిమి

4. ఆంధ్రదేశమందున్న తెలంగాణము, రాయలసీమ, తీరమండలములు అను మూఁడు సాంస్కృతిక ప్రాంతములకును దగిన ప్రాతినిధ్యమొసంగు నుద్దేశముతోఁ దాళపత్ర ప్రతుల నన్నింటిని బృథక్కరించితిమి. ఈపనిచేయుట యంతసులభమైనదికాదు.

5. పై విధముగాఁ దాళపత్రప్రతులను సిద్ధముచేసి యందుండి పరిచూచుటకుఁ బనికి వచ్చువాని నెన్నియుంటిమి. కాలము, లేఖక ప్రమాదరాహిత్యము, చదవుటకుఁ దగిన సుస్థితి అనువిషయములను వానినెన్నిక చేయుటలో దృష్టియందుంచుకొని యుంటిమి.

6. సంపాదించిన విద్వాంసుల ప్రామాణికత్వమును బురస్కరించుకొని కొన్ని ముద్రిత ప్రతులనుగూడ విమర్శన పాఠనసామగ్రిలోఁ జేర్చియుంటిమి.

మహాభారత లక్ష్యములను సేకరించుట

ఛందోవ్యాకరణ గ్రంథములందును నిఘంటువులందును ఉద్ధృతములైయుండిన మహాభారత లక్ష్యములను సేకరించుటకు 1962 వ సంవత్సరము నుండియుఁ బ్రయత్నము చేయుచునే యుంటిమి. గ్రాంథికాంధ్ర భాషకు మహాభారతమెట్లు మూలాధారభూతమో ముందే తెల్పియుంటిమి. వ్యాకరణచ్ఛందోనిఘంటు గ్రంథముల రచయితలు మహాభారతమునుండి లక్ష్యముల నుద్ధరించుచుండుట సర్వసాధారణము. ఆయుద్ధరణములు ప్రాచీనకాలమున మహాభారతమునందలి పాఠములెట్టులుండెనో విస్పష్టముచేయఁజాలును. కొన్ని వ్యాకరణచ్ఛందోగ్రంథములు ముద్రితములైనవి ముద్రణ సందర్భమున నాధునిక విద్వాంసులు వానిని తమకుఁదోఁచినట్లు పరిష్కరించి యుండిరి. వారు తమకభిమాన పాత్రములైన సారస్వతసిద్ధాంతముల ననుసరించి వానిలోని పాఠములను మార్చియుండిరేమోయను ననుమానముకలదు అందుచే నీఛందోవ్యాకరణ గ్రంథముల పారిశుద్ధ్యము సందేహాస్పదమని కొందఱి యభిప్రాయము. వారియభిప్రాయము ననుసరించి వానికి మూలములైన తాళపత్రప్రతులనే మనము పరిశీలింపవలసియున్నది. అనఁగా నాలక్షణ గ్రంథములన్నింటికిని సంశోధితప్రతులను సిద్ధముచేయవలెనన్నమాట. అదియంత సులభముగ ఉపయోగకరముగను గానిపించక పోవుటచే మేము ముద్రితములైన లక్షణగ్రంథములనుండియే మహాభారతోద్ధరణములను సేకరించియుంటిమి.

ఈక్రింది ఛందోవ్యాకరణాది గ్రంథములనుండి మేము మహాభారతోద్ధరణములను సేకరించియుంటిమి.

ఛందోగ్రంథములు

1. అప్పకవీయము. 2. అనందరంగరాట్ఛందము. 3. కవిసంజీవని. 4. కవిసంశయ విచ్ఛేదము. 5. సర్వలక్షణసార సంగ్రహము. 6 ఆంధ్రప్రయోగ రత్నాకరము

7. ఛందము. 8. సర్వలక్షణసారము, 9. సరసాంధ్రవృత్త రత్నాకరము. 10. లక్షణ దీపిక. 11. వీరభూపాలీయము. 12. శకటరేఫనిర్ణయము. 13. ద్విరేఫవర్ణదర్పణము. ఇంకను మరికొన్ని ఛందోగ్రంథములున్నట్లు తెలియవచ్చినది. కాని అయ్యవి మాకు లభింపలేదు.

వ్యాకరణ గ్రంథములు

1. గుప్తార్థప్రకాశిక. 2. ప్రౌఢవ్యాకరణము. 3 ఆంధ్రభాషానుశాసనము. 4. ఆంధ్రవ్యాకరణ సంహితా సర్వస్వము. 5. బాలకవిశరణ్యము. 6. అహోబల పండితీయము. ఆంధ్రకౌముదిలోఁగూడ మహాభారతోద్ధరణములు కలవని తెలియవచ్చినది. కాని దానిని సేకరింపఁజాలక పోయితిమి.

నిఘంటువులు

1. సి. పి. బ్రౌనుదొరవారి ఆంధ్రాంగ్లనిఘంటువు 2. శబ్దరత్నాకరము. 3. సూర్యరాయాంధ్రనిఘంటువు.

సంకలనగ్రంథములు

క్రీ.శ. 15వ శతాబ్ది పూర్వార్ధమున నివసించిన మడికిసింగనకవిచే సంకలితమైన సకలనీతి సమ్మతమొక్కటిమాత్రమే మాకులభించినది. పెదపాటి జగన్నాథకవిచే సంకలితమైన ప్రబంధరత్నాకరము, ప్రబంధమణిభూషణము, ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలో ప్రచురింపఁబడిన ఉదాహరణపద్యములు మాకు లభింపలేదు.

వ్యాఖ్యానములు

ఇదివఱకుఁ బేర్కొనఁబడిన, 1. భారతకూలంకషము, 2 భారతసంజీవనిని మేము లక్ష్యమైనంతవఱకు వినియోగించు కొంటిమి.

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణగారి ఆశీస్సులు

ఈప్రణాళిక అభ్యుదయమునకు దోహదమొసంగిన అదృష్టకర సన్నివేశములలో భూతపూర్వ భారతరాష్ట్రపతులైన శ్రీ డా. సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారి యాశీస్సుల నందుకొనఁజాలుట అగ్రగణ్యమైనది. 1963వ సంవత్సరపు వేసంగిలో శ్రీవారు సికింద్రాబాదునందలి రాష్ట్రపతి భవనమున విడిసియుండిరి. 1963 అగస్టు 4వ తేదీని శ్రీవారు శ్రీ కె. లక్ష్మీరంజనంగారికిని, శ్రీమాన్ శ్రీరంగాచార్యులుగారికిని దర్శన మొసంగ నంగీకరించిరి. తరువాత వారిప్రణాళికనుగూర్చి సంపూర్ణముగా విని దాని ఆరంభోత్సవమునకు సూచనగా పుస్తకమున నన్నయభట్టు రచించిన 'శ్రీవాణీ గిరిజాశ్చిరాయే'త్యాది శ్లోకమును తమ స్వహస్తముతో లిఖించియుండిరి

ఆదర్శ సంపాదనము

విమర్శనసాధన సామగ్రినంతను నిర్ణయించుకొన్న పిమ్మట నాదిపర్వము నందలి స్వల్పభాగము నాదర్శముగా సంపాదింప నారంభించితిమి. మేమాదిపర్వమునందలి ప్రస్తావనను ఉదంకోపాఖ్యానమును సంశోధన పూర్వకముగా సంపాదించి యాభాగము నాంధ్రదేశమునందలి ప్రసిద్ధ విద్వాంసులు పలువురికి పంపియుంటిమి. వారందఱును అనుకూలములైన యభిప్రాయము లొసంగుటయేకాక కొన్ని యమూల్యములైన సూచనలుకూడ కావించిరి. తరువాత కొనసాగించిన సంపాదనకార్యమున మేము వాని నన్నింటిని దృష్టిలో నుంచుకొని యుంటిమి. సామాన్య వ్యాకరణచ్ఛందోనియమ ముల కనుగుణముగా నున్నప్పుడు తాళపత్రప్రతులయందలి పాఠములకే ప్రాధాన్య మొసంగ వలయుననియు, వావిళ్ళప్రతిలోని పాఠమునకంటె భిన్నమైనపాఠమును గ్రహించినప్పుడు దానికాధారమైన ప్రతియేదో సూచింపవలెననియు వారు కావించిన సూచనలలో ముఖ్యములైనవి.

తాళపత్ర ప్రతులతో సరిచూచుట

వావిళ్ళ ప్రతి పాఠములను తాళపత్రప్రతుల పాఠములతో సరిచూచు పని యతివిస్తృతమై దీర్ఘకాలము కొనసాగెను. తొలుఁదొల్త నా పని నాంధ్రశాఖ యందలి యుపన్యాసకులే చేసియుండిరి. కాని యట్లు చేసినచో తాళపత్ర ప్రతులను సరిచూచు పనికి చాలకాలము పట్టునని తెలియవచ్చెను. అందుచే 1965–66 సంవత్సరమున నా పని నిర్వహించుటకు సుమారు పది మంది పరిశీలకులు నియమింపఁ బడిరి. అందువలన పని తొందరగానే సాగెను గాని కొందఱు పరిశీలకులా పనికి సరి క్రొత్త వారగుటచేఁ గొంత పునః పరిశీలనము కావలసివచ్చెను. ఈ విధముగా నాది పర్వమునకు సంబంధించిన పనినంతను బునఃపరిశీలనముచే సంతృప్తికరము కావించితిమి. తరువాత తంజావూరు సరస్వతీ మహలు లోని ముఖ్య తాళపత్ర ప్రతులను సరిచూచు టకై కొందఱు పండితుల నచ్చటికి పంపియుంటిమి. ఆంధ్ర విశ్వవిద్యాలయమునందలి తాళపత్రప్రతులను శ్రీ పండిత కొమ్మనమంచి జోగయ్యశర్మగారు మా కొఱకై పరిశీలించి యుండిరి. పిమ్మట ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయముల వారు మాకు తడవకు రెండేసి తాళపత్ర ప్రతులవంతునఁ బంపుటకు సమ్మతించిరి. అందుచే నా ప్రతులను స్థానికముగనే పరిశీలించుట కవకాశము లభించెను. మదరాసున ప్రాచ్య లిఖితపత్ర గ్రంథాలయము, అడయారు దివ్యజ్ఞానసమితి గ్రంథాలయము అను రెండు కేంద్రములలో పరిశీలన కార్యము జరుగుట కేర్పాట్లు కావించితిమి అనుభవశాలు లైన విద్వాంసులు శ్రీ బులుసు వెంకట రమణయ్యగారు కొంతకాలము మా కొఱకు పరిశీలన కార్యమును నిర్వహించి యుండిరి. ఇప్పుడాపనిని స్థానిక కళాశాలలో నుప న్యాసకులుగా నున్న శ్రీ కె. సూర్యనారాయణగారు చేయుచున్నారు. శ్రీ బ్రౌను దొరగారి కాగితపు లిఖితప్రతులు మదరాసునందలి ప్రభుత్వ ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారమున నున్న సంగతి యిదివఱకే తెల్పియుంటిమి. కాకినాడయందలి ఆంధ్ర సాహిత్యపరిషత్తు వారును. రాజమహేంద్రవరము నందలి గౌతమీ గ్రంథాలయము వారును. హైదరాబాదు నందలి ఆంధ్రసారస్వత పరిషల్లక్ష్మణరాయ పరిశోధక

మండలులవారును దమయొద్ద నున్న తాళపత్ర ప్రతుల నెరవిచ్చుట కంగీకరించి యుండుటచే వానిని బరిశీలించు పనియంతయు మా విశ్వవిద్యాలయము నందే జరిగి యుండెను.

మాయొద్దనే ఎం. ఏ చదివి యాపరీక్షలో నుత్తీర్ణులైన కుమారి యం దీనావతి. బి. జ్యోతిర్మయి. ఐ. కాంతలక్ష్మి. డి. విద్యేశ్వరి అను పూర్వవిద్యార్థినులు స్థిరముగా నుండి నిపుణముగాఁ దాళపత్రప్రతులను పరిశీలించియుండిరని చెప్పుట కెంతయు సంత సించుచున్నాము వారిలో కుమారి మానాప్రెగడ దీనావతి సుమారైదేండ్లనుండి మాతో యవిచ్ఛిన్నముగా పనిచేయుచుండుటచేఁ దాళపత్రముల విషయమునఁ గొంత ప్రామాణిక పరిజ్ఞానము సంపాదింపఁజాలినది.

తాళపత్ర ప్రతులను పరిశీలించుటలో మేము భండార్కరు పరిశోధన సంస్థవారి విధానమునే యవలంబించితిమి పరిశీలించుటకుపయుక్తములగు పత్రములు ప్రత్యేక ముగా సిద్ధముచేయఁబడినవి. పద్యగద్యము లందొక్కొక్క పంక్తి (పాదమున) కొక్కొక్కపత్ర ముపయోగింపఁబడినది ప్రతి పత్రమునకును మొదట తాళపత్ర ప్రతులందలియు ప్రాచీన ముద్రితప్రతులందలియుఁ బాఠములు నిలువుగా నొకదాని తరువాత నొకటి చొప్పున నీయఁబడినవి. ప్రతి తాళపత్ర ప్రతికిని, ముద్రితప్రతికిని నొక్కొక్క యక్షరసంజ్ఞ నొసంగియుంటిమి. ఆ సంజ్ఞలతోఁ గూడిన విమర్శసాధన సామగ్రి వివరములు వేఱుగా నొసంగఁబడినవి.

సంపాదన కార్యమున నవలంబింపఁబడిన సూత్రములు పూర్వపు విద్వాంసులు మహాభారత విషయమున నొనర్చిన సేవను నిరసించుటకుఁ గాని యందలి లోపములను వెల్లడించుటకుఁ గాని మేమీ సంశోధితముద్రణ కార్యము నారంభించి యుండలేదు. ఆమహనీయులు మహాభారతమునకుఁ జేసిన సేవ చాలమహత్తరమైనది పూర్వవిద్వాంసు లొనర్చిన యాసేవను యథాశక్తిగాఁ బూరింపయత్నించుట మాత్రమే మా యుద్దేశము మఱియు శాస్త్రీయపాఠవిమర్శన సిద్ధాంతముల నాంధ్రమహాభారత ముద్రణము విష యమున సమన్వయింపవలెననియు మేము భావించితిమి. భారతదేశము నందలి ప్రాంతీయభాష లన్నిటిలోఁగల భారతములందాంధ్రమహాభారతమునకు గౌరవస్థానము నాక్రమించునని డా. సుక్తంకరుగారు తెల్పియున్నారు అసంఖ్యాకములైన వ్యాఖ్యలు కాక సాక్ష్యములుగను సహాయములుగను, పదకొండవ శతాబ్దిలోని యీ క్రింది మూఁడు గ్రంథములును లభించుచున్నవి. 1. జవానీయుల భారతము. 2. ఆంధ్రకవి నన్నయభట్టకృతమైన ఆంధ్రభారతము. 3. కాశ్మీరకవి పుంగవుఁడైన క్షేమేంద్రుని భారతమంజరి (క్రీ. శ. 1050); నన్నయభట్టు తన కావ్యమున తాను జూచిన సంస్కృత భారతమునందలి ప్రతి పర్వములోఁ గల శ్లోకముల సంఖ్య నొసంగు పర్వసంగ్రహమును సరిగా ననువదించి యుండుటచే నతని గ్రంథము పదకొండవ శతాబ్ది యందలి దాక్షిణాత్యముద్రణము యొక్క — ముఖ్యముగా తెలుఁగు ముద్రణము యొక్క — పరిస్థితి నెఱుంగుట కెంతో సహకారిగా నుండఁగలదు. ఆంధ్రానువాదమే కాక యింకను దేశభాషలలో చేయఁబడిన భారతానువాదము లున్నవి కాని వానిలో పెక్కు తరువాతి కాలమునకు చెందినట్టివి. అదియును గాక అవి అతిస్వతంత్రము లగుటచే మహాభారత గ్రంథ పునర్నిర్మాణమున కంతగా నుపయోగపడఁజాలవు.

ఆ ద ర్శ సం పా ద న ము

విమర్శనసాధన సామగ్రినంతను నిర్ణయించుకొన్న పిమ్మట నాదిపర్వము నందలి స్వల్పభాగము నాదర్శముగా సంపాదింప నారంభించితిమి. మేమాదిపర్వమునందలి ప్రస్తావనను ఉదంకోపాఖ్యానమును సంశోధన పూర్వకముగా సంపాదించి యాభాగము నాంధ్రదేశమునందలి ప్రసిద్ధ విద్వాంసులు పలువురికి పంపియుంటిమి. వారందఱును అనుకూలములైన యభిప్రాయము లొసంగుటయేకాక కొన్ని యమూల్యములైన సూచనలుకూడ కావించిరి. తరువాత కొనసాగించిన పంపాదనకార్యమున మేము వాని నన్నింటిని దృష్టిలో నుంచుకొని యుంటిమి. సామాన్య వ్యాకరణచ్ఛందోనియమముల కనుగుణముగా నున్నప్పుడు తాళపత్రప్రతులయందలి పాఠములకే ప్రాధాన్య మొసంగవలయుననియు, వావిళ్ళప్రతిలోని పాఠమునకంటె భిన్నమైనపాఠమును గ్రహించినప్పుడు దానికాధారమైన ప్రతియేదో సూచింపవలెననియు వారు కావించిన సూచనలలో ముఖ్యములైనవి.

తా ళ ప త్ర ప్ర తు ల తో స రి చూ చు ట

వావిళ్ళ ప్రతి పాఠములను తాళపత్రప్రతుల పాఠములతో సరిచూచు పని యతివిస్తృతమై దీర్ఘకాలము కొనసాగెను. తొలుఁదొల్త నా పని నాంధ్రశాఖ యందలి యుపన్యాసకులే చేసియుండిరి. కాని యట్లు చేసినచో తాళపత్ర ప్రతులను సరిచూచు పనికి చాలకాలము పట్టునని తెలియవచ్చెను. అందుచే 1965–66 సంవత్సరమున నా పని నిర్వహించుటకు సుమారు పది మంది పరిశీలకులు నియమింపఁబడిరి అందువలన పని తొందరగానే సాగెను గాని కొందఱు పరిశీలకులా పనికి సరిక్రొత్తవారగుటచేఁ గొంత పునః పరిశీలనము కావలసివచ్చెను. ఈ విధముగా నాదిపర్వమునకు సంబంధించిన పనినంతను బునఃపరిశీలనముచే సంతృప్తికరము కావించితిమి. తరువాత తంజావూరు సరస్వతీ మహాలులోని ముఖ్య తాళపత్ర ప్రతులను సరిచూచుటకై కొందఱు పండితుల నచ్చటికి పంపియుండిమి. ఆంధ్ర విశ్వవిద్యాలయమునందలి తాళపత్రప్రతులను శ్రీ పండిత కొమ్మనమంచి జోగయ్యశర్మగారు మా కొఱకై పరిశీలించి యుండిరి. పిమ్మట ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయముల వారు మాకు తడవకు రెండేసి తాళపత్ర ప్రతులవంతునఁ బంపుటకు సమ్మతించిరి. అందుచే నా ప్రతులను స్థానికముగనే పరిశీలించుట కవకాశము లభించెను. మదరాసున ప్రాచ్య లిఖితపత్ర గ్రంథాలయము, అడయారు దివ్యజ్ఞానసమితి గ్రంథాలయము అను రెండు కేంద్రములలో పరిశీలన కార్యము జరుగుట కేర్పాట్లు కావించితిమి అనుభవశాలురైన విద్వాంసులు శ్రీ బులుసు వెంకట రమణయ్యగారు కొంతకాలము మా కొఱకు పరిశీలన కార్యమును నిర్వహించి యుండిరి. ఇప్పుడాపనిని స్థానిక కళాశాలలో నుపన్యాసకులుగా నున్న శ్రీ కె. సూర్యనారాయణగారు చేయుచున్నారు. శ్రీ బ్రౌను దొరగారి కాగితపు లిఖితప్రతులు మదరాసునందలి ప్రభుత్వ ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారమున నున్న సంగతి యిదివఱకే తెల్పియుంటిమి. కాకినాడయందలి ఆంధ్ర సాహిత్యపరిషత్తు వారును, రాజమహేంద్రవరము నందలి గౌతమీ గ్రంథాలయము వారును, హైదరాబాదు నందలి ఆంధ్రసారస్వత పరిషల్లక్ష్మణరాయ పరిశోధక

మండలులవారును దమయొద్ద మన్న తాళపత్ర ప్రతుల నెరవిచ్చుట కంగీకరించి యుండుటచే వానిని బరిశీలించు పనియంతయు మా విశ్వవిద్యాలయము నందే జరిగి యుండెను.

మాయొద్దనే ఎం. ఏ చదివి యాపరీక్షలో నుత్తీర్ణులైన కుమారి యం. దీనావతి. బి జ్యోతిర్మయి. ఐ. కాంతలక్ష్మి. డి. విద్యేశ్వరి అను పూర్వవిద్యార్థినులు స్థిరముగా నుండి నిపుణముగాఁ దాళపత్రప్రతులను పరిశీలించియుండిరని చెప్పుట కెంతయు సంత సించుచున్నాము వారిలో కుమారి మానాప్రెగడ దీనావతి సుమారైదేండ్లనుండి మాతో యవిచ్ఛిన్నముగా పనిచేయుచుండుటచేఁ దాళపత్రముల విషయమునఁ గొంతప్రామాణిక పరిజ్ఞానము సంపాదింపఁజాలినది

తాళపత్ర ప్రతులను సరిచూచుటలో మేము భండార్కరు పరిశోధన సంస్థవారి విధానమునే యవలంబించితిమి. సరిచూచుటకుపయుక్తములగు పత్రములు ప్రత్యేక ముగా సిద్ధముచేయఁబడినవి పద్యగద్యము లందొక్కొక్క పంక్తి (పాదమున) కొక్కొక్కపత్ర ముపయోగింపఁబడినది. ప్రతి పత్రమునకును మొదట తాళపత్ర ప్రతులందలియు ప్రాచీన ముద్రితప్రతులందలియుఁ బాఠములు నిలువుగా నొకదాని తరువాత నొకటి చొప్పున నీయఁబడినవి. ప్రతి తాళపత్ర ప్రతికిని, ముద్రితప్రతికిని నొక్కొక్క యక్షరసంజ్ఞ నొసంగియుంటిమి. ఆ సంజ్ఞలతోఁ గూడిన విమర్శసాధన సామగ్రి వివరములు వేఱుగా నొసంగఁబడినవి.

సంపాదన కార్యమున నవలంబింపఁబడిన సూత్రములు పూర్వపు విద్వాంసులు మహాభారత విషయమున నొనర్చిన సేవను నిరసించుటకుఁ గాని యందలి లోపములను వెల్లడించుటకుఁ గాని మేమీ సంశోధితముద్రణ కార్యము నారంభించి యుండలేదు. ఆమహనీయులు మహాభారతమునకుఁ జేసినసేవ చాలమహత్తరమైనది. పూర్వవిద్వాంసు లొనర్చిన యాసేవను యథాశక్తిగాఁ బూరింపయత్నించుట మాత్రమే మా యుద్దేశము మఱియు శాస్త్రీయపాఠవిమర్శన సిద్ధాంతముల నాంధ్రమహాభారత ముద్రణము విష యమున సమన్వయింపవలెననియు మేము భావించితిమి. భారతదేశము నందలి ప్రాంతీయభాష లన్నిటిలోఁగల భారతములం దాంధ్రమహాభారతమునకు గౌరవస్థానము నాక్రమించునని డా సుక్తంకరుగారు తెల్పియున్నారు అసంఖ్యాకములైన వ్యాఖ్యలు కాక సాక్ష్యములుగను సహాయములుగను, పదకొండవ శతాబ్దిలోని యీ క్రింది మూఁడు గ్రంథములును లభించుచున్నవి. 1. జవానీయుల భారతము. 2. ఆంధ్రకవి నన్నయభట్టకృతమైన ఆంధ్రభారతము. 3. కాశ్మీరకవి పుంగవుఁడైన క్షేమేంద్రుని భారతమంజరి (క్రీ. శ. 1050); నన్నయభట్టు తన కావ్యమున తాను జూచిన సంస్కృత భారతమునందలి ప్రతి పర్వములోఁ గల శ్లోకముల సంఖ్య నొసంగు పర్వసంగ్రహమును సరిగా ననువదించి యుండుటచే నతని గ్రంథము పదకొండవ శతాబ్ది యందలి దాక్షిణాత్యముద్రణము యొక్క — ముఖ్యముగా తెలుఁగు ముద్రణము యొక్క — పరిస్థితి నెఱుంగుట కెంతో సహాకారిగా నుండఁగలదు ఆంధ్రానువాదమే కాక యింకను దేశభాషలలో చేయఁబడిన భారతానువాదము లున్నవి కాని వానిలో పెక్కు తరువాతి కాలమునకు చెందినట్టివి. అదియును గాక అవి అతిస్వతంత్రము లగుటచే మహాభారత గ్రంథ పునర్నిర్మాణమున కంతగా నుపయోగపడఁజాలవు.

ఇంతకుపూర్వము తెలుఁగుభారతము మేమిప్పుడు చేయుచున్నట్లుగా సవిమర్శమైన పరిశీలనమునకు గురిచేయఁబడక పోవుటయే, మేమీసంశోధితముద్రణము నారంభించుటకు సమర్థనము. ఇతరులు కొందఱిట్లుచేసిరి గాని మిక్కిలి స్వల్పపరిమాణములో నొనరించియుండిరి. మేమొనర్చిన సంశోధనమున నసాధారణ విషయములంతగాఁ గనఁబడకపోయినను నుత్సాహకరములైన కొన్నిఫలితములు లభించినవి.

ఇదివఱకు తెల్పినట్లు ఆంధ్రమహాభారత సమస్యలకును సంస్కృత మహాభారత సమస్యలకును చాలభేదముకలదు. మేమేప్రతియందలి పాఠములనుగాని సమర్థించుటకో, నిరసించుటకో పూనికొనియుండలేదు. మాకులభ్యములైన విస్తృతములైన యాధారములను దృష్టియందుంచుకొని ప్రతిపాఠమును గాఢముగా పరిశీలించియుంటిమి. మేము ప్రధానముగా గ్రహించిన వావిళ్ళప్రతియందలి పాఠము పరీక్షకునిలిచినచో దానినే ధైర్యముగా నుంచివేసితిమి. లిఖితప్రతులుకాని యితరముద్రణములు కాని అంతకంటె నుత్తమమైన పాఠము నొసంగియుండినచో నున్నదానిని మార్చుటకు యత్నించితిమి. ఉచితమైనపాఠమేదియని నిర్ణయించునపుడు సంస్కృత మూలమునుగూడ పరిశీలించియుంటిమి. అవసరమైనచోట్ల అధ్యాయపర్వశ్లోక సంఖ్యలతోఁగూడ మూలభాగముల నొసంగియుంటిమి. ప్రస్తుతము ప్రచారములోనున్న వ్యాకరణసూత్రములను దృష్టిలో నుంచుకొన్నను భారతమునందలి పాఠములు బాలవ్యాకరణమునకో, మఱి యేవ్యాకరణగ్రంథమునకో అనుగుణముగా నుండునట్లు ప్రయత్నముమాత్రము చేయలేదు. పాఠభేదములున్నచోట్లనెల్ల పాఠకులు తమకునచ్చిన పాఠములను స్వేచ్ఛగా గ్రహించుటకు వీలుగా లభ్యములైన పాఠవిశేషములన్నియు నొసంగియుంటిమి. అన్నిపరిస్థితులలోను ప్రాఁతప్రతుల పాఠములకు తగినప్రాముఖ్యము నొసఁగియుంటిమి.

విమర్శన — సాధన సామగ్రి

మేమాదిపర్వము విషయమున గ్రహించిన విమర్శన సాధనసామగ్రి యిట సంగ్రహముగా వర్ణింపఁబడుచున్నది. మేమిచ్చిన తెలుఁగుఅక్షరములు ఒక్కొక్క ప్రాఁతప్రతి కొసంగఁబడిన సంజ్ఞలు. సంఖ్యలు మాతృకాపట్టికలోని క్రమసంఖ్యను సూచించును. ఉ. వి. అనగా ఉస్మానియా విశ్వవిద్యాలయము. మా ప్రాఁతప్రతులన్నియు తాళపత్రప్రతులే. ఉ. వి అని సూచింపఁబడిన తాళపత్రప్రతులలో ఈక్రిందివానిని మేము పాఠములను సరిచూచుటకు వినియోగించియుంటిమి.

1. అ.ఉ వి. సంఖ్య 5. ఇందు ఆదిసభా—విరాటపర్వములు సంపూర్ణముగను, నుద్యోగపర్వము శాల్వ ఆశ్వాసమునందు 375 గద్యపద్యములును కలవు. ఇందు 403 పత్రములున్నవి పరిమాణము 18న్నర" × 1న్నర". అచ్చటచ్చట కొంచెముగా పాడయినను స్థితి బాగుగానున్నది. బహుశః 200 ఏండ్లకు పూర్వముదికావచ్చును. నిజామాబాదు మండలమునందలి దోమకొండగ్రామము నుండి గ్రహింపఁబడినది. దీనిని శ్రీ అ. రామేశ్వరశర్మగారు ఉపాకరించిరి.

2. అ.ఉ.వి. సంఖ్య 7 ఆదిసభాపర్వములు పూర్తిగనున్నవి. పరిమాణము 17" × 1న్నర" 310 కమ్మలు. కొద్దిగా శిథిలమైనను ప్రతి మంచిస్థితిలోనున్నది. వ్రాతచక్కనిది.

శ్రీ యం. వీరేశలింగంగారు బహుమతిగా నొసంగిరి తెలంగాణము నుండి వచ్చిన ప్రతియై యుండనోపు.

3. ఇ.ఉ.వి. సంఖ్య 19. ఆదిపర్వము. అసంపూర్ణము 4వ ఆశ్వాసమువఱకు పూర్తిగను, 5వ ఆశ్వాసములోని కొంతభాగమును గలదు. పరిమాణము 16''×1న్నర''. 110 కమ్మలు ప్రతిప్రాతది. శిథిలము వ్రాతచక్కనిది. గద్వాల ప్రాంతము. 'పాయక పాకశాసనికి' (1–1–25) అను పద్యమిందులేదు.

4. ఈ.ఉ.వి. సంఖ్య 32. ఆదిపర్వము పూర్తిగనున్నది. 273 కమ్మలు. మంచిస్థితి 6వ ఆశ్వాసము ప్రారంభమున తేదీ సంస్కృతమున గలదు. అంగీరస చైత్ర బ॥ చతుర్థీ వారమిందుచెప్పఁబడి యుండలేదు. మొదటికమ్మపై మఱియొకతేది ఆషాఢ శు॥ త్రయోదశి (శుక్రవారము) అని కలదు. సింగరార్యుని కోర్కెపై వ్రాయఁబడినది.

5. ఉ.ఉ.వి. సంఖ్య 33. ఆదిపర్వము పూర్తిగనున్నది. 187 కమ్మలు. ప్రతిమంచిస్థితిలో నున్నది. ద్రోణపర్వపు కమ్మలు కొన్నిగలవు కమ్మలలో 34,79,82,83,84,89,95 సంఖ్యలు అవి లేవు.

6. ఋ ఉ.వి. సంఖ్య 63. ఆదిపర్వము అసంపూర్ణప్రతి 4వ కమ్మనుండి గలదు. పరిమాణము 15''×1న్నర'' 179 కమ్మలు వ్రాఁతమంచిది శివపురపు శ్రీశైలపతి పలూరి వెంకయ్యనిమిత్తము వ్రాసెను. "ఎనమదల వీరేశ్వరా నీవేకలవు" క్రమరాంబా చిన్నమల్లికేశ్వరా నీవేకలవు" అని గ్రంథారంభమునఁగలదు. తేదీ అంగీరస మార్గశీర్ష బ॥ దశమి ఆదివారము శ్రీఅమరేశం రాజేశ్వరశర్మగారు బహూకరించిరి.

7. ఊ.ఉ.వి. సంఖ్య 74. ఆదిపర్వము అసమగ్రము అష్టమాశ్వాసములోని 144వ పద్యమువఱకు గలదు. మంచిస్థితి. ఆంధ్రసాహిత్య పరిషత్తు కాకినాడ.

8. ఎ.ఉ.వి. సంఖ్య 75 ఆదిపర్వము. సంపూర్ణము స్థితిమంచిది. పింగళనామ సంవత్సర శ్రావణ శు॥ చతుర్దశి వారమిందులేదు ఆంధ్రసాహిత్యపరిషత్తు కాకినాడ.

9. ఏ ఉ.వి. సంఖ్య 76. ఆది, సభా, ఆరణ్యపర్వములు కొన్నిభాగములు లేవు. విరాటపర్వము 4వ ఆశ్వాసమువఱకు కలదు. స్థితిమంచిది. వ్రాఁతలో తప్పులున్నవి. శార్వరి వైశాఖ శు॥ విదియ శనివారం (6–5–1780) చింతలపూడి వారి ప్రతిలో నున్నప్రకారము విప్పర్ల బలరాములు వ్రాసినవి. ఆంధ్రసాహిత్య పరిషత్తు కాకినాడ.

10. ఐ.ఉ.వి. సంఖ్య 80. ఆదిపర్వము సమగ్రము పరిమాణము 17''×1.3''. 193 కమ్మలు. మంచిస్థితి. వ్రాయసగాని పేరు– సంజీవకవి. ఈవిషయమొకపద్యములో చెప్పఁబడినది. 'పాయకపాకశాసనికి' 1–1–25 అనుపద్యమిందుఁ గానరాదు. ఆ.సా.ప కాకినాడ.

11. ఒ ఉ.వి. సంఖ్య 91. ఆదిపర్వము సమగ్రము. పరిమాణము 18 8'' × 1 3'' 195 ఆకులు వ్రాత తీరంత శ్రేష్ఠముగాలేదు. ఆ సా ప. కాకినాడ.

12. ఓ ఉ.వి. సంఖ్య 94. ఆదిపర్వము సమగ్రము పరిమాణము 17'' × 1 5'' 180 కమ్మలు. వ్రాతచక్కనిది జయశ్రావణశు॥దశమీ శుక్రవారము (14-7-1654) పులివేట తిమ్మప్ప ప్రతిననుసరించి వ్రాయబడినది. వ్రాయసగాని పేరిందుకాన రాదు ఆ సా ప. కాకినాడ.

13. ఔ.ఉ.వి సంఖ్య 96. ఆదిపర్వము సమగ్రము ప్రతిమంచిదే కాని చేతప్పులధికము. వ్రాలు పెద్దవి చక్కనివి. కుంతీపురాగ్రహారమునందలి సుబ్బారాయని కుమారుడు సీతారామునకు జెందినది. (ఈకుంతీపురాగ్రహారము తూర్పు గోదావరి మండలములోని పిఠాపురము కాదగునా? అచ్చట కుంతీమాధవుని ఆలయము గలదు). ఆ. సా. ప కాకినాడ.

14. క ఉ వి. సంఖ్య 99. ఆదిపర్వము సమగ్రము. ప్రతిమంచిస్థితిలో నున్నది. కమ్మకొకవైపు దిద్దుబాట్లుకలవు. వ్రాతమంచిది. వికారి పుష్య శు॥ దశమీ సోమవారము (17-1-1780) కళాంబి రామస్వామికి పాపయ్య యనునాతడు వ్రాసియిచ్చినది. ఆ సా ప. కాకినాడ

15. చ ఉ.వి. సంఖ్య 110 ఆదిపర్వము సమగ్రము ప్రతిస్థితి మంచిది పరిమాణము 17'' × 1న్నర''. 189 కమ్మలు వాధూలస గోత్రుడు తణుకల్లు వాస్తవ్యుడు నైన పేరనంది వేంకటకృష్ణభట్టు తనయుడు భాస్కరప్ప వ్రాసినది. క్రోధన పుష్య బ. చతుర్దశీ శనివారము [4-1-1746] ఆ సా ప. కాకినాడ.

16. ట.ఉ.వి. సంఖ్య 112. ఆదిపర్వము సమగ్రము ప్రతిమంచిస్థితిలో నున్నది పరిమాణము 16'' × 1న్నర'' 248 కమ్మలు. తనతప్పులను క్షమింపుడని వేడుకొనుచు వ్రాయసగాడు వ్రాసినపద్యముగలదు. గౌరవరము పోలమరాజాదిపర్వము వేదోమాతృకనుండి పూర్తిగ వ్రాసికొనెను. నల మాఘ శు. సప్తమీశనివారము [4-2-1797] (నట్టం సుబ్రహ్మణ్యముగారు ఆ. సా. ప. న కొసగినది)

17. త. ఉ. వి. సంఖ్య 119 ఆదిపర్వము అసమగ్రము సప్తమాశ్వాసమున 111 వ పద్యము వఱకును గలదు స్థితి మంచిది. పరిమాణము 17న్నర'' × 1.2'' 265 కమ్మలు వ్రాతమంచిది. వ్రాయసగాడు మీనాక్షీ సోమసుందరులను, తన గురువు రామభద్రుని స్తుతించినాడు. నుదురుపాటి రామస్వామయ్యగారు ఆ సా. ప. కొసగినది. దక్షిణదేశమందలి ప్రతికానోపు.

18. ప ఉ. వి. సంఖ్య 126 ఆదిపర్వము అసమగ్రము అష్టమాశ్వాసము లోని 181 వ పద్యము వఱకు గలదు 197 కమ్మలు స్థితి మంచిది. ఇదియును పై దాని వలె నుదురుపాటి రామస్వామయ్యగారు ఆ సా. ప. న కొసంగినదే గ్రంథారంభమున.

హరిదాసున్ వనవాసున్
పరిచిత పరమోపహాసు భాసురహాసున్
నిరుపమ నిగమాఖ్యాసున్
విరచిత కాశీనివాసు వేదవ్యాసున్

అను ప్రాయసగాని పద్యము బమ్మెర పోతనామాత్యుని అంత్యానుప్రాసము లను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది.

19 గ. ఉ.వి. సంఖ్య 143 ఆదిపర్వము సమగ్రము క్రిమిదష్టమైనది కాని చదువుటకు వీలగును పరిమాణము 17 న్నర" × 1 3" 105 కమ్మలు కార్వేటినగర సంస్థానము నుండి జయంతి రామయ్య పంతులుగారు సంపాదించినది. ఆ.సా.ప. కాకినాడ.

20 జ. ఉ. వి. సంఖ్య 197. ఆదిపర్వము సమగ్రము స్థితిమంచిది. పరిమాణము 18" × 1న్నర" 150 కమ్మలు. శ్రీయుతులు నందూరి రామకృష్ణమాచార్యులు గారు, చేకుమళ్ల కామేశ్వరరావుగారు చిత్తూరు మండలము నుండి సేకరించి మహాభారత కార్యాలయము వారికి బహుమతిగా నొసంగినది. విశ్వావసు ఆణినెల 16 వ దినము. (10—7—1845) క్రొత్తింటి నాథమునుల కుమారుఁడు బంగారయ్య వ్రాసినది.

21. డ ఉ. వి సంఖ్య 198 ఆదిపర్వము సమగ్రము మంచిస్థితి పరిమాణము 17 8" × 1న్నర" 188 కమ్మలు. ఇదియునుఁ పైదానివలనే శ్రీయుతులు నందూరి రామకృష్ణమాచార్యులుగారు, చేకుమళ్ల కామేశ్వరరావుగారు చిత్తూరుమండలము నుండి సేకరించి మహాభారత సంస్థవారికి బహుమతిగా నొసంగినది జయసంవత్సర చైత్ర శు॥ విదియా శనివారం (6-3-1714) నాటికి బూసె దానన్న కుమారుఁడు కొండన్న తుంకూరి నారాయణచెట్టి కుమారుఁడైన వేంకటదాసుచెట్టికి వ్రాసియిచ్చినది.

22 ద. ఉ వి. సంఖ్య 200 ఆదిపర్వము సమగ్రము క్రిమిదష్టమైనను చదువుటకు వీలున్న ప్రతి పరిమాణము 18" × 1.4" 195 కమ్మలు ఇదియును పై విధముగ మహాభారత సంస్థకు చేకూరినదే.

23. బ ఉ వి. సంఖ్య 201 ఆదిపర్వము అసమగ్రము అష్టమాశ్వాసపు 214 వ పద్యము వఱకుఁ గలదు ప్రతిస్థితి మంచిదైనను కమ్మలు పెళుసెక్కినవి. పరిమాణము 17న్నర" × 1 4". 215 కమ్మలు. ఇదియును పై విధముగ మహాభారత సంస్థకు చేరినదే. (ఆదిపర్వ పరిష్కరణానంతరము తాళపత్రప్రతులలోఁ గొన్నింటిని కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు వారికి పంపివేయుటచే, 32, 33, 74, 75, 76, 98, 99, 126 ప్రతుల విశేష వివరము లిచ్చుటకు వీలులేకపోయినది.)

మా దగ్గర నున్న తాళపత్ర ప్రతులు – కొన్ని మిక్కిలి ప్రాచీనము లైనవి.

ఉ. వి. సంఖ్య 95	14–7–1654
,, ,, 198	6–3–1714
,, ,, 110	4–1–1746
,, ,, 76	6–5–1780

24. ఖ. 532/S. ఉస్మానియా విశ్వవిద్యాలయము లోని సంస్కృత అకాడమీ వారివి. (ప్రస్తుతము విశ్వవిద్యాలయ గ్రంథాలయము నందున్నవి.) ఆది, సభా అరణ్య పర్వములు. ఏ కొలఁతి ఆకులో తప్ప ఆది, సభాపర్వములు పూర్తిగను, అరణ్యపర్వము 4 వ ఆశ్వాసము వఱకును గలవు. పరిమాణము 16'' × 1½'' 302 కమ్మలు. శోభకృన్నామ సంవత్సర భాద్రపద బ॥ శుక్రవారము నాటికి గలం అచ్చన్న తమ్ముడైన లక్ష్మీనరసునకు పలవాయి చెల్లయ వ్రాసియిచ్చినది. ఈ తేది 1722. 1782, 1842 సంవత్సరములతో సంవదించుచున్నను 1782 సంవత్సరమే ప్రతి లేఖనపు తేదీగా గ్రహింపఁబడినది.

25. న. ఆంధ్ర విశ్వవిద్యాలయము వాల్తేరు సంఖ్య 3554 ఆది, అరణ్య, మహాప్రస్థాన, స్వర్గారోహణ పర్వములు సమగ్రములు. 426 కమ్మలు 12780 గ్రంథములు (32 అక్షరము లొక గ్రంథము) వ్రాఁతచక్కనిది కుదురైనది. మహారాజ రాజశ్రీ సీతారామచంద్రరంగారావు బహద్దరుగారికి వెల్లా అచ్చి అప్పయ్య వ్రాసి దాఖలుచేసినది. వ్రాయసగాఁడు తేదీ సూచుట లేదు. (పండిత శ్రీ కొమ్మన మంచి జోగయ్య శర్మగారుపాఠభేదములు గుర్తించి యిచ్చిరి.)

26. మ. ఆంధ్ర విశ్వవిద్యాలయము. T. 1111/N–18-1. ఆదిపర్వము. అసమగ్రము అష్టమాశ్వాసములో 197 వ పద్యము వఱకే కలదు. ప్రాఁతప్రతి శిథిలము. వ్రాతచక్కనది. 45 × 14 సి యం. 178 కమ్మలు. 4984 గ్రంథములు. పండిత కొమ్మన మంచి జోగయ్య శర్మగారు పాఠభేదములు గుర్తించిరి.

27. య. అడయారు గ్రంథాలయము. సంఖ్య 74758 ఆదిపర్వము. సమగ్రము. వ్రాఁతచక్కనిది. ప్రతి మంచిస్థితిలో నున్నది. శ్రీ కాళిదాసు సూర్యనారాయణ గారు (మదరాసు) పాఠభేదములు గుర్తించిరి

28. ర. అడయారు గ్రంథాలయము. సంఖ్య. 75067. ఆదిపర్వము సమగ్రము మంచిస్థితి కొజ్జిపాటి గంగరాజు వ్రాసినది. తేదీలు రెండు విధములుగా నున్నవి. మొదటిది పరీధావి మార్గశిర శు 3 జయవారము. రెండవది. (అష్టమాశ్వాసము చివర) పార్థివ వైశాఖ బ॥ తృతీయా శనివారము రెండవ తేది సంవత్సరము ననుసరించి మొదటనే రావలసి యుండెను వ్రాయసకాఁడిట్లు ఇచ్చుటకు కారణము దురూహ్యము శ్రీ కాళిదాసు సూర్యనారాయణగారు పాఠభేదములుగుర్తించిరి

29. గి. ముద్రిత ప్రతి ఆదిసభాపర్వములు రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులు గారు గుర్తించిన పాఠములు గి$_1$ తంజావూరి సరస్వతీ మహలు గ్రంథాలయ ప్రతుల నుండి వారికొఱకు సేకరింపఁబడిన పాఠములు.

30. గి$_1$ పైదానివలెనే శ్రీ రామమూర్తి పంతులుగారు 1847 లో శ్రీ పరవస్తు చిన్నయసూరిగారిచే బ్రచురింపఁబడిన ప్రతినుండి సేకరించిన పాఠములు (గి. గి$_1$ ప్రతుల విషయ మీ ఉపోద్ఘాతమం దిందు ముందే చెప్పఁబడినది.)

31 ల. ఇది మద్రాసు ప్రాచ్య లిఖితపుస్తకశాలలో నున్నది. బ్రౌనుదొరగారు పరిష్కరించి సిద్ధముచేసిన కాగితపుఁ బ్రతి పండిత బులుసు వేంకట రమణయ్యగారు పాఠభేదములు గుర్తించిరి

32 వ. పై బ్రౌనుదొరగారి ప్రతిలో నున్న అన్యపాఠములు. ఇదిదొరవారితర ప్రతులనుండి గ్రహించిన పాఠములు పండితబులుసు వేంకట రమణయ్యగారు పాఠభేదములు గుర్తించిరి. (బ్రౌనుదొరవారి ప్రతుల వివరములు పీఠికలో నొసంగఁ బడినవి.)

33 వా. మేము ప్రధానాధారముగా గ్రహించిన వావిళ్ళవారి ముద్రితప్రతి (Vulgate) గిడుగు రామమూర్తి పంతులుగారు పాఠభేదపరిశీలనకు 1914 వావిళ్ళ ముద్రణమును గ్రహించిరఁట. డా. చిలుకూరి నారాయణరావుగారు సంస్కరించిన నన్నయకృత మహాభారతాంతర్గతమగు గరుడోపాఖ్యానమునకుఁ గూడ ప్రాతిపదిక వావిళ్ళ ముద్రణమే

వావిళ్ళ ముద్రణమొక్కటే సమధ్య ధారాళముగా లభించుచున్నది విద్వాంసులు పెక్కుమంది వావిళ్ళ ముద్రణము పైనే దృష్టి నిలిపిరనుట నిర్వివాదము 1950 సంవత్సరపు ముద్రణమును, తరువాతి వావిళ్ళముద్రణమును మేము వినియోగించితిమి.

34. వీ. రావుబహద్దరు కందుకూరి వీరేశలింగం పంతులుగారి చేతను, రాయదు మ నరసయ్య శాస్త్రుల వారిచేతను పరిష్కరింపఁబడి, వేమూరి వేంకటకృష్ణమ చెట్టి అండ్ సన్సువారిచే 1901లో ప్రకటితమైన ముద్రితప్రతి. మూఁడు సంపుటములు. ఇది ఈనడుమనే మాకుచేరినది. దీనినిగూర్చి పూర్వమే వివరించితిమి.

35. శ. ఆలూరి ఏకామ్రజోస్యులవారిచే 1851వ సంవత్సరము ప్రాంతమున ప్రచురితమైన ముద్రితప్రతి. ఇండియాఆఫీసు లైబ్రరీ [లండను] నుండి మాకుచేరిన ఛాయాచిత్ర ప్రతి. అచ్చుతప్పు లచ్చటచ్చటఁగలవు ముద్రిత ప్రతిలో శకట రేఫము విధిగా పాటింపఁబడి యుండలేదు.

36 ష. విశ్వవిద్యాలయోపాధ్యాయులైన కరాలపాటి రంగయ్యగారిచే 1852 లో సంస్కరింపఁబడి ముద్రితమైన ప్రతి దీనిపరిష్కరణ పాండితీ స్ఫోరకముగా నున్నది. ఇది ఏకామ్రజోస్యుల ప్రతికంటె శ్రేష్ఠమైనది.

37. స. పాఠనిర్ణయము చేయునపుడు మేము వావిళ్ల ముద్రణమునందలి అధోజ్ఞాపికలలోని పాఠభేదములనుగూడఁ బరిశీలించి యుంటిమి. వావిళ్ళభారత పరిష్కర్తలు గ్రంథమున వేఱుపాఠమును గ్రహించినచో దాము చూచిన యితరపాఠముల నధోజ్ఞాపికలలో నొసంగియుండిరి.

38. శ. ఇది సంశోధిత ముద్రణసూత్రములకు సన్నిహితముగా నుండుటచేఁ గొందఱు మిగిలిన వారికన్న దీనికధిక ప్రాధాన్యమొసంగుచున్నారు. ఇటీవల నిది సులముగా దొరకుటలేదు.

[1] "ఆనందాశ్రమ గ్రంథమాల" యనెడు శీర్షికతో మహాభారత, భాగవతాది పూర్వకవి ప్రణీత గ్రంథములు కొన్ని వెలువడినవి. ఈ గ్రంథమాలాధికారులు మొదట వేమూరి వేంకటకృష్ణమచెట్టి, ఏ కన్నన్‌చెట్టిగార్లు తరువాత రామా అండ్ కంపెనీ (ఏలూరు) వారు. ఆనందముద్రణమును గూర్చి యిదివఱకు నుడువఁబడినది

39. శ. [1] ఆనంద ముద్రణమునందలి అధోజ్ఞాపికల లోని పాఠభేదములు వావిళ్ళ ముద్రణము లోని పాఠాంతరముల కిచ్చినట్లుగనే దీనికి నొక సంకేతాక్షరము నొసంగితిమి. ఇతరాధార గ్రంథములు ఇతరాధారముల నుండియు సహాయ గ్రంథముల నుండియుఁ గూడఁ మేము పాఠాంతరములను గ్రహించినట్లు చెప్పియుంటిమి వాని నిచ్చట నిచ్చుచున్నాము.

అ క-1. క్రీ శ. 1656 లో రచితమైన లక్షణ (ఛందో) గ్రంథము కాకునూరి అప్పకవి దీనికి కర్త. లక్షణ గ్రంథములలోనిది బహుళ ప్రచారము గలది యగుటయే గాక వివాద గ్రస్తమైనది కూడను. ఆంధ్రశబ్ద చింతామణియను వ్యాకరణ గ్రంథమునకు పద్య గద్యరూపమగు వ్యాఖ్యానగ్రంథమైనను, అప్పకవి దీని ప్రధానముగా నొక ప్రామాణికచ్ఛందో గ్రంథముగాఁ బరిణమింపఁ జేసినాఁడు ఛందోవిషయములకు లక్ష్యము లొసంగుటకై అప్పకవి ఆంధ్రమహాభారతమందలి పద్యము లెన్నో యుద్ధరించి యున్నాఁడు

ఆనం. 2. ఆనందరంగ రాట్ఛందము. క్రీ.శ. 1750 ప్రాంతమున కస్తూరిరంగ కవిచే రచింపఁబడినది. ఆనాఁడు దక్షిణభారతమున ఫ్రెంచి రాజకీయవేత్తగా పేరొందిన డూప్లే యను దొరయొద్ద దుబాసిగా పనిచేసిన ఆనందరంగ పిళ్ళకిది యంకితము చేయఁబడినది. డూప్లే సమకాలికులు పెక్కండ్రను రంగకవి తన అవతారికలో బేర్కొనియున్నాఁడు. తనకు ముందు వెలసిన లక్షణవేత్తలను, వారి లక్షణ గ్రంథములను పేర్కొనియు నితఁడేలకో అప్పకవి నామమును విస్మరించియున్నాఁడు రంగకవి పేర్కొనిన గ్రంథములు కొన్ని నేఁడు నామమాత్రావశిష్టములు సాంబనిఘంటు వీతని కృతంతరము ఇతఁడును మహాభారతము నుండి పెక్కు పద్యముల నుదాహరించి యున్నాఁడు.

కవి 3. కవిసంజీవని. ముద్దరాజు గణపామాత్యుని కుమారుఁడైన రామన దీనికర్త. ఇది 1930 లో వావిళ్ళవారిచే ముద్రితము. రామభద్రుని సోదరుఁడగు పెదరామనయె సూరన రాఘవ

1. మనగ్రంథముద్రాపకులు ముద్రణ సంవత్సరము నిచ్చుటలో నొక నియమము ననుసరించి యుండలేదు. ఈవిషయమున వారు తగినంతశ్రద్ధచూపినచో, ఉన్నత సాహిత్య విమర్శకు సేవచేసిన వారగుదురు. గ్రంథముద్రణకాలము లేకపోవుటచే మహాభారత ముద్రణములచరిత్ర తెలిసికొనుట దుష్కరమగుచున్నది. ఉదాహరణకు రామా అండ్ కంపెనీవారు 1948 లో శాంతిపర్వము వెలయించిరి. కాని భీష్మద్రోణపర్వముల యందు ముద్రణకాలము నొసఁగరైరి.

పాండవీయ వ్యాఖ్యాత. ప్రాచీన గ్రంథముల నుండియు ముఖ్యముగా మహాభారతము నుండియుఁ రామన పెక్కుపద్యములను లక్ష్యములుగా నుదాహరించి యున్నాడు. ఇందు మూఁడు అధ్యాయములు లేక తరంగములు గలవు. 16 వ శతాబ్ది చివర నీకవి వెలసి యుండవచ్చును.

తి _ 4. సర్వలక్షణ సారసంగ్రహము: క్రీ. శ. 18 వ శతాబ్ది పూర్వార్ధమున జీవించిన సుప్రసిద్ధుఁడైన కూచిమంచి తిమ్మకవి దీనిని రచించెను. అతఁడు తూర్పుగోదావరి మండలమున పిఠాపురమునకు సమీపమున నున్న కందరాడ, చంద్రంపాలెము అను గ్రామములకుఁ జెందినవాఁడు తిమ్మకవి పెక్కుగ్రంథములు రచించెను. వానిలో రసిక జనమనోభిరామము, నీలాసుందరీ పరిణయము, అచ్చ తెనుఁగు రామాయణము అనునవి ముఖ్యములైనవి సర్వలక్షణసార సంగ్రహమున ఛందోవ్యాకరణాది విషయములు చెప్పఁబడినవి దీనిని శ్రీ నందివాడ చలపతిరావుగారు మంజువాణీ ముద్రణాలయమున 1927 వ సంవత్సరము నందు ముద్రించిరి. తిమ్మకవి తాను జెప్పిన ఛందోవ్యాకరణాంశములను సమర్థించుటకై మహాభారతము మున్నగు ప్రమాణగ్రంథముల నుండి ప్రయోగముల నుద్ధరించియుండెను చివరి అధ్యాయమున నతఁడు సాధు శకట రేఫములతోఁ గూడిన పదములను గూర్చి వివరించియుండెను ఆ రోజులలోఁ గవుల ప్రసిద్ధికి సాధుశకటరేఫ విజ్ఞానము ప్రముఖముగా భావింపఁబడుచుండెను. మహాకవి బమ్మెరపోతరాజు యతిప్రాసలలో రేఫ శకట రేఫములను గలిపిన కారణమున అప్పకవియు మఱికొందఱు లాక్షణికులును అతనిని ప్రామాణికకవిగాఁ బరిగణింప నిరాకరించిరి. తిమ్మకవి వారి నిరసనమును విమర్శించి పోతరాజు కవితామాధుర్య మహత్త్వముల నుత్సాహపూరితుడై ప్రశంసించి యుండెను

క సం. 5. కవి సంశయ విచ్ఛేదము దీనిని 18 వ శతాబ్దియందుండిన (1720_1785) అడిదము సూరకవి రచించెను. అతఁడు బహుగ్రంథకర్త. అతని రచనలలో కవిజన మనోరంజనమను ప్రబంధము ప్రముఖమైనది. అతఁడు విశాఖపట్టణ మండల మందలి చీపురుపల్లి తాలూకాలోని రామచంద్రపుర గ్రామమున నివసించెను. శ్రీ వీరేశలింగం పంతులుగారు సూరకవి గ్రంథములను సేకరించి 1899 వ సంవత్సరమున ప్రచురించినట్లు తెలియుచున్నది. కవిసంశయ విచ్ఛేదము వావిళ్ళ వారిచేతను శ్రీ పరవస్తు వారిచేతను రెండు మూఁడు పర్యాయములు ప్రకటింపఁబడినది. మేము 1955 వ సంవత్సరమున ముద్రింపఁబడిన వావిళ్ళ వారి ప్రతి నుపయోగించియుంటిమి. అందు సూరకవి వ్యాకరణమునకును ప్రయోగములకును సంబంధించిన ప్రత్యేకాంశములను వివరించి మహాభారతము నుండియు నితరగ్రంథముల నుండియు లక్ష్యముల నుదాహరించి యుండెను. అతఁడు రేఫ శకట రేఫములతోఁ గూడిన పదముల విషయము కూడ నొక్కచో విశదీకరించి యుండెను. తెలుఁగునందలి తద్భవపదములను గూర్చి వివరించు నీ గ్రంథమందలి భాగము మిక్కిలి ప్రశస్తమైనదని విద్వాంసుల యభిప్రాయము.

గణ. 6. ఆంధ్రప్రయోగ రత్నాకరము. ఇది మధుర విజయరంగ చొక్కనాథుని సోదరుఁడైన ముద్దళగిరి కొలువున నుండిన గణపవరపు వేంకటకవి (1674) రచించిన సర్వలక్షణ శిరోమణియను బృహద్గ్రంథమందలి ఏకదేశముగాఁ గనిపించును. సర్వలక్షణ శిరోమణి యందుఁ గావ్యమునకు సంబంధించిన వ్యాకరణము, ఛందస్సు, నిఘంటువు

మొదలైనవి కలవు. ఆంధ్ర ప్రయోగరత్నాకరము ఛందోవిషయములను వివరించును సర్వలక్షణ శిరోమణి యందలి వ్యాకరణభాగమే ఆంధ్రకౌముదియను పేరఁ ప్రకటింపఁబడినట్లు కనిపించును. ఛందోభాగమింతవఱకును ప్రకటితము కాలేదు.

ఆంధ్రప్రయోగ రత్నాకరము తంజావూరు సరస్వతీమహలు గ్రంథాలయమందలి ఆంధ్ర లిఖితగ్రంథముల వర్ణనాత్మకపట్టికలో 290, 291 పుటలందు 696, 698 సంఖ్యలతోఁ గానవచ్చుచున్నది. తంజావూరు గ్రంథాలయమందలి యాంధ్ర లిఖితగ్రంథముల ప్రతులాంధ్ర విశ్వవిద్యాలయమున భద్రపఱుపబడియున్నవి. 1. ఆంధ్రప్రయోగ రత్నాకరము. 2. ఛందము. 3. సర్వలక్షణసారము. 4. సరసాంధ్ర వృత్తరత్నాకరము. 5. వీరభూపాలీయము 6. లక్షణదీపిక అనునాఱు లిఖితగ్రంథములనుండి మహాభారతోద్ధరణములను సేకరించి పంపిన శ్రీ డా. యమ్. వి. సత్యనారాయణ గారికి మేమెంతయు కృతజ్ఞులము. ఇందలి తుది మూఁడు గ్రంథములును మదరాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము నుండి గ్రహింపబడినవి. వెంకటరవి కొన్ని యుదాహరణములు తాను ప్రాచీనలాక్షణికులనుండి గ్రహించినట్లును, కొన్నిటిని తాను స్వయముగ సేకరించినట్లును, జెప్పుకొనియున్నాడు.

ఛ. 7. ఛందము, అజ్ఞాతకర్తృకమైన యీ యప్రకటితచ్ఛందోగ్రంథము తంజాపుర గ్రంథపట్టికలో 295 పుటయందు 705 నుండి 712 సంఖ్యలతోఁ గానవచ్చుచున్నది. ఇది మహాభారతమునుండియే కాక పెక్కితర గ్రంథముల నుండియు గ్రహింపఁబడిన యుదాహరణపద్యముల సంకలనము. కవి కొన్ని సిద్ధాంతములను జెప్పి ప్రసిద్ధకవుల ప్రయోగములనుండి వానికి లక్ష్యము నొసంగుచుండును.

ల.సా. 8. సర్వలక్షణసారము– అప్రకటితమైన యీ ఛందోగ్రంథము తంజాపుర గ్రంథపట్టికలో 297 పుటయందు 714 సంఖ్యతోఁ గానవచ్చుచున్నది. దీనిని రచించినవాఁడు రంగయ. అతనికాలము తెలియదు. సాధారణముగా పలువురు ఛందోగ్రంథక లు వర్ణముల తాంత్రిక ప్రాధాన్యమును గూర్చియు, పద్యమున ప్రత్యేకవ ములను ప్రత్యేకస్థానములలో వాడుట వలనఁ గలుగు సదసత్ఫలితములను గూ యు వివరించి చెప్పుచుందురు. సర్వలక్షణసారమున గ్రంథకర్త రేఫ శకటరేఫములతోఁ గూడిన పదములను గూర్చి కూడ కొంత చర్చ కావించియుండెను

వీర. 9. వీరభూపాలీయము— అప్రకటితమైన యీ కాగితపు లిఖితప్రతి మదరాసు నందలి ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథభాండాగారమున 1319 సంఖ్యతోఁ గానవచ్చుచున్నది. (చూడు. ఆంధ్ర లిఖిత గ్రంథముల వర్ణనాత్మక పట్టిక 5వ సంపుటము — వ్యాకరణచ్ఛందో నిఘంటువులు) వీరభూపాలీయము అప్పకవీయము వలె ఆంధ్రశబ్ద చింతామణి యందలి సూత్రములను వివరించు గ్రంథము. ఇది వసవభారత కర్తయు, మైసూరు దండనాథుఁడునైన కఱువె వీరరాజున కంకితము చేయఁబడినది. వీరభూపాలీయమున మహాభారతమునుండి యుద్ధరింపఁబడిన లక్ష్యములు కొన్నికలవు.

వృ. 10. వృత్తసాంధ్రవృత్తరత్నాకరము — అప్రకటితమైన యీ కాగితపు ప్రతి మదరాసు నందలి ప్రభుత్వ ప్రాచ్యలిఖిత భాండాగారమున 1320 సంఖ్యలో గానవచ్చుచున్నది. దీనిని రచించినవాఁడు వెంగనామాత్యుని పుత్రుఁడును, మల్యాద్రి నృసింహస్వామి భక్తుడునైన వెల్లటూరి లింగనమంత్రి. మల్యాద్రి నెల్లూరు మండలమునందలి కందుకూరు తాలూకాలోని మాలెకొండ. అందుచే నీ గ్రంథము నొక్కొక్కప్పుడు మల్యాద్రిచ్ఛందమనియుఁ బేర్కొనుచుందురు. ఇందు వృత్తములు యతిప్రాసలు వివరింపఁ బడినవి. గ్రంథకర్త యైదాశ్వాసములు రచించెనుగాని చివరియాశ్వాస మసంపూర్ణముగా నున్నది. ఈ గ్రంథమునకు సంబంధించిన తాళపత్రప్రతికూడ నొకటియున్నది. కాగితపు ప్రతికిదే మూలమై యుండవచ్చును.

రఘు. 11: లక్షణదీపిక — అప్రకటితమైన యీకాగితపు లిఖితప్రతి మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారమున 1929 (1329?) సంఖ్యలోఁ గానవచ్చుచున్నది. గ్రంథకర్త పేరు గ్రంథమునఁ బేర్కొనఁబడక పోయినను ఈ గ్రంథమును రచించినవాఁడు వార్తాకవి రఘునాథయ్య అని యూహింపఁ బడుచున్నది. ఇందనేక విషయములు వివరింపఁ బడియున్నవి. వ్యాకరణచ్ఛందోఽలంకార శాస్త్ర విషయములుకూడ నిందుట చోటుచేసికొని గ్రంథమునకు సమగ్రత్వము కల్పించు చున్నది. ఇందువర్ణములు, ధ్వనులు— వాని యావిర్భావము, వాని సదసల్లక్షణములు మున్నగువానికొఱకు చాలస్థలము వినియోగింపఁ బడినది. ఇందు రూపకలక్షణములుకూడ సంగ్రహముగ నొసంగఁబడినవి. రేఫ శకట రేఫముల చర్చకలదు. మహాభారతమువంటి గ్రంథములనుండి ప్రయోగము లుద్ధృతములైనవి.

మదరాసునందలి ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయపు వర్ణనాత్మక పట్టికలో 1254 సంఖ్యతోఁగూడిన కాగితము మఱియొకటి యున్నది. రేఫ ఱకారవచ్ఛబ్దజ్ఞాపక లోకోపకారకము — అని యాగ్రంథమునకు పేరు. గ్రంథకర్తపేరు తెలియదు. ఇది ఇఱుతెఱఁగుల రేఫముల ప్రయోగము లుదాహరించుటకు మహాభారతము నుండియు, ఇతర ప్రమాణ గ్రంథముల నుండియు పద్యముల నుద్ధరించియున్నది.

శక. 12. శకటరేఫవిర్ణయము— ఇది చాలకాలముక్రింద పలూరు మంజువాణీ ముద్రణాలయమున ముద్రితమైనది. భారత కూలంకష వ్యాఖ్య రచించిన భారతము లక్ష్మీపతి సోమయాజియే దీనినికూడ రచించెను. రేఫ శకటరేఫ సహితములైన పదముల యుదాహరణములకుఁ జూపుటకై యతఁడు మహాభారతమునుండి యనేకపద్యముల నుద్ధరించి యుండెను.

ద్వి. 13. ద్విరేఫ వర్ణదర్పణము— పేరు సూచించు చున్నట్లీగ్రంథము రేఫశకటరేఫ ధ్వనుల ప్రయోజనమును గూర్చి వివరించును. దీనిని రచించినవాఁడు 19 శతాబ్ది పూర్వార్ధమున నివసించినవాఁడును, తూర్పుగోదావరి మండలమునందలి నీలపల్లి నివాసియునగు ఓగిరాల రంగనాథకవి. ఈ గ్రంథము

శ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారిచే సంపాదితమై 1903 వ సంవత్సరమున ప్రకటింపఁ బడినది. తనకుఁ బూర్వముండిన పెక్కురు లాక్షణికులవలెనే రంగనాథకవియు రేఫ శకటరేఫ సహిత పదముల నుద్ధరించుట యందధిక శ్రద్ధచూపి వివిధ ప్రామాణిక గ్రంథములనుండి ప్రయోగము లొసంగి యుండెను. ఇందు భారతము, భాగవతము భాస్కర రామాయణము మున్నగు గ్రంథములన్నిటికిని భా— యను సంజ్ఞయె వాడఁబడి యుండుటచే నేప్రయోగ మెచ్చటిది యను విషయమున పాఠకులకుఁ గొంత క్లేశము కలుగును. అదియటుండ నితర రంగములందలి పండితులవలెనే తెలుఁగున సాధుశకటరేఫములను గూర్చి వివరించిన విద్వాంసులలోఁ గూడ నేపదమున నేరేఫయున్నది యను విషయమున నభిప్రాయభేదములు కనిపించును. అందుచే నొకరు సాధురేఫమున కుదాహరించిన పద్యమునే వేఱొకరు శకట రేఫమున కుదాహరించు చుందురు. ఈ కారణముచే పాఠకుల మనస్సులలోఁ గొంత కలఁత కలుగుచుండును. తాళ్ళపాక అన్నమాచార్యుని కుమారుఁడైన పెదతిరుమలాచార్యుఁడు కూడ రేఫశకటరేఫ నిర్ణయమును గూర్చి యొక గ్రంథము వ్రాసియుండెను. అతఁడుకూడ మహాభారతము నుండి రేఫ శకటరేఫధ్వములుగల పదములను పదబంధములను సూచించి యుండెను. పద్యములు సమగ్రముగా నీయఁబడని కారణమున నీగ్రంథము మనకంతగా నుపయోగ పడజాలదు.

వ్యాఖ్యలు.

భా. కూ. 14. భారతము లక్ష్మీపతి సోమయాజి రచించిన యీ గ్రంథమును గూర్చి యిది వఱకుఁ జెప్పఁబడినది.

భా. సం. 15. భారత సంజీవని — దండిగుంట సూర్యనారాయణ శాస్త్రులవారును, చదలువాడ సుందరరామ శాస్త్రులవారును రచించిన యీగ్రంథ మిదివరకు పేర్కొనఁ బడినట్టిదే.

వ్యాకరణములు

అ. పం. 16. అహోబల పండితీయము — దీనికి కవిశిరోభూషణమని నామాంతరము. హైదరాబాదు నందలి ఆంధ్ర రచయితల సంఘమువారు దీనిని 1965 లోఁ బ్రకటించి యుండిరి. అహోబల పండితుఁడు 17 వ శతాబ్ది చరమపాదమున నివసించి యుండెను. కవిశిరోభూషణము సంస్కృత భాషలో రచింపఁబడిన ఆంధ్ర శబ్ద చింతామణి యను ఆంధ్ర వ్యాకరణమునకు సంస్కృత వ్యాఖ్యానము. చింతామణి సూత్రములను వ్యాఖ్యానించుచు నహోబలుఁ డచ్చటచ్చట నథర్వణకారికలనుఁ గూడ వివరించి యుండెను. ప్రయోగవిషయమున కవులందఱికిని ఆదికవియైన నన్నయయే పరమప్రమాణమని భావించు వారి కోవకుఁ జెందిన వాఁడీ యహోబలుఁడు. వ్యక్తీకరణ పారిశుద్ధ్యమున

తిక్కన వంటి మహాకవులుఁ గూడ నన్నయకు ద్వితీయులేయని యాతనియభి ప్రాయము. అతఁడు నన్నయ పద్యములకు తఱుచుగను ఇతర ప్రామాణిక కవుల పద్యములను క్వాచిత్కముగను నుదాహరించు చుండును

గు. 17 — గుప్తార్థప్రకాశిక—ఇది రాజమహేంద్రవరమునందలి ప్రభుత్వ కళాశాలలో నాంధ్ర పండితుఁడుగా నుండిన కల్లూరి వెంకట్రామ శాస్త్రి గారిచే (1857 – 1928) రచింపఁ బడిన బాలవ్యాకరణ వ్యాఖ్య. ప్రాచీన కాలమున నాంధ్రశబ్దచింతామణి యాక్రమించిన గౌరవస్థానమును ఆధునిక కాలమున పరవస్తు చిన్నయసూరి రచితమైన బాలవ్యాకరణ మాక్రమించు చున్నది. బాలవ్యాకరణముపై మంచి వ్యాఖ్యానములు మూఁడు నాలుగున్నవి కాని యందేదియు గుప్తార్థప్రకాశికను మించఁ జాలదు వెంకట్రామ శాస్త్రి గారు ఆంధ్ర సంస్కృతములం దుద్దండ పండితులు వారికి మహోపాధ్యాయ బిరుదము కలదు. వారు బాలవ్యాకరణము శిష్టు కృష్ణమూర్తి గారు రచించిన హరికారికావళికి యనువాద మో యనుకరణమో యని భావించి యుండిరి. ఇతర పండితు లెవ్వరు నీ యభిప్రాయమును బలపఱిచి యుండ లేదు. గుప్తార్థ ప్రకాశికలో మహాభారతము నుండి యుద్ధరింపఁ బడిన పద్యములు పెక్కు గలవు. అవి అప్పటికి ముద్రితములైన భారత ప్రతులనుండి గ్రహింపఁ బడి యుండును. ఈ వ్యాఖ్య 1903 వ సంవత్సరమునకుఁ బూర్వమే ప్రచురింపఁ బడినది.

ప్రౌ. 18. — ప్రౌఢవ్యాకరణము — ఇది శబ్దరత్నాకర నిఘంటుకర్తలైన బహుజనపల్లి సీతారామాచార్యులవారిచే (1827–91) రచింపఁబడిన వ్యాకరణము. వారు నిఘంటువును నిర్మించునపుడు బహు ప్రాచీన గ్రంథములను పరిశీలించి యుండుటచే నందలి పెక్కు ప్రయోగములను సేకరించి ప్రౌఢవ్యాకరణమున నుచితస్థలముల లక్ష్యములుగా నొసంగి యున్నారు ఆంధ్రశబ్దచింతామణికథర్వణ కారికావళి వలె దీనిని బాలవ్యాకరణమునకు శేష గ్రంథమని చెప్పవచ్చును. చిన్నయసూరిగారు తమ బాలవ్యాకరణమున నాంధ్రము నందలి పెక్కు ప్రయోగములకు లక్షణముఁ జెప్పి యున్నారు సీతారామాచార్యులవారు ప్రౌఢవ్యాకరణమున వారు సాధింపని ప్రత్యేక ప్రయోగములకు సూత్రములు రచించి యున్నారు. సూత్ర నిర్మాణ క్రమమున బాల ప్రౌఢ వ్యాకరణములకుఁ బోలికయే లేదు. చిన్నయసూరివలె సూత్రములు నిర్మించు శక్తి తరువాతివా రెవ్వరికిని లభించియుండ లేదు. బాలవ్యాకరణమునకు వలెనే ప్రౌఢవ్యాకరణమునకును నాంధ్రపండితలోకమున నధిక ప్రసిద్ధి యున్నది. దానికి రెండుమూఁడు మంచి వ్యాఖ్యానములు గూడ రచింపఁ బడినవి.

ఆం. 19 ఆంధ్రభాషానుశాసనము — ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయమున నాంధ్ర సంస్కృత పండితులుగాఁ బనిచేసిన మల్లాది సూర్యనారాయణ శాస్త్రిల వారిచే రచింపఁబడిన వ్యాకరణ గ్రంథము. వారు సుప్రసిద్ధవైయాకరణులగుటయే గాక పెక్కు గద్య పద్య కావ్యములు కూడ రచించి యుండిరి.

'ప్రయోగశరణమ్ వ్యాకరణమ్మ'ను ప్రాచీన సిద్ధాంతమున కనుగుణముగా వారు వ్యాకరణమును రచించి యుండిరి. చిన్నయసూరి మొదలైన పూర్వ వైయాకరణులు భాషా విషయమున నాంధ్ర కవీంద్రుల వందఱిని ప్రామాణికులుగా గ్రహింపక కవిత్రయము వారిని మాత్రమే యధికముగా గౌరవించి యుండిరి. ఇతరులను వారాధునికులుగా భావించి ద్వితీయ శ్రేణికిఁ జేర్చి యుండిరి. సూర్యనారాయణ శాస్త్రిలవారి ప్రాఁత సంప్రదాయము నుల్లంఘించి ప్రాచీన మధ్య యుగములందున్న మహాకవులందఱిని ప్రామాణికులుగా గ్రహించి వారి ప్రయోగముల ననుసరించి వ్యాకరణము రచించిరి ఈ విధముగా వారి వ్యాకరణము కొంత విశాలతరమగుటయే కాక ఆంధ్ర దేశమున నధిక ప్రచారమును గూడ పొందినది.

సం. 20 —— ఆంధ్ర వ్యాకరణ సంహితా సర్వస్వము —— ఇది నిజముగా నాంధ్రవ్యాకరణ సర్వస్వమే. ఆంధ్ర విశ్వవిద్యాలయమున నాంధ్ర పండితులుగా నుండిన వజ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రిగారు దీనిని రచించిరి. వారు వైయాకరణ సార్వభౌములై వ్యాకరణ విషయములను గూర్చి పెక్కువ్యాసములు, గ్రంథములు రచించియుండిరి. ఆంధ్రశబ్ద చింతామణి కర్తృత్వ విషయమున లోకమున మతభేదములున్నవి. అది నన్నయ కర్తృకమే యని విశ్వసించు వారిలో శాస్త్రులవారొకరు. వైయాకరణ పారిజాతము, చింతామణి విషయ పరిశోధనము, బాలవ్యాకరణోద్యోతము, ద్రావిడభాషాసామ్యములు మున్నగునవి వారు రచించిన ప్రముఖ వ్యాకరణ గ్రంథములు. వారు ఆంధ్ర శబ్ద చింతామణి, అథర్వణకారికావళి, బాలవ్యాకరణము అను మూడింటి యందలి సూత్రకారికలను వ్యాఖ్యానించుచు వానికి సామరస్యము కల్పింప యత్నించి యుండిరి. వాఖ్యాన సందర్భమున వారు మహాభారతము నుండి యనేక ప్రయోగముల ను రించి యుండిరి సందేహము గలిగినపుడు తాము తాళపత్ర ప్రతులను గూ పరిశీలించినట్లు వారు తెలిపియుండిరి.

బా. 21 : బాలకవి శరణ్యము —— ఇది అప్పటికున్న వ్యాకరణములను గూర్చియు గ్రాంథిక భాషను గూర్చియు పండితులకుఁ గల యాశయములకు సవిమర్శముగా పరిశీలించు గ్రంథము. దీనిని రచించినవారు రావుసాహెబు గిడుగు వెంకట రామమూర్తి పంతులవారు. భాషాప్రయోగ విషయమున విశాలతరమైన దృష్టి వహింప వలెనని వాదించిన వారిలో వారు ప్రముఖులు. వారి వాదమునకు వ్యావహారిక భాషావాదమని పేరు. సంప్రదాయానుసారులైన విద్వాంసుల యనావశ్యక నియమములు యువరచయితలకు వెలుపు గొలుపుచున్నవనియు, అర్థములేని వ్యాకరణదాస్యము నుండి విముక్తులై వారు రచనలు సాగింపవలెననియు, జీవద్భాషలు పెక్కు శతాబ్దుల నుండి మారుచు వచ్చుచుండగా కవులు వాని యందలి క్రొత్త సౌందర్యము ననుసరించుచునే యున్నారనియు, వ్యాకరణవేత్తలు మాత్రమే శక్తిమత్తరమైన వ్యావహారిక భాషాప్రవాహము కడ్డగించి దానిలోఁబడి కొట్టుకొని పోవుచున్నారనియు, అజ్ఞాతముగానైనవారు వాడుక భాషయొక్క ప్రభావమునకు గుఱికాక తప్పదనియు వారి యభిప్రాయము.

బాలకవి శరణ్యమను పేరే అది యే ప్రయోగములతో రచింపఁ బడినదో తెలుపుచున్నది. రామమూర్తి పంతులుగారు తెలుఁగు కవులు స్వతంత్ర దృష్టితోఁ గావించిన ప్రయోగ సంపదను సేకరించి వానిని బాగుగా పరిశీలించి వ్యావహారిక భాషా ప్రవాహమే వాని కన్నిటికి నాధారమని నిరూపించి యుండిరి.

నిఘంటువులు

మహాభారతోద్ధరణములను సేకరించుటకు మేము మూఁడు ముఖ్యములైన నిఘంటువులను బరిశీలించి యుంటిమి. అవి కాలక్రమానుగుణముగా నిట వివరింపఁ బడుచున్నవి.

బ్రౌ. 22. బ్రౌనుదొరవారి ఆంగ్లాంధ్ర నిఘంటువు· ఇది మొదట 1852వ సంవత్సరమునఁ బ్రచురింపఁబడి 1966లో ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి వారిచేఁ బునర్ముద్రింపఁ బడినది. మహాభారత విషయమున బ్రౌనుదొరగారు కావించిన కృషి యిదివఱకు బేర్కొనఁబడినది. వారినాఁటి కాంధ్రకవుల కాలము లింకను బూర్తిగా నిశ్చయింపఁ బడియుండలేదని తోఁచును. ఏలయన వారు తెలుఁగు భారతము సుమారు 1120 ప్రాంతమున రచింపఁ బడెనని వ్రాసి యుండిరి. నన్నయభట్టు అప్పటికొక శతాబ్ది పూర్వమే నివసించి యుండినట్లు మనకిపుడు నిశ్చితముగాఁ దెలియును బ్రౌనుదొరవారు మహాభారతమును 'M' అను అక్షరముతోడను పర్వాశ్వాసపద్యములను సంఖ్యలతోడను సూచించుచుందురు. ఇపుడు లభించుచున్న ముద్రిత ప్రతులలో వారొసంగిన నిర్దేశములను గుర్తించుట క్లేశకరముగా నుండును. మహాభారతమును మొట్టమొదట సంఖ్యాక్రమమునకుఁ దెచ్చినవారు బ్రౌనుదొరవారేయని వారి వ్రాఁతలవలనఁ దెలియుచున్నది. ఈ సందర్భమున వారు మహాభారతము నందు కొన్ని చేర్పుమార్పులను జేసియుండిరి. ఉదాహరణమునకు "ఓహరి సాహరి" — అను సమాసమునకు వారు ఆంగ్లమున నర్థమును వివరించి మహాభారతమునుండి M 4–3–157 పద్యమును లక్ష్యముగా నుద్ధరించి యున్నారు వారు కావించిన సూచనమునట్టి యా పద్యము విరాటపర్వమునందలి తృతీయాశ్వాసము నందు 157వ పద్యమై యుండవలయును. ఇప్పటి ముద్రితప్రతులలో నది 165వ పద్యముగాఁ గన్పడుచున్నది బ్రౌను దొరవారు తాము తెలుఁగుభాషయందు జ్ఞానము[1] సంపాదించిన విధమునొక్కచో వివరించి యున్నారు.

"[1] నేను 1817లో ఆంధ్రాక్షరములను నేర్చుకొంటిని 1822 లో దానిని సులభముగా మాట్లాడఁగల్గితిని. 1824 లో తెలుఁగు కవిత్వమును చదువనారంభించితిని. ఆ సంవత్సరము నందే ఆంధ్రాంగ్ల నిఘంటువు రచించుట కారంభించి స్వల్పవ్యవధానముతో దానిని పదేండ్లకుపైగా కొనసాగించితిని. 1830 వ సంవత్సరమున ఆంగ్లాంధ్ర నిఘంటువును రచింప నారంభించి 21-7-1832 వ తేదిని ముగించితిని." — మద్రాసునందలి ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారమునందలి ఆంధ్రలిఖిత గ్రంథముల వర్ణనాత్మక పట్టిక సంపుటము 5. పుట 713

శ.ర. 23. శబ్దరత్నాకరము ఇది తెలుఁగుపదములకు తెలుఁగర్థములొసంగుచు సుప్రసిద్ధ పండితులగు బహుజనప సీతారామాచార్యులవారు రచించిన గ్రంథము. దీనిని మొ మొదట మదరాసు స్కూలుబుక్ అండ్ లిటరేచర్ సొసైటీవారు 18 లో ముద్రించి యుండిరి. ఇంతవఱకు ముద్రింపబడిన తెలుఁగునిఘంటువుల కెల్ల తలమానికమైనది. తరువాత వెలువడిన నిఘంటువులెల్ల దీని ననుసరించి నట్టివే. దీనిని రచించుటకిరువది యైదేండ్లు పట్టెనని శ్రీమదాచార్యులవారు వ్రాసియున్నారు. వారు మహాభారతము నుండి పెక్కులక్ష్యముల నుద్ధరించిరి. వారి పాఠములు సాధారణముగా సుపరీక్షితములై యుండును వారు పర్వాశ్వాసముల సంఖ్యలే కాని పద్య సంఖ్యల నొసంగరు. అవికూడ నిచ్చినచో పాఠకులు లక్ష్యములను మూల గ్రంథములందు పరిశీలించుట కవకాశము హెచ్చుగా నుండెడిది.

సూ. 24 సూర్యారాయాంధ్ర నిఘంటువు. ఇది 8 సంపుటములుగా వ్రాయఁబడిన విస్తృతతరమైన నిఘంటువు. ఇంతవరకేడు సంపుటములు మాత్రమే ముద్రితమైనవి. ఇది కాకినాడయందలి ఆంధ్రసాహిత్య పరిషత్తు పక్షమున 1936 వ సం. నుండి ప్రచురింపఁబడుచున్నది. పరిషత్తునకు రూపుదిద్దిన జయంతి రామయ్య పంతులుగారి సంపాదకత్వముననే మొదటి రెండు సంపుటములును వెలువడినవి. ఈ ప్రణాళికను శ్రీ పిఠాపుర మహారాజుగారు పోషించి యుండిరి. సూర్యరాయాంధ్ర నిఘంటువు తెలుఁగుపదములకు సమానములైన తమిళ కన్నడ పదముల నిచ్చియుండుటచే నది శబ్దరత్నాకరమునకు మెఱుఁగులు దిద్దినదని చెప్పవచ్చును. ఇందు మహాభారతమునుండియు నితర ప్రమాణ గ్రంథముల నుండియు లక్ష్యములు విరివిగా నొసంగఁబడియున్నవి. కొన్ని లక్ష్యములు జనవ్యవహారము నుండియు, ప్రాచీన శాసనముల నుండియుకూడ గ్రహింపఁబడినట్లు తోఁచును. ఇందు పర్వాశ్వాస పద్యసంఖ్యలు కూడ నొసంగఁబడియుండుటచే మూలగ్రంథములందు ఆ పద్యములను వెదకుటకు క్లేశపడవలసిన యవసరములేదు.

సంకలనములు

సం. 25 మడికి సింగన — సకలనీతిసమ్మతము. ఈ సింగన పద్మపురాణమును కూడ రచించెను. అతడు సకలనీతి సమ్మతమును శ. 1342 (1420) సం న, కూర్చినట్లు చెప్పియున్నాఁడు. మానవల్లి రామకృష్ణకవిగారు సకలనీతి స తమును విస్తృతకవి పరంపరలో × సంఖ్యగా 1923 వ సంవత్సరమున ఆం॥ పత్రికా ముద్రణాలయమున ముద్రించియున్నారు మడికిసింగన వివిధ కవుల ండియు మహాభారతాది గ్రంథముల నుండియు రాజనీతికి సంబంధించిన పద్యములు గ్రహించి యీ గ్రంథరూపమున సంకలనము కావించెను. ఇందలక్ష్యములు ప్రాచీనములు నగు పెక్కు గ్రంథములనుండి పద్యము లుదాహృతములైనవి. అందుఁ గొన్ని శాశ్వతముగా నష్టములే యయిపోయినవి. శ్రీరామకృష్ణకవిగారు సకలనీతిసమ్మతమునకు నమూల్యమైన యుపోద్ఘాతము రచించి

యున్నారు అందు ప్రబంధమణిభూషణమను గ్రంథముకూడఁ బేర్కొనఁబడినది. సింగన రాజనీతి సిద్ధాంతములను కామందకము, నీతిసారము, పంచతంత్రి, ముద్రామాత్యము, మహాభారతము, బద్దెనపీతి మున్నగు మూల గ్రంథముల నుండి సేకరించి యుండెను. మహాభారతమందు రాజనీతి ప్రసక్తి యధికముగాఁ గల శాంతి సభాపర్వములనుండియే యతఁ డెక్కువ పద్యముల నుద్ధరించి యుండెను

ప్రకీర్ణములు

భా.ఫ.28. భారతఫక్కి. దీని నాకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు రచించిరి. దీనినిగూర్చి యిదివఱకు వివరింపఁ బడినది.

సభాపర్వము

సభాపర్వ విషయమున మేము గ్రహించిన విమర్శన సాధన సామగ్రి క్రింద వివరింపఁ బడుచున్నది.

1. అ. ఉ. వి. సం. 5. ఆదిపర్వ సందర్భమునఁ బేర్కొన్న 5వ సంఖ్యగల తాళపత్ర ప్రతియే. ఇందు 162 నుండి 201 వఱకుఁగల పత్రములలో సభాపర్వము నందలి రెండాశ్వాసములును సంపూర్ణముగా నున్నవి.

2 ఆ. ఉ. వి. సం. 7. ఆదిపర్వ సందర్భమునఁ బేర్కొన్న 7వ సంఖ్యగల తాళపత్ర ప్రతియే. ఇందు 232 నుండి 301 వఱకునుగల పత్రములలో సభాపర్వమునందలి రెండాశ్వాసములును సంపూర్ణముగా నున్నవి.

3. ఇ. ఉ వి. సం. 8. ఇందశ్వమేధాశ్రమవాస మౌసల మహాప్రస్థాన స్వర్గారోహణ సౌప్తిక సభాపర్వములున్నవి. ఇందు సభాపర్వము చివర 181నుండి 206 వఱకును గల పత్రములలో నున్నది స్థితి బాగుగానున్నది పరిమాణము 17న్నర" × 1 3" కమ్మలు 206. ఈతాళపత్రప్రతి యజమానుఁడు తనయవసర క్రమము ననుసరించి భారతమునందలి యాయాపర్వములను వ్రాయించుకొని యుండును.

4. ఈ. ఉ.వి. సం. 33. ఇందు సభాపర్వము సంపూర్ణముగా నున్నది. 42 కమ్మలు. కాలము పేర్కొనఁబడినది. విరోధి భాద్రపద బహుళ చతుర్థి వారము లేదు.

5. ఉ. ఉ. వి. సం. 127. సభాపర్వము సంపూర్ణము. స్థితిబాగున్నది 26 కమ్మలు ఆంధ్ర సాహిత్యపరిషత్తు కాకినాడ.

6. ఊ. ఉ. వి సం. 156. సభాపర్వము సంపూర్ణము. స్థితి చాలబాగుగా నున్నది. 42. కమ్మలు. కాకినాడయందలి. ఆంధ్ర సాహిత్య పరిషత్తు వారికి సగ్రా రామయ్యగారు బహూకరించిరి

7. ఎ. ఉ. వి. సం. 161. సభా, సౌప్తిక, కర్ణ, శల్యపర్వములు. సంపూర్ణముగా నున్నది. స్థితిబాగున్నది. సభాపర్వము 213 నుండి 260 పత్రమువఱకు నున్నది ఆంధ్రసాహిత్యపరిషత్తు. కాకినాడ

8. ఏ. ఉ. వి. సం. 162. సభాపర్వము. సమగ్రము స్థితిబాగున్నది. క్రిములచ్చటచ్చట కొంచెము కొట్టివేసినవి. పరిమాణము. 17'' × 1.4'' 44. కమ్మలు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు. కాకినాడ.

9. ఐ. ఉ. వి. సం. సభాపర్వము. సమగ్రము. స్థితి చాలబాగున్నది. పరిమాణము 14న్నర × 1.2" ; 78 కమ్మలు. తేది. రాక్షస ఆధిశాషాఢ బహుళసప్తమీ శుక్ర వారము. జూలై 6. 1855 లేఖకుఁడు జొన్నలగడ్డ వ్యాసులుగారి ద్వితీయ కుమారుడు వ్యాఘ్రి. ఆంధ్రసాహిత్యపరిషత్తు కాకినాడ.

10. ఒ. ఉ. వి. సం. 167. సభాపర్వము. సమగ్రము. పరిమాణము 17 × 1 3" 63 కమ్మలు చాలశిథిలమైనది. దీనిని చాల జాగరూకతతో నుపయోగించ వల యును. కొట్టియం సీతారామయ్యగారు కాకినాడ యందలి ఆంధ్రసాహిత్య పరి షత్తు వారికి దీనిని బహూకరించిరి.

11. ఓ. ఉ. వి. సం. 171. సభాపర్వము అసంపూర్ణము. స్థితి బాగున్నది. 42 కమ్మలు. ఆదినుండి ద్వితీయాశ్వాసమునందలి 151 పద్యమువఱకు నున్నది ఆంధ్రసాహిత్య పరిషత్తు కాకినాడ.

12. ఔ. ఉ. వి. సం. 172. సభాపర్వము. సమగ్రము. స్థితిబాగున్నది. 59 కమ్మలు సాంబ శివుఁడను లేఖకుడు గుడిమెట్ట తిమ్మరాజుగారి కుమారుడైన శేషయ్యగారి కొఱకు, రౌద్రినామ సంవత్సర మార్గశిర్ష శు సప్తమీ సోమవారమునాటికి సభాపర్వము సంపూర్ణముగా వ్రాసియిచ్చెను. ఈ కాలము 23 నవంబరు 1800 సంవత్సరమునకు సమానము. ఇది నందిగామ తాలూకా యందలి గుమ్మడిదుఱ్ఱు గ్రామమున సంపాదింపఁబడినది. ఆంధ్రసాహిత్యపరిషత్తు. కాకినాడ.

13. క. ఉ. వి. సం. 204. సభాపర్వము సంపూర్ణము. 90 కమ్మలు. స్థితిబాగున్నది. ప్రథ మాశ్వాసము చివరసిద్ధార్థినామ సం॥. కార్తిక శు పూర్ణిమనాటికి వ్రాయఁబడినదని యున్నది. ద్వితీయాశ్వాసము చివర సిద్ధార్థి నామ సం॥ (10–11–1610) మార్గ శిర్ష శు దశమీ శనివారమునాటికి ఆకుల రంగనాయకులచే వ్రాయఁబడినదని యున్నది. రాజమహేంద్రవరము నందలి గౌతమీ గ్రంథాలయము.

14. ఖ. ఉ. వి. సం. 205. సభారణ్యపర్వములు సంపూర్ణములుగానున్నవి. స్థితిబాగున్నది. 264 కమ్మలు సభాపర్వము 1 నుండి 53 పత్రముల వఱకు నున్నది. రాజ మహేంద్రవరము నందలి గౌతమీ గ్రంథాలయము నుండి యెరవు తెచ్చు కొన్నది. లేఖకులు సభారణ్యపర్వములు వ్రాయుటకు పట్టినకాలమును గూర్చి వివరము లొసంగియున్నారు. సభాపర్వమునందలి ప్రథమాశ్వాసమును దత్తారు

నరసింహారావు స్వోపయోగమునకై ప్లవంగనామ సం. ఆషాఢ బ దశమీ శుక్ర వారమునాఁడు వ్రాయుట కారంభించి ప్లవంగనామ శ్రావణ శు తృతీయా శుక్రవారమునాఁడు రాత్రి 8 గంటలకు (రెండు గడియలు) పూర్తిచేసెను సభా పర్వ ద్వితీయాశ్వాసము చివఱ యతఁడు మరల'' దశారు నరసింగరాయడు ప్లవంగనామ సంవత్సర ఆషాడ బ దశమీ శుక్రవారమునాడు ఆరంభించి సభా పర్వమందలి రెండాశ్వాసములను భాద్రపద బ పంచమి (ప్లవంగనామ సం॥ మే అయి ఉండును) బుధవారము మధ్యాహ్నము వరకు పూర్తి గావించెను.'' ఇది 29-9-1847 తేదికి సమానము. దీనినిబట్టి లేఖకుఁడు 295 గద్యపద్యములతో గూడిన ప్రథమాశ్వాసమును సరాసరి రోజు 1 కి 33 పద్యగద్యములచొప్పున 9 రోజులలో పూర్తిచేసినట్లు తెలియుచున్నది లేఖకులు రోజునకు 30 నుండి 40 పద్య గద్యములవఱకు సులభముగా వ్రాయగలరని గ్రహింపవచ్చును. దశారు నర సింహరావు అను లేఖకుఁడు స్వోపయోగము కొఱకై మహాభారతము వ్రాసికొని యుండుటచే కొంతసంస్కారము కలవాఁడుగా కాన్పించుచున్నాఁడు. ఇది అతనికి భారతముసెడగల స్వార్థరహితమైన ఆసక్తినిగూడ వ్యక్తము చేయు చున్నది. ఆరణ్యపర్వము అశుభప్రదమను అభిప్రాయముండుటచే పెద్దలు దాని నరుదుగ వ్రాయించుకొనుచుండిరి. అందుచేతనే మనకు ఆరణ్యపర్వముయొక్క లిఖితప్రతులు చాల తక్కువగ కానవచ్చుచున్నవి నరసింగరాయుడు మాత్రము దీర్ఘమును కొన్నియెడల విసువు కలిగించునదియునగు నీపర్వము నంతను తన కొఱకు శ్రమపడి వ్రాసికొనియుండెను. అతఁడు తాను మంగిపూడి సూర్య నారాయణగారి యొక్కయు తుమురాడ అనంతన్నగారి యొక్కయు మాతృ కలనుండి ఆపర్వములను చూచి వ్రాసికొన్నట్లు తెలిపియున్నాఁడు.

15. గ. ఉ. వి. సం. 207 సభాపర్వము సంపూర్ణము, స్థితిబాగున్నది. జయసంవత్సర ఫాల్గున శుద్ధ తృతీయా శనివారము మధ్యాహ్నమునకు మాతృక ననుసరించి సభాపర్వ ప్రథమాశ్వాసము కాకులపాటి పెదవీరన్న కుమారుఁడైన నరసన్నచే వ్రాయఁబడినది. ఇది 1775వ సంవత్సరము మార్చి 4వ తేదికి సమానము. ద్వితీ యాశ్వాసము చివర మరల మన్మథనామ సంవత్సర జ్యేష్ఠశుద్ధ పంచమీ శుక్ర వారమని పేర్కొనఁబడినది రాజమహేంద్రవరమునందలి గౌతమీ గ్రంథా లయము.

16. ఘ. ఉ వి. 908/S ఈ వ్రాఁతప్రతి ఉస్మానియా విశ్వవిద్యాలయమందలి సంస్కృత అకాడమికి చెందినది. సభాపర్వము సంపూర్ణము స్థితిబాగున్నది. కమ్మలు 72. లేఖ కుఁడు వ్రాసిన ఒకశ్లోకములో మాతృకవలెనే నేను వ్రాసినప్రతి యనియున్నది తప్పైనను ఒప్పైనను నాదోషమేదియు లేదని తెల్పఁబడినది. దుర్మతి నామ సం వత్సర చైత్ర బహుళ సప్తమీ గురువారమునాఁటికి గన్నమరాజు కొమ్మనాజీ సభాపర్వమును చూచి వ్రాసియుండెను ఇది 11-4-1776 తేదికి సమానము.

17. చ. ఉ.వి సం. 532/S (24 వరుస సంఖ్యగల ఆదిపర్వముతో సమానము) ఈవ్రాఁత ప్రతి ఉస్మానియా విశ్వవిద్యాలయమందలి సంస్కృత అకాడమికి చెందినది. ఆది

సభారణ్యాపర్వములు సంపూర్ణములు. స్థితి బాగుగానున్నది. పరిమాణము 18'' × 1న్నర'' కమ్మలు 302. సభాపర్వము 129 నుండి 159వ పత్రము వఱకు నున్నది. శోభకృత్సంవత్సర భాద్రపద బహుళ త్రయోదశి అపరాహ్ణమునకు గజం అచ్చన్నగారి తమ్ముఁడైన లక్ష్మీనరుసుగారి వైపలవాయి చెల్లయ్య దీనిని వ్రాసియుండెను ఈకాలము క్రీ. శ 1782వ సంవత్సరమునకు సమానము

18. ఛ. టి. యమ్. 40 సభాపర్వము సంపూర్ణము. ఈవ్రాఁతప్రతి తంజావూరు సరస్వతీ మహాలు గ్రంథాలయమున నున్నది స్థితి బాగుగా నున్నది. పరిమాణము 15" × 1 3/8'' 54 పత్రములు 1000 గ్రంథములు

ఇచ్చట వ్రాఁతప్రతులతో మేము గ్రహించిన ముద్రితప్రతులను పరిచూచుటను గూర్చి యించుక వివరింపవలయును. అందు చాలభాగము విశ్వవిద్యాలయమందే చేయఁబడినది. వ్రాఁతప్రతులను బయటివారికిచ్చుట కంగీకరింపనిచోట్లకు మాయొద్ద పనిచేయు పండితులను బంపితిమి. బయటనుండి పరిచూచుటకు మేము సాధారణముగా రెండేసి వ్రాఁతప్రతులను మాత్రమే యెన్నియుంటిమి రావు సాహెబు గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు తంజావూరు గ్రంథాలయమునుండి పాఠములను సేకరించి యుండుటచే మేమందలి వ్రాఁత ప్రతులను వేఱుగా పరిచూచి యుంకలేదు. ఇతర పర్వములకు తంజావూరు గ్రంథాలయ పాఠములను సంపాదించి యుంటిమి.

19. జ టి. యమ్ 37 సభాపర్వము సంపూర్ణము స్థితి బాగుగానున్నది పరిమాణము 18'' × 1న్నర'' పత్రములు 74. గ్రంథములు 1000. ఈవ్రాఁతప్రతి తంజావూరు సరస్వతీ గ్రంథాలయమున నున్నది.

హైదరాబాదునందలి న్యూసైన్సు కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా నున్న డా. ఏ రమాపతిరావుగారును. గద్వాల ప్రభుత్వ కళాశాలలో బోధకులుగా నున్న శ్రీ టి ప్రభాకరరెడ్డిగారును తంజావూరు సరస్వతీ గ్రంథాలయము నందుండి యెన్నుకొన్న వ్రాఁతప్రతులతో ఆదిపర్వము తప్ప మిగిలిన పర్వముల నన్నిటిని పరిచూచి యుండిరి మా సంఘమువారి ప్రయోజనమునకై వారిని ప్రత్యేకముగా తంజావూరు పంపియుండిరి

20. ఝ. సం 74883. సభావిరాటోద్యోగ పర్వములు సంపూర్ణములు. స్థితి బాగుగా నున్నది, అందు సభాపర్వము 1 నుండి 48వ పత్రమువఱకు నున్నది. అందు రెండు తేదీలు సూచింపఁబడినవి. రాక్షసపసంవత్సర మార్గశి 9. వల సంవత్సర పెరటాసి 1. ఇది బహుశః 1804వ సంవత్సరమై యుండవచ్చును. ఇది దాక్షిణాత్యమైన వ్రాఁతప్రతిగాఁ గనిపించుచున్నది. దీనిని శ్రీ కె. సూర్యనారాయణగారు అడయారు గ్రంథాలయమున పరిచూచి యుండిరి.

21. ట. ఆంధ్ర విశ్వవిద్యాలయము సభాపర్వము సంపూర్ణము చాల ప్రాఁత వ్రాఁత ప్రతి. వ్రాఁత బాగుగానున్నది. 142 కమ్మలు. 1278 గ్రంథములు. మన్మథ నామ

సంవత్స రాషాఢ శుద్ధ పంచమీ బుధవారము నాఁటికి సభా పర్వమంతయు నేతేటి లచ్చన్నచే వ్రాయఁబడినది. ఇది 3-7-1527 తేదీకి సమానమై యుండ వచ్చును.

దీనిని శ్రీ కె. జోగయ్య శర్మగారు పరిచూచి యుండిరి.

22. డ. సం 7/1111/N18-6 ఆంధ్ర విశ్వవిద్యాలయము సభాపర్వము సంపూర్ణము. ప్రాఁతది. అచ్చటచ్చట క్రిములచేఁ గొట్టివేయఁ బడినది. పరిమాణము 45×11 సెం. మీ. కమ్మలు 78. 1657 గ్రంథములు వ్రాఁత బాగుగానున్నది పరాభవ నామ సంవత్సర భాద్రపదబహుళ దశమీ భానువారమునాఁటికి సభాపర్వ మంతయు రామెళ్ళ గోనయ్యచే చూచి వ్రాయఁబడినది. ఇది 4-8-1420? తేదీకి సమానము.

దీనినికూడ శ్రీ కె. జోగయ్యశర్మగారే పరిచూచియుండిరి.

23. ణ సం. 75066. అడయారు గ్రంథాలయము. సభారణ్యపర్వములు సంపూర్ణములు. స్థితి ఒకమాదిరిగా నున్నది. 264 పత్రములు. సభాపర్వము 1 నుండి 43వపత్రము వఱకు నున్నది

దీనిలేఖన కాలమునుగూర్చి రెండు సూచనలున్నవి. ఈప్రతిని మానవెల్లి కాంతయ్య వ్రాసియుండెను 1. అక్షయనామ సంవత్సర విశాఖబహుళ పంచమీ బుధవారము 7-5-1806 (2) అక్షయనామసంవత్సర ఆశ్వయుజ శుద్ధ అష్టమీ భానువారము.

దీనిని అడయారులో శ్రీ కె. సూర్యనారాయణగారు పరిచూచి యుండిరి.

24-ల- బ్రౌనుదొరవారి కాగితపు వ్రాఁతప్రతులు

25 వ- బ్రౌనుదొరవారి వ్రాఁతప్రతులందలి యితర పాఠములు.

26 వా. వావిళ్ళ ముద్రణము. మేము మూలముగా గ్రహించినది

27. వీ వీరేశలింగంగారి ముద్రణము 1901

28. శ. లండను ప్రతి.

29. ప. కరాలపాటి రంగయ్యగారి ప్రతి 1852.

30 సం. వావిళ్ళముద్రణమందలి అధస్సూచికలు.

31. శ. ఆనందముద్రణము

32. శ. ఆనందముద్రణమందలి అధస్సూచికలు.

33. క.భూ. కవిశిరోభూషణము. దీనికే అహోబలపండితీయమని నామాంతరము.

34. ఛం. ఆదిపర్వమునకు సంబంధించిన 'ఛందము'తో సమానము.

35. స. ల సర్వలక్షణసారము. ఆదిపర్వమునకు సంబంధించిన ల సా తో సమానము.

28 నుండి 32 వఱకునుగల సంఖ్యలతోఁ గూడినవి ముద్రితప్రతులు. అవి ఆదిపర్వ సందర్భమున వర్ణితములైన వానితో సమానములు. 33 నుండి 38 వఱకును గల సంఖ్యలతోఁ గూడినవి కూడ ఆదిపర్వ సందర్భమున ప్రాఁతప్రతుల వరుసలో వర్ణింపఁ బడినవి.

సంఘములు

ఈమహాభారత సంశోధిత ప్రతిపాదనము వ్యక్తులచేఁ గాక పండిత సంఘములచేఁ జేయఁబడుచున్నది. అట్లు చేయుటవలన మేళ్ళును గీళ్ళును గూడఁగలవు. సంపాదకులు వ్యక్తులైనచోఁ బనిని వేగముగా జేయుట కవకాశమున్నది. సంఘములద్వారా సంపాదనము జరిగినచో బహువ్యక్తుల అనుభవాలోచనల వలని లాభము కలుగుట కవకాశమున్నది. కూలంకషముగాఁ జర్చించి వారొక యంగీకారమునకు వత్తురు. దీనివలనఁ గొంతఆలస్యము కలుగుట నిజమేయైనను లాభముకూడ విరివిగా నుండును ఇంతవఱకు ఆదిసభారణ్య పర్వముల సంపాదనము జరిగినది. విరాటపర్వ సంపాదనము జరుగుచున్నది. ఈక్రింది విద్వాంసులలోఁ గొంద ఱధికకాలము గొంద ఱల్ప కాలమును సంపాదన కార్యము పాల్గొనియుండిరి

1. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనము
2. డా. దివాకర్ల వేంకటావధాని.
3. ఆచార్య నిడుదవోలు వేంకటరావు.
4. ఆచార్య బి. లక్ష్మీనారాయణరావు.
5. డా. పల్లా దుర్గయ్య.
6. డా. బిరుదురాజు రామరాజు
7. డా. పాటిబండ మాధవశర్మ,
8 డా. మడుపు కులశేఖరరావు.
9. శ్రీ అమరేశం రాజేశ్వరశర్మ.
10. డా. కేతవరపు రామకోటిశాస్త్రి.

ఇటీవలనే శ్రీ చెలమచర్ల రంగాచార్యులుగారును. డా. బి. వి. కుటుంబరావు గారును డా. కె సుప్రసన్నాచార్యులుగారును సంపాదన కార్యమున నియోగింపఁ బడిరి.

శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు, శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు అను పరిణతులైన విద్వద్వర్యుల సలహా సహాకారము లీప్రణాళికకు లభించినవి. ఆదర్శ సంపాదిత విభాగమునుగూర్చి విద్వాంసులనుండి అభిప్రాయములు వచ్చిన తరువాత సలహాదారులతోఁగూడిన విస్తృత సంపాదకవర్గము కొన్నిరోజులు సమావేశమై భావి సంపాదన కార్యవిధానమును నిర్ణయించినది. ఆ విద్వాంసు లిచ్చిన సూచనల ననుసరించి యంతవఱకును సంపాదితములైన భాగముల పునఃపరిశీలనము కావింపఁ బడినది.

ఈప్రణాళిక కార్యనిర్వహణ విధానము చాల సరళమైనది. సంపాదకవర్గము నిర్ణయముల నొక కార్యనిర్వహణోద్యోగి కార్యరూపము నొందించును. ఆర్థిక విషయములు విశ్వవిద్యాలయోపాధ్యక్షుల అంగీకారమునకుఁ బంపఁబడును. కార్యనిర్ణయ సంఘ మాంధ్రప్రదేశ సాహిత్య అకాడమి అధ్యక్షులును, ఉత్తరప్రదేశ రాజ్యపాలకులు నైన మాన్యశ్రీ డా. బెజవాడ గోపాలరెడ్డిగారి సలహా లాభమును బొందఁజాలినది. భారత శాసనసభా సభ్యులైన శ్రీ నూతల నరోత్తమరెడ్డిగారును, ఆం ప్ర. సాహిత్య అకాడమి కార్యదర్శులైన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారును ఆదినుండియు ప్రణాళికయెడ నత్యంతాభిమానమును ప్రదర్శించుచున్నారు. పూర్వము విశ్వవిద్యాలయ విరాళ సంఘము పక్షమున సమీకరణోద్యోగులుగా నుండిన శ్రీ డి. హనుమంతరావుగారు ప్రణాళిక విషయముల నత్యంతశ్రద్ధతోఁ బరిశీలించుచు ననవరతమైన సహకారమొసంగి యుండిరి శ్రీ బి. లక్ష్మీనారాయణరావు, శ్రీనిడుదవోలు వెంకటరావు, డా. బి. రామరాజు, ఆచార్య కె లక్ష్మీరంజనముగార్లు వరుసగా కార్యనిర్వహణోద్యోగులుగాఁ బనిచేసియుండిరి.

సంశోధిత ముద్రణము ఉస్మానియా విశ్వవిద్యాలయ ముద్రాలయమునందే ముద్రింపఁ బడుచున్నది. తెలుఁగులో భారతమువంటి యుద్గ్రంథమును ముద్రించుటకుఁ దగిన సాధనసామగ్రి పూర్తిగా లేకపోయినను ముద్రాలయమావశ్యకమును బట్టి సాధనమును నిర్వహింపఁ జాలినది. ముద్రాలయ సంచాలకులకును, అందలి యుద్యోగులకును మాఅభివందనములు. ముద్రణవిధానమునకును, గ్రంథబంధనాదులకును ఇంతకంటె మెఱుఁగులు తీర్చుట కవకాశమున్నట్లు కనిపించును. ప్రూఫులు చదువుట ఇంతకంటెను నిర్దుష్టతరముగా జరుపవలసి యున్నది.

మా కార్యాలయమున పండితులుగాఁ బనిచేయుచున్న శ్రీ నిడుదవోలు శివసుందరేశ్వరరావుగారు ప్రణాళికా కార్యమున నిరంతరముగాఁ బని చేయుచున్నారు. ఈ ఉపోద్ఘాతము వ్రాయునప్పుడు కావలసిన ఉద్ధరణముల నన్నిటిని సమకూర్చి వారు మాకు చాల సాయమొనరించిరి. లిఖితగ్రంథాలయములను గూర్చియు, అపూర్వ గ్రంథ ప్రచురణములను గూర్చియు వారు చాలవిషయములను సేకరించి యున్నారు.

ఉ ప సం హా ర ణ ము

మహాభారత సంశోధిత ముద్రణవిషయము మొదట తలపెట్టినది. 1958వ సంవత్సరపు ఆగస్టుమాసమున అప్పటినుండి ఆది సభాపర్వములతోఁ గూడిన ప్రథమసంపుటము ముద్రితమగువఱకు అనఁగా 1967 ఆగస్టు మాసమువఱకు తొమ్మిదిసంవత్సరములైనది. ఈప్రణాళికను ప్రోత్సహించుచున్న ఉస్మానియా విశ్వవిద్యాలయమువారును, దీనికిఁ గావలసిన ఆర్థికసాహాయ్యమొనఁ గూర్చుచున్న ప్రభుత్వములును ఈకార్యము చాలమందముగా జరిగినదని భావించవచ్చును కాని భారవంతమైన యీ కార్యము స్వభావమును సమర్థింపఁజాలును "మహత్త్వాచ్చ మహాభారత ముచ్యతే" యని ఋషులు మహాభారతమును నిర్వచించి యుండిరి. అదియునుగాక పూర్వపు విద్వత్వరేణ్యులెందరో శ్రద్ధతో పరిశీలనచేసి విడిచిన యీ రంగమున బనిచేయుట కత్యధికమైన జాగరూకత కావలె

యును. పై తొమ్మిది వత్సరములలో సగము కాలమార్థిక సాహాయ్యమునకై అఱ్ఱులు చాచుటలోనే కడచిపోయినది. తరువాత ప్రాచీనములైన తాళపత్రప్రతులను, ముద్రిత ప్రతులను సంపాదించుట కష్టసాధ్యమైనది. సుమారొక లక్ష పాదములతోఁ గూడిన (21013 పద్యగద్యములు) మహాభారతము వంటి గ్రంథమును తాళపత్రప్రతులతో సరి చూచుటకుఁ జాలకాలము పట్టినది.

ఈప్రణాళికలోఁ గాలమంతయు దీనికొఱకే వినియోగించు సంపాదకవర్గము లేదు. విశ్వవిద్యాలయాంధ్రభాషాబోధకులే తమకు విశ్రాంతి యున్నప్పుడు సంపాదనకార్యము సాగించుచుందురు. మొట్టమొదట విశ్వవిద్యాలయాంధ్రశాఖాబోధకులును విద్యార్థులును గలసి పరస్పర సహకారముతో నీ కార్యము గ్రహింపవలెనని యూహింపఁబడినది. కాని మానవులకు సహజసిద్ధములైన లోపములకును, ఆదర్శములకును అనుకొన్నట్లు చేయుటకును గల వైరుధ్యమునకును గొంత యవకాశ మొసంగవలసి యుండును. అయినను ఫలితమంత నిరాశాజనకముగా లేదు. భావికార్యమునకు దృఢమైన పునాది వేయఁబడినది. సంవత్సరము పొడుగునను స్థిరముగను, సమర్థముగను బనిచేయు విద్వాంసులు కావలయును. పూనాయందలి భండార్కరు ప్రాచ్యసంస్థవారికి సంస్కృత భారత సంశోధిత ప్రతిని సిద్ధముచేయుటకు సుమారు నలువదియేండ్లు పట్టినది. ఆంధ్ర మహాభారతమంత విస్తృతమైనదికాదు; దానికి సంబంధించిన సమస్యలంత వైవిధ్యముతోఁ గూడినవికావు. అందుచే స్థిరముగను శ్రద్ధగను పనిచేయు విద్వాంసులు దానిని నాలుగైదేండ్లలోఁ బూర్తిచేయవచ్చును.

ఆంధ్రదేశము నందలి శిష్టజను లీమహాభారత సంశోధిత ముద్రణమున నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలను మువ్వురు మహాకవులకుఁ దగిన స్మృతిచిహ్నముగ బరికించి యానందింతురు గాక.

హైదరాబాదు.
8–6–1968

దివాకర్ల వెంకటావధాని

——: o :——

విషయసూచిక

ఆదిపర్వము

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము

పంచమాశ్వాసము

పంచమాశ్వాసము

సప్తమాశ్వాసము

అష్టమాశ్వాసము

—౧—

సభాపర్వము – ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

మూలమనగా భండార్కరు సంస్థవారి సంస్కృత భారతప్రతి అను – పై ప్రతిలోని అనుబంధములు.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - ప్రథమాశ్వాసము

1 శ్రీవాణీగిరిజా శ్చిరాయ దధతో వక్షోముఖాఙ్గేషు యే
లోకానాం స్థితి [1]మావహన్త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవాం
తే వేదత్రయమూర్తయ స్త్రిపురుషా స్సంపూజితా వ స్సురై
ర్భూయాసుః పురుషోత్తమామ్బుజభవ శ్రీకన్ధరా శ్శ్రేయసే.

-: అ వ తా రి క :-

2 వ. అని సకలభువనరక్షణ[1]ప్రభువులై [2]యాద్యులైన [3]హరిహరహిరణ్యగర్భపద్మోమావాణీపతుల [4]స్తుతియించి [5]తత్ప్రసాదసమాసాదితనిత్య [6]ప్రవర్ధమాన [7]మహా [8]మహీ [9]రాజ్యవిభవుండును [10]నిజభుజవిక్రమ[11]విజితారాతి రాజనివహుండును [12]నిఖిల [13]జగ [14]జ్జేగీయమాన [15]నానాగుణరత్నరత్నాకరుండును [16]నై [17]పరగుచున్న రాజరాజనరేంద్రుండు.

1 1 మావహన్తివిహితాం—అ.ఉ.ఊ.జ.ట.డ.ద.న ప బ.వ; మావహన్త్యనిహితాం—చు, మావహన్తిజగతాం—చి.

2 1. ప్రవణులై—ఈ.మ: ప్రవణులైన హరిహర—ర; ప్రముఖులై-అ.ఉ ఊ.ప ట.ఔ.ద ప.బ.మ, ప్రభులై—వ; ప్రశస్తులై—స. 2. యాధ్యులైన——అ.ఈ.ఉ.ఊ.ఎ.ఏ.క మ.వ 3. హరిహరహిరణ్యగర్భుల, పద్మోమావాణీపతుల—అని భారత ఫక్కియు; హరిహరహిరణ్యగర్భపద్మోమావాణీపతుల— అని వేదం వేంకటార్యశాస్త్రిగారును (మద్రాసు విశ్వవిద్యాలయమువారి తెలుఁగు సెలక్షన్సు.) సూచించిన పాఠములు గమనింపఁదగినవి 4. నుతియించి—అ; సంస్తుతించి—మ; ప్రస్తుతించి-కే. 'స్తుతియించి' రూపము గ్రాహ్యము కాదని కొందఱి యభిప్రాయము. 'స్తుతి' కృదంతరూపమగుటచే దీని మీద 'ఇయుడాగమము' రాదని వారి వాదము. అత్యధిక సంఖ్యాక ప్రతులలో 'స్తుతియించి' యను పాఠమే కలదు. 'క్షణియించి' (1–1–100) మున్నగు నియుడాగమసహితరూపములు నన్నయభారతమునఁ గలవు. 5. తత్ప్రసాదంబుననిత్య-ఊ;తత్ప్రసాదిత—ప క.మ; తత్ప్రసాదాసాదిత-అ ఆ.ఇ ఈ.ఐ.ఒ గ ట.య. 6. ప్రవర్తమాన-చే. 7. మహారాజ్య-అ.ఈ.ఉ.ఔ.య.స. 8. మహీ-పెక్కుప్రతులలో లేదు స. లో కూడ. 9. రాజ్యవిభుండును—కు. 10. నిజభుజనివహుండును—కే.చా. ప్రతులలోలేదు. 11. నిర్జిత-ఊ. 12. అఖిల-అ ఇ.ఎ.ఐ ఒ.ఔ.క.గ.గి.చ.జ త.ల.వ శ.ష: సకల—ప. 13. జన జేగీ—అ.ఇ.ఔ, జగజ్జన జేగీ—ఆ.ఈ. 14. జేగియ్య—వ్రాఁతప్రతుల లేఖన సంప్రదాయము. 15. నామానగుణసుగుణ—స; నానానూన——ఈ.ఊ ఐ.ఒ.కే. ; మానానూన—చే.దొ.మ. 16. ను నగుచున్న—ఉ. 'డ' ప్రతిలో 'మహాధర్మపరుండునునై' అను నధికపాఠము గలదు. 17. పరఁగుచున్న-వా.

3 ఉ. రాజకులైకభూషణుఁడు రాజమనోహరుఁ డన్యరాజతే
జోజయశాలిశౌర్యుఁడు విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ డపరాజితభూరిభుజాకృపాణధా
రా[1]జలశాంతశాత్రవపరాగుఁడు రాజ[2]మహేంద్రుఁ డున్నతిన్.

4 క. [1]విమలాదిత్యతనూజుఁడు [2]విమలవిచారుఁడు గుమారవిద్యా[3]ధరుఁ డు
త్తమచాళుక్యుఁడు వివిధాగమ[4]విజిత[5]శ్రముఁడు తుహినకరుఁ డురుకాంతిన్.

5 చ. ఘనదురితానుబంధకలికాలజదోషతుషార[1]సంహతిం
[2]దన యుదయప్రభావమున [3]దవ్వగఁ [4]జోపి జగజ్జనానురం
జన[5]మగు రాజ్యసంతతవసంతనితాంతవిభూతి నెంతయుం
[6]దనరుఁ జళుక్యమన్మథుఁడు ధర్మ[7]నిబద్ధ[8]దయార్ద్రబుద్ధి యై.

6 ఉ. [1]ఆశ్రితపోషణంబున ననంత[2]విలాసమునన్ [3]మనీషివి
ద్యాశ్రమతత్త్వవిత్త్వమున దానగుణాభిరతిన్ సమస్తవ
ర్ణాశ్రమధర్మరక్షణమహామహిమన్ మహి నొప్పు సర్వలో
కాశ్రయుఁ డాదిరాజనిభుఁ డత్యకలంక[4]చరిత్రసంపదన్.

3 1. జితసర్వ—మ ; 2. నరేంద్రుదు—ఊ టో.ద.

4 1. ఈ పద్యము 'ఒ' 'ర' ప్రతులలో లేదు. 2. విమలాచారుడు—న ; విమల విచారుండు, వినుతవిద్యాధరుడు—చో; విమలవిచారుండు దానవిద్యాధరుడు—టో. 3. విదుడు—ఏ.కే 4. విహిత—ఒ.గ.గి.చ.జ.న.య.ర.వ.వా.ష. ; విదిత—మ; విజిత-స. మున్నగు ప్రతులు. 5. క్లముడు—వ ; క్రముడు—ఐ ; శ్రవుడు—ఊ.

5 1. సంహ్వాతి—లేఖన సంప్రదాయము. 2. తనదుదయ—ట.బ. 3. దవ్వుల—న. 4. జొన్పి—ఒ.కే.టో.త.వ; దోలి—న ; జొంపి—క. 5. ముగ—ష.శ స. 6. తనరు చళుక్య—అ.ఆ.ఇ.ఒ.ఓ.ట జ త డ.బ 7 దయార్ద్రనిబద్ధ--20 ప్రతులలో నిట్లున్నది. 8. దయార్థ—చ.ట.స.బ.

6 1. 'ఊ' ప్రతిలో నీ పద్యము లేదు. 2. విలాసము నమ్మనీషి—చే. 3. మనీష—కి.కు. కె.కం.న.య ; మనీషివిద్యాశ్రమతత్త్వవిత్తమున - పెక్కు ప్రతులు ; మనీషివిద్యాశ్రయతత్త్వవిత్తమున—చా.చే; మనీష విద్యాశ్రయ తత్త్వ విత్తమున - కె.కం. 4. 'చ' స్థానమున 'చె' వ్రాయుట సంప్రదాయము. చెంద్రిక. చెరిత్ర.

7 సీ. నిజమహీమండలప్రజఁ బ్రీతిఁ [1]బెంచుచుఁ బరమండలం[2]బుల ధరణిపతుల
నదిమి కప్పంబుల [3]ముదముతోఁ [4]గొనుచును బలిమి[5]నియ్యని భూమివలయపతుల
నుక్కడఁగించుచు దిక్కులఁ దనయాజ్ఞ [6]వెలుఁగించుచును విప్రకులము నెల్లఁ
బ్రోచుచు శరణన్నఁ గాచుచు భీతుల నగ్రజన్ములకు ననుగ్రహమునఁ

ఆ. జారుతరమహాగ్రహారంబు లిచ్చుచు దేవభోగముల మహావిభూతిఁ
దనరఁ జేయు [7]చిట్లు మనుమార్గుఁడగు విష్ణువర్ధనుండు [8]వంశవర్ధనుండు.

8 వ. అఖిలజలధివేలా[1]వలయితవసుమతీవనితావిభూషణంబైన [2]వేంగిదేశంబునకు నాయకరత్నం[3]బునుంబోని రాజమహేంద్రపురంబునందు మహేంద్రమహిమతోఁ బరమానందంబున ననవరతమహాక్ష్మారాజ్యసుఖంబు [4]లనుభవించుచు సకలభువన లక్ష్మీ[5]విలాస[6]నివాసంబయిన [7]రమ్యహర్మ్యతలంబున మంత్రిపురోహిత సేనాపతి [8]దండనాయక [9]దౌవారిక మహాప్రధా[10]న సామంత[11]విలాసినీ పరివృతుఁడయి యపారశబ్ద[12]శాస్త్రపారగులైన [13]వైయాకరణులును భారతరామాయ[14]ణానేక [15]పురాణప్రవీణులైన పౌరాణికులును

7 1. బెంపుచు—ఉ.ఊ.ఎ ఏ.ఐ.ఓ జ.డ.న.బ.ర.వ; పెనుచుచు—ఇ. 2. బేలు—ఆ. 3. ముదమొప్పగొంచును-కు.చే. 4. గొంచును-ఔ.క.డ.ప; 5. నీననినభూవలయ—మ; నియ్యని—ఇ.ఊ ఎ.ఒ.క గ।చ.జ.డ.త.న.బ.య.ష; మైమనినభూవలయ—ఔ.గి; మైనీని—కే; నెయ్యమున భూవలయ—టి; నీయని చి.సూ. పాఠము; ప్రయోగాంతరము నన్నయలో లేదు. 6. వెలుగించుచు— అ.ఇ.ఊ.ఐ.ఒ.ఓ.క.కె.చా. చౌ.డ.త.బ; వెలిఁగించుచు—వా. 7. నిట్లు—అ.ఈ.ఉ.ఏ.కూ.చా.చే.ట ఠే.న.ర వ.స; చుండు—కు కం. 8. పుణ్యా—చే

8 1. వలయవలయిత — పెక్కు ప్రతులు. 2. వేంగి—ఈ.ఉ.ఎ.ఏ.ఐ.జ ట.త.న.ల.వీ. కొన్ని ప్రతులలో 'వేగి' అనియు కలదు. వేఁగీదేశంబు—వా. 3. బైన రాజమహేంద్రపురంబు తనకు రాజధానిగా—టో. 4. లనుభవింపుచు— పెక్కుప్రతులు. 5. విలాస—లేనిప్రతులు—ఉ.ఔ.కు.కె.కే.కం.టి చే. 6. భాసురం—ఓ. 7. రమ్యభర్మ్య—కొన్నింట; రమ్యహర్మ్యతలంబున—అ.ఈ.ఔ.పీ. మొదలగు ప్రతులు. 8. కొన్నింట లేదు. 9. దవ్వారిక—లేఖన సంప్రదాయము 10. నానంత—కొన్నింట. 11. వర విలాసినీ—ఎ.ఓ; వారవిలాసినీ—ఐ.ల. 12. శాసన—అ.కి.చౌ.టో. 13. వయ్యాకరణ—లేఖన సంప్రదాయము. 14. ణాద్యనేక—కొన్నింట; ణానేక—పెక్కు ప్రతులు. 15. పురాణేతిహాస చాతురీధురీణులైన—స; పురాణపుణ్యకథాకథనప్రవీణులైన—ఎ.ఏ.

[16]మృదుమధురరసభావభాసుర [17]నవార్థవచనరచనావిశారదులయిన మహాకవులును వివిధ[18]తర్కవిగాహిత సమస్తశాస్త్ర[19]సాగరగరీయఃప్రతిభులైన తార్కికులు[20]ను నాదిగాఁగలుగు విద్వజ్జనంబులు పరివేష్టించి [21]కొలుచుచుండ విద్యా[22]విలాసగోష్ఠీసుఖోపవిష్టుండయి యిష్టకథావినోదంబు[23]లనుండి యొక్కనాఁడు.

9 సీ. [1]తన కులబ్రాహ్మణు ననురక్తు [2]నవిరతజపహోమతత్పరు [3]విపులశబ్ద
శాసను [4]సంహితాభ్యాసు బ్రహ్మాండాదినానాపురాణ[5]విజ్ఞాననిరతుఁ
బాత్రు నాపస్తంబ[6]సూత్రు ముద్గల[7]గోత్రజాతు సద్వినుతావదాతచరితు
లోకజ్ఞు నుభయభాషాకావ్యరచనాభి[8]శోభితు సత్ప్రతిభాభి యోగ్యు

ఆ. నిత్యసత్యవచను [9]మత్యమరాధిపాచార్యు సుజను నన్నపార్యుఁ జూచి
పరమధర్మవిదుఁడు వరచళుక్యాన్వయాభరణుఁ డిట్టులనియెఁ గరుణతోడ.

16. మృదుమధురరసభావకథార్థ—కు.కం ; మృదుమధురరసభావభాసురనవరసార్థ—చూ ; నవరసార్థ—చే ; మధురసంభావనభాసురనానార్థరచనా—టూ ; వచన—లేనివి 27 ప్రతులు ; నవార్థ వచన—లేనివి కొన్ని ప్రతులు; చిత్రవిస్తర నవరసభావ భాసుర కవితారచనావిశారదులైన—స. 17 నానార్థ—ఆ.ఈ.ఏ.ఐ.క.టూ.డ.మ.య.వ ; సమర్థ—కీ ; రచనావిశారదులైన—ఆ.ఈ.ఉ.య ర. 18. వితర్క—ఊ.ఎ.ఏ.ఐ.ఒ.క.చ.జ.ట డ.త.న.ప.బ.య.ల. 19. సాగరసారగరీయః—కొన్ని ప్రతులు ; సాగరగరీయఃప్రతిభులు— అ.ఊ.క.వీ మున్నగు ప్రతులు ; ప్రతిభాభాసితులైన—స. 20. ను వైణిక గాయకులును — ఎ.గ.ద.వా. ఇది లేనివి పెక్కు ప్రతులు. 21. కొలువ విద్యా — ఆ.ఇ.ఈ ఊ.ఎ.క గ చ.జ.ట.డ త.ద.బ ; కొలిచియుండ — ఏ.ఔ. 22. విలాసుండును సుఖోపవిష్టుండునునై — ఆ.ఈ.ఊ.ఎ.ఏ.ఐ.ఓ.ఔ.క.జ.ట.డ.త ప బ మ.య. 23. లం దగిలి—ఔ. కే.

9 1. తను—ఈ ఏ.కో; నను—అ 2. నవిరళ—అ.ఆ.ఇ.ఉ.ఎ.ఏ.ఐ.ఒ.ఓ.ఔ.క.గ.చ.జ.డ ద.బ.య.ల.వ.వా.శ.ష హ, నవిరత—ఈ.ఊ.కి.కే.చే. 3. విపుల శబ్దశాసన సంహితాభ్యాస బ్రహ్మాండాది— కూ.య 4. సంహిూత ; లేఖనము 5. విగ్జాన. విగ్ఞాన - లేఖనము. 6 సూత్ర—ఐ.ట.డ.త.బ. 7. గోత్రు చతుర — కు.కం. 8. శోభి నిజప్రతిభా—అ.ఇ.ఉ ఊ.ఎ ఏ ఐ.ఒ ఓ.గ.జ.ద.న.ప.బ.మ.య.ల.స. 9. మర్త్యామరాధిపా—కీ. పెక్కు ప్రతులలో మర్త్య—అనియే కలదు. ఇది లేఖక ప్రమాదము కావచ్చును. మర్త్యామరాధిపా—ప్రాస యతి సంప్రదాయము చర్చింపఁదగినది,

10 చ. విమలమతిం బురాణములు వింటి ననేకము [1]లర్థధర్మశా
స్త్రములతెఱం గెఱింగితి [2]నుదాత్తరసాన్వితకావ్యనాటక
క్రమములు పెక్కు సూచితి జగత్పరి[3]పూజ్యములైన యీశ్వరా
గమములయందు నిల్పితిఁ బ్రకాశముగా హృదయంబు [4]భక్తితోన్.

11 వ. అయినను [1]నాకు ననవరతంబును శ్రీమహాభారతంబు[2]నందుల [3]యభిప్రా
యంబు పెద్దయై యుండు.

12 మ. ఇవి [1]యేనుఁ సతతంబు నా[2]యెడఁ గరం బిష్టంబులై యుండుఁ బా
యవు భూదేవకులాభితర్పణ[3]మహీయఃప్రీతియుఁ భారత
శ్రవణాసక్తియుఁ బార్వతీపతిపదాబ్జధ్యానపూజామహో
త్సవముఁ సంతతదానశీలతయు శశ్వత్సాధుసాంగత్యమున్.

13 వ. [1]మఱి [2]యదియునుంగాక.

10 1. లైనవేద—వ; లేను—అ.పం. 2. నుదార—టీ.ర. 3. పూర్ణము—వ. 4. నెమ్మి
తోన్—ఆ.చా టో.త.మ.

11 1. నాహృదయంబున—అ.ఇ ప.గి.ట.మ.ల.వా. 2. నందలి—వా. మఱికొన్ని ప్రతులు;
నందుల—ఎ.ఏ.ఒ.ఔ కీ.కు కం.చే.చో.టో 'ఇందుల' అనురూపము యతిస్థానమునందు
కన్పించుటచే 'అందుల' అనురూపము గ్రహించుట యుక్తము.
'ఇందుల జీవనమేల నమ్ము—దురుతత్త్వవిదుల్' (1–6–248)
'ఇందులకున్ వచ్చితిమి దుష్ట—దూషణబుద్ధిన్' (2–1–188)
3. యభిప్రాయంబు విననభిలాష - చ.చె.జ.టి.టు.డా ద.వా శ.ష; లేని ప్రతులు —
అ.ఇ.ఉ.ఊ ఎ.ఏ.ఐ.ఒ.ఓ.ఔ.గ.ట.డ త.ప.బ.వ ; యభిప్రాయంబు విననర్థి - ఔ.కూ.
చే.స, యభిప్రాయంబు విననర్థిత్వంబు-ఔ.కే.ఙ ; యభిప్రాయంబు వినవేడ్క—న.

12 1. యెల్లన్—అ.కే.ఛే.టో. 2. మది—ఇ ; యెద—ఐ ; యడ—లేఖన పద్ధతి ;
హృది—గి. 3. మహార్య—మ.

13 1. ఈ వచనము లేని ప్రతులు—ఇ.ఒ. 2. యట్లుంగాక—అ.ఈ.ప.ఐ.ఔ.గ.జ.ట.డ.
త.న.ప.బ.య.ర.

14 చ. హిమకరుఁ[1]దొట్టి పూరు[2]భరతేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పిన యస్మదీయవం
శమునఁ బ్రసిద్ధులై [3]విమల సద్గుణశోభితులైన పాండవో
త్తముల చరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట [4]మెంతయుఁ.

15 చ. [1]అమలసువర్ణ శృంగఖురమై కపిలంబగు గోశతంబు ను
త్త[2]మబహువేదవిప్రులకు దానము [3]సేసిన తత్ఫలంబు త
థ్యము సమకూరు భారతకథాశ్రవణాభిరతిఁ మదీయచి
త్తము ననిశంబు భారతకథాశ్రవణ[4]ప్రవణంబ కావునన్.

16 క. [1]జననుతకృష్ణద్వైపాయన మునివృషభాభి[2]హిత[3]మహాభారతబ
ద్ధనిరూపితార్థ మేర్పడఁ దెనుఁగున రచియింపు మధిక[4]ధీయుక్తి మెయిన్.

17 క. బహుభాషల బహువిధముల బహుజనములవలన వినుచు భారతబద్ధ
స్పృహు లగు[1]వారికి నెప్పుడు బహు[2]యాగంబులఫలంబు పరమార్థ[3]మిలన్

18 వ. అని యానతిచ్చిన [1]విని యక్కవివరుం డిట్లనియె.

14 1 తొంటి—ఊ ఎ.ప.ఔ క.గ చ చా చో జ ట టీ.డ త.ప.బ దీనికి 'మొదలుకొని' అను నర్థము శ ర. లో లేదు. 2. భరతేశుకుల—చ.ట.టీ. 3. విపుల—ఊ.ప. 4. మెమ్మెయిన్—ఊ.ఎ.ప.ఔ.ద.వా ; మెంతయున్—అ.ఆ.ఇ.ఈ.ఉ.ఐ.ఒ.ఓ.క.గ. చ.జ.ట.డ త.ప.బ వీ.శ.ష.

15 1. అమర—ర సూ. ఈ పద్యము కొన్ని ప్రతులలో లేదు. 2. ములగు—చ.ష.వీ. 3. సేసినఁదత్ఫలంబు—స ; సేసిన సత్ఫలంబు—స. పూర్వ ముద్రణము. 4. ప్రవ ణంబు—ఐ.గి.త.ర.వీ.ష.స.

16 1. ఈ పద్యము 'ష' ప్రతిలో లేదు; అనఘుడు—కు కం. 2. మత—ల. 3. మహా భారత శబ్దనిరూపితార్థ —చు 4. ధీశక్తి—ఉ.సూ.

17 1. వారలకెప్పుడు—అ.ఈ.ఐ.ఒ.డ.మ. 2. యాగఫలంబులగుట పరమార్థ మిలన్-ఏ. 3. మగున్—ఇ.ఔ.గి.జ.న.ప.వ.వా.

18 1. 'విని' లేని ప్రతులు—ఆ.ఇ.ఈ.ఒ.క.జ.డ.త.బ.

19 చ. [1]అమలినతారకాసముదయంబుల నెన్నను సర్వవేదశా
స్త్రముల యశేష[2]సారము ముదంబునఁ బొందను బుద్ధిబాహువి
క్రమమున దుర్గమార్థజలగౌరవ భారత[3]భారతీసము
ద్రముఁ దఱియంగ నీఁదను [4]విధాతృనకైనను నేరఁ బోలునే.

20 వ. అయినను దేవా నీయనుమతంబున విద్వజ్జనంబుల యనుగ్రహంబునం జేసి
నా నేర్చు విధంబున [1]నిక్కావ్యంబు రచియించెద[2]నని.

21 [1]తరలము. హరిహరాజగజాననార్కషడాస్య[2]మాతృసరస్వతీ
గిరిసుతాదికదేవతాతతికిన్ నమస్కృతి సేసి[3] దు
ర్భరతపోవిభవాధికున్ [4]గురుఁ బద్యవిద్యకు [5]నాద్యు నం
బురుహగర్భనిభుం [6]బ్రచేతసుపుత్త్రు భక్తిఁ దలంచుచున్.

22 ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁ జేసి ఘోరసం
సారవికారసంతమసజాల[1]విజృంభముఁ [2]బాచి సూరిచే
తోరుచిరాబ్జబోధనరతుండగు [3]దివ్యుఁ బరాశరాత్మజాం
భోరుహమిత్త్రుఁ [4]గొల్చి మునిపూజితు భూరియశోవిరాజితున్.

19 1. అమరిన—అ.న.వ. 2. పారము—కూ.కే.కొ; భారము—టో. 3. వాహిని—చ.వీ.శ.ష.స 4. విధాతకునైనను—ఊ.కీ.గి ట.ప మ

20 1. 'నిక్కావ్యంబు' లేని ప్రతులు—అ.ఇ.ఈ.ఉ.ఊ.ఎ.ఏ ఐ ఒ ఔ.కీ కు.కూ.కే.చే చో.ట.టి.టే.టో.త.ప.మ.య. ఉన్న ప్రతులు— ఉ.గ.చ జ.డ.ద.బ.శ ష. 2. నని తొడంగి-అ.గి.ద.వ.వా.ష.

21 1. ధ్రువకోకిల—గి; 2. మార—అను పారను మేము చూచిన ప్రతులందు కానరాలేదు. ఇతరత్ర కలదని కొందఱందురు. 3. నిర్భర—కు 4. గురుపద్య — 'గి' లో తప్ప అన్నిప్రతులలోను; గురుబద్యగద్య-ఔ.కు కూ టో; గురుబద్య—అను పారము గల ప్రతులు—అ.ఇ.ఉ.కు.కూ.కె కే.కొ.కం.ట.టి.టీ.టే.టో. 5. నాద్యు-ఉ.కం.చే. 6. ప్రచేతసపుత్రు—కొన్ని ప్రతులు—రూపము విచార్యము.

22 1. విజృంభణ—ఊ.ప. 2. వాపి-చ ద వా.శ.ష; విజృంభణ బాచి—అ.ఆ.ఇ.ఉ.ఊ.ఎ.ఐ.ఒ.ఔ.క.జ.ట.డ.ప; విజృంభణ మెడల్చి—చే. 3. దివ్యపరాశరా—ఆ.ఉ.గి చ.ట.ద.ప మ.ల.వ.శ.ష స; దివ్యుబరాశరా—అ.ఇ.ఐ.ఒ.వీ. మొదలగునవి. 4 గొల్తు—పెక్కు ప్రతులు.

23 వ. [1]మఱియును.

24 చ. [1]పరమవివేకసౌరభవిభాసితసద్గుణపుంజవారిజో
త్కరరుచిరంబులై సకలగమ్యసుతీర్థములై మహామనో
హరసుచరిత్రపావనపయఃపరిపూర్ణములైన [2]సత్సభాం
తరసరసీవనంబుల ముదం [3]బొనరం గొనియాడి వేడుకన్

25 ఉ. [1]పాయక పాకశాసనికి భారత[2]ఘోరరణంబు[3]నందు నా
రాయణు[4]నట్లు [5]వానసధరామరవంశవిభూషణుండు నా
రాయణ[6]భట్టు వాఙ్మయధురంధరుఁ[7]డుం దన కిష్టుఁడుౕ సహా
ధ్యాయుఁడు నైనవాఁ [8]డభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్.

26 ఉ. సారమతిం గవీంద్రులు ప్రసన్నకథా[1]కవితార్థ[2]యుక్తి[3]లో
నారసి [4]మేలునా నితరు [5]లక్షరరమ్యత నాదరింప నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునౕ మహా
భారతసంహితారచనబంధురుఁ డయ్యె [6]జగద్ధితంబుగన్.

23 1. ఎ.ఒ.ఔ.బ.వా. ప్రతులలోఁ దప్ప తక్కిన వానిలో నీ వచనము లేదు.

24 1. 'ఒ' ప్రతిలో నీ పద్యము లేదు. 2. తత్సభాంతర—కొన్నిటఁగలదు. 3. బలరౕ—కే.ట.య.

25 1. ఈ పద్యము లేనివి—ఆ.ఇ.ఊ.ఎ.ఐ.ఓ.ఔ.కు.చే.చొ.టి.ఝే.త.బ. ఈ పద్యము 'సారమతిం' అను పద్యము తరువాత కల ప్రతులు—ఈ.ఉ.ఒ.క.గి.చ.జ.ట డ.శ.ష. కాని అన్వయమగుటలేదు. 2. వీర—కి. భార, అ.ఈ.ఒ.క.కం.జ.ట.టో.డ.వ. 3. నాటి—ల.తి. 4. డట్లు—య.స. 5. వా(ణ)నస—ఉన్న ప్రతులు—అ.ఈ.ప.కూ.ఝే; వాసిగ— ద.వ.వా ; బాణస—చు ; తానును—క.గి.చ.వీ.శ.ష.శ.అప్ప.క ; దాను వసుధామర—కే.ట.య. 6. భట్లు—కి.కూ.కే.కం చా.టో. 7. డిద్ధవిచారుడున్—జ డ ; నైతనకాప్తుడుం—మ. 8. డభిమతస్థితి—వా. పెక్కుప్రతులు ; అభిమతంబుగ—ఉ.క.చ.వీ. మొదలైనవి.

26 1. కలితా—గి.ద.న.మ.య.ల.వ వా; కవితార్థయుక్తితో—వీ. ఇది 29 ప్రతులలో గల పారము ; వివిధార్థయుక్తి (కొన్నిప్రతులు) ; కథాకథితార్థ— కొ. చొ ; కవితార్థతత్త్వ మొప్పారసి—టీ. 2. తత్త్వమున్నారసి—ఉ.ర ; యుక్తితో—అ ఇ.ఎ ఏ ఓ ఔ క.చ.జ.ట.డ.ప.బ.య.వ.శ.ష. 3. లోతారసి—అ.ఈ.ఎ ఏ.ఐ.ఒ. 4. మేలనా—అ.ఆ.ఈ.ఉ.ఊ ఎ.ఓ.క.బ. 5. అక్షతనాదము—చొ. 6. జగత్ప్రసిద్ధిగన్—ప.ర.

—: భారతకథాప్రస్తావన :—

సం. 1—1—8

27 వ. [1]తత్కథా ప్రారంభం బెట్టి దనిన.

28 సీ. నైమిశారణ్యపుణ్య[1]క్షేత్రమునఁ గులపతి శౌనకుండను పరమ[2]మౌని
బ్రహ్మర్షిగణసముపాసితుండై సర్వలోకహితార్థంబు లోక[3]నుతుఁడు
ద్వాదశవార్షికోత్తమసత్రయాగంబు మొగిఁ జేయుచున్న నమ్మును[4]లకడకు
వచ్చి తా నుగ్రశ్రవసుఁడను సూతుఁడు రౌమహర్షణి సుపౌరాణికుండు
ఆ. పరమభక్తితోడఁ బ్రణమిల్లి యున్న [5]నక్కథకువలన మునినికాయ మెల్ల
వివిధపుణ్యకథలు [6]వినువేడ్క నతనిఁ బూజించి రపరిమితవిశేషవిధుల.

29 వ. అక్కథకుండు వెండియు నమ్ముని[1]సంఘంబునకు నమస్కారంబు చేసి [2]యే ననేక పురాణపుణ్యకథాకథన[3]దక్షుండ వ్యాసశిష్యుండైన రోమహర్షణునకుఁ [4]బుత్త్రుండ నావలన నెక్కథ విన వలతు రనిన నమ్మును లతని కిట్లనిరి.

30 క. [1]ఏయది [2]హృద్య మపూర్వం బేయది యెద్దాని [3]వినిన నెఱుక సమగ్రం
బై యుండు నఘనిబర్హణ మేయది యక్కథయ [4]వినఁగ నిష్టము మాకున్.

27 1. తత్ప్రారంభం — ఆ.ఇ.ఉ.ప.ఐ ఓ క ట.న.య , తత్క్రిక్రమం — వ.

28 1 క్షేత్రమున కులపతి — ఓ. య. 2. మునియు — అ ఇ.ఈ.ఉ.ఊ.ఎ ఏ.ఐ.ఒ.ఓ.సౌ. క.గి జ.ట.డ.త.ద ప.మ.య.ర. 3 హితుడు — ఉ కి.చా.మ. 4 సభకు — అ ఇ.ఈ. ఒ గి.త.మ.ల. 5. యక్కథకు — పీ ; యక్కథిక — పెక్కు తాళపత్ర ప్రతులు. 6. వినవేడ్క — పీ శ.ష.

29 1. నికాయంబునకు — వ; సంతతికి — ఊ. 2. యశేష — ఊ ; యనేక — ఊ.ఐ.జ. ప్రతులలో తప్ప 3. దక్షుండగు — చె ; దక్షుండును వ్యాసశిష్యుండును — చో ; దక్షుండనైన వ్యాస శిష్యుండ — టి. 4. సూనుండ — ఎ.

30 1. అ.ఆ.ఇ.ఈ.ఉ గి. ప్రతులలో తప్ప తక్కిన అన్నింటను — ఎయ్యది, బెయ్యది, బయ్యుండు, మెయ్యది — అని క్రమముగా నాలుగు పాదములందును గలదు. అనేక ప్రతులలో పద్యము యకారాదిగ నున్నది. 'అద్యఃక్రియాసు భూతార్థద్యోతిన మావ్యగం వినా సర్వః' అను చింతామణి సూత్రప్రకారము పదాది 'యె' త్వము నన్నయకు అంగీకారముగా తోఁచినను 'సర్వత్రాఽజ్వత్కార్యం జ్ఞేయం యస్య ద్రుత ప్రకృతికేభ్యః' అను సూత్రముచే పదాది యకారమునకు అజ్వద్భావము విధింపఁబడి యుండుటచేతను అనంతర సంప్రదాయప్రకారము పదాది యకారము అనంగీకార మగుటచేతను, ఇచ్చట పదాదిని 'ఏ' అను రీతిని అచ్చే గ్రహింపఁ బడిన 2. పుణ్య — కు. 3. వలన — ఈ.ఊ.ఏ ఐ.ఒ.క. 4. విన నభీష్టము — ప.

31 వ. అనిన నుగ్రశ్రవసుం [1]డిట్లని మీకు నభిమతంబైన పుణ్యకథఁ జెప్పెద [2]దత్తావధానులరై వినుండని శౌనకాదిమహామునుల [3]కిట్లని చెప్పం[4]దొడంగె కృష్ణద్వైపాయనుండను బ్రహ్మర్షి తొల్లి వేదంబు లేకీభూతంబులై యేర్పడకున్న ఋగ్యజుస్సామా[5]థర్వంబులుగా విభాగించి తనశిష్యులయిన పైల [6]వైశంపాయనసుమంతుజైమినులం బంచి క్రమంబునఁ జతుర్వేదసూత్రంబులఁ జేయించి వేదవ్యాసుండై నిజతపోమహత్త్వంబునం జేసి బ్రహ్మచేత ననుజ్ఞాతుండై యష్టాదశ[7]పురాణంబులును [8]నీతిధర్మ[9]శాస్త్రార్థతత్త్వంబులును జతుర్వేదవేదాంతాభిప్రాయంబులును [10]జతుర్వర్గవర్గానుబంధబంధురకథేతిహాసంబులును [11]జతుర్యుగ [12]మహర్షి [13]రాజవంశచరితంబులును జతుర్వర్ణాశ్రమధర్మక్రమంబులును జతుర్ముఖప్రముఖనిఖిలసురముని[14]గణ[15]పూజితుండైన శ్రీకృష్ణుని మాహాత్మ్యంబును బాండవాదిభారతవీరులమహాగుణంబులును దన విమలజ్ఞానమయంబైన వాగ్దర్పణంబునం [16]దేర్పడి వెలుంగుచుండ.

32 సీ. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని యధ్యాత్మవిదులు వేదాంత మనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని కవివృషభులు మహాకావ్య మనియు
లాక్షణికులు సర్వ[1]లక్ష్యసంగ్రహ మని యైతిహాసికు లితిహాస మనియుఁ
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చయం బని మహిఁ గొనియాడుచుండ.

31 1. డిట్లనియె—ఊ.ప.య. 2. సావధానులై—కు.టో. 3. కుజెప్పం — ఎ.ఏ.ఐ.ఒ.ఔ.క.గి.గి౹.చ.జ.ట.డ.త.బ.ష.ల. 4 దొడంగె నాదియుగంబునందు——ఆ.ఇ.ఈ.ఉ.గి.చ.ట.ద.య.ర.ల.వ.వా.శ.ష. 5. థర్వణంబులు —— ఊ.ఎ.ఏ.ఐ.ఒ.ఔ.చ.జ.డ.త.ప.బ.శ.ష ఇంకను పెక్కు ప్రతులు. 6. వైశంపాయన శుకసుమంతు — ఉ.ఔ.త.న. 7 పురాణధర్మశాస్త్రార్థ—ఉ.ఎ.ఏ.ఐ.ఒ.ఔ.గ.బ.ర.ల.ష. 8. 'నీతి' లేని ప్రతులు — ఓ.క.కూ.కె.చ.జ.డ.త.శ.ష.వీ. 9. శాస్త్రంబులు——ఊ.ఐ.ఒ.ఓ.క.జ.త.బ; శాస్త్రతత్త్వంబులు——ఎ.ఏ.ఔ. 10. జతుర్వర్గ వంశానుకథితబంధుర—చె.చే; జతుర్వర్గ సర్గానుబంధుర—టీ; జతుర్వర్గానుబంధుర——చి.టూ కొన్ని ప్రతులలో నిది లేదు. 11. జతుర్యుగప్రసిద్ధ — ఎ.ఏ.ఔ.క.చ.జ.ట.డ.బ.మ.ర.ల. 12. 'మహా' లేని ప్రతి—ల. 13 రాజవంశానుచరితంబులును - కె. కొ; రాజవంశానుకీ నంబులును— కూ. కం. 14. 'గణ' లేని ప్రతులు——ఉ.ఊ.ఎ.ఏ.ఒ.క.జ.డ.త. 1 కీర్తితుండైన——ఎ.ఏ.ఒ.క.జ.ట.డ.మ.ల.స; సేవితుండయిన——ర. 16. దేర్పడ——ఆ.ఇ.ఈ.ఉ.ఒ.ద.ర.ల.వ.వా.శ.ష.

32 1 లక్షణనిధియని—ఉ.ర.వ; లక్షణంబనియు—ఒ.ఔ.జ.న.ప.వి.శ.ష.

ఆ. వివిధ[2]వేదతత్త్వవేది వేదవ్యాసుఁ డాదిముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు [3]విశ్వజనీనమై పరగుచుండఁ జేసె భారతంబు.

—। పర్వానుక్రమణిక :—
సం. 1—2—34

౩౩ వ. అదియునుం బౌష్యంబు పౌలోమం బాస్తీకం బాదివంశావతారంబు సంభవపర్వంబు జతుగృహదాహంబు హైడింబంబు బకవధ చైత్రరథంబు ద్రౌపదీస్వయంవరంబు వైవాహికంబు విదురాగమనంబు రాజ్యార్ధలాభం బర్జునతీర్థయాత్ర సుభద్రాకల్యాణంబు హరణహారిక ఖాండవదహనంబు మయదర్శనంబు సభాపర్వంబు మంత్రపర్వంబు జరాసంధవధ దిగ్విజయంబు రాజసూయం బర్ఘ్యాభిహరణంబు శిశుపాలవధ ద్యూతం బనుద్యూతం బారణ్యంబు కిమ్మీరవధ కైరాతం బింద్రలోకాభిగమనము ధర్మజతీర్థయాత్ర జటాసురవధ యక్షయుద్ధం బాజగరంబు మార్కండేయోపాఖ్యానంబు సత్యాద్రౌపదీ సంవాదంబు ఘోషయాత్ర ప్రాయోపవేశంబు వ్రీహిద్రోణకాఖ్యానంబు ద్రౌపదీహరణంబు కుండలాహరణం బారణేయంబు వైరాటంబు కీచకవధ గోగ్రహణం బభిమన్యువివాహం బుద్యోగంబు సంజయయానంబు ధృతరాష్ట్రప్రజాగరణంబు సానత్సుజాతంబు యానసంధి భగవద్యానంబు సేనానిర్యాత్ర యులూకదూతాభిగమనంబు సమరథాతిరథసంఖ్యానంబు

౩౨ ౨. తత్త్వవేదవేది— ఎ డ బ మ వ ; ధర్మతత్త్వవేది—ఉ మ. ౩. విశ్వసంజనకమై—కె, విశ్వసంజననమై—కొ.

౩౩ భండార్కరుప్రతి మున్నగు మూలసంస్కృతప్రతులందు పర్వానుక్రమణికలో 'పర్వానుక్రమణీ - పర్వసంగ్రహః' అను రెండును చేర్పఁబడినవి. వీనితో కలిపి మొత్తము శతపర్వము లగుచున్నవి. 'పర్వానుక్రమణీ పూర్వమ్ ద్వితీయః పర్వసంగ్రహః'— చిత్రశాలాప్రతి. పుట 26. ఆదిపర్వము. భండార్కరు ప్రతిలో— మయదర్శనము— ఇంద్రకీలాభిగమనము — శాంతిపర్వము— ఇవి విడిగా పరిగణింపఁబడలేదు. ఇంద్రకీలాభిగమనము కైరాతపర్వమునందు అంతర్భూతమైనది. 'ఈశ్వరార్జునయోర్యుద్ధమ్ — పర్వకైరాత సంజ్ఞితమ్'. మయ దర్శనమును గూర్చి 'తతః ఖాండవదాహాఖ్యం తత్రైవ మయదర్శనమ్' అని యున్నది. శాంతిపర్వమును గూర్చి 'శాంతిపర్వతతో యత్ర రాజధర్మానుకీర్తనమ్'. మూలప్రతులయందు 'ఇంద్రలోకాభిగమనము' అధికముగా నున్నదీ. ఇట్లు- పర్వానుక్రమణీ, పర్వసంగ్రహా, ఇంద్రలోకాభిగమన — పర్వములతోఁ గూడ శతపర్వసంఖ్య నిర్దేశింపఁబడినది.

కర్ణభీష్మవివాదం బంబోపాఖ్యానంబు జంబూఖండ వినిర్మాణంబు భూమి పర్వంబు భీష్మాభిషేకంబు భగవద్గీత భీష్మవధ ద్రోణాభిషేకంబు సంశప్తక వధ యభిమన్యువధ ప్రతిజ్ఞాపర్వంబు జయద్రథవధ ఘటోత్కచవధ ద్రోణ వధ నారాయణాస్త్ర ప్రయోగంబు కర్ణపర్వంబు శల్యపర్వంబు హ్రదప్రవే శంబు గదాయుద్ధంబు సారస్వతంబు సౌప్తికపర్వం బైషీకంబు జలప్రదా నంబు స్త్రీపర్వంబు శ్రాద్ధపర్వంబు రాజ్యాభిషేకంబు చార్వాకనిగ్రహంబు గృహప్రవిభాగంబు శాంతిపర్వంబు రాజధర్మానుకీర్తనం బాపద్ధర్మంబు మోక్షధర్మం బానుశాసనికంబు భీష్మస్వర్గారోహణం బాశ్వమేధికం బనుగీత యాశ్రమవాసంబు పుత్త్రసందర్శనంబు నారదాగమనంబు మౌసలంబు మహాప్రస్థానికంబు స్వర్గారోహణంబు హరివంశంబు భవిష్యత్పర్వంబు నను శతపర్వంబులు గలిగి.

తెలుఁగు తాళపత్త్రప్రతులను, లండనుప్రతిని, కరాలపాటి రంగయ్యగారి ప్రతిని, వావిళ్ళ, ఆనంద మున్నగు ప్రతులను సమీకరించి సంశోధితప్రతియందును శతపర్వములు పరిగణింపనైనవి. 'మయదర్శనము — ఇంద్రకీలాభిగమనము, శాంతిపర్వము' తెనుఁగుప్రతులలో వేరుగా పరిగణితములైనవి. వీనిలో దేని యందును 'ఇంద్రలోకాభిగమనపర్వము' లేకుండుట లోపముగా తోఁచినది. ఈ పర్వము ఊర్వశీశాపవృత్తాంతమునకు ప్రాతిపదిక కాఁదగియున్నది. కావున దానిని మేము గ్రహించినాము ఇంద్రకీలాభిగమనము కైరాతమునందలి భాగమే కాన దానిని విడిగా పరిగణించలేదు. ఇట్లు శతపర్వసంఖ్య నిర్ణయింపనైనది.

భండార్కరు ప్రతిలో మొదట 'అనుక్రమణీపర్వ' 'పర్వసంగ్రహపర్వ' అని రెండధికముగఁ గలవు. కొన్ని తాళపత్త్రప్రతులలో ఉపపర్వములతోబాటు పర్వ సంగ్రహమునందలి యంశములు కూడ పర్వములుగా గణింపఁబడియున్నవి. అట్లు గణింపఁబడిన వానిలో— పంచేంద్రోపాఖ్యానము, ఉలూచి సమాగమము, గాండీవ దివ్యరథాశ్వలాభము, మయభుజంగ మోక్షణము, మందపాలోపాఖ్యా నము, కృష్ణపాంచాలాభిగమనము, సౌంభకాఖ్యానము, నలోపాఖ్యానము, శ్రీరామ చరిత్రము, సావిత్ర్యుపాఖ్యానము— అనునవి ముఖ్యములు.

ద. ప్రతిలో పర్వానుక్రమణికయందు ఒక్కొక్క ప్రధానపర్వమున ఎన్నెన్ని యుపపర్వములు గలవో సంఖ్యలతో విశదముగ చూపఁబడియున్నవి ఈ యుప పర్వముల సంఖ్య నన్నయ పర్వసంగ్రహమును వివరించుచు ఒక్కొక్క ప్రధాన పర్వమున కలవని చెప్పిన యుపపర్వముల సంఖ్యతో సరిపోవుచున్నది.

'ఇంద్రకీలాభిగమన' పర్వమును విడిచి, 'కైరాతము' తర్వాత 'ఇంద్రలోకాభి గమన' పర్వమును ఈప్రతిమాత్రమే సూచించుచున్నది. ఇది సంస్కృత భారతము భం. తో సంవదించుచున్నది. ఇట్లుండుటయే యుచితము.

34 సీ. ఆయురర్థులకు దీర్ఘాయురవాప్తియు నర్థార్థులకు విపులార్థములును
ధర్మార్థులకు నిత్యధర్మసంప్రాప్తియు వినయార్థులకు [1]మహావినయమతియుఁ
బుత్త్రార్థులకు బహుపుత్త్రసమృద్ధియు సంపదర్థుల కిష్టసంపదలును
[2]గావించు నెప్పుడు భావించి వినుచుండు[3]వారికి నిమ్మహాభారతంబు

ఆ. భక్తియుక్తులైన [4]భాగవతులకు శ్రీవల్లభుండు భక్తవత్సలుండు
భవభయంబు లెల్లఁ [5]బాచి యిష్టార్థసంసిద్ధిఁ గరుణతోడఁ జేయు[6]నట్లు.

—: పర్వసంగ్రహము :—

సం. 1—2—71

35 వ. **మఱియుఁ** బౌష్యోదంకమాహాత్మ్యంబును భృగువంశకీర్తనంబును నాగగరుడసంభవంబును సముద్రమథనంబు నుచ్చైశ్శ్రవోజన్మంబును సౌపర్ణోపాఖ్యానంబును [1]నాస్తీకచరితంబును జనమేజయసర్పయాగంబును శ్రీమహాభారతకథాశ్రవణప్రవృత్తియు వ్యాసజన్మంబును దేవదైత్యదానవముని యక్షపక్షిగంధర్వాది నానావిధభూతసంభవంబును దదంశావతారంబును రాజవంశానుకీర్తనంబును యయాతిచరితంబును భారతవంశానుకీర్తనంబును గంగాశంతనుసమాగమంబును వసూత్పత్తియు స్వర్గగమనంబును దదంశసంఘాతంబున గాంగేయజన్మంబును దద్రాజ్యనివర్తనంబును బ్రహ్మ[2]చర్యప్రతిజ్ఞాపరిపాలనంబును సత్యవతీవివాహంబును

34 1 మహావిమలమతియు—చె. 2 'కావించు నెప్పుడు భావించి వినుచుండు' దీనిపై భారతపక్కిలోని చర్చ — "ఈ పద్యము సర్వయతి సీసము— కాని పై పాఠము గ్రహించినచో ఆ నియమము చెడును. కావున ఈ క్రింది సవరణ సూచింపనైనది. 'కావించు నెప్పుడు కామించి వినుచుండు వారల కిమ్మహాభారతంబు'—అభేదయతి" 3. వారలకిమ్మహా—ఊ.పౌ.క.గి.చ.న.మ య.వ.వా.శ ష.శ. 4. భాగ్యవంతులకు—చ.వా.శ.శ. ప్రతులలో తప్ప అన్నిటియందును 5. బాపి—వా, బాచి—అ.ఊ.ఏ.ఒ.క.గ.డ.బ. 6. చుండు — అ ఆ ఇ.ఈ.ఏ.ఐ.ఒ.ఓ.క గ గి చ జ ట.డ.న.బ మ.య.ర.ల.వ.శ.స.వీ; బ్రీతి—ఊ.పౌ.ప.

35 1. ఆస్తీక చరితంబును— వీ.శ.ష మున్నగు ప్రతులు 2. చర్యవ్రతప్రతిజ్ఞా—వీ.శ ష. మున్నగు ప్రతులు.

భండార్కరు ప్రతిలోను, పి. పి యస్ శాస్త్రి ప్రతిలోను పర్వసంగ్రహము చాలవఱకు సమానముగ నున్నది నన్నయ పర్వసంగ్రహమునందు పేర్కొన్న వివరములకంటెను ఈ మూలములందలి వివరములు తక్కువ ఐనను ఆదిపర్వము నందలి ఉపపర్వములు పదునెనిమిది యనియే నన్నయయు చెప్పియున్నాఁడు. తెలుఁగు లిపిలోని సంస్కృతభారతములో (వావిళ్ళప్రతి) పర్వసంగ్రహము నందు శకుంతలోపాఖ్యానము చెప్పఁబడినది. ఇది తక్కినవానిలో లేదు దీనిలో

జిత్రాంగద విచిత్రవీర్య జన్మంబును జిత్రాంగద రాజ్యాభిషేకంబును జిత్రాంగద మరణానంతరంబున భీష్ముండు విచిత్రవీర్యుం గౌరవరాజ్యంబున నభిషిక్తుం జేయుటయు వాని పరోక్షంబునఁ గృష్ణద్వైపాయనమునివలన ధృతరాష్ట్రపాండురాజుల జన్మంబు నాణిమాండవ్యోపాఖ్యానంబును ధర్ముండు మాండవ్య శాపంబున శూద్రయోనియందు విదురుండై పుట్టుటయును ధృతరాష్ట్రపాండురాజుల వివాహంబును బాండవధార్తరాష్ట్రసంభవంబును బాండునిర్యాణంబును గృపద్రోణజన్మకథనంబును గుమారాస్త్రవిద్యాగ్రహణంబును గుమారాస్త్రసందర్శనంబును గర్ణార్జునుల పరస్పరక్రోధంబును ద్రుపదగ్రహణమోక్షణంబును యుధిష్ఠిరు యౌవరాజ్యాభిషిక్తుం జేయుటయు దుర్యోధను దుర్మంత్రంబును వారణావతయాత్రయు జతుగృహదాహంబును విదురోపదిష్టద్వారంబునఁ బాండవాపక్రమణంబును హిడింబాదర్శనంబును హిడింబువధయును ఘటోత్కచసంభవంబును బాండవుల [3]ఏకచక్రపురంబున విప్రగృహంబున నజ్ఞాతచర్యయు బకవధయు ధృష్టద్యుమ్నద్రౌపదీజన్మకథనంబును గృష్ణద్వైపాయన సందర్శనంబును గంగాతీరంబున నంగారపర్ణు నర్జునుండు జయించుటయుఁ దాపత్యవసిష్ఠౌర్వోపాఖ్యానంబును బాండవులు పాంచాలదేశంబునకుం జనుటయు ద్రౌపదీస్వయంవరంబును బంచేంద్రోపాఖ్యానంబును ద్రౌపదీవివాహంబును విదురాగమనంబును గృష్ణసందర్శనంబును రాజ్యార్ధలాభంబును ఖాండవప్రస్థనివాసంబును సుందోపసుందోపాఖ్యానంబును నారదువచనంబున ద్రౌపదియందు సమయక్రియయును నర్జును తీర్థాభిగమనంబును నులూపి

నిచ్చిన శ్లోక సంఖ్య 8884. భం. ప్రతిలోని శ్లోక సంఖ్య 7984. పి.పి.ఎస్. శాస్త్రి ప్రతిలో శ్లోక సంఖ్య 9884 అని చెప్పఁబడినది. నన్నయ చెప్పిన శ్లోకసంఖ్య 9984. ఐ. ప్రతిలో ఆదిపర్వ శ్లోకసంఖ్య 11984 గా నున్నది. యయాతి చరిత్ర భారత వంశానుకీర్తనము గంగాశంతను సమాగమము సత్యవతీ వివాహము చిత్రాంగద విచిత్రవీర్య జన్మము – ఈ ఐదంశములును మూలమున లేవు. అ. ఆ. ఇ. ఈ. ఉ ఊ ఎ. ఏ. ఐ. ఔ. క. ట. డ. ప. బ ప్రతులయందును లేవు.

"పంచానా మేకపత్నీత్వే విమర్శో ద్రుపదస్య చ" — అను మూలమునందలి యంశము ఆ. ఏ. ద ప్రతులలోఁ గలదు.

3. మూలమునందు 'ఏకచక్రాపురము' అని కలదు.

సమాగమంబును జిత్రాంగదయందు బభ్రువాహను జన్మంబును ద్వారకాగమనంబును వాసుదేవానుమతంబున నర్జునుఁడు సుభద్ర వివాహంబగుటయు సుభద్రాహరణంబును హరణహారికయు నభిమన్యుసంభవంబును గాండీవదేవదత్త దివ్యరథాశ్వలాభంబును ఖాండవదహనంబు నగ్నిభయంబు వలన మయభుజంగమోక్షణంబును మందపాలోపాఖ్యానంబును నను వృత్తాంతంబుల నొప్పి తొమ్మిదివేలుందొమ్మన్నూటయెనుబదినాలుగు శ్లోకంబులు గలిగి.

36 క. మదిఁ బౌష్యపర్వమాదిగఁ బదునెనిమిది పర్వములను బర్వ మనఃప్రీ
తి[1]దమగుచు నాదిపర్వం బది వినఁగా నొప్పు భారతాద్యం బగుచున్.

37 వ. మఱియు ధర్మరాజునకు సభాప్రాప్తియుఁ గింకరదర్శనంబును నారదు వలన లోకపాల సభాశ్రవణంబును రాజసూయ మహాధ్వరారంభంబును జరాసంధవధయును గిరివ్రజనిరుద్ధులైన రాజులఁ గృష్ణుండు విడిపించుటయును దిగ్విజయంబును రాజసూయంబు నర్ఘ్యాభిహరణంబును శిశుపాలవధయును రాజసూయవిభూతికి దుఃఖితుండై సభాస్థలితుండై యున్న [1]దుర్యోధనుం జూచి ద్రౌపదీ భీమసేనులు నగుటయును దత్కారణంబున జూదం బాడుటయు నందు శకునికైతవంబున ధర్మరాజపరాజయంబును ద్యూతదుఃఖార్ణవమగ్నులైన పాండవులం బాంచాలి యుద్ధరించుటయును బునర్ద్యూతపరాజితులై పాండవులు వనవాసగతు లగుటయునను వృత్తాంతంబుల నొప్పి [2]నాలుగువేలుఁ మున్నూటపదునొకండు శ్లోకంబులు గలిగి.

అణిమాండవ్యోపాఖ్యానము ధృతరాష్ట్రపాండురాజుల వివాహము కుమారాస్త్రవిద్యాగ్రహణము కర్ణార్జునుల పరస్పర క్రోధము ద్రుపదగ్రహణ మోక్షణము ఈ అంశములు సంస్కృతమూలమునలేవు. అ ఆ ఉ.ఎ.ఏ.క.జ ద.ప.బ. ప్రతులందును లేవు.

36 1. దనరుచు— ఊ

37 1. దుర్యోధనుంజూచి ద్రౌపదీ భీమసేనులు నగుటయు — అను నంశము నన్నయలో కలదు. సంస్కృత మూలమున ద్రౌపది నవ్వినట్లు లేదు. అ ఆ ఇ. బొ. త.ల ప్రతులందును లేదు. 2. భం. ప్రతి 2511 శ్లోకములనియు పి.పి.యస్. ప్రతి 4511 శ్లోకములనియు నీలకంఠ ప్రతి 25:1 శ్లోకములనియు పేర్కొనుచున్నవి.

38 క. పర్వి సభా[1]ప్రభృతిగ నవపర్వములను విస్తరిల్లి పండితచేతో
నిర్వృతిఁ జేయుచు [2]రెండవ పర్వమునా రమ్యమగు సభాపర్వమిలన్.

39 వ. మఱియు మహారణ్యంబునందుఁ గిమ్మీరవధయును గృష్ణపాంచాలాగమ
నంబును [1]సౌభకాఖ్యానంబును యుధిష్ఠిరభీమసేనసంవాదంబును గురూప
దేశంబున నర్జునుండు దివ్యాస్త్రంబులు వడయఁ దపశ్చరణంబు
సేయుటయు నీశ్వరుతోడి యుద్ధంబును లోకపాలసందర్శనంబును
దివ్యాస్త్రలాభంబును స్వర్గగమనంబును నిట బృహదశ్వుండను మహా
మునిం గాంచుటయు యుధిష్ఠిరాదుల పరిదేవనంబును నలోపాఖ్యానంబును
దమయంతీపతివ్రతాస్తుతియు యుధిష్ఠిరాదులకు నర్జునకుశల వార్త
రోమశుండు సెప్పుటయును ధర్మజు తీర్థాభిగమనంబును జటా
సురవధయును బాంచాలీనియుక్తుండై భీముండు సౌగంధికపుష్పాహర
ణార్థంబు గంధమాదనంబునందలి కొలనికిఁ జని యందు మణిమంతుఁడు
మొదలుగాఁగల యక్షరాక్షసులం జంపుటయు నాజగరంబు నగస్త్యో
పాఖ్యానంబును వాతాపిభక్షణంబు నపత్యార్థం బగస్త్యమహాముని లోపా
ముద్ర నభిగమించుటయు శ్యేనకపోతంబులైన యింద్రాగ్నులు శిబి
మాంసంబు గొనుటయు ఋష్యశృంగు చరితంబును బరశురామ చరి
తంబును గార్తవీర్యవధయును మాంధాతృజన్మంబును సౌకన్యాఖ్యా
నంబును భార్గవుండయిన చ్యవనుండు శర్యాతి యజ్ఞంబున నాశ్వినుల
సోమపీథులం జేసి వారిచేత జవ్వనంబు వడయుటయు జంతూపాఖ్యా
నంబును యజ్ఞపుత్త్రుండైన సోమకుండు బహుపుత్త్రార్థంబు యజ్ఞంబు

38 1. ప్రభృతిక—ఎ 2 రెండగు-స.

39 1. సౌంభకాఖ్యానము- కొన్నిప్రతులు పర్వశ్లోక సంఖ్య మూలమున భం. పి. పి
ఎస్. నీలకంఠ ప్రతుల ననుసరించి 11664 నన్నయ ననుసరించి 13664 మూలము
కంటె నధికముగా నన్నయలో కన్పట్టు అంశములు దివ్యాస్త్రలాభము మున్నగు
నవి నీలకంఠుడు అనుసరించిన మూలమునఁగలవు నన్నయభారతమునందు కంటె
నధికాంశములు నీలకంఠ ప్రతిలో గలవు. ద. ప్రతిలో మాత్రము 11664 శ్లోకము
లనియే కలదు. సౌగంధికావృత్తాంతమున మందార పుష్పమని భం. ప్రతిలోను,
పి.పి ఎస్. ప్రతిలోను కలదు. నీలకంఠ ప్రతిలో సౌగంధిక మని యున్నది.
మందార పుష్పమని ఈ ఉ.ఊ ఎ.ఏ.ఖ ఒ.ఓ.క.ట.త న.ప.బ.ర ల ప్రతులలో వాడఁబడి

సేసి పుత్త్రిశతంబును బడయుటయు వంద్యష్టావక్రుల వివాదంబును సముద్రంబును జయించి తిత్తిరియను మహర్షి తనతండ్రిం బడయుటయు దివ్యాస్త్రంబులు వడసి యర్జునుండు హిరణ్యపురనివాసులయిన పౌలోమకాలకేయనివాత కవచాదులం జంపుటయు గంధమాదనంబున కందఱుం * గూడవచ్చుటయు మార్కండేయబహువిధోపాఖ్యానంబును గృష్ణసంవర్శనంబును సత్యాద్రౌపదీసంవాదంబును ఘోషయాత్రయుఁ జిత్రసేనాది గంధర్వులఁ జెక్కండ్ర జయించి దుర్యోధనుని విడిపించుటయు దుర్యోధనుని ప్రాయోపవేశంబును వ్రీహిద్రోణకాఖ్యానంబును గలియుగధర్మంబును వామ్యాశ్వహరణంబును నింద్రద్యుమ్నోపాఖ్యానంబును సరస్వతీగీతయు ధుంధుమారుచరితంబును జయద్రథుఁ డాశ్రమాంతరంబున ద్రౌపది నపహరించుటయు భీముండు వానిం బరిభవించుటయు నుద్దాలకోపాఖ్యానంబును వైన్యోపాఖ్యానంబును శ్రీరామాయణకథయును సావిత్ర్యుపాఖ్యానంబును బాండవులు క్రమ్మఱ ద్వైతవనంబునకు వచ్చుటయుఁ గర్ణుకవచకుండలంబులింద్రుండు గొనుటయు నారణేయోపాఖ్యానంబును యముండు ధర్మజు ననుశాసించుటయు యమువలన వరంబులు వడసి పాండవులు పశ్చిమదిక్కునకుం జనుటయు ననువృత్తాంతంబులనొప్పి పదుమూఁడువేలు నాలునూట యిరువదినాలుగు శ్లోకంబులు గలిగి.

40 క. అరణ్యపర్వమనఁగా నారణ్య[1]ప్రముఖషోడశాంతః[2]పర్వా
ధారమయి సకలసూరిసభా[3]రమ్యంబగు తృతీయ[4]పర్వము వెలయున్.

యున్నది మహారణ్యప్రయాతులగు పాండవులంజూచి పౌరులు నిర్వేదించుటయు, ధౌమ్యోపదేశంబున ధర్మజునకు సూర్యప్రసాదంబుచే నన్నసంభవంబును నట విదుర ప్రవాసంబును, మైత్రేయ శాపోత్సర్గము అను నంశములు సంస్కృతమూలానుసరణముగా ఊ.ప మ ప్రతులలో గలవు.

పౌరానుకంపా ప్రజతో ధర్మరాజస్య ధర్మతః
ధౌమ్యోపదేశాత్ తిగ్మాంశు ప్రసాదా దన్నసంభవః
మైత్రేయశాపోత్సర్గశ్చ విదురస్య ప్రవాసనమ్. ॥

అని పి.పి.ఎస్. ప్రతి. ఇది నన్నయలో లేదు

* సమాగమశ్చ పార్థస్య భ్రాతృభి ర్గంధమాదనే - భం.

40 1. ప్రభృతి—మ. 2 పర్వోద్వారమయి—డ. 3. రంజనమగు—ఈ.ఒ గ.జ.డ. 4. పర్వం బలరున్—ట; పర్వంబునురున్—ఔ గ.స; పర్వంబగుచున్—చె.

41 వ. మఱియు విరాటనగరంబునకుం జనుచుండి తత్సమీపశమీవృక్షంబునఁ బాండవులు తమ యాయుధంబులు నిక్షేపించి తమ్మెవ్వరు నెఱుంగకుండ విరాటుం గొలిచి యునికియు నందు భీముండు సింహబలుం దొట్టి సకల కీచకుల వధించుటయు గోగ్రహణంబునఁ గురుబలంబుల నెల్ల నొక్క రుండ జయించి ధనంజయుండు గోగణంబులఁ గ్రమ్మఱించుటయు విరాటరాజపుత్త్రి యైన యుత్తర నభిమన్యుండు వివాహం బగుటయు నను వృత్తాంతంబుల నొప్పి మూఁడు వేలు నేనూఱు శ్లోకంబులు గలిగి.

42 క. పర్వుచు వైరాటాదిక పర్వచతుష్టయమునను [1]సభారంజనమై
సర్వమనోజ్ఞము [2]నాలగు పర్వమునాఁదగి విరాట[3]పర్వము వెలయుఁ.

43 వ. మఱియు భారత రణోద్యోగులైన పాండవు లుపప్లావ్యంబున విడియుటయు నర్జునదుర్యోధనులు ద్వారకా నగరంబునకుం జని శ్రీకృష్ణునిం గని సహాయత్వంబునకుం బ్రార్థించుటయు నారాయణుండు వారి నాశ్వాసించి నారాయణ గోపాల బలంబుల నిరూపించి వారలం గోరికొం డనుటయు నారాయణ గోపాల బలంబుల దుర్యోధనుండు గోరికొను టయు నారాయణుని నొక్కని నర్జునుండు గోరికొనుటయు ధృతరా ష్ట్రుండు వనుప నుపశమనార్థం బుపప్లావ్యంబున సంజయుండు పాండవుల కడకుం బోవుటయు వాసుదేవ సహితులైన పాండవుల రణప్రారంభంబు విని ధృతరాష్ట్రుండు నిద్రాహారంబులు విడిచి చింతాక్రాంతుం డగు టయు హితవచనుండైన విదురు పల్కులు వినమియు ధృతరాష్ట్రునకు మనస్తాపోపశమనంబుగా సనత్సుజాతుం డధ్యాత్మ కథలు సెప్పుటయు

41 విరాట పర్వశ్లోక సంఖ్య భం. నీలకంఠ ప్రతుల ప్రకారము 2050. పి. పి. ఎస్ ప్రతియందు – 3500. నన్నయ 3500 తాళపత్ర ప్రతులలో శ్లోకసంఖ్య కొన్నింట 7500 అనియు, మఱికొన్నింట 2300 అనియు కలదు.

42 1. సభారమ్యంబై—కౌ.స. 2. నాలవ – పెక్కు ప్రతులు. నాలగు – ఉ.త. 3. పర్వంబొప్పున్ – స; పర్వంబమరున్ – ద స.

43 శ్లోక సంఖ్య – భం. నీలకంఠ – 6698. పి. పి. ఎస్ – 7998 నన్నయ 6998 అర్ధరథులలోనం గలయం దన్నెన్నిన నలిగి కర్ణుండు భీష్ము పది దినంబులు సమర పరాఙ్ముఖుండగుటయు సంక్రందనోపాఖ్యానము – అను నంశములు సంస్కృత

వాసుదేవార్జునుల యత్యంత సాంగత్యం బెఱింగి వచ్చి సంజయుండు సకల రాజసమక్షంబున విస్తరించుటయు సర్వభూతహితుండైన శ్రీకృష్ణుండు పాండవ ధార్తరాష్ట్రులకు సంధి గావింపం దలంచి హాస్తిపురం బునకుం జని యందుఁ గర్ణాది దుష్టశిక్షితుండైన ధుర్యోధను దుర్మంత్రం బెఱింగి విశ్వరూపంబుఁ జూపుటయుఁ గృష్ణుండు కర్ణునిం దన రథం బెక్కించుకొని యుపాయంబున ననునయించి యొడంబఱుప నేరక కర్ణు చేతం బ్రత్యాఖ్యాతుండయి క్రమ్మఱి వచ్చుటయు బలాతిబల సంఖ్యానంబు నెల్లి యుద్ధంబు సేయవలయునని కురుపతి పనుప నులూకుండను దూత పాండవుల పాలికి వచ్చి పరుసంబులు పలుకుటయు సమరథాతిరథసంఖ్యా నంబు నర్ధరథులలోనం గలయం దన్నెన్నిన నలిగి కర్ణుండు భీష్ము పదిదినం బులు సమరపరాఙ్ముఖుండగుటయు రామభీష్ములయుద్ధకీర్తనంబు నంబో పాఖ్యానంబును సంక్రందనోపాఖ్యానంబును శ్వేతాభిషేకంబు నను వృత్తాంతంబుల నొప్పియాఱువేలుం దొమ్మన్నూట తొంబది యెనిమిది శ్లోకంబులు గలిగి.

44 క. విదితంబై యుద్యోగము మొదలుగఁ బదు[1]నొకఁడు పర్వముల నెంతయు[2]నొ ప్పిదమై [3]యేనగు పర్వం బిది నా నుద్యోగ పర్వ మిమ్మగు సభలకు.

45 వ. మఱియు [1]జంబూఖండవినిర్మాణంబు సంజయుండు ధృతరాష్ట్రునకుం జెప్పుటయు భూవిస్తారంబును భీష్మాభిషేకంబును బాండవ మధ్యమ విషా దంబును వాసుదేవుండు మోక్షదర్శన హేతువులం జెప్పి యర్జును మోహ

మూలమున లేవు. శ్వేతాభిషేకము అనునంశము పి. పి. ఎస్. లో కలదు. సంక్రందనోపాఖ్యానము లేనిప్రతులు ఆ.ఇ.ఈ.ఐ.ఒ.త.ద.సు. శ్వేతాభిషేకము లేని ప్రతులు — ఆ.ఇ.ర.

44 1. నొక్క — అ.ఐ.జో.చ.ట.య ల.వి.శ.స.శ; నొండు — ఒ. 2. నింపొదవిన—స. మున్నగు పెక్కుప్రతులలో గలదు. 3. యేనవ—ఇ ఈ.ఐ ఒ.ఓ.క.గి.గి$_1$.చ.ము.య.ర. వ.వా.శ.ష.

45. 1. జంబూషండ—అని తెలుఁగుప్రతు లన్నియు. భూవిస్తారంబును భీష్మాభిషేకంబును అను నంశములు సంస్కృతమూలమున లేవు. గి.గి$_1$.చ.ము.వ. లలో తప్ప తక్కిన ప్రతు లన్నిటియందును పాండవ మధ్యము విషాదంబును అనుటకు బదులు పాండవ

భ్రాంతిఁ జెఱుచుటయు శిఖండిం బురస్కరించుకొని యర్జునుండు భీష్ముని వధియించుటయు నను వృత్తాంతంబుల నొప్పి యైదువేలు నెనమన్నూట యెనుబదినాలుగు శ్లోకంబులు గలిగి.

46 క. జంబూఖండవినిర్మాణం బాదిగ హృదయ[1]రోచనములగు నేప
ర్వంబులను భీష్మపర్వము పంబి వినం బొలుచు షష్ఠపర్వం బగుచున్.

47 వ. మఱియు ద్రోణాభిషేకంబును సంశప్తకు లర్జునుం బాపికొనిపోయి యేకతంబు యుద్ధంబు సేయుటయు నర్జునుచేత సుప్రతీకగజంబు తోడన భగదత్తు చావును ద్రోణకర్ణాదులు పెక్కండ్రు గూడుకొని యధర్మయుద్ధంబున నభిమన్యుం జంపుటయు నర్జును ప్రతిజ్ఞయు నభిమన్యు వధకుం గ్రుద్ధుండై యర్జునుం డేడక్షౌహిణుల బలంబుల నొక్కరుండ చంపి సైంధవుం దునుముటయును దొమ్మిది కోట్లు సంశప్తకుల నర్జునుండు నిశ్శేషంబు సేయుటయు నలంబస శ్రుతాయు జలసంధ [1]సోమదత్త భూరిశ్రవో బాహ్లిక విరాట ద్రుపద ఘటోత్కచ ధార్తరాష్ట్ర నారాయణ గోపాలాది వధయును ద్రోణవధయు నశ్వత్థామ నారాయణాగ్నేయాస్త్ర కీర్తనంబును గృష్ణార్జునుల మాహాత్మ్యంబును ననువృత్తాంతంబుల నొప్పి పదివేలుం దొమ్మన్నూట పందొమ్మిది శ్లోకంబులు గలిగి.

సైన్యవిషాదంబును అని యున్నది. "యత్ర యౌధిష్ఠిరం సైన్యం విషాద మగమత్పరమ్" అని మూలము. కొన్ని తెలుఁగు ప్రతులలో విషాదము అనుటకు మారుగా వివాదము అని యున్నది. మూలమున జంబూ ఖండ అని యున్నది. నన్నయలో జంబూ షండ అని ప్రయుక్తము. నన్నయ యిచ్చిన శ్లోక సంఖ్య 5884. ఇది మూల సంఖ్యతో సరిపడుచున్నది.

46 1. రంజన — ఇ.గి.చ.ద.బ.పీ.శ.స.శ ; తోషణ — జ; మోహన — స; శోభన— ఈ.ఉ.ఎ.గ.ట.ద.ప.మ.ర; శోభనములగు నవపర్వంబులను — చె

47 1. సోమదత్త-ష.స. ప్రతులలో లేదు

సంస్కృత మూలము ననుసరించి శ్లోకసంఖ్య 8909. నన్నయ - 10919. కొన్ని తెలుఁగు ప్రతులలో 9909 అనియు, కొన్నింట 10909 అనియు కలవు. అర్జును ప్రతిజ్ఞ ద్రోణవధ అను నంశములు మూలమున లేవు. కృష్ణార్జున మాహాత్మ్యము అను నంశము నీలకంఠ ప్రతిలోఁ గలదు.

48 క. విన [1]నేడగు పర్వము మేలనఁగా ద్రోణాభిషేక మాదిగఁ గల య
య్యెనిమిది పర్వములను సత్యానుపమమై ద్రోణపర్వ మమరున్ సఫలన్.

49 వ. మఱియుఁ గర్ణాభిషేకంబును గర్ణునకు రథంబు గడప [1]శల్యుం బూన్పు
టయుఁ ద్రిపురదహనోపాఖ్యానంబును కర్ణశల్యుల పరస్పరవివాదంబును
హంసకాకీయోపాఖ్యానంబును యుధిష్ఠిరార్జునుల పరస్పరక్రోధవచ
నంబు లర్జునానునయంబును వృషసేను వధయును దుశ్శాసనుం జంపి
భీముండు తద్వక్షోరక్తం బాస్వాదించుటయు విప్రశాప నిమిత్తంబునఁ
గర్ణు రథచక్రంబు భూమియందుఁ గ్రుంగుటయు నాగాస్త్రభయంబున
నర్జును రథంబు శ్రీకృష్ణుండు భూమియందుఁ జొనుపుటయు నింద్రాది
త్యుల పరస్పరసంవాదంబును గర్ణువధయును నను వృత్తాంతంబుల
నొప్పి నాలుగు వేలుం దొమ్మనూఱు శ్లోకంబులు గలిగి.

50 క. అనుపమబలులగు కర్ణార్జునవీరుల శౌర్యమహిమ [1]శోభిల్లంగా
నెనిమిదియగు పర్వం బిది యనఁ బరగుం గర్ణపర్వ మతిహృద్యంబై.

51 వ. మఱియు భారతవీరు లెల్లఁ బరలోకగతులైన శల్యుండు రణభారంబు
పూనుటయుఁ గురుకుమారవధయును ధర్మజు రోషంబున శల్యు మరణం
బును గురుముఖ్యుల వధయును సహదేవునిచేత సపుత్రకుండైన శకుని

48 1. నేడవు — య; నేడవ — ఇ ఈ.ఉ.ఐ.బ.మ.

49 1. శల్యు పూనుటయు - స. భం. ప్రతిలోను, పి.పి.ఎస్. ప్రతిలోను, శ్లోకసంఖ్య 4900. నీలకంఠ ప్రతిలో 4964. అర్జునాను నయము, దుశ్శాసనుంజంపి ... ఆస్వాదించుట అను నంశములు నీలకంఠప్రతిలోఁ గలవు. వృషసేను వధ విప్రశాపనిమిత్తంబున ... క్రుంగుట నాగాస్త్ర భయంబున ... జొనుపుట - అను నంశములు భం. ప్రతిలో పాఠాంతరములుగ గుర్తింపఁబడినవి.

50 1 శోభిల్లుచుఁ దానెనిమిది యగు మర్వమ మేలనఁగఁ బరఁగుఁ—న ; నెనిమిదవ దైన పర్వం బన బరగుచు గర్ణపర్వ మతిహృద్యంబై - ద.

51 కురు కుమార వధ అను నంశము అ.గి $గి_1$.చ.జ.ప.మ.ల.ప. ప్రతులలో తప్ప తక్కిన తాళపత్ర ప్రతులలో లేదు. సంజయగ్రహణమోక్షణము మూలమున లేదు. సహదేవునిచేత ... శకుని చావు హ్రదప్రవేశము భం. ప్రతిలో

చావును సంజయగ్రహణమోక్షణంబును హ్రదప్రవేశంబును భీమదుర్యోధనుల గదాయుద్ధంబును సరస్వత్యాదిపుణ్యతీర్థకీర్తనంబు ననువృత్తాంతంబుల నొప్పి మూఁడువేలు నిన్నూట యిరువది శ్లోకంబులు గలిగె.

52 ఆ. సభల విస్తరిల్లి శల్యాదికము లైన నాల్గుపర్వముల వినంగఁ జాలి
నవమపర్వ[1]మనఁగ నవ్యార్థరమణీయమగుచు శల్యపర్వ మతిశయిల్లు.

53 వ. మఱియు భీము గదాభిఘాతంబున దుర్యోధనుండు తొడలు విఱిగిపడిన పాండవులు రణం బుపసంహరించి చనిన నాఁటి రాత్రి కృపకృతవర్మాశ్వత్థామలు పాండవశిబిరంబుపయిం జనుటయు నందశ్వత్థామ కోపోద్దీపితుండై తన ప్రతిజ్ఞ దీఱ ధృష్టద్యుమ్నపురోగము లైన సర్వపాంచాలురను బ్రతివింధ్యాదిద్రౌపదేయులను బాండవామాత్యులను సుఖసుప్తులయినవారి వధించుటయు నందు శ్రీకృష్ణప్రసాదంబునఁ బాండవులేవురు సాత్యకియుం దప్పుటయుఁ బుత్త్రభ్రాతృవధదుఃఖితయై పాంచాలి యనశనంబు సంకల్పించుకొనుటయు దద్వచనంబున భీముం డశ్వత్థామ పిఱుందం జనుటయు భీమసేనభయార్తుండయి యశ్వత్థామ యపాండవం బయ్యెడ మని శరమోక్షణంబు సేయుటయు నట్లు గాకుండెడమని శ్రీకృష్ణుండు దానిం బరిహరించుటయు దానిం దునియ నర్జునుండు తన దివ్యబాణంబున నేయుటయు వ్యాసాశ్వత్థామల యన్యోన్య శాపంబులు నశ్వత్థామ శిరోరత్నంబుఁ బాండవులు గొనుటయు నను వృత్తాంతంబుల నొప్పి రెండు వేలు నెనమన్నూట డెబ్బది శ్లోకంబులు గలిగె.

పాఠాంతరములుగఁ గలవు నన్నయ యిచ్చిన శ్లోకసంఖ్య భం. ప్రతితో సరిపడుచున్నది

52 1. మయ్యె ... శయిల్లి — శ.

53 తాళపత్రప్రతులలో శ్లోకసంఖ్య 2870 అనియున్నది. సంస్కృత మూలమున 870 అని యున్నది ద ప్రతిలో మాత్రము ఎనమన్నూట డెబ్బది శ్లోకంబులు అని మూలానుసరణముగ నున్నది. అశ్వత్థామ శిరోరత్నంబును పాండవులు గొనుట అను నంశము నీలకంఠప్రతిలోఁ గలదు. ఈయంశము లేని ప్రతులు — ఆ.ఇ.ఈ. ఉ.ఊ ఎ ఐ.ఒ.ఔ.ట.డ.ద.ప.

54 క. సుతసౌప్తికాది పర్వత్రితయంబునఁ దనరి వసుమతీసురవరస
మ్మతమై సౌప్తికపర్వము ప్రతిభ వినం బొలుచు దశమపర్వం బగుచున్.

55 వ. మఱియు వీరపత్నీవిలాపంబును గాంధారీధృతరాష్ట్రుల కోపప్రసాదంబులును ధర్మజుండు రణనిహతులైన పితృపితామహభ్రాతృపుత్త్రభృత్యామాత్యమాతులాచార్య మిత్త్రాదులం బరీక్షించి యథావిధి సంస్కరింపం దగువారలం బంచుటయు భారతవీరుల కుదకదానంబు సేయుటయుఁ దత్సమయంబునఁ గుంతీదేవి పాండవులకుఁ గర్ణుండు గూఢోత్పన్నుండని యెఱింగించుటయు ధర్మజువిలాపంబును ధర్మజురాజ్యాభిషేకంబును చార్వాకనిగ్రహంబును గృహప్రవిభాగంబును ననువృత్తాంతంబుల నొప్పి వేయునేడునూటడెబ్బదియైదు శ్లోకంబులు గలిగి.

56 క. పర్వుచు స్త్రీపర్వాదికపర్వంబు[1]ల నేనిటం [2]గృపాయుతమై స్త్రీ
పర్వంబు పదునొకండగు పర్వము నా [3]వెలయు సుకవి పండితసభలన్

55 సంస్కృత మూలమున స్త్రీ పర్వము నందలి శ్లోక సంఖ్య 775 ద. ప్రతిలో మూలానుసరణముగ 775 అనియే యున్నది. ధర్మజు విలాపము అను నంశము తరువాత ధర్మజు రాజ్యాభిషేకము, చార్వాక నిగ్రహము, గృహప్రవిభాగము అను మూఁడంశములు స్త్రీ పర్వములో పఠింపఁబడినవి ఇట్లు వీనిని స్త్రీ పర్వాంతర్గతముగ చెప్పినవి — 1. సంస్కృత భారత పర్వానుక్రమణిక. 2. ఈ క్రింది భారత తాళపత్రప్రతులు. అ.ఇ.ఈ.ఉ.ఊ.ఎ.ఐ.ఔ.గి.చ.ట.త.బ.ర.ల.శ.ష. ముద్రిత ప్రతులు. దీనికి భిన్నముగానుండి పై మూఁడు శీర్షికలను శాంతిపర్వభాగములుగా పఠించినవి 1. వా.శ. ముద్రిత ప్రతులు. 2. మాకు లభించినవానిలో మిగిలిన తాళపత్ర ప్రతులు. మూలభారతము పర్వానుక్రమణికలో పై మూఁడంశము లున్నను పర్వసంగ్రహమునందు స్త్రీపర్వమునఁగాని శాంతిపర్వమునఁగాని యివి పఠింపఁబడలేదు తిక్కన సోమయాజి రచనయందు పై మూఁడు శీర్షికలు ధర్మజు రాజ్యాభిషేకము చార్వాకనిగ్రహము గృహప్రవిభాగము — శాంతిపర్వము నందు వర్ణింపఁబడినవి. ''గూఢోత్పన్నస్య చ ప్రోక్తం కర్ణస్య పృథయాత్మనః'' అనుసంశము థం. పి.పి.ఎస్. ప్రతులలో పర్వసంగ్రహమున గలదు. నీలకంఠప్రతిలో నిది స్త్రీ పర్వమున పేర్కొనఁబడినది. ఈ యంశమును పేర్కొన్న ప్రతులు— అ.ఇ.ఈఉ.ఊ.ఎ.ఒ.ఔ. జ.ట.డ.త.ప.బ.

56 1. ల నెనిమిదింట భాసురమై — చూ ; లెనిమిదిటం—ఔ ; పర్వంబుల నెనిమిదిట — అని పెక్కు ప్రతులలో గలదు. 2 కృపాయత — అ.ఇ.ఎ.ప.క.కా కే.గ.చ చి.చౌ.జ.ట.టో.డ.ద బ.శ.ష ; కృపాయిత — వా.వి.శ. ఈ పాఠము మాకు లభించిన తాళపత్ర ప్రతులలో నెచ్చటను కానరాలేదు. కృపాయుత — ఆ.ఈ.ఉ.ఊ.ఋ.ఒ.ఔ.చు.చె.చో.టి. 3 నొప్పు — అ.ప.ఐ.వ.జ; బరగు — ఉ; నెగడు — స; నమరు — ఎ.త; నొనరు — య.

57 వ. మఱియు బంధువర్గంబు నెల్ల వధియించి పరమనిర్వేదనపరుండై కృష్ణువచనంబుల శాంతుండై యున్న ధర్మజునకు శరతల్పగతుండైన భీష్ముండు ధర్మవిదులయిన రాజులకెల్ల హితంబుగా రాజధర్మంబులు నాపద్ధర్మంబులు నేవాని నెఱింగిన సర్వజ్ఞానసంపన్నులగుదు రట్టి మోక్షధర్మంబులుఁ జెప్పుటయు నను వృత్తాంతంబుల నొప్పి పదునాలుగు వేలు నేనూట యిరువదియైదు శ్లోకంబులు గలిగి.

58 క. సకలహితంబై శాంత్యాదిక[1]పర్వచతుష్కమున విదితమై సముబు
ద్ధికిఁ [2]బన్ద్రెండగు పర్వం[3]బ కడుఁ మేలనఁగ శాంతిపర్వము వెలయుఁ.

59 వ. మఱియుఁ బితామహుండగు గాంగేయువలన సర్వధర్మనిశ్చయంబును దానవిధులును నాచారవిధులును ధర్మరాజెఱుంగుటయుఁ బుత్త్రాని శాసనంబును భీష్మస్వర్గారోహణంబు నను వృత్తాంతంబుల నొప్పి పన్ద్రెండు వేల శ్లోకంబులు గలిగి.

60 క. [1]ఒనరుఁ ద్రయోదశపర్వం బనఁగా ననుశాసనాద్యమగు పర్వయుగం
బున మేలై విబుధశ్రేణినుతంబై [2]యానుశాసనికపర్వ మిలఁ.

57 భం. పి.పి. ఎస్ శ్లోక సంఖ్య — 14525. నీలకంఠ ప్రతి శ్లోకసంఖ్య 14732. ధర్మజు రాజ్యాభిషేకంబును అను మాట మూలమున లేదు. కృష్ణ వచనంబుల ... గృహప్రవిభాగంబు—అను భాగము ల ప్రతిలో లేదు.

58 1. పర్వచతుష్టయము: — అ ఓ.ఔ.క గ గి.గి$_1$,చ డ.న.ప.య.ల.వ.వా.శ.ష.శ,పర్వాష్టకమున — కీ; పర్వచతుష్కమున — స. 2. బన్ద్రెండవ — ఇ ఉ.ఎ.ఒ.క.గ.గి.గి$_1$ చ ట.జ.న య ల వ.శ ష.శ; బన్ద్రెండగు పర్వము ప్రకటముగా సభల శాంతి పర్వము వెలయున్—స. 3. ఇచ్చట యతిని అఖండయతిగాఁగాని, ఉభయయతిగాఁగాని సమన్వయించుకొన వలెను

59 పి. పి. ఎస్ శ్లోక సంఖ్య. 12000 భం, శ్లోకసంఖ్య 8700 నీలకంఠ. 8000 పుత్త్ర అను మాట భం. ప్రతిలోని పాఠాంతరమున గలదు.

60 1. ఒనర ,, శాసనిక మిల వెలయున్—ఐ; 2. యానుశాసనిక మది వెలయున్—ఒ.

61 వ. మఱియు నశ్వమేధారంభంబును సంవర్తమరుత్తీయోపాఖ్యానంబును స్వర్ణకోశసంప్రాప్తియు నుత్తరగర్భంబున నశ్వత్థామాస్త్రదగ్ధుండై శ్రీకృష్ణుచేత సంజీవితుండయిన పరీక్షితుని జన్మంబు నర్జును నశ్వానుసరణంబు నెడనెడ రాజులతోడి యుద్ధంబును జిత్రాంగదపుత్త్రుండైన బభ్రువాహనుం డాహవంబున నర్జునుం బరిభవించుటయు నశ్వమేధ మహాయజ్ఞంబునందు నకులోపాఖ్యానంబును ననుగీతయు బ్రాహ్మణగీతయు గురుశిష్యసంవాదంబును నను వృత్తాంతంబుల నొప్పి నాల్గువేలు నన్నూట యిరువది శ్లోకంబులు గలిగి.

62 తే. అభి[1]మతంబగు నశ్వమేధాదికద్విపర్వయుతమై చతుర్దశపర్వ [2]మనఁగ
నాశ్వమేధికపర్వ మత్యంత[3]నిబిడవస్తు [4]విస్తారమై బుధవరుల సభల.

63 వ. మఱియు ధృతరాష్ట్రుండును గాంధారియు రాజ్యంబు విడిచి విదురసంజయసహితంబుగా నాశ్రమవాసంబునకుఁ జనుటయు సకల రాజ్యభారధౌరేయులైన కొడుకుల విడిచి కుంతీదేవి గురుశుశ్రూషాపరయయి వారి పిఱుందన పోవుటయు సమరనిహతులైన పుత్త్రపౌత్త్రుల నెల్ల ధృతరాష్ట్రుండు వ్యాసవరప్రసాదంబునఁ గాంచి విగతశోకుండయి గాంధారీ కుంతీ విదుర సంజయులతోఁ బరమసిద్ధికిం జనుటయుఁ బాండవులు నారదువలన నిఖిలయాదవవ్యసనం బెఱుంగుటయు నను వృత్తాంతంబుల నొప్పి వేయునూటయాఱు శ్లోకంబులు గలిగి.

61 పి. పి. ఎస్. జ.డ. శ్లోకసంఖ్య, 4420. ఖం - నీలకంఠ పెక్కు తెలుఁగు తాళపత్రప్రతులు 3320. అశ్వమేధారంభము అనుగీత - బ్రాహ్మణ గీత గురు శిష్య సంవాదము ఈ యంశములు మూలమున లేవు. ఖం. ప్రతిలోని పాఠాంతరములలోఁ గలవు. ఏ. ప్రతిలో నీయంశములు లేవు.

62 1. నుతంబుగ — అ.ఆ.ఇ.ఓ°; సుతంబుగ — ఋ.ఒ.క.జ.డ.న.య. 2. మగుచు - ఆ.ద.న. 3. వివిధ — ఆ.ఇ.ఈ ఉ.ఊ.ఎ.ఐ.ఓ.ఔ.క.గ.గి.గి$_1$చ.జ. ట. డ. త ప. బ. వా. శ. ష; విమల — ఏ; నిబిడ — ఋ; విభవ — స. 4. విస్తరమగు — ఈ. ఊ.ఎ.ఏ.ఐ.ఔ.క.గి.గి$_1$చ.డ.ప.బ.య.ర.శ.ష.శ.

63 ఖం. శ్లోక సంఖ్య 1506; పి. పి ఎస్. 1906. నీలకంఠ ప్రతి 1111 వ్యాఖ్యలో 1100 అనియున్నది. పాండవులు నారదువలన నిఖిలయాదవవ్యసనం బెఱుంగుట వృష్ణీనాం అనుటకు బదులుగా గురూణాం అను పాఠాంతరమును ఖం. లో కలవు.

64 క. అమితార్థయుక్తితో [1]నాశ్రమవాసాది త్రిపర్వసహితంబయి యా
శ్రమవాసపర్వ మత్యుత్తమ [2]కథలను వెలయుఁ బంచదశపర్వంబై.

65 వ. మఱియు యాదవులెల్ల మదిరాపానపరవశులయి శాపనిమిత్తంబున సముద్రతీరంబునఁ దమలోఁబోరి పొడిచికొని పరలోకగతు లగుటయు దాని నెఱింగి రామకృష్ణాదియాదవవిరహితంబయిన ద్వారవతి కర్జునుం డరిగి విషణ్ణచిత్తుండయి వసుదేవాది యాదవులనెల్ల సంస్కరించి యాదవకళత్రంబుల నెల్లఁ దోడ్కొని వచ్చుచో గాండీవదివ్యబాణంబుల శక్తి దఱిఁగిన వనచరభయంబువలనఁ దత్కళత్రంబుల రక్షింపనోపమియు నర్జునుండు ధర్మరాజుకడకు వచ్చి వ్యాసవాక్యప్రబోధితుండై సన్న్యసించుటయు నను వృత్తాంతంబుల నొప్పి మున్నూఱు శ్లోకంబులు గలిగి పదియాఱవ పర్వంబై మౌసలపర్వంబునాఁ బరగె మఱియుఁ బరీక్షిద్రాజ్యాభిషేకంబును రాజ్యపరిత్యాగము సేసి పాండవులేవురు ద్రౌపదీసహితులై పరమసిద్ధికిం జనుటయునను వృత్తాంతంబుల నొప్పి నూటయిరువది శ్లోకంబులు గలిగి పదియేడవ పర్వంబై మహాప్రస్థానికంబునాఁ బరగె.

64 1 నాశ్రమవాసాదిక త్రిపర్వసంయుతమై — మ; ఈ పాఠము ననుసరించి త్రిపర్వను తేల్చి పలుకవలెను. 2 సభలను — అ.ఈ ఐ.పొ.క.గ.జ.డ.ప ర.వ.

65 · మౌసల పర్వ శ్లోకసంఖ్య. భం. పి. పి. ఎస్. 300; నీలకంఠ - 320; మహాప్రస్థానిక పర్వశ్లోక సంఖ్య — భం. పి ఎ. ఎస్. 120; నీలకంఠ వ్యాఖ్య — 123. పరీక్షిద్రాజ్యాభిషేకము మూలమున లేదు. తెలుఁగున చ ప్రతిలో మాత్రమే కలదు. స్వర్గారోహణపర్వ శ్లోకసంఖ్య - భం. పి. పి. ఎస్. 200, నీలకంఠ 209. కర్ణు నరక ప్రాప్తియుఁ దన్మోక్షణంబును, స్వర్గంబున భారతవీరుల సంగమంబును, గర్మ పరిపాకోప భోగంబు ననెడి — నన్నయ పేర్కొన్న యంశములు భం. ఎ. పి ఎస్. ప్రతులలో లేవు. భం. ప్రతిలోని పాఠాంతరములలోఁ గలవు. మూలమునందు పేర్కొన్న, ఖిలపర్వములగు హరివంశ భవిష్యత్పర్వముల ప్రశంస నన్నయలో లేదు. తెలుఁగు ఎ. ప్రతిమాత్రము భవిష్యత్పర్వమును బేర్కొన్నది. ఈ వచనము తరువాత కం. ప్రతిలో ఈ పద్య మున్నది.

క. ఇమ్మగు నష్టాదశపర్వమ్ముల గల గ్రంథ సంఖ్య వర్ణింప సహా
స్రమ్ములు తొంబది తొమ్మిదియుం బదునేబదియు నారునేడును నయ్యెన్.

ఈ పద్యము ఉత్తరార్ధము టీ. ప్రతిలో నిట్లున్నది.

మఱియుఁ గర్ణు నరకప్రాప్తియుఁ దన్మోక్షణంబును స్వర్గంబున భారతవీరుల సంగమంబును గర్మపరిపాకోపభోగంబునను వృత్తాంతంబుల నొప్పి యిన్నూఱు శ్లోకంబులు గలిగి పదునెనిమిదవ పర్వంబై స్వర్గారోహణంబునాఁ బరగె నిట్లష్టాదశపర్వంబులు గలిగి.

-: భారత సంహితా నిర్మాణ ప్రశంస :-

సం. 1—1—63

66 మ. అమితాఖ్యానక శాఖలం[1]బొలిచి [2]వేదార్థామలచ్ఛాయమై
[3]సుమహద్వర్గ చతుష్కపుష్పవితతిన్ శోభిల్లి కృష్ణార్జునో
త్తమ నానాగుణ కీర్త[4]నార్థఫలమై ద్వైపాయనోద్యాన జా
తమహాభారతపారిజాత [5]మమరున్ ధాత్రీసురప్రార్థ్యమై.

67 వ. ఇట్టి మహాభారతంబు ననేకవిధ పదార్థ ప్రపంచ సంచితంబు నుపపర్వ మహాపర్వోప శోభితంబు నుపద్వీప మహాద్వీప సంభృతంబయిన భువనం బజుండు నిర్మించినట్లు కృష్ణద్వైపాయనుండు నిఖిలలోకహితార్థంబు [1]దత్తావధానుండై సంవత్సరత్రయంబు [2]నిర్మించి దాని దేవలోకంబునందు వక్కాణింప నారదుం బనిచెఁ బితృలోకంబున వక్కాణింప నసితుండైన దేవలుం బనిచె గరుడగంధర్వ యక్షరాక్షస లోకంబులందు వక్కాణింప [3]శుకుం బనిచె [4]నాగలోకంబునందు వక్కాణింప సుమంతుం బనిచె మనుష్యలోకంబున [5]జనమేజయునకు వక్కాణింప వైశంపాయనునిం బనిచె నేనా వైశంపాయనమహామునివలన విని వచ్చితిఁ దొల్లి కృతత్రేతాద్వాపాన సమయంబుల దేవాసుర రామరావణ యుద్ధంబులునుం బోలె ద్వాపరాంతంబునం బాండవధార్తరాష్ట్రులకు మహాఘోరయుద్ధం బయ్యె నందు.

ప్రమ్ములు తొంభై త్ర్మిది
యిమ్మె దశశతము మీద నేనును నయ్యెన్.

66 1. పొదివి — బ; గలిగి — న.స. 2. వేదాంతామల — ఉ. 3. సుమహద్వర్గ — అని పెక్కు తాళపత్ర ప్రతులు, ఆ.ప.భా.సం. ప్రతులును. సుమహాపర్గ—వా. 4. నీయ— అ.ఉ; నార్థ — అ.ఉ.కే.ఢ[6].ర. తప్ప మిగిలిన ప్రతులు; నార్త — గి; నాద్య - టొ; నార్థి - కే 5. మెసగున్ — అ. ఇ. ఊ. ఎ. ఏ. ఐ. ఔ. గ. గి. జ. డ. వ. ర; మెసగున్ ధాత్రిన్ సురప్రార్థ్యమై - కి.

67 1. దత్తావసదనుండై - స. 2. నిర్మించినదాని- ఈ.ఉ.ఊ.ఋ.ఐ.ఓ.ఔ.క.జ.ద.వ.బ మ.ర.ల. 3. శకునింబనిచె-స. మూలమునందిట్టి పేరు ఈ సందర్భమునఁ గనఁబడదు. 'గంధర్వయక్షరక్షాంసి శ్రావయామాస వైశుకః.' 4. ఈ వాక్యము పెక్కు వ్రాఁత ప్రతులలోను మూలమునను లేదు. 5. 'జనమేజయునకు' — లేని ప్రతులు — ఎ.ఐ.గ.ద.వ.బ.మ.

68 తరలము. [1]పదిదినంబులు భీష్ముఁ డాహవభారకుండు గురుండు పం
[2]చదివసంబులు కర్ణుఁడున్ దివసద్వయంబు దినార్ధమం
దుదిత[3]తేజుఁడు శల్యుఁ [4]డత్యధికోగ్ర వీరగదారణం
బది దినార్ధముగాఁగ నిల్చు మహాభయంకర[5]వృత్తితోన్.

69 శా. ఏ[1]డక్షౌహిణు లెన్నఁ బాండవబలం బేకాదశాక్షౌహిణుల్
[2]రూఢిం గౌరవసైన్య మీ యుభయమున్ రోషాహతాన్యోన్యమై
యీడంబోవక వీఁక[3]మైఁ బొడువఁగా [4]నేపారు ఘోరాజి న
ల్లాడెన్ ధాత్రి శమంతపంచకమునం దష్టాదశాహంబులున్.

70 వ. ఇట్టి మహాభారతంబు [1]కృష్ణద్వైపాయనమహాముని విరచితం[2]బై ప్రవర్తిల్లుచుండు.

71 సీ. ఇమ్మహాభారతం బిమ్ములఁ బాయక విహితావధానులై వినుచునుండు
వారికి విపులధర్మారంభసంసిద్ధి యగుఁ బరమార్థం[1]బ యశ్రమమున
వేదముల్ నాలుగు నాదిపురాణముల్ పదునెనిమిదియుఁ [2]దత్ప్రమితధర్మ
శాస్త్రంబులును మోక్షశాస్త్ర తత్త్వంబులు నెఱిఁగిన ఫలమగు నెల్లప్రొద్దు

ఆ. దానములను బహువిధక్రతుహుతజపబ్రహ్మచర్యములను బడయఁబడిన
పుణ్య[3]ఫలముఁ బడయఁబోలు నశేషపాపక్షయంబు నగు శుభంబుఁ [4]బెరుఁగు.

68 1. టో. ప్రతిలో 68, 69 పద్యములు లేవు. 2 చదినముల్ మరి—స 3. శౌర్యుడు-అ.ఆ 4. డట్లు సుయోధనోగ్రగదా—డ.ద 5. శీలతోన్-ఊ.బౌ.న.వ ఈ పద్యము తరువాత పదిదినములై దుప్రొద్దులు బదపడి రెన్నాళ్ళు నొక్క పగలున్ రేయున్

[1]మదమున రణమొనరించిరి నదిసుతగురుకర్ణశల్యనాగపురీశుల్.

అను కందపద్యము చ. ప్రతిలో తప్ప తక్కిన ప్రాఁత ప్రతులలో లేదు ఇది వేములవాడ భీమకవి భారతములోనిదని యొక ప్రతిలోనున్నట్లు స చెప్పుచున్నది. ఇది యథర్వణ భారతములోనిదని తి. లో నున్నది. పూర్వ తరలమే యీ యర్థము ను చెప్పుచున్నది. కాన నిది ప్రక్షిప్తమై యుండునని పలువురు భావించిరి. తిమ్మకవి సర్వ. సా సం. [231] లో 'మదమున రణ మొనరించిరి' అనుటకు 'కదనంబు జేసి మడిసిరి' అని పాఠాంతరము.

69 1 'అక్షోహిణి' యను రూపము పెక్కు ప్రాఁతప్రతులందును,తి.మ.ర.ల.శ. లందును కలదు. 2. రూడిన్—తి.వీ.శ; కూడన్ ... కోపాహత—అ.ఆ.న; కూడన్ ... క్రోధాహత — చో. 3. తో — పెక్కు ప్రతులు. 4. నేపారె — అ.ఈ.బౌ; నేపార — ఒ.ప.

70 1. కృష్ణద్వైపాయన — లేని ప్రతులు — న.మ. 2. బై, తేజరిల్లి- మ.ర.

71 1 బు నశ్రమమున — గి.$గి_1$ చ.బ.మ.వ.శ అను వీనిలో తప్ప తక్కినవానిలో నీ పాఠము కలదు. 2. దత్ప్రణుత — ఆ.ఊ.ద; దత్ప్రథిత — మ. 3 చయము- అ ఈ.ఊ.బు.ఎ.ప.ఒ.ద. 4. గలుగు — ద.వ.స.

72 ఉ. సాత్యవతేయవిష్ణుపదసంభవమై విబుధేశ్వరాబ్ధిసం
గత్యుపశోభితంబయి [1]జగద్విదితంబగు భారతీయ భా
రత్యమరాపగౌఘము నిరంతర [2]సంతత పుణ్యసంపదు
న్నత్యభివృద్ధి సేయు విని నంగొనియాడిన నెల్లవారికిన్.

73 వ. అనిన విని శౌనకాది మహామునులు శ్రీ మహాభారతకథాశ్రవణ[1]కుతూహల
పరులయి య[2]క్కథకున కిట్లనిరి.

-: శమంతపంచకాక్షౌహిణీ సంఖ్యాకథనము :-

సం. 1—2—1

74 మ. అనఘా [1]మున్ను శమంతపంచకము నయ్యక్షౌహిణీసంఖ్యయున్
వినఁగా మా కెఱిఁగించి భారతకథావిఖ్యాతికిం గారణం
బును దద్భారతవిస్తరోక్తివిభవంబుం బాండవాడంబరం
బును భీష్మాదికురుప్రవీరచరితంబుం జెప్పు ముద్యన్మతిన్.

75 క. అనిన విని రోమహర్షణతనయుం డమ్మునుల కతిముదంబున వినయా
వనతుఁడయి గురులఁ దన హృద్వనజంబున నిలిపి కొలిచి వాగ్గణపతులన్.

76 ఉ. [1]ఇంబుగ సర్వలోకజను లెవ్వని యేని ముఖామృతాంశుబిం
బంబున నుద్భవంబయిన భారతవాగమృతంబు కర్ణరం
ధ్రంబను నంజలిం దవిలి త్రావుదు రట్టి [2]మునీంద్రలోకవం
ద్యుం బరముం బరాశరసుతుం బ్రణమిల్లి కరంబు భక్తితోన్.

77 వ. అమ్మును లడిగిన [1]కథ యథాక్రమంబున [2]సవిస్తరంబుగాఁ జెప్పందొడంగె.

72 1. జగద్వినుతం – క. 2. నిర్మల – మ.

73 1. 'కుతూహల' లేని ప్రతులు - ఓ.చ పి.శ. 2. క్కథికునకు – పెక్కు ప్రతులు.

74 1. నీవు – న

76 1. ఇమ్ముల – ఇ.ఎ.ప ఓ ప గణ ; ఇమ్ముగ – చి.చు. టు.టం; ఇమ్ముగ-బింబమ్మున-
రంధ్రమ్మను - వంద్యమ్ముని - వా; ఇంబుగ – అ.ఔ.ద.ర.పి.స నూ శ. 2.
మునీంద్రు- కు కే కొ.చే.

77 1. కథాసూత్రంబు విస్తరించి – ఆ ఊ, కథాక్రమంబు విస్తరించి - అ ఇ ఏ.ఐ.ఓ.త.
వ య. 2. విస్తరించి – అ.ఆ.ఇ ఈ ఊ ఎ.ఏ.ఐ.ఒ.ఓ.త.వ మ.య.

78 శా. త్రేతాద్వాపరసంధి నుద్ధత మదాంధీభూత[1] విద్వేషిక్ష్
మాతోగ్రశ్వసనుండు రాముఁ డలుకన్ ముయ్యేడుమాఱుల్ రణ
ప్రీతిన్ వైరిధరాతలేశ్వరులఁ జంపెం బల్విరన్ ధీర్ఘని
ర్ఘాతక్రూరకుఠారలూననిఖిలక్షత్త్రోరుకాంతారుఁడై.

79 వ. అప్పరశురాముండు నిజనిశితకుఠారధారావిదళిత సకలక్షత్త్ర[1]రుధిరాపూర్ణంబులుగా నేను మడుంగులు గావించి తద్రుధిరజలంబులఁ బితృతర్పణంబు సేసి [2]తత్పితృగణప్రార్థన నుపశమితక్రోధుం డయ్యె దానన చేసి తత్సమీపప్రదేశంబు శమంతపంచకంబునాఁ బరఁగె మఱి యక్షౌహిణీ సంఖ్య వినుండు.

80 సీ. వరరథ మొక్కండు వారణ మొక్కండు తురగముల్ మూఁడు[1] కాల్వురును నేవు
రను సంఖ్యగలయది యగుఁ [2]బత్తి యది [3]త్రిగుణంబైన సేనాముఖంబు దీని
త్రిగుణంబు గుల్మంబు దీని [4]ముమ్మడుఁగగు గణము తద్గణము త్రిగుణితమైన
వాహినియగు దాని వడి మూఁట గుణియింపఁ బృతననాఁ బరగుఁ దత్పృతన
మూఁట

ఆ. గుణితమైనఁ జమువగుఁ మఱి దాని ముమ్మడుఁ గనీకినీసమాఖ్య నొనరు
నదియుఁబదిమడుంగులైన నక్షౌహిణి [5]యగా నిరంతర [6]ప్రమాను సంఖ్య

78 1. విద్విష్ట — అ.ఆ.ఇ.ఈ.ఉ.ఋ.ఎ ఏ ఐ ఓ.ఔ.జ.త.ద.న.ప.య ర.

79 1. రుధిరౌఘపరి — ర; రుధిరాధారా—స; రుధిరోద్ధారా — న. 2. సంతర్పితపితృ—ఆ.ద.న; తర్పితపితృ — ఇ ఊ ఋ.ఎ.ఒ ఓ గ.జ.త.ర.

80 1. కాల్పురుషులేవురు—ఋ ఔ.మ.య 2. పఙ్క్తి — కీ టు; పంక్తి — కు చి.టం.వీ; బంతి—చే.చో. 3. త్రిగుణింప — స. 4. ముమ్మడియగు — ఉ.ఋ ఓ క. 5. యనగ నొప్పు తత్సమాజ సంఖ్య — టం. 6. క్రమానుసంఖ్య — ఉ.స. 'ప్రమాణ' అను పాఠము కొన్ని ప్రతులలోను, ప్రాచీన ముద్రితప్రతులలోను కలదు అది ప్రాసయతి యగును. 'ప' ప్రతిలో నీక్రింది పద్య మధికముగా నున్నది.

క. అరదము లంబర ముని వసు ధరణీకర సంఖ్య సమము తత్త్రిగుణంబున్
శరగుణితంబును గుంజర హరివీర ప్రముఖు లొక్క యక్షోహిణికిన్.

81 వ. ఇరువదియొక్కవేయు నెనమన్నూటడెబ్బది రథంబులు నన్ని యేనుంగులు నఱువదేనువేలు నాఱునూటపది గుఱ్ఱంబులు లక్షయుం దొమ్మిదివేలున్ మున్నూటయేఁబండ్రు వీరభటులును గలయది యొక్క యక్షౌహిణి యయ్యె నట్టి యక్షౌహిణులు పదునెనిమిదింట సన్నద్ధులై కురుపాండవులు యుద్ధంబుసేయుటం జేసి యా శమంతపంచకంబు కురుక్షేత్రంబునాఁ బరగె నట్టి కురుక్షేత్రంబు నందు.

82 చ. ప్రతిహతశత్రువిక్రముఁడు పాండవవంశవివర్ధనుండు సు
వ్రతుఁడు పరీక్షిదాత్మజుఁ [1]డవద్యవిదూరుఁ డుదార కీర్తి ని
ర్మిత వివిధాధ్వరుండు జనమేజయుఁడన్ జనపాలుఁ డుత్తమ
స్తుతమతి దీర్ఘసత్త్రి మజితుం డొనరించె శుభాభి[2]కాంక్షియై.

—: సరమ వృత్తాంతము — జనమేజయుని పురోహిత వరణము :—

సం. 1-3-1

83 వ. [1]ఆప్రదేశంబునకు సరమయను దేవశుని కొడుకు సారమేయుండను [2]కుర్కుర కుమారుండు క్రీడార్థంబు వచ్చి క్రుమ్మరుచున్న నలిగి జనమేజయు తమ్ములు [3]శ్రుతసేనుండును భీమసేనుండును నుగ్రసేనుండును నను వార లాసారమేయు నడిచిన నది యఱచుచుం [4]బఱతెంచి [5]తనతల్లికిం జెప్పిన నాసరమయు నతికోపా[6]న్వితయై జనమేజయు[7]నొద్దకు వచ్చి యిట్లనియె.

84 క. క్షితినాథ కడు [1]నకరుణాన్వితులై నీతమ్ము లతి వివేక[2]విదూరుల్
మతి దలఁపక నా పుత్త్రికు నతిబాలకు [3]ననపరాధు నడిచిరి పెలుచన్.

82 1. డవంద్యు — అ.ఊ.ఋ.ఎ.ఏ.జ.డ.ద.న.బ.ర. 2. లాషియై — ఆ.ఋ.ఏ.ఔ.ఙ.డ; కాంక్షుడై — ఉ.త.వ.

83 1. తత్ప్రదేశంబునకు — కొ; అట్టియవసరంబునకు — స. 2. కుక్కురయను రూపము కొన్నింటఁ గలదు. 3. శ్రుతసేన, ఉగ్రసేన, భీమసేన, అనునది మూలమునందలి క్రమము. 4. బరచి-కొ. 5. తమ—కొన్ని ప్రతులు. 6. న్వితచిత్తయై — కె.ల. 7. పాలికి — ఈ.ఋ.ఐ.ఒ.ఔ.కూ.గ.ఢ.న.య; కడకు — కె.

84 1. నధర్మాన్వితులై — ఔ.క.గ్.జ.ట.బ.శ.ష. 2. విహీనుల్ — త. 3. ననపరాధి — ఆ.ఊ.ఎ.ఫ.ఐ.న.వ.

85 క. [1]తగునిది తగదని [2]యెదలోఁ వగవక సాధులకుఁ బెద[3]వారల కెగ్గుల్
మొగిఁ జేయు దుర్వినీతుల కగు[4]ననిమిత్తాగమంబులయిన భయంబుల్.

86 వ. అని పరమ[1]యదృశ్యయైన నతివిస్మితుండై జనమేజయుండు కొన్ని దినంబులకు దీర్ఘసత్త్రంబు సమాప్తంబుసేసి హస్తిపురంబునకుం జని యందు సుఖంబుండి యొక్కనాఁడు దేవశునీవచన ప్రతీకారార్థంబు శాంతిక పౌష్టికక్రియలు నిర్వర్తింప ననురూప పురోహితు నన్వేషించుచు ననేక [2]మునిగణాశ్రమంబులకుం జని యొక్క [3]మునిపల్లెం గని యందు శ్రుతశ్రవసుండను మహామునిం గని నమస్కరించి యిట్లనియె.

87 క. కరుణించి యిండు నాకుం [1]బురోహితుఁడు గాఁగ మీ[2]సుపుత్త్రుఁ బవిత్రుం
బరమతపోనైష్ఠికు భాసురయమనియ[3]మాభిరాము సోమశ్రవసున్.

88 వ. అని యడిగి [1]వాని యనుమతంబున సోమశ్రవసుం దనకుం బురోహితుం [2]గావించుకొని వాని నభీష్టసత్కారంబుల సంతుష్టునిం జేసి తదుపదేశంబున.

89 ఉ. ఆయతకీర్తితో వివిధయాగము[1]లన్ సురధాసుణీసురా
మ్నాయము [2]నాహితాహుతి సమంచితదక్షిణ లిచ్చి తన్పుచుం
జేయుచునుండె రాజ్యము విశిష్టజనస్తుత[3]వర్ధమానల
క్ష్మీయుతుఁ డుత్తముండు జనమేజయుఁ డాదినరేంద్రమార్గుఁడై.

85 1. తగునిది తగవిది యెడలో — కొన్ని ప్రతులు. 2 మనమున — ఆ ఇ ఉ ఎ ఒ ఔ. త.మ; మదిలో — కి. 3 వారికి నెగ్గుల్ — కొన్ని ప్రతులు. 4. ననిమిత్తాగతంబు — అ ఆ.ఇ ఈ ఐ.ఓ.ఔ గ.త.ద.ప.శ; ననిమిత్తంబులైన కష్టచయంబుల్ — చు చే. ప్రతిలో నీ పద్యమిట్లున్నది

క. తగునిది తగవిది యని యెడ వగవక సాధులకు పెద్దవారికి నెగుల్
మొగి జేయు దుర్వినీతుల బగి నుండగ వచ్చు ఘోరపాపభయంబుల్

86 1 యదృశ్యుండైన — ఆ.ఇ.ఉ ఋ ఎ ప ఐ.ఓ ఔ.క.గ ట.డ.త.ద ప.బ 2. మునిజనాశ్రమంబు — కొ. 3. మునిపల్లియం గని — కె

87 1 బురోహితుని — అ.ఇ ఎ ఐ.ఒ.ఓ ఔ క చ ట ద.ప బ వా శ.ష సం శ ; బురోహితుడు గాగ — అ.ఉ ఋ.ప.గ.ద.స శ. 2 సుపుత్త్రుని బాత్రున్ — బ లి మాదినియతు — మ

88 1. వారి యనుగ్రహంబు వడసి — కె. 2. గాబడసి — ఈ.ఋ ప ఒ గ.డ న.స

89 1. తొప్పగజేసి భూసురా — య. 2. లన్ హితాహుతి — పు; నాహుతాహుతి — ట.వి. 3. ధర్మమూర్తి — బ

90 వ. ఇట్లనవరత శాంతికపౌష్టికక్రియలు నిర్వర్తించుచు [1]గురుదేవ మహీదేవ
తర్పణాభిరతుండై యుండునంత.

—: ఉదంకుండు పౌష్యమహాదేవి కుండలంబులం దేఁబోవుట :—

సం. 1—3—86

91 క. పంకజభవసన్నిభుఁ డఘపంకక్షాళనమహాతపస్సలిలుఁ డనా
తంకమతి పైలశిష్యుఁ [1]డుదంకుండను మునివరుండు [2]దద్దయు భక్తిన్.

92 క. గురుకులమునందు గురులకుఁ బరిచర్య [1]లొనర్చి తా నపరిమితనిష్ఠా
పరుఁడై జ్ఞానము వడసెను గురుదయ నణిమాదికాష్టగుణములతోడన్.

93 వ. అయ్యుదంకుండు గురుహితకార్యధురంధరుండ[1]యి గురుపత్నీనియో
గంబునం బౌష్యుండ[2]నురాజుదేవి కుండలంబులం బ్రతిగ్రహించి తేరంబోని
వనంబులో నొక్కరుఁడ చనువాఁ డెదుర నొక్క మహోక్షంబు నెక్కి [3]చను
దెంచు[1]వాని నొక్క దివ్యపురుషుం గని వాని[5]పన్నిన వృషభగోమయ
భక్షణంబు సేసి య[6]మ్మహాత్ము ననుగ్రహంబు వడసి యతిత్వరితగతిం జని
పౌష్యమహారాజుం గాంచి దీవించి గృహీతసత్కారుండై యి ట్లనియె.

94 తే. ఏను గుర్వర్థ మర్థినై మాన[1]వేశ కడఁగి వచ్చితి నిపుడు నీకడకు వేడ్క
దండితారాతి నీదేవికుండలమ్ము లిమ్ము నా[2]పూన్కి యిది సఫలమ్ము గాఁగ.

90 1. గురుమునిదేవ — కొన్ని ప్రతులు.

91 1 ఉతంకుడు - కా పి. 2. దద్దయుబ్రీతిన్ — ఇ.గ్ర$_1$.చ.త.ప.శ ల.

92 1. లొనర్చిమున్నపరిమిత — అ.వ; లొనర్చుచు న్నపరిమిత — ఈ.ఎ.ట.మ; యొనర్చు
చును నపరిమిత — ఒ య.స.

93 1. యి, యొక్కనాడు — ఆ.ఉ.ఐ ఒ.గ.జ డ.ద.న.బ 2. ను మహారాజు— ఆ.ఈ.
ఉ.ఊ.ఎ.ఓ క.గ.జ.ట.డ.మ.ర.ల; ను రాజు దేవిక్షత్రియ — కి. 3. వచ్చువాని —
ఇ.ల. 4. వాని నొక్క పురుషు మహాతేజస్విం గని అతని పంచిన — కూ. 5.
పనిచిన — అ.గ.న; పంపున - ఆ.ప. 6. మహాత్మునను్జ్ఞ వడసి — కూ.

94 1. వేంద్ర — అ.ఊ.ఔ.జ.ట.ఢ.ద. 2. పూనికిది — జ.ద.బ.బ్రౌ.

95 వ. అనినం బౌష్యుం డిట్టి మహాత్మున కీఁ [2]గాంచితిఁ గృతార్థుండ నైతి [3]నని [4]సంతసిల్లి యుదంకున కిట్లనియె నయ్యా మదీయధర్మపత్ని యక్కుండలంబులు [5]దొడిగి యున్నయది మద్వచనంబున [6]వాని నిప్పించు[7]కొమ్మనిన నుదంకుం డంతఃపురమునకుఁ జని పౌష్యమహాదేవిం గానక [8]క్రమ్మఱి పౌష్యుపాలికి వచ్చి నీదేవి [9]నందులం[10]గాన నీవ యక్కుండలంబులు దెప్పించి యిమ్మని[11]నఁ బౌష్యుం డిట్లనియె.

96 క. భూవినుత నిన్నుఁ ద్రిభువనపావను నశుచివని యెట్లు పలుకఁగ నగు న ద్దేవి [1]పవిత్ర పతివ్రత గావున నశుచులకుఁ [2]గానఁగా దనవద్యా !

97 వ. అనిన విని యుదంకుం డప్పుడు దలంచి యావృషభగోమయ[1]భక్షణానంతరంబున [2]నాచమింపమినైన నా యశుచిభావంబునఁ [3]గాకేమి యప్పరమపతివ్రత మదీయదృష్టిగోచర [4]గాకున్న దయ్యెనని పూర్వాభిముఖుండయి శుద్ధోదకంబులం బ్రక్షాళిత పాణిపాదవదనుండయి యాచమిం[5]చి పౌష్యానుమతంబున నద్దేవి [6]యొద్దకుం [7]జనిన [8]నదియును నమ్మహామునికి నమస్కరించి కుండలమ్ము లిచ్చి యిట్లనియె.

95 1. బౌష్యుండు నీయట్టి సత్పాత్రున — అ.ఆ.ఇ.ఈ.ఎ.ఐ.ఒ ఓ.క.గ.జ.ట.త న.ప.బ.య ల. 2. గాంచి — అ.ఆ.ఇ ఈ.ఉ.ఎ.ఐ.జ.డ.త.బ. 3. నని మనంబున—అ ఆ.ఉ.ఊ.ఋ ఎ ఏ.క.చ.జ.ట.త.ద.ప.మ.వ.శ ష.శ. 4. సంతోషించి — ఆ.ఉ.క.మ. 5 దొడుగ నవసరంబై - ఋ.చ.వా శ ష.శ; దాల్చి — బ. 6. వాని నొప్పించుకొమ్మనిన - టు. (ఒప్పగించుకొమ్ము — అని అర్థము) 7. కొనుమని — కొన్ని ప్రతులు; కొండని — కీ. 8. క్రమ్మర — ఈ ఓ.క. 9. నెందును - ఇ ఉ ఊ. ఋ.ఒ.ఓ.క.చ ట త.ద.ప.బ.వా.శ.ష శ; నందుంగాన — కూ. 10. గానక యిట వచ్చితి నీవ — వీ శ ష.స. 11. న, నుదంకునకు — అ.ఋ.క.చ.త.శ.ష

96 1. యు బరమ — అ.ఔ ; పతివ్రతశుచియగు — ఉ.మ. 2. గానగాదనవంద్యా?- కొన్ని ప్రతులు.

97 1. భక్ష నంతరంబున నైననాయశుచి — అ.ఈ.ఉ ఋ ఐ.ఓ.ద.ల ర ; భక్షణంబున నైన - ఆ. ఊ. చ. ప. బ వా. శ ష. శ. 2. నాచమింపమినైననా — ఎ. జ మఱియు నిది "అస్తి ఖలు మయాతు భక్షితమ్ నోప స్పృష్టమాగచ్ఛ తేతి." అను మూలమునకు పి. పి. యస్. శాస్త్రి ప్రతి 1-3.119 అనుగుణముగా నున్నది. 3. గాదె — మ. 4 గాదయ్యె - ఇ.ఋ.ఊ.ఎ.ఏ.ఐ ఒ.ఓ.ఔ.క.గ. ట.డ.త ద న.బ.య.ర ల.స. 5 చి, శుచియై — అ.ఔ.త.మ. 6 పాలికిం—ఈ ఔ.డ.త ద.బ.య, యున్నెడ కుం - ఇ.ల; కడకుంబోయిన- అ. 7. బోయిన— ఆ.ఉ.ఏ ఐ.ఓ.ట.జ.బ.మ. 8. నమ్మహాపతివ్రత — స.

98 క. తక్షకుఁ డీకుండలము లపేక్షించుచు నుండువాఁ డభేద్యుఁడు మాయా
దక్షుండు వానివలన సురక్షితముగఁ జేసి చనుము రవినిభతేజా !

99 వ. అనిన నుదంకుం డట్లు చేయుదు నని [1]యద్దేవి వీడ్కొని [2]పౌష్యపాలికిం
బోయిన నతం డయ్యా నీ వతిథివి [3]మాయింటఁ గృతభోజనుండవై
పొమ్మని [4]క్షణియించిన నొడంబడి యుదంకుండు గుడుచుచో నన్నంబు
కేశదుష్టంబైన రోసి కరం బలిగి [5]యిట్లపరీక్షితంబైన[6]యశుద్ధాన్నంబు
[7]పెట్టినవాఁడ వంధుండ వగు మని శాపం బిచ్చిన నల్గి యల్పదోషంబున
నాకు శాపం బిచ్చినవాఁడవు నీ వనపత్యుండ వగు మని ప్రతిశాపం బిచ్చిన
నుదంకుండు నే ననపత్యుండఁ గా నోప [8]దీనిఁ గ్రమ్మఱింపు మనినఁ
బౌష్యుం డిట్లనియె.

100 ఉ. నిండుమనంబు నవ్యనవనీతసమానము పల్కు దారుణా
ఖండలశస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు నిక్కమీ
రెండును రాజులందు విపరీతము గావున విప్రుఁ డోపు నో
పం డతిశాంతుఁ డయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్.

—: *తక్షకుండు కుండలంబు లపహరించుట* :—

సం. 1—3—136

101 వ. [1]కావున నా కశక్యంబు [2]నీయిచ్చిన శాపంబు గ్రమ్మఱింపు మనిన నుదంకుం
డట్లేని [3]నీకు నల్పకాలంబున శాపమోక్షం [4]బగు నని పౌష్యునకు ననుగ్ర
హించి [5]మగుడి [6]నేఁడ పోయి గురుపత్నికిఁ గుండలంబు లీఁ గంటినని

99 1. వారి వీడ్కొని రాఁబోయిన పౌష్యుండయ్యా — చి. టం. 2. రాఁబౌష్యుం డయ్యా - కొన్నిప్రతులు, రాఁబోయిన పౌష్యుండయ్యా — కొన్నిప్రతులు. 3. మాయందు - ఈ.ఉ.ఊ.ఋ.ఎ.ఐ.ఔ.క ట త.బ. 4. క్షణంబిచ్చిన — య; నియమించిన — అ; యనునయించిన — ట. 5. ఇట్లపవిత్రంబైనయన్నంబు—ప. 6. యశుద్ధ — కొన్ని ప్రతులలో లేదు. 7. పెట్టి నాఁడవు — వా.శ. మఱికొన్ని ప్రతులు. 8. నీయిచ్చిన శాపంబు — ఆ.ప.య.

101 1. కావున—కొన్నిప్రతులలో లేదు 2. నీవ నీయిచ్చిన-కె; నీవయిచ్చిన-కూ. 3 అల్పదోషంబు చేసినవాడవు గావున నల్పకాలంబున—కె. 4. బగు నోడకుండు మని పౌష్య ననుగ్రహించి మగుడి నేడ పోయి—స. 5. మగుడి పోవునెడ—గి.$గ్_1$.చ.వా శ ష.శ. 6. నేడ మగుడిపోయి—కు.కె.

[7]సంతోషించి చనువాఁ డెదుర నొక్క జలాశయంబు గని శుచిప్రదే
శంబునఁ దనచేతి కుండలంబులు పెట్టి యాచమించుచున్నంతఁ [8]దనతోడన
[9]వచ్చి తక్షకుండు నగ్నవేషధరుండై యక్కుండలంబులు గొని పాఱిన
నుదంకుండును వాని పిఱుందన పాఱి పట్టి[10]కొనుడు.

102 క. విడిచి దిగంబరవేషము విడువక మణికుండలములు విషధరపతి యే
ర్పడ నిజరూపముతో నప్పుడ యహిలోకమున [1]కరిగె భూవివరమునన్.

103 వ. ఉదంకుండును వానితోడన [1]తగిలి యవ్వివరంబున నురగలోకంబున కరిగి
[2]నాగపతుల నెల్ల నిట్లని స్తుతియించె.

104 చ. బహువనపాదపాబ్ధికులపర్వతపూర్ణసరస్సరస్వతీ
సహితమహా[1]మహీభర మజస్రసహస్రఫణాళిఁ దాల్చి దు
స్సహతరమూర్తికిన్ జలధిశాయికిఁ బాయక శయ్య యైన య
య్యహిపతి దుష్కృతాంతకుఁ డనంతుఁడు మాకుఁ [2]బ్రసన్నుఁ డయ్యెడున్.

105 చ. [1]అరిది తపోవిభూతి నమరారుల [2]బాధలు వొందకుండఁగా
నురగుల నెల్లఁ గాచిన మహోరగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్రరత్నరుచిశోభితపాదున కద్రి[3]నందనే
శ్వరునకు భూషణం బయిన వాసుకి మాకుఁ [4]బ్రసన్నుఁ డయ్యెడున్.

7. సంతసిల్లి— ఇ.ఈ.ఉ.ఊ.ఋ.ఎ.ఏ.ఐ.ఒ.గ.జ.ట.డ.మ.య. 8. తనతోడన— కూ.కొ. ప్రతులలో లేదు; తన — లేనిప్రతులు — ఆ.ఈ.ఉ.ఊ.ఋ.ఎ.ఏ.ఐ.ఒ.ఓ.క.గ.జ.ట.డ.ద.బ. 9. వేచివచ్చి — అ.ఆ.ఇ.ఈ.ఉ.ఊ.ఎ.ఏ.ఔ.క.జ.ట.డ.త.ద.న.ప.బ.య. 10. కొనుడు తత్క్షణంబ — కె.

102 1. కేగె—కొ.

103 1. తగిలి—కొన్ని ప్రతులలో లేదు. 2. యురగ—పెక్కు ప్రతులు.

104 1. మహీధర — స; 2. ప్రసన్నమయ్యెడున్—ఆ.ఉ.ఒ.త.న.బ.య.

105 1. ఈ పద్యము 'కొ' ప్రతిలో లేదు. 2. బాధలబొంద—కూ కె. 3. నందనా వరునకు— టం. న.స.శక. 4. ప్రసన్నమయ్యెడున్— ఉ.ఒ.ఓ ద.మ; మయ్యెడన్— చొ. మొదలైనవి.

106 ఉ. [1]దేవమనుష్యలోకములఁ ద్రిమ్మరుచున్ విపుల[2]ప్రతాపసం
భావితశక్తి[3]శౌర్యుల నపారవిషోత్కటకోపవిస్ఫుర
[4]త్పావక[5]తాపితాఖిలవిపక్షులు నైన మహానుభావు లై
రావతకోటిఘోరఫణిరాజులు మాకుఁ బ్రసన్ను లయ్యెడున్.

107 ఉ [1]గోత్రమహామహీధరనికుంజములన్ విపినంబులం గురు
క్షేత్రమునం [2]బ్రకామగతిఖేలన నొప్పి [3]సహాశ్వసేనుఁడై
ధాత్రిఁ బరిభ్రమించు బలదర్ప[4]పరాక్రమదక్షుఁ డీక్షణ
శ్రోత్రవిభుండు తక్షకుఁడు శూరుఁడు మాకుఁ [5]బ్రసన్నుఁ డయ్యెడున్.

108 వ. అని [1]యిట్లురగపతుల నెల్ల [2]స్తుతియించి యందు సితాసితతంతు[3]సంతాన పటంబు ననువయించుచున్నవారి నిద్దఱ స్త్రీలను ద్వాదశారచక్రంబుం బరి[4]వర్తించుచున్నవారి [5]నార్వురఁ గుమారుల నతిప్రమాణ[6]తురంగంబు నెక్కినవాని మహాతేజస్వి నొక్క దివ్యపురుషుం గని విపులార్థవంతంబు లైన [7]మంత్రంబుల నతిభక్తియుక్తుండై స్తుతియించినం బ్రసన్నుండై యద్దివ్యపురుషుం డయ్యుదంకున కిట్లనియె.

106 1. ఈ పద్యము లేని ప్రతులు—అ.క.య 2. ప్రసాద సంభావిత భక్తసౌఖ్యులు—ఉ.ఊ.ఏ.ర.ల ; భక్తసౌమ్యులు—ఇ. 3. సౌఖ్యులు—అ ఔ.ట.వ.స. 4. పావన తాపితాకుల-ర. 5. పీడితా—ఈ.

107 1. ఈ పద్యము లేని ప్రతులు—అ ఊ.క.ర. 2. బ్రకాశ—ఆ.ఉ.ఋ ఏ.ఓ.ఔ.జ.ట. డ.త.ద న.ప.బ య.వ.స ; బ్రకామగతిఖేలత— కూ.టు. 3 సహాశ్వసేనుడై—కీ.టు. 4. సమగ్రుడు—వ. 5. బ్రసన్నమయ్యెడున్—ఆ.ఈ

108 1. యిట్లు నాగకులంబు—అ ఎ.ఐ.చ.ప.బ.శ.ష.వా.శ ; యిట్లు నాగకులంబు నెల్ల-కొన్ని ప్రతులలో లేదు. 2. స్తుతించి—ట. 3. సంతానంబు పటంబునం బెట్టి పటంబు—ప. 4. వర్తింపించుచున్న—వా.శ.సూ. మఱికొన్ని ప్రతులు, పరివేష్టించి వర్తించుచున్నవారి—టు. 5. నార్వురు—కు.కె. 6. తురగారూఢుడైన వాని—అ.బ. 7. స్తుతుల- అ.ఆ.ఉ.ఋ.ఎ.ప.ఐ.ఒ.ఓ.క.గ-జ.డ.ద.వ.బ; సూక్తుల—ఇ; సూక్తంబుల-ఔ; నుతుల— ఈ.ఉ.

109 క. [1]మితవచన [2]నీ యథార్థస్తుతుల కతిప్రీతమానసుఁడ నైతి ననిం
దితచరిత నీకు నభివాంఛిత మెయ్యది దాని[3] జెపుమ[4] చేయుదు [5]ననినన్.

110 వ. [1]ఉదంకుండు గరంబు సంతసిల్లి యిన్నాగకులం బెల్ల నాకు [2]వశం బగు నట్టులుగ ననుగ్రహింపు మనిన నప్పురుషుం డశ్వేని నీయశ్వకర్ణరంధ్రాధ్మానంబు సేయు మనిన వల్లె యని తద్వచనానురూపంబు సేయుడుఁ [3]దత్క్షణంబ.

111 శా. పాతాళైకనికేతనాంతరమునం బర్వెం దదశ్వాఖిల
స్రోతోమార్గవినిర్గతోగ్రదహనార్చుల్ పన్నగవ్రాతముల్
భీతిల్లెఁ భుజగాధినాథుమనముఁ భేదిల్లెఁ గల్పాంతసం
జాత[1]ప్రోద్ధతబాడబానలశిఖా[2]శంకాధికాతంకమై.

—: తక్షకుండు కుండలంబులం దెచ్చి యుదంకున కిచ్చుట :—

సం. 1-3-158

112 క. శంకరనిభుఁడగు విప్రు భయంకరకోపాగ్ని యొకో యనుచును జాతా
[1]తంకుఁడయి కుండలంబు లుదంకునకును దెచ్చి యిచ్చెఁ దక్షకుఁ డంతన్.

113 వ. ఇట్లు నాగలోకంబున కెల్ల మహాక్షోభంబు గావించి తక్షకుచేతఁ గుండలంబులు గొని యుదంకుఁ డాత్మగతంబున.

109 1. ఋతవచన—అ.ఇ.ప.ట.న ; హితవచన—ఉ.ఊ.ఋ.క.ద.బ.మ.ర; నుతవచన—త ; మితవచనా నియతార్థ—గి.వి.శ. 2. నియమితార్థ—ఉ.ఊ.ఋ ; నీయుదాత్త—కీ. 3. బనుపు—పెక్కు ప్రతులు 4. చేసెద—కొ 5. ప్రీతిఁ—అ.ఆ.ఇ.ఈ.ఊ.ఋ.ఎ.ఒ.ఓ.ఔ గ.డ.త.ద బ; ఎలమిఁ—ఐ; నెమ్మిన్-ఉ.ర.

110 1. అనిన నుదంకుడు—పెక్కుప్రతులు. 2. వశంబుగా- ఉ.క.మ.య. 3. నతుణంబ—ఆ.ఊ.ప.ట; తత్క్షణంబ— కొన్నిప్రతులలో లేదు.

111 1. ప్రోద్గత—ఆ.ఇ.ఐ.ఔ.త.మ.ర.స. 2. శంకోదితాతంకమై—టు.స.

112 1. శంకుండై కుండలములు—అ.ఆ.న.ర.ఱస ; శంకమతి—య.

114 సీ. కుండలమ్ములు వేగ కొనిరమ్ము నాలవనాఁటికి నని [1]పూని నన్నుఁ బనిచె
గురుపత్ని నేఁడ [2]యక్కుండలంబులు [3]దొడ్గు దివస మీదివస [4]మతిక్రమింప
కుండంగఁ[5]బోక యెట్లోడఁగూడు నిన్నాగభవన మెప్పాటు వెల్వడఁగఁబోలు
నేఁడు పోవనినాఁడు నిష్ఫలం బిమ్మహాయత్న మెంతయు నని యధికచింతఁ

ఆ. దవిలియున్న నయ్యుదంకు నభిప్రాయ మెఱిఁగి దివ్యపురుషుఁ డిట్టు లనియె
నీహయంబు నెక్కి యేఁగుము యింత వడి గలదు[6]మనముకంటె గాడ్పుకంటె.

115 వ. అనవుడు నద్దివ్యపురుషు [1]వచనంబు[2]న నత్తురంగంబు నెక్కి [3]తత్క్షణంబ
యయ్యుదంకుండు [4]గురుగృహంబునకు వచ్చె [5]నిట గురుపత్నియు శుచి
[6]స్నాతయై నూతనపరిధానశోభితయై యక్కుండలంబులు [7]దొడువ
నవసరంబైనఁ [8]దదాగమనంబు గోరుచున్నయది యప్పు డయ్యుదంకుం
గని తద్దయు సంతసిల్లి తదానీతరత్నకుండలభూషితయై బ్రాహ్మణులం
బూజించి నిజసంకల్పితమహోత్సవం బొనరించె నట్లు గురుకార్యంబు
[9]నిర్వర్తించి యున్న యుదంకుం జూచి గురుం డిట్లనియె.

116 క. ఈయున్న పౌష్య[1]పాలికిఁ బోయి కడుం బెద్దదవ్వు పోయినయట్లు
త్యాయతవిమలతపోమహిమా యిన్నిదినంబు లేల మసలితి చెపుమా.

114 1. పూన్చి—అ.ద. 2. యక్కోమలికడకేగుదివసమద్దివస మతిక్రమిల్ల—
అ.ఇ.ఈ.ఉ.ఋ.ఐ.ఒ.ఔ.క.బ.స.శ. 3. దాల్చు—ల 4. మతిక్రమించ— ఊ.గ.
5. బోవనెట్లోడ—ఆ.డ.మ.య. 6 మనసుకంటె—చ.త.వీ.శ.ష.శ.

115 1. ననుమతి—న. 2. విని య—య. 3. యతుణంబ—ఈ.ద.మ. 4. గురుపత్ని
గృహంబు—ఔ.వ. 5. నంతకుముందర—న. 6. స్నానపరిధానశోభితయై—ఆ.ఇ.
ఉ.ఋ.ఐ.ఒ.ఓ.క.గ.జ.ట.డ.త.ద.న.ప.బ; కృతస్నాన—య 7. దొడుగ—కె.కొ.
ఇంకను యితర ప్రతులు. 8. నుదంకాగమనంబు—పెక్కు ప్రతులు. 9. నిర్వ
హించి—అ.గ్ర.చ.ణ.వ.వీ.శ.ష.స.

116 1. పాలికి—పెక్కు ప్రతులు; ప్రోలికి—వా.

117 వ. అనిన నుదంకుం డిట్లనియె నయ్యా మీయానతిచ్చినట్లు మసలవలవదు తక్షకుండను దుష్టోరగంబు సేసిన విఘ్నంబున [1]నింత మసల[2]వలసె మిమ్ము వీడ్కొని చనువాఁడ నెదుర నొక్కమహోక్షంబు నెక్కి చనుదెంచు [3]వాని నొక్కదివ్యపురుషుం గని వాని[4]పన్నిన వృషభ[5]గోమయ భక్షణంబు [6]సేసి చని పౌష్యమహాదేవికుండలంబులు [7]ప్రతిగ్రహించి [8]వచ్చుచోఁ దక్షకుచేత నపహృతకుండలుండనై వాని[9]పిఱుందన పాతాళ[10]లోకంబునకుం బోయి నాగపతులనెల్ల స్తుతియించి యందు సితాసితతంతుసంతానపటంబు ననువయించుచున్నవారి నిద్దఱస్త్రీలను ద్వాదశారచక్రంబుఁ [11]బరివర్తించుచున్నవారి నార్వురఁ గుమారుల నతిప్రమాణతురగారూఢుండైన యొక్కదివ్యపురుషుం గని తత్ప్రసాదంబునఁ గుండలంబులు వడసి తదాదేశంబున నత్తురంగంబు నెక్కి వచ్చితి నిది యంతయు నేమి నాకెఱింగింపుఁ డనిన గురుం డిట్లనియె.

118 సీ. అప్పురుషుం డింద్రుఁ డయ్యుక్ష మైరావతంబు గోమయ మమృతంబు నాగ
భువనంబు[1]లోఁ గన్నపొలఁతు లిద్దఱు ధాతయును విధాతయు వారియనువ
యించు
సితకృష్ణతంతురాజితతంత్రమదియహోరాత్రంబు ద్వాదశారము[2]లు గలుగు
చక్రంబు [3]మాసాత్మసంవత్సరంబు కుమారు లయ్యార్వురు[4]మహితఋతువు

ఆ. లత్తురంగ మగ్ని యప్పురుషుండు పర్జన్యుఁ [5]డింద్రసఖుఁడు సన్మునీంద్ర
యాదినింద్రుఁ గాంచి యమృతాశివగుట నీకభిమతార్థసిద్ధి యయ్యెనయ్య.

117 1 నింత మసలితి— కొన్ని ప్రతులు; మసలితి—కొ. 2. వలసె వినుడు— కొన్ని ప్రతులు. 3 వాని మహాతేజస్వి—గి.గి$_1$ చ.య.ర.వ.శ.ష.శ. 4. పనుపున—అ.ఆ.ఏ, పంచిన—ఓ గ. 5 గోమయం బుపయోగించి—ఆ.ఈ ఉ.ఎ.ఓ.క.ట.ద.మ.ర. 6. సేసి యమ్మహాత్ము ననుగ్రహంబు వడసి చని—ఊ.న మ.ల. 7 కొని—య; పరిగ్రహించి—త.మ 8. వచ్చి తక్షకు— గి.వా.శ ష.శ. 9. తోడన—పెక్కు ప్రతులు 10. లోకంబు— కొన్నిప్రతులలో లేదు. 11. బరివర్తింపించు—వా శ. ష.శ. మఱికొన్ని ప్రతులు.

118 1. నందున్న—అ.ఇ.ఊ.ఏ.ఓ.క.ద.న.య.ల 2. ల బరగు—ఓ. 3. మాసర్తు—కూ. కె.కొ. 4. మరియు—చ.ట.వీ.శ.ష.స.శ. 5. ఇంద్రుఁడు ఉదంకుని గురువునకు, సఖుఁడు అని మూలమునఁగలదు "స చాపి మమ సఖా ఇంద్రః" 'పర్జన్యసఖుడు నతడు'—అను పాఠము 'మ' ప్రతిలో కలదు. కాని అన్వయము కుదురుట లేదు.

119 క. కర మిష్టము సేసితి మా కరిసూదన దీన నీకు నగు [1]సత్ఫలముల్
గురుకార్యనిరతులగు సత్పురుషుల కగు [2]టరుదె యధికపుణ్యఫలంబుల్

120 వ. నీవలనం [1]బరమసంప్రీతహృదయుండ నయితి నీవును [2]గుర్వర్థంబునందు ఋణ[3]విముక్తుండ వయితివి నిజేచ్ఛ [4]నుండు మనినఁ [5]దదనుజ్ఞ వడసి యుదంకుం డనేక కాలంబు దపంబు [6]సేసె నట్టి యుదంకుండు తక్షకు చేసిన యపకారంబునకుం బ్రతీకారంబు సేయం [7]జింతించి యొక్కనాఁడు జనమేజయమహీపాలు పాలికిం బోయి యిట్లనియె.

-: ఉదంకుండు జనమేజయునకు సర్పయాగబుద్ధి గలిగించుట :-

సం. 1—3—177

121 చ. మితహితసత్యవాక్య జనమేజయ భూజనవంద్య యేను సు
[1]స్థితి గురుదేవకార్యములు సేయఁగఁబూను దెఱింగి వంచనో
న్నతమతియై యకారణము నా కపకారము సేసెఁ దక్షకుం
డతి[2]కుటిలస్వభావుఁడు [3]పరాత్మవిశేషవివేకశూన్యుఁడై.

122 వ. [1]అదియునుంగాక.

123 చ. అనవర[1]తార్థదానయజనాభిరతున్ భరతాన్వ[2]యాభివ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయసన్నిభున్ భవ
జ్జనకుఁ బరీక్షితున్ [3]భుజగ[4]జాల్ముఁ డసహ్యవిషోగ్రధూమకే
తనహతిఁ జేసి చేసె నతి[5]దాంతుఁ గృతాంతనికేతనాతిథిన్.

119 1. శుభఫలముల్—ఆ.ఋ ; తత్ఫలముల్—య. 2. దరుదె—ఆ.ట.

120 1. బరమప్రీతుండనైతి— అ.ఇ.ఈ.ఉ.ఊ.ఋ.ఐ.ట.క.గ.డ.ద.య.ర. 2. గురుకార్యంబువలన—య; గుర్వర్థంబు వలన—ఎ. 3 విముక్తుండవు—పెక్కు ప్రతులు. 4. జనుమనిన—ఎ.న.స. 5. గురుప్రసాదంబున నుదంకుం డనేక—పెక్కు ప్రతులు. 6. సేయుచుండె నట్టి—పెక్కు ప్రతులు. 7. దలంచి—ఊ.ఋ ద.మ.య.ల.

121 1. స్థితమతిదేవ - వ. 2. కుపిత — ప. 3. దురాత్ముడశేష - ఐ.

122 1. అట్లుంగాక — కొన్ని ప్రతులు.

123 1. తాన్న — అ.స. 2. వాయ — ఇ.క.సం.ఆనం ; యప్ర — ఏ.బ.వ. 3. పటుభుజంగుడసహ్య — ఆనం. 4. జాత్యుడు — ఆ.ప; జన్ముడు — న. 5. దాంతకృతాంత — కె.

124 ఉ. [1]కాదన కిట్టిపాటి యపకారముఁ దక్షకుఁ డేక[2]విప్ర[3]సం
బోధనఁ జేసి చేసె నృపపుంగవ నీవు ననేక[4]భూసురా
పాదితసర్పయాగమున భస్మముసేయుము తక్షకాదికా
కోదర[5]సంహతిన్ హుతవహోగ్రసముగ్రశిఖాచయంబులన్.

125 ఉ ప్రల్లదుఁ డైన యొక్క కులపాంసను చేసినదానఁ దత్కులం
బెల్లను దూషితంబగుట యేమి యపూర్వము గావునన్ మహీ
వల్లభ తక్షకాధము [1]నెపంబున సర్పములెల్ల [2]నగ్నిలోఁ
ద్రెళ్ళఁగ సర్పయాగ మతి[3]ధీయుత చేయుము విప్ర[4]సమ్మతిన్.

126 వ అని యిట్లయ్యుదంకుండు జనమేజయునకు సర్ప[1]యాగంబునందు బుద్ధి పుట్టించె ననిన విని శౌనకాది మహామును లక్కథకున కిట్లనిరి.

127 చ. అమితజగద్భయంకరవిషాగ్ని యు నప్రతిహన్యమాన వీ
ర్యముఁగలయట్టి సర్పముల రాజనమేజయు చేయు సర్పయా
గమున నుదగ్రపావకశిఖా[1]తతులం [2]దొరుఁగంగఁ గారణం
బమలచరిత్ర యేమి చెపుమయ్య [3]వినం గడు వేడ్క యయ్యెడున్.

124 1. ఈ పద్యము లేని ప్రతులు—ఆ ఈ.ఉ.ఋ.ఎ.ఏ.ఒ.ఓ.క.కి.కు కూ. కే.కొ.చా.చూ. చె ట.టీ.టె.డ.ద.న.బ.య ర.వ.స. 2. విప్రుసంబోదన — సం. వీ; విప్ర సంపాదన జేసిచేసె నృపపావనఁ (నృపవల్లభ)- స.శ. 3. సంచోదన చేసి చేసె నృప సుందర — ఇ.ప; సంచోదనఁ జేసిచేసె రిపుసూదన — ఐ. 4. భూసురోత్పాదిత—అ. — 5, సంతతిన్ — ఇ.

125 1. నెవంబున — అ.పి.శ. [శ్రీనాథుని ప్రయోగము కలదు. నై —8—47.] 2. వహ్నిలో—కొన్ని ప్రతులు; నగ్నిలో త్రెల్లగ — అ.కూ. 3. ధీరత — ఐ. ల.స. 4. సన్నిధిన్—ఇ ఔ.గ.చ.ట.డ.ద.ప.బ.వా శ.ష.శ. సమ్మతిన్—పెక్కు ప్రతులు.

126 1. యాగబుద్ధి — వా; యాగంబుసేయబుద్ధి — ర.

127 1. తతిలో — పెక్కు ప్రతులు. 2. దొలఁగంగఁ — వా; దొరగంగ — శ. 3. వినంగ నభీష్టమెంతయున్ — ఆ.ఇ.ఊ.ఏ.క.వ; వినం గడువేడు కయ్యెడున్ — కి.

—: భృగువంశ కీర్తనము — భృగు వగ్నికి శాప మొసంగుట :—

సం. 1-5-3

128 వ. అనియడిగిన వారికి నక్కథకుం డిట్లని చెప్పెఁ దొల్లి సర్పకులజననియైన [1]కద్రువశాపంబు కారణంబునం జేసి జనమేజయు సర్పయాగంబున సర్వభక్షకుండైన యగ్నియందు సర్పంబులకెల్ల నకాండప్రళయంబైన దాని భృగువంశ[2]జుండైన రురుండు [3]గావించు సర్పఘాతంబు సహస్రపాదుం డుడిగించినట్లు జరత్కారుసుతుండైన యాస్తీకుం డుడిగించె దీని సవిస్తరంబుగాఁ జెప్పెద [4]వినుండని భృగువంశకీర్తనంబు [5]నాస్తీకుచరితంబును జెప్పందొడంగె.

129 సీ. భృగుఁడను విప్రుండు మగువఁ బులోమయన్ దాని గర్భిణిఁ దన ధర్మపత్ని
నగ్నిహోత్రమునకు నగ్నులు [1]విహారింపుమని పంచి యభిషేచనార్థ మరుగ
నంత బులోముఁడన్ వింతరక్కసుఁ డగ్నిహోత్రగృహంబున [2]కొయ్యవచ్చి
యత్తన్విఁ జూచి యున్మత్తుఁడై [3]యెవ్వరిసతి యిది సెప్పుమా జాతవేద

ఆ. [4]యనఁగ నగ్ని దేవుఁ డనృతంబునకు విప్రశాపమునకు[5] వెఱచి శాప[6]భయము
దీర్పుకొనఁగఁ బోలుఁ దీర్పరా దనృతాభిభాషణమున నైన పాపభయము.

130 వ. అని [1]విచారించి య[2]ప్పరమపతివ్రత భృగుపత్నియని కలరూపుఁ జెప్పిన నప్పులోముండు నిది [3]నాకుఁ దొల్లి వరియింపంబడిన భార్య పదంపడి భృగుండు పెండ్లియయ్యెనని వరాహరూపంబున [4]నాసాధ్వి నతిసాధ్వసచిత్త నెత్తికొని [5]పర్వంబర్వం దద్గర్భంబున నున్న యర్భకుండు గరం బలిగి కుక్షిచ్యుతుండై చ్యవనుండు[6]నాఁ బరగె నమ్మునికుమారుని.

128 1. కద్రువు — ప 2. జాతుండైన — ఇ.ల. 3. కావించిన — కీ. 4. దత్తావధానులరై — వా 5. అస్తికుని – పీ – పెక్కు తాళపత్రప్రతులు.

129 1. పొనరింపు — ఒ.స; విభజింపు — న స. 2. కొనరవచ్చి — ఓ.జ.వ. 3. యెవ్వని — కీ.కూ.కె.కొ.చె.టు. 4. యనిన — పెక్కు ప్రతులు; యనుడు — చె.టు. 5. నోడి — ఐ. 6. ఫలము — ఆ.ఇ ఈ.క.న.స; చయము — ఉ.చ.జ.డ.శ.స.

130 1. వితర్కించి — ర. 2. పరమ — కీ చె.టు.లలో లేదు. 3. తనకు — బ. 4. నత్తన్వి నతిసాధ్వి భీతచిత్త నెత్తుకొని — కూ. 5. పరవంబరవం — పెక్కు ప్రతులు; పరవం — చె. 6. నాబరగిన యమ్ముని కుమారు డయ్యెనురం గనుం గొనుటయు — కె.

-: చ్యవనునివలనఁ బులోముఁ డనురాక్షసుండు చచ్చుట :-

131 క. సముదితసూర్యసహస్రోపమదుస్సహతేజు జగదుపప్లవ[1]సమయా
సమదీప్తి తీవ్రపావకసముఁ[2]జూచుచు నసుర భస్మపాత్కృతుఁ డయ్యెన్.

132 వ. పులోమయు నక్కొడుకు భృగు[1]కులవర్ధను నెత్తికొని నిజాశ్రమంబునకు వచ్చె నంతకు [2]ముందఱ నార్తక్కసునకు వెఱచి యక్కోమలి యేడ్చుచుం బోయినఁ దద్బాష్పధారాప్రవాహంబు మహానదియై తదాశ్రమసమీపం బునం బాఱిన దానికి వధూసర యను నామంబు [3]లోకపితామహుండు సేసె నంతఁ గృతస్నానుండై భృగుండు సనుదెంచి బాలార్కుండునుంబోని బాలకు నెత్తికొని[4]యున్న నిజపత్నిం జూచి యసుర సేసిన [5]యపకారం బున కలిగి యయ్యసుర నిన్నెఱింగె నెవ్వరు సెప్పి రనినఁ బులోమ యిట్లనియె.

133 క. [1]ఈయగ్నిదేవుఁ డసురకు నోయన చెప్పుటయు విని మహోగ్రాకృతితో
నాయసుర నన్ను సూకరమై యప్పుడ యెత్తికొని రయంబునఁ జనుచోన్.

134 క. కుక్షిచ్యుతుఁడై సుతుఁ డారాక్షసు భస్మంబు సేసి రాజితశక్తిన్
రక్షించె [1]నన్ను ననవుడు [2]నక్షణమ మునీంద్రుఁ డగ్ని కతిరోషమునన్.

131 1. సముద్యోద్యమదీప్త—న.స; సముద్యోద్యమదీప్తిసూర్య—కి. 2. జూచుడు — ఆ ఈ.ఋ.ఔ.జ.డ.బ; చూచినన్ — చా.

132 1. వంశదీపకు — ఆ ఇ.ఏ.ఒ.ఓ.గ.జ.డ; కులనందను — అ ఋ.ఔ ట.ప.
2. ముందఱ — కొన్నిప్రతులలో లేదు. 3. లోకహితార్థంబుగ—చె.టు; లోక హితంబుగ—స. 4. యేడ్చుచున్న—ఇ.ఔ.త.న.బ.ల.స. 5. యపరాధంబు— ఇ.బ.

133 1. ఈ పద్యము మొదటి మూడు పాదములం దాదియందు ఇయ్యగ్ని-నొయ్యన-నయ్యసుర,—అనియును, నాల్గవపాదాదిని మైయప్పుడ—మయ్యప్పుడ,—అను పాఠములును గలవు.

134 1. దన్ను ననవుడు—కె. 2. నాక్షణమ — అ.ఊ.ఔ.క.చ.వా.శ.

135 వ. నీవతి[1]క్రూరుండవు సర్వభక్షకుండవు గమ్మని శాపం బిచ్చిన నగ్నిదేవుం డిట్లనియె.

136 క. తనయెఱిఁగిన యర్థం బొరుఁ డనఘా యిది[1]యెట్లు సెప్పుమని యడిగినఁ[2]జె
ప్పని[3]వాఁడును సత్యము సెప్పనివాఁడును ఘోరనరక[4]పంకమునఁ బడున్.

137 వ. [1]కావున నేనసత్యంబునకు వెఱచి యక్కోమలి భృగుపత్నియని [2]కలరూపుఁ జెప్పితి నఖిలజగత్కర్మసాక్షినై యుండి యసత్యం బెట్లు పలుకనేర్తు[3]నది నిమిత్తంబుగా నీవు నాకు శాపంబిచ్చిన నేనలిగి నీకుఁ బ్రతిశాపం బీ[4]నోపని వాఁడను గాను వినుము.

138 చ. అడిచినఁ దిట్టినన్ మఱి మహాపరుషంబులు పల్కి యల్కతోఁ
బొడిచిన నుత్తమద్విజులు పూజ్యులు వారల కెగ్గు సేసినం
జెడు నిహముం బరంబు నిది సిద్ధము [1]గానఁ దెఱింగి భక్తినె
ప్పుడు ధరణీసురోత్తములఁ బూజలఁ దన్పుదు నగ్గ నోడుదున్.

139 వ. నీవు బ్రాహ్మణుండవు [1]నీ వెద్దిసేసిన నీక చనులోకహితుండనయిన నాకు శాపం బిచ్చి లోకంబుల కెల్లఁ [2]జెట్టసేసితి వదెట్లనిన వేదోక్తంబులయిన నిత్యనైమిత్తిక [3]బలివిధానంబులందు మహాద్విజులచేత నాయందు వేల్వం[4]బడిన హవ్యకవ్యంబులు నా ముఖంబునన దేవపితృగణంబు లుపయోగింతు రట్టియేను సర్వభక్షకుండనై యశుచినైనఁ గ్రియానివృత్తియగుఁ గ్రియానివృత్తియై లోకయాత్ర లేకుండు నని యగ్నిభట్టారకుండు నిఖిలలోకవ్యాప్తఁ న తన తేజోమూర్తి నుపసంహరించిన.

135 1. క్రూరహృదయుండవు—పెక్కు ప్రతులు; క్రూరహృదయుండవు గావున—కీ.

136 1. యేమి — ఊ. జ 2. దా విని యెఱిఁగినంతయును జెప్పనివా డతి —ర. 3. నాడును సత్యము సెప్పని నాడును — అ ఇ.ఈ.ఉ.ఋ.చ.వా.శ; చెప్పని వాడును సత్యము సెప్పనివాడును—పెక్కుప్రతులు. 4. బాధలపడడే — ఋ.

137 1. కావున — కొన్నింట లేదు. 2. యున్నరూప — చె.టు. 3. నిది — చె.టు 4. నోపిన — అ.వా.

138 1. గాననెఱింగి — త.డ; గానయెఱింగి—ర.

139 1. తలంపక యెద్దిచేసిన — కే.చె.టు.టం. 2. నహితంబు చేసితెట్లనిన — పెక్కు ప్రతులు. 3. బహువిధవిధానంబులం జేసి—అ.న.స. 4. బడియెదు — ఆ.ఉ. ఋ.ఒ.ఓ.గ.ద.మ.ల.

140 సీ. త్రేతాగ్నులెల్లను దేజరిల్లమి జేసి క్రతుకృత్యములు వినిర్గతము లయ్యె
[1]నగ్నిహోత్రములందు నౌపాసనాది సాయంప్రాత రాహుతు లంత నుడిగె
దేవతార్చనలందు దీపధూపాది సద్విధులు వర్తిల్లక విరతిఁ బొందెఁ
బితృకార్యములఁ బితృపిండ యజ్ఞక్రియ [2]లడఁగె విచ్ఛిన్నంబులై ధరిత్రి

ఆ. నంత జనులు[3]సంభ్రమాక్రాంతులై మహా మునుల కడకుఁ జనిరి మునులు నమర
వరుల కడకుఁ జనిరి వారును వారును బ్రహ్మ కడకుఁ జనిరి భయము [4]వొంది.

141 వ. బ్రహ్మయు భృగుశాపనిమిత్తంబున నగ్నిభట్టారకు నుపసంహారంబును సకలలోకవ్యవహారవిచ్ఛేదంబును నెఱింగి యగ్నిదేవు రావించి యిట్లనియె.

142 చ. ప్రకటితభూత[1]సంతతికి భర్తవు నీవ చరాచరప్రవృ
త్తికి [2]మఱి హేతుభూతుఁడవు దేవముఖుండవు నీవ లోకపా
వకుఁడవు నీవ యిట్టి యనవద్యగుణుండవు నీకు విశ్వధా
రకభువనప్రవర్తనపరాఙ్ముఖభావముఁ బొందఁ బాడియే.

143 వ. అమ్మహాముని [1]వచనం బమోఘంబు గావున నీవు సర్వభక్షకుండవయ్యును శుచులయందెల్ల నత్యంతశుచివై [2]పాత్రులయందెల్లఁ బరమపాత్రుండవై పూజ్యుల యందెల్ల నగ్రపూజ్యుండవై వేదచోదితవిధానంబుల యందు విప్రసహాయుండవై భువనంబుల నడపుమని విశ్వగురుండు వైశ్వానరుం [3]బ్రార్థించి నియోగించి భృగువచనంబు [4]ప్రతిష్ఠాపించె నట్టి భృగునకుఁ బుత్త్రుండై పుట్టి పరగిన.

140 1. నగ్నిహోత్రములయు నౌపాసనములు – అ.ఇ.ఎ.ఐ.ఒ.ఓ.క.గ,జ.ట.డ.ద బ మ. ల.స; నగ్నిహోత్రములునునౌపాసనములు — ర; నగ్నిహోత్రములయందౌపాసనముల సాయంప్రాతరాహుతులంత నుడిగె—కొ టీ. 2 లణగి విచ్ఛిన్నంబులయ్యెధరణి – అ ఉ.ఔ స 3 సంభ్రమాక్రాంతహృదయులై మునుల—కి టా 4. బొంది – పెక్కు ప్రతులు

142 1. సంహాతికి — కొన్నిప్రతులు 2. దగ—స.

143 1. శాపంబ — వ. 2. పవిత్రులయందు ... పవిత్రుండవై — జ. డ. 3. బ్రార్థించి — పెక్కింటిలోలేదు. 4. ప్రతిష్ఠించె — కొన్ని ప్రతులు.

144 క. చ్యవనునకు సుకన్యకు [1]నుద్భవమయ్యె ఘనుండు ప్రమతి ప్రమతికి నమ్మృతో
ద్భవయగు ఘృతాచికిని భార్గవముఖ్యుఁడురురుఁడు పుట్టెఁ గాంతియుతుండై.

—: ప్రమద్వర సర్పదష్టయై చచ్చి మరల బ్రదుకుట :—

సం. 1-8-1

145 వ. అట్టి రురుండను మునివరుండు విశ్వావసుండను గంధర్వరాజునకు మేనకకుం బుట్టినదాని స్థూలకేశుండను [1]మునివరు నాశ్రమంబునఁ బెరుఁగుచున్నదాని రూపలావణ్యగుణంబులఁ బ్రమదాజనంబుల యందెల్ల నుత్కృష్టయగుటం జేసి ప్రమద్వరయన నొప్పుచున్న కన్యక నతిస్నేహంబున వివాహంబుగా నిశ్చయించి యున్నంత.

146 తే. కన్నియలతోడ నాడుచు నున్నదానిఁ బాదమర్దితమై యొక్క పన్నగంబు గఱచెఁ గన్నియ లందఱు వెఱచి పఱచి యఱచుచుండఁ బ్రమద్వరయవనిఁ ద్రెళ్ళె.

147 వ. దాని నెఱింగి కరుణాకలితహృదయులై గౌతమ [1]కణ్వకుత్స కౌశిక [2]శంఖమేఖల భరద్వాజ వాలఖిల్యోద్దాలక శ్వేతకేతు మైత్రేయ ప్రముఖులు ప్రమతియు రురుండును స్థూలకేశాశ్రమంబునకు వచ్చి [3]విషవ్యపగత ప్రాణయై పడియున్న యక్కన్యం జూచి దుఃఖితులై యుండ నచ్చోట నుండనోపక రురుండు శోక[4]వ్యాకుల హృదయుండై యేకతంబ వనంబునకుం జని.

148 చ. అలయక యేన [1]దేవయజనాధ్యయనవ్రతపుణ్యకర్మముల్
సలుపుదునేని యేన గురుసద్ద్విజభక్తుఁడ నేని యేన య
త్యలఘుతపస్వినేని [2]దివిజాధిపభూసురులార మన్మనో
నిలయకు నీప్రమద్వరకు [3]నిర్విషమయ్యెడు నేఁడు మీదయన్.

144 1 నుద్భవించె ననఘుండు - ఇ.స.

145 1. మహాముని నివాసంబున — కొన్ని ప్రతులు.

147 1. కౌణకుత్స అని మూలము. 2. శంఖ పాల అని కొన్ని ప్రతులు; మూలమున శంఖ మేఖల అని యున్నది. 3. విషగత ప్రాణయై — క; విగత ప్రాణయై — కూ కొ. 4. వ్యాకులితచిత్తుండై — కొన్ని ప్రతులు.

148 1. దేవయజనాధ్యయనాధ్వర — ఐ. 2. దనుజామర—అ.గ.ఘ.డ.ద.ప.బ. ల స; దివిజాసుర — న. 3, నిర్విషమయ్యెడ—ఋ.ఓ.

149 చ. అపరిమితాజ్ఞఁ జేసియు మహాపురుషుల్ విషతత్త్వసంహితా
నిపుణులు మంత్రతంత్రములు నేర్చి [1]విధించియు దీనికిన్ విష
వ్యపగతమైన జీవమిది వచ్చు నుపాయము సేయరొక్కొ నా
తపము ఫలంబు నధ్యయన దానఫలంబులు నిత్తు వారికిన్.

150 వ. అని దీనవదనుండై యాక్రోశించువానికి నాకాశంబున నుండి యొక్క దేవదూత యిట్లనియె. నయ్యా! కాల[1]వశంబయిన నెవ్వరికిం దీర్పఁ [2]దరంబుగా దొక్క యుపాయంబు గలదు చేయనోపుదేనిఁ జెప్పెద వినుము నీ యాయుష్యంబునం దర్ధం బిక్కన్య కిమ్మనిన రురుం డట్ల చేయుదునని తన యాయుష్యంబునం దర్ధం బక్కన్యక కిచ్చిన నక్కోమలి దొల్లింటికంటె నధికశృంగార సమన్వితయై విషనిర్ముక్తయయ్యె నట్లు దేవదూత [3]ధర్మరాజానుమతంబునఁ దన చెప్పిన యుపాయంబునం బ్రమద్వరను బంచత్వంబువలనం బాపె రురుండును దాని వివాహంబై యిష్టోపభోగంబుల [4]ననుభవించుచు నుండి.

151 క. తన సతి [1]కపకారము సేసిన పాముల కలిగి [2]బాధ సేయుదునని చి
క్కనిదండము గొని పాములఁ గనినప్పుడ యడువఁదొడఁగె గహనములోనన్.

152 చ. * [1]తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరు పాముల [2]రోసిరోసి ని
ష్ఠురతరదీర్ఘదండమున డొల్లఁగ వ్రేయుచు [3]వచ్చివచ్చి య
య్యిరవున డుండుభంబను నహిం గని వ్రేయఁగ దండ మెత్తుడున్
హరిహరియంచు డుండుభమహాహి భయంపడి [4]పల్కె భార్గవున్.

149 1. పఠించియు — ఉ.ప.

150 1. సర్పదష్టంబైన — కే; దష్టంబైన—పెక్కు ప్రతులు. 2. వశంబు—కొన్ని ప్రతులు. 3. ధర్మరాజానుమతంబువడసి—కూ.కే కొ. 4. దనుపుచుండి — ?

151 1. కపరాధము — కి 2. యెగ్గు — టీ.

152 1. తిరివడి — జొ. సూ; తెరువుల — కూ? 2 నెల్లరోసి — ద.స; రోసిపట్టి నిష్ఠురభుజ—109. 3. వచ్చి వచ్చి యయ్యెరవున — ఇ.ఋ.గి గి₁.వా.శ; వచ్చి వచ్చి యయ్యిరవున—అ ఐ.ఒ, వచ్చి వచ్చి యొక్కెరుకున — ర, వచ్చివచ్చి యయ్యెడనొక — ఎ.ఓ.జ.డ.త.ప; వచ్చి వచ్చి యయ్యిరువున— శక 57 పుట, వచ్చివచ్చి యయ్యిరుగున—ద.వ. ద్వి గే; వచ్చి యొక్కచో నిరుకున డుండుభంబను—ల; వచ్చి యొక్కచో నెరనొక — పెక్కు ప్రాచీన ముద్రిత ప్రతులు పూవు లయ్యెరగమి డాయనోడుదు రహివ్రజశంక విభీతచిత్తులై —కు.సం. 6-44 4. పల్కె—ఉ.ఎ.ద న.ల.

* తెరువుల బుట్టలం బొదల ద్రిమ్మరు పాముల రోసి పట్టి ని
ష్ఠుర భుజ దీర్ఘదండమున డొల్లగ వ్రేయుచు వచ్చి వచ్చి యొ
క్కెరుకున డుండుభంబను నహిం గని వ్రేయగ దండమెత్తుడున్
హరి హరి యంచు డుండుభ మహాహి భయంపడి పల్కె భార్గవున్ — కూ.డా.

153 మత్తకోకిలము. ఏమి కారణమయ్యె పాముల [1]కింత యల్గితి వీవు తే
జోమయుండవు బ్రాహ్మణుండవు సువ్రతుండవు నావుడుం
బాము లెగ్గొనరించె మత్ప్రియభామ కేను రురుండ ను
ద్దామసత్త్వుఁడ నిన్ను నిప్పుడ దండతాడితుఁ [2]జేసెదన్.

154 వ. అని రురుం డలిగి [1]కృతాంతకరదండంబుంబోని తన దండం బెత్తికొనుడుఁ [2]దత్క్షణంబ డుండుభంబు మునియై యెదుర నిలిచినం జూచి [3]రురుం డిట్లనియె.

155 క. ఉరగమవై యుండి మునీశ్వరవేషము దాల్చి యున్న [1]వడు వెంతయు న
చ్చెరు విది [2]యెట్టులు నావుడు రురునకు నిట్లనియె మునివరుం [3]డనురక్తిన్.

—: సహస్రపాదుని వృత్తాంతము :—

సం 1-10-6

156 వ. ఏను సహస్రపాదుండను మునిముఖ్యుండ నాసహాధ్యాయుండు ఖగముం డను మునిముఖ్యుం డగ్నిహోత్ర గృహంబున నున్న నే నపహాసార్థంబు తృణమయసర్పం [1]బమ్మునిపై వైచిన నతం [2]డులికిపడి నాకలిగి నీవు [3]నిర్వీర్యంబైన యురగంబ వగుమని శాపంబిచ్చిన నేనును మేలంబు [4]సేసిన నింత యలుగనేల క్షమియింపు మనినం బ్రసన్నుండై ఖగముండు నా వచనం [5]బమోఘంబు గావునఁ గొండొక కాలంబు డుండుభంబవై యుండి భార్గవకుల[6]వర్ధనుండైన రురుం గనిన యప్పుడు [7]శాపవిముక్తుండవగుదు వనెనని సహస్రపాదుండు రురునకుఁ దన వృత్తాంతం బంతయుం జెప్పి వెండియు నిట్లనియె.

153 1. కేల — పెక్కు ప్రతులు; కెల్లనల్గితి — అ స. 2. జేయుదున్—అ.బొ.త

154 1. దండధరుదండంబుం — అ. 2. నక్షణంబ — పెక్కు ప్రతులు. 3 రురుండు విస్మితుండై యిట్లనియె — ల.

155 1. వాడ విదియు — ఊ 2 యెట్లగు — త. 3. డతిభక్తిన్ — పెక్కు ప్రతులు; డును భక్తిన్ — క; డును బ్రీతిన్ — చె.టు

156 1. బమ్ముని యెఱుఁగ వైచిన—చె.టు. 2. దదిరి — మ.య.ర.వా.శ; డులికి పడి — పెక్కు ప్రతులు. 3. నిర్విషంబైన—చె.టు.స. 4 సేసిన నాపయి— ఉ.గి.చ.య.ర.వా.శ. 5. బసత్యంబు గాదు — ఇ.ఈ.ఉ.ఊ.బు.ఒ ఓ జ.ద. 6. దీపకుండైన—ఈ.ర; ప్రదీపకుండైన—ఉ.క.డ; నందనుండైన—ఒ.గ.ద.న; ముఖ్యుండైన — త.బ. 7. నీకు శాపమోక్షం బగునని — పెక్కు ప్రతులు.

157 ఉ. భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు [1]పుట్టుడుఁ దోడన పుట్టు నుత్తమ
జ్ఞానము సర్వభూతహిత[2]సంహితబుద్ధియుఁ జిత్తశాంతియున్
[3]మానమదప్రహాణము [4]సమత్వము [5]సంతత వేదవిద్యను
ష్ఠానము సత్యవాక్యము దృఢవ్రతముం గరుణాపరత్వమున్.

158 వ. అయ్యా నీవు బ్రాహ్మణుండవు భృగువంశ[1]సముత్పన్నుండవు సర్వగుణ సంపన్నుండ విది యేమి దొడంగి తిట్టి దారుణక్రియారంభంబు క్షత్రియులకుం గాక బ్రాహ్మణులకుం జనునే [2]బ్రాహ్మణు లహింసాపరు లొరులు సేయు హింసలు వారించు పరమకారుణ్యపుణ్యమూర్తులు జనమేజయుండను జనపతి చేయు సర్పయాగంబునందుఁ గద్రూశాపంబున నయ్యెడు సర్పకుల ప్రళయంబును భవత్పితృ శిష్యుండయిన యాస్తీకుండను బ్రాహ్మణుండ కాఁడె [3]యుడిగించెనని చెప్పి సహస్రపాదుండు రురునకు సర్పఘాతంబునం దుపశమనబుద్ధి పుట్టించె ననిన విని శౌనకాది మహాముని లక్కథకున కిట్లనిరి.

159 ఆ. ఒరుల వలనఁ బుట్టు [1]నోటమియును నెగ్గుఁ
బొరయకుండ [2]నరసి పుత్త్రవరులఁ
దగిలి కాచునట్టి తల్లి సర్పములకు
నేల యలిగి శాప మిచ్చె నయ్యా.

160 వ. అని సౌపర్ణాఖ్యాన శ్రవణకుతూహలపరులై యడిగిన.

157 1. పుట్టుడుతోడన — డా. పుట్టుటతోడనె — టి; పుట్టగతోడనె — కం. చూ. టీ; పుట్టిన—చా టా. 2. సంయుత — ల. 3. మానమద ప్రహారము— కూ కె కొ.చె.చే.టు మఱికొన్ని ప్రతులు. 4. శమత్వము — ఉ.ఊ.ఋ.ఎ.ఏ.ఐ. ఒ ఓ.ఔ.క.గ చ.జ.ట.డ.త.ద.ప.బ; శమంబును — చ శ.ష.స ప్రాచీన ముద్రిత ప్రతులు; 5. శాస్త్రము వేద విద్యనుష్ఠానము — చు.

158 1. సంభవుండవు — ఊ.ఏ య. 2. బ్రాహ్మణులగువారల — ఏ.ట.త.బ.ర. 3. నివర్తించె — జ; నివర్తించు — కూ.కొ; యుడిగించు—కె.

159 1. నోటమి నెగ్గును — పెక్కు ప్రతులు; నోటయు నెగ్గును—కె; నోటము నెగ్గును — స.శ. 2. తల్లి — పెక్కు ప్రతులు; తనదు—న.ర.

161 ఉ. [1]రాజకులాగ్రగణ్య మృగరాజపరాక్రమ రాజరాజ వి
భ్రాజితశుభ్రకీర్తి పరిపాండుర సర్వదిగంతరాళ ఘో
రాజిముఖోపలబ్ధ విజయ ప్రమదాశ్రిత బాహుదండ ని
స్తేజిత వైరివీర కులదీప [2]మృడప్రియ విష్ణువర్ధనా.

162 క. ఆదిక్షత్రచరిత్ర ధరాదేవాశీఃపరంపరావర్ధితని
త్యోదయ [1]సత్యోదిత [2]విమలాదిత్యతనూజవిక్రమాదిత్యనిభా.

163 తోటకము. నిరవద్యనరేశ్వర నిత్యనిరంతర ధర్మమతీ గుణధామ జగ
త్పరి[1]పూరిత[2]కీర్తి[3]విభాసి విభాకరతేజ నృపోత్తమ కాంతినిధీ.

గద్యము

164 ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్ట ప్రణీతంబైన శ్రీమహాభార
తంబునం దాదిపర్వంబున ననుక్రమణికయును బౌష్యోదంక
మాహాత్మ్యంబును భృగువంశ కీర్తనంబు నన్నది
ప్రథమాశ్వాసము.

161 1. ఈ పద్యము పెక్కు ప్రతులలో లేదు. కొన్నింట నిది 'ఆదిక్షత్ర' పద్యము తరువాత నున్నది 2. బుధప్రియ—అ.ఇ.ఊ.ప.త.ల.స; మృదుప్రియ — చూ.

162 1. సత్యాధిక — ఇ ఎ ఔ.డ.థ; సత్యనిధీ—క. 2. విమలాదిత్యాత్మజ నిరంతరానందమతీ — స.

163 1. పూజిత కీర్తి—టు. 2. శాశ్వతకీర్తి విభాకరతేజ—ఊ. 3. విభాసితభాస్కర — ఈ.చ.శ.ష; విభాసి ప్రభాకరతేజ — స.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - ద్వితీయాశ్వాసము

1 శ్రీవనితా వల్లభ [1]వేంగివిషయాధీశ కావ్య [2]గీత ప్రియ నా
నావనినాథ కిరీటతటీవిలసద్రత్న సంఘటితపదకమలా.

—: కద్రూ వినతలు పుత్త్రులం గోరి పడయుట :—

సం. 1-14-5

2 వ. అక్కథకుండు శౌనకాది మహామునులకుం జెప్పె నాదియుగంబునం గశ్యప ప్రజాపతి భార్యలైన [1]కద్రువయు వినతయు నను వారలు పుత్త్రార్థినులై యనేకసహస్ర వర్షంబులు కశ్యపు నారాధించినం గశ్యపుండును బ్రసన్నుండై మీ కోరిన వరంబు లిచ్చెద వేఁడుం డనిన.

3 తరలము. అనలతేజులు దీర్ఘదేహులునైన యట్టి తనూజులన్
వినుత సత్త్వులఁ గోరెఁ గద్రువ వేవురం గడు వేడ్కతో
వినత గోరె సుపుత్త్రులన్ భుజవీర్యవంతుల వారి కం
టెను బలాధికులైనవారిఁ గడింది వీరుల నిద్దఱన్.

---

1 1. వేఁగి - వా ; వేగివిషయ - పి. 2. గీతి - స.

2 1. కద్రువు - ఇ.ఒ గి.చ.ప.

4 వ. కశ్యప ప్రజా[1]పతి తొల్లి పెద్దకాలంబు తపంబు సేసి పుత్త్రి[2]కామేష్టిఁ జేసెఁ గావునఁ గద్రువకు [3]వేవురు కొడుకులను వినతకు నిద్దఱు కొడుకులను వారి కోరిన యట్ల యిచ్చి గర్భంబు లిమ్ముగా రక్షింపం బనిచిన నయ్యిద్దఱును దద్దయు సంతసిల్లి యున్నంత గర్భంబులు గొండొకకాలంబునకు నండంబు లైన నయ్యండంబులు ఘృతకుండంబులం బెట్టి రక్షించు చున్నంత నేనూఱేండ్లకుఁ [4]గద్రూగర్భాండంబులు తరతరంబ యవిసిన నందు శేష వాసు క్యైరావత తక్షక కర్కోటక ధనంజయ కాళియ మణినాగాపూరణ పింజర [5]కైలాపుత్త్ర వామన నీలానీల కల్మాష శబలార్య కోగ్రక కలశపోతక [6]సురాముఖ దధిముఖ విమలపిండ కాప్త [7]కరోటక శంఖ వాలి శిఖ [8]నిష్ఠానక హేమగుహ నహుష పింగళ బాహ్యకర్ణ హస్తిపద ముద్గరపిండక కంబ లాశ్వతర కాళీయక వృత్త సంవర్తక [9]పద్మ [10]శంఖముఖ [11]కూష్మాండక క్షేమక పిండారక కరవీర పుష్పదంష్ట్రి [12]బిల్వక [13]బిల్వపాండర మూషకాద శంఖశిరః [14]పూర్ణభద్ర హరిద్ర కాపరాజిత జ్యోతిక శ్రీవహ కౌరవ్య ధృతరాష్ట్రి [15]శంఖపిండ వీర్యవ ద్విరజస్సుబాహు శాలిపిండ [16]హస్తిపిండ పిఠరక [17]సుముఖ [18]కౌణపాశన [19]కుఠర కుంజర ప్రభాకర కుముద కుముదాక్ష తిత్తిరి హలిక [20]కర్దమ బహుమూలక కర్కరాకర్కర కుండోదర మహోదరు లాదిగాఁగల వేవురు నాగముఖ్యులు పుట్టిన.

—: అనూరుఁడు జనించి వినతకు శాప మిచ్చుట :—

సం. 1-14-14

5 క. తన గర్భాండంబుల రెంటను బ్రియనందనులు [1]వెలువడమి నతి లజ్జా
వనత యయి వినత పుత్త్రార్థిని యొక యండంబు విగతధృతి నవియించెన్.

4 1. పతియును దొల్లి, పతియుందొ – కొన్ని ప్రతులు. 2 కామేష్టి జేసినవాడు గావున – పెక్కుప్రతులు; కామే వేల్చినవాడు గావున – త. 3. వేవుర గొడుకులను – ఋ.ఒ.ఔ క.ఖ గ త వా ష శ. 4 గద్రువగర్భాండంబులు – పెక్కుప్రతులు 5 ఏలాపత్త్ర – భం. నీల 6 సుమనోముఖ – భం. సుమనాఖ్య—నీల. 7. కోటనక – భం. 8. నిష్ఠ్యానక – భం; నిష్టానక – నీల. 9. ద్వావద్మా – భం నీల 10 శంఖనక – భం. 11. స్ఫండక – భం. 12 ఏళక – భం 13 బిల్వపాండుక – భం: బిల్వపాండుర – నీల 14. పూర్ణదంష్ట్ర – భం. 15. పుష్కర—శల్యక – భం. 16. హస్తిభద్ర – భం. 17. ముఖర – భం. 18. కోణవాసన – భం. 19 కురర – భం. 20 కర్దమ—బహుమూల – ఇవి భం. ప్రతిలో లేవు.

5 1. వెలువడమి కతి – ఈ.బ.మ.

6 క. దాన నపరార్ధకాయ విహీనుఁడు పూర్వార్ధతను సహితుఁ డరుణుఁ డనం
గా నుదయించె సుతుండు మహానీతి [1]యుతుండు తల్లి కప్రియ [2]మెసఁగన్.

7 వ. ఇట్లు వికలాంగుండై పుట్టిన యనూరుండు వినతకు నలిగి నన్ను సంపూర్ణ శరీరుం గానీక యండం బవియించిన యవినీతవు కావున నీవు నీ సవతికి దాసివై యేనూఱేం డ్లుండుమని శాపం బిచ్చి యింక నీ రెండవ యండంబు తనకుఁదాన యవియునంతకు నుండ నిమ్మిందుఁ బుట్టెడు పుత్త్రుండు మహా బల పరాక్రమ సంపన్నుండు నీదాసీత్వంబు వాపు నని చెప్పి సూర్యరథసూతుండయి యరిగె వినతయు నయ్యండం బతిప్రయత్నంబునఁ రక్షించుకొని యుండె నంత.

—: దేవాసురు లమృతమును బడయఁ గోరి సముద్రమును మథించుట :—

సం. 1-15-5

8 క. అమరాసుర వీరులు మున్నమల పయోరాశిఁ [1]ద్రచ్చి యమృతము వడయన్
సమకట్టి సురేంద్రపురోగములై హరి హర హిరణ్యగర్భులతోడన్.

9 ఉ. మేరు మహా మహీధరము మీఁదికి నందఱుఁ బోయి యే క్రియన్
వారిధిఁ [1]ద్రచ్చువారము ధ్రువంబుగ దానికిఁ గవ్వమెద్ది యా
ధారము దాని కెద్ది యని తద్దయు [2]వెచ్చడి యున్న నచ్యుతాం
భోరుహ గర్భు లిద్దఱును బూనిరి సర్వము నిర్వహింపఁగన్.

10 చ. [1]అరుదుగ సర్వశైలముల [2]యంత తనర్పును నార్జవంబు ను
స్థిరతయు నోషధీరసవిశేషతయుం గల దుత్తమంబు మం
థర కుధరంబు [3]గవ్వ మగు [4]దానికి నంచును నిశ్చయించి య
య్యిరువురుఁ బంపఁగాఁ బెఱికి యెత్తె ననంతుఁడు తద్గిరీంద్రమున్.

6 1 పరుండు — అ.గ.ట. 2. మొదవన్ — బొ.క.డ.త.ల స ; మొనరన్ — ఆ.ఏ. న.ర.స.

8 1. తర్చి — ఋ.స $శ_1$; దరచి — ఖ.

9 1. దర్చువారము — స.శ 2. జేడ్పడి - ఉ.న.ల ; బెంపరి - ఆ.ర.స.

10 1. అరయగ - అ ఈ బ.వ 2. యందుఁ దనర్పును - స 3. గవ్వముగదా యని యంచును — మ య. 4. దానిది యంచును — ఆ.ఈ.ఉ.ప మ.స.

11 వ. ఇట్లు పదునొకండు వేల యోజనంబుల తనర్పును నంతియ [1]పాఁతునుం గల [2]మంథరనగం బనంతుం డనంత శక్తిం బెఱికి యెత్తిన నందఱును నప్పర్వతంబు దెచ్చి సముద్రంబులో వైచి దానిక్రింద నాధారంబుగాఁ గూర్మరాజు [3]నియమించి [4]యోక్త్రంబుగా వాసుకి నమర్చి.

12 శా. క్షోణీచక్ర [1]భరంబు గ్రక్కదల దిక్కుల్ మ్రోయఁగా నార్చి య
క్షీణోత్సాహసమేతులై రయమునన్ గీర్వాణులుం బూర్వగీ
ర్వాణవ్రాతము నబ్ధిఁ [2]ద్రచ్చునెడఁ దద్వ్యాకృష్టనాగానన
శ్రేణీప్రోద్ధ విషాగ్ని ధూమ వితతుల్ [3]సేసెం[4]బయోదావలిన్.

13 క. ఉరగపతి తలల[1]వల నురుతరజవమున నసురు లూఁది తత్పుచ్ఛము ని
ర్జరవరు లూఁది మహామత్సరమున వడిఁ ద్రచ్చి త్రిచ్చి జవమఱియున్నన్.

14 క. నారాయణుండు వారి కవారిత జవసత్త్వములు ధ్రువంబుగ నిచ్చెన్
వారును దొల్లిటికంటె నపార [1]ప్రారంభులై రపరిమిత శక్తిన్.

15 చ. ఉడుగక యొండొరుం [1]జఱచి యొక్క [2]బలంబున దేవదానవుల్
వడిగొని [3]వార్ధి నిట్లు దరువం దరువన్ విష [4]ముద్భవిల్లి నల్
గడలను విస్ఫులింగములు [5]గప్పఁగఁ [6]బర్విన దానిఁ జెచ్చెరన్
మృడుఁడు గడంగి పట్టుకొని మ్రింగి గళంబున నిల్పెఁ బొల్పుగన్.

11 1 లోతు – పెక్కు ప్రతులు. 2. మందరమహానగంబు — న.య.ర.ష. 3. నియోగించి – అ.ఈ.ఔ.గ. 4. సూత్రంబు — ఆ.ఋ.క న.బ.వ, నేత్రంబు – ఇ.ఒ.క.శ.

12 1 తలంబు — స. 2 దర్చు — న.స.శ$_1$. 3. సేరెం బయోదావలిన్ — ల.స. 4. బయోదాకృతిన్ — ఆ.

13 1 దెస – ఐ.గ.న.ర.

ఉరగపతి తలల వలనుగ
నురుజవమున నసురు లూదియును బుచ్ఛము ని
ర్జరవరు లూదియును మహా
భరమునవడి దర్చితర్చి (ద్రచ్చిత్రచ్చి) వసమఱి యున్నన్ — శ$_1$.స.

14 1. పరాక్రములునై — స.

15 1. బొదివి — ద.స. 2 మొగంబున – ఆ.స; జవంబున – ఔ.స. 3. యిట్లువార్ధి — పెక్కు ప్రతులు. 4. ముద్భవిల్లుడున్ గడువడి — ఓ. 5. గప్పుచు — అ ఎ.క ఖ.జ.త.న.ప.య; గ్రమ్మగ — ఓ. 6. జేర్చిన — ఇ.

16 వ. [1]మఱియు [2]జ్యేష్ఠయుఁ జంద్రుండును [3]శ్రీయును నుచ్చైశ్శ్రవంబును
గౌస్తుభంబును[4] [5]నైరావణ [6]గజంబును నమృత పూర్ణశ్వేతకమండలుధరుం
డైన ధన్వంతరియు నాదిగా ననేకంబు లుద్భవిల్లిన నందుఁ ద్రిభువన వంద్య
యయిన శ్రీదేవియు నిజప్రభాపటల [7]పర్యుదస్తప్రభాకరగభస్తివిస్తరం
బయిన కౌస్తుభంబును నారాయణువక్షస్స్థలంబున విలసిల్లె నుచ్చైశ్శ్రవం
బను యుగ్యంబు [8]నైరావణ గజంబును సురరాజయోగ్యంబు లయ్యె నంత
నయ్యమృతంబు నసురులు చేకొనిన.

17 క. నారాయణుండు కృత్రిమ నారీరూపమునఁ దన్మనంబుల కతి మో
హారంభకారుఁడై యమరారులచేఁ గ్రమ్మఱంగ నమృతము [1]గొనియెన్.

18 వ. ఇట్లుపాయంబున నసురుల వంచించి యమృతంబు గొని విష్ణుదేవుండు దేవతల
కిచ్చిన నయ్యమృతంబు దేవత లుపయోగించుచో దేవరూపంబు దాల్చి
[1]రాహువు వేల్పులబంతి [2]నయ్యమృతం [3]బుపయోగించుచున్నఁ దత్సమీపం
బున నున్న చంద్రాదిత్యులు [4]వాని నెఱింగి నారాయణునకుం జెప్పిన
నయ్యమృతంబు వాని కంఠబిలంబు సొరక ముందఱ.

19 క. అమరారి[1]మర్దనుఁడు చక్రము గ్రక్కున [2]నేయ రాహుకంఠము దెగి దే
హము ధరణిఁ బడియెఁ దన్ముఖ మమృత స్పర్శమున నక్షయంబై నిలిచెన్.

16 1 మఱియు నమృతంబును — వా.శ. ఇతర ప్రతులు. 2. జ్యేష్ఠయుఁ జంద్రుండును— పెక్కు ప్రతులలో లేదు. 3 శ్రీయును సురాదేవియు — అ.ప క. 4 ధన్వంతరియు— వా. శ. ఇతర ప్రతులు. 5. పెక్కు ప్రతులలో లేదు. కొన్నింట 'ఐరావతంబు'—అని రూపము. 6. గజంబును నమృతపూర్ణశ్వేత కమండలుధరుండైన ధన్వంతరియు — ఈ పాఠము ఆ.ప.క.ల ప్రతులలో కలదు. మూలమున కిది యనుగుణముగనున్నది. 7. పర్యస్త — ఈ.ఉ ట త.ప స ; పర్యాప్త — ఆ.ప.క.ఖ.ర. 8. పెక్కు ప్రతులలో లేదు.

17 1 వడసెన్ — ట బ

18 1. రాహుకేతువులు - అని పెక్కు ప్రతులు. కాని యిది మూలానుగుణము కాదు. 2. నయ్యమృతంబు ద్రావం — ఈ.ఉ.జ.డ ; నయ్యమృతంబు ద్రావంబోయిన - అ ట.వ. 3. బుపయోగింప బోయిన— బుపయోగింపనున్న — అని పాఠాంతరములు. 4. దాని — ఇ ఒ.ప య

19 1. దమను కరచక్రము గ్రక్కున గొనియె రాహుకంఠము - ఆ.మ; మథనకరచక్రము గ్రక్కున గొనియె - డ. 2 గొనిన — య.

20 వ. నాఁటంగోలె [1]రాహువునకుఁ జంద్రాదిత్యులతోడి [2]విరోధంబు శాశ్వతంబయి ప్రవర్తిల్లుచుండె.

-: దేవ దానవుల యుద్ధము :-

సం. 1–11–10

21 సీ. అంత దేవాహితు లమృతంబు గానక యెంతయు [1]నలిగి బలీంద్రుఁ గూడి
మంతనం బుండి యమర్త్యులతోడి [2]పొత్తింతియ చాలు నింకేల యనుచు
[3]సంతసకట్టి యుత్సాహ సమేతులై యంతంబు లేని రథాశ్వములను
దంతుల సమితపదాతుల నొడఁ గూర్చి యంతకాకారులై యార్చి యమర

ఆ. వరులఁ దాఁకి యేసి రురుతర శర పఙ్క్తి జాత వాత రయ విధూతమగుచుఁ
జెదర జలదపంక్తి బెదర వజ్రాయుధుహృదయ ముదిలకొనఁగఁ ద్రిదశగణము.

22 మహాస్రగ్ధర.

అమరేంద్రారాతు లిట్లాహవముఖమున నేయంగఁ [1]దత్తీక్ష్ణబాణౌ
ఘము ఘోరంబై సురానీకము పయిఁ బెలుచం[2]గప్పినంజూచి [3]దైత్యో
త్తములం గోదండ [4]చక్రోద్యతభుజులు మహాదారుణుల్ వీరలక్ష్మీ
రమణుల్ దుర్వారవాత్యారయమున నరనారాయణుల్ దాఁకి రల్కన్.

23 మ. నరచాప ప్రవిముక్త దారుణ బృహన్నారాచధారల్ భయం
కర దైతేయ నికాయ కాయములపైఁ గప్పెన్ దిశల్ [1]నిండ బం
ధుర ధాత్రీధర తుంగ శృంగ తట సందోహంబుపైఁ గప్పు దు
ర్ధర ధారా ధర ముక్త సంతత పయోధారావళిం బోలుచున్.

---

20 1. రాహునకు—ఆ.ఇ.ఈ.ఉ ఐ,ఒ ఖ.డ.త. 2 విరోధాను బంధంబు—అ ఉ.ఒ; వైరంబు—ఏ. మ.

21 1. వగచి—ఎ చ.ట.ద ప.య.శ ష. 2 పొందింతియ—ఔ.త.న.మ శ.ష.శర 3 నెంతయు సమకట్టి యీర్ష్యా సమేతులై—న.

22 దత్తీవ్ర—న. 2. గ్రమ్మినం—ఎ. 3 దైత్యాధములం— కొన్నిప్రతులు. 4 చక్రోద్ధత—కొన్నిప్రతులు.

23 1. నిండి— కొన్నిప్రతులు

24 మ. పతదుర్వీధర ధాతునిర్ఝరజలాఘంబై మహా దేహ ని
ర్గతసాంద్రారుణపూర మొక్కమొగి నొల్కం [1]ద్రెస్సి నారాయణో
న్నతదోర్దండ విముక్త చక్ర నిహతిన్ నాకద్విషన్మస్తక
ప్రతతుల్ ఘోరరణంబునం బడియె భూభాగంబు [2]గంపింపఁగన్.

25 వ. ఇట్లు సముద్రతీరంబున నమరాసురులకు నతిఘోరయుద్ధం బయ్యె నందు నరనారాయణు లపారపరాక్రములై యసురవీరులఁ [1]బెక్కండ్రం జంపిన నుక్కడంగి [2]దెసచెడి యసురులు సముద్రంబు [3]సొచ్చిన నమరులు సమరలబ్ధ విజయులై యమరపతి నమృతరక్షణార్థంబు ప్రార్థించి యథాస్థానంబున మంథరనగంబుఁ [4]బ్రతిష్ఠాపించి తమ తమ నివాసంబులకుం జని సుఖంబుండి రంత.

—: *కద్రూవినత లుచ్చైశ్శ్రవమును జూచి పందెములు నఱచుట* :—
సం. 1-18-1

26 క. అమృతముతో నుద్భవమై యమరేశ్వరయోగ్యమైన హయరత్నము త
ద్విమలోదధితీరంబునఁ గొమరుఁగ నేకతమ యుచ్చుఁ గ్రుమ్మరుచున్నన్.

27 వ. [1]కద్రువయు వినతయు వినోదార్థంబు విహరించువారు కరిమకర [2]నికరాఘాత జాత వాతోద్ధూత తుంగ [3]తరంగాగ్ర సముచ్ఛలజ్జలకణాసార [4]చ్ఛటాచ్ఛాదిత గగనతలంబైన దాని [5]నుద్యానవనంబునుంబోలె బహు విద్రుమలతాలంకృతంబైనదాని [6]నాటక ప్రయోగంబునుంబోలె ఘనరసపాత్ర [7]శోభిత రంగరమ్యంబైనదాని [8]దివంబునుం బోలె నహిమకర [9]భరితంబైన దాని మఱియు.

24 1. ద్రస్సి—ఎ.జ బ స; ద్రెవ్వి—మ. 2. గంపించుచున్—స

25 1. బెక్కండ్ర నుక్కడంగజంపిన— ఔ.బ. 2. దెసచెడి శేషించిన యసురులు — ఎ స. 3. సొరబారిన—కొన్నిప్రతులు 4 బ్రతిష్ఠించి—పెక్కుప్రతులు.

27 1. అట్టియెడ కద్రువ— గి.వా. 2. నికరకరాఘాత—పెక్కుప్రతులు. 3 తరంగాగ్ర సంఘట్టన—ర.స. 4. ఛటాస్ఫోటిత— ఆ.ఊ; ఛటాఛోటిత— క.త.స. 5. ఉద్యాన వనంబునుంబోలె......భరితంబైన దానివఱకు న ప్రతిలోలేదు 6. నాటక ప్రబంధంబునుంబోలె— ఓ. 7. శోభిత తరంగ— అ.ఉ.ప.బ 8. దివసంబు— అ; దివసకరుండునుంబోలె— స. 9. చరితంబయిన దాని— స.

28 చ. అలఘు ఫణీంద్ర లోక కుహరాంతర [1]దీప్త మణిస్ఫురత్ప్రభా
వలి గలదాని శశ్వ[2]దుదవాస మహావ్రత శీతపీడితా
చలముని సౌఖ్యహేతువిలసద్బడబాగ్ని శిఖాచయంబులన్
వెలుఁగెడుదానిఁ గాంచి రరవిందనిభానన లమ్మహోదధిన్.

29 మ. వివిధోత్తుంగ తరంగ[1]ఘట్టిత చలద్వేలావనై లావలీ
లవలీ లుంగ లవంగ [2]సంగత లతా లాస్యంబు లీక్షించుచున్
ధవళాక్షుల్ సని కాంచి రంత నెదురం దత్తీరదేశంబునం
దవదాతాంబుజ ఫేనపుంజనిభు నయ్యశ్వోత్తమున్ దవ్వులన్.

30 వ. కని కద్రువ వినతంజూచి [1]చూడవె [2]యల్లయతిధవళంబైన యశ్వంబునందు సంపూర్ణచంద్రు నందు [3]నల్లయుంబోలె వాలప్రదేశంబునందు [4]నల్లయై యున్నది యనిన విని వినత నగి నీవేకన్నులం జూచితే యక్క యెక్కడిది [5]నల్ల యీ యశ్వరాజుమూర్తి మహాపురుషకీర్తియుంబోలె నతినిర్మలంబై యొప్పుచున్నయది [6]యనిన విని నవ్వి వినతకుఁ గద్రువ యిట్లనియె.

31 తే. అమ్మహాశ్వంబు ధవళదేహంబు [1]నందు నల్లగలిగిన నీ విప్డు నాకుదాసి
వగుము మఱియందు నల్లలేదయ్యేనేని నీకు నేదాసి నగుదుఁ బన్నిదము
[2]సఱుము.

28 1. దీప- ఇ ఈ.ట వ స 2. దువవాస — పెక్కుప్రతులు. 3. దీనితరువాత కొన్ని ప్రతులలో 'మఱియును' అను చిన్న వచనము కలదు

29 1 ఘట్టన—అ.ఈ.ఉ ఊ.ఐ.చ.ట.ద వా. శ.ష శ; ఘట్టిత—పెక్కుప్రతులు. 2. సంతత- ఎ.స.శ.

30 1. చూచితే- అ.ఈ.ఉ ఎ జ వ 2. యల్లయంగంబులయందునతి—మ. 3 నల్లన యుంబోలె- ఈ, కందునుంబోలె-ర. స; కళంకంబునుంబోలె- ఉ. డ; కళంకునుం బోలె-అ; నైల్యంబునుంబోలె- మ 4. నల్లనై -కొన్ని ప్రతులు. 5. నల్లన-ఓ ట న 6. యనిన నవ్వివినతకు- ఊ. య.

31 1. తోఁక—స. 2 సఱుము—బ్రౌ.స. సూ.సం. శ ; సఱము—ఉ.డ.వా.పీ. ఇంకను పెక్కు వ్రాఁత ప్రతులు ; సుమ్ము — ర.

32 వ. అని యిట్లిద్దఱు నొండొరులకు దాసీత్వంబు [1]పణంబుగా నొడివి పన్నిదంబు
సఱచిన వినత యయ్యశ్వంబు డాసి చూతము రమ్మనినఁ గద్రువయు నిప్పుడు
ప్రొద్దు[2]లేదు ఱేపక[3]డయ [4]చూతమని యిద్దఱు మగుడివచ్చి [5]తమ నివాసం
బులకుం బోయియున్నయప్పుడు.

33 సీ. కద్రువ కొడుకుల కడ కేఁగి యేను [1]మిమ్మందఱ [2]వేఁడెద నన్నలార
నాపంపు సేయుండు నన్ను [3]రక్షింపుఁడు కామచారులకు దుష్కరముగలదె
[4]యుల్లతెల్లని తురగోత్తమువాలంబు నల్లసేసితి రేని నాకుదాసి
యగు మన వినత మీరట్లు సేయనినాఁడు దానికి మఱి యేను దాసి నగుదు

ఆ. జంటపన్నిదంబు సఱచితి మిట్లుగాఁ ననినఁ బాములెల్ల ననయమిదియుఁ
దల్లి పనిచె నని యధర్మువుసేయంగ [5]నగునె [6]యెఱుక[7]గలరె మగువలెందు.

34 వ. [1]అని యందఱుఁ దమలో విచారించి యధర్మా[2]రంభంబునకు సుముఖులు
[3]గాక యున్నఁ గద్రువ [4]కోపోద్దీపితముఖయై.

35 క. అనుపమ[1]ముగ జనమేజయుఁడను జనపతి సేయుసర్పయాగ నిమిత్తం
బునఁ [2]బాములు పంచత్వము [3]సనియెడమని [4]యురగములకు శాపం బిచ్చెన్.

32 1 పణంబుగా- పెక్కు ప్రతులలో లేదు. 2. లేదు- దీనితరువాత "పతిపరిచర్యా కాలంబునయ్యె''— ఓ గి. $గి_1$ ద.య ల వ.వా. మూలములో నీ భావము లేదు. పెక్కుతాళపత్రప్రతులలోను లేదు 3. కడచూతము—అ.ఈ.ప.ర.శ; కడఁజూతము—$గి_1$ మ ష. 4 చూతమురమ్మనిన—కొన్నిప్రతులు 5 నిజ—ఓ; తమతమ—పెక్కు ప్రతులు.

33 1. మిమ్మడిగెదనొక వరంబన్నలార—ఋ 2. అడిగెద-త.ల.స. 3 మన్నింపుడు—న 4. యొడలు- చ శ.ష, యల్లతెల్లనితురగాధిపు-ఏ ప్రౌ.భాసం.బ్రౌ.పీ.స. 5. దగునె—ల. 6. యడరుగలదె మగువయందు-ఉ. 7. గలదె మగువలందు—ల.

34 1. అని తమలోనందరు విచారించుకొని—ఊ.ర.ల; అని తమలో నందరు-పెక్కు ప్రతులు. 2, చరణంబు- ఆ.ఏ మ. 3. గాకున్న- కొన్నిప్రతులు. 4. రోషోద్దీపితయై- అ.ఉ.ఓ.జ.డ.

35 1. మగు-కొన్నిప్రతులు. 2. బాములెల్లమృతులై-జ; బాములెల్ల మృతమైన-న; బంచత్వము బొందగ- ర.ల స, 3. సనియెదరని- అ.ఉ.ఎ న; సనియెడమని-త.ర; సనియెడునని- మ. 4. యురగులకును- ఓ.ద ర.

36 వ. అందు [1]శాపానుభవభీత చిత్తుం[2]డై కర్కోటకుం డనువాఁడు తల్లి పంచిన [3]రూపంబున నుచ్చైశ్శ్రవంబువాలంబు నీలంబుగాఁ [4]బట్టి [5]వ్రేలు[6]చున్న మఱునాఁడు ఱేపకడయ కద్రువయు వినతయుం జని యత్తురంగంబుఁ [7]జూచి వినత యోటువడి కద్రువకు దాసియై [8]నోసి పనులు సేయు చున్నంతఁ బంచశత వర్షంబులు [9]నిండి [10] రెండవయండం [11]బవిసిన నందు.

—: *వినతకు గరుడుండు జనియించుట* :—

సం. 1-20-4

37 ఉ. ఆతత [1]పక్షమారుతరయప్రవికంపిత ఘూర్ణితాచల
వ్రాతమహార్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వల[2]ప్రభా
ధూతపతంగతేజుఁ డుదితుండయి తార్క్ష్యుఁడు తల్లికిన్ మనః
ప్రీతి యొనర్చుచున్ నెగసె భీమజవంబున నభ్రవీథికిన్.

38 క. దారుణకల్పాంత మరుత్ప్రేరిత హవ్యవహశిఖల పెల్లిది యని బృం
దారకముని బృందస్తుతి [1]బోరనఁ దానగ్ని [2]సూక్తములతో [3]నెసఁగెన్.

39 వ. అంత.

40 క. హరికులిశ[1]క్షతి [2]యెఱుఁగని గురుతరపక్షములతోడి కులగిరివోలెన్
[3]గరుడండు [4]గగనగతి నురుతరజవమున నరుగుదెంచి తల్లికి మ్రొక్కెన్.

36 1. శాపఫలానుభవభీతుండై_ఐ.మ.య; శాపానుభవభీతుండై_అ.ఆ.ఇ.ఉ ఋ.ఒ ఓ క.గ.త ప ల. 2. డైన_మ. 3. మార్గంబున_ఆ. 4. జుట్టి_అ. 5. వ్రేలిన_ ఆ.ఇ.ఋ. ఎ.ఐ.ఒ.డ.ద.న ర ల 6 చుండెనంత_ఓ. 7. జూచిన నందువినత_ర. 8. యోపిన_ పెక్కుప్రతులు; నొడివిన_బ.శ.స;యొరసి_ర. 9. నిండిన_కొన్నిప్రతులు. 10. వినత సంగ్రహించిన యండం బవిసిన నందు_అ ఈ.ఉ ఏ.క-ఖ. 11. బవిసె_ఎ.ఖ.

37 1. పత్ర_ఉ. 2. ప్రభోద్భూత_ఏ.ఓ.ఔ.క ద.ల.స.

38 1. బోరనగా_ య.ల.స; భోరనగా_ అ.ఈ. గణ ఛ.య.ర.శ.; భోరున_ఎ.ఏ. 2 సూత్రములతో_ గణ. ఛ. 3. నెగసెన్_పెక్కుప్రతులు; నొప్పెన్_ ఔ; నెగడెన్_ న. వెలసెన్_ఛ.

40 1. క్షత మెరుగని_ న.ర. 2. దొరగిన_ఔ 3. గరుడండు_అ.ఇ.ఉ.య.స. 4. గగనమున నురుతరగతి నరుదెంచియపుడు_ స.

వ. ఇట్లు నిజజననికి మ్రొక్కి కద్రువ పాలికిం బోయి.

చ. తడయక [1]మ్రొక్కియున్న వినతాసుతునప్పుడు సూచియాత్మలో
నిడుగడఁ జేయుచుం గడు సహింపక కద్రువ వానిఁ బిల్చి నా
కొడుకుల నెల్ల నెత్తికొని క్రుమ్మరుచుండుమ యేమి పంచినన్
[2]మడవక [3]చేయు మీవని సమర్పణసేసెఁ బ్రభుత్వ[4]మేర్పడన్.

వ. గరుడండును గద్రువ [1]పంచినపను లెల్లను [2]వినత యనుమతంబున నతివినయ పరుండై చేయుచు.

క. ఆపన్నగముఖ్యులఁ దన [1]వీపునఁ బెట్టికొని పఱచి [2]విపినములు మహా
ద్వీపములు [3]గిరులు [4]నఖిల[5]దిశాపతిపురములును [6]జూపె [7]జన వారలకున్.

వ. ఒక్కనాఁడు సప్తమారుతజవంబున సప్తాశ్వమండలంబుదాఁక నెగసిన నమ్మార్తాండు చండకిరణంబుల వేఁడిమి దాఁకి [1]మాఁడి గరుడని వీపుననున్న [2]యురగులు [3]దొరఁగి నేలంబడి మూర్ఛవోయినం జూచి కద్రువ గడునలిగి గరుడనిం బదరి యతిభక్తి నింద్రు [4]నారాధించి.

1. ఈ వచనము పెక్కువ్రాఁతప్రతులలోను, శ.ష.లలోనులేదు.

2 1. వచ్చి—క.వ. 2. మదువక—అ ఉ ఐ ఓ.ఔ.గి.చ.డ.ల.శ.ష.స ళ; మడపక—న. 3 చేయుమాయని_ఒ. 4. సంపదన్—ఈ.

3 1. చెప్పిన—ఓ.ద. 2. వినతానుమతంబున_మ.

4 1. వీఁపు — వీపుశబ్దములో సరసున్న లేదని కొందఱు—వీ.శ.ష. 2. కొన్ని ప్రతులలో—విపినముల, ద్వీపముల, గిరుల ; పురములను అని ద్వితీయాంతరూపములున్నవి. 3 నదులు_ఓ.ర స, గిరు లలఘు_అనం; 4. సకల—అ ఓ క.గ.ణ 5. దిశాపాల పురములు- పెక్కు ప్రతులు; దిశాపతి పురములును_ న.6. జూ పజనువారలకున్_ఏ.మ. 7 జని—పెక్కుప్రతులు

5 1. మాడి—ఆ.ఋ.చ.డ.బ.శ ష. ప్రతులలోలేదు. 2. యురగంబులెల్ల—అ.ఈ.ఉ. ఐ. ఒ. 3. సోల—అ.ఈ.ఉ.ల స.ళ; సొరిగి—ఔ.ట త ద.ప.బ.స. 4. ఆరాధించి తరువాత—అ.ఈ ఉ క.చ.ల.శ.ష. ప్రతులలో నీవాక్యము అధికముగా కలదు — 'నానావిధస్తుతుల నిట్లనియె '

46. చ. నరసుర [1]సిద్ధకింపురుష [2]నాగనభశ్చరముఖ్యులెల్ల నీ
[3]కరుణయ [4]వేచి [5]మంద్రుడు త్రిజగంబులు నీ కులిశాభిరక్షణ
స్ఫురణన చేసి సుస్థిరతఁ బొందుఁ బురందర [6]సర్వలోకసుం
దర శరణంబు నాకగుము దానవసూదన పాకశాసనా.

47 వ. అని స్తుతియించి పర్జన్య [1]ప్రసాదంబున మహావృష్టి గొడుకుల పయిం గురియించి [2]యయ్యురగుల విగత పరితాపులం జేసి కద్రువ గర్వంబున నుఱక [3]గరుడని వినతనుం బనులు గొనుచున్నంత నొక్కనాఁడు గరుడండు తల్లి కిట్లనియె.

48 ఉ. ఆయత పక్ష తుండ హతి నక్కులశైలము [1]లెల్ల నుగ్గుగాఁ
జేయు మహా[2]బలంబును బ్రసిద్ధియునుం గల నాకు [3]నీ పనిం
బాయక [4]వీపునం [5]దవడుఁ బాముల మోవను వారికిం బనుల్
[6]సేయను నేమి కారణము సెప్పుము దీనిఁ బయోరుహాననా.

49 వ. అని యడిగిన వినత తనకుం గద్రువతోడి పన్నిదంబున నైన దాసీత్వంబును దత్కారణం[1]బైన [2]యనూరు శాపంబును గొడుకున కేర్పడం జెప్పి యిట్లనియె.

46 1. యక్ష— ఓ.బ్రౌ. 2. వియచ్చర—ట.థ. 3. కరుణనుగాదె— ఔ. 4. చేసి—న. 5. మంద్రు—అ.య. 6. భక్తలోక—డ.స.

47 1. ప్రసాదంబువడసి మహా—కొన్ని ప్రతులు. 2 యయ్యురగుల—పెక్కు ప్రతులలో లేదు. 3. గరుడని—అ.ఆ.ఇ ఈ.ఉ.ఊ ఏ ఐ.ఔ.క.ఖ గ.జ ట.ప , గరుడుడు—ఋ. చ.డ.త.ద బ.వ.శ.ష వీ — కొన్ని వ్రాత ప్రతులలో 'గరుడడు'. అనురూపము కాన్పించు చున్నది.

48 1. లైన—ప.న. 2. జవంబును—బ. 3. రేబగల్ పాయక—మ. 4. రొమ్మునందవడు — పెక్కు ప్రతులు (వీపునం—ఊ) 5. దెపుడు — పెక్కు ప్రతులు; దడవు—ట; దడవ—డ; నడుచు — మ; నందునిడి పాముల — ఏ. 6. సేయుచునుండ నేమియది సెప్పుము—ర

49 1. బును—పెక్కు ప్రతులు. 2. యనూరుశాపంబును—చాల ప్రతులలో లేదు.

50 క. నీకతమున నా దాస్యము ప్రాకటముగఁ బాయు ననిన [1]పలు [2]కెడలోనం
[3]జేకొని యీ యాఁడి నిర్గత శోకస్థితి నున్నదానఁ [4]జూవె ఖగేంద్రా.

51 వ. కొడుకులు సమర్థులైనం దల్లిదండ్రుల యిడుమలు వాయుట యెందునుం గలయది గావున [1]నీయట్టి సత్పుత్త్రుఁ బడసియు దాసి నై [2]యుండుదాననే యనిన విని వైనతేయుండు తద్దయు దుఃఖితుండై యొక్కనాఁడు కాద్రవేయుల కిట్లనియె.

52 క. [1]మా యీ దాస్యము వాయ నుపాయము సేయుండు నన్నుఁ బనుపుం డిష్టం
బేయది దాని నతెత్తు నజేయుఁడనై యమర[2]వరులచేఁ గొనియైనన్.

53 వ. అనిన [1]నయ్యురగులు గరుడని కిట్లనిరి.

54 చ. అమిత పరాక్రమంబును రయంబును లావును గల్గు ఖేచరో
త్తముఁడవు [1]పూని [2]నీ దయిన దాస్యముఁ [3]బాచికొనంగ నీకుఁ [4]జి
త్తము గలదేని భూరి భుజదర్పము శక్తియు నేర్పడంగ మా
కమృతము దెచ్చి యిమ్మనిన నవ్విహగేంద్రుఁడు సంతసంబునన్.

50 1. పలుకే నెడదన్—న 2 ఎద—అ.ఆ.ఎ త.ద ప మ.ర.వి శ.శర ష.స 3. గైకొని—గ 4 జువ్వె— ఊ ర.

51 1 నీయట్టి మహాసత్వసుపుత్త్రుం— కొన్ని ప్రతులు; నీయట్టి మహాజవసత్త్వ సంపన్న సుపుత్త్రు—స; నీయట్టి బలపరాక్రమ సత్త్వసంపన్నుండైన సుపుత్త్రు—న. 2. యుండుదునే— ట. న. శ.

52 1. మాయిద్దరి దాసీత్వము పాయ నుపాయంబు చెప్పి పనుపుం డిష్టం— అ. 2. వరులచే గొనియైనన్— అ ఆ.ఐ ఓ.ఖ ట.డ స వరులఁ జేకొని—వా.శ. మున్నగు ప్రతులు

53 1. దీని తరువాత గి.జ.ట డ.య.ల.వ.వా. ప్రతులలో కరుణించి అని కలదు.

54 1. నీవు — అ.ఇ ఈ.ఉ ఋ ఔ.క.ఖ చ.జ ట.డ.ద ప.బ య ర ల వ.వా శ ష 2. మీదయిన— ఆ ఒ. 3. బాపి—వాపి—బాపు—పాపి— మున్నగు రూపములుగలవు. 4. నిష్టముగలదేని భూరిభుజశక్తియు గర్వము—ఆ ఈ.ఔ.త.ద; నిష్టముగలదేని భూరి భుజ శక్తియు దర్పము—ల నిష్టముగలదేని భూరిబల సత్త్వము శక్తియు—ను;

55 వ. అట్లు [1]చేయుదు నమృతంబు దెచ్చి మీ కిచ్చి యేనునుం దల్లియు [2]దాస్యంబు వలన విముక్తుల [3]మగువార మని [4]నొడివి తద్వృత్తాంతం బంతయుం [5]దల్లికిం జెప్పి [6]యమృతహరణార్థం బరిగెద నని మ్రొక్కిన వినత సంతసిల్లి [7]కొడుకుం గౌఁగిలించుకొని.

-: గరుత్మంతుం డమృతంబుఁ దెచ్చుటకుఁ దల్లి యనుమతిఁ గొనుట :-

సం. 1-24-1

56 చ. అనిలుఁడు పక్షయుగ్మ మమృతాంశుఁడు వీపనలుండు మస్తకం
బినుఁడు సమస్తదేహమును నెప్పుడుఁ గాచుచు [1]నీ కభీష్టముల్
ఘనముగఁ [2]జేయుచుండెడు జగన్నుత యున్నతియుఁ జయంబుఁ జే
కొనుమని యిచ్చె [3]దీవనలు గోరి ఖగేంద్రునకున్ [4]ముదంబునన్

57 వ. గరుడండును [1]దల్లి దీవనలు గైకొని గమనోన్ముఖుండై [2]యమృతంబు దెచ్చునప్పుడు [3]లావు గలుగవలయు [4]నా కాహారం [5]బుపదేశింపుమనిన వినత యిట్లనియె.

58 క. విషనిధి కుక్షి [1]నసంఖ్యము నిషాదగణ ముండి ధారుణీప్రజకుఁ గడుఁ
[2]విషమమును జేయు [3]దాని నిమిషమున భక్షించి చను మమిత్ర[4]విఘాతీ.

55 1. సేసెద- ఓ. 2 మీదాస్యంబువలన—గి.న.శ 3. మగుదుమని- ఆ ఎ ఓ.జ.డ న. 4. నుడివి— ల స 5. దల్లికెఱింగించి—ల. 6 యమృతార్థంబు—న. 7. కొడుకు కడంకకు మెచ్చి—నిష్టము గలదేని భూరిబల శౌర్యము శక్తియు—న

56 1. నీకునిష్టముల్—ఆ ఇ.ప ఐ.ఖ డ.త ద ర.వ. 2 జేయుచుందురు—ఊ.మ; చేయుచుండెడ-ఆ ఇ బు ఎ ఒ.క.ఖ జ.ట.త; జేయువారలు—డ. 3. దీవెన—ఆ 4. ముదంబు నన్—పెక్కు ప్రతులు; ప్రియంబుతోన్—వా ; ప్రియంబును వా.శ

57 1 దల్లియిచ్చిన దీవనలం జేకొని — ఔ.జ.డ.ర ల 2 యమృతాహరణార్థంబరిగెదు—అ.య 3 లావు వలయు — ఎ.ఐ.ఒ డ న.య. 4. నాకుందగిన యాహారంబు గృపసేయ వలయుననిన — మ 5. ప్రసాదింపుమనిన — బు.ఐ.గ జ.డ.వా. బుపదేశింపుమనిన—పెక్కుప్రతులు.

58 1. ననంతము — ఉ. ఐ 2. విషమము సేసెడి-ఈ.ఉ.క.జ, విషమము సేయును— ట.త.ద; విషమము సేతురు ; ఊ.బా.సం. 3. వారి—పెక్కుప్రతులు. 4. ధ్వంసీ—ఈ. ఉ.ఎ.ఓ.ఔ క.ఖ డ.ప మ.ర.స; విదారీ—బా.

59 వ. [1]భక్షణ విషయంబున [2]బ్రాహ్మణునిం [3]బరిహరించునది యనిన గరుడండు నాకు [4]బ్రాహ్మణు నెఱుంగు తెఱం గెఱింగింపుమనిన వినత యిట్లనియె.

60 క. రయమున [1]మ్రింగుడు గాలము క్రియ నెవ్వఁడు కంఠబిలము క్రిందికిఁ [2]జనక
గ్నియ[3] పోలె [4]నేర్చుచుండును భయరహితా వాని నెఱుఁగు [5]బ్రాహ్మణుఁ
గాఁగన్.

61 తే. కోపితుండైన విప్రుండు ఘోర[1]శస్త్ర మగు మహావిషమగు నగ్నియగు [2]నతండ
యర్చితుండైన జనులకు నభిమతార్థ సిద్ధికరుఁడగు గురుఁడగుఁ జేయుఁ బ్రీతి.

62 వ. అని బ్రాహ్మణ స్వరూపంబుఁ జెప్పిన నెఱింగి వినతకు [1]మ్రొక్కి వీడ్కొని గరుడం డతిత్వరిత [2]గతిం బఱచి [3]సముద్రోదరంబున నున్న నిషాదుల ననేక శత సహస్ర[4]సంఖ్యుల వారిని బాతాళ వివరంబునుం బోని తనకంఠబిలంబుఁ దెఱచి యందఱ [5]నొక్కపెట్ట మ్రింగిన నందొక్క విప్రుం డుండి [6]కుత్తుకకు [7]డిగక నిప్పునుంబోలె నేర్చుచున్న నెఱింగి నాకంఠబిలంబున [8]విప్రుం డున్న వాఁడేని వెలువడి వచ్చునది [9]యనిన గరుడని కవ్విప్రుం డిట్లనియె.

59 1 భక్షణంబు జేయునెడల—ప; భక్షణవిషయంబునందు—ఇ ఐ య.ల ; భక్షణ విషయంబువలన — ర. 2. బ్రాహ్మణుల — ఇ ఎ.ఓ.ఖ ద మ.య 3 బరిహరింపుమనిన—ఊ.ఔ.చ.న ర.శ ష ; బరిహరణంబు సేయుమనిన—క. 4. బ్రాహ్మణుల తెఱంగు—య.

60 1. మ్రింగెడు—ఊ క.ఖ.త.య. 2. జొరక—ఓ.క. 3. యుబోలె—ఏ.ఔ.ప్రౌ.శ. 4. లోదహించును—పెక్కుప్రతులు 5 బ్రాహ్మడుగాగన్—ఋ;బ్రాహ్మణకులుగాన్ ప్రౌ.వా.శ. ఇంకను పెక్కుప్రతులు; తం విద్యాత్ బ్రాహ్మణర్షభమ్— మూలము 1—24—6.

61 1. శత్రుడగు— ఓ. 2. నతండు—ఆ.ఉ ఒ.ఓ.ఔ. గ.జ డ.ద.బ య శ.ష.

62 1. మ్రొక్కి— పెక్కుప్రతులలో లేదు 2 గతి గగనంబున బఱచి—న. 3 సముద్రంబున నున్న— మ; సముద్రతీరంబున— ఏ.ఔ.య. 4. సంఖ్యలగు వారిని—క.ల; సంఖ్యలం గని వారిని; శతసహస్రంబులగువారిని—మ. 5. నొక్కట—అ.ఎ.ఏ న.య. ర; నొక్కపెట్టున—ఓ శ.ష. 6 కుత్తికకు—ఈ ఏ.ర; కుత్తుకడిగక—ల. 7. దిగక, డిగ్గక— రూపములు 8 విప్రుండ వున్నవాడవేని— ఔ; నున్నవాడవు విప్రుండవేని—ర. 9. యనిన యందున్న విప్రుండు—ఇ.ఈ.ఉ.ఐ. మొదలైన ప్రతులు

63 ఉ. విప్రుఁడ నున్నవాఁడ నపవిత్ర నిషాది మదీయ భార్య కీ
ర్తిప్రియ దీనిఁ [1]బెట్టి [2]చనుదెంచుట [3]ధర్మువె [4]నాకు నావుడున్
విప్రులఁ బొందె[5]యున్న యపవిత్రులుఁ [6]బూజ్యులుగారె కావునన్
విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీ నిషాదియున్.

64 వ. అనిన నా గరుడని [1]యనుగ్రహంబున బ్రాహ్మణుండు నిషాదీసహితుండై వెలువడి వచ్చి [2]గరుడని దీవించి [3]యథేచ్ఛం జనియె [4]గరుడండును గగన పథంబునం [5]బఱచి కశ్యపుం గని నమస్కరించి [6]యస్మజ్జననీ [7]దాస్య నిరాసార్థం బురగుల కమృతంబుఁ [8]దేర నరిగెద నిషాద ఖాదనంబున నాఁకలి వోవ[9]కు న్నయది నా కాహారంబుఁ బ్రసాదింపు మనినఁ గొడుకు కడంకకు మెచ్చి కశ్యపప్రజాపతి యిట్లనియె.

—: *గజకచ్ఛపముల వృత్తాంతము* :—

సం. 1-25-10

65 క. [1]అనలనిభుండు విభావసుఁ డనువిప్రుఁడు నియమవంతుఁ డర్థాఢ్యుండై
[2]తనరి సుఖమున్న నాతని [3]యనుజన్ముఁడు సుప్రతీకుఁడను వాఁ డతనిన్.

66 క. మఱి పితృవర్గము వడసిన ధనము విభాగించి [1]యిమ్ము ధర్మస్థితి నా
కని యడుగం బోయిన సయ్యనుజునకు విభావసుం డహంకారమునన్.

63 1. డించి—ల స 2 చనుబెందును యుక్తమై—అ. 3. ధర్మమె—ఓ.ఔ.వ; యుక్తమె—క.చ.ట య.ర.శ.ష. 4. గాదు—న. 5. యున్న నపవిత్రులు—ఆ.ఇ ఓ.డ.త ద.ప.బ 6. బూజ్యులకారె—స.

64 1. యనుమతంబున— ఓ.ఔ; యనుజ్ఞవడసి—న. 2. వానిం—కొన్నిప్రతులు. 3. నిజేచ్ఛంజనియె—ఒ న; యథాస్థానంబున కరిగె—ఏ క.మ; యథేష్టంబరిగె—ఇ ఊ. ఐ. ట. 4. గరుడండును నిషాదులనెల్ల నొక్కటఁమ్రింగి— ఏ ద వ 5 బఱచి గంధమాదనంబునం దపంబు సేయుచున్న—ఊ ఎ స; నగశ్చాపర్వతశ్రేష్ఠం గంధ మాదన మవ్యయం(1—28—5 భండార్కరు ప్రతి). 6. యస్మద్— పెక్కుప్రతులలో విడువఁబడినది. 7. నివారణార్థంబు—ఆ.ఉ 8. తే నరిగెద— ఉ. 9. కయున్నయది—య.

65 1. అనిల—ఈ.ఔ చ.ట.డ ప.వా 2 తనరిన సుఖముగ నాతని యనుజుడు మఱి—య. 3. యనుజుండగు— అ.గి.జ.ద.శ.ష; జుడు మఱి—కొన్నిప్రతులు.

66 1. నాకు ధర్మస్థితినిమ్మని వానినడుగబోయిన నను జునకు— ల.శ ష

67 క. తా నలిగి యిచ్చె శాపం బేనుఁగవై యుండుమని సహింపక వాఁడుఁ
మానుగఁ [1]గూర్మమ వగుమని వానికిఁ బ్రతిశాప మిచ్చె వసులోభమునన్.

68 వ. ఇట్లన్నయుం దమ్ముండును నన్యోన్య శాపంబులం జేసి యోజన [1]త్రయో
త్సేధంబు గలిగి దశ యోజన [2]వృత్తంబైన కూర్మంబును [3]షడ్యోజనోత్సే
ధంబు గలిగి ద్వాదశ యోజన విస్తృతం బైన గజంబును నై సరోవర నివ
సంబుల నుండి యర్థ[4]నిమిత్తంబైన పూర్వ వైరంబునఁ [5]దమలో నిత్యంబు
నొండొంటితోడం [6]బెనంగి పోరుచుండు నవి [7]నీ కాహారంబు సుమ్మరుగుము
కార్యసిద్ధి [8]యయ్యెడ మనిన [9]గరుడండును సునోవేగంబునం బఱచి యా
రెంటినిం గాంచి.

69 క. [1]చఱచి యొకచేతఁ గూర్మముఁ బెఱచేత గజంబుఁ బట్టి పెనఁచి ఖగేంద్రుం
[2]డిఱికికొని గగనవీథిం బఱచె వియచ్చర విమాన పంక్తులు [3]దూలన్.

70 క. కనక [1]వ్రతతీ వితతులఁ బెనఁగిన సుర భూరుహములఁ బెద్దయు బెడఁగై
తనరిన యలంబతీర్థంబున [2]కరిగె నగంబు లొక్క మొగి గ్రక్కదలన్.

71 వ. అందు [1]రోహిణంబను పాదపోత్తమంబు గరుడనిం గని [2]సంభావించి [3]శత
యోజనాయతంబైన మదీయశాఖపై నుండి యిగ్గజకచ్ఛపంబుల భక్షించి
[4]పొమ్మనిన గరుడండు నట్ల చేయుదునని యమ్మహాశాఖపై నూఁద సమ
కట్టి యందు.

67 1. కూర్మంబగు మని— వ.

68 1. త్రయోచ్ఛ్రాయంబుగల్గి—ఔ. 2. విస్తీర్ణంబైన, విస్తృతంబైన—అని పాఠములు కలవు 3 ద్వాదశ యోజనోత్సేధంబును గలిగి షడ్యోజన విస్తృతంబైన— పెక్కు ప్రతులు. 4 నిమిత్తంబునైన—ఆ ఎ.ఓ క జ.ట బ 5. దమలో—కొన్ని ప్రతులలో లేదు. 6. బెనంగుచుండునవి—ఆ ఊ జ డ ర. 7. నీకాహారంబగు నరుగుము— ఇ.ఉ.న.య ర ; నీకాహారంబుగా గొని యరుగుము — కొన్ని ప్రతులు 8 యయ్యెడమనిన—ఇ.ఉ. ఒ.ఓ ఔ.ఖ.ట.త.ప ర ; — 9. గరుడండును వల్లెయనిన—న.

69 1. ఉరక—ఆ.ఊ.క.ర.స సం 2. ఉరికికొని—ఏ వ. 3. చెదరన్—క.ఖ.

70 1. లతాప్రవితతుల—అ.మ 2 కేగె—ఎ.న

71 1. రాహిణ వా శ. ఇంకను కొన్ని ప్రతులు; రో – భండార్కరు ప్రతి; రోహిణీ యము—ఎ.ఏ ఓ.త.జ.న. 2. సంభాషించి— పెక్కు ప్రతులు. 3. నూటు యోజనంబులాయతంబైన – పెక్కు ప్రతులు. 4. చనుమనిన – కొన్ని ప్రతులు.

72 క. పాదంబులు [1]పెట్టుడుఁ దత్పాదప ఘనశాఖ విఱిఁగి [2]బల్లన నుచ్చై
ర్నాదమున దిక్కు లద్రువఁగ భేదిల్లె విహంగతతులు భీతిం బఱవన్.

73 వ. అమ్మహాశాఖ నవలంబించి తలక్రిందై యాదిత్యకిరణంబులు తమ కాహారంబు[1]గాఁ దపంబు సేయుచున్న వాలఖిల్య మహామునిగణంబులం జూచి యిది భూమిపయిం బడిన నిమ్మునులకు బాధ యగునని దానిం గఱచికొని గజకచ్ఛపంబులం గరంబుల [2]నిఱికికొని గరుడండు గగనంబునం బఱచి తనకు నూఁద నిమ్మగు ప్రదేశం బెందునుం గానక గంధమాదనంబునకుం జని యందుఁ దపంబు సేయుచున్న కశ్యపుం గనుంగొని మ్రొక్కిన.

74 చ. కనక మహీధర ప్రతిమకాయు మహాజవ నిర్జిత ప్రభం
జను నవిచింత్య భూరి [1]బల సత్త్వ సమన్వితు దీప్తహవ్యవా
హనసము వైనతేయునిఁ దదాస్యగతద్రుమశాఖ నున్న య
త్యనఘుల వాలఖిల్యులను నమ్మునినాథుఁడు జూచి నెమ్మితోన్.

75 వ. ఇగ్గరుడండు భువన హితమహారంభుం[1]డు మీకు బాధయగు నని యిత్తరుశాఖ విడువ[2]నేరకున్నవాఁడు [3]వీనిం గరుణించి మీ రొండుకడ [4]కరుగుం డనిన [5]వాలఖిల్యులు కశ్యపుప్రార్థనం జేసి దాని విడిచి హిమవంతంబునకుం జనిరి గరుడండును ముఖనిక్షిప్త శాఖాస్ఖలిత [6]వచనుం డగుచుఁ దండ్రి కిట్లనియె.

76 క. ధరణీసుర విరహితమగు నరణ్యదేశంబు నాకు నానతి యిండీ
త్తరుశాఖ విడువవలయును గరము నిరోధ [1]మిది యనినఁ గశ్యపుఁ డనియెన్.

72 1. మెట్టుడు – ఊ జ స. 2 భల్లన— చ ల శ ష స; బ్రల్లన – ఊ.త.ర స

73 1. గామౌనవ్రతంబున దపంబు సేయుచున్న – ఊ క.డ మ ర వ స. 2. నిడికొని–ప

74 1 జవ – ఔ; భుజ – శ ష.

75 1. 'డు' తరువాత బల సమన్వితుండు అని చ.ల వ.వా శ.ష.శ. ప్రతులలో కలదు. 2 నేరక యున్నవాడు – కొన్ని ప్రతులు. 3. వీనికిం గరుణించి – ఉ. ఊ.ఐ ట వ. 4. కుంజనుడని; ఓ త.మ 5. వాలఖిల్యులనుగ్రహించి – న; వాలఖిల్యులు కరుణించి – ద.ర 6. వదనుండై–కొన్ని ప్రతులు.

76 1 మగుననిన – క.సం.

77 క. హిమశైలకందరాభాగము కడ నిష్పురుష నగము గల [1]దచ్చోఁ నీ
ద్రుమశాఖ విడువు మది [2]దా నమానుష మగమ్యు మీశ్వరాదులకై నన్.

78 వ. అది [1]యిచ్చటికి లక్షయోజనంబులు గల దరుగుమనిన గరుడండును మనో[2]వేగంబునం బఱచి యా నిష్పురుషనగంబునం దత్తరుశాఖ విడిచి హిమవంతంబు [3]మీఁదికింబోయి గజకచ్ఛపంబుల భక్షించి మహాసత్త్వసంపన్నుండై నాకలోకంబున కెగయ సమకట్టి పక్షవిక్షేపంబుఁ జేసిన.

—: *గరుడం డమృతహరణార్థం బెగయుట- వాలఖిల్యుల వృత్తాంతము* :—
సం. 1-26-37 1-27-4

79 క. ఘన పక్షానిల చలితావనిరుహముల వలనఁ [1]దొరఁగ వరపుష్పచయం
బనిమిష జయార్థ మఱిగెడు వినతాసుతు మీఁదఁ బుష్పవృష్టియ పోలెన్.

80 వ. ఇట్లమృతహరణార్థం[1]బు గరుడండు [2]గగనంబున కెగసిన నట దేవలోకంబునందు.

81 మాలిని. సురపతిసభఁ [1]జూడంజూడ నంగారవృష్టుల్
గురిసెఁ గులిశధారల్ [2]గుంఠితంబయ్యె [3]దిక్కుం
జరమదము లడంగెఁ [4]సర్వదిక్పాలకాంతః
కరణములు [5]భయోద్వేగంబునన్ [6]సంచలించెన్.

77 1. దచ్చటనీ - ఓ.మ. 2 యా— మ.

78 1. యిందులకు - పెక్కు ప్రతులు 2. జవంబునం - ర.వ. 3. భూమికిం - న.

79 1. దొరగు - పెక్కు ప్రతులు.

80 1. బరుగు - న; బుగ - ఓ. 2. గగనమండలంబున - క

81 1. లోనం - మ 2 గుంఠితం బొందె - ఇ.ఋ ఐ ఔ క.ద్వి మ.ర.శక. 3. దిక్కుంజరముల మదమింకెన్ - ఈ.ఉ ఏ.ఔ.మ స. 4. సర్వ దిక్పాల కాంతః కరణము చలియించెన్ గాఢవిభ్రాంతిగాగన్-న. 5. భయోద్రేకంబుమై - ఏ.మ. 6. సంభ్రమించెన్ - ఇ.ఈ.ఉ.ఋ.ఎ.ఓ.ఖ గ.ద.ర.వి స.

82 వ. ఇట్టి మహోత్పాతంబులు పుట్టిన సురపతి బృహస్పతిం జూచి యిది యేమి నిమిత్తంబని యడిగిన [1]దాని నెఱింగి [2]బృహస్పతి సురపతి కిట్లనియె.

83 సీ. బ్రహ్మణ్యుఁడగు కశ్యపబ్రహ్మవరమున వినతకుఁ బుట్టిన యనఘమూర్తి
వాలఖిల్యుల దయ వరపక్షికులమున కింద్రుఁడై పరగిన [1]యుంద్రతేజుఁ
డుదధిలో నున్న యత్యుగ్రనిషాదుల నారంగ మ్రింగిన ఘోర[2]వీరుఁ
డిభకచ్ఛపముల రోహిణ శాఖతో నెత్తికొని దివిఁ బఱచిన యనిలవేగి

తే. [3]పేఁగి తనతల్లి దాస్యంబు నీఁగఁ బూని తడయ కమృతంబు గొనిపోవఁ గడఁగి వచ్చెఁ
గామ రూప[4]సంపన్నుండు గామగమనుఁ డతఁడు నీకు నసాధ్యుండు శతమఖుండ.

84 వ. అగ్గరుడని మాహాత్మ్యంబు నీవు నెఱుంగుదు వది యెట్లనినఁ దొల్లి కశ్యప ప్రజాపతి పుత్రార్థియై [1]భవత్ప్రభృతులైన [2]దేవగణంబులను వాలఖిల్య ప్రముఖులైన మహామునిగణంబులను దనకు [3]సహాయులను గాఁ బడసి పుత్త్రకామేష్టి సేయునాఁడు నీవు నీబలంబునకుం దగిన యిధ్మ[4]భారంబు మోచికొని యశ్రమంబున వచ్చువాఁడవై యల్పకుశపలాశేధ్మ [5]భారంబులు [6]మోచికొని వడవడ వడంకుచు వచ్చువారి నల్పసత్త్వుల నంగుష్ఠ[7]ప్రమాణ దేహుల [8]ననవరతోపవాసకృశీభూతశరీరుల [9]వాలఖిల్య మహామునులం జూచి నగిన నమ్మునులు సిగ్గువడి కడు నలిగి.

82 1. దానినంతయు నెఱింగి - అ.ఈ.ఒ ఔ.ఖ గి.ట.ద స.బ మ.ర 2. బృహస్పతి యిట్లనియె - పెక్కు ప్రతులు.

83 1 యిద్ధ - ఊ.ఔ.వా.శ.ప.శ; చంద్ర- ఎ; ఇంద్ర - ర స; సాంద్ర - స; యుంద్ర- పెక్కు ప్రతులు 2. మూర్తి - స. 3. ప్రేగు - న. 4. ధరుండును - స.

84 1 భవత్ప్రముఖులైన - పెక్కు ప్రతులు. 2. నిర్జరులను - ఈ.ఖ. 3. సహాయులుగా - ఇ.ఎ.ఐ ఒ ఔ. 4. భారంబు నశ్రమంబున దెచ్చువాడవై - మ; తెచ్చిన వాడవై- పెక్కు ప్రతులు. 5. భారంబులు భరంపడి - ర 6. తెచ్చి వడంకుచున్న వారి -య. 7. మాత్ర - ఊ. 8. ననవరత వ్రతోపవాస - ఇ.క.ట.డ.ర.స. 9. వాలఖిల్య గణంబులం — కొన్ని ప్రతులు; వాలఖిల్యులం జూచి - ఖ.చ.మ

85 క. రణవిజయుఁ [1]డనలతేజుం డణిమాదిగుణాఢ్యుఁ డుదితుఁ డయ్యెడు వీరా
గ్రణి శతముఖుకంటెను శతగుణవీర్యుండైన [2]పుత్త్రకుం డజితుండై.

86 వ. వాఁడు రెండవ యింద్రుం [1]డయ్యెడు మని మహావీర్యవంతంబులైన మంత్రంబుల [2]వేల్చుచున్నంత నంతయు నెఱింగి నీవు కశ్యపు పాలికిం బోయి నాకుం [3]గరుణింపుని ప్రార్థించినఁ గశ్యపప్రజాపతి యమ్మునుల కిట్లనియె.

87 ఉ. ఉండు నితండు పద్మజు నియోగమునం ద్రిజగంబులందు నిం
ద్రుం [1]డయి భూతరాశిఁ దనదోర్బలశక్తిఁ గడంగి కాచుచున్
రెండ[2]గు నింద్రుఁడైన విపరీత మగుఁ భువన[3]ప్రవృత్తి మీ
రొండు విధంబు [4]సేయుటిది యుక్తమె బ్రహ్మని[5]యుక్తి యుండఁగన్.

88 వ. మీ వచనం బమోఘంబు గావున నింక నాకు నుద్భవిల్లెడు పుత్త్రుండు పక్షికులంబున కెల్ల నింద్రుం [1]డయ్యెడ మని కశ్యపుండు వారల నొడంబఱిచి నీ యింద్రత్వం బేకాధిష్ఠితంబు సేసె నట్టి కశ్యపప్రజాపతియజ్ఞమహిమను వాలఖిల్యుల తపోమహిమను వినతకుం బుట్టి విహగేంద్రుండైన యాగరుడం డిప్పుడమృత హరణార్థం [2]బరుగుదెంచుటం జేసి స్వర్గలోకంబున మహోత్పాతంబులు పుట్టె నని సురపతికి బృహస్పతి చెప్పిన నింద్రుం డమృత రక్షకుల నెల్ల రావించి మీర లతి ప్రయత్నంబున నమృతంబు రక్షించుకొని యుండుండని పంచిన వల్లెయని.

85 1 డలఘుతేజుం – న 2. పుత్రకు డభీతుండై – ర, పుత్రకుం డుగ్రతుండై – ఒ.

86 1. డయ్యెడమని – పెక్కు ప్రతులు; డయ్యెడునని – మ; డయ్యెడుంగాకని – ఖ. 2. వేల్చి సుపుత్రుం బడసి పుత్రార్థియైన కశ్యపున కిచ్చిన నంతయు నెఱింగి నీవు వాలఖిల్యుల పాలికింబోయి – పెక్కు తాళపత్ర ప్రతులలోను, స.శ$_1$ లోను నిట్లుకలదు. కాని దీనికి మూలము కాన్పింపదు. 3 గరుణింపుండని వారిం – వా.శ. కొన్ని వ్రాఁతప్రతులు.

87 1 డన – న. 2. డవ యింద్రుడైన – వా శ. ఇంకను పెక్కు ప్రతులు; (డగు నింద్రుడైన –) ఉ.బా.వ.శ. 3. త్రయంబు – ఔ.య. 4. సేయుడిది—ఈ. ఊ. ఔ.ట.త; సేయునది – అ. 5 యోగముండగన్ – మ; యోగ మొండగున్ – క.

88 1. డయ్యెడమని – కొన్ని ప్రతులు; డయ్యెడునని – మ 2. బువచ్చుటం జేసి – పెక్కు ప్రతులు.

89 క. వారలు బహుప్రకారా కారులు [1]వీరులు నిశాతఖడ్గాది మహా
దారుణ శస్త్రధరులు కృష్ణారుణసిత[2]పీతఘనతరాంగత్రాణుల్.

90 క. సమకట్టి యొక్క మొగి న[1]ప్రమాదులై నిలిచి రేయుఁ[2]బవలును రక్షా
క్షములై యమృతము చుట్టును [3]నమేయబలు లుండి రంతనతిరభసము[4]నన్.

91 మ. వితతోల్కాకణపుంజ మొక్కొ యనఁగా విన్వీథి [1]విక్షిప్త ప
క్షతి వాతాహతిఁ [2]దూలి తూలశకలాకారంబులై వారిద
ప్రతతుల్ [3]సాల్పడి [4]నల్గడం జెదరఁగా బాహా మనో[5]వేగుఁడై
పతగేంద్రుం డమృతాంతికంబునకుఁ [6]దత్పాలుర్ భయం బందఁగన్.

92 వ. అంత.

-: *గరుడఁ డమృతరక్షకులతో యుద్ధము సేయుట* :-

సం. 1—28-1

93 క. కల్పాంతానల కీలా [1]కల్పాయత పక్షుఁ బక్షిగణవిభు శౌర్యా
కల్పుఁ గని యమృతరక్షు లనల్పక్రోధులయి తాఁకి [2]రార్చి కడంకన్.

94 క. తడఁబడ నేసియు [1]వ్రైచియుఁ బొడిచియు వివిధాస్త్రశస్త్రముల నుద్ధతులై
కడుకొని యుద్ధము సేసిరి కడిమి[2]మెయిన్ [3]విబుధవరులు గరుడనితోడన్.

89 1. ధీరులు — అ.ర.స. 2. వర్ణ — పెక్కు ప్రతులు.

90 1 ప్రమత్తులై — ఏ ఔ ఖ గ ట మ ర స. 2. బగలును — పెక్కు ప్రతులు. 3. నమిత బలులు గాచియుండి రతి — య 4 తోన్ — ఆ.చ వ.

91 1. నుత్క్షిప్త — ఒ న ర; నుద్దీప్త — ఖ.డ; సందీప్త — మ; నిక్షిప్త — అ.ఉ.ఐ ప్రౌ.వ.శ. కొన్ని ప్రతులు 2. జేసి — ఏ.ఐ.ఖ. 3. సాల్వడి — ఏ.ఓ క.జ.డ.త ర.బ.శ.ర. 4 నల్దిశల్ — ఋ. 5. వేగియై — ఔ 6. దిక్పాలుల్ — అ.ఆ.ఉ ఓ.క.ఖ.జ.న.ర; దత్పాలుల్ — ఇ.ఎ.ఏ ఐ.చ.శ ష.

93 1. కల్పాతత — పెక్కు ప్రతులు; 2. రార్చుచు గడకన్ — జ య స; రార్చుచు జెలుచన్ — ఖ.ద; రార్పులుసెలగన్ — ఏ

94 1 వ్రేసియు — ఎ. 2 మెఱసి — ఉ ఔ.త.స. 3. యమర — ఉ.ఊ.ఔ.త.స

95 వ. గరుడండును నిజపక్ష [1]విక్షిప్త [2]రజోవృష్టి [3]నమరవరుల దృష్టిపథంబుఁ గప్పి స్వర్గలోకంబ [4]నిరాలోకంబుగాఁ జేసిన నమరేంద్రుఁడు [5]పవనుపుపం బవనుం డా రజో[6]వృష్టి చెదర వీచె నంత.

96 మాలిని. పరశు కులిశ కుంత ప్రాస [1]బాణాసనోద్య
త్పరిఘ [2]కణప చక్ర ప్రస్ఫురద్బాహు సేనా
పరివృతుఁ[3]డయి తాఁకెఁ [4]భౌమనుండ న్మహా కిం
కరుఁడు సమరకేళీ గర్వితున్ వైనతేయున్.

97 క. బలవత్ఖగేంద్ర కోపానల భస్మీభూతుఁడై క్షణంబున వాఁడుం
బల మఱి క్రాఁగె నుదగ్ర జ్వలన [1]జ్వాలావలీఢ శలభమ పోలెన్.

98 సీ. [1]పక్షతుండాగ్ర నఖక్షత దేహులై [2]బోరన నవర క్తధార లొలుక
విహగేంద్రునకు నోడి [3]నిహతులై సురవరుల్ సురరాజు మఱువు సొచ్చిరి [4]కలంగి
[5]సాధ్యు లనాయాస సాధ్యులై పాఱిరి పూర్వాభిముఖులయి [6]గర్వముడిఁగి
వసువులు రుద్రులు వసుహీన విప్రుల క్రియ దక్షిణాశ్రితులయిరి భీతి

95 1 విక్షేప — ల స; ఇది లేని ప్రతులు— ఈ ఐ.ఓ.ఔ క ట డ ప య. 2. దీధితుల జేసి— ఖు; 3. నమరుల నంధులం జేసి—ఓ ల 4. నిరవలోకంబు—అ ఇ ఈ.ఎ.ఓ.క ఖ గ. చ.జ ట డ ద ప బ వ.వా శ ష.శ; నిర్విలోకంబు — త. నిరాలోకంబు — ఆ ఉ.ఋ. ఏ.ఐ.ఓ ఔ డ 5. పంచినన్ — ఏ ర; పంప — ఇ ఔ ట. 6. వృష్టిం బార వీచె— జ.ర.

96 1. బాణాసిరాజత్ — ఏ 2 కణయ — అ.ఆ వ స పెక్కు ప్రతులు, ముసల — ఏ; వలయ — డ, ఫలక — ఖ. 3. డనిదాకెఁ — ర. 4 భౌమనః — అని తెలుఁగు లిపి భారతము; భౌవనః — భం; భవ్యకుడు — అ ఆ.ఉ.ఓ ఔ.స. మున్నగు ప్రతులు

97 1 జ్వాలలను దలగుశలభమ — య; ఈ పద్యము తరువాత 'మఱియును' అని కొన్ని వ్రాఁత ప్రతులలోఁ గలదు.

98 1 పక్షితుండాగ్ర — య. 2. భోరున, భోరన — అను రూపములు కొన్ని ప్రతులలో. 3. విహతులై — భాసం 4. కడంగి — స — పెక్కు ప్రతులు 5 సాధ్యులు నాయాస — ఆ.ఈ ఓ.క.ఖ.ట త 6. గర్వమడగి — గి.గి$_1$ ర.ల.వ.వా.శ.

ఆ. [7]వంది యపరదిక్కుఁ బొందె రాదిత్యు లాశ్వినులు నుత్తరమున కొనరఁ బఱచి
రనల వరుణ పవన ధనద యమాసురుల్ [8]పీఁక [9]దఱిఁగి కాందిశీకులయిరి.

99 క. తలరఁగ [1]రేణుక్రథక ప్రలిహ ప్రరుజాశ్వక్రృంత [2]పదనఖులను [3]ర
క్షులఁ గులిశ నిశాత నఖావలిఁ బక్షీంద్రుండు వ్రచ్చి వందఱలాడెన్.

100 వ. ఇట్లు నిర్జరవరుల నెల్ల నిర్జించి [1]యూర్జితుండై గరుడం డమృత స్థానంబున కరిగి దానిం బరివేష్టించి ఘోర సమీర ప్రేరితంబై దుర్వార శిఖా [2]జిహ్వాల నంబరంబు నాస్వాదించుచున్న యనలంబుం గని తత్క్షణంబ సకల [3]నదీ జలంబుల నెల్లఁ బుక్కిలించుకొని వచ్చి [4]యయ్యనలంబు [5]నాఱంజల్లి తీక్ష్ణ [6]ధారంబై దేవనిర్మితంబై పరిభ్రమించుచున్న యంత్రచక్రంబు [7]నారాంత రంబున [8]సంక్షిప్తదేహుండై చొచ్చి యచ్చక్రంబు క్రింద.

101 ఉ. ఘోర [1]వికార సన్నిహిత కోప ముఖంబులు దీప్త విద్యుదు
ల్కారుణ [2]దారుణాక్షములునై నిజదృష్టివిషాగ్ని నన్యులం
జేరఁగ నీక యేర్చుచుఁ బ్రసిద్ధముగా నమృతంబు చుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్.

7 నొంది – అ.ఊ.ఐ.చ.త ల ష స. 8 పీకు – అ జ ఒ.ట.భాసం వి.శ; నీకు – స.
9 దప్పి – న.

99 1. రేణుకక్రథన— న శ$_1$ క్రధన (అనుచో క్రవర్ణమును తేల్చి పలుకవలెను), రేణుక కుధన— రేణుక కువర— రేణుక క్రోధన— రేణుకకుంత — అనియు పాఠములు. 2. పదనఖ – అను పేరు తెనుగు లిపి భారతములోను భం. ప్రతి లోను లేదు. 3. యక్షుల – ఊ.ను; పక్షుల – స

100 1 యూర్జిత స్థానుండై – న. 2 శిఖల – న. 3 నదీనద – భాసం. ర.స. 4 యయ్యనలం బాఱంజల్లి – ఉ.ఒ ఓ.జ త మ. 5. పైజల్లి – బ 6 ధారాపమన్వి తంబై – కొన్ని ప్రతులు, దీప్తద్వారంబై – ర 7. నంతరాంతరంబున – పెక్కు ప్రతులు; నరాంతరంబున – భాసం, యంత్ర చక్రాంతరంబు గని – మ; 8 సంకుచిత – ఆ ప ఐ ఖ; సూక్ష్మ – ఓ.

101 1 విషాన్ని – అ.ఎ.న.స. 2. సారజిహ్వలును – భాసం – స; దారుణేక్షణము లై – ద.

102 వ. అయ్యురగంబులం దత్పతురజోవృష్టి [1]నంధంబులఁజేసి వాని శిరంబులు ద్రొక్కి పరాక్రమం బెసంగ [2]నమృతంబు గొని గరుడండు గగనంబున కెగసిన.

103 క. కలహమున నిట్లు సురవీరులఁ బల్వురనోర్చి [1]యొక్కరుఁడ యమృతముఁ దెక్కలి కొని యాస్వాదింపక [2]యలోలుఁడగు వానిఁ జూచి హరియిట్లనియెన్.

104 క. నీ విజయోత్సాహమునకు భావునకు [1]జవంబునకు నలౌల్యమునకు సద్భావమునకు మెచ్చి వరంబీవచ్చితి [2]వేఁడు మెద్ది యిష్టము నీకున్.

— శ్రీమన్నారాయణుఁడు గరుడునకుఁ బ్రసన్నుఁడగుట
ఇంద్రుఁడు వానితో స్నేహించుట :—
సం. 1-29-12

105 వ. అని ప్రసన్నుండై యానతిచ్చిన [1]యాదిదేవుండగు శ్రీమన్నారాయణునకు నమస్కరించి గరుడం డిట్లనియె

106 సీ. అమృతాశనంబు చేయక యును దేవ నా కజరామరత్వంబు సందుటయును
నఖిలలోకంబుల కగ్రణివైన నీ యగ్రంబునందు నిన్నధికభక్తిఁ
గొలుచుచు [1]నునికియుఁ గోరితిఁ గరుణతో దయచేయు ముద్ధత దైత్యభేది
యనవుడు [2]వానికి నభినుతంబులు ప్రీతుఁడై యిచ్చి హరి యిట్టు లనియె
నాకు

102 1. నంధులంజేసి— పెక్కు ప్రతులు 2 నమృతఘటంబు—ఖ.

103 1 యొక్కరు డయ్యమృత మిమ్ముల గొని- న (యొక్కరుండ యమృతమిమ్ముల- అనియుండ నోపు) 2. యలఘుండగు - య.

104 1. చలంబు — ఉ ద.ప స; జయంబు — య. 2 కోరు — పెక్కు ప్రతులు.

105 1. ఆదిదేవుండగు - అనునది పెక్కు ప్రతులలో లేదు

106 1. నునికికి - న 2 నాతనికభి — అ య, నతనికినభి - ర.

ఆ. [3]ననఘ వాహనంబవై మహోధ్వజమవై యుండుమనినఁ బక్షియును బ్రసాద
మనుచు మ్రొక్కి పలికె నంత [4]నాతనిమీఁద వజ్ర మెత్తివైచె వాసవుండు

107 వ. అదియును నంబరంబున [1]నగ్నికణంబులు చెదరం [2]బఱతెంచి పక్షిరాజు పక్షంబులు [3]దాఁక వచ్చినం జూచి గరుడండు [4]నగి నీచేయు [5]వేదన నన్నుం [6]దాఁకనోపదు నీవు మహాముని సంభవంబ వగుటను దేవేంద్రు నాయుధంబ వగుటను నిన్ను నవమానింప [7]గాదు గావున [8]మదీయైక పర్ణశకల చ్ఛేదంబు సేయుము నాయందు [9]నీశక్తి యింతియ యనిన సకలభూత సంఘం బెల్ల నాతని పర్ణంబుల [10]సుస్థిరత్వంబునకు మెచ్చి సుపర్ణుండని [11]పొగడె సురేంద్రుండును నవ్విహగేంద్రు మాహాత్మ్యంబునకు మెచ్చి యచ్చెరువంది యిట్లనియె.

108 ఆ. నిరుపమాన శౌర్య [1]నీతోడఁ జెలిమి సేయంగ [2]నాకభీష్టమైన యదియు
నిట్టి [3]విక్రమంబు నిట్టి సామర్థ్యంబుఁ గలదె యొరుల కిజ్జగంబునందు.

109 క. అమరుఁడ వజరుఁడ వజితుఁడ వమేయుఁడవు నీకు నమృత మది యేల ఖగో
త్తమ దీని నొరుల కిచ్చిన నమరులకును [1]వా రసాధ్యు లగుదురు పోరన్.

110 క. నీ వొరులకు నీయమృతం బీ వలవదు నాకు [1]మగుడ నిచ్చిన నీ కి
ష్టావాప్తి యగు [2]విధం బేఁ గావించెద ననిన హరికి గరుడం డనియెన్.

3. నలఘు – న 4 నంతనత్తార్క్ష్యుపై – స; నంత నగ్గరుడుపై – ఐ ఒ.

107 1. కగ్నికణంబులు చెదఱంబఱచి – ర 2. బఱచి – ఏ.ఐ.ఖ 3 దాకినంజూచి– కొన్ని ప్రతులు 4. నగి యిట్లనియె – ఖ.మ. 5. వేధ – ఐ.ఖ మ. 6. దాకదు– పెక్కుప్రతులు. 7. దగదు – అ ఔ.క.ట.త.ప, రాదు – ఈ.ఖ.చ న.వ. 8. మదీయంబైన యేక పర్ణశకల విచ్ఛేదనంబు — న. 9. నీకుం గల శక్తి యింతియ — అ.ఊ.ఎ. 10. సుస్థిరంబులగుటకు — ఔ.య. 11. పొగడిరి — పెక్కు ప్రతులు; సకల భూతంబులు పొగడె — మ.

108 1 నీతోడి చెలిమి–య.ర; నీతోడఁజెలిమి వా శ. మున్నగు ప్రతులు 2. నాకు బుద్ధియయ్యె బ్రీతి–ఋ$_1$. భాసం స,నాకు నిష్టమైన యదియు–య 3 విక్రమమును నిట్టి సాహసమును గలదె యొరుల కెట్టి ఘనులకైన–ఔ.

109 1 వారజేయు లగుదురు–అ.

110 1 మరల–చ.శ.స. 2 తెరంగే–ఏ.

111 వ. [1]ఏను మదీయ మాతృ దాసీత్వ నిరాసార్థం [2]బమృతంబు [3]దెచ్చి యిత్తునని [4]కాద్రవేయులతో నొడివి వచ్చినవాఁడ నీయమృతంబు గొనిపోయి వారల కిచ్చి [5]మదీయ జననీ [6]దాస్యంబుఁ బాచికొనిన నురగు లీ యమృతం బుప యోగింపకుండ [7]ముందఱ నీవు గొని చనుమనిన నగ్గరుడని [8]మహాను భావంబునకు మెచ్చి నీ [9]బలపరాక్రమంబులు వినవలతుం జెప్పుమనిన నయ్యింద్రునకు గరుడం డిట్లనియె

112 క పరనిందయు నాత్మగుణోత్కర [1]పరికీర్తనముఁ జేయఁగా నుచితమె స
త్పురుషుల కైనను నీ కచ్చెరువుగ నా కలతెఱంగుఁ జెప్పెదఁ [2]బ్రీతిన్.

113 ఉ. స్థావర జంగమ [1]ప్రవితతం బగు భూవలయంబు నెల్ల నా
లావునఁ [2]బూని తాల్తు నవిలంఘ్య పయోధి జలంబు లెల్ల ర
త్నావళితోన చల్లుదు బృహన్నిజపక్ష సమీరణంబునన్
దేవగణేశ యీక్షణమ త్రిమ్మరి వత్తుఁ [3]ద్రివిష్టపంబులున్.

114 వ. అని చెప్పిన గరుడని జవసత్త్వ సామర్థ్యంబులకు మెచ్చి [1]సంతసిల్లి [2]నీవు నాతో [3]నెప్పుడు బద్ధసఖ్యుండవై [4]యుండుమని యొడంబఱిచి వెండియు దేవేంద్రుండు గరుడని కిట్లనియె.

111 1. ఏనును—మ 2 బురగుల కమృతంబు—పెక్కుప్రతులు 3 దెచ్చిమీకిత్తు—న 4 కద్రువపుత్రులతో—పెక్కుప్రతులు 5 నాతల్లి—గ స; నాజననీ— ఏ; పెక్కుప్రతు లలో 'మదీయ'—లేదు 6 దాసీత్వము—కొన్నిప్రతులు; దాస్యంబు వాపికొనిన— $గ_1$ భాసం. స. 7. ముందఱ — పెక్కుప్రతులలో లేదు 8. మహిమాను—అ. 9. పరాక్రమ ప్రకారంబులు—వ; పరాక్రమంబే ప్రకారంబు—య.

112 1. వర—అ—న;పర—ర. 2 దెలియన్—మ.

113 1. ప్రవిదితంబగు—వ 2. జేసి— వ. 3 ద్రివిష్టపంబులన్— వా. మొదలగు కొన్ని ప్రతులు; త్రివిష్టపంబునున్— భా సం

114 1. సంతసిల్లి— కొన్నింటలేదు. 2. నీతో సఖ్యం బభిమతం బైనయది— ఇ ల.స 3. నెప్పుడు — కొన్నింటలేదు. 4 యుండవలయునని—వా ళ. మఱికొన్ని ప్రతులు—భాసం.

115 క. నాకభిమత మొనరించితి నీకిష్టము [1]చెప్పికొను మనిన [2]దుర్మదులై
మాకిట్లహితముఁ జేసిన యాకద్రువపుత్త్రు లశన [3]మయ్యెడు నాకున్.

116 క. భవదభిరక్ష్యములగు నీ భువనంబులయందు సర్పములు [1]ద్రిమ్మరుటన్
దివిజాధిప నీ కెఱిఁగింపవలసె నీ యాజ్ఞ నాకుఁ [2]బడయఁగ వలసెన్.

117 వ. అని గరుడండు దనకు నురగభోజనత్వంబు సురపతిచేతం బడసి తదను గమ్యమానుండై యురగులయొద్దకు వచ్చి [1]మరకతహరితంబైన [2]కుశాస్తరణంబున నమృత[3]కలశంబు నిలిపి యురగులకుం జూపి యిట్లనియె.

118 క. అనిమిషనాథ సుగుప్తమయిన యమృతము దెచ్చి మీకు నిచ్చితి నస్మ
జ్జననీ దాస్యము వాసెను దినకర పవనాగ్ని తుహిన[1]దీప్తుల కరిగాన్.

119 వ. [1]మీరలు స్నాతాలంకృతులరై వచ్చి దీని నుపయోగింపుం డని [2]వంచి [3]తల్లిం దన వీ పెక్కించుకొని విహగేంద్రుం డురగుల కదృశ్యుండై [4]యున్న సురేంద్రు వీడ్కొని [5]చనియె [6]నిట యురగులును నమృతోపయోగ [7]కుతూహలంబున నొండొరులం గడవఁ [8]గృతస్నానాలంకృతులై [9]చనుదెంచుటకు ముందఱ.

115 1. గోరు–ఓ. 2. దుర్మతులై – ఆ ప క గ డ.త య వ.స; దుర్మదులై – వా మున్నగు ప్రతులు. 3. మయ్యెడనాకున్ – ఐ ఒ గి

116 1. గ్రుమ్మరు– అ.ప ద మ. 2 బడయవలయుటన్–స.

117 1. మరకతరుచి భరితంబైన–య స. 2 కుశస్థలంబున– పెక్కుప్రతులు 3 కలశం– కొన్నింటలేదు

118 1. దీప్తులుగురిగాన్– ఇ ఊ.ఏ.ఓ.క గ త న.బ స.

119 1 మీరు స్నానాలంకృతులై –పెక్కుప్రతులు. 2. యునిచి– మ; చెప్పి– ఓ ఔ. 3. వారలచేత నను జ్ఞవడసి తల్లిం–ఖ 4. యచ్చేరువనున్న–న. 5 యథేచ్ఛం జనియె– ల. 6 నంతనయ్యురగ–ఆ ఔ, పెక్కు ప్రతులలో నిట అనునదిలేదు. 7 కుతూహలపరులై – ఆ ఔ త న.ల; కుతూహలచిత్తులై –బ. 8. కృతస్నానులై – ఇ.ఈ ఔ.క ప బ య; కృతస్నానులై యలంకృతులై – న; కృతస్నానాలంకరణులై –గ.ర స. 9. చనుదేర నంతకుముందర-గ ర స, వచ్చుటకు ముందర–ఇ వ, వచ్చిరంతకు ముందర-జ డ ద.

120 క. అమరాధిపుఁ డమృతము గొని [1]యమరావతి [2]కరిగి తొంటియట్టుల సుస్థా
[3]నమున నవిచలితరక్షా [4]క్షముఁడై రక్షించుకొని [5]సుఖస్థితి నుండెన్.

121 వ. అంత [1]నయ్యురగులు నమృతం బుపయోగింపం గానక దానియున్న స్థానం
బని దర్భలు నాకిన నాలుకలు రెండుగా [2]వ్రయ్యుటం జేసి నాఁటంగోలె
[3]ద్విజిహ్వులు [4]నాఁ బరగిరి యమృత[5]స్థితిం జేసి దర్భలు పవిత్రంబు లయ్యె.

122 క. ఈ సౌపర్ణాఖ్యానము భాసురముగ వినిన పుణ్యపరులకు నధిక
శ్రీ సంపదలగు దురితనిరాసంబగుఁ బాయు నురగ రక్షోభయముల్

123 వ. ఇట్లురగు లమృతం బుపయోగింపం గానక [1]చనిన శేషుండు దనతల్లియుం
దమ్ములుఁ జేసిన [2]యధర్మంబునకు నిర్వేదించి వారల విడిచి కడునిష్ఠతో
గంధమాదన [3]బదరీవన గోకర్ణ పుష్కరారణ్య హిమవంతంబు లాదిగాఁ గల
పుణ్య [4]స్థానంబులం దనేక సహస్ర వర్షంబులు బ్రహ్మ నుద్దేశించి తపంబు
సేసిన బ్రహ్మయుఁ బ్రత్యక్షుండై వరంబు వేఁడుమనిన శేషుం డిట్లనియె.

-: *బ్రహ్మ యనుజ్ఞవలన శేషుఁడు భూభారంబు దాల్చుట* :-

సం. 1-32-2

120 1. యమరావాసమున కరిగియచ్చట-య. 2. కేగి-స. 3. నమునం దచలిత-ఐ.గ.ర.స; నమునను నచలిత-న, నమునందు నునిచి-ద.బ. 4. క్రముడై-స; క్రమవున-ఋ.ఏ.మ. 5. సుఖంబున-న.

121 1. నయ్యురగులు నిట- పెక్కుప్రతులు; నయ్యురగులు నిట చనుదెంచి—ల.స. 2. వ్రయ్యలగుటం జేసి—ఖ. 3. పాములు ద్విజిహ్వులు నా బరగె—ఎ.ఐ.ఒ.ల, పాములు ద్విజిహ్వు లనం బరగె—మ; నురగులకు ద్విజిహ్వనామంబు ప్రశస్తంబయ్యె—న. 4. నాఁబరగి— ఈ శ.ష; నాబరగె— పెక్కు తాళపత్రప్రతులు. 5. స్పర్శం జేసి—ఏ.గ; స్పర్శనంబునం జేసి—ర.

123 1. దానియున్న స్థానంబు బాసి చనిరి- ఏ మ; చనిరి—ఆ.ఉ.ప.ల; చనినంత నురగాగ్రజుండైన—వ. 2. యధర్మారంభంబునకు వెరచి వారల నిందించి విడిచి పోయి—అ.ట, యధర్మారంభంబునకు—క.గ.బ. 3. బదరీతపోవన—అనికొన్నింట. 4. స్థలంబులం దనేక—న.

124 సీ. తల్లియు నా సహోదరులును మూర్ఖులై ధర్మువు నుచితంబుఁ దప్పి వినత
కా వైనతేయున కపకారము[1]లు సేసి [2]రెప్పుడు వారు సహింప కెగ్గు
సేయుదు రేను [3]రోసితి వారితోడి పొత్తొల్లఁ దపంబు సేయుచు శరీర
భారంబు విడిచెదఁ బరమేష్ఠి యనవుడు నాతని సమబుద్ధి కజుఁడు మెచ్చి

ఆ. నిత్యసత్య ధర్మనిరతుండ వఖిలంబు దాల్పనోపునట్టి ధైర్యయుతుఁడ
విది యనన్యవిషయ మిమ్మహీభారంబు నీవ తాల్పవలయు [4]నిష్ఠతోడ.

125 చ. వినతకు నాత్మజుం డయిన వీరుఁడు కశ్యప వాలఖిల్య స
న్మునుల వరంబు గన్న ఖగముఖ్యుఁడు వాసవు నోర్చు [1]యున్న స
ద్వినుత బలుండు కావున వివేకమునన్ వినతా తనూజుతో
[2]ఘనముగఁ జెల్మిసేయు మిది కార్యము నీకు భుజంగమేశ్వరా.

126 వ. అని బ్రహ్మ [1]నియోగించిన శేషుం డశేషమహీభారంబు దాల్చి గరుడనితో బద్ధసఖ్యుండై యుండె [2]నిట వాసుకియుం దల్లిశాపంబున [3]జనమేజయు చేయు సర్పయాగంబునం దయ్యెడు సర్ప[4]కుల ప్రళయంబునకు వెఱచి[5]తన బాంధవుల నైరావతాది [6]సహోదరుల రావించి విషణ్ణహృదయుండై యిట్లనియె.

—: *వాసుకి తల్లి శాపంబునకు వగచుట* :—

సం. 1—33—1

127 చ. చిరముగ బ్రహ్మకుం దపము సేసి యనంతుఁ [1]డనంత ధారుణీ
భరగురు కార్య[2]యుక్తుఁడయి పన్నగముఖ్యుల పొత్తు వాసి చె
చ్చెరఁ దనయంత నుండి మదిఁ [3]జేర్చి తలంపఁడ యొక్కనాఁడు దు
ర్భరతర దందశూకకుల భావి [4]భయ [5]ప్రవిఘాత కృత్యముల్.

124 1. ను జేసి—కొన్ని ప్రతులు; లు సేసి – వీ. మొదలగు ప్రతులు. 2. రిప్పుడు — వా. కొన్ని యితర ప్రతులు. 3. జాసితి— పెక్కు ప్రతులు. 4. నెమ్మితోడ – వా.శ. మున్నగు ప్రతులు. నిష్ఠతోడ—ఆ.ఇ.ఈ.ఉ.ఋ.ప ఐ క ఖ-గ జ స.య ర.ల.స;

125 1. నట్టి — వ 2 ఘనముగ సంధి — ఓ బ స

126 1. నియమించిన — య. 2. నట — ఉ న. 3 జనమేజయు సర్పయాగంబున — వా. కొన్ని ప్రతులు; జనమేజయుండు సేయు – ఖ ల.స ; జనమేజయు చేయు — కొన్ని ప్రతులు. 4. పెక్కు ప్రతులలో 'కుల' లేదు. 5. యురగ — య. 6. మహోరగుల – ఊ.

127 1. డశేష – ఆ. 2. సక్తుఁడయి – వా. కొన్ని ప్రతులు ; -యుక్తుఁడయి — స. మున్నగు ప్రతులు 3 జేసి – కొన్ని ప్రతులు. 4. భవ – య.ర.స. 5. ప్రతి ఘాత – భాసం వ వీ.శ.ష

128 వ. మఱి యమృతమథనంబునాఁడు మంథరమహానగంబునకు [1]నేత్రంబ నయిన నా క్లేశంబునకు మెచ్చి [2]యమరు [3]లెల్లఁ బితామహుం బ్రార్థించి నాకు నవ్యయత్వంబును సకల క్షయ[4]విమోక్షణంబునుం గా వరం [5]బిప్పించి రైనను జననీశాపంబున నురగ[6]కుల ప్రళయం బగుటకు మనోదుఃఖంబు దుస్సహంబై యుండు దాని నుడిగించు [7]నుపాయం బెద్దియేమి [8]సేయువార మని చింతించుచున్న యన్నాగరాజునకు నాగ[9]కుమారు లత్యుద్ధతులై యిట్లనిరి.

129 సీ. జనమేజయు[1]ని చేయు సర్పయాగమునకు విఘ్న[2]మందఱముఁ గావింత మతఁడు
ధర్మార్థి గావున ధారుణీసురులమై యడుగుద [3]మిదియు సేయకు మనియును

128 1 నేత్రంబ — అ ఇ.ఋ.ఒ, సూత్రంబ — అ క ఖ ఛాసం వ పీ స; యోక్త్రంబ — ఏ ఔ. వేత్రము అని కొన్ని ముద్రిత ప్రతులలోని పాఠము మూలానుగుణము కాదు. దీనియందు 'వేత్రంబ నయిన క్లేశంబునకు' అనియున్నది. వేత్ర శబ్దమునకు కట్టుత్రాడు అను నర్థము ఆప్టేలో కాని శబ్దరత్నాకరములో కాని కనఁబడదు. మూలమునందు నేత్ర శబ్దమే యున్నది, తత్ర నేత్రమ భూన్నాగో వాసుకిర్బలినాం వరః చిత్రశాలా ప్రతి పుట 87 2. యమరవరు — ఈ ఉ ఋ.బ.ర. 3. లెల్ల నత్యుద్ధతులై — ఖ మ. 4. విమోచనంబును—ఓ.ఔ జ.య. 5. బిచ్చి రైనను—న పీ స. పెక్కుప్రతులు 6. కులంబునకుం బ్రళయం — ర 7. నుపాయం బెట్టిది — అ ట ప, నుపాయం బెయ్యది — ఓ : నుపాయం బొండెద్ది — న ర. 8. సేయంగలవాడనని—న. 9. కుమారులెల్ల నుద్ధతులై — అ ఖ

129 1. ఁడు సేయు — పెక్కు ప్రతులు 2 మిందరము — అ.ఓ ల 3 మిప్పి సేయకు మటనియు — స ఈ సీసపద్యము సందంతటను సాధారణయతి కాన్పించుచున్నది రెండవపాదము ఉత్తరార్ధమునందు 'యడుగుద మీక్రతు వుడుగు మనియు' మాత్రము ప్రాసయతిగల పాఠము వావిళ్ళ మున్నగు ప్రతులలోఁ గైకొనఁబడినది ఒక్క పాదార్ధమునందు మాత్రము నన్నయ తన నియమభంగము చేసియుండునా? యను ప్రశ్న యుదయించుచున్నది తాళపత్ర ప్రతులను పరిశీలింపఁగాఁ జెరిసగముగా ప్రాసయతిగల పాఠములును సాధారణయతిగల పాఠములును లభించినవి కావున నన్నయ నియమమున కనుగుణమైన పాఠమునే యాదరించుట చేసితిమి. 'యడుగుదమిదియు సేయకుమనియును' — ఎ; 'యడుగుదమిదియు సేయకుమయనియు' అను పాఠము ఋ ఔ. ప్రతులలో కాన్పించు చున్నది. ఇది మేలైన పాఠమైనను వ్రాఁత అస్పష్టముగా నుండుటచే ముఖ్య పాఠముగా గ్రహింప లేదు ముగ్రతువు సేయకుము ననియు — ఆ ఇ ఈ; మిదియు సేయకుము ననియు — ఉ; ముగ్రతువు సేయకుము యనియు — ఋ.ఊ.క; మీక్రతువు సేయకుమనియును—ఎ;

గొందఱు మతనికిఁ గూర్చు మంత్రులమువై యాక్రతు[4]క్రియఁ జేసి [5]యిహ పరముల
కగుఁ బెక్కుదోషంబులని హేతువులు సూపి [6]యుడిగింత [7]మందఱు నొక్క మొగిన

ఆ. భక్ష్యభోజ్యలేహ్య పానీయములమీఁద [8]సదములోని విప్ర[9]జనుల మీఁద
[10]వెగడు బడఁగఁ బాఁటి వెఱపింత మొజ్జలు తత్ప్రయోగ[11]విధులు దప్పి[12]పఱవ.

130 వ. అనిన [1]వారలలోఁ గొందఱు బుద్ధిమంతులయిన భుజంగముఖ్యు లిట్లనిరి.

131 క. ఇవి [1]మీ [2]కన్నియుఁ జేయఁగ నవునని తలఁపకుఁడు భూసురా[3]హుతి మంత్రో
ద్భవదారుణ [4]దహన[5]శిఖల్ గవిసి[6]న నెద్దియును జేయఁగా [7]నెడగలదే.

132 వ. అనిన [1]విని నాగరాజానుజుండైన యేలాపుత్త్రుం డిట్లనియె.

133 ఆ. శాపమిచ్చునాఁడు జనని యుత్సంగంబునందు [1]నిద్రవోయినట్ల యుండి
యమరవరుల కజునకైన [2]యన్యోన్య సంభాషణంబు లెఱుకపడఁగ వింటి,

ముక్రతువు సేయకుమ ననియు — ప, మఖము సేయకుముననియు — డ.
4. వున — స. 5 యిహము బరము చెడునని పెక్కులు నుడివి హేతువుచూపి—
న. 6. యుడిగింతమని కొందఱొక్క మొగిన — ప మ. 7.మందర మొక్క
మొగిన — పెక్కుప్రతులు , మిందరు నొక్క మొగిన — ఆ న 8 సభికులైన—
ఆ ప.ఔ ఖ త.స; సదసులోని — న. 9. సమితి మీద — డ.ద న. 10. వెరగు—ఎ.ర.
11. సరణి — గ. 12. నడువ — మ.

130 1. నందు గొందరు — ఈ.ఉ ఋ.క.ఖ.న.మ,

131 1. మా కన్నియు — య. 2. కిన్నియు — కొన్ని ప్రతులు. 3. వళి — ఔ.ప.పి.
4. దవశిఖదాఁ గవిసిన — స. 5 నార్చులుఁ — స 6. న బెద్దయును
బాయగా — య 7. మీ కగునే — వ.

132 1. విని — కొన్నింట లేదు.

133 1. నిదుర — ఆ.ప 2. యేకాంత — స.

134 వ. అప్పలుకు[1]లు సవిస్తరంబుగాఁ జెప్పెద వినుండు శాపానంతరం[2]బ యమరు లెల్ల నజుని కిట్లని రయ్యా కద్రువ కడునిర్దయురా[3]లై యిట్టి యనంత [4]బల వీర్య సంపన్నులయిన కొడుకులం బడసి [5]వారి కకారణంబ దారుణంబైన శాపం బిచ్చె మీరును వారింపక యుపేక్షించితిరి దీనికిం బ్రతీకారం[6]బు [7]గలదే యనిన నమరులకుఁ గమలసంభవుం డిట్లనియె.

135 క. క్రూరాకారుల జగదపకారులఁ బన్నగులఁ దాల్పగాఁ [1]నోపని యి
ద్ధారుణి[2]కి హితంబుగ దుష్టోరగసంహార మిప్పు డొడఁబడ వలసెన్.

136 వ. మఱియు సకలలోక [1]హితాచారంబులై ప్రసిద్ధులైన నాగముఖ్యుల నెల్ల వాసుకి చెలియలైన [2]జరత్కారువునకు జరత్కారుం డను [3]మహా[4]మునికిం బుట్టెడువాఁ డధికతేజస్వి యాస్తీకుండను [5]మహాముని జనమేజయ [6]సమారబ్ధ సర్ప[7]సత్త్రప్రళయంబువలన రక్షించునని పితామహుండు దేవతలకుం [8]జెప్పిన తెఱంగు సెప్పిన వాసుకి ప్రముఖ నాగముఖ్యు లెల్ల సంతసిల్లి యేలాపుత్త్రు నెత్తుకొని సాధువాదంబుల నభినందించిరి వాసుకియు నాఁటంగోలె జరత్కారు మునీంద్రుం డెన్నండు దారపరిగ్రహంబు సేయునో యని [9]తత్సమయ సమాగమం బపేక్షించి [10]యుండునంత.

134 1. లు సవిస్తరంబుగా జెప్పెద — ర.ల.స. 2 బున నమరవరులెల్ల — కొన్ని ప్రతులు. 3. లయ్యెనట్టి — న. 4. వీర్యబల సంపన్ను — అ.ఈ.ఔ.క బ. 5. వారల కలిగి యకారణంబ — స ; వారికి నకారణంబ యలిగి — ఊ.క.ద న.బ.ర; వారల కకారణంబ — అ.ఆ.ఔ.ము. 6. బొందెద్దియేనియున్ — స ; బొలదెద్ది యును గలదే — సు ; బొందు గలదే — ఇ.ఊ ఋ ఏ.జ.ద న ప. 7. యేనియుం గలదే — ఏ ; యెద్దియేనియుం గలదె — ఆ , విచారింపంగలదె — ఖ.

135 1. నోపమి యిద్ధారుణి — స. 2. కి హితంబగు — న.ర , కి హితంబగు — మ.

136 1. హితాచారులైన నాగ — ఇ ఏ.ఔ.చ త ద ను య. ష. శ. ; హితాచారులై ప్రసిద్ధులైన — వా.శ; కొన్ని యితర ప్రాఁతప్రతులు ; హితారంభులై — ఓ గ.జ. 2. జరత్కారకు — పెక్కు ప్రతులు. 3. మహా — పెక్కు ప్రతులలో లేదు. 4. ఋషికిం — ఆ ఇ ఈ.ఊ.ఋ ఎ.ఏ.ఐ.ఓ.ఖ గ.ద.న.మ ర. 5. మునిసత్తముండు — గ.ర ; మహాత్ముండు — అ.ట ప. 6. జనితంబైన — అ.ఋ.ఎ.ఔ.ట.ప.య.ర. స.శ. 7. కుల — వా.శ. కొన్ని యితర ప్రాఁత ప్రతులు. 8. చెప్పెనని చెప్పిన విని — అ ఈ.ఋ ఔ.మ; చెప్పెననిన నప్పుడు — న ప 9. తత్సమయం బపేక్షించి— అ.ఆ ఇ ఉ.ఊ.క.డ ద.బ.మ య.శ.ష. 10. యుండె నంత — కొన్నిప్రతులు; లోక పితామహువాక్యంబు తప్పదని యుండునంత — న

137 క. పరమతపోనిధి [1]యాయా వర[2]వంశో త్తముఁడు నియమవంతుఁడు లోకో
త్తరుఁడు జరత్కారుఁడునాఁ బరగిన ముని బ్రహ్మచర్య పరిపాలకుఁడై.

138 క. ఘోరవ్రతములు సలుపుచు దారపరిగ్రహము సేయఁ దానొల్లక సం
సారపునర్భవభీతి నపార [1]వ్యామోహ [2]పాశ బంధచ్యుతుఁడై.

139 వ. తపస్స్వాధ్యాయ [1]బ్రహ్మచర్యవ్రతంబులం జేసి ఋషుల [2]ఋణంబుల [3]నీఁగుచుఁ బరిభ్రమించువాఁడు వనంబులో [4]నొక్క [5]పల్వలంబు [6]గని యందు మూషిక [7]విలూనంబయి యొక్క [8]మూలంబు [9]తక్కియున్న వీరణతృణ స్తంబంబు నవలంబించి [10]తలక్రిందై యాదిత్య[11]కిరణంబు లాహారంబుగా వ్రేలుచున్న ఋషుల గొందఱం [12]జూచి డాయం బోయి [13]జరత్కారుం డిట్లనియె.

140 క. కడు నుగ్రము దల[1] క్రిందుగఁబడి [2]వ్రేలుట యిదియునొక [3]తపంబొకో నా కే ర్పడఁ జెప్పుఁ [4]డీతపం బేఁదొడఁగెద ననవుడును నయ్యధోముఖ విప్రుల్.

---

137 1 యగు నావర — అ క.న య ; యైయావర — ఉ.మ.స. 2. వంశోత్తరుడు భువన వంద్యుడు — వ.

138 1 వ్యాపార మోహపాశచ్యుతుడై — పెక్కు ప్రతులు. గ₁ ; వ్యాపార మోహ పాశ చ్ఛిదుడై — ఖ.స ; వ్యాపార మోహ పాశభిదుండై — మ. 2. దురిత బంధచ్యుతుడై — ఏ

139 1. బ్రహ్మచర్యంబులం జేసి — వి శ పెక్కు ప్రతులు 2. ఋణంబుల నీగుచు — పెక్కు ప్రతులు. 3 దీర్చుచు — ఋ. 4. మహాకూపంబు దరియ — గ 5. పల్లంబున మూషిక — అ ఋ ఏ.ట.డ.ద బ ; గర్తంబునందు — మ. 6. దరి — స. 7. విలూనమూలంబై యొక్క వేర తక్కి యున్న దాని — ఔ. 8. వేర — ఏ. త 9. తక్కియున్నదాని — అ ఆ.ఇ.ఎ.స.క.గ వా. 10 తలక్రిందై వ్రేలుచున్న — ఎ ; తల క్రిందుగా వ్రేలుచున్న — ఋ.ఏ.గ. 11. కిరణంబు లాహారంబుగా — పెక్కు ప్రతులు. 12 జూచి డాయంబోయి — పెక్కు ప్రతులు ; డాయంబోయి వారలకు — న.య ల 13. జరత్కారుండు వారల కిట్లనియె—ఆ.ఖ.జ.మ.

140 1. క్రిందై పడి — ఆ.ఊ.క.ఖ.మ. 2. యుండుట — శ.ష స. 3. తపంబే నా — మ.ర.స, తపంబకో — ఊ.జ. 4 డిత్తపం బే నడరించెద నన్నిన — స.

141 క. అనఘ యిది యేటితప మేమనుపమ [1]దుఃఖితుల మగుట నాధారము [2]లే
కను సంతానోచ్ఛేదంబున వ్రేలెద మధమ[3]లోకమున తెరువు చనన్.

142 వ. మందభాగ్యుల మయిన మావంశంబున జరత్కారుం డను పాపకర్ముండు పుట్టి దారపరిగ్రహంబు [1]సేయను సంతానంబు వడయను [2]నొల్లకున్నవాఁడే మాతని [3]పితృపితామహులము మాపట్టిన యవురుగంట వేళ్ళెల్లం గాలుండు మూషికవ్యాజంబునం [4]దరతరంబ కొఱికిన నొక్కవేర [5]తక్కియున్నయది యదియును జరత్కారుం [6]డనపత్యుం డైనం దెగు [7]నే మధఃపాతుల మగుదు మాతం డపత్యంబు [8]వడసెనేని యూర్ధ్వగతుల మగుదుము.

143 తే. నీవు మా [1]చుట్టమవపోలె నెమ్మితోడ [2]నవహితుండవై మా[3]పల్కు లాదరించి
తా జరత్కారుఁ గని [4]చెప్పవయ్య [5]వాని నెఱుఁగుదేని మా పడియెడు నీ యవస్థ

144 వ. అనిన విని జరత్కారుం డతికారుణ్యచిత్తుండయి యపత్యార్థం బవశ్యంబు వివాహంబు [1]గావలయు నని యెంతయుం బ్రొద్దు [2]చింతించి తనపితృ[3]వర్గంబున కిట్లనియె.

141 1. దుష్కృతుల — అ.ఆ.భాసం. వా.శ ; దుఃఖితుల — పెక్కు ప్రతులు. 2. లేవని— ఫ జొ ప.వా. లేకను — స.శ ప మున్నగు ప్రతులు 3. లోకముల — ఆ.ఈ.ఊ.ఋ.ఐ త.శ ష ; లోకముల కేగుటకుఁ — మ.

142 1. సేయక సంతానంబు వడయ నొల్లకున్నవాఁడు — ఊ.ప.ద. 2. మనస్కరింప కున్నవాఁడు — న. 3. పితృపితామహప్రపితామహులము — అ ఈ ఐ.ఒ.ఓ.గ జ.ట.త.ద న.బ ల. 4 గ్రమంబున గొరుక — ఆ.మ. 5 తక్కిన యది — ఊ.ఋ.న. 6. డనపత్యుం డయ్యెనేనిం దెగు — ర. 7. నే మును నధః — కొన్ని ప్రతులు. 8. వడసెనేని నూర్ధ్వ — అ ఒ ఖ.య.

143 1. చుట్టమవు — స 2. నతిహితుండవై — మ. 3. పల్కు లవధరించి — ఆ.ఋ.ఖ.మ. 4. చెప్పుమయ్య — పెక్కు ప్రతులు. 5. యతని — అ.మ.

144 1. గావలయు గాకేమి యని — ఇ ఈ.ఉ ఊ.ఋ.ఏ.ఐ.ఒ.క.గ జ.డ.త.ద న.ర.ల.స ; గావలయునని — వా.శ. 2. విచారించి — ఋ.వ. 3 వరుల కిట్లనియె — అ.ట.య.వ ; దేవతల కిట్లనియె — ఆ.ఈ.ఉ.ర.

145 క. మీరలు నాపితృ[1]దేవత లారాధ్యుల రేను మీకు నాత్మజుఁడ జర
త్కారుఁ డనువాఁడ ముందఱ దారపరిగ్రహము [2]సేయఁ [3]దగులదు బుద్ధిన్.

146 క. మిమ్మిట్లు చూచి హిత మ్మెట్లగు [1]నట్ల కా ముదంబున దారా
ర్థమ్ము ప్రవర్తింపఁగఁ జిత్తమ్మిప్పుడు పుట్టె నాకు ధర్మస్థితిమై.

147 వ. [1]అనిన నమ్మహామునులు జరత్కారు పల్కులకు సంతసిల్లి యిట్లనిరి.

148 చ. [1]తగిరొయెడు పుత్త్రిలం బడసి ధర్మువు దప్పక తమ్ము నుత్తముల్
పొగడఁగ [2]మన్మహామతులు పొందుగతుల్ గడుఘోరనిష్ఠతోఁ
దగిలి తపంబు సేసియును దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్
నెగడఁగఁ జేసియుం బడయ నేర రపుత్త్రికులైన దుర్మతుల్.

-: *జరత్కారుండు వివాహంబు చేసికొనఁ బూనుట* :-

సం. 1-42-9

149 వ. కావున [1]నీవు కృతదార పరిగ్రహుండవై సంతానంబు వడసి మమ్ము [2]నూర్ధ్వలోక గతులం జేయుమనిన జరత్కారుం డట్లేని నాకు [3]సనామ్ని యయినదాని వివాహంబు [4]గావలయు నని వారికి నమస్కరించి [5]పీడ్కొని [6]సనామ కన్యాన్వేషణపరుండై భూవలయం బెల్లఁ గలయం గ్రుమ్మరి.

145 1. వర్గం బారాధ్యుల — ఇ.త.న. 2 నందు — ఖ. 3. దగులని — వ ; దల పదు — య.

146 1. నట్లుగా — అ.ఈ.ఋ ఓ.త.య ర.శ.ష.స.

147 1 అనిన విని య — కొన్ని ప్రతులు ; వా.శ.

148 1 తగిన సుపుత్రులం — పెక్కు ప్రతులు—గి$_1$ 2. సన్మహా — ల స ; నమ్మహా — ఊ.ఋ.ఎ గ జ ద.ప బ.శ.

149 1. నీవు దారపరిగ్రహంబుసేసి — అ. 2. నూర్ధ్వగతుల — అ.ఈ.ఉ.ఏ.ఔ చ.త.బ భాసం. శ.స. 3 సనామ — ఓ.క.ఖ ప్రతులలో తప్ప తక్కిన అన్నింటి యందును ; సనామ్నీం యద్యహం కన్యా ముపలప్స్యే కదాచ న—మూలము. 4. గావలతు — ఆ.మ. 5. వీడ్కొని — కొన్నింట లేదు. 6. స్వనామ — ఆ. ల.

150 తరువోజ. అనవరత వ్రతాయాసఖేదమున నతికృశం బగుచున్న యంగంబునందుఁ
దనరి [1]యేర్పడ సిరల్ దద్దయు [2]ముదిమిఁ దల వడంకుచు [3]నుండఁ దన పితృవరుల
ఘనముగా నూర్ధ్వాభిగమనులఁ జేయఁ గడఁగి వివాహంబుగా జరత్కారుఁ
డనఘుండు దనకోర్కి కనురూప మైన యట్టికన్యకఁ గానఁ డయ్యె మర్త్యమున.

151 వ. ఇట్లు జరత్కారుండు వివాహాపేక్షుం [1]బరీక్షించుచున్న వాసుకియుం దన చారుల వలన నంతయు నెఱింగి నిజసహోదరి యైన [2]జరత్కారుం దోడ్కొని జరత్కారు మహాముని పాలికిం బోయి యిట్లనియె.

152 శా. ధన్యం బయ్యె భవత్కులం బతికృతార్థం బయ్యె నస్మత్కులం
బన్యోన్యానుగుణాభిధానములఁ జిత్తానంద మొందెన్ వివే
కన్యాయాన్విత భూసురోత్తమ జరత్కా[1]రూ జగన్మాన్య యి
క్కన్యాభిక్షఁ బరిగ్రహింపుము జరత్కా[2]రున్ మదీయానుజన్.

153 వ. [1]అనిన నొడంబడి జరత్కారుండు [2]సనామ యగుటం జేసి యక్కన్యకను వివాహంబై ప్రథమ [3]సమాగమంబునం దన ధర్మపత్నికి సమయంబు సేసె నాకు నీ వెన్నండేని [4]యవమానంబు [5]దలంచితి నాఁడ నిన్నుం బాసి పోవుదు [6]ననిన నాఁటంగోలె.

150 1. యేర్పడిన ర (రా) ల్ — ఈ ప ఒ గ. జ ట డ. ద. బ. ల శ ష స. 2 ముదిసి — క బ. వ. శ ష. స. 3. నుండు — చ ప్రా ష. స; నుండఁ దన పితృ — ఈపాఠమే మూలానుగుణము. ముదిమి నొందినది జరత్కారుడు 'నచస్మ లభతే భార్యాం వృద్ధోయ మితి శౌనక'.

151 1. పరీక్షించు — కొన్ని ప్రతులు 2. జరత్కారం — పెక్కు ప్రతులు. కానిమూలము నందు జరత్కార రూపము కానరాదు.

152 1. రా — పెక్కు ప్రతులు. 2. రన్ — పెక్కు ప్రతులు.

153 1 అనిన విని — భాసం వా. కొన్ని ప్రతులు. 2. స్వనామ—ఆ. న మ 3 సమాగమంబయ్యెడు నా సమయంబున దన ధర్మపత్నికి నియమంబు సేసె—న. 4. నవమానంబు—అ. ఆ. ఈ. ప. ఔ. క. ఖ. గ ట. ప. భాసం ర. 5. దలంచి తప్పుడ—ఔ త స; దలంచి తప్పుడు—గ 6. నని — వా; కొన్ని ప్రతులు.

154 క. వాలుపయి నడచు[1]నట్లబ్బాలిక [2]నడునడ నడుంగి భయమున నియమా
శీలుండగు పతికిం [3]బవళుల్ రేలును నేమఱక [4]పరిచరించుచునుండెన్

155 క. అనవరత భక్తిం బాయక తనపతికిం [1]బ్రియము సేసి [2]తద్దయు గర్భం
బనురక్తిం దాల్చి యొప్పెను దినకరగర్భయగు పూర్వదిక్సతి వోలెన్.

156 వ. అక్కోమలి యొక్కనాఁడు తన [1]కుఱువు తలయంపిగాఁ గృష్ణాజినాస్తర
ణంబున నిజనాథుండు [2]నిద్రితుండై యున్న యవసరంబున నాదిత్యుం డస్త
గిరిశిఖరాసన్నుం [3]డగుటయు సంధ్యాసమయోచిత [4]క్రియలు నిర్వర్తింపం
దదాశ్రమవాసులైన [5]మునులు గడంగుటం [6]జూచి యాత్మగతంబున

157 సీ. సంధ్యలం దొనరించు సద్విధుల్ [1]గడచిన ధర్మలోపంబగు దడయ కేల
బోధింపవైతని భూసురప్రవరుండు పదరునో బోధింపఁబడి యవజ్ఞ
దగునె నాకిట్లు నిద్రాభంగ మొనరింపఁగని యల్గునో దీని కర్జనేని
[2]యలుకయ పడుదుఁగా కగునె ధర్మక్రియాలోపంబు హృదయంబులో
సహింప

ఆ. నని [3]వినిశ్చితాత్మయై నిజపతిఁ [4]బ్రబోధించె మునియు [5]నిద్ర[6]దేఱి యలిగి
యేల నిద్ర దెలిచి [7]తీవు [8]నావుడు జరత్కా[9]రువిట్టులనియెఁ గరము వెఱచి.

154 1 వదువున బాలిక—ర. 2. వడవడ వడంకి — చ మ.శ.ష; నడు నడ నడుంగి— భాసం వా. కొన్ని ప్రతులు. 3 బగలును — కొన్ని ప్రతులు 4 యుప చరింపుచు—మ

155 1. ప్రీతి సేసి—అ ఇ ఈ ఉ ఎ.ఐ.ఒ ఖ ర. 2. తడయక—మ

156 1 యూరువు—పెక్కు ప్రతులు. 2 నిద్రితుండైన యవసరంబున—కొన్ని ప్రతులు. 3 డగుడు సంధ్యా — ఇ.ఉ.ఎ ఏ.ఐ.గ.ప.బ 4. కృత్యంబులు — వ 5. మునులరు గుటం — వ ; మును లేగుటం — గ$_1$ చ.శ ష. 6 జేసి — వ.

157 1. దప్పిన — అ.న ; గడపిన — మ 2 యలుకనే పడుదు గాక — అ.ఆ.గ.చ.మ. ర శ స ; యలుకన — ఈ ఖ. 3. సునిశ్చితా — ట ప ; యు నిశ్చితా — య. 4. ప్రబోధింప — అ ఎ.క.చ య.ల 5 నంత దేఱి నిద్ర — న. 6 దెలిసి — ఆ ఊ. ఔ ఖ.గ.ట.ద.ప ర.ల.వ. 7. తిపుడు — ఉ.ఓ.వా. 8. జరత్కారయనిన నిట్టు లనియె నతనితోడ — న 9. ర యిట్టులనియె — పెక్కు ప్రతులు.

158 క. ఇనుఁ డస్తమింపఁ బోయిన నరఘా [1]బోధింపవలసె ననవుడు నామే
ల్కను నంతకు నుండక యినుఁ డొనరఁగ నస్తాద్రి[2]కేఁగ నోడఁడె చెపుమా.

159 వ. [1]నీవు నా కవమానంబు [2]దలంచితివి నీయొద్ద నుండనొల్లఁ [3]దొల్లి నీకు నాచేసిన సమయంబు నిట్టిద నీ గర్భంబున నున్నవాఁడు సూర్యానల సమ[4]ప్రభుం[5]డైన పుత్త్రుం [6]డుభయకుల దుఃఖోద్ధరణ సమర్థుం[7]డు సుమ్ము నీవు వగవక నీయగ్రజు[8]నొద్ద నుండుమని జరత్కారువు నూరార్చి జరత్కారుండు తపోవనంబున[9]కుం జనియె నిట జరత్కారువును దన యగ్రజుం డైన వాసుకియొద్దకు వచ్చి తద్వృత్తాంతం బంతయు [10]నెఱింగించి [11]యుండునంత.

160 క. అపూర్ణతేజుఁ డపగత [1]పాపుఁ డపాకృత భవానుబంధుఁడు నిజమా
తాపితృ పక్ష ప్రబల భయాపహుఁ డాస్తీకుఁ డుదితుఁడై [2]పెరిఁగెఁ బ్రభన్.

161 తే. చ్యవనసుతుఁడైన ప్రమతితోఁ జదివె సకల వేదవేదాంగములు [1]నిజవిమల బుద్ధి
నెఱిఁగె సకల శాస్త్రంబుల [2]నెల్ల యందు నధిక [3]సాత్త్వికుఁ డాస్తీకుఁ డనఁగ జనులు.

158 1 మేల్కనువ — అ.స. 2. కరుగ — ఐ.ఖ.

159 1. అని పల్కి నీవు — ర స. 2. చేసితింక — ర.స ; చేసితివి — ఉ ట.ప.మి. 3 దొల్లియు నీకుం జేసిన — ఆ ఈ.ఊ.ఔ.ఖ.ప మ 4 ప్రభుండుభయకులపక్ష — పెక్కు ప్రతులు 5. డైన సుపుత్రుండు — అ.ఆ. 6. డుభయకులపక్షరక్షణ సమర్థుడు — భాసం శ ష. 7 డగు — మ 8 కడ — అ ల. 9. కరిగె — అ. ఆ.ఏ.ఖ.య ర. 10 నెరుంగ జెప్పియున్నంత — ల. 11 యున్నంత — పెక్కు ప్రతులు

160 1 పాపుం డవకృత — ఆ. 2 పరగె — కొన్ని ప్రతులు ; ప్రథఁబెరిఁగెఁ (వెలిగెఁ — బరగెఁ) — స ; ప్రభ బెరిగెన్ — వ.ర

161 1. దన విమల బుద్ధి — గ.జ.డ ర.ల. 2. నెందు నధిక సత్త్వ డాస్తీకుడ యనంగ జనులు భువిని — ఏ.గ స; నిందునందు నధిక — ఈ.ఉ.జ. 3 తేజస్వి యస్తీకుం — ఔ జ.ట.డ.త.

162 వ. [1]అట జనమేజయుండు దక్షక విషానలంబునం దన జనకు పంచత్వం బుదంకు వలన నెఱింగి మంత్రులం జూచి యిది యేమి [2] నిమిత్తంబు దీని సవిస్తరంబుగాఁ జెప్పుండనిన మంత్రు లిట్లనిరి.

:- జనమేజయునకుఁ బరీక్షితు శాపకారణంబు మంత్రులు చెప్పుట :-

సం. 1-36-8

163 సీ. అభిమన్యునకు విరాటాత్మజయైన యుత్తరకును బుట్టిన ధర్మమూర్తి
కౌరవాన్వయ పరిక్షయమున నుదయించి [1]ప్రథఁ బరీక్షితుఁడు నాఁబరగు వాఁడు
ధర్మార్థకామముల్ దప్పక సలుపుచుఁ బూని భూప్రజ నెల్లఁ బుణ్యచరిత
ననఘుఁడై రక్షించి యఱువది[2]యేఁడులు రాజ్యంబు సేసిన రాజవృషభుఁ

ఆ. [3]డధిక ధర్మ[4]మార్గుఁడైన నీయట్టి సత్పుత్త్రుఁ [5]బడసి [6]యున్న పుణ్యుఁ డన్య
నాథ మకుట [7]మణిగణప్రభా [8]రంజిత పాదపంకజుండు భరత[9]నిభుఁడు.

164 వ. [1]భవత్పిత్రృప్రపితామహుండైన పాండురాజునుంబోలె మృగయాసక్తుండై యొక్కనాఁడు మహా[2]గహనంబులఁ బెక్కు మృగంబుల [3]నెగచి చంపి తన చేత వేటువడి [4]పాఱిన మృగంబు [5]వెంటం దగిలి మహాధనుర్ధరుండై యజ్ఞమృగంబు పిఱుందం బఱచు రుద్రుండునుం బోలె.

162 1. అంత నొక్కనాడు — ఎ.న ర ; అంతనట — మ ; అంత — ఆ. 2. నిమిత్తం బెఱుంగుదు రేని — ఏ.ఖ ను.

163 1 ప్రళ—పెక్కుప్రతులు; ప్రథ—శ ష ళ. 2 వేలేండ్లు — ఊ ట.డ, యేడేండ్లు — క జ ; యేవేండ్లు — ఐ ద. ప్రజా ఇమా స్తవపితాషష్టి వర్షాణ్య పాలయత్—అని మూలము. 3 డధిక ధర్మమూర్తియైన — అ.ఓ.ర ; డఖిల ధర్మమూర్తి — స. 4. విదుడవైన — ఈ.ఉ.ఊ.ఐ.ఓ.క.జ ద.ల. 5 గాంచి — ఆ ఖ. 6 నట్టి — స. 7 రత్ననానాప్రభాంచిత — న. 8. విలసిత — ఏ ల.స ; భాసిత — ఇ.ఒ స ; పటల సత్పాద — క.గ.ద.ర , పటల శ్రీపాద — ఔ.త.య 9. కులుడు — ఆ మ

164 1 భవత్ప్రపితామహుం — భాసం. వా.శ. కొన్నిప్రతులు భవత్పిత్రృప్రపితా— అను పాఠము ఒ మ. ప్రతుల నుండి గ్రహింపఁబడినది. 2. గహనంబునం — పెక్కు ప్రతులు. 3 నేసి — అ.ఆ , నెగిచి — భాసం. పెక్కు ప్రతులు 4 పాఱిన యొక్క — అ ఆ.ఉ ఔ.గ.త. 5 వెను — కొన్ని ప్రతులు

165 పృథ్వీవృత్తము. అమిత్ర మదభేది యొక్కరుఁడ [1]యమ్మృగాన్వేషణ
భ్రమాకులిత చిత్తుఁడై [2]తగిలి పాఱుచుం ముందటన్
శమీకుఁ డనువాని నొక్కమునిసత్తమున్ సంతత
క్షమాదమ సమన్వితుం గనియెఁ గాననాంతంబునన్.

166 వ. కని మునీంద్రా నాచేత నేటు[1]పడి మృగం బమ్మార్గంబున యిట వచ్చె[2]నది యెక్కడం [3]బాఱె నీ వెఱుం[4]గుదుదేని [5]చెప్పుమనిన నమ్ముని మౌన వ్రతుండు గావునఁ బలుకకున్నం గినిసి తత్సమీపంబున నపగతప్రాణంబై పడియున్న [6]పాముం దనవింటి[7]కొప్పున [8]నెత్తి యమ్ముని యఱుతం దగుల వైచి క్రమ్మఱి హస్తిపురంబునకు వచ్చియున్నంత.

167 ఆ. ఆ శమీకుపుత్త్రుఁ డంబుజసంభవు[1]గుఱిచి భక్తితోడ ఘోరతపము
సేయుచున్న సుప్రసిద్ధుండు [2]శృంగియన్ వాఁడు [3]శృంగిసముఁ డవంధ్య
కోపి.

168 క. తప జనకు నఱుతఁ బవనాశనశవముఁ దగిల్చి రాజసమునఁ బరీక్షి
[1]జ్జనపాలు చనుట కృశుఁడను మునివలన నెఱింగి కోపమూర్ఛా[2]న్వితుఁడై.

169 వ. శాపజలంబు లెత్తికొని విజనం బైన [1]విపినాంతరంబున విజితేంద్రియుండై మొదవుల చన్నులు వత్సంబులు గుడుచునప్పు డుద్గతంబగు పయః[2]ఫేనంబ తన కాహారంబుగా మౌనవ్రతంబునం దపంబు సేయుచున్న మహావృద్ధు

165 1. డైమ మృగా — స. 2 తరలి — మ.

166 1. వడిన — అ ఆ ఖ.చ.త.న.శ.ష. 2. నది— కొన్నింటలేదు. 3 బాఱె నెఱుంగు దేని — కొన్ని ప్రతులు 4. గుదు రేని — కొన్ని ప్రతులు 5 చెప్పుండనిన — ఐ క. 6. జాలపన్నగశవంబు — న ; సర్పము, యురగంబు — కొన్ని ప్రతులు. 7. కొమ్మున — కొన్ని ప్రతులు ; కోపున—కొన్ని ప్రతులు 8 నెత్తి తెచ్చి-డ.న.

167 1. గొలిచి — ఊ.వ. 2. శృంగి — వ ; వహ్ని — ద. 3. శృంగిసము డవంధ్య — వా శ.ష మున్నగు ప్రతులు.

168 1. జ్జనవిభుడు — ట.ప. 2. గతుడై — పెక్కు ప్రతులు.

169 1. విపినస్థానంబున — భాసం వా.స. కొన్ని ప్రతులు ; విపినంబున — బొ.ఇ.డ త.మ; విపినాంతరంబున — స. 2. ఫేనంబ యాహారంబుగా — ఇ.ఖ.య ; ఫేనం

మదీయ జనకు నవమానించిన పరీక్షితుండు నేఁడు మొదలుగా [3]సప్త[4]దివసంబులలోనఁ [5]దక్షక విషాగ్ని దగ్ధుండై యమసదనంబున [6]కరిగెడు మని శాపంబిచ్చి తండ్రిపాలికిం జని.

170 క. ఉరగ[1]కళేబర మంసాంతరమునఁ బడి వ్రేలుచునికి దలఁపక [2]యచల
స్థిరుఁడై పరమ[3]ధ్యానా వరతేంద్రియవృత్తి నున్నవాని శమీకున్.

171 వ. కని యయ్యురగకళేబరంబుఁ బాఱ[1]వైచి తత్క్షణంబ ప్రబుద్ధనయనుండైన తండ్రి [2]కభివాదనంబు సేసి బాష్పపూరిత నయనుండై శృంగి పరీక్షితు నుద్దేశించి తన[3]చేసిన శాపస్థితి సెప్పిన విని శమీకుండు [4]గరంబడలి యిట్లనియె.

172 క. [1]క్రోధమ తపముం జెఱచును గ్రోధమ యణిమాదులైన [2]గుణములఁ బాపుం
గ్రోధమ ధర్మక్రియలకు బాధయగుం గ్రోధిగాఁ దపస్వికిఁ జన్నే.

173 క. క్షమలేని తపసితపమును బ్రమత్తు సంపదయు ధర్మబాహ్య ప్రభు రా
జ్యము భిన్న[1]కుంభమున తోయములట్టుల యధ్రువంబులగు [2]నివి యెల్లన్.

బాహోరంబుగా — కొన్ని ప్రతులు. 3 సప్తాహంబులలోన — ఓ.బ. 4. దినంబుల— కొన్ని ప్రతులు. 5. దక్షక దష్టుండై — పెక్కు ప్రతులు, దక్షక విషానలంబున — బ.స ; దక్షక విషానల — అ.ర.ల. 6. కరిగెడమని — అ.ఈ ; కరిగెడునని — మ. య.ర.

170 1. కళేబరము గళాంతర — అ ఆ ప.ఓ.య.ర. 2 యునుసుస్థిరుడై — చ.శ.ష 3. ధ్యానాపరతేంద్రియ — పెక్కు ప్రతులు; ధ్యానోపరతేంద్రియ — న భాసం ర శ.ష.

171 1 వైచిన — య.ర 2. కభివందనంబు — పెక్కు ప్రతులు 3. యిచ్చిన — అ.ఊ ఔ.క.ఖ.చ త ప.పీ.ష. 4. కరంబు దుఃఖితుండై — స; కడుంబదరి — వ ; కరంబదరి — న; దుఃఖితుండై కరంబలిగి — మ.వ.

172 1. ఈ పద్యము 'య'—లో లేదు 'ర'—లో 'క్షమలేని' — అను పద్యము తరువాత నున్నది ; క్రోధమె — మ. 2. గుణములు చెరుచున్ — త.

173 1. కుంభముల— కొన్ని ప్రతులు. 2. నవి — అ ఊ.ఖ.గ.చ.య.శ.ష.

174 వ. [1]క్షమ విడిచి నీవు దృష్టాదృష్ట [2]విరుద్ధం బైన క్రోధంబుఁ జేకొని సకల [3]క్షమారక్షకుండైన పరీక్షితునకుం [4]బరీక్షింపక శాపం బిచ్చి చెట్ట [5]సేసితివి రాజ[6]రక్షితులై కాదె మహామును లతిఘోర తపంబు సేయుచు వేద[7]విహిత [8]ధర్మంబులు నడపుచు మహా[9]శక్తిమంతు లయి యున్నవా రట్టి రాజుల కపకారంబు [10]దలంచునంతకంటె [11]మిక్కిలి పాతకం బొండెద్ది [12]మఱియు భరతకుల [13]పవిత్రుండైన పరీక్షితు రాజసామాన్యుంగా [14]వగచితే.

175 ఉ. క్షత్రియవంశ్యులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియ వైశ్య శూద్రు లనఁగాఁగల నాలుగు జాతులన్ [1]స్వచా
రిత్రము దప్పకుండఁగఁ బరీక్షితు కాచినయట్లు రామమాం
[2]ధాతృ రఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యే[3]యుగంబులన్.

176 వ. అతండు మృగయా[1]వ్యసనంబున నపరిమితక్షుత్పిపాసా [2]పరిశ్రాంతుండయి యెఱుంగక నా కవజ్ఞఁ జేసె నేనును [3]దాని సహించితి [4]నమ్మహాత్మునకు నీయిచ్చిన శాపంబుఁ [5]గ్రమ్మఱింప [6]నేర్తేని లగ్గగు ననిన శృంగి యిట్లనియె.

174 1 కావున నీ విట్లు క్షమ విడిచి — ల స 2 విరోధియైన — ఇ ఉ ఊ ఒ క డ ద. బ.య; విరోధం బైన — అ.ఎ ఏ ఐ.ఒ.ఓ ఔ — విరుద్ధం బైన — భాసం శ.ష స.శ. 3. క్ష్మారక్షకుండైన — అ ఆ ఔ.మ, క్షమాజనరక్షకుండైన — న, క్షమారక్షణదక్షుండైన — ఊ. 4 బరీక్షింపక — లేని ప్రతులు — ఐ.మ. 5. చేసి తదియెట్లనిన — స ; చేసితెట్లనిన — అ.ఔ ల ; చేసితి రాజ రక్షితులై — పెక్కు ప్రతులు. 6. రక్షకులై — పెక్కు ప్రతులు 7. విహితకర్మానుష్ఠానపరులై — అ ; విహితానుష్ఠాన ధర్మంబులు — శ.ష. మున్నగు ప్రతులు 8 ధర్మమార్గంబులు నడపుచు — న. 9. శక్తిసంపన్నులై యున్న — ఆ 10. దలంచుకంటె — దలంచుటకంటె — దలంచునంతకంటె — దలంచినయంతకంటె — వివిధప్రతులలో. సేయునంతకంటె — వా.శ. 11 మహా — అ య ; మిక్కిలి — న. లో లేదు. 12. యుం గలదె ఊ.ఔ.క.త న.ప య 13 ప్రదీపకుండైన — అ ఔ.త.ప.య.న. 14. దలంచితేయని వెండియు నిట్లనియె — ల స : దలంచితే — పెక్కు ప్రతులు, వగచితే — శ ష.

175 1 స్వచారిత్రులు — ఒ.మ 2 ధాత్రరఘు — ఒ న ; ధాత్ర భగీరథాదులు — ఔ; ధాతృభగీరథాదులు — న , ధాతృరఘు — ట. 3. యుగంబునన్ — ఇ.ఔ.ష.

176 1. వ్యసనుండై వనంబున — కొన్ని ప్రతులు ; వినోదంబున — ల. 2. పరవశుండై — కొన్నిప్రతులు 3. దానికి — అ ఎ.క.య ర ; వానికి — ఔ ఖ. 4. నమ్మహాపురుషునకు — పెక్కు ప్రతులు; నమ్మహాత్మునకు — భాసం. శ.ష.శ. 5. మరల్ప — మ 6. నోపుదేని గ్రమ్మరింపుమనిన విని — ఖ.

177 క. అలుక మెయి మున్న పలికితి [1]నలుకని నాపలుకు తీక్ష్ణమై యింతకు ను
జ్జ్వలదహనాకృతిఁ దక్షకుఁ [2]దలఁగఁ బ్రేరేఁప కేల [3]తా నెడ నుడుగున్.

178 వ. నావచనం బమోఘం బనిన శమీకుండు [1]శోకాకులితచిత్తుండై తనశిష్యున్
గౌరముఖుండనువానిం బిలిచి దీని నంతయుఁ బరీక్షితున కెఱింగించి తక్షకు
వలని భయంబు [2]దలంగునట్టి యుపాయంబు సేసికొమ్మని చెప్పి రమ్మనిన
[3]వాఁడు నప్పుడ పరీక్షితు పాలికిం జని యిట్లనియె.

179 సీ. అడవిలో నేకాంతమతి ఘోర[1]తపమున నున్న [2]మాగురులపై నురగశవము
[3]వైచుట విని యల్గి వారితనూజుండు శృంగియన్వాఁడు కార్చిచ్చు[4]నట్టి
శాపంబు నీకిచ్చె సప్తాహములలోన నా [5]పరీక్షితుఁడు నాయలుకఁ జేసి
తక్షకవిషమున [6]దగ్ధుఁడయ్యెడమని దానికి [7]గురులు సంతాప [8]మంది

ఆ. భూతలేశ నన్నుఁ [9]బుత్తెంచి రిప్పుడు [10]తద్భయంబు లెల్లఁ దలఁగునట్టి
మంత్ర తంత్రవిధు లమర్చి యేమఱకుండునది నిరంతరంబు [11]ననియుఁ
[12]గఱప.

180 వ. [1]అనిచెప్పి గౌరముఖుం డరిగినం బరీక్షితుండు పరిక్షీణహృదయుండై తన
చేసిన [2]వ్యతిక్రమంబునకు సంతాపించి శమీకు నుపశమనంబునకు మెచ్చి

177 1. నలుకన—పెక్కు ప్రతులు ; నలుకన్ నాపలుకు — మ ; నలుకనె – ఆ ఖ భాసం. పీ.శ ష; అలుకని నా పలుకు—వా.శ. 2 దలపడి ప్రేరేప—మ. 3. తా నెటు లుడుగున్—.మ ; తానేలుడుగున్—ఈ.ఖ

178 1. శోకవ్యాకులిత—ఎ ద ల 2 దక్కు—అ 3. వాడును— కొన్నిప్రతులు , వాడును బరచి–ర.

179 1 నిష్ఠతో—డ; తపముమై—పెక్కు ప్రతులు. 2. మద్గురుల—ఉ ఓ.జ. 3. వైచుడు—అ.ఇ.బ ; వైచుటయును— ఔ 4. వంటి— గ[1].ర.ష. 5. పరీక్షితుని... దగ్ధమయ్యెదవన్న—ఔ ఖ. 6. దగ్ధమయ్యెడమని—పెక్కుప్రతులు. 7. గురుడు—ఈ.ఉ.ఖ. 8. మదరి—ఊ.ట. 9. బుత్తెంచె నిప్పుడు—ఖ. బుత్తెంచిరిపుడు—ట. 10. తద్భవభయంబు—ట. 11. ననుచు—ఆ.ఓ.జ ర. 12. గరపి — పెక్కు ప్రతులు.

180 1. 'అని చెప్పి'—కొన్ని ప్రతులలో లేదు. 2. వ్యతిక్రమదోషంబునకు—ల ; వ్యతిక్రమంబున కనుతాపించి—ఆ.ఐ.న ; వ్యతిక్రమంబున కనుతాపంబు బొంది—ద ;

శృంగి శాపంబునకు [3]వెఱచి [4]మంత్రివర్గంబుతో విచారించి యాత్మరక్షయం
[5]దప్రమాదుండై.

181 మ. సకలోర్వీశుఁ డతిప్రయత్నపరుఁడై సర్వక్రియా[1]దక్ష త
క్షకకోటుల్ పని సేయఁగా ఘనతరైక స్తంభహర్మ్యంబుఁ ద
క్షకభీతిఁ [2]రచియింపఁ బంచి దృఢ[3]రక్షన్ దానిలో నుండె బా
యక [4]రాత్రిం దివ జాగరూక హిత భృత్యామాత్య వర్గంబుతోన్.

182 వ. మఱియు [1]విషాపహారంబులయి [2]వీర్యవంతంబు లయిన మంత్రతంత్రంబులు గలిగి [3]యాజ్ఞాసిద్ధులైన [4]విషవైద్యుల నొద్దఁ బెట్టికొని పరీక్షితుం [5]డుండు నంత [6]నట తక్షకుండు విప్రవచన[7]ప్రచోదితుండయి పరీక్షితునొద్దకు నెవ్విధం బునఁ బోవ[8]నగునోయని [9]చింతించుచుండె [10] నటఁ దొల్లి.

-: కశ్యపునకుఁ దక్షకుఁడు గోరిన ధనం బిచ్చి మరల్చుట :-

సం. 1-38-31

183 మధ్యాక్కర. ధరణిఁ జరాచర భూతసంఘంబుఁ దమ విషవహ్ని
నురగంబు లేర్చుచు నునికి [1]కలిగి పయోరుహాగర్భుఁ
డురగ [2]విషాపేత జీవ సంజీవనోపదేశంబు
గరుణఁ [3]గశ్యపునకు నిచ్చె నఖిలలోక హితంబు వొంతె.

వ్యతిక్రమంబునకు పరితాపించి — వ : వ్యతిక్రమంబున కనులాపించి — వ. 3. నొచ్చి—న 4. మంత్రి పురోహితులతో — ఊ ; మంత్రిగణంబుతో — న. 5. దప్రమత్తుండై —అ న.

181 1. రక్షక—ఆ.మ.ర.శ. 2. సృజియింప—ట.ప. 3. నిష్ఠన్—ఈ. 4. రాత్రిం దివమున్ ప్రజాగరణ—ర.ల.

182 1. విషోప సంహారంబులయి—ఖ.శ.ష.స; విషాపహాంబులయి—ల.వ; విషాపహార ణంబులై —ఈ.ఉ.ఒ.ప.ర 2. మహావీర్య — ఋ.ఖ.చ.త.ప.వా.శ ష. 3. ప్రసిద్ధులైన—ఖ. 4. మంత్రవాదుల—ఔ.త ; విషవాదుల— పెక్కు ప్రతులు. 5. డున్నంత — పెక్కు ప్రతులు. 6. నట—కొన్ని ప్రతులలో లేదు. 7. ప్రబోధితుండై — ఆ.ఇ.ఈ.ఉ.ఊ.ఎ.న మ య.ర. 8. గలుగునోయని—అ.ట , దగునోయని—ర. 9 విచారించుచుండె— ఈ ఉ , చింతించుచుండ — అ.ఆ.ఇ.ఎ.ద ; చింతించుచున్నంత—ర. 10. నంత—అ.ఇ.ప.

183 1. నలిగి—ఓ. 2. విషోపేత — ఈ.గ.ట.ప.య. 3. గశ్యపమునికిచ్చె—ఎ ; గరుణ నిచ్చెన్ గశ్యపునకు—ప ర; సంస్కృత ప్రతులలో కాశ్యపుఁడనియేయున్నది.

184 వ. అట్టి [1]కశ్యపుండను బ్రహ్మర్షి శృంగిశాపంబునఁ బరీక్షితుండు తక్షక[2]దష్టుండగు నేఁడు సప్తమదివసం బఁట యేను [3]వాని నపేతజీవు [4]సంజీవితుం జేసి నావిద్యాబలంబు [5]మెఱయుదు మఱి యదియునుం గాక.

185 తే. ధరణి యెల్లను రక్షించు ధర్మ[1]చరితు [2]నాపరీక్షితు రక్షించి యతనిచేత
నపరిమిత ధనప్రాప్తుండ నగుదుకీర్తి యును [3]ధనంబు ధర్మము గొను టుఱదె నాకు.

186 వ. అని విచారించి హస్తిపురంబునకుం బోవు[1]వానిఁ దక్షకుండు వృద్ధవిప్రుం డయి [2]వనంబులో నెదురం గని [3]మునీంద్రా యెట[4]వోయె దేమి[5]కార్యం బున కనిన [6]వానికిం గశ్యపుం డిట్లనియె.

187 క. తక్షకుఁడను [1]పన్నగుఁడు పరీక్షితుఁ గఱచునటె నేఁ డరిందము నతనిన్
రక్షింపఁగఁ బోయెద [2]శుభదక్షుఁడ నా మంత్రతంత్ర దాక్ష్యమునన్.

184 1. కశ్యపుండు బ్రహ్మర్షియగు శృంగి—ర 2. దగ్ధుండగు—క జ.త.ద బ య ర 3. వానిచేత నపగత జీవుం డైన వాని-ఎ.క.జ ట ప బ; వానినపగతప్రాణు—అ.మ. వాని నపగత జీవు నజీవునిం జేసి—ర ; వాని విష నిర్ముక్తునిం జేసి—ఐ.న ల.స. 4 నవిషాహతుం, విషాపగతుం—స.శ[1]. 5. నెరపుదు—మ ; మెరయగంటి — ఓ.

185 1 నిరతు—ఎ. 2. డాపరిక్షితు— ఇ.ఈ.య.స 3. ధనము ధర్మువును నాకు గొనుట యుఱదె—వా.శ ; ధనంబును ధర్మువు గొనుట యరుదె—అ.ఎ.త; ధనంబును....గనుట యరుదె— చ.శ.ష ; ధనంబు ధర్మువు గొనుటరుదె నాకు—అని కొన్ని ప్రతులలో నున్నది. కాని యతి సరిపడలేదు ; ధనంబు ధర్మువు గొను టొప్పునాకు-ద.

186 1. వాని గని వృద్ధవిప్రుండయి తక్షకు డెదుర నిల్చి — అ.ర ; వానికి దక్షకుండు వృద్ధవిప్రుండయి యెదురుగా వచ్చి—ఔ.క.ట త.ప 2. వనంబులో—పెక్కు ప్రతులలో లేదు. 3. నమస్కరించి మునీంద్రా—అ. 4. వోయెదరేమి—ఆ : వోయెదవేమి—ఉ ఏ ; ఏమి కార్యంబున కెటపోయెద వనిన—న. 5. కారణం బనిన—అ ఈ.త ; కారణం బని యడిగిన—డ.త. 6 వానికి — పెక్కుప్రతులలో లేదు.

187 1. పన్నగము— ఉ.ఏ.ఐ.ఔ.ఖ.జ.ద. 2. శుభదక్షత—పెక్కు ప్రతులు.

188 క. అనిన విని నగుచు వాఁడిట్లనియెను దక్షకుఁడ నేన యశని నిపాతం
బున [1]బ్రదుకఁగ నగు నేనియు ననఘా మద్విష[2]నిహతుల కగునే బ్రదుకన్.

189 వ. [1]నీ మందులు మంత్రంబులు [2]నాయందుం బనిసేయవు క్రమ్మఱి పొమ్ము కాదేని నీవ చూడ నివ్వటవృక్షంబుఁ గఱచి నావిషానలంబున భస్మంబు సేసెద నోపుదేని దీనిని సంజీవితంబుఁ జేయుమని తక్షకుం డావృక్షంబుఁ గఱచిన.

190 ఆ. అయ్యహీంద్ర విష[1]మహానల దగ్ధమై విపుల పత్త్ర దీర్ఘ విటపతతుల
గగనమండలంబుఁ గప్పిన యవ్వటతరువు భస్మమయ్యెఁ దత్క్షణంబ.

191 వ. కశ్యపుండును నప్పుడ యాభస్మచయంబు గూడఁ ద్రోచి తనమంత్రతంత్రశక్తిం జేసి యెప్పటియట్ల వృక్షంబుగాఁ జేసినం జూచి తక్షకుం [1]డతివిస్మయం బంది మునీంద్రా నీవిద్యాబలంబున నిది సంజీవితం బయ్యె నేనియు నతికుపిత విప్రశాపవ్యపగతాయుష్యుం డైన పరీక్షితుండు [2]సంజీవితుండు గానోపండు వానియిచ్చు ధనంబుకంటె [3]నాయం దధికధనంబు గొనిపొమ్మనినఁ గశ్యపుండును దన దివ్యజ్ఞానంబున నట్లకా నెఱింగి తక్షకుచేత ననంతం బైన [4]యర్థంబుగొని [5]క్రమ్మఱి [6]చనియె విజనం బైన విపినాంతరంబున నైన యయ్యిరువుర వృత్తాంతంబు మీ రెట్లెఱింగితి రంచేని [7]వినుము.

192 తే. ఇప్పురంబున బ్రాహ్మణుం డింధనార్థ మేఁగి మున్న యావృక్షంబు నెక్కి దాని
తోన దగ్ధుఁడై మఱి దానితోన లబ్ధజీవుఁడై వచ్చి జనులకుఁ జెప్పె దీని.

188 1 నైన బ్రతుక నగు గాక—ఖ.ల శ.ష 2. హతులకునగునే బ్రతుకఁ—అ.ర ; శిఖ లి నగునే—ఏ న.

189 1. మంత్రతంత్రంబులు—వ 2. నాయందు నీకుం—వా శ ; కొన్ని ప్రతులు.

190 1. మహాశని—పెక్కు ప్రతులు. వి ; మహానల—వా

191 1. డు విస్మితుండై—ఆ.ఎ.ఖ గ.జ.డ.బ.ను 2 సజీవుండు—మ. 3. నధికంబు నాయందుగొని మరలిపొమ్మనిన—మ ; నధికంబు నాయందు గొని పొమ్మనిన—పెక్కు ప్రతులు. 4. ధనంబు — కొన్ని ప్రతులు. 5. క్రమ్మరియె—ఆ ఎ.మ 6. చనియెనిట్లు — వా.శ. కొన్ని ప్రతులు. 7. వినుండు — కొన్ని ప్రతులు ; వినుము–లేని ప్రతులు — ఊ న.

-: తక్షక విషాగ్నిచేఁ బరీక్షితుండు హర్మ్యంబుతోడ దగ్ధుండగుట :-

సం. 1-39-19

193 వ. అట్లు కశ్యపుం గ్రమ్మఱించి తక్షకుండు తత్క్షణంబ నాగకుమారు[1]లం బిలిచి మీరలు [2]విప్రులరయి సురభి కుసుమ స్వాదు [3]వన్యఫలంబులు పలాశ పర్ణపుటికలం బెట్టికొని పరీక్షితు పాలికిం జని యుండని పంచి తానును వారితోడన [4]యదృశ్య రూపుండయి వచ్చిన.

194 చ. ద్విజవరులం గుమారుల నతిప్రియ దర్శనులైనవారి బు
గ్యజుష పదక్రమంబులు క్రియన్ గుణియించుచు వచ్చువారి న
గ్గజపుర వల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ బిల్చి మెచ్చి ఛా
వజ[1]సుభగుండు చేకొనియె వారలు దెచ్చినవాని [2]నన్నిటన్.

195 క. [1]వారల నర్హప్రియ [2]సత్కారులఁ గావించి పుచ్చి కాల నియోగ
ప్రేరితుఁడై యమరేంద్రా కారుఁడు తద్వన్యఫల జిఘత్సాపేక్షన్.

196 ఉ. [1]సూరెల నున్న మంత్రులను జుట్టములం గడుఁగూర్చు [2]మిత్రులన్
సారబలుండు చూచి మునిశాపదినంబులు [3]వోవుదెంచె నం
భోరుహమిత్రుఁ డస్తగిరిఁ బొందెడు [4]నంచొగిఁ దత్ఫలావలుల్
వారలకెల్లఁ బెట్టి యనవద్యుఁడు దానొకపండు చెచ్చెరన్.

193 1. ల రావించి—కొన్ని ప్రతులు ; లనెల్ల రావించి—ఔ. 2. విప్రరూపుల రై - అ.ప.ఔ. 3. వన్య — కొన్నింట లేదు 4 యదృశ్యుండై — ఆ.ఉ.ఊ.ఎ.ఏ. ఖ.ద.

194 1. నిభు డర్థి చేకొనియె—స. 2. నన్నియున్ — పెక్కు ప్రతులు

195 1. వారి ననంత ప్రియ—మ ; వారలనర్ఘప్రియ—కొన్నిప్రతులు. 2. సత్కారంబుల గారవించికాల—ట.త.ప.

196 1. మరియు — అని దీనికి ముందు కొన్ని ప్రతులలో గలదు. 2. వారలన్ — అ.ఆ.ఓ.ఔ.ఖ.ట.డ మ స ; భృత్యులఁ— ఇ.ఉ.ఐ.జ.త.ద.స ; విప్రులన్—న. 3. పోవజొచ్చె—మ. 4 నంచును— పెక్కు ప్రతులు.

197 క. కొని వ్రచ్చుడు లోపల నల్లనిక్రిమియై [1]తోఁచి చూడ లత్తుకవర్ణం
బునఁ బామై విషవహ్నులు దనుకఁగఁ గురు[2]వీరుఁ గఱచి తక్షకుఁ డరిగెన్.

198 వ. తత్పరిజనంబు లందఱు నశనిపాతంబున బెదరిచెదరినట్లు గనుకనిం బఱచి రయ్యేక స్తంభహర్మ్యంబును [1]దక్షకవిషాగ్ని దగ్ధంబయ్యె నట్లు భవజ్జనకుండు పరలోకగతుండైన నం బురోహిత పురస్సరానేక భూసురవరులు [2]యథావిధిం బరలోక క్రియలు నిర్వర్తించి రంత

—: జనమేజయ మహారాజు సర్పయాగము సేయుట :—

సం. 1-46-6. 1-46-23

199 క. ఆయుష్మంతుఁడవై లక్ష్మీయుత బాల్యంబునంద [1]మీ యన్వయ రా
జ్యాయత్త[2] మహీభారం బాయతభుజ నీవు దాల్చి [3]తభిషిక్తుఁడవై.

200 ఉ. పెంచితి ధర్మమార్గమునఁ బ్రీతి యొనర్చుచు ధారుణీప్రజన్
మంచి తనేక యాగముల మానుగ దక్షిణ లిచ్చి విప్రులన్
నించితి సజ్జనస్తుతుల నిర్మలమైన యశంబు దిక్కులన్
సంచిత పుణ్య సర్వగుణసంపద నెవ్వరు నీ [1]సమానులే.

201 ఉ. కాదన కిట్టిపాటి యపకారముఁ దక్షకుఁ డేకవిప్ర [1]సం
బోధనఁ జేసి చేసె నృపపుంగవ నీవు ననేకభూసురా .
పాదిత సర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికా
కోదర సంహతిన్ హుతవహోగ్ర సమగ్రశిఖా చయంబులన్.

197 1. మరియు జూడ—ను ; తోఁచి మరియు లత్తుక—స పెక్కుప్రతులు. 2. విభుని— అ.ఆ ; విభుని గరచె దక్షణమాత్రన్—వ. ఇట్లు తక్షకుండు కరచి చనియె నంత—మ

198 1. దక్షకువిషాగ్నివలన — య ; దక్షకవిషానలంబున భస్మంబయ్యె — ట. 2. యథా కాలవిధిం—స.

199 1 శశిరాన్వయ—య. 2. మహా—య. 3. తభియుక్తుడవై —న.

200 1. సమానమే—పెక్కు ప్రతులు.

201 1. సం, పాదనజేసి చేసె నృపపావన (వల్లభ)—ఇ.ఉ.ల న ; సం, చోదనచేత చేసె రిపు సూదన (నృపసుందర)—ఒ.న.

202 వ. అనిన విని జనమేజయుండు కోపోద్దీపిత [1]చిత్తుండై సర్పయాగము సేయ సమకట్టి పురోహితులను ఋత్విజులను [2]పిలువం బంచి వారల కిట్లనియె.

203 చ. తన విషవహ్ని మజ్జనకుఁ దక్షకుఁ డెట్లు దహించె నట్ల యే
నును సహ[1]మిత్ర బాంధవ జనుండగు తక్షకు నుగ్రహవ్యవా
హన శిఖలన్ దహించి దివిజాధిపలోక నివాసుఁడైన మ
జ్జనకున కీయుదంకునకు సాధు[2]మతంబుగఁ బ్రీతిఁ జేసెదన్.

204 వ. సర్పయాగం బెట్టిదని శాస్త్ర[1]విధానంబు గలదేని చెప్పుం డనిన ఋత్విజు లిట్లనిరి.

205 మత్తకోకిల. నీతదర్థము కాఁగ దేవనిర్మితం బిది యన్యు లు
ర్వీత[1]లేశ్వర దీనిఁ జేయరు [2]వింటి మేము పురాణ వి
[3]ఖ్యాత మాద్యము నావుడున్ విని కౌరవప్రవరుండు సం
జాతనిశ్చయుఁ డయ్యె నప్పుడు సర్పయాగము సేయఁగన్.

206 వ. ఇట్లు [1]కృతనిశ్చయుండై జనమేజయుండు కాశిరాజపుత్రియయిన [2]వపుష్టమయను మహాదేవి ధర్మపత్నిగా సర్పయాగదీక్షితుం డయి శాస్త్రోపదిష్ట ప్రమాణ లక్షణ నిపుణ శిల్పాచార్య వినిర్మితంబును యజ్ఞోపకరణానేకద్రవ్య [3]సంభార [4]సంభృతంబును బ్రభూత ధనధాన్య సంపూర్ణంబును [5]స్వస్వ నియుక్త క్రియారంభ సంభ్రమ పరిభ్రమ ద్బ్రాహ్మణ నివహంబును నయిన యజ్ఞాయతనంబున నున్న యారాజునకు నొక్క వాస్తువిద్యా [6]నిపుణుండైన పౌరాణికుం డిట్లనియె.

202 1. ముఖుండై—ఊ.ప.ఓ.స 2. రావించి—కొన్ని ప్రతులు.

203 1 పుత్ర—ఆ.ప.ఖ.జ. 2. మతంబున—ఆ ఈ ఋ.డ.

204 1. విధానంబునం [నుం] – య.

205 1. లేశులు – ఉ ఒ ఔ 2. విందు — ఆ ఊ ఋ.ప.ఞ.ఒ.బ.మ.వ. 3 ఖ్యాత మార్గములందు నావుడు కౌరవ—ఋ ఒ

206 1 నిశ్చయించి—పెక్కు ప్రతులు. 2. వపుష్ట యని వావిళ్ళ ప్రతిలోను మఱి కొన్నింటను గలదు. కాని మూలము నందును ఆ ప్రతియందును వపుష్టమ అనియే కలదు. 3. సంచయ—అ.ఔ 4 సంభాపితంబును—ట.వ. 5. స్వస్తినియుక్త—కొన్ని ప్రతులు. 6 విశారదుండైన—ఊ.

207 క. అనఘా యీయజ్ఞము విధి సహిత [1]ఋత్విక్ప్రయోగ సంపూర్ణం బ
య్యును గడచన [2]నేరదు నడుమన యుడుగును భూసురోత్తమ [3]నిమిత్తము
నన్.

208 వ. అనిన [1]వాని వచనం [2]బవకర్ణించి రాజనియుక్తులయి చ్యవన[3]కుల విఖ్యా
తుండైన చండభార్గవుండు హోతగాఁ బింగళుం డధ్వర్యుండుగా శార్ఙ్గ
రవుండు బ్రహ్మగాఁ గౌత్సుం డుద్గాతగా వ్యాస వైశంపాయన పైల
జైమిని సుమంతు శుక శ్వేతకేతు మౌద్గ ల్యోద్దాలక మాండవ్య కౌశిక
కౌండిన్య శాండిల్య [4]క్రామఠక [5]కోహలాసిత దేవల నారద పర్వత మైత్రే
యాత్రేయ కుండజఠర [6]కాలఘట వాత్స్య శ్రుతశ్రవో దేవశర్మ శర్మద
రోమ శోదంక హారిత రురు పులోమ సోమశ్రవసు లాదిగాఁ గల మహా
మునులు సదస్యులుగా నీలాంబర పరిధానులును ధూమసంరక్త [7]నయను
లునునై [8]యాజ్ఞికు లగ్నిముఖంబు సేసి వేల్వం దొడంగిన.

209 క. [1]ధరణిసుర మంత్రహోమస్ఫురణను [2]వివశులయి భూరి భుజగప్రభు లొం
డొరుఁ బిలుచుచు నధికభయాతురులై కుండాగ్నులందుఁ దొరఁగిరి
వెలుచన్.

207 1 విద్వత్ప్రయోగ—పెక్కు ప్రతులు 2. నోపదు—అ ఇ.ఈ ఉ.క.వ.బ య.
3 నివారితమై—ఈ

208 1. వినిర్మలజ్ఞానవంతుండైన వాని—ఈ జ. 2. బాకర్ణించి—పెక్కు ప్రతులు; బు లాకర్ణింపక—మ 3. కులాఖ్యాతుండైన—కొన్ని ప్రతులు. 4. శమరక—భం; కామరక పి పి ఎస్. 5. కపహోడః—భం; కహోల— పి. పి. ఎస్. 6. కుటిఘట—భం; కిరిఘట—పి పి. ఎస్ భం. ప్రతిలో శమసౌభరః అనియు, పి పి.ఎస్. ప్రతిలో 'శమరోరగః' అనియు కల పేర్లు నన్నయలోలేవు వ్రాతప్రతులలో సదస్యుల పేర్లు చాల భిన్నముగానున్నవి. 7. నయనముఖ మండలులునై—ప స. 8. యాజకులు — అ.ఆ ఇ.ఈ.ఒ గ.జ.ట.త.ప బ య.న; యాజకోత్తములు వేల్వందొడంగిన — ఖ; యాజ్ఞికులు వేల్వం దొడంగిన—మ.

209 1. ధరణీసుర మంత్ర మహాస్ఫురణను— ఈ ఐ.ఓ ఔ క.గ.త. 2. సవిషాదులగుచు భూరి భుజగులొం—న

210 వ. మఱియుఁ [1]గోటిశ [2]మానస[3]పూర్ణ[4]శల [5]పాల [6]హలీమక [7]పిచ్ఛిల [8]గౌణప [9]చక్ర[10]కాలవేగ [11]ప్రకాలన [12]హిరణ్యబాహు శరణ కక్షక కాలదంత కాదు లయిన వాసుకి కులసంభవులును [13]బుచ్ఛాండక [14]మండలక [15]పిండసేక్తృ [16]రణేభ కోచ్ఛిఖ [17]శరభ [18]భంగ [19]బిల్వతేజో [20]విరోహణ [21]శిలి శలకర మూక సుకుమార ప్రవేపన ముద్గర శిశురోమ [22]సురోమ [23]మహాహన్వాదులయిన తక్షక కులసంభవులును పారావత [24]పారిజాతయాత్ర పాండర హరిణ కృశ విహంగ శరభ మోద ప్రమోద [25]సంహత్యానాదులయిన యైరావత కులసంభవులును [26]నేరక కుండల [27]వేణి [28]వేణీస్కంధ కుమారక బాహుక [29]శృంగబేర ధూర్తక [30]ప్రాతరాత కాదులయిన కౌరవ్య కులసంభవులును శంకుకర్ణ [31]పిఠరక కుఠార [32]సుఖసేచక పూర్ణాంగద పూర్ణముఖ [33]ప్రహాస శకుని [34]దర్య [35]మాహాఠ [36]కామఠక [37]సుషేణ [38]మాన [39]సావ్యయ భైరవ [40]ముండ వేదాంగ [41]పిశంగ [42]చోద్రపారక

210 1. కోటిక—భం ; పి. పి. ఎస్. 2. పి. పి. ఎస్. లో లేదు. 3. పూర్ణ—భం ; సంపూర్ణ — పి. పి. ఎస్. 4. సహ—భం ; పి. పి. ఎస్. 5. పైల — భం ; పి. పి. ఎస్. లేదు 6. హలీమక — భం ; పి. పి ఎస్ లేదు. 7. పిచ్ఛప — పి. పి. ఎస్. 8. కోణప — భం, పి. పి. ఎస్. 9 శక్ర — పి. పి ఎస్. 10. కోణవేగ—భం; పి. పి ఎస్ 11 ప్రకాలిత—పి. పి. ఎస్. 12 హిరణ్యవాహ—భం 13. పుచ్ఛాణ్డక—పి. పి ఎస్ 14. మండలిక—పి. పి. ఎస్. 15. పిండభేత్తా — భం ; పి పి ఎస్. 16. రభేణక—భం ; హేణక—పి. పి. ఎస్. 17. సురసః—భం ; సురభారంగః—పి. పి. ఎస్. 18 ద్రంగ—భం 19. బలహేడః—భం ; వల్లభ—పి పి. ఎస్. 20. అనిరోహణ—పి పి. ఎస్. 21. శిలిశలకర — భం; శిలస్థాలకణ — పి పి. ఎస్. 22. సుమనాః — భం ; సమరః—పి. పి. ఎస్. 23. వేగవాహనః—భం ; వేగవాణ హరః—పి. పి. ఎస్. 24. పారిజాత—వా. శ. కొన్ని ప్రతులు. 25. సంహతాపనాదు — శ ; సంహతాంగద—భం. సంహతాశన—పి. పి. ఎస్. 26. ఐండిల—భం. జటిలః—పి పి ఎస్. 27. ముండః—భం ; కుండః—పి పి. ఎస్. 28. వేణిగ్రంథః—పి పి. ఎస్. 29. శృంగవేగ—భం ; శృంగయష్టి—పి పి ఎస్. 30. పాతపాతరా—భం ; పోతపోతకా — పి. పి ఎస్. 31. పింగళకః — భం; పి పి. ఎస్. 32. ముఖసేచకః — భం ; ముఖసేవకః—పి. పి. ఎస్. 33. ప్రహాసః—భం ; ప్రహస్తః—పి పి. ఎస్. 34. హారిః—భం ; పి. పి. ఎస్. 35. ఆమాహార — భం ; ఆమోథకః — పి పి ఎస్. 36. కోమఠకః—భం; కామవికః— పి. పి ఎస్. 37. శ్వసన—భం ; ఖనసః— పి. పి. ఎస్. 38. మానవః — భం. 39 వట—భం ; నట — పి. పి. ఎస్. 40. మంత్రవేగః—పి. పి. ఎస్. 41. పింగళః — పి. పి. ఎస్. 42. చోద్రపా

[43]వృషభ [44]వేగవద్బృందారక మహోహాను రక్తాంగ సర్వసారంగ [45]సమృద్ధ పఠవాసక [46]వరాహక [47]వీరణక [48]సుచిత్ర [49]చిత్రవేగిక [50]పరాశర తరుణక మణి [51]స్కంధారుణ్యాదులయిన ధృతరాష్ట్ర కులసంభవులును నయి యొక్కొక్క మొగి సహస్రాయుతసంఖ్యలు గలిగి.

211 మ. అతివేగాకులచిత్తులై పడి [1]రుదాత్తాశీవిషాగ్నుల్ సితా
సిత పీతారుణ [2]వర్ణ [3]దేహులు [4]నవాసృగ్రక్తనేత్రుల్ మహో
న్నతు లేక త్రిక పంచ సప్త నవ నానా మస్తకుల్ పల్వు రు
ద్ధత నాగేంద్రులు బ్రహ్మదండహతి నార్తధ్వానులై వహ్నిలోన్.

212 క. తడఁబడఁ బడియెడు రవమును బడి కాలెడు రవముఁ గాలి పలుదెఱఁగుల ప్ర
స్సెడు రవమును దిగ్వలయము గడుకొని మ్రోయించె నురగ కాయోత్థితమై.

213 వ. [1]అంత.

214 క. తక్షకుఁ డతిభీతుండై [1]యాతఁణమున నరిగె సురగణాధిప నన్నున్
రక్షింపుము రక్షింపుము రక్షింపుము యనుచు నప్పురందరు కడకున్.

రగ — భం ; ఉడుపారగ — పి. పి ఎస్ 43. ఋషభ — భం ; పి. పి. ఎస్. 44. వేగవాన్నాథః—పి. పి ఎస్ 45. సమృద్ధ పాటరాతుసౌ — సమృద్ధపటలాతుకౌ — భం. 46 వలాహకః — పి. పి. ఎస్. 47 వారణకః — భం ; పి పి. ఎస్. 48. సుమిత్రః— భం ; పి పి. ఎస్ 49. చిత్రవేదికః—భం;చిత్రవేదితః — పి. పి. ఎస్. 50. పరాశకః — పి. పి. ఎస్. 51. స్కంధస్తధారుణః— పి. పి. ఎస్.

211 1. రవార్త్యాశీ — ట త.ప.ర ; రివాతాంశీ విషాదుల్ — ఊ.స ; రివాతాసీ—ఔ.వ ; రిజాతాశీ — డ బ ; [అర్థము విచారణీయము] రుదాత్తాశీవిషాహుల్ — ర ; రివాంతాశీ విషాగ్నుల్—భాసం. 2. దీర్ఘ— పెక్కు ప్రతులు 3 గాత్రులు — వ 4. నవ(శ్రీ)రక్త—క.ట.ప.

213 1. ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు.

214 1. యతఁణమున—కొన్ని ప్రతులు.

215 వ. [1]పురందరుండును దొల్లి కమలజు [2]వాక్యంబున వాసుకి ప్రముఖ సర్పకుల ముఖ్యులకు సర్పసత్త్ర[3]భయంబు [4]లేమి యెఱింగిన[5]వాఁడు గావున వాని [6]నోడకుండు మని చేకొని యుండె నిట వాసుకియు జనమేజయ సమారబ్ధ సర్పసత్త్రి [7]పరిత్రస్తుండై ద్వియోజన త్రియోజనాయామ స్థూల వ్యాళ నివహంబులు నిజవంశ భ్రాతృవంశ [8]జనితంబు లయినవి జననీ వాగ్దండ పీడితంబులయి యగ్ని[9]కుండంబున [10]బడుటకు శోకించి తన చెలియలి జర త్కారువుం జూచి యిట్లనియె.

216 క. ప్రస్తుత ఫణిసత్త్ర [1]భయత్రస్తాత్ములమైన యస్మదాదుల కెల్లన్
స్వస్తి యొనర్పఁగ నవసర [2]మాస్తీకున కయ్యె నిప్పు డంబుజ[3]నేత్రా.

217 క. విమల తపో[1]విభవంబున[2]గమలజు [3]నట్టిండ విగతకల్మషుఁ డాస్తీ
కమహాముని [4]యీతని వచనమున మహాహికుల రక్షణం బగుఁ బేర్మిన్.

218 వ. బ్రహ్మవచనంబు నిట్టిద కా విని యేలాపుత్త్రుండు మాకుఁ జెప్పె జర త్కారు మహామునికి నిన్ను వివాహంబు సేయుటయు [1]నేతదర్థంబ యిం కొక్క నిమేషంబేని యుపేక్షించిన సకల సర్పప్రళయం బగుం గావున నాస్తీకుండు జనమేజయ మహీపాలు పాలికిం బోయి సర్పయాగం [2]బుడి గించి రక్షింపవలయు ననిన [3]నయ్యగ్రజు [4]వచనంబులు విని జరత్కారువు

215 1. అప్పురంద— వా.శ. కొన్ని ప్రతులు 2 వచనంబున— ఆ.మ. 3. ప్రళ యంబు — డ ద న.య. 4. లేకునికి—ము. 5 వాడయి — వా.శ కొన్ని ప్రతులు. 6. నోడకోడకు — మ ; నోడకుమని — ఆ.ఉ ర 7 పరిత్రస్తులై — ప.ఔ.గ.ట.డ ; పరిత్రస్తంబులై — అ. 8. జాతంబులైన — ఉ క.త.న.ర ; జాతులైన — అ ఇ ఎ.ఓ ఔ.ఖ.మ య ల 9 కుంతంబులో — ప.గ.ర ; కుండంబులం — వా.శ. కొన్ని ప్రతులు. 10. దొరంగుటకు — ఓ.య

216 1. భయాయస్తా — అ.ఆ ఈ.ఉ.ప.ఐ.ట. 2. మాస్తికునకు నిప్పుడయ్యె నంబుజనేత్రి — ఔ న య ర ; మస్తికునకు — స. 3 నేత్రీ—పెక్కు ప్రతులు ; వదనా — ఊ ఓ.వ.

217 1. మహిమంబున — ల.స. 2. కమలభవుని యట్ల — ర. 3. దెట్లట్ల — స ; నట్లితడు — ఊ జ.ప.బ.ల.స ; తోనముడు — ఖ. 4. యాతని — వా. మున్నగు ప్రతులు; యీతని — ఔ.మ.వి.శ ష.స.

218 1. నేతదర్థంబ రక్షింపవలయు నింక నొక్క — ర. 2. బుడిగింపవలయు ను — కొన్ని ప్రతులు ; బుడిగించి మమ్ము — మ. 3. యగ్రజు — కొన్ని ప్రతులు. 4.

[5]గొడుకు మొగంబు సూచి భవన్మాతుల నియోగంబు సేయు [6]మనిన నాస్తీ
కుం డిట్లనియె.

-: ఆస్తీకుఁడు సర్పయాగము నివారించుట :-

సం. 1–49–17

219 క. [1]కడవఁబడి మున్ను వహ్నిం గడుకొని పడినవియ కాని [2]కద్రూసుతులం
బడనీ [3]నింక నవశ్యము నుడిగింతును సర్పయాగ మోడకుఁ [4]డింకన్.

220 వ. అని యాస్తీకుండు వాసుకి [1]ప్రముఖు[2]ల నాశ్వాసించి సకల వేదవేదాంగ [3]పారగులయిన విప్రవరుల[4]తో[5] జనమేజయ సర్పసత్త్రి సదనంబునకుం జను దెంచి [6]స్వదేహకాంతి [7]సభాంతరం బెల్ల [8]వెలుంగుచుండ స్వస్తివచన పూర్వ కంబుగా నిట్లని స్తుతియించె.

221 మ. రజనీనాథకులైక భూషణుఁడవై [1]రాజర్షివై ధారుణీ
ప్రజనెల్లన్ దయతోడ ధర్మ[2]చరితం బాలించుచుం దొంటి ధ
ర్మజు నాభాగు భగీరథున్ [3]దశరథున్ [4]మాంధాతృ రామున్ రఘున్
విజయుం బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాత పారీక్షితా

వచనంబు లాకర్ణించి — న. 5 ''తత ఆహూయ పుత్రం స్వం జరత్కారుర్భు జంగమా'' అని మూలము ఆస్తీక 1–49–1. 6. మని పంచిన — ఋ ద ద.బ

219 1 కడువ బడి — య.ర ; తడబడియు — ఊ. 2. కద్రువ — పెక్కు ప్రతులు. 3. కింక — ర. 4. తల్లి — ఖ.

220 1. ప్రభృతుల — ఆ.ఇ క.ట డ.వ.మ 2. లవెల్ల — వా శ. కొన్ని ప్రతులు 3 విదులైన— ఇ ఈ ఊ ఒ క.య వ 4 తోడంజని — అ ఆ ఎ.ఐ ఖ.చ జ ట. వా శ ప.శ. 5 జయ సమారబ్ధ — ఓ.ఔ ట త స. 6. తనతనుకాంతి— ఈ. ఉ జ. 7 సభాంతరంబున — మ. 8. వెలింగించుచుండ — ఆ.ఎ.డ.ద.

221 1. రారాజవై — ఋ 2. నిరతిన్ — అ ర. 3 పృథుగయున్—ఈ 4. మాంధాత — ఇ.ఒ. భాసం వ.

222 తరలము. కువలయంబున [1]వారి కోరిన కోర్కికిం [2]దగ నీవు పాం
డవకులంబు వెలుంగఁ బుట్టి దృఢంబుగా నృపలక్ష్మితో
నవనిరాజ్యభరంబు [3]దాల్చినయంతనుండి మఖంబులం
దివిరి యిష[4]ధనంబు లిచ్చుటఁ దృప్తులైరి [5]మహాద్విజుల్.

223 ఉ. అమ్మనుకేంద్రుఁడైన నలు యజ్ఞము ధర్మజు రాజసూయ య
జ్ఞమ్ముఁ బ్రయాగఁ జేసిన ప్రజాపతి యజ్ఞముఁ శాళపాణి య
జ్ఞమ్మును గృష్ణు యజ్ఞము నిశాకరు యజ్ఞము నీమనోజ్ఞ య
జ్ఞమ్మును నొక్కరూప విలసన్మహిమం గురువంశ వర్ధనా.

224 చ. వితత మఖప్రయోగ విధివిత్తము లుత్తమధీయుతుల్ [1]జగ
న్నుత [2]సుమహాతపోధను లనుగ్రహ [3]నిగ్రహ శక్తియుక్తు లీ
క్రతువున [4]ఋత్విజుల్ కమలగర్భ సమానులు పూర్వదిక్పతి
[5]క్రతువున యాజకోత్తముల కంటెఁ బ్రసిద్ధులు సర్వవిద్యలన్.

225 శా. విద్వన్ముఖ్యుఁడు [1]ధర్మమూర్తి త్రిజగద్విఖ్యాత[2]తేజుండు కృ
ష్ణద్వైపాయనుఁ డేగుదెంచి సుతశిష్య బ్రహ్మ సంఘంబుతో
సద్వంద్యుండు సదస్యుఁ డయ్యె ననినఁ శక్యంబె వర్ణింప సా
ధ్వద్విష్ణుండవ నీవు [3]భూపాలురలోఁ గౌరవ్య[4]వంశాగ్రణీ.

226 ఉ. ఆత్రిహార క్రియాభిరతుఁడై [1]కృతసన్నిధియై ప్రదక్షిణా
వర్తశిఖాగ్రహస్తముల వహ్ని మహాద్విజ దివ్యమంత్ర ని
ర్వర్తిత హవ్యముల్ [2]గొనుచు వారిజవైరికులేశ నీకు సం
పూర్ణ మనోరథంబులును బుణ్యఫలంబులు నిచ్చుచుండెడున్.

222 1. వారు — ఈ.ఊ.ప క.జ.త.ద.ప.మ.య ర.శ ప. 2. దగి — స 3. బూనిన — ఈ.గ.జ.ట.ప.స 4. ఫలంబు — ఈ.ఉ ఊ. 5. మహీసురుల్ — ర.

224 1. జగన్నుతులు మహా — ఖ ద మ. 2 సుమహత్తపో — పెక్కు ప్రతులు. 3 విగ్రహ—వా.శ. 4. యాజకుల్—ఇ.ఊ.ఏ.ఖ ; యాజ్ఞికుల్—ర. 5. క్రతువుల—ఈ.

225 1. వేదమూర్తి— ఖ.త.మ.స ; బ్రహ్మమూర్తి — ఎ. 2. సత్వుండు— స. కొన్ని ప్రతులు. 3. భూవరుల—వ. 4 వంశోత్తమా— ఉ.చ.వా శ.ష.శ.

226 1. క్రతు—అ.ఇ.ఉ.ఊ.ఋ.ఐ.క ; సముదగ్రతర — న 2. గొనియు — ర.వ.

227 వ. అని జనమేజయు నాతని యజ్ఞమహిమను ఋత్విజులను సదస్యులను నగ్ని
భట్టారకు ననురూప శుభవచనంబులఁ బ్రస్తుతించిన [1]నాస్తీకున కందఱును
బ్రీతులయి రంత జనమేజయుం డాస్తీకుం జూచి మునీంద్రా నీకెద్దియిష్టంబు
దానిన యిత్తు నడుగుమనినఁ [2]గరంబు [3]సంతసిల్లి యాస్తీకుం డిట్లనియె.

228 ఉ. మానితసత్యవాక్య యభిమన్యు [1]కులోద్వహా శాంతమన్యు సం
తానుఁడవై దయాభి[2]నిరతస్థితి [3]నీవు మదీయ బంధు సం
తాన [4]మనోజ్వరం బుపరతంబుగ [5]నాకుఁ బ్రియంబుగా మహో
ర్వీనుత సర్పయాగ ముడివింపుము కావుము సర్పసంహతిన్.

229 చ. అనిన సదస్యు లందఱుఁ బ్రియంబున నిట్టి విశిష్టవిప్ర ము
ఖ్యునకు మహాతపోధనునకుం దగుపాత్రున [1]కెద్ది యిచ్చినన్
[2]ఘనముగ నక్షయం బగును గావున నీద్విజనాథుకోర్కిఁ బెం
పున వృథ సేయఁగాఁ [3]దగదు [4]భూవలయేశ్వర యిమ్ము నెమ్మితోన్.

230 వ. అనిన సర్వజనానుమతంబుగా జనమేజయుం డాస్తీకప్రార్థనం జేసి సర్ప
యాగం బుడిగించె [1]నయ్యవసరంబున.

227 1. యస్తీకు వచనంబులకు నందరు నతి — ర.వ ; యస్తీకున కందరు—ఆ.క య. 2. గరంబు — పెక్కింట లేదు. 3. సంతసిల్లి — కొన్నింట లేదు

228 1. కులోద్భవ— ఆ.ఈ.ఉ.ఊ ప.ఔ.ఖ.గ$_1$.చ.జ.ట.త.ద.న ప.మ.ర ష స ళ ; తనూభవ - ల స. 2. నియత — స 3. నిట్లు — కొన్ని ప్రతులు ; నిష్టు — ఊ.ప ; నిష్ఠ - ఔ.మ 4 మనోరథంబు వితతంబుగ — న ; మనోరథంబు ఫలితంబుగ—ర. 5. నాకు వరంబుగ — క.ట.ప ; నాకు ముదంబుగ — ర.స.

229 1 కేమి — వ. 2. ఘనమగు నక్షయంబునగు — స ర ; ఘనమును నక్షయంబు నగు — స ; ఘనముగ నక్షయంబ యగు - ఆ.ఈ.మ. 3. జనదు - ఏ.ఓ.డ.బ.మ ; దగునె — య 4 భూతలనాయక — ప

230 1 నట్టి యవసరంబున — పెక్కు ప్రతులు ; నట్టి సమయంబున — ఎ.ఒ.క.ఖ.డ. ద బ.

231 మ. అతులోర్వీసురముఖ్య మంత్రిహుత మాహాత్మ్యంబునన్ వాసవ
చ్యుతుఁడై ముందర తక్షకుం డురువిషార్చుల్ దూల వాత్యారయో
[1]ద్ధతి నుద్ధూతవివర్ధితాయత బృహద్దావాగ్నివోలెన్ విచే
ష్టితుఁడై మేఘపథంబులం దిరుగుచుండెన్ విస్మితుల్గా జనుల్.

232 క. [1]ఆతని [2]నత్యుగ్రానల పాతోన్ముఖుఁడైన వానిఁ బడకుండఁగ నో
హో తక్షక [3]క్రమ్మఱుమని యాతతభయుఁ గ్రమ్మఱించె [4]నాస్తీకుఁడెడన్.

233 మ. జననీ శాపభయ ప్రపీడిత మహాసర్పేంద్రులన్ సర్పయా
గ[1]నిమిత్తోద్ధత మృత్యువక్త్రగతులం గాకుండఁగాఁ [2]గాచె నం
చును నాస్తీక మునీంద్రు నందుల సదస్యుల్ సంతసంబంది బో
రనఁ గీర్తించిరి సంతతస్తుతి [3]పదారావంబు [4]రమ్యంబుగన్.

234 క. ఒనర జరత్కారు మునీంద్రునకు జరత్కారునకు సుతుండైన మహా
మునివరు [1]నాస్తీకుని ముదమున దలఁచిన నురగభయముఁ [2]బొందదు
జనులన్.

235 వ. మఱియు నయ్యాస్తీకుచరితంబు విన్న[1]వారికి సర్వపాపక్షయం బగు నని.

236 క. రాజ[1]మహేంద్ర కవీంద్ర సమాజసురక్ష్మాజ రాజమార్తాండ ధరి
త్రీ జనసుత [2]చారిత్ర విరాజితగుణరత్న రాజరాజనరేంద్రా.

231 1. ద్ధతనిర్ధూత — య ; ద్ధతినిర్ధూత — ఊ.త

232 1. ఆతరి — స 2 నుగ్రానలముఖ — ఉ.బు ర : హోమానలముఖ — బ 3. నిలునిలు — ఊ. 4. నస్తీకుడంతన్ — (నస్తీకుడెదురన్) - స పెక్కుప్రతులు

233 1. నిమిత్తంబున— ఓ ; నిమిత్తోచిత(?) — కొన్ని ప్రతులు. 2 జేసె — ఉ.ఓ బొ 3. పరారావంబు — ర. 4. సంధిల్లగన్ — ఎ ; తోరంబుగాన్ - బ.

234 1. నస్తీకుని ముదంబున — స. కొన్ని ప్రతులు. 2. బొరయదు — ఐ.స.ర.

235 1. వారికి — కొన్నింట లేదు.

236 1. నరేంద్ర — ట.ప. 2. సురరాజ — స ; కవిరాజ — ఔ.త య.స ; గుణరత్న — ఊ.ప.స ; రుచిరత్న — ఆ.క్ష.ఈ.స. రాజాన్వయ—ఋ ఓ.జ ద.బ.

237 వసంతతిలక వృత్తము.

వీరావతార సుకవిస్తుత నిత్యధర్మ
ప్రారంభ [1]శిష్ట [2]పరిపాలన [3]సక్త [4]రాజా
నారాయణాఖ్య కరుణారస [5]పూర్ణ వీర
శ్రీరమ్య రాజకులశేఖర విష్ణుమూర్తీ,

గద్యము

238 ఇది సకల సుకవిజన వినుత నన్నయభట్ట ప్రణీతంబయిన శ్రీ మహాభార
తంబునం దాదిపర్వంబున నాగ గరుడోత్పత్తియు సముద్ర
మథనంబును నమృత సంభవంబును సౌపర్ణాఖ్యానం
బును జనమేజయ సర్ప యాగంబును
నాస్తీకు చరితంబును నన్నది
ద్వితీయాశ్వాసము

237 1. నిత్యజన - ద 2 జనపాలన — ఈ.ఉ ఊ.ఒ.ఓ.ఔ.ట.డ.త.ప బ. 3 రాజరాజా — ఇ ; రాజరాజ, విశ్వరాజా [?] — స ; భూరితేజా — ద. శక్త—క చ శ. ష ; శక్తి - అని కొన్ని ప్రతులు 4 రాజ [?] ఉ ఋ.ఐ.ఒ క.ట ప.[అర్థము విచార్యము.]5 పూర — జ.ర

శ్రీమదాంధ్ర మహాభారతము

ఆదిపర్వము - తృతీయాశ్వాసము

1 శ్రీమచ్చళుక్యవంశ శిఖామణి మనుమార్గ రాజకంఠీరవ ధై
ర్యామర ధరణీధర ధరణీమండన ధర్మనిరత నిత్యాభ్యుదయా.

-: వ్యాసుఁడు జనమేజయునకు భారతకథం దెలుప వైశంపాయను నియోగించుట :-

సం. 1-54-1

2 వ. [1]అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు జనమేజయుం [2]డుప సంహృత సర్పసత్త్రుండయి యథావిధి సంపూర్ణదక్షిణ[3]ల ఋత్విజులను సదస్యులనుం బూజించి [4]దీనానాథజనంబు[5]లకుఁ గోరిన [6]ధనంబు లిచ్చి [7]యనేక పురాణ పుణ్య కథాశ్రవణ [8]కృతసమాధానుండై విద్వజ్జ[9]నగోష్ఠి నుండి యొక్కనాఁడు.

3 మ. పరమబ్రహ్మ[1]నిధిం బరాశరసుతున్ బ్రహ్మర్షిముఖ్యున్ దయా
పరుఁ గౌరవ్యపితామహున్ [2]జనహితప్రారంభుఁ గృష్ణాజినాం
బరు నీ[3]లాంబుదవర్ణదేహు ననురూపప్రాంశు నుద్యద్దివా
కర [4]రుక్పింగ జటాకలాపు గతరాగద్వేషు నిర్మత్సరున్.

2 1. అక్కథికుండు – పెక్కు తాళపత్ర ప్రతులు 2. డుపశమిత – అ.ఔ.ట.త.ప ; డుప హృత — గ[1]. 3. లిచ్చి – అ.ఆ ఋ.ఔ.ఖ ట.న ప.ర. 4. దీనానాథ విద్వజ్జనంబు లకు – ఔ.వ 5. లు కోరిన – ఈ.ఊ ప ఒ.క.డ.ద.మ.ర. 6. వస్తువులు–న. 7. యనేక రసాశ్రిత [రసాన్విత] పుణ్య – పెక్కు తాళపత్ర ప్రతులు. 8 కృతసమాధానుండై –పెక్కు ప్రతులు ; కుతూహలపరుండగుచు—వా.శ. భాసం. 9. నంబుల– అ.ఇ.ఊ.ఔ.ఖ ర.

3 1. విదున్ – ఆ.ఋ.ప.ఔ.చ.జ ద పి శ.ష. 2. సునిహిత – స. 3. లాంబర — ఋ.ఔ. 4. సత్పింగ – ఊ.న.బ.స.

4 వ. వైశంపాయ[1]న ప్రభృతి శిష్య[2]వర్గంబుతో ననేక ముని[3]గణ పరివృతుండయి కనక మణిమయోచ్చాసనంబుననున్న వ్యాసభట్టారకు [4]నతిభక్తి నర్ఘ్యపాద్యాది విధులం బూజించి వినయ [5]వినమిత శిరస్కుండై నమస్కరించి జనమేజయుం డిట్లనియె.

5 సీ. ప్రీతితో మీరును భీష్మాదికురువృద్ధరాజులు నుండి భూరాజ్యవిభవ
మెల్ల విభాగించి యిచ్చినం దమతమవృత్తుల నుండక [1]వీఁగి పాండు
ధృతరాష్ట్రనందనుల్ ధృతిచెడి [2]తారేమి కారణంబునఁ బ్రజాక్షయముగాఁగ
భారతయుద్ధ మపార పరాక్రముల్ చేసిరి మీ సంపు సేయ్యరై[3]రి

ఆ. యెఱిఁగియెఱిఁగి వారి [4]నేల వారింపర, యిట్టి గోత్రకలహ మేల [5]పుట్టె
దీని కలతెఱంగు దెలియంగ [6]నానతి. [7]యిందు నాకు సన్మునీంద్ర[8]వంద్య.

6 వ. [1]అని పాండవధార్తరాష్ట్ర [2]విభేదన కథాశ్రవణ కుతూహలపరుండయి యడిగిన జనమేజ[3]యునకుం గరుణించి కృష్ణద్వైపాయనుండు [4]వైశంపాయన మునిం జూచి శ్రీమహా[5]భారతాఖ్యానం బాద్యంతం [6]బితనికి సవిస్తరంబుగాఁ జెప్పుమని [7]పంచి చనిన.

4 1. న, మునిప్రముఖ — ఔ; నాది శిష్య — ఈ క. 2. వర్గంబుతో—పెక్కుప్రతులు, గణంబుతో — అ ఊ.ఎ ఔ య. 3 గణబ్రాహ్మణ — పెక్కు ప్రతులు 4 అతిభక్తి— కొన్ని ప్రతులలో లేదు 5. వినమితోత్తమాంగుండై -ఆ ప.ఒ.ద.

5 1. వీఁకఁబాండు—స, వీకపాండు—అ.ప, వీకబాండు—ట 2. వారేమి—వా శ. పెక్కు ప్రతులు ; తారేమి— ఖ 3. రె — అ ఇ ఈ ఋ ఐ ఒ.ట.త న. 4 నేలవారింపర యిట్టి — పెక్కు తాళపత్ర ప్రతులు ; నేటికి వారింప రిట్టి — వా. మున్నగు ముద్రిత ప్రతులు. 5. యయ్యె — ప.ఐ ఒ ఖ గ త ద య. 6. నాకాన తిమ్ము వినెద స — అ ; నాకానతిందు మీరు స — ఆ. 7. యిమ్ము—పెక్కుప్రతులు. 8. వర్య — ఐ.మ.ర.

6 1 అని యిట్లు — వా.శ. కొన్ని ప్రతులు. 2. విచ్ఛేదకారణ — ఖ ; విభేద కారణ కథా— ప త.మ ర.స 3. యుం గరుణించి—మ ; యునిం గరుణించి— ఖ చ శ.ష. 4 వైశంపాయనుం జూచి—పెక్కు ప్రతులు ; వైశంపాయనుం బిలిచి — వ 5 భారత కథాఖ్యానంబు — వా.శ ; భారతాఖ్యానంబు — తాళపత్ర ప్రతులు. 6 బును నితనికి — న.మ.య ర. కొన్ని ప్రతులు. 7. పంచిన — ఈ ఋ.ఎ ఎ ఓ.క. య ; పంచి కృష్ణద్వైపాయనుం డంతర్ధానంబు జేసిన — ఆ

—: భారత మహిమము :—

7 క. జనమేజ[1]యుండు విద్వజ్జన పరివృతుఁడై సమస్తజనపాల సభా
జన[2]యోగ్యుని వైశంపాయనమునిఁ బూజించె [3]వినతుఁడై వినువేడ్కన్.

8 వ. [1]ఆవైశంపాయనుం[2]డును నఖిల[3]భువనవంద్యుం డయిన కృష్ణద్వైపాయన మునీంద్రునకు [4]నమస్కారంబు సేసి విద్వజ్జనంబుల యనుగ్రహంబు వడసి.

9 సీ. కమనీయ ధర్మార్థ కామ మోక్షములకు నత్యంత[1]సాధనం బయినదాని
వేడ్కతోఁ [2]దవిలి తన్ [3]వినుచున్నవారల కభిమత [4]శుభకరం బయినదాని
[5]రాజుల కఖిల భూరాజ్యాభివృద్ధి నిత్యాభ్యుదయప్రదం బయినదాని
వాఙ్మనః[6]కాయ ప్రవర్తితానేక[7]జన్మాఘ నిబర్హణం బయినదాని

ఆ. సత్య[8]వాక్ప్రబంధ శతసహస్రశ్లోక, సంఖ్య[9]మయినదాని [10]సర్వలోక
పూజ్యమయినదాని బుధనుతవ్యాస మ,హామునిప్రణీత మయినదాని.

10 చ. వినుతపరాక్రముల్ [1]ధృతవివేకులు [2]సత్యసమన్వితుల్ యశో
ధనులు [3]కృతజ్ఞు లుత్తములు ధర్మ[4]పరుల్ శరణాగతానుకం
పను లనఁగాఁ బ్రసిద్ధులగు భారతవీరుల సద్గుణాను[5]కీ
ర్తనముల నొప్పుదాని [6]విదితంబగుదాని సభాంతరంబులన్.

7 1. యుడును—ఓ.జ డ మ 2. యోగ్యుడు—కొన్ని ప్రతులు ; వంద్యుడు—ఋ.ఓ.క. జ డ ; వంద్యుని—ఖ మ. 3. భక్తుడై—పెక్కుప్రతులు.

8 1. ఆ—ఐ.ఒ.ఓ.జ.త.య.ర. లలో లేదు. 2. డఖిల—ఇ.ఈ.ఐ.ఓ. 3. మునివంద్యుండైన— ఈ.గ.య. 4. నమస్కరించి— పెక్కు ప్రతులు.

9 1 సాధకం — వ 2 దనుఁదగ వినువా (రలకును) రికెల్ల దృష్టాదృష్ట శుభ— స. 3 వినువారికెల్లదృష్టాదృష్ట—ఖ మ ; వినువారలకును దృష్టాదృష్ట— య.ర. పెక్కు ప్రతులు. 4 ఫల — ర. 5 ఋ.ఔ ర ప్రతులలో నిది నాల్గవ పాదముగా నున్నది. 6. కర్మ—అ. 7 జన్మాఘ—ఊ.క ఖ డ.య ; జన్మాంహో— అ ఒ.న.వ 8. వాక్య — ఋ ల. 9. కలుగు — ఆ.ఋ.ఏ.త.ర.స. 10. సకల — పెక్కు ప్రతులు.

10 1. దృఢవివేకులు — అ.ఊ ఋ.జ.ట ప.బ.ర ; ధృతివివేకులు — స. కొన్నిప్రతులు; ధృత వివేకులు—భాసం. మొదలైనవి. 2 సత్త్వ — స. 3. కృతజ్ఞులున్ సకల— వ. 4. వరుల్ — ఇ.డ. 5. వర్తనముల—క.ద 6. నుచితంబగు—వ.

11 శా. ఆయుష్యం బితిహాసవస్తుసముదాయం బైహికాముష్మిక
శ్రేయఃప్రాప్తినిమిత్త ముత్తమ[1] సభాసేవ్యంబు లోకాగమ
న్యాయైకాంతగృహం[2]బు నాఁ బరగి నానావేద[3]వేదాంత [4]వి
ద్యాయుక్తం బగుదానిఁ జెప్పఁదొడఁగెం దద్భారతాఖ్యానమున్.

—: పాండవ ధార్తరాష్ట్రుల భేదకారణ సంగ్రహము :—

సం. 1—55-6

12 సీ. పాండుకుమారులు పాండుభూపతి పరోక్షంబున హస్తిపురంబు నందు
ధృతరాష్ట్రునొద్దఁ దత్సుతులతో నొక్కటఁ బెరుఁగుచు భూసురవరులవలన
వేదంబులును ధనుర్వేదాదివిద్యలుఁ గఱచుచుఁ [1]గడలేని యెఱుకఁ [2]దనరు
చున్నఁ [3]దద్విపుల [4]గుణోన్నతి సైఁపక దుర్యోధనుండు [5]దుష్కార్యమెత్తి

ఆ. [6]దుర్ణయమున శకుని కర్ణ దుశ్శాసనుల్, గఱపఁ [7]బాండవులకు నఱయ చేయ
[8]గడఁగెఁ బాండవులును గడుధార్మికులు గానఁ, [9]బోరయరైరి వారి దురితవిధుల.

13 వ. [1]అది యెట్లనిన నొక్కనాఁడు జలక్రీడా పరిశ్రమ విచేష్టితుండయి ప్రమాణ
కోటిస్థలంబున నిద్రితుండైన భీమసేను నతిఘనలతా [2]పాశబద్ధుం జేసి గంగ
[3]మడువునం [4]ద్రోచిన నాతం[5]డనంతసత్త్వుండు గావునఁ దద్బంధంబులెల్లఁ [6]దెగ
నీల్గి మీఁదికి నెగసె [7]మఱియొక్కనాఁ [8]డతివ్యాయామ [9]ఖేదంబున [10]సుప్తుం

11 1. కథా — ద. 2. బనా — ఋ ఓ.క.చ.జ ట.డ స ; బనంబరగి — ప.య 3. వేదార్థ - ఇ.బ.వ ; వేదాంగ — ఋ ఌ. 4 విద్యాయత్తం - ఊ [అఖండయతి]

12 1. నర — అ. 2. దనరియున్న — ఓ. 3. సద్విపుల — ఎ 4 గుణోన్నతుల్ — ల. 5. దుష్కీర్య — వ, దుష్కార్యవృత్తి — ఋ 6 దుర్నయమున .... కర్న — పెక్కు ప్రతులు. 7. బాండుసుతుల కరయచేయ — ఆ. 8. దొడగె — ఎ ఓ.మ. 9 పోరయ వయ్యె ... విధులు — ర.

13 1. అది — కొన్ని ప్రతులలో లేదు. 2 పాశ బంధంబుల బంధితుం జేసి — ఋ 3. కడుపు - ఆ. 4 వైచిన — వ ; ద్రోపించిన — న ర. 5. డనల్ప — ఈ ; డనంత బల — న ; వజ్రమయదేహుండు — ఉ. 6. దెగ దిగిచి — వ 7. మఱి — కొన్ని ప్రతులలో లేదు ; మరియు నొక్క - ఓ క.చ.జ ట.త.శ. 8 డాయాస — ఋ 9. ఖేదంబున నవిసి — వ. 10. సుఖసుప్తుండైన — న ; నిద్రితుండైన భీమసేను — ఉ.

డైనవాని [11]సర్వాంగంబుల యందుఁ గృష్ణసర్పంబులం [12]బట్టి కఱపించిన నాతండు వజ్రమయదేహుండు గావునఁ దద్విషదంష్ట్రిలు నాటవయ్యె [13]మఱియు నొక్కనాఁడు భోజనసమయంబున [14]వానికి [15]విషంబు వెట్టిన నతండు దివ్యపురుషుఁడు గావునఁ [16]దద్విషం బన్నంబుతోడన జీర్ణంబయ్యె మఱియు వారలకెల్ల నపాయంబు [17]సేయ సమకట్టి.

14 సీ. వదలక కురుపతి వారణావతమున లక్కయిల్ గావించి యక్కజముగ
నందఱఁ [1]జొన్పి యం దనలంబు దరికొల్పఁ బనిచినఁ [2]బాండునందను లెఱింగి
విదురోపదిష్ట భూవివరంబునం దపక్రాంతులై బ్రదికి నిశ్చింతులయిరి
[3]ధర్మువు నుచితంబుఁ దప్పనివారల సదమలాచారుల నుదితసత్య

ఆ. రతుల నఖిలలోకహితమహారంభుల, భూరిగుణుల నిర్జితారివర్గు
లై వెలుంగువారి దైవంబ రక్షించు, [4]దురితవిధుల నెప్పుడుఁ బొరయకుండ.

15 వ. ఇట్లు దుర్యోధనుచేయు నపాయంబుల వలనం బాయుచుఁ బాండవులు లాక్షా[1]గృహదాహంబువలన నక్షయులై జననీసహితంబుగా [2]వనంబునకుం [3]జనిన నందు భీమసేనుండు హిడింబాసురుం జంపి [4]వానిచెలియలి హిడింబను [5]వివాహంబై [6]యేకచక్రాపురంబున [7]కేఁగి [8]యందు బకాసురుం జంపి [9]విప్రులం గాచి [10]మఱి యందఱు విప్రవేషంబున ద్రుపదుపురంబునకుం జని [11]యందు ద్రౌపదీస్వయంవరంబున మత్స్యయంత్రం బర్జునుం డక్రమంబున [12]నురులనేసి

11. సర్వాంగ ఘోర్త్ర సంధులయందును — అ ఋ ఔ య. 12. బెట్టి— ఎ.ఓ ద.న.స. 13. మఱియు — కొన్ని ప్రతులలో లేదు. 14. వానికి — కొన్ని ప్రతులలో లేదు ; నతనికి — ఋ ర. 15. విషం బన్నంబులో గలిపి పెట్టించిన — ఖ. 16. దద్విషాన్నంబు — ఋ. 17. సేయ నుపాయంబు దలంచి — ఋ ; సేయ నుపాయంబు సమకట్టి — అ.క ట.డ.ఈ మ ర

14 1. బంచి — య. 2. నెరిగి యప్పాండుసుతులు — ఖ.గ.మ. 3. ధర్మంబు — ర. 4 చుండు నిడుమలెందు నొందకుండ — ఇ; చుండు నెపుడు నిడుమ లొందకుండ — క త.వ; నిడుమలెల్ల ప్రొద్దు దొడరకుండ — అ.ఖ మ (లెల్లకడల)

15 1. గృహంబువలన — ఓ.ర. 2. దక్షిణాభిముఖులై యరిగి — ఓ ; హిడింబు వనంబునకుం — అ.క.ట.వ. 3 జనిరందు — మ.ల ; జనియందు — ఇ.ఊ.ఒ.గ.ట.న బ య.ర. 4. వాని చెలియలి — పెక్కు ప్రతులలో లేదు. 5. బరిణయంబై — ఊ. 6. ఏకచక్రా పురంబు — ఏకచక్రాం తతో గత్వా పాండవాః సంశిత వ్రతాః - చిత్రశాలా ప్రతి. 7 కరిగి — కొన్ని ప్రతులు ; కేగియందు — మ న. లలో లేదు 8. యందు— పెక్కు ప్రతులలో లేదు. 9. యందులవిప్రులం — ఐ.జ.త ద. 10. మరియు నందరు— గ.జ.ట. 11. యందు—ఊ.ఋ.య.లలో లేదు 12. నురుల—పెక్కుప్రతులలో లేదు;

[13]సకలరాజలోకంబు [14]నొడిచి [15]ద్రోవదిం జేకొనిన దాని నేవురు [16]తల్లి వచనంబున వివాహంబై ద్రుపదు [17]పురంబున నొక్కసంవత్సరం[18]బున్న నెఱింగి ధృతరాష్ట్రుండు [19]వారి రావించి వారల కర్ధరాజ్యం బిచ్చి యింద్రప్రస్థపురంబున నుండం బనిచిన నందుఁ [20]బాండవులు రాజ్యంబు సేయు [21]చున్నంత.

16 క. ద్వారవతి [1]కేఁగి యర్జునుఁ, [2]డారంగ సుభద్రఁ బెండ్లియై వచ్చి మహా
వీరు నభిమన్యుఁ గుల[3]వి,స్తారకు సత్పుత్త్రు నతిముదంబునఁ [4]బడసెన్.

17 వ. మఱియు నగ్నిదేవు[1]చేత దివ్య[2]రథంబును [3]దివ్యాశ్వంబులును గాండీ[4]వ దేవదత్తంబులును నక్షయ [5]బాణతూణీరంబులుం బడసి సురగణంబులతో[6] సురపతి [6]నోర్చి ఖాండవదహనంబున నగ్నిదేవుం [7]దనిపె [8]మఱి మయువలన సభాప్రాప్తుండై [9]భీమునిచేత జరాసంధుం [10]జంపించి దిగ్విజయంబు సేసి [11]సార్వభౌముండై ధర్మ[12]రాజు రాజసూయ మహాయజ్ఞంబుఁ [13]గావించె [14]నివి మొదలుగాఁ గల [15]పాండవుల గుణసంపదలు చూచి [16]సహింప నోపక దుర్యోధనుండు [17]శకునికైతవంబున మాయాద్యూతంబున ధర్మరాజుం

తెగ — ఉ 13 కర్ణశల్యులాదిగా— ఊ ప. 14. నోడించి — పెక్కు ప్రతులు 15 ద్రౌపదిం - పెక్కుప్రతులు; ఇచ్చటినుండి — అర్ధరాజ్యంబిచ్చివఱకుప్రతిలో లేదు 16. తల్లి — ఔ ; గురువచనంబున — వా. మున్నగు పెక్కు ప్రతులు. 17. నొద్ద — అ.ఆ.క.ర. 18. బున్న నంతయు — క ట 19. వారి—అ ఆ ఇ ఈ ఉ.ఋ.ఐ. ఒ.గ.ప.మ.య. లలోలేదు; వారల - ఊ ఖ ర పాండవుల — ఎ.క.డ.బ. 20. పాండవులు — పెక్కు ప్రతులలో లేదు. 21 చున్నయెడ — మ ; చున్న—ఊ.

16 1. కరిగి — ఆ ఋ.ఔ.ఖ త. 2. డారయగ — ఈ.ప 3. నిస్తారకు — ఇ ఎ. 4 గాంచెన్ — ద.

17 1 వలన — ఇ.ఈ.ఋ ప ఒ.ఔ.గ.బ. 2 రథంబును దివ్యాయుధంబులును — ప ఓ ర; రథంబును దివ్యాయుధ దివ్యాస్త్రంబులును గాండీవ— న 3. దివ్యాస్త్రంబులును — ఈ ఉ ఊ.ఋ ఒ క గ జ ట.య , రథాశ్వగాండీవ దేవదత్తాక్షయతూణీరంబులువడసి— అ. 4 వంబును నక్షయతూణీరంబులు - ఆ ఇ ఉ.ఋ ప ఒ య. 5 బాణ—ఈ ప డ.ర. లలోలేదు. 6. నోడించి— ఋ ప ఒ త.య.వ ; నొంచి - ఉ. 7. దనిపి — పెక్కు ప్రతులు 8. మఱి — పెక్కుప్రతులలో లేదు. 9. భీమునిచేత — పెక్కు ప్రతులలో లేదు. 10. జంపి — పెక్కు ప్రతులు. 11. సార్వభౌముండైన — అ ఐ ట డ త.ర. 12. రాజుచేత—ఊ.ఐ.ఖ.త. 13. చేయించె — ఇ ఉ ఋ.ఐ.ఖ బ ; చేయించిన—ట ప.ర. 14. నది - పెక్కు ప్రతులు ; నవి — శ ష. 15. పాండవగుణ — పెక్కు ప్రతులు. 16 సహింపక—పెక్కు ప్రతులు 17. శకునికైతవంబున — పెక్కుప్రతులలోలేదు.

బరాజితుం జేసి పంద్రెం[18]డేండ్లు వనవాసంబును నొక్కయేఁడు జనపదంబు[19]న నజ్ఞాతవాసంబునుగా సమయంబు సేసి భూమి వెలువరించినం [20]జని పాండవులు [21]వనవాసంబున నున్నంత.

18 చ. పరమగురూపదేశమునఁ బార్థుఁడు పార్థివ [1]వంశశేఖరుం
[2]డరిది తపంబునన్ భుజబలాతిశయంబున నీశుఁ బన్నగా
భరణుఁ బ్రసన్నుఁ జేసి దయఁ బాశుపతాదిక దివ్యబాణముల్
హర సుర రాజ దేవ నివహంబులచేఁ బడసెం [3]బ్రియంబునన్.

19 [1]అక్కర. వనమునఁ బదియు రెండేఁడు లజ్ఞాత వాస మొక్కేఁడు
జనపదంబున నుండి [2]తపన నయ్యేండ్లు సలిపి [3]సద్వ్రత్తు
లనఘులు మును వేఁడి కొనక [4]మఱి భారతాజి సేయంగ
మొనసిరి [5]పాండవ కౌరవుల భేద[6]మూల మిట్టిదయ.

20 వ. [1]ఇట్టి [2]భరతకులముఖ్యుల [3]వంశచరితాను కీర్తనంబునం జేసి యిక్కథ [4]శ్రీమహాభారతం[5]బునాఁ బరగె.

18 డేండ్లు — పెక్కుప్రతులు ; డేడులు — వా ; డు వత్సరంబులు — ఆ.ప. 19. న నొరులెఱుంగకుండ — చ శ ష , న నెవ్వరు నెరుంగకుండ— జ ; నవొక్కరు నెరుంగకుండ— ఢ 20. జని — ప య.ర లలో లేదు. 21. వనంబున నుండు నంత- కొన్ని ప్రతులు , నున్న యంత — ఇ.గి$_1$ ల.శ ష

18 1. రత్న — పెక్కు ప్రతులు. 2. డరిగి — ఋ ట. 3. గ్రమంబునన్ — గ.మ ; ముదంబునన్ — ఔ.

19 1 దీనికి ముందు ఊ ప్రతిలో వచనము అంత—అనునది యున్నది. 2. తగఁగ-చ ల. శ ష స , తద్ద — వ ; తనర— ర. 3. తద్వ్రత్తు — ఈ.ఉ.ఒ.ట.డ య. 4 మది— చ శ ష. 5 కౌరవ పాండవుల — ఋ. 6. మూలంబు నిదియ — ఆ.

20 1. అట్టి — కొన్ని ప్రతులు ; ఇట్లు — ఋ మ. 2. భారత ముఖ్యుల - ఈ. 3. వంశాను కీర్తనంబు — అ.ఈ త.మ. 4. శ్రీ — కొన్ని ప్రతులలో లేదు. 5. బన—అ ఆ. ఊ ; బనా — ర.వ.

21 శా. ఆ నారాయణ పాండవేయ గుణమాహాత్మ్యామలజ్యోత్స్నఁ జి
త్తానందం బొనరించుచుం జనుల కర్థాంశు [1]ప్రకాశంబుతో
మానై సాత్యవతేయ [2]దీవనధి జన్మ శ్రీమహాభారతా
ఖ్యానాఖ్యామృత [3]సూతి [4]యొప్పు నిఖిలాఘధ్వాంత విధ్వంసియై.

-: *ఉపరిచర వసుమహారాజు వృత్తాంతము* :-

సం. 1-57-1

22 వ. [1]ఇట్టి శ్రీమహాభారతంబునకుం గర్తయయిన [2]శ్రీవేద[3]వ్యాసుని జన్మంబు సవిస్తరంబుగాఁ జెప్పెద [4]వినుము.

23 సీ. వాసవప్రతిముండు వసు వను నాతండు చేది భూ[1]నాథుండు శిష్టలోక,
నుతకీర్తి మృగయావినోదార్థ మడవికిఁ జనియొక్క [2]మునిజనాశ్రమము నందు
[3]నిర్వేదమున మహానిష్ఠతో సన్న్యస్తశస్త్రుడై తపమొప్పఁ జలుపు[4]చున్న
నాతని పాలికి నమరగణంబుతో నింద్రుండు [5]వచ్చి తానిట్టు లనియె

ఆ. ధరణిఁ బ్రజఁ గరంబు దయతోడ [6]వర్ణధ, ర్మాభి[7]రక్షఁ [8]జేసి యమల చరిత
నేలి రాజ్యవిభవ మదియేల యని తప, శ్చరణ మునికి [9]నీక చనియె [10]ననఘ.

21 1. ప్రకారంబుతో — అ.ఓ.ట.న ప. 2 దేవనది - ఎ.ఐ.ఔ.ట.ర.స. 3. సూక్తి — కొన్ని ప్రతులు. 4. యొప్పెనఖిలా — పెక్కు ప్రతులు.

22 1. మఱియు నిట్టి — ఈ.ప.బ.వా శ.ష.శ. 2. శ్రీ — పెక్కు ప్రతులలో లేదు. 3. వ్యాసమహాముని — ఏ; వ్యాసుల — ల. 4. వినుండు — ఏ.ఓ ఔ.త డ.బ.

23 1. పాలుండు — ర 2. మునిగణా — పెక్కు ప్రతులు. 3. నిర్వైరమున- ర.స. 4. చుండ - ఊ ఐ. 5 చనుదెంచి యిట్లు - ఈ.ఉ ఎ. 6. సర్వ — ఐ.క.త.బ. 7. రక్షణమున ననఘ - ఇ.ఊ ఓ.క.ద.బ 8. జెనిచి - ఐ.ఒ.ర.స. 9. నీకు జనునె - ఏ.ప.మ. 10. నధిప — త.

24 వ. నీ[1]వర్ణ ధర్మ[2]ప్రతిపాలనంబునకు [3]దపంబునకు మెచ్చితి నీవు[4]నాతోడం జెలిమి సేసి నాయొద్దకు వచ్చుచుం బోవుచు మహీరాజ్యంబు [5]సేయుచునుండు మని వానికి దేవత్వంబును [6]గనకరత్నమయం [7]బైన దివ్యవిమానంబును [8]నెద్దాని నేని [9]తాల్చిన నాయుధంబులు దాఁక నోడు నట్టి వాడనివనజంబులు గలిగిన [10]యింద్రమాల [11]యను కమల [12]మాలికయును దుష్టనిగ్రహశిష్ట[13]పరిపాల[14]న క్షమంబైన యొక్క వేణుయష్టియు నిచ్చిన నవ్వసువును దద్విమానారూఢుండై [15]యుపరిలోకంబునం జరించుటంజేసి యుపరిచరుండు నాఁ [16]బరగి యక్కమల [17]మాలికయుఁ దనకుం జిహ్నంబుగా నవ్వేణు [18]యష్టికి[19]మహావిభవంబు సేయుచు మెఱసి యేఁటేఁట [20]నింద్రోత్సవం [21]బను నుత్సవంబు సేయుచు [22]నీశ్వరునకు నింద్రాదిదేవతలకు నతిప్రీతి [23]సేసె నదిమొదలుగా రాజు లెల్లం బ్రతివత్సరంబు నింద్రోత్సవంబు సేయుచుండుదురు.

25 క. [1]ఘనముగ నయ్యింద్రోత్సవ, మొనరించు మహీపతులకు [2]నొగి నాయుర్వ
ర్ధన[3]మునగుఁ [4]బెరుఁగు సంతతి, యనవరతము ధరణిఁ బ్రజకు నభివృద్ధి యగున్.

24 1 వర్ణ — పెక్కు ప్రతులలో లేదు ; చేయు — ఖ. 2. పరి—స°. 3. దపంబునకు — కొన్నింట లేదు ; దపశ్చరణంబునకు-ఎ ; దపశ్చరణంబునకు మునోనిలు 4. నాతో జెలిమి— పెక్కు ప్రతులు. 5. చేయుముని — న. 6. గన — కొన్నింట లేదు. 7 బైన యాకాశచరంబైన—పెక్కు ప్రతులు. 8. నెవ్వానిచేనిందాన — ఖ. ము. 9. ధరియించిన—కొన్ని ప్రతులు 10. యింద్రమాలయును దుష్ట—ల. 11. యను కమల మాలిక — పెక్కుప్రతులలో లేదు. 12. మాలయును — పెక్కింట. 13 ప్రతిపాలన — పెక్కు ప్రతులు. 14. నంబైన—మ. కొన్ని ప్రతులు. 15. యుపరిలోకంబునం— పెక్కింట లేదు. 16. బరగె — న. కొన్ని ప్రతులు. 17. మాలియు — న. కొన్ని ప్రతులు. 18. యష్టిచే—ము ; యష్టితో—న. 19. విభూతి — పెక్కు ప్రతులు. 20 "సంవత్సరాంతేయష్టి ప్రవేశోద్యాపి మహారాష్ట్రాదిషు దృశ్యతే"—చిత్రశాలాప్రతి—వ్యాఖ్య. 21. బు సేయుచు— పెక్కు ప్రతులు. 22. నీశ్వరునకు — ఊ.ఓ. లలో లేదు. 23. సేయుచుండె—ర.

25 1 ఘనమగు— ఋ ర. 2. నుదితాయు — ఊ.ఋ.మ.ర ; మొగి — య. 3. ములగు— అ.ఉ.ఊ.డ.ప.ర. 4. బేరు సంతతి—ఒ.స.

26 వ. అట్టి యింద్రోత్సవంబున నతిప్రీతుం డయిన యింద్రువరంబున నుపరిచరుండు [1]బృహద్రథ మణివాహన [2]సౌబల యదు రాజన్యు ల[3]నియెడి కొడుకుల నేవురం బడసి వారలం బెక్కుదేశంబుల [4]కభిషిక్తులం జేసిన నయ్యేవురు [5]వాసవులు వేఱువేఱ వంశకరు లయి పరగి రట్లుపరిచరుండు లబ్ధసంతానుం డయి రాజర్షి యయి రాజ్యంబు సేయుచు నిజపుర సమీపంబునం బాఱిన శుక్తిమతి యను మహానదిం గోలాహలం బనుపర్వతంబు గామించి యడ్డంబు [6]వడిన దానిం దన పాదంబునం జేసి [7]తలఁగం ద్రోచిన [8]నన్నదికిఁ బర్వతసమాగమంబున వసుపదుం డను కొడుకును గిరిక యను కూఁతురుం బుట్టిన నయ్యిరువురను శుక్తిమతి తద్దయు భక్తిమతియై గిరి[9]నిరోధంబు వాచి యుపకారంబు సేసిన యుపరిచరునకు మెచ్చి [10]కానికయిచ్చిన నాతండు వసుపదుం దనకు సేనాపతిం [11]జేసికొని గిరికం దనకు ధర్మపత్నిగాఁ [12]జేసికొని యున్నంత నగ్గిరిక ఋతుమతి యయిన [13]దీనికి మృగమాంసంబు దెచ్చిపెట్టుమని తనపితృదేవతలు పంచిన నప్పుడయ్యుపరిచరుండు మృగవధార్థంబు వనంబున కరిగి.

27 సీ. పలుకుల ముద్దును గలికి క్రాల్గన్నుల [1]తెలివును వలుఁదచన్నుల బెడంగు
నలఘు కాంచీపద స్థలముల యొప్పును లలితాననేందు మండలము రుచియు
[2]నళినీలకుటిల కుంతలముల కాంతియు నెలఁజవ్వనంబు[3]న విలసనమును
నలస భావంబు[4]నఁ బొలుపును మెలుపును గలుగు నగ్గిరిక[5]ను దలఁచితలఁచి

26 1. పెక్కుప్రతులలో 'జయద్రథ'యని యున్నది కాని మూలము 'బృహద్రథ'యని కలదు. 2 ఖిల్ల — ల. 3 ను వారి నేవురు కొడుకులం—పెక్కు ప్రతులు ; మహారథో మగధరాడ్విశ్రుతో యో బృహద్రథః ప్రత్యగ్రహః కుశాంబ్శ్చయమాహుర్మణి వాహనం మచ్ఛిల్లశ్చ యదుశ్చైవ రాజన్యా శ్చాపరాజితః — 1-57-29— భం. 4. కుసధిపతులం — ఖ. 5. వసువులు — పెక్కుప్రతులు 6. వడ్డ—య వ 7 పాయం—పెక్కు ప్రతులు. 8. నన్నది పర్వత సమాగమంబున [సంగమంబున] గర్భిణియై— అ.ఈ క.జ డ య.ల 9 నిరోధంబునంబాపి—ఖ త.మ నిరోధంబు వాయ—చ వీ శ ష భాసం 10. కానిక — పెక్కింట లేదు. కానుక—చ.శ ష 11. జేసె — స ; జేసి గిరికం—కొన్ని ప్రతులు. 12. జేకొని—క.చ.ట ద.బ మ.ల వీ. శ.ష. 13 దానికి — పెక్కు ప్రతులు

27 1. తెలుపు — మ ల కొన్ని ప్రతులు ; చెలువును — య ; మెలపును—వ 2 నలినీల — ఇ ఐ.ఔ.గ.త.య ర. 3. నువిలసనంబు—శ.ష. మున్నగు పెక్కు ప్రతులు; సద్విలసనంబు—ర. 4. ను బొలుపును — పెక్కు ప్రతులు. 5 నతలఁచి— వా

ఆ. ముదితయం[6]దుఁ దనదు హృదయంబు నిలుపుటఁ, జేసి రాగ[7]మడర భాసు
రముగ
రమణతో వనాంతరమున రేత[8]స్స్యంద, మయ్యె నవనిపతికి నెయ్య[9]మొనర.

28 వ. అయ్యమోఘవీర్యం [1]బొక్క పర్ణపుటంబున నిమ్ముగా సంగ్రహించి యొక్క
డేగ యఱుతం గట్టి దీనిం గొనిపోయి గిరికకిమ్మని యుపరిచరుండు పనిచిన
నదియు నతిత్వరితగతి నా[2]కానం గడచి యాకాశంబునం బఱచు నప్పుడు.

29 క. ఆమిషమని దానింగొనఁగా మది సమకట్టి యొక్క ఖగ మాఖగముఁ
[1]సోమమునఁ [2]దాఁక దివి సంగ్రామం బారెంటి కయ్యెఁ గడు రభసమునన్.

30 క. సునిశిత [1]తుండ హాతిని వ్రస్సిన పర్ణ పుటంబు వాసి చెదరుచు నృపనం
దను వీర్యము యమునానది, వనమధ్యమునందు వాయువశమునఁ బడియెన్.

31 వ. తొల్లి బ్రహ్మ[1]శాప నిమిత్తంబున నద్రిక యను నప్సరస యమున యందు
మీనయి క్రుమ్మరుచున్న యది యవ్వసువీర్యబిందు ద్వయంబు త్రావి
[2]గర్భంబు దాల్చిన దశమమాసంబునందు.

32 తే. [1]తెరల వల వైచి [2]జాలరుల్ దిగిచి దాని, యుదరదళనంబు సేసి యం దొక్క
కొడుకు
నొక్క [3]కూఁతును గని వారి నొనరఁ దెచ్చి, దాశరాజున [4]కిచ్చిరి తత్క్షణంబ.

మున్నగు ప్రతులు. 6 దతనదు – ర 7. ముడరి— పెక్కు ప్రతులు 8. స్కంద – పెక్కు ప్రతులు 9. మొదప–ఈ ప ; మెసఁగ – మ ; మలర – ఇ ఊ:మడర–ఎ

28 1 బుబీర్ణపర్ణ–పెక్కు ప్రతులు, బుజీర్ణపత్ర—న. ఈ పాఠము యథా మూలము– 'స్కన్నమాత్రం తురత్రేతః వృక్షపత్రే ణ భూమిపః' 2. కానంగడచి యా — పెక్కు ప్రతులలో లేదు.

29 1. సోమమున—శర. మున్నగు ప్రతులు ; వ్యోమమున—వా మున్నగు ప్రతులు. 2. దాకె—అ ఈ.ఉ.ఊ ఏ.ఓ.గ న య

30 1 తుండ నిహాతి—మ ; తుం డాహతిన్రవ—య.

31 1 శాపంబున— పెక్కు ప్రతులు. 2 గర్భిణియైన—వ.

32 1. తెరలవలవైచి–భాసం. మున్నగు పెక్కుప్రతులు ; తెరవలలు-వా 2. జాలరి– పెక్కు ప్రతులు. 3. కూతురి—య. కూతురు — అ ఇ.ఈ.ఉ ఊ.ఋ.ఐ.ఔ గ ద.వ. 4. కిచ్చిన (కిచ్చెను)— కొన్ని ప్రతులు.

—: మత్స్యగంధి వృత్తాంతము :—

సం. 1-57-50

33 వ. అయ్యద్రికయు మానుషప్రసవం బొనరించి[1]నం దనకు శాప[2]మోక్షణంబగు
నని బ్రహ్మావచనంబు గలుగుటం జేసి మీన[3]యోని విడిచి దివ్యవనిత యయి
[4]దేవలోకంబునకుం జనియె [5]మఱియు మత్స్యోదరంబునఁ బుట్టిన యక్కొ-
డుకు మత్స్యరాజు[6]నాఁ బరగి ధర్మపరుండయి మత్స్యదేశంబున కధిపతి
యయ్యె నక్కూఁతును దాశరాజు [7]దన[8]కూఁతుంగాఁ [9]జేకొని పెంచినం
బెరుఁగుచు.

34 క. అంబుజముఖి యక్కన్య ప్రియం బొనరఁగ మత్స్యగంధి యనఁగా ధర్మా
ర్థంబుగఁ దనతండ్రి నియోగంబున [1]నయ్యమున నోడఁగడపుచు [2]నుండెఁ.

35 వ. [1]అంత.

36 చ. గతమదమత్సరుండు త్రిజగ[1]ద్వినుతుండు వసిష్ఠపౌత్త్రుఁ డు
న్నతమతి శక్తిపుత్త్రుఁ డఘనాశన ఘోర తపో[2]ధనుండు సు
వ్రతుఁ డయి తీర్థయాత్ర చనువాఁడు పరాశ[3]రుఁ డన్మునీంద్రుఁ డ
య్యతివఁ దలోదరిం గనియె నయ్యమునానది యోడరేవునన్.

33 1 నయప్పుడు శాప—జౌ 2 మోక్షంబగు—పెక్కుప్రతులు. 3 శరీరంబు—ఖ.జ. 4 దేవలోకంబునకు — పెక్కు ప్రతులలో లేదు. మూలమున — సిద్ధర్షిచారణ పథం జగామ - అని కలదు. 5. మఱియును— వా.శ కొన్ని ప్రతులు. 6. నా [జన] మహాధర్మ పరుండయి—ఉ ఏ.జ.ట.డ.న.బ.ర. 7. దనకుం గూతుగా— అ.ఇ ఎ ఐ.ఔ.ట.డ.త.య. 8. కూఁతురుంగా—ఊ ఋ ; పుత్రిగా—ఖ.ర. 9 జేసికొని—ర; గావించుకొని - ట.ప.

34 1 నెయ్యమున—ట వ. 2. నున్నన్—కొన్ని ప్రతులు

35 1. కొన్ని ప్రతులలో లేదు ; అంత నొక్కనాడు—త న

36 1. ద్విదితుండు—ఇ.మ. 2. మయుండు —ఊ.ఓ.జ.డ.బ.య. 3. ర నన్మునీంద్రు—వ.

37 వ. ఇట్లేకతంబ యేకవస్త్రయై యోడ నెక్కి వచ్చు[1]వారి నిరీక్షించుచున్న సత్యవతిం జూచి యా[2]మునివరుండు దానియందు మదనపరవశుండై దాని జన్మంబు దనదివ్యజ్ఞానంబున నెఱింగి యయ్యోడ యెక్కి[3]దానితో నొక్కటఁ జనిచని.

38 సీ. చపలాక్షి [1]చూడ్కుల చాడ్పున కెడమెచ్చుఁ జిక్కని చనుఁగవఁ జీఱఁగోరు
నన్నువ కౌఁదీగ యందంబు మదినిల్పు జఘన[2]చక్రంబుపైఁ జలుపు [3]దృష్టి
[4]యభిలాష మేర్పడు నట్లుండఁగాఁ బల్కు వేడ్కతో మఱుమాట వినఁగఁ
దివురు[5] నధిక లజ్జాన్వితయైన యక్కన్యక పైఁబడి లజ్జయుఁ బాపఁ [6]దలఁచు

ఆ. నెంత శాంతులయ్యు నెంత జితేంద్రియులయ్యుఁ [7]గడు వివిక్తమయినచోట
సతుల గోష్ఠిఁ జిత్తచలన మొందుదు రెందుఁ [8]గామశక్తి [9]నోర్వఁగలరె జనులు.

39 వ. ఇట్లు విగత లజ్జా[1]పరవశుం డయి మునివరుండు తన యభిప్రాయం బక్కన్యక [2]కెఱింగించిన నదియును దీని కొడంబడనినాఁడు నాకలిగి [3]యిమ్ముని శాపం బిచ్చునో యని వెఱచి యిట్లనియె.

40 తరలము. తనువు మీన్వాల వల్చు జాలరిదాన [1]నట్లును గాక యే
ననఘ కన్యకఁ గన్యకావ్రత మంతరించిన నెట్లు మ
జ్జనకు[2]నింటికిఁ బోవనేర్తుఁ బ్రసాదబుద్ధి [3]యొనర్పు స
న్మునిగణోత్తమ నాకు దోషవిముక్తి యెట్లగునట్లుగన్.

37 1 వారినెల్ల—న. 2 ముని (మునీంద్రుండు) మదన— పెక్కు ప్రతులు 3. దానితోడ నొక్కడ చని చని—వ.

38 1. చూడ్కుల-పెక్కు ప్రతులు; చూపుల—వా. మున్నగు ప్రతులు. 2. తలంబు-స. 3. దృష్టు లభిలాష—కొన్ని ప్రతులు ; దృష్టు—అభిలాష — అ ఉ.ఋ ట.డ త. 4. చిత్తంబు నెమ్మోము చెందురు గనుగొన్న మిక్కువ దలకొను మమత గలుగు— ర. 5 నధిక లజ్జాన్వితయైన—జ ట డ; నతిఘనలజ్జావనతయగు నక్కన్యపైఁ — వా శ. కొన్ని ప్రతులు ; నతిలజ్జనవనతాననయైన యక్కన్యపైఁ—వ 6 గడఁగు—వా.శ. కొన్ని ప్రతులు ; తలచు — ఊ సౌ.జ.బ. 7. జన — ఆ.ఈ ఎ జౌ.ఖ. 8. గామశక్తి—అ.ఊ ఐ ఒ.ఓ ఔ.బ ర వ. 9 నోంప — స.

39 1. పరుండయి — అ.ఈ.ఉ ప.మ.ర 2 కెరుంగించిన — పెక్కు ప్రతులు. 3. యిమ్ముని వరుండు—ప.ఒ.జ డ ప

40 1. నట్టులు—స 2. పాలికి—ల 3. యొనర్పవే — వ.

41 వ. అనిన నమ్మునివరుండు గరంబు [1]సంతసిల్లి నాకు నిష్టంబు సేసిన [2]దాన నీకన్యాత్వంబు దూషితంబు గా [3]దోడకుండు మని [4]దానికి వరంబిచ్చి నీవు వసువను రాజర్షి వీర్యంబునం బుట్టిన దానవు గాని సూతకుల ప్రసూతవు కావని చెప్పి దాని శరీర [5]సౌగంధ్యంబు [6]యోజనంబునం [7]గోలె జనుల[8]కు నేర్పడునట్లుగాఁ బ్రసాదించిన [9]నది గంధవతి యనియు యోజనగంధియనియుఁ బరగి తత్ప్రసాదంబున ననేక దివ్యాంబరాభరణ భూషిత[10]యై యమునా నదీ ద్వీపంబున నోడచేర్చి.

42 తే. ఎల్లవారును జూడంగ నిట్టిబయల, [1]నెట్లగు సమాగమంబని యింతి యన్న నమ్మునీంద్రుఁడు గావించె నప్పుడఖిల, దృష్టిపథ[2]రోధి నీహార తిమిర మంత.

—: శ్రీ వేదవ్యాసమునీంద్రుని యవతారము :—

సం. 1—57—70

43 క. పరమేష్ఠికల్పుఁ డగు న,ప్పరాశరు సమాగమమునఁ బరమ గుణైకా [1]భరణకు ననవద్య మనో,హర మూర్తికి సత్యవతికి నమ్ముని[2]శక్తిన్.

44 క. సద్యోగర్భంబున నహి,మద్యుతి తేజుండు వేదమయుఁ డఖిల మునీం ద్రాద్యుఁడు వేదవ్యాసుం, డుద్యజ్జ్ఞానంబుతోడ నుదితుం డయ్యెన్.

45 క. ఆ యమునాద్వీపమున న,మేయుఁడు [1]కృష్ణుం డయి పుట్టి మెయిఁ గృష్ణద్వై పాయనుఁ డనఁ [2]బరగి వచ,శ్శ్రీయుతుఁడు తపంబు [3]నందచిత్తము నిలిపెన్.

41 1 సంతోషించి-వా.శ. కొన్ని ప్రతులు ; సంతోసిల్లి—ఊ ఎ.ప ఐ ; సంతసిల్లి-పెక్కు ప్రతులు. 2 దీన — కొన్ని ప్రతులు. 3. దోడకుమని — వా. • కొన్ని ప్రతులు 4. దానికి—పెక్కు ప్రతులలో లేదు. 5 సౌరభంబు — ఉ.క.ట ప ; గంధంబు — న.ర. 6. యోజన దూరంబున-గి. 7 గోలె సుగంధంబై జనులకు -ర. 8. కేర్పడు నట్లుగా - పెక్కు ప్రతులు. 9 నదియును - కొన్ని ప్రతులు. 10. యునయి—వా శ. కొన్ని ప్రతులు.

42 1. నెట్లగు సమాగమంబని—స. పెక్కు ప్రతులు ; నెట్లు సంగమ మగునని—వా, నెట్టులగు సంగమంబని—ట.మ 2. రోధనీహార— అ.ఆ.ఈ.జ.ద.బ.మ ర.

43 1. భరణున కనవద్య — కొన్ని ప్రతులు 2 కరుణన్ — జ.డ.

45 1. కృష్ణుడై పుట్టి మహి—ఆ.ప.గ.డ త.మ.ర. 2. పుట్టి — మ.స. కొన్నిప్రతులు; పుట్టి మేదినిలో ద్వై—అ ఊ.ఎ.ఓ స; బుట్టి — ఇ.ఋ.ఐ.ఒ.జ.న.బ. 3. నంద— పెక్కు ప్రతులు; వలనఁ జిత్త—వా.

46 వ. [1]పరాశరుండును సత్య[2]వతి కోరినవరంబు లిచ్చి [3]నిజేచ్ఛ నరిగె నంతఁ గృష్ణ ద్వైపాయనుండును గృష్ణాజిన పరిధాన కపిల జటామండల [4]దండకమండలు మండితుండై తల్లి [5]ముందట నిలిచి [6]కరకమలంబులు [7]మొగిచి [8]మ్రొక్కి [9]మీకుం బని గల యప్పుడ నన్నుం దలంచునది [10]యాక్షణంబ వత్తు [11]నని సకలలోక[12]పావనుం డఖిలలోకహితార్థంబుగాఁ దపోవనంబున[13]కుం జని యందు మహాఘోరతపంబు[14]సేయుచు.

47 ఉ. సంచితపుణ్యుఁ డంబురుహసంభవునంశము [1]దాల్చి పుట్టి లో
కాంచితుఁ[2]డైన వాఁడు నిఖిలాగమపుంజము [3]నేర్పడన్ విభా
గించి [4]జగంబు లందు వెలుఁగించి సమస్తజగద్ధితంబుగాఁ
బంచమవేదమై [5]పరగు భారతసంహితఁ జేసె [6]నున్నతిన్.

—: *భీష్మాదివీరులు దేవదానవాదుల యంశంబువలనఁ బుట్టుట* :—

సం. 1-58-3

48 వ. [1]మఱియు దేవ [2]దైత్య దానవ [3]ముని యక్ష పక్షి గంధర్వాదుల [4]యంశావతారంబులు దాల్చి భీష్మాది [5]మహావీరులు భారతయుద్ధంబు సేయ ననేకులు

46 1 పరాశరుండు—వా శ. పెక్కు ప్రతులు. 2. పతికిఁ గోరిన — న 3. నిజేచ్ఛం జనియె — ఈ ఉ న 4 దండకమండలు — కొన్ని ప్రతులలో లేదు; కమండలు దండ — గ ట ప. 5 ముందర — అ.ఋ. 6 కరంబులు మొగిచి — ఎ.ట ప. 7. మొగిడ్చి — ఉ ఖ ర 8. మ్రొక్కి — కొన్ని ప్రతులలో లేదు. 9. మీరుపని—య. 10. యే నక్షణంబ — త ర; యక్షణంబ — ఆ ఊ.ఋ.ఎ ఒ ఓ.గ జ.బ.య; తత్క్షణంబ— ఔ. 11 ననిపలికె — న. 12 పావనుండు తపోవనంబునకుం — పెక్కు ప్రతులు. 13. కరిగి — ఎ ప.గ డ 14. సేయుచుండె — ఎ.ల.

47 1 గాంచి — స; నందు — ఓ త. 2 డుత్తముండనఘు డాగము — ఔ.ట.ప.ద. 3. తేర్పడన్ — ఈ.ఋ ఓ.ఔ గ చ ఛ.ద.న ప బ య శ ష. 4. జనంబులందు—ప.ఐ, జగత్రయంబు — ఔ; జగంబులెల్ల — ర.వ 5. తనరు — ఒ; పరగ — ఆ. 6. సన్నుతిన్ — స; నొప్పుగన్ — క.త.ద ప.

48 1. వినుము—య; మఱి—ప ఋ ఒ. 2. దైత్య—ఒ.య లలో లేదు 3. ముని—ఇ.జ.బ.లలో లేదు. 4. యంశావతారంబులు— ఆ.ఔ ఖ చ మ.శ.ష; యంశావతారంబులయందు — ఎ.క; యంశంబుల భీష్మాది—అ.ప.ఒ గ.ద ప.య ర; యంశంబులుదాల్చి—వా 5. కురు—

పుట్టిరి [6]వారల [7]కొలంది [8]యెఱుంగిచెప్ప ననేక కాలం బనేక [9]సహస్ర ముఖం
బుల వారి[10]కైన నలవిగాదనిన [11]విని జనమేజయుండు వైశంపాయనున
కిట్లనియె.

49\. క. అమరాసుర[1]ముఖ్యుల [2]యంశములను మహిఁ బుట్టి సకలజన పాలక సం
[3]ఘములకు భారత రణరంగమునను [4]లయ మొంద నేమి కారణ[5]మనినన్.

50 వ. [1]జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

51 సీ. పరశురాముండు భీకర నిజ కోపాగ్ని [1]నుగ్రుఁడై యిరువదియొక్క[2]మాఱు
ధాత్రీతలం [3]బపక్షత్త్రింబు [4]సేసినఁ దక్షత్త్రసతులు సంతానకాంక్ష
[5]వెలయంగ ఋతుకాలముల మహావిప్రుల దయఁ జేసి [6]ధర్మువు దప్పకుండఁ
బడసిరి [7]పలువురఁ గొడుకులఁ గూఁతుల నిప్పాటఁ దక్షత్ర [8]మెసఁగి యుర్విఁ

ఆ. [9]బర్వి రాజధర్మ [10]పద్ధతి ననఘమై, జార చోరదుష్టజనుల బాధఁ
[11]బొరయ కుండ నిఖిల భూ ప్రజాపాలనఁ, [12]జేయుచుండె శిష్టసేవ్య మగుచు.

అ.ఔ.గ.ట ద ప. 6. వారి — పెక్కు ప్రతులు 7. కొలందులె - ఆ ఎ.ల. 8 యెరింగింప - ఐ ఒ న ; యెరిగి సవిస్తరంబుగా జెప్ప - ట త.ద ప. 9 ముఖసహస్రంబులు గల — న ; సహస్ర - ఊ. లో లేదు 10. కైనను నలవి—ఊ.ఋ ఓ వ ర 11 విని — ట.ర.లలో లేదు

49 1. వీరుల — ఆ ఊ ఓ.చ డ ద.మ య.ర.శ ప. 2 యంశమున మహింబుట్టి — ల. 3 ఘమునకు — కొన్ని ప్రతులు. 4. మడియంగ — ఖ 5. మనఘా — ఔ జ త ద మ.య ర.

50 1. అని యడిగిన — ఔ.ర ; అనిన విని — త.న.

51 1. యొలయంగ — ఏ. 2. మాటు — ఊ ఐ.ఓ.ట. 3 బునక్షత్రింబు — ఊ ; బునిక్షత్రింబు — ఋ 4. గా జేయు — ఔ. 5 గలయంగ — ఊ. 6. ధర్మము — ఉ.ర. 7. పలువురు — పెక్కు ప్రతులు 8. మెల్లనుర్వి — కొన్ని ప్రతులు: మెల్ల యుర్వి — న. 9. బరగి — ఔ. 10 పద్ధతి ననఘమై — ఆ ఈ ఊ ఎ ఏ ఐ ఒ గ ట.ద.ప ; పథ నీతి ననఘమై—స, పథనీతి విడువక—వా. భాసం. 11. బొందకుండ—న. 12. జేయుచుండ్రి …… సేవ్యులగుచు — మ.

52 వ. [1]ఇట్లు బ్రాహ్మణవీర్యప్రభవు లయిన క్షత్త్రియులు ధర్మమార్గంబునం [2]బ్రజాభిరక్షణంబు సేయుటం జేసి వర్ణాశ్రమ [3]ధర్మస్థితులు [4]దప్పక ప్రవర్తిల్లుటయు బ్రహ్మక్షత్త్రంబుల కాయు[5]ర్వర్ధనంబును ననవరత యాగ తర్పిత పర్జన్య ప్రసాదంబు[6]నం గోరిన యప్పుడు వానలు [7]గురియుచు సకలసస్యసమృద్ధియుఁ [8]బ్రజావృద్ధియు [9]నైన [10]భూదేవి ప్రజాభార పీడితయై [11]సురాసురముని గణ పరివృతులై యున్న హరి హర హిరణ్యగర్భుల [12]కడకుం జని యిట్లనియె.

53 క. భూరి ప్రజానిరంతర, భారము దాల్పు టిది కరము భారము దయతో
మీ రీభారమునకుఁ బ్రతీ,కారము గావించి నన్నుఁ గావుం డనినన్.

54 క. వనజాసను ననుమతమున, వనరుహనాభుండు వాసవ[1]ప్రముఖ సుప
ర్వ [2]నికాయాంశంబులతోఁ, దనరఁగఁ బుట్టించె నుర్విఁ దన [3]యంశమ్మున్.

55 క. దితిసుత దానవ యక్ష, ప్రతతుల యంశములఁ బుట్టి ప్రజ[1]లకు విహితా
హితు లగుచుండి రనేకులు, [2]జిత[3]కాశులు ధరణి[4]పతులు శిశుపాలాదుల్.

56 చ. అతుల బలాఢ్యులైన యమరాంశ సముద్భవు లెల్లఁ బాండు భూ
పతిసుతపక్షమై [1]సురవిపక్ష గణాంశజు లెల్ల దుర్మదో
[2]ద్ధత కురురా[3]జ పక్ష మయి ధారుణిభారము [4]వాయ [5]ఘోర భా
రతరణభూమి నీల్గిరి పరస్పర యుద్ధము సేసి వీరులై.

52 1 మఱియు — కొన్ని ప్రతులు. ఆ.య. 2. బ్రజారక్ష — కొన్ని ప్రతులు. 3 ధర్మంబులు — పెక్కు ప్రతులు 4. తప్పకుండ వర్తిల్లుటయు — న ; వర్తిల్లుటయు — పెక్కు ప్రతులు. 5. ర్వృద్ధియు — ఊ.జ. 6. నం జేసి — న.ల. 7. గురియుటయు — పెక్కు ప్రతులు. 8. బ్రజావృద్ధియు — కొన్ని ప్రతులలో లేదు 9. నై యున్న — అ.బొ.డ.ద. 10 భూమిదేవి — య.ర.వ. 11. సకలసురాసుర — న ; సురముని గణ — య. 12 పాలికిం — ఖ ట.

54 1. ప్రభృతి — త. 2. నిజాంశంబు — ఏ. 3. యంశమునున్ — భా. సం.

55 1. లకును హితా — ఈ.ఎ.ఖ.ర. 2. శ్రితమాయులు — వ. 3. కాములు — కొన్ని ప్రతులు ; కాయులు — స. 4. మీఁద — ఋ.ఎ.స.

56 1. యసుర పక్ష — య ; యసుర వంశ — వ. 2. ద్ధతిఁ గురు — ట.ప.ర. 3. జు — య ర. కొన్ని ప్రతులు. 4. వాయుపొంగె — డ.య. 5. భూరి — బొ.మ.

57 వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె.

58 క. ఆదిత్య దైత్య దానవు, లాదిగఁ గల భూతరాశి [1]దగు సంభవమున్
మేదినిఁ దదంశముల మ,ర్త్యోదయ[2]ములు నాకుఁ జెప్పు మొగి నేర్పడఁగన్.

—: దేవదానవ ప్రముఖుల యుత్పత్తి క్రమము :—

సం. 1-59-9

59 వ. అనిన విని జనమేజయునకు వైశంపాయనుం డిట్లని చెప్పెఁ [1]దొల్లి సకల జగదుత్పత్తి [2] నిమిత్తభూతుండైన బ్రహ్మకు మానసపుత్త్రులైన మరీచియు నంగిరసుండును నత్రియుఁ [3]బులస్త్యుండును బులహుండును గ్రతువును నను [4]నార్వురు పుట్టిరందు మరీచికిఁ గశ్యపప్రజాపతి పుట్టెఁ గశ్యపువలనఁ జరాచర భూతరాశి [5]యెల్ల నుద్భవిల్లె [6]నెట్లనిన బ్రహ్మదక్షిణాంగుష్ఠంబున దక్షుండును వామాంగుష్ఠంబున [7]ధరణియను స్త్రీయునుం బుట్టిన [8]యయ్యిరువురకును.

60 క. సుతు లనఘులు వేవురు దమ,యుతులై యుదయించి సాంఖ్యయోగాభ్యాసో
న్నతిఁ జేసిముక్తులై [1]భూ,రితేజు లందఱును నూర్ధ్వరేతసు లైనన్.

61 వ. పదంపడి యేఁబండ్రు గూఁతులుం బుట్టిన వారల నెల్ల దక్షుం డపుత్త్రకుండు గావునఁ [1]బుత్త్రీకరణంబు సేసి యందుఁ గీర్తి లక్ష్మి ధృతి మేధాపుష్టి శ్రద్ధా క్రియా బుద్ధి లజ్జా మతులను [2]వనితలఁ బదుండ్రను ధర్మునకును మనువున

58 1. కగు — ఐ.మ ర ; నగు—ఇ.ఈ.త.శ.ష. 2. ములు చెప్పునాకు—కొన్ని ప్రతులు

59 1. దొల్లి—లేదు కొన్నిప్రతులు 2. హేతుభూతుం—ఖ.బ ; నిమిత్త హేతుభూతుం—మ ర.ల.శ.ష. 3. బులస్తియు — కొన్ని ప్రతులు. 4. నార్వురు కొడుకులు — అ.ఆ.ఊ.ఏ.ఓ.క.గ.జ డ ప.య.ర. 5. యెల్ల — కొన్నింట లేదు. 6. నది యెట్లనిన — కొన్ని ప్రతులు. 7. వీరణి [వారుణి — వరుణి]—అని కొన్నిప్రతులలో కలదు. సంస్కృత మూలమునందు దక్షుని భార్య పేరు కనబడలేదు 8 యయ్యిద్దరకును— పెక్కుప్రతులు.

60 1. పూరిత తేజులు వార లూర్ధ్వరేతసులైనన్—ర.

61 1. పుత్త్రికాకరణంబు — పెక్కు ప్రతులు. మ.వ ; పుత్త్రికాస్థాపయామాస సప్త పుత్రః ప్రజాపతిః 1—60—11 భం. 2 వనితల — పెక్కు ప్రతులలో లేదు.

కిచ్చె నశ్విన్యాదులైన యిరువదేడ్వురను జంద్రునకిచ్చె నదితి దితిదను కాలానాయు స్సింహికా ముని కపిలా వినతా క్రోధా [3]ప్రాధా[4]క్రూరా కద్రువలను పదుమువ్వురను గశ్యపున కిచ్చె నం దదితియను దానికి ధాతృ మిత్రార్యమ శక్ర వరుణాంశు భగవివస్వత్పూష సవితృ త్వష్టృ విష్ణు లనంగా ద్వాదశాదిత్యులు పుట్టిరి[5] మఱియును.

62 క. దితి యను దానికి నప్రతి, హతబలుఁడు హిరణ్యకశిపుఁ డనఁబుట్టె సుతుం
డతనికి నేవురు పుట్టిరి, ప్రతాప [1]గుణయుతులు సుతులు ప్రహ్లాదాదుల్.

63 వ. ఆ ప్రహ్లాద సంహ్లాదానుహ్లాద శిబి బాష్కళుల యందుఁ బ్రహ్లాదునకు విరోచన కుంభ నికుంభు లనంగా మువ్వురు పుట్టిరందు విరోచనునకు బలిపుట్టె బలికి బాణాసురుండు పుట్టె దను వను దానికి విప్రచిత్తి శంబర సముచి [1]పులోమాసి లోమకేశి దుర్జయాదు లయిన దానవులు నలువండ్రు [2]పుట్టిరి వారల పుత్త్రి పౌత్త్ర [3]వర్గం బసంఖ్యాతంబై ప్రవర్తిల్లెఁ గాల యను దానికి వినాశన క్రోధాదు [4]లెనమండ్రు [5]పుట్టిరి.

64 ఆ. [1]అజితశక్తియుతు[2]ల నాయువ యనుదాని, కజరు లధిక[3]వీరు లతుల భూరి
భుజులు శక్రరిపులు పుట్టిరి నలువురు, [4]విక్షుర బలవీర వృత్రు లనఁగ.

3. 'ప్రావా', 'ప్రాధా' అనురూపములు సంస్కృతమూలముల గలవు. 4. 'అరిష్టా'భం. కొన్నిసంస్కృత ప్రతులలో 'క్రూరా' అనియు గలదు. 5. ఈ వచనముల యందెల్ల నామమాలలు అన్యోన్యవిరుద్ధములై సంస్కృతముతో వివదించుచున్నవి

62 1. గుణ—మ య ర.ల స గుణహేతులు—న.వ ; బలయుతులు — వా ; ప్రతాప దర్పయుత సుతులు ప్రహ్లాదాదుల్ — ఔ.జ.ట.వ.

63 1 పులోమ ప్రముఖులైన దానవులు నలువుండ్రు — పెక్కు ప్రతులు. 2. పుట్టిరి మరియు దను వంశంబున ననేక రాక్షసులు పుట్టిరి. అమృత ప్రలంబ నరక వాతాపి శత్రుతపన నవ దనిష్ఠ దనాయు దీర్ఘజిహ్వులను పదుండ్రు దానవులు పుట్టిన— ద ; దను పుత్త్రా మహారాజ దశదానవ పుంగవాః ఏకాక్షోమృత పావీరః ప్రలంబ నరకావపి వాతాపిశ్శత్రుతపనశ్శఠశ్చైవ మహాసురః గవిష్ఠశ్చవ నాయుశ్చ దీర్ఘజిహ్వశ్చ దానవః భం. 1_59_27, 28.3 సంఘాతంబు — ద. 4 లైన వారెనమండ్రు—య 5. పుట్టిరి మరియును—క.ర

64 1. అధిక—ఆ.ఔ.ర ; అమిత—య ; అతుల—స. 2 అనాయుష—ఆ.ఈ ఉ.ఋ. ఏ.శ ; అనాయుషి — య అనాయుః [ప్రథమ] [అనాయుషః (షష్ఠి) మూలము] 3 వీర్యు—ఉ ఒ వా శ. 4 విజయధీరవీర వృత్రులనఁగ ; వీరబల తితిక్షు విక్షుతులన, విజయ వీర విలయ వృతులనంగ — ఇత్యాదిగాపాఠ భేదము లెన్నో యున్నవి. కాని మూలమున "విక్షురో బలవీరేచ వృత్రశ్చైవ మహాసురః" భం. 1—59—32.

65 వ. మఱియు సింహిక యను దానికి రాహువుపుట్టె ముని యను దానికి భీమ సేనోగ్రసేనాదు లయిన గంధర్వులు పదార్వురు పుట్టిరి [1] కపిల యను దానికి నమృతంబును గో[2]గణంబును[3] బ్రాహ్మణులును ఘృతాచీ మేనకాదు లయిన యప్సరసలును బుట్టిరి వినత యనుదానికి ననూరుండును గరుడండును బుట్టి రం దనూరునకు [4]శ్యేని యను దానికి సంపాతి జటాయువులు పుట్టిరి [5]క్రోధ యను దానికిఁ గ్రోధవశగణంబు పుట్టెఁ [6]బ్రాధ యనుదానికి సిద్ధాదులు పుట్టిరి క్రూర యనుదానికి సుచంద్ర చంద్ర హంత్రాదులు పుట్టిరి కద్రువ యనుదానికి [7]శేష వాసుకి [8]పురోగమానేక భుజంగముఖ్యులు పుట్టిరి.

66 సీ. మఱి యంగిరసుఁడను మానసపుత్త్రున క[1]య్యుతథ్యుండు బృహస్పతియును
సంవర్తుఁడును గుణాశ్రయ[2]యోగసిద్ధి యన్కూఁతురు బుట్టి రక్కొడుకులందు
[3]విభుఁడు బృహస్పతి వేల్పుల కాచార్యుఁడై లోక[4]పూజితుఁడై వెలింగె
మానుగా నత్రి యన్మానసపుత్త్రున కుద్భవించిరి ధర్మయుతచరిత్రు

ఆ. లఖిల వేద[5]వేదు [6]లార్యు లనేకులు, దీప్తరవి సహస్రతేజు లనఘు
లధిక తర తపోమహత్త్వ సంభృతవిశ్వ, భరులు సత్యపరులు పరమమునులు.

65 1 సురభి— పెక్కు ప్రతులు, మూలమునందు కపిల యనియే కలదు. అమృతం బ్రాహ్మణాగావో గంధర్వాప్సరసస్తథా। అపత్యం కపిలాయాస్తు పురాణేపరికీర్తితం 1—59—50 — భం 2. గణంబులును — వా. శ. కొన్ని ప్రతులు 3 మేనకా సహ జన్యాదులయిన — పెక్కు ప్రతులు. 4. శేని — వా. కొన్ని ప్రతులు 5. సింహికా సుషువే పుత్రం రాహుం చంద్రార్క మర్దనం సుచంద్రం చంద్ర హన్తారం తథా చంద్ర విమర్దనమ్ క్రూరస్వభావం క్రూరాయాః పుత్రపౌత్ర మనంతకమ్. భం. 1—59—30, 31. 6. అనుగ — పెక్కుప్రతులు 7. శేషోఽ నన్తో వాసుకిశ్చ తక్షకశ్చ భుజంగమః కూర్మశ్చ కులికశ్చైవ కాద్రవేయా మహా బలాః — భం 1—59—40 8. ప్రముఖానేక—ఆ

66 1. య్యుచథ్యుండు—స; భండార్కరు ప్రతియందు ఉతథ్యుఁడుఅనియే గ్రహింపఁబడెను. పాదసూచికయందు 'ఉచథ్య' అనుపాఠమును గలదు 2 యోగసిద్ధా — అని భం 3. విభుడు—స. పెక్కుప్రతులు ; వినుము — వా. 4. సంపూజ్యుఁడై — మ. 5. వేద్యు—పెక్కు ప్రతులు 6 లాద్యుల—వా.శ పెక్కు ప్రతులు.

67 వ. మఱియుఁ [1]బులస్త్యుండను మానసపుత్త్రునకుఁ [2]ననేక రాక్షసులు పుట్టిరి పులహుండను మానస పుత్త్రునకుఁ గిన్నర కింపురుషాదులు పుట్టిరి క్రతు వను మానస పుత్త్రునకు సత్యవ్రత పరాయణు లైన పతంగ సహచరులు పుట్టిరి[3]పైతామహుండైన దేవుండను [4]మునికిఁ బ్రజాపతి పుట్టె వానికి ధూమ్రా బ్రహ్మవిద్యా మనస్వినీ [5]రతా శ్వసా శాండిలీ [6]ప్రభాత లనంగా నేడ్వురు భార్యలై రందు ధూమ్రకు ధరుండును బ్రహ్మవిద్యకు ధ్రువుండును మనస్వినికి సోముండును రతకు నహుండును శ్వసకు ననిలుండును శాండిలికి నగ్నియుఁ [7]బ్రభాతకుఁ బ్రత్యూష ప్రభాసు [8]లనంగా నెనమండ్రు వసువు[9]లు బుట్టి రందు ధరుండను వసువునకు ద్రవిణుండును [10]హుతహవ్యవహుండునుం [11]బుట్టిరి ధ్రువుండను వసువునకుఁ గాలుండు పుట్టె సోముండను వసువునకు మనోహర యనుదానికి వర్చసుండును [12]శిరుండును బ్రాణుండును రమణుండును బృథయను కూఁతురునుం బుట్టిరి పృథకుఁ బదుండ్రు [13] గంధర్వపతులు పుట్టిరి యహుండను వసువునకు జ్యోతి పుట్టె ననిలుండను వసువునకు శివ యను దానికి [14]పురోజవుండును నవిజ్ఞాతగతియునుం బుట్టిరి యగ్ని యనువసువునకుఁ గుమారుండు పుట్టెఁ బ్రత్యూషుం డను వసువునకు ఋషి యైన దేవలుండు పుట్టెఁ బ్రభాసుండను వసువునకు బృహస్పతి చెలియలైన యోగ[15]సిద్ధికి విశ్వకర్మపుట్టె.

67 1. పులస్తి యను– కొన్ని ప్రతులు. 2 ననేకులు — అ ఇ గ.ట.డ.న య.ర రాక్షసాస్తు పులస్త్యస్య వానరాః కింనరాస్తథా। పులహస్య మృగాః సింహాః వ్యాఘ్రాఃకింపురుషాస్తథా॥ భం ఈ వచనములు వంశక్రమము విషయమునను పేళ్ళవిషయమునను మూలముతోడను పరస్పరమును విరుద్ధములై యున్నవి పులహస్య మృగాస్సింహాః వ్యాఘ్రాయక్షా మహా మృగాః —॥ పి.పి.ఎస్ ॥. రాక్షసాశ్చ పులస్త్యస్య వానరాః కిన్నరాస్తథా యక్షాశ్చ మనుజవ్యాఘ్ర పుత్రాస్తస్యచధీరుతః॥ వావిళ్ల॥ 3. ఈ వాక్యము వావిళ్ళ వారి సంస్కృత భారతముతో సరిపోవుచున్నది. "పితామహో మునిర్దేవః తస్య పుత్రః ప్రజాపతిః॥ భం 1–60–16, పితామహో మ్మునిర్దేవః తస్యపుత్రః ప్రజాపతిః॥ పి పి ఎస్ ॥ ఇక్కడ పాదసూచియందు 'పైతా మహ, మనుర్దేవ' అని యున్నది. 4. మునికి– పెక్కు ప్రతులు ; దేవమునికి —స. దేవుండను మనువునకు – వా. 5. రసా—పి.పి.ఎస్. గ్రీ. 6. ప్రభాస– పెక్కు ప్రతులు. మూలమునందు ప్రభాత అనియే కలదు 1–60–19. 7. ప్రభాస – పెక్కు ప్రతులు. 8. ప్రభాసులుననంగా—అని యుండ నోపు 9 లును — వా. కొన్ని ప్రతులు. 10. హుతహవ్యవహుడు — పెక్కు తెలుఁగు తాళపత్ర ప్రతులలో లేదు కాని మూలమున గలదు 11 పుట్టె – న. 12. శిశిరుండు — వా. 13. గంధర్వులు – పెక్కు ప్రతులు 14. పురోజవుండు—భం. పి.పి.ఎస్. పెక్కు తాళ పత్రప్రతులు; మనోజవుఁడు – వా. భండార్కరు పాదసూచి 1–60–24 15. సిద్ధ – మూలము.

68 క. ఆ విశ్వకర్మ నిర్మిత. దేవ విమానుండు నిఖిల దివ్యాభరణ
శ్రీ [1]విరచన పరితోషిత, దేవుఁడు శిల్ప ప్రజాపతియు [2]నై నెగడెన్.

69 వ. మఱియు స్థాణునకు మానసపుత్త్రులైన మృగ వ్యాధ శర్వ నిరృత్య జైకపాద
హిర్బుధ్న్య పినాకి [1]దహనేశ్వర కపాలి స్థాణు [2]భవు లనంగా నేకాదశ
రుద్రులు పుట్టిరి [3]మఱి బ్రహ్మ దక్షిణ స్తనంబున ధర్ముండను మనువు పుట్టె
వానికి శమ కామ హర్షు లనంగా ముప్వు[4]రు పుట్టిరి యాముప్వురకుఁ గ్రమం
బునఁ బ్రాప్తి రతి [5]నందు లనంగా ముప్వురు భార్యలైరి సవితృనకు బడబా
రూపధారిణి యైన త్వాష్ట్రికి [6]నశ్వినులు పుట్టిరి బ్రహ్మ హృదయంబున
భృగుండు పుట్టె వానికిఁ గవిపుట్టె వానికి శుక్రుండు పుట్టి యసురుల కాచా
ర్యుండయ్యె వానికిఁ [7]జండామర్క [8]త్వష్టృ ధరాత్త్రి లనంగా నలువురు
గొడుకులు పుట్టిరి వా రసురులకు [9]యాజకులైరి మఱియును.

70 సీ. [1]విగతాఘుఁ డైన యా భృగునకుఁ బుత్త్రుఁడై చ్యవనుండు పుట్టె భార్గవ [2]వరుండు
జనవంద్యుఁ డతనికి మను[3]కన్యకకుఁ బుట్టె నూరుల [4]నౌర్వుండు భూరికీర్తి
యతనికి నూర్వురు [5]సుతులు ఋచీకాదు లుదయించి రఖిల భూవిదిత తేజు
[6]లందు ఋచీకున కొందంగ జమదగ్ని యను ముని పుట్టె నాతనికిఁ బుట్టి

68 1. విరచిత — పెక్కు తాళపత్రప్రతులు 2. నై పరగెన్ — పెక్కు ప్రతులు; ననబరగెన్ — ఊ డ.ర.

69 1 భవనః — పి పి.ఎస్; వామదేవుడని కొన్ని తాళపత్రప్రతులలో కలదు. కాని దానికి మూలము కనబడలేదు 2. భగ్గు— వా భవః—అనిమూలము. పెక్కు తాళపత్ర ప్రతులు 3. "మఱి" పెక్కు ప్రతులలో లేదు. 4. రు కొడుకులు—ఊ న. 5 నందీతు భార్యాహర్షస్య అనిమూలము 6 నాశ్వినులు—వా ళ 7. జండామర్క — పెక్కు ప్రతులలో లేదు. 8 త్వష్ట్రిధాతృభద్ర కర్ములనంగా — న. పెక్కు ప్రతులు. 9. యాజకులైరి — పెక్కుప్రతులు; యాజ్ఞికులైరి — వా మూలము— అసురయాజకాః 1—59—35.

70 1. విగతాశుడైన — ఊ.ప 2. కులుండు — య. 3. కన్యకును — ఇ.ఒ బొ.బ. 4 నౌర్వుడన్భూరి కీర్తి — అ.ఒ.గ.జ ద న.ర. 5. సుతవరుల్ ఋచికాదులు — పెక్కుప్రతులు, ఋచీకస్తస్య పుత్రస్తు. భం. 1—60—46. 6. అందు నాఋచికున—

ఆ. రలఘుమతులు సుతులు నలువురు వారిలోఁ, బరశురాముఁడాదిపురుష[7]మూర్తి
దండితాహితుండు [8]గొండుక యయ్యును, దద్గుణములందుఁ బెద్ద యయ్యె.

71 వ. మఱియు బ్రహ్మకు [1]ధాతయు విధాతయు ననంగా నిద్దఱు మను సహాయులై పుట్టిరి వారి[2]తోడన లక్ష్మి పుట్టె [3]దానికి మానసపుత్త్రు లనేకులు [4]పుట్టిరి వరుణునకు జ్యేష్ఠకు బలుండును [5]సుర యను కూఁతురునుం బుట్టిరి సురయందు ధర్మండు పుట్టె నాయధర్మునకు నిరృతికి భయ మహాభయ మృత్యువు లనఁగా ముగ్గురు పుట్టిరి మఱియుఁ [6]దామ్రకుఁ గాకియు శ్యేనియు భాసియు ధృతరాష్ట్రియు శుకియు నన నేవురు[7]కన్యలు పుట్టిరి యందుఁ గాకి యను దానికి [8]నులూకంబులు పుట్టె శ్యేనియను దానికి [9]శ్యేనంబులు పుట్టె భాసి యను దానికి భాసగృధ్రాదులు పుట్టె ధృతరాష్ట్రి యను దానికి హంస చక్ర[10]వాకంబులుపుట్టె శుకియను దానికి శుకంబులు పుట్టె మఱియుం[11]గ్రోధ నకు మృగియు మృగమందయు హరియు [12]భద్రమనసయు మాతంగియు శార్దూలియు శ్వేతయు సురభియు సురసయు [13]ననఁ దొమ్మండ్రు పుట్టి రందు మృగియను దానికి మృగంబులు పుట్టె మృగమంద యనుదానికి ఋక్ష చమర [14]సృమరాదులు పుట్టె హరి యనుదానికి వానరగణంబులు పుట్టె భద్ర

న యు.స. పెక్కు ప్రతులు 7. నినుడు — పెక్కు ప్రతులు. 8. గొండిక — ఇ.ఔ.చ.న.ర.శ ష స, గొండొక — మ యు.స; కొండిక — కొన్ని ప్రతులు

71 1 ద్వౌపుత్రౌ బ్రహ్మణస్త్వన్యౌ యయోస్తిష్ఠతి లక్షణమ్ లోకేధాతా విధాతాచ యౌస్థితౌ మనునాసహ॥ 1—60—49 ఇచ్చట పౌ్రప్రతిలో సూర్య చంద్ర వంశరాజుల పట్టికతోఁ గూడిన పెద్ద వచన మున్నది 2. తోడనె (న) లక్ష్మియుంబుట్టె — పెక్కు ప్రతులు 3. దానికి — పెక్కు ప్రతులు, లక్ష్మికి — వా. 4. పుట్టిరి మఱియు — పెక్కుప్రతులు. 5 శుక్రాః పుత్రం బలం విద్ధి సురాం చ సురనందినీమ్. 1—60—51. సురనందిని యని కొన్ని ప్రతులు. 6 వారికి — ఇ.ఈ ఉ ఊ. ఋ ఎ. ఏ ఓ. జ. త ప బ.; ఇచ్చట మూలమున 'తామ్ర' అని కలదు. తామ్రాతుసుషువేదేవీ 1—60—54 వానికి — ఐ.డ 7. కన్యకలు పెక్కు ప్రతులలో లేదు; కూఁతులు — జ.ఢ ర. 8. గాకోలూకంబులు పుట్టె — పెక్కు ప్రతులు. 9. శ్యేన కపోతంబులు — పెక్కు ప్రతులు; శ్యేన గృధ్రాదులు — త. 10. వాకబక బలాక టిట్టిభంబులు — పెక్కు ప్రతులు. 11. నవక్రోధవశా నారీః ప్రజజ్ఞే హ్యాత్మసంభవాః మృగీంచమృగ మందాంచ హరిం భద్ర మనామపి. భం. 1—60—58; కశ్యపునకు మృగియనుదానికి — పెక్కుప్రతులు. 12 భద్రమదయు — ర, భద్రమందయు — కొన్ని ప్రతులు; భద్రమతియు — ఆ.న. 13. ననలయు ననఁబదుండ్రు — శ.ష; ఐ బ.మ యు.ర. లలో సురభి లేదు — ఎనమండ్రు పుట్టిరని కలదు. 14. సృమర — కొన్ని ప్రతులలో లేదు.

మనస యనుదానికి [15]నైరావణంబు పుట్టెనైరావ[16]ణంబునకు దేవనాగంబులు పుట్టె మాతంగి యనుదానికి [17]గజంబులు పుట్టె శార్దూలి యనుదానికి సింహ వ్యాఘ్రంబులు పుట్టె శ్వేత యనుదానికి దిగ్గజంబులు పుట్టె సురభి యను దానికి [18]రోహిణియు గంధర్వియు [19]ననలయు ననం బుట్టి రందు రోహి ణికిఁ బశుగణంబులు పుట్టె [20]గంధర్వి [21]యనుదానికి హయంబులు పుట్టె ననలకు గిరి వృక్ష లతా గుల్మంబులు పుట్టె [22]సురసకు సర్పంబులు పుట్టె నిది [23]సకల భూత సంభవ ప్రకారంబు.

72 చ. దివిజమునీంద్రదానవదితి ప్రభవాది సమస్త భూత సం
భవముఁ గృతావధాను లయి భక్తిమెయిన్ విను[1]చున్న పుణ్యమా
నవులకు [2]నిక్కువం బగు మనఃప్రియ నిత్యసుఖంబులుం జిరా
యువు బహుపుత్త్రిలాభ[3]విభవోన్నతియుఁ దురి[4]తప్రశాంతియున్.

—: దేవదానవాద్యంశములచే భూమియందుఁ బుట్టిన వారి క్రమము :—
సం. 1–57–84

73 వ. మఱియు మర్త్యలోకంబునందు దేవ దైత్య [1]దానవుల యంశావతారంబు[2]ల వివరించెద వినుము.

15. నైరావతంబు – కొన్ని ప్రతులు. 16. వతంబు — పెక్కు ప్రతులు. 17. మాతంగంబులు—అ.ఏ క మదగజంబులు – ద 18. రోహిణియు భద్రాంగియు; పెక్కుప్రతులు. తథా దుహితరౌ రాజన్ సురభిర్వై వ్యజాయత రోహిణీం చైవ భద్రం తే గంధర్వీంతుయశస్వినీమ్ భం 1–60–64 19 ననలయు—అనునది పెక్కు ప్రతులలో లేదు విమలామపి భద్రం తే హ్యనలామపి భారత — వావిళ్ల వారి తెలుఁగులిపి ప్రతి 20. భద్రాంగికి — పెక్కు ప్రతులు. 21. యనుదానికి... ......ననలకు — పెక్కు ప్రతులలో లేదు సప్తపిండ ఫలాన్వృక్షా ననలాపి వ్యజాయత. భం 1–60–66 22. సురసకు...... పుట్టె — కొన్ని ప్రతులలో లేదు (గృ) రుహయను దానికి వృక్షంబులును వీరుధయను దానికి లతాగుల్మంబులును బుట్టె — ద పుష్పైః ఫలగ్రహాన్ వృక్షాన్ రుహాయాః ప్రసతాన్ విభో... లతాగుల్మానివల్లీశ్చ త్వక్సార తృణజాతయః వీరుధాయాః ప్రజాస్తాస్యుః —పి.పి. యస్ 1–57–74,75. 23 సకల చరాచరభూత — ఊ బ

72 1 చుండు — పెక్కు ప్రతులు. 2 విశ్రుతంబగు — జ.ధ. 3. విభవోన్నతులున్— అ.ఉ ఎ ఏ ఐ.గ జ.ట.డ.త.ప.బ య. 4. తోపశాంతియున్ — జ డ.

73 1. దానవాదుల — అ.ఏ ఐ.క.గ.న ; దానవయక్ష పక్షిగంధర్వాదుల యంశావతారంబున బ్రభవించిన వారల తెఱంగు వినుము — ఊ ఓ.య. 2. ల వివరించెద — పెక్కు ప్రతులలో లేదు ; లుచెప్పెద – ఔ.

74 క. యాదవవంశంబున [1]జగ, దాదిజుఁడగు విష్ణుదేవు నంశంబున ను
త్పాదిల్లెఁ గృష్ణుఁ [2]డపగత, ఖేదుఁడు వసుదేవ దేవకీదేవులకున్.

75 క. [1]శ్రీ[2]వెలుఁగ [3]రోహిణికి వసు,దేవున కుదయించె విష్ణుదేవాంశమునన్
భూవంద్యుఁ డనంతుఁడు బల,[4]దేవుండు ప్రలంబముఖ్య దితిజాంతకుఁడై.

76 వ. [1]మఱియు సనత్కుమారు నంశంబునఁ బ్రద్యుమ్నుండు పుట్టె నప్సరసల యంశంబులఁ గృష్ణుని షోడశసహస్రాంతఃపుర వనితలు పుట్టి రయ్యాయి వేల్పుల యంశంబుల[2]యదువృష్ణిభోజాంధక [3]వంశంబుల [4]వీరు లనేకులు పుట్టిరి [5]మఱియు.

77 క. ముదమునఁ బ్రభాసుఁ డను నెని,మిది [1]యగు వసునంశమునను మేదిని భీష్ముం
డుదయించె సర్వవిద్యా,విదుఁ డప[2]జిత పరశురామ వీర్యుఁడు [3]బలిమిన్.

78 క. [1]అనఘుఁడు సురగురు నంశం,బునను భరద్వాజు కలశమునఁ బుట్టె శరా
సన విద్యాచార్యుఁడు [2]భూ, [3]వినుతుఁడు ద్రోణుండు నిఖిల వేదవిదుండై.

74 1 జగదధీశుడగు — ఊ.ప ఓ క ట ప ద.య; జగదాధారుడు విష్ణు — జ; 2. డనుగత ఖేదుడు — మ

75 1 ఈ పద్యము ఎ ప్రతిలో లేదు 2. వెలయు — ఇ.య; వెలయ — ర కొన్ని ప్రతులు. 3 రోహిణీ వసుదేవులకుదయించె — న. 4. దేవుఁడన — ర.

76 1 లక్ష్మియంశంబున... రుక్మిణి యుదయించె — సనత్కుమార — వా శ.శ ష. 2. వృష్ణియదుభోజాంధక — వా.శ. కొన్ని ప్రతులు 3 వంశంబుల యంద నేక — ఇ.ఈ.ప.మ. 4 వీరుల — కొన్ని ప్రతులలో లేదు 5. మఱియు — పెక్కు ప్రతులలో లేదు.

77 1. యవ — $గ_1$.చ.శ.ష 2. గత — గ.$గ_1$ చ.ల.ష. 3. పోరన్ — ర.స.

78 1 అనఘుడగుశుక్రునంశం—ల.స; అనఘుడయి శుక్రు—య.ర; అనఘుండై శుక్రాంశం—మ; ద్రోణుఁడు శుక్రునంశమునఁ బుట్టినట్లు ఆధారము లేదు. ఇచ్చట మూలము 'బృహస్పతేర్బృహత్కీర్తే ర్దేవర్షేర్విద్ధిభారత అంశాద్ద్రోణం సముత్పన్నమ్ భారద్వాజమయోనిజమ్' 1—61—63. 2. జన—య. 3. వినుతుండగు ద్రోణుఁ డఖిల విద్యావిదుఁడై — స.

79 క. [1]అలఘుఁడు కామక్రోధంబుల [2]నేకత్వమునఁ బుట్టె ద్రోణునకు మహా
బలుఁ డశ్వత్థామ రిపుప్రళయాంతకుఁ డస్త్రశస్త్ర [3]పరిణతుఁ డగుచున్.

80 వ. [1]మఱియు నేకాదశ రుద్రుల యంశంబునఁ గృపుఁడు పుట్టె సూర్యునంశం
బునఁ గర్ణుండు పుట్టె ద్వాపరాంశంబున శకుని పుట్టె [2]నరిష్టాపుత్త్రుం డయిన
హంసుండను గంధర్వ [3]విభుండు ధృతరాష్ట్రుం డయి పుట్టె [4]మతి యను
వేల్పు గాంధారియై పుట్టె [5]నయ్యుద్ధఅకుం గలియంశంబున దుర్యోధనుండు
పుట్టెఁ బౌలస్త్యభ్రాతృవర్గంబు [6]దుశ్శాసనాది దుర్యోధనానుజశతంబై పుట్టె
హిరణ్యకశిపుండు శిశుపాలుండై పుట్టె [7]సంహ్లాదుండు శల్యుండై పుట్టె [8]నను
హ్లాదుండు ధృష్టకేతుండై పుట్టె శిబియనువాఁడు [9]ద్రుముఁడై పుట్టె బాష్క
ళుండు భగదత్తుఁడై పుట్టె విప్రచిత్తి యను దానవుండు జరాసంధుండై పుట్టె
నయశ్శిరుండును నశ్వ[10]శిరుండును నయశ్శంకుండును గగన మూర్ధుండును
వేగవంతుండును నను వారేవురు దానవులు గేకయరాజు లయి పుట్టిరి కేతు
మంతుం డమితౌజుండై పుట్టె స్వర్భానుం డుగ్రసేనుండై పుట్టె జంభుండు
విశోకుండై పుట్టె నశ్వపతి కృతవర్మయై పుట్టె వృషపర్వుండు దీర్ఘప్రజ్ఞుండై
పుట్టె నజరుండు మల్లుండై పుట్టె నశ్వగ్రీవుండు రోచమానుండై పుట్టె
సూక్ష్ముండు బృహద్రథుండై పుట్టెఁ దుహుండుఁ డను వాఁడు సేనాబిందుండై
పుట్టె నేకచక్రుండు ప్రతివింధ్యుండై పుట్టె విరూపాక్షుండు చిత్రవర్మయై

79 1. అలుకమెయి — వ 2. యంశంబునందు — అ ఋ ఔ ద స 3. పరిణత
మతియై — ఇ ఉ ఋ ఐ ఒ.క త.ద. న.స; పరిణతు డుర్విన్ — అ ఈ ఊ ఎ ఏ.
గ డ ఒ య ర.

80 1 మఱి — ర. 2 నరిష్ట పుత్త్రుండయిన — పెక్కు ప్రతులు 3 పతి —
పెక్కు ప్రతులు 4. సుమతి — అ.ఔ జ.ద.త భం (పారాం) 5 మఱియు నయ్యుద్ధ
అకుం — చ త వా.శ.ష ళ, నయ్యురుపురకు — ఈ ఉ.ఓ న. 6 దుశ్శాసనాది —
కొన్ని ప్రతులలో లేదు. కాని మూలమున గలదు. పౌలస్త్యా భ్రాతరస్సర్వే జజ్ఞి
రే మను జేష్విహ శతం దుశ్శాసనాదీనాం సర్వేషాం క్రూరకర్మణాం 1–61–82
7. సంహ్రాదుఁడు — భం. 8. ననుహ్రాదుండు — భం. 9. ద్రుమ ఇత్యభి
విఖ్యాతః —సంస్కృతమూలము ; ద్రుమసేనుండై — వా.శ; గ ం ద్రుమ
సేనుఁడై పుట్టెనని మూలము 1–61–32 10. శీర్షుండు — హా.శ. అయశ్శిరా

పుట్టె [11]హరుండును నహరుండును సుబాహుబాహ్లీకులై పుట్టిరి [12]చంద్రవక్త్రుండు ముంజకేశుండై పుట్టె నికుంభుండు దేవాపియై పుట్టె శరభుండు సోమదత్తుండై పుట్టెఁ జంద్రుండు [13]చంద్రవర్మయై పుట్టె నర్కుండు ఋషికుండై పుట్టె మయూరుండు [14]విశ్వుండై పుట్టె సుపర్ణుండు [15]క్రోధకీర్తియై పుట్టె రాహువు క్రోధుండై పుట్టెఁ జంద్రహంత శునకుండై పుట్టె నశ్వుం డనువాఁ డశోకుండై పుట్టె భద్రహస్తుండు నందుండై పుట్టె దీర్ఘజిహ్వుండు గాశిరాజై పుట్టెఁ జంద్రవినాశనుండు జానకియై పుట్టె [16]బలీనుండు పౌండ్రమత్స్యుండై పుట్టె వృత్రుండు మణిమంతుండై పుట్టె [17]గాలాపుత్త్రులెనమండ్రు క్రమంబున జయత్సేనాపరాజిత [18]నిషాదాధిపతి శ్రేణిమన్మహాజోఽభీరు సముద్రసేన బృహత్తులై పుట్టిరి క్రోధవశ[19]గణంబు వలన మద్రక కర్ణవేష్ట సిద్ధార్థ కీటక సువీర సుబాహు మహావీర బాహ్లీక క్రథ విచిత్ర సురథ శ్రీమన్నీల చీరవాసో భూమిపాల దంతవక్త్ర రుక్మి జనమేజయాషాఢ వాయువేగ భూరితేజ ఏకలవ్య సుమిత్ర వాటధాన గోముఖ కారూషక క్షేమధూర్తి శ్రుతాయు రుద్వహ బృహత్సేన క్షేమాగ్రతీర్థ కుహర మతిమదీశ్వరాదు లనేకులు పుట్టిరి కాలనేమి కంసుండై పుట్టె స్త్రీపుంస రూపధరుం

అశ్వశిరా అయశ్శంకుశ్చవీర్యవాన్. 1-61-10 11 హరస్త్వరిహరోవీర ఉ ఆసీ ద్యోదానవో త్తమః సువాస్తు (సుబాహు) రితివిఖ్యాతః సజజ్ఞేమనుజర్షభః అహరస్తు మహాతేజాః శత్రుపక్షక్షయంకరః బాహ్లీకోనామరాజా స బభూవ ప్రథితక్షితౌ 1-61-24,25. 12 నిచంద్రశ్చంద్ర వక్త్రశ్చ — అని మూలము 13. చంద్రస్తు దితిజశ్రేష్ఠో లోకేతారాధిపోపమః చంద్రవర్మేతి విఖ్యాతః కాంభోజానాం నరాధిపః పి పి ఎస్ అర్కఇత్యభివిఖ్యాతోయస్తు దానవపుంగవః ఋషికో (ఋషికో) నామరాజా ఉఽసీత్ బభూవ ఋషిసత్తమః 14. పశుండై — వా 15. కాలకీర్తి — భం. 16. బలవీర — భం, ప్రవీర - పి.పి ఎస్. 17 కాలకాయాస్తు — భం. 18. నిషధాధిప — వా.శ

19 క్రోధోవిచిత్ర్యః సురసః శ్రీ మాన్నీలశ్చ భూమిపః వీరధామాచ కౌరవ్య భూమిపాలశ్చ నామితః దంతవక్త్రశ్చ నామాసీత్ దుర్జయశ్చైవ నామతః రుక్మీచ నృపశార్దూలో రాజాచ జనమేజయః ఆషాఢో వాయువేగశ్చ భూరితేజా స్తథైవచ ఏకలవ్య స్సుమిత్రశ్చ వాటధానో ఽథ గోముఖః కారూపకాశ్చ రాజానః క్షేమధూర్తి స్తథైవచ శ్రుతాయు రుద్ధవశ్చైవ బృహత్సేన స్తథైవచ క్షేమోగ్రతీర్థః కుహరః కలింగేషునరాధిపః మతిమాన్ శ్చ మనుష్యేంద్ర ఈశ్వరశ్చేతివిశ్రుతః గణాత్క్రోధవశాదేవం రాజపూగో ఽ భవత్క్షితౌ — ఇందు వేరే అచ్చులో నున్న పదములు తెలుఁగుతో సమన్వయించుచున్నవి. తక్కినవి కొంచెము భిన్నముగా నున్నవి "మద్రక"

డైన గుహ్యకుండు శిఖండియై పుట్టె మరుద్గణాంశంబునఁ బాండురాజు
పుట్టె.

81 క. మరుతుల యంశంబునఁ బుట్టిరి ముువ్వురు వివిధ రణ[1]ప్రతిష్ఠ బలులు సు
స్థిరయశులు ద్రుపద సాత్యకి, విరాట భూపతులు భువనవిశ్రుత [2]చరితుల్.

82 క. మాండవ్యుం డను మునివరు, చండతర క్రోధజనిత శాపంబున ధ
ర్ముం డఖిల ధర్మతత్త్వవిదుం[1]డగు విదురుఁ డనఁ బేర్మితో నుదయించెన్

83 క. ప్రియ మొనరఁగ సిద్ధియు బుద్ధియు నను దేవతలు వసుమతిని గుంతియు మా
ద్రియునై పుట్టిరి పాండు, ప్రియ పత్నులు నిఖిల జగదభీష్ట చరిత్రల్.

84 సీ. యమునంశమునఁ బుట్టె నధిపతి ధర్మజుం డనిలాంశమునఁ బుట్టె ననిల[1]జుండు
శక్రాంశమున ధనంజయుఁ డుదయించె [2]నశ్వినులయంశము[3]ల నూర్జితులు నకుల
సహదేవులనవద్య చరితులు పుట్టిరి శ్రీమూర్తియై యాజ్ఞసేని పుట్టె
నగ్నియంశమున జితారి ధృష్టద్యుమ్నుఁ డనఁ బుట్టె ద్రుపదరాజాన్వయమున

ఆ. ననఘ యిది సురాసురాంశావ[4]తారకీర్తనము దీని [5]భక్తిఁ దవిలి వినినఁ
జదివి నను సమస్త జనులకు నఖిల దేవాసురాదు లిత్తు రభిమతములు

85 వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె.

మొదలు "బాహ్లీక" వరకు కొన్ని పేర్లు మూలమునలేవు తాళపత్ర ప్రతులీపేళ్ల విష
యమున మిక్కిలి భేదించుచున్నవి

81 1. వరిష్ఠ — ప; ప్రకృష్ట — త. 2. శౌర్యుల్ — పెక్కు ప్రతులు. స; కీర్తుల్ —
ఎ ట.త.ద

82 1. డై — వా శ; డగు విదురుడయి పేర్మితో — ఇ ఉ.ఒ.గ డ.ద.బ.మ.

84 1. సుతుడు — పెక్కుప్రతులు 2. నా — వా శ. 3. న — పెక్కు ప్రతులు.
4. తరణ — మ. 5. వినినఁ దవిలిభక్తి — వా.శ.

86 సీ. అభ్యస్త వేదవేదాంగులు [1]విధిదత్త దక్షిణా[2]ప్రీణిత ధరణిదేవు
లనవరతాశ్వమేధావభృథస్నాన పూతమూర్తులు కృతపుణ్యు లహిత
వర్గజయుల్ ప్రాప్త వర్గచతుష్టయుల్ [3]సత్త్వాది సద్గుణ జన్మనిలయు
లా భరతాది మహామహీపాలకు లిద్ధ[4]యశోర్థు లెందేనిఁ బుట్టి

ఆ. రట్టి [5]పౌరవాన్వయంబుఁ బాండవనృప, రత్నములకు వారిరాశి యైన
దాని వినఁగ [6]వలతుఁ దద్దయుఁ [7]బ్రీతితో, విప్రముఖ్య నాకు విస్తరింపు.

87 వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

—: కౌరవ వంశ వివరణము :-

సం. 1-70-10

88 చ. నిరుపమ ధర్మమార్గ పరినిష్ఠితులై మహి యెల్లఁ గాచుచుం
బరగిన తొంటి పూరు కురుపాండు మహీశుల [1]పేర్మిఁ జేసి భూ
భర వహనక్షమం బగుచుఁ బౌరవ కౌరవ పాండవాన్వయం
బురుగుణ సంపదం [2]బెరిఁగి యొప్పె సమస్త [3]జగత్ప్ర[4]సిద్ధమై.

89 వ. అది యెట్లనినం [1]దొల్లి దాక్షాయణి యైన యదితికిఁ గశ్యపునకుం బుట్టిన వివస్వంతునకు వైవస్వతుండను మనువును యముండును శనైశ్చరుండును [2]యమునయుఁ [3]దపతియు ననం బుట్టిరందు వైవస్వతుండను మనువు వలన [4]బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రాదు లైన మానవులు పుట్టిరి

86 1 విధ్యుక్త — చ ర.శ.ష.స; వివిధాస్త్ర శస్త్రధను ర్వేదసత్ప్రవీణు — బౌ త. 2. తర్పిత — ఏ. గ.మ శ ష స. 3. సత్యాది — పెక్కు ప్రతులు. య స. 4. యశోమూర్తులెందు — ద ల శ ష స; యశస్కులెందేని — య. 5. కౌరవా — వా.శ. 6. వలయు — ఊ ట 7. వేడ్కతో — మ.

88 1. శక్తిఁ జేసి — వ 2. వెలిగి — పెక్కుప్రతులు 3 జగద్ధితంబుగన్ — వ.వ. 4. సిద్ధియై — ఊ బౌ.క.బ.ర.

89 1. దొల్లి — పెక్కు ప్రతులలో లేదు. 2. మార్తాండస్యాయమీచాపి సుతారాజన్ వ్యజాయత 1—59—15 పి.పి.ఎస్ 3. సావిత్రియుఁ దపతియు—మ ; సరస్వతియు దపతియు — డ 4 బ్రాహ్మణక్షత్రియ — కొన్ని తాళపత్ర ప్రతులు.

మఱియు [5]వానికి వేనప్రముఖు లైన రాజు లేఁబండ్రు పుట్టి వంశకరు లై తమ లోన యుద్ధంబు సేసి [6]మడిసిరి మఱియు నమ్మనుపుత్త్రి యైన యిల యను దానికి సోమపుత్త్రుం డైన బుధునకుఁ బురూరవుఁడు పుట్టి చక్రవర్తి యై.

90 క. ఇమ్మహిఁ [1]త్రయోదశ ద్వీపమ్ములు [2]దన[3]శౌర్యశక్తిఁ బాలించి మదాం
ధ్యమ్మున విప్రోత్తమవిత్తమ్ములు దానపహరించె ధనలోభమునన్.

91 క. విని దాని నుడుపఁగా బ్రహ్మనియుక్తుం డై సనత్కుమారుఁడు మహికిం
జనుదెంచె బ్రహ్మలోకం, బునుండి యనేక దివ్య మునిసంఘముతోన్.

92 వ. పురూరవుండును రాజ్యగర్వంబున నమ్మును[1]లకు దర్శనంబి నొల్లక [2]పరిహరించిన నలిగి వారలు వాని నున్మత్తుంగా శపియించిన వాఁడు గంధర్వ లోకంబున నూర్వశీసహితుం డై యుండెనట్టి పురూరవునకు నూర్వశికి నాయువు ధీమంతుండు నమావసువు దృఢాయువు వనాయువు శతాయువు నను నార్వురు గొడుకులు పుట్టిరం దాయువునకు స్వర్భానవి యనుదానికి నహుష వృద్ధ శర్మ రజి[3]గయానేనసు లనంగా నేవురు పుట్టిరి వారియందు నహుషుండు రాజ్యాభిషిక్తుం డై.

93 మ. చతురంభోధి పరీత భూవలయమున్ సద్వీప సారణ్య స
త్క్షితిభృత్కంబగుదాని భూరిభుజశక్తిం జేసి [1]పాలించుచుం
గ్రతువుల్ నూఱొనరించి కీర్తివెలయంగా దిక్కులన్ నిర్జితా
హితుఁ డై యానహుషుండు దాఁ బడసె దేవేంద్రత్వముం బేర్మితోన్.

5. వానికి — లేని ప్రతులు — క.మ 6. దివంబున కరిగిరి — న; మడిసిరి — శౌ.జ.ట త ద వ; చనిరి — వా.

90 1. నవద్వయ — య; ఇచ్చట మూలమున త్రయోదశ ద్వీపములని మ,లో కలదు. "త్రయోదశసముద్రస్య ద్వీపానశ్నన్ పురూరవాః'' 1–70–17 2. దోశ్శౌర్య శక్తి — న. 3. బాహుశక్తి — ఎ.క.జ ట త.న

92 1. లకవసరం— ఊ.ఓ క.ర.స 2 యపహసించిన — వా శ. "ప్రత్యగృహ్ణన్న చాప్యసౌ'' 1–70–19 3. నహుషం వృద్ధశర్మాణం రజిం రంభమనేనసం — భం 1–70–23

93 1. రక్షింపుచున్ — ఒ గ.త.ర.వ, రక్షించుచుఁ — అ.ఋ.శౌ.ఖ.డ.

94 వ. అట్టి నహుషునకుఁ [1]ప్రియవాస యనుదానికి [2]యతి యయాతి సంయాత్యా యా[3]త్యయతి [4]ధ్రువులనంగా నార్వురు పుట్టిరందు యయాతి రాజై యనేక యాగంబులు సేసి శుక్రపుత్త్రియయిన దేవయానియందు యదు తుర్వ[5]సులును వృషపర్వపుత్త్రియయిన శర్మిష్ఠయందు ద్రుహ్యానుపూరులు ననంగా [6]నేవురు కొడుకులం బడసి రాజ్యంబు సేయుచు శుక్రశాపంబున జరాభార పీడితుండై కొడుకుల [7]సందఱం బిలిచి యిట్లనియె.

95 సీ. విషయోపభోగాభి[1]లాషణ మింకను నాకు వదలదు పెరుఁగుచున్నదియుఁగాన
నందనులార మీ యందొక్కరుండు నాదగు జరాభారంబు దగిలి తాల్చి
తనజవ్వనంబు నాకొసరంగ [2]నెవ్వఁడీనోపు నాతండ సద్వీపసకల
ధారుణీసామ్రాజ్య భారయోగ్యుండగు నని యడిగిన నగ్రతనయుఁ డయిన

ఆ. [3]యదువుఁ దొట్టి సుతులు ముదిమికి నోపక, తలలు[4]వాంచి యున్న వెలయఁ దండ్రి
పనుపుఁ జేసి ముదిమిగొని జవ్వనంబిచ్చెఁ, బూరుఁడను సుతుండు భూరి[5]కీర్తి.

96 వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె

94 1. ప్రియంవద — వా స. శ, ప్రియమానస — స.శ. కొన్ని ప్రతులు. ప్రియవాస — భం "నహుషోజనయామాసషట్పుత్రాన్ ప్రియవాససి" 1—70—28. 2. యతిం యయాతిం సంయాతి మాయాతిం పాంచముద్ధవమ్ భం. 1—70—28 3 అయతింధ్రువం — భం పాఠాంతరము. 4. 'ఉద్ధవ'— అని కొన్ని ప్రతులు. 5. సులను నిద్దఱు గొడుకులంబడసె — వా శ. 6. ముప్పురు— వా శ. 7 సందఱం— పెక్కు ప్రతులలో లేదు.

95 1. లాషమింకను — ఏ ఐ.ఔ.క ప 2 పుత్త్రిఁడెవ్వండేని దాల్చునాతండు సకల సద్వీపధారుణీ సామ్రాజ్య యోగ్యుఁడునగునని యడిగిన నగ్రసుతుఁడుయదుఁడు — య 3. యదుని దొట్టి — త వ. 4. వంచియున్న — క ర 5 కీర్తి — పెక్కు ప్రతులు; యశుఁడు—వా కొన్ని ప్రతులు.

—: యయాతి మహారాజు చరిత్రము :—

సం. 1-71-3

97 తే. వర్ణధర్మముల్ గాచుచు వసుధ యెల్ల, [1]నఘచరితుఁడై యేలిన యయ్యయాతి
భూసురోత్తమ [2]భార్గవపుత్త్రి యైన, [3]దేవయానిని దానెట్లు దేవిఁ జేసె.

98 తే. [1]విపుల తేజంబునను దపోవీర్యమునను, జగదనుగ్రహనిగ్రహశక్తియుక్తుఁ
డయిన యట్టి యయాతికి నలిగి యేమి, కారణంబున శాపంబు కావ్యుఁడిచ్చె.

99 వ. [1]మఱియు నస్మద్వంశకరుండయిన యయాతిచరితంబు వినవలతుం జెప్పు మని యడిగిన వానికి వైశంపాయనుం డిట్లనియె.

100 క. మనుజాధిప వృషపర్వుం,డను దానవపతికి శుక్రుఁ డాచార్యుండై
యనిమిషవిరోధులకుఁ[1] బ్రియ, మొనరించుచు వివిధ [2]విధిన యోపాయము
లన్.

101 క. దేవాసుర రణమున గత, జీవితులగు నసురవరులఁ జెచ్చెర మృతసం
జీవని యను [1]విద్యఁ బునర్జీవులఁగాఁ బ్రతిదినంబుఁ జేయుచు [2]నుండెన్.

102 వ. దాని నెఱింగి దేవతలెల్ల [1]నతిభీతులై యసురుల నోర్వనోపక శుక్రువలన [2]మృత[3]సంజీవని వడసి తేనోపునట్టి [4]మహాసత్త్వుం [5]డెవ్వండగునో యని విచారించి బృహస్పతిపుత్త్రుండయిన కచుని [6]కడకుం జని యిట్లనిరి.

97 1 నమల — ట ద ప వ. 2 బ్రాహ్మణ — వ. 3 దేవయాని — అనుదానికి 'దేవయాన' అనురూపము పెక్కుప్రతులలోఁ గనఁబడుచున్నది మూలము 'దేవయాని'

98 1. విమల — ర.

99 1. అదియునుంగాక — ర.

100 1. హిత — పెక్కు ప్రతులు. 2 గుణ — త; గతి — ర.

101 1. విద్యను సంజీవులుగ — కొన్ని ప్రతులు, విద్యను సంజీవితులుగ — ఊ.బు ఖ; విద్యను బునర్జీవితులుగ — జ.య 2. నుండున్ — ఆ.ఎ.డ.త.ర; నున్నన్ — ఈ.

102 1. 'నతి' — పెక్కింట లేదు. 2. 'మృత' — పెక్కింట లేదు. 3. సంజీవని విద్య వడసి — ఈ. 4. మహాత్ముండెవ్వఁడో — ద న.ర. 5. డెవ్వండు గలండొకో — ఔ.త. 6. కడకువచ్చి — పెక్కు ప్రతులు.

103 క. [1]పోరను మృతసంజీవని, కారణమునఁ నిహతులయ్యుఁ గా రసురవరుల్
వారల [2]నోర్వఁగ మనకతి, ఘోరము దుర్వార[3]వీర్యబలయుతు లగుటన్.

104 క. మనపక్షంబున వార, ద్దనుజులచే నిహతు[1]లయ్యుఁ దగ మృతసంజీ
వని లేమిఁ జేసి [2]యమసా, దనమున [3]కరుగుదురు [4]వీర్యదర్పితులయ్యున్.

105 క. కావున మృతసంజీవనిఁ, దేవలయును శుక్రువలన [1]ధృతిఁ బడసి [2]తప
శ్శ్రీవిభవ దాని [3]బలమునఁ, గావంగా వలయు సుర[4]నికాయ బలంబున్.

106 క. బాలుండవు [1]నియమవ్రత, శీలుండవు నిన్నుఁ బ్రీతిఁ జేకొని తద్వి
ద్యా[2]లలనాదానముఁ గరు, ణాలయుఁడై చేయు [3]నమ్మహాముని నీకున్.

107 వ. దుహితృస్నేహం[1]బునం జేసి యద్దేవయాని పలుకులు శుక్రుం[2]డతి క్రమిం
పండు గావున నీ వేర్పువిధంబున దానిచిత్తంబు వడసి శుక్రు నారా[3]ధించిన నీ
కిష్టసిద్ధి యగునని దేవతలు ప్రార్థించి పంచినం గచుండును దేవహితా
ర్థంబు వృషపర్వుపురంబునకుం జని [4]యందు [5]వేదాధ్యయన శీలుండయి
సకల[6]దైత్య[7]దానవ గణోపాధ్యాయుం డయి యున్న శుక్రుం గని నమస్క
రించి యిట్లనియె.

103 1 పోరున — ఇ.ఎ.చ.ర.శ.ష ; పోరన్ — ర. 2. గెలువగ — అ. 3. వీర — పెక్కు ప్రతులు.

104 1. లగుచుదడయక సంజీ — పెక్కు ప్రతులు. 2. యమునిసదన — ఎ.ఐ.క ; శమను సదన — చ.ల వీ.శ ష. 3 కేగెదరు — మ. 4. శౌర్య — ఆ మ ర

105 1. ధృతివడసి — య.ర. 2. వచశ్శ్రీ — ఉ.ఊ ఒ.ఓ.గ.జ.త. 3. పెంపున — ర స. 4.నికాయముసెల్లన్ — ఖ.స; నికాయంబెల్లన్ — ఉ.ఊ.

106 1. గురుహితనయశీలుం — స. 2. లలనన్ దానము — య. 3 నమ్మహాత్ముడు — అ.ఆ.ఖ య.వ.

107 1. బున నద్దేవయాని — పెక్కు ప్రతులు. 2. డతిక్రమింపకుండు — గ.ప. 3. ధింపుము నీకుంగార్యసిద్ధి — ట; ధింపుము నీకు నిష్టసిద్ధి — అ. 4 యచ్చట — ఇ.ఏ.చ.వా.వీ.శ.ష.శ. 5. వేదాధ్యయన శీలుండయి — పెక్కు ప్రతులలో లేదు 6. దైత్యోపాసితుండై — మ. 7. దానవోపా — పెక్కు ప్రతులు

108 క. ఏను గచుండను వాఁడ మ,హానియమసమన్వితుఁడ బృహస్పతి సుతుఁడన్
మానుగ వచ్చితి నీకును, భానునిభా శిష్యవృత్తిఁ బని సేయంగన్.

109 వ. అనిన నమ్మునికుమారుని సుకుమారత్వం[1]బును వినయప్రియ[2]వచన మృదుమధురత్వం[3]బును ననవరతనియమ వ్రతప్రకాశిత ప్రశాంతత్వం[4]బునుం జూచి శుక్రుం డతిస్నేహంబున వీనిం [5]బూజించిన బృహస్పతిం బూజించిన [6]యట్ల యని యభ్యాగతపూజల వాని [7]సంతుష్టుం జేసి శిష్యుంగాఁ [8]జేకొని యున్నంత నక్కచుండు.

110 సీ. పని యేమి పంచినఁ బదపడి చేసెద ననక తన్ బంచిన [1]యాక్షణంబ
చేయుచు నిజగురుచిత్తవృత్తికిఁ [2]గడు ననుకూలుఁడై వినయంబుతోడ
మనమునఁ జెయ్వుల మాటల భక్తి నేకాకారుఁడై మఱి యంతకంటె
[3]దేవయానికి సువిధేయుఁడై ప్రియహితభాషణములఁ బుష్పఫలవిశేష

ఆ. దానములను సంతతప్రీతిఁ జేయుచు, నివ్విధమునఁ బెక్కులేండ్లు నిష్ఠ
[4]గురుని గురుతనూజఁ గొలిచి యయ్యిరువుర, నెమ్మి వడసెఁ దనదు
నేర్పు పేర్మి.

111 వ. ఇట్లు గురు[1]శుశ్రూషా[2]కౌశలంబునఁ గచుండు శుక్రునకుం బ్రియశిష్యుండై యున్న [3]నెఱింగి [4]సహింపక దానవులు బృహస్పతితోడి [5]యలుక నక్కచు నొక్కనాఁడు హోమధేనువులం [6]గాచుచు వనంబున నేకతంబ యున్నవాని వధియించి విశాలసాలస్కంధంబున బంధించి [7]చనిరంత నాదిత్యుం [8]డస్తగిరి శిఖరగతుం డగుడు మగుడి హోమధేనువు లింటికి

109 1. బునకును — య.ర. 2. మధుర వచనత్వంబును — మ. 3. బునకును — య.ర. 4. బునకును మెచ్చి (సంతోష హృదయుండై) య ర 5. బూజించుట — కొన్ని ప్రతులు, బూజించుట బృహస్పతిం బూజించుట యని — ఆ ఐ. 6 సమానం బని — స. కొన్ని ప్రతులు. 7. సంతుష్టుంగా — వా శ. 8. జేకొని — పెక్కు ప్రతులు; జేసికొని — వా.శ.

110 1. యక్షణంబ — కొన్ని ప్రతులు. 2. దగ — య.ర. 3. దేవయానకును విధేయుడై — పెక్కు ప్రతులు. 4 గురుల — కొన్ని ప్రతులు.

111 1. శుశ్రూషణ — పెక్కు ప్రతులు. 2. పరుండయి — బొ.ట.త.ప; గౌరవంబున — చ.శ.వ. 3. చూచి — అ మ, 4. దానవులు సహింపనోపక — వా. 5. వైరంబున — బొ.చ.త.వీ.శ.ప. 6. గాచికొని — బి. 7. చనిన — పెక్కు ప్రతులు. 8. డస్తగతుం

వచ్చిన వాని[9]తోడన [10]కచుండు రాకున్న దేవయాని దనమనంబున
[11]మలమల మఱుంగుచుం [12]బోయి తండ్రి కిట్లనియె

112 ఉ. వాఁడిమయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె ధేనువుల్
నేఁడిట వచ్చె నేకతమ సిద్ధమెయిన్ భవదగ్నిహోత్రముల్
[1]పోఁడిగ వేల్వఁగాఁ బడియెఁ బ్రొద్దును బోయెఁ[2]గచుండు నేనియున్
రాఁడు వనంబులోన మృగరాక్షస పన్నగ బాధ [3]నొందెనో.

—: *కచుండు దానవహతుండై మృతసంజీవనిచే బ్రదుకుట* :—

సం 1—71—30

113 వ. అనిన విని శుక్రుండు దన దివ్య[1]దృష్టి నసుర[2]వ్యాపాదితుం డైన [3]కచుం
గని వానిం [4]దోడ్కొని తేర [5]మృతసంజీవనిం బంచిన నదియును బ్రసా
దంబని [6]యతి త్వరితగతిం జని విగతజీవుం [7]డయిన కచునప్పుడ సంజీవితుం
జేసి తోడ్కొని [8]వచ్చినం జూచి శుక్రుండును దేవయానియు [9]సంతసిల్లి
యున్నంతఁ గొన్నిదినంబులకు వెండియు నొక్కనాఁడు.

114 క. అడవికిఁ బువ్వులు దేరఁగ, వడి నరిగిన కచునిఁ జంపి [1]వారక [2]దనుజుల్
[3]పొడవు సెడఁగాల్చి సురతోఁ, దడయక యబ్బాది శుక్రుఁ ద్రావించి రొగిన్.

డగుడు (డగుటయు) — కొన్ని ప్రతులు. 9 తో — పెక్కు ప్రతులు. 10. కచుం గానక — పెక్కు ప్రతులు. 11. మలుమల — స 12. బోయి — లేనిప్రతి — మ.

112 1 పోఁడిమి — గ.త.న 2. గచుండదేలకో — గ య; గచుండునేగియున్ — మ.
3 బొందెనో — కొన్ని ప్రతులు; చెందెనో — జా.

113 1. జ్ఞానంబున — ఆ.ఓ.ఔ.క.డ; దృష్టింజూచి — అ ఖ.చ.ట.న.ప ర.ల.శ.ష
2. వ్యాపారపీడితుండైన — కొన్ని ప్రతులు 3. కచునెరింగి — పెక్కు ప్రతులు.
4. దోడ్తేర — ఐ.ఒ గ.ర 5 మృత — పెక్కింట లేదు. 6. యతిత్వరితగతి — కొన్నింట లేదు. 7. డయి పడియున్నకచు నక్షణంబ — న; డయి పడియున్న కచు — య ర. 8. తెచ్చినం — ఇ.ఎ.ఖ 9. సంతోసిల్లి, సంతోసిల్లి — స; సంతోషించియున్న — అ.

114 1. వానిని — పెక్కు ప్రతులు. స. 2. దైత్యుల్ — మ. 3. పొడవడగ ఆ.క.వ.ప.

115 వ. శుక్రుండును సురాపాన[1]మోహితుం డయి [2]యున్నం దొల్లింటియట్ల దేవయాని గచుంగానక దుఃఖితయై నేఁడును గచుండు రాక మసలె [3]నసురులచేత నిహతుం డయ్యెం గావలయునని [4]శోకించిన దానిం జూచి శుక్రుం డిట్లనియె.

116 క. [1]వగవక సంజీవని పెం,పగణిత [2]గర్వమున [3]నసురు లాకచుతోడం
బగఁ గొని చంపెద రాతఁడు, [4]సుగతికిఁ [5]జనుఁగాక యేల శోకింపంగన్.

117 వ. [1]అనిన దేవయాని యిట్లనియె.

118 మ. [1]మతిలోకోత్తరుఁడైన యంగిరసు మన్మం[2]డాశ్రితుం డాబృహ
స్పతికిం బుత్త్రుఁడు మీకు శిష్యుఁ[3]డు సురూప[4]బ్రహ్మచర్యాశ్రిమ
వ్రతసంపన్నుఁ డకారణంబ దనుజవ్యాపాదితుం డైన న
చ్యుతధర్మజ్ఞు మహాత్ము యక్కచున [5]కే శోకింప కెట్లుండుదున్.

119 వ. వానిం జూచి కాని [1]కుడువనొల్ల నని [2]దేవయాని యేడ్చుచున్నఁ బెద్దయుం బ్రొద్దు[3]నకుఁ బ్రసన్నుండై [4]శుక్రుండు [5]యోగదృష్టిం జూచి లోకాలోక పర్యంత భువనాంత[6]రంబునఁ గచుం గానక సురా[7]సమ్మిశ్ర భస్మమయుండై తనయుదరంబున నున్న [8]యక్కచుం గని సుర సేసిన దోషంబును [9]నసురులు సేసిన యపకారంబును నెఱింగి.

115 1. పరవశుండయి — ఔ.త 2. పడియున్న — గ వ 3. నసురనిహతుం డయ్యెం — కొన్ని ప్రతులు. 4. శోకింపుచున్న — ట.

116 1. వగువక — స. 2. సత్త్వమున — అ. 3. అసురలా — ఆ.ర. 4. సుగతిం — ఏ ర. 5. గను — ద ; జనుదెంచునేల — డ.

117 1. అనిన విని — అ.ఆ.ఉ ఎ.ఏ.న

118 1. 'ఊ' ప్రతిలో ఈ పద్యములేదు. 2. దూర్జితుం — అ. 3. దనురూప — వ ; దుదురాప — ఖ. 4. బ్రహ్మచర్యాన్విత — ఐ.ఓ.య.స ; బ్రహ్మచర్యశ్రుత — ఋ.స ; బ్రహ్మచరాశ్రిత — అ.ఆ.ఈ ఉ.ఏ.ర. 5. కై — ఐ మ.య , కుఁ — అ.న.ర.

119 1. కుడువనని — పెక్కుప్రతులు ; నేరనని — క ; నోపనని — బ. 2. 'దేవయాని' — అ.ఉ.ఊ.ఓ.ఖ ర. లలో లేదు. 3. నకుదేవయానివలనం — అ న.ర. 4. శుక్రుండుదన — వా.శ. 5. దివ్యజ్ఞానంబునలోకాలోక — య. 6. రాళం బున — ఆ.ఊ.ఎ.ఓ.ర. 7. సమ్మిశ్రిత — అ.ఈ.ఊ.ఓ.ఔ.ర. 8. కచుంగని — కొన్ని ప్రతులు 9. నసురులవలనసైన — వా.శ.

120 ఆ. [1]మొదలి పెక్కుజన్మములఁ బుణ్యకర్మముల్, పరగఁ బెక్కుసేసి పడయఁ బడిన
యట్టి యెఱుక [2]జనుల కాక్షణమాత్రన, చెఱుచు మద్యసేవ సేయ[3]నగునె.

121 క. భూసురు లాదిగఁ గలజను, లీసుర సేవించి రేని యిది మొదలుగఁ బా
పాసక్తిఁ బతితు లగుదురు, చేసితి మర్యాద దీనిఁ [1]జేకొనుఁడు జనుల్.

122 వ. అని [1]శుక్రుండు సురాపానంబు మహాపాతకం[2]బుగా శపియించి తనయుద
రంబున నున్న[3]కచు నప్పుడ సంజీవితుం జేసిన[4]నంద యుండి కచుండు
శుక్రున కిట్లనియె.

123 క. తనువును [1]జీవము సత్త్వం,బును బడసితి నీప్రసాదమున [2]నీయుదరం
[3]బనఘా వెలువడు [4]మార్గం, బొనరింపుము నాకు భూసురోత్తమ దయతోన్.

124 వ. అనిన నాయుదరంబు భేదిల్లినంగాని యిమ్మునికుమారుండు వెలువడనేరం
డుదరభేదనంబున మూర్ఛితుం[1]డ నయిన నన్ను సంజీవితుం జేయ[2]వలయు
నని శుక్రుండు కచునకు సంజీవని నుపదేశించిన.

125 క. ఉదర[1]భిదాముఖమున న,భ్యు[2]దయముతో నిర్గమించె బుధనుతుఁడు కచుం
డుదయాద్రి [3]దరీముఖమున, నుదితుం డగు పూర్ణహిమ మయూఖుఁడ పోలెన్

120 1. మొదలబెక్కు — పెక్కు ప్రతులు. 2. జులుకయక్షణ — ఊ. 3. దగునె — కొన్నిప్రతులు ; జనునె — ఆ.వ ; జనదు — వ ; దగదు — ఎ.ఔ.ప.

121 1. జేకొండ్రు — య.

122 1 శుక్రుండు — పెక్కు ప్రతులలో లేదు. 2. బని — న. 3. కచుని సంజీవితుం — పెక్కు ప్రతులు 4. 'అందయుండి' — బు.ట. లలో లేదు.

123 1. జవమును — స. 2. నియ్యుదరం — స. 3 బును వెలువడు మార్గము దగ నొనరింపుము — న. 4. మార్గము నొనరింపుము — య.

124 1. డయిన — కొన్ని ప్రతులు 2 వలెనని — ర

125 1. విభేదనమున — ఫ ; చ్ఛేదనమున — వ. 2. దితుండై — వా.శ. 3. శిఖర — కొన్ని ప్రతులు.

126 వ. [1]అంత.

127 తే. విగతజీవుఁ[1]డై పడియున్న [2]వేదమూర్తి యతని చేత సంజీవితుఁడై వెలుఁగె
దనుజమంత్రి యుచ్చారణ దక్షు చేత, నభిహితం[3]బగు శబ్దంబు నట్ల పోలె.

128 వ. ఇట్లతిప్రయత్నంబున గచుండు శుక్రు వలన సంజీవని వడసి [1]పెద్దకాల
ంబుండి యొక్కనాఁడు శుక్రుచేత ననుజ్ఞాతుం డయి దేవలోకంబునకుం
[2]బోవుచుండి దేవయాని కతి ప్రియ పూర్వకంబు[3]నం జెప్పిన నది[4]యును
దద్వియోగ దుఃఖితయై కచున కిట్లనియె.

129 ఉ. నీవును బ్రహ్మచారివి వినీతుఁడ వేనును గన్యకన్ మహీ
దేవకులావతంస రవితేజ వివాహము నీకు నాకు మున్
భావజ[1]శక్తినైనయది పన్నుగ నన్నుఁ బరిగ్రహింపు సం
జీవనితోడ శుక్రుదయఁ జేయుము [2]నాకుఁ బ్రియంబు నావుడున్.

130 క. ఆ కచుఁ డత్యంత విషాదాకులుఁడై లోక నింద్యమగు[1]నర్థము నీ
వాకునకుఁ దెచ్చుటుచితమె, నాకు సహోదరివి నీవు నాచిత్తమునన్.

131 క. గురులకు శిష్యులు పుత్త్రులు, పరమార్థము లోకధర్మపథ[1]మిది దీనిం
[2]బరికింపక యీపలుకులు,[3]తరుణీ గురుపుత్త్రి నీకుఁ దగునే [4]పలుకన్.

126 1. కొన్నింట లేదు.

127 1. డైయున్నయవ్వేద — మ ర; డైపడిన యవ్వేద — వ. 2. విశదకీర్తి — బొ.
3 డైన — కొన్ని ప్రతులు.

128 1. కొండొక — ఎ. 2. బోవుచో — ద; బోవ సమకట్టి — ఈ. 3 గా —
కొన్ని ప్రతులు. 4. 'యును' — కొన్నింట లేదు.

129 1. యుక్తి — పెక్కు ప్రతులు. 2. నాకు మనః ప్రియంబగున్ (బుగన్) నావుడు;
అప్పుడు — స.

130 1. నర్థంబున్ — అ ఋ.మ.

131 1. మది — వా.శ. 2. బరికింపఁగ — స. 3. ధరణీసుర పుత్త్రి — వ
4. చెప్పుమా — స.

132 వ. అనిన నాకచునకు దేవయాని కరంబలిగి నీవు నామనోరథంబు విఫలంబుగాఁ జేసిన వాఁడవు నీకు సంజీవని పనిసేయ[1]కుండెడు మని శాపం బిచ్చినఁ [2]గచుండేను ధర్మ[3]పథంబు దప్పనివాఁడను నీవచనంబున నాకు సంజీవని పనిసేయదయ్యె [4]నేనియు నాచేత నుపదేశంబు గొన్నవారికిఁ బని[5]సేయుంగాక మఱి నీవు ధర్మ[6]విరోధంబు దలంచి[7]తివి గావున నిన్ను బ్రాహ్మణుండు వివాహంబు గాకుం[8]డెడ మని దేవయానికి బ్రతిశాపం బిచ్చి తత్క్షణంబ.

133 క. దేవగురు[1]నందనుం డమరావాసంబునకు నరిగి యమరులకును సం
జీవని యుపదేశిం[2]చి సుధీ[3]వినుతుఁ డొనర్చుచుండె దేవహితంబుల్.

134 వ. ఇట వృషపర్వుకూఁతురు శర్మిష్ఠ యను కన్యక యొక్కనాఁడు కన్యకాసహస్ర పరివృత యయి దేవయానీసహితంబు వనంబునకుం జని యొక్క సరోవరతీరంబునఁ [1]దమతమ పరిధానంబులు పెట్టి జలక్రీడ లాడుచున్న నని సుర[2]కరువలిచేతం బ్రేరితంబు లయి కలిసిన నొండొరులం గడవఁ గొలను [3]వెలువడు సంభ్రమంబున నక్కన్యక లన్యోన్య పరిధానంబులు వీడ్వడం గొని కట్టునెడ దేవయాని పుట్టంబు శర్మిష్ఠ [4]గట్టిన మఱి దానిపరిధానంబు దేవయాని పుచ్చు[5]కొనక [6]రోసి [7]శర్మిష్ఠం జూచి యిట్లనియె.

132 1. కుండెడమని — కొన్ని ప్రతులు. 2. గచుండును నేను - పెక్కు ప్రతులు. 3. స్థితి — ఆ ఇ ఉ ఒ.క గ.డ వ 4. నేని — వా. 5. సేయుమఱి — పెక్కు ప్రతులు 6. విరుద్ధంబు - ఋ.బ. 7. నదానవు - ఔ.త వ. 8. డెడమని - కొన్ని ప్రతులు ; డెదుమని — వా. మున్నగు ప్రతులు.

133 1. తనూజుండమ - వ. 2 చుచుధీ - వ. 3 విభవుడొనర్చు - న.ర; వినుతుడొనర్చు — ఐ. విభుఁడొనరించుచుండె — వా

134 1. దమతమ — పెక్కు ప్రతులలో లేదు. 2 కరువలి — అ న. భాసం. య ర; సురగరువలి — వా. మున్నగు ప్రతులు; 3 వెలువడి — పెక్కు ప్రతులు. 4. గట్టిన దాని — పెక్కు ప్రతులు 5. కొనికట్టక - ఏ; కొనికట్టి — ల. 6. 'రోసి' — కొన్నింట లేదు. 7. శర్మిష్ఠకిట్లనియె — ఏ.ఐ

135 క. లోకోత్తరచరితుండగు, నా కావ్యతనూజ నీకు [1]నారాధితను నే
బ్రాకటభూసుర కన్యక, నీకట్టిన మైలగట్ట నేర్తునె [2]చెపుమా.

136 వ [1]అనిన శర్మిష్ఠ యిట్లనియె.

137 క మాయయ్యకుఁ బాయక పని, సేయుచు దీవించి ప్రియము [1]సెప్పుచునుండుఁ
మీయయ్య [2]వెండి మహిమలు, నాయొద్దన పలుక నీకు [3]నానయు లేదే.

138 వ. నాకట్టిన పుట్టంబు నీకుం గట్టంగాదు గాకేమి యని గర్వంబున నెగ్గులాడి దేవయాని నొక్క [1]నూతం [2]దోఁచి శర్మిష్ఠ కన్యకా[3]సహస్రపరివృత యయి క్రమ్మఱి వచ్చి నిజనివాసంబున [4]నుండె నంత.

-: యయాతి నూతంబడిన దేవయాని నుద్ధరించుట :-

సం. 1-73-14

139 ఉ. ఆనహుషాత్మ[1]జుండగు యయాతి యధిజ్యధనుస్సహాయుఁడై
యానతశాత్రవుండు మృగయా [2]రస లోలి నిబద్ధ[3]బుద్ధిఁ ద
త్కానన మెల్లఁ గ్రుమ్మరి నికామ[4]ధృతశ్రముఁ డేఁగుదెంచె నం
దానలినాక్షి యున్న విపినాంతర కూప [5]తటంబు నొద్దకున్.

135 1. నారాధితను - పెక్కు ప్రతులు, నారాధ్యను - చ.వా.వి.శ ష. 2. యనినన్ - పెక్కు ప్రతులలో లేదు

136 1 ఈ వాక్యము పెక్కు ప్రతులలో లేదు.

137 1. చెప్పుచు (సెప్పుచు) — స, కొన్ని ప్రతులు. సేయుచు - వా. మున్నగు ప్రతులు. 2. మేటి — ఊ; పెద్ద - ల; పెట్టి - ర వ; మహిమ వెండియు నా యొద్ద - స. 3. నాయము — అ ఈ ఒ వ; నానతి (నాయము) గలదే - స; నాయమె చెపుమా - స. 'నానతి' అను పాఠమున అఖండయతి;

138 1. విపివాంతర కూపంబున - ఏ; పురాతన కూపంబున - న 2. ద్రోయించి — త గర, ద్రోపించి - వ స. 3. సహస్రంబుతో - పెక్కు ప్రతులు. 4. సుఖంబు న్నంత - య; సుఖంబుండెనిట - ఒ.

139 1. సూనుఁడు - పెక్కు ప్రతులు. 2. లస - వా; వశ - అ ప; రతి - మ. 3. బుద్ధిమై - ఔ.మ; 4. ధృత - ఇ.ఈ ఐ జ డ.ప.శ ష.స; జిత - ఉ.ఎ.క.ఖ.చ ద.బ. య.ర.వ. పథిశ్రముఁడు — వా.శ.భా.సం. 5. వనంబు - పెక్కు ప్రతులు ; సమీప భూమికిన్ -.న.

140 సీ. చనుదెంచి యమ్మహాజనపతి జల మపేక్షించి యచ్చో విశ్రమించి చూచి
తత్కూపమున విలసత్కూలఘనవల్లి యన్నిష్టసఖి నూఁది యున్నదాని
గురు[1]కుచయుగముపైఁ బరువడిఁ [2]దొరఁగెడు కన్నీరు పూరించుచున్న దానిఁ
దన సమీపమునకు జనుల యాగమనంబు [3]పన్నుగాఁ గోరుచు నున్నదాని

ఆ. వరుణ దేవుతోడఁ గరమల్గి జలనివాసంబు [4]విడిచి భూస్థలంబు [5]వలని
కరుగు [6]దేర నున్న వరుణేంద్రు దేవియ, పోని దాని దేవయానిగనియె.

141 వ. కని నీవెవ్వరిదాన విట్లేల యేకతంబ యివ్విపినాంతర కూపంబున నున్న దాన వనిన [1]విని దేవయాని యెప్పుడుం దమ విహరించు[2]చున్న యవ్వనంబునకు మృగయావినోదార్థంబు యయాతి [3]వచ్చుటం జేసి తొల్లియుఁ జూచి[4]నది [5]గావున [6]నాతని [7]నెఱింగి [8]యిట్లనియె.

142 తరలము. అమరసన్నిభ యేను ఘోర సురాసురాహవభూమి న
య్యమరవీరుల చేత [1]మర్దితులైన దానవులన్ [2]గత
[3]శ్రమము[4]లఁగాఁ దనవిద్య [5]పెంపునఁ బ్రాప్తజీవులఁ జేసి య
త్యమిత శక్తి మెయిన్ వెలుంగిన యట్టి భార్గవు కూఁతురన్.

143 వ. దేవయాని యనుదానఁ బ్రమాద[1]వశంబున నిన్నూతంబడి వెలువడనేర కున్న [2]దాన[3]ను నన్నుద్ధరించి రక్షింపుమనిన నవ్విప్రకన్యక యందుఁ దద్దయు దయాళుండై.

140 1. కుచంబుల మీద — ఊ.ప ఖ.గ.య ; కలశముల్ — ఇ ఈ ద న.ర ; కుంభముల్ — ఋ.ఐ ఒ 2. దోఁగెడు — ప 3 పెన్ను — ఊ. 4 వాసి — క.ర ; బాసి — ఊ.ఓ ; వెడలి — ఋ. 5 మీది — ఆ మ. 6. దెంచుచున్న — ఋ

141 1 విని — కొన్ని ప్రతులలో లేదు 2. చుండెడు — త ; చుండు — మ. 3 వచ్చుట తొల్లి — ప. 4 నయదియై యెఱింగి యిట్లనియె — ఆ ఋ.చ 5 యై... యా — ఆ ఈ.ఉ య ; యై... య — ర. 6 రాజున కిట్లనియె — య 7. నెరింగి — కొన్ని ప్రతులలో లేదు 8. కిట్లనియె — ఆ.ఎ.ఔ క.చ.త.శ.ష.

142 1. బాధితు — ఎ.క ట.ద. వ ; మారితు — ఈ ప జ.త.య ; నిర్జితు — ర 2 జిత — అ. 3. శ్రము — అ.ఇ.క.జ ర వ.స. 4. లు — ఐ.ఓ.గ.జ.త.య.

143 1. వశ — పెక్కు ప్రతులలో లేదు 2. దానను — య ర.లలో లేదు. 3. ను — పెక్కు ప్రతులలో లేదు.

144 చ. జలధి విలోల వీచి విలసత్క[1]ర కాంచి [2]సమంచితావనీ
తల వహన క్షమం బయిన దక్షిణ హ స్తమునం [3]దదున్నమ
ద్గళదురు ఘర్మవారి కణ క్రమ కరాబ్జము వట్టినూతిలో
వెలువడఁ [4]గోమలిం దిగిచె విశ్రుత కీర్తి యయాతి ప్రీతితోన్.

145 వ. ఇట్లు దేవయాని నుద్ధరించి [1]నిజ[2]పురంబున [3]కరిగె నిట దేవయానియు శర్మిష్ఠ సేసిన [4]యెగ్గువలన విముక్త యయి తన్ను [5]రోయుచు వచ్చు దాని ఘూర్ణిక యను పరిచారికం గని యేను [6]వృషపర్వు పురంబు సొర [7]నొల్ల శర్మిష్ఠ [8]చేత న పడిన యవమానంబు మదీయ జనకున [9]కెఱింగింపు మని పంచిన నదియును నతిత్వరితగతిం జని [10]తద్వృత్తాంతం బంతయు శుక్రునకుం [11]జెప్పిన శుక్రుండును [12]నాక్షణంబ వచ్చి [13]కోపఘూర్ణిత బాష్ప పూరిత నయన యై యున్న దేవయానిం గని యిట్లనియె.

146 క. అనుపమ [1]నియమాన్వితు లై, యనూనదక్షిణలఁ గ్రతుసహస్రంబులు సే
సిన వారి కంటె నకోపి,దనుఁడ గరం బధికుఁ డండ్రు [2]త త్త్వవిధిజ్ఞుల్.

147 క. అలిగిన నలుగక యెగ్గులు, పలికిన [1]మఱి వినని యట్ల ప్రతివచనంబుల్
వలుకక బన్నము [2]వడి [3]యెడఁ, దలఁపక యున్నతఁడ చూవె [4]ధర్మజ్ఞుఁ
డిలన్.

144 1 టి – స. మ. య. 2 సమన్వి – బొ 3. దదుగ్గమ – ల. 4. బాలికం – ర.

145 1 తన – ప 2 గృహం – ఇ 3 కుంజనియె – ఊ.ప.ఓ.బొ.గ.త. 4 యప కారంబున వృషపర్వుపురంబు సొరకయుండెనంత దన్నురోయుచు – ఊ. 5. రోయ వచ్చు – అట; రోయ వచ్చుచున్న – ప. 6. వృషపర్వు – 'ప' అను ప్రతిలో లేదు. 7. నొల్లనెటుజేని యుండొయెద శర్మిష్ఠచేసిన – ఋ.ప.బ. 8 చేతం బడిననా – య 9 కెఱింగించి రమ్మనిన నదియు – జ 10. యంతవృత్తాంతం బును – పెక్కు ప్రతులు 11. కెఱింగించిన – ఐ బొ త.న.య. 12. తక్షణంబ – పెక్కు ప్రతులు; నాక్షణంబ కోపసూర్ణిత – వా ళ. 13. కోపాగ్ని ధూమ జనిత – త, కోపధూమ జనిత – పెక్కు ప్రతులు; కోపధూపజనిత – న; రోషాగ్ని ధూమజనిత – బొ, రోషజనిత – కొన్ని ప్రతులు, శోకఘూర్ణిత – భాసం.

146 1. మహిమాన్వి – ఖ; వినయాన్వి – వ 2. తత్త్వజ్ఞులిలన్ – స

147 1. దా – న; నవి – య 2. వడియుం – న; వడియున్ – డ.స;వడియును – అ.బ.
3. యెద – పెక్కుప్రతులు 4. తత్త్వ – స కొన్ని ప్రతులు.

148 వ. కావున బుద్ధి గలవారికిఁ గ్రోధంబు గొనియాడం [1]దగదు శర్మిష్ఠ రాచ కూఁతురు [2]గొండుక యది దానితోడి [3]దేమి రమ్మనిన దేవయాని యిట్లనియె.

149 క. కడు ననురక్తియు నేర్పును గడఁకయుఁ, గలవారి నులుక [1]కడవఁగ నెగ్గుల్
నొడివెడు వివేకశూన్యుల, [2]కడనుండెడు సంత[2]కంటె గష్టము గలదే.

150 వ. [1]ఈ వృషపర్వు పురంబేను జొరనొల్ల నెటయేనియుం [2]బోదు ననిన శుక్రుండు నాకు నీవ గతి[3]వి నీతోడ నేనును వత్తు [4]ననుచుఁ [5]గూఁతుం బట్టువఱుచుచున్నంత [6]నంతయుఁ జారుల వలన నెఱింగి వృషపర్వుండు శుక్రునొద్దకు వచ్చి [7]నమస్కరించి యిట్లనియె.

151 ఉ. దేవతలన్ జయించుచు సతిస్థిర సంప[1]దలం ద్వదీయ వి
ద్యావిభవంబు పెంపునన దానవు లుద్ధతులైరి కానినాఁ
డీవ పరాశిలోఁ జొరరె యింతకు [2]నంతక కోపులైన య
ద్దేవపతాకినీ [3]పతుల దివ్యనిశాత [4]మహాయుధాహతిన్.

152 క. వారణ ఘోటక భాండాగారంబులు [1]మొదలు గాఁగ గలధనములతో
సూరినుత [2]యిందఱము నీ[3], వారకములు గాఁగ మమ్ము వగవుము బుద్ధిన్.

148 1. జనదు – కొన్ని ప్రతులు. 2. గొండిక – ఆ ఈ.ఒ చ.న.ర.శ.ష; కొండొక – పెక్కు ప్రతులు ; కొండికి – స; 'కొండుకయది' – ఎ య.లలో లేదు 3.విరోధంబేల– ప ఖ య ౨); విరోధంబేమి – గ$_1$.చ.ట.శ ప

149 1 కడుకొనియెగ్గుల్ – య. 2. కన్న – ర.

150 1 ఏనువృషపర్వుపురంబున నుండనొల్ల – డ.న.బ.ర. 2 బోయెద – పెక్కు ప్రతులు. 3. వి – పెక్కు ప్రతులలో లేదు. 4. నని – పెక్కు ప్రతులు 5. గూతునొడంబఱు – గ$_1$.చ పీ.శ.ష.స 6. అంతయు నెఱింగి – పెక్కు ప్రతులు ; నింతయుఁ దనచారులవలన విని – ర. 7. 'నమస్కరించి' పెక్కు ప్రతులలో లేదు.

151 1. దుతైత్వ–ఐ.స ; దతో–ఈ.ఎ.జ ; దకై–య ; దతైత్వ — కొన్ని ప్రతులు. 2. నంతకు– అ.ఒ.క.ఖ డ.ర.శ.ష. 3 వరుల—వ. 4 ముఖా—ప ; మహాస్త్రసంహతిన్–బు ; మహాయుధోద్ధతిన్–ఐ.

152 1. లోను—అ. 2. యిన్నియును—పెక్కు ప్రతులు. స. 3 కారణములుగాఁగ మమ్ము గఱపుము బుద్ధిన్–న ; వారలముంగాఁగ బుద్ధి వగవుము మమ్మున్ — ను.

-: శర్మిష్ఠ దాసియై దేవయానిం గొలుచుట :-

సం. 1-75-13

153 వ. ఈదేవయాని కెద్ది యిష్టంబు దానిన [1]యిత్తు నడుగుమనిన దేవయాని [2]సంతసిల్లి [3]యట్లేని శర్మిష్ఠ గన్యకాసహస్రంబుతో నాకు దాసి[4]గా వలయు నిదియ [5]నా కిష్టంబు దీనిన యిచ్చునది [6]యనిన వృషపర్వుం డప్పుడ[7]కూఁతు రావించి [8]కన్యకా సహస్రంబుతో దేవయానికి దాసిగా నిచ్చి శుక్రునకు మనఃప్రియంబు [9]సేసిన శర్మిష్ఠయు నగ్గురువచనంబునఁ గన్యకా సహస్రంబుతో నిత్యంబును దేవయానిం గొలుచుచుండె నంత నొక్కనాఁడు.

154 క. వనకేళీ కౌతుకమునఁ, జనియెను [1]శర్మిష్ఠ దొట్టి సఖులెల్ల ముదం
బునఁ గొలిచి రాఁగ విభవము, దన [2]కమరఁగ దేవయాని తద్వనమునకున్.

155 వ [1]ఇట్లరిగి యవ్వనంబునఁ గన్యకలుం దానును బుష్పాపచయంబు సేయుచు విమల [2]జల ప్రవాహ విలసితం బైన యొక్క సెలయేటి [3]కెలన నవ వికచ కుసుమ [4]సుకుమార కోరక నికర [5]భరిత సహకార కురవక వకు ళాశోక తమా[6]ల [7]సాంద్రచ్ఛాయాశీతల [8]సికతాతలంబున నిష్ట వినోదంబుల నున్న యవసరంబున.

153 1 యిత్తుననిన—ఊ.ఐ.ఒ.గ జ; యిచ్చెదననిన—అ ఖ.చ.బ.వి శ.ష 2 సంతోషించి—ఆ.మ 3 యిట్లనియె—ఋ.బ.మ, యట్లైన—ఉ ఎ.ఓ 4. గానీ వలయు—వా.శ కొన్ని ప్రతులు. 5. నాకు నిష్టంబు — అ ఇ.ఈ.ఉ జ 6. యనిన విని— జ. 7. దతి శీఘ్రంబునఁ గూఁతు రావించి దేవయానికి దాసిఁ గావించి శుక్రునకు — 8. కన్యకా సహస్రంబుతో—కొన్నిప్రతులలో లేదు 9 చేసె నా శర్మిష్ఠయునిజగురు—య.

154 1 శర్మిష్ఠతోడి—ఐ క, తోడ—న 2. కలరగ—అ గ న.

155 1 ఇట్లరిగి దేవయాని — వా శ. 2. నిర్ఝర—పెక్కుప్రతులు; జలనిర్ఝర—వి.శ.ష స; జలనిర్ఝరంబైన — చ. 3. తీరంబున—ర. 4 కిసలయ— ఊ. 5. ఫలభరిత - ఇ. 6 లానోకహ — న. 7. తరుచ్ఛాయా—కొన్ని ప్రతులు. 8. శిలాతలప్రదేశంబున — పెక్కు ప్రతులు ; రమ్య ప్రదేశంబున — స.

156 సీ. అంగనాజనుల యుత్తుంగ సంగత కుచ కుంకుమ చందన పంకములయు
[1]వారివ ధమ్మిల్ల భారావకలిత దివ్యామోద నవపుష్ప దామములయు
[2]వారివ ముఖ సకర్పూర తాంబూలాది [3]వాసిత సురభి నిశ్వాసములయు
[4]వారివ పరిధాన చారు[5]ధూపములయు నిలసిత సౌర[6]భావలులు దాల్చి

తే. యనిలుఁ డనుదూత వోయి [7]తోడ్కొనుచు వచ్చె, దేవయాని పాలికి మృగ తృష్ణఁజేసి
కాన[8]సంబునఁ గుమ్మరు వాని [9]పీరు [10]నతి[11]పరిశ్రాంతుఁ డైన [12]యయాతి నంత.

157 క. తరళ నయనాబ్జదళములు, నెరయఁగఁ బై [1]మున్న చల్లి నృప[2]సుతుఁ బూజిం
చిరి నవకుసుమ మయాలం, కరణ విశేషము[3]ల నచటి కాంతలు ప్రీతిన్.

-: యయాతి మహారాజు దేవయానిని వివాహంబగుట :-

సం 1-76-8

158 వ. అయ్యయాతియుఁ దత్ప్రదేశంబున సుఖోపవిష్టుండై [1]దేవయానిం దొల్లి యెఱింగిన[2]వాఁడై యతిశయరూపలావణ్య[3]గుణ సుందరి యయిన శర్మిష్ఠ నెఱుంగ వేఁడి [4]మీ రెవ్వరి[5]వారలు మీ కులగోత్రనామంబు లెఱుంగ [6]వలతుఁ జెప్పుం డనిన [7]నారాజునకు దేవయాని యిట్లనియె.

156 1. వారల — న, వారిపై — మ 2 వారల — ఏ న ; వారిపై — మ. 3. వాసిత — ఆ మ ; వాసనా — వా. మున్నగు ప్రతులు. 4 వారల — ఏ న ; వారిపై — మ. 5. గంధములయు — న ; ధూపణముల — ఏ. 6. భములను — అ.మ. 7. తోడ్కొనుచు వచ్చె — స పెక్కు ప్రతులు. తోడ్కొనియుఁ దెచ్చె — వా. 8 నములోన — కొన్ని ప్రతులు ; నంబులో — మ ర. 9. ధీరు — ఐ బ మ య ల ; శూరు — ట. 10. దగు ప్రశాంతాత్ము — బ. 11. పథిశ్రాంతుఁడైన — న ; 12. యయాతిప్రీతి — పెక్కు ప్రతులు

157 1. మున్ను — పెక్కు ప్రతులు ; పైన — క. 2. వరు — ఊ.త. 3. ల జేసి — పెక్కు ప్రతులు

158 1. తొల్లి దేవయాని నెఱిఁగియుంట నతిశయ — మ; తొల్లి దేవయాని నెఱింగిన — ఖ.చ.ట.పి.శ ష. 2. వాఁడయ్యు నెఱుంగని వాఁడపోలె నతిశయ — స. 3. గుణ — ఔ.న య.ర.లలో లేదు. గుణ గంభీరయై సుందరి — మ. 4. మీర లెవ్వరి — ఏ. 5. వారు — ఔ క.త.మ. 6. వలయు — ఏ న. 7. రాజునకు — వా.శ.

159 తే. నన్ను మున్న యెఱుంగు దిన్నాతి నాకు, దాసి వృషపర్వుఁడను మహా దానవేంద్రు
కన్య నాయొద్ద నెప్పుడుఁ గదలకుండు, నన్ఘ [1]మఱి దీని శర్మిష్ఠ యండ్రు జనులు.

160 ఉ. నిగ్రహ [1]మేది నన్నుఁ [2]దరణిప్రభ కూపము వెల్వరించు నాఁ
డుగ్రమయూఖ [3]సాక్ష్యముగ నున్నత దక్షిణ పాణిఁ జేసి భూ
పాగ్రణి నాదు దక్షిణ [4]కరాగ్రము పట్టితి కాన [5]మున్న పా
ణిగ్రహణంబు [6]సేసి తది నీ [7]యెడ విస్మృతిఁ బొందఁ బాడియే.

161 ఉ. నన్ను వివాహ[1]మై నహుషనందన యీలలితాంగిఁ [2]దొట్టి యీ
కన్నియ లందఱున్ దివిజ కన్యలతో [3]నెనయైనవారు నీ
కున్నతిఁ [4]బ్రీతి సేయఁగ నృపోత్తమ వాసవుఁ బోలి లీలతో
నిన్నరలోక [5]భోగము లనేకము [6]లందుము నీవు నావుడున్

162 వ. క్షత్త్రియకన్యకల బ్రాహ్మణులు వివాహం బగుదురు గాక [1]యధర్మోత్త
రంబుగా క్షత్త్రియులు బ్రాహ్మణకన్యకల వివాహం బగుదురే నీపలుకులు
ధర్మవిరుద్ధంబులు [2]మఱియు సర్వ వర్ణాశ్రమ ధర్మంబులు [3]సంకరంబులు
గాకుండ రక్షించుచున్న [4]యేను యిట్టి [5]యధర్మంబున కొడం బడితి నేని

159 1. యిది — ఈ.ఊ

160 1. మేర—య ; మేడ—ర ; మేల — గ.వ. 2 ధరణీవర — స పెక్కు ప్రతులు ; ధరణీశ్వర—కొన్ని ప్రతులు ; ఇచ్చట నఖండయతిగా భావింపఁ దగును. ధరణిప్రభ-వా ; ధరణీధవ — మ ; ధరణి ప్రభు - ద. 3 సాక్షిగను-య ; సాక్షిగ సమున్నత-ల 4. కరాగ్రము— పెక్కు ప్రతులు ; కరాబ్జము - వా. 5 మున్న — వా.శ 6 సేసితివి — కొన్ని ప్రతులు. 7. యెద—ఐ పి.శ.ష.స

161 1. మైన వృషనందన—ర. 2. దొంటి - య ర. 3. సరి - ఇ 4. సేవ-అ. 5. సౌఖ్యము — ఆ.మ. 6. లందుదు — ర.

162 1. యధర్మ మార్గంబున — అ.ప.ట.ప ల ; ధర్మేతరంబుగా— న; యధర్మంబుగా — మ ; విపరీతంబుగా — వ. 2. 'మఱియు'— పెక్కుప్రతులలోలేదు. 3. సంక రంబు, నొంద — ఈ ; సంకరం బొంద — అ.ఆ ఐ.జ ; సంకరంబు వొంద—ర. 4. యేనిట్టి యధర్మ — కొన్ని ప్రతులు ; యేననీ యంద ధర్మంబు — స. 5. యధ

జగత్ప్రవృత్తి విపరీతం [6]బగు నని యయ్యయాతికి దేవయాని యిట్లనియె.

163 క. వెలయఁగ ధర్మాధర్మం,బులు [1]నడపుచు నిఖిలలోకపూజ్యుం డై ని
ర్మలుఁ డగు శుక్రుఁడు [2]పంచిన, నలఘు[3]భుజా నను వివాహముగుదే యనినన్.

164 వ. అమ్మహాముని [1]వచ్చి యిది ధర్మవిరుద్ధంబు గాదని [2]చెప్పెనేని నిన్ను వివాహం బగుదు నని యయాతి యొడంబడిన దేవయాని [3]యప్పుడ శుక్రు [4]రావించిన.

165 క. తన దివ్య తేజమున స,ర్వవనమెల్ల వెలుంగుచుండ వచ్చెను భృగునం
దనుఁడు నిజనందనకుఁ బ్రియ, మొనరింపఁగఁ [1]దలఁచి దాని యొద్దకు [2]బ్రీతిన్.

166 క. అతి సంభ్రమమున నవనీ,పతి విహితోత్థాను డై తపశ్శక్తిఁ బ్రజా
పతి నిభుఁ డగు భార్గవునకు, నతిభక్తిం బ్రణమితోత్తమాంగుం డయ్యెన్.

167 వ. మఱియు దేవయానియు శర్మిష్ఠయుం గన్యకా సహస్రంబును [1]నత్యంత భక్తితోఁ [2]గ్రమంబున నమస్కరించి రంత దేవయాని శుక్రున కిట్లనియె.

168 ఆ. ఇన్న రేంద్రుచేత మున్న గృహీత[1]మై, యున్న నాకరంబు గ్రన్ననింక
[2]నొరున [3]కర్హమగునె పరిణయవిషయమై,[4]ధరఁ బరిగ్రహింపఁ బరమమూర్తి.

ర్మంబుచేసిన— పెక్కు ప్రతులు, యధర్మ చరితంబు చేసిన — ర 6. బగు గావున దీని కొడంబడనేర—అ.ఐ.ఒ.మ ; బగుఁ గావున నేనిట్లు సేయనేర — అ.త ర.

163 1. చెప్పుచు — అ.ఊ ట ద.న ర.స ; నలుపుచు — ఆ త బ.న , నొడువుచు — ఉ జ. 2. చెప్పిన — ఊ ; వచ్చిన—అ.ఏ.ఐ.ఒ.ట.న. 3. మతీ—ర స ; గుణా—అ.బ

164 1. 'వచ్చి'—పెక్కు ప్రతులలో లేదు. 2. చెప్పిన నేనిన్ను—బ య ; చెప్పిననిన్ను-అ.డ. 3 యప్పుడు—వా.శ. 4. నారాధించిన — ర.

165 1. ఎలసి ... సంతన్—స ; వలచి—య. 2. సంతన్—స.మ. పెక్కు ప్రతులు.

167 1. 'నత్యంత భక్తితో'— పెక్కు ప్రతులలో లేదు. 2. 'గ్రమంబున'—పెక్కు ప్రతులలో లేదు.

168 1. నై యున్న — కొన్ని ప్రతులు. 2. నొరుల—పెక్కు ప్రతులు. 3 యోగ్య—కొన్ని ప్రతులు. 4 యొరు—కొన్ని ప్రతులు.

169 వ. [1]కావున నాకు నీజన్మంబు[2]నఁ బతి యయాతియ [3]యితండును భవద్వచనంబున [4]నన్ను వివాహం బగుదు ననియె నిందు ధర్మ[5]విరోధంబు [6]లేకుండు నట్లుగాఁ బ్రసాదింప వలయు ననిన శుక్రుండు గరుణించి యయాతికి నీకును నయిన యీ వివాహంబునం [7]దపక్రమదోషంబు [8]లేకుండెడు మని వరం బిచ్చి [9]యయ్యిరువురకుం బరమోత్సవంబున వివాహంబు సేసి శర్మిష్ఠం జూపి యిది వృష[10]పర్వుని కూఁతురు దీనికిం బ్రియంబున నన్నపాన భూషణాచ్ఛాదన మాల్యాను [11]లేపనాదుల సంతోషంబు సేయునది [12]శయన విషయంబు[13]నఁ బరిహరించు నది యని [14]పంచి కూఁతు నల్లునిం బూజించిన నయ్యయాతి[15]యు శుక్రు[16]ని వీడ్కొని[17]దేవయానిని శర్మిష్ఠను [18]గన్యకా సహస్రంబును దోడ్కొని [19]నిజపురంబునకుం జని యంతఃపుర [20]రమ్య[21]హర్మ్యతలంబున దేవయాని నునిచి [22]తదనుమతంబున నశోక [23]వనికాసమీపంబున నొక్కగృహంబు నందుఁ [24]గన్యకా సహస్రంబుతో శర్మిష్ఠ నునిచి దేవయాని యందు [25]సుఖోపభోగ[26]పరుండై యున్నఁ [27]గొండొక కాలంబునకు దేవయానికి యదు [28]తుర్వసు [29]లను కొడుకులు పుట్టి రంత శర్మిష్ఠ సంప్రాప్తయౌవనయు ఋతుమతియునై యాత్మగతంబున.

169 1. కావున - పెక్కు ప్రతులలో లేదు. 2 నకు - ఎ.డ. 3. యితండు—వా. 4. నన్నుఁ బరమోత్సవంబున—య 5. విరుద్ధంబు — కొన్ని ప్రతులు 6. లేకుండ బ్రసా— పెక్కు ప్రతులు 7. దవక్రమ — అ ఊ.ఎ ; దతిక్రమణ—న. 8. లేకుండెడ మని – కొన్ని ప్రతులు ; పొందుకుండెడమని–ర. 9. యయ్యిరువురం–కొన్ని ప్రతులు. 10. పర్వుపుత్రి – కొన్ని ప్రతులు. 11 లేపనంబుల – కొన్ని ప్రతులు. 12. శయన-య. ప్రతిలో లేదు. 13. న — పెక్కు ప్రతులలో లేదు. 14. పంచి – కొన్నింట లేదు ; చెప్పి — ఖ ర. 15. యు — పెక్కు ప్రతులలో లేదు. 16 ని — పెక్కు ప్రతులలో లేదు. 17. దేవయానీ శర్మిష్ఠలం - మ. 18. గన్యకాసహస్రంబును – కొన్ని ప్రతులలో లేదు 19. తన — కొన్ని ప్రతులు. 20. రమ్య — పెక్కు ప్రతులలో లేదు. 21. హర్మ్యంబున - పెక్కు ప్రతులు. 22 తదనుమతి — కొన్ని ప్రతులు 23. వనికా సమీపగృహంబున — న.స , వనంబునం దాసన్న గృహంబున — ఈ ఉ ల స. 24. గన్యకా సహస్రంబుతో — కొన్ని ప్రతులలో లేదు. 25. సుఖ సంభోగ — ర. 26 పరవశుండై – న. 27 బెద్ద — స. పెక్కు ప్రతులు. 28. తుర్వసులు పుట్టిరంత — పెక్కు ప్రతులు. 29. లను నిద్దరు — న.

170 చ. అసదృశ యౌవనం బిది యనన్యధనం బగునొక్క నాకు ని
క్కుసుమసముద్గమంబును నగోచరదుర్గమదుర్గవల్లరీ
కుసుమ సముద్గమం బగు నొకో పతిలాభము లేమిఁ జేసి [1]యొ
ప్పెసఁ[2]గఁగ దేవయాని పతినేమి తపం బొనరించి కాంచెనో.

171 క. పతిఁ బడసి సుతులఁ బడయఁగ, నతివలు గోరుదురు గోరినట్టుల [1]తనకుం
బతిఁ బడసి సుతుల బడసెను, సతు లీభార్గవికి భాగ్యసంపద నెనయే.

172 తరువోజ. ఈరాజు[1]నంద నాహృదయంబు [2]దవిలి యెప్పుడు నుండు నన్నీ
తఁడు గరము
[3]కారుణ్యమునఁ బ్రీతి గల[4]యట్లు సూచుఁ గమలాక్షి భార్గవకన్య దానెట్లు
గోరి యీతనిఁ దనకును బతిఁ జేసి[5]కొని యె నట్టుల యేను గోరి లోకైక
భారధురంధరుఁ బర[6]హితు ధర్మపరు నహుషాత్మజుఁ బతిఁ జేసికొందు.

—: యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానంబు సేయుట :—

సం. 1-77-10

173 వ. అని విచారించు [1]చున్న [2]యవసరంబున దాని పుణ్యాస్వ[3]రూపంబు సన్ని
హితం[4]బైన యట్లొక్కనాఁడు యయాతి యశోకవనికాలోకన [5]తత్ప
రుండై వచ్చువాఁ [6]డేకతం[7]బ యున్న శర్మిష్ఠం గనిన నదియును [8]సం

170 1 పెంపెసగగ — అ య ; యింపెసఁగఁగ — ర. 2. గెడు — బొ.స.

171 1. తానుం — స.

172 1. నందు — పెక్కు ప్రతులు. 2. తగిలి — పెక్కు ప్రతులు 3. గౌరవం
బున — అ ; గౌరవమున — బు. 4. యట్లు — పెక్కు ప్రతులు. 5. కొనిన
యట్టుల—చ.శ ష. 6. హితు — కొన్ని ప్రతులు; హిత - వా. కొన్నిప్రతులు.

173 1 చున్నంత — ఆ.మ వ ; చున్న సమయంబున — ఔ త.బ 2. యవస
రంబున — కొన్ని ప్రతులలో లేదు. 3. రూపంబున — ఊ.య ర. 4. బగున —
ఉ.ప.ఒ.న 5. పరుండై — పెక్కు ప్రతులు. 6. డేకాంతంబున — ఉ.బు.
7. బునమున్న — ఉ.ఓ.త ర. 8. సంభ్రమంబున — కొన్ని ప్రతులు ; నతిసంభ్ర

భ్రమ వినయావనత[9]యై తనవలన నమ్మహీపతి [10]ప్రసన్న చిత్తుం డగుట యెఱింగి కరకమలంబులు [11]మొగిచి యిట్లనియె

174 ఉ. నీలగళోపమాన కమనీయగుణోన్నతిఁ జెప్పఁ [1]జాలు న
న్నేలిన దేవయానికి నరేశ్వర భర్తవు గాన నాకునుం
బోలఁగ [2]భర్త వీవ యిది భూనుత ధర్మపథంబు నిక్కువం
బాలును దాసియున్ సుతుఁడు నన్నవి వాయని [3]ధర్మముల్ [4]మహిన్.

175 వ. అద్దేవయానిం బరిగ్రహించి నప్పుడ తద్ధనం [1]బగుట నేనును భవత్పరిగ్రహంబ కావున [2]నన్నుం గరుణించి నాకు ఋతుకాలోచితంబుఁ [3]బ్రసాదింపవలయు ననిన [4]నయ్యయాతి యిట్లనియె.

176 క. లలితాంగి శయన [1]మొక్కఁడు, వెలిగా రుచిరాన్నపాన వివిధాభరణా
దుల శర్మిష్ఠకు నిష్టము, [2]సొలయక చేయుమని [3]సన్న శుక్రుఁడు పంచెన్.

177 వ. [1]ఏ నమ్మహాముని వచనంబున [2]కప్పుడొడంబడితి నెట్లు బొంక నేర్తు ననిన శర్మిష్ఠ యిట్లనియె.

మంబున — న ర. 9. వదనయై — య ర. 10. సంతుష్ట హృదయుం — ఔ.త ; కారుణ్యచిత్తుం — ఆ.మ 11. మొగిడ్చి — ఎ.న.

174 1 నొప్పు — ఔ త ; బోలు — ఖ ; జాలి — ర. 2. నీవభర్తవిది — పెక్కు ప్రతులు 3. యర్థముల్ — పెక్కు ప్రతులు. 4. భువిన్ — న.

175 1. బన — ఇ. 2. నన్ను — పెక్కు ప్రతులలో లేదు. 3. బ్రసాదింపుమనిన — పెక్కు ప్రతులు. 4. దానికి యయాతి — పెక్కు ప్రతులు

176 1. మొక్కటి — కొన్ని ప్రతులు. 2 సొలవక — పెక్కు ప్రతులు. 3. పనిచె శుక్రుడునన్నున్ — పెక్కు ప్రతులు.

177 1. ఏనును నమ్మహా — పెక్కు ప్రతులు 2. కొడంబడితి — ఏ.ఐ.బ; నప్పుడొడంబడితి — ర.

178 క. చను బొంకఁగఁ [1]బ్రాణాత్యయమున సర్వధనాప[2]హారణమున [3]వధగా వ
చ్చిన విప్రార్థమున [4]వధూ, జనసంగమమున వివాహ సమయము[5]లందుఁ.

179 వ. [1]ఈ యేనింటి[2]యందు ససత్యదోషంబు [3]లేదని మునివచ[4]న ప్రమాణంబు
[5]గలదు నీవు [6]వివాహసమయంబున నొడంబడితివి కావున ససత్య[7]దోషం
బునం [8]బొంద [9]వనిన నయ్యయాతి [10]యొడంబడి [11]శర్మిష్ఠకు నభిమతం
బొనరించె [12]నదియుఁ దత్సమాగమంబున [13]గర్భిణియై కొడుకుం [14]గనిన
[15]విస్మయపడి దేవయాని దానికడకు వచ్చి యిట్లనియె.

180 తే. బాలవయ్యు [1]నత్యుత్తమశీల వినయ, గౌరవాన్వితవై నిర్వికారవృత్తి
నున్న [2]నీకున్న యునికిన సన్నుతాంగి, సుతుఁడు పుట్టుట యిది గడుఁ
జోద్యమయ్యె.

178 1. ప్రాణవ్యయ — పెక్కు ప్రతులు. మూలము 'ప్రాణాత్యయే సర్వధనాపహారే'
2. హారమున — కొన్ని ప్రతులు. 3. వధి — ఒ బ.య. 4. గవాశనయానము
లను — పెక్కు ప్రతులు. స. 5. దీనికి మూలము ననర్మయుక్తం వచనం
హినస్తి, నస్త్రీషు రాజన్ నవివాహకాలే ప్రాణాత్యయే సర్వధనాపహారే, పంచా
నృతాన్యాహు రపాతకాని భం. 1 — 77 — 16

179 1. ఇయ్యేనింటి — అ ఈ ర ; ఇయ్యేనింట — య ; ఈయేనిట — ప.జ డ.
2. యందును నసత్య — ఊ.ఎ ఓ.క.త.ద.బ ర. 3. లేదను — కొన్ని ప్రతులు
4. నంబుగలదు — కొన్ని ప్రతులు ; నంబు గలుగుటం జేసి — డ. 5. కలదు
గావున — కొన్ని ప్రతులు , కలుగుటం జేసి —ఓ.ఔ త.ర. 6. మన్మనోరథంబు
సఫలంబు సేయుమనిన నయ్యయాతి శర్మిష్ఠ — ఖ. 7 దోషంబునం బొందవు —
న య, దోషంబు నిన్నుఁ బొందదనిన- వా. కొన్నిప్రతులు. 8 బొరయ—అ ఔ.త.
9. వనిన — కొన్ని ప్రతులు; దనిన - వా కొన్ని ప్రతులు. 10. యొడంబడి —
పెక్కు ప్రతులలో లేదు. 11 శర్మిష్ఠ యభిమతం — ఇ; శర్మిష్ఠ కభిమతం—జ.ర ,
12 నట్లు — పెక్కు ప్రతులు. 13 శర్మిష్ఠ గర్భిణియై — ర ; శర్మిష్ఠ గర్భంబై —
కొన్ని ప్రతులు ; శర్మిష్ఠ గర్భంబుదాల్చి — న. 14. గనిన విని— కొన్ని ప్రతులు.
15. విస్మయపడి — కొన్ని ప్రతులు ; విస్మితయై — ప. ఖ , విస్మయం
బంది — వా.

180 1. ను నత్యంత—ఈ.ఖ.జ య. 2. నీ యున్న యునికికి — య ; యునికికి నీకును —
చ.పీ.శ.ష; యునికికి నిప్పుడు—ర.

181 వ. [1]అది యెట్లని యడిగిన శర్మిష్ఠ లజ్జావనతవదన [2]యయి యిట్లను నెందేని [3]నుండి యొక్కమహాముని నిఖిల వేదవేదాంగపారగుం[4]డు వచ్చి ఋతుమతినై యున్న [5]నన్నుం జూచి నాకుఁ [6]బుత్త్రోత్పత్తిఁ బ్రసాదించె ననిన విని దేవయాని [7]నిజనివాసంబునకుం జనియె [8]శర్మిష్ఠయు నయ్యయాతివలనఁ గ్రమంబున ద్రుహ్యానుఁ[9]పూరు లనంగా ముగ్వురు గొడుకులం బడసి యున్నంత నొక్కనాఁడు.

182 సీ. కరువలిచేఁ దూలు కపిల[1]జటాలియ కరమొప్పు శిఖలుగాఁ గనకరత్న
మయజాలభూషణామల దేహదీప్తుల తేజంబు[2]గాఁ బ్రవిదీప్యమాన
యాగశతంబుల [3]నర్చితం బైన మూఁడగ్నులు ప్రత్యక్షమైన యట్లు
దనమ్రోల శర్మిష్ఠతనయులు గ్రీడించుచుండంగ [4]నున్న యయ్యుర్వీశుని
ఆ. కడకు [5]నేఁగు [6]దెంచెఁ గన్యలు దనుజాధిరాజసుతయుఁ దోడరాఁగ[7]నొప్పి
దేవి దేవయాని దేవేంద్రు దేవియ,పోలె నెంతయును విభూతి మెఱసి.

183 వ. ఇట్లరుగుదెంచి యధికతేజస్వు[1]లయి యయాతి ప్రతి[2]బింబంబులు [3]బోని యబ్బాలకులం జూచి [4]యిక్కుమారు లెక్కడి [5]వారెవ్వరి కొడుకు లని [6]యయాతి నడిగి యలబ్ధప్రతివచనయై మీ[7]తల్లిదండ్రు లెవ్వరని యక్కుమారుల నడిగిన.

181 1. ఇది — కొన్ని ప్రతులు. 2 యయి యెందేని — అ. ప. ఖ. య. ర. 3. యు నుండి — కొన్ని ప్రతులు. 4 డైన బ్రహ్మవిదుండు — ఔ.త ; డును సకల దేశభాషా విదుండునునైన బ్రహ్మవిదుండు — అ. 5 నన్ను — అ ప ; లలో లేదు; నన్నుంజూచి — అ డ.న బ మ.య.ర.లలో లేదు. 6. బుత్త్రిదానంబు—వ. 7. నిజంబుగాఁదలఁచి నిజ — వ. 8 నంత శర్మిష్ఠ — ఔ గ.ట.న ; నిటశర్మిష్ఠ — మ. 9. పూరులం బడసి — ఇ ద.

182 1. జటావలి — పెక్కు ప్రతులు. 2. గాగబ్రదీప్తమాన — ఓ.య ; గాఁబ్రతిదీప్యమాన — ర ; గానతిదీప్య — చ.ల.వి.శ ష. 3 నర్చితులైన — కొన్ని ప్రతులు. 4. నప్పుడయ్యుర్వి — య. 5. నరుగు — ఇ.ఈ.ఉ.ఓ. 6. దెంచి — కొన్ని ప్రతులు. 7. నొప్పె — కొన్ని ప్రతులు

183 1 లైన — అ.ఉ.జ య.ర. 2. బింబంబులు — పెక్కు ప్రతులు ; రూపంబులుం బోని — వా. మున్నగు ప్రతులు 3. బోలెనున్న — పెక్కు ప్రతులు; బోలియున్న — కొన్ని ప్రతులు. 4 యక్కుమారు — వా. 5. వారలెవ్వరి — అ ప.ఓ.క.ఖ.య. 6 యారాజు — కొన్ని ప్రతులు ; రాజు నడిగిన — కొన్ని ప్రతులు 7· తల్లియు దండ్రియు నెవ్వ — కొన్ని ప్రతులు

184 క. [1]తరుణప్రదేశిను[2]లు [3]మూ,సరముగ వారలు యయాతిశర్మిష్ఠలఁ జూ
పిరి తండ్రియుఁ దల్లియు నని, కర మనురాగిల్లెఁ గన్యకా నివహంబుౘ.

185 వ. ఇట్లు దన్నెఱుంగకుండ [1]యయాతి శర్మిష్ఠ[2]వలన లబ్ధసంతానుండగుట
యప్పుడెఱింగి.

186 చ. [1]పతివిహితానురాగమున [2]భార్గవపుత్త్రి యయాతిచేత వం
చిత యయి వాఁడు దానవికిఁ జేసిన నెయ్య మెఱింగి కోపదుః
ఖిత [3]యయి తండ్రిపాలి కతిఖేదమునం జని దీర్ఘనేత్రని
ర్గతజలధారలం [4]గడిగెఁ గాంత తదీయ పదాబ్జయుగ్మమున్.

—: శుక్రుఁడు యయాతికి శాపం బిచ్చుట :—

సం. 1–78–24

187 వ. [1]అయ్యయాతియు దానిం బట్టువఱచుచుఁ దోడన చని [2]శుక్రుంగని [3]నమ
స్కరించి యున్న నద్దేవయాని గద్గదవచనయై యధర్మంబున ధర్మంబు
గీడ్వఱిచి యిమ్మహీశుం డాసురంబున నాసురియం దనురక్తుండై పుత్త్ర
త్రయంబు వడసి నా కవమానంబు సేసె ననిన విని శుక్రుండు యయాతి
కలిగి [4]నీవు యౌవనగర్వంబున [5]రాగాంధుండవై నాకూఁతున [6]కప్రి
యంబు సేసితివి కావున జరాభారపీడితుండ[7]వు గమ్మని శాపం బిచ్చిన
నయ్యయాతి [8]శుక్రున కిట్లనియె.

184 1. తరణి ప్రతి తేజో గోచరులగు వారల— న. 2 ల—వా శ. 3. భాస్కరవర
మూర్తులు యయాతి – ద.

185 1. నయ్యయాతి—వా శ. 2. యందు – ర.

186 1. ప్రతివిహితా — స భాసం. 2. భార్గవ పుత్రి – కొన్నిప్రతులు. 3 మతి —
ఇ.ద.వ; తన– ఋ.ల. 4. దడిపె—స

187 1. అంత నయ్యయాతియు—ర. 2 శుక్రునకు నమస్కరించి– ఆ.మ.ర. 3. నమ
స్కారంబుచేసి— ఈ ఐ.ఓ.గ. 4. నీవు — కొన్ని ప్రతులలో లేదు. 5. మదాం
ధుండవై —కొన్నిప్రతులు. 6. కవమానంబు—ఆ.మ 7 వగుమని— ఈ·ఋ·ఎ·య.
ర వ. 8. యిట్లనియె – పెక్కుప్రతులు.

188 క. ఋతుమతియై పుత్త్రార్థము, పతిఁ గోరిన భార్య[1]యందు బ్రతికూలుండై
ఋతువిఫలత్వము సేసిన, [2]యతనికి మఱి భ్రూణహత్య యగు నండ్రు
[3]బుధుల్.

189 క. దానికి భీతుఁడ నై [1]యమ్మానవతీ ప్రార్థనం [2]గ్రమంబొనరఁగ సం
తానము వడసితి నెదలో, దీనికి [3]నలుగంగఁ[4]దగునె దివ్యమునీంద్రా.

190 వ. ఏ నిద్దేవయాని యందు విషయోపభోగతృప్తుండఁ గాను జరాభారంబుఁ దాల్పనోప [1]నని ప్రార్థించిన విని వానికి శుక్రుండు గరుణించి [2]యట్లేని నీముదిమి నీకొడుకులయం [3]దొక్కరుని పయిం బెట్టి వాని జవ్వనంబు నీవుగొని రాజ్యసుఖంబు లనుభవింపుము నీవు విషయోపభోగతృప్తుండ [4]వైన [5]మఱి నీముదిమి [6]నీవ తాల్చి వాని జవ్వనంబు వానికి నిచ్చునది నీముదిమిఁ దాల్చిన పుత్త్రుండ రాజ్యంబున [7]కర్హుండును వంశకర్తయు నగు ననిన నయ్యయాతి [8]శుక్రు వీడ్కొని దేవయానీసహితుండై తన పురంబునకు వచ్చి శుక్రుశాపంబున జరాభారంబుఁ [9]దాల్చిన వానికి.

---

188 1 వలన—ప 2 నతనికి — వా.శ. కొన్ని ప్రతులు. 3 మునుల్ — ఆ.ఇ. ఙ.ఐ.య; జనుల్ — ఔ.క.బ.

189 1. యమ్మానిని బ్రార్థించినం— ద.స; యమ్మానిని ప్రార్థింపఁ గడునమత్వముననను— ఈ. 2. క్రమంబున మఱి—న 3. కోపింప— అ స 4. నగునె— ఉ.ర స; నేల — కొన్ని ప్రతులు; జనునె — య.స.

190 1. ననినవానికి— పెక్కుప్రతులు. 2. యట్లేని— కొన్నిప్రతులలో లేదు; యిట్లనియె— ర 3. దొక్కని— కొన్ని ప్రతులు; దొక్కనిపై — కొన్ని ప్రతులు; దొక్క దొకనికిచ్చివాని—ఔ ఖ.త.న. 4. వగుము మఱియు — న. 5. మఱి— పెక్కుప్రతులలో లేదు, మఱియు— కొన్నిప్రతులు; మఱి....నిచ్చునది కొన్నిప్రతులలో లేదు 6. నీవ — పెక్కుప్రతులలో లేదు 7. కర్హుండగు ననిన నయ్యయాతి — పెక్కు ప్రతులు; కొడయండగు ననిన నయ్యయాతి — న ; కుయోగ్యుండనిన — ఊ.ఐ.య. 8. శుక్రు వీడ్కొని — కొన్ని ప్రతులలో లేదు. 9. దాల్చనంత— ర.

191 క. తల పడఁకఁ[1]దొడఁగె నింద్రియ,ముల [2]గర్వ మడంగె నంగములు [3]వదలె వళీ
పలితంబు లయ్యె వగరుసు, దల[4]యేరును [5]నుక్కిసయును [6]దరికొను
డెంచెన్.

—: యయాతి యదుప్రముఖులకు శాపంబిచ్చుట :—

సం. 1-79-1

192 వ. ఇట్లు జరాక్రాంతుం[1]డైన యయాతి [2]గొడుకుల నెల్ల రావించి నాకు [3]విషయసుఖతృప్తి [4]లేకున్న యది గావున మీ యందొక్కరుండు నా ముదిమి గొని తనజవ్వనంబు నా కిచ్చునది యనిన విని యదు తుర్వసు ద్రుహ్యానులు దండ్రి కిట్లనిరి.

193 ఆ. తగిలి [1]జరయు రుజయు దైవ[2]వశంబున,[3]నయ్యెనేని [4]వాని [5]ననుభవింత్రు
గాక యెఱిఁగి యెఱిఁగి కడఁగి [6]యారెంటిఁ జే,కొందు రయ్య యెట్టి
[7]కుమతులైన.

194 క. [1]నరలుగల [2]కాము నైనను, దరుణులు రోయుదురు [3]డాయ ధనపతి [4]యయ్యుం
బురుషుఁడు దుర్వారజరా, [5]పరిభూతి [6]సక్షీణభోగబాహ్యుఁడ కాఁడే.

191 1. జొచ్చె—ఇ 2 గర్వములడగె—కొన్ని ప్రతులు 3 వదలి — కొన్నిప్రతులు. 4. యదురును—ద ; యేరుపు—ఊ ఎ.ట 5 నుక్కెస—కొన్ని ప్రతులు ; కక్కెస—ఊ 6. దరికొనుదెంచెన్— ఇ ఎ.స ; దరికొన దోచెన్-బ ; దరికొనజొచ్చెన్—క ; దళముగఁ బర్వెన్ — న ; దలకొనుదెంచెన్—వా.

192 1. డై యయాతి — పెక్కు ప్రతులు. 2. కొడుకులం బిలిచి నాకు — పెక్కు ప్రతులు. 3. విషయతృప్తి — ఇ ఓ డ ద , విషయోపభోగతృప్తి—అ. 4. గాకయున్నది — ఉ.ఋ ద , చాలకయున్నది—ఊ

193 1. రుజయు జరయు — కొన్ని ప్రతులు. 2. యోగంబున — అ 3. నందెనేని — య 4. తార — స ; దాని — కొన్ని ప్రతులు. 5. ననుభవింప — అ.ఋ.ప.ట. 6 యీ — అ.ఇ ఎ ప.ఔ త.య 7. కుజనులైన — వ

194 1. నెరలు — న. 2. మరునికైనను — స 3. గవయ — ఖ.స 4. యైనన్ — ఊ క.ద.మ వ. 5 పరిభూతుడక్షీణ—ద.య ; పరిపీడితుఁడైనభోగ—న 6. నశేష—బ

195 వ. అని యొడంబడ కున్న నలిగి యయాతి యదువంశంబున వారు రాజ్యంబున [1]క యోగ్యులుగాఁ దుర్వసువంశంబునవారు ధర్మాధర్మ వివేకశూన్యు[2]లై [3]సంకీర్ణ[4]వర్ణ[5]కిరాతులకు రాజులుగా ద్రుహ్యువంశంబున[6]వారు డుపప్లవ [7]సంతార్యం బైన దేశం[8]బునకు రాజులుగా జరాదూషకుం డగుట ననువంశంబునవారు[9]ముదియు నంతకునుండక జవ్వనంబునన[10]పంచత్వంబున కరుగువారునుం గా శాపంబిచ్చి యానలువురకుం [11]గొండుక వాని శర్మిష్ఠాపుత్త్రుఁ బూరుం బిలిచి యడిగినవాఁడు దండ్రికోరినయట్ల [12]చేసిన నవయావనుండై [13]యయాతియభిమత[11]సుఖంబులు సహస్రవర్షంబు [15]లనుభవించి [16]తృప్తుండై పూరుజవ్వనంబు [17]వానికయిచ్చి [18]తనజరాభారంబుఁ [19]దాన [20]తాల్చి నిజాజ్ఞాభిధేయ చతురంతమహీతల బ్రహ్మ[21]క్షత్త్రాదివర్ణముఖ్యుల నెల్ల [22]రావించి మంత్రి పురోహిత [23]సామంత పౌరజన సమక్షంబున [24]సకలక్షోణీచక్రసామ్రాజ్యంబునకుఁ బూరు నభిషిక్తుం జేసిన సర్వప్రకృతి[25]జనంబు లారాజున కిట్లనిరి.

195 1 కనర్హులుగా—చ వీ శ ప.న ; కర్హులుగాకయుండను—ట.ప.ల ; యోగ్యులు గాకుండను — బ ర. 2. లైన — కొన్ని ప్రతులు 3. సంకీర్ణవర్ణ — మ. 4 వ — కొన్ని ప్రతులలో లేదు. 5. కిరాత దేశంబునకు—చ.య.ల వీ.శ ప. 6 వా రుదక వరహితం బైన — పెక్కు ప్రతులు, ఇచ్చట మూలము "ఉడుపప్లవసంతార్యోయత్ర శ్యమ్ భవిష్యతి" భం ప్రతి 1 — 79 — 19. వా రుదకరహితం బైన — ఏ.క.ఖ య. 7. రహితం బైన — న 8. బులకు — కొన్ని ప్రతులు. 9. ముదిమియగు — ద.బ శ 10. పంచత్వంబును బొందువారు — ఆ చ ల.వీ.శ.ప, పంచత్వంబునొందువారు—ఒ.ఖ గ.య ; పంచత్వంబునకుం జనువారు — ఋ 11. గొండిక — ఇ.చ శ.ష స; గొండొక — ఐ.ఓ.క.గ జ.ల.వీ స.12. యవ్వనికి నొడంబడిన — న ; యిచ్చిన — అ.ట.వ. 13. యయాతి — పెక్కు ప్రతులలో లేదు ; పెద్ద కాలంబు — న. 14. సుఖంబు లనుభవించి తృప్తుండై — పెక్కు ప్రతులు 15 లనుభవించుచు — లనుభవించి తృప్తుండై కొంత కాలమునకు — ఈ ఓ 16. తృప్తుండై పూరుం బిలిచి యేను సహస్రవర్షంబులు జవ్వనం బనుభవించితినని పూరుజవ్వనంబు — న. 17. పూరున కిచ్చి—గ.న. 18. తాను — కొన్ని ప్రతులు. 19 దాన — పెక్కింటలేదు. 20. తాల్చియయాతి — పెక్కు ప్రతులు. 21. క్షత్త్రవిట్ఛూద్రాది — న. 22. బిలిపించి — మ 23. సామంతానంతపౌర — వా శ. 24 నిఖిల—కొన్ని ప్రతులు ; నఖిల—కొన్ని ప్రతులు 25. జనులారాజున—బు ఐ ద ; జనులు — ప.

196 మ. అవిచారంబని పల్క [1]నోడెదము ధర్మాభిజ్ఞ నీ యగ్రసం
భవుఁ [2]డత్యున్నతశక్తియుక్తుఁడు మహీ[3]భారప్రగల్భుండు భా
ర్గవదౌహిత్రుఁడు పాత్రుఁడీ యదుఁడు లోకఖ్యాతుఁ డుండంగ నీ
[4]భువనేశత్వభరంబుఁ బూన్పఁ [5]దగునే పూరుం జఘన్యాత్మజున్.

197 వ. [1]అనిన [2]వారల కయ్యయాతి యిట్లనియె.

198 క. యదుఁ డగ్రతనూజుఁడు నా, హృదయసముద్భవుఁడు [1]దానయిన మద్వచనం
బిది [2]యేటిది యని కడు[3]దు,ర్మదుఁడై చేయక కృతావమానుం డయ్యెన్.

199 క. తనయుండు దల్లిదండ్రులు, పనిచినపని సేయఁడేని పలు[1]కెడలోఁ జే
కొనఁడేని వాఁడు తనయుం, డనఁ [2]బడునే పితృధనమున కర్హుం డగునే.

200 క. పూరుఁడు [1]గొండుక యయ్యును, భూరిగుణ[2]జ్యేష్ఠుఁ[3]డును సుపుత్త్రుఁడు నవనీ
[4]భారస[5]సహిష్ణుఁడు నాతఁడ, కోరినకార్యంబు [6]దీర్చి కుశలుం డగుటన్.

201 వ. నా జరాభారంబుఁ [1]దాల్చిన పుత్త్రుండ [2]రాజ్యంబు[3]న కర్హుండును వంశ
కర్తయు [4]నగు శుక్రవచనంబును నిట్టిద యని యయాతి ప్రకృతి[5]జనం

196 1 నోడుదుము—య ల కొన్ని ప్రతులు. 2 డత్యంతను—మ 3. భారంబు దాల్పంగ — మ. 4. భువనైకత్వ — ప ఖ.య.వ 5. నగునే — త.ద.న

197 1 అనిన విని — ఔ.త. 2. వారల పలుకుల — య

198 1. వాఁడ — వా శ. కొన్ని ప్రతులు ; దానయిన — డ 2. యెట్టిది— కొన్ని ప్రతులు. 3 దుర్మదమున జేయక — బ య.

199 1. కెద—స మఱికొన్ని ప్రతులు. 2 జనునే—బు ; దగునే — న.

200 1. గొండొక — కొన్ని ప్రతులు ; గొండిక—ఈ.బు.ఔ క గ[1] జ.ట.ద.ల., బాలుండ య్యును—న 2 శ్రేష్ఠుఁడు—కొన్ని ప్రతులు. 3. డధిక పుణ్యుడు — బ.య 4. భారకుడును నాతడు నా —ఎ.చ.శ ష. 5. సహిష్ణుండు నునా—స 6 చేసి — స. పెక్కు ప్రతులు.

201 1. పూనిన—ఖ. 2. రాజ్యభారయోగ్యుండును—న.య. 3. నకు యోగ్యుండును— కొన్ని ప్రతులు. 4. నగుసని—స కొన్ని ప్రతులు. 5. జనంబుల నెల్ల—న.

బుఁ నొడంబఱిచి పూరు నఖిల [6]భూభారధురంధరుఁ జేసి యదుప్రభృతులఁ [7]ప్రత్యంతభూములకు రాజులం జేసి [8]తాను వేదవేదాంగ [9]పారగు లయిన బ్రాహ్మణులతోడం దపోవనంబునకుం జని యందుఁ గందమూలఫలాశనుండై వన్యంబులయిన [10]ఫలంబుల హవ్యకవ్యంబుల నగ్నిభట్టార[11]కుం బితృదేవతలం దనుపుచు వానప్రస్థవిధానంబుఁ దప్పక శిలోంఛవృత్తి నతిథిభుక్తశేషం [12]బుపయోగించుచు [13]నియతాత్ముండై [14]జితారి[15]షడ్వర్గుండును నయి సహస్రవర్షంబులు [16]దపంబు సలిపి సర్వసంగ విముక్తుండై సర్వద్వంద్వంబులు[17]ను విడిచి ముప్పదియేండ్లు నిరాహారుం డయి యొక్కయేఁడు వాయుభ[18]క్షకుండయి పంచాగ్నిమధ్యంబున నిల్చి యొక్కయేఁడు [19]నీటిలో నేకపాదంబున [20]నిలిచి [21]మహాఘోరతపంబు [22]సేసి దివ్య[23]విమానంబున దేవలోకంబునకుం జని యందు [24]దేవర్షిగణ పూజితుండై బ్రహ్మలోకంబునకుం జని యందు బ్రహ్మర్షిగణపూజితుండై [25]యనేకకల్పంబు లుండి [26]కమ్మఱ నింద్రలోకంబునకు వచ్చిన నింద్రుండు వానిం [27]బూజించి యిట్లనియె.

202 ఆ. కొడుకు జవ్వనంబుఁ గొని [1]నీవు నిజరాజ్య, భూరిభరము వానిఁ బూన్చినప్పు
డతని కెద్ది గఱపి తని యడిగిన హరి కయ్యయాతి యిట్టు [2]లనుచుఁబలికె.

6. మహీభార — ఇ ఊ బ 7. ప్రత్యేక — ఔ ట.ద.ప య. 8. తాను — పెక్కింట లేదు 9. విదులయిన — పెక్కు ప్రతులు. 10. ఫలంబుల — పెక్కింట లేదు. 11. కుం బ్రీతుం జేసి పితృ — న. 12 బుపయోగింపుచు — కొన్ని ప్రతులు 13. సంయమితాత్ముండై — ఐ.న మ. 14. జితారిషడ్వర్గుండై — ఈ.ఉ.ఓ జ. 15 షడ్వర్గుండై — చ న వి.ల శ ష. 16 దపంబు — పెక్కింట లేదు; సలిలమధ్యంబున సర్వద్వంద్వంబులు విడిచి — య. 17 నొడిచి — అ ఇ క.న 18. క్షుండయి — పెక్కు ప్రతులు 19. నీరిలో — పెక్కు ప్రతులు. 20. నుండి — కొన్ని ప్రతులు. 21. మహా — పెక్కింట లేదు; యిట్లు — బు ప.య. 22. సేసిన ఇంద్రుండు ప్రత్యక్షుండై తోడుకొనిపోయిన — ఔ.త; సేసిన ఇంద్రుండు ప్రత్యక్షుండై దివ్య విమానం బొసంగిన దాని నెక్కి దేవలోకంబు — ల.స 23. విమానారూఢుండై — ప.ఓ.ఔ.త 24. దేవగణ — పెక్కు ప్రతులు 25. యనేక కల్పంబులుండి — 'మ' ప్రతిలో లేదు. 26. క్రమ్మరియింద్ర — పెక్కు ప్రతులు 27. జూచి — అ.ఈ.ఓ.ఔ జ

202 1. నీవుని రాజ్య — కొన్ని ప్రతులు; యిచ్చి భూచక్ర — స. 2. లనియె ప్రీతి — ఒ.ఔ.ఋ.త న.ప వ; లనియు జెప్పె — ఈ.ఊ.య; లనుచు జెప్పె — ఖ మ.వ.

-: యయాతి పూరునకు బోధించిన నీతులు :-

సం. 1-82-6

203 క. ఎఱుకగలవారి చరితలు, గఱచుచు సజ్జనులగోష్ఠిఁ [1]గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగిన [2]దానిని, మఱవ కనుష్ఠించునది [3]సమంజసబుద్ధిన్.

204 క. ఇచ్చునది [1]పాత్రునకు ధన, మిచ్చుగ వోరువేఁడ కుండునది యభిముఖులై
వచ్చిన [2]యాశార్థుల పృథ,పుచ్చక [3]చేయునది సర్వభూతప్రీతిన్.

205 క. మనమునకుఁ బ్రియంబును హిత,మును బథ్యముఁ దథ్యమును నమోఘము మధురం
బును [1]బరిమితమును నగుపలు, కొనరఁగఁ బలుకునది ధర్మయుతముగ సభలన్.

206 సీ. వదన బాణాసన వ్యక్తముక్తములైన పలుకు [1]లన్కడు వాఁడిబాణతతులఁ
బరమర్మలక్ష్యముల్ పాయక భేదించు చుండెడు దుర్జన యోధవరుల
కడ[2]నుండ కున్నది కరుణ యార్జవ మతుజయము సత్యం[3]బును శమము శౌచ
మను[4]నివి యెద నిల్పు[5]నది శత్రు షడ్వర్గ జయమందునది శుద్ధ శాంత బుద్ధి

తే. [6]మదముఁ గామము గ్రోధంబు మత్సరంబు [7]లోభమును మోహమును [8]నను లోనిసహజ
వైరివర్గంబు [9]నోడిచిన వాఁడ యొడుచు నశ్రమంబున [10]వెలుపలి [11]యహితతతుల.

203 1. గడవక — ద. 2. నన్నియు — ఔ. 3. సముంచిత — మ.వ ల. స ; సమస్థిర — పెక్కు ప్రతులు ; సమాహిత — ఊ.

204 1. ధనము పాత్రున కచ్చుగ — వా శ 2. యతిథిజనుల — ఊ. సాధుజనుల — న. 3. యుండునది — కొన్ని ప్రతులు ; యిచ్చునది — ఔ.త.డ బ.య.

205 1. బరహిత — ఔ.ట.త.ప ; నభిమతమును నగు — బ.

206 1. లనెడి — ఎ ; లన్కొ-వ్వాడి — త. 2. బోవ — ద. 3. బుపశమము — ఇ.ఊ. బు ఐ.ర. 4 వీని నెద — వా ; నవి — న 5. కొని — వ. 6. మానమును గామమును గ్రోధమత్సరములు — పెక్కు ప్రతులు. 7. లోభ మోహంబులును నను — బు.ట.త ప. 8. నాగ — ఐ 9. నుడిచిన వాడయుడుచు — స. 10 వెలి కృత్రిమారితతుల — ద. 11 యవనిపతుల — ద.

207 వ. అని పూరుం గఱపితి నమ్మహాపురుషుం [1]దొరులకుఁ గఱపు[2]నట్టి సర్వ
గుణసంపన్నుం డనిన విని యింద్రుండు వెండియు నయ్యయాతి కిట్లనియె.

208 క. ఏమి తపం బొనరించితి, భూమీశ్వర పుణ్యలోక[1]భోగంబులఁ దే
జోమహిమ ననుభవించితి, సామాన్యమె శతసహస్రసంవత్సరముల్.

209 వ. అనిన నయ్యింద్రున కయ్యయాతి యిట్లనియె.

210 క. సుర దైత్య యక్ష రాక్షస, నర [1]ఖేచర సిద్ధ మునిగణ [2]ప్రవరుల భా
సురతపములు నా దగు దుష్కరఘోరతపంబు [3]సరియుఁగా వమరేంద్రా.

—: ఇంద్రుండు యయాతిని స్వర్గలోక భ్రష్టునిఁ జేయుట :—

సం. 1—83—3

211 వ. అని [1]తపోభిమానంబున [2]మహర్షులతపంబు [3]లవమానించి పలికిన న
య్యయాతి [4]గర్వంబునకు సహింపక యింద్రుం డలిగి నీకు దేవలోక సుఖాను
[5]భవంబు [6]నందుఁ బుణ్యసమాప్తి యయ్యె నీగర్వంబు నిన్నింతసేసె నింక
నధోలోకంబున కరుగు మనిన [7]వాఁడును మనుష్యలోకంబునకుం బోవ
నోప నంతరిక్షంబున [8]సద్భువనంబున [9]సత్సంగతి నుండునట్లుగా నాకుఁ
[10]బ్రసాదింపు మని యింద్రు [11]ననుమతంబు వడసి.

207 1. దొరులు [illegible] — ర. 2. నట్టివాఁడు సర్వ — ఊ.ద య

208 1. భోగంబులు — కొన్నిప్రతులు, భోగఫలము—ఊ.

210 1. కిన్నర— ఏ. 2. ప్రతతుల—ర. 3. సవతు —; ఋ.చ ద వీ.శ ష ; సమము — ఋ.వ

211 1. తన తపోవిభవాభిమానంబున—వా శ, తపోవిభవాభిమానంబున-ఊ 2 మహాపురుషుల— కొన్నిప్రతులు. 3. లవమానించిన యయాతి — పెక్కుప్రతులు 4. గర్వంబు సహింపక — పెక్కు ప్రతులు 5 భోగంబునందు — వ. 6 నందు — పెక్కుప్రతులు. 7. నయ్యయాతియు నేనధోలోకంబు — కొన్నిప్రతులు 8. సద్భువనంబు — ఆ.ప.క 9 సత్సంగంబున — మ. 10 ప్రసాదింప వలయునని — చ పి ల శ.ష 11. ననుమతి — ఊ.ఋ.ఒ వ

212 తే. అంతరిక్షంబు [1]వలన దిగంతరములు, వెలుఁగఁ జనుదెంచు నాతని [2]విమలదీప్తి
సూచి [3]సద్గణములు గడుఁ జోద్యమంది, యురుతరద్యుతి యిది యేమి
యొక్కొ యనుచు.

213 వ. అంత నయ్యయాతి దౌహిత్రులైన యష్టకుండును [1]బ్రతర్దనుండును [2]వసుమంతుండును నౌశీనరుండయిన శిబియు ననువారలు సద్భువన నివాసులు దమయొద్దకుం జనుదెంచిన యయాతి నధికతేజోమయు ననంత పుణ్యమూర్తిం గని నిసర్గస్నేహంబున నభ్యాగతపూజల [3]సంతుష్టుం జేసి [4]నీవెవ్వండ వెందుండి యేమికారణంబున నిందులకు వచ్చితని యడిగిన వారలకు నయ్యయాతి యిట్లనియె.

214 క. అనవద్య ధర్మచరితం,బున నున్నతుఁడైన [1]నహుషుపుత్త్రుఁడఁ బూరుం
డను మధ్యమలోకేశ్వరు,జన[2]కుండ యయాతి యనఁగఁ[3]జని యెడు వాఁడన్.

215 క. [1]అమిత తపోవిభవంబునఁ, గమలజులోకంబు మొదలుగాఁ గల సురలో
కములందుఁ బుణ్యఫలములఁ, గ్రమమున భోగించి యింద్రు[2]కడ కేఁ జనినన్.

216 క. సురపతి నాతపమున క,చ్చెరువడి నీతపము పేర్మిఁ జెప్పుమ యనినన్
సుర సిద్ధ మునీంద్ర [1]తప,శ్చరణలు నాతపముతోడ సరి[2]గా వంటిన్.

212 1 నఖిల దిగంతములును — నఖిలదిగంతరములు — కొన్నిప్రతులు 2. విపుల— ఋ.స. 3 సురగణములు — ఋ.ప.గ య

213 1. ప్రవర్ధనుండును — పెక్కుప్రతులు. 2 వసుమానుండును — కొన్నిప్రతులు ; సుమనుండ, వసుమనుండు, వసుమన్యుండు — అని భిన్నప్రతులలో భిన్నరూపము లున్నవి. 3. సత్కృతుం — మ య పెక్కుప్రతులు 4. నీవెందుండి యేమి — పెక్కుప్రతులు.

214 1 నహుషపౌత్త్రుడుపూరుం — ద. 2. కుఁ డను—ఊ.ట.ప. 3. నడిననువాఁడన్— గ్రా.స. శర ; జాలినవాడన్ — ఈ.ఉ.ప.జ డ స.

215 1 అమలతపో—ఈ.ఊ. 2 కడకుం — కొన్నిప్రతులు.

216 1. తపశ్చరితలు — పెక్కుప్రతులు. 2 రావంటిన్—ఓ.

217 చ. అమరవిభుండు దాని విని యల్గి [1]మదంబున నుత్తమావమా
నము దగునయ్యె చేయ నని నన్ను నధోభువన [2]ప్రపాత సం
భ్రమ వివశాత్ముఁ జేసె నది [3]పాడియ యెందును నల్పమయ్యె [4]ద
ర్పము బహుకాల సంచిత తపఃఫలహాని యొనర్పకుండునే.

218 వ. [1]ఇట్లు కుపితశతమఖవచన[2]ప్రపీడితుండ నయి తదాదేశంబున [3]సద్భువ
నంబునకు వచ్చితి ననిన నాతండు దమకు మాతామహుం [4]డగుటయు
నతనిమహత్త్వంబును [5]సార్వలౌకికత్వంబును సర్వజ్ఞానసంపత్తియు
నెఱింగి యష్టకాదులు సకలధర్మాధర్మంబులు సుగతిదుర్గతి స్వరూపంబులు
జీవుల గర్భోత్పత్తి ప్రకారంబులు [6]వర్ణాశ్రమధర్మంబులు నడిగిన వారల
కయ్యయాతి యిట్లనియె.

—: యయాతి యష్టకాదు లడిగిన ప్రశ్నలకు సంక్షేప రూపంబున
సమాధానంబు లొసఁగుట :—

సం. 1—84—3

219 ఆ. [1]సర్వభూతదయకు సత్యవాక్యమునకు, నుత్తమంబు [2]ధర్మ మొండెఱుంగ
[3]నొరుల నొప్పి [4]కోడ కుపతాప మొనరించు, నదియ కడు నధర్మ[5]మనిరి
[6]బుధులు.

220 ఆ. వేదవిహితవిధుల నాదరించుట యూర్ధ్వ,గతికిఁ దెరువు విధులఁ గడచి
యొందు
నాఁగఁ బడినవాని [1]లోఁగక చేయుట,యధమగతికి మార్గ మనిరి[2]మునులు.

217 1. మనంబున — ఊ ఓ ; ముదంబున — క 2 ప్రవాస — ఐ ఐ ; ప్రతాప — కొన్నిప్రతులు 3 పాటియె — ఓ 4 గర్వము — ఊ.

218 1. అట్లు — ఉ బు 2. ప్రేరితుండ — ఊ ; ప్రతిహతుండ — ఔ ట త.ప.ర. 3. నిందులకు—ప. 4 డగుటను—మ. 5 సర్వలోకైకత్వంబును — ఔ ట.త.వ య ; కొన్నింట లేదు. 6. నాశ్రమ — కొన్నిప్రతులు.

219 1 సకల — కొన్నిప్రతులు. 2 ధర్మమొండెరుంగ — కొన్నిప్రతులు. 3. నొరుల కెగ్గు దలచి యుపతాప — ప 4. కొలకు నుపతాప — పెక్కు ప్రతులు స; కోర్చి యుపతాప — స 5. మనగబడియె — కొన్ని ప్రతులు; మనగబరగె — కొన్ని ప్రతులు. 6 మునులు — అ.ఔ.గ.చ.త.య.వీ.శ.ష ; జనులు — ఇ.

220 1. నాఁగక—స. 2 బుధులు — కొన్నిప్రతులు

221 వ. మఱియు [1]గర్భయోనియందు ఋతుపుష్పరససంయుక్తం బగుచు రేతంబు గాడ్పుచేతం బ్రేరితం [2]బయి కలసిన నందుఁ బంచతన్మాత్ర[3]లు పొడవయి క్రమంబున నవయవంబు [4]లేర్పడి లబ్ధజీవులయి యుద్భవిల్లి శ్రోత్రంబుల శబ్దంబును నేత్రంబుల రూపంబును ఘ్రాణంబున గంధంబును [5]జిహ్వను రసంబును ద్వక్కున [6]స్పర్శంబును మనంబున సర్వంబును నెఱుంగుచుఁ బూర్వకర్మనియోగంబున దుష్కృతంబును సుకృతంబు[7]ను జేయుచు దుష్కృత బాహుళ్యంబు[8]నఁ బుణ్యంబు గీడ్పఱిచి బుద్ధి[9]విరహితులై తిర్య[10]గ్యోనులందుఁ బుట్టుదురు సుకృత బాహుళ్యంబు[11]నఁ బాపంబు గీడ్పఱిచి [12]బుద్ధియుక్తులై [13]మనుష్యయోనులందుఁ బుట్టి యుక్తాచారులును దత్త్వవిదులును నయి [14]దేవత్వంబునం బొంది [15]విశుద్ధజ్ఞాను లయి ముక్తులగుదురు మఱి యుక్తాచారు [16]లెవ్వరనిన గురుశుశ్రూష సేయుచు నిత్యాధ్యయనాగ్ని కార్యంబుల [17]యం దప్రమత్తులయి శమదమ శౌచంబులు దాల్చి [18]యపప్లుత బ్రహ్మచర్యులయిన బ్రహ్మచారులును బాపంబునకుఁ [19]బరోపతాపంబునకు వెఱచి [20]ధర్మ్యంబైన విత్తంబున నతిథులం బూజించుచు యజ్ఞంబులు సేయుచుఁ [21]బరుల యీనిధనంబు[22]లు పరిగ్రహింపక [23]నిత్యానుష్ఠానపరు లయిన గృహస్థు

221 1. మన్మథ మందిరంబు నందు — ఇ. 2. బయిన నందు — పెక్కు ప్రతులు. 3. లొడలయి — స 4 లేర్పడి యనిలంబువలన — డ. 5 జిహ్వయందు — ఊ ప ఔ.య.ర. 6. స్పర్శనంబును — ర; 7 నుంజేసి — ఈ.ఎ.ప.క.న 8. నంజేసి — ల. 9 విరహితులైనవారు — య, విరహితంబులైన — వా శ. కొన్ని ప్రతులు 10. గ్జాతుల యందు — ఔ.త. 11. వలన — ల. 12. బుద్ధియుక్తులై — కొన్ని ప్రతులలో లేదు; బుద్ధియుక్తంబులైన — ట. 13. మానుష—అ మ. 14 దేవత్వంబు బొంది—ఈ ఎ ఐ.ఓ స, పుట్టిదేవత్వంబు— స. 15. పరిశుద్ధ—చ.ప.ల వీ.శ.ష. 16 లైనవా రెవ్వరనిన—ఓ; లెవ్వరనియడిగిన — మ. 17. యందుఁబ్రవిష్టులయి—య; న ప్రమత్తులై నడపుచు—ఉ ఊ ర ల. 18. యధిగత— ఈ.ప.ఓ.క చ.జ ల వీ.శ ష.స; యవిఘ్నిత — ప.ట. స, యవిఘ్న — ర; యతివ్రత — మ; యవిష్కృత — న. 19. పరాపకారంబునకు — ఔ. 20. ధర్మవృత్తి నతిథుల — ఈ.ఓ.చ మ.ల.వీ.శ.ష; ధర్మంబులైన వృత్తుల — ఉ ప.ర; ధర్మప్రవృత్తి — అ జ.ట.న.ప 21. పరుల ధనంబులు — పెక్కు ప్రతులు; పరధనంబులు — కొన్ని ప్రతులు; పరనిందలు పరిహరించి పరధనంబు లపహరింపక — న; పరులచేత ధనంబులు వడయు టుడిగి — య 22. లపహరింపక — క; లుపహరించుచు — ఊ. 23. విహితానుష్ఠాన — న; వేదాధ్య

లును నియతాహారులై సర్వసంగంబులు [24]విడిచి [25]జితేంద్రియు[26]లైన వానప్రస్థులును వనంబులనుండి గ్రామ్యవస్తువు[27]ల నుపయోగింపక గ్రామంబుల నుండి శరీర[28]ధారణార్థంబు నియత స్వల్పభోజనులయి [29]నగరప్రవేశంబు పరిహరించి కామక్రోధాదులం బొరయక [30]శౌచాచారక్రియారతులయి సర్వద్వంద్వంబులు [31]నొడిచి [32]సర్వసంగవివర్జితులయి [33]యేకచరులయి [34]యనేకనికేతను లయిన యతులును [35]వీరలు దమతమ పుణ్యాచారంబులం జేసి క్రిందం బదితరంబులవారిని మీఁదం బదితరంబుల వారిని [36]దమ్మును నుద్ధరింతు[37]రు.

222 క. మానాగ్నిహోత్రమును మఱి, మానాధ్యయనమును[1]మానమౌనంబు స[2]విజ్ఞానమున మానయజ్ఞము, [3]నా నయథార్థంబు [4]లివియు నాలుగు నుర్విన్.

223 వ. [1]అని యయాతి యష్టకాదు లడిగిన [2]వాని నెల్ల సంక్షేప[3]రూపంబునం [4]జెప్పుటయు వార లిట్లనిరి.

యన — ఐ.గ. 24. పరిహరించి — ఐ. 25. విహితాచారులైన — బ. 26. లై వానప్రస్థధర్మంబున నుండి గ్రామ్య — య. 27 లుపయోగింపక — కొన్ని ప్రతులు. 28 యాత్రకు – ఔ.త. 29 గురూపదేశంబును గ్రహించి – ఋ 30 శౌచాచారక్రియా రతులు — అ ఊ.న.య ; లోకాచారక్రియా రహితులయి— ఔ చ.ఛ.ల వీ.శ ష; శౌచాలంక్రియా రతులయి — వా. 31. విడిచి —ఔ.ట.త వ. 32. సంసర్గ — ఔ.ద, 33 యనేక – ఉ ఎ మ. 34. నియతాత్ములై యనేక — జ ట. 35 ననువీరలు — వా శ ; అనువారలు — ద; నగువారలు — జ. 36. దమ్మును — ర ఖ లలో లేదు 37 రుగావున — వా.శ.

222 1. మానమౌనంబును విజ్ఞానంబును — పెక్కు ప్రతులు. 2. సుజ్ఞానమును — ఇ; సన్మానమును — అ.ఐ.గ మ.య. 3 నాను — కొన్ని ప్రతులు ; నా నియతార్థంబు — ఆ.ఈ.ఉ చ త మ వీ శ ష; నా నార్థంబులును నివియు — య. 4. లుర్వి నాలుగు నివియుఁ — ఊ.

223 1. అనియిట్లు – ఐ.ట. 2. వాని సంక్షేప - పెక్కు ప్రతులు ; ధర్మాధర్మ వర్ణాశ్రమంబులెల్ల సంక్షేప — ఇ, వాక్యంబులకెల్ల — య; వారికి నెల్ల — ర; 3. మార్గంబున – అ ర; మానంబున – డ. 4 జెప్పిన – కొన్ని ప్రతులు ; జెప్పిన విని – కొన్ని ప్రతులు.

224 తే. [1]సకలధర్మవిదుండవు సర్వలోక, వర్తనము [2]లెఱింగిన పుణ్య[3]కర్త వీవు
నెయ్య మొనరంగ నెఱిఁగింపు మయ్య మాకు, [4]వెలయఁ బుణ్యలోకంబులు గలవె [5]యనిన.

225 వ. [1]మీకుం బుణ్యలోకంబులు గలవని యయాతి [2]సెప్పిన విని [3]యన్నలువురు [4]సంతోషించి యేము నీదౌహిత్రుల[5]ము సుమ్మని [6]తమ్మెఱింగించి [7]వానికిఁ [8]బుణ్యలోకంబు లిచ్చి [9]నట్లయ్యయాతి [10]సత్సంగతిం జేసి తానును దౌహిత్రులు నూర్ధ్వలోకంబునకుం [11]జనిరి యని.

226 క. [1]ఆ యతుల[2]పుణ్యునకు నన,సూయునకుఁ బరీక్షిదగ్రసుతునకు వైశం
పాయనుఁ డనంత పుణ్యఫలాయత్తముగాఁగఁ జెప్పె [3]నని కడుఁ[4]బ్రీతిన్.

227 క. వీర శ్రీవనితాశ్రిత, భూరి [1]స్థిరబాహుదండ [2]బుధనుతసుగుణా
[3]ధార కలియుగపవిత్ర, పురారాతి పదాబ్జ పూజ[4]నాసక్తమతీ.

---

224 1. సర్వధర్మ — పెక్కుప్రతులు న.య.ర 2. నెరింగిన — ఈ.క ట. 3. మూర్తి — ఊ.య 4. బుణ్యలోకంబు గలవేని పురుషవర్య — .క 5. యేని—న.

225 1. అనిన బుణ్యలోకంబులు మీకుం — అ.వ ; అనిన మీకుం — డ.ద.న.య ; విని మీకుం — మ. 2. తన దివ్యజ్ఞానంబునం జూచిసెప్పిన — ఊ , పలుకులు విని — మ. 3. వారేవురును — ఆ; వారల కిట్లయ్యేవురు — మ. 4 సంతసిల్లి — కొన్ని ప్రతులు. య.న.ర; సంతోషిల్లి — ఊ.ఎ 5. మని — పెక్కు ప్రతులు. 6. వానికిం దమ్మెరింగించి — ఉ.ఊ.బు.ఫ; యయాతికిం జెప్పి — న. 7. వానిక - కొన్నింటలేదు ; తమ - ఊ బ 8. పుణ్యభాగం బిచ్చి — జ.డ.ద. 9 నయ్యయాతి—కొన్ని ప్రతులు ; యయాతి—కొన్ని ప్రతులు. 10 తత్సంగతిం—ఈ బౌ క.జ.ప.య. 11. జనిరి—పెక్కు ప్రతులు ; జనిరని—కొన్ని ప్రతులు.

226 1. యయాతి చరిత్రం బనసూయునకు — పెక్కు ప్రతులు ఇది యప పాఠము ; ఆ యయాతి చరితం బనసూయునకు — కొన్ని ప్రతులు; పాయక యయాతిచర్యయు బరీక్షిదగ్రసుతునకు—ద. 2. చరిత్రము ననసూయునకు—స. 3. జెప్పినది— డ. 4. భక్తిన్—పెక్కు ప్రతులు.

227 1. స్థిత—ఓ.త ; స్తుత—బౌ. 2 బుధవినుతగుణా—పెక్కు ప్రతులు. య.ర. 3. పార—బౌ. 4. నాయత్త—ఎ.

228 మత్తకోకిలము. దండితాహిత[1]వీర సూరి[2]నిధాన దానవినోద కో
దండపార్థ పరాక్రమ[3]ప్రియ[4]ధామ దిక్పరి[5]పూరితా
ఖండపాండుయశోనిధీ [6]పరగండభైరవ వైరివే
దండ [7]గండ విదారి ఘోరతరాసి భాసి భుజార్గళా.

గద్యము

ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్ట ప్రణీతం బయిన శ్రీ మహా
భారతంబునం దాది[1]పర్వంబున శ్రీ మహాభారత కథాప్రారం
భంబును వ్యాసుజన్మంబును దేవ దైత్య దానవ ముని యక్ష
పక్షి గంధర్వాది నానావిధభూతసంభవంబును
దదంశావతారంబును రాజవంశోత్పత్తియు
యయాతి చరితంబును నన్నది
తృతీయాశ్వాసము.

228 1 వీరశూర—ఉ.ఔ.డతద ప.; సూరివీర—య. 2. నిదాన—ర. 3. శ్రియ—ఔ.క; క్రియ—త; ప్రతి—య. 4. దామ—క.ర. 5 పూజితా—ఉ.య.ర. 6. వర—ఐ ఖ. 7. తుండ — కొన్ని ప్రతులు; మండలచండతుండ విదారణాసి—చ.వ.శ ష, మండల ఖండ సింహ —ఆ.మ; మండలఖండతుండ విదారణాసి—ఇ.ల, గంస మహాప్రతుండవిదారితాసి—వ.

[గద్యము] 1. పర్వంబునందు భారత కథారంభంబును — పెక్కు ప్రతులు.

—:o:—

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - చతుర్థాశ్వాసము

1 క. శ్రీలలనా స్తన[1]ఘటిత వి,శాలోర[2]స్థల వివేకచతురానన వా
ణీ [3]లీలాస్పద విలస,చ్చాళుక్యాన్వయపయోధి సంపూర్ణశశీ.

—: పూరువంశక్రమము :—

సం. 1-90-11 (1-89-4)

2 వ. [1]అక్కథకుండు శౌనకాదిమహామునులకుం [2]జెప్పెనట్లు యయాతికిం బుత్త్రుండయిన పూరుం[3]డు సకలమహీరాజ్యంబు [4]సేయుచు వంశకర్త [5]యయిన వానికిం [6]గౌసల్య యనుదానికి జనమేజయుండు పుట్టి రాజై యశ్వమేధ [7]త్రయంబుఁ [8]జేసి [9]ప్రఖ్యాతినొందె [10]నాజనమేజయునకు ననంత యనుదానికిఁ [11]బ్రాచిన్వంతుఁడు [12]పుట్టి పరాక్రమంబున నుదయాచల పర్యంతంబు [13]ప్రాగ్దిగ్విజయంబు సేసి [14]ప్రాచిన్వంతుఁడు నాఁ బరగె నట్టి ప్రాచిన్వంతు

1 1. ఖచిత - ఖ. 2. స్తల — ఓ.చ.జ.ట త ర. 3. లలనాస్పద — అ.

2 1 ఆక్కథికుండు—య.ర. పెక్కుప్రతులు. 2. జెప్పినట్లు— పెక్కు ప్రతులు; జెప్పెనట్టి — మ. 3. డఖిల—కొన్నిప్రతులు , డు మహీరాజ్యంబు— పెక్కుప్రతులు ; డుమహామహీరాజ్యంబు—ఉ ఊ త. 4 చేసి — మ.ర పెక్కు ప్రతులు. 5. యయ్యె-ప. 6. గౌరవ్య — ఊ ; మూలమునందు కౌసల్య అనియే కలదు పురోస్తు భార్యా కౌసల్యానామ తస్యామస్యజజ్ఞే జనమేజయో నామ. భం. 1-90-11. 7. త్రితయంబు ర. ప్రతులు —కొన్నిప్రతులు. శతంబు — ద ; త్రయంబును రాజసూయ శతంబును — ఓ.డ 8. జేసె—పెక్కుప్రతులు ; జేసిన — ట.ర. 9. ప్రఖ్యాతి నొందె— పెక్కు ప్రతులలో లేదు. తేజోధికుండైనట్టి— ప ; తేజోధికుండయ్యె — ఖ.య. 10. నట్టి—ఖ.గ.జ.ప. 11. ప్రాచీన్వంతుండుమూలము. ప్రాచీశుఁడువా మున్నగు—ప్రతులు ప్రాచిన్వంతుండు - వీ. 12. పుట్టె- పెక్కు ప్రతులు. 13. ప్రాగ్విజయంబు—కొన్ని ప్రతులు ; దిగ్విజయంబు — కొన్ని ప్రతులు ప్రాగ్దక్షిణ దిగ్విజయంబు — మ. 14. ప్రాచీనుండనం — మ ; ప్రాచీశుండనం - అ.ఋ.ఔ.జ ; ప్రాచీశుండనా—కొన్ని

నకు [15]నశ్మకి యనుదానికి [16]సంయాతిపుట్టె వానికి [17]వరాంగి యనుదానికి [18]నహంయాతి పుట్టె వానికిం గృతవీర్యపుత్త్రియైన [19] భానుమతికి సార్వభౌముండు పుట్టె వానికిఁ [20]గేకయరాజపుత్త్రియైన [21]సునందకు జయత్సేనుండు పుట్టె వానికి [22]వైదర్భియైన [23]సుశ్రవసకు [24]నవాచీనుండు పుట్టె [25]నయ్యవాచీనునకు [26]విదర్భరాజపుత్త్రియైన [27]మర్యాదకు [28]నరిహుండు పుట్టె వానికి నాంగి యనుదానికి మహా[29]భౌముండు పుట్టె [30]నామహా[31]భౌమునకుం [32]బ్రసేనజిత్పుత్త్రియైన [33]సుపుష్ట[34]కు నయుతా[35]నీకుండు పుట్టె [36]వానికిం [37]బృధుశ్రవసునిపుత్త్రియైన [38]కామకు నక్రో[39]ధనుండుపుట్టె [40]వానికిం [41]గాళింగియైన [42]కరంభ యనుదానికి [43]దేవాతిథి పుట్టె [44]వానికి వైదేహి యయిన మర్యాదకు [45]ఋచీకుండు పుట్టె వానికి [46]నాంగియైన

ప్రతులు 15. నస్మికి_ర ; నశ్మక - కొన్నిప్రతులు ; నస్తి - జ ; నస్తిక - ఈ ; నశ్వకి - ఏ ; శిఖి - బ ; హరి - ఋ; హస్తిక - య, సుశర్మ - అ. 16. శర్యాతి - ఆ.చ.మ.శ ష , సంయయాతి - గ. 17. వారాంగి - ఏ.ఓ ప , పరాంగి-ఋ ఔ.మ, గృతవీర్య పుత్త్రియైన భానుమతి - ర. 18. నహుయాతి - కొన్ని ప్రతులు ; నహుంయాతి - గ₁. భం; నహూయాతి - ల ; యయాతి - ఎ.య; పంయాతి - ఈ.బ. 19. మర్యాదకు - ఐ.క. 20. గైకేయ — అ ఇ ఋ ఒ ట 21 వసుంధరకు — ఆ.మ, 22 వైదేహి - కొన్ని ప్రతులు ; వైదేహియైన సుభద్రకు సురాచీనుండు - మ య ల స. 23. సుభద్రకు - మ.య ర.ల స పెక్కు ప్రతులు , సునంద - గ; సుభార్య - ఊ ; సుషువ - భం. 1_90_17. 24 సురాచినుండు- య.స. పెక్కు ప్రతులు ; సురాసీనుండు_ర; సురాసేనుండు_ఋ ; సురాధీనుండు - ద ; అరాచీనుఁడు - భం. అవాచీనుఁడు - చిత్రశాలాప్రతి 1_95-17. 25. సరాచీనునకు - పెక్కుప్రతులు ; వానికి - కొన్ని ప్రతులు. 26 వైదేహియైన - ర. 27 భానుమతికి - ఐ.మ. 28. నరిహుండు పుట్టెవానికి నాంగియను దానికి - పెక్కు ప్రతులలో లేదు. 29. ధాముండు - ఋ. 30 వానికిం - కొన్ని ప్రతులు. 31. ధాముండు - ఋ 32. ప్రసేనజయైన - పెక్కుప్రతులు ; ప్రియసేనజ - ఏ. 33. సుపుష్ప - ఏ.ఓ.క ; వపుష్ట - ఋ.ర; పుష్కర, సునష్ట, వపుష్ట, సుయజ్ఞ, మున్నగు రూపములును గలవు. 34. యనుదానికి - కొన్ని ప్రతులు. 35. నియుతుండు-కొన్ని ప్రతులు , నియతుండు - కొన్ని ప్రతులు ; అయుతనాయి - మూలము. 36. నయుతానియుతునకు_పెక్కుప్రతులు ; నయుతావీకునకు - స. 37. ప్రియసేవ_స;ప్రియంవద_చ.ప.శ;ప్రియసేన_ర; బృథవసు_ఐ ఓ క.జ 38. భానుమతికి - పెక్కు ప్రతులు. 39 ధుండు-కొన్నిప్రతులు. 40. నక్రోధనునకు_కొన్నిప్రతులు 41. గాళింది_పెక్కు ప్రతులు. య స ; దక్షపుత్రియైన_ర. ; 'కాలింగీంకరండుమ్ నామ' - భం. 42. కరందమ - కొన్ని ప్రతులు. కరంషమ, కరండవ, కరందువ, కరింద. కరంద, — మున్నగు రూపములునుగలవు. 43. దేవాపి_య.స పెక్కుప్రతులు 44. దేవాపికి- పెక్కు ప్రతులు. 45. ఋచికుంశు- పెక్కు ప్రతులు 46. వైరాంగి - పెక్కు

[47]సుదేవ యను దానికి [48]ఋతుండు పుట్టె ఋతునకుఁ దశకపుత్రియయిన [49]జ్వాల యనుదానికి [50]మతినారుండు [51]పుట్టి.

3 క. ఇమ్ముగ సరస్వతీతీ, రమ్మునఁ బం(డెండువత్సరమ్ములు విధి మా
ర్గమ్మున సద్గుణసముదా[1],య మ్మెసగఁగఁ జేసె సత్త్రియాగము [2]నిష్ఠన్.

4 క. అతనికి సరస్వతీనది, మతి ననురక్త యయి వాని మానుగఁ దనకుం
బతిఁ జేసికొనియె ధర్మ.స్థితి నయ్యిరువురకుఁ [1]త్రసుఁడు ధీరుఁడు పుట్టెన్.

5 వ. ఆ[1]త్రసునకుఁ గాళింది యనుదానికి [2]నిలినుండు పుట్టె [3]వానికి [4]రథంతరి యనుదానికి దుష్యంతుండు పుట్టెఁ బుట్టి యనన్య[5]సాధారణ[6]శక్తియుక్తుండై.

6 క. బాలహరిణములఁ బట్టెడు, [1]లీలను విషమాటవీ చలిత కేసరి [2]శా
ర్దూలేభ శరభములఁ దన, బాలత్వము [3]నంద యెగిచి పట్టుచు [4]మఱియున్.

ప్రతులు; వరాంగి– క గ జ.ప.ర.స; అనంగ రాజకన్యయైన – ఆ.ఔ.మ 47. దేవ– పెక్కు ప్రతులు ; దేవకి–చ వ శ ష; దేవల–ర , వామదేవి–ఆ ఔ త మ. 48. ఋతుకుండు–ఔ.త.ర ; ఋషభుండు–వ; రిపుండు– అ ఈ.ఐ క.గ ట.ద. 49. జ్వలన–డ.ర ; జ్వల–ఇ ఎ ఒ.ఖ.గి$_1$ చ శ.ష , జాల–ఊ; సవినయ–ఋ. 50. మతిమంతుండు– ఔ క. ఖ చ త.ర ; మతివరుండు – పెక్కు ప్రతులు న య ల; నంతిరాముండు – మ 51. పుట్టె – పెక్కు ప్రతులు.

3 1. యమ్మున నొనరించె – ఋ. 2. నెమ్మిన్ – ఔ.త వ స, పేర్మిన్ – వ.స.

4 1. ద్రిశుడు – అ.ఆ.ఉ.ట.ద బ.య.ర. తంసు – చిత్ర భం. వీ.స.

5 1. త్రిశునకు – ద.య.ర ; త్రిదశునకు – అ.ఉ. 2. నీలుండు – పెక్కు ప్రతులు; నిలుండు – ర; ఇలలుండు – ఔ; కిలిలుండు – స , నీలినుండు—వా. 3 నీలునకు– పెక్కు ప్రతులు ; ఆ నీలునకు, నన్నిలినకు, అనియు గలవు ; ఇలీనుండు – భం. ఇలినమ్ జనయామాసకాలింద్యామ్ తంసురాత్మజమ్. 4. రథంతయను – పెక్కు ప్రతులు. 5. సామాన్య – ఋ. 6. గుణ – వా.శ. పెక్కు ప్రతులు.

6 1, లీలమహాటవికి జనిచలింపక హరిశా – జ.డ బ ; లీలమహాటవికిఁ జనిచలింపక మృగశా – స. 2 శార్దూల మదేభామల దన – జ.డ ; శార్దూ లేభ మృగావళి దన– ఇ.ఉ.న.బ. 3. నప్పుడెగిచి – కొన్ని ప్రతులు ; నప్పుడేచి – ఔ. 4, గడిమిన్ – అ ఎ.ఐ.ద; నుండెన్ – డ.

7 క. ఉర్వీరుహ నివహముతోఁ, బర్వతములు వెలికి యొండు పర్వతముల[1] పైఁ
బర్వఁగ వైచుచు యౌవన,గర్వంబున [2]నొప్పె నుర్విఁ గడు నధికుండై.

—: దుష్యంతుఁడు వేఁట కరుగుట :—

సం. 1-63-1

8 శా. ఆ దుష్యంతుఁ డనంతసత్త్వుఁడు సమస్తాశాంత మాతంగ మ
ర్యాదాలంకృతమైన భూవలయ మాజ్ఞాయత్తమై యుండఁగా
నాదిత్యాంశు సమీర దుర్గమ మహోగ్రా[1]రణ్య దేశాళితో
నాదిక్షత్త్రచరిత్ర నేలె నజితుండై బాహు[2]వీర్యంబునన్.

9 క. అతని రాజ్యంబున నుర్వీతలము ప్రజాసమృద్ధి [1]వెలసి రుజాశో
కాతంకభయ శంకా,పేతంబై ధర్మచరితఁ [2]బెరుఁగుచు నుండెన్.

10 వ. అమ్మహీపతి యొక్కనాఁడు మృగయావినోదార్థియయి యాదిత్యహయం
బులకంటె వడిగల [1]వాహనంబులు [2]పూనిన రథం బెక్కి యాజానేయ
[3]తురంగారూఢులైన యాశ్వికులు పరివేష్టించి [4]రాఁగ ననంత కుంత శక్తి
చాప [5]కృపాణపాణు లయిన వీరభట[6]సహస్రంబులతోఁ జని వనంబులోని
మృగంబులం [7]జుట్టి ముట్టి.

11 క [1]కలయఁగ [2]నార్పుల బొబ్బల, యులివున నవ్విపిన మను మహోదధిఁ బెలుచం
గలఁచెను దుష్యంత మహా,బలమందరనగము [3]స త్త్వభయ జన[4]నంబై.

7 1. తో - వ 2 జూడనొప్పె - గ

8 1, గణ్యా - అ 2, గర్వంబునన్ - వ

9 1. వెలయ - ద. 2. బెఱుగు - గి.శ.ష.

10 1. హయంబు - ఈ.ప ఖ.డ.ద ర; తురంగంబు - ఋ.య 2. పూన్చిన - $గ_1$ స ;
బూన్చిన - చ.ల,వీ శ.ష. 3. పారశీకాది - ఔ.త; పారశీక వైదేశజాత - ప.వ.
4. రాననంత - పెక్కు ప్రతులు. 5. బాణపాణు - ర; కృపాణులయిన - కొన్ని
ప్రతులు. 6. సహస్ర పరివృతుండై చని - ట 7 గూడ - ఎ.జ.డ; దగిలి - బ;
జుట్టి - కొన్ని ప్రతులలో లేదు

11 1. అలయక - గ. 2. నార్పును బొబ్బయునులివును - స. పెక్కు ప్రతులు.
3. సర్వ - ఈ ఎ ఖ.ట.డ.ర. 4. కంబై - ఇ ఒ.ఖ.గ.ద.

12 క. [1]సరభస పరిచలిత మహో, [2]శరభ ద్విప[3]రిపు వరాహ శార్దూల మద
[4]ద్విరదాది [5]ప్రకర భయం, కర వనమధ్యమున నృపతి [6]గడుఁ గడిమి మెయిన్.

13 క. [1]ఓసరిలి పఱచుమృగముల, నేసియు [2]డాసిన [3]మృగముల [4]నెగిచి భుజాసిన్
ఁ వేసియుఁ [5]జంపెను మృగయా,వ్యాసక్తి నపార ఘోర వన్య మృగాలిన్.

14 వ. ఇట్లు [1]పెక్కు మృగంబుల [2]నెగిచి [3]చంపుచు మఱియుఁ జంపెడు వేడుక నతి[4]దూరంబున కరిగిన నాతని రథవేగంబు [5]ననుగమింప నోపక యధిక క్షుత్పిపాసా పరవశు లయి [6]పదాతులయ్యాయి ప్రదేశంబుల విశ్రమించి రంత దుష్యంతుండు కతిపయా[7]మాత్య పురోహిత [8]సహితుండై కొండొక [9]నేల యరిగి [10]ముందట నొక్కపుణ్యనదీతీరంబున వివిధ సురభి కుసుమ ఫల [11]భార వినమ్ర తరులతా గుల్మ పరిశోభితం బయిన యొక్క వనంబు గని.

—: *కణ్వాశ్రమ వర్ణన* :—

సం. 1-64-3

15 క. అమరపతి ఖాండవమునకు, రమణను వైశ్రవణు చైత్రరథమునకు సమా
నముగా దీనిని భూభాగము[1]నను [2]రచియించె నొక్కొ కమలజుఁ[3]డు
దయన్.

12 1. పరిచరిత - కొన్ని ప్రతులు; ప్రవిచలిత - ఐ ; 2. శరభోరగ వరవరాహ - న, 3. వర - పెక్కుప్రతులు 4, ద్విరదారి - అ. 5. ప్రకట — ద. 6. గడుఁగడఁక మెయిన్ - గ$_1$, కడిమినిమెరసెన్ - డ.

13 1. ఏసరణిబ - గ.మ.య; పాసిలలిబ - ఉ.ఊ త, వేసరవి - ప. ద; వేసరిల - ఋ బ. 2 డాసియు - అ.ఎ ఓ.ఔ.త ద 3. మృగాళి - అ.ఉ ఏ.ట.త.బ.మ ; మృగాల - ఊ. 4 నేచి - ఔ; నెగచి - వీ. కొన్ని ప్రతులు 5. జంపియు - అ ఉ.ఏ.ఖ.ట.డ.ల బ, నుజంపె - గ.బ.ల; వడి జంపెమృగ - ఋ.మ.

14 1. పెక్కు—చాలప్రతులలో లేదు. 2 నేచి—ఋ ; నెగచి—క ట.మ.వీ 3. చంపుచు మఱియు—పెక్కుప్రతులలోలేదు. 4. దూరం బరిగిన—పెక్కుప్రతులు. 5. ననుసరింప—పెక్కుప్రతులు, సహింప నోపక—య. 6. భటులు—య. 7 మాత్యపరిజన పురోహిత—వా ; పరిజన — పెక్కు ప్రతులలో లేదు. 8. సహాయుండై—న. 9. దూరంబరిగి - ఖ.న ; నెలవున కరిగి— చ.ల శ.ష. 10. ముందర - కొన్ని ప్రతులు. 11. భారానమ్ర—పెక్కుప్రతులు

15 1. కు - వా.వీ శ.ష.శ. 2. నిర్మించె - ఔ.త. 3. డరయన్ - ప.

16 వ. అని దాని రమణీయ[1]భావంబుఁ బొగడుచుఁ [2]జనుదెంచి యవ్వనంబు
సొచ్చునప్పుడు.

17 చ. అతిరుచిరాగతుం డయిన యాతనికిం హృదయ ప్రమోద మా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాపవ
ర్జిత కుసుమాక్షతా[1]వళులు సేసలు [2]వెట్టిన [3]యట్టిరెరి [4]సం
పత దళినీ నినాద మృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్.

18 వ. [1]మఱియును.

19 క. కాఱడవిఁ బఱచు మృగముల, [1]నూఱడకం [2]దిగిచి డస్సి యున్న[3]తని శ్రమం
బాఱఁగ [4]నెడఁ బరితాపము, దీఱఁగఁ బై వీచె నన్నదీపవనం[5]బుల్.

20 మానిని. [1]ఏచి [2]తనర్చి తలిర్చిన [3]క్రోవుల నిమ్మగు [4]తావుల జొంపములం
బూచిన మంచియశోకములన్ సురపొన్నలఁ బొన్నల గేదఁగులం
గాచి బెడంగుగఁ బండిన యాసహకారములం [5]గదళీ[6]తతులం
జూచుచు వీనుల కింపెసఁగన్ వినుచుం శుక కోకిల [7]సుస్వరముల్.

16 1. ప్రభావంబు - కొన్ని ప్రతులు; విలాసంబు - ఔ.త. 2. జొత్తెంచునప్పుడు - పెక్కు ప్రతులు ; జనుదెంచునప్పుడు - మ; జొత్తెంచెనప్పుడు — ర.

17 1. వలుల - పెక్కు ప్రతులు. 2 చల్లిన - ట స. 3. యట్టులైరి - అ.ఆ.ఇ.గ.చ జ మ.వి.శ ష; యట్టులయ్యె - ద. 4 నుత్పతదళి - ద

18 1. కొన్ని ప్రతులలో లేదు.

19 1. నూఱడనీకెగసి - య; నూఱటకుడిగించి — న. 2. దెగిచి - పెక్కు ప్రతులు. 3 తరి — ఊ; తను - య.వ 4. నెద — పెక్కు ప్రతులు. 5. బున్ - ఆ.ఉ. ఋ ఏ జ.ట.ద.య.

20 1. దీనికి ముందు కొన్ని ప్రతులలో అంత అనువచన మున్నది. 2 యెలర్చి తలర్చిన - ర. 3 కొమ్మల — అ.ఔ త.మ య. 4. తావుల - ఏ ఐ; రావుల — ఋ.ఓ ఖ.ట.త 5. బదరీతరులున్ — ర. 6. తరులున్ — పెక్కు ప్రతులు. 7. నిస్వనముల్ — ఆ.ట.ర.

21 కవిరాజవిరాజితము.

చనిచని ముందట నాజ్య[1]హవిర్ధృత సౌరభ ధూమలతా తతులం
బెనఁగిన మ్రాఁకుల కొమ్మలమీఁద నపేత లతాంతము [2]లై నను బా
యని మధుపప్రకరంబులఁ జూచి జనాధిపుఁ డంత [3]నెఱింగెఁ దపో
వన మిది [4]యల్లదె దివ్య[5]మునీంద్రునివాసము [6]దానగు నంచు నెదన్.

22 వ. ఇట్లు హృదయసుఖావహం బగుచున్న యవ్వనంబు[1]లో నరిగి యరిగి యనవరత[2]మహాద్విజపఠ్యమాన వేదధ్వనులను నవిచ్ఛి[3]న్నహూయమానాగ్నిహోత్ర స్వాహాశబ్దంబులను ననేకమునిగణ[4]ప్రణీత[5]వచన విషయవిభాగ[6]వినిర్ణయ న్యాయ నిపుణ [7]విద్వత్సభాసంభాషణ ఘోషంబులను [8]బ్రతిపక్ష [9]దుర్భేద ప్రమాణ విచార్యమాణ [10]వేదార్థ మీమాంసక గోష్ఠీ[11]వివాద నాదంబులనుం జేసి [12]మ్రోయుచు యజ్ఞప్రయోగప్రవీణు లయిన యాజ్ఞికులకును విహితానుష్ఠా[13]నాసక్తు లయిన [14]యనుష్ఠాతలకును నధికతపోనిరతులయిన మహాతపోధనులకును నివాసం బయిన పుణ్యానదీ తీరంబునఁ దద్దయు రమ్యం బయి [15]గంగాతీరంబున నరనారాయ[16]ణ స్థానంబునుంబోలె జగత్పావనం[17]బై న కణ్వమహాముని యాశ్రమంబు గని యందు.

21 1 హవిస్సుల - ట ; హవిర్ధృమ—క.డ.త.వ. 2. లయ్యును - అ.ఇ.ఊ.ఔ.ట. 3. నెఱింగి తపో—ఊ ఏ.ఓ.గ.జ.త.ద.వ.బ. 4. యల్లది—ఐ.ఒ. 5. మునీంద్ర—అ,ఆ.ఏ.ఐ.ఓ. య.ర.శ.ష ; మునీంద్రు—గ ; 6 నాదగు-య.

22 1. లోని కరిగి యనవరత—పెక్కుప్రతులు. 2. పదక్రమపఠ్యమానమహాద్విజ—వా.శ; పదక్రమితమహా-న , అన... ధ్వనులను— 'మ' ప్రతిలో లేదు. 3. న్నాహూయ - కొన్ని ప్రతులు. 4. ప్రణుత - స ; పరిత - ర. 5. వచనరచనా విభాగ—అ.ఓ.ఔ. ఖ.త వ. 6. వికీర్ణ—ఓ 7. విద్వత్సంభాషణ-వీ.శ.ష. పెక్కుప్రతులు. 8. బరపక్ష-స. పెక్కు ప్రతులు 9. చ్ఛేద ప్రమాణ-ర; ప్రాదుర్భావ-ఊ.ఔ.త.మ. 10. వేదాంత-ఐ.ఔ,త.ల. 11. వినోదంబులనుం-ఔ.త. 12. మ్రోయుచున్న—పెక్కుప్రతులు 13. న పరులయిన—ఋ.ఓ. 14 యాజకులకును-మ. 15. గంగాతీరంబున—కొన్నిప్రతు లలో లేదు. 16. ణాశ్రమస్థానంబు – ర. 17. బగుచున్న – వా.శ. కొన్ని ప్రతులు

23 సీ. శ్రవణసుఖంబుగా సామ[1]గానంబులు [2]చదివెడు శుకముల చదువు దగిలి
కదలక విను[3]చున్న కరు[4]లయు గరి [5]కర శీతలచ్ఛాయఁ దచ్చికరాంబు
కణముల చల్లనిగాడ్పానపడి [6] దానిఁ జెంది సుఖంబున్న సింహము[7]లయు
భూసుర[8]ప్రవరులు భూతబలుల్ దెచ్చి పెట్టు నీవారాన్న పిండతతులు

తే. గడఁగి భక్షింప నొక్కటఁ [9]గలసి యాడుచున్న [10]యెలుకలుఁ బిల్లుల
యొండు సహజ
వైరి[11]వర్గంబు[12]లయు సహవాస మపుడు, నూచి [13]మునిశక్తి కెంతయుఁ
జోద్య మంది.

24 వ, ఇక్ష్వాకువంశ్యపుండైన కణ్వమహామునీంద్రునకు నమస్కరించి వచ్చెద నావచ్చు
నంతకు నందఱు నిచ్చోట[1]న యుండు నది యని.

25 చ. వలయునమాత్యులం దగిన వారల [1]నుండఁగఁ బంచి ధారుణీ
తలవిభుఁ డొక్కరుండ చని తన్వఁ బయోజదళాయతాక్షి సం
కుల [2]మిళితాళి నీల పరికుంచితకోమలకుంతల శకుం
తల యను కన్యకం గనియెఁ [3]దన్మునివల్లభు మందిరంబునన్.

23 1 వేదంబులు – గ. 2. చదివెడి చిలుకల — ఐ,ఓ; చదివెడు చిలుకల – ఇ.బ; చదివెడి శుకముల — క త 3. చుండు — వా.వీ.శ.ష.శ. 4. లును – వా.శ. కొన్ని ప్రతులు. 5. వర — కొన్ని ప్రతులు. 6. వాని – వా.శ. కొన్ని ప్రతులు. 7 లును–వా.శ. కొన్ని ప్రతులు. 8. కన్యలు – డ. 9. గాచి—అ ఆ.ఇ. ఋ.మ. 10 యెలుకలుఁ బిల్లులునొండు — వా శ. కొన్ని ప్రతులు. 11. సత్వం బుల—ఊ.ఒ చ.వీ.శ.ష, 12. లేనియవ్వనము నపుడు— మ. 13. మునులశక్తి కి గడు చోద్యమంది––కొన్ని ప్రతులు, మునుల తపశ్శక్తిఁ జోద్యమంది—న, మౌనులశక్తికిఁ జోద్యమంది—క.

24 1. నుండుండని — ర.

25 1. నుందగ — ఆ.క; నిల్వగ — డ. 2. శితఫాల – ఖ. 3. నమ్ముని — అ ఋ.ట.డ త.బ.

26 వ. అదియును ననంత విలాసంబున జయంతుండ [1]పోని [2]దుష్యంతు నెఱింగి [3]యతిసంభ్రమంబున [4]నాసనార్ఘ్యపాద్యాదివిధులం బూజించి కుశలం బడిగి [5]యున్న [6]నక్కన్యకం జూచి దుష్యంతుం డిట్లనియె.

27 ఉ. [1]క్రచ్చఱ వేఁట వచ్చి యిట కణ్వమహామునిఁ జూచి పోవఁగా
వచ్చితి [2]మెందుఁ బోయిరొకొ వారనినన్ విని యాలతాంగి వా
రిచ్చట నుండి యీక్షణము యేఁగిరి కానకుఁ బండ్లుదేర [3]మీ
వచ్చు టెఱింగిరేని జనవల్లభ వారును వత్తు రింతకున్.

28 వ. వారు వచ్చునంతకు [1]నొక్కముహూర్తం బుండునది యనిన విని యక్కోమలి వినయంబునకు మృదుమధురవచనంబులకు [2]సంతసిల్లి దానిం కన్యకఁగా నెఱింగి మనోజ[3]రాజ్యలక్ష్మియుం[4]బోని దాని సర్వలక్షణలక్షితంబు లయిన సర్వావయవంబులుం జూచి సంచలితహృదయుండై నీ వెవ్వరి కూఁతుర విట్టి [5]రూప లావణ్య విలాస విభ్రమ గుణసుందరి విందుల [6]కేల వచ్చి తని యడిగిన [7]నది యిట్లనియె.

26 1. పోలెనున్న యతని — చ పీ.శ.వ. 2. దుష్యంతుం గని సంభ్ర — కొన్ని ప్రతులు; దుష్యంతుంగని యెఱింగి — ఏ.ఔ. 3. ససంభ్రమంబుగ — ఏ. 4. నర్ఘ్యాది విధులం — ఓ.ఔ.త; నాసనార్ఘ్య పాద్యామలం - అ.ట; నాసనార్ఘ్యాది విధులం - మ 5 యున్నంత — ఉ.య. 6 యక్కన్య— పెక్కు ప్రతులు.

27 1. క్రచ్చర — ల. 2. మెందువోయి — అ.ఇ ఋ ర.న. 3. నీ — ట, మీర్వచ్చు — ఋ.

28 1. నిచ్చోనొక్క ముహూర్తం — అ.గ; ముహూర్తం — డ.త; నొక్క ముహూర్త మాత్రం బుండునది — అ.చ.ట.న.పీ.శ.ష ; నొక్క ముహూర్తంబు మసలునది — ఎ.య 2. సంతోషించి — ఆ.ఇ ప.మ, సంతోసిల్లి — జ.ట.య 3 రాజరాజ్య లక్ష్మి — ట.ప.ర; రాజలక్ష్మి — న.య. 4. బోనిసర్వలక్షణలక్షితం బైనదాని — కొన్ని ప్రతులు; బోలె సర్వలక్షణ లక్షితయైన దాని — ఈ.ఒ.ఖ. 5. రూపలావణ్య గుణసుందరి — స, రూపగుణసుందరి—వ. పెక్కు ప్రతులు. 6. కేమిగారణంబున — త. 7. నారాజునకు శకుంతల యిట్లనియె — ఏ.ఓ.

—: శకుంతల దుష్యంతునకుఁ దన జన్మక్రమం బెఱింగించుట :—

సం. 1-65-14

29 క. జగతీవల్లభ యే న,త్యగణిత ధర్మస్వరూపుఁ డని [1]జనములు దన్
బొగడఁగ జగదారాధ్యుం, డగు కణ్వమహామునీంద్రు నాత్మజ ననినన్.

30 చ. [1]ఇది మునికన్య యేని మఱి యేలొకొ యీ లలితాంగి యందు నా
హృదయము దద్దయుం దవిలె నిప్పలు కింకను నమ్మ[2]నేర [3]న
య్యెద విజితేంద్రియుం డనఁగ నిమ్మునిఁ [4]బాయక విందునంచు దా
నిది కలరూ పెఱుంగ నవనీ[5]పతి యుత్సుకుఁడయ్యె నాత్మలోన్.

31 వ. ఇట్లు దుష్యంతుం డా శకుంతల [1]జన్మం బెఱుంగ [2]వేఁడి వెండియు దాని కిట్లనియె.

32 తే. ఉత్తమాశ్రమ [1]నిష్ఠితుఁ డూర్ధ్వరేతుఁ, [2]డైన కణ్వమహాముని యనఘ [3]చరితుఁ
[4]డట్టిముని కెట్లు గూఁతుర వైతి దీని, నాకు నెఱుఁగంగఁ జెప్పుము నలిన[5]నేత్ర.

33 వ. అని యడిగిన నారాజునకు శకుంతల యిట్లనియె.

34 క. ఇక్కమలాక్షి శకుంతల,యెక్కడియది దీనిజన్మ [1]మెవ్విధమని [2]త
న్మెక్క మునినాథుఁ డడిగిన, నిక్కాశ్యపు [3]లర్థిఁ జె[4]ప్పి రేను వినంగన్.

29 1. జనులు దనున్ — కొన్ని ప్రతులు; జగములుదన్ - అ.ర.

12 1. అనువారల — ఓ.మ. 2. దన్నుమనంబున — ఖ ; దనమనంబున — ఋ. 3. నాకు నీ జన్మంబున - బ. 4. లజూడ - ఊ.ట.డ.ద.వీ. 5. యప్పరమ — ఊ.ఋ.ఐ.గ.జ.ట.డ. భాసం. వీ; పరమ - వా.శ. పెక్కు ప్రతులు. 6. పరిత్యజించి - ర. 7. చితన -- వా.శ. కొన్ని ప్రతులు. 8. పట్టంబు గట్టుకొని — వా.శ. భాసం. కొన్ని ప్రతులు ; పటంబున — ఆ.ఇ.ఔ.శ.ష. 9. గట్టించుకొని — మ
నేత్రపట్టు - పట్టు వస్త్రభేదము. బస. 2. ఆ.సం. ద్వాత్రిం. 3. 188 ఇందు నేతలోనే కన్నుల రూపములు వచ్చును. ఇట్లే తురగావళులు, హంసావళులు, గజావళులు

రాష్ట్రుండును బరమోత్సవంబున గాంధారిని వివాహంబై దాని[10]తోఁ బుట్టిన
కన్యకల [11]సత్యవ్రతయు సత్యసేనయు సుదేష్ణయు సంహితయుఁ దేజశ్రవయు
సుశ్రవయు నికృతియు శుభయు [12]శంభువయు దశార్ణయు ననుపదుండ్ర
నొక్క లగ్నంబున వివాహంబయి మఱియును.

13 క. కులమును [1]రూపము శీలముఁ, గలకన్యలఁ దెచ్చి తెచ్చి గాంగేయుం డీ
నలఘుఁడు ధృతరాష్ట్రుఁడు కుల, తిలకుండు [2]పరిగ్రహించె దేవీశతమున్.

14 వ. [1]అంత.

15 సీ. వేదంబులందుఁ బ్రవీణుఁడై మఱి [1]సర్వశాస్త్రంబులందుఁ గౌశలము మెఱసి
యసికుంత కార్ముకాద్యాయుధ విద్యల యందు జితశ్రముఁడై తురంగ
సింధు రారోహణ శిక్షల దక్షుఁడై నీతిప్రయోగముల్ నెఱయ నేర్చి
యతిమనోహరనవయౌవనా[2]రూఢుఁడై [3]కఱలేని హిమరశ్మి కాంతి దాల్చి

మొదలగు పట్టు చీరలు గలవు రజ్జుయుక్త వస్త్రంబున - భా.కు. 10. తోడం బుట్టిన — అ.ఖ.ప. 11 ఇచ్చట మూలశ్లోకము - సత్యవ్రతాం సత్యసేనాం సుదేష్ణాంచ సుసంహితామ్। తేజశ్శ్రవాం సుశ్శ్రవాంచ తథైవ నికృతిం శుభామ్। శంభువాంచ దశార్ణాంచ గాంధారీర్దశ విశ్రుతాః। ఏకాహ్నా ప్రతిజగ్రాహ ధృతరాష్ట్రో జనేశ్వరః। 1_103 భం. అథసూచిక. సుధేష్ణామ్ - అనుటకు 'సుషేణామ్' అనియును. సుశ్రవామ్ - అనుటకు స్వశ్రవామ్ అనియును పి.పి.యస్. 1_104_62. ఈ సందర్భమున తాళపత్ర ప్రతులలో ఈ పేర్లు కాన్పించుచున్నవి తేజవ్రత, సుసేన, ఉర్వి, ధృతి, చిత్రశ్రవ, దేవవ్రత, వికృతి, శుభశార్ఙి, సుప్రశ, సుభగ. వీనిలో ఉర్వి యనుపేరు భండార్కరు ప్రతి అథసూచికలో నీయబడినది. 12. శంభువ - మూలము ; సంభవ - వా.శ. ఇతరములు.

13 1. రూపును — ఏ.ఔ.గ.ట ర ; శీలము రూపును-అ.ఆ.ఋ.ఊ.ర. 2. వివాహమయ్యె— వా. భాసం. పెక్కు ప్రతులు ; ప్రతిగ్రహించె — ఋ.ఒ.జ.స శ ; పరిగ్రహించె — ఇ.ఏ.ఐ.ఓ.ఖ.గ.

14 1. అంత - కొన్నింట లేదు.

15 1. ధర్మ - ర స. 2. రంభుడై - య. 3. కడలేని — ఊ.ఏ.ఐ.ఒ.ఓ ఔ.ఖ.జ.ట.

ఆ. పెరుఁగుచున్నకొడుకుఁ [4]బృథువక్షు నాయత, బాహు దీర్ఘ[5]దేహుఁ బాండుఁ జూచి
వీని[6]వలనఁ గులము [7]వెలుఁగు నంచును [8]నెడ, బాహ్లీకసుతుండు సంతసిల్లె.

16 వ. ఇక్కుమారున కెందు వివాహంబు సేయుదమని విదురుతో విచారించు
చుండె [1]నంతఁ దొల్లి.

—: కుంతి చరిత్రము :-

సం. 1—104-1

17 సీ. యాదవకుల[1]విభుఁడగు శూరుఁ డనునాతఁ డాత్మతనూజలయందుఁ బెద్ద
దాని నంబుజముఖి [2]ధవళాక్షి వసుదేవు చెలియలిఁ బృథ యనుచెలువఁ బ్రీతిఁ
దనమేనయత్తనందనుఁ డపుత్త్రకుఁ డైన [3]యాకుంతిభోజున కర్థితోడఁ
గూఁతుఁగా నిచ్చినఁ గోమలి యాతని యింటఁ దా నుండి యనేక విప్ర

తే. [4]వరుల కతి[5]థిజనులకు నవారితముగఁ, దండ్రి[6]పనుపున నిష్టాన్నదాన మొనరఁ
[7]జేయుచున్న దుర్వాసుఁడను సిద్ధ[8]మౌని, వచ్చె నతిథియై భోజనవాంఛఁ జేసి.

దనబలశ స.శ. 4 ప్రియ దక్షిణాయత బాహు — య 5. నేత్రు — ఐ
6. చేత - ర. 7. వెలయు — అ ఊ త; పెరుగు - గి; వెలుగుబొమ్మనియెద - స;
వెలుగొందుననియెద - వ; వెలుగు నంచనివేడ్క - చ ల.శ.ష. వెలుగు బొమ్మను
చును - ర. 8. వేడ్క - అ ఈ.ఉ ఎ.ఔ.చ డ.ద.ప.భాసం వీ.ష ; నెద - ఊ.ఐ.
ఓ.జ.త.న; నెడ్డ - వా.సూ, నెడ్డ - వా.శ.

16 1. నట - పెక్కు ప్రతులు.

17 1. వీరుఁడగు - వ 2. తరళాక్షి — ల. 3 నాకుంతి భోజునకు — ప.ఐ ఓ.ట.ద.శ.
కొన్ని ప్రతులు. 4. వరులకు నతిథులకును నవారితముగ — య.ర.స; వరులక
భ్యాగతులకునవా — న; వరుల కతిథులకు నభివాంఛితముగ - బ. 5. థిమునులకు —
ఐ ఒ; థులాముసులకవా — చ.వీ.శ.ష 6. పనినిష్ట మృష్టాన్న - ఒ.వా.శ; పనిచిన
నిష్టాన్న — ఎ.క.ఖ.డ.ర ; పనిచిన మృష్టాన్న — ల; పంచిన — ప ద; పనుపున
నిష్టాన్న — స. కొన్ని ప్రతులు. 7 జేయ దుర్వాసుడనియెడు సిద్ధమునియు — మ.
8. మునియు - వా పెక్కు ప్రతులు, మౌని - ఔ.త.

18 వ. [1]కుంతియు నమ్మునివరు[2] [3]కోరిన యాహారంబు వెట్టిన సంతుష్టుండై యమ్ముని [4]వరుం డిట్లనియె నీ ఘుంత్రంబున [5]నీవేవేల్పుం నారాధించి [6]తద్వేల్పులు నీకోరిన యట్టి [7]పుత్త్రకుల [8]నిత్తురని [9]యాపద్ధర్మంబుగా నొక్క దివ్య మంత్రంబుఁ బ్రసాదించి చనిన [10]నమ్మంత్రశక్తి యెఱుంగ వేఁడి కుంతి యొక్క నాఁడేకాం[11]తంబ [12]గంగకుంజని [13] యవగాహనంబు సేసి.

19 క. అమ్మంత్రముఁ దనదగు హృద, యమ్మున నక్కన్య [1]నిలిపి యాదిత్యున క ర్ఘ్యమ్మొత్తి నాకు నిమ్ము ప్రి,యమ్మున నీయట్టి [2]పుత్త్రి నంబుజమిత్త్రా.

20 క. అని కేలు మొగిచి [1]నిలిచిన, వనజాయత[2]నేత్ర కడకు వచ్చెను గగనం బున నుండి కమలమిత్త్రుఁడు, తన తీవ్రకరత్వ [3]ముడిగి [4]తరుణద్యుతితోన్.

21 వ. అక్కన్యకయు నట్టి తేజోరూపంబు చూచి [1]విస్మయంబునను భయంబునను గడు సంభ్రమించి [2]నడునడ నడుంగుచున్నదాని నోడకుండుమని సూర్యుండు

18 1. గొంతియు — అ.బు.ట.డ.ద.య.ల. 2. వరుండు కోరిన - జ.బు. 3. కోరిన యట్టియాహార - ర. 4. వరుండిమ్మంత్రంబున - పెక్కు ప్రతులు. 5. నీవేవేల్పు - అ.ఆ.ఈ.ఉ.ఋ.ఎ.ఐ.గి$_1$.చ.న.ప.వీ.శ.ష ; నేదేనివేల్పు - బొ ; నీవే వేల్పులను కోరిన- గి.చ.శ.ష.భాసం.భా.కూ.వీ.శ.ష ; నీవెయ్యేని యొక్క వేల్పు నారాధించి తద్వేల్పు నీకోరిన - వా. 6. నవేల్పు - అ.ఆ.జ.త.ద.న.బ.య 7. వరంబు నిత్తురని - న. 8. నిచ్చునని - వా. పెక్కు ప్రతులు ; నిత్తురని - చ.వీ.శ.ష. 9. పరమార్థంబుగా - మ.స. 10. దానిశక్తి — పెక్కు ప్రతులు. 11. తంబున — అ.ఆ.ఈ.ఉ.ఊ.ఏ.ఐ.గ.డ.ద.బ. 12. గంగకు - పెక్కు ప్రతులలో లేదు. ఈ ఘట్టమున కుంతి గంగకు వెళ్లినట్లు గాని సద్యోగర్భ విషయము గాని మూలము నందు కాన్పించదు. మంజూష ప్రసక్తి భండార్కరు ప్రతి అథసూచికలో మాత్రమే కలదు పుట. 469 13. గంగనీళ్ల కాళ్లు మొగంబు గడిగికొని — వా.శ. పెక్కు ప్రతులు ; యవగాహనంబు సేసి - చ.వీ.శ.ష. భాసం. కుంతి భోజుని నగర సమీపమున గంగా నది లేదనియు, అశ్వనది యున్నదనియు కూలంకషవ్యాఖ్య వివరించెను

19 1. దలచి-ఓ. 2. కొడుకు-వా.శ. ఇతరములు ; పుత్త్రు-ఈ.ఏ.ట.డ.ద. భాసం. ర.

20 1. మ్రొక్కిన - అ.ఋ ఐ.ఒ.క.ఖ.గ.చ.జ.ద.బ.వా.వీ.శ.ష. 2. నేత్రి — పెక్కు వ్రాఁత ప్రతులు 3. ముడిపి — అ.ఆ.ఊ.క.గి$_1$.య.శ.ష.స. 4. తరుణత్వమునన్ - ర.స.

21 1. విస్మయభయ సంభ్రమదిత్తయై - ఆ.ఇ.ల ; విస్మయంబును భయంబును గడుసంభ్రమంబును పెనంగొన - చ. భాసం. ర.వీ.శ.ష ; విస్మయంబును భయంబును పొడము విస్మయంబునను — ఎ; విస్మయంబును భయంబును సంభ్రమంబును గదురు విస్మయంబుననుబ 2. వడవడ వడంకుచున్న— పెక్కు ప్రతులు ; నడునడ నడుంగుచున్న-

—: కర్ణుఁడు జనియించి సూతగృహంబు సేరుట :—

సం. 1—104—10

26 చ. సలలితమైన పుట్టుఁగవచంబు నిసర్గజమైన కుండలం
బుల యుగళంబు నొప్పఁగ సుపుత్త్రుఁడు కర్ణుఁడు పుట్టె సూర్యమం
డలమొకొ భూతలంబున బెడంగయి దీప్తి సహస్రకంబుతో
వెలుఁగెడు నా నిజద్యుతి [1]సవిస్తరలీల వెలుంగు చుండఁగన్.

27 వ. అంత నాదిత్యుం [1]డాకాశంబున కరిగినఁ గొడుకుం జూచి కుంతి [2]దద్దయు విస్మయంబంది యెద్దియుం జేయునది నేరక.

28 తరువోజ. ఏల [1]యమ్ముని నాకు నిచ్చె నిమ్మంత్ర మిమ్మంత్రశక్తి యే[2]నెఱుఁగంగ వేఁడి
యేల పుత్త్రికుఁ గోరి యెంతయు భక్తినినుఁ దలంచితి బ్రీతి నినుఁడును నాకు
నేల సద్యోగర్భ మిచ్చెఁ గుమారుఁ [3]డేల యప్పుడ యుదయించె నింకెట్టు
లీలోక పరివాద[4]మే నుడిగింతు నింతకు నింతయు నెఱుఁగరె జనులు.

29 వసంతతిలకము. ఈబాలు నెత్తుకొని యింటికిఁ జన్న నన్నుఁ
నాబంధు లందఱు మనంబున [1]నే మనారె
[2]ట్లీబాలసూర్యనిభు [3]నిట్టుల[4]డించి పోవం
గా బుద్ధి [5]పుట్టునని కన్య మనంబు లోనన్.

26 1. సువిస్తృతము—భాసం ; సవిస్మయము——ర; సవిస్తరమై విలసిల్లుచుండగన్—డ ద.

27 1. డాకాశ మార్గంబున — అ ఆ.ఊ.ఋ.ఒ.చ.ట.డ.త.ద బ.య.ర.వీ.శ.ష 2 యెంతయు — ట.డ.ద.న.ర ; పెద్దయు — య.

28 1 యిమ్ముని-పెక్కుప్రతులు ; యమ్ముని—అ ఐ.ఖ.చ.ట.ద.వీ.శ. 2 నెరుగక—ఉ.ఊ. ఋ. 3 డెలమి యిప్పుడు— ద. 4 మెట్లుడిగింప నేర్తునింతకు—త ఈ పాఠమున అఖండయతి.

29 1. నేమియంద్రో — న; నేమియండ్రిట్లే - ఏ; నేమినారె - శ సం; నేమినారే యీ బాలు — గ్ $_1$.చ. భాసం. ర.వీ.శ.ష.స నేమినారెట్లీ బాలు — ప ; నేమినారు — అని నన్నయ ప్రయుక్త మనదగునని వజ్ఝలవారు. (801 వ పుట వ్యా.సం.స.) 2. రెట్లీబాలు సూర్యనిభు — ఆ ఈ.ఉ.ఋ ఏ.ఔ.క.ప భాసం. వా.శ.ష. రేయీ బాల సూర్యనిభు — స.శ. 3. నెట్టుల — ఎ.ద.బ.య ; నిచ్చట — న. 4. బెట్టిపోవం — పెక్కు ప్రతులు. 5. పుట్టదని — ఆ.ఇ.చ.ట.ర.వీ.శ.ష.

30 వ. [1]వందురి వగచుచున్న దాని[2]పుణ్యంబున నాదిత్య ప్రేరితంబయి యనర్ఘరత్నవసు భరితం బయిన యొక్క [3]మంజస నదీప్రవాహవేగంబునం దన యొద్దకు వచ్చిన దానిలోఁ జెచ్చెరఁ దనకొడుకుం బెట్టి కుంతి నిజగృహంబునకు వచ్చె నంత.

31 ఆ. ఘనభుజుండు రాధయను దానిపతి యొక్క, సూతుఁ [1]డరుఁగుదెంచి చూచి రత్న
పుంజభరితమయిన మంజసలో నున్న, కొడుకు దానితోన కొనుచు వచ్చి.

32 క. తన భార్యకు రాధకు నిచ్చిన నదియును గరము సంతసిల్లి [1]కుమారుం
గని చన్నులు సేఁపి ముదం, బునఁ బెనిచెను [2]సుహృదులెట్టి పుణ్యామొ యనఁగన్.

33 వ. ఇట్లు వసువివహంబుతో [1]నచ్చుటం జేసి వసు[2]షేణుండను నామంబునం బరగి కర్ణుండు రాధేయుండై సూతగృహంబునం బెరుఁగు చుండె నంత నిట.

—: పాండురాజు వివాహమై దిగ్విజయము సేయుట :—

సం. 1—105—1

34 సీ. యదుకులవిమలపయఃపయోనిధిసుధాకరరేఖఁ గమనీయ కాంతినిలయ
నిరవరతాన్నదానాభితర్పిత మునివిప్ర జనాశీఃపవిత్రమూర్తి
వినయాభిమానవివేకసౌజన్యాదిసదమలగుణరత్న జన్మభూమిఁ
బరమపతివ్రతాభర[1]ణాభిశోభితఁ దాసురసేతుణఁ దాల్మియందుఁ

ఆ. బృథివిఁ బోనిదానిఁ బృదయను కన్యక, నధిక వీరుఁడై స్వయంవరమునఁ
బడసి వరనరేంద్ర [2]పరిభావి [3]పాండుభూ, వరుఁడు [4]పేర్మితో వివాహమయ్యె.

---

30 1. ఎంతయు వందురి – ఖ. 2 పుణ్యస్వరూపంబనా – వా ; పుణ్యోదయంబున – ఊ.జ ; పుణ్యావేశంబున – న ; పుణ్యంబున – పెక్కు ప్రతులు. 3. మందసను – త మందసము గ.డ

31 1. వరిఁ దాని – అ ఊ.ఎ.వ

32 1. తనూజుం – కొన్ని ప్రతులు. 2. సుదతులెట్టి – ఈ.

33 1. వచ్చినదానం జేసి – ఊ.ఖ. 2 సేనుండను – పెక్కు ప్రతులు

34 1. వైకల్యోభిత – అ ఊ వ; భాభిజనసుత – య 2. ప్రతిభావి – య. 3. పాండు భూవరుడు– భాసం ర ; యప్పాండు భూవరుడు—వా. పెక్కుప్రతులు. 4. నెమ్మి– ఊ.ఎ.డ ; వేడ్క – భాసం. ర.

35 వ. మఱియు భీష్మానుమతంబున మద్రరాజతనయ మాద్రి యనుదాని[1]మహోత్సవంబున వివాహంబై పాండురాజు భరతకుల[2]రత్నాలంకారుండై పరాక్రమంబున నెవ్వరిని మెచ్చక యపారచతురంగబల[3]సమన్వితుండై.

36 మ. ధ్వజినీపాతభరంబునం [1]దలరఁగా ధాత్రీధరాహీంద్ర మూ
ర్ధజరత్నప్రకరంబు లున్నతగజేంద్ర స్యందన ప్రోల్లస
ద్ధ్వజ వాతాహతిఁ దూలఁగా జలదబృందం బీక్రియన్ సర్వది
గ్విజయార్థం బరిగెం గురుప్రభుఁడు దోర్వీర్య ప్రకాశార్థియై.

37 క. [1]అతుల ప్రతాప లీలా,యుతుఁడై ప్రాగ్దక్షిణాపరోత్తర దిగ్భూ
పతుల [2]నిజశాసన వశీ,కృతులం [3]గావించెఁ దనదు కీర్తి వెలుంగన్.

38 మహాస్రగ్ధర. [1]అతిరౌద్రాకార [2]కీలాయత దవదహనోగ్రాగ్ర సేనానిపీడా
హతులై నానావిధోపాయనములు గొని సౌహార్ద వాంఛన్ జయశ్రీ
శ్రితబాహుం గానఁగా వచ్చిరి [3]సకల జగత్సేవ్యమానున్ మహేంద్ర
ప్రతిముం గౌరవ్య వంశప్రభు నఖిలమహీపాలు రాంబాలికేయున్.

39 చ. లలితహయ ద్విపంబుల విలాసినులన్ మణి[1]రౌప్య కాంచనా
వలుల [2]నజాదిగోమహిషవర్గములన్ బహుభూషణంబులన్
బలువిడిఁ గప్పముల్ ధరణిపాలురచేఁ గొని నూఱువేల్ గజం
బులఁ బెఱికించి తెచ్చెఁ గురుముఖ్యుఁ[3]డకుప్యధనమ్ము [4]లిమ్ముగన్.

35 1. మహోత్సవంబున - ఐ.బ.య. ప్రతులలో లేదు. 2. రత్నాలంకారుండై - అ.ఇ ఎ.ఐ.ఓ క.గ జ ట డ భాసం ; స రత్నాకరుండై - వా.శ. ఇతర ప్రతులు. 3. సమేతుండై - పెక్కు ప్రతులు.

36 1. జెదరగా — భాసం. పెక్కు ప్రతులు ; తరలగా— ఖ.య.ర. ; గదలగా—ఔ.త.

37 1. దీనికి పూర్వము 'అంత' అనువచనము య ర ప్రతులలో కానవచ్చుచున్నది 2. నని నోర్చియవశీకృతుల - ఔ. 3 గాజేసె - ఆ ఇ.ఔ.త.

38 1. అతివాతాయాత — ఊ. 2. కీలాయత - భాసం ; నీలాయత — వా. పెక్కు ప్రతులు 3. రిపులు — ఒ జ ; నిఖిల - ఆ.ఇ.ప.ఓ.ఔ.త.ల.

39 1. రౌప్య - భాసం. పెక్కు ప్రతులు ; రూప్య—వా. కొన్ని ప్రతులు. 2. నజాది — పెక్కు ప్రతులు ప ప్రతిలో అజాదికి బదులుగా సవర్ణ అని కలదు. అర్థము విచార్యము. 3 డసంఖ్య — ద బ. 4. లిమ్ములన్—అ.అ.ఈ.ఋ.ఒ.క.ఖ ట.డ.బ.

40 క. శరనిధి [1]పరివృత[2]విశ్వం, భరఁ గల భూపతులు పాండుపతి [3]కృతమునఁ గిం
కరులై [4]ప్రతి సమకల్పిత, కరులై రదిమొదలుగాఁగఁ గౌరవ్యులకున్.

—: పాండురాజు సత్కృత్యములు :—

సం. 1-106-1

41 వ. ఇట్లు పాండురాజు దిగ్విజయంబు సేసి తదుపార్జితంబులైన యపరిమిత ధనం
బులఁ దెచ్చి ధృతరాష్ట్రునిననుమతంబున భీష్మునకు సత్యవతికిం దమతల్లులైన
కౌసల్యలకు విదురునకు సుహృజ్జనులకు బ్రాహ్మణులకు నిచ్చి [1]వారి[2]వలన
ననే[3]కాశీఃప్రశంసలు వడసి సుఖం[4]బున్నంత.

42 చ. వినుతయశుండు పాండు[1]నృపవీరుఁడు దిగ్విజయంబు సేసి పెం
పునఁ గొని వచ్చి యిచ్చిన యపూర్వ [2]మహాధనరాశి పేర్మి వా
రని విభవంబుతోడ ధృతరాష్ట్రుఁడు సేసె [3]శతాశ్వమేధముల్
[4]దనిసన భూసు[5]రేశులకు దక్షిణ లిచ్చి యథోచితంబుగన్.

43 వ. మఱియు నప్పాండురాజు వినయ విధేయత్వం[1]బున ధృతరాష్ట్రునకు నభి
మత కార్య[2]కరణంబున బాంధవులకు [3]ననుకూలత్వంబున సుహృజ్జనులకుఁ
బరిశ్రమజ్ఞానంబున విద్వాంసులకుఁ గారుణ్యదానంబు[4]న ననా[5]థులకు [6]నభ
యంకరత్వంబున మహీప్రజలకు సంతోషంబు సేయుచు.

---

40 1. పరీత – ఊ. 2. విశ్వంభరమున – మ 3. తర – గ$_1$. చ. భాసం. వీ.శ.ష.స. 4. సతతంబువశం – వ.

41 1. వారల–పెక్కుప్రతులు. 2 చేత–ర. 3. కాశీర్వచన ప్రశంసలు – ఆ.ఒ.చ.జ.ద ప ; కాశీర్వాద ప్రశంసలు—అ ఉ.ఎ ఔ.క.ఖ ట ద న.బ. భాసం, కాశీర్వచనంబులు వడసి– చ.వీ.శ.ష ; కాశీర్వాదంబులు వడసి–ఈ బు.గ. 4. బున్నయంత–ఔ.త;బున్నయెడ – మ.య.

42 1. పృథివీపతి–ద. 2. ధనప్రకరంబు–య. 3. దశాశ్వమేధముల్—ఆ.ఐ.ఒ.ఔ.త.ల. 4. దనిసన–ఐ.ఓ క ; దనియగ–న; దనరఁగ–వా. కొన్నిప్రతులు. 5. రేంద్రులకు–ఐ.న.ర.

43 1. బుల – ఆ.చ ల.శ.ష. 2. పరత్వంబున – ఎ ; కరణత్వంబున?–అ.ఈ.ఖ.ద. 3. అభయంకరత్వంబున మహీ [పతు] ప్రజలకు — స. 4 నదీనానాథులకు — మ ; నదీనానాథజనంబులకు — చ. భాసం. వీ శ.ష 5. థలకు — కొన్ని ప్రతులు ; 6. నభయదానంబున – ఐ ఓ.చ.త. భాసం.వీ.శ.ష ; నభయంబున – అ.ఈ.ఉ. బు.ఓ.ఔ.గ. జ.డ ; నయంబున మహీపతులకు – వా.శ.

44 క. మండిత గుణ సంపద నధి,[1]కుం డగుచుం బూరుభరత కురుపతులకుఁ దు
[2]ల్యుండయి వంశకరుండగుఁ, బాండుమహీశుఁ డని బుధసభలు దనుఁ బొగడన్.

45 క. నానాద్రవ్య నిరంతర, దానముల ననూనయజ్ఞదక్షిణలను ధా
త్రీనాథుఁడు బ్రాహ్మణులను, శ్రీనిలయులఁ జేయుచుండె శిష్ట[1]ప్రియుఁడై.

–: వేఁటకుఁబోయిన పాండురాజునకు శాపంబు గలుగుట :–

సం. 1–109–5

46 వ. మఱియు [1]ననేక వినోదంబులను ననవరతకామానురూపవిషయసుఖాను
భవంబులనుం [2]బ్రొద్దు పుచ్చుచు నాతండు మృగయా[3]వ్యసనంబునం దగిలి.

47 ఉ. వాసవసన్నిభుండు హిమవన్నగదక్షిణపార్శ్వభూములన్
శ్రీసతిఁ[1]బోనికుంతియును జెల్వగు మాద్రియుఁ [2]దోడ రాఁగ బా
ణాసనబాణభాసితమహాభుజుఁడై విహరించుచుండె ని
చ్చాసదృశంబుగా గజవశాద్వయమధ్యగజేంద్రలీలతోన్.

48 వ. మఱియుఁ దనకు ధృతరాష్ట్రుం డిష్టాన్న పాన మాల్యాను లేప[1]న [2]భూషణా
దులు నిత్యంబునుం [3]బుత్తెంచుచుండ నిట్లు [4]వనవాస వ్యాసంగంబున నుండి
యొక్కనాఁడు పెక్కుమృగంబుల [5]నెగిచి [6]యొక్కటినేనియు నేయం
గానక కినిసి యొక్కయెడ.

44 1 కుండై మరి – న.య 2. ల్యుండై – పెక్కు ప్రతులు.

45 1 ప్రీతిఁ – ఔ.త.ర.వ.

46 1 ననేకవిధ – పెక్కుప్రతులు. 2. ప్రొద్దులు – కొన్ని ప్రతులు. 3. వినోదంబునం – ఋ.ఏ.ఐ.ఒ.క గ.జ బ.వ.

47 1. బోని — ఐ.ఓ చ.వీ.శ.ష ; వోని—వా. 2. దోడు — క.ఖ ద.మ ; రాఁగ్రపాణ బాణాసన – స.

48 1. న వస్త్ర భూషణాదులు — ఉ.ఐ.ఒ.ఔ.క.ఖ గ త. భాసం. య. 2. భూషణాంబ రాదులు — అ.ఆ.ఇ ఊ ఎ ఏ ఓ.చ.ట.డ.ద.ప.వీ.శ.ష. 3. బుచ్చుచుండ — ఊ. 4. మృగయావ్యాసంగంబున — న ; మృగవ్యసనంబునం దగిలి – గ్ర.చ.ల.శ.ష ; మృగ యావ్యసనంబున – య.వీ. 5. నెగిచి – భాసం. శ ష. మొదలగు ప్రతులు ; నెగచి– వా.శ. కొన్ని ప్రతులు. 6. యొక్క టేనియు — య ; యొక్కటియునేయం గానక – శ.ష. కొన్ని ప్రతులు.

49 క. మనసిజరాగంబునఁ బెనఁగిన యిఱ్ఱిని లేడిఁ జూచి కృతహస్తుఁడు పె
ల్చన [1]యేనమ్ముల నారెంటిని ద్రెళ్ళఁగ నేసెఁ గడుఁ గఠినహృదయుండై.

50 వ. ఇట్లేసి యబ్బాణంబులు పుచ్చికొనియున్న యప్పాండురాజుం జూచి [1]యమ్మృగ
మిథునంబునం దల్పావశిష్ట[2]జీవంబై పడియున్న మృగంబు మనుష్య వచనంబుల
నిట్లనియె.

51 తరలము. హరిపరాక్రమ యేను [1]గిందముఁడన్మునిన్ మృగముల్ నిరం
తరము నిట్లు రమింపఁ [2]గాఁగని [3]త[4]ద్రతం [5]బెడఁగోరి సుం
దర మృగాకృతి నేను భార్యయు దారుణాటవిఁ గామభో
గరతి [6]నుండితి మిష్టచారి మృగవ్రజంబుల [7]పొత్తునన్.

52 వ. మృగంబులమై యున్న మమ్ము వధియించిన దీన నీ[1]కు పాతకంబు లేదు
వేఁట లాడుటయు మృగంబులఁ జంపుటయు రాజులకు [2]ధర్మంబ యయినను.

53 తే. పఱవనోపక యున్న [1]మైమఱచి పెంటిఁ, బెనఁగి యున్నను బ్రసవింప మొనసి
యున్నఁ
దెవులు [2]గొనియున్న మృగములఁ [3]దివిరి యేయ, [4]రెఱచి యాహారముగ
[5]మను నెఱుకు లయిన.

---

49 1. నేనమ్ముల — శ ష శర. సూ

50 1 యామృగమిథు — ఒ ఖ.త ; యమ్మృగ — చ. భాసం ర.ల వి.శ.ష ; యమ్మిథునంబు — వా.శ కొన్ని ప్రతులు 2 జీవితంబై — భాసం

51 1. గిందవుడన్ — శ ష పెక్కు ప్రతులు. 2 గాగని — న ; పోయిన — వా. పెక్కు ప్రతులు ; 3 దద్వ్రతం — ఎ జ త బ.య ర. 4. ద్రతిన్ మదిగోరి — న 5. బెద — భాసం. కొన్ని ప్రతులు. 6 సల్పితిమిష్ట — య. 7 పొందునన్ — భా; పొంతలన్ — న, పొంతనన్ — ఈ ర.

52 1. కుం బాతకంబు — పెక్కు ప్రతులు ; కుదోషంబు - ఈ.ఋ.ఐ.క.ఖ గ జ బ.వా.శ 2 కర్తవ్యంబ — ఋ ఐ.క.ఖ గ.చ.భాసం వా.శ.ష.శ; స్వధర్మం బైనను — అ; ధర్మంబ — పెక్కు ప్రతులు.

53 1 మేన్మరచి — ఉ. 2. వడి — అ.ఎ.ఔ ట.డ.ద.య.ర.ల. 3. దవిలి — ఎ.ట ష ర ; తెగి వధింప — ఆ ఔ 4. వెరతురా — జ ద ప 5. గొను — అ. ఓ జ డ.వ

54 వ. ఇన[1]సమతేజులై ధరణి [2]నెన్నడుఁ ధర్మపథంబు దప్పఁ ద్రొ
క్కని భరతాది రాజుల జగన్నుత వంశమునందుఁ బుట్టి [3]నీ
కనఘచరిత్ర యిట్లు దగునయ్య య[4]ధర్మువు సేయ నీ [5]యెఱుం
గని నృప[6]ధర్మువుల్ గలవె కౌరవపుంగవ గౌరవస్థితిన్.

55 వ. అని తన్ను నిందించి పలికిన నామృగంబు పలుకుల[1]కలిగి పాండురాజిట్లనియె,

56 తే. పగఱఁగని సైఁతురే ని[1]యు మృగకులంబు, గని సహింపరు రాజులు మొనసి వాని
[2]గ్రచ్చఱగఁ జంపుదురు నమ్మికిచ్చి చంపఁ, జనదు మాయా[3]బలంబునఁ జనదు చంప.

57 వ. తొల్లి యగస్త్యమహామునీంద్రుండు మృగమాంసంబున నిత్య[1]శ్రాద్ధంబు సేయుచుండి [2]రాజులకు మృగవధ దోషంబు లేకుండ [3]నిర్మించె దీని నీకు నిందింప దగునే యనుచున్న [1]నమ్మృగంబులు బాణఘాతక్షతవేదన సహింపనోపక సర్వప్రాణు[5]లకు సాధార[6]ణం బయి యిష్టంబగు సుఖావసరంబున నున్న

54 1 నిభ — ర.ల.స 2. నెన్నన ధర్మపదంబుచక్క — గణ. 3. యత్యనఘ — ఇ.ఋ.ఏ.ఓ.ఔ ఖ.గ బ.శ; నీవ ద.ల.శ ష. 4. ధర్మము— ఇ.ఋ.ఐ.ఒ గ.గణ త.బ.రు 5. రె — అ.ఆ.ప.గణ ప. 6. ధర్మముల్ — ఉ.ఋ ఐ ఒ.ఔ గ.గణ.న జ. భాసం పి శ ష.

55 1. కలసి — పెక్కు ప్రతులు

56 1. యమ్మృగ గణంబు — ర. 2. గ్రచ్చరగ జంపుదురు నమ్మనిచ్చిచంప — ర ; గ్రంచరంగ జంపుదురు నమ్మించిచంప — వా శ శక ; క్రిచ్చఱగఁ జంపుదురునమ్మికిచ్చి — ఖ.పి.శ.ష మున్నగు ప్రతులు 3 చ (చ్ఛ) — అ.ఇ.ఈ.ఉ.ఎ ఏ.ఐ.ఒ క. ప బ శక

57 1. ఎన్. బి ;— ఇచ్చట అగస్త్యప్రశంస భండర్కారు ప్రతియందును, చిత్రశాలా ప్రతియందును కనబడదు పి.పి.ఎస్. ప్రతియందు అగస్త్య ప్రశంస యున్నది. కాని నిత్య శ్రాద్ధ ప్రసంగము లేదు ఇచ్చటి శ్లోకము — అగస్త్యస్సత్రమాసీనః। చచార మృగయాంబుషిః 693 పుట. 2. రాజులకు — (?) పెక్కు ప్రతులలో లేదు ; ఉన్న ప్రతులు; చ.భాసం.స.ష.వా.శ. 3. నిర్ణయించె, నియమించె—అ.ఈ.గ[1].చ. భాసం.య.ల.పి.శ ష. 4. నమ్మిధునంబును—ఊ.ల 5. లందు—ర.స. 6. ణరూపంబై —

మమ్ము ననపరాధు[7]ల వధించితి గావున [8]నీవునుం బ్రియాసంగమం బయిన యప్పుడ పంచత్వం [9]బొందెదు మని నీ[10]ప్రియయు నిన్ను ననుగమించు [11]నని పాండురాజునకు శాపంబిచ్చి గతప్రా[12]ణములై పడియున్న మృగంబులం జూచి శోకించి పాండురాజు పరమనిర్వేదపరుండయి.

58 క. [1]ఎట్టి విశిష్టకులంబునఁ, [2]బుట్టియు సదసద్వివేకములు గల్గి[3]యు ముఁ
గట్టిన కర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్.

59 వ. కామవ్యామోహితుండయి [1]కొండొకనాఁడు మదీయజనకుండు పరలోకగతుండైనఁ దత్క్షేత్రంబు[2]న ధర్మమయుండయిన కృష్ణద్వైపాయనముని వల[3]న నుద్భవిల్లి ధర్మ[4]ప్రవృత్తుండనై యున్న నాకిట్టిదుర్వ్యసనంబు [5]కర్మవశంబున సంభవించె నింక మునివృత్తి[6]యః యుచితంబు గావున సర్వ[7]సంగంబులు విడిచి సర్వభూతంబులయందు సమచిత్తుండనై హింస దలంపక నిత్యంబు నొక్కొక్క వనస్పతియందు నొక్కొక్క వన్యఫలంబు భిక్షగొని [8]యసంభవం బయిన నాఁ[9]డుపవాసంబు సేసి వృక్షమూలంబున నుండి పాంసుపరిచ్ఛన్నదేహుండ నయి.

ఔ.త.ర.స. 7. లనపరిక్షతుండనై — ఆ ఔ.మ. 8. నీకుం — కొన్ని ప్రతులు. 9 బయ్యెడమని — అ.ఆ.ఈ.ఎ ఏ ఓ.ర; బయ్యెదుమని — ఉ.చ ట డ.ద భాసం. పి.శ.ప. 10. ప్రియపత్ని - మ.ర. 11. నదియని — ఔ.త.ర. 12. ణులై — కొన్ని ప్రతులు.

58 1. ఇట్టి — ఉ ఊ.ఋ.ఎ ఏ.క.గ.బ.య. 2 బుట్టిన — ద.య.శర.వీర.వృ.రఘు. అక. 3 నదా — వీర.వృ రఘు.అక (?)

59 1. కొండుక — అ ఇ.ఋ.క.వా.శ , కొండిక — గి$_{I}$ చ.శ.ష. కొండొక — పెక్కు ప్రతులు 2 నపరమధర్మ — అ.ఉ ఎ.గి$_1$.జ.ట డ.ద న.య. 3. న గురుకుల వృద్ధి పొంటె — ఔ.త; నకురుకులము వృద్ధిపొందనేముద్భవిల్లి — న. 4 ప్రవృద్ధుండనై — ఇ.చ. భాసం. మ.ల.ర.వీ శ.ష. 5. సంభవించెని(న)ది కర్మవశంబుననైనయది గావున — ఇ.చ. భాసం. ల.వీ శ.ష 6. యనాకు — కొన్ని ప్రతులు 7. సంగమంబులు — వా పెక్కు ప్రతులు ; సంగంబులు — ఋ.చ. 8. యది సంభవింపనినాడు — న. 9. డుపవసించి — గి$_1$.చ.డ.న.ల.వీ.శ.ష.

60 సీ. ఇంద్రియార్థంబులం దింద్రియవ్యాపార ముడిగించి క్రియలెల్ల [1]విడిచి [2]పుణ్య
పాపబంధంబుల నోపి బంధింపంగఁ బడక మనోవృత్తి [3]నొడిచి నాకు
సిద్ధ్రియం బప్రియం బిది నింద యిది మహాస్తుతియిది యనక సంతత నితాంత
సంతోషయుతుఁడనై వంతయు భయమును శీతాతపంబులు వాతగతియు

ఆ. నెఱుఁగ కివ్విధమున [4]మఱచి శరీరంబు, మరణ జీవితముల కురువిపాద
[5]తోష వృత్తు[6]లుడిగి భీషణాటవి నుండి, చేసెదను దపంబు భాసురముగ.

61 వ. అని నిశ్చయించి గొంతిని మాద్రినిం జూచి [1]మీరలిందుండి నవయక హాస్తి
పురంబునకుం జని నాతపోవృత్తి నునికి రాజునకు సత్యవతీదేవికి భీష్మునకు
విదురునకుం గౌస[2]ల్యలకు [3]వృద్ధపురోహిత బ్రాహ్మణులకుం జెప్పి యందుం
డుండనిన వారలు [4]బాష్పపూరిత నయనలయి యిట్టి యుగ్రతపంబు విడిచి
మమ్ము విడువనియట్టి యాశ్రమంబుననుండి తపంబు సేయునది యేము
నిన్నువిడిచి పోవనోపము మమ్ముviడిచితేని యిప్పుడ ప్రాణంబుల విడుతు
మనిన వారల నిశ్చయం బెఱింగి యట్లేని నాయొద్దన యుండుండేను వాన
ప్రస్థాశ్రమంబున వల్కలంబులు గట్టి రేపును [5]మాపును మధ్యాహ్నంబు
నప్పుడును స్నానంబు సేసి వేల్చుచుం గందమూలఫలాశనుండనై పితృదేవ
తల వాక్సలిలవన్యఫలంబులం దనుపుచుఁ గ్రీష్మంబున దేహమోక్షణంబు
[6]సేయుదునని యప్పుడు.

60 1 నొడిచి — త 2. పుచ్చి — ర.ల.న. 3. విడిచి - చ య.ర.వీ.శ.ష. 4. వరలి — ఆ.మ, నురక—ఓ.ఔ త ; నివురశరీరంబు — స; నేచి శరీరంబు—న ; నేర్చి — ర : ఈ పాఠములందు ప్రాసయతి నియమము తప్పినది. 5 రోష — అ ఇ.ఊ.ఎ.ఏ. ఓ.ఔ.క.గ గ$_1$ చ జ.డ.త ద.బ.వీ శ.ష.న ; దోష — ఉ ఋ.మ.య.ర. 6. ఉరుల — ఓ.గ, ఉరిలి — య; ఉడిచి — ఊ.స; ఉడిపి — ఐ చ.జ వీ.శ.ష, ఉరివి — ఇ.ఔ.

61 1. మీరిందుండి — ఆ.ఇ బ.య ర. 2 ల్యకు — ఔ.బ.య. 3. వృద్ధామాత్య పురోహిత — ఊ.ఏ.ఔ చ.త.వీ.శ.ష 4. బాష్పధారాపూరిత — ఈ.వా. 5. మాపును — ఉ.ఓ.ఔ.క.చ.త.బ.వీ శ.ష. 6. చేసెద — పెక్కు ప్రతులు.

62 పృథ్వీ అమూల్యమణిభూషణంబులు గజాశ్వబృందంబులున్
సమృద్ధ ధన ధాన్య రాసులుఁ బ్రశస్త గోవర్గముం
గ్రమంబునను భూసు[1]రేశుల కగణ్యపుణ్యార్థియై
యమర్త్యనిభుఁ డిచ్చెఁ బాండువిభుఁ డత్యుదారస్థితిన్.

63 వ. మఱియుం గలవస్తువు లెల్లను ధృతరాష్ట్రు[1]న కిచ్చి పుచ్చి మమత్వాహంకార విముక్తుం డై ధర్మపత్నులయ్యిరువురుఁ దన యట్ల తపస్వినులై తోడగా నుత్తరాభిముఖుం డై యరిగి [2]నాగశైలంబును జైత్రరథంబును [3]బారిషేణం బును హిమవంతంబునుం గడచి సుర సిద్ధ సేవితంబయిన [4]గంధమాదనంబునం గొండొక కాలంబుండి యింద్రద్యుమ్నంబను కొలనును హంసకూటంబును [5]నతిక్రమించి.

—: *పాండురాజు శతశృంగంబున తపోవృత్తి నుండుట* :—

సం. 1-111-1

64 మ. యతి సంఘంబుల సంగతిన్ దురితకర్మాపేతుఁడై యేఁగి సం
తత సిద్ధామర యక్షసేవిత సముద్యచ్ఛృంగమై యున్న యా
శతశృంగం బనుపర్వతంబున [1]శుభాచారుండు నిత్యవ్రతో
ద్యతుఁడై ఘోరతపంబు సేసె మునిబృందం బద్భుతం బందఁగన్.

65 వ. ఇట్లు శతశృంగంబున నుత్తర భాగంబునందుఁ దపంబు సేయుచు [1]బ్రహ్మ రుషి సమానుండై దివ్యవిమానంబు లెక్కి వచ్చుచుం బోవుచున్న దేవ

62 1. రేంద్రుల — కొన్ని ప్రతులు.

63 1. నకుంబు త్తెంచి - చ. భాసం. ల వీ.శ ష 2. నాగశత. నాగసహ. నాగసభ — అని మూలపాఠములు. 3. వారిషేణంబును — భండార్కరు ప్రతిపుట; 491 పారిషేణము — ఆ మ. పి.పి ఎస్ ప్రతి 702 పుట 4. గంధర జోవహంబును — ఆ.మ. పి.పి.ఎస్. ప్రతి 702 పుట 5. గడచి — అ.ఈ.ఉ.ఎ.ల.

64 1. నయా — ర.

65 1. 'బ్రహ్మఋషి' అని వ్రాసిన ప్రతులు
ఈ.ఉ ఊ.ఎ ఔ.చ.ఛ.ప.వా వీ.శ.ష.
బ్రహ్మర్షి — కొన్ని ప్రతులు.
బ్రహ్మరుషి — క.ఢ ద.
బ్రహ్మరిషి — బ

గణంబుల చేత సంకీర్ణం బైన స్వర్గమార్గంబున [2]నుత్తరాభిముఖులై యూర్ధ్వ లోకంబున [3]కనాయాసంబున నరిగెడు మునిసహస్రంబుం జూచి [4]మీరలెందు లకుఁ బోయెదరని యడిగిన నప్పాండురాజునకు వారలిట్లనిరి.

66 క. అమవస గావున నేఁడ, క్కమలజుఁ [1]గొలువఁగ మహర్షిగణములు పితృసం ఘములును బోదురు, బ్రహ్మేం,డమునం గల[2]వారలం దోడం గూడంగన్.

67 వ. [1]అది కారణంబుగా నేమును బ్రహ్మలోకంబునకుం బోయెదమనిన నమ్ము నుల పిఱుంద భార్యా[2]ద్వయ [3]సహితుండై సమవిషమప్రదేశంబులం జను చున్న యప్పాండురాజుం జూచి ఋషులిట్లనిరి.

68 క. [1]వీరలతి లలిత మృదులాం, [2]గారలు [3]గిరి విషమ గహన గహ్వరముల రా నేరరు గావున నిట చను, దేరక [4]మీరుండు డిపుయు దేవసఘంబుల్.

69 క. అనిన విని నరుల కక్కడఁ, జన[1]బోలమి యెఱిఁగి పాండుజనపాలకుఁ డి ట్లని యెను స్వర్గద్వారం, బనపత్యులు [2]గాన నోపరని మును లయ్యెన్.

'ఋ' వర్ణము తెనుఁగులో లేనందున అది 'రు' 'రి' రూపములతో వ్రాయబడు చుండెడిది 2. ఉత్తరాభిముఖులై — పెక్కు ప్రతులలో గానరాదు. పి.పి.ఎస్. ప్రతిలో ఆధారము గలదు పుట 703 శతశృంగాదు దఋ్మఖమ్ శైలరాజము దఋ్మఖాః 3 కనాయాసంబున – పెక్కు ప్రతులలో లేదు 4 మీరెందులకు — పెక్కు ప్రతులు.

66 1 గానంగ బ్రహ్మగఱ - య. 2. వారు తోడనరు దేరంగన్ – అ.ఈ.ఉ.వ. ఇందు ఖండయతి చూచుకొనవలెను.

67 1 ఇది — ర. 2. ద్వయ — పెక్కు ప్రతులలో లేదు. 3. సమేతుండై – ఆ.గ. డ.ద.ర

68 1 మీ - పెక్కు ప్రతులు 2. కారులు – పెక్కు ప్రతులు. 3. గిరిగహనకుం జగహ్వర - స 4. నిలువుండయునియు — వా.శ.ష శ. కొన్ని ప్రతులు; నీవుండు మివియ — ఇ. భాసం. ర స ; యుండుండు డివియ – ల; మీరుండు డివియు — అ ఏ ఒ ఓ ఖ.

69 1 జాలమి - ఆ.బ. 2 గాన నేరరట - ఇ ఎ.గి$_1$ భాసం.య ర.ల వీ.శ.ష ; గాన నేరరటె — అ.ఉ ఊ.ఐ.ఒ ఓ.చ.జ డ.ద.మ ; వొరగనేరరట — త.

70 వ. అపుత్రస్య గతిర్నాస్తి యనువేదవచనం[1]బుం గలదు [2]గావున నే నపుత్ర కుండ నేమి సేయుదు ననిన మునులును గరుణించి యోగదృష్టి ననాగతం బెఱింగి నీ వపుత్రకుండవు గావు [3]దైవాధిష్టితం బైన సంతానంబు నీకు ధర్మానిలశక్రాశ్వినులవరంబున నగు నక్షయలోకంబులుం బడయుదువు గావున సంతానార్థంబు యత్నంబు సేయు మనిన [4]విని పాండురాజాత్మగతం బునఁ బురుషుండు పుట్టుచుండి దేవరుషి పితృ మనుష్యుల రుణంబులు నాలు గింటి [5]తోడం బుట్టి యథాకాల విధు[6]ల [7]వానివలన విముక్తుండు గావలయు నట్లుగాని వానికిఁ బుణ్యలోకంబులు లేవు యజ్ఞంబులం జేసి దేవతల రుణం బును దపస్స్వాధ్యాయ [8]బ్రహ్మచర్యవ్రతంబులం జేసి ఋషుల రుణంబును శ్రాద్ధపుత్రలాభంబులం జేసి పితరులరుణంబును [9]నానృశంస్యంబునం జేసి మను ష్యుల రుణంబునుం [10]బాపవలయు నందుఁ బితరులరుణంబు దక్కఁ దక్కిన మూఁడు రుణంబుల [11]వలన విముక్తుండ నయితి.

71 తే. దేహనాశంబు తోడ[1]న [2]తీఱునెల్ల, [3]రుణములును మఱి పితరులరుణము దేహ
నాశ మయినను దీఱదు నాకు [4]నదియ, తక్కియున్నది యే నెట్లు దానిఁ
[5]బాతు.

72 వ. అని దుఃఖించి మృగశాపంబు దలంచి తనవలన సంతానం [1]బయ్యెడి విధంబు లేమి యెఱిం[2]గి యొక్కనాఁ డేకాంతంబ గొంతి కిట్లనియె.

70 1. బులువిందు – కొన్ని ప్రతులు ; బులవినంబడు – ఒ జ న. 2. గావున – కొన్నిట లేదు 3. దైవదిష్టమ్, దైవాదిష్టమ్, దైవోద్దిష్టమ్ – అని మూల పాఠములు 4 విని – కొన్నింట లేదు. 5. తోడనుంబుట్టి – అ.ఇ.ఉ.ఋ ఎ.ఏ ఒ ఓ.గ.జ.ట.త ; తో బుట్టి – ర. 6 లంజేసివీని – త. 7. వీని – ఆ ఇ.ఉ.ఎ ఏ ఓ చ ట.డ.ర.వి. శ.ష. 8. బ్రహ్మచర్య–ఉ.య. ప్రతులలో లేదు. 9 సూనృతధనార్జనంబులం – ఉ.గ$_1$.చ. భాసం. ల.వి శ ష.స; అనృతంబు పొరయమిం జేసి – స 10. దీర్ప – పొ; నీగుచుండు — బ. 11. యందును — ఐ.ఓ ట.ప.ర.

71 1. నే — ల ; నె — ఆ.క.ఖ.య. 2. తిరుగు — ఉ. 3. వారి ఋణములు మఱిపితృవరుల ఋణము — ఖ.గ$_1$.చ.ర ల.వి.శ.ష ; 'రుణములు' తాళపత్ర ప్రతులు ; 4. నిదియ – కొన్ని ప్రతులు ; నిదియు – ఉ ద వి.శ.ష. 5. దీర్తు – ఈ.ఐ.

72 1. బయ్యెడు—కొన్ని ప్రతులు. 2 గినవాఁడై—వా.శ. కొన్ని ప్రతులు.

73 ఉ. దానములం దపంబుల సదక్షిణయజ్ఞములన్ విహీనసం
తానుల కూర్ధ్వలోకసుపథంబు [1]లవశ్యము[2]గాపు లబ్ధసం
[3]తానుల యొందుఁ [4]బుణ్యులిది తథ్యము గావున నొందు దక్క సం
తానము నాకు నయ్యెడు విధం బొనరింపుము ధర్మ[5]సంస్థితిన్.

74 క. అనపత్యుఁడనై జీవించిన మృతిఁ బొందినను నిర్విశేషంబ యిహం
బును బరమును [1]నఫల[2]మఁ గా, వున సంతతి వడయు ధర్మువున ధర్మ[3]సతీ.

75 వ. ఔరస క్షేత్రజ దత్తక [1]కృత్రిమ గూఢోత్పన్నాపవిద్ధులను నార్వురు పుత్త్రులు బంధువులు దాయాదులు నగుదురు కానీన సహో[2]ఢ క్రీత పౌనర్భవ స్వయందత్త [3]జ్ఞాతు లను నార్వురు పుత్త్రులు బంధువులగుదురు గాని దాయా

73 1. లుపశ్యము—ఆ.స. 2 లేవు — అ.ఈ ఉ.ఎ.ఐ క.గి$_1$ చ ట.ద.ప.బ.పి.శ.ష 3. తానుడయెందు బూజ్యుడగు—మ 4 బూజ్యులిది —వా.శ కొన్ని ప్రతులు; బుణ్యులిది—గి$_1$.భాసం.ల వీ.శ.ష. ఇంకను కొన్ని ప్రతులు. 5. పద్ధతిన్—ర, సుస్థితిన్ —ఋ.

74 1. బొందదుగావున — భాసం. 2. మ — ఆ.డి ; ము — ఐ.గి$_1$ చ.జ.త.ద.న బ వి.శ ష. 3. సఖి—ఆ.ఇ.ఋ.ప.భా కూ.భాసం ; మ ర.

75 గమనిక. సంస్కృతమూలము సంతానమును బంధుదాయాదులు, అబంధు దాయాదులు — అని రెండుగా విభజించినది. అందు బంధుదాయాదులు. (1) స్వయంజాతుఁడు (2) ప్రణీతుఁడు. (3) పరిక్రీతుఁడు. (4) పౌనర్భవుఁడు. (5) కానీనుఁడు. (6) స్వైరిణీసుతుఁడు. అబంధుదాయాదులు. (1) దత్తుఁడు. (2) క్రీతుఁడు—కృత్రిముఁడు. (3) స్వయందత్తుఁడు. (4) సహోఢుఁడు. [5] జ్ఞాతరేతుఁడు. (6) హీనయోని ధృతుఁడు. క్షేత్రజ్ఞుఁడు—అనుటకు బదులు పి.పి.ఎస్. ప్రతిలో 'క్షేత్రిక' పదము కలదు. మూలమునందు 'క్షేత్రజ్ఞుఁడు' అను పేరు లేదు. ప్రణీతుఁడనియే కలదు. "ఊఢాయా మేవ ఉత్తమాను గ్రహోజ్జాతః ప్రణీతః" అని నీలకంఠీయవ్యాఖ్య. బంధుదాయాద అబంధు దాయాదవిభాగమునందు నన్నయ మార్పులు చేసెను. దత్తక కృత్రిమాపవిద్ధులు — అను వారిని నన్నయ బంధుదాయాదులలో చేర్చెను. బంధు దాయాదులనుండి పరిక్రీతుఁడు పౌనర్భవుఁడు, కానీనుఁడు—అనువీరిని తొలగించెను. హీనయోనిధృతుఁడు మూలములో అన్ని ప్రతులయందును పేర్కొనఁబడెను. ఆంధ్రమునం దితఁడు విడువఁబడెను. షట్సంతానమును పూర్తిచేయుటకై క్రీతుఁడు, కృత్రిముడు వేర్వేరుగా పరిగణింపఁబడిరి 1. క్రీత — చ.శ ష ; కృతక — స. 2. కృతక — ఈ.ఋ.ఊ ఔ.ఖ.జ.త ద.శ$_1$. 3. జ్ఞాతిరేతులు — స.శ ; దౌహిత్రులు — స శ. పెక్కు తాళపత్రప్రతులు. దీనికే ఇంకను పాఠభేదములు — శౌద్ర, పౌత్ర, సౌభద్ర, సహోత్రు ; పారశవులు భాసం ; ర.

దులు గాఁ బెట్టి పుత్త్రులలో నౌరసున కించుకయ తక్కువగాని తక్కటి పుత్త్రులఁ గంటె క్షేత్రజుం [6]డుత్కృష్టుం డందును దేవరన్యాయ జాతుం డుత్తముండండ్రు గావున నస్మన్నియోగంబునం జేసి ధర్మమార్గంబున క్షేత్రజులం బడసిన నేనును బుత్త్రవంతుల పుణ్యలోకంబులు వడయ [7]నేర్తు నెట్లనినఁ దొల్లి గేకయరాజైన [8]శారదండాయని పుత్త్రోత్పాదనంబునం దశక్తుండయి తనధర్మపత్ని [9]నీచెలియలి శ్రుతసేనం బుత్త్రార్థంబు నియోగించిన నది బ్రాహ్మణవచనంబునం [10]బుణ్యస్నాతయై పుంసవన హోమంబు సేయించి ఋత్విజులవలన [11]దుర్జయాదులయిన కొడుకుల ముగ్వురం బడసెఁ బుత్త్రలాభంబున ననంత పుణ్యఫలం బగుటనది ధర్మ్యంబయిన యాచారం బనిన విని కుంతి యిట్లనియె.

76 క భరతకుల శ్రేష్ఠుఁడవయి, పరగిన నీకేము ధర్మపత్నులమయి యిం
కొరుల మనుష్యుల నంతఃకరణంబులఁ దలఁపఁ బొందఁ గా నోపుదుమే.

77 వ. భవత్ప్రసాదంబున మాయందుఁ బుత్త్రోత్పత్తి[1]యగు నెట్లనిన దీనికనుగుణం బయినది యొక్క పుణ్యకథఁ దొల్లి పౌరాణికులవలన [2]నావినిన దానిం జెప్పెదఁ జిత్త[3]గించి వినుమని పాండురాజునకుఁ గుంతి యిట్లనియె.

వీ; శాలిక పుత్త్రులు — య 4. రట్టి పన్నిద్దరపుత్త్రుల—ఊ. 5. లక్కెల్ల— పెక్కు ప్రతులు, లందెల్ల — కొన్ని ప్రతులు 6. డయుత్కృష్టుండు — ఆ.ప ఐ.ఒ.గ ట.ద. 7. నేర్తు నెట్లనిన దొల్లి — చ ల.వీ శ ష; నేర్తుదొల్లి — ఈ.ఖ వ; నేర్తు దొల్లి కేకయ రాజైన — భాసం; ఎట్లనిన దొల్లి-యను పాఠము గల ప్రతులలో నిచ్చలు విడువఁబడి నది 8 శారదంతాయని — ఇ చ.శ ష; భా కూ. సారదంతాయని — ఐ.ఒ; ఇచ్చట సంస్కృతమునందు శారదండాయినీ అనియే కలదు 9. నీ — పెక్కింట విడువఁబడినది. కాని పి.పి.ఎస్ ప్రతియందిట్లు కలదు పుట 709. యాహితే భగినీ సాధ్వీ శ్రుతసేనా తపస్వినీ. 10. పుష్పస్నాతయై—భాసం; పుష్పవతియై శుచి స్నాతయై — ఈ మూలమిట్లు కలదు. పుష్పేణ ప్రయతాస్నాతా నిశి కుంతీ చతుష్పథే. 11 దుర్దమాదులయిన — పెక్కు ప్రతులు, దుర్జయాదులు—భాసం

77 1 యగుదీనికి నను గుణంబయిన — కొన్ని ప్రతులు. 2. నా—కొన్నిట లేదు. 3. గింపుమని — భాసం వీ.శ.ష. కొన్ని ప్రతులు.

—: వ్యుషితాశ్వుం డను ముని వృత్తాంతము :—

సం. 1-112-7

78 చ. అతులబలప్రతాపమహి[1]మాధికుఁడై వ్యుషితాశ్వుఁ డన్మహీ
పతి నయధర్మతత్పరుఁడు పౌరవవంశజుఁ డశ్వమేధముల్
శత మొనరించు చుండి భుజశక్తి జయించె మహీశులం బ్రవ
ర్ధితయశుఁడై [2]ప్రతీచ్యుల నుదీచ్యులఁ బ్రాచ్యుల దాక్షిణాత్యులన్.

79 క. అతని యజ్ఞంబున బురుహూత పురస్సర మరుద్గణోత్తము లధిక
ప్రీతిఁ జనుదెంచి హవ్యము, లాతతహస్తములఁ [1]గొందు రగ్నిముఖమునన్.

80 వ. అట్టి వ్యుషితాశ్వుండు [1]కాక్షీవతి యైన భద్ర యను తన భార్యయందు నవవ
రతకామాసక్తిం జేసి యక్ష్మరుజాక్రాంతుం డయి యస్తమించిన నది
పుత్త్రాలాభ దుఃఖిత యయి పతివియోగంబు సహింపనోపక.

81 తే. పతియులేక జీవించు నయ్యతివ[1]కయిన, జీవసముకంబె దానికిఁ జావలగ్గు
కాన నీతోన చనుదెంతుఁ గానినిన్ను, బాసి [2]యుందుండఁ గానోప వాసవాభ.

82 వ. కాదేని [1]నాకు నీపుణ్యమూర్తిప్రతిమూర్తులైన పుత్త్రులం బ్రసాదింపు మని
దర్భాస్తరణ [2]శాయినియై యాశవంబుఁ గౌఁగిలించుకొని [3]విలాపించు
చున్న దానికి వాని[1]శరీరమువనుండి యొక్కదివ్యవాణి యిట్లనియె.

78 1 మాన్వితుడై —కొన్ని ప్రతులు 2. ప్రదీచ్యుల — శ.ప పెక్కు ప్రతులు.

79 1. గొంద్రు — బు ఎ.ఔ గ.డ.ద ప ఇచ్చట గొంద్రు రగ్నిముఖమునన్ అని యుండినగాని సరిపడదు

80 1. కాక్షీవతియైన—ఎ.ఖ.చ.భాసం.వి.శ ష లలోలేదు. మూలమునందు కాక్షీవతియని కలదు.

81 1 దైన, దయిన — కొన్ని ప్రతులు 2. యుండంగ నేనొల్ల — కొన్ని ప్రతులు ; యుండగనే నోప — ర

82 1. నాకు బుణ్యమూర్తులైన — ఇ.ఉ బు.ఐ ఒ.ఓ.క.గ G_1.చ జ ట.ప.ల.వి శ ష , నాకు నీపుణ్యమూర్తి మూర్తులైన—అ.ఈ.ఊ.ఔ.డ.య స శ ; నాకు నీ పుణ్యాత నువువలనఁ బుత్త్రులం — భాసం. ర; నాకు నీ పుణ్యమూర్తితో సములైన — ఖ. 2 శాయి యైన తన పతి శవంబు — అ ; శాయియై తన పతి శవంబు — ఊ.బు.ఓ.ఔ.క.త బ ; మూలమునందు రాజపత్నియే దర్భాస్తరణ శాయినియైనట్లు కలదు. ఏషాహమద్య రాజేంద్ర కుశానాస్తీర్యశాయినీ. పి పి ఎస్ ప్రతిపుట 713. 3. విలపించుచున్న — ఆ.ఇ.ఊ.బు ఖ.ట. 4. శరీరంబునందుండి — ఇ ఏ చ.ద.బ భాసం. ల శ ష

83 క. విదితముగ నీకు వరమి,చ్చెద నోడ[1]కులెమ్ము గుణవశీకృతభువనుల్
సదమలచరిత్రు లాత్మజు, లుదయింతురు వగవకుండు ముదితేందుముఖీ.

84 వ. [1]ఋతుమతి వయి[2]న యష్టమదివసంబున[3]నేనిం జతుర్దశదివసంబున నేని శుచివై శయనంబున నుండి నన్నుఁ దలంపు మనిన నదియుం దద్వచనాను రూపంబుసేసి ముగ్వురు [4]నాల్వురు నల్వురు [5]మద్రులునుంగా నేడ్వురు గొడుకులం బడసె నది గావున నీవు మాయందు [6]దైవానుగ్రహంబున నపత్యంబు వడయు మనినం గుంతిం జూచి పాండురాజు ధర్మ్యంబయిన యొక్క పురాణకథఁ జెప్పెదఁ దొల్లి స్త్రీలు పురుషులచేత [7]ననావృతలయి స్వతంత్ర వృత్తి నఖిలప్రాణి సాధారణంబైన ధర్మంబునం గమతమ వర్ణంబుల యందు ఋతుకాలంబు [8]దప్పక నియతానియత పురుషలయి ప్రవర్తిల్లుచున్న నుద్దాలకుండను నొక్కమహాముని భార్య నతిసాధ్వి నధిక తపోనిధియైన శ్వేతకేతు తల్లి ఋతుమతియైన దాని నొక్క వృద్ధవిప్రుం డతిథియైవచ్చి పుత్త్రార్థంబు గామించిన శ్వేతకేతుం డలిగి యిది ధర్మవిరుద్ధంబని [9]యాక్రోశించి దాని [10]సహింపనోపక.

83 1. కలెమ్ము — కొన్ని ప్రతులు.

84 1. ఋతుస్నాత — ఊ; మూలము ఋతుస్నాతా సంవిశేథా. 2. 'న' — కొన్ని ప్రతులలో లేదు. 3. నేనియు — ఇ.ఔ.చ.ట.త.భాసం వీ.శ.ష. 4. నాల్వుల — అ.ఆ.ఖ; నాల్వురు — ఇ ఎ.ఒ ఔ.గ.ట.త. 5. మాద్రులు — పెక్కు ప్రతులు; మద్రులనంగా — వీ. మాద్రులనంగా — పెక్కు ప్రతులు. 6. దైవానుగ్రహంబున — పెక్కు ప్రతులు. మూలము. శక్తోజనయితుమ్ పుత్రాం స్తపోయోగ బలాన్వయాత్. 7. నవారితలయి — ఈ.ఉ ఋ.ఎ ఐ ఒ ఔ ఙ ట. డ.త.ద.ప; ననాదృత — శ.ష ; అనావృతలయి — అ ఆ ఇ వా.వీ.శ. 8. గడపక — ఈ.ఉ.ఏ ఖ.ప.ల. 9 యాక్రోశించి — పెక్కు ప్రతుల యందు లేదు. 10. సహిం పక — పెక్కు ప్రతులు;

—: శ్వేతకేతుఁడు స్త్రీపురుషుల విషయంబున గావించిన కట్టడి :—

సం. 1–113–1

85 సీ. ఇది యాదిగా సతులెన్నండుఁ బరపురుషార్థినుల్ గాఁ జనదన్య [1]పురుష
సంగమంబునఁ జేసి సకలపాతకములు నగుఁ బరిగ్రహాభూతలయినసతుల
కిట్టి[2]ద మర్యాద యిమ్మనుష్యుల కెల్లఁజేసితి లోకప్రసిద్ధి గాఁగ
నని ధర్మ్యమైన మర్యాద మానవులకుఁ దద్దయు హితముగా ధర్మమూర్తి

ఆ. యబ్జభవసమానుఁడగు శ్వేతకేతుండు, నిలిపె నదియు ధారుణీజనంబు
నందు లోకపూజ్యమై ప్రవర్తిల్లుచు, నుండె శిష్టసంప్రయుక్తిఁ [3]జేసి.

86 వ. మఱియుఁ దిర్య[1]గ్యోనులయందును నుత్తరకురు[2]దేశంబుల యందును
మొదలింటి ధర్మంబ యిప్పుడుం బ్రవర్తిల్లుచున్నయది నట్లు మనుష్యుల యందు
[3]శ్వేతకేతుండు సేసిన [4]ధర్మస్థితి కారణంబున నాటంగోలె.

87 క. పురుషులచే ధర్మస్థితిఁ, బరిగ్రహింపంగఁ బడిన భార్యలకు నిరం
తరము నిజపురుషభక్తియుఁ, బరపురుష [1]వివర్జనంబుఁ బరిచితమయ్యెన్.

88 తే. భర్తచేత నియోగింపఁబడక సతికి, నెద్దియును జేయఁగాఁ [1]దగ [2]దెద్దియైన
భర్తచేత నియోగింపఁ బడినదానిఁ, జేయకునికి దోషంబని చెప్పె మనువు.

85 1 పురుషసంగమంబు – పెక్కు ప్రతులు. 2. ది – కొన్ని ప్రతులు. 3 నొప్పి – పెక్కు ప్రతులు.

86 1. జ్ఞాతుల – పెక్కు తాళపత్రప్రతులు. న య.ర 2 భూములం — ఊ. 3. శ్వేతకేతు చేసిన — అ.ఋ ఐ ఒ క ట.ప. భాసం. య. 4. మర్యాద కారణంబున – ఆ.ఊ.ఋ ఐ.ఒ.క గ జ.ట.బ; ధర్మంబున — వ.వి శ ష.

87 1. వివర్జనంబు — అ.ఇ.ఋ ఎ.ఏ.ఐ.ఒ.ఓ.ఔ.క.ఖ.జ ; వివర్జితంబు — ఆ.గ.ట త.డ.బ.య.ర; విసర్జనము – వా. కొన్ని ప్రతులు.

88 1 జనదెద్ది — కొన్ని ప్రతులు. 2. దెట్టిదైన — ఈ ఒ.ఔ క.జ డ.బ.

89 వ. పతి నియోగించిన దానిం జేయని నాఁడు భార్యకుం బాతకంబని యెఱింగి కాదె తొల్లి [1]సౌదాసుండైన కల్మాషపాదుం డను రాజర్షిచేత నియుక్తయై వానిభార్య మదయంతి యనునది వసిష్ఠువలన నశ్మకుండను పుత్త్రుం బడసె నస్మజ్జన్మంబు నిట్టిద మహాముని యయిన కృష్ణద్వైపాయను వలనఁ గురుకుల వృద్ధిపొందె నే ముద్భవిల్లితిమి కావున నీవిన్ని కారణంబులు [2]విచారించి నా నియోగంబు సేయుము.

90 చ. అఱయక ధర్మశాస్త్రముల యందుఁ బురాణములందుఁ జెప్పను
త్పలదళ[1]నేత్ర [2]విందుమ యపత్యము మేలని కావునన్ యశో
నిలయులఁ బుత్త్రులం బడయు నీ కొనరించెద సంగతాంగుళీ
దళ విలసన్మదీయ కరతామరసద్వయ యోజితాంజలిన్.

91 వ. అని పుత్త్రముఖావలోకనలోలత్వంబున దీన[1]వదనుండై దేవిం బ్రార్థించినఁ గుంతియుం బుత్త్రోత్పాదనోన్ముఖ[2]యై కుంతిభోజునింటఁ దన [3]కొండుక నాఁడు [4]దుర్వాసునిచేతం బడసినమంత్రంబు తెలుఁగు పతికెఱింగించి యమ్మంత్రంబున కిది యవసరం బయ్యె [5]నేవేల్పు నారాధింతు నానతిమ్మనిన [6]సంతసిల్లి కుంతీదేవికిం బాండురా జిట్లనియె.

92 క. లలితాంగి [1]యెల్ల లోకంబులు ధర్మువునంద [2]నిలుచుఁ బొలుపుగ ధర్మం
దలఁ[3]పుమయాతఁడ మఱి వేల్పుల లోపలఁ బెద్ద [4]ధర్మమున సత్యమునన్.

89 1 నౌశీనరుండైన — బ దీనికి మూలము కాన్పించదు. 2 భావించి — ఈ.ఉ.ఎ

90 1. నేత్రి — పెక్కు తాళపత్రప్రతులు 2. విందుమునపత్యము — ఆ.ఇ.ఈ. ఉ.ఊ.ఋ ఎ ప.ఒ గ; వింటిమి — ఓ.ట బ

91 1. ముఖుండై — ఆ.ఇ.ఖ.మ.య.ర ల 2 ఖయై - ఆ.ఎ.వా 3 కొండిక — ఆ.ఇ ప చ గ.ర.శ ష; కొండొక - ఈ.ఋ ఐ ఒ.ఔ.క.ఖ జ.ట.డ.త.ద.ప.బ. భాసం. య.వీ. 4 దుర్వాసుం డిచ్చిన - ఊ.ఋ ఐ.ఓ క.గ.జ వ ల, దుర్వాసుచేత — ఉ.ఖ చ డ.ద బ భాసం య.ర.వీ శ ష పెక్కు తాళపత్ర ప్రతులలో దూర్వాసుడు అని కలదు. 5 నేనేవేల్పు — ఈ.ఎ.ఓ.చ ల.వీ శ.ష. 6. సంతోసిల్లి — ఎ.జ ట.య.

92 1 మూడు లోకంబులు — య. 2. నిలిచె - కొన్ని ప్రతులు 3. పుమయాతడ మరి — య; పుముమఱి యాతడె — భాసం.శ.ష వా శ. మొదలైన ప్రతులు ; పుముయాతడు మరి — ఋ.ఒ.వ. 4 ధర్మువున — వా.శ కొన్ని ప్రతులు ; ధర్మమున - భా.కూ పెక్కు ప్రతులు.

93 వ. అని నియోగించినఁ గుంతియుం బతికిఁ బ్రదక్షిణంబుఁ జేసి సమాహిత చిత్తయై మహాముని యిచ్చిన మంత్రంబు [1]విధివంతంబుఁ జేసి ధర్ముని నారాధించిన నా ధర్ముండును యోగమూర్తిధరుండై [2]వచ్చి వరం బిచ్చినం గుంతియుఁ దత్ప్రసాదంబున గర్భంబు తాల్చి [3]సంవత్సరంబు పరిపూర్ణంబైన.

—: కుంతీదేవియందు ధర్మరాజు జననము :—

సం. 1-114-3

94 ఉ. [1]శాత్త్రివ చైత్రతేజమున సర్వదిశల్ వెలుగంగ నైంద్ర న
క్షత్త్రియుతుండు గా శశిప్రకాశ జయోన్నతమైన యష్టమీ
మిత్రముఖ గ్రహప్రతతి మేలుగ నాభిజితోదయంబునం
బుత్త్రుఁడు ధర్మునంశమునఁ బుట్టె నతిస్థిరధర్మమూర్తియై.

95 క. ధరణీసురులాదిగ నుర్వరలోఁ గల సర్వభూతవర్గం బెల్లం
బరమోత్సవ మొందెను గుణ[1]శరణ్యుఁ డగు ధర్మ[2]జన్ము జన్మదినమునన్.

93 1. విధివత్తు — వ; విధిమంతంబు — భా కూ. 2. వచ్చి — కొన్నింటలేదు యభిగమించిన — ఆ.శౌ త.న; మూలము. ధర్మేణసహ సంగమ్య యోగమూర్తి ధరేణసా పి పి.ఎస్. 726 పుట 3 దీనికి మూలము కన్పించదు. కుంతీదేవి ధర్ము నాహ్వానించునప్పటికి గాంధారి యొక సంవత్సరము గర్భవతియై యున్నది సంవత్సర ధృతే గర్భే గాంధార్యా జనమేజయ. ఛం ఆది పుట. 505

94 1. యుధిష్ఠిరుఁడు విభ్రతి సంవత్సర ఫాల్గుణ బహుళ అష్టమియందు జన్మించినట్లు భారత కూలంకష వ్యాఖ్యాకారుఁడు నిరూపించెను; -లింగాల గాడి ప్రమాది సం॥ చైత్ర శుద్ధ పాడ్యమి గనుక, ఆపయిని నూట యెనిమిది యేళ్ళ యెనిమిది దినముల క్రందట యుధిష్ఠిర జననము అతిథికి — అనగా ఫాల్గున బ॥ అష్టమికి — జ్యేష్ఠా నక్షత్రము వచ్చును. జయతిథిస్నీ అవును.
ధర్మరాజు తరువాత సంవత్సరమునకు భీముని పుట్టుక — ఖర సం॥ ర ఫాల్గున శుక్ల త్రయోదశి, మాఘ నక్షత్రము.
దుర్యోధనుఁడు భీమునికన్న మూఁడు యామములు 'చిన్న' చిన్న.
అర్జునుఁడు నందన సం॥ ర ఫాల్గుణ శుక్ల పౌర్ణమాసి.

95 1 శరణుండగు — ఆ బు.శౌ.క.భ.ఎ.వ భాసం. య. 2. రాజు — ఆ.ద. వ.న; తనయు — జ

96 క. శతశృంగనిలయులగు [1]సం, శ్రితవ్రతులు [2]విప్ర[3]వరులు సేసిరి ధర్మ
స్థితి జాతకర్మ మత్యు, న్నతిఁ బాండుప్రథమపుత్రునకు హర్షముతోన్.

97 క. కురుకులవిభుఁడగు ధర్మ, స్థిరమతియగు [1]నితఁడనుచు ధృతిఁ జేసి యుధి
ష్ఠిరుఁ డను నామముఁ దాను, చ్చరించె నాకాశవాణి జనవినుతముగన్.

-: *గాంధారి ఉదరతాడనంబు గావించుకొనుట* :-

సం 1-107-8

98 వ. ఇట్లు పుత్త్రోదయంబునఁ బరమహర్ష [1]సంపూర్ణహృదయుండై పాండురాజు కుంతీ మాద్రీ [2]సహితుండై శతశృంగంబున [3]నుండునంతనట [4]ముందఱ ధృతరాష్ట్రువలనన్ గాంధారి కృష్ణద్వైపాయనువరంబున గర్భంబు దాల్చి యొక్కసంవత్సరంబు నిండినఁ బ్రసూతి గాకున్నం బదరుచు బుత్త్రలాభలాలస [5]యయి యున్న యది యప్పు డయ్యుధిష్ఠిరు జన్మంబు విని [6]మనస్తాపంబున నుదరతాడనంబుఁ జేసి[7]కొనిన గర్భపాతం [8]బగుడును.

99 క. దాని నెఱింగి పరాశర, సూనుఁడు చనుదెంచి సుబలసుతఁ జూచి మనో
హీన వయి గర్భపాతము, గానిట్టులు [1]సేయు టిదియుఁ గర్తవ్యంబే.

100 క. ఇమ్మాంస[1]పేశి నేకశ, తమ్ముదయింతురు సుతులు ముదమ్మున నిది త
థ్యమ్మింక నైన నతి య, త్నమ్మున రక్షింపు దీని నావచనమునన్.

96 1 సంశ్రిత – పెక్కు ప్రతులు; సంశ్రిత ప్రతులును — ఆ.ప.ఇ.ఔ.ఖ.స. 2 సిద్ధవరులు – త.స. 3 వరులు జేసిరి — శ ష. పెక్కు ప్రతులు

97 1. నితడయనుచు – ర.

98 1. పరిపూర్ణ – కొన్ని ప్రతులు; 2 సహితంబుగా నుండునంత నటమున్న – న. 3. నున్న యవసరంబున - భాసం.వా.శ. కొన్ని ప్రతులు 4. మున్న – అ.ఉ. ఊ ఖ.$గ_1$ చ.స.య.ర వి శ.ష 5. యైయుండి – ఔ.త.న 6. మన్యుతాపంబున – ఊ.ఎ డ వా.శ. 7 కొనుడు – ఈ.ఉ ఎ. 8. బగుడును. – అ.ఋ.ఎ.ఐ.ఒ.ఓ. క.ఖ.గ జ.ట.డ.ద.ప.బ.య.ర; బగుటయు — అ.ఇ.ఈ.ఊ.ఔ త.ల; బగుటయునంత – ఆ.ఔ.త.మ.

99 1. సేయుటదియు - ఉ; సేయనదియు - వ; సేయనిదియు – డ.

100 1 రాశి – ప.న. మూలము 'ఇయం మాంసమయీ పేశీ' పి పి.ఎస్. ప్రతిపుట. 727.

101 వ. అని [1]గాంధారిం [2]బదరి తొల్లి వేదంబులు [3]విభాగించిన [4]మహానుభావుం డమ్మాంసపేశి నేకోత్తర శతఖండంబులుగా విభాగించి వీని వేఱువేఱ ఘృతకుండంబులం [5]బెట్టి శీతలజలంబులం దడుపు[6]చు నుండునది యిందు నూర్వురు గొడుకులు నొక్క కూఁతురుం బుట్టుదురని చెప్పి చనినం దద్వచ[7]నప్రకారంబు చేయించి గాంధారీధృతరాష్ట్రులు సంతసిల్లి యున్న నిట శతశృంగంబున.

102 చ. నిరుపమకీర్తి పాండుధరణీపతి వెండియుఁ గుంతిఁ జూచి యం
బురుహదళాక్షి యింక నొకపుత్త్రు నుదారచరిత్రు నుత్తమ
స్థిర జవసత్త్వ నయ్యనిలదేవు దయం [1]జనియింపు పెంపుతోఁ
గురుకుల[2]రక్షకుం డతఁ డగున్ బలవద్భుజవిక్రమోన్నతిన్.

103 వ అని పనిచిన నెప్పటియట్ల కుంతీదేవి వాయుదేవు నారాధించి తత్ప్రసాదంబున గర్భంబు దాల్చి సంవత్సరంబు సంపూర్ణం [1]బగుడును.

104 చ. సుతుఁడు నభస్వదంశమున సుస్థిరుఁడై [1]యుదయిం[2]చినన్ మహా
యతికృత జాతకర్ముఁడగు నాతని కాతత [3]వీర్యవిక్రమో
న్నతునకు భీమసేనుఁ డను నామముఁ దా నొనరించె దివ్యవా
క్సతి శతశృంగశైల [4]నివసన్ముని సంఘము [5]సంతసిల్లఁగన్.

101 1. గాంధారి కలిగి — ఏ.జ.డ.ద.య.ర స. 2. గినిసి — ఆ.మ. 3. విభజించిన — ర. 4. మహాభాగుండ — ఇ ఉ.ఐ.ఒ.ఓ.గ.ట.త ద.ప.మ.య. 5. బెట్టించి — తన. 6. చునుండనందు - మ; చుండునదియందు — కొన్ని ప్రతులు. 7. నానురూపంబు సేయుచు - జౌ

102 1. గలిగింపు — ఆ.ఇ ఖ.చ.వా.శ.ష.శ 2. రక్షుడాతడ యగున్ — ఆ.ఊ.ఎ.ఒ ఖ జ ట డ.ద.న.బ ల స.

103 1 బగుడును — అ.ఇ.ఈ.ఉ.ఋ.ఐ.ఒ.ఓ.క.ఖ.గ జ.ట.య; బగుటయు — ఔ.త

104 1. ప్రభవించినన్ — త. 2. చెసమ్మహా — ఉ.ద.ప. 3. బాహు — అ; కీర్తి — ఆ.ఈ.ఉ.ఎ.గ.చ.ద భాసం.ల.వీ శ ష. 4. విలసన్ముని — వ. 5. సన్నుతింపగన్ — ఊ.

—: దుర్యోధనాదుల జననము :—

సం. 1-107-24

105 క. అనిలజు పుట్టిన [1]దివసము,నన యట దుర్యోధనుండు నరసుత ధృతరా
ష్ట్రునకున్ గాంధారికి న,గ్రనందనుఁ[2]డు ఘనుఁడు పుట్టెఁ గలియంశమునన్.

106 శా. ఆ దుర్యోధనుఁ డుద్భవిల్లుడును గ్రవ్యాదారవంబుల్ శివా
నాదంబుల్ మద ఘూక [1]ఘూంకృతులు నానారాసభ ధ్వానముల్
భూదిక్కంపముగాఁ జెలంగె నిగతాంభోభృన్నభో [2]వీథియం
దాదిత్యద్యుతి మాయఁగాఁ గురిసె నుగ్రాసృఙ్మహావర్షముల్.

107 వ. మఱియు దుర్యోధన జన్మానంతరంబున ధృతరాష్ట్రునకు వైశ్యాపుత్రుం
డయిన యుయుత్సుండు పుట్టెనంత గాంధారికి నొక్కొక్క దివసంబున
నొక్కొక్కరుండుగాఁ గ్రమంబున దుశ్శాసన దుస్సహ దుశ్శల జలసంధ
సమ సహ విందానువింద దుర్ధర్ష సుబాహు దుష్ప్రధర్షణ దుర్మర్షణ
దుర్ముఖ దుష్కర్ణ కర్ణ వివింశతి వికర్ణ శల సత్త్వ సులోచన చిత్రోప
చిత్ర చిత్రాక్ష చారుచిత్ర శరాసన దుర్మద దుర్విగాహ వివిత్సు వికటాన
నోర్ణనాభ సునాభ నందోపనందక చిత్రబాణ చిత్రవర్మ సువర్మ దుర్వి
మోచ నాయోబాహు మహాబాహు చిత్రాంగ చిత్రకుండల భీమవేగ
భీమబల బలాకి బలవర్ధ నోగ్రాయుధ సుషేణ కుండధార మహోదర
చిత్రాయుధ నిషంగి పాశి బృందారక దృఢవర్మ దృఢక్షత్త్ర సోమకీర్త్య
నూదర దృఢసంధ జరాసంధ సద సువాగుగ్రశ్రవ ఉగ్రసేన సేనానీ
దుష్పరాజ యాపరాజిత కుండశాయి విశాలాక్ష దురాధర దుర్జయ

105 1. దివసంబునయట దుర్యోధనుండు పొలుపున ధృతరా — వ, సంబున......... ముదమున — ఊ; సంబున......... పురమున — భాసం (అధోజ్ఞాపిక) 2. డనగను — ఊ.ద.

106 1. ఘూత్కృతులు — పెక్కు ప్రతులు. 2 భూమి — ప వా.

107 ధృతరాష్ట్రుని నూర్గురు కొడుకుల పేర్ల పట్టిక నిచ్చుటలో (1) వావిళ్ల ప్రతి, చిత్ర శాల ప్రతి ననుసరించినది. (2) లండను ప్రతి, పి.పి ఎస్. మూలమును అనుస రించినది. (3) ఆంధ్ర చరిత్ర యందు ప్రసిద్ధమైన దుర్జయనామము, వావిళ్ల ప్రతిలో లేదు. లండను ప్రతిలో నున్నది. దుర్జయనామము పి.పి.ఎస్. ప్రతి (పుట.

దృఢహస్త సుహస్త వాతవేగ సువర్చ ఆదిత్యకేతు బహ్వాశి నాగదత్తా గ్రయాయి కవచి క్రథన కుండి ధనుర్ధరోగ్ర భీమరథ వీరబాహ్వాలోలుపాభయ రౌద్రకర్మ దృఢరథాశ్రయానాధృష్య కుండభేది విరావి ప్రమథ ప్రమాథి దీర్ఘరోమ దీర్ఘబాహు వ్యూఢోరు కనకధ్వజ కుండాశి విరజసు లనంగా నూర్వురు గొడుకులు పుట్టిన.

108 తే. ఆ తనూజుల కందఱ కనుజయై లతాంగి [1]దుశ్శల యనుకూఁతు రమరఁ బుట్టె
నందు దౌహిత్రవంతుల దైన పుణ్యగతియుఁ గాంతు నేనని పొంగె గౌరవుండు.

109 వ. ఇట్లేకోత్తర శతపుత్త్రులం బడసి కృతార్థుండై యున్న ధృతరాష్ట్రుకడకు భీష్మవిదురాది బంధుజనంబులుఁ బురోహిత ప్రముఖ బ్రాహ్మణవరులును వచ్చి యొక్కనాఁడేకాంతంబున నిట్లనిరి.

110 క. మన దుర్యోధను జన్మంబునఁ బెక్కులు దుర్నిమిత్తములు పుట్టె జగజ్జన సంతయ [1]జననుండగు, ననిపలికెద రెఱుక గల మహాత్ములు వానిన్.

111 క. కులమునకు నఖిలలోకంబులకు నపాయంబు సేయు పురుషాధముని మ్మల [1]దూపించి జగంబును, గులమును [2]రక్షించు [3]టుఱదె కువలయనాథా.

738 నం. 59 పేరు) లోను 25 ప్రతుల యందును కలదు. వానిల్ల ప్రతిలో యుయుత్సుని విడిచి దుర్యోధనుని కలుపుకొని 99 పేర్లు అగుచున్నవి 100 వ పేరు క్రింద దుర్జయనామము గ్రహింపఁబడినది.

108 1 దుస్సల — పెక్కు ప్రతులు ; దుశ్శల — మూల భారతము. దుః — దుఃఖమ్ — శం — సుఖాంతే — లాతీతి దుశ్శలా.

110 1. కరుడీతండని — ఔ త.

111 1. వధియించి — ల.స. 2. రక్షింపదగదె — ఋ ; రక్షింపుమయ్యకురుకుల నాథా — ఖ. 3. టరుదె — పెక్కు ప్రతులు.

112 వ. కావున నిప్పుడు దుర్యోధను దూషింతము నీకువేండియుఁ బుత్త్రశతంబు
సంపూర్ణం బయి పెరుఁగు చున్నయది యనిన ధృతరాష్ట్రుండు పుత్త్ర
మోహంబున నప్పలుకు[1]లు విన [2]నొల్లకుండె నంత నట శతశృంగంబునఁ
గుంతీదేవి భీమసేను సుపుత్త్రుం బడసి దశమదివసంబున వేల్పులకు
మ్రొక్కఁ గొడుకు నెత్తికొని దేవగృహంబునకుఁ బోవునెడ నతివిషమ
గహనగిరిగహ్వరంబున నుండి యొక్కపులి వెలువడి యామిషార్థి
యయి పయికి లంఘించిన.

—: *భీముని శరీరదార్ఢ్యము* :—

సం. 1-114-11

113 క. వీరుఁడు పాండుమహీపతి, దారుణ బాణత్రయమునఁ దద్వ్యాఘ్రంబున్
ధారుణిఁ ద్రెళ్ళఁగ నడుమన, భూరిభుజుండేసి కాచెఁ బుత్త్రుం దేవిన్.

114 క. ఉరుశార్దూలభయంబునఁ, బరవశయయి కుంతి యున్న బాలకుడు శిలో
త్కరము పయిఁబడియెఁ [1]దననిష్ఠురతనుహతిఁ జేసి రాలు చూర్ణంబులుగన్.

115 వ. దానిం జూచి పాండురాజు సంభ్రమంబునఁ బఱతెంచి విస్మితుండై కొడుకు
నెత్తికొని కుంతీదేవిం దోడ్కొని [1]వేల్పులకు మ్రొక్కించి మగుడి నిజా
శ్రమంబునకు వచ్చి సుఖం[2]బుండి గాంధారీ ధృతరాష్ట్రులకుఁ బుత్త్ర
శతంబు పుట్టుట విని ఋషులవలన దివ్యమంత్రోపదేశంబుఁ గొని.

—: *ఇంద్రప్రసాదంబునఁ గుంతి కర్జునుఁ డుదయించుట* :—

సం. 1-114-15

116 క. కొడుకుం ద్రిలోకవిజయుం, బడయుదు నని [1]ఘోరమగు తపం బొనరింపం
[2]దొడఁగె సురరాజు [3]నెడలో నిడికొని [4]యేకాగ్రబుద్ధి నేకాంతమునన్.

112 1. లు పెడచెవినిబెట్టి — న ; లు పెడచెవులంబెట్టి — ఖ. 2 నోపకుండె — వా

114 1. దద్భాసురతను......... చూర్ణంబయ్యెన్ — పెక్కు ప్రతులు.

115 1. వేల్పులకు మ్రొక్కించి మగుడి — పెక్కు తాళపత్రప్రతులలో లేదు
2. బుండెనంత - కొన్ని ప్రతులు , బున్నంత — కొన్ని ప్రతులు 3. ఘోరత
పము పాయక సేయఁగ — న.య ; ఘోరతపము పాండుడు సేయన్ — ?

116 1. ఘోరతపము పాయక సేయన్ — న.య; ఘోరతపము పాండుడు సేయన్ — అ.
2 గడగె — పెక్కు తాళపత్రప్రతులు 3. నెదలో — కొన్ని ప్రతులు
4. యేకాంతబుద్ధి నిష్ఠాత్ముండై — గ$_1$.ర.స ; యేకాంత బుద్ధి నిశ్చలమతియై — య.
ఈ పాఠములలో అఖండయతి కలదు.

117 వ. ఇట్లతినిష్ఠ నేక[1]పాదస్థితుం డయి తపంబు సేయుచుఁ గుంతి యొక్క
సంవత్సరంబు వ్రతంబు సేయంబంచి యన్న నప్పాండురాజున కింద్రుండు
ప్రత్యక్షుండై.

118 క. పుత్త్రుఁడు నీకుదయించు న,మిత్త్రక్షయకరుఁడు బంధు[1]మిత్త్రాంబుజ స
న్మిత్త్రుండని వరమిచ్చిన, ధాత్త్రీపతి పొంగి పృథకుఁ దా నిట్లనియెన్

119 క. [1]ధనమున విద్యను సంతతిఁ, దనిసినవా రెందుఁ గలరె ధవళేక్షణ కా
వున నా కింకను [2]బలువురఁ దనయులఁ బడయంగ వలయు ధర్మువు పేర్మిన్.

120 చ. అమరగణంబులోన బరమార్థ[1]ము యింద్రుఁడు పెద్ద సర్వలో
కములకు వల్లభుం డతఁడ కావున నయ్యమరాధిపప్రసా
దమున సుతుఁ సురేంద్రసము ధర్మసమన్వితు నస్మదీయవం
శము వెలుఁగింపఁగాఁ బడయు సర్వజగత్పరిరక్షణక్షమున్.

121 వ. అని నియోగించినఁ గుంతియుఁ [1]దొల్లిటియట్ల దుర్వా[2]సుండిచ్చిన మం
త్రంబున నింద్రు నారాధించినఁ దత్ప్రసాదంబున గుంతికి

122 క. స్థిర [1]పౌరుషుండు లోకో, త్తరుఁ డుత్తరఫల్గు[2]నీ ప్రథమపాదమునన్
సురరాజుసంశమున భా,సుర తేజుఁడు వంశకరుఁడు సుతుఁ డుదయించెన్.

123 వ. అయ్యవసరంబున.

117 1. పాదస్థుండై — అ ఆ.ఇ ఓ.క గ.డ.ద.బ.

118 1. మిత్రాంబుధి - ఊ.క. భా.కూ.

119 1. ధనమునను విద్యసంతతి — య 2 బలువురు — కొన్ని ప్రతులు.

120 1. ము నింద్రుడు — స.శ. పెక్కు ప్రతులు. 2. యెల్ల — ఊ. భాసం ర.

121 1 యెప్పటియట్ల — కొన్ని ప్రతులు. 2. దుర్వాసు నిచ్చిన — వా.శ

122 1 శౌర్యయుతుడు — ర. 2 నిం బ్రథమ — ఖ.య.

124 సీ. [1]విను కార్తవీర్యకంబెను వీరుఁడగు[2]ట నర్జున నామ మీతండ యొసఁగఁ దాల్చె
నీతండ యనిఁ బురుహూతాది సురుల నోడించి ఖాండవము దహించు బలిమి
నీతండ నిఖిలావనీతలేశుల నోర్చి రాజసూయము ధర్మరాజు [3]నునుచు
నీతండ వేల్పులచేత దివ్యాస్త్రముల్ వడసి విరోధుల నోడుచుఁ గడిమి

ఆ. ననుచు నవపయోదనినదగంభీరమై, [4]నెగసె దివ్యవాణి గగనవీథిఁ
గురిసెఁ బుష్పవృష్టి సురదుందుభిధ్వనుల్, సెలఁగె సకల భువన వలయ మద్రువ.

125 వ. మఱియు మరీచ్యాది ప్రజాపతులును ధాత్రాది ద్వాదశాదిత్యులును మృగవ్యాధాది రుద్రులును [1]ధరాది వసువులును భరద్వాజాది మహర్షులును భీమసేనాది గంధర్వులును శేషాది మహానాగ ముఖ్యులును వైనతేయాది ఖచరులును మేనకాద్యప్సరసలును నాశ్వినులును [2]విశ్వేదేవత[3]లును మఱియు స్వర్గంబున నున్న రాజులుం జనుదెంచిన.

126 క. శత శృంగ నగేంద్రము శత, ధృతి సర్గ దినంబ పోలెఁ ద్రిభువన భూత
ప్రతతిఁ బరిపూర్ణ శోభా, ధృతి నింద్ర తనూజు జన్మదినమున నొప్పెన్.

124 1. ఘనకార్త — ల.స ; వినగార్యవీర్య — కొన్ని ప్రతులు. 2. టనునర్జునుండను నామ మమరదాల్చె — య. (ప్రాసయతి నియమము తప్పినది) 3 ననుచు - బు.ఎ.ప.ఐ.చ.ట.డ త.వ.న.ప.ల.స ; నూన్చు పూని ; నునుచు — ద్వికర్మక మని భా.కూ. 4. యెగసె — ర.వ; గగన వాణియెసగె గగనవీధి — చ భాసం. వీ.శ ష.

125 1. ధరాదివసువులును — ట; మూలము ధరోధ్రువశ్చ సోమశ్చ అపశ్చైవా నలోనిలః ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవశ్చావతస్థిరే పి.పి.ఎస్. ప్రతిపుట 746, శ్లోకము 58 ; వరుణాది వసువుల — భాసం. వా.శ. మొదలగు పెక్కు ప్రతులు. కాని వరుణుఁడు ఆదిత్యగణములో కన్పించును. వసువులలో లేఁడు ; వరుణాది దేవతలు — య. 2. విశ్వదేవతలును — పెక్కు ప్రతులు 3. లును మరియు స్వర్గంబున నున్న రాజులుం — అ.ఇ.చ.ఖ.గి. భాసం. మ.ల.వీ.శ ష.స.

127 మాలిని. సరస సుర వధూ లాస్యంబులున్ [1]సిద్ధ విద్యా
ధర పటు పటహా [2]తోద్యంబులుం గిన్నరీ కిం
పురుష లలిత గీతంబుల్ మహా రమ్య మయ్యెన్
వరముని దివిజాశీర్వాద నాదంబు తోడన్.

128 వ. పాండురాజును బరమోత్సవంబునం గుంతివలనఁ బురుషత్రయ సమా[1]నం బయిన పుత్త్రత్రయంబు వడసి [2]భువనత్రయ రాజ్యంబు వడసినంతియ సంతసిల్లి కుమారుల[3]తోడి వినోదంబులం దగిలియున్నంత మాద్రి దన యందుఁ బుత్త్ర[4]జన్మంబు వడయు నుపాయంబు [5]లేమికి దుఃఖించి యాత్మగతంబున.

129 ఉ. కోరిన [1]కోర్కికిం దగఁగఁ గుంతి సుతత్రితయంబుఁ గాంచె గాం
ధారియు నక్కడన్ సుతశతంబు ముదం బొసరంగఁ గాంచె నేఁ
[2]బోరచి [3]యాఁడుఁ బుట్టువునఁ బుట్టి నిరర్థక [1]జీవనైతి సం
సార సుఖావహం బయిన సత్సుత జన్మముఁ గానఁ బోలమిన్.

—: మాద్రికి నకుల సహదేవులు పుట్టుట :—
సం. 1-115-1

130 వ. అని వగచుచు నొక్క నాఁ డేకాంతంబునం బతియొద్ద గద్గద వచనయై తన మనోవాంఛితంబుఁ జెప్పి కుంతీదేవి యనుగ్రహంబుం బడయ [1]నగు నేని కొడుకులం బడయుదు నట్లయిన నాకును నీకును లోకంబులకును

127 1 సిద్ధ — చాల ప్రతులు; హృద్య — వా. కొన్ని ప్రతులు. 2. తోద్యధ్వనుల్ మీరగా గిం — చ.పి.శ.ష, తోద్యధ్వనుల్ గిన్నరీకిం - భాసం

128 1. నుతైన — అ.ప.ట.ద. 2 త్రిభువన — వా.శ. కొన్ని ప్రతులు ; భువనత్రయ — పెక్కు ప్రతులు. 3. తోడియిష్ట వినోదంబుల - జొ.జ.త.న.య 4 లాభంబు — అ.ఇ.ఊ.స.ల. 5 లేమిం జేసి — ఋ.ఓ.జౌ.గ.త.

129 1. కోర్కెకుం — ర. 2. పోరచియాడుపుట్టువున — ఇచ్చట భారతకూలంకష వ్యాఖ్యయట్లునగా, పోరసి యాడుపుట్టువున — నేను సాటువగా ఆడుజన్మమెత్తి — పోరసి అనగా సామ్యము — ఇదంతు మేమహద్దుఃఖమ్ తుల్యతాయామపుత్రతా అనియున్నది. పోరసి అను పాఠము ఏ ప్రతి ఒక్క దాని యందు మాత్రము కానవచ్చినది. 3. యాఁడుపుట్టువు — శ.ష; యాడుపుట్టువు — గి.శక. 4. జీవినైతి — శక. సూని. పెక్కు తాళపత్ర ప్రతులు.

130 1 నేర్తునేని — ఓ.గి$_1$.చ.జ.ట.డ.ద.న. భాసం య.ర.ల.పి.శ.ష; నేర్తేని —

హితంబగుఁ గావున నాకుఁ బుత్త్రోత్పాదనంబు [2]దయసేయం గుంతీదేవికి [3]నానతి యిమ్మనిన మాద్రికిఁ బాండురా జిట్లనియె

131 క. నా వచనమున నపత్యముఁ, గావించును గుంతి నీకుఁ గడు నెయ్యముతో నీవగచిన యీయర్థము, చూవె మనంబునఁ [1]దలంచుచుండుదు నేనున్.

132 వ. అని పలికి యప్పుడ కుంతీదేవిం బిలిచి మద్రరాజపుత్త్రి దయిన మనోవాంఛితంబుఁ జెప్పి సకలలోకకల్యాణ[1]కారు [2]లాశ్వినులు గావున వారి నారాధించి యపత్యంబు పడయు మనిన గొంతియుం బతి వచనానురూపం[3]బుసేసిన మాద్రికి.

133 తే. కవలవారు సూర్యేందు ప్రకాశ తేజు [1]లాశ్వినుల యంశము[2]లఁ బుట్టి రమ[3]రగుణులు
[4]వారలకుఁ బ్రీతి [5]నాకాశవాణి సేసె, నకుల సహదేవు లనియెడు నామయుగము.

ఇ.ఋ.ఐ.ఒ.ఔ.గ.త.బ. 2 దయ — కొన్నింట లేదు. 3. నానతి యిండనిన, నానతిండనిన — అని కొన్ని ప్రతులు

131 1. దలంతుఁ జొలయక — వా.శ సూని; దలంతు నొలవక — ఎ ఐ.ఒ.క. గ1 చ.జ ప.బ.శ.శర.ష; తలంతునొలయక — వీ దలంచుంచుదు నేనున్ — అ.ఆ.ఇ.ఈ.ఉ.ఊ ఏ.ఖ.ఛ.ట డ.త ద.న.మ య.ర.ల ఆసం గణ. రఘు ఈపాఠము నందు అఖండయతి; దలంతు సుంవరి యెపుడుఁ — అక.

132 1 కారణుల — ఆ.ఇ మ; కాముల — ఋ; బాకారులు — భాసం. 2. లశ్వినులు — పెక్కు ప్రతులు. ఇచ్చట భా.కూ. వ్యాఖ్య ఇట్లున్నది. అశ్వినులు అనే శబ్దము ఈ కారాంత స్త్రీలింగరూపముగా నున్నది. గనుక దాని విశేషణము — సకలలోక కల్యాణకారిణులు — అని స్త్రీలింగ రూపముగా నున్నది. అశ్వినులు అను శబ్దము మహద్వాచకమగుటచే సకల కల్యాణకారినులు అను పాఠ మెట్లు సమర్థనీయమో తెలియదు. 3. సేసిమాద్రికి నపత్యంబు వడసిన — వా.శ. కొన్ని ప్రతులు; సేసిన మాద్రికి — చ జ. భాసం. వీ.శ.ష.

133 1. అశ్వినుల — పెక్కు ప్రతులు. 2. న — ఎ.ఏ.ఓ.ఔ.క.ఖ.గ జ.ట.డ ద.ప. 3. లగుణులు — అ.ఆ.ఇ.ఈ.ఎ ఐ.ఒ.ఖ.జ డ త.ద.బ.ర. సూని. 4. వారి కతి ప్రీతి — య (ఈ పాఠమున ప్రీ తేల్చి పలుకవలెను.) 5. నాకాశవాణి శేసె — భా.కూ. కొన్ని తాళపత్ర ప్రతులు. ఈ దిక్కున జి కారము వచ్చుటకు 'ఆత్మాస్మదోర్శ్వి సై సై తే' అను సూత్రమే ఉపలక్షకమని కూలంకషము వివరించెను

134 క. ఊర్జితులు యుధిష్ఠిర భీ,మార్జున నకుల సహదేవు [1]లగ నిట్లు వివే
కార్జితయశు లుదయించిరి, నిర్జరుల వరప్రసాదనిర్మితశక్తిన్.

135 వ. [1]అంత నట.

136 సీ. మృగశాపభయమున జగతీశుఁ డప్పాండుపతి శతశృంగ పర్వతము నందుఁ
బత్నిసమేతుఁడై యత్నంబుతో ఘోరతప మొనరించుచు విపులశక్తి
నమరవరప్రసాదమున ధర్మస్థితిఁ గొడుకుల నేవురఁ బడసె ననియు
విని వసుదేవుండు మనమున [1]హర్షించి యనుజను మఱఁదిని ఘనుఁడు
చూడఁ

తే. దన పురోహితుఁ గశ్యపుండను మహాత్ముఁ [2]జీరి పుత్తెంచె నవ్విప్రు చేత
భాగి
నేయులగు కుమారులకు నమేయ రత్న, భూషణావళు లిచ్చి [3]విశేషలీల.

137 వ. అక్కశ్యపుండును జనుదెంచి పృథామాద్రీసహితుండయి యున్న
యప్పాండురాజుంగని [1]వసుదేవుసందేశంబుఁ జెప్పి యక్కుమారులకు
[2]రత్నభూషణాంబరంబు లిచ్చి క్రమంబునఁ [3]జౌలోపనయనంబు లొనరించి

134 1. లన వినయ వివే — ఆ.ఇ.భాసం.వ.

135 1. అంతనట — ఇ.భాసం.మ. కొన్ని ప్రతులలో అంత లేదు

136 1. హరుషించి — వ; హరిషించి — య. 2. జీరి — ప్రీతిబుత్తెంచె — పెక్కుప్రతులు. 3. యశేషలీల — అ.ఆ.ఎ.ర చీరి యను పాఠము గ్రహించుటచే పద్యమందలి ప్రాసయతి నియమము సడలినది. కాని సుఖాన్వయమున కిదియే తగియున్నది.

137 1. వసుదేవా దేశంబు — ఆ.ఇ.ప ఐ 2. రత్నభూషణాంబరంబులిచ్చి — చాల ప్రతులలో లేదు. వసుదేవుఁడు తన పురోహితుని పాండురాజు కడకు పంపెననుటకు మూలము పి.పి.ఎస్. ప్రతిలో నున్నది. 754–755 పుటలు. నీలకంఠ ప్రతిలో నీయంశము కన్పడలేదు 3 చౌలోపనయనంబులు – ఈ సంద

[4]వేదాధ్యయనంబు సేయించుచున్నంత వసంతసమయం బఖిలజీవలోకా
నందజననం[5]బై యేర్పడం జనుదెంచిన

—: వసంత వర్ణనము :—

సం. 1—116—1

138 లయగ్రాహి.

కమ్మని లతాంతముల[1]కు మ్మొనసి వచ్చు మధుపమ్ముల సుగీతనినదమ్ము
లెసఁ[2]గెం జూ
తమ్ముల లసత్కిసలయమ్ముల [3]సుగంధిముకుళమ్ములను నానుచు [4]ముద
మ్మొనర వాచా
లమ్ములగు కోకిలకులమ్ములరవమ్ము మధురమ్మగుచు [5]విన్చె ననిశమ్ము
సుమనోభా
రమ్ముల నశోకనికరమ్ములును జంపకచయమ్ములును గింశుకవనమ్ము
లును నొప్పెఁ.

139 లయగ్రాహి.

చందనతమాల[1]తరులందునగరుద్రుమములందుఁ గదళీవనములందు లవలీమా
కందతరుషండములయందు [2]ననిమీలదరవిందసరసీ[3]వనములందు వపరాజీ

ర్భుమున భా కూ లో విశేషాంశములు పేర్కొనబడినవి 4 వేదాధ్యయనంబులు — వ భా.కూ. వేదాధ్యయనములు సేయించుచు అనుటచే ధనుర్వేదాధ్యయనమున్ను చేయించి అనుట అని వ్యాఖ్య. సంస్కృతమూలము దీనిని సమర్థించుచున్నది. పి పి ఎస్ ప్రతి పుట 755. 5. బై చనుదెంచుచున్న— అ.ఇ చ.శ.ష; వా బై చను దెంచిన–ఊ గ.ల ; యేర్పడనరుగుదెంచిన—అ.ఖ.మ ; యేర్పడుదెంచిన — ఒ గ్రి శ.

138 1. కున్మొనసి —— అ.ఋ.ఒ ఓ.ఖ. గణ.ప ; కుంమొనసి — సం. కుంమొనసి —— ఇ.ఔ.క ట.జడ ద. 2. గన్—కొన్ని ప్రతులు. 3 సుగంధముల నిమ్ముల ను నానుచు — న ర; సు (స) గంధ (ధి) వకుళమ్ముల— చ.ల.శ ష.స; సుగంధము కుళమ్ములు— పెక్కు ప్రతులు ; సుగంధకుసుమమ్ములను— ఆ.ఇ ఋ.డ ద మ.య. 4. ముదమ్ములర — ర ; మదమ్మొనర — భాసం. 5 వీచె — పెక్కుప్రతులు

22 వ. అయ్యర్జు[1]ను స్తుతివచనంబు లొక్క[2]ట జనసంఘంబు వలన నెగసి వియత్తల విదళ[3]నం బయిన నమ్మహాధ్వని విని [4]యదరిపడి ధృతరాష్ట్రుం డిది యేమి [5]రభసంబని విదురు నడిగిన నాతం డిట్లనియె.

23 క. భూరిభుజుం డర్జునుఁ డతి,శూరుఁడు దన యస్త్రవిద్యఁ జూపఁగ రం[1]గ
ప్రారంభుఁడయిన [2]నతని న,వారితముగఁ బొగడు జనరవం బిది యధిపా.

24 క. అనవుడు ధృతరాష్ట్రుఁడు దన,మనమున [1]సంతోషమంది మానుగ [2]వినుల్
గనిన ఫల[3]మిపుడు గంటిన్, విన[4]గంటినిఁ బాండుసుతులవిద్యాశక్తుల్.

25 క. భూరినిజద్యుతితోడఁ బ్ర,థారణిసంభూతపాండవాగ్నిత్రితయం
బారఁగ నస్మత్కులదురి,తోరుతరారణ్యదాహ మున్నతిఁ జేయున్.

—: అర్జునుండు దన యస్త్రవిద్యాకౌశలంబు సూపుట :—

సం. 1-125-18

26 వ. అని పొగడుచుండ నర్జు[1]నుం డాచార్యు ననుమతంబున నస్త్రలాఘవ [2]వైచిత్ర్య ప్రకాశనపరుండయి యెల్లవారును [3]జూచుచుండ.

22 1. నస్తుతి — అ ఋ.ఎ య. 2. పెట్ట — అ.ఖ.న.ర. 3. నంబై పిఱెంచిన — అ.ఖ న. 4. యుదరిపడి — అ.ఓ.ట.డ.త.బ 5. మహాస్వనంబని — ఆ గ; రవంబని — అ.గ1.డ.ద.ర పీ శ.ష.

23 1. గప్రారంభుడయిన — పెక్కు ప్రతులు. 2. నతనిని వారక వర్ణించు - పెక్కు ప్రతులు ; నతనిని వారకనుతియించు — ర.

24 1. కడుసంతసిల్లి — ఋ.ఖ. 2. శ్రుతులన్ — అపం 3 మునకు నిప్పుడు — వా.శ; మిపుడు గంటిని — భాసం. పీ.శ.ష మున్నగు ప్రతులు; ఫలంబొడగూడెను — అ.గ.మ. 4 గాంచితి — ర ; గల్గెను — ల.పీ.

26 1. నుండును నాచార్యు — కొన్ని ప్రతులు. 2. విచిత్ర — పెక్కు ప్రతులు ; విచిత్ర ప్రకారపరుఁడై — య ; విచిత్రప్రకాశితపరుండై — భా.కూ స. 3. జూడ — పెక్కు ప్రతులు.

27 సీ. ఆగ్నేయశరమున నతిభీకరాగ్నియు [1]వారుణాస్త్రమున దుర్వారజలము
ననిలబాణంబున నధికానిలంబును మేఘాస్త్రమున మహామేఘచయముఁ
బుట్టించు మఱియును భూమిబాణంబున భూప్రవిష్టుండగు భూరిఘోర
శైలబాణంబున శైలరూప[2]ము దాల్చు వీరుఁ డదృశ్యాస్త్రవిద్య పేర్మిఁ

తే. దానదృశ్యదేహుండగుఁ దక్షణంబ, హ్రస్వుఁడగు దీర్ఘుఁడగు సూక్ష్ముఁడగు రయంబు
తోడ రథమధ్యగతుఁడగు [3]ధూర్గతుండు,నగు మహీతలగతుఁడగు [4]నద్భుతముగ.

28 వ. మఱియుం బాఱెడుసింహవ్యాఘ్రవరాహాదిమృగంబులముఖంబులం దొక్కొక్క-
యమ్మేసి నట్లయే[1]నేసి యమ్ము లతిలాఘవంబున నేసియు రజ్జు
సమాలంబితంబయిన గోశృంగంబునం దేకవింశతి శరంబులు వరుసన నాట
నేసియు నిట్లస్త్రవిద్యా[2]వైచిత్ర్యంబు [3]మెఱసి గదాఖడ్గాదివివిధాయుధ
దక్షతం జూపి యర్జునుండు జనుల [4]కాశ్చర్యంబు సేయుచున్నంతఁ గర్ణుం
డును నిజవిద్యాకౌశలంబు మెఱయ సమకట్టి రంగద్వారంబున [5]నిలిచి
భుజాస్ఫాలనంబు సేసిన.

29 మ. జను లెల్లం గడు సంభ్రమింపఁగ నజస్రంబై భుజాస్ఫాలన
ధ్వని శైలప్రకరంబుపైఁ బడు మహాదంభోళిశబ్దం[1]బొకో
యన వీతెంచినఁ బాండవుల్ సనిరి ద్రోణాచార్యు డాయన్ సుయో
ధను వేష్టించిరి తమ్ములందఱును [2]దద్ద్వారంబు వీక్షించుచున్.

27 1. వరుణబాణమున — బొ. 2. మొనర్చు — అ.మ. 3. తురగగతుడు — కొన్ని ప్రతులు, దూరనతుఁడగు — స 4. నశ్రమమున — స; నక్షణంబ — ఐ.వ. 1-6-23. పాఱెడుసింహ — ఇచ్చటి రంగస్థలమునందు పాఱెడుసింహాదులకు ప్రసక్తి యెట్లని సందేహము కలుగుచున్నది. ఆ జంతువులు కృత్రిమములు (లోహమయములు) కావచ్చునను సూచన మూలపాఠమునలభించుచున్నది. భ్రమతశ్చవరాహస్య లౌహస్య ప్రముఖేసమమ్, పంచబాణా నసంసక్తాన్సమ్మమో చైకబాణవత్. లౌహస్య అనుటకు భ్రమరస్య, కామస్య, సింహస్య, అను పాఠములు కూడ కలవు.

28 1. నమ్ములేసి—కొన్ని ప్రతులు. 2. విచిత్రంబులు—కొన్ని ప్రతులు. 3. నెఱపి—మ 4. కాశ్చర్యజననంబు — కొన్ని ప్రతులు. 5. నిలిచి—పెక్కు ప్రతులలో లేదు.

29 1. బొకో — చ.వీ.శ.ష; బయో — వా.శ. కొన్ని ప్రతులు; బకో — కొన్ని ప్రతులు. 2. దద్ద్వానంబు నాలింపుచున్ — ట.

30 వ. అంత.

-: కర్ణుఁడు ప్రవేశించి యర్జును నధిక్షేపించుట :-

సం. 1-126-2

31 శా. సాలప్రాంశు నిజోజ్జ్వలత్కవచు శశ్వత్కుండలోద్భాసితున్
బాలార్కప్రతిమున్ శరాసనధరున్ [1]బద్ధోగ్రనిస్త్రింశు శౌ
ర్యాలంకారు సువర్ణవర్ణు ఘనుఁ గర్ణాఖ్యున్ జగత్కర్ణపూ
ర్ణాలోలద్గుణుఁ జూచి చూపఱు ప్రభూతాశ్చర్యులై [2]రచ్చటన్.

32 వ. కర్ణుండును జనుల [1]నందఱ నదల్చి చొత్తెంచి రంగమధ్యంబున నిలిచి కలయం
జూచి కృపద్రోణాచార్యులకు నమస్కరించి సజలజలధరధ్వానగంభీర[2]వచ
నంబులనర్జును నాక్షేపించి యిట్లనియె.

33 క. [1]నీవ కడునేర్పుకాఁడవు, గావలవదు వీనిఁ గొన్ని గఱచితి [2]మేమున్
నీవిద్యలెల్లఁ [3]జూపుదు, మే[4]వీరుల సూచి మేలు మేలని పొగడన్.

34 క. అనిన [1]నినతనయుపలుకులు, జనులకు విస్మయము సవ్యసాచికిఁ గోపం
బును సిగ్గును మఱి దుర్యో, ధనునకుఁ బ్రీతియును జేసెఁ దత్క్షణమాత్రన్.

35 వ. అంత ద్రోణుచేత ననుజ్ఞాతుండయి కర్ణుం డర్జునుచూపిన యస్త్రవిద్యావిశే
షంబు [1]లెల్ల నక్రమంబునఁ జూపినఁ జూచి దుర్యోధనుండు దానుం దమ్ములును
గర్ణునిం గౌఁగిలించుకొని నాతోబద్ధసఖ్యుండవయి నాకును బాంధవులకును
హితంబుసేసి [2]నారాజ్యభోగంబులను నీవును నుపయోగింపు మనిన నట్ల

31 1 బద్ధాంగుళిత్రాణు — త. 2. రందఱున్ — ఈ.ప.ఐ.ఔ.ఖ.బ. భాసం.

32 1. నందఱ — కొన్ని ప్రతులలో లేదు 2 వచనంబుల — పెక్కు ప్రతులు, రవంబున — ఘా.శ. మున్నగు ప్రతులు.

33 1. నీ వొకడు — గ. గ1.శ.ష; నీ వొకడ - య. 2. నేమున్ - ఖ గ1.చ.ద.మ.శ.ష 3. జూపెద మీ వీరులు చూచి — గ1.చ.ద.శ.ష ; జూపుదుమే వీరలుసూచి — ఒ.ఓ.ఖ. భాసం. ఇచ్చట అఖండయతిగా చూడవలెను. 4. వీరలు — అ.ఒ.ఓ చ.జ. డ.త.ద భాసం.య.ర. భాసం.

34 1. రవి — ఎ.త.బ.

35 1. లన్నియు — పెక్కు ప్రతులు. 2. నన్నుం గురురాజ్యం బేలించి నా యైశ్వ

చేయుదునని [3]కర్ణుం డాతనితోడి యిష్టసఖత్వంబున కొడంబడి యిమ్మూఁగిన రాజలోకంబును నీవునుజూడఁ బార్థుతో ద్వంద్వయుద్ధంబు సేయవలయు ననిన ధార్తరాష్ట్రమధ్యంబుననున్న యక్కర్ణుంజూచి పార్థుం డిట్లనియె.

36 క. [1]పిలువంగఁ బడక సభలకు, బలిమిం జని పలుకు పాపభాగులలోకం
బులకుఁ జన వేఁడి పలికెదు, [2]పలువ యెఱుంగవు పరాత్మ [3]పరిమాణంబుల్.

37 క. అనిన విని పార్థునకు ని,ట్లనియె నినాత్మజుఁడు దుర్బ[1]లాశ్వాసక్షే
పనిబంధమ్ములు వలుకక, ఘన[2]నిశితాస్త్రములఁ బలుకఁ గడఁగుము నాతోన్.

38 క. ఈరంగభూమి యస్త్ర వి,శారదులగు వారికెల్ల సామాన్యముగా
కారయ పీరికిఁ జొరనగు, వీరికిఁ గాదను విచారవిషయము గలదే.

39 వ. అని గర్వించి దుర్యోధనానుమతంబునఁ బార్థు[1]తో ద్వంద్వయుద్ధంబు సేయం
[2]బూని రణసన్నద్ధుఁడయి రవితనయుండు రంగమధ్యంబున నున్నంత నర్జు
నుండును నాచార్యభ్రాతృచోదితుండై యుగాంత [3]కాలానలుండునుం
బోలెఁ బ్రతిఘటించి నిలిచిన.

ర్యంబు — వా. కొన్ని ప్రతులు — మూలము 'అహంచ కురురాష్ట్రం చయథేచ్ఛము పభుజ్యతామ్' పి పి యన్. ప్రతి పుట 850. నా రాజ్యభోగంబులను నీవును నుప యోగింపు — పెక్కు ప్రతులు. 3 కర్ణుండొడంబడి — వా కొన్ని ప్రతులు; కర్ణుం డాతనితోడి యిష్టసఖత్వంబున కొడంబడి — ఆ.వ.గ.

36 1. పిలువంబడకయ — అ య.ర. 2 పలుదెఱుఁగుల నాత్మవినుతి పరిమాణంబుల్ — న స, పలుకులెరుంగవు — ప ఔ బ; పలుకనెఱుఁగవు — గ. 3. ప్రామాణ్యంబుల్ — మ; పరభావంబుల్ — క.

37 1. లాశ్వాసాక్షేప — ఈ ఋ ఎ.ఒ.ఓ.క ఖ ట త.న.భాసం.వీ స; లాశ్వాసక్షేప — భా.కూ. ఇచ్చటమూలము "కింక్షేపైః దుర్బలాశ్వాసైః శరైఃకథయ భారత"; లాయాసక్షేప — వా.శ; లాన్వితసంక్షేప — జ బ; లాస్పద సంక్షేప — ఊ. 2 నిశితశరముల — పెక్కు ప్రతులు.

39 1. తోబోరంబూని — య; తోడంబూనిరణ సన్నద్ధుడయి — కొన్ని ప్రతులు. 2. బోధితుండై — క ఖ జ.ట.త.ద.య. 3. కాలకాలుండు నుంబోలె — కొన్ని ప్రతులు

—: కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము :—

సం. 1—126—23

40 మ. జనితామర్షణుఁ డంతఁ బార్థుపయిఁ బర్జన్యాస్త్ర మక్కర్ణుఁ డే
[1]సె నపారంబయి భూనభోంతరముఁ ద మ్మూత[2]యూధంబు గ
ప్పినఁ దద్ధ్వాంత [3]తిరోహితాపఘనుఁడై భీభత్సుఁ డుండెన్ విరో
చనుఁ డాత్మద్యుతి విస్తరించె సుతుపై సంప్రీతచేతస్కుఁడై.

41 వ. అయ్యవసరంబున దుర్యోధనుం దొట్టి ధృతరాష్ట్రనందను లందఱుఁ గర్ణువలన నుండిరి [1]భీష్మద్రోణకృపపాండవులు పార్థువలన నుండి రంత.

42 క. రవిసుతపార్థులఘోరా,హవమునకును [1]వెఱచుచున్న యది [2]కుంతి తదు
ద్భవఘనతరశరతిమిరౌ,ఘవృతాంగుఁ దనూజుఁ జూడఁ గానక వంతన్.

43 క. ధృతి దఱిఁగి మోహమూర్ఛా,న్వితయైనను సంభ్రమించి విదురుఁడు ప్రత్యా
గత [1]జీవఁ జేసె నప్పుడ, యతిశీతలచందనోదకాసేకమునన్.

44 వ. అంత నర్జునుం డనిలబాణంబున నమ్మేఘపటలంబు పఱవనేసి యాదిత్య [1]సమతేజుండయి [2]యుండెనంత విదురదర్శితులైన యక్కర్ణార్జునులంజూచి కుంతి సంతసిల్లె నపుడు ధర్మవిదుం డఖిలద్వంద్వయుద్ధసమాచారనిపుణుండు కృపాచార్యుం డయ్యిద్దఱనడుమ నిలిచి కర్ణున కిట్లనియె.

40 1. సినఘోరంబయి — ఓ.ఖ.చ.ద.ర పీ.శ.ప స, సెనఘోరంబయి — $గ_1$ స; సిన భూభాగ దిశానభోంతరము — అ.ఇ.ఔ.మ. 2 సంఘంబు — ఖ; తండంబు — త 3 మువాయవాయుశరముం భీభత్సుదేసెన్ విరో — ఏ న, మూలము మేఘచ్ఛాయోపగూఢస్తుత తోఽదృశ్యతపాండవః। సూర్యాతపపరిష్వక్తః కర్ణోపిసమదృశ్యత

41 1 భీష్మకృపద్రోణులు పార్థువలన నుండిరి — ర

42 1 వెఱచియున్నయది — న; వెరచుచుండె నాకుంతి — అ.ఇ. 2 కుంతియుఁద ద్రవిభవఘనశర — గి భాసం పీ.శ.ప.

43 1 జీవితఁ జేసె నపుడ — ర; జీవి — కొన్ని ప్రతులు

44 1. సమానులై యెదురదర్శితు — చ పీ.శ.ప. 2. యుండె నంత — కొన్ని ప్రతులు; యున్న — వా. కొన్ని ప్రతులు.

45 చ. కురుకులజుండు పాండునకుఁ గుంతికిఁ బుత్త్రుఁడు రాజధర్మబం
ధురచరితుండు నీవితనితోడ రణం బొనరించెదే[1]ని వి
స్తరముగ [2]నీదువంశమును దల్లిని దండ్రిని జెప్పు [3]చెప్పినన్
[4]దొరయగు [5]దేని నీకెదిరి దోర్బలశక్తి నితండు సూపె[6]డిఁ.

46 వ. అనిన విని కర్ణుండు దనకులంబును దల్లిదండ్రులను జెప్ప సిగ్గువడి తలవాంచి యున్నంజూచి దుర్యోధనుండు గృపున కిట్లనియె.

47 క. కులముగలవాఁడు శౌర్యము, గలవాఁడును నధికసేనగలవాఁడును భూ
తలమున రాజను నామము, [1]విలసిల్లఁగఁదాల్చు [2]మూఁడువిధముల పేర్మిన్.

48 తే. [1]రాజవరుఁడైన పార్థుతో రాజుగాని, యీతఁడనిసేయఁగాఁ దగఁడేని వీని
నెల్లవారును జూడంగ నీక్షణంబ, రాజుఁ[2]జేసెద నే నంగరాజ్య[3]మిచ్చి.

-: దుర్యోధనుఁడు కర్ణుని నంగరాజ్యమున కభిషిక్తుం జేయుట :-

సం. 1-126-36

49 వ. అని యప్పుడ భీష్మధృతరాష్ట్రులకుం జెప్పి వారి యనుమతంబున మహామహీసురసహస్రంబు[1]నకు గోసహస్రాయుతంబు దానంబు సేసి యంగరాజ్యంబునకు

45 1. సవిస్తర — డ. 2 నీయుదంతమును — అపం 3 పేర్మితో — డ 4. దొరసినయేని నీ కెదురు — ర. 5 నేని — పెక్కు ప్రతులు. 6. డున్ — పెక్కు ప్రతులు.

47 1 వెలయంగా — అ.ఏ.జ బ 2. మూడు (అర్ధబిందువులేని రూపము) $గ_1$

48 1 రాజవరుఁడైన పార్థివరాజుగాని
యీతఁడని సేయఁగాఁదగఁడేనివాని తిగు
2. జేయుదు — ఈ.తి న.ర. 3. ము కు — ల న.

49 1. లకు గోసహస్రంబులిచ్చి యపరిమితధనంబులు దానంబుచేసి — చ.ద.వీ.శ.ప.

పి దర్పుండ[2]య్యెడ[3]మను బ్రాహ్మ[4]ణవచనంబు వడసి కర్ణుం గాంచన పీఠంబున నునిచి యంగరాజ్యమున కభిషిక్తుం జేసినఁ గర్ణుండును మణిమకుట కేయూరహారాదిభూషణభూషితుండై సకలరాజచిహ్నంబుల నొప్పి [5]పరమహర్షంబుతో[6]డం గురుపతికిట్లనియె.

50 క. బృహదబ్ధిమేఖలాఖిల, మహీతలఛత్త్రవరసమత్వమున మహా
మహిమాన్వితుఁగా నన్నును, [1]మహీశుఁగాఁ జేసి తతి సమర్థత వెలయన్.

51 క. దీనికి [1]సదృశముగా మఱి, యేనేమి యొనర్తు నీకు నిష్టంబనినన్
మానుగ నాతోఁ జెలిమి మ,హీనుతముగఁ జేయు మిదియ యిష్టము నాకున్.

52 క. అనిన విని దుర్యోధనున కెంతయు సంతోషంబుగాఁ గర్ణుం డతనితోడి యిష్ట [1]సఖత్వంబున కొడంబడియెనంతఁ గొడుకు రాజ్యాభిషేకోత్సవంబు సూచి హర్షపరవశుండయి సూతుండు రథంబు డిగ్గి కర్ణునొద్దకుం బఱతెంచినఁ గర్ణుండును బితృగౌరవంబున [2]సంభ్ర[3]మించి వానికి వినయవినమితోత్తమాంగుండయిన.

53 తే. కడఁగి సూతుండు పుత్త్రుకుఁ గౌఁగిలించి, కొని తదీయ [1]మూర్ధాఘ్రాణ మొనరఁ జేసి
యంగరాజ్యాభిషేకార్ద్రమైనశిరముఁ,దడిపె వెండియు హర్షాశ్రుతతుల[2]నొప్ప.

54 వ. దానిఁజూచి భీముండు గర్ణుని సూతకులసంభవుంగా నెఱింగి నగుచు నిట్లనియె.

2. య్యెడమను — అ.ఆ ఊ.ఔ.క.గ౹.ట.త య ర 3. మని–భాసం. శ ష — కొన్ని ప్రతులు 4 ణాశీర్వాదంబులు వడసి—చ.ద భాసం.వీ శ.ష. 5. మహా— కొన్ని ప్రతులు. 6. డం — కొన్ని ప్రతులలో లేదు.

50 1. మహీపుంగా — ఆ.ఐ.ట.ద.శ.ష.

51 1. సాదృశ్యముగానేనేమి — గ౹.శ.ష. కొన్ని ప్రతులు.

52 1. సఖిత్వంబున — ష. పెక్కు ప్రతులు 2. సంభావించి — ఔ.గ౹.ద.భాసం.ల.వీ.శ.ష. 3. మించివానికి వినయ — ఆ.ఏ.ఐ.క.ఖ.ట.ప ; మించి వినయ—వా. పెక్కు ప్రతులు.

53 1. మూర్ధ్నిఘ్రాణ — అ.ఆ.ఊ.ఋ.క.ట.ఠ.బ. భా.కూ. ర.స. 2. జేసి — ఔ.ఖ.వా.శ ; నొప్ప—పెక్కు ప్రతులు.

55 క. నీదుకులమునకుఁ దగఁగఁ బ్రతోదము [1]గొని రథము గడపఁ దొడఁగుము నృపధ
ర్మోదయుఁ[2]డగు నర్జునుతోఁ, గాదనక రణంబు సేయఁగా [3]నీకగునే.

56 వ. [1]మఱి యదియునుంగాక.

57 తే. ఉత్తమ[1]క్షత్త్రియప్రవరోప [2]యోగ్య, మైన యంగరాజ్యంబు నీ కర్హమగునె
మంత్రపూతమై గురుయజమానభక్ష్య,మగు పురోడాశమది కుక్క కర్హమగునె.

58 వ. అనినం గర్ణుండు [1]వెల్లనయి యెద్ది[2]యుం జేయునది నేరక దీర్ఘోష్ణనిశ్వాస
వ్యాకు[3]లితవదనుండయి యాకాశంబు[4]వలన నున్న యాదిత్యుం జూచుచు
మిన్నకుండె నంత [5]నంతర్జ్వలితుండయిన యక్కర్ణుం జూచి భ్రాతృపద్మ
వనమధ్యంబున నుండి దుర్యోధనమదాంధగంధసింధురంబు వెలువడి వచ్చి
కడు నలిగి భీమున కిట్లనియె.

59 క. అనిలజ నీకిట్లని ప[1]ల్కను దలపనునగునె లేడికడుపునఁ బులి పు
ట్టునె యిట్టి దివ్యతేజం, బునవాఁ డధమాన్వయమునఁ బుట్టునె చెపుమా.

55 1. తో — ఓ.కసం.బ. 2 డర్జును తోడను — కసం. గు. 3. నేమిటికిన్—క.

56 1. కొన్నిట నీవచనము లేదు.

57 1. క్షత్రకులపురుషోపయోగ్య—క. 2 భోగ్యమైన — ఊ ఒ.డ. భాసం. ల

58 1 వెలువెల్లినయి — భా.కూ 2. యు ననేరక— అ.బ.య ; యుం జేయనేరక—
ఔ. 3. లవదనుండయి—పెక్కుప్రతులు. 4. వల — పెక్కు ప్రతులలో లేదు. 5. నతి
ప్రీడితుండయిన — చ.మ.ల.వీ.శ.ష ; నతి లజ్జితుండైన — ఊ ; నతి విభ్రాంతుం
డైన—వ.

59 1. ల్కను జనునే దలఁప లేడి—అ.ఔ ద. భాసం. మ.వీ.శ.ష.

60 సీ. [1]శూరులజన్మంబు సురలజన్మంబును నేఱులజన్మంబు నెఱుఁగ నగునె
మొగిని దధీచి [2]యెమ్ముననఁ బుట్టదయ్యెనే వాసవాయుధమైన వజ్రమదియు
గాంగేయుఁ డనమఱి కార్తికేయుండన నాగ్నేయుఁడన రౌద్రుఁ డనఁగ శరవ
ణోద్భవుండన గుహుం డుద్భవిల్లఁడె శరస్తంబజన్ముఁడు గాఁడె ధర్మవిదుఁడు

తే. కృపుఁడు ఘటసంభవుఁడుగాఁడె కీర్తిపరుఁడు, వరుఁడు ద్రోణుండు విప్రుల వలనఁ బుట్ట
రె రెనక్షత్రి[3]యుల్ ఘనులవనిఁ గావఁ, గడఁగి మీజన్మములు నిట్ల కావె [4]వినఁగ.

61 వ. [1]వానితోడిదే[2]మి దివ్యలక్షణలక్షితుండును సహజకవచకుండలమండి[3]తుండును గాని [4]ప్రకృతిపురుషుండు గాఁడు తనబాహుబలంబున నీ యంగరాజ్యంబునక కాదు సకలమహీరాజ్యంబునకు నర్హుండగు ననుచున్నయంత నాదిత్యుం డస్తగతుండైన నస్త్రసందర్శనరంగంబు వెలువడి దుర్యోధనుండు గర్ణుం దోడ్కొని కరదీపికాసహస్రం[5]బుతో నిజమందిరంబున కరిగెఁ బాండవులును భీష్మద్రోణవిదురకృపాచార్యులతో నిజనివాసంబుల కరిగిరి.

62 ఆ. కుంతియంత సహజకుండలకవచాభి,రాముఁ గర్ణుఁ జూచి రవిసమానుఁ
బ్రత్యభిజ్ఞ నెఱిఁగి ప్రథమపుత్త్రి స్నేహ, మెఱుకపడ[1]కయుండ [2]నింతియుండె.

63 క. వినుత ధనుర్విద్యావిదు, ఘనుఁ గర్ణు సహాయుఁ బడసి కౌరవవిభుఁడ
ర్జును వలని [1]భయము సెడి లో, మ్మునఁ జేయిడి నిద్రవోయె ముదితాత్ముండై.

60 1. మూలము — శూరాణాంచ నదీనాంచ దుర్విదాః ప్రభవాః కిల. చిత్రశాలాప్రతి 2. యెమ్ముల — కొన్ని ప్రతులు. 3 యుల్ ఘనులవని — గ1.చ.ద. భాసం. పీ.శ.ష ; యప్రభులవని — వా.శ. కొన్ని ప్రతులు. 4. తెలియ — న ; తలప — అ.త.

61 1 దా — కొన్ని ప్రతులు. 2 మి పీడు దివ్య — కొన్ని ప్రతులు. 3. తుండు గాని — పెక్కు ప్రతులు. 4. ప్రాకృత — గి.చ ద. భాసం. శ.ష. 5. బులు వెలుంగ — అ.చ ద.పీ.శ.ష.

62 1. గనీక — ఓ.ల. 2. యింతి — ఓ.క.జ.డ.

63 1. భయము విడి — ఋ.

-: కౌరవ పాండవులు గురుదక్షిణార్థంబు ద్రుపదుం బట్టఁ జనుట :-

సం. 1-127-1

64 వ. అంతఁ బ్రభా[1]తంబగుటయు [2]సమయనియమంబులు దీర్చి యాచార్యుండు శిష్యులనెల్ల [3]రావించి మీరు నాకు గురుదక్షిణ యిండనిన నందఱు బ్రొక్కి యెదురనిలిచి మీకెద్ది యిష్టంబు సెప్పుండనిన విని యవివేకకారణదారుణై[4]శ్వర్యావలిప్తుండైన ద్రుపదు [5]నోడిచి పట్టి తెం డిదియ [6]నాకిష్టంబైన గురుదక్షిణ యని పంచిన.

65 క. వల్లెయని రాజనందను, లెల్లను సమకట్టి రథములెక్కి దిశల్ భే
దిల్లఁగ గర్జిల్లి నిశా,తోల్లసితకృపాణకార్ము[1]కోద్యతకరులై.

66 ఉత్సాహము. పలదీని నెడయుఁ జేయ నీక్షణంబ యేఁగి పాం
చాలుఁ బట్టి తెత్త మధికశౌర్య[1]లీల మెఱయఁగాఁ
బోలు ననుచుఁ బెరిఁగి రాజపుత్త్రు [2]లెల్ల నరిగి పాం
చాలపురము [3]ముట్టికొని రసంఖ్యబలసమేతులై.

67 వ. పాండవులును రథంబు[1]లెక్కి ద్రోణుం బరివేష్టించి పిఱుంద నరిగిరంత నర్జునుం డాచార్యున కిట్లనియె.

64 1 తసమయంబగుటయు — పెక్కు ప్రతులు 2. దత్సమయనియమంబులు— ఔ.గి$_1$. చ.ద. భాసం. వీ.శ.ష ; సమయకృత్యంబులు - వా శ. కొన్ని ప్రతులు, కొన్ని ప్రతులలో నీ మాటలు లేవు. 3. రావించి నాకు — వా. కొన్ని ప్రతులు ; రావించి మీరు నాకు — ఔ.చ ద.వీ.శ.ష. 4 శ్వర్యలతావలిప్తుడు—అ.ఋ.ఐ.ఔ.న ; శ్వర్య గర్వితుండగు — గి చ.ద. భా.సం. వీ.శ.ష ; శ్వర్యబలావలిప్తుడు — ఎ.ఒ.జ.ట ; శ్వర్యమదావలిప్తుఁడు — స. 5. నోడించి — కొన్ని ప్రతులు, 6. నాకిష్టంబైనగురు— ఔ.గి$_1$.గ.చ.ద.వీ.శ ష ; నాకు గురు - వా కొన్ని ప్రతులు

65 1. కోద్యత్కరులై - ఊ.ఐ.జ త ద. భాసం.ల

66 1. శక్తి—కొన్ని ప్రతులు ; రేఖ — ప. 2. లెల్ల నరిగి పాంచాలు — ఆ.ఐ.క.గి$_1$.చ. జ.ట.ద.ప.భాసం. వీ.శ ష ; లరిగి యార్చి పాంచాలు—వా కొన్ని ప్రతులు. 3. చుట్టుకొని — ఎ.ఓ.బ.మ.య.

67 1. లెక్కియాయుధ సన్నద్ధులై—ఈ.ఎ.

68 క. వడిగొని కౌరవు[1]లొండొరుఁ, గడవఁగ [2]మును చనిరి వారిగర్వము హూడం
[3]గడిమిని ద్రుపదాధిపుతోఁ, బొడువఁగఁ దమకలవి యగునె భుజవీర్యమునన్.

69 క. [1]అతగులచే ద్రుప[2]దుఁడనవ, హితుఁడై పట్టువడ నంతహీనుఁడె శౌర్యో
న్నతుఁ డధికధనుర్విద్యా,న్వితుఁడు భవత్సఖుఁడసంగ విన[3]రోకా వానిన్

70 వ. అనుచుఁ బాంచాలపురం బాసన్నంబుగాఁ జనుదెంచు నంతకు [1]ముందఱ చని దుర్యోధన యుయుత్సు దుశ్శాసన వికర్ణ జలసంధాదులైన ధార్తరాష్ట్రు లనేకనృపకుమారసహితులై పాంచాలపురం [2]బవరోధించినఁ బాంచాలపతి [3]యలిగి యపారచతురంగబలసమేతుండై కౌరవులం దాఁకి

71 క. శరనికరసహస్రంబులఁ, బరువడి నందఱను గప్పెఁ బ్రావృడ్ధారా
ధర మురుధారాజలముల, సరసిజములఁ గప్పునట్లు సంరంభమునన్.

72 క. కలయ నసిముసలదండం, బులు గొని కాంపిల్యనగరమున జనులెల్లన్
నలిరేఁగి యార్చి కౌరవ, బలసుభటులఁ బొడిచి రాజి బడలువడంగన్.

73 క. ధృతరాష్ట్ర[1]కుమారకు లవహితులై పాంచాలుమీఁద నేసిరి సాంద్రా
తతబాణప్రకరతిరో, హితమై రవికిరణజాల మేర్పడ కుండన్.

74 క. వారలశరములు నడుమన, వారించుచు నధికలాఘవంబున వారిన్
ఘోరశరవిద్ధ[1]మర్ములఁ, గారణమున సోమకుండు ఘనుఁడై యేసెన్.

68 1. లందఱుగడువఁగ — క.గ1.చ.ల.శ.ష. 2. నేగెదరు — ఐ.క.ట; మునుఁజనిరి—గ1.చ.ద.ల.శ.ష. 2. పొడవు సెడి మరలివత్తురు — ఖ.

69 1. ఇతరులచే — గ.చ.ట.డ.ఠ.య.వి.శ.ష, మతిమంతుడు ద్రుప — అ; అతగుఁడు, హతకశబ్దతద్భవమని భా.కూ. 2 దుఁడు బలహ్యాతుఁడై — ఋ.ఊ.ఎ.ఐ.ఒ.ఓ.క.జ.త.ప.బ.భా.సం.మ. 3. రోవానిన్ — ఐ.డ, రకో — ఎ.జ.త.బ.భా.కూ.

70 1. ముందరఁ జని — గ1.శ.ష. 2 బుపై విడిసిన — ఋ.ఒ.క.గ1.చ.జ.ట.ద.వి.శ.ష. 2. యెఱింగి — గ1.చ.త.ద.బ.వి.శ.ష.

73 1. కుమారకులవహితులై — గ1.చ.ద.శ.ష; కుమారులునవహితులై — వా. పెక్కు ప్రతులు.

74 1. వర్ములఁగా — గ1.శ.ష. కొన్ని ప్రతులు.

75 క. నానావిధమార్గణముల, నానావశార్గముల నేసినం గురువీరుల్
వానిఁజూచి [1]భయంపడి, నానాతనుఁగా మనంబునన్ [2]వగచి రనిన్.

76 వ. ఇట్లు పాంచాలుబాణవృష్టి[1]కి [2]నిలుపోపక కురుకుమారులు కుమార[3]శర నిహతసురారికుమారులుంబోలె [4]వెఱచఱిచి పాండవులయొద్దకుం బఱ తెంచినం జూచి యర్జునుం [5]డాచార్యధర్మజులకు నమస్కరించి [6]మీరలింద యుండుం డే నీక్షణంబ యప్పాంచాలుం బట్టి తెచ్చెదనని విజృంభించి సంరంభంబున భీమసేనుండు [7]దనకు సేనాగ్ర[8]చరుండుగా మాద్రేయులు రథ చక్రరక్షకులుగా ద్రుపదరాజవాహినీసముద్రంబు దఱియం [9]జొచ్చిన.

— భీమార్జునులు ద్రుపదునిసేనను దునుమాడుట :—

సం. అను 1-78-40 పంక్తి

77 క. కరిఘటలఁ దాఁకి భీముఁడు, [1]కరటి[2]కటీకుంభ[3]దంతకర[4]ముఖముల జ ర్జరితములఁ జేసె నిష్ఠుర, తరవజ్రనిపాతపటుగదాఘాతము[5]లన్.

78 ఉ. దారుణమౌ వృకోదరుగదాకులిశాహతి నన్యవాహినీ
వారణసంచయం బఖినవక్షత [1]జారుణధార లొప్ప సం
చారితధాతునిర్ఝరవిశాలశిలోచ్చయసంచయాభమై
వీరరణంబునం బడియె విక్షతవాస్తిపవృక్షపంక్తితోన్.

---

75 1. సహింపక-ఔ.గి.చ.ద ర.శ.ష.స. 2 దలచిరోగిన్-ఐ; దలచిరనిన్-పెక్కుప్రతులు.

76 1. కి వెరచరచి, కి వెరచి—కొన్ని ప్రతులు. 2 నిలువనోపక — అ.క $గి_1$.చ.డ.ద.బ. య.ర.వీ శ ష. 3. శరాసనశరాసారనిహత — $గి_1$ చ.ద.శ ష , శరనిహతికింగాక పారుసురారి—ల.స. 4 వెఱచి — పెక్కు ప్రతులు 5. డాశ్చర్యంబు నాంది నగుచు నాచార్య—ల.స. 6. మీరిందయుండు — కొన్ని ప్రతులు. 7. దనకు — పెక్కింట లేదు. 8 సరుండుగా — ఆ మ. 9 జొత్తెంచిన — ఓ.బ.స.

77 1 కరటీకటికుంభబింబకములెల్లను — న ; కరటి — పెక్కు ప్రతులు ; గరట తటీకుంభ బింబ — వా. 2 కటీ — ఈ.ఊ.ట.డ భాసం. 3. దంత — భాసం. ల ; బింబకములెల్లను — కొన్ని ప్రతులు: 4. ముఖమును — భాసం. ఇతరత్ర కాన్పించదు. 5. నన్ — పెక్కు ప్రతులు.

78 1. జారుణ — ఋ.ఒ.జ.డ.త భాసం. వ.స ; దారుణ — అ.ఈ.గ.య ; శోణిత — వా. కొన్ని ప్రతులు.

79 చ. అనిలజుఁ డుగ్రుఁడై ద్రుపదుహ స్తిఘటావలి నశ్వసంహతిన్
ఘనరథకోటి భగ్నములుగా సమరంబునఁ జేసి పేదదు
ర్మనుజులఁ జంపనేల యని మానుగ గోపుఁడు గోగణంబులన్
గొనకొని రొప్పు[1]నట్టు లధికుం డెగిచెం బృథుదండహస్తుఁడై.

80 స్రగ్ధర. అంతం గౌంతేయుఁ డత్యాయత[1]భుజుఁడు నరుం డగ్గి పాంచాలుదంతి
ధ్వాంతంబున్ వాని వాహో త్తమ[2]తుహినతతిం దద్భటోదారతారా
సంతానంబున్ శరాంశూచ్ఛయవిభవమునన్ శాంతిఁ బొందించి యుద్య
ద్ధ్వాంతారాతిప్రభుండై [3]తనరుచు వెలిఁగెం దద్రణవ్యోమవీథిన్

81 క. ఆతనిఁ జూచి సహింపక, యాతతకార్ముకుఁడు ద్రుపదునసుజుఁడు శౌర్యో
[1]పేతుఁడు సత్యజితుం డను, నాతఁడు [2]ధీరుఁడయి తాఁకె నతిరభసమునన్.

82 క. కడఁగి ద్రుపదానుజుఁడు నెవ్వడిఁ గవ్వడి నేసె నూఱువాఁడి[1]శరములం
గడు నలిగి వాని నన్నియు, నడుమున తునియంగ నేసె నరుఁ డస్త్రములన్.

83 క. వివిధాస్త్రకోవిదుఁడు వా,సవి వాని[1]రథంబుఁ [2]బార్ష్ణి సారథుల మహిం
[3]గువలువడ నేసె నుగ్రా,హవమునకును వాఁడు విముఖుఁడై చెడి పఱవన్.

84 వ. అంత.

79 1. చందమున గుండడిచెం—ఋ, నట్లయధికుండు—ర.

80 1. యశుఁడు – వా శ. కొన్ని ప్రతులు ; భుజుఁడు – వీ.శ.ష కొన్ని ప్రతులు. 3. తనరుచివెలుగన్ – ఐ.వ.స.

81 1. పేతుఁడగుసత్యజిత్తునాతఁడు — అ ఆ ఔ.క.ఖ డ య. 2. భీభత్సుదాకె — అ. ఈ.ఖ.త.ర ల.వీ ; వీరుడయి — కొన్ని ప్రతులు.

82 1. శరంబుల్ — పెక్కు ప్రతులు.

83 1. రథాశ్వములను సారథిని వడిన్ — మ. 2 రథ్యసారథుల మహిన్ — పెక్కు ప్రతులు. 3. తివిరి వడినేయ — స ; భువిగూలనేసె నుగ్రా — కొన్ని ప్రతులు ; గవులు — ఋ ఎ.ట ; కువులువడ — భా కూ. ఏక పదవివక్షచే 'పా' కు 'వా' రాలేదు. అని యిచ్చటి వ్యాఖ్య.

85 క. శరమోక్షణవేగస్థిరం, తరమండలితోరుచాప[1]దండుఁ డకాండో
ద్ధురదండధరు[2]ఁడ పోలెను, హరినందనుఁ దాఁకె ద్రుపదుఁ డత్యుద్ధతుఁడై.

86 మ. పరమాస్త్రైక[1]విశారదుల్ బలయుతుల్ పాంచాలకౌంతేయు లొం
డొరులన్ మార్కొని యేయునప్పుడు దదీయోగ్రాజిరంగంబు దు
స్తరనీరంధ్రనిశాతసాయకతమస్సంఛన్నమైనం బర
స్పరయుద్ధంబులు దక్కి[2]యోధులు [3]నిశాభ్రాంతాత్ములై [4]రచ్చటన్.

-: అర్జునుఁడు ద్రుపదుం బట్టి కట్టి తెచ్చుట :-

సం. 1—128—3

87 వ. అట్టి మహాద్వంద్వయుద్ధంబున విజిగీషుండయి పాంచాలుండు పాండవమధ్యము ధనుర్మధ్యంబు భగ్నంబుగా నొక్కబాణంబున నేసి యార్చిన నలిగి వాసవసుతుం డు[1]ద్యతాసిహస్తుండయి శైలస్థలంబుమీఁదికి లంఘించు కొదమసింగంబునుంబోలె ద్రుపదురథంబుమీఁదికి లంఘించి వానిం బట్టికొనినఁ దత్సైన్యంబు [2]హాహాకారంబు లెసంగ మహార్ణవంబునుంబోలె మ్రోయుచుండె నంత.

88 క. [1]ప్రక్షీణదర్పు ద్రుపదు రథాక్షముతోఁ గట్టితెచ్చి యరునుఁడు క్రియా
దక్షుండయి గురునకు గురుదక్షిణ[2]గా నిచ్చిచేసెఁ దత్సమ్మదమున్.

89 వ. ద్రోణుండును నర్జునుచేసిన పరాక్రమంబునకుఁ బరమ[1]హృష్టహృదయుండై ద్రుపదుం జూచి నగుచు నిట్లనియె.

---

85 1. ధరుఁడునఖండోద్ధుర — ర ; ధరుఁడునకాండోద్ధుర — య ; దండునకాండోదుర— శాసం. పి.శ.ప. 2. డ,ని — అని పాఠములు.

86 1. విధుల్ మహాబలయుతుల్ — న. 2. యోధలు — ఆ.గి.చ.శ.ప ; జోదులు — ర.స. 3. భయభ్రాంతాత్మ—అ ఇ.ట.డ.త.ల.స ; దిశాభ్రాంతాత్మ — పెక్కు ప్రతులు. 4. రందఱున్ — ర త్తరిన్, రెంతయున్ — అని పాఠములు.

87 1. ధృతాసి — కొన్ని ప్రతులు. 2. మహాధ్వనులెసంగ — కొన్ని ప్రతులు ; హాహాధ్వను లెసంగ—వా. కొన్ని ప్రతులు ; హాహాకారంబు—ఐ.గ.

63 1. అక్షీణబలుఁడు ద్రుపదు రథాక్ష — స. 2. దానిచ్చి—కొన్ని ప్రతులు.

89 1. ప్రీత — పెక్కు ప్రతులు.

90 క. వీ రెవ్వరయ్య ద్రుపదమ,హా రాజులె యిట్లు కృపణులయి పట్టువడన్
[1]వీరికి వలసెనె [2]యహహా మ,హా రాజ్యమదాంధకారమది వాసెనొకో.

91 ఆ. ఇంకనైన మమ్ము నెఱుఁగంగ [1]నగునొక్కొ, యనుచు నుల్లసంబులాడి [2]ద్రుపదు
విడిచిపుచ్చె [3]గురుఁడు విప్రుల[4]యలుకయుఁ, దృణహ్యాతాశనంబు దీర్ఘ మగునె.

—: ధృతరాష్ట్రుఁడు యుధిష్ఠిరుని యౌవరాజ్యాభిషిక్తునిం జేయుట :—

సం. 1-79-191

92 వ. ఇట్లు ద్రుపదుండు ద్రోణుచేత విముక్తుండయ్యుఁ గోపపాశబద్ధుండయి యప్పరిభవంబునకుం బ్రతీకారంబు [1]సేయ సమకట్టి బ్రాహ్మణోపాస్తి [2]సేయుచుండె నంత నిట ధృతరాష్ట్రుండు యుధిష్ఠిరు రాజ్యభారధురంధరుంగా నెఱింగి భీష్మ[3]విదురులతో విచారించి యౌవరాజ్యాభిషిక్తుం జేసిన.

93 చ. [1]నలువురు దమ్ములున్ [2]బలిమి నాలుగుదిక్కులు నోర్చి సర్వభూ
తల[3]మున రాజనందనుల దర్పమడంచుచు భూరి వస్తురా
సులు [4]గొని [5]వచ్చి [6]యీఁగొని విశుద్ధయశోనిధి యొప్పె ధర్మజుం
డలఘుఁడు యౌవరాజ్యయుతుఁడయ్యును జెంపున సార్వభౌముఁడై.

90 1. వీరికిని వలసెనె యహహా, యారాజ్య — య 2 యిపుడు — చ ద.వీ శ ష.స.

91 1. తగునొక్కొ — న 2. కడిమి — డ. 3 ద్రుపదు — డ 4. కోపంబు — ఉ.ఎ బొ. ఇచ్చట మూలము "మాభైః ప్రాణభయాద్వీర। క్షమిణోబ్రాహ్మణా వయమ్" ద్రోణుఁడు ద్రుపదుని రాజ్యములోఁ గొంతభాగము నాక్రమించుట నన్నయ విడిచెను. భా.కూ.

92 1. సేయందలంచి — ఐ.బొ గ$_1$.చ.త.ద.వీ.శ.ష. 2. సేయుచు పురంబు సొరనొల్లకయుండె — మ; సేయుచుండె ద్రోణుడు రాజకుమారసహితుండై హస్తిపురంబునకు మగుడి వచ్చెనంత — ఉ. 3 విదురాదులతోడ - అ.ఆ.ఖ.న.ర ల.

93 1. నలుగురు — ఖ గ.డ.బ.ర. 2. దగఁగ — చ.ద.వీ.శ.ష. 3. ముల — ఈ.బొ.య. 4. వడి — ఉ. 5. తెచ్చి — ఉ.వ. 6. యిచ్చిన — ఋ.క.ఖ.డ.ల.వ; నం గొని — ద య.

94 వ. [1]మఱియును.

95 క. [1]బద్ధపరంపర [2]నొప్పె మ, దోద్ధతగజరథతురంగయుద్ధముల గదా
యుద్ధములఁ జూడ నెందుఁ బ్ర, సిద్ధుఁడు మధ్యముఁడ [3]యను విశిష్టస్తవముల్.

96 చ. అనుపమకార్ముకాదివివిధాయుధ[1]విద్యలయందుఁ గోవిదుం
డనఁగ [2]నజయ్యుఁడై పరగు నర్జునుఁ బోలఁగ నన్యులెందు లే
[3]రను జనఘోష [4]ముచ్చరితమయ్యె మరు[5]చ్చలితోచ్చవీచిని
స్వనముఖరాబ్ధివేష్టితవిశాలమహీవలయాంతరంబునన్.

97 క. యము లమితశౌర్యు లరిన్నృప, యము[1]లమలచరిత్రనిరతు లనఁగా నత్యు
త్తమశక్తి నన్నలకు విన,యము మెఱయుచు నుండి రథికులై బహుకళలన్.

—: భారద్వాజుం డర్జునునకు బ్రహ్మశిరోనామకదివ్యబాణం బొసఁగుట :—

సం. అను 1-80-20 పంక్తి

98 వ. ఇట్లు పాండుకుమారు [1]లపారగుణంబుల నెల్లవారికి నారాధ్యులయి [2]పరగు
చున్న నందు ధనుర్విద్య నర్జును దృఢముష్టిలాఘవలక్ష్య[3]వేధిత్వదూరాపాత
జితశ్రమత్వంబులకు నసి[4]గదాశక్తి[5]తోమరాదిప్రహరణప్రవీణతకుం బరమహీ

94 1. కొన్నింట నీవచనము లేదు

95 1 యుద్ధపరంపర — న య. 2. నొప్పి — ఉ ఎ.ఓ.బొ.క జ.ట డ.బ ర. 3. యని వి
శిష్టులు పొగడఁ — ఋ.బొ ట ద.ర ల

96 1. యుద్ధములందు — ఐ. 2. నజేయుడైన — అని వ్రాఁతప్రతులు. 3. డను —
గి$_1$ చ.ద వీ శ ష 4. ముచ్చలితమయ్యె — అ.ఉ.క ఖ.గి$_1$ చ.జ.డ.ద.వీ.శ.ష.
5 చ్చలితాభ్రవీథి — బొ

97 1 లతులచరిత్ర — వ

98 1. లపారగుణంబుల — త ర లలో లేదు 2 పెరుగు — కొన్ని ప్రతులు.
3. భేదిత్వ — ఓ.గ.ర ; వేధ — మ. 4 గదాది వివిధ — గి$_1$.చ.ద.ఖాసం.వీ.
శ.ష. 5. తోమరకుంతాది ప్రహరణ — న ; తోమరాది వివిధప్రహరణ — మ.ల.

పాలపరాజయో[6]త్పాదనపరాక్రమంబునకుఁ దనవలని భక్తిస్నేహంబులకు మెచ్చి భారద్వాజుండు వానికి [7]బ్రహ్మశిరంబను దివ్యబాణంబు [8]సప్రయోగనివర్తనంబుగా నిచ్చి యిట్లనియె.

99 ఉ. దీని నగస్తి నాఁబరగు దివ్యమునీంద్రుఁడు దొల్లి ప్రీతితో
భూసుత [1]యగ్నివేశుఁడను భూరిమునీంద్రున కిచ్చె [2] వారలున్
మానుగ నాకు [3]నిచ్చిరి క్రమంబున నేనును నీకు నిచ్చితిన్
దీనికి నీవ యర్హుఁడవు తేజమునం గడుఁబెద్ద గావునన్.

100 వ. దీని మానవులయందుఁ బ్రయోగింపకుండునది యల్పతేజులయందుఁ బ్రయుక్తంబయి యిది జగంబులఁ గాల్చు [1]నిన్ను బాధించునట్టి మానవులు గలిగిరే[2]ని ప్రయోగించునది వారి[3]నశ్రమంబున సాధించునని దాని మహిమ సెప్పి నీవు నీబంధు[4]సమక్షంబున నాకు గురుదక్షిణ యిమ్మది యెయ్యది యనిన [5]నాయుద్ధంబు సేయునపుడు [6]నాతో నెన్నఁడుఁ బ్రతియుద్ధంబు సేయ[7]కుండు మిదియ నాకు గురుదక్షిణ యనిన నర్జునుండు వల్లెయని యాచార్యునకు నమస్కరించి దాని కొడంబడియె నంత దుర్యోధనుండు యుధిష్ఠిరుయౌవ[8]రాజ్యాభిషేకంబునకు భీమార్జునయముల పరాక్రమం[9]బునకు మనంబున [10]సహింపనోపక కర్ణశకునిదుశ్శాసనులతో మంతనంబుండి యిట్లనియె.

6. త్పాదిత — పెక్కు ప్రతులు 7. బ్రహ్మశిరోనామకంబగు — అ.ఈ.గ.ట.డ.న.బ.య. 8. సంప్రయోగరహస్యనివర్తన పూర్వకంబుగా నుపదేశించి — ల.

99 1. యగ్నిదేశ్యుఁడను— గ$_1$ భాసం ల శ ష 2. నాతడున్— ప 3. నిచ్చెను గ్ర— ప

100 1 మరి నిన్ను - పెక్కు ప్రతులు. 2. నివారి మీఁదఁ - గ$_1$ చ.ద.బ.పి శ ష. 3 నక్షణంబున — ర, నశ్రమంబున సాధింపు సురాసురమానవుల యందు నీ కసాధ్యంబు లేరు కలిగిరేని వారి నీ దివ్యాస్త్ర బశ్రమంబున జయించునని — ఓ.బ.ర. 4 జనసమ — అ ఆ.ఒ.ఖ మ. 5. నేను యుద్ధంబు — గ$_1$.చ.జ.ద. భాసం పి.శ.ష. 6. నాతో నెన్నండు — కొన్ని ప్రతులలో లేదు. 7. కుండు నది యిది — ఆ.ఐ ల. 8. రాజ్యాభిషేకంబును — పెక్కు ప్రతులు. 9. బును — పెక్కు ప్రతులు. 10. సహింపనోపక — పెక్కు ప్రతులు ; సహింపక — వా కొన్ని ప్రతులు.

-: కణికనీతి :-

సం. 1—81—10

101 సీ. ఆయుధవిద్యలయందు [1]జితశ్రములనియును రణశూరులనియు సంత
తోత్సాహులనియు [2]నత్యుద్ధతులనియును భయమందుచుండుదుఁ బాండ
వులకు
దానిపై నిప్పుడు ధర్మజు యువరాజుఁ జేసె రా జే నేమిసేయువాఁడ
నృపనీతి యెయ్యది నిరతంబుగా [3]మీర[4]నా కెఱిఁగింపుఁడు నయముతోడ

ఆ. ననిన వినియుఁ [5]గణికుఁ డనువాఁడు సౌబలు, నాప్తమంత్రి నీతులందుఁ
గరము
కుశలుఁడైనవాఁడు [6]కురుకులవల్లభు, నిష్టమునకుఁ దగఁగ నిట్టులనియె.

102 తరువోజ. ధరణీశుఁ [1]డుద్యతదండుఁడై యుచితదండవిధానంబుఁ దప్పక
ధర్మ
చరితులఁగా మహీజనుల రక్షించి సద్వృత్తుఁ డగు[2]నది సర్వవర్ణములు
వరుసన తమతమవర్ణధర్మముల వర్తిల్లుదురు గడవక దండభీతి
నరిమిత్రవర్జితుఁడై సమ[3]బుద్ధియగు మహీవల్లభు ననుశాసనమున.

101 1. జితశ్రముల్ రణశూరులనియునురయిముతోడ, సంతతోత్సాహులుసత్యసంధులు
నని ......భయ — న 2 నత్యుత్తములనియు — అ. 3. మీరు — పెక్కు ప్రతులు. 4. నా కెఱిగింపు డీ నయముతోడ — ఉ.మ. 5. కిణింకుఁడను వాఁడు — చ శ.ష ; గిణికుఁడు — గ1. "తతః కణింకమానాయ్య ధృతరాష్ట్రో ఽ బ్రవీదిదమ్. మూలము పి.పి.యస్ ప్రతి 904 పుట. కణికం మంత్రిణాం శ్రేష్ఠం ధృతరాష్ట్రో ఽ బ్రవీద్వచః అని చిత్రశాలా ప్రతి, 244 పుట 6. కువలయాధీశ్వరు — ఐ.

102 1. డుద్ధత — కొన్ని ప్రతులు ; డుద్యత దశుడై — న. 2. నేని — కొన్ని ప్రతులు . 3 వృత్తి — ఉ ఊ ఋ ఎ.జ.ల.స ; వర్తి — ఈ.ఒ.

భండార్కరు ప్రతియందు (అధ్యాయములు 128,129) కణికనీతి విడువఁబడినది. 574 పుట లోని జ్ఞాపిక చూడనగును.

నన్నయ (క్రీ.శ. 1050) భారతములో కణికనీతి ప్రశంసలేదని భండార్కరు ప్రతి నుడువుచున్నది క్షేమేంద్రుని భారతమంజరిలోఁ గూడ కణికనీతి లేదని భండా

103 క. గుఱుకొని కార్యాకార్యము, లెఱుఁగక [1]దుశ్చరితుఁడై యహితుఁడగు నేనిన్
మఱవక [2]గురు నైనను జను, లెఱు[3]గఁగ శాసించునది మహీశుఁడు బుద్ధిన్.

104 క. ధీరమతియుతులతోడ ని, చారము సేయునది మును విచారితపూర్వ
[1]ప్రారబ్ధమైన కార్యము, పారముఁ బొందును విఘాతపదదూరంబై.

105 క. జనపాలుఁడు మృదుకర్మం, బున నైనను గ్రూరకర్మమున నైనను నే
ర్పున నుద్ధరించునది [1]ద, న్ననపాయతఁ బొందిచేయునది [2]ధర్మంబుల్.

106 క. అమలినమతి నాత్మచ్ఛి, ద్రము లన్యు లెఱుంగకుండఁ దా నన్యచ్ఛి
ద్రము లిమ్ముగ నెఱుఁగుచు దే, శముఁ గాలము నెఱిఁగి మిత్రసంప
న్నుండై.

107 క. బలహీనులైనచో శ, త్రులఁ [1]జెఱుచుట నీతి యధికదోర్వీర్యసుహృ
ద్బలులైనవారిఁ [2]జెఱుపఁగ నలవియె యక్లేశసాధ్యులగుదురె మీఁదన్.

ర్కరు సంస్థవారు వ్రాయుచున్నారు జావా ప్రతి (క్రీ శ. 1000) లోఁ గూడ ఇది లేదని వారే చెప్పుచున్నారు. మూలభారతము మీఁద రచింపఁబడిన వ్యాఖ్యలలో మిక్కిలి పురాతనమైనదిగా భావింపఁబడు దేవబోధవ్యాఖ్యలో కణిక నీతి వ్యాఖ్యా నింపఁ బడలేదని భండార్కరు ప్రతి తెలుపుచున్నది శాంతిపర్వమునందు శత్రుంజయునకు భరద్వాజునిచే నుపన్యసింపఁబడిన రాజనీతి సారాంశమే కణికనీతి యని వీరిమతము. కాని మేము చూచిన తాళపత్రప్రతులలోను, ముద్రితప్రతుల లోను కణికనీతి కనఁబడుచున్నది. నన్నయ భారతములో నిది ప్రశస్తమనుటకు నాధారమేమో తెలియదు. పర్వానుక్రమణిక, పర్వసంగ్రహ భాగములందు మాత్రము కణికనీతి ప్రశంసలేదు

103 1 దుశ్చిత్తుఁడయి యహితు — వ. 2 సుతు — వ.స 3. గక — అ.ఉ. ఒ ఓ.ఔ క.ఖ.గ.జ.డ త ద వ మూలము నందు దీనికి సరిపడు శ్లోకము కాన్పించదు.

104 1 ప్రారంభమయిన — వీ.శ.ష. పెక్కు ప్రతులు

105 1 దా ననపాయత — ఆ.ఓ.ఖ.గ.త.బ ; దన్ననపాయతఁ బొందఁ జేయునది కర్మంబుల్ — $గ_1$.చ.ద.య.ల వీ శ.ష. 2. కార్యంబుల్ — కొన్ని ప్రతులు.

107 1 జదుపుట — $గ_1$.చ ద.శ.ష.శర ; జరచుట—వ. 2. జదుపఁగ — చ.ద.శ ష.

108 క. అలయక పరాత్మకృత్యం,బు[1]లఁ [2]బతి యెఱుఁగునది దూతముఖముసఁ బరభూ
ములవృత్తాంతము తెలుఁగఁగఁ, బలుమఱుఁ [3]బుచ్చునది వివిధ[4]పాషండ తతిన్.

109 క. నానావిహార శైలో, ద్యానసభాతీర్థ దేవతాగృహమృగయా
స్థానముల కరుగు నెడ మును, మానుగ శోధింపవలయు మానవ[1]పతికిన్.

110 తే. వీరు నమ్మంగఁ దగుదురు వీరు నమ్మఁ,దగరు [1]నాకు నా వలవదు తత్త్వబుద్ధి
నెవ్వరిని విశ్వసింపక [2]యెల్లప్రొద్దు, నాత్మరక్షా [3]పరుండగునది విభుండు.

111 ఉ. [1]ఇమ్మగ నాత్మరక్ష విధియించు[2]విధంబున మంత్రరక్ష య
త్నమ్మునఁ జేయఁగావలయుఁ దత్పరిరక్షణశక్తి నెల్లకా
ర్యమ్ములు సిద్ధిఁబొందుఁ బరమార్థము మంత్రవిభేదమైనఁ గా
ర్యమ్ములు నిర్వహింపఁగ బృహస్పతికైనను నేరఁబోలునే.

112 క. పలుమఱు శపథంబులు నం, [1]జలియును నభివాదనమును [2]సామప్రియభా
షలు మిథ్యా[3]వినయంబులుఁ, గలయవి దుష్టస్వభావకాపురుషులకున్.

108 1 లు — చాల ప్రతులు. 2 మతినెరుగునది — మదినెరుగునది — యని పాఠములు 3. బంచునది — కొన్ని ప్రతులు. 4. బహురూపకులక — మ

109 1. తతికిన్ — వా. కొన్నిప్రతులు ; పతికిన్ — పెక్కుప్రతులు

110 ఈపద్యము డ ప్రతిలో లేదు. 1. నాగను వలవదు — గ$_1$ చ.వీ శ.ష ; నాకన వలవదు — కొన్ని ప్రతులు. 2. నెల్ల — కొన్ని తాళపత్రప్రతులు. 3. రతుండగునది — ఆ.గ.

111 ఈ పద్యము క ప్రతిలో లేదు. 1. ఇమ్మల — ఖ గ.త బ ల 2. తెరంగున — న బ.

112 ఈ పద్యము క ప్రతిలో లేదు 1. జలులును — గ$_1$ చ ద.వీ.శ.ష. 2. సాధుప్రియ — ఋ.ఓ.య ; సానుప్రియ — ఏ.వా ; సామప్రియ — పెక్కు ప్రతులు. 3. వచనంబులు — ఔ.చ.జ.ద శ ష.

113 క. తన కిమ్మగునంతకు దుర్జనుఁ డిష్టుఁడపోలె నుండి సర్వ[1]మపోలెం
దన కిమ్మగుడును గఱచును, ఘనదారుణకర్మ గరళ[2]ఘన[3]దంష్ట్రిములన్.

114 క. కడునలుకయుఁ గూర్మియు నేర్పడ నెఱిఁగించుగది వాని ఫలకాలమునన్
పిడుగురు గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు నెఱుక [1]పడియెడు భంగిన్.

115 క. తఱి యగునంతకు రిపుఁదన, యఱ[1]కటఁ బెట్టికొని [2]యుండునది దఱి యగుడుం
జెఱుచునది ఱాతిమీఁదను, వఱలఁగ [3]మృద్ఘటము నెత్తి వైచిన భంగిన్.

116 క. [1]తన కపకారము మునుజే, సిన జనుఁ డల్పుఁడని నమ్మి చేకొని యుండం
జన దొకయించుకము ల్లయి,[2]నను బాదతలమున నున్న [3]నడవఁగ [4]నగునే.

117 క. బాలుఁడని [1]తలఁచి రిపుతో, నేలిదమునఁ గలసి యునికి [2]యిదికార్యమె యు
తీక్ష్ణానలకణ మించుక, చాలదె కాల్పంగ నుగ్రశైలాటవులన్

113 ఈ పద్యము క ద ప్రతులలో లేదు 1 ముఃరణిన్ – ఒ.జ ర. 2. ఖర — కొన్ని ప్రతులు. 3. దంష్ట్రములన్ – పెక్కు తాళపత్ర ప్రతులు; దంష్ట్రలచేన్– వా మున్నగు ప్రతులు

114 ఈ పద్యము క.య. ప్రతులలో లేదు 1 పఱచెడి భంగిన్ – మ ల.

115 ఈ పద్యము ఈ క.గ్రీ$_1$ చ ద.ప శ ప. ప్రతులలో లేదు 1. కడఁ బెట్టికొని- భాసం వా శ; కటబెట్టి – పెక్కు ప్రతులు. 2. నిల్చునది – వ 3. మృద్భాండమెత్తి- ఋ ఒ.జ.త

116 ఈ పద్యము క ప్రతిలో లేదు 1. మును దన కపకారము చేసిన — ఆ ఎ.ల;
తన కపకారము చేసిన
జనుఁ డల్పుం డనుచు నమ్మి జడమతియై చే
కొనఁ జన దించుక మ్మల్లయి
నను బద్దతు లందు నున్న నడువఁగ నగునే — ఓ.గ్రీ$_1$.చ.ప.వీ.శ.ష 2. నను బాద తలమున నున్న నడువఁగ నగునే — భాసం.శ. 3 నలవియె నడువన్ — న. (అఖండయతి) 4. లావే – ఈ; వశమే – ఖ.

117 ఈపద్యము క ద ప్రతులలో లేదు 1. తలచి—పెక్కు ప్రతులు; నమ్మి—వా.శ కొన్నిప్రతులు 2 యిది కార్యమెయు–పెక్కు ప్రతులు; యెంతయువలదు–వా.

118 క. మొనసి యపకారిఁ గడ నిడి, కొని యుండెడు[1]కుమతి దీర్ఘకుజశాఖాగ్రం
బున నుండి నిద్రవోయెడు, మనుజునకు [2]సమానమగుఁ బ్రమత్తత్వమునన్.

119 చ. తడయక సామభేదముల దానముఁ బన్ దయతోడ [1]నమ్మఁగా
నొడివియు సత్యమిచ్చియు జనున్ జననాథకృతాప[2]కారులం
గడఁగి వధింపఁగా [3]గనుట [4]కావ్యమతం బిది గాన [5]యెట్టులుం
గడుకొని శత్రులం దెఱుపఁ గాంచుట కార్యము రాజనీతి[6]మైన్.

120 వ. కావున సర్వప్రకారంబుల [1]నపకారకారణు లయినవారిం బరుల నయిన బాంధవుల నయిన నుపేక్షింపక యాత్మరక్షాపరుండవయి దూరంబు సేసి దూషించునది యనినఁ గణికుమతంబు విని దుర్యోధనుం[2]డు చింతాపరుండై యొక్కనాఁడు ధృతరాష్ట్రు[3]న కేకాంతంబున నిట్లనియె.

-: దుర్యోధనుఁడు దండ్రితోఁ దనమనోదుఃఖంబు దెలుపుట :-

సం. 1-129-10

121 తే. వీరులని పాండుసుతులకు వెఱతు నేను, వెఱచుటకుఁ [1]దోడుగా నిప్డు విభుఁడ వీవు
పాండవజ్యేష్ఠునకుఁ బ్రీతిఁ బరమయాౌవ, రాజ్య మిచ్చితి కురువృద్ధరాజులొద్ద.

118 ఈ పద్యము క ప్రతిలో లేదు. ఉ ప్రతిలో 'బాలుఁడని తలఁచి' అను పద్యము 'మొనసి యుపకారియు' యను పద్యము తరువాత నున్నది 1. నృపతి-ఇ.ఏ.వా; కుమతి - శ.ప. పెక్కు ప్రతులు 2 సమానమగు - పెక్కు ప్రతులు ; సమానుఁడగు - ఏ.ఐ ప.వా శ

119 ఈ పద్యము, క ప్రతిలో లేదు. 1. నిమ్మగా-ఔ.గి ద.ప.బ.శ.ష. 2. రాధులన్-ఐ.గి[1] చ.ద.వీ శ.ష. 3 గనుట-ఊ ఐ ఓ.ట.బ.స ; నగుట—ఔ స ; ఇనుట—బు స,ననుట-వా శ. కొన్ని ప్రతులు 4 కావ్యమతంబిది-భాసం ; కార్యమతంబిది - పెక్కు ప్రతులు ; కావ్యమతంబిది — వా.శ.శ.ష.భా.కూ. కొన్ని ప్రతులు. 5. యెట్టునున్, యిప్పుడున్ — అని పాఠములు 6. కిన్ - కొన్ని ప్రతులు

120 ఈ వచనము క ప్రతిలో లేదు 1. నపకారులయిన — పెక్కు ప్రతులు. 2. డు చింతాపరుండై, డు చింతాక్రాంతుండై — పెక్కు ప్రతులు ; డొందంబడి చింతా - వా. 3. నకే కాంతంబున నిట్లనియె-ఊ.ఐ ; నికడకుం జనియిట్లనియె-ఈ.ఊ.ఎ.ట.డ; న కిట్లనియె — వా. కొన్ని ప్రతులు.

121 1 దగగనిప్డు - పెక్కు ప్రతులు.

122 వ. [1]దానఁజేసి [2]పౌరజానపదబ్రాహ్మణప్రధానవరులు ధర్మజున కనురక్తులయి యిమ్మను భీష్ముని నాదరింపక ప్రజ్ఞాచక్షుండు [3]రాజ్యరక్షణంబు సేయ సమర్థుండుగాఁడు భీష్ముండు సమర్థుండయ్యును ముందఱ రాజ్య[4]భారనివర్తనంబునందుఁ గృత[5]ప్రతిజ్ఞుండయ్యెం గావునఁ బాండవజ్యేష్ఠుండైన యుధిష్ఠిరునకు రాజ్యాభిషేకంబు సేయుద మతండు [6]తరుణుం డయ్యును గుణవృద్ధుండు ధర్మశీలుం[7]డు పరాక్రమవంతు[8]లైన తమ్ములుగలవాఁడు రాజ్యప్రతిష్ఠితుం[9]డయ్యెనేని వృద్ధుల సమాత్యుల బంధుమిత్త్రులను దొల్లింటికంటె మిక్కిలిగాఁ బూజార్హుల నెల్లం బూజించుఁ బితామహుండైన భీష్ముని సపుత్త్రకుండైన ధృతరాష్ట్రుని నతిభక్తి నభీష్టభోగానుభవపరులంగా సుఖంబున నునుచు దీనికి విదురుండును నొడంబడునని యెప్పుడుఁ దమలో విచారింతు[10]రని వింటిఁ గర్ణశూలాయమానంబులైన మూర్ఖ[11]ప్రకృతుల పలుకులు వినవోపఁ బాండవుల నిష్పరంబు[12]వలనఁ జాయు నట్లుగాఁ జేయ[13]వలయు నేమిసేయుదుననినఁ గొడుకునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

123 చ. జనప[1]తియైనవానికిఁ బ్రచండ[2]మహోతుములాహవాంతరం
బున మృతిఁ [3]బొంది యుండె నతి [4]పుత్త్రులపైఁ దనరాజ్యభార మె
ల్లను నియమించి [5]యోఁగి గిరులం దపమొప్పఁగఁ [6]జేసి యుండెఁ గా
కనిమిషలోకభోగసుఖ మందఁగఁ బోలునె శాశ్వతంబుగన్.

---

122 1. దానంజేసి —, కొన్ని ప్రతులు 2. పౌరజనబ్రాహ్మణ — పెక్కు ప్రతులు. 3. రాజ్యరక్షణంబు — పెక్కు ప్రతులు ; రాజ్యంబు — వా. కొన్ని ప్రతులు. 4 'భార' పెక్కు ప్రతులలో లేదు. 5. నిశ్చయుడయ్యె — ప ద 6 తరుణ వయస్కుండయ్యును — అ జ.ల. 7 డు నదిగాక పరాక్ర — బొ.క.గి$_{1}$ చ.ద. భాసం శ.ష 8. లై విధేయులైన – కొన్ని ప్రతులు. 9. డయ్యెనేని – కొన్ని ప్రతులు ; డయి వృద్ధుల — వా. కొన్ని ప్రతులు. 10. రు దీని నింతె–వా కొన్ని ప్రతులు 11. జనుల వచనంబులు — పెక్కు ప్రతులు. 12. వలన – కొన్నిట లేదు. 13. వలయు ననిన – కొన్ని ప్రతులు.

123 1. తులైనవారికి — బొ ర. 2. మహోగతులాహ — గి$_{1}$.చ.ద.శ.ష; మహాత్మున (ల) కాహవ — బ.భాసం.య.ర.వీ ; మహాత్మతనాహవ — స. 3. బొందు టొండె – భ.గి$_{1}$.చ.ద న.శ.ష. 4. పుత్త్రపయిన్ – పుత్త్రునిపయి – కొన్ని ప్రతులు. 5. యేగి – (అర సున్న లేని రూపము) గి.శ.ష. 6. చేయుటొండె– గి$_{1}$.చ.డ.శ.ష

124 వ. [1]రాజయ్యెడువాఁడు దనరాజ్యభారంబు దాన చూచి యరయవలయు నేను షడంగసహితంబుగా వేదాధ్యయనంబు[2]సేసియు నర్థశాస్త్రంబు నందుఁ గృతనిశ్చయుండ నయి బలంబు గలిగియు నంగవైకల్యంబునం బర చక్రంబులకుం బ్రతివ్యూహంబులు రచియింపనేరమింజేసి రాజ్యంబు నకుఁ [3]దగకున్న.

125 ఉ. లోకనుతుండు పాండుఁ డమలుండు మహాగుణరత్నపూర్ణర
త్నాకరుఁ డత్యుదారమ[1]తి నంధుఁడనైనను నన్ను రాజుఁగాఁ
జేకొని [2]నాకు భక్తిఁ బని సేయుచు సర్వజగజ్జిగీషుఁడై
యీ కురువంశరాజ్య[3]భర మింతయుఁ దాల్చెఁ బరాక్రమంబునన్.

126 క. పరచక్రపతులచే భీ, కరుఁడై ధనరాసు[1] లదిమి [2]కప్పము గొని చె
చ్చెరఁ దెచ్చి యిచ్చి నన్నును, భరతకులశ్రేషుఁ[3]డుని చె బహు[4]యజ్ఞములన్.

127 వ. మఱియు వాని[1]కంటె గుణంబుల మిక్కిలి యయి జనంబులకు ననురక్తులై పరగుచున్న పాండు[2]రాజుకుమారుల నెవ్విధంబునఁ బాపనేర్తునని దుఃఖం చి[3]న ధృతరాష్ట్రునకు దుర్యోధనుం డిట్లనియె.

124 1 రాజైనవాడు — కొన్ని ప్రతులు 2. సేసి శాస్త్రంబులందు— చ.ద.భా సం పీ.శ ష 3 దగకయున్న — కొన్ని ప్రతులు.

125 1. తి యంధుఁడ - ఖ.గి$_1$ చ.వీ.శ.ష. 2. భక్తితోడ బని - ఔ.చ.ద.శ.ష ; భక్తి యుక్తి—మ.ల 3 భరమెంతయు - గి$_1$.చ ద వీ.శ.ష.

126 1 తెల్లగప్పము — య 2. కప్పంబులు చెచ్చెర - గి$_1$.చ.ద.ల.శ.ష. 3. డనిచె బహు — గి$_1$.జ శ.స ; దూన్చె - సూ. 4. యజ్ఞములన్ — ఐ ఔ క.చ.ద.మ. వి.శ.ష ; యజ్ఞంబుల్ — వా. కొన్ని ప్రతులు

127 1. కంటెను — అ ఋ.ఒ.క గ.ట.జ.త.ల. 2. రాజు — కొన్ని ప్రతులలో లేదు. 3. పలికి - చ ద.వీ శ.ష

128 సీ. పైతృకంబగు నిక్కి పాండుభూపతి [1]మున్ను తాల్చుటఁ జేసి తత్తనయుఁ డైన
ధర్మజుఁ డిప్పుడు [2]దాల్చిన నాతనితనయుండు మఱి [3]దానిఁ దాల్చు మీఁద
[4]నిప్పాటఁ బాండువంశేశు[5]ల [6]వసుమతీ రాజ్యార్హు లగుదురు రాజ్యమునకుఁ
బరువడి [7]మే మింతఁ బాసిన మాపుత్త్రపౌత్త్రవర్గం[8]బునుఁ బాయు [9]నింక

ఆ. నొరులఁ గొలిచి [10]కుడువ[11]నోప మేమట్లుగా, కుండ మమ్ముఁ జేయ నోపుదేని
పాండురాజు[12]తొంటిభక్తియు నప్పాండు, తనయులందు దయయుఁ
దలఁపకుండు.

-: దుర్యోధనుఁడు పాండవులను వారణావతంబునకుఁ
బంపుమని తండ్రితోఁ జెప్పుట :-

సం. 1-130-8

129 వ. ఈ రాజ్యంబు మొదలింటంగోలె [1]భవదీయం బయినది ప్రకృతిజనులు వశ్యులు గాకు[2]న్నను గ్రమాగతంబయి మాకు నప్రయత్నలభ్యం బగుఁ [3]దొల్లి పాండురాజు రాజై గుణంబులం బ్రజానురాగంబు వడయుటం జేసి యెల్లవారును ధర్మరాజురాజ్యంబ వలతురు దాని నెఱింగియకాదె యేను [4]నిత్యదానసమ్మానంబులం బ్రకృతిజనంబులకు సంతోషంబు సేయుచునుండుదు నిందుల దుష్టజనులపక్ష[5]పాతవచనంబు లుడుగు[6]నంతకు నుపాయంబునఁ గొంతిని బాండవులను దదీయభృత్యామాత్యవర్గంబుతో వారణావతంబునకుం బుత్తము మనకు రాజ్యంబు సుప్రతి[7]ష్ఠితంబైన మఱి వారలిందులకు [8]వత్తు రనిన దుర్యోధనునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

128 1. మున్న-చ.వీ శ ష. 2. దాల్చుట - ఓ 3. దాను దాల్చు — య 4. నిప్పాండవులును వంశేశులై-మ. 5. లు — కొన్ని ప్రతులు. 6 రాజ్యార్హులగుదురు వసుమతీ రాజ్యమునకు — గ$_1$ చ ద.శ.ష. (ఈ పాఠమునందు అఖండయతి తోడి 'రల' యతి.) 7 నేమింత — కొన్ని ప్రతులు. 8 బెల్ల-ఉ.చ.ద.వీ.శ ష. 9. నంత - ర. 10 తిరుగ - ఔ. 11. నోపము నట్లుగాకుండ — కొన్నిప్రతులు. 12. తోడి - ట.డ.న య.

129 1. భవదధీనంబైన (య) ది — ల; భవదీయులైన ప్రకృతి — అ.ఋ గ$_1$.చ. ద.వీ.శ.ష. 2. న్ననుగ్రమక్రమాగతంబయి—అ.చ.ద.వీ శ.ష 3. దొల్లియు — కొన్ని ప్రతులు 4. నిత్యదాన --- కొన్నిటలేదు 5 పాతంబులుడుగు— ఐ య.ర ; పాతం బడంగు నంతకు—న 6 నట్లుగా—చ.జ.ద.వీ.శ.ష. 7. ష్ఠంబైన - ఒ.ప. 8. వత్తురుగాకయని—ఒ.త.

130 తరువోజ. [1]ఏ నెల్లప్రొద్దు నా[2]యెడలోనఁ దలఁతు నీయభిప్రాయంబ యిది దారుణంబు
గాన [3]వాకునకుఁ జుల్కన తేర నోపఁ గడఁగి పాండవుల నేకత [4]మెట్టులనుప
[5]గా నగు మఱి దీని గాంగేయవిదురకలశజాశ్వత్థామగౌతముల్ బుద్ధి
గా నొడంబడుదు[6]రె కాదయ్య యనినఁ గౌరవజ్యేష్ఠుండు [7]ఘనుఁ డిట్టు లనియె.

131 వ. భవ[1]దనుజ్ఞాగౌరవంబున గాంగేయాదులు దీనికి నొడంబడుదురు వారు కౌరవులకెల్ల సములై యుండియు నావారల యెట్లనిన నశ్వత్థామ నాకిష్టుండగు[2]ట [3]నన్నుఁ బాయకుండు పుత్త్రస్నేహంబున ద్రోణుండు[4]ను భారద్వాజుని భాగినేయునిం బాయ నేరమింజేసి కృపాచార్యుండును నాయొద్దన యుండురు మఱి భీష్ముండు మధ్యస్థుం డగుటఁ బాండవులం బరిగ్రహింపఁడు విదురుండు పాండవపక్షపాతియయ్యును నొక్కరుండు నా కహితంబు సేయ నోపండు గావున నిక్కార్యంబున దోషంబు లేదు [5]వినిద్రకరణం బయిన నా హృదయశల్యంబు [6]బాచి [7]నన్నుద్ధరింపుమని ధృతరాష్ట్రు నెట్టకేలకు నొడంబఱిచి దుర్యోధనుం డప్పుడు

132 క. వలనుగల మంత్రివరులం, బిలిచి పృథానందనులకుఁ బ్రియముగ మీరి
మ్ముల వారణావతంబును, వెలయఁగఁ బొగడుండు వారు [1]విని [2]తగుల నెడన్.

130 1. ఏను నిక్కార్యంబ (బు) హృదయంబులోన నెప్పుడు జింతింతు నిది దారుణంబు — ఒ.జ.త 2. యెద — శ.ష. మొదలైన ప్రతులు; యెడదలో దలఁతు — ల 3. వాక్కునకు — కొన్ని ప్రతులు. 4. మేను బంప — చ.ద.పీ.శ.ష; మేను బనుప - గి. 5. గానేర — అ.ఈ ఉ ఊ.ఋ ఐ.గ.చ ద ల.వీ.శ.ష 6. రేకతమయ్యె — ఆ.స. 7. కడక నిట్లనియె—అ.

131 1 దాజ్ఞాగౌర — అ ఋ.ఖ చ.ట.ద.బ.భాసం పీ శ ష 2. టంజేసి — పెక్కు ప్రతులు. 3. నన్నుబాయకుండు — పెక్కు ప్రతులలో లేదు 4. నన్నువిడువండు- పెక్కు ప్రతులు 5. వినిద్రాకారణంబయిన — అ.ఋ.ఎ ఔ గి₁.చ.త.ద.బ.శ.ష; వినిద్రాకరణంబైన — కొన్ని ప్రతులు. 6. వాపి - ఈ ఉ.గ. 7. నన్నుద్ధరింపుమని ధృతరాష్ట్రునెట్టకేలకు — పెక్కు ప్రతులు, నన్నుద్ధరింపవలతేని యిక్కార్యంబున కొడంబడుదుమని ధృతరాష్ట్రునెట్టకేలకు - వా.

132 1 విస్మయమొందన్ — న. 2 తగులనెడన్ — అ.చ.త.ద.భాసం.పీ.శ ష.

133 వ. అని పంచిన [1]వారును వారణావతంబు ననవరతసురభికుసుమఫలాభార నమ్రశాఖావిశాల తరువన[2]రేఖాలంకృతం బనియును వనజలకేళీకందు[3]క మృగయాది వివిధవిహారహారిప్రదేశాభిశోభితం బనియును నవసుధాధౌత సౌధ[4]సుధాకరనికరప్రభాపటల ప్రధ్వంసితాసిత పక్షదోషం బనియును నిరస్తదోషానుషంగ మంగళమహారత్నరాజివిరాజిత విపులవిపణివీథీ [5]విహాసితాలకావిలాసం బని[6]యును మనోరమానేకసుఖానుభోగభోగిమహాభాగ జనసమృద్ధం బనియును [7]బుణ్యనదీప్రవాహశోభితం బనియును వర్ణించి యప్పురంబు[8]నంద పాండునందనుల జాత[9]కౌతూహలచిత్తులం[10]జేసి యున్నం గొండొకకాలంబునకు ధృతరాష్ట్రుండు దుర్యోధనదుష్టవచన ప్రబోధితుండయి యొక్కనాఁడు.

-: *ధృతరాష్ట్రుండు పాండవులను వారణావతనగరంబునకుఁ బోవఁ బనుచుట* :-

సం. 1-131-2

134 ఉ. పాండుకుమారులం బిలువఁ బంచి సుహృన్నివహంబు నొద్ద న
ప్పాండుఁ దలంచి నిర్గళితబాష్పకరాళకపోల[1]యుగ్ముఁడై
పాండుమహీశుకంటె నతిభక్తు[2]ల మిమ్మొకఁడేను బంచెదం
బాండుయశోర్థులార యిది పథ్యముకాఁగఁ దలంపుఁ డాత్మలోన్.

135 క. విదితంబుగఁ బుణ్యామర, నదీసమీపమున వారణావతనగరం
బది సర్వసుఖాస్పదమని, వదలక వర్ణింతు రెల్ల[1]వారును దానిన్.

133 1 వారును పౌరజనంబును వారణా — కొన్ని ప్రతులు. 2. మేఖలాలంకృత — ఆ.ఓ.బ.మ. 3. కక్రీడా — అ.ఋ.క.డ 4. సుధాకరనికర — కొన్ని ప్రతులలో లేదు. 5. విలసితాలంకారంబనియును — వీ.శ.ష. కొన్ని ప్రతులు. 6. యును, మనోహర మనోరమా సఖసుఖానుభోగజనసమృద్ధంబనియును (దీని యర్థము విచారింపఁదగినది) — చ.ద.శ.ష ; మనోహరానేక సుఖానుభవ భోగ భాగి మహాభాగ — భాసం.ర. కొన్ని ప్రతులు 7. పుణ్యనదీ ప్రవాహ శోభితంబనియును — పెక్కు ప్రతులలో లేదు. 8. నందు — కొన్ని ప్రతులు 9. కౌతుకాయత్త — ఉ. 10 జేయుచున్న — అ.గ$_1$ చ.జ.ద.వీ.శ.ష.

134 1. వక్త్రుడై — ట 2. లు — అ.ఆ.బ.

135 1. వారలు — శ.ష. కొన్ని ప్రతులు.

136 క. మీరును గుంతియు సహోదరి, వారణావతమాత్యభృత్యవర్గులరై నా
నారాజ్యలీలతోఁ జని, సారమతిం జేయుఁ డందు సతతోత్సవముల్.

137 వ. పశుపతినివాసంబయిన యప్పుణ్యస్థానంబునం బాండుహితంబుగా నగణ్య
గోహిరణ్యాదిమహాదానంబుల బ్రాహ్మణ [1]సంతర్పణంబులు సేసి యందుఁ
[2]గొండొకకాలం బుండి వచ్చునది యని పంచిన వల్లెయని పాండవులు
గాంధారీధృతరాష్ట్రులకు మ్రొక్కి వీడ్కొని దుర్యోధనాదుల సందఱం
బ్రియపూర్వకంబుగ సంభావించి [3]భీష్మద్రోణవిదురకృపాదులకు మ్రొక్కి
యనేక వృద్ధబ్రాహ్మణులకు నమస్కారంబుసేసి వారలవలన దీర్ఘాయు
రారోగ్యస్వస్తివచనంబులతోఁ బునర్దర్శనం [4]బయ్యెడమని దీవనలు
సేకొనుచు జననీసహితంబుగా వారణావతంబు[5]నకు గమనోన్ముఖు
[6]లయి నంత.

—: దుర్యోధనుఁడు లాక్షాగృహనిర్మాణమునకై పురోచనుని
వారణావతంబునకుఁ బంపుట :—

సం. 1—132—2

138 క. తన [1]వగచిన కార్యము దొరకొనుటకు ధృతరాష్ట్రపుత్త్రకుఁడు పొంగి పురో
చనుఁ బిలిపించి రహస్యంబున వానికిఁ గరము నెయ్యమున నిట్లని యెఁ.

139 తరలము. అలఘుతేజుల వారణావత [1]మన్పురంబునఁ బాండవే
యులఁ బ్రియంబున నుండఁ బంచె [2]గుణోన్నతుండు కురుప్రభుం

137 1. సంతర్పణలు చేసి – అ, సంతర్పణంబులు (లం) చేసి – పెక్కు ప్రతులు. 2. కొండిక, కొండుక – ఆ ఘా.కూ 3 విదురసోమదత్త బాహ్లిక కురు వృద్ధులకున్ ద్రోణకృపాచార్యాది [illegible] బ్రియపూర్వకంబుగ – క.ట; విదురసోమదత్త బాహ్లికకురువృద్ధులకు ద్రోణకృపాచార్యాశ్వత్థామాది బ్రాహ్మణ సమూహంబునకు ప్రియపూర్వకంబుగా నమస్కరించి – ర. 4. బయ్యెడుమని – ఈ కొన్ని ప్రతులు. 5. నకు నరుగ నిశ్చయించి – ర ల. 6. లైన – పెక్కు ప్రతులు; లయిరంత–వా.

138 1. తలచిన – అ.గ డ.య ; పనిచిన – ఉ.స.

139 1. మన్పురంబున–చ క.ష 2 గుణోత్తరుండు—వా. కొన్ని ప్రతులు ; గుణోన్న

డలయ కిప్పుడ సీవు మున్ ఎని యందు [3]వారికి నుండఁగా
నిలయముల్ రచియింపు నీవగు నేర్పుఁ [4]బూతను చెచ్చెరన్.

140 వ నాకుం బరమ [1]విశ్వాసివి నీవొక్కరుండవ యిది యనన్యవిషయం బయిన [2]కార్యంబు కావున నీవ దీనిం జేయవలయు వాయుజవంబులయిన [3]వేసడంబులం బూసిన యరదం బెక్కి నేఁడ చని వారణావతంబున లాక్షాసర్జరసమిశ్రంబై ఘృతతైలార్ద్రింబయిన మృత్తికాపుంజంబుల నొక్క చతుశ్శాల విశాలంబుగా నాయుధశాల సమీపంబున మనోహరంబుగా [4]నవిరళసుధాధవళితంబుగా నిర్మించి యందుఁ బాండవుల ననిచి వార లేమఱి నమ్మి కొండొక[5]కాలం బుండ నిన్నోరు లెఱుంగకుండ నిమ్మయిన యవసరంబునం దద్గృహద్వారంబు నందు [6]ఘోరానలంబు నరికొలిపి పగఱ పంచత్వం బొరింగి రమ్ము.

141 క. ఈకార్యసిద్ధి యగుడును, నీకతమున నఖిలధారుణీరాజ్యము నా
కేకాధిష్ఠితమగు నిర్గి, నీకును [1]నిత్యోపభోగ నిలయము కాదే.

—: వారణావత ప్రస్థానము - విదురోపదేశము :—

సం. 1-133-4

142 వ. అని పంచినం బురోచనుం డతిత్వరితగతి నరిగి దుర్యోధను కఱపిన రూపున వారణావతంబున లాక్షాగృహంబు రచియించుచుండె నిట యుధిష్ఠిరభీమార్జునయములుం గ్రమంబునం దొల్లి షోడశ పంచదశ చతుర్దశ త్రయో

తుండు - పెక్కు ప్రతులు 3. వారలకుండగా - అ య. 4. చూచెద - స.

140 1. విశ్వాసివి - క గ$_1$ చ.య శ ష ; విశ్వాసుండవు - ఊ.ఎ.ఐ ఖ ట.బ ; విషయుండవు - కొన్ని ప్రతులలో లేదు ; విశ్వాసవిషయుండ - పీ. వా. కొన్ని ప్రతులు. 2 కార్యంబుకావున నీవ - పెక్కు ప్రతులు; కార్యంబు అప్రమత్తుండవు కావున గాదనక నీవ — వా 3. రాసభంబుల — పెక్కు ప్రతులు; వాహనంబులు — కొన్ని ప్రతులు. 4 విమల సుధాధవళంబుగా రచియించి — ల 5. కాలంబున్న — పెక్కు వ్రాతప్రతులు 6. దహనంబు — వా.శ. కొన్ని ప్రతులు ; ఘోరానలంబు — ఐ.చ.ఎ.డ.ద.పీ శ.ప.

141 1. నిష్టోపభోగ — అ న.

దశవర్ష జాతులయి శతశృంగంబుననుండి హాస్తిపురంబునకు వచ్చి యందుఁ గౌరవులం గలసి యస్త్రవిద్యలం గఱచుచుం బదుమూఁడేం డ్లుండి యపుడు ధృతరాష్ట్రుని యోగంబున వారణావతంబునకు జననీసహితంబుగాఁ బోవ సమకట్టి మహాజవసత్త్వసమేతంబులయిన హయంబులం బూనిన రథంబు లెక్కి ధనుర్ధరులయి హాస్తిపురంబు వెలువడునపు డప్పురంబునంగల బ్రాహ్మణ క్షత్త్రియ ప్రముఖానేకజనంబులు శోకసంతప్తహృదయులయి.

143 సీ. ఇప్పాండుపుత్త్రుల నేలొకో ధృతరాష్ట్రుఁ డేకతమనుపంగ [1]నిచ్చగించె
నిది యధర్మంబని యెఱిఁగి గాంగేయాదు లేల [2]వారింపరో యెఱుఁగ
రొకొ
పితృ పితామహులచే [3]భృతపూర్వమై క్రమాగతమైన రాజ్యంబుఁ గరము
నెమ్మిఁ
బాండుసుతజ్యేష్ఠు భరతకులశ్రేష్ఠు ధర్మజుఁ బూన్పక ధర్ము వుడిపి

ఆ. యేల వృద్ధరాజు లెడసేసిరో పార్థు,[4]డరుగు నెడక మనము నరిగి యతని
యున్నచోన ప్రీతి నుండుద మిందుండ,నేల యనుచుఁ బౌరులెల్లఁ [5]దెరలి.

144 వ. తన పిఱుందన వచ్చువారిం బ్రియపూర్వకంబున నూరార్చి పితృవచనంబు సేయకునికి ధర్మవిరుద్ధంబు గావున వారణావతంబునకుం బోయివచ్చెద మని యందఱం బ్రమ్మఱించి చనుచున్న ధర్మనందను పిఱుంద నొక్కింత నేలయరిగి విదురుండొరులు వినియును నెఱుంగరానివచనంబుల బహు ప్రకారవచనరచనావిశారదుండైన యుధిష్ఠిరున కెల్లకార్యంబులు గఱపి కొడుకులం గౌఁగిలించుకొని కుంతీదేవికి మ్రొక్కి పాండురాజుం దలంచి బాష్పపూరితనయనుండై క్రమ్మఱి చనియె నిట కుంతియు ధర్మరాజు డాయవచ్చి యిట్లనియె.

143 1 నెట్లుదలచె — ఆ ఐ.ఔ. 2. వారింపఁగా నెఱుఁగ రొకొ — ల; వారింపఁగ నెరుగరొకొ — న.య ర. 3. ప్రీతి — ఓ ర; ప్రియ — జ.ట.త.న. 4. నరిగి — వా.శ ; లరుగు నెడకు మనము నరిగి — వారి యున్నచోట ప్రీతినుండుదమని — మ ; లరుగు నెడకు — పెక్కు ప్రతులు. 5. కదలి — ల.

145 తే. విదురుఁ డేతెంచి యొరులకు వినియు నెఱుఁగఁ, గాని [1]యట్లుండఁ బలికి నిన్ గఱపె బుద్ధి
నట్లు చేయుదు నంటి వీ వతని మతము, [2]సెప్పనగునేని యెఱుఁగంగఁ [3]జెప్పుమయ్య.

146 వ. [1]అనిన నగుచు ధర్మతనయుండు విదురువచనంబుల [2]యభిప్రాయంబులు దల్లి కిట్లని చెప్పె.

147 ఆ. ఎల్లకార్యగతులు [1]నెఱుఁగుదు రయినను, నెఱుఁగఁ జెప్పవలయు నెఱిఁగినంత
పనియులేక మిమ్ముఁ [2]బనిచిన కురుపతి, హితుఁడపోలె మీఁద నెగ్గుసేయు.

148 వ. కావున మీర లేమఱక విషాగ్నులవలన [1]నప్రమత్తులరై [2]యెఱుక గలిగి యుండునది యని [3]బుద్ధిగఱపి మఱియు దుర్యోధనుచేసెడు [4]దుష్క్రియ లిమ్ముగా నెఱింగి వానికిం బ్రతీకారంబు సెప్పి పుత్తెంచెద ననియె నని చెప్పిన విని విదురుబుద్ధికిఁ దమవలని నెయ్యంబునకు సంతసిల్లుచు నిట్లు పాండవులుఁ గతిపయప్రయాణంబుల వారణావతంబున [5]కరుగునంత.

---

145 1. యట్టులు — ఖ.మ ; యట్లుగ — గ$_1$.ద.వి.శ.ష. 2. చెప్పదగునేని — అ.ర. 3. జెప్పవయ్య — మ.

146 1. అనిన విని — అ.ఐ ఔ.గ.జ.ప మ.య ల. 2. యర్థంబులు — భాసం స. పెక్కు వ్రాఁతప్రతులు.

147 1. నెరిఁగిచెప్ప — య. 2. బాపిన — వా.శ; బంచిన, బనిచిన — అని పాఠములు.

148 1. నప్రమాదులరై — వా.శ భాసం. పెక్కుప్రతులు; నప్రమత్తులరై — జ.ద. వి.శ.ష. 2. బుద్ధి — కొన్ని వ్రాఁతప్రతులు. 3. బుద్ధి — కొన్ని ప్రతులలో లేదు. 4. దుష్టక్రియలు — పెక్కు ప్రతులు. 5. కరిగిరంత — మ.

—: పాండవులు జననీసహితంబుగా వారణావతంబుఁ జేరుట :—

సం 1-134-1

149 సీ. వారణావతమున వారెల్లఁ బాండవాగమనంబు విని సంతసమునఁ [1]బెరిఁగి
కరము మెప్పుఁ గరిరథతురగబలాఢ్యులై యెదురువచ్చిరి [2]మహామోదముతోడఁ
గలయంగ గృహములఁ [3]గలువడములు గడు[4]విలసిల్లె నంబరతలము [5]గప్పి
మలయజ[6]మృగమదానిల సలిలంబుల నిమ్ముగా నార్ద్రీకృతమ్ము లయిన

తే. [7]యంగణముల నొప్పెఁ గర్పూరరంగవల్లు, లంగనలు గయిసేసి యుత్తుంగహర్మ్య
తలము లెక్కిరి తత్పురీవిలసనంబుఁ, జూచు[8]పాండుకుమారులఁ జూచువేడ్క.

150 వ. పాండుకుమారులు ననేకభూసు[1]రాశీర్వాదనాదాభినందితులై ఫాల్గునమాసంబున శుక్లపక్షమున [2]నష్టమియు రోహిణినాఁడు వారణావతంబు సొచ్చి సర్వాలంకారసుందరంబైన రాజమందిరంబున [3]నున్న కొన్ని దినంబులకుం బురోచనుండు దనచేసిన[4]చతుశ్శాల సకలజననయనాభిరామంబై నదానిం జూపినం జూచి పాండుసుతులు సంతసిల్లి పురోచన శిల్పాచార్యులం బూజించి [5]పుణ్యాహవాచనపురస్సరంబుగా గృహప్రవేశంబు

149 1 పొంది — అ.ఆ.ఓ.ఔ.ఖ.బ.మ; నపుడు — ఈ.ప.ఐ.వ.య; పెఱిఁగి — $గ_1$. భాసం., బెఱిగి — ప.ష 2 కడు — $గ_1$.చ.ద.వీ.శ.ష. 3. గలవడంబులుజల్లి — య, గలువడంబులు గట్టి బల, గలువడగలు — భా.కూ.మ.స; కలిగిన పడగలు—$గ_1$. 4 విలసిల్లె నంబరవీధి — య 5 నొరగి — చ.ద.వీ.శ.ష; నందు — మ. 6 మృగమదసలిలంబులను మరి — న; మలయజమృగమదవిలసనసలిలమ్ములనే నలంకారమై చెలఁగుచుండ కర్పూరపు రంగవల్లుల కరము మెఱయ, నంగనలు చేసి రుత్తుంగ హర్మ్యతలము — య. 7. యంగణముల నొప్పె — ఖ.ట.ర.శ 8 రాజకుమారుల — ర

150 1 రాశీర్వాదాభినందితులై — పెక్కు ప్రతులు. 2. నష్టమిరోహిణినాడు — పెక్కు ప్రతులు; శుక్లపక్షాష్టమి రోహిణినాడు — చ.ద.వీ.శ.ష, శుక్లాష్టమి రోహిణినాడు — ల; సిద్ధార్థిసంవత్సర ఫాల్గునశుద్ధ అష్టమిరోహిణి యందు భా.కూ 3. నున్నంత — క; నుండునంత — చ.ద.మ.వీ.శ.ష 4. చతుశ్శాల విలాసంబై — చ.ద.మ.ల.వీ.శ.ష. 5. పుణ్యాహవాచపురస్సంబుగ — ర.

సేసిరంతం బరాభిప్రాయమూ యోపాయ [6]ప్రయోగ [7]విదుండైన ధర్మతనయుండు దాని కృత్రిమరమణీయత సుపలక్షించి [8]యల్లన భీమున కిట్లనియె.

151 క. ఈ గృహకుడ్యంబులు లా,క్షాగర్భము లాజ్యతైలగంధులు మఱి శ
స్త్రాగారసమీపము మా,యాగృహమునునిది యవశ్యమాగ్నేయం బై.

152 క. దీని తెఱఁగెఱిఁగినట్ల మ,హానిపుణుఁడు విదురుఁ [1]డురువిషాగ్నులవలనన్
మానుగ నేమఱ[2]కుండని, [3]తాను ప్రబోధించె [4]నేకతమ నను ప్రీతిన్.

153 వ. కావున [1]మన మిందు విశ్వసించి యుండవలవ దవశ్యం బగ్నిభయంబగు ననిన విని భీముం డిట్లనియె.

154 ఆ. [1]ఇట్టిదేని మనకు నిందుండఁగా నేల, యరిగి [2]ముందునున్నయంద యుండి
[3]యెఱిఁగి దీనితోన యిప్పురోచనుఁ గాల్చి, పోదమనిన ధర్మపుత్త్రుఁ
డనియె.

155 క. ఎఱిఁగితిమి దీని తెఱఁగే,మఱ కెఱుఁగని [1]యట్లు గూఢమతి నుండుద మిం
[2]దఱముఁ బురోచను కృతకము, నెఱి నేర్పడునంతకును వినీతాత్ములమై.

పుణ్యాహరవ — ఇందు 'రవ' అనునది కొన్ని ప్రతులలో లేదు. 6. ప్రయోగ — కొన్నింట లేదు. 7 నిపుణుఁడైన — న. 8. మెల్లన - న.

152 1. డుమ విషాగ్నులవలనః — య. 2 వలదని — ఆ. 3. తానును బోధించె నేకతమమున ప్రీతిన్ — ర ; 4. నేకతమునను ప్రీతిః - కొన్ని ప్రతులు

153 1. మన — పెక్కు ప్రతులలో లేదు.

154 1. ఇట్టిదైన — పెక్కు ప్రతులు. 2 ముందఱున్న — వా. కొన్ని ప్రతులు ; ముందు నున్న — చ.శ.ష. 3. యేర్చి — వ.

155 1. యట్లు — పెక్కు ప్రతులు. 2 దర మింద (దు) పురోచనుకృతినెరి — ఎ.ఖ.గ.ట.త.ప.బ.

156 వ. ఇప్పాపగృహప్రకారంబు మన మెఱుంగుట పురోచనుం డెఱింగెనేని దుర్యోధను[1]నియోగంబు విఫలంబగు నట్లు [2]గాకుండ శీఘ్రకారులమై దీని దహించిన నక్కడ భీష్మ[3]విదురులు విని కోపించినం గురుకులసముద్ర క్షోభంబగు మఱి దాహభయంబున మన మొండుగడకుం బోయిన నెఱింగి మనయంతరంబ రోయుచు నద్దురాత్ముండు దుర్యోధనుండు [4]వెండియు మన కపాయంబు సేయు నెట్లనిన.

157 సీ. రాజ్యపదస్థుండ రాజ్యపదస్థులఁ బహులాఢ్యుఁడ పక్షబలుల
విపులార్థవంతుండు విగతార్థ[1]సార్థుల నవసరం బెఱిఁగి [2]వాఁ డశ్రమమున
[3]దూష్యులఁ దుదిదాఁక దూషించు మనల నన్నిష్ఠురునకు నది నీతిగాదె
కావున నొరు లెఱుంగక యుండఁ గడునమ్మి [4]నట్టుల యుండుద మని దినంబు

తే. లెల్ల వేఁటలాడుచు [5]గాత్రులెల్ల నుద్య, తాయతాయుధహస్తులై యను దినంబు
నప్పురోచను వంచించి యనఘు లుండి, రప్రమాదులై పాండవు [6]లప్పురమున.

-: లాక్షాగృహ దహనము :-

సం. 1-135-1

158 వ. అట హస్తిపురంబున విదురుండు దుర్యోధనుదుర్మంత్రం బంతయు నిమ్ముగా నెఱింగి కడు విశ్వాసి నొక్క [1]ఖనకు నతికుశలుం బాండవుల పాలికిం బుత్తెంచిన వాఁడును వచ్చి రహస్యంబునం బాండవులంగని తన్ను [2]నమ్మునట్లుగా

156 1 దుర్మంత్రంబు - ప.స. 2. కాక — వా. కొన్ని ప్రతులు; గాకుండ - పెక్కు ప్రతులు 3. విదురాదులు - ఆ.ఖ.చ.ద.య.ల వి.శ ష. 4. వెండియు — ఈ ఉ.ఎ ఐ.గ.

157 1. వంతుల — కొన్ని ప్రతులు; సాధుల — త.మ.య. 2 తానశ్రమమున — ర. 3. దూషించు - ల 4 నట్ల - పెక్కు ప్రతులు. 5 రాత్రులు వెలయ నుద్యతాయత — మ; రాత్రుల వివిధసన్నుతాయుధోజ్వల — స. 6 భరతకులైక భూషణులు పాండవసింహములున్న ధారుణీ, శ్వరసదృశప్రభావులు విశాల యశోనిధు లన్యసైన్యసం, హరణవిచిత్రభంగులు శరాసనచక్రగదా కృపాణ ము, ద్గరవివిధాస్త్రశస్త్రఘనకౌశలముల్ దమలోన జెప్పుచున్ — స.

158 1. ఖనికు — అని కొన్ని పాఠములు. 2. విశ్వసించునట్లుగా — పెక్కు ప్రతులు.

[3]విదురుసాభిజ్ఞానవచనంబు లెఱింగించి యీ కృష్ణచతుర్దశినాఁటి రాత్రి పురోచనుండు లక్కయింట దహనంబు దరికొల్పుం గావున నిందుండి [5]మీకు వెలువడి పోవునట్టి యుపాయంబు మారాజు నియోగంబునం జేయవచ్చితి నని చెప్పి లక్కయిల్లు వెలువడు నట్లుగా నొక్క బిలంబు నెవ్వరు నెఱుంగ [6]కుండం జేసి వారల కెఱింగించిన భీముండు దాని నిమ్ముగా శోధించి యెఱింగి యుండు నంత.

159 క. ధనదానములను బ్రియభోజన దానములను విశిష్టసద్ద్విజతతులం
దనుపుచు నుండఁగఁ దత్పుర, మున షణ్మాసములు భరతముఖ్యుల కరిగెన్.

160 వ. ఆకృష్ణచతుర్దశినాఁడు కుంతీదేవి యప్పురంబునంగల [1]బ్రాహ్మణపుణ్యాంగనాజనంబుల కెల్ల నిష్టాన్నపానదానంబులం దుష్టిసేసి దేవపూజ గావించి యున్నెడం బురోచనుపంపిన నిషాద[2]వనిత సపుత్త్రియైన బహువిధవన్యమూలఫలంబులు దెచ్చి యిచ్చుచుం గుంతీదేవిం బాయక [3]సేవించి పాండవకృత్యంబులు నిత్యంబును నెఱింగించుచుండెడునది నాఁటిరాత్రి యుత్సవంబునం గాలచోదితయై తానునుం దన [4]యేవురు కొడుకులు నధికమధుపానమదంబున మెయియెఱుంగక లక్కయింటి [5]పక్కంబున నిద్రవోయిన నర్ధరాత్రంబునప్పుడు భీముండు మేల్కని పురోచనుకంటె [6]ముందఱఁ దాన యుత్సహించి వానిశయనగృహద్వారంబున ఘోరానలంబు దరికొలిపి చెచ్చెరఁ దల్లిని [7]నన్ననుం దమ్ములను

3 విదురునాభిప్రాయ వచనంబులు — మ; విదురుకఱపిన సాభిజ్ఞానవచనంబులు — చ.ద ల వీ శ.ష. 4. ఈ కృష్ణచతుర్దశి — ఇది రౌద్రి సంవత్సర భాద్రపద బహుళ చతుర్దశియని భా.కూ 5 మీరు — అ ఋ.ఖ.ట.బ. 6. కుండునట్లుగా అ.ఆ ఋ బ

159 ఈ పద్యము ఏ ప్రతియందు లేదు.

160 1 బ్రాహ్మణ — పెక్కు ప్రతులలో లేదు. 2. వనిత తనయేవురుపుత్త్రిలుం దానును — న ల; వనితయేవురుకొడుకులుం దానును వన్యమూలఫలంబులు — చ.ద.వీ.శ.ష 3. సేవించుచు — చ.డ.ద మ వీ.శ ష ; సేవింపుచు — ఓ.గ$_1$. 4 యేగురు — మ. 5 ప్రక్కన — గ$_1$ డ.ద.వీ.శ.ష ; పక్కను — న; పక్కంబడి—ల; చక్కన — మ ; పక్కన-ఐ గ చ.ష. 6. మున్న—న వీ.శ.ష. 7. అన్న దమ్ములను—

పంబులోని కసిమి వయాయ [illegible] డన లాక్షాగారంబు పొలుతా
శనున కళనంబు చేసి ఖ తివకుం దమకుశల[3]గమనం బెఱింగించి బిల
ప్రవిష్టుండయి కుంతిని ధర్మార్జుననకులసహదేవులను బిలంబు వెలువరించి
తోడ్కొని చను నప్పుడు

161 సీ. కడుని[1]గా[illegible]క [2]తొడరుచు వడిగొని నడపంగ నేరక [3]తడయుచున్న
నెఱిఁగి చెచ్చెరఁ దల్లి [4][illegible]కటి [illegible]డి ధర్మసుత విజయులఁ దన[5]వితత బాహు
[6]యమళంబు నెక్కించి యముల నుత్సంగంబు లెక్కించికొని భీముఁ
దక్కజముగ
నరిగెడు రయమునఁ దరులు సాల్పడి మ్రొగ్గఁ [7]బదఘట్టనంబులఁ జదిసి[8]ఱాలు

ఆ. నుఱుముగాఁగ నీట్లు వెఱయుంగ సత్త్వంబు, మెఱసి [9]రాతిరెల్ల నుఱక పవన
తనయుఁ డరిగెఁ బవలు [10]సనిసట్లు[11]చీఁకటి, యనక ముండ్లు [12]గండ్లు
ననక తెరలి

162 వ. ఇట వారణావతంబున.

163 చ. అనుపమనిత్యసత్య[1]రతు[2]లై వినయాన్వితులైన పాండునం
దనులకు ధర్మమూర్తులకు [3]ధర్మువెఱుంగక యిట్టు లెగ్గు సే
సిన ధృతరాష్ట్రజాధము నశేష[4]సుహృత్సుతబంధుబాంధవా
చన మయి లక్కయి ల్లతికృశానుశిఖాహతిఁ గ్రాఁగె గ్రక్కునన్.

ఐ పు 3. వార్త నెఱింగించి – న.ఐ: కుశలం బెఱిగించి – అ ఆ.యు.ర ; కుశలం
బెఱుంగించి – ఖ జ

161 1 కానమి – పెక్కు ప్రతులు భా.కూ 2. తొడసుచు – ర 3. తడవు
చున్న – కసం శర పెక్కు ప్రతులు. 4. నరకడ – క. భాసం. వా.వీ.శ
5. విపులబాహు – వ 6. అమరంగ నెక్కించి – స. 7 పదఘట్టనంబున –
కొన్ని ప్రతులు 8 శిలలు – వ, రాలు – కసం గి శ ష, ఱాలు – వీ శ.ర;
అరిగెడి రయమునఁబరులు జాల్పడి మ్రొగ్గ బదఘట్టనంబునఁ జదిసిరాలు – తి;
రయమున దరులు సాల్పడిమ్రొగ్గ – అ ఐ ఓ.క సం.ఖ.శ. 9. శీఘ్రగతినినుఱక – ర.
సత్వరమున – ఎ ప; ఉత్తువదల – శక 10 సనునట్లు – పెక్కు ప్రతులు.
11. చీకటి – గి పీ శ ష అర్ధానుస్వారము లేనిరూపము ; చీంకటి – ర.
12; కంట్లులు – భా కూ ; గుండ్లు – కొన్ని వ్రాఁతప్రతులు.

163 1 మతులై –కొన్నిప్రతులు; యుతులై –ఊ 2. లైన నయా – న. 3. ధర్మమెఱుం
గక –అ ఈ.ఋ ఒ న వ 4 సుహృజ్జన – ఈ గ; సుహృద్యుత–గి చ ద.శ.ష

164 వ. తదనంతరంబ [1]ప్రభాత సమయం బగుడును.

165 చ. అతిదురితక్రియాభిరతుఁడై పురోచను[1]తోన భస్మసా
త్కృతమయి చెడ్డ తద్విపుల గేహముఁ దక్షణదగ్ధమైన యా
కృతకవిభూతిజాతునని కేతనమున్ మఱి శస్త్రవేశ్మముం
ధృతి సెడి చూడఁగా నరుగుదెంచి [2]జనుల్ గడుసంభ్రమంబు[3]తోన్.

166 మధ్యాక్కర. ప్రోవైన భస్మంబు [1]వాయఁద్రోచి యబ్బాదిలో నడఁగి
యేవురు గొడుకులతోడ నందొక్కయింతి యత్యుగ్ర
పావకదగ్ధయై యున్నఁ జూచి యప్పౌరులు దాని
భావించి కుంతియు సుతులునని శోక[2]పరవశు లగుచు.

167 మ. బలవంతుల్ భరతాన్వయస్థితికరుల్ భాస్వ[1]ద్భుజావీర్యని
ర్దళితారాతులు భూరి[2]భూధర మహాధౌరేయకుల్ పాండవే
యులు నిష్కారణ మిట్లు [3]వచ్చి ధృతరాష్ట్రోపాయ మాయోత్థిత
జ్వలనజ్వాలలఁ [4]గ్రాఁగిరే యనుచు [5]సంజాతార్తులై [6]రెంతయున్.

168 వ. అంత విదురప్రేషితుం డయినఖనకుండు పౌరులంగలసి భస్మంబు
వాయఁ [1]ద్రోచువాఁడపోలె నెవ్వరు నెఱుంగకుండఁ దనచేసిన [2]బిలంబు
ద్వారంబు గప్పి యొక్కయింటి నొక్కనిషాదవనిత యేవురు గొడుకులతో
[3]దగ్ధయగుట యెఱింగి [4]గజపురంబునకుం జని తద్వృత్తాంతంబును బాండ

---

164 1. ప్రభాతంబగుటయు — మ; ప్రభాత సమయంబున — గ.చ.ద.భాసం. వి.శ.ష.

165 1. తోడ — పెక్కు ప్రతులు. 2. నరుల్ — ము. 3. నన్ — పెక్కు ప్రతులు; గన్. ఖ.

166 1. పాయ - కొన్ని ప్రతులు. 2. పరవశులైరి — ర.

167 1. ద్భుజాదండ — ర. 2. భూధర — కొన్ని ప్రతులు; భూధరమహాధైర్యా న్వితుల్ — ఎ. 3. త్రుంచ — ఐ. 4. ప్రమందిరే — అ.ఐ; పొందిరే — న.య. 5. సంతాపార్తు-లై — ప; సంతాపాత్ములై — మ. 6. రందరున్ — అ.ఆ. ఈ.ఎ.ఐ.ఔ.చ.ద.శ.ష; రచ్చటన్ — ట.

168 1. ద్రోయుచున్నవాఁడవోలె — న; ద్రోచువాఁడునుంబోలె — ఐ.ఓ.ఖ.ప.మ. 2. బిలద్వారంబు — పెక్కు ప్రతులు. 3. దగ్ధంబగుట — కొన్ని ప్రతులు. 4. గజపురంబున కరిగి — ప; గజపురంబునకుంబోయి — చ.ద.వి.శ.ష.

వుల కుశలగమనంబును విదురునకుం జెప్పెనిట [5]వారణావతమ్మున వారెల్ల నిట్టి[6]దారుణంబు దుర్యోధనకారితంబ కా నెఱింగి శోకించి [7]కుంతీ పాండవుల పంచత్వంబు ధృతరాష్ట్రునకుం జెప్పి [8]పుచ్చిన.

—: పాండవులు లక్కయింటఁ జచ్చిరని ధృతరాష్ట్రుండు దుఃఖించుట :—

సం. 1-137-10

169 ఉ. బాధితశత్రువర్గులగు పాండు[1]కుమారుల [2]దుఃఖవార్త మ
ర్త్యాధములైన సౌబల దినాధిపసూనులయొద్ద నప్డు దు
ర్యోధనుఁ డాది[3]గాఁగ సుతులున్న [4]సభన్ విని దుఃఖితాత్ముఁడై
యా ధృతరాష్ట్రుఁ [5]డావఱచి నట్లఱచెన్ వివిధప్రలాపుఁడై.

170 వ. మఱియు [1]గాంధారిందొట్టి దేవీజనుల యాక్రందన ధ్వను[2]లంతఃపురంబున నెగసె భీష్మాదికురువృద్ధులును విప్రులుం బౌరులును శోకాక్రాంతు లయిరి విదురుండు పాండవుల [3]కుశలస్థితి యెఱింగియు నెఱుంగని [4]యట్లుండఱుం గలసి [5]దుఃఖితుండపోలె నుండె నంత ధృతరాష్ట్రుండు గొడుకులుం దానును [6]బాంధవులును [7]గుంతీపాండవుల కు[8]దకదా[9]నంబు సే[10]సి సంస్కారాదిపరలోకక్రియలు గంగాతీరంబునం జేయ [11]సమకట్టించి తగువారి బ్రాహ్మణుల నపారధనంబుల దోడం [12]బుచ్చిన.

5. వారణావతంబువారెల్ల — అ.ఆ ఊ.ఋ ఎ.ఏ,ఐ.ఒ ఓ.ఖ త బ.య.ర. 6. దారుణంబయిన కృత్యంబు దుర్యోధను కృత్యంబుగా – చ.వీ.శ ష 7. కుంతీ — న లో లేదు, 8. వుత్తెంచిన – ఆ ఈ ఖ.చ.జ.డ.ద.వీ.శ.ష.

169 1. తనూజుల — ద.ర 2. దగ్ధవార్త — స. 3. గానుతులునున్నయెడన్ — య ర.ల ; సుతులు యున్న యెడన్ – కొన్ని ప్రతులు. 4. యెడన్ — కొన్ని ప్రతులు. 5 డాలఱచి నట్లఱచెఁ — వా. కొన్ని ప్రతులు ; డావరచి నట్లరచెన్ — ఆ.ఐ ద వీ శ.ష.

170 1 గాంధారిదొట్టి — య ర. 2. లొక్కపెట్ట — క.వా ; లంతఃపురంబున — పెక్కు ప్రతులు. 3 కుశలగ మనం బెఱింగియు — గి.చ.ద.ల.వీ.శ.ష. 4. వాడపోలెనంపఱం — జౌ.చ.బ వీ శ ష. 5. దుఃఖతుండైన యట్లనుండె — ల; దుఃఖతుండై యుండె — ఓ.ఔ.చ.డ.ద.శ.ష 6 బాంధవులును – కొన్నింట లేదు. 7. పాండవులకు గుంతికినుద — న. 8 తిలోదక ప్రదానంబు — ఔ 9. సియగ్ని సంస్కారాది — గ చ.ద వీ.శ.ష.న. 10. సమకట్టి — అ ఆ.ఊ.ఐ.గ.ట.డ.బ.య; సమకట్టించి—కొన్ని ప్రతులలో లేదు. 11 బంచిన—ఒ ఓ జ త త.ప; బంచినంత—ల.

171 క. మతిఁ బాండుకుమారుల పంచత విని దుర్యోధనుండు సంతసపడియెఁ
హితుఁడయిన పురోచను పంచత కెంతయు జాతదుఃఖ[1]చంచలుఁడయ్యెన్.

—: పాండవులు వారణావతమునుండి దక్షిణదిశగా నడచుట :—

సం. 1-137-17

172 వ. అట పాండవులును భాగీరథి [1]లంఘించి దక్షిణాభిముఖులయి మారుత మార్తాండమరీచిగోచరంబు గాని [2]గహనంబున నరుగుచు నధికక్షుత్పిపాసాపరవశులయి నడవ [3]నోపక యున్న నెప్పటియట్ల యందఱ నెత్తికొని వాయుతనయుండు వాయువేగంబునఁ జని [4]సాయాహ్నంబున నొక్క వటమహీజాత[5]శీతలశిలాతలంబున నునిచి దాని యగ్రవిటపం బెక్కి నీరారయు[6]చున్నంత ననతి దూరంబున.

173 మ. ప్రమదాపాదిపయఃప్రపూర్ణమిది[1]యోఁ బద్మాకరంబంచుఁ ద
త్కమలామోదసుగంధమారుతము వీఁకన్ [2]మున్నెఱింగించినన్
రమణం బిల్చె సరోవరం బనిలజున్ రాజీవరాజీ[3]వస
త్సమదాళివ్రజచక్రవాకబకహంసక్రౌంచనాదంబులన్.

174 వ. ఆ దిక్కున [1]కాక్షణంబ యరిగి యక్కొలను గని యందుఁ గృతావ[2]గాహుండై కడుపునిండ నీళ్లుద్రావి యచ్ఛిద్రకమలపత్త్రపుటికల నీళ్లుగొని భీముండు గ్రమ్మఱ వచ్చునంత.

171 1 సంచయుఁడయ్యెన్ — ఓ.గి$_1$ చ.ట.ద న.భాసం ర శ.ష; సంచలుఁడయ్యెన్ — పెక్కు ప్రతులు

172 1 యుత్తరించి — జ 2. గహనంబులలో నరుగు — అ బొ.య ; గహనంబు లోన నరుగుచు — ఆ గి$_1$ ఖ ద న.శ.ష 3. నేరక — ఓ. 4.సాయాహ్న సమయంబున — కొన్ని ప్రతులు, సాయాహ్నకాలంబున — కొన్ని ప్రతులు 5. శీతలప్రదేశంబు — అ.చ.ద య.శ.ష ; శిలాతల ప్రదేశంబు — న. 6 చున్ననతి దూరంబున — ఎ.ఐ గి$_1$ త.ప.

173 1. మిదియో — వా. కొన్ని ప్రతులు ; మిదిగోప — గి$_1$.చ.ద భాసం.పీ శ ష.స. 2. తన్నెఱింగింపుచుఁ — స.శ; మున్నెఱింగించుచున్ — ఐ.జ.వ ; మున్నెఱింగించినన్ — పీ.శ.ష. కొన్ని ప్రతులు 3. వతత్ — గి$_1$.శ.స.

174 1. కు నక్షణంబ — ఏ గ.జ.ర; కుఁదక్షణంబ — గి$_1$.భాసం. కొన్ని ప్రతులు. 2. గాహనుండై — వా.శ. కొన్ని ప్రతులు ; గాహుండై — కొన్ని ప్రతులు

175 క. [1]ధరణీదిశాగ్రసారిత, గురు[2]కరకిరణంబు [3]లొడిచికొని దీప్తనిరం
తరగతి నున్నుఁడ గ్రోలెను, హరిరశ్ముఁడు విక్రమించె [4]నస్తాద్రితటిన్

176 ఉ. [1]అంబురుహాప్తుఁ డస్తశిఖరాంతరితుం డగుడున్ సమస్తజీ
వంబులు నెల్లచో నిజనివాసముఁ [2]బొందనెడం బవిత్రపుం
జంబులపోలె వెల్వడియె [3]శైలవిశాలగుహాళినుండి సా
గంబులయూధముల్ [4]పవనఘూర్ణపవిగ్రహణోత్సుకంబు[5]లై.

—: భీముండు నిద్రితులైన జననీసోదరులను జూచి చింతిల్లుట :-

సం. 1-138-14

177 వ. [1]భీమసేనుండును దవ్వటవ్రతుంబుఁగ్రంద నధిక[2]పథిశ్రాంతులయి పయి
పుట్టంబులు పఱచుకొని తనుబాహుదండంబులు దలగడలు[3]గా నిద్రితు
లయి యున్న సహోదరులం దల్లినిం జూచి పరమదుఃఖితుండై యాత్మ
గతంబున.

178 క. త్రిభువనసామ్రాజ్యశ్రీ, ప్రభుఁడగు ధర్మాత్మజుండు ప్రాకృతజనున
ట్లభిరూపతలంబున నిట్లభిఘాతుం డగునె నిద్ర నతిఖిన్నుండై.

179 సీ. కుంతిభోజాధిపుకూఁతురు వసుదేవుచెలియలు మఱియు విచిత్రవీర్యు
కోడలు [1]కౌరవకులవి[2]భూషణుఁడైన [3]పాండుమహాదేవి పరమధర్మ

175 1 ధరణిదిశాసంపూరిత — చ జ ద.పీ.శ ష స, ధరణీదిశాగ్రస్ఫారిత — స.
2 తరకిరణంబు — ఎ ఒ.క.చ.ట వీ శ ష 3 లొడిచికొని — గ1.చ.జ.వీ.శ ష
4 తటిన్ - ఋ బ యు ర.వ; దెశన్ — ప; పయిన్ — అ.ఈ ఐ.ఙ

176 1. అంబుజమిత్రుడస్త — ఆ.ఊ ఏ.ఓ.ఖ.జ.ర 2. రొంపునెడన్ — ఒ ఎ; పొందునెడన్ — గ1 భాసం వీ శ.ష 3 శైలగుహాంతరవీధి నుండి — ఐ, శైలగుహావళిలోన - గ. 4 సవనఘూస — య 5. బునన్ — ఆ.ఐ.ఓ

177 1. భీముండును — పెక్కు ప్రతులు. 2 పథశ్రాంతులు — గ1.వీ.శ ష పెక్కు వ్రాఁత ప్రతులు, పథపరిశ్రాంతులు — ల. 3 గానిడి — ఓ చ.ద భాసం వీ శ ష; గానిడికొని — డ.బ.

179 1. పౌరవ—జ.ట వ 2 భూషణమైన—ఊ ఋ ఐ.ఒ గ.త 3. పాండురాజుకుదేవి—

పరులైన కొడుకులఁ బడసినయది పుష్పస కుమార[4]తనుమూర్తి [5]శుచి పరార్ధ్య
శయనతలంబున శయనించి యున్న నిద్రవోవని యది డప్పిఁ బొంది [6]కటికి

ఆ. నేలఁ [7]గండ్లులొత్త [8]నిద్రవోయినయది, తల్లికంటె నిద్రఁ దగిలి సుతులు
[9]వాలుమృగములున్న వనమని[10]వగపక, సుఖచి[11]యుండి రేమి[12]మాడ్కి యొక్కొ.

180 వ. వీరికి నిద్రాభంగము సేయనోపఁ దమకుం బార మేల్కని [1]నీళ్లు ద్రావుదురు
గాక యని యక్కమల[2]పత్రపుటికల నీళ్లుముఁగా సంగ్రహించి వెండి
యుం దనమనంబున.

181 క. ఖలుఁడై ధృతరాష్ట్రుఁడు పుత్రులుఁ దాను గూడి మమ్ము [1]దూరస్థులఁగా
నిలు వెలువరించి లాక్షా[2]నిలయంబున [3]నునిచెఁ బాప[4]నిష్ఠితబుద్ధిన్.

ఖ; పాండు మహీపతి భార్య ధర్మ — య 4 తనుమూర్తి — ఒ బొ వ.య, మూర్తి యుండి — గి$_1$ చ వి శ ష. 5 శుచియనోజ్జ — న 6 కడిది—ఐ 7. గల్లులొత్త—స.శ ;గరళ్లొత్తి – ఐ; గడ్డలొత్త — స ; గాల్లు, గడళు — స; క ఱఁపలొత్త – భా కూ. 8 నిద్రబోయెడునయ్యొ—గి$_1$ చ.ద వి.శ ష. 9 వాలు మృగము లున్నవనమని—గి$_1$.చ వీ శ. శర.ష , వాలుమెకము లున్నవనమని — ద.వీ , వాత్మెకముల ఘోరవనమని—ల.స , వాలుజంతుల ఘోరవనముని — న , వాల్మృగముల ఘోరవనమని — వా కొన్ని ప్రతులు. 10 యెరుగక—ఆ.ఈ. ఋ ఒ క.ఖ ట త.బ ; తలపక—అ ఓ ఔ.చ ద.వి శ.ష 11 యునికియేమి– ఈ ఊ.ఐ ఓ.గ ప 12 మాయయొక్కొ–ల ; మాడ్కినొక్కొ – య , చూడ్కి యొక్క – భా.కూ.

180 1. నీళ్లు ద్రావుదురని – గి$_1$. పెక్కు ప్రతులు. 2 పత్ర – ఖ ట న.లలో లేదు ; పత్రపుట్టికల – పెక్కు ప్రతులు

181 1. దూరస్థులుగా – కొన్ని ప్రతులు; పురవస్థలగా – గి$_1$. 2. నిలయస్థుల జేసె – వ. 3. జొనిపె — అ గి$_1$.చ.ద వీ శ ష స. 4. నిష్ఠురు డగుచుఁ — క , నిష్ఠుర బుద్ధిన్ — స ; నిశ్చలబుద్ధిఁ – వ; నిశ్చితబుద్ధిన్ — బ , నిశ్చయబుద్ధిన్ — ఐ

182 క. కులపాంసనులై యహితంబులు సేయుచు నుండు చుట్టములఁ బొందక యి
మ్ముల నుండు[1]వాఁడ పుణ్యుఁడు, వెలయఁగ గ్రామస్థితైక[2]వృక్షము
పోలెన్.

183 క. పరహిత [1]ఫలవంతులు సుస్థిరమూలాన్వితు [2]లపాపధీరతులు పర
స్పరసంశ్రయమున జీవింతురు [3]మనుజులు వనములోని ద్రుమముల
పోలెన్.

184 వ. అని ధృతరాష్ట్రబాంధవంబు [1]నిందించుచు నిబిడాంధకారనీ
రంధ్రంబులయిన [2]దిశలు [3]సూచి యున్నంత జనరభసంబు దవ్వుల
వీతెంచిన [4]ముందటం బురంబు గలుగవలయు [5]వీరలు మేల్కొనునంతకు
నేనిచ్చోట [6]నేమరకుండవలయునని.

185 క. ఆకాననాంతరంబునఁ, [1]ప్రాకటభుజవిక్రముండు పాండవవజ్ర
ప్రాకారుఁడు [2]జాగరమున. [3]శోకమనస్కుఁడయి పవన[4]సూనుం డుండెన్.

182 1 వాడు - కొన్ని ప్రతులు 2. వృక్షముపోలెన్ - ఋ.ఖ.చ.ప.శ ష.

183 1. ఫల - పెక్కు ప్రతులు: బల - అ.ఎ ఔ.ఖ డ బ.ఖాసం య శ; ధన — వా
2. లపారధీయుతులు - చ.జ.ద.వీ శ స ; లపారధీమతులు - య ; లపారధి
క్కృతుల్ - ఆ.ఖ 3. పుణ్యులు - ఈ.ఊ ఎ ఒ ఔ.గ జ.త.ప.వ

184 1. నిందించి — ఔ.ర.ల ; నిందింపుచు - ఆ ఐ.ఓ.డ.త 2. నలుదిశలు - న
3 చూచుచు - ఒ.ఖ.త.ఖాసం.ర కొన్ని ప్రతులలో 'యున్నంత' లేదు; కలయం
జూచి — ఔ.న. 4 ముందరనగరంబు — మ. 5. నిచ్చోటనేమఱియునికి
యుచితంబుగాదని - వా.శ. కొన్ని ప్రతులు. 6. ఏమరకయుండవలెనని — మ
ఏమఱియునికి కార్యంబుగాదని - వ; ఏమఱకుండవలయునని - $గ_1$.చ.ద.వీ.శ.ష.

185 1. ప్రాకటముగ ధైర్యుండగుచు - క. 2. కాపుండెను - ఐ.మ ; దానుండెను —
న. జాగరమున — ఖాసం.స; జాముండెను — వా; దుండనంతనశోక - ఔ ;
నంతట ఘనశోకమనస్కుఁడయి — ఖ 3. శోకస్థితితోడ - న. 4. సూనుడు
కడిమిఁ - పెక్కు ప్రతులు ; సూనుండున్నన్ — జ.స , సూనుండుండెఁ —
ఖాసం ; సూనుండంతన్ - వా కొన్ని ప్రతులు.

186 వ. తత్సమీపంబున [1]బాలసాలతరుషండమండపంబుననుండి హిడింబుఁడను నొక్కరక్కసుండు [2]వారిదవ్వులం జూచి మైపెంచి రూక్షకేశంబులు [3]విదిర్చి యావులించి నీల్గి నీరసవన్యమృగమాంస[4]ఖాదనజాత[5]నిర్వేదన పరుండనయి [6]పెద్దకాలంబునకు [7]మానవమాంస[8]ఆస్వాదింపం గంటి నని తనచెలియలి హిడింబ యనుదానిం బిలిచి యిట్లనియె.

187 ఉ. ఇందుల [1]కిమ్మొయిన్ మనుజులెన్నఁడు వత్తురె [2]వత్తురేని యా నందముఁ [3]బొంది సిర్భయమునన్ శయనింతురె యిట్లు వంటయిల్ కుందెలు సొచ్చె వేగచని కోమలి వారలఁ జంపి తెచ్చి [4]నా కొందఁగ వండిపెట్టుము [5]రసోత్కటమానవమాంసఖండముల్.

—: హిడింబ భీమసేనునింజూచి మోహించుట :—

సం. 1-139-1

188 వ. అని [1]పనిచిన నదియును నతిత్వరితగతిం జని ముందఱ వారల డాయ శంకించి యొక్కవృక్షంబుమఱువునం [2]గొండొక ప్రొద్దుండి.

186 1 బాలరసాల తరుషండమండిత మంటపంబున — ర. బాలసాల రసాలతరు — య.ల, బాలరసాలతరుషండమధ్యమండపంబున — మ, బాలలతాతరుషండ మండపంబున — చ ద వీ శ ష, మంటపము - అని పెక్కు ప్రతులు 2. వారలం జూచి — పెక్కు ప్రతులు. 3. విదిర్చి — $గ_1$ పెక్కు ప్రతులు ; విదల్చి — న, విదిల్చి — ల 4. ఖాదనచేతోనిర్వేదనపరుండయి — మ 5 నిర్వేదనుండనై — ఋ.ఎ.ఐ ఒ ఖ.గ. 6 పెద్దగాలంబు — ర. కొన్ని ప్రతులు. 7. మానుష — $గ_1$.చ.ద.మ.ర వి.శ.ష, మనుష్య — అ ఆ ఔ. 8. ఆస్వాదించగలిగెనని — ఒ.త

187 1. కెమ్మొయిన్ — పెక్కు ప్రతులు. 2. వచ్చిరేని — భాసం. వా.శ. కొన్ని ప్రతులు ; వత్తురేని — అ.ఋ.ఐ.జ.త 3 తోడ — ఊ. 4 నాకుందగ — ఆ.ఈ.ఊ ఎ.ఓ.ఔ.క గ.ఙ డ.ద న ప.బ ర.ల ; యింపొందగ — అ. 5 రసోత్కర మానవమాంస — ర.

188 1 పంచిన — కొన్ని ప్రతులు 2 కొండొకప్రొద్దు — $గ_1$.ల.ర పెక్కు ప్రతులు, గొంత ప్రొద్దుండి — నా

189 మ. వనజాతాయతనేత్రు నున్నతబృహద్వక్షస్స్థలుఁ సింహసం
హననుం బాండవసింహమున్ హృదయజన్మాకారు నుద్యన్మహా
శనికల్పస్థిరబాహుఁ జూచుచు మనోజాతాగ్నిసంజాతవే
దనయై రాక్షసి [1]కామరూపధరమర్త్యస్త్రీస్వరూపంబు[2]తోన్.

190 క. వితతబహురత్నరుచిశో,భితభూషణములు వెలుంగ బెడఁగగు నవపు
ష్పితజంగమలత[1]క్రియను,న్నతకుచ యనుదెంచెఁ బవననందను డాయన్.

191 క. రమణి నిజభ్రాతృనియో,గముఁ దలఁపక యపుడు భీముఁ[1]గదిసెఁ బతిస్నే
[2]హము కామినులకు బలవం,తము పెఱనెయ్యములు వేయుఁ దత్సదృశ
ములే.

192 వ. ఇట్లు మన్మథ[1]వ్యథాశిథిలితమానమానసయయి తనయొద్దకు వచ్చు
దానిం బవమానసూనుం డవమానపూర్వకంబున నీవెందులదాన వింక
[2]ప్రొద్దిందుల కేఁవచ్చి తెటవోయె దెడగలిగి పొమ్మనిన విని హిడింబ
యిట్లనియె.

193 క. జననుత యేను హిడింబుం,డను [1]రక్కసు చెలియలం బ్రియంబున నినుఁ జూ
చినయప్పుడ గోలెను గడు, [2]మనోభవనిపీడ్యమానమానస నయితిన్

189 1. కామరూపధరి — అ ఐ ఔ జ డ 2. నఁ — అ ఋ.ఊ.ఎ.ఐ.ఓ.ఔ. క.జ.ప.ర.

190 1. పోలెను లతాంగి – ఏ ఐ.క ద ప శ.ష, ప్పు,ష్పితజంగమలతపోలె, స్లతాంగిసను దెంచె పవననందనుడాయన్. అని రెండు పాదములు నుండును — గ$_1$.భాసం. ల ర పీ.

191 1. గవిసె – వ , గలసె – కొన్ని ప్రతులు. 2 హము – పెక్కు ప్రతులు.

192 1. వ్యథాశిథిలమానమానసయై – ల ; వ్యథాకులితమానసయై – చ.ద.వీ శ.ష. వ్యథాశిథిలీకృత – ఖ , వ్యథాపీడితయై – ఆ.బ 2 ప్రొద్దిందులకేల వచ్చితి – చ.భాసం పీ. శ ష : ప్రొద్దేలవచ్చితి – వా.శ. కొన్ని ప్రతులు.

193 1. రాక్షసు — వా. కొన్నిప్రతులు ; రక్కసు — పీ.శ.ష. కొన్ని ప్రతులు. 2. మనసిజశర — ఆ ఈ.ఊ.ఔ.క ఖ.జ భాసం. ల ; మనోజశర— అ.చ.ద.య.పీ. శ.ష.స ; మనసిజబాణప్రభిన్నమానసనైతిన్ –స.

194 క. నాకుఁ బతివయిన నిన్నుం, జేకొని మాయన్న యెగ్గుసేయక కాచున్
నాకు మఱి నీవ పతివి గు,ణాకర యిజ్జన్మమున మహాస్నేహమునన్.

195 చ. [1]ఉఱఁడు సురేంద్రుఁడైన బలియుండు హిడింబుఁడు వాని[2]బారికిన్
వెఱవనివారలుం గలరె వీరలు ముందఱెఱుంగ రక్కటా
యొఱఁగిరయేని యిట్లు దమ [3]యిండుల నుండినయట్లు మెచ్చకే
మఱి శయనింతురే కడుఁ బ్రమాదము సేసిరి [1]బుద్ధిహీనులై.

196 వ. ఇది హిడింబు వనంబు దీనింజొచ్చి [1]వెలువడుట జవుకుత్తుకఁజొచ్చి వెలువడునట్ల యాతండింతకు వచ్చు వీరితోడిదేమి నీవు నాకుఁ బతివై ప్రాణంబు రక్షించుకొని నావలన నిష్టోప[3]భోగంబులందు మేనును గామచారిణిని నీకిష్టంబై [4]నచోటికి నిన్నుఁ [5]దోడ్కొని పోవనేర్తు ననిన దానికి భీముం డిట్లనియె

197 క. విను[1]బేల యెట్టికష్టుఁడుఁ, దన [2]పురుషగుణంబు సెడఁగఁ దల్లిని దోఁబుట్టినవారి విడిచి రాగం,బునఁ జపలస్త్రీసుఖంబుఁ బొందునె చెపుమా.

198 వ అనినవిని హిడింబ వీరి[1]నిందఱ రక్షించుట [2]నీకుఁ బ్రియంబేని [3]యప్పురుషా[4]ధుండు [5]రాకుండ ముంద [6]వీరినెత్తికొని పోయెద [7]వీరలఁ బ్రబోధింపు మనిన భీముండిట్లనియె.

195 1 ఉఱుకుసురేంద్రుడైన—ల.స. 2 దాడికిన్ — మ, బారికిన్—$గ్_1$ చ ద భాసం వీ శ.ష ; వాతికిన్—ఱ.ఔ.య.ర భాకూ శ; ఘాతకున్ — ఋ.ఐ ఔ.క జ ప ల ; ఘాతికిన్—వా.శ. కొన్ని ప్రతులు. 3 యిండ్లను నిద్రితులైనయట్లయేమరి— అ.ఆ బ ర.ల.స ; ఇండ్ల బరుండినయట్లు — స; యిండ్లను నిస్పురబోవునట్లుయే — జ యిళ్ళను నుండినయట్లు — య. 4. కార్యహీనతన్—ఐ

196 1. వెడలుట - ఈ. 2. నాయందు—న. 3. భోగంబు లనుభవింపు — క.డ 4. యున్నెడలకు — క. 5 దోకొని పోవ — ల ; గొని పోవనేర్తు—అ బ య.

197 1 బాల — ప.య 2 పౌరుషగుణము సెడగ—ఆ; పురుషగుణంబు సెడగ— య

198 1 నిందఱ — పెక్కు ప్రతులలో లేదు. 2. నీకిష్టంబేని — క న 3. యిపుడ యాపురు — $గ్_1$.చ.ద ల వీ.శ ష 4 ధముండు — పెక్కు ప్రతులు 5. రాక మున్న — ఆ.క ; రాకముందరనిందర నెత్తికొని — య 6. నెటకేని వీరి నిందఱ నిన్ను నెత్తికొని పోయెద — ల. 7. వీరల ప్రబోధింపు — పెక్కు ప్రతులు ; వీరి నందఱం బ్రబోధింపు - వా.

199 తే. అధికవీరుండు రక్కసుఁ డరుగుదెంచు, నని మనంబున భయమంది [1]వనజనేత్ర
వీరి సుఖసుప్తులై యున్నవారి నిద్ర,సెడఁగ బోధింప [2]నోప నాకడిమి వినుము.

200 ఉ. [1]క్రచ్చఱ నొక్కరక్కసుఁడ కాఁడు సురాసురు లెల్ల [2]నొక్కలై
వచ్చిన నీవచూడఁగ నివార్య[3]బలోన్నతిఁ జేసి వారలన్
వ్రచ్చి వధింతుఁ[4]గాక యిటువచ్చి [5]శ్రమంపడి యున్న నిచ్చట
[6]నెమ్మెచ్చగు వీరిదైన సుఖనిద్రకు భంగము సేయ[7]నేర్తునే.

201 వ. [1]పెక్కులు వలుకక యారక్కసు [2]రాఁబనుపు మని భీమసేనుండు[3]విజృంభించి పలుకుచున్నంత నట హిడింబుండు [4]హిడింబ మసలుటకు [5]మహాక్రోధానల[6]జ్వలితచిత్తుండయి.

202 సీ. కాలమేఘంబును[1]బోలె విశాలమై [2]నీలమై దేహంబు గ్రాలుచుండ
[3]ఘనతటిల్లతల యట్లెనిమిదిదంష్ట్రలు[4]మెఱవంగఁ బండులు గొఱికి[5]పెలుచ

199 1 వనజనేత్రి — భాకూ పెక్కు ప్రతులు ; 'వనజనేత్రి' అని ఈకారాంతమునుం కలదు — భా.కూ. 2 నేర - కొన్ని ప్రతులు.

200 1. క్రచ్చు + అఱ ; 'క్రచ్చు' అనగా మాంద్యము అఱ అనగా పోగా క్ర / చ్చఱ నిలవంచి చక్కనగమక్కడ నెవ్వరికేని మచ్చలం / భెఱుగక ' అని యతితో నున్నది — భా.కూ. 2. నొక్కలై — గి$_1$.భాసం. పెక్కు తాళపత్రప్రతులు; నొక్కఁడై — వా ళ 3 బలోద్ధతిజేసి—ఆ.ఔ ఖ.ల.పి. 4. గా కిటుల వచ్చి— క ల ; గాక యిట వచ్చి — పెక్కుప్రతులు. 5 శ్రమంబడియున్న—ఖ డ.యి. 6 నిచ్చలు — అ.ఔ న.స ; నిచ్చగ — ఆ.ఉ ఊ.ఓ.గ.చ.ద.వ.బ.ల.పి.శ.ష ; నిచ్చగు (పొడవగు) భా.కూ , నిచ్చగు — జ.డ.త. 7 నెట్లగున్—ఔ.ట.

201 1. అని నీవు నాయొద్దఁ బెక్కులు వలుకక — గి$_1$ చ జ.ద.వి శ.ష. 2. రాబింపుమని — ఆ.గ.గి$_1$ చ ద.ల.వీ శ ష. 3 విజృంభించి యున్న నటహిడిం — య. 4. హిడింబ రాక మసలుటకు — ఆ బ.ర.ల 5. మహాక్రోధజ్వలితచిత్తుండై —స.ర. 6 జ్వలితుండై —ఊ.ఎ ఐ.గ

202 1. బోలి—ర. 2 లీలమై—ల. 3 ఘనతటిల్లతికలట్లెనుమిది—ఖ ; ఘనత టిల్లతలట్లయెనిమిదిదంష్ట్రలు—య ; ఘనతటిల్లతికెలట్లె నిమిది దంష్ట్రలు—స. 4 మెరయంగ ఎ ఒ.గ.జ.ద.బ.ఏ శ.ష ; కడుబండ్లు గొరికి పెలుచ—న ; పండ్లు, పంట్లు లేఖనవిశేషము భాకూలో గలదు. 5. కొనుచు — గి^{1}.య వి శ.ష. పెక్కు తాళపత్ర

నతి[6]రోషలోహి[7]తాయత[8]వృత్తనేత్రముల్ దిరుగంగఁ బెట్టుచుఁ బరుష కేశ
[9]జాలంబు గాడ్పునఁ దూలంగఁ గాలోపమానుఁడై [10]చనుదెంచి మాను
షాదుఁ

ఆ. డనుజఁ జూచి [11]కష్టమనుజులఁగూడి నా,పనుపు[12]సేయ కుండఁ జనునె
నీకు
ననుచు [13]నుదరిపలుక విని [14]హిడింబయుఁ గడు, వెఱచి భీమసేను
మఱువు సొచ్చె.

-: భీమసేన హిడింబాసురుల యుద్ధము :-

సం 1--141--15

203 వ. అంత.

204 ఉ. పన్నగవైరివిక్రముఁడు పాండవ[1]సింహము దానిఁ జూచి మీ
యన్నను నన్నుఁ జూడుము భయంపడకుండు[2]మ యంచు వాని [3]స
త్యున్నతిఁ దాఁకి రాక్షస[4]వధోచిత [5]నిబలగర్వ[6]మేదఁగా
నిన్ను వధించి యివ్వనము నెట్టన [7]చేసెద నిర్భయంబుగన్.

205 క. [1]చక్కఁగగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ [2]కెరలిగి యియ్యా యగు
[3]నిప్పుడు నీ

ప్రతులు 6. కోప—కొన్నిప్రాతప్రతులు 7. తాహిత – య 8 వృత్త– పెక్కు ప్రతులు ; వృత్తి - కొన్నిప్రతులు. 9. జాలముల్ – పెక్కు ప్రతులు. 10. పర తెంచు—న. 11. కష్టమనుజుని గూడి—ర. 12 సేయకుంట– ఖ.స. 13 నదరి— గి। చ శ ష; దూరిపలుక—న. 14. హిడింబయు నుండ—న

204 1 సింహుఁడు – అ.ఐ.చ.త ద ప.ల వి.శ.ష. 2. మటంచు – మ.వీ.శ.ష. పెక్కు ప్రాత ప్రతులు 3. నత్యున్నతు - వా.శ ; నత్యున్నతి – పెక్కు ప్రతులు. 4. మదోద్ధత – ఆ.ఖ.గి। చ.ద.ప వ.వి.శ ష. 5 నీబలదర్పమేదగా - చ.ద వ.వి. శ ష. 6. మింకగా - య 7. సేయుదు నిర్భయంబునన్ – అ.

205 1. చక్కనిలుమనిన రక్కసు – మ 2. నిలిచి మానుషాధమయికనీ – న ; బెరిగి పచ్చి యయ్యానిలఱు – గి।.చ.వీ శ.ష. 3 నిప్పుడ — ర. కొన్నిప్రతులు.

యుక్కును భీరముఁ [4]జూచెదఁ, [5]జిక్కక నిలుమనుచుఁ గడు [6]విజృంభించి
వడిన్

206 క. [1]చేసమరికొంచుఁ బోడువఁగ, [2]డాసినఁ దద్భుజము [3]తోనడగ్గలుఁగ జయో
ద్భాసియయి పట్టికొనియె మహాసత్త్వుఁడు భీమసేనుఁ [4]డమ్మను జాదున్.

207 క [1]నిరుపద్రవసుఖనిద్రా, నిరతాత్మకులయిన వీరినిద్రకు నస్మ
చ్చరణభుజఘాత[2]శబ్దం, బరుదుగ విఘ్నంబు సేయునని [3]వగచి[1]మదిన్.

208 క. వడముడి యారక్కసు నయ్యెడ [1]కష్టధనుఃప్రమాణ మెడగలుగఁగ [2]నె
వ్వడి నీడ్చె నల్పమృగమును, విడువక [3]గజవైరి యీడ్చువిధమునఁ
[4]బెలుచన్,

209 వ. [1]అట్టియెడ.

210 చ. చరణహతిఁ [1]మహాతరులు [2]సాల్వడి జర్జరితంబులై మహిం
[3]దొరఁగఁగ నిట్టులొండొరులతోడ మదోద్ధత[4]షష్టిహాయన

4. చెఱిచెద — మ.స ; నడచెద — ఓ.త య ; నుడిపెద — అ.శౌ.ర.స. 5 చిక్కక — ఐ.భాసం. చిక్కిన — వ; జిక్కన — వ.వా శ. కొన్ని ప్రతులు. ఇయ్యయగు — అంగీకారముగుమ — భాకూ. 6. విజృంభించుటయున్ — ల

206 1. దీనికిముందు భీముండును సన్నద్ధుండై యెగురుసనుదెంచిన రక్కసుం డగిగి — అనువచనము — ల ప్రతియందు కలదు 2. డాసిన — దడయోరభేదః. భా.సు. చేపరచు — ఒ ; చేసఱిచికొంచు — క.వీ.శ ష స 3. తోన — పెక్కు ప్రతులు ; తోడ — భాసం వా శ కొన్ని ప్రతులు. 4. డమ్మను జాశిఁ — య.ర ప.

207 1 దీనికిముందు 'ఇట్లు పట్టుకొని' అనువచనముల ప్రతిలో కలదు. 2. శబ్దము లరుదుగ — ఆ.ప య.ల. 3. వెరచి — అ 4 వడిన్ — ఊ.ప.స.

208 1 నష్ట — ఋ.ఓ గి చ.ద వీ శ.ష 2. చేడ్పడ — స. 3. మృగవైరి — కొన్ని ప్రతులు 4 పోలెన్ — వా శ కొన్ని ప్రతులు; బెలుచన్ — పెక్కు ప్రతులు.

209 1 ఈ వచనము పెక్కు ప్రతులలో లేదు.

210 1. మహాతరులు — స, లతాతరులు — వా పెక్కు ప్రతులు ; శిలాతతులు — బ. 2 చాల్పడి — ఆ తి న. భా.కూ ; సాల్పడి — ఓ.డ.య 3. దొరుగగ — పెకు— ప్రతులు ; దొరుగుచు నుండ నొండొరుల — ఋ.క ఖ.గ. 4. వృత్తినుద్ధత క—

ద్విరదములట్లు ఘోరరణవీరులు సేసిరి మల్లయుద్ధము
ద్ధురబలులై సమీరణసుతుండు హిడింబుడు [5]దద్వనంబునన్.

211 క. ఘనపదఘాతజాతధరారేణుప్రకరధూసర [1]శరీరకులై
వారిద్దఱు నొప్పిరి నీహారచ్ఛన్నంబు లయిన యద్రుల పోలెన్.

212 క. ఆరాక్షసుండు భీము న,పారభుజాబంధన[1]మున బంధించి మహా
[2]ధీరధ్వని రోదోంతర, పూరితమగు[3]నట్లుగాఁగ బొబ్బిడి యార్చెన్.

213 వ. అమ్మహాధ్వని విని కుంతియుఁ గొడుకులును మేల్కని తమసమీపంబున నతిమానుషంబైన రూపసౌందర్యంబులతో నున్న హిడింబం జూచి యిది వనదేవతయో సురకన్యయో యనుచు విస్మయంబంది రంతం గుంతి [1]శాంతవచనంబుల [2]నీవెందులదాన విట [3]కేలవచ్చితని యడిగిన నది యిట్లనియె

214 సీ. నీలజీమూతంబులీల [1]నాకేపించి నల్లనై [2]తోఁతెంచు నల్ల[3]గృహాము
గల హిడింబుండను [4]బలితంపురక్కసు చెలియల నాతండు వెలయ మీకు
రోయక యహితంబు [5]సేయనన్ బంచినఁ జనుదెంచి యేను మీతనయు [6]నందు
బతిబుద్ధిఁ [7]దాల్చి [8]యుద్ధత[9]మన్మథార్తనై మసలిన నసుర వచ్చి

ఋ క.ఖ గ జ; భీమునకు అదియునునై బొమ్మిదోయేడు — ఖా.కూ. 5 తద్వ నంబులోన — న

211 1. శరీరులునై — ఋ.ఐ

212 1. ముల — కొన్నిప్రతులు, ముల బాల్పడుచుమహా—య 2. వీరధ్వని — కొన్ని ప్రతులు. 3. నట్లయుండ బొడుచుచునార్చెన్—ఓ మ; నట్టులుండ—చ.ద శ.ష

213 1. సాంత్వన వచనంబుల — అ ఐ ఌ. 2. నీవెవ్వరి — వా శ. కొన్ని ప్రతులు నీవెందుల — అ.ఓ చ.ద.వీ.శ.ష. 3. యేల — వా శ. కొన్ని ప్రతులు; యేక తంబవచ్చితి — ఆ.స, యేకతంబ యిచ్చటికేల వచ్చితివని — ఔ, కేలవచ్చితని — వీ.శ.ష కొన్ని ప్రతులు.

214 1. నాకేపించు — కొన్ని ప్రతులు 2. యున్నట్టి యల్లగృహాము — ఆ 3. యొడలు — మ; తనువు — న. 4. బలితంబు — ఎ. 5 సేయంగ — ఈ.ఎ.ఐ. డ.త.వ. 6 వలన — గ.చ.వీ.శ ష 7. దలఁచి — మ; చేసి — ఖ. 8. యున్నత — కొన్ని ప్రతులు, యుద్గత — అ స. 9. మదనార్తనై — ఋ.

తే. యలిగి మీ[10]తోడ నన్నును [11]గలయఁబట్టి, మ్రింగనున్న నయ్యసుర
తోడం గడంగి
మల్లయుద్ధంబు సేయుచు నల్లచోట, [12]నున్నవాఁడు మీసుతుఁడు
దర్పోన్నతుండు.

215 వ. నన్నును మిమ్మును [1]రక్షించి యారక్కసు నుక్కడంగ నశ్రమంబున
[2]నిప్పుడు చంపుం జూడుండనిన నందఱు లేచి యుద్ధతులై మల్లయుద్ధంబు
సేయుచున్న భీమహిడింబులం జూచిరంత నచ్చోటి[3]కిం జని యర్జునుండు
భీమసేనున కిట్లనియె.

216 ఉ. [1]తూర్పరుణంబుగాఁ దొడఁగె దుష్ట [2]నిశాచరవేళ యయ్యెడున్
మార్పుము కాలయాపన [3]మమర్పక యప్పిశితాశిఁ బట్టి పా
[4]లార్పఁగనేల నావుడు బలాఢ్యుఁడు భీముఁడు మల్లవిద్య నే
ర్పేర్పడఁగా [5]హిడింబు బలహీనపరాక్రముఁ [6]జేసెఁ జెచ్చెరన్

10 తోన — కొన్ని ప్రతులు ; 11 గలయఁబెట్టి — ఒ గి, ట డ య.శ.ష.
12 నున్నతఁడెమీ సుతుడు దర్పోన్నతుండు — య.

215 1 నద్ధరించి — ఋ ఖ $గ_1$.చ.ద.వి శ ష 2. నితఁణంబ — ఋ.ఒ గ.బ ;
నితఁణంబు — ఖ 3 కిడాయంజని — ర

2.6 1 తూర్పరు...మార్పుము...ప/ ల్లార్పగ...నే ర్పేర్పడ — అనువిధముగా
సంయుక్తా దశయందును - శకటరేఫముండవలయు ననుటకు ద్విరేఫవర్ణ
వర్ణనములో నీ పద్యము ప్రమాణముగా నీయఁబడినది. పుట 105 భారతము
'అప్పకవి కృతశకట రేఫనిర్ణయము' అను గ్రంథము నందీపద్యమే 'శకటరేఫము
సంయుక్తా దశయందు సాధురేఫముగా మారు' ననుటకుదాహరింపఁబడినది.
పుట 97. 2 నిశాచరవేళతీరెడున్ — తీరెడున్ — ప్రవర్తించఁగలదు రౌద్ర
ముహూర్తము వస్తున్నదనుట భాకూ ఇచ్చటి మూర్తము పురస్సంరజ్యతే
ప్రాచీ పూర్వాసంధ్యా ప్రవర్తతే రౌద్రేముహూర్తే రక్షాంసి భవంతి బలవంతిచ.
3 మొనర్పక — ఏ ఓ మ. 4. లార్పుమటన్న — ఊ 5. హిడింబుని విహీన
పరాక్రముఁజేసి — చ్వ; హిడింబు నతిహీనపరాక్రముఁజేసి — ల స. 6. జేసి —
అ.ఒ ఐ.ట.య.

217 క. వడి నసురవాత ముక్కున, నుడుగక రక్తప్రవాహ [1]మొలుకుచు నుండన్
గడ[2]కాలు వట్టి వానిని, [3]మడవక పవనజుఁడు నూఱుమాఱులు [4]వీచెన్.

218 ఆ. లావు సెడఁగ నిట్లు వీవంగఁ బడి గత, [1]చేష్టుఁడయిన యసురఁ జిక్కఁబట్టి
నేలఁబెట్టి వాని[2]కోలెమ్ము [3]బల్లన, విఱిచి నడుము [4]ద్రుంచి [5]వీచివైచె.

219 వ అట్టిచిత్రవధం జూచి [1]చిత్రీయమాణచిత్తులై భీమసేనుపరాక్రమంబు వొగడుచు నందఱు హిడింబానుగమ్యమానులై [2]చని రట్లరుగునెడ భీముండు హిడింబ రాకఁ గోడంబడక రాక్షసులు వైరంబుఁ దలంచి [3]మాయలు సేయుదురు కావున నీవు మాతోడ రావలవదు నిన్ను విశ్వసింపము [4]నీవును మీయన్న వోయిన [5]తెరువున పొమ్మనిన నది భయంపడి వడవడ వడంకుచున్న దానిం జూచి కరు[6]ణారసార్ద్రచిత్తుండయి ధర్మరాజు భీమున కిట్లనియె.

220 తే. వధకు [1]నర్హుఁడై వచ్చినవానిఁ జంపి, తదియు ధర్మువ యిది [2]చాల నబల దీని
కలుగఁ [3]జనదాత్మరక్షకు నగ్గలంబు, ధర్మరక్షయ యుత్తమధార్మికులకు.

221 క. ఆపద [1]యైనను ధర్మువ, ప్రాపుగ రక్షింపవలయుఁ బరమార్థము ధ
ర్మాపాయము ధార్మికులకు, [2]నాపద జన్మాంతరమున ననుగత మగుటన్.

217 1 మొలకఁగనలుకన్ — ఓ.వా.శ. 2 కాలు — పెక్కు ప్రతులు భా.కూ.శ; కాళ్ళు — భాసం.వా.వి కొన్ని ప్రతులు. 3 ముడువక — ఋ.ఓ.చ.శ.ష; నుడవక — ఏ.ఖ.గ.ద.ర 4 నీడ్చెన్ — జ

218 1. చేవుడయిన — పెక్కు ప్రతులు 2 వెన్నెముకచప్పున — గ. 3. భల్లన — కొన్ని ప్రతులు; పెల్లున — మ, తెల్లను — స. 4 దెంచి — పెక్కు ప్రతులు. 5 విసరివైచె — ల.న

219 1 చిత్రాయణ—పెక్కు ప్రతులు; విస్మయమాన—మ. 2 యరిగిరంత — కొన్ని ప్రతులు 3 పెక్కుమాయలు — ల 4 నీవును — కొన్ని ప్రతులలో లేదు 5 తెరువునం బొమ్మనిన — అ.య. 6 ణాయత్తచిత్తుండై — గ$_1$.మ. కొన్నిప్రతులు

220 1 నర్హమై—ఏ.క.ట 2. జాల యబల—పెక్కుప్రతులు. 3 దగదాత్మ — య.ల.

221 1 లైనను—కొన్ని ప్రతులు. 2 నాపదలెడ బాపు నిశ్చితాత్ములఁ జేయున్ —క; నాపద జన్మాంతరంబు — ఊ.ఎ.ప.

222 వ. [1]దీనియందు రాక్షసభావం బుపలక్షింప వలవదు మాకు నాత్మీయ[2]బుద్ధియ యుండు వనిన హిడింబ ధర్మరాజునకుం గుంతీదేవికి మ్రొక్కి యేకాంతంబునఁ గుంతికిట్లనియె నవ్వా సర్వప్రాణులకు సామాన్యంబయ్యును మనోజరాగంబు వనితల [3]కసహ్యంబయి [4]విశేషంబయి యుండు నేను వృకోదరునిమిత్తంబు మదనబాణబాధితనయి నాచుట్టంబులనుం జెలులను విడిచితి నాయిష్టంబు మీరు [5]గావింపని [6]నా డిప్పుడ ప్రాణంబులు విడుతు నన్ను రక్షించిన మీకు నిష్టంబులయిన వానినెల్లం [7]దలంచి చేయుదు నిమ్మగ్గానియెడ మిమ్ముందఱ నెత్తికొని మీ[8]మెచ్చిన చోటికిం బోవనేర్తు నాపలుకులు నమ్మునది యే నతీతానాగతవర్తమానంబు లెల్లను దెల్లంబుగా నెఱుంగుదు వలయు[9]నేని యనాగతంబు సెప్పెద వినుండు [10]ముందట నొక్కసరోవరంబును నొక్క వనస్పతియునుం గలవవి రెండును శాలిహోత్రుండను మహామునిచేతం దపఃప్రభావంబునం బడయం బడినయవి యక్కొలనినీళ్లు [11]త్రావిన వారికి నెన్నండును నాఁకలియును నీరువట్టును [12]లేవ్వనస్పతియు శీతవాతాతపవర్షంబులవలన రక్షించు మీరలందున్న మీకడకుఁ గృష్ణద్వైపాయనుండు వచ్చి [13]మీకు హితోపదేశంబు సేయునని చెప్పిన

222 1. 'క' ప్రతిలో నీ వచన మీ క్రిందివిధముగా నున్నది. అనియుధిష్ఠిరుండు వృకోదరు కోపం బుపసంహరణంబు చేసి హిడింబ భయంబువలనఁబాపె అంతనది కుంతీదేవి కాంతంబ యిట్లనియె — క. 2 బుద్ధియయ్యెడు — అ.ఆ, బుద్ధికి ననుగుణంబై యుండు — ఖ.ట, బుద్ధియైయుండు — న. కొన్ని ప్రతులు; బుద్ధి కొన్నింట లేదు. 3 కగ్గలంబయి — పీ.శ.ష కొన్ని ప్రతులు; కసహ్య విషయంబై యుండు — జొ 4 విశేషంబయి — కొన్నింట లేదు. 5 సలుపకున్న నిప్పుడ — య; తీర్పని నాఁడు — ఛా కూ. 6 నాడు ప్రాణంబులు — కొన్ని ప్రతులు. 7 దలంచి నప్పుడ — అ చ.ద.పీ.శ ష; దలంచిన యప్పుడ — ల. 8. చెప్పిన — ఈ.ఎ.ఏ.గ.బ, వలసిన — ఓ చ ద.పీ.శ.ష. 9 నేని ననాగతంబు — గి। భాసం పెక్కు ప్రతులు; నేని యొక్క యనాగతంబు — ల; హిడింబ తాను 'అనాగతవృత్తాంత వేదిని' అని చెప్పిన యంశము ఒక్క పి.పి.యస్. ప్రతియందు మాత్రము కలదు ఆది — 151 అధ్యాయము — 991 శ్లో — ప్రతిలోను చిత్రశాలా ప్రతియందును కానరాలేదు 10 ముందర — కొన్ని ప్రతులు. 11. త్రావిన నవ్వనస్పతి ఫలంబులుపయోగించిన వారికి నెన్నండును నాఁకలియు నీరువట్టును లేదు — ఊ.జ; త్రావిన వారి కెన్నడును నీరు వట్టులే దవ్వనస్పతి ఫలోపయోగంబున నాకలియును లేదు మీరలందున్న — ర. 12. వవ్వనస్పతియు శీతవాతాతపవర్షంబులవలన రక్షించు — అను సీ భాగము పెక్కు ప్రతులలో లేదు. 13. మీకు — కొన్ని ప్రతులలో లేదు.

223 క. విని కుంతియుఁ బాండవులును, మనమున విస్మయముపడి సమంజసభావం
బున దాని దివ్యవనితయ,యని తద్దయు నాదరించి రప్పుడు కరుణన్.

224 వ. అంత దాని వినయంబునకు ననాగతంబెఱుంగుటకు సంతసిల్లి కుంతి భీమున కిట్లనియె.

—: భీముఁడు తల్లియనుమతంబున హిడింబను పరిగ్రహించుట :—

సం. 1-143-1

225 క. అన్న యిది [1]ధర్మువని మీ,యన్నను నన్నును నతిప్రియంబున నెదలో
మన్నించి యేమి [2]ననిచినఁ, గ్రన్నన మాపనుపు సేయఁ గడఁగుము [3]బుద్ధిన్.

226 క. ఇది పరమసాధ్వి దీనిని, మదినొండుగఁ దలఁప [1]వలదు మానుగఁ బుత్త్రా
భ్యుదయ[2]మగుఁ బాండుహితముగ, నిది కార్యంబని పరిగ్రహింపుము [3]నెమ్మిన్.

227 వ. అని భీమసేను నొడంబఱచి హిడింబ కనురాగంబుగాఁ జెప్పి నీవు [1]శుచి
వయి యుత్తమ[2]స్త్రీగుణంబులు దాల్చి భీమునకు మనఃప్రియంబు
[3]సేయుము పగళ్ళెల్లను మీ [4]యిష్టంబున విహరించి [5]రాత్రులు మాయొద్దని
యుండునది యని [6]నియమించిన భీముండును బుత్త్రజన్మంబగు నంతకు
దీని మీవచనంబునఁ బరిగ్రహించెదనని వారల సమక్షంబున సమయంబు
సేసెనంతఁ బాండవులు జననీసహితంబు శాలిహోత్రునాశ్రమంబునకుం
జని ప్రభాతసమయంబున నక్కొలనఁ గృతస్నానులయి సంధ్యావంద
నంబులుదీర్చి శాలిహోత్రుచేతం బూజితులయి [7]తద్వనస్పతిచ్ఛాయా
శీతలతలంబున విశ్రమించి విగతక్షుత్పిపాసులై సుఖంబున్నంత.

225 1. ధర్మువగు - కొన్ని ప్రతులు 2 పంచిన — పెక్కు ప్రతులు. 3. భక్తిన్ — పెక్కు ప్రతులు

226 1. జనదు — పెక్కు ప్రతులు 2 ముగమాకు హితముగ — ల 3. పేర్మిన్ — అ జ, దీనిన్ — క ; బుద్ధిన్ — త

227 1 సుచిత్తవై — ఈ.ఊ.ఋ.ఎ.ఒ.క.ఖ గ జ ట 2. స్త్రీరూపగుణంబులు — అ.వ.మ.ర. 3 సేయుచుబగ - పెక్కు ప్రతులు 4. యిష్టంబైనచోటుల — చ ద.మ.ల వి.శ.ష. 5. రాత్రులెల్ల — అ ఓ.ఔ.త. 6 హిడింబ నొడబఱచి — గి.ల ; హిడింబ నియమించిన. 7. తద్వనస్పతిచ్ఛాయాతలంబున — అ ఇ.య, చ.ద.వి.శ.ష. తద్వనస్పతి తలంబున — ర. కొన్ని ప్రతులు.

-: పాండవులకు వ్యాసుఁడు హితోపదేశము చేయుట -

సం. 1-144-7

228 ఉ. పుణ్యతపో[1]మయుండు మునిపూజ్యుఁడు బ్రహ్మసమప్రభుండు బ్ర
హ్మణ్యుఁడు ప్రాంశు పైణ్యజలదాసితవర్ణుఁ డశేషకిల్బిషా
రణ్యదవానలుం డగు పరాశరనందనుఁ [2]డేఁగుదెంచెఁ ద
త్పుణ్య[3]చయస్వ[4]రూపమును బోలెఁ గరంబు మనో[5]ముదంబుగన్.

229 వ. ఇట్లు వచ్చిన వేదవ్యాసమునీంద్రునకు నందఱు నతిభక్తి నమస్కరించి యాసనార్ఘ్యాదివిధులం బూజించి యున్నవారలం [1]గరుణార్ద్రదృష్టిం జూచి కృష్ణద్వైపాయనుం డిట్లనియె.

230 [1]పద్మకము. కొడుకుపల్కు విని కూడ[2]దు నాక దురాత్ముఁడై
కడఁగి మీకు నపకారము సేసి ధరిత్రి వె
ల్వడఁగఁ బంచెఁ గడుఁ బాపమతిన్ ధృతరాష్ట్రుఁ డె
య్యెడల దుర్జనుల నేమఱి నమ్మఁగఁ బోలునే

228 1. ధనుండు — ప. 2. ఏగు— అరసున్నలేనిరూపము — గి.శ.ష 3. ఫల — చ.త.ద వీ శ.ష. 4 రూపుడును — ద వీ శ ష. 5 హారంబుగన్ — అ ఋ. ఐ ఒ.క ద.బ.మ.ర ; ముదంబునన్ — ల.

229 1 కరుణారసభరిత దృష్టింజూచి — గి చ.ద య ల పీ.శ.ష.

230 1 పద్మకమునకు బదులు ద్రుతవిలంబితము అని అ ఋ ఐ.ఖ.ట డ.బ మ య. ప్రతులందు కలదు. ఇది ప్రామాదికము. అప్పకవి చెప్పిన పద్మకవృత్తయతిస్థానము దీనికి సరిపడుట లేదు. 2 దనాక - ర. కొన్ని ప్రతులు.

231 వ. దీని నెఱింగి మీకు హితోపదేశంబు [1]సేయవచ్చితి [2]నిఖిల ధర్మవిదులరయి [3]వినీతులరయిన మీకు బాంధవ[4]వియోజనంబయిన యీకర్మంబు పురాకృతంబు దీనికి శోకింపవలవదు కొండొకకాలంబునకు మీరును బాంధవులం గలసి యెప్పటియట్ల [5]రాజ్యంబు సేయుదు రది శాలిహోత్రు తపఃప్రభావంబున నైన కొలను దీనిజలంబు లుపయోగించిన వారికి బుభుక్షాపిపాసలు [6]లేవివ్వనస్పతియును శీతవాతాతపవర్షంబులవలన రక్షించు నిందొరు లెఱుంగకుండఁ [7]గార్యార్థులరై కతిపయ [8]దినంబులుండి యేకచక్రపురంబున[9]కేఁగి యందు బ్రాహ్మణభావంబున బ్రాహ్మణగోష్ఠి నుండి నాఁడాక [10]ప్రతీక్షించి యుండునది యని [11]కఱపి తనకు వినయావనతులయి కృతాంజలులయిన మనుమల దీవించి కౌఁగిలించుకొని [12]బాష్పపూరితనయనయయి [13]మ్రొక్కియున్న కోడలి నూఱార్చి [14]నీకొడుకు ధర్మనిత్యుం డీయుధిష్ఠిరుండు నారాయణభుజంబులం బోని తన[15]నలువురు దమ్ముల బలంబున సర్వపార్థివుల [16]శాసించి సార్వభౌముండై రాజసూయాశ్వమేధాదిక్రతువులు సేసి పితృపైతామహంబైన రాజ్యలక్ష్మి ననుభవించుచుం గురుకులంబు నెల్లఁ బవిత్రంబు సేయునని శోకోపశమనంబుఁ జేసి హిడింబం[17]జూచి దీని పేరు కమలపాలిక యిది భీమునకు వశవర్తినియయి పరిచరించి మహాసత్త్వుండయిన కొడుకుం[18]గాంచు నాతండు మిమ్మందఱ [19]నాపద్విషయంబుల నుద్ధరించు నని చెప్పి మునివరుండు తిరోహితుండైన.

231 1. సేయుదునని వచ్చితి – పెక్కు ప్రతులు. 2. నిఖిల ధర్మవిదులయిన మీకు – మ, ధర్మార్థవిదులై 3 వినీతాత్మకులైన–ఆ.ఎ.ఔ ట న.య ర; వినీతాత్ములరయిన–ఋ ఓ.ట. 4 విరోధంబైన – ఖ.గ$_1$ చ.ద.భా సం.వీ.శ.ష. 5. సుఖంబుగన రాజ్యంబు – అ గ$_1$ చ జ న ప ర.ల.వీ శ ష. 6. లేవు మరియు నివ్వనస్పతియు – కొన్ని ప్రతులు 7 కార్యార్థులై – అ ఐ ఒ క య 8 కాలంబుండి – పెక్కు ప్రతులు. 9. కరిగి – పెక్కు ప్రతులు. 10 ప్రతీక్షించుచుండునది – కొన్ని ప్రతులు 11. పలికి – మ 12. బాష్పాకులిత – ఊ ఋ ఎ.ఒ.త. 13. తనకు మ్రొక్క – ఓ.డ.న య.ర. 14. కొడుకులు ధర్మనిత్యు లీయుధిష్ఠిరుండు – గ$_1$.చ ద.బ.భా సం.వీ శ ష. 15. నలువురు తమ్ముల – గ$_1$.య. కొన్ని ప్రతులు 16. సాధించి – ఏ ఖ జ త ర; జయించి – ఓ.ఔ 17 జూపి – ఋ ఏ.ఒ.ఖ.ట. డ.య ల 18. బడయు – గ చ.ద వీ శ.ష 19. నాపత్సమయంబున – ల; నాపద్విషయంబుల – ఆ.ఈ.ఊ.ఏ ఔ బ మ.ర.

232 క. అమ్మునివరుకఱపిన మార్గమ్మునఁ బాండవులు విగత[1]కల్మషు లవిషా
దమ్మున సుఖముండిరి విన,[2]యమ్మెప్పఁగ శాలిహోత్రునాశ్రమభూమిన్.

233 వ. [1]అంత.

234 చ. పవన[1]తనూజుఁ డక్కమలపాలిక చేత [2]వినీతుఁడై మహో
ర్ణవవృత[3]భూమిలోఁ గల వనంబుల హంసబలాకసారసా
రవరుచిరాపగావరసరఃపులినంబులఁ బర్వతంబులన్
వివిధవిహారుఁడై యనుభ[4]వించె నభీష్టమనోజభోగముల్.

— హిడింబయందు ఘటోత్కచుండు పుట్టుట :—

సం. 1—143—27

235 చ. నరవరుఁడైన భీమువలనం బ్రభవించె హిడింబకున్ సుతుం
డురుతరభీమరూపుఁడు ఘటోత్కచనాముఁడు విస్ఫురద్భయం
కర[1]వదనంబు [2]శంకునిభకర్ణములున్ [3]వికృతాతులుం బయో
ధర[4]వరవర్ణమున్ [5]వికటదారుణదంష్ట్రిలు నొప్పుచుండఁగన్.

232 1. కల్మషులుప్రమో — గి. చ.వ.వీ.శ.ష. 2 యమ్మెనరగ — క గ.జ.

233 1 ఈ వచనము పెక్కింట కానరాదు

234 1. సుతుండునక్కమల — గి₁.చ.ద.వీ.శ.ష. 2. గృహీతుఁడై — ల.భాసం. అధో జ్ఞాపిక. 3. భూములంగల — చ.ద శ.ష 4. వించుచునుండెనభీష్ట — య

235 1. వదనుండు — ఋ ఒ. 2. శంఖ — పెక్కు ప్రతులు మూలము నందు, 'శంకుకర్ణం విభీషణమ్' అని యున్నది. 3. వివృతాతులు — మ 4. సమ — గ.న.స ; రుచివర్ణముం — య 5. కుటిల — స.

236 వ. ఇట్లు సద్యోగర్భంబునం గామరూపధరుండై ఘటోత్కచుండు పుట్టి తత్క్షణంబ నవయౌవనుండును ననేకాస్త్రశస్త్రకుశలుండును నపరిమిత రాక్షసపిశాచబలపరివృతుండును నై తల్లిదండ్రులకుం గుంతీదేవికి మ్రొక్కిన సగ్రనందనుండగుట నందఱును [1]గరంబు గారవంబునం గొని యాడం గొన్నిదినంబు లుండి మ్రొక్కి [2]నాం డంజలిపుటఘటితమస్తకుం డయి రాక్షసపిశాచబలంబులతోడ నాయిమ్ముల నుండెదం బనిగల యప్పుడు నన్నుం దలంచునది [3]యక్షణంబవత్తునని యందఱిచేత ననుజ్ఞాతుండై తల్లిం దోడ్కొని యుత్తరాభిముఖుండయి యరిగె [4]నిట పాండవులును శాలిహోత్రునొద్ద ననేకధర్మశాస్త్రనీతిశాస్త్రంబు లభ్యసించి యమ్మునివరు వీడ్కొని [5]చని విదర్భమత్స్యత్రిగర్తకీచక విషయంబులు గడచి [6]యేకచక్రంబను నగ్రహారంబు [7]గని.

-: పాండవులు ఏకచక్రపురంబున విప్రగృహంబున నుండుట :-

సం. 1-145-1

237 క. లలితజటాజిన[1]కుశవల్కలధరులై వేద మొప్పంగాం జదువుచు ని మ్ముల బ్రహ్మ[2]చారివృత్తిని, [3]వెలయంగ నందుండి రొక్క విప్రగృహము నన్.

236 1 గరంబు — కొన్నింట లేదు. 2 నాడు కృతాంజలి — పెక్కు ప్రతులు. 3 యక్షణంబ — పెక్కు ప్రతులు, తక్షణంబ — ను; యాక్షణంబ — డ.ల.వీ; యప్పుడ — వా శ. 4 నిటం బాండవులు — గ1.భాసం వీ.శ.ష. 5. చని విదర్భ — కొన్నింటలేదు 6 ఏకచక్రాపురము, అని మూలము. ఏకచక్రామ్ గతాస్తేతు. చిత్రశాలాప్రతి ఘటోత్కచజన్మము చైత్రబహుళాష్టమి యందు — భా.కూ. 7. గనియందు — అ.ర ల.

237 1. వర — అ ఋ.ప ఒ మ.య. 2. చర్య — ఐ.త.న.ప ర.ల. 3 వెలయంగా నుండి రొక్కొ విప్రగృహమునన్ — మ.

238 క. [1]శ్రుతిఁ జదువుచు భిక్షార్థము [2]ప్రతిగృహమున కరుగుచున్న భవ్యుల మౌన
వ్రతులం [3]దృప్తులఁ జేసిరి, సతతము నందుల గృహస్థసద్ద్విజులు దయన్.

239 క. జలజప్రియతేజుల [1]వీరుల [2]ధీరుల ధరణీవలయ రాజ్యశ్రీయో
గ్యుల నిర్జేలోకో [3]భిక్షాశులఁ జేసె [4]విధాత్రుఁడంచు [5]శోకింప జనుల్.

240 క. పరమాన్న[1]భక్ష్యభిక్షా, పరిపూర్ణతరంబు లయిన పాత్రము లయ్యే
వురు నిత్యంబు నివేదింతురు దల్లికిఁ గరము భక్తితో వినయమునన్.

241 వ. కుంతియును దాని రెండుభాగంబులు సేసి యందొక్క భాగంబు భీము
నకుం బెట్టి తక్కినభాగంబు గడమకొడుకులుం దానును గుడుచుచు నిట్లు
[1]ప్రచ్ఛన్నులై యేకచక్రపురంబున [2]నున్నంత నొక్కనాఁడు ధర్మార్జున
యములు భిక్షార్థం [3]బరిగిన [4]నిట కుంతియు భీముండును దమవిడిసిన
విప్రగృహంబున [5]నున్నంత నందొక్క[6]పెట్ట యార్తధ్వని యెగసిన విని
కుంతీదేవి యెంతయు సంతాపించి భీమున కిట్లనియె.

238 1. శ్రుతి — భాసం స 2 ప్రతిగేహంబునకు నరుగుభవ్యుల — చ ద వి శ ష.
3. ప్రీతుల — భాసం వా శ, తుష్టుల — మ, దృప్తుల — పెక్కు ప్రతులు

239 1 నవిరళవీరుల ధరణి — స.శ 2. నధికుల — చ.ద వి శ ష. 3 భైక్ష్యాశుల —
అ.బు ఎ ఒ.ఓ.ఖ ట వ 4. విధాతయనియు — ఊ; విధాతయనుచు — ఖ.న.
5. శోకింపంగన్ — వ

240 1 భైక్ష — ర కొన్ని ప్రతులు, భైక్షభిస్సా — గ$_1$ చ.వి శ ష; భక్ష్యభిస్సా —
భాసం.

241 1 ప్రచ్ఛన్నవేషంబుల — ఔ; ప్రచ్ఛన్నవేషులై — త. 2. నుండునంత —
గ$_1$.చ.ద ల వి శ ష. 3. బరిగినవారైన — ఖ.గ ట ర.ల. 4.
నిటగుంతియు — గ$_1$.వి శ.ష. 5. నుండునంత — పెక్కు ప్రతులు. 6.
పెద్దయాక్రందన — ఔ.క త

242 తే. ఇందు సుఖ ముండితిమి [1]యొరులెఱుఁగకుండ, నేలొకో యిప్పుడీ విప్రునింట నార్త
రవము వీతెంచె దీని నారసి యెఱుంగ, వలయుఁ దత్ప్రతీకారంబు వలయుఁ జేయ.

243 వ. [1]పరమోపకారియైన యీబ్రాహ్మణునకు నేమిప్రియము సేయ సమకూరునో యని చింతించు[2]చున్నచో నిప్పుడెద్దియేనియు నొక్కదుస్తరంబయిన దుఃఖం బీగృహస్థున కయ్యెం గావలయు నామనంబు [3]మలమల మఱఁగెడుఁ గావున దీనిం[4]దలఁగి వీరికి మనఃప్రియంబు సేయవలయు.

244 క. కృతమెఱుఁగుట పుణ్యము [1]స,న్మతిదానికి [2]సమముసేఁత మధ్యము మఱి త
త్కృతమున కగ్గలముగ స,త్కృతిసేయుట యుత్తమంబు కృత[3]బుద్ధులకున్.

245 వ. అనిన విని భీమసేనుం డిట్లనియె.

246 వ. ఆ [1]ఎఱిఁగి నాకుఁజెప్పు [2]మిదియేమి యెవ్వరి,వలన నింతయయ్యె వగపనేల
యెంతకడిఁదియైన [3]నిదియేను దీర్చి యీ,విప్రునకుఁ బ్రియంబు విస్తరింతు.

247 వ. అనినం గుంతి యట్లచేయుదు నని చని దుఃఖపరవశులయి పరిదేవనంబు సేయుచున్న వారలంజూచి యడుగ నేరక మిన్నకున్నంత బ్రాహ్మణుండు దన బాంధవులు విన నిట్లనియె.

242 1. పరులెరుగ — పెక్కు ప్రతులు.

243 1. ఈ వచనము య ప్రతిలో లేదు. 2. చుండుదు నిట్టిచో — ఖ.గ$_1$.చ.ద వి శ.ష. 3. మలు — వా శ; మల — పెక్కు ప్రతులు. 4. నెఱింగి — అ; దలగి — ఈ; దలంగించి — జ వి; దగిలి — వా.

244 ఈ పద్యము డ ప్రతిలో లేదు. 1. సమ్మతి — ఈ.ఖ గ.చ ద. 2. మధ్యమమది — గ. 3. పుణ్యులకున్ — అ.ఆ.ఊ.ఐ.ఒ.ఓ.గ.జ.ద.భాసం.

246 1. ఇ ప్రతియందీ భాగము లేదు. ఉ ప్రతిలో 246 నుండి 260 వఱకు పద్యములు లేవు. ఏ ప్రతిలో పత్రములు లోపించినవి. ఎరుగ నాకు — ఔ.య. 2 డిదియేమి — పెక్కు ప్రతులు. 3. యెదిరివిదర్చి — ఋ; యెదిరిని దీర్చి — ఎ.

—: బకున కాహారముగాఁ బోవుటనుగూర్చి బ్రాహ్మణ
కుటుంబము విచారించుట :—

సం. 1-145-20

248 క. [1]నలసారము సంసార మ,ఖిలదుఃఖావహము భయనికేతన మతిచం
చలము పరాధీనం బిం,దుల జీవనమేల నమ్మెదురు [2]తత్త్వవిదుల్.

249 క. ఆదిని సంయోగవియో,గాది ద్వంద్వములు [1]దేహి యగువానికి సం
పాదిల్లక తక్కవు [2]పూ, ర్వోదయ కర్మమున నెట్టి యోగికి నయినన్.

250 తరువోజ. [1]ఏనును బ్రజలును నీధర్మసతియు నేయుపాయంబున నిబ్బారిఁ గడవఁ
గానేర్తు మెయ్యది గర్జ[2]మిందుండఁగా దేగుదమ యొండుగడ కని ముంద
రేనెంత సెప్పిన నెన్నండు వినవు యిది యిట్టిదారుణ మిమ్మెయిఁ జేయఁ
గానున్న విధియేల [3]కడవంగ నిచ్చుఁ గర్మవిపాకంబు గడవం[4]గ లావె.

251 సీ. మంత్ర[1]యుక్తంబుగా మత్పాణిగృహీతయైన ధర్మచారిణి [2]యగుదాని వినయ
వతిఁ బ్రజావతి ననువ్రత నెట్టు లసురకు భక్ష్యంబ [3]వగుమని [4]పనుపనేర్తు
ధర్మాభివృద్ధిగాఁ దగు[5]వరునకు నీగ నిల్లడబ్రహ్మచే నిడఁగఁ బడిన
[6]యిక్కన్య యతిబాల యిందుద్భవంబగు దౌహిత్రలాభంబు [7]దలఁగనెట్లు

248 1. ఋ ప్రతిలో నీపద్యము లేదు. నలస్య తృణస్యాసార ఇవసారో యస్యాసః — భా.కూ. 2. తత్త్వజ్ఞుల్ —చ.ద న.భాసం.య.వీ శ.ష.

249 1. దేహులగు వారికి — గి₁ చ.ద.శ.ష. 2. పూర్వోదితకర్మంబులెట్టి — చ ద శ.ష; పూర్వోదయకర్మంబులెట్టి — భాసం.

250 1. డ ప్రతిలో నీభాగములేదు. 2. మిందుండగా నేలపోద మెక్కడికైననుచు—ఔ 3 కదలంగ — ఊ ఋ.ఐ ఓ.ఖ.గ.వీ ; గడువంగ— గి₁ య.ర శ.ష. 4. గలా రె — అ.ల.స ; గలదె — ఖ.

251 1. వంతంబుగా — గి₁ చ.ద.భాసం.వీ శ.ష ; పూతంబుగా — ఖ.ప. 2. యైన — పెక్కు ప్రతులు. 3. గమ్మని — అ. 4. పంచనేర్తు, పంపనేర్తు — అని పాఠములు ; పంతు నేను — అ ఊ.ఐ.ప.వ ; పలుకనేర్తు — స. 5. వరునకు నీగ — పెక్కు ప్రతులు ; వడువునకునీన్ — వా.శ. కొన్ని ప్రతులు. 6. యిక్కన్యనతిబాల నిందుద్భవంబగు—శ ష కొన్ని ప్రతులు. 7. దరుగనిట్లు—

ఆ. దీనిఁబుత్త్రు మఱి మదీయపిండోదక, [8]నిధిఁ దనూజుఁ గులము నిస్తరించు
వానిఁ బితృగణంబువలని [9]ఋణంబుఁ బాచిన మహోపకారిఁ జెఱుతవాని.

252 ఆ. [1]ఎట్టుసూచి చూచి యిది పాపమనక య,య్యసురవాతఁ ద్రోతు నదయవృత్తి
నరిగి యేన యిప్పు డసురకు నాహార,మగుదు [2]వీరిఁ బుచ్చనగునె నాకు.

253 వ. అని యాత్మపరిత్యాగంబునందుఁ గృతనిశ్చయుండై యున్న బ్రాహ్మణుం జూచి బ్రాహ్మణి యిట్లనియె.

254 క. మనుజులకు నెవ్విధంబున, ననతిక్రమణీయమైన యాపద్విషయం
బున [1]సంతాపింపఁగఁ జన,దని యెఱిఁగియునగునె యెట్టులని శోకింపన్.

255 వ. ఆరక్కసున కేనశనం బయ్యెద మీరువగవ కుండుఁడు భార్యయందుఁ బడయంబడు నపత్యంబు నాయందు [1]మున్నపడసితి రేనును ఋణవిముక్తనయితిం బ్రాణవియోగంబుసేసి యయినను భార్య పతికి హితంబు సేయవలయు మఱి యట్లుంగాక.

256 ఆ. పురుషుకంటె [1]మున్ను పరలోకమేఁగిన,సతియ నోఁచినదియు సతులలోనఁ
బురుషహీనయైనఁ బరమపతివ్రత, యయ్యు జగముచేతఁ[2]బ్రయ్యఁబడదె.

పెక్కు ప్రతులు ; దరగనిట్లు — ఋ. 8. విధి దనూజు కులము పి స్తరించు — కొన్ని ప్రతులు. 9 ఋణంబెల్లఁ జెఱచునట్టివానిఁ జెఱుతవాని — భాసం స , ఋణంబెల్లఁ బాపనోపుసుతు మహోపకారి — త న.బ ; ఋణంబును బాచుచిఱుతవాని నీచగతిని(కి) — గి$_1$.చ.ద.ప.పీ.శ.ష.

252 1. ఇట్లు సూచిచూచి — పెక్కు ప్రతులు. 2. గాక వీరి నగునె చూప — ల.

254 1 సంతాపింపగఁ జనదని యెఱిఁగియు నగునె యెట్టులని శోకింపన్ — భాసం శ.ష.స. కొన్ని ప్రతులు ; సంతాపింపంగాఁ జనదని యెఱిఁగియును దగునె సంతాపింపన్ — ఎ.ప వా.పి శ.

255 1. ముందర నా యందు బడసితిరి — త.ద.ప.భాసం.వీ.శ ష.

256 1. మున్న — కొన్ని ప్రతులు. 2. ప్రయ్యఁబడదె — భాసం.శ.ష. పెక్కు ప్రతులు. ఈ పాఠము విచారణీయము. శ ప్రతియందలి పాదసూచిక చూడనగును ; ప్రయ్యువడును — ఔ.జ; ప్రయ్యబడును — కొన్ని ప్రతులు

257 ఆ. పడిన యామిషంబు పక్షుల పేక్షించు, నట్లు పురుషహీన యయిన యువతిఁ
జూచి యెల్లవారుఁ జులుకన పేక్షింతు,రిదియుఁ బాప[1]మనక హీనమతులు.

258 ఆ. సతి విముక్త యయినఁబతికిఁ బునర్దార, సంగ్రహంబు[1]సేఁతశాస్త్రమతము
పతి[2]విముక్తుఁడయిన సతికన్యపురుష సం,గ్రహము సేఁత లోకగర్హితంబు.

259 వ. కావున నేను భవ[1]ద్విహీన నయి యొక్కనిమిషంబేనియు జీవింప[2]నేర
నేర్చితినేనియు నిక్కుమారుల రక్షింపనేర నెట్లనిన శూద్రులు వేద[3]శ్రుతిం
బ్రార్థించునట్లు కులాచారసదృశులుగాని వా రిక్కన్యం బ్రార్థించినం
దత్ప్రతీకారంబు సేయను నిక్కుమారు[4]నందు గుణాధానంబు సేయను
నాకొలంది గాదు మత్పరోక్షంబునం బునర్దార [5]పరిగ్రహంబు సేసి గృహస్థ
ధర్మంబును నగ్నిహోత్రంబునుం బుత్త్రిలను రక్షించునది యనుచు
మరణవ్యవసాయంబు నందున్న [6]తల్లిని దండ్రిం జూచి కూఁతు రిట్లనియె.

260 ఆ. ఒలసి యెంతకాలముండిన నేను మీ, దానఁ గాన యొరుల ధనమ నన్ను
నెన్నఁడయిన నొరులకిచ్చుచో నసురకు, భోజనముగ [1]నిచ్చిపుచ్చుఁడిపుడ.

261 తే. తండ్రిచేయు తిలోదకదానవిధులు, పొందుఁ బరలోకగతయైన పుత్త్రి యందుఁ
బుత్త్రిచేసిన విధులుదత్పురుషుఁగాని,తల్లిదండ్రులఁ[1]బొందవు ధర్మయుక్తి.

257 1 మనరుహీన — అ.స.

258 1. సేత (అర్ధానుస్వార రహితరూపము) — గ$_1$. 2. విముక్తుఁడయిన — గ$_1$. భాసం. ల.వీ.శ.ష.శ ; విముక్తయైన సతికి — వా. కొన్ని ప్రతులు ; విముక్తుడైన — ఆ.బు.క.చ.

259 1. ద్వియోగిని నయి — చ.ద.వీ.శ.ష. 2. నోపనోపితినేని — ఐ. 3. శ్రుతం బర్థించినట్లు — ఈ గ. 4. నియందు — కొన్ని ప్రతులు. 5. సంగ్రహంబు — కొన్ని ప్రతులు. 6. తల్లిదండ్రులు — అ.బు.చ.శ.ష ; తల్లిని దండ్రిని — భాసం. కొన్ని ప్రతులు.

260 1. నన్ను బుచ్చుడిపుడు — బు.ఐ.బ.ల.

261 1 బొరయవు — స.

262 వ. మీకు నాయందయ్యెడు దౌహిత్రలాభంబున కంటె మీరిద్దఱు జీవించిన ననేకపుత్త్రపౌత్త్రలాభంబగు దానం జేసి కులంబు[1]నిలుచుం గావున [2]నన్నుఁ బుచ్చుండనినఁ గూఁతుం గౌఁగిలించుకొని యేడ్చుచున్న [3]వారల కన్నీళ్లు దుడుచుచు.

263 తే. [1]బాలకుం డొక [2]కొండుకకోలచేతఁ, బట్టికొని యేనరక్కసుఁ గిట్టి చంపి
[3]చులుక వత్తు మీ రేడ్వఁగా వలవదనుచుఁ, గలయ నూరార్చెఁ దన[4]తొక్కుఁ
బలుకు లొప్ప.

264 వ. వాని యవ్యక్తవచనంబులు విని యందఱు నేడ్పుడి[1]గిన నయ్యవసరంబునం గుంతీదేవి వారల [2]డాయంబోయి.

265 క. ఇది యేమి తెఱఁగు దీనికి, మొదలెయ్యది నాకుఁ దెల్లముగఁ జెప్పుఁడు తీ
ర్చెద నని విగతాసులఁ దన,మృదు[1]వచన ప్రశ్నమను నమృతమున
[2]నెత్తెన్.

266 వ. ఇట్లడిగినఁ గుంతీదేవికి నవ్విప్రుం డిట్లనియె.

—: *కుంతీదేవికి బ్రాహ్మణుండు తనదుఃఖకారణంబును దెలుపుట* :—

స్కం. 1-148-1

267 సీ. ఏనేమి సెప్పుదు దీని నెవ్వరికిని మానుషంబునఁ దీర్ప[1]రానిదాని
నయినను జెప్పెదఁ [2]బ్రియహితవచన యీ ప్రోలికి నామడ [3]నేలనల్లు

262 1. విస్తరిల్లు — ఋ.ఒ.క.జ.ట.ద. 2 నన్నునుపుండనిన — చ.భాసం.వీ.శ.ష; నన్ను బనుపుండు — ఈ.ఘ.గ$_1$.ల. 3. వారింజూచి — గ$_1$.చ.ద.వీ.శ.ష.

263 1. బాలకుం డొక్కరుం డొకకోల — చ.ట.ద.ఏ.శ.ష. 2. కొండొకకోల — భాసం.స. కొన్ని ప్రతులు. 3 చులుకననువత్తు మీరేడ్వవలవదనుచు — చ.ద.శ.ష. 4. ముద్దుపలుకు — అ.ఋ.ఓ.క.ఖ.గ$_1$.జ.ల; తొట్రుపలుకు — ఆ.ఐ.డ.బ.వ, గొత్తుపలుకు — ప.

264 1. గిరయ్యవసరంబున — వ.ద.బ.వీ.శ.ష. 2. డాయవచ్చి, జేరంజని — కొన్ని ప్రతులు.

265 1 మధురప్రశ్నమను — డ; వచనపుచయమును......దేర్చెన్ — స. 2. దేర్చెన్ — ఆ ఈ.ఖ.ర.

267 1. గానిదాని—ఊ.ఒ.క.ట.డ. 2. నయహిత—ఋ.గ$_1$.చ.శ.ష. 3. నేలయున్న —

యమునానదీ గహ్వరమున బకుండను రక్కసుం[4]డుండి వాఁడక్కజముగ
[5]నిందుల[6]కాఁపుల నందఱఁ [7]దొల్లియిల్వరుస ప్రమింగుచునున్నఁ బరమసాధు

ఆ. లగు ధరామరేంద్రు లగణిత జపహోమ, దానవిధులఁ జేసి వానివలనఁ
[8]గ్రమము వడసి యొక్క సమయంబుఁ జేసి[9]రి, యొనరదాని తెఱఁగు
వినుము తల్లి.

268 వ. నిత్యంబు నిలువరుస నొక్క[1]మానిసి రెండెనుపోతులం [2]బూన్చిన శకటంబున
నపరిమితభక్ష్యపిశిత మిశ్రాన్నంబు [3]నించికొనిపోయిన దానిని వానిని
నయ్యెనుపోతులను [4]భక్షించుచు.

269 ఆ. మనుజభక్షుఁ[1]డిది[2]య తనకు[3]నప్పనముగా,నొరులవలని[4]బాధ నొరయకుండ
దీనిఁ గాచుచుండు [5]నీనాటి[6]రాజును, దలఁపఁ డసుర నోర్వ[7]బలిమి లేమి.

270 ఉ. పోలఁగధర్మ [1]శీలుఁడయి భూరిబలాధికుఁడైన ధారుణీ
పాలకురక్షు[2]మున్వడసి భార్యను బుత్త్రిల [3]నర్థయుక్తితో
నోలిన మేలుగాఁ బడ[4]సి [5]యూళ్ళను నున్నది [6]యట్లు గాని నాఁ
డేల గృహస్థవృత్తి సుఖ[7]మేఁగి వనంబున [8]నున్కి కష్టమే.

ఏ.ఐ గ గి చ ద ప.వీ.శ.ష ; మేలయున్న — ర.స. 4. డుండు—ఖాసం.వా 5. నిందలి— గ్రి$_1$.చ.ద ల వీ.శ.ష 6. విప్రుల—అ.ఋ.మ ర. 7. బట్టి — బ 8. సరగఁ గ్రమము వడసి సమయంబుఁ జేసిరిం దొనర—య. ఈ పాఠమున ప్రాసయతి నియమము తప్పును. 9. రిందొనర — అ.ఆ.ఉ ఋ.ఎ ఓ.స.

268 1. మానిసిని — ఉ.ఊ గ్రి$_1$.చ శ.ష ; మానిసియు — అ.ఋ.ఎ.ఐ ఒ.క ఖ జ.ట.ఢ త. బ.ర. 2 బూన్చిన—గ్రి చ.ద.వీ శ.ష ; బూనిన — ఖాసం.వా.శ. కొన్ని ప్రతులు ; గట్టిన—ప. 3. నునిచికొని — ఆ.న ల 4. భక్షించు — కొన్ని ప్రతులు.

269 1. డిట్లు—కొన్ని ప్రతులు 2. యు దనకు—కొన్ని ప్రతులు ; య తన కశనంబుగా—ల. 3 జీవితము, వర్తనము, వేతనము, జీవనము — అని పాఠాంతరములు. 4. భయము—గ.చ.ద వీ శ.ష. 5. నేనాటి—పీ.శ.ష. కొన్ని ప్రతులు. 6. రాజులు దలఁప రసుర—గ్రి$_1$ ద.న య.పీ.శ.ష. 7. బలము లేక—కొన్ని ప్రతులు.

270 1. మార్గమున—ద. 2. ణంబడసి — ఐ గ్రి$_1$.చ ద.శ.ష ; ముంగలిగి—అ.ఖాసం.న. 3 ధర్మయుక్తితో — అ.ఒ.స. 4. యు నూళ్ళను — చ.శ.ష. 5. యూళ్ళుల, యూళుల — అని పాఠములు. 6. యున్కి — ఊ ఔ.చ. వీ శ.ష. 7. ఏగి — అరసున్న లేనిరూపము—గ్రి$_1$. 8. నున్నఁగష్టమే—గ్రి$_1$.శ.ష. కొన్ని ప్రతులు.

271 క. అరియని [1]విప్రులచేతను, ధరణీశులు [2]పోఁకయును మొదలుగాఁ గొన[3]రె
వ్వరు నిష్పాపుఁడుమానిసి, [4]నరిగొనియెడు భక్షణార్థియై విప్రులచేన్.

272 వ. పెద్దకాలంబునకు నీయిలువరుస నేఁడు మాకువచ్చె నిచ్చియుత్తవాని నారాతునకు [1]భక్ష్యంబుఁగాఁ బుచ్చనోప నేఁగ పోయెదనని దుఃఖించి పలికిన బ్రాహ్మణునకుఁ గుంతి యిట్లనియె నయ్యా దీనికి సంతాపింప వలవదీ యాపద [2]దలఁగునట్టి యుపాయంబు గంటి నీకుం గొడుకొక్కరుండ వాఁడును గడుబాలుండు బలిగొనిపోవ [3]నర్హుండుగాఁడు నాకేవురు గొడుకులు గలరు వారలలో నొక్కరుం డారక్కసునకు భవదర్థంబుగా బలి గొనిపోయెడు ననిన దాని వినవోడి బ్రాహ్మణుండు [4]చెవులు మూసి కొని యిట్లనియె.

273 మధ్యాక్కర. అతిథియై వచ్చిన బ్రాహ్మణున్ జీవి[1]తార్థినై నాకు
హితముగా రక్కసువాతఁ ద్రోవనే నెట్లోడంబడుదు
మతి నవమానింపఁ గాదనిన విప్రుమరణంబు దలఁచు
[2]టతిపాతకము పాతకములలో [3]బ్రహ్మహత్య[4]యపెద్ద.

274 క. ధృతిసెడి వేఁడెడు వానిని, నతిథిని నభ్యాగతుని భ[1]యస్థుని శరణా
గతుఁ[2]జంపఁగ నొడఁబడు దుర్మతి కిహాముం బరముఁగలదె [3]మదిఁ[4]బరికింపన్.

271 1. బ్రాహ్మణులచేతను — $గ_1$.చ.ద.భాసం పీ.శ.ష. 2. పోఁకయును — $గ_1$.క. భాసం శ ష. కొన్ని ప్రతులు; [illegible]యు — శ.ద్వి.శ; యాఁకయు — వా. [illegible] 3. ఏ పురుషాధముండును మానిసి — పో. 4. యరి — కొన్ని ప్రతులు

272 1. భక్షణంబుగా — కొన్ని ప్రతులు. 2. దలఁగు — పెక్కు ప్రతులు; దలుఁగు — వా శ. కొన్ని ప్రతులు. 3. దక్షుండు, సమర్థుండు — అని పాఠాంతరములు. 4. పీనులు — ఋ ఐ.

273 1. తార్థము — న. 2. ఉతిపాతకము — ఋ.ఓ.ట ర. 3 బ్రాహ్మణ హత్య పెద్ద — $గ_1$.చ.ద.భాసం పీ.శ.ష. 4 యపెద్ద — త ర; యుఁబెద్ద — వా. కొన్ని ప్రతులు.

274 1. యార్తుని — అ. 2. జంపుటకొడఁ — పెక్కు ప్రతులు. 3. మతి — పెక్కు ప్రతులు. 4, దలపంగఁ — ఆ.ర.

275 వ. మఱి యాత్మ[1]ఘాతంబు మహాపాతకంబు దాని కెట్లొడంబడితం[2]జేని యది యనతిక్రమణీయం[3]బయి యప్రతీకారంబయి యొరులచేతం జేయం బడుటం జేసి నాకుం బాతకంబు లేదు దానిం జేసినవానికి మహాపాతకం బగుం గావున బ్రాహ్మణహింస[4]కేనొడంబడనోప ననినఁ గుంతియిట్లనియె.

—: బకునిఁ జంప భీమునిఁ బంపుటకుఁ గుంతినిశ్చయించుట :-

సం. 1-149-13

276 క. ఏనును దీనిన తలఁచి మ,హీనుత విప్రవధ యెద సహింపక మఱినా
సూను సమర్పించితి మ,త్సూను వధింపంగ రక్కసునకు వశంబే.

277 క. ఖలు నసుర నోర్వనోపెడు, బలయుతుఁగా నెఱిఁగి కొడుకుఁ [1]బనిచెదఁగా కి
మ్ముల శతపుత్త్రిలు గల ధ,న్యులకైన ననిష్టుఁడగు తనూజుఁడు గలఁడే.

278 వ. ఈతనిచేతఁ దొల్లియుఁ బెక్కం డ్రసురలు నిహతులయిరి వీఁడు మహాబల [1]సంపన్నుండు మంత్రసిద్ధుండని భీముం బిలిచి యీ బ్రాహ్మణు నాపదం [2]దలఁగి నాకు మనఃప్రియంబు సేయుమనిన వల్లెయని భీముం డా రక్కసుఁ జంపం బూనె బ్రాహ్మణుండును దనబంధువర్గంబుతో సంతసిల్లె నంత ధర్మార్జుననకులసహదేవులువచ్చి పరమ[3]హర్ష పరిపూర్ణుండై యున్న పవన తనయు నాకారం బుపలక్షించి విస్మితులగుచుండ ధర్మతనయుం డల్లనఁ దల్లికి నిట్లనియె

275 1 వధ — పెక్కు ప్రతులు 2. ఉేనినది — కొన్ని ప్రతులు. ఏనిన్ ద్రుతాంతముగా గ్రహింపఁబడినది. 3. బయియ ప్రతీకారంబయి — పెక్కు ప్రతులు; బయియొరుల — వా. 4. కేనెట్లొడంబడ నోపుదునని — కొన్ని ప్రతులు.

277 1 బంచితి — వా.శ కొన్ని ప్రతులు; బనిచెద — గి.చ.ఖాసం.ల.పీ.శ.ష; బంచెద — కొన్ని ప్రతులు.

278 1 వంతుఁడు — పెక్కు ప్రతులు; పరాక్రముండు — గి.చ.ఖాసం. పీ.శ.ష. 2. దలగించి — పెక్కు ప్రతులు. 3. హర్షరస పూర్ణుండై యున్న — కొన్ని ప్రతులు; హర్షపరిపూర్ణుండై — పెక్కు తాళపత్ర ప్రతులు; హర్ష పరిపూర్ణ హృదయుండై — వా.

279 చ. నరనుతకీర్తి యీ యనిలనందనుఁ డెవ్వరితోడనేని భీ
కరసమరంబు సేయ సమకట్టినయట్లు మహానురాగని
ర్భరమున నున్న వాఁడితని భావము సూడఁగ [1]వేలు వీని సు
స్థిరబలు మీరు పంచితిరొ చెచ్చెరఁ దాన యుపక్రమించెనో.

280 వ. అనియడిగిన ధర్మతనయునకుఁ గుంతీదేవి యీ యేకచక్రపురంబున బ్రాహ్మణుల బకాసురుండు బాధించుటయుఁ దము విడిసినయింటిబ్రాహ్మణునికైన యాపదయు దానిం దీర్పం బవనతనయు బ్రాహ్మణార్థంబుగాఁ దన [1]సమర్పించుటయుం జెప్పిన విని ధర్మజుండు దుఃఖించి యిది యేమి సాహసంబు సేసితి [2]రొడ్లకొడుకులకుంగాఁ దమకొడుకుల విడుచు దుర్బుద్ధులునుం గలరె యిది లోకాచారవిరుద్ధంబు మఱి భీమసేనుఁడు మీకు విడువం దగియెడి కొడుకే.

281 సీ. ఇతనివిక్రమ మాశ్రయించియకాదె యయ్యెడ లక్క [1]యిల్లు వెల్వడఁగఁ గంటి
మడవిలో నిద్రావశాత్ములమై యున్న మననిద్రఁ జెఱుపఁగాదని హిడింబు
నెడగల్గఁ గొనిపోయి యొక్కటి సంపిన దండితశత్రుఁ డీపండ కాఁడె
యితని[2]బల్మిన కాదె [3]యెంతయు భీతులై [4]ధృతరాష్ట్రినందనుల్ [5]ధృతియుఁ దఱఁగి

ఆ. నిద్రలేక తమకు నిలచునుపాయంబు, లొండుదక్క వెదకుచున్నవారు
బలియు నిట్టిభీము బ్రాహ్మణార్థమ్ముగా, నసురవాతఁ ద్రోతు[6]రవ్వ యిట్లు.

279 1. నేడు — ఉ.య.

280 1. బనుపుటయు — క. 2. రొకళ్ళ, రియెరుల, బరుల — అని పాఠములు.

281 1. యిల్వాసివెడలగంటి — ఐ; యిల్వెలువడగ గంటి — ఖ. 2. బల్మికి గాదె — ఎ.ప.బ.ర.ల; బల్మినికాదె — చ.డ.ద.శ.ష. 3. ధృతరాష్ట్ర నందనుల్ మతిలోన భీతిల్లి — ల. 4. ధృతరాష్ట్ర తనయులు ధృతియు దరిగి — ఖ.డ. 5. ధృతియుఁదరిగి — పెక్కు ప్రతులు; ధృతిదలంకి — వా. కొన్ని ప్రతులు. 6. రమ్మ — టౌ.త.

282 వ. అక్కట దుఃఖాతిశయంబున మతిభ్రమణం బయ్యెంగాకేమి యనినఁ గొడుకునకుఁ గుంతి యిట్లనియె.

283 ఆ. భ్రమవిమోహలోభభయపరిభూతనై, కొడుకు విడువ నంపవెడఁగనయ్య యేను భీముశక్తి యెఱుఁగక పంచిన, దానఁగాను వినుము వీనిశక్తి.

284 తే. వీఁడు పుట్టిన పది[1]యగు నాఁడు [2]వెలుచఁ,బడియె నాచేతనుండి యప్పర్వతమునఁ
బడిన వడిఁజేసి బాలకు నొడలుదాఁకి, [3]యచటిరాలెల్ల బెల్లునుగ్గయ్యెఁ జూవె.

285 వ. అట్టి వజ్రకాయుండు వజ్రధరునయిన నోర్వనోపునట్టి [1]సమర్థుండు రక్కసు నశ్రమంబునఁ జంపి యిందుల బ్రాహ్మణుల [2]బాధ [3]యుడుచుం బవనతనయు నుద్దేశించి సంతాపింప వలవదు మనకు సుఖనివాసంబు సేసి పరమోపకారియైన యీబ్రాహ్మణున[4]కుఁ బ్రత్యుపకారంబు సేయ [5]సమకూరె.

—: కుంతి ధర్మజునకుఁ బరదుఃఖనివారణము పరమపుణ్యంబని తెలుపుట :—

సం. 1-150-20

286 సీ. ఉత్తమక్షత్త్రియుం డొరులదుఃఖంబులు దలఁగంగఁ బుట్టిన ధర్మశీలుఁ
డలయక మృత్యుభయంబైనచో విప్రుఁగాచి సత్పుణ్యలోకములు వడయు
ధన్యుఁడై క్షత్త్రియు దయఁగాచి బుధలోక కీర్తనీయంబగు కీర్తి వడయు
వైశ్యశూద్రులఁ గాచి వసుధాతలస్థితసర్వప్రజానురంజనము వడయు

284 1. యవ — ఖ చ ద ర.వీ శ ష; యవు —·ఈ 2 నేలఁ — భాసం 3 యతుణంబ రాలెల్ల నుగ్గయ్యె జూవె — కొన్ని ప్రతులు ; యతుణమ రాళులెల్ల నుగ్గయ్యెఁ జూవె — గ$_1$.శ.ష. కొన్ని ప్రతులు.

285 1 మగండుయా — బ 2 యాపద — కొన్ని ప్రతులు 3. యుడుపు — కొన్ని ప్రతులు. 4. కాపద తలంగవలయు — ఐ. 5. సమకూరెనూఅడుము — వా: సమకూరె నదియునుంగాక — ఋ.క.ఖ.

ఆ. ననఘ సన్మునీంద్రుఁడయిన వేదవ్యాసు, వలన దీని నిక్క[1]వముగ వింటి
బ్రాహ్మణులకుఁ [2]బ్రియము పాయక చేయంగఁ, [3]గాన్పచూపె పుణ్యకర్మ
ఫలము.

287 క. [1]జననుత బ్రాహ్మణకార్యము, సనఁజేసిన బ్రాహ్మణప్రసాదంబున నీ
కును నీతమ్ములకును నగు, ననవరతశ్రీసుఖాయు [2]రైశ్వర్యంబుల్.

288 వ. అనిన విని ధర్మతనయుండు గుంతీదేవికారుణ్యబుద్ధికి [1]బ్రాహ్మణభక్తికి ధర్మనిత్యతకు సంతసిల్లి తానును భీమసేను నియోగించె నంత భీముం డవ్విప్రున కిట్లనియె.

289 ఆ. కడుపునిండఁ గుడువఁగానమి రేయెల్లఁ, గన్ను [1]వొంద కున్నఁగరము డస్సి
యున్నవాఁడ నాకు నోపుదురేని యాహారతృప్తి సేయుఁ డట్టులయిన.

290 ఆ. బలము పెద్దగలిగి [1]పాపిష్ఠు రక్కసుఁ, జంపి యిప్పు[2]రమునజనుల కెల్ల
హర్షమే నొనర్తు ననవుడు విప్రుఁడు, దానుఁ జుట్టములును దక్షణంబ.

291 తరలము. పలుదెఱంగుల పిండివంటలుఁ బప్పుఁ [1]గూడును నేతికుం
డలు గుడంబు దధిప్రపూర్ణఘటంబులుం గొనివచ్చి యీ
నలఘుసత్త్వుఁడు మారుతాత్మజుఁ డన్నిటన్ [2]గతఖేదుఁడై
బలము గల్గి కడంగె నప్పుడు బ్రాహ్మణార్థము సేయఁగన్.

286 1. వంబుగంటి — ఋ ఐ 2. హితము — కొన్ని ప్రతులు; మేలు — ర. 3. గాన్పు — గి[1] భాసం. కొన్ని ప్రతులు.

287 1. గ ప్రతిలో నీ పద్యము లేదు 2. రారోగ్యంబుల్ — డ.

288 1. బ్రాహ్మణుల యందు ధర్మనిత్యతకు — ఐ.చ.ద.వీ.శ.ష; బ్రాహ్మణ భక్తికి ధర్మనిత్యతకు — భాసం; పెక్కు ప్రతులు. బ్రాహ్మణభక్తికి ధర్మచిత్తయగుటకు — వా. కొన్ని ప్రతులు.

289 1. పొరయకుండ — గి.చ.ద.శ.ష.

290 1. పాపిష్ఠి – య.ర.వ కొన్ని ప్రతులు. 2 రంబుజనుల – కొన్ని ప్రతులు.

291 1. గూరలు – ఐ. 2. గడుతృప్తుఁడై – ర.ల.స.

—: భీముఁడు బకాసురునిఁ జంపఁబోవుట :—

సం. 1—151—1

292 వ. ఇట్లు భీమసేనుం డిష్టా[1]న్నోపభోగంబునం దృప్తుండయి భక్ష్యాన్నపూర్ణం బయిన శకటంబు నెక్కి దక్షిణాభిముఖుండయి బకాసురుండున్న [2]చోటికిం జని యార్ద్రశుష్కకళేబరదుర్గంధనిందితంబయిన బకస్థానంబు డాయక యెడ[3]గలిగి యమునాతీరంబున శకటంబు నిలిపి యారక్కసుం బిలుచుచు [4]వానివచ్చునంతకు మిన్నకుండనేల యని [5]కాళ్ళు సేతులుఁ గడిగికొని యాచమించి యాశకటంబు[6]పయి కూడుగుడుచుచుండె నట బకాసురుండును.

293 ఆ. ప్రొద్దునేఁడు పెద్దవోయె నిత్యము నిట, తెచ్చియిచ్చు బలియుఁ దెచ్చి యీఁగ
నొల్ల కెలుఁగు లిచ్చుచున్నవాఁ డన్ను[1]ను,జాధముండు మెచ్చఁడయ్యె
[1]ననుచు.

294 ఆ. అలిగి యాడుగఱచి యాఁకటి[1]పెలుచన, నిలువనోప కసుర నింగిదాఁకఁ
[2]బెరఁగి యరుగుదెంచె భీమరూపంబుతో, నుగ్రభంగి భీముఁ డున్న[3]దెసకు

295 సీ. చనుదెంచి ముందటశకటంబుపైనుండి యోడక కుడుచుచున్నభీము
దవ్వులఁ జూచి నిత్యము నాకు నియమించికొని వచ్చుకూడేల కుడిచె దీవు
గడుఁగ్రొవ్వి రేకచక్రంబునవారల కేనింతయెల్లి[1]ద మేలయైతి
నని డాయవచ్చి యయ్యనిలనందను [2]వీపుఁబిడికిటఁ బొడిచిన బెదర కసుర

292 1. న్న భోజనంబునం — ఖ.చ జ.భాసం వీ.శ ష 2. చక్కటికిం — ఆ.ఒ జ.
3. గలుగ — ఒ.ఓ ట ద.వీ.శ ష. 4 వాడువచ్చునంతకు — వీ.శ.ష. కొన్ని ప్రతులు.
5. కాళ్లుసేతులు — గ[1].చ ద.వీ శ.ష; కాళ్ళు గడిగికొని — భాసం శ; కాళ్ళు మొగము — వా కొన్ని ప్రతులు. 6. నందున్న — వీ. కొన్ని ప్రతులు

293 1. నన్ను — ఆ ఔ.ఖ.జ.

294 1. పెల్లున—ఆ జ.బ ల 2. బెఱిగి—గ$_1$.శ ష ; శకటరేఫముతో నున్న రూపము.
3. యెడకు — పెక్కు ప్రతులు.

295 1. దంబేలనైతి — ఆ.క ఖ ల. 2. వీపు—గ$_1$. పెక్కు ప్రతులు, అర్ధానుస్వారముతో—వా.

ఆ. వలను సూడ కొండువగవక యెప్పటి,యట్ల కుడుచుచున్న నలిగి బకుఁడు
వీని [3]బాగు సూడ [4]వేఱంచు డాసిన, తరువుఁ బెఱికికొనుచుఁ [5]దాఁకుదెంచె.

296 వ అంతకు ముందఱ భీమసేనుం డంతకూడునుం గుడిచి యనంతబలసమే
తుండై [1]యంతకాకారంబున మల్లసఱచుకొని యార్చుచు.

297 ఉ. ఇంచుకయేని పాపమున కెన్నఁడు రోయక [1]యెల్లవారి బా
ధించి మనుష్యమాంసములు దించును గ్రొవ్వితి వానినెల్లఁ గ్ర
క్కించెద నీమదాంధ్య ముడిగించెద నిప్పుడ కాలుద్రొక్కి లె
గించెదఁ జక్కనై [2]నిలుము గిట్టి రణంబున రాక్షసాధమా.

—: భీమసేనుఁడు బకాసురుం జంపుట :—

సం. 1—151—15

298 వ. అనుచు సమీరణసుతుండు వనసమీపంబున నున్న విశాలసాలవృక్షంబు
వెఱికికొని రక్కసుపై వైచినఁ వాఁడును దనచేతివృక్షంబున దాని
భగ్నంబుఁ జేసె నిట్లిరువురు నొక్కవడి వృక్షయుద్ధంబు[1]సేసి యాసన్న
మహీరుహంబులు [2]సమసిన మల్లయుద్ధసన్నద్ధులై.

299 చ. పరువడి నొండొరుం [1]బెనఁగి పట్టుచుఁ ద్రోచుచు నీడ్చుచుం బర
స్పరజయకాంక్షులైన బకపాండవవీరుల పాదఘట్టనన్
ధరణీతలంబు గ్రక్కదలెఁ దన్నికటద్రుమవల్లులెల్ల [2]జ
ర్జరితము లయ్యె నిష్ఠురవిశాలశిలల్ నుఱుముయ్యె నయ్యెడన్.

లేని రూపము ; పింపు—ఒ.త. 3. బాస — పెక్కుప్రతులు ; లావు—బ ; భంగి—
ఔ. 4. వెఱగంచు—ఐ.జ.బ.ల. 5. డాయవచ్చె— అ గ్1.చ.జ.ద.బ.భాసం.శ.ష.

296 1. యంత్యకాలాంతకుండునుంబోలె — గ్1.చ.ద.వి.శ.ష.

297 1. విప్రకోటి — అ. 2 నిలువు మిట్టిరణంబున — మ.య. (ఇంచుకాగమయతి)
నిలుము కిట్టి — ఒ.ఖ.త.

298 1. సేసి యొల్లక మల్లయుద్ధ — ఆ.ఎ.ఒ. 2. సమయుటయు — గ్1.చ.వి.శ.ష.

299 1. బెనచి — ఆ.ట ; బెఱచి — అ.చ వి.శ.ష ; దిగిచి — న. 2. జర్ఝరితము — గి.
శ.ష — పెక్కు ప్రతులు.

300 ఉ. ఇద్దఱ హుంకృతిధ్వనులు నిద్దఱ భూరిభుజారవంబు న
య్యిద్దఱ ముష్టిఘాతజని[1]తేరితదారుణనిస్వనంబు న
య్యిద్దఱ పాద[2]ఘట్టితమహీరవముల్ విని చూపఱెల్లనుం
దద్దయు భీతి నచ్చటికిఁ దారెడగల్గఁగఁ బాఱి రొక్కఁ[3]డై.

301 వ. ఇట్లు భీమబకాసురు లాసురంబునం బెనంగి మల్లయుద్ధంబు సేయునెడ.

302 క. కడఁగి వృకోదరుఁ డసురం,[1]బడఁగా ధరవైచి వామపాదంబునఁ జే
డ్పడ వాని ఱొమ్ముఁదాఁచెం, గడుకొని యసురయును లేచి కడు
నుద్ధతుఁడై.

303 క. అనిలసుతుఁ బట్టికొని పెల్చన త్రోచి కడంగి [1]కనకశై లనికుంజం
బును బోని వానివక్షముఁ, దన దృఢతరముష్టిఁ బొడిచెఁ దద్దయు
నలుకన్.

304 వ. భీముఁడును [1]వాని[2]హీనసత్త్వంగా [3]నెఱింగి సురహస్తిహస్తానుకారంబు
లైన సవ్యదక్షిణహస్తంబుల నమ్మనుజకంటకుకటికంఠప్రదేశంబులు వట్టి
కొని.

305 ఉ. దారుణ[1]జానుదండముఁ దండధరప్రతిముండు భీకరా
కారుఁడు వానివీపు విఱుగం బొడిచెం బిశితంబుతో నవ
ద్వారములన్ మహారుధిరధారలు [2]బోరన[3]నొల్కి మాంసపం
కారుణవారి[4]ఘోర[5]నదులై పఱవన్ విపినాంతరంబునన్.

300 1. తేరితదారుణ — పెక్కు ప్రతులు ; జనితేద్ధభయంకర — వా. కొన్నిప్రతులు
2 ఘట్టనమహీ — పెక్కు ప్రతులు. 3. లై — కొన్ని ప్రతులు ; టన్—మ

302 1. బడఁగా ధరవైచి—భాసం. స ; బడఁగవడిన్ వైచి — వా. కొన్ని ప్రతులు.

303 1. శైలోద్ఛాయంబునుంబోని—మ. ఇచ్చటి మూలము 'వ్యాత్తాననేనఘోరేణ లంబజిహ్వేన రక్షసా తేనాభిద్రుత్యభీమేన భీమోమూర్ధ్ని సమాహతః'.

304 1. వాని పోటునం జేసిహీన—స. 2. హీనబలుంగా — అ.బొ. 3. నెరింగి యలిగి — కొన్ని ప్రతులు.

305 1. బాహు—ఆ ఊ.ట. 2. బోరున—శొ, భోరున — ఓ.ఖ గ్1.ద.య.ర. 3. నొల్క — చ.ద ర ల వీ శ ష ; యొల్క — అ.ఆ.ఋ.ఖ.త.ప.బ.య. 4. పూర నదులై - భాసం. వీ శ.ష. కొన్ని ప్రతులు 5. నదియై — య.ర

306 వ. ఇట్లు బకాసురుండు భీముచేత [1]నిహతుండయి [2]విగతజీవితుం డగుచుండి యఱచిన నమ్మహాధ్వని విని వానిబాంధవులైన రక్కసులు [3]పెక్కండ్రు పఱతెంచిన వారలం జూచి భీముం డిట్లనియె

307 తే. ఇంక నెన్నండు రక్కసులిద్దురాత్మ, నట్లు మనుజులఁ దినకుండుఁ [1]డదరి మనుజ
[2]భక్షణము సేసితిరయేని బకునియట్లు,చత్తురని రక్కసులకెల్లఁ [3]జాటె వినఁగ.

308 వ అంత నారాక్షసులు భీతులై భీముచేసిన సమయంబున కొడంబడి నాఁటం గోలె నేకచక్రనివాసులకు నుపద్రవంబుఁ [1]జేయ నోడిరట్లు భీముండు బకాసురుం జంపి [2]వానిం జంపుట జగద్విదితంబుగాఁ దత్కళేబరం బీడ్చు కొని వచ్చి నగరద్వారసమీపంబున వైచి యందుల విప్రులకు సంతోషంబు సేసి నిజనివాసంబునకుం జని తద్వృత్తాంతం బంతయుఁ దల్లికి సహోదరులకుం జెప్పియుండె నంత.

309 ఉ. పేఁ డొక మంత్రసిద్ధుఁడగువిప్రుఁ డసాధ్యబలున్ బకాసురుం
నేఁ డనిఁ జంపె[1]నట్టె యితనిం జని చూతమ యంచుఁ జెచ్చెరం
బోఁడిగ [2]వేత్రకీయమున భూసురులాదిగ వచ్చి చూచి ర
వ్వాడిమగంటిమిన్ [3]వెలయు వాని వృకోదరు నెల్లవారలున్.

306 1. నిహతుండగుచుండి యఱచిన — గ్రి$_1$.చ.ద పీ.శ.ష. 2 విగత జీవితుఁ డగుచు నఱచిన - ర. 3. పెక్కండ్రు — పెక్కు ప్రతులలో లేదు.

307 1. నదియు — గ్రి$_1$.చ త.ద ము ర స.ష ; డనియు — అ జ ట 2 భక్షణము సేసితిరేనియు - న , భక్షణంబు సేసితిరేని బకునియట్లు - ఐ జ గ్రి$_1$.చ డ ద భాసం శ ష ; భక్షణము సేసితిరి యేని—ఋ.య. 3. జాటిచెప్పె—ఆ గ్రి$_1$ చ ద భాసం మ పీ.శ ష.

308 1. జేయకుండుదుర(రి)ట్లు — గ్రి$_1$ చ.డ త భాసం. పీ శ ష. 2. వానిం జంపుట జగద్విదితంబుగా — పెక్కు ప్రతులలో లేదు.

309 1 నట్టియ(యి)తనింజని—అ.ఋ.ఐ.ఖ గ్రి శ.ష; నట్టె ఘను నీతని చూతమ యంచు- న. (ఈ పాఠమున నఖండ యతి) 2. వేత్రకీయము అనునది యేకచక్రాపురమునకు సంజ్ఞ ఇచ్చట భారత కూలంకషమున నిట్లున్నది. వేత్రకీయమున — ఏకచక్రాపురమున అద్యప్రభృతి స్వప్యంతే వేత్రకీయ నివాసినః నేకచక్రమున—గ్రి$_1$. భాసం పీ.శ.ష పెక్కు ప్రతులు. 3 వెలుగువాని - పెక్కు ప్రతులు

310 క. అని యిట్లు పాండునృపనందనులచరిత్రంబు సెప్పెఁ దా వైశంపా
యనుఁడు [1]జనమేజయునకని, జనవినుతచరిత్రపాత్ర[2]సౌజన్యనిధీ.

—: ఆశ్వాసాంతము :—

311 క. [1]మలహారినాథ విలసచ్చళుక్యకులతిలక రాజసర్వజ్ఞ రిపు
ప్రలయప్రతాప పరన్నృపలలనానసనకమలహారిణలాంఛనమూర్తీ.

312 మాలిని. ప్రణమదఖిలధాత్రీపాలకాలోలచూడా
మణిగణ[1]కిరణశ్రీ[2]మండితాంఘ్రీన రేంద్రా
గ్రణి నిఖిలమహీరక్షామణీ రాజనారా
యణ విమలమతీ శీతాంశువంశ[3]ప్రకాశీ.

313 గద్యము

ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతంబైన శ్రీమహాభారతంబునం దాదిపర్వంబునం గుమారాస్త్ర [1]విద్యాసందర్శ[2]నంబును ద్రుపదగ్రహణ మోక్షణంబును దుర్యోధనుదుర్మంత్రంబును వారణావత యాత్రయు జతుగృహదాహంబును విదురోపదిష్టద్వారంబునం బాండవాపక్రమణంబును హిడింబువధయును హిడింబా వివాహంబును వ్యాసందర్శనంబును ఘటోత్కచ సంభవంబును విప్రగృహంబున నజ్ఞాతచర్యయును బకాసురవధయును నన్నది

షష్ఠాశ్వాసము.

310 1. జనమేజయునకున్ — మ ల ; జనమేజయునకును — అ.ద శ.ష. 2. సౌజన్యన కుఁ—మ.య.

311 1. మలయహారినాథ—అ.ల.స ; మలహారనాథా—చ.ద.వీ.శ.ష ; మలహారినాథా— భాసం ; మలహారిసనాథ — న; కలుషహారినాథా—య.

312 1. నికర — బ.ర. 2. మంజుతాంఘ్రి — ల 3. ప్రదీపా - ర ; ప్రకాశా—ఉ. క.జ.ట.త.య.స.

313 1. విద్యా — కొన్ని ప్రతులలో లేదు. 2. నంబును గర్ణార్జునుల పరస్పర క్రోధం బును — కొన్ని ప్రతులు.

—:o:—

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - సప్తమాశ్వాసము

1 శ్రీరాజరాజ వీర, శ్రీరమణీరమ్యగంధసింధురవాహా[1]
ఙా[2]రూఢిదక్ష దక్ష[3]మ, ఖారిదయాలబ్ధసుస్థిరైశ్వర్యపదా.

—: ధృష్టద్యుమ్న ద్రౌపదుల యుత్పత్తి వృత్తాంతము :—

సం. 1—153—1

2 వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం [1]జెప్పెనట్లు పాండవులు విప్రవేషం
బున నేకచక్రపురంబునందు వేదాధ్యయనంబు సేయుచు విప్రగృహంబు[2]న
నున్న కొన్నిదినంబులకు నొక్కబ్రాహ్మణుండు ద్రుపదుపురంబున[3]నుండి [4]చను
దెంచి విశ్రమార్థియైన నాగృహస్థుండు వాని నభ్యాగతపూజల సంతుష్టుం జేసి
యున్నంతఁ గుంతీదేవి గొడుకులుం దాను నవ్విప్రు నతి[5]ప్రీతి నుపాసించి
యయ్యా [6]మీరలెందుండి [7]వచ్చితి రేదేశంబులు రమ్యంబు లెందులరాజులు
గుణ[8]వంతులని యడిగిన నవ్విప్రుం డిట్లనియె.

3 చ. సొల[1]యక యెల్లదేశములుఁ జూచితి నందుఁ బ్రసిద్ధులైన రా
జుల సుచరిత్రసంపదలుఁ జూచితి నాద్రుపదేశుదేశముం
[2]బోలుపున నొండుదేశములు [3]పోల్పఁగ నెవ్వియు లేవు సద్గుణం
బులఁ [4]బరులెవ్వరుఁ ద్రుపదుఁ బోలఁగ లేరు ధరాతలంబునన్.

1 1. రక్షా—అ.బు. 2. రూఢి—ఒ.వీ; రూఢ—వా. పెక్కుప్రతులు. 3. మఘారి—ఉ.ఖ

2 1. జెప్పి — య.ర.ల. కొన్ని ప్రతులు. 2. న సుఖమున్నం గొన్ని — చ.ద. భాసం.వీ.శ.ష. 3. నుండి తీర్థయాత్రాపరుండై — ఖ. 4. చనుదెంచి — కొన్ని ప్రతులలో లేదు 5. భక్తి — కొన్ని ప్రతులు. 6. మీరలు — పెక్కు. ప్రతులలో లేదు. 7. వచ్చితిరి యేదేశంబులు—చ.ద.శ.ష. 8. గరిష్ఠులని—అ.ఈ.గ.

3 1. వక — భా.కూ.శ.ష. పెక్కు ప్రతులు. 2. బోలుపుగ — పెక్కు ప్రతులు; బొలయగ — ఐ. 3. బోలగ — ఆ.ఉ.ఓ.జ.డ య.ర. 4. బతులె — భాసం. వా.శ. కొన్ని ప్రతులు; నృపులె — య; పరులె — గ1.చ.ద.వీ.శ.ష.

4 వ. అద్రుపదుండు దనకూఁతు నగ్నికుండ సముద్భవయైన దాని నయోనిజ నగణ్యపుణ్యలావణ్యగుణసమన్విత[1]నునురూపుఁడైన రాజపుత్త్రికకు వివాహంబు సేయంగానక స్వయంవరంబు రచియించుచున్నవాఁ డనినం గుంతియు ధర్మతనయుండును విస్మితులై [2]యదియేమి [3]కారణంబున నయోనిజయయ్యె నక్కన్య యెవ్విధంబున [4]ద్రుపదుండు వడసె దీని సవిస్తరంబుగాఁ జెప్పు[5]మనిన నవ్విప్రుండు వారల కిట్లనియె.

5 సీ. ఆది భరద్వాజుఁడను మునికలశంబునం దుద్భ[1]వించిన యనఘమూర్తి ద్రోణుండు మఱి [2]పృషతున కుద్భవించిన ద్రుపదుండు నొక్కటఁ దొడఁగి యిష్టసఖులయి వేదముల్ సదివి ధనుర్వేద[3]మగ్నివేశుల[4]తోడ [5]నర్థిఁ గఱచి చని ద్రుపదుండు పాంచాల[6]భూములకు రాజైన భారద్వాజుఁ డతని కడకు

ఆ. నరిగి వానిచేత నవమాని[7]తుండయి, హస్తిపురికి వచ్చి యఖిలకురుకుమారవరుల నెల్ల మానుగా [8]శస్త్రకో[8], విదులఁ జేసె లోకవిదితయశుఁడు.

6 వ. ఇట్లు దన[1]వలన విలువిద్య గఱచిన పాండవకౌరవకుమారులం జూచి ద్రోణుండు నా కవమానంబు సేసిన యప్పాంచాలు నోడించి పట్టికొని [2]తెండిదియ నాకు గురు[3]దక్షిణ యగునని పంచిన వల్లెయని యందఱు నాద్రుప[4]దుపయింబోయి వానిచేత [5]నిర్జితులయిన నర్జునుండు ద్రుపదుతోడ మహాయుద్ధంబు సేసి వానిం బట్టికొనివచ్చి ద్రోణున కొప్పించిన నతండును.

---

4 1. నభిమతంబైన , నభిమతుండైన — పాఠాంతరములు 2. యిది — పెక్కు ప్రతులు. 3 గారణమున — య.ర.స శ$_1$; కారణంబక్కన్యయయోనిజ — గి। చ ద. వీ.శ.ష ; కారణంబయోనిజయయ్యె — అ ఉ.గ. 4. ద్రుపదుండుబడసె — ఆ.ఐ.గ. 5. మని యడిగిన — పెక్కు ప్రతులు.

5 1. విల్లిన — ఖ.గి। చ వీ.శ.ష ; వంబైన — గ ద బ. 2. పృషదున — అ.ఆ.ఊ.ఏ. గి। చ.ద.ర.శ.ష. 3. మగ్నిదేశ్యులతోడ — గి। చ;భాసం.శ ష ; మగ్నివైశ్యులతోడ — తాళపత్రప్రతులు. 4. చేత — ఉ.ఔ.ఖ.త. 5. నభ్యసించి — ఉ.ఖ.గి।. చ.ద.వీ.శ.ష. 6. భూమికిని — న.య. 7 తాత్ముడై — పెక్కు ప్రతులు. 8. శస్త్రాస్త్రవిదుల — పెక్కు ప్రతులు.

6 1. చేత—ఉ.ఙ. 2. రండిదియ నాకు—పెక్కుప్రతులు. 3. దక్షిణకాయని పం(పని)చిన—పెక్కు ప్రతులు. 4 దుపురంబునకు బోయి — కొన్ని ప్రతులు ; దుపురంబువయింబోయి — కొన్ని ప్రతులు. 5. పరాజితులైన — ఔ ; ద్రుపదునిచే నిర్జితులైన వారు కౌరవులని పూర్వకథ 1—6—76.

7 ఆ. ఉల్లసంబు లాడి యోడ[1]కుపొమ్మని, ద్రుపదు విడిచిపుచ్చె ద్రోణుచేత
నట్లు విడువఁబడి [2]తదవమానతప్తుఁడై, పృష[3]తనందనుండు పెద్దయలిగి.

8 వ. రణరంగంబున ద్రోణు వధియించునట్టి కొడుకును నర్జునునకు దేవియగునట్టి కూఁతునుం బడయుదునని బ్రహ్మవిదులయిన బ్రాహ్మణుల నివాసంబులకుం జని నిత్యంబును బ్రాహ్మణోపాస్తి సేయుచు నొక్కనాఁడు గంగాకూలంబు నందు వానప్రస్థవృత్తినున్న యాజోపయాజులనువారి నిద్దఱ ననవర[1]త వ్రతవ్యాసక్తులం గాశ్యపగోత్రులం గని వారికి నమస్కరించి యందుఁ [2]గొండుక యయ్యును దపోమహిమ నెవ్వరికంటెఁ బెద్దయైనవాని నుప యాజు నుపాసించి యిట్లనియె.

9 క. మునినాథ నాకు సత్సుత, జననంబగు నట్టిక్రతువు సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొనుమిచ్చెద నీకులక్ష [1]గోధేనువులన్.

10 వ. అనిన నుపయాజుం డేనిట్టి ఫలంబు నపే[1]క్షింప నెవ్వరే[2]ని ఫలార్థులగుదు [3]రందుల కేఁగుమనిన ద్రుపదుండు వెండియు వానిన యొక్కసంవత్సరం బారాధించిన నమ్మని వాని కిట్లనియె.

11 తే. [1]అనఘచరితుఁడు మాయన్న [2]వనములోనఁ, జనుచు [3]నొక్కనాఁడొక్క
పండొనరఁగాంచి

7 1. కపొమ్మని – పెక్కు ప్రతులు 2. యు నవమాన —— ఉ.ట.వా. 3. దనంద నుండు – పెక్కు ప్రతులు.

8 1. తవేదవ్రత వ్యాసక్తులం – ర ; తవ్రతాసక్తులం – భాసం.వి.శ.ష. కొన్ని ప్రతులు. 2. కొండిక – చ.శ ష ; వయస్సున గొండిః యయ్యును – య.

9 1. గోధనచయమున్ – అ.ఈ.స ; లక్షగోధేనువులన్ అనుసందర్భమున భా.కూ. చూడఁదగును.

10 1. క్షింపనోప నెవ్వరేని – పెక్కు ప్రతులు. 2. నియు – క.ఖ.డ. 3. రు వారల కడకు నరుగు మనిన – చ.ద.వి.శ.ష ; రువారి (వారల) పాలికరుగుమనిన – కొన్ని ప్రతులు.

11 1. అలఘు – ఊ.డ. 2. యడవి – ఊ. ఈ పాఠమున పద్యమునందంతట నున్న ప్రాసయతి నియమము తప్పినది. 3 నొకనాడు నొకపండు నొనరగాంచి – య ;

కొనియె [4]శుచియగు శుచియుఁగాదని యెఱుంగఁ,బడని భూమి
[5]తలంబుపైఁ బడినదాని.

12 వ. [1]ఫలార్థి యయినవాఁడు తత్ఫలానుబంధంబు లయిన దోషంబులు [2]పరికింపండు గావున నమ్మునివరుండు [3]నీకభిమతంబు సేయుంబొమ్మనిన ద్రుపదుం డరిగి [4]సంహితాధ్యయ[5]నాది పంచమహాయజ్ఞంబులు సేయుచు శిలోంఛవృత్తి [6]భైక్ష[7]సంపాదితకుటుంబ[8]భారుండై ఘోరతపోవృత్తినున్న యాజుంగని నమస్కరించి యిట్లనియె.

13 క. మునినాథ నాకు సత్సుత, జననంబగునట్టి క్రతువు సద్విధిఁ [1]గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొనుమిచ్చెద నీకు లక్ష[2]గోధేనువులన్.

14 వ. [1]అని ప్రార్థించి వెండియు నాద్రుపదుండు యాజున కిట్లనియె.

15 క. [1]భారతవంశాచార్యుఁడు, భారద్వాజుండు నాకపాయము సేసెన్
ఘోరాజి నతని నోర్చు న, పార [2]పరాక్రమునుపుత్త్రుఁ బడయఁగ[3]వలయున్.

నొక్కనా డొకఫల మొనరగాంచి — ఊ. 4. శుచియిది యౌనుగాదని యెఱుంగఁ బడని — గి[1] ద.భాసం.వీ.శ.ష 5. తలంబున — అ.క.ఖ.జ.ట.ల.

12 1. ఫలానుబుద్ధియైనవాడు — య. 2. పరిహరింపడు — ఔ.క.ట.త ర.ల. 3. నీయభిమతంబు — భాసం.వా.వీ శ.ష.శ. 4. సంతతా — ఉ ఖ.న య 5. నాగ్నిహోత్రాదులయిన — వా. కొన్ని ప్రతులు 6. భైక్ష ఫలాశన సంభావిత కుటుంబాభారుండై — ల స. 7. సంచారిత — కొన్ని ప్రతులు ; సంపాదిత — భాసం ల ; సంధారిత — వా. కొన్ని ప్రతులు. 8. ధారియై — ఔ.జ.

13 1. సేయించిన — ఔ. మూలమునందు ద్రుపదుఁడు యాజునితో — 'అయుతాని దదామ్యష్టౌ గవాం యాజయమాంవిభో, ద్రోణవైరాగ సంతప్తమ్, ప్రహ్లాదయితుమర్హసి' ఇచట సం.మూ చూ. అని పలికినట్లుకలదు. చిత్రశాల ప్రతిపుట 278. 'మునినాథ నాకు' అనునీ పద్యము వెనుక (అనగా 7—9 లో) నున్నట్టిదే. ఇట్లు సందర్భాను సారముగా నొకపద్యమే— ఒకటికన్న నెక్కువ పర్యాయములు వాడుట నన్నయకు పరిపాటియే ఇది పెక్కుప్రతులలో నిట్లే కానవచ్చుచున్నది. కాని 'య' ప్రతియందు ఈ పద్యమును దీనితరువాతి వచనమును విడువఁబడినవి. 2. గోధనచయమున్ — అ.ప.ల.

14 1. ఈ వచనము పెక్కు ప్రతులలో కానరాదు.

15 1. కౌరవ వంశాచార్యుడు — వ. 2. పరాక్రముని సుతుని — ఆ.ఔ.వ : పరాక్రమునిఁ బుత్త్రు — ఆనం. గణ. గి[1].చ.ద.వీ.శ.ష. 3. వలతున్ — ఋ.ఐ.భాసం.స.

16 క. [1]పడరత్ని ధనుర్ధరుఁ డె, య్యెడ నజితుఁడు [2]గాన వాని హీనుంగాఁ జే
యుఁడు నాకుఁ జతుర్వర్గము, వడయుట యని పృషతసుతుఁడు ప్రార్థించె
మునిన్.

17 వ. [1]అయ్యాజుండును యాజకత్వంబున కొడంబడి నీకోర్కికిం దగిన యట్టి కొడుకునుం గూఁతురుం బుట్టుదు రోడకుండుమని యజ్ఞోపకరణద్రవ్యంబులు సమకట్టికొని యథావిధి నుపయాజుండు [2]సహాయుండుగా సౌత్రామణి యయిన కోకిలాదేవి [3]పత్నిగా [4]ద్రుపదుం బుత్త్రకామేష్టి సేయించిన [5]నందు మంత్రాహుతులం దృప్తుండయిన [6]యగ్నిదేవువలన.

18 క. జ్వాలాభీలాంగుఁడు కర,వాల బృహచ్చాపధరుఁడు వరవర్మ కిరీ
టాలంకారుఁడు వహ్నియ, పోలె రథారూఢుఁ డొక్క [1]పుత్త్రుఁడు పుట్టెన్.

19 వ. [1]మఱియు.

20 తరలము. కులపవిత్రసితేతరోత్పలకోమలామలవర్ణ యు
త్పలసుగంధి లసన్మహోత్పలపత్త్ర[1]నేత్ర [2]యరాళకుం
తలవిభాసిని దివ్యతేజముఁ దాల్చి యొక్క కుమారి ద
జ్జ్వలన[3]కుండమునందుఁ బుట్టెఁ బ్రసన్నమూర్తి [4]ముదంబుతోన్.

16 1. కడుగర్వ—కొన్ని ప్రతులు. 2. గాని – ఉ ఔ ఖ డ.య.

17 1. మఱియు (పాండవమధ్యముండైన) యర్జునునకు దేవియయ్యెడు (ఇచ్చునట్టి) కూతురు పుట్టవలయుననిన (బడయవలయుననిన) యాజుండు సహాయుండుగా — న.బ. 2. హోతగా – య 3 ధర్మపత్నిగా – ఊ.ట డ.ప.య ర. 4. ద్రుపదుం బుత్ర కామేష్టి సేయించిన – అ.ఈ ఉ.గ ట.ర ; ద్రుపదుఁడు పుత్రకామేష్టి చేసిన – భాసం.య. కొన్ని ప్రతులు ; ద్రుపదునకుం బుత్రకామేష్టి సేయించిన – ఖ.చ.ద.వా. వీ శ.ష. 5. వందుల – య. 6. యజ్ఞదేవు – ఖ.య

18 1. పురుషుడు పుట్టెన్ – వ.

19 1. ఇది కొన్ని ప్రతులలో లేదు.

20 1. నేత్రి–పెక్కు ప్రతులు. 2. మదాళి (?) కుంతల — పెక్కు ప్రతులు. 3. కుండము లోన – వ 4. ముదంబునన్ – ఉ.

21 వ. ఇట్లు పుట్టి[1]నయక్కొడుకనకుం గూఁతునకు ధృష్టద్యుమ్నుండును గృష్ణయు ననునామంబు లాకాశవాణి [2]జనవిదితంబుగా నుచ్చరించె నట్లు ద్రుపదుండు లబ్ధసంతానుండయి [3]సంతసిల్లి యాజునకు [4]యథోక్త దక్షిణ లిచ్చి బ్రాహ్మణు లం బూజించి ధృష్టద్యుమ్నుని ధనుర్వేదపారగుం [5]జేయించి యున్నంత [6]నక్కన్య యిపుడు [7]వివాహసమయప్రాప్తయయిన.

—: ద్రౌపదీవివాహప్రయత్నము :—

అమూలము.

22 ఉ. మానితులైన పాండవకుమారులుఁ గుంతియు లక్కయింట ను
గ్రానలదగ్ధులైరని ధరామరముఖ్యులెఱింగి చెప్పఁగా
నానరనాయకుండు విని యాతతశోకమహానలజ్వల
న్మానసుఁడయ్యె [1]బంధుజనమంత్రిపురోహిత[2]విప్రసన్నిధిన్.

23 వ. [1]మఱియును.

24 సీ. ఇంద్రసమానున కిందీవరశ్యామసుందరాంగున క్రింద నందనునకు
దేవిఁగాఁ బ్రీతితో దీని నీఁగాంచితి నని యున్నచో విధాతృనకు నిట్లు
పాడియె విఘ్న మాపాదింప [1]నమ్మహాధ్వరమునఁ [2]బుట్టిన సరసిజాక్షి
నేనెట్టు[3]లొరులకు నీనేర్తు నని దుఃఖ[4]పరవశుఁడయి యున్న ధరణిపతికిఁ

ఆ. దత్పురోహితుండు దానిట్టులనియె న,ప్పాండవులను గుఱించి బహు[5]విధంబు
లగు [6]నిమిత్తములు నయంబునఁ జూచితి,నెగ్గులేదు వారికెల్ల లగ్గు.

21 1. న యక్కొడుకు–భాసం ; న కొడుకు–వా. పెక్కుప్రతులు. 2. జగద్విదితంబుగా – అ.ఆ.ఊ.ఒ.ఖ.గ.త.మ.ల ; జనవినుతంబుగా–భా.సం.వా.శ. 3. పంతోసిల్లి–ల. కొన్ని ప్రతులు 4. యథోచిత—ఔ.క త.య 5. జేసి—గ[1]. పెక్కు ప్రతులు 6. కన్యకకు నిప్పుడు వివాహ ప్రాయంబైన—ర. 7. వివాహ సమయోచిత – ల.వీ.స ; వివాహ ప్రాప్త సమయయైన – మ ; వివాహ ప్రాప్తయయిన—వా. కొన్ని ప్రతులు.

22 1. యి[ని]ష్టజన – ఓ.ఔ.త బ 2 మిత్ర – ఓ.ఖ.ర.

23 1. ఈ వచనము కొన్నింట లేదు.

24 1. నిమ్మహా–పెక్కుప్రతులు. 2. బడసిన–ఉ. 3. లొరునకు–మ. 4. పరవశుండైన య (త)ద్ధరణి పతికి – పెక్కుప్రతులు. 5. ఫలంబు – పెక్కు ప్రతులు 6. నిమిత్తములును ననయంబు—త.మ.

25 వ. [1]తొల్లి దేవేంద్రుండు గొండొకకాలం బదృశ్యుండై యుండిన నతనింగానక శచీదేవి [2]శోకింపంబోయిన నుపశ్రుతింజేసి బృహస్పతి దానికి దేవేంద్రాగమనంబు సెప్పెనని [3]వేదంబుల వినంబడుం గావున నేను నుపశ్రుతిం జూచితి నిది దప్పదు పాండవులు పరలోకగతులు గారు పరమానందంబున నున్నవారు వార[4]లెందుండియు నిందులకు వత్తురు నీవును [5]సుచిత్తుండవయి స్వయంవరం [6]బిప్పురంబున ఘోషింపం బంపు మిది [7]కన్యాదానంబునందు రాజులకు శాస్త్రచోదితం బనిసం బురోహితువచనంబునం జేసి [8]యూఱడి ద్రుపదుండు నేఁటికి [9]డెబ్బదియేనగు దివసంబునం [10]బౌషమాసంబున శుక్ల[11]పక్షంబున నష్టమియు రోహిణినాఁడు స్వయంవరంబని ఘోషింపం బంచి.

26 క. ఎవ్వరికిని మోపెట్టను, దివ్వను శక్యంబుగాని దృఢకార్ముకమున్
దవ్వై దినమునఁ దిరిగెడు, [1]నవ్విలసత్కనకమత్స్యయంత్రముఁ జేసెన్.

27 క. ధరణిఁ గల రాజు లెల్లను, [1]బురుడునఁ గాంపిల్యనగరమున కరిగెద రొం
డొరులం గడవఁగ నని భూసురవరుఁ డెఱిఁగించెఁ బృషతసుతుకథ యెల్లన్.

25 1. అది యెట్లనిన తొల్లి — ఓ 2 శోకింపుచున్న — బౌ; శోకించుచున్న — భాసం ల వీ; శోకింప — చ ద.శ.ష. 3. వేదవచనంబుల — వా. కొన్ని ప్రతులు; వేదంబుల — వీ శ.ష. పెక్కు ప్రతులు. 4. లెందుండియైన — ఆ.ఉ ఓ.జ.య; లెందుండియేనియు — ఖ చ.ద.న. భాసం శ.ష. 5. స్వస్థచిత్తుండవై — మ. 6. బిప్పు డిప్పురంబున — ల 7. కన్యాదానంబునకంటె — జ ల స ఇచ్చటి మూల మిట్లున్నది స్వయంవరః క్షత్రియాణామ్ కన్యాదానే ప్రదర్శితః. 8 యూరడిల్లి— కొన్ని ప్రతులు 9 డెబ్బదియేనవ — ద న.వీ.శ.ష. 10 పౌషమాసంబున పంచమియురోహిణినాఁడు — చ.ఠ.వీ.శ ష; 11. పక్షపంచమి—బౌ.ఖ; (1) ఇంద్రుని వృత్తాంతమును బృహస్పతి ఉపశ్రుతిచే తెలిసికొనుట యున్నగు సందర్భము భండార్కరు ప్రతిలోను, చిత్రశాలా ప్రతిలోను, వావిళ్ళ తెలుఁగు ముద్రణము నందును కాన్పించలేదు పి.పి యస్. ప్రతియందు కలదు. ఆది — 163 అధ్యాయము 1062 పుట భండార్కరు ప్రతియందు పాదసూచిలో దీని ప్రశంస యున్నది. (2) 'పుష్యమాసేతు రోహిణ్యామ్ శుక్లపక్షే శుభేతిథౌ। దివసైః పంచసప్తత్యా భవిష్యతి స్వయంవరః' అని యున్నది. ఆది 163 అధ్యాయం, 1063 పుట. దీనిలో తిథి ప్రశంస లేదు. పుష్యశుద్ధ అష్టమి — భా కూ ఈ వచనము నందలి నేటికి డెబ్బది యేనగు దివసంబునం — నేటికి యనగా ఆశ్వయుజ బహుళ అష్టమినాటికి — 'షణ్మాసానేకచక్రాయామిత్యుక్తత్వాత్ భా.కూ.

26 1. నవ్విలసిత కృతకమత్స్య యంత్రము జేసెన్ — అ; బంగారపుచేపను — భా.కూ.

27 1. పురువున — బౌ.జ.

28 వ. దాని విని పాండునందను లందులకుం [1]బోవనున్నఁ గొడుకుల యభిప్రాయం బెఱింగి కుంతీ[2]దేవి యిట్లనియె.

—: పాండవులు పాంచాలపురంబునకు బయలుదేరుట :—

సం. 1-156-2

29 క. కడుఁ బెద్దకాల[1]ముండితి, మొడఁబడి [2]యిం దెంతకాలమున్నను మనక
య్యేడు లాభమేమి మఱి యెప్పుడు నుచితమె యొరుల[3]యిండ్ల పొత్తు[4]న
నుండఁగ.

30 వ. [1]దక్షిణ [2]పాంచాలంబు గరంబు రమ్యంబనియును బాంచాలపతి పరమధార్మి కుండనియును [3]వింటిమి మఱి యట్లుంగాక.

31 క. అడుగ[1]కయు విప్రవరులకు, నడరఁగ నద్దేశమున గృహస్థులు భక్తిం
గుడువఁగఁ బెట్టుదు రెప్పుడుఁ, గడుహృద్యములయిన మోదకంబులతోడన్.

32 వ. అందులకుం [1]బోవుదమనినం గొడుకు లెల్ల నట్లయని మీ[2]పంచినవిధంబ చేయం గలవారమని యొడంబడి తమయున్న యింటి [3]బ్రాహ్మణునకుం జెప్పి వీడ్కొని.

28 1. బోవ సమకట్టియున్న — ఔ న.ర; బోవ సమకట్టిన — అ.త.2. దేవి — కొన్ని ప్రతులలో లేదు

29 1. మంటిమి యొడబడి — ఔ 2. యిట్లెంత కాలము — కొన్ని ప్రతులు. 3. యింటిపొత్తున — పెక్కు ప్రతులు; యిండ్ల పొంతనయుండన్ — క. 4. లనున్నన్, లమనగన్ — అనియు పాఠములు.

30 1. మూలమునందు పాంచాలమనియె కలదు. 2. పాంచాల దేశంబులు కరంబు రమ్యంబులనియు — ల వీ.శ.ష; కొన్ని ప్రతులు; పాంచాలంబులు — ర. 3 విందుము — పెక్కు ప్రతులు.

31 1. కయ — అ.ఐ.త.బ.శా.సం.ష.

32 1. బోదమని — పెక్కు ప్రతులు. 2. యానతిచ్చిన — కొన్ని ప్రతులు. 3. బ్రాహ్మణున కొడంబడం జెప్పి — స.

-: పాండవులు ద్రుపదుపురంబున కరుగుచు వ్యాసమహర్షిం గనుట :-

సం. 1-157-1

33 చ. ఉరుసరసీవనంబులు మహోగ్రనగంబులు నేఱులున్ సుదు
స్తరవిపినంబులుం గడచి ధన్యులు పాండుకుమారకుల్ నిరం
తరగతి [1]నేఁగుచుం గనిరి ధర్మసమేతుఁ బితామహుం దమో
హరు హరిమూర్తి నార్తిహరు నాదిమునీంద్రుఁ బరాశరాత్మజున్.

34 వ. కని [1]వినయమ్మున నమ్మునీంద్రునకు నందఱు [2]నమస్కారంబు సేసినవారలం జూచి కరుణారసపూరితాంతఃకరణుండయి వ్యాసభట్టారకుం డిట్లనియె.

35 క. ధర్మసుతుఁ డున్నచోటను, ధర్మువునకు హానిగలదె ధారుణినైనన్
[1]ధర్మువతాత్పర్యముగా, నిర్మలమతి [2]నెగడునది వినీతాత్మలరై.

36 సీ. తానొక్కమునికన్య దనకర్మవశమునఁ బతిఁ బడయంగ నోపక [1]యుపేత
దౌర్భాగ్యయై ఘోరతప[2]మొనరించిన దానికి శివుఁడు ప్రత్యక్ష[3]మయ్యె
వేఁడుము వరమన్న వేడ్కతోఁ బతిదానమని యేనుమాఱులయ్యబల [4]వేఁడె
[5]నట్లైని నీకు దేహాంతరంబునఁ బతులగుదు రేవురు పరమార్థమనియు

ఆ. హరుఁడు కరుణ నిచ్చె నదియిప్డు పాంచాలపతికిఁ గృష్ణయనఁగఁ బంకజాక్షి
యుద్భ[6]విల్లి పెరుఁగుచున్నది తత్స్వయంవరము సేయుచున్నవాఁడు [7]నేఁడు.

33 1. నేగుచుం — అరసున్న లేని రూపము గ్రి.

34 1. వినయమ్మున — కొన్ని ప్రతులలో లేదు 2. నమస్కరించి కృతాంజలులై యున్న వారలం జూచి — ఐ.స.

35 1. ధర్మువె — అ ఖ.గి చ ద.వి.శ.ప ; ధర్మువు — కొన్ని ప్రతులు. 2 నుండు నది — కొన్ని ప్రతులు.

36 1 యపేత — గి.వి.శ ష. పెక్కు ప్రతులు 2. మొప్పజేసిన — స. 3. మయ్యె, మగుచు — పాఠాంతరములు 4. వేఁడ, పలికె — పాఠాంతరములు. 5. నట్లైన నీకు — ఖ.జ.ర. 6. విల్లె — వా కొన్ని ప్రతులు ; విల్లి — పెక్కు ప్రతులు. 7. నేఁడు — అ.న వ ; వాడు — వా. కొన్ని ప్రతులు.

37 వ. మీరు ద్రుపదుపురంబున[1]కుం జక్క నరుగునది యందు మీకు లగ్గగునని చెప్పి కృష్ణద్వైపాయనుం డరిగినఁ బాండునందనులు జననీసహితం బనవరతంబు రాత్రులుం బగళ్లును బయనంబు [2]వోవువారొక్కనాఁడర్ధ[3]రాత్రంబున గంగ యందు సోమ[4]శ్రవణంబను తీర్థంబున స్నానార్థులై యర్జునుండు ప్రకాశార్థం బును రక్షణార్థంబునుం గా నొక్కకొఱవి సేతఁ బట్టుకొని ముంద[5]ఱంబోవ నందఱు నరుగునెడ నంగారపర్ణుఁడను గంధర్వుం డంగనా[6]సహితంబు గంగకు [7]నంత ప్రొద్దు జలక్రీడార్థంబు వచ్చినవాఁ డప్పాండవుల పాదధ్వని విని యలిగి విల్లుగొని గుణధ్వనిం జేసి వారికిట్లనియె.

38 క. ఇల నర్ధరాత్ర[1]మును సంధ్యలు రెండును [2]ఘూశయక్షదానవ [3]గంధ
ర్వులు గ్రుమ్మరియెడు ప్రొద్దులు, వెలయఁగ నిందవనిచరులు వెఱతురు
నడవన్.

—: అర్జునుఁ డంగారపర్ణుని జయించుట :—

సం. 1-158-9

39 వ. ఇవ్వేళ[1]లయందుఁ గ్రుమ్మరియెడువారి నెంత బలవంతులనైనను రాజుల నయినను నిగ్రహింతుము నన్ను డాయ[2]కుం డెడగలిగి పొం డేనంగారపర్ణుండను గంధర్వుండఁ గు[3]బేరుసఖుండ నెప్పుడు నిందు విహరించుచుండుదు నన్నెఱుం గరె [4]యివ్వనంబును గంగాతీరంబును నంగారపర్ణంబులు నా జగద్విదితంబులు దీని మానవులు సొరనోడుదు రనిన వాని కర్జునుం డిట్లనియె.

37 1. కు నరుగు—వా. కొన్ని ప్రతులు ; కుం జక్కనరుగు—చ ద.వీ శ ష 2. సేయువారు—కొన్ని ప్రతులు. 3. రాత్రి—ఊ.ఖ.న.ప ల ; రాత్ర సమయంబున—పౌ.గ ; రాత్రము నప్పుడు—ర. 4. శ్రవసంబను, శ్రవస్సను—అనిరూపములు. 5. ఱంబోవ—కొన్ని ప్రతులు. 6 సహితుండై—పెక్కుప్రతులు. 7 నంత ప్రొద్దు — చ ద శ.ష. ప్రతులలో లేదు

38 1. ములు — ఖ.గ.ట.భా.కూ య 2. ఘూరి — ర. 3. గంధర్వులు గ్రుమ్మరియెడు— పెక్కు ప్రతులు, గంధర్వుల ద్రిమ్మరియెడు — భావం.వా.శ

39 1. లగ్రుమ్మరియెడు — ఒ ఖ.డ.ద.ప.పి.శ.ష 2 కుం డేనంగారపర్ణుండను — పెక్కు ప్రతులు. 3. రసఖుఁడ — భాసం కొన్ని ప్రతులు , చూడునీసఖునంచు — నన్నయ (5—203) 4. యివ్వనంబున గంగయు నంగారపర్ణ యను పేరిట జగద్విదితంబు — శ.ష పెక్కుప్రతులు;ఇచ్చటమూలమిట్లున్నది. 'అంగారపర్ణ మిత్యేవంఖ్యాతం చేదంవనంమమ'

40 క. నదు[1]రేయు సంధ్యలందును, నడవంగ నోడుదు రశక్తనరు లౌరులు భయం
బడుదు[2]మె యేమెయ్యెడ నెప్పుడు [3]నడతుము యధికశక్తి పురుషుల
మగుటన్.

41 క. అడవులు నేలలు [1]నివి నీ, [2]పడసినయవి [3]యట్టె పుణ్య భాగీరథి యి
ప్పుడమిఁ గల [4]జనులకెల్లను, నెడపక సేవ్యంబ [5]కాక[6]యిదినీయదియే.

42 సీ. హైమవతోత్తుంగ [1]హేమశృంగంబున నుండి భూమికి వచ్చియుదధిఁ [2]గూడె
గంగనా [3]మూఁడుదెఱంగుల నదియును మందాకిని నా [4]నభ్రపథంబునందు
సురసిద్ధమునివియచ్చరు [5]సేవ్యయయ్యె న[6]య్యధమలోకంబున యందు భోగ
వతి యను [7]నొప్పు నున్నతి నిట్లు త్రిభువన పావ[8]ని యైన యిప్పరమ[9]మూర్తి

ఆ. పార్వతీశమకుటబంధబంధురత లా, వాన గంగ నాడ వచ్చి నీవు
పలనదనిన నుడుగువారము గాము నీనిష్ఠుర వచనములకు వెఱతు[10]మెట్లు.

40 1. రేయు — ఋ.ఒ.చ.త.బ. 2. రు మేమెయ్యెడ — శ.ష. కొన్ని ప్రతులు; రె యేమెయ్యెడ — ఔ.భాసం; ర యేమెయ్యెడ — ర. 3. నడి(డ)చెద మధిక శక్తి — చ.ద.పి.శ.ష.

41 1. నవి — $గి_1$ భాసం.సూ. కొన్ని ప్రతులు; నీవని — $శ_1$. 2. పడ — ఓ.$గి_1$.చ.ద.భాసం.శ.ష.సూ.శ; వడసిన — వా. కొన్ని ప్రతులు; బడసిన — ఆ.ఎ.ఓ.ఔ.క.ఖ.గ.ఘ. 3. యెట్లు — భాసం.శ.ష.న. కొన్ని ప్రతులు. 4. వారికెల్లను — ఓ.$గి_1$.చ.ద.భాసం.పి.శ.ష. 5. కాదె — ల. 6. యవినీయవియే — ఉ.ఓ.త.బ.

42 1. హైమశృంగ — ఆ.చ.ద.భాసం.పి.శ.ష. 2. గూడి — కొన్ని ప్రతులు. 3. మూఁడుదెఱంగుల — చ.$గి_1$.భాసం.పి.శ.ష; పెక్కు ప్రతులు; నేఁడు దెఱంగుల — వా.శ. ఇచ్చట నూతనము పురాహిమవతశ్చైషా హేమశృంగాద్వినిసృతా। గంగాప్రతిదిశంగత్వా సప్తధాప్రతిపద్యతే పి.పి.ఎస్. ప్రతి పుట 1073. త్రిభువన పావని — $గి_1$. నన్నయ 'మూఁడు దెఱంగుల' అనియే వ్రాసియుండును. ఈసందర్భమున చిత్రశాలాప్రతియం దీశ్లోకమును గలదు. 'గంగాంచ యమునాంచైవ ప్లక్షజాతాం సరస్వతీం। రథస్థాం సరయూంచైవ గోమతీం గండకీంతథా। అపర్యుషిత పాపాస్తే నదీః సప్త పిబంతియే' పుట 282 'మూఁడు దెఱంగుల కల్పితపాఠమని—న.ఏఁడు దెఱంగుల' యను పాఠమే యుక్తమని — భా.కూ. 4. వియత్పథమునందు — ఉ.ఒ.త; యనవియత్పథము నందు — గ.మ.ల. 5. సేవితంబయ్యె — అ.ఇ.ఊ.ఎ; సేవ్యమయ్యె — ఆ.ఔ.క.$గి_1$.చ.త.ప.శ.ష. 6. య్యురగలోకంబున నొనరభోగ — మ.ల.న; య్యురగ లోకంబునం దొనరభోగ — చ.భాసం.పి.శ.ష. కొన్ని ప్రతులు. 7. నొప్పియున్నతి — చ.ద.పి.శ.ష. 8. న — క. 9. నదిని — $గి_1$.చ.పి.శ.ష; తీర్థ — కొన్ని ప్రతులు. 10. మెట్లు — అ.ఐ.వ; మిట్లు — ఉ.వ.

43 వ. అనుచు [1]నిజజననీభ్రాతృసహితుండయి గంగాభిషేకార్థం[2]బు చనుదెంచు నయ్యర్జును పయి నంగారపర్ణుం డతినిశితసాయకంబు [3]లేసిన నర్జునుండలిగి తన చేతి కొఱవి [4]విదిర్చి యయ్యమ్ములు దన్నుం దాఁకకుండం గాచికొని వాని కిట్లనియె.

44 ఆ. వెడఁగ యిట్టి[1]పాటి వెఱపించుటలును మాయలును నేమిసేయు నస్త్రవిదులఁ
బెక్కులయ్యు నీ[2]బిభీషికల్ నుఱువులు, విరియునట్లు లిందు విరియుఁ బోవె.

45 సీ. [1]అగ్నిదేవుండు బృహస్పతికిచ్చె మున్నతఁడు భరద్వాజుఁడనఁగఁ బరగు
మునికిచ్చె [2]నమ్మహాముని భార్గవునకిచ్చె భార్గవుండును గుంభభవున కిచ్చె
నమ్మహాత్ముండు నాకతిదయ నిచ్చె నియ్యనలాస్త్రమని దాని నమ్మహోగ్ర
గంధర్వుపై వైచె ఘనుఁ డింద్రసుతుఁ డంతఁ దద్రథం [3]బప్పుడ దగ్ధమయిన

ఆ. నగ్నిదాహభీతి నంగారపర్ణుండు, [4]బమ్మరిల్లి నేల బడినవానిఁ
గొప్పు[5]వట్టి యీడ్చుకొని [6]వచ్చె ధర్మజు,కడకు నింద్రసుతుఁడు కడిమి మెఱసి.

46 క. వాని మనో[1]వల్లభ [2]కుం, భీనసి యనునది గరంబుభీతి నశేష
ర్వీనాథులార దయఁ బతి, దానము నాకిందు మీకు[3]ధర్మువు [4]పెరుఁగున్.

43 1. నిజ – పెక్కు ప్రతులలో లేదు. 2. బరుగుదెంచు – కొన్ని ప్రతులు; బరుగు నయ్యర్జును – చ ద.భాసం.పి శ.ష. 3 వఱపిన – భాసం.పి.శ.ష ; వరపిన – అ గ్స్.చ ద (లఘురేఫము) 4. త్రిప్పి - భాసం. పెక్కు ప్రతులు.

44 1. దారి - స. 2. విభీషికల్ – ఒ చ.ద.శ.ష

45 1. అనిలదేవుఁడు — వ. (అనలదేవుఁడు కావచ్చును.) ఆగ్నేయాస్త్రలాభమును గూర్చి నన్నయ పేర్కొన్న గురుపరంపర పి.పి.యస్. ప్రతిలో కలదు. పుట 1074. చిత్రశాలా ప్రతి మున్నగు వానియందలి పరంపర దీనికి భిన్నముగా నున్నది. 2. నమ్మహాత్ముడు — న. 3. బంతయు — బు ఐ.ఖ.న.బ. 4. బమ్మరించి — అ ఎ.ఒ.క ; బమ్మరిల్ల – ఓ.డ. 5. బట్టి – శ ష. కొన్ని ప్రతులు 6. వచ్చి...... మెఱసె — కొన్ని ప్రతులు.

46 1. వల్లభి- పెక్కు తాళపత్ర ప్రతులు. 2. కుంభీనస–కొన్ని ప్రతులు. 3. ధర్మము–న. 4 పెఱుఁగున్ – ఐ.పి శ.ష

47 క. అని యఱచుచున్న [1]దానికి, ననఘుఁడు గరుణించి పాండవాగ్రజుఁ డయ్యా
ర్జునుఁ జూచి వీని విడువుము, యనినోడిన వాని హీను [2]నపగతశౌర్యున్.

48 ఆ. అనిన నరుఁడు వల్లెయని వానికనియె గం,ధర్వనిన్నుఁ గరుణ ధర్మరాజు
[1]కురుకులేశ్వరుండ శరణశరణ్యుండు, విడువఁ బనిచె నింక వెఱవకుండు.

49 వ. అని వాని నాశ్వాసిం[1]చి [2]విడిచిన నట్లు [3]నిర్జితుండై యర్జునున కంగార
పర్ణుం డిట్లనియె.

-: అంగారపర్ణుం డర్జునునితో సఖ్యము సేయుట :-

సం. 1-158-35

50 మ. అని నీచేతఁ బరాజితుండనయి నా[1]యంగారపర్ణత్వ మిం
కను దాల్పన్ మదనంత [2]నిర్లజుఁడనే గర్వంబడం[3]గన్ రణం
బున మున్నోడియుఁ బూర్వనామమునఁ బెంపున్ [4]గర్వముం దాల్చు వాఁ
డనఘా సత్సభలందు [5]మెచ్చఁబడునే [6]హాసాస్పదీభూతుఁడై.

47 1. వానికి — య 2. నపగత శౌర్యున్ — ఉ.గ్రి.చ.ద.ప.మ.వి.శ.ష ; నయశో
వీర్యున్ — భాసం.వా.శ. కొన్ని ప్రతులు.

48 1. కురు — భాసం.శ.ష. పెక్కు ప్రతులు ; గురు. వా. కొన్ని ప్రతులు.

49 1. చివుందల విడిచిన — ఊ టొ.ప.వా.శ ; పెక్కు ప్రతులలో మందల లేదు.
2. విడిచిన నర్జునునకు నంగారపర్ణుం డిట్లనియె — య. 3. లజ్జితుండయి — గ.బ,
నిర్భికుండయి యంగార — శ.ష.

50 1. అంగారవత్ ఖస్వరం దుస్పర్శమ్ చపణం వాహనం రథోయస్య సో౽ంగార
పర్ణః అని చిత్రశాలాప్రతి వ్యుత్పత్తి చూపినది. పుట. 283. 2. నిర్లజుఁడనే —
న.భాసం.ర.ల స. సూ. కొన్ని తాళపత్రప్రతులు ; లజము లజప్రీతాయాం అను
భౌవాదిక ధాతువునఁ బుట్టిన నామవాచకమని — భాసం ; నిస్త్రపుఁడనే — వా.
కొన్ని ప్రతులు. 3. గెన్ — ఉ.ఒ.క ఖ.గ.డ.ల. 4. శౌర్యముం — కొన్ని
ప్రతులు. 5. చెప్పఁబడునే, నెంచఁబడునే, నెన్నఁబడునే, పూజ్యుఁడగునే — ఇత్యాది
పాఠములు గలవు ; నవ్వబడడే — ఉ. 6 హాస్యాస్పదీ — ఐ.వ.

51 వ. నీయాగ్నేయాస్త్రంబున దగ్ధరథుండ నయ్యును గంధర్వమాయ ననేకరత్న
విచిత్రితంబై [1]న రథంబు వడసి యిది మొదలుగాఁ జిత్రరథుండ నయ్యెద
నీ పరాక్రమంబునకు మెచ్చితి నీతోడి సఖ్యంబు నాకభిమతంబయినయది
నాతపంబునం బడయంబడిన చాక్షుషి యనువిద్య నీకిచ్చెద దీనిం దొల్లి మనువు
[2]వలన సోముండు వడసె సోమునివలనఁ గంధర్వపతియయిన విశ్వావసుండు
వడసె నాతనివలన నేను [3]బడసితి నెవ్వండేని మూఁడులోకంబులుం జూడ
నిచ్చగించు నాతండు దనయిచ్చకుం దగ నివ్విద్య పెంపున [4]సర్వంబునుం
జూచు నేము దీనన చేసి కాదె మానవులకు [5]విశేషులమై వేల్పులచేత
శాసింపంబడక జీవించెద మిది కాపురుషప్రాప్తంబై ఫలియింపదు నీవు తాపత్య
వంశవర్ధనుండవు మహాపురుషుండవు నీకు సఫలంబగు నీ [6]దివ్యవిద్య గొను
మిచ్చెద దీనిఁ గొనునప్పుడు [7]షణ్మాసవ్రతంబు సేయవలయు నీవు నాకు నాగ్నే
యాస్త్రం బిచ్చునది మఱి మహాజవసత్త్వంబులుఁ గామగమనంబులు నయిన
గంధర్వహయంబుల మీకేవుర[9]కుం జెఱు నూఱేసి యిచ్చెద.

52 సీ. వృత్రుపై గీర్వాణ[1]విభుఁ డల్గి వజ్రంబు వైచిన నది వాని వజ్రకఠిన
పటుమస్తకంబునఁ బడి పాతఁయమునఁ బడె వ్రయ్యలైనఁ దద్భాగచయము
క్రమమున బ్రాహ్మణ క్షత్త్రి విట్ఛూద్రుల యందు వేదంబులు నాయుధములు
హలము శుశ్రూషయు నయ్యె [2]వజ్రంబులు వాహంబులందు [3]జవంబునయ్యె

తే. నట్టిజవమున నభిమతంబగుచు నున్న, యట్టి హయసమూహంబయ్యె యవని
పతుఁ
కఖిలభువనముల్ రక్షించునపుడు [4]సకల, సాధనములలోనుత్తమ[5]సాధనంబు.

51 1. న చిత్రరథంబు—మ. 2. చేత—య. 3. వడసితి— పెక్కు ప్రతులు. 4. సర్వలో
కంబులుం జూచు—ప.ల. 5. విశిష్టులమై—చ.ద.ఖాసం.వీ.శ.ష. 6. దివ్య—పెక్కు
ప్రతులలో లేదు. 7. షాణ్మాసిక–ల వీ శ ష. కొన్ని ప్రతులు. 8. సత్త్వసంపన్నంబులు–
ఆ.ఖ.చ.ద.వీ.శ.ష; సత్త్వంబులుగామగమనంబులు–అనియే పెక్కుప్రతుల పాఠము.
సత్వంబులు కామవర్ణంబులు కామగమనంబులు — వా.శ. 9. కున్ వేరువేర — కొన్ని
ప్రతులు ; కు నూఱేసియిచ్చెద—ఖాసం.వ.శ.ష. పెక్కు ప్రతులు

52 1. విభుడల్గి — ఓ.గి.చ.ఖాసం.ల.వీ.శ ష ; విభుఁడు ముఱ — వా.శ. కొన్ని ప్రతులు;
విభుడు వజ్రంబెత్తి వైచిన — ఏ.ర. 2. వజ్రంబున - వా.శ. కొన్ని ప్రతులు.
3. వజ్రమయ్యెనట్టి జవంబున నభిమతంబులగుచు నున్న హయంబులె(ల)య్యవనిపతుల–
పెక్కు ప్రతులు. 4. సర్వ — కొన్ని ప్రతులు. 5 సాధనములు — కొన్ని ప్రతులు.

53 వ. అనిన వాని కర్జునుం డిట్లనియె.

54 ఆ. ఎంతమిత్రులైన నెన్నండు నొరులచే, విద్యయును [1]జయంబు విత్తచయము
గొనఁగ నొల్లనాకుఁ [2]గూర్తేని యనలాస్త్ర, మనఘ నీవుగొనుము హయము
లిమ్ము.

55 వ. నీ[1]తోడ [2]సఖ్యంబుఁ జేసెద మఱి మమ్ముఁ బరమధార్మికులం బరమబ్రహ్మణ్యుల
నేమి[3]కారణంబున [4]నుదరిపలికితి యనిన గంధర్వుం డిట్లనియె

56 క. విమలములయి లోకత్రితయమునఁ బ్రవర్తిల్లు మీమహాగుణములు ని
త్యమువిందు నారదప్రముఖ మునీశ్వర సిద్ధసాధ్య గణములవలనన్,

57 క. వేరునగోత్తంస మహీ,భారదురంధరుల మిమ్ముఁ బాండవుల [1]గుణో
దారుల ధీరుల నెఱుఁగని, వారెవ్వరుఁ గలరె భరతవంశోత్తములన్.

58 వ. ఏను మిమ్ము నెఱింగియు మీకు నగ్నిపరిగ్రహంబును బ్రాహ్మణసంగ్రహంబును
లేమిం జేసి పరుసంబులు పలికితి మఱియును.

59 ఉ. ఇంతులగోష్ఠి [1]నున్నయతఁ డెంత వివేకము గల్గె[2]నేని య
త్యంతమదాభిభూతుఁడగు ధర్మువు [3]దప్పఁ బ్రియం బెఱుంగఁ డే
నెంత వివేకినయ్యును సహింపక యింతుల యొద్దఁ బల్కితిన్
వింతయె కాముశక్తి [4]యుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్

54 1. శ్రుతంబు, శుభంబు — అని పాఠములు. 2 గూర్తేనినాయనల, లాస్త్రమీవుగొని హయమ్మునిమ్ము — ర

55 1. తోడి — కొన్ని ప్రతులు. 2. బద్ధసఖ్యంబు—వా.శ ; బద్ధ — పెక్కు ప్రతులలో లేదు. 3. కారణముదరి పలికితి — గ$_1$ చ.ద శ.ష. 4. నదలించి పలికితి — ఋ ; నొడకపలికితి — వ.

57 1. గుణాధారుల — పెక్కు ప్రతులు.

59 1 యున్నజనుఁడెంత, నున్న నరుడెంత — అని పాఠములు. 2. నేని నత్యంత — కొన్ని ప్రతులు ; ఏని కొన్నింటద్రుతప్రకృతికముగను, కొన్నింట కళగను గాన్పించుచున్నది. 3. దప్పి నయం బెఱుంగఁడే — ఖ ; దప్పి ప్రియం బెఱుంగఁడే — అ గ.గ$_1$. పి.శ.ష. 4. యుడిపింపఁగ, యుడిగింపఁగ — అని పాఠములు.

60 క. సుర[1]గరుడవిహోరగ యక్షరాక్షసపిశాచభూతగంధర్వులు నో
పరు ధిక్కరింప [2]బ్రాహ్మణపురస్కృతులఁ బుణ్యమతుల భూతలపతులన్.

–: అంగారపర్ణుఁడు కౌరవులకుఁ బురోహితునిఁ బురస్కరింపుఁడని చెప్పుట :–

సం. 1–159–17

61 సీ. [1]అనవద్యు వేదవేదాంగవిశారదు జపహోమయజ్ఞప్రశస్తు సత్య
వచను విప్రోత్తము వర్గచతుష్టయ [2]సాధన[3]సఖు సదాచారు సూరి
[4]సేవ్యుఁ బురోహితుఁ జేసిన భూపతి యేలు సర్వీతలంబెల్ల నిందుఁ
బరలోకమునఁ బుణ్యపరుల లోకంబులు వడయు [5]జయస్వర్గ ఫలము సూవె

ఆ. రాజ్యమదియు [6]సర్వరాసుర విరహితుఁడయిన పతికిఁ గేవలాభిజాత్య
శౌర్యమహిమఁ [7]బడయ సమకూరునయ్య తాపత్య నిత్యసత్యభాషణుండ.

62 వ. మీరు ధర్మానిల శక్రాశ్వినుల[1]వరంబునం బాండురాజునకుం [2]గుంతీ మాద్రు లకుం బుట్టిన[3]వారలు ధర్మవిదులరు వేదవేదాంగధనుర్వేదపారగుండయిన భారద్వాజుశిష్యుల రక్షలలోకహితులరుం గావునం బురోహిత [4]రహితు[5]లరై యుండఁదగదు.

63 ఆ. పాండుపుత్త్రి నీవు బ్రహ్మచర్యస్థుండ వగుటఁ జేసి మన్మథార్తు నన్ను
నోడిచి [1]తిందు రాత్రి యుద్ధంబుసేసి కామోపభోగనిరతుఁ డోటు వడఁడె.

---

60 1 ఖచరయక్షరాక్షస గరుడోరగ సిద్ధసాధ్య గంధర్వులునో, పరు — స. 2. భూసుర పురస్కృతుల – పెక్కు ప్రతులు

61 1. అనవద్య – పెక్కు ప్రతులు. 2. సాధను, సంయతాచారుసూరి – ఋ.భాసం. 3. కరు, రతున్ — అని పాఠములు. 4. శిష్టు — గి$_1$ చ ద.శ.ష. 5. చతుర్వర్గ ఫలము – భాసం.ర.శ, య (యి) ది స్వర్గ – ఊ.క ఖ ; ట యుత్తమపదముసూవె–ల. 6. సత్పురోహితవిరహితుడైన - అ. (?) 7. మెఱయసమ — గి$_1$.చ.ద.ప.శ.ష.

62 1. వలన, ప్రసాదంబున, వరప్రసాదంబున — అని పాఠములు. 2. గుంతికిం బుట్టిన — వా.శ.భాసం. కొన్ని ప్రతులు; కుంతీమాద్రులకుం బుట్టిన — ఒ.ఓ.జ. 3. వారలరు – ఎ.ఏ.ఓ. 4. సహితులై యుండవలయు – మ. 5. లై – అ.ఉ. ఋ.ఖ.జ.ట.

63 1. తిందు — కొన్ని ప్రతులు, తెందు — వా. కొన్ని ప్రతులు

64 వ. మఱియుఁ గామప్రవృత్తుండయ్యును మహీపతి మహీసురవరపుర[1]స్సరుం డగునేని యెల్లయుద్ధంబుల శత్రుల జయించు.

65 ఉ. వేదము వేదియుం గలుగు విప్రవరేణ్యుఁ డగణ్యపుణ్యసం
పాది పురోహితుండయినఁ బాపమువొందునె భూపతిం బ్రతా
పోదయ కాన మీదగు గుణోన్నతికిం [1]దగ ధర్మతత్త్వసం
వేదిఁ బురస్కరింపుఁడు పవిత్రచరిత్రు మహీసురోత్తమున్.

66 తే. అనిన వానికి నర్జునుండనియె మున్ను,ననఘ తాపత్యులనిపల్కి తతిముదమున
నేము కౌంతేయులము మఱియెట్లు సెప్పు,మయ్య తపతి కపత్యులమైన
తెఱఁగు.

—: తపతీసంవరణోపాఖ్యానము :—

సం. 1-160-3

67 వ. అనిన నర్జునునకు నంగారపర్ణుం డిట్లనియె.

68 సీ. [1]ఆదిత్యునకుఁ బుత్త్రి యనఘ సావిత్రికి ననుజ యుత్తమలక్షణామలాంగి
తపతి [2]యన్కన్యక ధవళాయతేక్షణ యౌవనసంప్రాప్తయైన దానిఁ
జూచి యక్కన్యక సురుచిరగుణముల కనుగుణుండగు నిర్మలాభిజాత్యుఁ
బతినెవ్విధంబునఁ బడయుదునో యని తలఁచుచునున్న యత్తపను [3]గుఱిచి

ఆ. భక్తిఁ దపము సేసె బ్రభుఁ [4]డజామీఢ నందనుఁడు భరతకులుఁడు ధర్మవిదుఁడు
సర్వగుణ[5]యుతుండు సంవరణుండను,వాఁడు [6]కృతజపోపవాసవిధుల.

64 1. స్కృతుండగునేని — ఈ ఋ.పౌ.ఖ.ము.

65 1 దగు — కొన్ని ప్రతులు.

68 1. ఆదిత్యునకు బుత్త్రియైన సావిత్రికి—మ. 2. యన్గన్యక—గ$_1$; యక్కన్యక—ఋ.పౌ. భాసం. 3. గూర్చి — గ.గ$_1$.చ.ద.భాసం పీ.శ.ష 4. సంవరణుఁడు ఋక్షపుత్త్రుడు అని చిత్రశాలా ప్రతి పుట 285 పి పి.ఎస్. 1083 మఱియు భండార్కరు ప్రతులు (673)— అధర్మపుత్రః కౌంతేయ, కురూణాం నృపభోబలీ। సూర్యమారాధ యామాసనృపస్సంవరణస్సదా. సంవరణుఁడు అజామీఢ నందనుఁడని ఈ మూఁడు ప్రతులలోను లేదు కాని సోరన్‌సన్ సంపాదించిన మహాభారతానుక్రమణిక అను గ్రంథమునందు 818 పుటలో సంవరణుఁడు 'సన్ ఆఫ్' అజామీఢ అని వ్రాయఁబడి యున్నది. ఇది యింకను విచారింప దగినది. 5. హితుండు — ఋ.గ$_1$.చ ద శ.ష 6 జపతపోపవాసవిధుల — జ.

69 చ. గగనమునందు నెందు నధికప్రభ నేను వెలుంగునట్టు లి
జ్జగతిఁ బ్రసిద్ధుఁడై [1]వెలుఁగు సంవరణుండ మదీయపుత్త్రికిం
దగుపతి వీనికిచ్చెద ముదంబున నీలలితాంగి నంచు మా
నుగ [2]నెడ నిశ్చయించెఁ దపనుండు దదీయతపఃప్రసన్నుఁడై.

70 వ. అంత నొక్కనాఁడు సంవరణుండు మృగయావినోదార్థియయి వనంబునఁ బరిభ్రమించి యధికక్షుత్పిపాసాపీడిత[1]పతితతురంగుండయి యేకతంబ పాదచారియై చని యొక్కపర్వత[2]వనోద్దేశంబునందు.

71 క. కనియె నొకకన్య గోమ[1]లిఁ, గనకప్రభ నిజశరీరకాంతి నుపాంతం
బున వృక్షలతావలిఁ గాంచనమయముగఁ జేయుచున్న చంద్రనిభాస్యన్.

-: *సంవరణుండు దపతిం జూచి మోహించుట* :-

సం. 1-160-25

72 వ. కని యనిమిషలోచనుండయి మనంబున నిట్లని వితర్కించె.

73 సీ. త్రిభువనలక్ష్మి యేతెంచి [1]యేకాంత మిక్లేలొకో యున్నది యివ్వనమున
గగనమణిప్రభ గగనంబునందుండి యవనీతలప్రాప్తమయ్యె నొక్కొ
[2]శంభుండు లావణ్యసద్గుణసముదాయ మిందఁ యిమ్ముగ సంగ్రహించె నొక్కొ
[3]దీనియంగములఁబొందిన యివ్విభూషణశ్రీ యేమిపుణ్యంబుఁ జేసెనొక్కొ

ఆ. యమరకన్యయొక్కొ యక్షకన్యక యొక్కొ, సిద్ధకన్యయొక్కొ శ్రీసమృద్ధి
సర్వలక్షణప్రశస్తాంగి యిది దివ్య,[4]కన్య యగు ననంతకాంతి పేర్మి.

69 1. పరగు, వెలయు — అని పాఠములు. 2. మదినుంచి యాతపనుఁ డుండెఁ దదీయతపఃప్రసన్నుఁడై — మ.

70 1. పతిత — కొన్ని ప్రతులలో లేదు. 2. వనప్రదేశము నందు — పెక్కు ప్రతులు

71 1. లిఁగనకప్రభ – య ; లకనకప్రభ — వా పెక్కు ప్రతులు.

73 1. యిక్లేలకో, యేకాంతమున నున్న దివ్వనమున—బ.మ; యిక్లేలకో యేకతంబున్నది యివ్వనమున—ల. 2. శంభుఁడు—బ్రహ్మ అని భాసం. 3. దీనియంగముల బొందిన యివ్విభూషణ శ్రీయేమి — పెక్కు ప్రతులు ; పొలఁతియంగంబులఁ బొందిన భూషణశ్రీ— వా. కొన్ని ప్రతులు. 4. కన్యకయ యనంతకాంతి — న.

74 చ. [1]నెఱికురులున్ విలోలసితనేత్రయుగంబును [2]నొప్పులొల్కు వా
తెఱయును దీని [3]యాననము [4]తెల్వి కరంబు మనోహరంబు [5]నా
యెఱిఁగిన [6]యంతనుండి సతి నిట్టి లతాలలితాంగిఁ [7]జూచి యే
నెఱుఁగ [8]సురేంద్ర[9]కన్యకలు నిట్టిరె రూపవిలాస సంపదన్[10]

75 వ. అని వితర్కించుచు మదనకర్కశమార్గణలక్షీభూతచేతస్కుండయి[1]తదీయ గుణమయపాశబద్ధుండునుంబోలెఁ గదలనేరక తన్నివేశిత[2]చేతనుండునుం బోలెఁ దన్నెఱుంగక తద్రూపామృతపానంబున ననిమిషత్వం[3]బునం బొందిన తన నయనంబులు దానియంద నిలి[4]పి సంవరణుం డక్కన్యక కిట్లనియె.

76 ఆ. ఎఱుఁగఁ జెప్పు మబల యెవ్వరిదానవొ, ల్లెల యున్న దాన వేకతంబ
[1]క్రూరవనమృగములు గ్రుమ్మరుచున్న యీ, విజనవిషమమైన విపినభూమి.

74 1. నెఱికురులున్ — కసం.గి$_1$ పి.శ.ష.భాసం. సూ.శక.శర కొన్ని తాళపత్ర ప్రతులు; నెఱిగుఱులున్ — వా.శ తి.ద్వి. భా.కూ. కొన్ని ప్రతులు. 2. నొప్పు లొప్పు — ఏ.చ గి$_1$.భాసం.య.శ.ష; నొప్పు కెంపువాతెఱ — వ; నొప్పు తెప్ప వాతెఱ — శ; తేనెలొల్కు వాతెఱ — ద్వి.కసం. శర.తి. 3. పాసముల - మ. 4. తేట — ఋ.య; తెల్పు — కొన్ని ప్రతులు; తెల్వి — ఐ.గి$_1$.చ.జ.ద.భాసం. పి.శ.ష; తెల్వకరంబు — ఉ.ప.ఓ.ర.శ. 5. నేనెఱిఁగినయంత — పెక్కు ప్రతులు. 6. యంతనుండియును నిట్టిలతాంగినిఁ జూచి యెందు నేనెఱుఁగ — న. 7. జూచి యున్నెఱుఁగ — ర. 8. నరేంద్ర కన్యకలు — ఓ. 9 కన్యకల కట్టిరూప విలాస సంపదల్ — ఓ.భాసం పాదసూచిక. 10. దీని తరువాత 'క' ప్రతిలో అధికపాఠమైన పద్యము గలదు.

కం. లాలితమణిమయగంథి
రోల్లాసితనవకుసుమలిప్తనాగరు
లీలాదరి మరాళగామిని
ఖేలాసతిజూచె వరుణుకే లాన్వితుఁడై
కాని పద్యము అనన్వితముగా నున్నది.

75 1. తదీయ — దన్నెఱుంగక — ఈ నడిమిభాగము న ప్రతిలో లేదు. 2. చేతస్కుండు నుంబోలె — అ.ఈ.ఐ.ఖ.ల; మానుసుండునుంబోలె — చ.ద.భాసం.వి.శ.ప. 3. బుఁబొందిన,బుహొందిన — అని పాఠములు. 4. పిసంవరణుం డక్కన్యక — పెక్కు ప్రతులు; పియక్కన్యక — వా.

76 1. క్రూరతరమృగాళి గ్రుమ్మరుచున్న — స.

77 క. అని పలుకుచున్న నృపనం,దనునకు [1]మఱుమాట యీక తామరసనిభా
నన మేఘమధ్యసౌదా,మని వోలె నడంగె దృష్టిమార్గము గడవన్.

78 వ. ఇట్ల[1]దృశ్యంబయిన యక్కన్యకం గానక మానవపతి మానరహితుండయి మహీతలంబు పయింబడి [2]ప్రలాపించుచున్న నాతని నభినవ[3]యౌవనవిభ్రమోద్భాసితు నంగజాకారుంజూచి [4]తపతి తానును మదనబాణబాధిత[5]యై తనరూపంబుఁ జూపి మధురవచనంబుల నిట్లేల మోహాగతుండ వయితని [6]పలికిన దానికి సంవరణుం డిట్లనియె.

79 చ. ధరణి నతిప్రతాప బలదర్పము[1]లన్ విన నేన పెద్ద నె
వ్వరికిని మున్ భయంపడనివాఁడ భయార్తుఁడ నైతి [2]నిప్డు పం
కరుహదళాయతాక్షి దయఁ గావుము నన్ను భవన్నిమిత్త దు
ర్భరతరపంచబాణహతిఁ బంచతఁ బొందక యుండు నట్లుగన్.

80 వ. నన్ను గాంధర్వవివాహంబున [1]వరియింపుమనిన సంవరణునకుఁ దపతి యిట్లనియె.

81 క. భువనైకదీపకుండగు, సవితృనకుఁ దనూజ మఱియు సావిత్రికి నే
నవరజ నవినయవర్జిత, నవనీశ్వర వినుము తపతియను సురకన్యన్.

77 1. మార్మాటయీక — ర.

78 1. దృశ్యంబయిన — పెక్కు ప్రతులు; దృశ్యయయిన — ఏ.ఐ.ఔ. వా.వీ. 2. ప్రలాపించు — గ$_1$.య.శ.ష. పెక్కు ప్రతులు; పిలాపించు — వా.శ.భాసం; విలపించు — ఖ.డ.త.ల. 3. యౌననోద్భాసితు — ఓ.ఔ.చ ద శ.ష. 4. తపతి తానును మనోజబాణ — ల. పెక్కు ప్రతులు; తపతియుందానును — వా. 5. యైక్రమ్మరం దనరూపంబు — ఋ.చ.త.ద.ప ల వీ.శ ష. 6. యడిగిన — కొన్ని ప్రతులు

79 1. నంగడునేన పెద్ద — గ$_1$.చ.ద.ప.బాసం.వీ.శ.ష. 2. నీవు — పెక్కు ప్రతులు.

80 1. పరిగ్రహింపుమనిన — ఏ.న.

82 వ. నాయందు నీకుం[1]బ్రియంబు గలదేని మదీయజనకు [2]నడుగుము నన్నిచ్చు నింతులకు స్వాతంత్ర్యంబు లేమి నీ[3]వెఱుంగుదువుగాదె కావున ననవరతజపనియమ [4]ప్రణిపాతంబుల నాదిత్యు నారాధింపుమని చెప్పి తపతి యాదిత్యమండలంబున కరిగె నంత సంవరణుండు మూర్ఛాగతుండయి [5]పడియున్న నాతని యమాత్యుండు వచ్చి శీతలపరిషేచనంబు సేసిన మూర్ఛదేఱి యమ్మహీపతి [6]మహాభక్తి నప్పర్వతంబున నుండి సూర్యు నారాధించుచు.

—: వసిష్ఠుఁడు తపతినిఁ గొనితెచ్చి సంవరణునకు వివాహంబు సేయించుట :—

సం. 1-162-12

83 చ. ప్రతిహతరాగకోపభయుఁ బంకరుహప్రభవప్రభావు దూ
రితదురితున్ మునీశ్వర[1]వరిష్ఠు వసిష్ఠమహామునిం బురో
హితు సతిభక్తితోఁ దలఁచె నిష్టమెఱింగి వసిష్ఠుఁడున్ సమా
హితమతి[2]నేఁగుదెంచి కనియెం బ్రభు సంవరణుం [3]బ్రియంబునన్.

84 వ. ఇట్లు దలంచిన పండ్రెం[1]డగు దివసంబునకు వచ్చి వసిష్ఠుం [2]డవిరతవ్రతోపవాస [3]కృశీభూతశరీరుండయి యున్న సంవరణుం జూచి యాతండు తపనసుత యయిన తపతియందు బద్ధా[4]నురాగుండగుట తనయోగదృష్టి నెఱింగి.

82 1. బ్రియంబు — పెక్కు ప్రతులు; బ్రీతి — వా.శ. కొన్ని ప్రతులు. 2. నడుగునది యాతండు — గ$_1$ చ.త.ద.బ.ను.వీ.శ.ష. 3. వెఱుంగవె — పెక్కు ప్రతులు. 4. వ్రతోపవాసంబుల — కొన్ని ప్రతులు 5 పడి — కొన్ని ప్రతులలో లేదు 6. మహాభక్తి — కొన్నిట లేదు

83 1. గరిష్ఠు — కొన్ని ప్రతులు. 2. నేఁగుదెంచి — ఏఁగు (సార్ధబిందుక రూపము) వా.వీ.శ. 3. బ్రియంవదుఁ, బ్రియంవదఁ — అని పాఠములు.

84 1. డవ — కొన్ని ప్రతులు. 2. డు నిరంతర, డవిరళ — అని పాఠములు. 3. కృశశరీరుండయి — వా.శ కొన్ని ప్రతులు కృశీభూతశరీరుం — వీ. పెక్కు ప్రతులు. 4. ఖిలాషుండగుట — ఔ.క.ఖ.త.న.ల.

85 చ. జగదభివంద్యుఁ[1]డా తుణమ [2]సమ్మతి సంవరణప్రయోజనం
బొగి నొనరింపఁగా [3]నయుత యోజనముల్ చని లోక[4]లోచనుం
డగుదిననాథు నాతతసహస్రకరుంగని [5]సంస్తుతించె న
త్యగణిత వేదమంత్రముల నమ్మునినాథుఁ డతిప్రియంబునన్.

86 వ. సూర్యుండును వసిష్ఠమహామునిని నతిగౌరవంబున సంభావించి భవదాగమన ప్రయోజనంబు సెప్పుమనిన వసిష్ఠుం డిట్లనియె.

87 సీ. అలఘుండు [1]పౌరవకులశేఖరుండు సంవరణుఁ డన్వాఁ డనవరతకీర్తి
విదితుండు ధర్మార్థవిదుఁడు నీపుత్త్రికి నగణితగుణములఁ దగువరుండు
గావున నతనికి దేవిఁగాఁ దపతి నీవలయుఁ గూఁతులఁ గన్న ఫలము దగిన
వరులకు సద్ధర్మ[2]చరితుల కీఁ[3]గాన్పకాదె నావుడు సూర్యుఁ డాదరించి

ఆ. వరుఁడు రాజవంశ[4]కరుఁడు సంవరణుండ, యనుగుణుండు దీనికని కరంబు
గారవమున నిచ్చి [5]యాఋషితోడఁ [6]బుత్తెంచెఁ దపతిఁ గురుకులాంచితునకు.

88 వ. ఇట్లొక్క నిమిషంబున [1]మున్నూటయిరువదినాలుగు యోజనంబులు పఱచు నాదిత్యురథంబుతో నక్రమంబున నరిగి తపనదత్తయయిన తపతిం

85 1. డతుణమ — పెక్కు తాళపత్ర ప్రతులు. 2 సన్మతి — య.ర. కొన్ని ప్రతులు. 3 నయుత — కొన్ని ప్రతులు; నియుత — వా. 4 లోచనంబగు దిననాథు — కొన్ని ప్రతులు. 5. సన్నుతించె — చ.వ.వీ.శ.ష. ఇచ్చట పి. పి యస్. ప్రతిలో సూర్యస్తుతి సంబంధమైన మూడు శ్లోకములు కలవు.

87 1 'కౌరవ' — అని కొన్ని పాఠములు గలవు కాని కురువు సంవరణుని కుమారుఁ డగుటచే సంవరణుని కౌరవకులశేఖరుఁ డనుట పొసగదు. 2. వరుల(న)కు — కొన్ని ప్రతులు. 3. గాన్పకాదె — అని పాఠము. 4. వరుఁడు — అ.ఊ ఎ.గ.ర. 5. యారసితోడ బుత్తెంచె — అ ఆఋషియను పాఠమున ర — బు ప్రాసము. ఇచ్చట భారతకూలంకష పుట్టున్నది. గారవమున నిచ్చి యాఋషితోడ అనే దిక్కున ప్రాసయతి ఆరుషియనేది కర్మధారయసమాసముగావున రేఫోకారములు వ్రాయ వలసినది. 6. బుత్తెంచెఁ గురుకులాగ్ర దీపకునకు — $గ_1$ చ.ద.శ ష. ఈ పాఠమునందు ప్రాసయతి నియమము తప్పినది.

88 1. లతుయు నూటయిరువదినాలుగు యోజనంబులు — $గ_1$.ద.భాసం.వీ.శ ష; లతుయు న్నూట యిరువది నాలుగు (వేల) యోజనంబులు — అని కొన్ని ప్రతులు. ఇచ్చట మూలము. యోజనానాం చతుష్షష్టిం నిమేషాత్ త్రిశతం తథా। అశ్వైర్గచ్ఛతి

దోడ్కొని వచ్చి వసిష్ఠుండు విధివంతంబు[2]గా సంవరణునకుం దపతి వివాహంబు సేయించెఁ గావున మహాత్ములయిన పురోహితులం బడసినరాజుల కభీష్టంబులయిన శుభంబులగుట నిశ్చయం[3]బిట్లు సంవరణుండు దపతి వివాహంబయి

89 క. ఆతరుణియందుఁ జేతో,జాతసుఖప్రీతిఁ దగిలి శైలాటవులన్
వీత[1]నృపకార్యధర్మ,వ్రాతుండయి పదియురెండు వర్షములుండెన్.

90 వ. దానంజేసి మహీతలంబున కనావృష్టియయిన నెఱింగి వసిష్ఠుండు శాంతి[1]క పౌష్టిక విధులొనరించి సంవరణుందోడ్కొని హాస్తిపురంబున కరిగిన నఖిల ప్రజకు ననురాగంబయ్యె ననావృష్టి దోషంబునుంబాసె నంత సంవరణునకుఁ దపతికిం దాపత్యుండై [2]వంశకరుండు కురుండు పుట్టె నదిమొదలుగా మీరును దాపత్యుల రయితిరని గంధర్వుండు చెప్పిన నర్జునుండు వెండియు నిట్లనియె.

91 క. నుతముగ నస్మత్కుల భూ,పతులకు [1]నాద్యులకుఁ బుణ్యభాగులకుఁ బురో
హితుఁడయిన వసిష్ఠు మహా,త్మతఁ జెప్పుము వినఁగవలతు మది నేర్పడఁగన్.

92 వ. అనిన గంధర్వుం డిట్లనియె.

93 క. ధృతి నెవ్వనినేని పురో,హితుఁగాఁ బుణ్యమునఁ బడసి యిక్ష్వాకుకులో
[1]దితులైన పతులు రాజ్యో,న్నతి [2]నొప్పంజేసి రుర్వి నానాక్రతువుల్.

నిత్యంయః. పి పి.ఎస్. ప్రతిపుట 1093. ఇచట తెలుఁగులో నింకను పాఠభేదములు గలవు. 2. గావేల్చి సంవరణునకు — అ.ఈ గ.ల. 3. బ యిట్లు సంవరణుండు మహోత్సవంబునం దపతి — వా. కొన్ని ప్రతులు.

89 1. ధర్మకార్య — కొన్ని ప్రతులు.

90 1. కపౌష్టిక — కొన్నిటలేదు. 2. కురువంశకరుండు — వా.శ. కొన్ని ప్రతులు.

91 1. నార్యులకు — త బ వ.స.

93 1. క్షితులైన — గ$_1$.గు.చ మ వీ.శ.ష ; ధ్ధితులైన (లేఖనము) — ఋ.జ.డ.ఖ.
2. నొప్పుచు జేసిరి — కొన్ని ప్రతులు.

94 క. బలమటి కామక్రోధం, బులు రెండు జయింపఁబడి తపోవీర్యబలం
బులఁ జేసి చేయునవి ని, చ్చలు నెవ్వనియేని పాదసంవాహంబుల్.

95 సీ. శమహీనుఁడైన విశ్వామిత్రు చేసిన యప[1]కారమునఁ జేసి యాత్మసుతులు
యమ[2]సదనంబున కరిగిన వారలఁ దనతపోవీర్య [3]సత్త్వముల పేర్మిఁ
గ్రమ్మఱింపఁగ శక్తిగలిగియు వేల నయ్యంబుధి గడవనియట్లు శాంతుఁ
డయి యెవ్వఁడేని కృతాంతకుఁ గడవంగ నొల్లండ యట్టి యత్యుగ్రతేజుఁ

ఆ. డగు వసిష్ఠముని మహాత్మ్యతఁ జెప్ప [4]నా,యలవి యయ్యె యనిన నవ్వసిష్ఠ
గాధిసుతుల కేమికారణంబున నిట్టి, వైరమయ్యె నెఱుఁగ వల[5]తుదీని.

-: అంగారపర్ణుఁ డర్జునునకు వసిష్ఠుమహిమ సెప్పుట :-

సం. 1-165-2

96 వ. చెప్పుమని యర్జునుం డడిగిన గంధర్వుం డిట్లనిచెప్పెఁ దొల్లి కన్యాకుబ్జంబున గాధి పుత్త్రుండు విశ్వామిత్రుండనురాజు నిరమిత్రంబుగా ధాత్రినేలుచు నొక్క నాఁడు మృగ[1]యార్థంబరిగి యపారబలసమేతుండయి ఘోరారణ్యంబునం గ్రుమ్మరి [2]వడంబడి కడుడస్సి వసిష్ఠునాశ్రమం బాశ్రయించిన నమ్మని వరుండు విశ్వామిత్రు నతిప్రీతిం బూజించి వానికిని వాని సేనకు నభిమతంబు లైన యాహారంబులు గురియ నందినియను తనహోమధేనువుం బంచిన నదియు.

97 క. ఘృతనదులును [1]నోదనప,ర్వతములు దధి[2]కుల్యములు నవారితరసపూ
రితబహు[3]విధోప దంశో,న్నతపుంజంబులును దత్క్షణంబునఁ గురిసెన్.

95 1 రాధమన — ఆ ఊ.బౌ.డ.మ.ల. 2. సాదనంబునకు — గ్రి.చ.ల.శ.ష. 3. సత్యముల పేర్మి — ఆ.ల ; మంత్రముల పేర్మి — న.స. 4. నాకలవియగునె — బౌ గ.జ.ట య.వీ ; నాయలవియగునె—ఊ.ద.శ.ష. 5. యు దీని — కొన్ని ప్రతులు.

96 1. యావినోదార్థంబపార — పెక్కు ప్రతులు 2. వడంబడి — ఉ న.వ ; వడివడి — వా ; బడలుపడి — డ ; నడవడి — పీ. కొన్ని ప్రతులందిది లేదు.

97 1. మోర(దు)ః — ఖ.డ.న.బ.వ 2. కుల్యలును నవారిత — ర. 3. విధౌప — వా. కొన్ని ప్రతులు, విధోప — పెక్కు ప్రతులు.

98 వ. ఇట్లు చతుర్విధాహారంబుల నందఱం దృప్తులం జేసియున్న యానందినిం జూచి
విశ్వామిత్రుండు విస్మితుండయి యాత్మగతంబున.

99 మధ్యాక్కర. మృదురోమములును [1]శంకునిభకర్ణముల్ మెత్తని వలుఁద
పొదుఁగును నిడుదచన్నులును గురుచలై [2]పొలుచుకొమ్ములును
సదమలశరదిందు[3]శంఖనిభమైన చాయయుఁ గలుగు
మొదవిది నిధిచేరినట్లు చేరె నిమ్మునికిఁ బుణ్యమున.

100 వ. అని పెద్దయుం బ్రొద్దు ప్రశంసించి తత్పరిగ్రహకుతూహల[1]హృదయుండయి
విశ్వామిత్రుండు వసిష్ఠున కిట్లనియె.

101 తే. దీనికంటెను [1]నొప్పెడివానినొక్క- లక్ష మొదవుల[2]నిచ్చెద [3]నక్షయముగ
రాజ్యమయిన నిచ్చెద జగత్పూజ్య నాకు, నిమ్ము నీహోమధేనువు నెమ్మితోడ.

102 చ. అనిన వసిష్ఠుఁ డిట్లనియె నంతధనంబును [1]నట్టిరాజ్యముం
గొనదగునయ్య [2]యిచ్చెడిపికుట్టికి నీకిది యేల యేను దీ
నన పితృదేవతాతిథిజనంబులఁ దృప్తులఁ జేయుచుండుదున్
జనముఁ దీనిఁ బ్రోచుట[3]య చాలుఁ దపస్వులకేల సంపదల్.

103 వ. దీని నొరుల కీఁగాదనిన నలిగి విశ్వామిత్రుండు నేను క్షత్రియుండ
నిగ్రహానుగ్రహసమర్థుండ నీవు బ్రాహ్మణుండవు [1]శాంతుండ వేమిసేయ
నోపుదు దీనికి లక్షమొదవు[2]ల నీఁబోయిన [3]నొల్లవ యిమ్మొదవు

99 1. శంఖనిభ — పి.గ.వ.సూ. పెక్కు ప్రతులు. 2 పొదలు — ఆ. 3. హంస, ఫేన, తార — అని పాఠములు

100 1. పరుండయి, చిత్తుండయి, స్వాంతుండయి — అని పాఠములు.

101 1. నొప్పెడు ధేనువులను లక్ష నీకిచ్చిపుచ్చెదనక్షయముగ — భాసం. 2. నీకిత్తు — $గ_1$ చ.ద.శ.ష. 3 నీ క్షణమున — మ

102 1. సంతరాజ్యముం — పెక్కు ప్రతులు; 2. యిచ్చిఋత — ఔ. 3. యె — వా. కొన్ని ప్రతులు ; య — పెక్కు ప్రతులు.

103 1. ప్రశాంతుండవు — పెక్కు ప్రతులు. 2. లంగొనుముని యీ వచ్చిన నొల్ల పైతి విమ్మొదవు — $గ_1$ చ.ద.న.భాసం.వీ.శ.ష. 3. నొల్లవయితేని, నొల్లవేని —

నవశ్యంబును బలిమినైనం బరిగ్రహింతునని నందినిం బట్టికొనఁ బంచినం బలుకక [4]వసిష్ఠుండు చూచుచుండె.

104 ఆ. పసులవలన బాధ వొరయకుండఁగ సాధుజనుల నృపము గాచు జననిభుండు
కరుణ దప్పి [1]తాన హరియించువాఁడగు, నేని సాధులోకమేమి సేయు.

105 వ. ఇట్లు విశ్వామిత్రుండు వసిష్ఠుహోమధేనువుం బట్టికొనఁ బంచిన నది [1]పట్టిక జనులవలని కశాదండతాడనంబులం బీడింపంబడి యఱచుచు వసిష్ఠునొద్దకు వచ్చి యిట్లనియె.

106 క. నన్నేల యుపేక్షించితి,రిన్నరుల కధర్మపరుల కిచ్చితిరే వి
ద్వ[1]న్నాథ యిదియు ధర్మమె, యన్నను విని పలుకకుండె నమ్మునియంతఁ.

107 వ. తదీయాభిప్రాయంబెఱింగి నందినియుఁ దనవత్సంబుఁ బట్టికొన వచ్చిన జనులకలిగి చిందఱరేఁగి నిదాఘసమయమధ్యందినదినకరమూర్తియుం బోలె దుర్ని[1]రీక్ష్యయయి యంగవిక్షేపంబున నంగారవృష్టిఁ గురియుచు వాలంబున శబరులను శకృన్మూత్రంబుల శకయవన[2]పుండ్రపుళిందద్రవిళసింహళులను ఫేనంబున [3]దరదబర్బరులను బుట్టించిన.

కొన్ని ప్రతులు 4. వసిష్ఠుం డూరకయుండె — ర

104 1. దాని — య.

105 1 పట్టనీక — ఊ.క.జ.ట.డ.న వీ, పట్టియీాక — ప.

106 1 న్నుత — కొన్ని ప్రతులు.

107 1. రీక్షయయి — కొన్ని ప్రతులు 2 పుండ్ర — కొన్ని ప్రతులు ; పౌంద్ర — వా. కొన్ని ప్రతులు. 3. అంధ్ర బర్బరులను — న ; కిరాత — ర. ఇచ్చట పి.పి యస్. ప్రతిపుట 1105 ఇట్లున్నది మూత్రతశ్చాసృజన్లేచ్ఛాన్ । మూర్ధ్నాచాంధ్రాన్ సృజత్తదా

108 క. నలిరేఁగి [1]కడఁగి తద్బలములు విశ్వామిత్రు సైన్యముల కేనుమడుం
గులు [2]పెరిఁగి మూఁడు యోజనములు [3]వాఱఁగ నెగిచె నొక్క మొగిఁ
బ్రతిబలమున్.

109 వ. అట్టి బ్రహ్మతేజోజనితంబయిన ప్రభావంబుఁ జూచి విశ్వామిత్రుండు [1]విలక్ష ముఖుండై [2]క్షాత్రబలంబు నిందించి యెల్లబలం[3]బులకు మిక్కిలి తపోబలంబ యని.

110 చ. [1]పొలుపగు రాజ్యసంప[2]దుపభోగము లెల్లఁ దృణంబుగా మదిం
దలఁచి విరక్తుఁడై [3]విడిచి దారుణశైలవనాంతరంబులన్
వెలయఁ దపంబు సేసి గుణవిశ్రుతుఁడై పడసెన్ మహాతపో
బలమున సర్వసంపదలు బ్రహ్మ[4]ఋషిత్వము దివ్యశక్తియుం.

111 వ. ఆవిశ్వామిత్రుం డిక్ష్వాకుకులసంభవుండైన కల్మాషపాదుండను రాజునకు యాజకత్వం బపేక్షించి తత్పురోహితుండయిన వసిష్ఠుతో బద్ధ[1]వైరుండయి తదప[2]కారంబు రోయుచున్నంత నొక్కనాఁడు కల్మాషపాదుండు వేఁట పోయి రమ్యా[3]రణ్యభ్రమణఖిన్నుండయి విశ్రమార్థంబు వసిష్ఠాశ్రమంబునకుం జనువాఁడు దనకభిముఖుండయి వచ్చువాని వసిష్ఠుపుత్త్రుం బుత్త్రశతాగ్రజు నధికతపశ్శక్తియుక్తు శక్తియను మహామునింగని తెరువు దొలంగుమని రాజాభిమానంబున[4] మెచ్చక పలికిన నమ్మునివరుం డిట్లనియె.

108 1. కలగి, చెలగి — అని పాఠములు కడఁగి – ఐ.ఒ.క.ట భాసం.మ; యార్చి – ఆ జొ 2. పెరిగి — గి.శ.ష. అరసున్న లేని రూపము. 3. ప(వ)అవఁగ — జొ.గి.చ.ద.భాసం. మ ల.వీ.శ ష.

109 1. విలక్షపాండురముఖుండై — ఐ.భాసం.వీ; విచలక్షమాబలుండు, విలక్షణ ముఖుండునై — ల. 2 క్షత్రియబలంబు, క్షత్రబలంబు — అని పాఠములు. 3. బులకంటె(ను) — ఋ.జొ

110 1 పొలుపుగ — యరవ. కొన్ని ప్రతులు. 2. దల — చ.ద.వీ.శ.ష. 3. వెడలి — ఉ. 4. మునిత్వము — పెక్కు ప్రతులు.

111 1. మత్సరుండయి — కొన్ని ప్రతులు. 2. కారద్వారంబు(బ)రోయు — ఆ.ఐ. ఒ.క. ఖజ.డ.మ.ల. 3. రణ్యగిరి (పరి) భ్రమణ — కొన్ని ప్రతులు. 4. మెచ్చక — పెక్కు ప్రతులలో లేదు.

112 ఆ. ఎట్టి[1] రాజునైన మహీసురోత్తము లెదు,రరుగుదెంచు నప్పు[2]డధికభక్తి
[3]దెరలి ప్రియము[4]వలికి తెరువిత్తురిట్టిది, ధర్మ[5]మీవు దీనిఁ దలఁప వెట్టు.

—: శక్తిమహాముని కల్మాషపాదుని శపియించుట :—

సం. 1_166_7

113 వ. ఏను ధర్మపథంబున నున్నవాఁడ నేల తొలంగుదు ననిన నలిగి కల్మాషపాదుండు దనచేతి[1]కశకోల నమ్మునీంద్రుని వ్రేసిన నవమానితుండయి కోపారుణితనయనంబుల నతనిం జూచి నీవు [2]రాక్షసభావంబున నకారణంబ [3]నాకు నికారంబు సేసితి కావునఁ రాక్షసుండవయి మనుష్యపిశితం బశనంబుగా నుండుమని శాపం బిచ్చినఁ గల్మాషపాదుం డమ్మహామునివరు వసిష్ఠతనయుంగా నెఱింగి నాకు [4]శాపవ్యపాయంబు ప్రసాదింప వలయు నని ప్రార్థించుచున్న యచ్చోటికి విశ్వామిత్రుం[5]డు వచ్చి[6]వారలు దన్నెఱుంగకుండ నంతర్హితుండయి కల్మాషపాదు నంతర్గతుండయి యుండ నొక్కరక్కసుం గింకరుఁ డనువానిం బంచిన వాఁడు విశ్వామిత్రునాదేశంబునను శక్తిశాపంబునను జేసి కల్మాషపాదు నంతరాత్మ నావేశించి యున్నంత.

114 తే. రాక్షసావిష్టుఁ డైనప్డు రాజ్య[1]శ్రీల, విడిచి తన్నెఱుంగక తదావేశరహితుఁ
డైన యప్పుడు [2]రాచకార్యంబులందు, బద్ధబుద్ధియై కల్మాషపాదుఁ డుండె.

112 1 వారును — ఛ. 2 డతిముదమున — వ 3. దెరలి — అ.స; దిరిగి — ఒ, పరత — ఋ; తిరిగి — భాసం.స; వెరఁగి — వా పి.శ ష. కొన్ని ప్రతులు. దీనిపై భాకూ. చూడఁదగినది. 4 తోడ — కొన్ని ప్రతులు. 5 వగుట — ల; వెఱఁగిదీని — చ డ ద న.భాసం పి శ.ష.

113 1 కశచే — చ.ద.భాసం.వీ శ ష ; నె(శ)లకోల నమ్ముని—కొన్నిప్రతులు 2. రాక్షసాకారంబున — వా.శ. కొన్ని ప్రతులు ; రాక్షసభావంబున — ఖ చ ద వీ.శ ష ; రాజసాహంకారంబున— ఉ. 3 నాకవమానంబు — పెక్కుప్రతులు. 4. శాపావసానంబు, శాపమోక్షంబు — అని పాఠములు. 5. డరిగి — $గ_1$ భాసం.వీ శ.ష పెక్కుప్రతులు. 6. వారలు దన్నెఱుంగకుండ — $గ_1$.చ శ.ష. ప్రతులలో లేదు

114 1 లక్ష్మి — బ 2. రాచ — ఓ.ఋ.ఖ.గి.చ ద మ శ.ష , రాజ్య — వా రాజ — అ.ఊ క.జ య.ర.

115 వ. ఆకల్మాషపాదు నొక్కనాఁ డొక్కబ్రాహ్మణుం డధిక [1]క్షుధార్తుండయి వచ్చి సమాంసంబయిన భోజనం బడిగిన నిచ్చి [2]పోయిన వాఁ డంతఃపురంబున నుండి మఱచి యర్ధరాత్రంబునప్పుడు [3]దలంచికొని ససంభ్రమంబున వానిం బిలిచి యేనొక్కబ్రాహ్మణునకుం గుడువ నిచ్చి వచ్చి మఱచి [4]యుండితిం దెచ్చెర నవ్విప్రునకు మాంసంబుతోఁ గుడువం బెట్టుమని పంచిన వాఁడు నిం డ్రప్పొద్దు మాంసంబు వడయనేర ననిన [5]నప్పుడా రాజు రాక్షసాధిష్ఠితుం డగుటం జేసి మనుష్యమాంసంబుతో నయినం [6]గుడువం బెట్టుమనిన సూపకారుండు వధ్యస్థానంబునకుఁ జని మనుష్యమాంసంబు దెచ్చి యిమ్ముగా వండి పెట్టిన నవ్విప్రుండు దన దివ్యదృష్టిం జూచి దాని మానవమాంసంబుగా నెఱింగి కడు నలిగి.

116 క. నివిరి యభోజ్యంబగు మానవమాంసముతోడ భోజనము పెట్టిన వాఁ
డవు [1]నీవు మనుష్యాదుఁడ వగుమని వాఁ డిచ్చె శాప మన్నరపతికిన్.

117 వ. ఇట్లు బ్రాహ్మణశాపంబునం గల్మాషపాదుండు మానుషభావంబు విడిచి రాక్షసుండై శక్తి యొద్దకు వచ్చి నీ కారణంబున నిట్టి [1]శాపవ్యాపారంబు సంభవించె దీనిఫలంబు ముందఱ నీవ యనుభవింపుమని శక్తి నపగతప్రాణుం జేసి విశ్వామిత్రుచేతఁ [2]బ్రచోదితుండయి పదంపడి వసిష్ఠపుత్త్రుల నందఱ వధియించిన.

115 1. క్షుధాతురుండయి — ల; క్షుత్పీడితుండై — ఆ. 2. పోయిన — ఊ ఋ; పోయియంతఃపురంబున — భాసం వి. 3 దలంచి(చు)కొని — అ.ఉ ఒ.ఖ.గ.జ.డ; దలంచిదన — వా. కొన్ని ప్రతులు. 4. యుంటి — చ.ద వీ.శ.ష. 5 నప్పుడు రాక్షసా — వా. కొన్ని ప్రతులు; నప్పుడా (డు)రా జురాక్షసా — ఆ.ఉ.ఋ.ఐ. ఒ.ఖ జ.డ.బ 6. గుడువం — పెక్కు ప్రతులలో లేదు.

116 1. నీవు......డవుకమ్మని శాపమిచ్చె నన్నరపతికిన్ — ఆ.ఉ ఊ.ఔ న. ఈ పాఠమున యతి చింత్యము

117 1. పాపవ్యాపారంబు — కొన్ని ప్రతులు ; పాపవ్యవసాయంబు — ఋ.న. 2. ప్రబోధితుండయి — కొన్ని ప్రతులు.

-: పుత్త్రశోకమున వసిష్ఠుఁడు ఆత్మహత్యకుఁ
బ్రయత్నించుట :-

సం. 1—166—40

118 తే. సుతుల రాక్షసనిహతులఁ జూచి పరను, యోగధరుఁడయ్యుఁ బుత్త్ర వియోగశోక
భరము దాల్పె వసిష్ఠుండపార భూరి, ధరణిభరము [1]నగేంద్రుండు దాల్చునట్లు.

119 చ. అమిత [1]వివృద్ధశోక వివశాత్మకుఁడై మది నాత్మఘాత దో
షమును దలంప కెంతయు[2]విషాదమునన్ బలవద్దవాగ్నిమ
ధ్యము వడిఁ జొచ్చినన్ [3]బృహదుదగ్రశిఖానల మాక్షణంబ యు
ష్ణము చెడి శీతమయ్యె మునినాథు[4]న కుగ్రతపంబు పెంపునన్.

120 ఉ. పంబిన శోకభారమునఁ బ్రాణ[1]విమోక్షముఁ గోరి కంఠదే
శంబున రాయిగట్టికొని సన్మునినాథుఁడు నిశ్చితాత్ముఁడై
యంబుధిఁ జొచ్చినం గడు భయంపడి వార్ధి లసత్తరంగహ
స్తంబుల నెత్తి[2]పట్టె నుచితస్థితిఁదీరముఁజేర నమ్మునిన్.

121 చ. సుతశతవర్జితాశ్రమము చూడఁగ నోపక మేరుపర్వతో
న్నతపృథుశృంగమెక్కి పడినన్ మునివల్లభు దేహబంధమ
క్షతమయి తూలసంచయనికాశత నొప్పె ననంతసంతత
వ్రత[1]నియమ[2]ప్రభావులగు [3]వారలఁ బొందునె దేహదుఃఖముల్.

18 1. రగేంద్రుండు – పెక్కు ప్రతులు; నాగేంద్రుండు దాల్చునట్లు – ఖ.బ.ర.వ స..

1119 1. తనూజ — స. 2. నసహ్యామునన్ — ల.స. 3. జ్వలదుదగ్ర — న
4. ని యుగ్రతపంబు — వ.

120 1. వియోగము – పెక్కు ప్రతులు. 2. పట్టెనుచితస్థితి దీరము జేరనమ్మునిన్ –
పెక్కు ప్రతులు; పెట్టెఁదన సైకతతీరముఁజేర – వా.శ కొన్ని ప్రతులు

121 1. నియమస్థులై నెగడువారల – ప; నియమోపవాసులగువారల – న. 2
ప్రకాశులగు వారల – డ బ.మ. 3. వారికిగల్గునె – ఉ.

122 మధ్యాక్కర. [1]వదలక మరణార్థియగుచు మునినాథవరుఁడు దానొక్క
నది నుదగ్రగ్రాహవతిఁ బ్రవేశించినను ముని సంట
నది యోడి శతవిధంబులఁ బరిద్రుతయయి స్థలంబయిన
నది యాదిగాఁగ శతద్రునామయై యన్నది యొప్పె.

123 మధ్యాక్కర. [1]ఘనపాశములఁ జేసి యెల్లయంగముల్ [2]గలయ బంధించి
కొని యొక్కనదిఁ జొచ్చి మునిఁగినను వంతఁ గూరి యన్నదియుఁ
దన దివ్యశక్తి నప్పాశముల విడిచి తన్మునినాథుఁ
[3]బనుగొనఁ దీరంబు చేరఁ బెట్టి విపాశనాఁ బరగె.

124 వ. ఇట్లు పెక్కు విధంబుల [1]నాత్మ పరిత్యాగంబునందుఁ గృతనిశ్చయుం డయ్యును నప్రాప్తమరణుండయి వసిష్ఠుండు నిజాశ్రమంబునకు వచ్చువాఁడు దన పిఱుంద వచ్చుకోడలి నదృశ్యంతి యనుదాని శక్తిభార్య నప్పుడెఱింగి దాని యుదరంబుననుండి షడంగాలంకృతవేదధ్వని గరంబు మధురంబై వీతెంచిన విని విస్మితుండయి,

125 తే. శక్తిచదువునుబోలె సువ్యక్తమగుచు, వీనులకు నిది యమృతోపమానమయ్యె
వేదనాదంబు దీనిపుణ్యోదరమున, నున్నవాఁడు [1]సుతుండు విద్వన్నుతుండు.

126 వ. అనవరతవేదాధ్యయనశీలుం డయినశక్తి చదువు వినుచుం బంద్రెండేఁడులు గర్భంబు[1]నుండి సకలవేదంబులు ధరియించినవాఁ డీ[2]పౌత్రుముఖంబు చూచి యేను గృతార్థుండ నగుదునని వసిష్ఠుండు మరణవ్యవసాయనివృత్తుండై నిజాశ్రమంబున నుండునంత నొక్కనాఁడు రాక్షసరూప

122 1. వదలకను మరణార్థియయి మునినాథ – ల.

123 1. ఘనపాశములను సర్వాంగములు దానగదియ బంధించి – స. 2. గదియ – కొన్ని ప్రతులు. 3. బనిగొనితీరంబు — ఉ.ఐ.గ్ర$_1$.య.ర.ల.

124 1. శరీర పరిత్యాగంబు — చ.ద.వా.వీ.శ.ష.శ, నాత్మపరిత్యాగంబు — పెక్కు ప్రతులు.

125 1. పుత్రుండు – పెక్కు ప్రతులు.

126 1. బుననయుండి — ఏ.ట. 2. పౌత్రుముఖంబు — ల కొన్ని ప్రతులు.

ధరుండై రౌద్రాకారంబున [3]నేచ్చు కల్మాషపాదుం జూచి యదృశ్యంతి వెఱచిన దాని నోడకుండుమని మునివరుండు [4]హుంకారంబున రాక్షసు వారిం[5]చి వానిపయి మంత్రపూతంబులైన కమండలుజలంబు[6]లొలికిన.

-: వసిష్ఠువలనఁ గల్మాషపాదుండు శాపవిముక్తిఁ జెందుట :-

సం. 1-168-5

127 క. భూ[1]పాలకుండు బ్రాహ్మణ, శాపంబున బడియు రెండు సంవత్సరముల్
పాపమతినుండి రాక్షస, రూపము చెడి యప్పుడు మనుజరూపముఁ దాల్చెన్.

128 వ. ఇట్లు శాపవిముక్తుండై కల్మాషపాదుండు వసిష్ఠునకు నమస్కరించి ముకుళితకరకమలుండై మునీంద్రా నీప్రసాదంబున [1]శాపంబువలనం బాసి కృతార్థుండ నయితి ననిన వానికి వసిష్ఠుం డిట్లనియె.

129 చ. గుణములనొప్పి బ్రాహ్మణులకుం గడు భక్తుఁడవై సమస్తధా
రుణిప్రజ [1]గూర్పఁగా విగతరోషుఁడవై సుఖముండుమింక బ్రా
హ్మణుల కవజ్ఞ[2]సేయక [3]శమంబును చేకొను మింద్రుఁడైన బ్రా
హ్మణుల కవజ్ఞసేసి యవమానముఁబొందుఁ బ్రతాపహీనుఁడై.

3. కదియు — ఐ. 4. హుంకారమాత్రంబున — బ. 5. చినవాఁడు నతిక్రమానుగమనంబు సేయనోడియంత నిలిచినవానిపై — బు. 6. లు చిలికిన — పెక్కు ప్రతులు; లు జల్లిన — కొన్ని ప్రతులు.

127 1. పాలకుండు — ఉ.వ; పాలుఁడుమును — భాసం వీ; పోత్తముండు — కొన్ని ప్రతులు; పాథముండు — వా.శ. కొన్ని ప్రతులు.

128 1. శాపమువాసి — శ.ష. కొన్ని ప్రతులు.

129 1. ప్రోచుచున్ — చ ద వి శ.ష; కొప్పుగా; గొల్వఁగా — స, మెచ్చగా — మ. 2. సేయకు — స. 3 సమత్వము — కొన్ని ప్రతులు; శమంబును జేకొను — గ్రి$_1$ చ.ద వీ.శ ష; శమత్వము — వా. కొన్ని ప్రతులు.

130 వ. అని కలపిన నట్లచేయుదునని యమ్మహీపతి వసిష్ఠుం దోడ్కొని యయోధ్యా పురంబున కరిగి సకలప్రజానురాగకరుండయి యమ్మునివరు నతిభక్తిం బూజించుచుం దొల్లి రాక్షసుండయి మదయంతీ[1]సహితంబు వనంబునం [2]గుమ్మరియెడికాలంబొక్క బ్రాహ్మణమిథునంబు ఋతుకాల ప్రవృత్తి నున్నంగని యాఁకటి [3]పెలుచననందు బ్రాహ్మణుఁ బట్టికొని భక్షించిన నతిదుఃఖితయై యాబ్రాహ్మణభార్య పరమపతివ్రత [4]యాంగిరసి యనునది పురుషవియో[5]గంబునం బుత్త్రార్థంబయిన నిజప్రయత్నంబు విఫలంబగుటకు శోకించి వనితాసంభోగంబున నీవును నాపురుషునట్ల పంచత్వంబునుం బొందుమని [6]శాపంబిచ్చి వసిష్ఠువలన నీకుఁ బుత్త్రలాభం బగునని చెప్పి యగ్నిప్రవేశంబు సేసినం బదంపడి దీనినంతయు మదయంతివలన నెఱింగినవాఁడై తనకుఁ బుత్త్రోత్పాదనసామర్థ్యంబులేమిం దలంచి కల్మాషపాదుండు పుత్త్రార్థియయి వసిష్ఠున కిట్లనియె.

—: వసిష్ఠ ప్రసాదంబునఁ గల్మాషపాదుఁడు
పుత్త్రవంతుఁడగుట :—

సం. 1—168—11

131 క. మనుకులపవిత్రుఁ బుత్త్రకు, నినసన్నిభు నాకుఁబడయు [1]మేనట్లయినన్
మునినాథ నీప్రసాదనం, బునఁ బితరులవలన ఋణవిముక్తుఁడ నగుదున్.

130 మూలమునందు బ్రాహ్మణీశాప వృత్తాంతమిక్కడ చెప్పఁబడలేదు మఱియొక యధ్యాయమున ప్రత్యేకముగాఁ జెప్పఁబడినది భండార్కరు పుట. 709. పి.పి.ఎస్. ప్రతి 1133. 1 సమేతుండయి – చ.ట.డ.ద వి శ.ష; సమేతంబు – కొన్ని ప్రతులు. 2 గ్రుమ్మరుకాలంబున నొక్క – కొన్ని ప్రతులు. 3. పెలుచననందు – పెక్కు ప్రతులు; పెల్లున – వా. కొన్ని ప్రతులు 4. యాంగిరస – కొన్ని ప్రతులు. 5. గంబు సహింపక – మ 6 శాపంబిచ్చి మరియు మదయంతి ప్రార్థనంజేసి – అ.బు; శాపంబిచ్చి మరి కరుణించి – కొన్ని ప్రతులు.

131 1. మీ యట్లయినన్ — న.

132 వ. అని తన భార్యయైన మదయంతి యనుదానిని ఋతుస్నాతి సమర్పించిన నది యు వసిష్ఠుప్రసాదంబున గర్భిణియయి పండ్రెండేండులు గర్భంబు మోచి వేసరి యొక్క యశ్మశకలంబున నుదరభేదనంబుం జేసిన నశ్మకుండను రాజర్షి పుట్టె నట యదృశ్యంతికిం బరాశరుం డుదయించి వసిష్ఠనిర్మిత జాతకర్మాది కుండయి పెరుఁగుచు నొక్కనాఁడు రాక్షసభక్షణంబునం దన జనకు పంచత్వంబు దల్లివలన విని [1]కోపదహనదందహ్యమానహృదయుండయి తపోమహత్త్వంబున నఖిలలోకసంహారంబు సేయుమనసి యున్న మనుమని వారించి వసిష్ఠుం డిట్లనియె.

133 సీ. వినవయ్య కృతవీర్యుఁ డనుజనపతి దొల్లి భృగువంశయాజ్యుఁడై పెక్కు క్రతువు

లొనరించి యగణిత ధన[1]దానముల వారిఁ దృప్తులఁగా వించి దివికిఁ జనిన

నతని [2]వంశమునవా రతిధనలుబ్ధులై కృతవీర్యు[3]ధనమెల్లఁ[4]గ్రస్తిసేసి

కొని డాఁచియున్న వారని భార్గవుల నెల్లఁ బలికిన భార్గవుల్ భయమువొంది

తే. కొంత అర్థము వారి[5]క కూర్చియిచ్చి, రవని[6]సుర[7]వంశ్యులకు నిచ్చిరందుఁ గొంత

యెవ్వరికి నీక తమతమయిండ్లఁ బాఁతి, కొని సుఖంబుండి రథముత్తె కొంద అందు.

132 1. కోపశోక — కొన్ని ప్రతులు.

133 1. ధాన్యముల — అ ఖ.ప.మ.వ. 2. వంశంబు వారతి — ఐ.ప. 3. సర్గంబు గిలుబు సేసి — గ్రి.చ ద వీ శ.ష.శర. క సం.సూ భాసం. 4 గుప్తిసేసి — న.యు.సూ. (కచ్చట యతి గమనింపఁదగినది.) గృత్తుజేసి — పెక్కు ప్రతులు; గృత్తిజేసి — పెక్కు ప్రతులు; గృత్తిసేసి — కొన్ని ప్రతులు. 5. కి గూడియిచ్చిరి — ఉ.ప. చ ద శ.ష; కకూ(గూ)డని యిచ్చిరి — అ.ఎ.జ.భాసం; న కూడియిచ్చిరి — కొన్ని ప్రతులు. 6. సురులకు నిచ్చిరి యందుకొంద — బ.బా.మ. 7. వర్యులకు — ఉ.ఎ.ఐ.

134 వ. అంత నాక్షత్రియు లొక్కభార్గవునియిల్లు[1] గ్రొచ్చి యనంతం బయిన యర్థం బుంగని యలిగి రాజ[2]ధనవంచకులై రని భార్గవులనెల్ల నిగ్రహించి గర్భంబుల నున్నయర్భకులు మొదలుగా వధియించిన వెఱచి భార్గవుల భార్యలెల్ల హిమవంతంబునకుం జొఱిన సందొక్క [3]భృగుపత్ని భయంపడి తన యూరు దేశంబున గర్భంబు ధరియించిన నెఱింగి ఆ క్షత్రియులు దాని భేదింప సమకట్టి వచ్చిన నంతకుముందఱ.

—: భార్గవుండయిన ఔర్వునిజననము :—

సం. 1-169-20

135 క. భువనోపప్లవ సముద్భవభానునిజప్రభావిభాసితుఁడయి భా
[1]ర్గవుఁ డూరుదేశమున[2]ను,ద్భవించె మహి వెలుఁగుచుండఁ[3]బ్రథ నౌర్వుఁ డనన్

136 మ. [1]అమితోజుండగు వానిఁ జూచి కృతవీర్యామ్నాయజక్షత్రియా
ధము లెల్లఁ హతదృష్టులై కృపణతం దత్సర్వశారణ్యదే
శములం గ్రుమ్మరుచుండి రంధులయి [2]నిశ్శంకం బతిక్రూరక
ర్మములం దుద్యతులైనవారికి [3]నశర్మప్రాప్తి గాకుండునే.

137 వ. అట్లాక్షత్రియులంద[1]ఱు నంధులై భృగుపత్నియొద్దకువచ్చి మాకు దృష్టిదానంబుఁ బ్రసాదింపవలయునని వేఁడిన నదివారల కిట్లనియె.

134 1. సొచ్చి - ఊ.గ.య, జొచ్చి - కొన్ని ప్రతులు; త్రవ్వించి - ఉ. 2 ధనాపహారులై తిరని - కొన్ని ప్రతులు. 3 భార్గవ(వు)పత్ని — అ.గ.చ.ట.ద.పి.శ.ష.

135 1. ర్గవియూరుదేశమున - భాసం. 2 నుద్భవిల్లి మహి వెలుగుచుండె - కొన్ని ప్రతులు. 3. బ్రథ నౌర్వుఁడనన్ - అ.ఈ.క.డ. కొన్ని ప్రతులు; బ్రభుఁడౌర్వుఁ డనన్ — భాసం.వా.శ. కొన్ని ప్రతులు.

136 1. అమితోద్భాసితతేజు - అ.ఈ.ఊ ఎ.ఏ.గ.వ.మ.వ.వి; అమితోగ్రుండగువాని జూచి - ఐ.డి.క.ఖ.గ౹.చ.జ.ద.బ భాసం.ల.శ.ష. 2. యత్రాంతం బతిక్రూర — భాసం. (పాదసూచి) నిశ్శంకనత్రబతిక్రూర - శ.మ. మున్నగు ప్రతులు; నిశ్శంకన్నతిక్రూర - ఆ ఈ. 3. వధర్మప్రాప్తి - పెక్కు ప్రతులు.

137 1· ఱుభృగు - వా. కొన్ని ప్రతులు ; రునంధులైభృగు — పెక్కు ప్రతులు.

138 మధ్యాక్కర. ఏను మీదృష్టులు గొన్నదానఁగా నిక్కుమారుండు
భానుతేజుండు మీచేఁ దనగురులు పరిభూతు లయిన
దానికి నలిగి మీ[1]పాపబుద్ధికిఁ [2]దగనిట్లుసేసె
వీని మీ రెఱుఁగరె భార్గవకులము వెలిఁగించువాని.

139 వ. ఇక్కుమారుండు నూఱుసంవత్సరములు నా[1]యూరుగర్భంబున నుండి సకలవేదవేదాంగంబులు నేర్చినవాఁడు మహాతపోనిధి మీకుం గరుణించు నితనిం బ్రార్థింపుండనిన నాక్షత్త్రియులు నతిభక్తులై యౌర్వుం బ్రార్థించి తత్ప్రసాదంబున దృష్టులు వడసి చనిరంత నౌర్వుండు దనపితృబంధుజనులెల్ల నొక్కటం బరలోకగతులగుటకు దుఃఖించి సకలలోక ప్రళయార్థంబుగా ఘోరతపంబు సేయందొడంగిన.

140 చ. అతనితపంబు [1]పెంపునఁ జరాచరసంభృతమైన విష్టప
త్రితయము క్షీతిఁబొందిన ధృతిం బితృలోకనివాసులైన త
త్పితృవరు[2]లెల్ల వచ్చికడుఁ బ్రీతి నపాకృతగర్వు నౌర్వు న
ప్రతిమతపోవిభాసిఁగని పల్కిరి తద్దయు శాంతచిత్తులై.

—: పితృదేవత లౌర్వుని శాంతచిత్తునిఁ జేయుట :—

సం. 1—170—14

141 వ. అయ్యా నీతపోమహత్త్వంబుఁ జూచిలోకంబులెల్ల భయంపడియెడు [1]లోకానుగ్రహంబుగా నీరోషం[2]బు విడువుము మేమసమర్థులమై క్షత్త్రియులచేత వధియింపంబడిన వారముగాము ధనలుబ్ధులమయి ధనంబు దాఁచినవారము గాము ధనము వలసినం గుబేరుండు దాన మాకుఁ దెచ్చియిచ్చుం దపోమహత్త్వంబున మాకు నాయువు గడుంబెద్దయైన నిర్వేదించి మనుష్యలోకంబున నుండనొల్లక యాత్మఘాతంబునం బుణ్యలోకంబులు లేమింజేసి దానిం బరిహరించి యాక్షత్త్రియులతో వైరం బమర్చి

138 1. కొరవబుద్ధికి – వ. 2. తగినట్టుజేసె – బ.

139 1. యూరుదేశ గర్భంబున – ల.

140 1. పేర్మిన – ప. 2. తేగుదెంచి – న.

141 1. లోకనిగ్రహకారణంబైన – ఆ. 2. బుడుగుము – మ.ల కొన్ని ప్రతులు.

కొని తన్నిమిత్తంబున దేహంబులు విడిచితిమి భార్గవుల తేజంబు నొరులు పరి[3]భవింప నోపుదురె కావున నీవు దీనికింగా సర్వజనోపద్రవంబు సేయ వలవ దిది [4]మాకభీష్టంబనిన నౌర్వుండు వారల కిట్లనియె.

142 మత్తకోకిలము. మానితంబగు [1]నాతపోమహిమం ద్రిలోకపరాభవం
బేను జేయఁగఁ బూని చేసితి నిట్టిదొక్క ప్రతిజ్ఞమున్
దీని నెట్టులు గ్రమ్మఱింతు మదీయ భాషిత [2]మెన్నఁడు
న్నేని మోఘముగాదు దిగ్ధరణీరవిందు లెఱుంగఁగన్.

143 క. మతిమఱచి యనిస్తీర్ణ ప్రతిజ్ఞుఁడగు వానికోపపటుదహన మని
ర్గతమయి వడి నరణి సముత్థిత [1]దహనమపోలె నాత్మదేహము నేర్చున్.

144 క. అలయక నిమిత్తజంబగు, నలుకను క్షమియించి శాంతుఁడగుపురుషుం డి
మ్ముల రక్షింపఁగనోపును, పొలుపుగ ధర్మార్థకామములు [1]సమములుగన్.

145 తే. పాపులై క్షత్త్రియాధముల్ భార్గవులకు, నట్లు హింస గావించు నాఁడా ర్త [1]నాద
మూరుగర్భగతుండనై యుండి వినిన, నాఁడ కోప మసహ్యమై నన్నుఁబొందె.

146 తే. ఎఱుకగలఁ[1]డేని మఱిశక్తుఁ[2]డేని [3]యన్యు, లన్యులకు[4]హింసగావించు నపుడు దానిఁ
బూని వారింపకున్న నప్పురుషుఁ డేఁగు, హింస[5]చేసిన[6]వారల యేగుగతికి.

3. హరింపనోపుదురె — పెక్కు ప్రతులు 4. మాకు నిష్టం బనిన — పెక్కు ప్రతులు

142 1. మత్తపోమహిమం — మ. 2. మెన్నడొనేని మోఘముగాదు — గ్1.శ ప. ఎన్నడున్ + నేని. అని భాసం. భారత కూలంకషము కూడ ఈ పదచ్ఛేదము నే సమర్థించుచున్నది.

143 1. వహ్నియ(యు) — ఖ.ప.మ వ.

144 1. సమబుద్ధిన్ — వ; సరిగాగన్ — న.

145 1. రవమునూరు — ప.మ ల.

146 1 దేనిమరి — అ.ఈ.క ఖ.చ.ల.శ 2 డేని నన్యులన్యులకు — ఆ.ఈ.గ్1.ప్రా.మ. శ ష.స. 3. క్రూరు లన్యులకు — భాసం.ల వీ.స 4. నెగ్గు గావించు నట్టియెడల — న. 5. చేసినయట్టివాఁ డేగుగతికి — ల. 6. కుజనులు యేగుగతికి — ఖ

147 వ. కావున లోకంబులయందు సామర్థ్యంబుగలిగి పాప[1]ప్రతిషేధంబు సేయని వారల నుద్దేశించి యలిగితి నేనును మీవచనం బతిక్రమింపనోడుదు నఖిల లోకదహనోద్యతంబయిన నాకోపదహనంబు నిగృహీతంబయిన నన్ను దహించు నేమిసేయువాఁడ మీరు [2]సర్వలోకహితులరు నాకును లోకంబులకును హితంబగునట్లుగా నుపదేశింపుఁ డనిన నౌర్వునకుం బితరు లిట్లనిరి.

148 ఆ. జలములం[1]దయుండు సర్వ[2]లోకంబులు,గాన నీమహోగ్రకలుషవహ్ని జలధిలోన విడిచి [3]సత్యప్రతిజ్ఞుండ,వగుము జలధిజలము[4]నదిదహించు.

149 వ. అనిన నౌర్వుండు పితృదేవ[1]తాదేశంబునఁ దనకోపానలంబు సముద్రంబులో వైచిన నది యౌర్వానలంబు నానశ్వముఖంబున నబ్ధిజలంబుల ద్రావుచుండునిది వేదంబులయందు వినంబడియెడు కథగావున నీవును నౌర్వునట్ల ధర్మవిదుండవు భువనపరిభావివైయి యీక్రోధంబు విడువుమనిన వసిష్ఠు వచనంబునం బరాశరుండు గోపం బుపసంహరించి రాక్షసవినాశార్థంబుగా సత్త్రియాగంబు సేయం గడంగిన

-: పరాశరుఁడు రాక్షసవినాశార్థంబు సత్రయాగంబు సేయుట :-

సం. 1_172_2

150 తే. శక్తి రాక్షసనిహతుఁడై చనినశోక,దహనహతుఁడై వసిష్ఠుండు దానిఁ దలఁచి
కడుఁ బ్రశాంతాత్ముఁడయ్యు రాక్షసవినాశ,[1]మొలసి మనుమని వారింప కుండెనంత.

147 1. ప్రభేదనంబు — ల. 2. సత్వహితులరు — బ.

148 1. దునుండు — గి.చ.ద.వీ.శ.ష. 2. సత్వంబులు — ర స. 3. శాంత ప్రతిజ్ఞుండ — ప. 4. లదిదహించు — మ.ర.ల. పెక్కు ప్రతులు; నదివహించు — స.

149 1 తోపదేశంబున — మ

150 1. మొనసి, మొనర — కొన్ని ప్రతులు.

151 క. ఘోరాకారులు కృతహో,మోరవులు సబాలవృద్ధులయి పడిరి దురా
చారులు రాక్షసులు ముని,ప్రారబ్ధాధ్వర [1]సమిద్ధపావకశిఖలన్.

152 వ. ఇట్లు పరాశరుండు గావించు సత్త్రియాగంబున నైన రాక్షసకులప్రళ
యంబు జూచి పులస్త్యపులహాక్రతువులు మహామునిసంఘంబులతో
వసిష్ఠాశ్రమంబునకువచ్చి.

153 క. అగ్ని హతిఁ జేసి మానవ,భుగ్నివహము మరణ[1]బాధఁ బొందించుచు మూఁ
డగ్నుల [2]యొద్దను [3]నాలవ,యగ్నియనన్ వెలుఁగుచున్న యమ్మునినాథున్.

154 క. పరమతపోనిలయు దినే,శ్వర[1]దీప్తిసహస్రతేజు శాక్తేయుఁ బరా
శరుఁగని యందఱుఁ బ్రార్థిం,చిరి రాక్షసమారణంబు సేయ[2]కుమనుచున్.

155 వ పరాశరుండును బులస్త్యాది మహాముని[1]ప్రార్థితుండై రాక్షస సత్త్రి
యాగం బుపసంహరించి తన్ని యోగంబున నయ్యగ్ని హిమవదుత్తర
పార్శ్వంబున నైచిన నదియును [2]బర్వంబుల నందు వృక్షలతాగుల్మశిలా
భక్షణంబు సేయుచుండెనని యిట్లు గంధర్వుండు తాపత్యవసిష్ఠోర్వో
పాఖ్యానంబు చెప్పిన విని యర్జునుండు వానికిట్లనియె.

156 ఉ. మాకుఁ బతిప్రియుండవు సమస్తవిదుండవు చెప్పుమయ్య యీ
లోకములోని వర్తనములుం దగువారి నెఱుంగుదెవ్వ[1]నిం
బ్రాకటధర్మతత్త్వవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ
జేకొనువార మట్టి బుధసేవితుఁగానఁగ [2]మాకు నెందగుణ్.

151 1 సమృద్ధ — ఏ.ఖ.గి$_1$ చ ప.బ.శ ష.

153 1. భయము – వ.ల. 2. సన్నిధి — బు. 3 నాలగు — వ.

154 1. తీవ్రసహస్రతేజు — గి$_1$.చ.ద శ.ష ; దీప్త — అ.బు.ఎ.ఏ ఔ గ.జ.ట.బ. భాసం.య.ర.పీ. 2. కయుండన్ – పెక్కు ప్రతులు.

155 1. ప్రార్థనంజేసి—ఆ.ఔ. 2 పర్వతంబులందు అని 'శ ష' మున్నగు పెక్కు ప్రతులందు గలదు. కాని మూలమునందిట్లున్నది. సత్రాద్వ్యాపి రక్షాంసి, వృక్షా నశ్మన ఏవచ, భక్షయన్ దృశ్యతేవహ్నిః సదాపర్వణిపర్వణి పి.పి.ఎస్. ప్రతి పుట 1133. భం. పుట 708.

156 1. రిం – పెక్కు ప్రతులు. 2. మాకు నీదగున్ – ప.న ; నెందుమాకగున్ – ఏ.

157 వ. అనిన గంధర్వుండు పెద్దయుం ద్రొద్దు విచారించి యిచ్చోటికిం [1]గుఱుంగట [2]నుత్కచంబను పుణ్యతీర్థంబునం దపంబు సేయుచున్నవాని ధౌమ్యుండను బ్రాహ్మణునిఁ బురోహితుఁగాఁ బ్రార్థింపుం డమ్మహాత్ముండు మీకుఁ బురోహితుండైన సర్వార్థసిద్ధియగు ననిన సంతసిల్లి వానికి నాగ్నేయాస్త్రంబు విధ్యుక్తంబుగా నిచ్చి మాకు నీ యిచ్చిన హయంబుల [3]నీయంద సంగ్రహించి యుండుము [4]ప్రయోజనంబుగలనాఁడు గొని పోయెదమని గంధర్వు వీడ్కొని పాండవులు భాగీరథి నుత్తరించి యుత్కచంబను పుణ్యతీర్థంబున కరిగి యందు.

–: పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరియించుట :–

సం. 1-174-6

158 ఉ. వీతసమస్తదోషుఁ[1]డయి వేడ్కఁ[2]దపం బొనరించుచున్న వి
ఖ్యాతుఁ బురోహితప్రవరుఁగా వరియించిరి భక్తితో జగ
త్ఖ్యాతచరిత్రు సాధుజనపూజితు ధార్మికు ధౌమ్యు దేవల
భ్రాతృవరున్ మహాత్ము[3]హితభాషణు [4]భూసురవంశభూషణున్.

159 వ. ధౌమ్యుండును వారి నతిప్రీతిం బూజించి పురోహితత్వంబుం [1]బరిగ్రహించె నట్లు [2]తేజోరూప [3]బుద్ధివిభవంబుల [4]బృహస్పతి సదృశుండై వేదవేదాంగ విదుండైన ధౌమ్యుం బురోహితుంగాఁ బడసి [5]పాండునందను లశేషమహీ రాజ్యంబు వడసినంతియ సంతసిల్లి తత్కృతస్వస్త్యయను లయి జననీ సహితంబు దక్షిణపాంచాలంబున కరుగువారు ముంద[6]ఱ ద్రుపదుపురంబునకుఁ బోయెడు బ్రాహ్మణులం గని మీ రెందులకుం బోయెదరని యడిగిన వారిట్లనిరి.

157 1. కుఱుంగట — ఉ.ఒ.బ 2 ఉత్కోచ — మూలము. శ. 3. నీయంద యుండనిమ్ము - ఊ.ఎ.ప.న.మ 4. మాకుం బనిగల యప్పుడు — వ.

158 1. కడు — బు 2. వేడ్కతో — ఖ. 3. మితభాషణు — గ$_1$.చ.ద.శ.ష. 4 భూసురమానభూషణున్ — అ.

159 1. ప్రతిగ్రహించె — పెక్కు వ్రాఁతప్రతులు. 2 తేజోరూప — పెక్కు ప్రతులు; తేజోవచోరూప—వా. 3. బుద్ధి—బు ఓ.క ట.లలో లేదు 4. సదృశుండైన ధౌమ్యు— పెక్కు ప్రతులు 5. పాండవు లశేష — ఖ.ట.డ.బ. 6. ట - కొన్ని ప్రతులు.

160 సీ. యజ్ఞసేనప్రభు యజ్ఞమహావేదిఁ గవచశరాసనఖడ్గబాణ
రథయుక్తుఁడై మహారథుఁడు ధృష్టద్యుమ్నుఁ డన నుదయించిన నతని తోడ

నొక్కటఁ [1]బుట్టిన యక్కన్యకను కృష్ణ నసితోత్పలశ్యామలామలాంగి
మెఱపునుంబోలెను వఱలునుత్పలగంధి బంధుర[2]తను సౌరభంబు గలుగు
ఆ. దాని ద్రుపదరాజతనయఁ దదీయస్వయంవరోత్సవంబునపుడు చూడఁ
గనిన వారు దృష్టి గనిన ఫలంబెల్లఁ, గనిన వారు పరమకౌతుకమున.

161 వ. అట్టి మహోత్సవంబు చూడ ద్రుపదుపురంబునకుం బోయెద మందులకు [1]నుత్సవదర్శనోత్సుకులై దర్శనీయులుం దరుణులును నపారభూరిదక్షిణ యజ్ఞకరులును ననేకశస్త్రాస్త్రవిదులును నయిన నానాదేశాధిపతులు నింతకుఁ జనుదెంతు[2]రనంతధనంబును బ్రాహ్మణులకు వారిత్తు రట్టె మీరునుం వారింజూడ వచ్చెదరేని [3]రొక్కటఁ[4]బోదము రండు.

162 క. [1]మీయం దీకృష్ణు[2]నుదం, సాయతభుజుఁ జూచి తానహర్షముతోడం
దోయజముఖి వరియించును, మాయెఱిఁగిన [3]కార్యమిది సమంజసబుద్ధిన్.

163 వ. అని మాటలాడుచు వచ్చు బ్రాహ్మణులతోడఁ బాండవు[1]లు ద్రుపదుపురం
బున కరుగువారెదుర.

160 1. బుట్టిన యక్కృష్ణయనుకన్య — స. కొన్ని ప్రతులు ; గృష్ణనానుదయించె నక్కన్య — స. కొన్ని ప్రతులు ; బుట్టెను నొకకన్య కృష్ణనా — కసం చ.ద.వీ శ ష. శర; వీనిలో గొన్నిట ప్రాసయతి నియమము తప్పినది. 2. తను — కొన్ని ప్రతులు; తమ — కొన్ని ప్రతులు.

161 1. దదుత్సవ — జ.ల 2. రనంతంబులైన ధనంబులు — కొన్ని ప్రతులు. 3. నొక్కటఁ — గి$_1$.భాసం.వీ.శ ష. కొన్ని ప్రతులు. 4. గూడి పోదండు రండు — ఔ.

162 1 మీయందుఁ గృష్ణవర్ణుమ, హాయతభుజుఁ జూచితాన హర్షముతోన, తోయజ ముఖి - ల. 2. నుదాత్తాయతభుజు — కొన్ని ప్రతులు. 3. మార్గమిది — కొన్ని ప్రతులు.

163 1. లు బ్రాహ్మణ రూపధారులై — పెక్కు ప్రతులు.

164 క. కృష్ణమృగాజినధరుఁ దరుణోష్ణద్యుతితేజుఁ బంకజోద్భవసదృశుం
గృష్ణద్వైపాయను గత, తృష్ణామయుఁ గాంచి కరుగుదెంచు మహాత్మున్

165 వ. కని వినయమ్మున నమ్మునీంద్రునకు నందఱు నమస్కరించి కృతాంజలులై యున్నవారికి హృదయానందంబుగా సత్యవతీనందనుం డాగామిశుభంబు లా[1]వేదించి చనినఁ బాండవులును గతిపయదినంబులకు ద్రుపదుపురంబు నొచ్చి నాలుగుసముద్రంబులుంబోలె ఘూర్ణిల్లి మ్రోయుచుం బురంబు నాలుగుదిక్కుల విడిసియున్న నానాదేశాగత మహీనాథుల బహువిధ స్కంధావారంబులఁ జూచుచుం జని యొక్క కుంభకారగృహంబున విడిసి తమ్మెవ్వరు నెఱుంగకుండ బ్రాహ్మణ[2]వృత్తి నుండునంతఁ బాంచాల పతి పార్థునకుఁ గూఁతు నీనమకట్టి పాండవుల నన్వేషించి యెందునుం గానక.

-: ద్రౌపదీస్వయంవరము :-

సం. 1-176-11

166 సీ. వైహాయసంబైన వర[1]మత్స్యయంత్రంబు నివ్విల్లు మోపెట్టి యెవ్వఁడేను శరములనేసి నశ్రమమున నతఁడ నాతనయకు వరుఁడగు ధర్మయుక్తి ననిచాట బంచిన [2]నాఘోషణము విని సర్వోర్వీశులెల్ల నొండొరులఁగడవఁ గడు[3]వేడ్కఁదొడిపూసికట్టివిభూతితోఁ దమతమచిహ్నముల్ దనరి యెఱుక

ఆ. పడఁగ వేఱువేఱ పన్నిభూతలము గ్రక్కదల సైన్యపాదఘట్టనమునఁ
బొలుచు ద్రుపదరాజ పుత్త్రిస్వయంవరరంగమునకుఁ జనిరి రమణ[4]తోడ.

167 వ. అదియును బురంబు పూర్వోత్తరదిగ్భాగంబునం జందనోదకసంసిక్తసమీ కృతస్థలంబయి యగాధోన్నత పరిఖాప్రాకారంబులను విశాలద్వారతోర ణంబులను కైలాసశైలవిలాసాపహాసిభాసురగగనతలోల్లేఖశిఖరరమ్య హర్మ్య[1]తలంబులను బహుప్రకారంబులైన [2]సానువులనుం జేసి యొప్పు

165 1 దేశించి — పెక్కు ప్రతులు. 2. వేషంబుననుండునంత — కొన్ని ప్రతులు.

166 1. యంత్రమత్స్యంబు — పెక్కు ప్రతులు 2. నగ్గోషనము — ఊ.ఎ.ట.స; నగ్ఘోషణము — స, నఘ్ఘోషణము — ఒ.ల. 3. వేడ్కతోఁ బూసికట్టి — కొన్ని ప్రతులు 4. నొప్పి — పెక్కు ప్రతులు; మెరసి — న.

167 1. రేఖలను—కొన్నిప్రతులు ; కనకరేఖలను—కొన్నిప్రతులు. 2. సానువులమం

చున్న నందు యథాస్థానంబుల నానాదేశాధిపతుల నుండంబంచి ద్రుప
దుండు వారలనెల్లం బూజించెఁ బరమబ్రహ్మణ్యు[3]లగు బ్రాహ్మణుల
తోడం గలసియున్న పాండవులును బ్రాహ్మణసమూహంబులో నుండి
పాంచాలరాజు సమృద్ధినిం జూచి సంతసిల్లి రంత.

168 సీ. ధవళవిభూషణ దామానులేపనామలినాంగి సితపుష్పమాలచేతఁ
గొని పుష్పసాయకునకు మేనకంబైన యాల[1]గుసాయకం బనఁగ జనులు
ధవళాక్షి రంగ[2]మధ్యంబునఁ దనుమధ్య దానొప్పిపాంచాల తనయయున్న
భూసురప్రవరుల పుణ్యాహఘోషంబు విలసిల్లె నాశీర్వవృద్ధి[3]తోడ

ఆ. ద్రుపదపతి పురోహితుండును గృతపరిస్తరణుఁడై ప్రయోగదక్షుఁడగ్ని
ముఖము చేసి వేల్వ మొనసి వివాహోప, కరణవస్తుచయము గాచియుండె.

169 వ. అట్టి యవసరంబున [1]భోరన మ్రోయు జనులయులివును వాదిత్రనాదంబును
వారించి ధృష్టద్యుమ్నుండు మూఁగిన రాజలోకంబు నెల్లంజూచి యగ్ని
సమీపంబున గంధ[2]పుష్పధూపదీపార్చితంబైన విల్లును నమ్ములను వైహా
యసంబైన [3]లక్ష్యంబును వారలకుం జూపి యిట్లనియె.

170 తరువోజ. ఈవిల్లు మోపెట్టి యేపుబాణముల నీయంత్రమత్స్యంబు నేసిన
వాఁడ
భావజప్రతిముఁ డిబ్బాలకుఁ దగినపతి యిది మునిశక్తిఁ బడసినవిద్య
గావున మీరిప్డు గావింపుఁడిదియు ఘనతరకార్ముకకౌశలోన్నతియు
లావును గలవారలకు నవసరము లలితయశంబుఁ గల్యాణంబుఁ బడయ.

171 వ. అని ధృష్టద్యుమ్నుండు [1]మూఁగినరాజ[2]పుత్త్రులకు నెల్లనెఱుంగం జెప్పి
ద్రుపదరాజపుత్త్రిం జూచి యఖిలజలధివేలావలయవలయితమహీతలం

జేసి — కొన్ని ప్రతులు. 3. లగుబ్రాహ్మణుల తోడం గలసియున్న — చ ద
వీ.శ.ష, లగు బ్రహ్మణ్యులైన పాండవులును — వా

168 1. పసాయకంబనగ — పెక్కు ప్రతులు. 2 మధ్యస్థలి — వ. 3 పొంటె — స.

169 1. భోరన, భోరని — అని పాఠములు. 2. పుష్పాక్షత — కొన్ని ప్రతులు.
3. యంత్రమత్స్యంబును — ర.

171 1 మూఁగిన — పెక్కు ప్రతులలో లేదు. 2. లోకంబునకెల్ల — కొన్ని ప్రతులు.

బున్గల రాజనందనులెల్ల నీ స్వయంవరంబునకు వచ్చినవారు వీరలం జూడుమని దుర్యోధన దుశ్శాసన దుర్ముఖప్రముఖులయిన ధృతరాష్ట్ర నందనుల నూర్వురం దత్సమీపంబుననున్న కర్ణాశ్వత్థామ సోమదత్త భూరి శ్రవశ్శ్రుతసేనాదులను బుత్త్రభాతృసమేతులయియున్న శల్యవిరాట జరాసంధ గాంధారపతులను నక్రూర సారణ సాత్యకి సాంబ సంకర్షణ ప్రద్యుమ్న కృష్ణకృత వర్మానిరుద్ధ యుయుధాన ప్రముఖులైన యదు వృష్ణి భోజాంధకవరులను సుమిత్రసుకుమార సుశర్మ[4]సుదక్షిణ సుషేణ సేనాబిందు చంద్రసేన సముద్రసేనౌశీనర చేకితాన శిశుపాలశ్రేణి మజ్జన మేజయ జయద్రథ బృహద్రథ సత్యవ్రత చిత్రాంగద శుభాంగద [5]భగీరథ భగదత్త పౌండ్రక వాసుదేవ వత్సరాజ ప్రభృతులయిన నానాదేశాధీశు లను వేదధ్వనిసనాథంబై యొప్పుచున్న బ్రాహ్మణ సమూహంబునుఁ జూపి.

-: రాజపుత్త్రిలు మత్స్యయంత్రమును భేదింపఁబోయి భంగపడుట :-

సం. 1–177–22

172 ఆ. ఇందులక్ష్య మెవ్వఁడేసె నాతని వరియింపు నెమ్మితోడ నిందువదన
యనిన రాజపుత్త్రి లవ్విల్లుమోపెట్టి, యేయఁగడఁగి [1]కదలిరెల్లవారు.

173 సీ. అమ్మహోత్సవము [1]నెయ్యమ్మునఁ జూడంగఁ దివిరి యేతెంచిన దివిజఖచర
గరుడ గంధర్వ[2]కిన్నరుల విమానముల్ విలసిల్లె నంబరతలము నందుఁ
బణవవీణావేణురణితానుసారమై రసగీతరవమెల్ల దెసల[3]నెసఁగె
బోరన వివిధతూర్యారవంబులు మహోవ_నిధిధ్వానంబు ననుకరించె

ఆ. దివ్యమాల్యములయు దివ్యానులేపనములయు సౌరభంబు వెలయఁ దాల్చి
రంగమధ్య జనులకుం గడు [4]తనుపుగాఁ జేరి వీచె[5]దివ్యమారుతంబు.

3. వరోద్దేశంబునకు, వరోత్సవంబునకు — అని పాఠములు. 4. సుదక్షిణ — పెక్కు ప్రతులలో లేదు 5. భగీరథ — కొన్ని ప్రతులలో లేదు

172 1. కదిసి, వచ్చి — అని పాఠములు.

173 1. నెయ్యమ్ముతో, నెయ్యంబుతో–అని పాఠములు. 2 కిన్నరవిమానంబులు–బు. ఓ.డ.ల. 3. చెలఁగె, నెగడె–అనిపాఠములు. 4. తనుపుగా–కొన్నిప్రతులు; ప్రీతిగా–మ, ముదముగా–వా. కొన్ని ప్రతులు 5. నంద–ఉ.బు.ప.న.వ.స; మలయ–సల.

174 చ. అవిరళభస్మమధ్యమున నగ్నికణంబు[1]ల పోలె బ్రాహ్మణ
ప్రవరులలోన నేర్పడక పాండవులేవురు నున్నఁ జూచి యా
దవవృషభుండు కృష్ణుఁడు ముదంబునఁ వారినెఱింగి పార్థుఁడీ
[2]యువతిఁ బరిగ్రహించునని[3]యుం దలఁచెఁ హృదయంబులోపలన్.

175 వ. అంత నా రాజనందనులు ద్రుపదరాజనందనం జూచి కందర్పబాణ[1]బాధితు
లయి తమ్మును దమసామర్థ్యమ్ము నెఱుంగక యర్థిత్వంబున నవ్విల్లు
మోపెట్టఁబోయి.

176 క. వడి నౌడుగఱచి వలకేల్, నిడుచన [1]గనయమునఁ[2]బెనఁచి నీల్గి బలం బే
ర్పడ విల్లు[3]వంపనోపక, [4]యుడిగిరినృపసుతులు గొంద ఱొయ్యన లజ్జన్.

177 క. బలవంతుల బలమఱఁగా, [1]మలువక[2]ప్రమాన్మాని)నిపాట మాయాధను వి
మ్మలఁ జేసిన మోపెట్టఁగఁ, గొలఁదియె యని డాయరైరి కొందఱు దానిన్.

178 మ. ఇది యెట్లున్ సమకూ[1]ర దెవ్వరికి మున్నీ విల్లు మోపెట్టఁబో
లదు మోపెట్టియు నంతరిక్షమున నాలక్ష్యంబు భేదింపఁగా
నది బ్రహ్మాదులకైన [2]నిందలవి గాదంచున్ విచారించి [3]ని
ర్మదులై కొందఱు రాజులేఁగిరి నిజధామమార్గముల్ చూచుచున్.

174 1. లుపోలె — అ ఋ గ జ.ద.వీ శ ష. 2. యువిద — ఋ.ఖ. 3. యుండె మనంబున సంతసంబుతోన్ — న; యుండెను దా హృదయంబులోపలన్ — స.

175 1. పీడితులయి, విద్ధులై, భిన్నహృదయులై — అని పాఠములు.

176 1. గొనయమున — పెక్కు ప్రతులు. 2. జేర్చి — ల. 3. వంచ — తి.

177 1. మలపక — కొన్ని ప్రతులు. 2. ప్రమాన్మానిభంగి — జ.బ స; ప్రమాన్మాని పాట — ఖ గి ల ; మన్మానిపాట — భాసం.వా.శ; ప్రమాన్మానిపాట — ఐ.క.చ. ట.ద.శ ష.

178 1. డదెవ్వరికి — న. 2 దానలవి — ప ఖ.బ మ. 3. దుర్మదులై — ఓ.న బ.య.

—: అర్జునుఁడు మత్స్యయంత్రంబు దెగనేయుట :—

సం. 1-179-4

179 వ. ఇట్లు రాజపుత్రు లవ్విల్లు మోపెట్టనోపక నివృత్తులయిన మఱి యదువృష్ణి భోజాంధకులు కృష్ణానుమతంబున [1]సజ్యకర్మంబునం [2]దనారంభులయి మిన్నకుండిరంత శిశుపాల జరాసంధ శల్యకర్ణులు దర్పితులై తమతమ లావులు మెఱసి క్రమంబున నలువురు మాష యవ ముద్గ రోమమాత్రంబులు దక్కఁ గొనయం బెక్కించియు మోపెట్ట [3]నశక్యంబయిన నుక్కు సెడి [4]స్రుక్కిన వారలంజూచి యగ్రజు ననుమతంబున విప్రసభ వెలువడి విజయుండు ధనుస్సమీపంబున కరిగిన నాతని యుత్సాహంబున కచ్చెరు [5]వడి కొందఱు బ్రాహ్మణులు దమలో నిట్లనిరి.

180 ఉ. ఇమ్మనుజేంద్రనందను లహీనబలుల్ దృఢదీర్ఘబాహు[1]వీ
ర్యమ్ముల[2]వార లోపర శరాసనకర్మమునం దశక్తత
ర్పమ్మున నిప్డు నవ్వ పఱుపన్ సమకట్టె నితండు విప్రవం
శమ్మున వారి[3]నెల్లఁ దనశక్తి యెఱుంగక దుర్వి[4]దగ్ధుఁడై.

181 క. అనువారు నందుఁగొందఱు, ఘనుఁ డీతఁడు వీరికంటెఁ గార్ముకవిద్యం
దనరిన వాఁడయి దీనికి, మొనసెంగా [1]కన్యుఁడిట్లు [2]మొనయంగలఁడే.

179 1. నశక్య కర్మంబున — కొన్ని ప్రతులు. 2. దనారబ్ధులయి — వా.శ. కొన్ని ప్రతులు; దనారంభులయి — అ.ఆ.ఊ.ఋ.ఐ.ఓ.క.గ.జ.ప.బ. 3. నోపక పెక్కి చిక్కనవారలం జూచి — న.మ.స. 4 చిక్కిన, తక్కిన, స్రుక్కిన — అని పాఠములు, పెక్కిన — వా.శ. 5. వంది — వీ.శ.ష. కొన్ని ప్రతులు.

180 1. శౌర్యమ్ముల వార — కొన్ని ప్రతులు. 2. వారిలోపల — పెక్కు ప్రతులు. 3. కెల్ల — కొన్ని ప్రతులు. 4. వేకుడై — ఆ, చారుడై — ఓ.

181 1. కన్యులిట్లు మొనయంగలరే — ఉ.ఋ.జ.ల. 2. మొనయగ జేలే — పెక్కు ప్రతులు.

182 మ. అమితోత్సాహుఁడు దీర్ఘబాహు [1]పరిఘుం డత్యంతతేజస్వి స
ద్విమలాచారుఁడు [2]విప్రభక్తిపరుఁడీ విప్రుండు విప్రప్రసా
దమునన్ విప్రులకెల్ల సంతసముగాఁ ద[3]త్కర్మసంసిద్ధి ను
త్తముఁడై పొందె[4]డమంచు [5]నుండిరి దయన్ ధాత్రీసురుల్ ప్రీతులై.

183 వ. అంత నయ్యర్జునుండు నవ్వింటి సమీపంబునకు వచ్చి గురువు[1]లందలంచి నమస్కారంబు సేసి ధనువునకుఁ బ్రదక్షిణంబుఁ జేసి మ్రొక్కి [2]దాని నెత్తికొని పూర్వపరిచితంబైన విల్లు మోపెట్టినట్లక్రమంబున మోపెట్టి [3]జనులాశ్చర్యంబునం బొందుచుండ నేనమ్ముల నమ్మత్స్యయంత్రంబు [4]నాక్షణంబ యురులనేసినం జూచి బ్రాహ్మణక్షత్త్రియ ప్రముఖులయిన జనులెల్ల విస్మితు[5]లయి.

184 చ. ఫలపవనాంబుభోజన శుభవ్రత[1]వృత్తులఁ జేసి చూడ దు
ర్బలతనులయ్యు బ్రాహ్మణులపారతపోబలసంపదన్ మహా
బలయుతు లట్టి వారలకు భవ్యుల కెందు నసాధ్యమెద్దియుం
గలదె చరాచరాఖిల జగంబులఁ [2]బెద్దల కారె సద్ద్విజుల్.

185 క. నిమి[1]షాంతరమున నిట్లు క్రమమున మత్స్యులకు నేయసమకూరునె యు
త్తముఁడీతఁడు బ్రాహ్మణరూపమున సురేశ్వరుఁడో హరుఁడో గుహుఁడో.

182 1. డనఘుండత్యంత — క; డలఘుండ — అ. 2. విష్ణుభక్తి — గ౹.చ.ద. పీ.శ.ష ; ఇచ్చటి చిత్రశాలాప్రతియందీశ్లోకము కలదు ప్రణమ్యశిరసా దేవమీశానం వరదం ప్రభుమ్। కష్ణంచమనసాకృత్వాజగృహేచార్జునోధనుః. పుట 304. 3. త్కార్యసంసిద్ధి — ఈ.ఓ గ.ప. 4. డమంచు — అ.బు.ఏ.ఐ ఒ క.ట, డునంచు — ఔ.గ జ ; దుమంచు — వా.శ కొన్ని ప్రతులు. 5. బల్కిరి — ల.స.

183 1. లం దలంచి నమస్కరించి — న ప.మ.ల ; లకు నమస్కారంబు సేసి — వా. కొన్ని ప్రతులు 2 పుచ్చుకొని పూర్వ — చ ద.పీ.శ.ష. 3. జనులాశ్చర్యంబునం బొందుచుండ — కొన్ని ప్రతులలో లేదు. 4. నక్షణంబ — పెక్కు ప్రతులు. 5. లయి యుల్లసిరి — చ.ద.పీ.శ.ష.

184 1. తృప్తులఁ జేసి — అ. కసం. 2 పూజ్యులు కారె — ఐ.న.

185 1. పార్థంబున — ఎ

186 క. అని ధరణినుండి పొగడెడు, జనులనిరంతరరవంబు జలధరమార్గం
బుననుండి పొగడుదివ్యుల, [1]యనవరతరవంబు నొక్కఁడయి[2]కడునొప్పెన్.

187 క. చెలఁగె సురదుందుభిస్వనములు ముదమున భూసురోత్తములు పయిపుట్టం
బులు [1]పీచి పీచియార్చిరి, వెలయఁగ నరుమీఁదఁ బుష్పవృష్టియుఁ గురిసెన్.

188 వ. అయ్యవసరంబున ధర్మనందనుండు నకుల సహదేవానుగమ్యమానుండయి నిజనివాసంబునకుం జనియె నిట ధృష్టద్యుమ్న సహితుండయి [1]యజ్ఞసేనుండు మహాసేనతో నర్జునునకు సహా[2]యుండుగా నరిగెనంత.

-: ద్రౌపది యర్జునుని వరించుట :-

సం. 1-179-22

189 సీ. ధరణీశనందనుల్ దన్నతిప్రీతితోఁ జూచుచు నుండంగ సుందరాంగి
తోయజదళ[1]నేత్రి ద్రుపదరాజాత్మజ కమనీయగజరాజగమనలీలఁ
జనుదెంచి సురరాజసన్నిభు నభినవయౌవనోద్భాసితు నసితరత్న
రుచిరాంగు నంగజరూపు ధనంజయుఁ దనచేతి [2]సితపుష్పదామకమునఁ

ఆ. బొలఁతిముదముతోడఁ బూజించెనట్టి యుత్సవముఁజూచి దానిసైఁప కపుడు
కౌరవేంద్రుఁడాదిగాఁగల భూపతులెల్ల నలిగి[3]కలయ నేపురేఁగి

186 1. యనివారితము నొక్క పెట్టెయొప్పె — ఖ 2. పెంచెన్ — బు.ప. ల.స ; విలసిల్లె — ఉ.

187 1. పీచి పీచి యార్చిరి — పెక్కు ప్రతులు ; విడిచి పీచియార్చిరి — వా.శ. కొన్ని ప్రతులు.

188 1. భీమసేనుండు — బు.ప. 2. యంబుగా — కొన్ని ప్రతులు.

189 1. నేత్రి - పెక్కు ప్రతులు ; నేత్ర — వా.శ. మున్నగు ప్రతులు. 2. నవ - ఉ.ఓ. 3. తెరలి — ఔ. కడగి — క; కలయ బలికి రేపుమీరి — ఆ.

190 మత్తకోకిలము. ఏల రాఁబనిచెన్ మహీశులనెల్లఁ జుట్టమపోలె ము
న్నేల సత్కృతిఁ జేసె నిందఱ [1]కిమ్మహారథులుండఁగా
నేల[2]కన్యక నిచ్చె విప్రున కిందు నేఁడు శరుండు పాం
చాలుఁ డిప్పుడ [3]వీని నిర్గతసత్త్వుఁ జేయుద మాజిలోన్.

191 క. తనవిద్య పేర్మి నృపనం, దనఁ బడసెను విప్రుఁ డితని తప్పే కడు దు
ర్జనుఁడీ ద్రుపదుఁడు నృపతుల, [1]నవయంబున మెచ్చఁడయ్యె నతిగర్వితుఁడై.

192 వ. ఏమిదోషంబు సేసియు బ్రాహ్మణుండు వధ్యుండుగాఁడు మనరాజ్యం
బును నర్థంబును బ్రాహ్మణార్థంబ కావున నవ్విప్రుతోడి దేమియని
ద్రుపదుపయి [1]నెత్తుదెంచిన ద్రుపదుండును కదు భీతుండై బ్రాహ్మణుల
మఱువుసొచ్చె నిట్లు శరణాగతుండయిన ద్రుపదు నోడకుండుమని
బ్రాహ్మణులు దమతమ [2]దండాజినంబులెత్తికొని ప్రతిబలంబులపయి [3]వీచు
చున్నంత వారలం జూచి నగుచు నర్జునుం డిట్లనియె.

193 క. కడఁగి మదీయాస్త్రములని, యెడు పటుమంత్రముల నిప్పుడీ [1]నృపురిపుల
[2]న్కడిఁదివిషాహులదర్పం, [3]బుడిగించెదఁ [4]దొలఁగి చూచుచుండుఁడు
మీరల్.

190 1. కిమ్మహీపతు లుండగా — ప.బ.స. 2. విప్రుల కిచ్చె కూతురు, నెందు నేడు శరుండు — ర. 3. పట్టి — ఆ.ఒ.ర.

191 1. నవయము మది — అ.ఓ.ఖ.గ.ట ; నవయముకడు, నవయము నెద — అని పాఠములు.

192 1. ఏగుదెంచిన — పెక్కు ప్రతులు ; ఎత్తివచ్చిన — కొన్ని ప్రతులు ; ఏతెంచిన — అనియు పాఠము. 2. దండంబులెత్తి — ఋ.ఎ.ఏ.ఓ. 3 వీఁచు — సార్ధబిందుక మని, $గ_1$; వైచుచున్నంత — బ.

193 1. యరినృపుల — కొన్ని ప్రతులు. 2. న్గడిది — $గ_1$.చ.ట.ద.శ.ష. 3. బుడిపించెద — ర. 4. తలఁగి — క.ఖ స.

—: అర్జునుండు కర్ణునితో యుద్ధంబుసేసి జయించుట :—

సం. 1-181-3

194 వ. అని తానును భీమసేనుండును గడఁగి రిపుబలంబుపయి నపరిమితశరంబు [1]లేసె భీమసేనుండు నొక్కవృక్షంబు పెఱికికొని దండహస్తుండయిన దండ ధరుండునుంబోలె నర్జునునకు సహాయుండయి నిలిచె నంత న[2]య్యిద్దఱ మహాసంరంభంబుఁజూచి విస్మితుఁడై కృష్ణుండు బలదేవున కిట్లనియె.

195 సీ. తాలాభమగువిల్లు దాల్చివిరోధుల [1]నెగచుచు నున్నవాఁడింద్ర[2]తనయుఁ
[3]డాతనికెలన మహావృక్షహస్తుఁడై యున్నవీరుండు వృకోదరుండు
యంత్రంబు నరుఁడేసినప్పు[4]డుపోయిన యగ్గౌరవర్ణుండు యమ[5]తనూజుఁ
[6]డాతనితోడన యరిగిన యిరువురుఁ గవలవారర్క[7]ప్రకాశతేజు

ఆ. లనినలక్కయింట నగ్నిదాహంబున,నెట్లు బ్రదికిరొక్కొ యిమ్మహాత్ము
లెట్టిపుణ్యదినమొ యేవురఁజూచితి, మనుచు సంతసిల్లె హలధరుండు.

196 వ. అంత.

197 క. కురుపతి సూడఁగఁ గర్ణుఁడు,నరుఁడాఁకెను శల్యుఁడనిలనందనుఁ దాఁకెఁ
సరభసమున విస్మయ,మందిరి ధరణీదేవమనుజ [1]దేవప్రవరుల్.

198 శా. కర్ణుండున్ విజయుండు నొండొరులఁ [1]జుల్కందాఁకి చాపంబు లా
కర్ణాంతం[2]బగుచుండగా దిగిచి యుగ్రక్రోధులై యేసి రా
పూర్ణంబయ్యెఁ దదీయబాణతతి నంభోభృత్పథంబెల్ల నా
స్తీర్ణంబయ్యె ధరిత్రి యెల్ల[3]నవిసెన్ దిక్చక్ర మెల్లన్ వడిన్.

194 1. లేసిరంత భీమసేనుండు — ఋ.మ.ల. 2. య్యిరువుర — చ.ద.వీ.శ.ష.

195 1. నేయుచు నున్న — న; నేచుచు నున్న — బ 2. సుతుడు — ఆ.ఏ.ఐ.న. 3. ఆ — ఏ.ఐ.న (సుతుఁడు అను పాఠము గ్రహించినచో) 4. డయరిగిన — కొన్ని ప్రతులు. 5. సుతుండు — ఎ.న. 6. ఆ — న. 7. సంకాశ — మ.

197 1. దివిజగణంబుల్, దివ్యగణంబుల్, దివిజప్రవరుల్ — అని పాఠములు.

198 1. వీకందాకి—ఐ.ఓ.య.ల. 2. బులుగావడిందిగిచి—వా.శ; బగుచుండగా — పెక్కు ప్రతులు. 3. కదలెన్ - ప.మ; వణకెన్—ఋ.న.ల; కలగెన్—ఎ; కుదిసెన్—స.

199 క. [1]వీరుఁడగు నరుని యేయు[2]న, పారశరావలుల నడుమ వారింపంగా
నేరక యేటుడిగి మహా, శూరుఁడు రాధేయుఁ డింద్రజున కిట్లనియెన్.

200 క. నాయెదురఁ జక్కనైయని, [1]సేయఁగ భార్గవునకును శచీవరునకుఁ గౌం
తేయుఁడగు విజయునకుఁగా, కాయతభుజశక్తి [2]నోరులకలవియె ధరణిన్.

201 క. నీ వప్రాకృతబలుఁడవు, నీవిక్రమమునకు విల్లునేర్పునకు మహీ
దేవకులోత్తమ మెచ్చితి, నావుడుఁ బార్థుండు గర్ణునకు నిట్లనియెన్.

202 మధ్యాక్కర. ఏను నీచెప్పినవారిలోపల నెవ్వఁడఁగాను
గా[1]ని నే సర్వశస్త్రాస్త్ర విద్యలఁ గడుఁ బ్రసిద్ధుండ
భూనుతబ్రహ్మతేజోధికుఁడ నిన్నుఁబోరిలో[2]నోర్వఁ
గానున్న వీరుండ నొండు దక్కలోఁగక చక్కనిలుము.

203 వ. అనిన విని కర్ణుండు బ్రహ్మతేజం బజేయంబని విజయుతోడి[1]యుద్ధం బొల్లక
క్రమ్మఱియె మఱి శల్యభీమసేనులు పెనంగి మల్లయుద్ధంబు సేయునెడ
భీముండు భీమబలంబునం బట్టుకొని శల్యుం ద్రెళ్ళవైచిన.

204 ఆ. నెల్లుఁడట్లు నేలద్రెళ్లి చెచ్చెరలేచి, యొడలు దుడిచికొనుచు నొయ్యఁ [1]జనియె
వానిఁజూచి నగుచు [2]మానుగా విప్రులు, భూరిసత్త్వ భీముఁ బొగడి[3]రంత.

199 1. వీరుండర్జునుఁడేయు — గ$_1$.చ.ద భాసం.వీ శ.ష. 2. న,వారితశరసమితి — ప.ల.న. (ఈ పాఠమున, ప.వ , యతివారింపఁబడినది.)

200 1. సేయంగా భార్గవునకు, శివునకు నాకౌంతేయు—వీ.న. 2. నిలువనల వియె— చ.ట.ద.శ.ష.

202 1. నీవనర్వ – వా. భాసం. కొన్ని ప్రతులు. 2. గెల్వ – ఐ.

203 1. పోటుడిగిమగిడె – భాసం.

204 1. నరిగె — కొన్ని ప్రతులు. 2. వలనుగా – మ. 3. రోలి, రొప్ప – అని పాఠములు.

205 ఆ. పరశురాముఁ డొండె హరుఁ డొండె నరుఁ డొండె, గాక యొరులు గలరె కర్ణునోర్వ
బలిమి భీముఁడొండె బలదేవుఁడొండెఁగా, కొరులు [1]నరులు శల్యునోర్వఁ గలరె.

206 వ. వీ రెవ్వరో [1]యెందుండుదురో యెఱుంగవలయునని దుర్యోధనాదులయిన రాజపుత్త్రులెల్ల విస్మితులయి యున్న వారలంజూచి కృష్ణుం డిట్లనియె.

207 చ. పరులకు [1]దుష్కరంబయిన భాసుర[2]కార్యము సేసి తత్స్వయం
వరమునఁ బత్నిఁగాఁ బడసె వారిరువోయత [3]నేత్రఁ గృష్ణ[4]నీ
ధరణిసురాన్వయోత్తముఁడు ధర్మవిధిం జెపుఁడయ్య యింక నె
వ్వరికిని జన్నె [5]వీని ననవద్యపరాక్రము నాక్రమింపఁగన్.

208 వ. వలవ దుడుంగు డని వారించిన నట్లు కృష్ణుచేత నివారితులయి రాజపుత్త్రులు దమతమదేశంబులకుం జనిరంత భీమార్జునులు బ్రాహ్మణపరివృతులయి ద్రుపదరాజపుత్త్రిం ఁఽడ్కొని [1]వచ్చునంత.

209 సీ. ఉత్సవసందర్శనోత్సుకులై పోయి కడుఁ బెద్ద[1]ప్రొద్దయ్యెఁ గొడుకులేల
మసలిరొ కౌరవుల్ విసువక వైరంబు [2]గావించు పాపస్వభావు లెఱిఁగి
క్రందునఁ [3]జంపిరో యందులకేవురు లీలతో నొక్కట నేలయరిగి
రవ్య[4]యుండయిన వేదవ్యాసువచనంబు నిక్కంబుగాకుం[5]డు నొక్కొ వేల్పు

205 1. కడిమి — ల.

206 1. యెందుండుదురో — కొన్ని ప్రతులలో లేదు.

207 1. దుర్లభంబయిన — స; దుస్తరంబై (బయి) న — ఖ. 2. యంత్రము నేసి — ఐ.ల.స. 3. నేత్రి — పెక్కు ప్రతులు. 4 నిద్ధరణిసురాన్వయో — కొన్ని ప్రతులు. 5. పోర — ఖ.ల.స.

208 1. చనిరంతకు ముందర — పెక్కు ప్రతులు.

209 1. తడవయ్యె — డ. 2. భావించి — పెక్కు ప్రతులు; పాటించి — స. ప్రాసయతినియమము సడలినది. 3. నోర్చిరో — ర. 4. యంబయిన — ఔ.య.ర. 5. డనేర్చునొక్కొ — బ. ఇక్కడ ప్రాసయతి సడలినది.

ఆ. లార భూసు[6]రేశులార మీశరణంబ, కానియొండు[7]గతియుఁ గాన నాకు
శరణ [8]మగుఁడు సుతుఁ గరుణతో రక్షింపుఁ, డనుచు గుంతి[9]వగచి
వనరుచుండె.

-: అర్జునుండు ద్రౌపదిం దెచ్చి తల్లికి నివేదించుట :-

సం. 1-182-1

210 వ. అట్టి యవసరంబునఁ దల్లియొద్దకు ధర్మరాజును గవలవారు మున్నవచ్చి యున్నఁ దదనంతరంబ భీమార్జునులు ద్రౌపదీస[1]హితులయి [2]చనుదెంచి మ్రొక్కి మే మొక్క [3]భిక్షదెచ్చితిమని తల్లికి [4]నివేదించిన నెఱుంగక యిప్పటియట్ల కా[5]వగచి కుంతీదేవి సంతసిల్లి దాని మీరేవురు నుపయోగింపుండని కొడుకుల [6]నియోగించి [7]భువనత్రయరాజ్యలక్ష్మియుంబోలె నున్న యక్కన్నియం జూచి లజ్జించి [8]యధర్మభీతయయి ధర్మతనయున కిట్లనియె.

211 సీ. ఈతన్విఁ [1]దోడ్కొని నీతమ్ములిరువురు ప్రీతి నేతెంచి యీభిక్ష[2]యొప్ప
[3]గొనుమని నాకుఁ జెప్పిన నేవురు నుపయోగింపుఁ డంటి నాయుక్తి దొల్లి
యనృత మెన్నండుఁగా[4]దనఘ మీరెప్పుడు మద్వచనాతిక్రమంబు సేయ
రిదిలోకము[?] లేనియది యేమి సేయంగ నగునని చింతాకులాత్మయైనఁ

తే. దల్లిమూఁటాఁర్చ వాసవతనయుఁ జూచి. పార్థ నీచేతఁబడయంగఁ బడిన[5]దీని
నగ్నిసన్నిధిఁ బాణి[6]గ్రహంబు నీవ, చేయుమన ధర్మజునకును జిష్ణుఁడనియె.

6. రవరులార — మ. 7. శరణు — ఉ.ప న.ర ల. 8. మగుచు — ర.ల ; మగుడి — ఉ. 9. వగల — మ.

210 1. హితంబుగా — ప న.మ. 2. వచ్చి మేమొక్క - పెక్కు ప్రతులు. 3. భిక్షంబు — ఆ.ఋ ఎ.ప.ఔ ఖ.ద.ప జా. 4. నివేదించియున్న, నెఱింగించిన, చెప్పిన — అని పాఠములు. 5. తలంచి — న. 6. నియమించి — కొన్ని ప్రతులు. 7. త్రిభువన — కొన్ని ప్రతులు. 8. ధర్మభీతయయి — కొన్ని ప్రతులు.

211 1 దోకొని - అ.ఊ.ట. 2. మొప్పగొనుమని — కొన్ని ప్రతులు ; యొప్పఁ గొనుమని — అ.ఈ చ.ద.వీ.శ.ష ; యొప్పుగొనుమని — వా.శ. కొన్ని ప్రతులు. 3 గొనుడని - కొన్ని ప్రతులు. 4. దనక - $గ_1$.చ.ద.శ.ష. 5. దాని — ఆ.ఐ.క.డ ; కన్య — ఋ. 6. గ్రహణము — కొన్ని ప్రతులు.

212 వ. పెద్దవాఁ[1]డుండఁ [2]గొండుకవానికి వివాహంబగుట ధర్మవిరుద్ధంబు గావున దీని నగ్రమహిషిఁగాఁ బరిగ్రహిం[3]పుము మానలువుర యనుమతంబును నిట్టిద [4]యనుచున్న యవసరంబున విధి[5]ప్రేరణవశంబున.

213 ఉ. ఆ లలితాంగియందు హృదయంబులు [1]దృష్టులు నిల్పి పాండు భూ
పాలతనూజ పంచకము పంచశరాహతిఁ బొందె నొక్క[2]తన్
[3]బాలికఁ దొల్లి యేవురకు [4]భామినిఁగా సృజియించి యున్నయ
య్యాలరిబ్రహ్మ[5]చెయ్ది పరమార్థముగా కది యేల యొండగుఁ.

214 వ. ఇట్లు పాంచాలియందు బద్ధానురాగులయి యున్న తమయేవుర యభిప్రా యం [1]బెఱింగి వేదవ్యాసవచనంబులుం దలంచి ధర్మతనయుండు దమ్ముల కిట్లనియె.

215 క. గురువచ[1]నస్థితి మన[2]కే, గురకును నిదిపత్ని గాఁదగుం గావున ని
త్తరుణిని బరిగ్రహింతము, తిరముగ గురువచనమొండు దెఱఁగేలయగున్.

216 వ. అని పలుకుచున్న యవసరంబున.

-: శ్రీకృష్ణ బలరాములు ధర్మరాజాదులఁ జూడవచ్చుట :-

సం. 1—183—2

217 శా. రాజత్కీర్తులు వచ్చి కాంచి రనఘుల్ రాముండు గృష్ణుండు న
య్యాజామీఢు నజాతశత్రు నృపలోకారాధ్యు నుద్యద్గుణ
భ్రాజిష్ణుం దమమేనయత్తకొడుకుఁ బాలార్కతుల్యోజ్జ్వల
త్తేజున్ భ్రాతృచతుష్క మధ్య[1]గతుఁ గౌంతేయాగ్రజుఁ ధర్మజున్.

---

212 1. రుండకొండిక వారికి — పెక్కు ప్రతులు. 2. గొండికవాఁడు — గి$_1$.ద.న.ర.శ.ష. 3. పుడు — ఉ.ఒ.ఖ.ట డ.ల. 4. యగుననుచున్న - కొన్ని ప్రతులు. 5. ప్రేరణంబున ; ప్రేరణంబు జేసి — అని పాఠములు.

213 1. చూడ్కులు—వ. 2. టన్—ఒ.మ.ల. 3. బాలకి—అ ఉ ఊ.ఋ.ఏ.ఐ.ఒ.క.ఖ గ.జ.ట.డ.ష. 4. భార్యనుగా—ఖ. 5 చెయ్వు—కొన్ని ప్రతులు ; చేత - ఋ.ఐ.డ.ర.ల.

214 1. బుతెరింగి - కొన్ని ప్రతులు.

215 1. ననిద్ధి - ల.స. 2. యేవురకునునిది ధర్మసతి యవుంగావున — మ.

217 1. మున - గి.చ ద.శ.ష.

218 వ. కని తమ్మెఱిం[1]గించి యతిస్నేహంబున నయ్యుధిష్ఠిరునకుం గుంతీదేవికి [2]మ్రొక్కి భీమార్జుననకులసహదేవులం గౌఁగిలించుకొని పరమసమ్మద రస[3]పూరితహృదయులై యున్నవారల కుశలం బడిగి ధర్మరాజిట్లనియె.

219 క. ఒవ్వమిఁ గౌరవులకుఁ గడు, దవ్వయి మఱి విప్రవేషధారులమయి మ
మ్మెవ్వరు [1]నెఱుంగకుండఁగ, నివ్విధమున నున్న నెట్టు లెఱిఁగితి రిరల్.

220 వ. అనిన నగుచు వాసుదేవుం డిట్లనియె.

221 ఉ. అంబుజమిత్రుఁ డంబుద [1]చయాంతరితుండగుడుం దదీయ తే
జంబు జగజ్జనంబులకు శక్యమె కప్పఁగ మీరు గూఢభా
వంబున నున్న మీదగు నవారితతేజము భూజనప్రసి
ద్ధంబగుఁగాక దానిఁ బిహితంబుగ నెవ్వరుఁ జేయనేర్తురే.

-: *పాండవులవంశాదికము నెఱింగి రమ్మని ద్రుపదుండు*

ధృష్టద్యుమ్నుం బనుచుట :-

సం. 1–184–3

222 వ. సకలరాజసమక్షంబున [1] నిట్టి యతిమానుషంబయిన యద్భుతకర్మం బర్జుననకా కన్యులకుఁ జేయ[1]శక్యం బెయని యెఱింగితిమి మీపరాక్రమంబ మిమ్ము నెఱింగించె [2]సధర్మనిరతులగు ధృతరాష్ట్రదుర్యోధనులు సేసిన

218 1. గించుకొని - కొన్ని ప్రతులు. 2. మ్రొక్కి భీమార్జుననకుల — పెక్కు ప్రతులు ; మ్రొక్కి తమకు మ్రొక్కిన భీమార్జున — వా. కొన్ని ప్రతులు. 3. పూరితులై — గ.చ.ద.పి.శ.ష ; పూరితాంతఃకరణులై — ఒ.

219 1. నెరుగకయుండగ — ఋ.వ.ర.

221 1. చయాంతరితుండ — $గ_1$.చ జ.ద భాసం పి.శ.ష ; లతాంతరితుండ - కొన్ని ప్రతులు ; లవాంతరితుండ — వా.శ. కొన్ని ప్రతులు.

222 1. నగునే — చ.ద.పి.శ.ష. 2. ధర్మరహితులగు — చ. ద. పి. శ. ష.

లాక్షా[3]గారదాహ[4]ప్రయోగంబువలన విముక్తుల రయితి రింక మీకు లగ్గగు ననిచెప్పి బలదేవసహితుండయి వాసుదేవుం డరిగిన నిట ద్రుపదుండు దన కూఁతునకు వరుండైన వాఁ డెవ్వఁడో యేవంశంబువాఁడో వాని చరితం బెట్టిదో యెఱింగి రమ్మని ధృష్టద్యుమ్నుం బనిచిన నతండు భీమార్జున ద్రౌపదుల పిఱుందనవచ్చి తన్నొరు లెఱుంగకుండ నక్కుంభకారగృహంబున నుండి [5]యంతవృత్తాంతంబు నెఱింగి పోయి ద్రుపదున కిట్లనియె.

223 సీ. అయ్యిద్దఱును గృష్ణ[1]నట్లొప్పఁ దోడ్కొనిచని యొక్క ముదుసలిసాని [2]కపుడు
మ్రొక్కి యక్కన్యను మ్రొక్కించి మఱియొక్క గౌరవర్ణుఁడు పంపఁ గడఁకతోడ
నలువురు భూసురనాథగృహంబుల కరిగి [3]భైక్షము దెచ్చియంతగూడు
నొగి[4]న యయ్యవ్వకు నొప్పించియున్న నయ్యవ్వయు ద్రౌపది[5]నర్థిఁబిలిచి

ఆ. బలివిధానములకు బ్రాహ్మణాతిథులకు, నన్నకాంతులైన [6]యధ్వగులకు
నగ్రమిందుఁ [7]బుచ్చి[8]యయ్యగ్రశేషంబుఁ, జెలువ రెండుపాళ్లు సేయు మొనర.

224 క. వెడఁదయురంబును నన్నువ, కడుపును దృఢ[1]కఠినతనువుఁగల యాతని[2]కిం
[3]దడర నొకపాలువెట్టుము, వడి నాగాయుతబలంబువాఁ డతఁ డబలా.

3. గృహ — పెక్కు ప్రతులు. 4. ప్రయోగంబు—కొన్నిట లేదు. 5. యంతయు నెఱింగి — వా. పెక్కు ప్రతులు; యంత వృత్తాంతంబు నెరింగి — ఏ.ఓ.ఖ.జ.వ.

223 1. నప్పుడు — ఋ.ల. 2 కొనర, కర్థి — అని పాఠములు. 3. భిక్షము — పెక్కు ప్రతులు 4. దమయవ్వకు — న. 5. నంత — వీ.శ.ష. కొన్ని ప్రతులు. 6 యతిథులకును — కొన్ని ప్రతులు; యన్యులకును — భాసం. 7. నునిచి, నుంచి — కొన్ని ప్రతులు. 8. యన్నశేషంబు — చ.ద.వ.వీ.శ.ష.

224 1. దీర్ఘతనువు — అ.ఐ.ఓ. 2. కేర్పడ నొక్కపాలు — ఏ డ.న. 3. దొడర నొకపాలు — వీ.శ.ష. కొన్ని ప్రతులు; దొడఁగి యొక — ర.

225 వ. మఱియు [1]రెండగు పొల్పులుపరకుం బెట్టి తద్భుక్తశేషంబేనును నీవు నుపయోగింతమని పంచినఁ గృష్ణయు నయ్యవ్వ పంచిన[2]రూపున నందఱకుం గుడువం బెట్టి తాను గుడిచి దర్భశాఖలు [3]విద్రిచి యందఱకు వేఱువేఱ శయనస్థలంబులుగా రచియించి వానిపయి వారల కృష్ణాజినంబులు పఱచి సుఖశయనులై యున్న వారిపాదంబులకు నుపధానభూతయై [4]శయనించి.

226 ఆ. కఱకు[1]దర్భపూరి పఱపులు భిక్షాన్నమశన మట్టివారి నతిముదమున
నాదరించెఁ బ్రీతి నాదిగర్భేశ్వరి, యయ్యు సేవగింపదయ్యెఁ గృష్ణ.

227 క. కడవసములుఁ గోలలుఁ గృష్ణాజినములు వీరలధనంబు పరికింపఁగ నె
క్కుడుదేశికులని [1]వగచక, [2]మడపక తనుమధ్య నిండుమనమున నుండెన్.

228 సీ. అంత నయ్యేవురు నయ్యయికథ లొప్పఁ జెప్పుచు మఱి రథసింధురాశ్వ
విషయంబులును సమవిషమ మహావ్యూహ నిర్భేదనోపాయ నిపుణ[1]విధులు
నాయుధవిద్యారహస్య ప్రయుక్తులు, [2]బలికిరి పలికిన బాసఁ జూడ
[3]సత్యోత్తమక్షత్రియాన్వయు లగుదురు చరితఁ జూడఁగ విప్రజాతు లగుదు

ఆ. రెఱుఁగరాదు వారి నీరెండుజాతుల, వారకాని కారు వైశ్యశూద్ర
హీనజాతు లని యెంతయు సంతస, మందెఁ బృష[4]తపుత్త్రిఁ డాత్మలోన.

225 1. రెండవ — పెక్కు ప్రతులు. 2. రూపంబున — పెక్కు ప్రతులు. 3. విదిర్చి, విదల్చి — అని పాఠములు. 4 శయినించె — కొన్ని ప్రతులు.

226 1 దబ్బపూరి పఱపులు — అ.పం. కఱకు దర్భపూరి పఱపులు ఇత్యాద్యాచార్య ప్రయోగే — దబ్బపూరి పఱపులు — ఇత్యేపపాఠస్సాధుః.

227 1. యెదలో — న. 2. మడవక — ఆ.గ్రి$_1$.ద.శ.ష.

228 1. తలును — వ. 2. బలికినయట్టి యబ్బాసచూడ — వ ; పలికిరి వారలబాస జూడ — య. 3. సత్యగ్రిమక్షత్రియ — స. 4. దపుత్త్రిఁడాత్మ — ఉ.క.చ.ప.బ.శ.ష.

229 వ. వెండియు వారల నిమ్ముగా నెఱుంగవేఁడి యాపురోహితుం [1]బుత్తెంచినం బురోహితుండును బ్రాహ్మణసమూహంబుతోడ వచ్చి పాండవులంగని ధర్మరాజు నియోగంబున, భీమసేనుచేత [2]నర్ఘ్యాదినిధుల నర్చితుండయి యిట్లనియె.

230 ఉ. మీ కులగోత్రనామములు మిమ్మును నెమ్మి నెఱుంగవేఁడి చిం
తాకులుఁడై నవాఁడు ద్రుపదాధిపుఁ డాతనికిం బ్రియంబుగా
నా కెఱిఁగింపుఁ డింతయు [1]ఘనంబుగ [2]నద్భుత యంత్రమత్స్యమున్
[3]వీకున నట్టులేసిన సువిక్రము నాతఁడు [4]గోరుఁ జూడఁగన్.

231 వ. అనిన విని నగుచు ధర్మతనయుండు ద్రుపదపురోహితున కిట్లనియె.

232 క. ఇవ్వైవాహికయన[1]లక్ష్యం, బివ్విల్లు మోపెట్టి [2]నెట్టనేసిన వీరుం
డివ్వనితకు [3]వరుఁడగునని, నెవ్వగ మీరాజు [4]చులుకనియమము సేసెన్.

233 తే. [1]అతని నియమించి[2]నట్లు యయ్యంత్రమేసి, యీతఁ డీకన్యఁ బడసె నుర్వీశులొద్ద
[3]నేలమమ్ముఁ దానెఱిఁగెడు నెఱిఁగియేమి, సేయువాఁడింక మీపతి సెప్పుమయ్య.

229 1. బంచిన - పెక్కు ప్రతులు. 2. నర్ఘ్యాదివిధుల — పెక్కు ప్రతులలో లేదు.

230 1. మనంబున — కొన్ని ప్రతులు. 2. నాతతయంత్ర - వా శ ; నద్భుతయంత్ర — పెక్కు ప్రతులు. 3 వీకను — కొన్ని ప్రతులు 4. చూడ గోరెడున్ — కొన్ని ప్రతులు.

232 1. యంత్రంబ — ద. 2. యురుల నేసిన — న.స. 3 తగువరుడని — అ.ఊ. ఖ ల.స ; బతియగునని — చ ద.పీ.శ.ష ; పతియగు, విభుడగు — ఇత్యాది పాఠములు గలవు 4 చులక — ఋ.క.గి$_1$ ద.బ.య.శ.ష ; బలుకు నియమము — ఉ.ఔ ఖ.

233 1. అతని నియమించినట్లు - అ.ఈ.ఋ.ఎ.ఏ.డ ; అతఁడు నియమించినట్లు - వా.శ. కొన్ని ప్రతులు. 2 నట్టులయంత్రమత్స్యమేసి యిక్కన్య — స ; నట్టుల య్యంత్ర — ద.పీ.శ.ష. 3. నేలమమ్ము దానెరిగెడు — పెక్కు ప్రతులు ; నేలతామమ్ము — వా. కొన్ని ప్రతులు.

ఆ. బంధుజనులతోడఁ బరమవిద్వన్మహీ, సురగణంబుతోడ సోమకుండు
గరము సంతసిల్లె ఘనుల నత్యుత్తమ, క్షత్త్రవంశ్యవరులఁ గా నెఱిఁగి.

237 వ. మఱియుం దన యొద్దకు వచ్చి [1]యశంకితులయి క్షత్త్రియోచితంబులైన మహోత్సాహంబుల నున్నవారల రాజపుత్త్రులంగా నెఱింగియు సంశయాపనోదనపరుండై ధర్మతనయునకు ద్రుపదుం డిట్లనియె నయ్యా మీరు క్షత్త్రియులరో బ్రాహ్మణులరో మాయావులయి క్రుమ్మరుచున్న మంత్రసిద్ధులరో కాక [2]కృష్ణాపరిగ్రహణార్థంబు దివంబుననుండి వచ్చిన దివ్యులరో [3]యెఱుంగము మాకు సందేహంబయి యున్నయది మీ కలరూపెఱింగి కాని యిక్కన్య వివాహంబు సేయనేర మనిన ద్రుపదునకు ధర్మతనయుం డిట్లనియె.

238 క. క్షత్త్రియులము పాండు[1]ప్రియ, పుత్త్రుల మేనగ్రజుండ భూనుతులు మరు
త్పుత్త్రార్జునయము[2]లమలచ,రిత్రులు నలువురును వీ రరిందమ లెందున్.

239 వ. వీరు కుంతీమహాదేవులని తమ్ములనుం దల్లిని నెఱింగిం[1]చిన ద్రుపదుం డతిహర్షరసావేశపరవశుండయి పెద్దయుం బ్రొద్దునకుఁ దెలిసి యానంద[2]జలభరితనయనుండగుచు నాపుణ్యంబున లాక్షాగృహ[3]దాహంబువలన విముక్తులరయితిరని సంతసిల్లి తద్వృత్తాంతం బంతయు ధర్మతనయువలన విని ధృతరాష్ట్రదుర్యోధనుల నిందించి [4]సామప్రియభాషణంబుల నభీష్టసత్కారంబులను వారిం బూజించి యొక్కనాఁడు పుత్త్రమిత్త్రామాత్యబాంధవబ్రాహ్మణపరివృతుండయి ద్రుపదుండు సుఖాసీనులయి యున్న పాండవుల కిట్లనియె.

---

237 1. నిశ్శంకులయి — కొన్ని ప్రతులు 2. కన్యా — $గ_1$,చ.ధ.వీ శ.ష. 3. యెఱింగింపుడు — బ.మ.

238 1. ప్రభుపుత్త్రుల — బు ఔ బ య. 2. లతుల — వ.

239 1. చిన నెఱింగి ద్రుపదు — వా కొన్ని ప్రతులు; చిన ద్రుపదు — పెక్కు ప్రతులు. 2. రస — ఓ 3. దాహంబు వలన — పెక్కు ప్రతులు; ప్రయోగంబు వలన — వా. 4. సాధుప్రియ — కొన్ని ప్రతులు.

240 క. సుత్రామపుత్త్రుఁ డఖి[1]జన, పాత్త్రుండు విచిత్రవీర్యపౌత్త్రుఁడు శుభచా రిత్త్రుండీ విజయుఁడుమ, త్పుత్త్రికి వరుఁడయ్యె నెట్టి పుణ్యోదయమో.

241 వ. స్వయంవరలబ్ధ యయిన యిక్కన్యక నర్జునుండు ధర్మవిధిం బాణిగ్రహణంబు సేయువాఁడని ద్రుపదునకు ధర్మతనయుం డిట్లనియె నది యెట్లేను వివాహంబై నఁ బదంపడి భీమసేనుండు వివాహంబయిన మఱి యర్జునుండు వివాహంబగుఁగాక మఱి యర్జునకుఁ బాణిగ్రహంబు సేయ నెట్లగు ననిన ద్రుపదుండు ధర్మతనయున కిట్లనియె.

242 తే. [1]అట్లయగు నేని యిక్కన్య నభిమతముగ, వసుమతీనాథ నీవ వివాహ మగుము ధర్మ[2]మార్గ మెవ్వరికిని దప్పనగునె, యనిన నాతనికనియె ధర్మాత్మజుండు.

243 వ. ఏన కా దిక్కన్యక నేమేపురము వివాహంబయ్యెద మస్మన్మాతృనియో[1]గం బిట్టిద యది మాకు నలంఘనీయం బనిన విని విస్మితుండై ద్రుపదుం డిట్లనియె.

244 క. ఒక్క పురుషునకు భార్యలు, పెక్కండ్రగు టెందుఁగలదు పెక్కండ్రకునా లోక్కతయగు టేయుగముల, నెక్కథలను వినియునెఱుఁగ మెవ్వరి[1]వలనన్

245 వ. నీవు లౌకికవైదికధర్మ [1]స్వరూపవిదుండవు ధర్మాత్మజుండవు నీ పలుకులు ధర్మవిరుద్ధంబులు గానోడుదు మయినను లోకంబుననిది యశ్రుతపూర్వం[2]బు దీనినింక నీవును నేనును గుంతీదేవియును ధృష్టద్యుమ్నుండును విచారించి యెల్లి నిశ్చయింతమని.

240 1. నుతి — భాసం , నుత — బొ.వ.న

242 1 అట్టులైనను నిక్కన్య — కొన్ని ప్రతులు. 2. పథమెవ్వరికినైన — ల.

243 1. గంబును నిట్టిద — కొన్ని ప్రతులు.

244 1. చేతన్ — కొన్ని ప్రతులు

245 1. స్వరూప వేదివి—గి$_1$ చ ద.భాసం పి.శ ప ; స్వరూపుండవు— కొన్ని ప్రతులు.
2. బింకను దీని నేమను —. కొన్ని ప్రతులు.

-: వ్యాసమహాముని ద్రుపదుని యొద్దకు వచ్చుట :-

సం. 1—186—38

246 ఉ. ఈహితకార్యసిద్ధి [1]యిది యెట్లొకొ తా సమకూరునంచు సం
దేహముఁ బొంది సోమకయుధిష్ఠిరులున్నఁ దదీయధర్మ సం
[2]దేహనివృత్తి[3]పొంపెఁ జనుదెంచెఁ బరాశరసూనుఁ డాత్మతే
జోహృతసూర్యతేజుఁడగుచున్ దిశలెల్ల వెలుంగుచుండఁగన్.

247 వ. ఇట్లు వచ్చిన కృష్ణద్వైపాయనునకుఁ గుంతీదేవియుఁ బాండవులును బాంచా[1]లుండు నతిభక్తి మ్రొక్కి యమ్మహామునిం గాంచనమణిమయోచ్చాసనంబున నునిచి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి యున్న వారల కుశలం బడిగి హితమధురసత్యసంభాషణామృతరసప్రవాహసందోహంబున నందఱం బరమానంద హృదయులం జేసి[2]యున్న యమ్మునీంద్రునకు ముకుళితకరకమలుండయి ద్రుపదుం డిట్లనియె.

248 క. తన పలుకు లోకమెల్లను, గొనియాడఁగఁ దగిన లోకగురుఁడీ యమనం
దనుఁ డేమేపురమును నీ, తనుమధ్య వివాహ[1]మయ్యెదము నని పలికెన్.

249 క. మీ రెఱుఁగ[1]నట్టి లోకా,చారము గలదయ్య తొల్లి చన్న మహాత్ముల్
ధీరమతు లిట్లు సేసిన, వారెవ్వరుఁ గలరె యాప్తవచనానుమతిన్.

250 క. విమలమతి [1]యన్యులకువిష, యమె ధర్మాధర్మనిర్ణయము సేయఁగ ది
వ్యమునీంద్ర దీనిసువిచా,రము [2]సేయుము ధర్మసంకరము గాకుండన్.

246 1. యగుటెట్టులొకో సమకూరు — కొన్ని ప్రతులు. 2 దేహముపాచుపొంపె — వ; దేహము బాపుపొంపె — ఓ.ప. 3. పొంపె — పెక్కు ప్రతులు; పుట్ట — గి.చ.ద.వా.వీ.శ.ష; సేయ — య.

247 1. లురునతి — పెక్కు ప్రతులు. 2. ననమ్మునీంద్రునకు — కొన్ని ప్రతులు.

248 1. మయ్యెదంబని (?) పలికెన్ — వ; మయ్యెదమని పలికెదున్ — $గి_1$.ద.వీ.శ.ష.

249 1 నిట్టిలో కాచారము — చ.ట.స

250 1 నన్యులకు — భాసం.ల. కొన్ని ప్రతులు. 2. సేయగదయ్య సంకరము — ఐ.

251 వ. అనిన నా ద్రుపదునకుఁ గృష్ణద్వైపాయను సమక్షంబున ధర్మజుం డిట్లనియె.

252 చ. నగియును బొంకు[1]నందు వచనంబు నధర్మువునందుఁ జిత్తముం
దగులదు నాకు నెన్నఁడును ధర్మువవశ్యమునట్ల కావునన్
వగవక మాకు నేవురకు వారిజ[2]లోచనఁ గృష్ణ నీఁదగుం
దగదను [3]నీవిచారములు దక్కి వివాహమొనర్పు మొప్పుగన్.

253 వ. [1]మఱియుందొల్లి [2]గౌతమియయిన జటిలయను ఋషి[3]కూఁతురు తపః ప్రభావంబున వేడ్వురు ఋషులకు నొక్కతియ భార్యయయ్యెననియును [4]దాక్షాయణియను మునికన్యక యేకనామంబునఁ [5]బ్రచేతసులనం బరగిన [6]పదుండ్రకు నొక్కతియ భార్య యయ్యెననియును గథల వినంబడు మఱియట్లుంగాక.

254 ఆ. గురులలోనఁ బరమగురువుదల్లియ యట్టి, తల్లివచనమును విధాతృ[1]కృతము
నన్యథాకరింప నలవియే యనిన[2]నం,దొఱకు నిట్టులనియె ద్రుపదవిభుఁడు.

255 వ. ధర్మ[1]సూక్ష్మత[2]నిర్ణయింప మన[3]కశక్యంబు [4]త్రిలోకవంద్యుండు త్రికాల ప్రవర్తనవిజ్ఞాననిధి యీ కృష్ణద్వైపాయనుండు విచారించి యెద్ది యాన[5]తిచ్చె నదియ యిప్పుడు కర్తవ్యం బనిన విని యమ్మునివరుండు ద్రుపదున కిట్లనియె.

252 1. గాదు — మ. 2. నేత్రిని — ప 3. దుర్విచారము — ఒ.క.చ.జ ట.ద య.వీ.శ ష

253 1 మఱియు — పెక్కు ప్రతులలో లేదు. 2. గౌతమియైన జటిలయను ఋషికూతురు — భా.సం.పీ. ఇచ్చట సంస్కృత మూలము — శ్రూయతేహి పురాణేపి జటిలా నామ గౌతమీ ఋషీనధ్యాసితవతీ సప్తధర్మభృతాంవర. చిత్రశాలాప్రతి — పుట 317. మఱియు మహాభారతానుక్రమణిక సోరెన్సన్ పుట 356. గౌతముంగైన జటిలుండను ఋషికూతురు — వా. పెక్కు ప్రతులు. 3. కూతురు జితమతి యనునది — ల. 4 వార్క్షీ — అని సంస్కృతమూలము. తథైవ మునిజా వార్క్షీ తపోభిర్భావితాత్మనః। సంగతాభూద్దశ భ్రాతౄనేకనామ్నః ప్రచేతసః 5. ప్రాచేత సులనంబరగిన — ఐ.ట 6. పదుగురకు — మ ; పదునొక్కండ్రకు — వ.

254 1. కృతియు — పెక్కు ప్రతులు. 2. నందరకుననియె బృషతనందనుండు — కొన్ని ప్రతులు ; నందఱకు నిట్టులనియె ధరణివిభుఁడు — మ ; నందఱకు ననియె పృషదతనయుఁడిట్లు — న.వ

255 1. సూక్ష్మంబు — అ.ఐ.గ 2. నిశ్చయింప — కొన్ని ప్రతులు. 3. కవశ్యంబు — ఋ.య. 4. త్రికాలవేదియు — న. 5. తిచ్చునదియ — ఎ.

256 సీ. ధర్మతత్త్వజ్ఞుఁడీ ధర్మతనూజుండు ధర్మమార్గంబేల తప్పఁబలుకు
దేవతామూర్తి యిద్దేవి మాధవి యేల తానెఱుంగక [1]యనృతంబు వలుకు
వీరలపలుకులు వేల్పులమతమును [2]నొక్కండ కావున నొండుదక్కి
యీయేవురకుఁ గూఁతునిచ్చి వివాహంబుఁ గావింపుమఱి దీనికల తెఱంగు

ఆ. వినఁగ నిష్టమేని వినుమని ద్రుపదుచే, యూఁదియింటిలోని కొనర [3]సరిగి
తాను నతఁడు నేకతమయుండి వానికం, తయును జెప్పఁ దొడఁగె ధర్మ
విదుఁడు.

-: ద్రుపదునకు వేదవ్యాసుండు ఇంద్రసేనయను
పతివ్రత కథ సెప్పుట :—

1-100-60

257 వ. [1]ఇది తొల్లి నాలాయనియైన యింద్రసేన యనంబరగిన పరమపతివ్రత మౌద్గల్యుండను మహామునికి భార్యయయి కర్మవశంబున నమ్మునిం గుష్ఠవ్యాధిబాధితత్వగస్థి[2]భూత[3]కష్టశరీరు [4]యోవృద్ధు [5]వలిపలిత[6]ధరు దుర్గంధ వదను దుఃఖజీవు నతికోపను [6]విప్యమాణ[7]నఖత్వచుం బరమభక్తి నారాధించి తదుచ్ఛిష్టం[8]బు కుడుచుచున్న నొక్కనాఁడు.

258 తే. కుడుచునెడవాని పెనువ్రేలు కూటిలోన, దునిసిపడియున్న వ్రేలువుచ్చి తోయజాక్షి
యేవగింపక యుచ్ఛిష్టమిష్టలీలఁ,దగిలి కుడుచుచున్నంత నత్తరుణిఁజూచి.

256 1. యేలతప్పబలుకు—ప. 2. నొక్కటిగావున — కొన్నిప్రతులు. 3. దిగిచి — ఆ.పొ

257 1 ఈ నాలాయన్యుపాఖ్యానము భండార్కరు ప్రతి, నీలకంఠప్రతి, వావిళ్ల ప్రతి, మొదలగు సంస్కృత భారత ప్రతుల యందు మూలగ్రంథ భాగములో చేర్చఁబడ లేదు. నీలకంఠీయ వ్యాఖ్య యందు దీని ప్రశంస యిట్లున్నది. అత్రయత్తద్దేవా దదుః ఇత్యాదినాత్రిపథగాం నదీమిత్యన్తో నారాయణ్యుపాఖ్యానగ్రంథోఽధ్యాయ ద్వయాత్మకః క్వచిత్పుస్తకే పఠ్యతే. ఇచ్చట దీనికి నారాయణ్యుపాఖ్యానము అను పేరు కాన్పించుచున్నది.

భండార్కరు ప్రతి అనుబంధము 100 పుట943 లో ఇది సవిస్తరముగ నీయఁబడి నది. అట్లే వావిళ్ల తెలుఁగు ముద్రణ సంస్కృత ప్రతియందును కథాశేషముగా 463–66 పుటలలో నీయఁబడినది. 2. శేషితభూత — ఓ.జ. 3. కష్ట — పెక్కు ప్రతులలో లేదు. 4. వలీ — చ.పి.భాసం.ష. 5. దేహు — కొన్ని ప్రతులు; తను — కొన్ని ప్రతులు. 6. వికీర్యమాణ — ద.శ.ష. 7. దంత నఖుండైనవాని — ఉ. 8. బగుకూడుకుడుచుచున్న — ఐ.

259 వ. [1]దానిదయిన పతిభక్తిగుణంబునకు మెచ్చి మౌద్గల్యుండు ప్రసన్నుండయి నీకెద్ది యిష్టంబు వేఁడు మిచ్చెద ననిన నది యిట్లనియె మునీంద్రా [2]నాకుం గామోప[3]భోగేచ్ఛ పెద్దగలదు నీవునుం దప[4]శ్శక్తిం గామరూప ధరుండవయి యీ బీభత్సంబగు రూపం బుడిగి మనోహరం బయిన [5]రూపం బునం [6]బంచధావిభక్తుండవయి నన్ను రమియించి కామభోగంబులం దనుపు మనిన నమ్ముని దాని[7]కిష్టం బైనవిధంబున నేను దేహంబులుదాల్చి మర్త్యదేవలోకంబులయందు బ్రహ్మర్షి దేవర్షి పూజితుండై [8]సూర్యరథం బెక్కి చనియాకాశగంగాజలంబుల నాప్లుతదేహుండయి శీతాంశునంశుజాలం బుల వసియించి [9]మేరుకైలాసంబుల యందుఁ గ్రీడించుచు ననేక[10]స్థానం బుల ననేకసహస్రవర్షంబులు నాలాయనిదైన యింద్రసేన నుపభోగించి తృప్తుండై మౌద్గల్యుండు దాని విడిచి ఘోరతపంబుసేసి బ్రహ్మమయుండై [11]బ్రహ్మలోకంబునకుఁ జనిన నది కామభోగంబులం దనియక కాలవశం బున శరీరంబు విడిచి కాశిరాజను రాజర్షికిం బుట్టి పెరుఁగుచుం గన్యా త్వమునఁ బెద్దకాలంబుండి తనదౌర్భాగ్యంబునకు నిర్వేదించి పతిఁగోరి పశుపతి నుద్దేశించి యుగ్రతపంబు సేయుచున్నంత.

260 తే. దానికడకుఁ [1]బ్రత్యేకంబ ధర్మవాయు, వాసవాశ్వినుల్ ప్రీతులై వచ్చిదాని
నాత్మదేహాంశుజులకు దేహాంతరమునఁ, బత్నిఁగాఁగోరె రధికసౌభాగ్య
[2]యుక్తి.

259 1. బ్రహ్మసమానుండగు నప్పరమమునిముఖ్యుండు దాని — ఏ.న. 2 నాకు నీయందుగామోప — న. 3. భోగంబులయందభిలాష పెద్దయుంగలదు — ఖ. 4. శక్తింజేసి — ల. 5 ఆకారంబునం — వా ; రూపంబుఁదాల్చి - ఓ చ.ద.శ ష. రూపంబునం - వీ. పెక్కు ప్రతులు. 6. పంచవిధభర్తవయి - ప ; పంచదేహివిభక్తుండవయి — య. 7 కోరినట్లు — డ. 8. సూర్యప్రకాశంబైనరథం బెక్కి — మ ; కాని మూలము నందిచ్చట సూర్యరథమనియే కలదు. సూర్యస్యచ రథందివ్య మారుహ్య భగవాన్ప్రభుః. 9. కైలాసమేరువులయందు — చ.ద. వీ శ.ష. 10. విధంబుల — ల. 11. బ్రహ్మలోకంబునకుంజనిన — పెక్కు ప్రతులలో లేదు.

260 1. బ్రత్యక్షమై — డ. 2. వృత్తి - న.

261 వ. అదియును గొండొకకాలంబు [1]జలానిలాహారయై కొండొకకాలంబు నిరాహారయై కొండొకకాలం బేకపాదంబున నిల్చి కొండొకకాలంబు పంచాగ్నిమధ్యంబుననుండి యత్యుగ్రతపంబుసేసిన నీశ్వరుండు ప్రసన్నుండయి వరంబు వేఁడుమనిన నక్కన్యక నాకుం బతిదానంబుఁ బ్రసాదింపుమని యర్థిత్వంబున నేను[2]మాఱులు వేఁడినం గరుణించి [3]యీశ్వరుండు నీకు దేహాంతరంబున నేవురుపతు లగుదురనిన నదియిట్లనియె.

262 ఆ. పతికి నొక్కరుండ పతిగాక యెందును, బతులు పలువు రవుట కతలఁ గలదె
లోకనాథ యిట్టి లోకవిరుద్ధంపు, వరమువడయ నమరవరద [1]యెల్ల.

263 వ. అనిన దానికి రుద్రుం [1]డిట్లనియె.

264 క. నావచనంబున నీక, య్యేవురుపతులందు [1]ధర్మ మెడపక యుండుం
గావున నిట్టివరం బిం,దీవరదళ[2]నేత్ర యిచ్చితిని దయతోడన్.

265 వ. అనిన నది యట్లేని నయ్యేవురు పతులయందును బ్రత్యేకసంగమంబునను నాకుఁ [1]గౌమారంబును బతిశుశ్రూషా[2]సిద్ధియుఁ గామభోగేచ్ఛయు సౌభాగ్యంబునుం బ్రసాదింపవలయు ననిన రుద్రుండు దానికోరిన[3]వరంబు లెల్ల నిచ్చి గంగాతీరంబుననున్న యింద్రు నాయొద్దకుం దోడ్కొని రమ్మని పంచిన వచ్చెయని.

261 1. నయేకపాదంబున నీరిలో నిలిచి – ఖ.ప; నిరాహారయై – గ.ర.ల. 2. మాఱులుగ్గడించిన – ఎ. 3. యీశ్వరుండు – పెక్కు ప్రతులలో లేదు.

262 1. యెట్లు – ర.

263 1. డు కరుణించి యిట్లనియె – ద.బ.ల

264 1. ధర్మమెడపక – ఒ.ఖ జ ద; ధర్మమెడలక – మ. 2. నేత్రి – పెక్కు ప్రతులు; నేత్రి నీకు నిచ్చితి కరుణన్ – ఆ.

265 1. కౌమారత్వంబును – పెక్కు ప్రతులు 2. వృత్తియు – కొన్ని ప్రతులు. 3 వానినెల్ల – కొన్ని ప్రతులు.

266 క. దక్షాధ్వర[1]మథనునకుఁ బ్ర, దక్షిణపూర్వమున మ్రొక్కి తడయకచని ప ద్మేక్షణ సహస్రచక్షుఁ బ్ర, తీక్షించుచు నుండె సురనదీతీరమునన్.

—: ద్రుపదునకు వ్యాసుండు పంచేంద్రోపాఖ్యానంబు సెప్పుట :—

సం. 1—189—1

267 వ. అట వైవస్వతుండును నైమిశారణ్యంబున సత్త్రయాగదీక్షితుండయి ప్రాణిహిం[1]స సేయకుండుటంజేసి మానవు లప్రాప్తమరణులయి [2]వర్తించుచున్న దాని సహింపనోపక యింద్రాదిదేవత లందఱు బ్రహ్మపాలికిం జని భట్టారకా మర్త్యు లమర్త్యులయి వర్తిల్లు వారయిన వారికిని మాకును విశేషం బెద్దియని దుఃఖించిన పయ్యకుసుల [3]కమరజ్యేష్ఠుండిట్లనియె.

268 క. [1]ఎంతకుఁ గృతకార్యుండగు, నంతకు డీ రంతకును భయం బందక ని శ్చింతమున సుండుఁ డాతం, డంతము నొందించుఁ దొంటి [2]యట్టుల నరులన్.

269 క. ఆవైవస్వతువీర్యము, మీవీర్యముఁదాల్చి [1]సూర్యమిత [2]తేజులు [3]దా రేవు రుదయింతు రాతని, కావించు విధానమునకుఁ గారణ మగుచున్.

270 వ. అనిన నమరపతిపురోగము లయిన యమరు లెల్ల నమరాపగాసమీపంబునకుం జనునప్పుడు తత్సలిలమధ్యంబున నొక్కకన్యక యేడ్చుచున్న దాని [1]కన్నీళ్ళు కనకకమలంబులయినం జూచి వేల్పులుం దానును విస్మయం బంది [2]యింద్రుఁడక్కన్యక యొద్దకుం జని యేడ్చెదవెందులదాన వని యడిగిన నది యింద్రున కిట్లనియె.

266 1. దమనునకు — కొన్ని ప్రతులు.

267 1. సకునోపకుందుటం - కొన్నిప్రతులు. 2 వర్ధిల్లుచున్న—న.ఱ ; వర్తిల్లుచున్న—మ. కొన్నిప్రతులు. 3. కమల సంభవుండిట్లనియె - ఆ ఉ.వ ; కమలభవుం డిట్లనియె - కొన్ని ప్రతులు.

268 1. ఇంతకు - భాసం.పీ.శ ష. పెక్కు ప్రతులు 2. యట్లజనములన్ - పెక్కు ప్రతులు ; యట్లన జనులన్—కొన్ని ప్రతులు.

269 1. హర్యమిత—ల.స. 2. తేజము వారేవురు—భాసం 3. వారేవురు— పెక్కుప్రతులు.

270 1. కన్నీటిబిందువులు — ల. 2. యక్కన్యక యొర్దకుంజని యింద్రుండెందుల దానవేల యేడ్చెదవని - చ.ద.పీ.శ.ష.

271 ఆ. నాదురోదనంబు నన్నెఱుంగఁగ, [1]వలత యేని యమరవల్లభుండ
నాపిఱుంద రమ్ము నావుడు నప్పు డవ్వనిత[2]పజ్జ నంగె వాసవుండు.

272 వ. ఇట్లక్కన్యకపిఱుంద [1]నరుగువాఁడు ముందఱ హిమవదచల [2]కందరారచిత రత్నవేదికాతలంబున సింహాసనాసీనుండయి [3]తరుణరూపంబున నొక్క [4]తరుణితో జూదంబాడుచున్న [5]యాదిదేవుంగని [6]తరుణుండ కా[7]వగచి [8]సురపతి కరంబలిగి యిట్లనియె.

273 మ. అమితస్థావరజంగమంబయిన బ్రహ్మాండంబు దా[1]నింతయున్
మమతాగోచర మీత్రిలోకములు నన్మద్బాహువజ్రానుపా
ల్యము లే నింద్రుఁడ నిట్టి నన్నుఁ గక లీలన్ జూద మాడంగ ను
త్తమసింహాసన మెక్క నీకుఁ [2]జనునే దర్పించి నా[3]ముండటన్.

274 వ. అనిన [1]రుద్రుం డలిగి రౌద్రాకారంబున వానింజూచి మదీయ [2]క్రీడారస భంగంబుఁ జేసిన [3]యిద్దుర్మదుం బట్టితెమ్మని యక్కన్యకం [4]బంచిన నప్పుడు దానికరస్పర్శనంబున నిచేష్టితుండయి మహీతలంబు పయిం బడిన యయ్యింద్రునకు రుద్రుండిట్లనియె.

---

271 1. వలతువేని యమర ; వలయునేని యమర — కొన్ని ప్రతులు. 2. పిరుద ఆ.ఖ జ ప.బ.

272 1. నరిగి యరిగి ముందట — ఆ. 2. కందరాగ్రరచిత — కొన్ని ప్రతులు ; కందరాంతర రత్నవేదికా — ల. 3. తరుణరూపంబున — భాసం.ల స. ఇచ్చట మూలమున, సోపశ్యదారా త్తరుణమ్ దర్శనీయమ్, అనియే కలదు. చిత్రశాలా ప్రతిపుట 317 ; వరుణరూపంబున — వా.శ. పెక్కు తాళపత్ర ప్రతులు. 4. రమణితో—ఓ య. 5 మహాదేవుంగని—ఆ.ఓ. 6. తరుణుండకా—భాసం ; వరుణుండకా—వా.శ. మున్నగు ప్రతులు. 7. దలంచి — ఆ 8. సురపతి—అ డ.ల లో లేదు.

273 1. నంతయున్ — కొన్ని ప్రతులు ; నెంతయున్ — ఓ.ద.శ ష. 2. దగునే — కొన్ని ప్రతులు. 3 ముందరన్ — కొన్ని ప్రతులు.

274 1. (విని) రుద్రుండు రౌద్రా — అ ప ఓ.బొ. 2. క్రీడాసమయ — ప. 3. యిద్దు రాత్మునంబట్టి - పెక్కు ప్రతులు. 4. బుచ్చిన — అ.

275 క. గర్వించి [1]పలికెదు నీ, గర్వము భుజవీర్యమును బ్రకాశంబుగ నీ
పర్వత [2]వివరము [3]దెర్చి[4]పి, గుర్వింపుము చూతమనిన గోత్రభిదుండున్.

276 సీ. హరువచనమున నాగిరిరాజ [1]వివరంబు గరములఁబట్టి చెచ్చెర దినేశ
చండమయూఖముల్ రెండువిధంబులై యుండంగఁ [2]దెర్చి యాఖండలుండు
దనయట్టివారల ఘనశరీరుల నందు నలువుర నన్యుల వెలయఁజూచి
యేనిట్టు లేలొకో యేను[3]ప్రకారంబు లయితి నిం దనుచు విస్మయముఁ
బొంది

ఆ. యున్నఁ జూచి హరుఁడు గ్రన్న నయ్యింద్రుల, నేవురను మహానుభావ
మెసఁగ
మనుజయోనిఁ బుట్టుఁడని పంచె గీర్వాణ, హితము సేయుపొంటె మతిఁ
దలంచి.

277 వ. [1]వారలు ధర్మానిలశక్రాశ్వినులు దమకు నాధారకర్తలుగా ధర్మజ
భీమార్జుననకులసహదేవు[2]లనంగాఁ బుట్టిరి, కమలభవప్రముఖనిఖిల[3]సుర
గణప్రార్థితుండయి నారాయణుసితాసితకేశద్వయంబు బలదేవవాసు
దేవులై దేవహితార్థం బుద్భవించిన నందు వాసుదేవుండు వారలకుఁ గార్య
సహాయుండయ్యె నయ్యింద్రుల కేవురకును నేకపత్నిగాఁ దపంబుసేసి
శ్రీమూర్తియయిన యాజ్ఞసేని యజ్ఞవేదిం బుట్టె నమ్మవేని వీరల పూర్వ
దేహంబులఁ జూడుమని కృష్ణద్వైపాయనుండు ద్రుపదునకు దివ్యదృష్టి
యిచ్చి చూపిన.

275 1. పలికితివినీ — $గ_1$ చ ద.పి.శ.ప 2. శిఖరము — పెక్కు ప్రతులు ; శిఖరంబెత్తి — పి. కొన్ని ప్రతులు 3. ద్రిప్పి — అ; దీర్చి — పెక్కు ప్రతులు. 4. ఇగిర్పింపుము — అ సం. ఈ పాఠమున ప్రాసభంగమగుచున్నది.

276 1. శిఖరంబు — పెక్కు ప్రతులు. 2. ద్రిప్పి — అ; దీర్చి — పెక్కు ప్రతులు ; ద్రచ్చి, దెచ్చి, దించి — స; దించి — పి. 3. శరీరంబులై తి — ట.డ.

277 1. వారును — కొన్ని ప్రతులు. 2. లయిపుట్టిరి — పెక్కు ప్రతులు. 3. సురమునిగణ — అ.ఋ.ఖ ప.ల.

278 ఉ. చారుమణిప్రభాపటలజాలవిచిత్రకిరీటమాలికా
హారములన్ సముద్యదినపావకవర్ణములన్ సువర్ణకే
యూరవిభూషణావళుల నొప్పుచునున్న తదీయదేహముల్
ధీరుఁడు సూచెఁ దాళసమదీర్ఘతఁ బొల్చినవాని నేనిటిన్.

279 వ. మఱియు సకల[1]లావణ్యమూర్తులై వారలకేవురకుఁ బత్నిగాఁ దపంబు సేసిన యక్కన్యక పూర్వదేహంబును జూచి విస్మితుండయి [2]హర్షించి యున్న ద్రుపదునకు వెండియుం గృష్ణద్వైపాయనుం డిట్లనియెఁ దొల్లి [3]నితంతుండను రాజర్షి కొడుకు లనంతబలపరాక్రములు సాల్వేయ శూరసేనశ్రుతసేన [4]బిందుసారాతిసారులను వారేవురుం బరస్పరస్నేహ వినయంబుల నతిప్రసిద్ధులయి పెరుఁగుచు నౌశీనర[5]పతి కన్యక నజిత యను దాని స్వయంవరంబునఁ బడసి వివాహంబయి.

280 క. కాంతివిశేషవిలాసా, నంతశ్రీఁ దనరు నజితయం దనఘులు నై
తంతువు లేవురుఁ బడసిరి, సంతానము వేఱువేఱ సత్కులమెసఁగన్.

281 వ. తొల్లింటి మహాత్ములయందును నిట్టిచరితంబులు గలవుం గావునఁ బాండవుల [1]కేవురకు ద్రౌపదిం గ్రమంబునఁ బాణిగ్రహణంబు సేయింపు మిది మనచేసినయది గాదు దైవాధిష్ఠితంబని ద్రుపదు నొడంబఱిచి కుంతియుఁ బాండవులు నున్న చోటికి ద్రుపదసహితుండయి [2]కృష్ణ ద్వైపాయనుండు వచ్చి యుధిష్ఠిరున కిట్లనియె.

279 1. లావణ్య పుణ్యమూర్తి — కొన్ని ప్రతులు. 2. హర్షించి — కొన్నింట లేదు. 3 సితతంతుఁడను, శిలావంతుండను — మున్నగు పాఠములు కలవు. కాని నితంతుర్నామ రాజర్షిర్భువి విశ్రుతః అని మూలపాఠము చూ. పి.పి. ఎస్. ప్రతిపుట 1222. 4 బిందుసారునకు మాఱుగా తిందుసారుఁడు అనియును ; అతిసారునకు మాఱుగా అద్రిసారుఁడు అనియును మూలపాఠములు. తిందుసారో౽ద్రిసారశ్చ క్షత్రియాః క్రతుయాజినః పి.పి ఎస్. ప్రతి 1222 పుట. 5 పతి — పెక్కు ప్రతులలో లేదు

281 1. కేవురకుం గ్రమంబున నిక్కన్యక పాణిగ్రహణంబు — అ.ఊ.ఎ.ఒ.ఔ.క.గ.జ. 2. కృష్ణ — కొన్ని ప్రతులలో లేదు.

—: ద్రౌపదీ వివాహమహోత్సవము :—

1-190-5

282 ఆ. నేఁడు పుణ్యదినము నెమ్మితో రోహిణీ[1]యుక్తుఁడయి శశాంకుఁడున్నవాఁడు
మంత్ర[1]వంతముగఁ గ్రమంబున సేవురఁ, బెండ్లియగుఁడు కృష్ణఁ బ్రీతితోడ.

283 వ. అని నిశ్చయించి పంచినం బాంచాలపతియును గరం బనురాగంబునఁ [1]బురం బష్టశోభనంబు సేయించి సమారబ్ధవివాహమహోత్సవుం డయ్యె ననంత నిరంతరక్రముకకదళీస్తంభ[2]కుంభత్సంభృత[3]నవచూతాశ్వత్థ పల్లవమాలాలంకృతద్వారతోరణంబులను చందనోదకసంసిక్తప్రాంగణరంగవల్లీకృత కర్పూరమౌక్తికపరికరంబులను కౌతుకోత్సవమంగళశృంగార [4]వారాంగనాప్రవర్త్యమాన స్వనియోగి[5]కృత్యంబులను నుత్సవసందర్శనాగతానేక రాజన్య సుహృద్బాంధవబ్రాహ్మణసంకులంబులనుం జేసి యొప్పుచున్న ద్రుపదరాజమందిరంబునం బూర్వోత్తరదిగ్భాగంబున విచిత్రనేత్రవితత వితానముక్తమౌక్తికకుసుమ[6]మాలాలంబనాభిరామంబును సమీచీన [7]చీనాంశుకవిరచితస్తంభవేష్టనంబును బ్రత్యగ్రపల్లవశాల్యక్షతాంచిత కాంచనపూర్ణకలశోపశోభితంబును లాజాజ్యసంపూర్ణ సౌవర్ణపాత్ర[8]నవ సౌరభబహువిధపుష్పసమిత్కుశాశ్మశమ్యాభిరమ్యంబును నవగోమయ శ్యామమరకత[9]మణిప్రభాపటలవిలిప్తహిరణ్మయవేదీమధ్యసమిద్ధాగ్నికుండ మండితంబును [10]సర్వాలంకారసుందరంబు నయిన వివాహమంటపంబునకుం జని నిజపురోహితుండయిన ధౌమ్యుం డాదిగా ననేకవిద్వన్మహీసురనివహంబుతోఁ గరంబొప్పి.

282 1. యుక్తముగ — ఏ.ఖ.న.ల.

283 1. పురంబు శృంగారించంబంచి — ల; పురంబష్టశోభనంబు సేయించి — సూ. 2. కుంభత్ — పెక్కు ప్రతులలో లేదు. 3. నవాశ్వత్థ — పెక్కు ప్రతులు. 4. వారాంగనా — పెక్కు ప్రతులు; వరాంగనా, పౌరాంగనా — ఋ. 5. నృత్యంబులను — ట 6. మాలాలంకృతంబును — పెక్కు ప్రతులు. 7. చీనాంబర — కొన్ని ప్రతులు. 8 నవసౌరభ బహువిధ పుష్ప — పెక్కు ప్రతులలో లేదు. 9. మణిమౌక్తిక (గణ) ప్రభా — ఋ.ప.ట ఖ. 10. సర్వాలంకార సుందరంబు — పెక్కింట లేదు.

284 సీ. అనఘులు కృతమంగళాభిషేకులు ధృతసముచితవేషప్రశస్తరత్న
భూషణుల్ కౌరవపుంగవు లేవురు నేతెంచి రంతఁ బూర్ణేందువదన
యధికవిదగ్ధ పుణ్యాంగనావిరచితలలితప్రసాధనాలంకృతాంగి
కమలాక్షి కమనీయకాంతాసహస్రంబుతోఁ జనుదెంచె నాద్రుపదతనయ

ఆ. భూరిభూసురేంద్రపుణ్యాహరవమును, మంగళప్రగీతమధురరవము
వివిధతూర్యవేణువీణారవంబును, విస్తరిల్లె [1]దిశలవిభవ[2]యుక్తి.

285 క. వితతప్రదక్షిణావర్తిత[1]దీప్తశిఖానలమున ధృతివేల్చెఁ బురో
[2]హితుఁడగు ధౌమ్యుఁడు బుధసమ్మతుఁడు వివాహప్రయుక్తమంత్రా
హుతులన్.

286 వ. ఇట్లు వేల్చి ముందఱ ధర్మపుత్రునకు ద్రుపదరాజపుత్త్రిం బాణిగ్రహణంబు
సేయించి తొల్లి యేవురకు వివాహంబు సేయునప్పుడు కన్యా
త్వంబు దూషితంబు గాకుండ నీశ్వరువరంబునం [1]గౌమారంబు వడసిన
యక్కన్యకం గ్రమంబున భీమార్జున నకులసహదేవులకుం బాణిగ్రహణంబు
సేయించిన.

287 తే. జనులయాశీరవంబును జదలఁ[1]దివురు, దేవదుందుభినాదంబు దివ్యగంధ
మందగంధవహామోదమానకుసుమ, వృష్టియును మహాముదముతో విస్తరిల్లె.

288 వ. అని వైశంపాయనుండు జనమేజయునకుం [1]జెప్పె నని.

284 1 దిశల — భాసం.ల.స ; విపుల — వా.శ. పెక్కు ప్రతులు. 2. మొప్ప — ఉ

285 1 దీప్తి - ఐ ఖ.ట.ద య ల. 2. హితుడా ధౌమ్యుడు — కొన్ని ప్రతులు.

286 1. గౌమారంబు — భాసం పీ కొన్ని ప్రతులు, కౌమారత్వంబు - వా.శ
కొన్ని ప్రతులు

287 1. జెలగు — ఔ.ల ; దేవదుందుభిస్వనంబులును బంధురసుగంధమానితానూన
పవనోద్యమాన కుసుమవృష్టి — ఊ; దేవదుందుభిధ్వానములును బంధురసుగంధ
మంద — ఎ.ఒ జ.

288 1. జెప్పిన విధంబు సవిస్తరంబుగా - అని పెక్కు ప్రతులు.

ఆశ్వాసాంతము

289 క. విద్యావిలాసపార్థివ, విద్యా[1]ధర నిఖిలరాజవిద్యానిధి శ్రీ
తద్యుతి [2]విశదయశః[3]ప్రసరద్యోతితసర్వలోకరా[4]మహేంద్రా.

290 స్వాగతము. రాజరాజ గుణ[1]రాజిత రాజ, త్తేజ రాజకులదీప విశిష్టాం
భోజమిత్ర నృపపూజిత, పాదాంభోజ భూవినుత [2]పుణ్య[3]వరేణ్యా.

గద్యము

ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్ట ప్రణీతంబైన శ్రీమహాభారతంబు
నం దాదిపర్వంబున ధృష్టద్యుమ్న ద్రౌపదీసంభవకథనంబును
కృష్ణద్వైపాయనసందర్శనంబును గంగాతీరంబున నంగార
పర్ణు నర్జునుండు జయించుటయుఁ దాపత్యవసిష్ఠౌర్వోపా
ఖ్యానంబును ద్రౌపదీస్వయంవరంబును బంచేంద్రో
పాఖ్యానంబును ద్రౌపదీవివాహంబును నన్నది
సప్తమాశ్వాసము

289 1 ధిప - స 2. విమల - ర, నిజవిశదయశః ప్రద్యోతిత - స. 3 ప్రకర - కొన్ని ప్రతులు. 4. నరేంద్రా - కొన్ని ప్రతులు.

290 1. రాజవిరాజ త్తేజ - పెక్కు ప్రతులు. 2. భూప - ఖ. 3. చరిత్రా - ఐ

—:o:—

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - అష్టమాశ్వాసము

1 క. శ్రీవిభవ[1]నిత్య[2]నిలయ ద, యావర్ధితధారుణీసురా[3]న్వయ వేంగీ
భూవల్లభ నిఖలజగ, త్పావనశుభచరిత భావభవనిభసుభగా.

-: పాండవులు ద్రుపదురాజు పురంబున నిష్టోపభోగంబు లనుభవించుచు సుఖం బుండుట :-

సం. 1-190-25

2 వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం [1]జెప్పెనట్లు [2]పాండవులేవురకుం బాంచాలిం బరమోత్సవంబున వివాహంబు [3]సేయించి ద్రుపదుం డయ్యేవురకు వేలువేల యనర్ఘ్య[4]మణిఖచితంబులైన యాభరణంబులను నపరిమితంబులైన యర్థరాసులను [5]సౌవర్ణంబులయిన శయ్యాసనపరికరంబులను [6]నూఱేసి భద్రగజంబులను నూఱేసి కాంచనరథంబులను [7]వేయేసి కాంభోజహయంబులను పదివేవురేసి [8]వరవస్త్రాభరణ భూషితులగు దాసదాసీజనంబులను [9]నూఱేసి వేలు పాండి మొదవులను నగ్నిసాక్షికంబుగా [10]నరణంబిచ్చిన.

1 1. నీతి నిలయ — వ.స 2. సత్య — మ. 3. న్వయవరవే (వేం) గివల్లభ — ; నుతవేఁగ వల్లభ—గ ర.భాసం ; న్వయ వేంగీవల్లభ-కొన్నిప్రతులు ; వేగీ-(నిరనుస్వార రూపము) $గ_1$.

2 1 జెప్పినట్లు — పెక్కు ప్రతులు. 2. పాండవులకు — పెక్కు ప్రతులు. 3. చేసి — పెక్కు ప్రతులు 4 రత్న ఖచితంబులు, రత్న రచితంబులు — అని పాఠములు. 5. స్వర్ణమయంబులైన — బ.న. 6. నూఱునేసి , వేయినేసి — $శ_1$. 7. వెయ్యేసి — అ.డ.ర. 8. వరవస్త్రాభరణభూషితులగుదాస—కొన్ని ప్రతులలో లేదు. 9. నూఱు వేలు మొదవులు — $గ_1$.చ.ద.బ.శ.వ. శ.ష. ప్రతులయందు నూఱు శబ్దమందలిశకట రేఫము 'ఱ' రూపముతోఁ గనఁబడుచున్నది. 10. నరణంబు — చ శ ష భాసం. మున్నగు పెక్కు ప్రతులలో లేదు.

3 క. చతురుదధివలయవిఖిల, క్షితలసామ్రాజ్యలక్ష్మికిని మూలం బై
సతి యాజ్ఞసేని పతులకు, నతిముద[1]మొనరించెఁ దుర్భ్యాసుగు [2]శుశ్రూషన్.

4 సీ. కోడలి యుత్తమగుణముల కెంతయు [1]సంతోషమునఁబొందె కుంతిదేవి
లలితాంగి హరియందు లక్ష్మి[2]ని మఱి చంద్రునందు రోహిణి నింద్రునందుశచి[3]ని
నవ్వసిష్ఠమునీంద్రునం దరుంధతిఁబోలి సుందరి నీపతులందుఁ బ్రీతిఁ
బతిభక్తి యొప్ప నపత్యంబుఁ బడయుము [4]గురువృద్ధబాంధ[5]వాతుర[6]విశిష్ట

ఆ. జనుల నతిథిజనుల ననతంబుఁ బూజింపు, మన్నదానమున ధరామరేంద్ర
వరులఁ దనుపు మఖిలవసుమతీప్రజకెల్లఁ. [7]గరుణ గలుగు[8]మమ్మ కమల[9]నేత్ర.

5 ఉ. పూని పరాక్రమం [1]బెసఁగ భూతలనాథుల నోర్చి వీరలై
యీ నవఖండ[2]మండితమహీతలమేలుచు నీపతుల్ పయో
జానన రాజసూయమఖమాదిగ నధ్వరపంక్తిసేయుచో
మానుగఁ బత్ని వీవగుము [3]మానితధర్మ [4]విధానయుక్తితోన్.

6 క. ఇందీవరలోచన నీ, యందేనభినందితాత్మ [1]లైనట్టులు నీ
నందనులయందుఁ బౌత్త్రుల, యందును నభినంద్య వగు[2]మ యని దీవించెన్.

7 వ. అట వాసుదేవుండు ద్రౌపదిని పాండవులేవురు వివాహంబగుట విని సంతసిల్లి
వారేవురకు వజ్రవైడూర్యమరకతమౌక్తికవిభూషణంబులును నానాదేశ

3 1. మొదవించె — వ. 2 పరిచర్యన్ — ఉ.న.వ.స.

4 1. సంతుష్టచిత్తయై, సంతోషచిత్తయై — అని పాఠములు 2—3. 'ని'కి బదులుగా 'యు' గానంబడియెడి. 4 కురువృద్ధ, కులవృద్ధ — అని పాఠములు 5 వోత్కర-ట. 6. విపన్న — ల స 7. గలుగమనుముకమల — ఏ.జ. 8. మబల కమలనేత్రి— కొన్ని ప్రతులు 9 నేత్రి — గు. పెక్కు తాళపత్ర ప్రతులు.

5 1. బెనయ — వ. 2 మండల — కొన్ని ప్రతులు. 3 మానిని — చ.ద.శ.ష. 4. విచార — ఉ.

6 1. ననునట్టులు నీ — బ.ల. 2. దువని — క.

విచిత్ర [1]వస్త్రంబులును ననేకకంతుకగరథరత్న[2]శిబికావిలాసినీనివహంబులుం [3]బుత్తెంచిన.

8 చ. విలసితరాజ్యలీలఁ బరవీరభయంకరులై గుణంబులన్
[1]వెలయుచుఁ బాండవుల్ విదితవిక్రము లుండుటఁ జేసి దేవతా
దులవలనన్ భయంబు ద్రుపదుం [2]డెఱుఁగండ తదీయదేశముల్
[3]దలరక యొప్పె రోగభయతస్కర [4]డామరవర్జితంబులై.

-: చారులవలన పాండవుల యభ్యుదయమును విని
దుర్యోధనుఁడు నిర్వేదించుట :-

సం. 1-191-1

9 వ. ఇట్లు పాండవులు ద్రుపదుపురంబున [1]నఖిలరాజ్యవిభవసమన్వితులయి యొక్క సంవత్సరం బుండునంత నంతయు నెఱింగి దుర్యోధన[2]గూఢచారు [3]లరిగి కర్ణదుశ్శాసనసౌబలసోమదత్త[4]పరివృతుండయి యున్న దుర్యోధనునకు మ్రొక్కి యిట్లనిరి.

10 సీ. కర్ణశల్యులు మొదల్ గాఁగల భూపతు లత్యంతబలవంతు లస్త్రవేదు
లుద్ధతుల్ మోపెట్ట నోపనిచాప మశ్రమమున మోపెట్టి చదలఁదిరుగు
నయ్యంత్రమేసి మీయందఱ [1]ముందరఁ గృష్ణఁ [2]దోడ్కొని యొక్క కృష్ణవర్ణుఁ
[3]డెక్కటి రణములో నేపునఁ గానీను నోడించి జయలీల నున్న యాతఁ

7 1 వస్తువులును — ద.శ ష. 2 రథ్యశిబికాందోళవిలాసినీ — చ జ.ట.ద.శ.ష 3. గొని వచ్చి యిచ్చి ద్రుపదు పురంబున నున్న (నున్నంత) — చ.ట డ.వ వీ.శ.ష ; మూలమునందు, ప్రాహిణోద్వాసుదేవశ్చ పాండవేభ్యో రిపుంజయః, ముక్తావైదూర్య. వాసుదేవుఁడు కానుకలు పంపినట్లే కలదు గాని, అతఁడు స్వయముగ వచ్చినట్లు లేదు. వి పి.ఎస్ ప్రతి. పుట 1232

8 1. వెలుగుచు — అ.బు. 2. డెరుగండు — పెక్కు ప్రతులు 3. దలఁకకయుండు — గ$_1$.చ.వ.శ.ష ; తలఁగక — ప 4. డాంబర — కొన్ని ప్రతులు ; డంబర — య.

9 1. నధిక — కొన్ని ప్రతులు. 2 గూఢ — పెక్కు ప్రతులలో లేదు. 3. లెరింగి చని — ట 4. సహితుండై యున్న — కొన్ని ప్రతులు.

10 1. ముందర — పెక్కు ప్రతులు ; ముందట — ట వా 2. చేకొని — ఒ ట.జ. బ య.ల. 3. డెకట్కిరణములో నేపునఁగానీను — స; డెక్కటఁగానీను నేపు

ఆ. డర్జునుండు మఱి మహాబాహుబలమున, శల్యుఁ ద్రెళ్ళవైచి శత్రువరుల
నెల్లఁ దల్లడిల్ల [5]నెగచినయాతండు, భీమసేనుఁ డమితభీమబలుఁడు.

11 చ. అనిమొన నట్లు దాఁకిన మహా[1]రథులన్ ధృతరాష్ట్రరాజనం
దనుల [2]బలాఢ్యులన్ [3]దళితదర్పులఁ జేసినవారు ధర్మనం
దనయము లుగ్రవీరు లని తద్విధ మంతయు నేర్పడంగఁ జె
ప్పిన విని కౌరవప్రభుఁడుఁ జెల్కుఱి తద్దయు [4]దుఃఖితాత్ముఁడై.

12 వ. అక్కట పురోచనుం డొక్కరుండ లక్కయింట దగ్ధుండయ్యెం గాకేమి దైవానుకూల్యంబు లేక మానుషం బెంత యయ్యు నేమి సేయుఁ బాండవు [1]లేమి [2]దైవసంపన్ను[3]లైరో యని వగచి యీయవసరంబున ద్రుపదు భేదించి పాండవుల [4]నుత్పాదింపవలయు నెట్లనిన.

13 ఉ. యాదవవృష్ణిభోజవరు లందఱుఁ బాండవపక్షపాతు ల
చ్చేదివిభుండు [1]వారలన్[2]చేకొనువాఁడగు వీర లెల్ల సా
త్మోదయ[3]వృద్ధి[4]బొంటెను దదున్నతిఁ గోరుదు రట్లుగావునన్
భేదము సేయఁగావలయుఁ [5]బెల్చన యందఱుఁ గూడకుండఁగన్.

14 వ. అని దుర్యోధనుండు పాండవపాంచాల విభేదనోపాయంబుఁ జింతించుచుండె నంత విదురుండు పాండవాభ్యుదయంబును పాంచాలీస్వయంవరంబును దుర్యోధనాదులు భగ్నదర్పులగుటయు విని సంతసిల్లి పాండవులు ద్రుపదరాజపుత్త్రిం బెండ్లియై ద్రుపదపురంబున సుఖంబున్నవారని ధృతరాష్ట్రునకుం జెప్పిన నతం డిట్లనియె.

నరణములో—చ.శ.ష. కొన్ని ప్రతులు ; డెక్కటికానీనునేపు రణంబులో—వా. కొన్ని ప్రతులు. 4 త్రుళ్ళడంచి—ల.స ; డొల్ల వేసి—బొ. 5. నేచిన, నేసిన–అని పాఠములు

11 1. బలులన్—ఎ. 2. ననేకులన్—స. 3. విగత — కొన్ని ప్రతులు. 4. భీతచిత్తుఁడై—ట.డ.

12 1. లెంత దైవసంపన్నులో — వ.వీ.శ.ష. కొన్ని ప్రతులు. 2. దైవమానుష సంపన్నులైరో – కొన్ని ప్రతులు 3 లోయని — కొన్ని ప్రతులు. 4. నుత్పాటింప, సాధింప - అని పాఠములు.

13 1. వీరలన—వ. 2. చేకొనియుండును—$గ_1$ చ.ద.శ.ష. 3. సిద్ధి—క.$గ_1$.చ.ట.ద వీ.శ.ష ; బుద్ధిపొంటెను — భాసం. 4 కంటెను — అత్యధికసంఖ్య ప్రతులు 5. చేర్చిన యందరు — క.ట; పెల్లున (గ) నందరు—గ.వ; పెల్చననందరు — కొన్ని ప్రతులు.

15 ఆ. యజ్ఞసేనుకూఁతు నఖిజాత నాతని, యజ్ఞవేది [1]నుదిత యయినదాని
ననఘవిధి వివాహమయి పాండునంద[2]నుల్, మిగుల మిత్రబలసమృద్ధు లయిరి.

16 క. కొడుకుల యభ్యుదయమువిని, కడుసంతసమయ్యెనిపుడు కౌరవకుల మే
ర్పడ [1]వెలుఁగె నెల్ల[2]రాజుల, [3]నొడిచిన భుజవీర్యమున మహోత్సాహమునన్.

17 వ. అని విదురునకు [1]మనఃప్రియంబుగాఁ బలికి యంతఃపురంబునకుంజని [2]యంత
స్తాపం బేర్పడకుండ నుండునంతఁ గర్ణదుర్యోధనులు ధృతరాష్ట్రుపాలికిం జని
యిట్లనిరి.

—: దుర్యోధనుఁడు తండ్రితోఁ బాండవపాంచాల

విభేదనోపాయంబు నాలోచించుట :—

సం. 1-192—25

18 క. రేయును బగలును విదురుఁడు, నీయొద్దన యునికిఁజేసి నేరము పలుకన్
[1]మాయిష్టం బెఱిఁగింపఁగ, ధీయుత[2]యెడఁగంటి మిన్ని దివసంబులకున్.

19 క విదురుఁడు పాండవహితుఁడని, మొదలన యెఱిఁగియుమ నతివిమోహంబున న
వ్విదురు[1]వచనంబ నిలుపుదు, హృదయంబున నతఁడు పెద్దయిష్టుఁడు మీకున్.

20 వ. అనిన వారలకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

15 1. బుట్టినట్టి దాని — ఓ 2. నుల్ మిగిలి — కొన్ని ప్రతులు.

16 1. చెలగె — ఓ; వెలుగె — ఆ.క.గ.జ.డ; వెలిఁగె — వా. కొన్ని ప్రతులు. 2. వారల — గి.శ ష స. 3. నొడిచిరి, నొడిచితి — అని పెక్కు పాఠములు.

17 1. మనః—కొన్నిప్రతులలోలేదు. 2. యంతస్సంతాపంబు—గ.గి.చ.ద.భాసం.ల.వీ.శ.ష.

18 1. మాయభిమత మెఱిఁగింపఁగ — మ. 2. పొడగంటిమి — డ.

19 1. వచనములు — వీ.శ ష. కొన్ని ప్రతులు.

21 సీ. పలుకులఁ [1]జెయ్వులఁ బాండవు[2]లకుఁ బ్రీతి[3]గలయట్ల యుండుదుఁగాని నాదు
హృదయంబు విదురునకెన్నండు నెఱిఁగింప నేను మీతలఁచిన యివ్విధంబ
తలఁచుచు నుండుదు దైవసంపద గలవారలఁ బాండవవరుల నేమి
సేయంగ నగు [4]నెద్ది చెప్పుఁడిష్టం బిఁక ననిన విచిత్రవీర్యాత్మజునకు

ఆ. దుష్టచేష్టితుండు దుర్యోధనుం డిట్టు, లనియెఁ జిత్తగింపు మవనినాథ
పాండురాజసుతులఁ బాంచాలపతియొద్ద, నుండకుండఁ జే[5]యు టుచిత[6]మిపుడు.

22 వ. అదియెట్లనినం బుత్త్రమిత్త్రబాంధవ బల[1]సంపన్నుండైన ద్రుపదునొద్దఁ బాండవు లుండువారైన వారలం గృష్ణబలదేవులు యదువృష్ణిభోజాంధక [2]వర్గములతో వచ్చి కూడిన నెవ్వరు సాధింపనోపరు గావున నెడసేయక ద్రుపదుండు పాండవుల విడుచునట్లుగా భేదింత మొండె వలను గలవారలం [3]బంచి కౌంతేయమాద్రేయులను దమలో [4]విరక్తులగునట్లుగాఁ జేయింత మొండె నతిలలితప్రమదాజనంబులఁ బ్రత్యేకంబ యేవురకుం బ్రయోగించి ద్రౌపది [5]వలన [6]విరక్తిఁ బుట్టింత మొండె నేవురకు నొక్కతియ యాలగుట కష్టంబని ద్రోవదిఁ బాండవులవలన విగతస్నేహఁ గావింత మొండె నుపాంశుప్రయోగంబుల భీము వధియించి [7]తక్కినవారల బలహీనులం జేయుద[8]ము.

23 ఆ. గాడ్పు[1]చూలి పి[2]ఱుఁదుఁ గావంగనగ్గును, నోర్వ నమరులైన నోపరాజి
నతఁడు నిహతుఁ[3]డగుడు నశ్రమంబున,బార్థు నొక్కరుండ కర్ణుఁ డోర్వ[4]నోపు.

21 1. చెయ్వుల — ద.భాసం.పీ.ష. 2. లెడ — ఆ. 3. గలిగినట్లుండుదు — గి.చ.ద పీ.శ ష 4. నదిచెప్పుడిష్టంబనిన — అ ఋ గ బ. 5 యనుచితమిపుడు - ఈ.య. 6. మిపుడ — వ

22 1. సహితుండైన, సమేతుండైన — అని పాఠములు. 2 గణములతో — కొన్ని ప్రతులు. 3 పుచ్చి, పిలిచి — అని పాఠములు 4. విభక్తులగునట్లు — ఊ. 5. యందు — కొన్ని ప్రతులు 6. విరక్తులంజేయుద — బ. 7. తక్కిన — కొన్ని ప్రతులలో లేదు. 8. మొండె — అ.ఋ.క.న

23 1. చూలు — అ.ఆ.ఋ.క.ఖ.ప మ.య.స 2 రుద - కొన్ని ప్రతులు. 3. డైన - కొన్ని ప్రతులు. 4. జాలు, గలడు - అని పాఠములు.

24 వ. ఈయుపాయంబులలో నెయ్యది [1]యుచితంబును నపగతదోషంబును [2]నదీర్ఘ
సూత్రంబును నగునట్టిదానిం జెచ్చెర ననుష్ఠించునది యనినఁ గర్ణుం డిట్లనియె.

25 సీ. [1]ఆర్యవృత్తుండు [2]రాజాన్వయసమ్మతుం డభిమత[3]సంబంధుం డయినవాఁడు
గుణవంతులగుచున్న కొడుకులు గలవాఁడు పాంచాలుఁడేల యప్పాండుసుతుల
వినయసంపన్నుల విడుచువాఁడగు మఱి పాండునందను లేకపత్ని[4]యంద
కరమనురక్తులు గావునఁ దమలోన నేల భేదిల్లుదు రెన్నఁ[5]డయ్యు

ఆ. నొక్కసతికిఁ బతులు పెక్కం[6]డ్రు రగుటిది, సతులకొక్క[7]గాన యతివక్త్ర
సుందరాంగి వారియందేల య[8]పరక్త, యగు మనో[9]ముదంబుఁ[10]దగులుఁగాక.

26 వ. మఱి భీమసేనుండు దొల్లి మీచేసిన యుపాంశు[1]వధల నేమియయ్యె నింకనునట్ల
కావున నీయుపాయప్రయోగంబులన్నియు నుడిగి యిప్పుడ పాండవుల
యందు విక్రమంబు ప్రయోగించుట కార్యం[2]బు.

24 1. యభిమతంబును – పెక్కు ప్రతులు. 2. న – శ.ష. మున్నగు పెక్కు ప్రతులలో లేదు. అప్పుడు అపగతదోషంబును దీర్ఘసూత్రంబును అని పాఠమేర్పడును మూలమిట్లున్నది. తస్య ప్రయోగమాతిష్ఠ పురా కాలోఽతివర్తతే। యావత్ప్రకృత విశ్వాసా ద్రుపదే పార్థివర్షభే। తావదేవహి శక్యాస్తే న శక్యాస్తు తతః పరం। పి.పి.ఎస్. ప్రతిపుట. 1255.

25 1. ఆర్యవర్తనుఁడు — గి.చ.ద.ఖాసం.ల.వీ శ.ష. మూలము — ఆర్యవృత్తశ్చ పాంచాలిః పి పి.ఎస్. ప్రతి పుట 1256. 2. రాజాన్వయ సమ్మతుఁడు – గి.చ.వ ఖాసం.వీ.శ.ష ; రాజాన్వయ వర్ధిష్ణుఁడు – ల.ప ; రాజాధర్మవర్జితుఁడు – స ; రాజాధమవర్జితుం – వా. కొన్ని ప్రతులు. 3. సద్బంధుఁడైనవాడు – ఉ 4. యందు – కొన్ని ప్రతులు. 5. డైన — పెక్కు ప్రతులు. 6. డ్రులగుట — గి[1].శ.ష. ఖా.కూ ; పెక్కండురగుటిది — సం. 7 గానఁతివ — గి[1].గు.చ.ద.వి.శ.ష.సూ. 8. విరక్త — కొన్ని ప్రతులు 9. రథంబుదగులు — చ.శ.ష. 10. నందుగాక — ఋ.వ; ఇచ్చట ప్రాసయతి తప్పినది

26 1 ప్రయోగంబుల — ఒ.ఖ.గ.గి[1].చ.జ ద.ఖాసం.య వి.శ.ష. 2 బుమరియు—న.

27 చ. ఘన మగువిక్రమంబునన కాదె జగత్త్రితయంబుఁ బాకశా
సనుఁడు జయించె భూతలము సర్వము [1]మున్ భరతుండు విక్రమం
బునన జయించె విక్రమ[2]ము భూరియశఃప్రియులైన రాజనం
దనులకు సర్వసాధనము ధర్మువు శత్రునిబర్హణం[3]బులన్.

28 వ. [1]కావునఁ జతురంగబలసాధన [2]సన్నద్ధులమయి యుద్ధంబునం బాంచాలు [3]భంజించి పాండవుల నొండు[4]గడనుండనీక తోడ్కొని[5]తెత్తమనినఁ గర్ణు పలుకు లాకర్ణించి ధృతరాష్ట్రుం డిది య[6]కార్యంబగు నయిన[7]ను మతిమంతులతో విచారించి చేయుదమని భీష్మద్రోణవిదుర[8]శల్యకృపాశ్వత్థామ సోమదత్తాదులం బిలువం బంచి యంతయు నెఱింగించిన భీష్ముండు దుర్యోధనుం జూచి యిట్లనియె.

29 మత్తకోకిలము. ధీరు[1]లౌధృతరాష్ట్రపాండు లతిప్రశస్తగుణుల్ ప్రసి
ద్ధోరుకీర్తులు నాకు [2]నిద్దఱు నొక్కరూప తలంపఁగా
వీరు వారను నట్టిబుద్ధి [3]విభేద మెన్నఁడు లేదు గాం
ధారి పుత్త్రశతంబునందుఁ బృథాతనూజుల [4]యందునన్.

27 1. నున్ — ట.ద.శ.ష ; నాభరతుండు — క.ట.గ న.ప.బ. 2. విభూతి — ప.ఖ.న. 3. బిలన్ — కొన్ని ప్రతులు.

28 1. కావున విగతస్నేహులమయి చతురంగ — గ.చ.ద.వీ.శ.ష. 2. సమ్మద్ధుల మయి — ట. 3 భేదించి, వధియించి, బంధించి — అని పాఠములు ; పాంచాలుర అనికూడ గలదు 4. కడ — శ.ష. కొన్ని ప్రతులు. 5. తెమ్మని, వత్తమని — అని పాఠములు. తెత్తమనినకర్ణు పలుకులు — సమాసము కనుక సరళాదేశముకాదని భా.కూ. 6. కార్యంబయి(బై)నను — గ$_1$.శ.ష. పెక్కు ప్రతులు. 7. ను మంత్రులతో — కొన్ని ప్రతులు 8. మూలమున ఈ సందర్భమున శల్యుఁడు మున్నగు వారి ప్రశంస లేదు. భూయ ఏవచభీష్మశ్చ ద్రోణోవిదురఏవచ। యువాంచకురుతం బుద్ధింశవేద్యావత్సుభోదయః పి.పి.ఎస్. ప్రతి. పుట. 1258.

29 1. లీ — పెక్కు ప్రతులు. 2. నిం(నం)దరు — ఆ.ప. 3. విభేదమెన్నడు — గ$_1$.వీ. శ.ష.తి.వీర.వృ అక.భాసం. కొన్ని వ్రాఁతప్రతులు ; వివేకమెన్నడు — వా.శ. కొన్ని ప్రతులు. 4. యందునన్ — బు అక.వృ; యందు నువ్ — య.స.తి భాసం.భా.కూ. కొన్ని ప్రతులు ; యందుమున్ — వా. కొన్ని ప్రతులు.

-: భీష్మద్రోణులు దుర్యోధనునకు బుద్ధిసెప్పుట :-

సం. 1—195—1

30 వ. అప్పాండవులతోడి విగ్రహంబు సేత కెన్నండును నొడంబడ[1]నేరఁ బిత్రు
పైతామహం బయిన రాజ్యంబునకు [2]నీయట్లవారు నర్హులు గావున వారికి
నర్ధరాజ్యం బిచ్చిన నీకును నీబాంధవులకును [3]లోకంబులకును బ్రియంబగు నట్లు
గాని నాఁ డపకీర్తియగుఁ గీర్తి [4]నిలుపుటయ కాదె [5]రాజులకు జన్మఫలంబు

31 ఆ. కీర్తి లేనివానికిని జీవనంబు నిరర్థకంబ చూవెయవనిమీఁద
నిత్యమయిన ధనము నిర్మలకీర్తియ, యట్టికీర్తి వడ[1]యు టుశ్రమంబె.

32 క. ఇలఁగీర్తి యెంతకాలము, గలిగి ప్రవర్తి[1]ల్లె [2]నంతకాలంబును ని
త్యుల కారె కీర్తిగల పుణ్యులు కీర్తివిహీనుఁ డెందునుం బూజ్యుండే.

33 వ. కీర్తియు నపకీర్తియు జనులకు స్వర్గనరక [1]నిమిత్తంబులు గావున నపకీర్తి
పరిహరించి [2]కీర్తిం బ్రతిష్ఠించి పైతృకంబగు రాజ్యంబు పాండవులకిచ్చి వారి
తోడ బద్ధ[3]ప్రణయుండవయి కీర్తి నిలుపుమనిన భీష్ముపలుకులకు సంతసిల్లి
ద్రోణుండు దుర్యోధనున కిట్లనియె.

30 1. నేర — పెక్కు ప్రతులలో లేదు 2 మీ — వీ.శ.ష. కొన్ని ప్రతులు. 3. లోకంబులకు — శ.ష. మున్నగు కొన్ని ప్రతులలో లేదు 4 రక్షించుటయ — పెక్కు ప్రతులు. 5. రాజులకు - పెక్కు ప్రతులు ; జనులకు - వా. కొన్ని ప్రతులు.

31 1. యుడశ్రమంబు — కొన్ని ప్రతులు : యుఁడశ్రమమున — ల

32 1. ల్లు — పెక్కు ప్రతులు. 2 నంతకాలము కృతపుణ్యులు కారె కీర్తనీయులు నిల గీర్తిహీనుఁ డెందు నెన్నంబడునే — మ.

33 1. హేతువులు — ఆ. 2. కీర్తిం బ్రతిష్ఠించి — చ ద.శ.ష. 3. సఖ్యుండవై — కొన్ని ప్రతులు.

34 చ. బహుగుణ [1]ము త్తమో త్తమము పథ్యము [2]ధర్మ్యము సాధుసమ్మతం
బహితబల[3]ప్రమాథి విపులార్థయుతం [4]బగుటఁ భవత్పితా
మహువచనంబుఁ జేకొనుము మానుగ వారలతోడ [5]నీవు వి
గ్రహ మొనరింప నేమిటికిఁ [6]గౌరవ సౌబల కర్ణ శిక్షులఁ.

35 మ, విలసద్ధర్మ [1]విశుద్ధ[2]వృత్తులు [3]వయోవృద్ధుల్ [4]కుశాగ్రీయ బు
ద్ధులు మధ్యస్థులు కార్యనిర్ణయసమర్థుల్ మానమాత్సర్య దూ
రు[5]లు నాఁజాలిన వారివల్కులకు వైరుద్ధ్యంబు గావించు న
జ్ఞులు భూనాథున కాప్తులున్ సఖులునై [6]శోషింతు రత్యంతముఁ.

36 చ. తనరుచు [1]దైవ[2]యుక్తి మెయి ధర్మువు సత్యముఁ దప్పకున్న య
[3]య్యనఘులపై తృకం బయిన యంశము మిన్నక వజ్రపాణికై
ననుగొనఁ బోలునయ్య కురునందన పాండుతనూజు లున్న వా
రని విని వారికిందగు ప్రియం బొనరింపక [4]యున్కి [5]ధర్మువే.

37 వ. వారితోఁ [1]విగ్రహించుట కార్యంబుగాదు కావునఁ బాండవద్రుపదధృష్ట
ద్యుమ్నకుంతీద్రౌపదులకుఁ బ్రియపూర్వకంబున నుచితభూషణాంబరావళులు
వేలువేలు [2]యిచ్చి[3]పుచ్చి పాండవుల నిందులకుఁ దోడ్కొని [4]వచ్చువారుగా

34 1. వస్తుభూషణము — స. పెక్కు ప్రతులు ; బహుగుణదూర దూషణము — క. 2. ధర్మ్యము — $గ_1$ చ.ద శ ష ; తథ్యము — వా. కొన్ని ప్రతులు. 3. ప్రభేది — $గ_1$.చ.ద.పీ.శ.ష. 4. బరయన్ — ఋ.బ. 5. నిష్ఠ — కొన్ని ప్రతులు. 6. కౌరవ — సంబోధనమని భా.కూ.

35 1. పరుల్ ప్రసిద్ధులు — ల 2. వృద్ధులు — ర. 3. యశోవృద్ధుల్ — $గ_1$ చ.ద. శ ష. 4. సుశాస్త్రీయ — అ.ఋ. 5 లనంజాలిన — గ. 6. క్షోభింతు, శోభింతు — అని పాఠములు

36 1. ధర్మయుక్తి — అ ఐ.క.ఖ మ. 2. శక్తి — ఋ ఓ.జ.డ ర. 3. త్యనఘుల — కొన్ని ప్రతులు. 4. యున్న — ఊ డ ర.వ. 5. యుక్తమే — పెక్కు ప్రతులు ; బాడియే — అ.ఖ.

37 1. విగ్రహము, విగ్రహించుట — కొన్ని ప్రతులు 2 నిచ్చి పాండవుల — $గ_1$.శ.ష. కొన్ని ప్రతులు. 3 పుచ్చి—పెక్కు ప్రతులలో లేదు. 4. తెచ్చు—బ.ర; వచ్చువారిఁగా—

దుశ్శాసనవికర్ణప్రభృతుల [5]సమకట్టి పంపుమనిన ద్రోణుపలుకు [6]లవకర్ణించి కర్ణుండిట్లనియె.

38 తే. ముదుస[1]ళులు దమకిమ్ముగాఁ జదివికొం్రదు, గాక పతులకు హితమగు కర్జమేల [2]యొలసి చెప్పదు రహితులఁ గలపికొనుట, ధర్మువని [3]రిది నయవిరుద్ధంబు గాదె.

39 వ. మంత్రులు దమ[1]తమ బుద్ధిదోషంబుల [2]నెట్లునుం బలుకుదురు [3]వారల [4]సాధుత్వంబును [5]నసాధుత్వంబును నెఱుంగవలయు నెట్లనినఁ దొల్లి[6]నితంతువను మగధరాజు వికలేంద్రియవర్గుండయి శ్వాసమాత్రంబతక్కి రాజ్య[7]తంత్రంబు నందసమర్థుండై యున్న నాతనిమంత్రి యేకప్రధానుండయి రాజ్యతంత్రం బెల్లఁ దనవశంబయగుటం జేసి వాని నవమానించి తదీయరాజ్య విభవం బెల్లఁ జేకొనియె వాఁడును విక్రమహీనుండయి రాజ్యంబు గోల్పడియెం గావున మంత్రులు హితులపోలెనుండి యహితం బాచరిం[8]తురు మీయిద్దఱపలుకులు మాకుంజూడ నహితంబు లనిన నలిగి వానికి [9]ద్రోణుం డిట్లనియె.

40 క. ఉడుగక [1]యేమహితముఁ [2]బలి, కెడువారమునీవు [3]హితవుక్రియగొనఁగాఁ బల్కెడు వాఁడవు మాకంటెను, గడుహితుఁడవు నీవకావె కౌరవ్యులకున్.

ఐ.గి₁ వ భాసం వి.వ ష. 5. సమర్పింపుము — కొన్ని ప్రతులు ; ప్రముఖులం బనుపుము, సంపుము — అని పాఠసులు ; నమర్పుము—వ. 6. లాకర్ణించి — కొన్ని ప్రతులు

38 1. ళుల్ — ఓ.క వి.ల. 2. చెప్పదురు శత్రుకన్నుల గప్పుకొనుట — క. 3. వినయవిరుద్ధంబు — అ.ఋ.ఎ.క.జ డ

39 1. తను — పెక్కు ప్రతులలో లేదు 2 నెట్లునుంబలుక నేర్తురు - మ ; యెద్దియేని యుంబలుక నేర్తురు - య. 3 హితులపోలెనుండియు యహితం బాచరించు వారల — పెక్కు ప్రతులు 4. సామర్థ్యంబును — కొన్ని ప్రతులు. 5 న సాధుత్వంబును — పెక్కు ప్రతులలో లేదు, 6. వితంతుండను, విదితుండు, అవధ్యుండు, నీతుండు, నిరవధ్యుండు, చిదానందుండు, పితానందుండు, వినందుండు (స) అని యిది యనేక విధములుగాఁ గానవచ్చుచున్నది. భండార్కరు ప్రతియందు—శ్రూయతే హి పురాకశ్చి దంబువీచ ఇతిస్మృతః పుట 781 అని యంబువీచుఁడు చెప్పఁబడినాఁడు. శ్రూయతే హి పురాకశ్చిద్వినిందఇతివిశ్రుతః అని పి పి.ఎస్. ప్రతి పుట 1263. 7. భారంబునందు — కొన్ని ప్రతులు. 8. తురుగావున మీ యిద్దర — కొన్ని ప్రతులు. 9. ద్రోణభీష్ము లిట్లనిరి — ఎ.ట ఖ.జ.బ.వి.

40 1. నేమ — అ.క.ట 2. చెప్పెదు — ఓ. 3. హితము — పెక్కు ప్రతులు.

41 క. నీ[1]కలఁపుల నిక్కురుకుల, మాకు[2]లతం బొందుటేమి యాశ్చర్యము సౌ
మ్యాకృతులు గానివారల, వాకులు శితులు నుపద్రవంబు[3]ల కావే.

42 వ. అనుచున్న సమయంబున నయ్యిద్దఱవారించి విదురుండు ధృతరాష్ట్రున
కిట్లనియె.

43 సీ. ధర్మార్థ[1]విత్తముల్ తథ్యవాదులు వయోవృద్ధులు మధ్య[2]స్థవిమలమతులు
ద్రోణగాంగేయులు దురితవిదూరులు నిన్నెద్దిగఁబి[3]రి నెమ్మితోడ
దానిన చేయుట ధర్మువు వారలకంటె [4]హితుల్ నీకుఁగలరె యొరులు
దుర్యోధనుండును దుశ్శాసనుండును గర్ణుండు శకునియుఁ గరము బాలు

ఆ. రెఱుఁగరిదియు ధర్మువిది యధర్మంబని, యట్టివారిపలుకు లాచరించి
వినక పాండుసుతుల వేగరావించి వారలకుఁ బ్రీతినర్ధరాజ్యమిమ్ము.

44 మ. తమకుం దార యజేయు లెవ్వరికి దోర్దర్పంబునన్ దానిపై
శమితారాతిబలుండు వారలకుఁ బాంచాలప్రభుం డిప్డు సు
ట్టము [1]దానయ్యెఁ దదాత్మజుండయిన ధృష్టద్యుమ్నుడున్ వారితో
సమ[2]వీర్యుం డొడఁగూడె [3]నిష్టసఖుఁడై సంబంధబంధంబునన్.

45 మ. బలదేవాచ్యుతసాత్యకుల్ దమకు నొప్పన్ మిత్రు[1]లుం గూర్చు మం
త్రులుఁగా దైవము మానుషంబుఁగల నిత్యుల్ నీకు దుర్యోధనా
దులకంటెం గడుభక్తు లెంతయు [2]వినీతుల్ [3]వీరు లప్పాండుపు
త్రులు నీపుత్రులు కారె వారిఁదగునే దూరస్థులం జేయఁగన్.

41 1. కతమున — న ; కలఁపుల వినికురుకుల — ల 2 లతంబొందుట — పెక్కు ప్రతులు ; ల్యముబొందుట — శా.కూ.వా.శ. 3. లుకావే — పెక్కు ప్రతులు.

43 1. వేత్తలు — ఆ.ఉ ; వృద్ధులు, వృత్తులు — అనియు పాఠములు. 2. స్థులిద్ధమతులు — ఆ. 3. న నెమ్మితోడ — అపం కొన్ని ప్రతులు. 4. మ నీకొరుల్ గలరెహితులు — పెక్కు ప్రతులు ; కంటె నీకతిహితుల్ గలరె యొరులు — వ.

44 1. గానయ్యె — సం. 2. వీరుండొడగూడె — కొన్ని ప్రతులు. 3. నిష్టుఁడయి దాసంబంధబంధంబునన్ — గ్ర$_1$.చ ద.శ.ష.

45 1. లంగూర్చు — ర. కొన్ని ప్రతులు. 2 మహాదోర్వీర్యుల — క. 3. ధీరుల ప్పాండు — గ్ర$_1$.చ.పీ.శ.ష.

46 ఉ. ఆహవభూమిలోనఁ బరమార్థము పార్థుఁడు వైరివాహినీ
వ్యూహము [1]వ్రచ్చుచోట మఘవుండును వానికి మార్కొనంగ ను
త్సాహము సేయఁడన్న నఘుసారుల ధీరుల సాహసుల్ నిరు
త్సాహులు [2]ద్రోహులై యెదిరి[3]చత్తురొ [4]మందురొ మానవేశ్వరా.

47 ఉ. ఆయతబాహుఁడాతనికి నగ్రజుఁ డగ్రణి [1]పోరులందు నా
గాయుతసత్త్వుఁ [2]డుద్ధతయుగాంతకృతాంతనిభుండు భీముఁడ
వ్వాయుజసవ్యసాచుల నవార్యబలోన్నతిఁ బోలుచున్న మా
ద్రేయు లజేయు లెవ్వరికి దేవసముల్ సమరాంతరంబునన్.

48 క. తమ్ముల[1]యట్టుల తనకు వ,శమ్మయి ధర్మువును ధృతియు సత్యముఁగారు
ణ్యమ్మును నొప్పఁగఁ జేర్చె ని, జమ్ముగ యమధర్మజున కసాధ్యము గలదే.

49 వ. వారల బలపరాక్రమంబు లెల్లవారికి దృష్టపూర్వంబుల యట్టివారితోడ విగ్ర
హంబుసేయు దుర్బుద్ధులుం గలరె నీపుణ్యమ్మున నమ్మహాత్ములు జననీసహి
తంబు లక్కయింట బ్రతికిరి నీయందుఁ బురోచన[1]దిగ్ధంబయిన దుర్యశఃపం
కంబుఁ బాండవానుగ్రహజలంబులం జేసి కడిగికొనుము దుర్యోధన[2]నాపరాధంబున
నఖిలమహీప్రజకు [3]నపాయం బగునని తొల్లియు నీకుం జెప్పితి నట్లు[4]గాకుండ
రక్షింపుమనిన విని ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియె.

50 క. నీవును భీష్ముఁడు ద్రోణుఁడు భూ[1]వినుత విశుద్ధధర్మబుద్ధులరగుటన్
మీవచ[2]నమున కపజ్ఞత, గావింపఁగ [illegible] కార్యగతి మూఢుఁడనే.

46 1. వేల్చుచోట — ర. 2. వైనవారెదిరి — ఉ 3. చావకమందురె — న.స.
4. వొత్తురొ — ఉ గి.చ.ద పీ.శ.ష ; నిల్తురొ — ఖ.

47 1. పోరులందు — పెక్కు ప్రతులు. 2. డుద్యత — పెక్కు ప్రతులు ; డుద్భట — ర.

48 1. యట్లన — కొన్ని ప్రతులు ; యటుపలె — వ.

49 1. కృతంబయిన — చ.ద.పీ.శ.ష. 2. నపకారంబున — కొన్ని ప్రతులు ;
నకృతాపరాధంబున — చ.ద.పీ.శ.ష. 3. నపకారంబగు — కొన్ని ప్రతులు.
4. గాకుండ సకలజనంబులను కులంబును — అ.ఉ.

50 1. విదిత — క.వ. 2. నంబులపార్థత — పెక్కు ప్రతులు ; నమునకనర్థము —
గి.చ.ద.ము.వ పీ.శ.ష ; నశపార్థత (ము) — స.

–: పాండవులను దోడ్తేర ధృతరాష్ట్రుండు విదురునిఁ బంచుట :–

సం. 1–198–3

51 వ. [1]మీపంచిన విధంబున నప్పాండవుల కర్ధరాజ్యం [2]బిచ్చెదనని భీష్మవిదుర ద్రోణాదులయిన బాంధవప్రధానులయు దుర్యోధనాదు లయినపుత్త్రులయు సమక్షంబున నిశ్చయించి యప్పుడ పాండవులం [3]దోడ్తేర విదురుం బంచిన నాతండును ధృతరాష్ట్రశాసనంబున ద్రుపదుపురంబునకుం జని పుత్త్రభ్రాతృపరివృతుండై యున్న ద్రుపదుని వాసుదేవసహితులై యున్న పాండవులనుం గాంచి ధృతరాష్ట్రుండు పుత్తెంచిన వివిధరత్నభూషణాదుల [4]వేలువేల యిచ్చి తానును వారిచేతఁ బ్రతిపూజితుండై కేశవపాండవసమక్షంబున విదురుండు ద్రుపదున కిట్లనియె.

52 మ. అభిజాతుండవు ధర్మశీలుఁడవు నీయం దైన సంబంధ మిం
దభిరమ్యం బనురూప [1]మిష్టమని సౌహార్దంబునం జాహ్నవీ
ప్రభవుండున్ ధృతరాష్ట్రుఁడుం గృపుఁడుఁ గుంభప్రోద్భవుండున్ యశో
విభవాలంకృతసంతసంబు వడి [2]రుర్వీవంద్యులిష్టంబునన్.

53 ఉ. తల్లియుఁ [1]బుత్త్రులేవురు ను[2]దాత్తమతుల్ దమయొద్ద వాసినం
దల్లడమంది యందఱును దద్దయు దుఃఖితచిత్తులైరి నీ
యల్లురఁ బాండుపుత్త్రులఁ బ్రియంబునఁ జూడఁగఁ గోరుచున్న వా
రెల్లజనంబులుం గురుకులేశ్వరుఁ డాదిగ బంధువర్గముల్.

54 క. [1]గురుగుణయుతులగు కొడుకులఁ, గురుకులము వెలుంగ[2]నయిన కోడలిఁ గృష్ణం
బరమపతివ్రత గొంతిని, గరుణను రాఁబనిచెరాజు గజపురమునకున్.

---

51 1. మీ వచనంబున – బ. 2. బిచ్చితినని – గ.ట.డ. 3. దోడ్కొనితేర – పెక్కు ప్రతులు. 4. వేలువేలనిచ్చి – $గ_1$.శ.ష. కొన్ని ప్రతులు.

52 1. మాప్తమని – అ. 2. రుర్విన్వైశ్యులిష్టంబునన్ – అపం.

53 1 బుత్త్రులేవురు – పెక్కు ప్రతులు; గన్నయేవురు – వా. కొన్ని ప్రతులు. 2. దారమతుల్ – పెక్కు ప్రతులు; దాత్తయశుల్ – ఖ.వ.

54 1. ఉరుగుణ – క.వ. 2. జేయు – జ.భాపం ల.స.

55 వ. నీచేత ననుజ్ఞాతులై కాని వీరలు రానేరరు గావున వీరలం బుత్తెంచునది యనిన విదురునకు ద్రుపదుండిట్లనియె.

56 చ రవినిభతేజుఁడైన ధృతరాష్ట్రుఁడు పంపఁగ నీవు కార్యగౌ
రవమున వచ్చినప్పుడ తిరంబుగ వీరికి నిష్టసిద్ధి దా
[1]నవు టది యేమి సందియమె యంబుజనాభుఁడు నీవుఁ బాండవ
ప్రవరుల కెల్లప్రొద్దును శుభంబ తలంతురు [2]కాదె నెమ్మితోన్.

57 క. నీవును [1]ద్రోణుండును వసు, దేవతనూజుండు భీష్మధృతరాష్ట్రులు స
ద్భావమున నెద్దిసేయం,గా వగచితి రది హితంబ కా కొం డగునే.

58 వ. అనిన వాసుదేవుం డిట్లనియె.

59 క. ఎవ్వరును నేమిసేయుదు, రివ్విదురుఁడు పాండవులకు హిత మొన[1]రింపన్
[2]నెవ్వగనొండు దలంపకుఁ, డివ్వీరుల కగు నభీష్ట [3]మిది మొదలుంగాన్.

60 వ. అనిన నందఱకు ధర్మనందనుం డిట్లనియె.

61 క [1]కురుముఖ్యులు ధృతరాష్ట్రవి,దురభీష్ములు గురులు మాకుద్రుపదపతిభుఁడున్
గురుఁడు మురాంతకుఁడు జగ,ద్గురుఁ డిందఱమతముననునగున్ శుభయుక్తుల్.

—: పాండవులు హస్తిపురంబునకు వచ్చుట :—

సం. 1-199-10

62 వ. అని యుధిష్ఠిరుండు [1]వారియనుమతంబు [2]వడసి తమ్ములు దానును హస్తిపురంబునకుఁ బోవ[3]నిశ్చయించి ద్రుపదు వీడ్కొని ప్రయాణోన్ముఖుం డయ్యె

56 1. నవుడిది — ఒ.ఔ.స ; నవుటిది — కొన్ని ప్రతులు. 2. కారె — చ.శ.ష.

57 1. ధర్మజుడును వసు — పెక్కు ప్రతులు ; కలశజుఁడును — ఒ.ఖ.ల.వీ.

59 1. రించుఁగా — కొన్ని ప్రతులు. 2. నెవ్వగలొండు — ల. 3. మిదియు మొదలు గాన్ — భాసం. పెక్కు ప్రతులు.

61 1. కురుముఖ్యులు — కొన్ని ప్రతులు ; గురుముఖ్యులు — వా. కొన్ని ప్రతులు

62 1. వారి యనుమతంబు — పెక్కు ప్రతులు ; వారియనుమతంబు — వా. కొన్ని ప్రతులు. 2. నదమ్ములుం — పెక్కు ప్రతులు. 3. సమకట్టి — ఒ.క.ఔ.

నిట్లు విదురుండు పాండవులఁ బాంచాలిని గుంతీదేవినిం దోడ్కొని వాసుదేవ ధృష్టద్యుమ్ను లపరిమిత సేనాసమన్వితులై తోడరాఁగా వచ్చునంత వారల రాకవిని ధృతరాష్ట్రుండు వికర్ణచిత్రసేనద్రోణకృపాచార్యుల నెదురు పుత్తెంచినం దత్సైన్య సమేతులయి మహోత్సవంబుతోఁ బాండవులు గజపుర ప్రవేశంబు సేయునప్పుడు వారలంజూచి.

63 సీ. పురజను[1]లెల్లను గర[2]మనురక్తులై ధర్మస్వరూపుఁడీ ధర్మతనయుఁ
డనుజులుఁదాను జనుదెంచెఁ బాండుభూజనపతి జీవించి మనలఁ గావఁ
బ్రీతితోఁ దానిప్పు [3]డేతెంచె మేలయ్యె నిమ్మహాత్ములకుఁ దైవమ్ముఁ బురుష
కారంబుఁ గలుగంగ ధారుణీరాజ్యంబు వాయునే యాపదల్ వాయుఁ గాక

ఆ. దానహోమజపవిధానముల్ మనకివి, గలవయేని ధరణివలయురాజ్య
మిందయుండి ధర్మనందనుఁ డొనరించు చుండుఁ గావుతమ యఖండితముగ.

64 వ. అని పౌరులెల్ల దీవించుచుండఁ గౌరవకుల [1]నందనులయిన పాండునందనులు వచ్చి భీష్మధృతరాష్ట్రాదికురువృద్ధులకు మ్రొక్కి సకలజనాను[2]రాగం బొనరించుచు దుర్యోధనాదులతోఁ గలసి యెప్పటియట్ల రాజ్య[3]విద్యావినోదంబుల [4]నేనుసంవత్సరంబు లుండునంత నొక్కనాఁడు ధృతరాష్ట్రుండు భీష్మ విదురద్రోణదుర్యోధనాదుల సమక్షంబునఁ బాండవుల కిట్లనియె.

65 ఆ. సర్వలోక [1]కర్మసాక్షి యీ కృష్ణుండు, సాక్షిగాఁగ మీకు సకలవృద్ధ
రాజులొద్ద నర్ధరాజ్యమిచ్చితిఁ బాండు, రాజవిభవమెల్ల రమణఁ గొనుఁడు.

63 1 లెంతయు — ఊ. 2. మమరాగులై. అనురాగము కలవారై — భా.కూ. 3. డేతెంచెముదమున — కొన్ని ప్రతులు; డేతెంచెమంటిమి యిమ్మహాత్ముల — ఎ.ట.ర; డేతెంచెకంటిమియిమ్మ — ఖ; డేతెంచువిధమున — ఋ.

64 1. వర్ధనులైన – ఋ. 2. రంజనం బొనరించి — ఆ.ఉ. 3 విద్యా — కొన్ని ప్రతులలో లేదు. 4 నొక్కసంవత్సరంబు – అ ఉ; పాండవులు హస్తినాపురమున నైదు సంవత్సరములుగాని యొక్క సంవత్సరము గాని యుండి రనుటకు మూలము నందాధారము కన్పించదు. మూలమిట్లున్నది విశ్రాంతాస్తే మహాత్మానః కంచిత్కాలం మహాబలాః। ఉషూతా ధృతరాష్ట్రేణ రాజ్ఞా శాంతనవేన చ. చిత్రశాలా ప్రతి. పుట 330. కించిత్కాలమ్. అని పాఠభేదము కలదు.

65 1. ధర్మ — ఋ.ఓ.

66 వ. అని ధర్మరాజు నభిషిక్తుం జేసి.

67 క. నెమ్మిఁ జని ఖాండవప్రస్థమ్ము నివాసమ్ముఁ జేసి తద్దయు ననురా
గమ్మెసఁగ నుండుఁ డందుఁ డి, రమ్ముగ నని పనిచెఁ బాండురాజాత్మజులన్.

68 వ. పాండవులును ధృతరాష్ట్రశాసనంబునను భీష్మాదులయనుమతంబునను
తులయి ఖాండవప్రస్థమ్మున[1]కుం జనిరంత.

—: విశ్వకర్మ యింద్రప్రస్థపట్టణమును నిర్మించుట :—

సం. 1-199-28

69 క. హరి యింద్రుఁ దలఁచె నింద్రుఁడు, కరమను[1]రాగమున విశ్వకర్మను [2]బనిచెన్
సురపురమున కెన యగు పుర, మరుదుగ [3]నిర్మింపు ముర్వి నని [4]కడుఁ బ్రీతిన్.

70 సీ. ద్వైపాయనుండును ధౌమ్యుండు నాదిగా భూసురుల్ సూత్రవిన్యాస[1]మమరఁ
జేసి శాంతికవిధుల్ [2]సేయంగ సుప్రశస్తంబైన [3]రమ్యదేశంబునందు
వాసవాదిష్టుఁడై [4]వసుధకు నేతెంచి పేర్మితో నవ్విశ్వకర్మపురము
నిర్మించె నదియును నిరుపమలీలలఁ దనరి యింద్రప్రస్థ మనఁగ నింద్రు

ఆ. పురముతోఁ గుబేరుపురముతో [5]వరుణేంద్రు, పురవరంబుతోడ నురగరాజ
పురవిభూతితోడ నురువిలాసంబుల, సరియనంగ నొప్పు ధరణిమీఁద.

71 ఉ. ఇమ్ము[1]గ విశ్వకర్మ రచియించిన కాంచనహర్మ్యతుంగశృం
గమ్ముల రశ్మిరేఖలు ప్రకాశములై కడుఁ బర్వ తత్సమీ
పమ్మునఁ జాలుచున్న ఘనపంక్తులయం దచిరద్యుతిప్రతా
నమ్ములఁ [2]గ్రేణిసేయుచు ననారతముం విలసిల్లుఁ [3]దత్పురిన్.

68 1 చరిగిరంత, చరుగునంత — అని పాఠములు

69 1. రక్తుఁడయి — పెక్కు ప్రతులు. 2. దలచెన్, వనిచెన్ — అని పాఠములు.
3. రచియింపుముర్వి — పెక్కు ప్రతులు. 4. రమ్యముగాన్ — గ.

70 1. మొప్ప — ఏ.ఐ.క 2. వేయించి — ఆ. 3. శుభముహూర్తంబునందు — స.
4. వసుమతికేతెంచి — ఏ.గ.న. 5. వరుణునిపుర — కొన్ని ప్రతులు.

71 1. ల—ఆ.ఏ.ఐ.వ. 2. గ్రేడిసేయుచు—చ.ద.వి.శ.ష. 3. నప్పురిన్—కొన్ని ప్రతులు.

72 చ. అలఘుతరంబులై తుహిన[1]హారిసుధారుచి నిందురోచిరా
కులశశికాంతవేదిపృథు[2]కుంజగళజ్జల నిర్ఝరంబులన్
విలసితజాహ్నవీవిమలవీచివిలోల[3]లసత్పతాకలం
బొలు[4]పగుఁ దత్పురీభవనముల్ హిమశైలముఁబోలి యున్నతిన్.

73 చ. వననిధిలోని రత్నములు వాసుకిమూర్ధజరత్నసంఘముల్
గొనఁగ [1]నవశ్యమున్ జనులకున్ సమకూరదు గాననెప్పుడుం
గొనుఁడు పరా[2]ర్ఘ్య [3]రత్నములు గోరినవానిన [4]యిత్తు మన్తెఱం
గునఁ బచరింతు రంగడులఁ గోమటు లప్పురి నిద్ధరత్నముల్.

74 సీ. [1]వలరాజు సచివుల వడువున బెడఁగగు కర్కశస్తనములఁ గరము వాఁడి
చూడ్కుల [2]నతిరాగసురుచిరాధరముల మద[3]విలాసాలసమందగతుల
[4]వక్రాలకంబుల వలుఁదపిఱుందుల [5]దర్పగద్గదభాషితములఁ జేసి
జనుల చిత్తములకు [6]సంతోష మొనరించు కామినీజనములు గలిగి సకల

తే. కామభోగములకు [7]సదేకాంతగృహముఁ, బోలి పొలిచియు ధర్మార్థములకు నిదియ
యాస్పదంబు నా వర్గత్ర[8]యా విరుద్ధు,లైన జనుల కెంతయు నొప్పు నప్పురంబు.

75 క. శరనిధినినాద నిభమగు, పురఘోషముఁ [1]గీడుపఱిచి [2]పొలుపగుఁ గరమ
ప్పురి బ్రహ్మపురి మహీసుర,వర వేదాధ్యయన రవము వా[3]ర్యం బగుచున్.

72 1. హార — కొన్ని ప్రతులు 2 కుద్యగళత్ — భా.కూ. 3 బహుప్రతీకలన్ — ఉ 4. పుగదత్పురీ — కొన్ని ప్రతులు.

73 1. నశక్యమై — ఒ.జ.బ. 2 ర్ఘవస్తువుల్ — న 3 వస్తువులు — పెక్కు ప్రతులు. 4. యంచు నిత్తెఱంగున — ర, యిత్తుమ న్తెఱంగున — భాసం.వి; యిత్తుమ త్తెఱంగున — వా. కొన్ని ప్రతులు.

74 1 వలరాజు గజకుంభములఁబోలి, బెణగగు — ర. 2. ననురాగ — అ. 3. హంస విలసన — బ. 4 వక్త్రాలకంబులు — ఓ జ.ట. 5. నర్తనమృదుభాషణముల జేసి — ఉ. 6 సంతోష మొనరించు — కొన్ని ప్రతులు 7. నవైకాంత — ర 8 యావిరుద్ధులైన — పెక్కు ప్రతులు; యానుబంధులైన — భాసం; యానురుద్ధులైన — వా.

75 1. గీడుపఱిచి — ఆ.గి.ద.భాసం.వీ.శ.ష; గీడ్పరించి — వా. కొన్ని ప్రతులు. 2. పొలుపుగ గరమప్పురవరమున.........రవమవారిత మయ్యెన్ — గి.చ.ద.ర. వీ.శ.ష. 3. రితమగుచున్ — కొన్ని ప్రతులు.

76 చ. పరిఘజలంబులం [1]దమలపంకరుహోత్పల కైరవాదిసుం
దరకుసుమంబు[2]లుఁ ఘనపథంబున నుజ్జ్వలతారకానిరం
తరకుసుమంబు[3]లున్ వెలయఁ దత్పురవప్రము పాదపీఠికా
శిరముల నొప్పసర్పనలు సేసిన పువ్వుల యవ్విధంబునన్.

77 చ. తమము నడంచుచున్ వెలుఁగు తత్పురగోపురశాతకుంభకుం
భముల విచిత్రసన్మణిగభ స్తివితానములన్ విచిత్రవ
ర్ణములగు నాత్మవాహముల నమ్మక పల్మఱుఁజూచి యన్యవా
హములని సంశయప్రణిహితాత్ముఁడగున్ హరిదశ్వుఁ[1]డెప్పుడుఁ.

78 చ. సరళతమాల [1]తాల హరిచందన చంపక నారికేళకే
సర కదలీ లవంగ పనస క్రముకార్జునకేతకీ [2]లతా
గరు ఘనసార సాల సహకార [3]మహీరుహరాజరాజి సుం
దర నవ[4]నందనావళులఁ దత్పురబాహ్యము లొప్పుఁ జూడఁగన్.

79 మ. అని[1]లం బప్పురిఁ జారుచిత్తముల కత్యానంద [2]మొందంగ [3]సం
దిని [4]యన్నేటితరంగలం బెనఁగుచుఁ దివ్యద్రుమాకీర్ణనం
దనసందోహముఁ దూఱుచున్ వికచకేతక్యాదినానాలతాం
తనవామోదముఁ బొందుచున్ సుడియు నిత్యంబుం గరం బిష్టమై.

76 1 దరుల — ఖ.గ. 2. లన్ — పెక్కు ప్రతులు. 3 లన్ — పెక్కు ప్రతులు.

77 1. డెంతయుఁ, డప్పురిన్ — కొన్ని ప్రతులు.

78 1. సాల — ఏ ఖ. 2. ఘనాగరు — ఆ. 3. కదంబక — ట.ట ; ధరాజవిశేష
రాజి — ఆ.ఒ.న ; కురంటక కోవిదారసుందర — ల.న ; ముఖార్హమహీజరాజి —
చ ద.పీ.శ.ష.స ; ముఖార్హమహీరుహాభిసుందర — బ. 4. చందనా — ఈ.బ.

79 1. లుండప్పురి – వ. 2. మొప్పంగ — న. 3. నర్థినిమిన్నేటి — ఋ.గి గు.చ.
జ ద న.ల.పీ.శ.శర.ష. మూలమునందిట్లున్నది — నదీచ నందినీనామసాపురీ
ముపగూహతే. కావున నందిని యన్నేటి తరంగలం అనునదియే యుక్తముగానున్నది.
4. యన్నేటి — ఆసం.సం.సూ. మొదలగునవి.

80 వ. ఇట్టి యింద్రప్రస్థపురంబున నింద్రవిలాసంబుతో వ్యాసవాసుదేవానుమతుండై ధర్మతనయుండు ధౌమ్యపురస్సరమహీసురప్రవరవేదఘోషంబులు సకల జనాశీర్వాదనాదంబులు మృదుమధురమంగళసంగీతరవంబులు వివిధతూర్య ధ్వనులు నతిసమృద్ధంబులై [1]యెసంగ [2]వర్గచతుష్టయంబునుం బోని యనుజ వర్గంబుతో శుభముహూర్తంబునం బురప్రవేశంబు సేసి సర్వ[3]ప్రకృతిజనాను [4]రాగకరుండయి.

81 చ. అనుజులు నల్వురుం దనకు నత్యనురాగమునన్ విధేయులై
తనరుచు నుండ వేదవి[1]హితంబగు యజ్ఞమపోలె సర్వ[2]పా
వనశుభమూర్తియై భువనవంద్యుఁడు ధర్మపరుండు ధర్మనం
దనుఁడు ధరాధిరాజ్యము ముదంబునఁ జేయుచునుండెఁ [3]బెర్మితోన్.

82 సీ. అనఘు వేదాధ్యయనాసక్తు నారభ్యమాణమహాధ్వరు [1]మనుచరిత్రు
సర్వవర్ణాశ్రమ సంరక్షణ[2]క్షము సత్యసంధాను నజాతశత్రు
భరతవంశోత్తముఁ బ్రభుధర్మనందను రాజుఁగాఁ బడసి [3]సురాజయయ్యె
వసుధ [4]యధిష్ఠానవతి యయ్యె నతి లక్ష్మి[5]బంధు మంతం బయ్యెఁ బరమధర్మ

ఆ. మన్నరేంద్రునందు నాపూర్ణతరశర, చ్చంద్రవాతపంబునందుఁ బ్రీతి
[6]సమముగా సమస్తజనుల చిత్తంబులా,నందరస[7]భరంబు నొందఁదాల్చె.

80 1. చెలంగ — కొన్ని ప్రతులు. 2. చతుర్వర్గంబునుం బోనియనుజ — గ్రి$_1$.చ.పీ. శ ష; వర్గచతుష్టయంబునుంబోని యనుజచతుష్టయంబుతో — ఋ స. 3. ప్రజాను రంజకుండయి — వ. 4. రాగుండయి — పెక్కు ప్రతులు.

81 1. దితంబగు — కొన్ని ప్రతులు. 2. సాధనశుభ మూర్తియై భువనదక్షుఁడుధర్మ — శ.ష. కొన్ని ప్రతులు. 3. ప్రీతితోఁ — కొన్ని ప్రతులు.

82 1. మహితచరిత్రు — గ్రి$_1$.చ.ద.భాసం.పీ.శ.ష 2 క్రమము — స; శ్రమము — ఋ. 3. సురాజయయ్యెవసుధ — అ.అపం.ఐ.సం; సురాజ్ఞియయ్యె — భాసం.వా.శ. కొన్ని ప్రతులు. 4. యధిష్ఠాన్నవతియయ్యె — ల.స. 5. బంధురతరమయ్యె — ల; బంధురంబయ్యెను పరమధర్మ — చ ద.భాసం.పీ శ ష.శ. 6. సమముగా — ట.గ్రి$_1$.చ.డ.ద.బ.శ.ష. 7. సమృద్ధి — ఋ.ఐ.

83 క. ధరణిప్రజ ధర్మసుతుసు, స్థిరనిస్తుల ధర్మచరితఁ జేసి రుజాత
స్కరపర[1]రాష్ట్రవిబాధలఁ, బొరయక సంతతసమృద్ధిఁబొందె విభూతిన్.

84 క. తనరిరి తద్దేశం[1]బున, ననవరతము యజనయాజనాధ్యయనాధ్యా
పనదానములుఁ బ్రతిగ్రహ,మును ననుషట్కర్మములను భూసుర[2]వంశ్యుల్.

85 క. పంచి యజనాధ్యయనదా,నంబుల వర్తిల్లె బ్రాహ్మణప్రియ మయి ధ
ర్మ్యంబయి క్షత్రియవైశ్యకు, లం[1]బవిరత పుణ్యకర్మలాలస మగుచున్.

86 క. పరమద్విజ శుశ్రూషా, పరులయి శూద్రాదు లవనిఁ బరగిరి ధర్మ
స్థిరమతులయి ధర్మజుధ,ర్మరాజ్య మభివృద్ధిఁబొందె మహి[1]మాన్వితమై.

87 వ. అంత.

88 క. నారదుఁడు వచ్చుఁ దద్వచ,నారంభుల రగుఁడు మీర లని కఱపి మహో
దా[1]రుఁడు వారల వీడ్కొని, నారాయణుఁడరిగెఁ దక్షణమ తనపురికిన్.

89 వ. పాండవులును బరాక్రమప్రణయవశీకృతాఖిలరాజన్యులయి సుఖంబుండు
నంత నొక్కనాఁడు.

83 1. రాజులబాధ — క.గ$_1$.చ.ద.పి.శ.ష ; రాజభయంబుల — న.భాసం ; రాజ
విబాధల — అ.ఈ ఎ.ఒ ఓ ఔ.ఖ.ల.

84 1. బుల — ఉ.ఐ.ఒ.బ. 2 సుఖ్యుల్ — కొన్ని ప్రతులు.

85 1. బవితథ్యపుణ్య — చ.ద.శ ష ; బవిరళ — ఈ.ఉ.ఓ.జ.డ.

86 1. మాస్పదమై — ఏ.గ$_1$ చ.ద.భాసం,పి.శ.ష.

88 1 రుల — ఆ.ఊ.ఋ.ఐ.ఒ య.వ

—: నారదుఁడు పాండవులపాలికి వచ్చుట :—

సం. 1—200—8

90 తరలము. ప్రవిమలాగమతత్త్వవేది తపఃప్రభాసి జగత్త్రియీ
శివకరుండు హితోపదేశము సేయఁగాఁ గడు[1]వేడ్కతో
దివిజ [2]వంద్యుఁడు ప్రీతితోఁ జనుదెంచె నారదుఁ డంబుజో
ద్భవ తనూజుఁడు [3]భానుతేజుఁడు పాండవేయుల పాలికిన్.

91 మానిని. తమ్ములుఁ దానును ధర్మతనూజుఁడు తత్క్షణ[1]సంభృతసంభ్రముఁడై
యమ్మునినాథవరేణ్యునకుం వినయమ్మున మ్రొక్కి సమున్నత పీ
ఠమ్మున నుంచి [2]యథావిధిపూజ లొడంబడఁ జేసి మునీశ్వర నె
య్యమ్మున [3]నీవిట వచ్చుటఁ జేసి కృతార్థుల మైతిమి యిందఱముం.

92 వ. మాపుణ్యంబునం జేసి భవద్దర్శనంబు సంభవించెనని పరమప్రీతహృదయులై
పలికి పరమభక్తిం బాంచాలి మ్రొక్కించి యున్నంత నందఱ నాశీర్వచనం
బుల నభినందించి వారలకుశలం బడిగి నారదుండు ద్రౌపదిం బోవం బనిచి
వారేవురకు నేకాంతం[1]బున నిట్లనియె.

93 సీ. సర్వ[1]ధర్మజ్ఞుల రుర్వీశపూజ్యుల రవ్యన్య[2]నిత్యసౌ[3]హార్దయుతుల
రగణితగుణయుక్తిఁ బొగడంగఁ దగువారలిట్టి మీ[4]కేవుర కిపుడు ద్రుపద
సుతయొక్కతియ ధర్మ[5]మతి ధర్మపత్నియైనది యీక్రమంబులో కాగమంబు
లందు విరుద్ధ మీసుందరికారణంబున మీకు విప్రీతి పుట్టకుండ

ఆ. నుండవలయుఁ బ్రియసహోదరుల్ దొల్లిసుం,దోపసుందులొక్కయువతి[6]కడరి
విగ్రహించి యసురవీరులు దమలోనఁ, [7]బొడిచి మృత్యునిలయమునకుఁ జనిరి.

90 1. వేడుకన్ — పెక్కు ప్రతులు 2. ముఖ్యుడు — కొన్ని ప్రతులు. 3. లోక పూజ్యుడు — ఔ ; సన్మునీంద్రుడు — క.

91 1. సంభ్రమసంభృతుడై — కొన్ని ప్రతులు 2. యథోచితపూ[illegible] — ల.వ. 3. మీరిట — వా. కొన్ని ప్రతులు ; నీవిట — పెక్కు ప్రతులు.

92 1. బుననిట్లనియె — పెక్కు ప్రతులు. బయిట్లనియె — ప.వా.

93 1. తత్వ — ఐ. 2. విమల — బ.స. 3. హార్దహృదయులగణిత — వ. 4. యేవురకు — పెక్కు ప్రతులు. 5. సతియునునై యున్నయది — ద.శ.ష. 6. కదిసి, కతన, వలన అని పాఠములు ; కొఱకు—ఖ.ర.ల. 7. బోరి—పెక్కుప్రతులు.

94 క. అనిన నదియెట్టులని యమ, తనయుఁడు గడువేడ్కతోడఁ దన్నడిగిన నా
తనికిఁ దదీయానుజులకు, నిరసన్నిభుఁ డమ్మునీంద్రుఁ డిట్లని చెప్పెన్.

—: సుందోపసుందోపాఖ్యానము :—

సం. 1—201—1

95 వ. తొల్లి దితిపుత్త్రిుండైన హిరణ్యకశిపు[1]వంశంబున నిసుంభుండనువానికి సుందోప
సుందులన నిద్దఱు గొడుకులు పుట్టి నియతాత్ములయి తపంబుననకాని సర్వంబు
నుం బడ[2]యంగాదని యేకనిశ్చయులై వింధ్యాచలంబున కరిగి నిగృహీతేంద్రి
యులై నిదాఘకాలంబెల్లఁ బంచాగ్నిమధ్యంబున నిలిచి వానకాలంబును శీత
కాలంబును జలాశయంబుల వసియించి మఱియు వాయు[3]భక్షులు నేకపాద
స్థితులు నూర్ధ్వబాహులు నధోముఖులును నై పెద్దకాలంబు తపంబు సేసిన.

96 సీ. వారిదారుణతపోవహ్నిదాహంబున వింధ్యాద్రిదరుల నావిర్భవించి
యత్యు[1]చ్చ మయి ధూమ మాకాశ మెల్లను గప్పిన నమరులు గరము వెఱచి
రత్నంబులను వధూరత్నంబులను [2]జేసి తత్తపోవిఘ్నవిధాన నిరతు
లయి ప్రబోధింపంగ నలవిగాకున్నఁ దోయజగర్భుపాలికి నరిగి యసుర

ఆ. వరులతపముఁ జెఱుపవలయు నావుడుఁ గమలాసనుండు త్రిభువనార్చితుండు
[3]సురహితంబుపొంతె సుందోపసుందుల, కడకు వచ్చె వరము కరుణ [4]నీఁగ.

97 వ. ఇట్లు పితామహుండు సుందోపసుందుల తపంబునకు మెచ్చి సన్నిహితుండయి
మీకిష్టంబైన వరం బిచ్చెద వేఁడుం డనిన వారలు వారిజాసనునకు ముకుళిత
కరకమలులయి [1]దేవా మాయిష్టంబు దయసేయ మీకిష్టంబేని మాకుఁ గామ
[2]రూపత్వంబును గామ[3]గమనత్వంబును సకలమాయావిత్వంబును నన్యులచేత
నవధ్యత్వంబును నమరత్వంబునుం బ్రసాదిం[4]పుం డనిన.

95 1. వంశంబున — కొన్నిప్రతులు 2. యరాదని — పెక్కుప్రతులు ; య బోలదని — ఖ
3. భక్షకులు — చ ద.శ.ష.

96 1. గ్రమయి—కొన్నిప్రతులు. 2 బంచి—వ ; నిచ్చి—క. 3 సుర(రు)లహితముపొంతె —
ఆ.ఉ.ఋ.ఖ.ద.బ.ల. 4. నొసగ — కొన్ని ప్రతులు ; నిగుడ — ఔ ; తోడ — ఓ.

97 1. స్వామీ — కొన్ని ప్రతులు. 2. రూపంబును — ఏ క.న వ. 3. గమనత్వంబును —
కొన్ని ప్రతులు ; గామిత్వంబును — భాసం.పి ; గమనంబును — వా.శ.ష. కొన్ని
ప్రతులు. 4. పుమనిన — కొన్ని ప్రతులు

98 ఆ. కమలభవుఁడు వారికమరత్వ[1]మొక్కటి, దక్కఁ గోర్కు లెల్ల నక్కజముగఁ
గరుణ నిచ్చె నిట్లు సరసిజగర్భుచే, వరము వడసి యసురవరులు పెఱిగి.

99 క. అనుపమరాజ్యవిభూతిం, దనరి జగద్విజయకాంక్ష దైత్యులకు ముదం
బొనరఁగ నకాలకౌముది,యనునుత్సవ మొప్పఁ జేసి రగణితబలులై.

100 క. సురగరుడోరగకిన్నరపురములు వడిఁ జూఱకొనుచు భూలోకమునం
బరగిన రాజర్షిమహీ, సురవరులకు బాధసేయుచును గర్వమునన్.

101 క. ద్విజవర [1]వినిర్మితములగు, యజనస్వాధ్యాయకవ్యహవ్యవ్రతపోదా
నజపంబులఁ బితృదేవత,లజస్రమును దృప్తు లగుదు రని కడు నలుకన్.

102 వ. పుణ్యవంతుల నిత్యనైమిత్తి[1]కకర్మంబులకు విఘ్నంబులు సేయుచు సింహవ్యాఘ్రగజరూపధరులై వనంబులం [2]దిరుగుచు మునిపల్లియలు సొచ్చి మునులకుఁ బ్రాణభయంబు సేయుచున్న వారల క్రూరకర్మంబులకు వెఱచి వేల్పులును మునులును బురాణమునియైన బ్రహ్మపాలికిం జని కృతాంజలులయి జగంబులకు సుందోపసుందులు సేయు నుపద్రవంబులు సెప్పిన విని విశ్వగురుండు విస్మితుండయి వార లన్యులచేత వధ్యులుగారు గావున పరస్పరయుద్ధంబునఁ బంచత్వంబుఁ బొందవలయు నని విచారించి విశ్వకర్మ రావించి రూపలావణ్యవతియైన యొక్క[3]యువతి సృజియింపు మని పంచినఁ బ్రసాదం బని మ్రొక్కి [4]యప్పుడు.

103 పృథ్వీ తిలా[1]ణుమణికోటిసంఘటితదివ్యదేహంబుతోఁ
దిలోత్తమ యనంగ [2]నొక్క యువతీలలామంబు ను
త్పలాక్షి [3]నొనరించె సర్వగుణభాసి రూపక్రియా
కలావిదుఁడు విశ్వకర్మ తనకౌశలం బేర్పడన్.

98 1. మొక్కడు, మొక్కండు, మొక్కొండు, మొక్కొంటి — అని పాఠములు.

101 1. సమర్పిత — ఉ.

102 1. కాది షట్కర్మంబులకు — వా శ. కొన్ని ప్రతులు. కకర్మంబులకు — కొన్ని ప్రతులు. 2 దిరుగుచు — కొన్నిటలేదు. 3. స్త్రీని — పెక్కు ప్రతులు. 4. యప్పుడ — కొన్ని ప్రతులు.

103 1. సుమణి — గ$_{1}$ వీ శ ష. 2. నొప్పు — కొన్ని ప్రతులు. 3. సృజియించె — భాసం.వా వీ శ, నొనరించె — శ ష. పెక్కు ప్రతులు.

104 వ. అదియును సురేంద్రప్రముఖ[1]బృందారక మునిబృందపరివృతుండై యున్న పరమేష్ఠికిం [2]బరమభక్తిం బ్రణమిల్లి పనియేమి యని ముందట నిలిచిన నరవిందసంభవుం డాసుందరిం జూచి సుందోపసుందు లనుదైత్యులు దర్పితులయి జగంబుల కహితంబులు సేయుచు [3]వింధ్యాచల కందరంబున నున్నవారు వారలిద్దఱు నీకారణంబునం [4]దమలో నొండొరులతోఁ [5]బొడిచి దండధరు[6]పురంబున కరుగునట్లుగాఁ జేయు మని పంచిన వల్లె యని

105 సీ. అబ్జజువీడ్కొని యది దేవసభకుఁ బ్రదక్షిణం [1]బొనరించెఁ దత్క్షణంబ
తద్రూప[2]సౌందర్య దర్శనలోలుఁడై యజుఁడు [3]నాలుగు దిక్కులందుఁ దనకు
గావించుకొనియె ముఖంబులు మఱి రెండు కన్నులఁ జూచినంగాదు తృప్తి
యని సురేంద్రుండు సహస్రాక్షుఁడయ్యె నయ్యమరు[4]లు కామమోహాంధులైరి

ఆ. ముదిత యిట్లు సర్వమోహినియై మర్త్య, భువనమునకు మెఱుఁగుఁబోలె [5]నొప్పి
యరుగుదెంచె సుందరాంగి వింధ్యాచల, విపిన[6]దేశమెల్ల వెలుఁగుచుండ.

106 క. అమ్ముదితఁ జూచి యన్నయుఁ, దమ్ముఁడు నొక్కట మనోజ[1]తాడితులై రా
గమ్మున నన్యోన్య స్నే,హమ్ము[2]లుచెడి [3]దృష్టి నిలిపి[4]రయ్యువతిపయిన్.

104 1. సురబృంద పరివృతుండై — కొన్ని ప్రతులు. 2 బ్రదక్షిణంబుసేసి — గి.$_1$చ ద.శ.ష. 3. వింధ్యకుధరంబున — కొన్ని ప్రతులు. 4. దమలోన — పెక్కు ప్రతులలో లేదు. 5. బోరి— పెక్కు ప్రతులు 6. పాలికి—వా క.జ.ల

105 1. బొనరింప — ఖ.భాసం. 2. లావణ్య — న. 3. నాసుందరియనువు జూడ — య. 4. లపారకామ — మ. 5 నొప్పనరుగుదెంచె — కొన్ని ప్రతులు. 6. దేశమెల్ల — పెక్కు ప్రతులు; భూమియెల్ల — వా.

106 1. తాడితులై — పెక్కు ప్రతులు; తాపితులై — వా. 2 లుడిగి — కొన్ని ప్రతులు; లెడవాపి నిలిచి రయ్యువతికడఁ — గి.చ.శ.ష. 3 దృష్టి — కొన్ని ప్రతులు 4 రమ్ముద్దియపైన్, రమ్ముదితపయిన్ — అని పాఠములు.

107 క. ఘను లయ్యిరువురు నేకా,సనభోజనయాననిలయశయనక్రియలం
దన[1]రెదువా రేకస్త్రీ, వినిహితకాము లయి రపుడు విధి[2]నియమమునన్.

108 క. ఇది నావల్ల[1]భ యిది నా,హృదయేశ్వరి యనుచుఁ[2]గోరి యిరువురు మదనో
న్మదులయి పరిగ్రహించిరి, తదీయకమనీయసవ్యదక్షిణకరముల్.

109 వ. ఇట్లు పట్టుకొని.

110 క. [1]సుందరి మాయిద్దఱలో, [2]నిందెవ్వరి వలతు చెప్పు [3]మీ వనవుడుఁ [4]బూ
ర్ణేందుముఖి వారి కను మీ,యం దెవ్వఁడు వొడిచి యొడుచు నతనినవలతున్.

—: సుందోపసుందు లొండొరులతోఁ బోరి చచ్చుట :—

111 క. [1]అనవుడు నిద్దఱుఁ [2]దమలోఁ, [3]బోనుపడ కొండొరులతోడ [4]భుజబలు లలుకన్
ఘనవజ్ర[5]తనులు దాఁకిరి, తనరఁగ[6]నటఁ గొండగొండఁ దాఁకినభంగిన్.

107 1. రిన - కొన్ని ప్రతులు 2 ప్రేరేపన్ — ఐ.

108 1 భి - పెక్కు తాళపత్ర ప్రతులు. 2. గూడి — ఋ.

110 1. కొన్ని ప్రతులలో నీ పద్యము లేదు. ఈపద్యస్థానమునందీ క్రిందివచనముకలదు. నీ వెవ్వరివలతనిన, అది రూప సౌందర్యంబుల మీరొక్కరూప. కావున మిమ్మొకళ్ళ గోరనేర మీలో పొడిచిన వాని వలతు ననిన. 2. నిం దెవ్వరి — పెక్కుప్రతులు; నం దెవ్వరి - వా.శ 3. మీ వనవుడు — పెక్కు ప్రతులు, మాయనవుడు — వా.శ. కొన్ని ప్రతులు. 4. పైపారము — భాసం.వ; పూర్ణేందుముఖి వారితో మీ యం దెవ్వఁడు పొడిచి యొడిచె నతనినవలతున్ — ల.

111 1. అనవుడు నయ్యిద్దఱు నేపుననొండొరులతోడఁ గినిసి పొడిచిరి యలుకన్ — ఋ. 2. దమకంబున, తమరొండొరులతోడ బొడిచిరి యలుకన్ — ఏ.స. 3. మొన సిరి యొండొరులతోడ భూభుజు లలుకన్ — ఊ.ఎ.బ; మునుకొని యొండొరుల తోడ పోరగనలుకన్ — ఔ; పొనుప [వ] డ కొండొరులతోడ భూను (ను) తు లలుకన్ — గ1.చ.ద. భాసం. పీ.శ.ష; పెనగిరి యొండొరులు పొడిచి పేర్చిన యలుకన్ — జ.డ; పెనగిరి యొండొరులతోడ బిట్టగు నలుకన్ — ర.స 4. భుజబలులలుకన్ —. ల స. భూభుజులలుకన్ — వా. కొన్ని ప్రతులు. 5. కాయులట్టిరు — న; కాయులిమ్మొయి—ఋ; కాయులట్టులు — ఏ.ర; కాయన దృఢులు — జ.డ; తనులు — ఐ; కరులు — వా. కొన్ని ప్రతులు. 6. నొక కొండ — ఋ.ఐ గ.న.వ; మరి—బ, నడగొండ - ఊ.జ.

112 క. విపరీత[1]మతిని సుందుఁడు, నుపసుందుఁడుఁదాఁకి పొడిచి రొండొరు[2]తోడం
గుపితాత్ములయి తిలోత్తమ, నెపమున దృఢముష్టిఘాతనిర్ఘాతములన్.

113 క. అన్యోన్యప్రియభాషణు, లన్యోన్యహితైషు లసుర లన్యులపోలెన్
మన్యు[1]పరిప్రేరితులై, యన్యో[2]న్యాభిహతిఁ జనిరి యమపురమునకున్.

114 క. ఇంతుల నిమిత్తమున ధృతిమంతులుఁ బొందుదురు భేద[1]మతి గావునఁ మీ
రింతయు నెఱింగి యొండులు, చింతింపక సమయ[2]మిందు సేయుఁడు
బుద్ధిన్.

-: నారదప్రేరితులయి పాండవులు సమయము సేయుట :-

సం. 1_204_27

115 సీ. అనిన నారదమహాముని పల్కుచేకొని దమలో నొడంబడి విమలబుద్ధి
నేవురయందును ద్రోవది ప్రీతితో నొక్కొక్కయింటఁ దా నొక్కయేఁడు
క్రమమున నుండను గమలాక్షి యెవ్వరియింటఁదా నుండె నయ్యింటివలనఁ
బెఱవారు చనకుండ నెఱుఁగక చనిరేని వెలయఁగఁ బండ్రెండునెలలు తీర్థ

ఆ. సేవసేయుచును [1]విశేషవ్రతంబులు, ధీర[2]వృత్తిఁజలుపువారుగాను
సన్మునీంద్రునొద్ద సమయంబుసేసిరి, [3]రాజనుతులు పాండురాజసుతులు.

116 వ. ఇట్లు హితోపదేశంబు సేసి నారదుం డరిగినం బాండవులు దమచేసిన సమయ
[1]స్థితిం దప్పక సలుపుచు సుఖం[2]బుండఁ గొండొకకాలంబున నొక్కనాఁ
డొక్క బ్రాహ్మణుండు ముచ్చులచేతఁ దనహోమధేనువు గోల్పడివచ్చి

112 1. గతిని — ఉ.ఎ.ఐ.ట ద.వ వీ శ.ష.స. 2 లు (ల) మహాకుపిత — పెక్కుప్రతులు.

113 1. ప్రేరితమతులై — ఆ. 2. న్యాహతిని — గి.చ.బ శ.ష.

114 1. మతి గావున — కొన్ని ప్రతులు; మది గావున — వా, కొన్ని ప్రతులు. 2. మిపుడు — కొన్ని ప్రతులు; మింత — గి.

115 1. విశిష్టవ్రతంబులు — చ.ద.వీ శ.ష. 2. యుక్తి — కొన్నిప్రతులు. 3. రమణతోడ — ఆ.

116 1. స్థితి సలుపుచు — పెక్కు ప్రతులు. 2. బున్నంత — పెక్కు ప్రతులు.

యాక్రోశించిన [3]నశ్రుతపూర్వంబయిన యయ్యాక్రోశంబు విని విస్మితుం
డయి విజయుండు విప్రులకయిన బాధ దీర్పక యుపేక్షించుట [4]పాతకం
బని యప్పుడ యవ్విప్రు రావించి యిది యేమి కారణం బని యడిగిన
నర్జునుకు విప్రుం డిట్లనియె.

117 క. యమతనయు ధర్మరాజ్యము, తమరాజ్యమ యని మహాముదంబున విప్రో
త్తము లున్నచోటనే బ, న్నముపడి కోల్పడితి గోధనము ముచ్చులచేన్.

118 సీ. వదలక ముచ్చుల వధియించి నాహోమధేనువుఁ గ్రమ్మఱఁ దెచ్చియిమ్ము
జనసుత దానివత్సంబు నిన్నటఁగోలె నుడుగక యఱచుచు నున్నయదియు
బలుకుల కెడలేదు బాణాసనముగొని చనుదెమ్ము నాతోడఁ [1]బట్టు వనిన
ద్రౌపదీసహితుఁడై ధర్మరాజాయుధాగారంబునం దున్నఁగార్ముకంబుఁ

ఆ. [2]బుచ్చికొనఁగఁ దనకుఁ బోలమి యెఱిఁగియు, విప్రునార్తరవము వినఁగనోప
కర్జునుండు నిజశరాసన గ్రహణార్థ, మాయుధాలయమున కరిగె నపుడు.

119 క. ధరణీసురవరులకుఁ [1]గడు, [2]సెరగై నెడనెఱిఁగి యెడయుఁ జేయుదురె మహా
పురుషులని నరుఁడు విలుగొని, యరిగెను ముచ్చులపిఱుంద నవ్విప్రు[3]ననిన్.

3. శ్రుతపూర్వంబయిన యయ్యాక్రోశంబు—అని కొన్నిప్రతులు; అశ్రుతపూర్వం బైన యయ్యాక్రోశంబు — చ ద.శ ష. ప్రతులలో లేదు. 4. పాపంబని — పెక్కు ప్రతులు.

118 1 బంటవనిన — $గ_1$.భాసం. పెక్కు ప్రతులు; జక్క — న.వ.స.' 2. బుచ్చు కొనన్ — పెక్కు ప్రతులు.

119 1. నగుచిరిచెడుచెరిగియును నెడయు సేయుదురె — బ. 2. చెఱదగిలిన నెఱిఁగి — స; సెరవైయుండు నెడ నెడయు — చ.ద శ ష.స, సెరవగన నెఱింగి యెడయుఁ జేయుదురె — భాసం; సెరగైనపు డెఱిఁగి యెడయుఁ జేయుదురె — వ. 3. బడిన్ — క స; నితోన్ — బు.శక; నకై —ఖ.న.స.

120 వ. ఇట్లరిగి యర్జునుం [1]డతివీరులయిన చోరుల వధియించి బ్రాహ్మణునకు గోధనంబు నిచ్చి క్రమ్మఱి వచ్చి ధర్మజునకు మ్రొక్కి లోకంబుల మర్యాదలు [2]విచారించి రక్షించుచున్న మనయందు [3]మర్యాదాభంగం[4]బయ్యెనను నింతకంటె [5]దుర్యశం బొం డెద్ది[6]యు లేదు గావున నాకు ద్వాదశమాసిక వ్రతంబు సలుపవలయు[7] నని పోవ సమకట్టియున్న నర్జునునకు యుధిష్ఠిరుం డిట్లనియె.

121 ఆ. క్రూరకర్ములయ్యు గోబ్రాహ్మణులకగు, బాధ [1]లుడుచు జనులఁ బాప [2]చయము
ఱెట్టి యెడలఁ బొంద విం[ద]సందర నీకు, సమయభంగభీతిఁ జనఁగ నేల.

122 వ. మఱి యట్లుంగాక తస్కరవధో[1]పేతుల నశ్వమేధభ్రూణహత్యల ఫలంబగు నని [2]వేదంబులయందు వినంబడుఁ దస్కరుల వధియిం[3]చి బ్రాహ్మణహితంబు చేసినవాఁడవు నీకు సమ[4]యోల్లంఘనప్రాయశ్చిత్తంబు సేయ నేల యనిన నర్జునుం డిట్లనియె.

123 క. భూజనపుంవాదం బ, వ్యాజంబునఁ బరిహరింపవలయును మనకున్
వ్యాజమున ధర్మలోపం, బాజిజయా పరిహరింతు రయ్య మహాత్ముల్.

120 1. దలిస్వరితంబున గూడముట్టి చోరుల — కొన్ని ప్రతులు 2. విచారించి — పెక్కు ప్రతులలో లేదు ; పరిరక్షించుచున్న — య ర 3. మర్యాద—కొన్ని ప్రతులు. 4. బయ్యేనేనియింతకంటె — స 5 దుర్యశః పంకంబునుం గలదె కావున — క. 6. యులేదు - పెక్కు ప్రతులలో లేదు. 7 నరిగెదననిన యర్జు నునకు — పెక్కు ప్రతులు.

121 1. లుడుపు - కొన్ని ప్రతులు 2. భయము — ఋ.ఒ ఓ.క.గ ట.ల.స

122 1. పేతులవలన నశ్వమేధ — పెక్కు ప్రతులు. 2. వేదంబులయందు — పెక్కు ప్రతులలో లేదు మూలమునందును కాన్పించదు తస్కరవధోపేతుల నశ్వమేధ భ్రూణహత్యల ఫలంబగు నను విషయము మూల భారతమున లేదు. ఇచ్చట సంస్కృత భారతమునం దిట్లున్నది. గురోరను ప్రవేశోహి నోపఘాతోయవీయసః। యవీయసోఽనుప్రవేశో జ్యేష్ఠస్య విధిలోపకృత్ చిత్రశాలాప్రతి. పుట 338. 3. చి గోబ్రాహ్మణ — ప.న. 4. యలంఘన — పెక్కు ప్రతులు ; యభంగ-ర.

—: సమయభంగ కారణమున నర్జునుండు తీర్థయాత్రకుం జనుట :—

సం. 1-206-12

124 వ. కావున వ్రతదానంబు నా కనుగ్రహిం[1]పవలయు నని మ్రొక్కి యర్జునుం డగ్రజు వీడ్కొని గురుజనానుమతుండై యఖిలవేదవేదాంగపారగులైన బ్రాహ్మణులు ననేకశాస్త్రవిదులయి వివిధకథాకథన[2]దక్షులయిన పౌరాణికులు[3]ను దనకు సహాయులుగా నరిగి సకలతీర్థసేవచేయుచు నయ్యైతీర్థంబులందు.

125 ఆ. ధరణి[1]సురుల గురులఁ బరమయోగుల మహాభాగులయిన యట్టి భాగవతుల
రాజవంశ[2]వరుఁడు బూజించుచును వారి, వలనఁ బుణ్యకథలు [3]వెలయ వినుచు.

126 క. గంగాధరపింగజటా, [1]సంగమమంగళవిశాల[2]చటులతరంగన్
గంగానది సేవించెను, గంగాద్వారమున విగతకల్మషుఁడగుచున్.

127 వ. అందు నిత్యంబును [1]గంగాస్నానంబు సేసి తత్తీరంబున హోమంబు సేయుచు వాసవసుతుండు మహీసురవరసహితుండయి కొన్ని దివసం[2]బులు వసియించి యొక్కనాఁడు ప్రభాతం[3]బ విధిపూర్వకంబు[4]నం గృతాభిషేకుండయి దేవర్షిపితృతర్పణంబులు [5]సేసి.

124 1 పుమని — కొన్ని ప్రతులు. 2. ప్రౌఢులయిన—పెక్కు ప్రతులు ; ప్రవీణులైన—ఊ.ఒ.జ.భాసం వీ. 3. ను విద్వాంసులును దనకు — కొన్ని ప్రతులు

125 1 సురల—ఋ.ఏ.ఒ.ఓ.ఖ.స. 2. వరుడు—అ.ఆ ఈ.ఏ.ఐ ఔ.య.ల ; కరుఁడు—భాసం.వా కొన్ని ప్రతులు. 3. తెలియ — ల.స.

126 1 సంగత — కొన్ని ప్రతులు. 2. సలిల — పెక్కు ప్రతులు.

127 1. గంగా — ఋ ఐ.గ. ప్రతులలో లేదు. 2. బులు — పెక్కు ప్రతులు ; బులకు — వా. 3. బున — కొన్ని ప్రతులు. 4. గా — కొన్ని ప్రతులు. 5. దీర్చి — ఆ.

-: ఉలూచి యర్జునునిఁ గామించుట :-

సం॥ 1-206-12

128 సీ. వేల్వంగ సమకట్టి వెలువడ నున్న నయ్యైంద్రనందను రుచిరేంద్రనీల
సుందరశ్యామాంగు సురరాజకరికరాకారమహాబాహుఁ [1]గట్టిఁజూచి
నలినాక్షి యందొక్క నాగకన్యక కామపరవశయై వానిఁబట్టి తిగిచి
కొని నాగపురమున[2]కును జని తన నిజరమ్యహర్మ్యంబునందు నెయ్యము
ననునిచె

ఆ. నందు నగ్ని దొంటియట్టు లభ్యర్చితం, బయి వెలుంగుచున్న నర్జునుండు
హోమకార్య మొప్ప నొనరించి యప్పు[3]డ,య్యింతిఁ జూచి నగుచు నిట్టు
లనియె.

129 క. తామరసనే[1]త్ర నీపే,[2]రేమి యెవ్వరితనూజ విట్లేల మహా
వ్యామోహిత వై తనవుడుఁ, గోమలి సురరాజపుత్త్రకున కిట్లనియెన్.

130 వ. ఏ [1]నులూచి యనునాగకన్యక నైరావతకులసంభవుం డయిన కౌరవ్యు
కూఁతుర నిన్నుం జూచి మనోజబాణబాధిత నయితి నామనోరథంబు
[2]సలుపుము.

131 క. నీగుణములు దొల్లియు నా,గీగీతములందు విని తగిలి[1]యిపుడు మనో
రాగమునఁ జూడఁగంటిని, భాగీరథియందు నిన్నుఁ బరహితచరి[2]తా.

128 1. గలయ, గరిమ, కలితు, గరను, ఘనుని — అని పాఠములు ; గాంచి వేడ్క — వ. 2. కునుజని తన నిజ — పెక్కు ప్రతులు ; కొనరంగ జనిరమ్య — ఈ.ఉ. వా.శ. 3. డయ్యింతి — పెక్కు ప్రతులు ; డయింతి — ప.వా , డయ్యైంద్ర తనయు డింతి కిట్టులనియె — ఋ.

129 1. త్రి — పెక్కు తాళపత్రప్రతులు. 2. రేమంద్రెవ్వరి — ఏ.న.స ; రేమిటి యెవ్వరి — ఎ.ఐ.చ.జయ , రేమివెవ్వరి — భాసం.

130 1. నులూపి — ఓ.గ్ని.ద.భాసం.పీ.శ ష మూలము నందు ఉలూపి యని కలదు. అంతర్జవే మహారాజ ఉలూప్యా కామయానయా చిత్రశాలా ప్రతి పుట 338. 2. సఫలంబు సేయుము — కొన్ని ప్రతులు.

131 1. యిపుడు — కొన్నిప్రతులు ; యపుడు — వా. కొన్ని ప్రతులు. 2. తున్ — కొన్ని ప్రతులు.

132 వ. అనిన దాని కర్జునుం డిట్లనియె.

133 మధ్యాక్కర. ద్వాదశమాసికవ్రతము సలుపుదుఁ దరుణి మాయన్న
యాదేశమునఁ జేసి సర్వతీర్థము లాడుచు బ్రహ్మ
వాదులసంగతి బ్రహ్మచర్యవ్రతుఁడనై యుండి
నీదుమనోరథమెట్లు సలుపంగ నేర్తు నే[1]నిపుడు.

134 వ. అనిన నవనతానన యయి నాగకన్యక యర్జునుంజూచి ద్రుపదరాజపుత్త్రి యందు మీచేసిన సమయంబును భవత్తీర్థ[1]గమననిమిత్తంబును వ్రతంబును నెఱుంగనిదానఁగాను సర్వతీర్థసేవనంబును సర్వవ్రతంబులు సలుపుటయును సకలదాన[2]ధర్మక్రియలును బ్రాణదానంబుతో సమానంబులు గావు నామనోరథంబు విఫలంబయిన మనోజానలంబునం బ్రాణపరిత్యాగం బగుం గావున నన్ను రక్షింపుము దీన నీకు వ్రతభంగంబు గాదనిన నర్జునుండు దాని మనోరథంబు [3]సలిపి యారాత్రి నాగభువనంబున వసియించి నాగకన్యక[4]యందు సద్యోగర్భంబున [5]నిరావంతుండను కొడుకుం బడసి నాగలోకంబు వెలువడి యాదిత్యోదయంబు[6]తోడన గంగాద్వారంబునకు వచ్చి తద్వృత్తాంతం బంతయుఁ ధనసహాయులు అయిన విప్రులకుం జెప్పి వారలకు హృదయానందంబు సేయుచు.

135 క. వితత[1]యశుఁ డరిగి హిమవత్పర్వతపా[2]ర్శ్వంబున నగస్త్యవటమును నత్యు
న్నతభృగు[3]తుంగముఁ జూచుచు, ధృతి[4]నేగి హిరణ్యబిందుతీర్థంబునకున్.

133 1 నిపుడ — అ స.

134 1. గమనవ్రతనిమిత్తంబును — ఐ ఒ ఔ గ.ట.బ భాసం, గమననిమిత్తవ్రతంబును — స. 2. ధర్మ — పెక్కింట లేదు. 3. సలంబు సేసి — కొన్ని ప్రతులు 4 యంది రావంతుండను కొడుకుం — పెక్కు ప్రతులయందు సద్యోగర్భంబున అనుమాటలు లేవు. 5 నిరావంతుండను — పెక్కు తాళపత్రప్రతులు మూలము, ఇరావంతం మహాభాగం ఇచ్చట నన్నయరచనకు మూలము పి పి యస్. ప్రతిలో కనఁబడుచున్నది. ఆదిపర్వము. పుట 1150 6. తోడ — పెక్కు ప్రతులలో లేదు.

135 1. బలుడ — ఒ.జ. 2 పార్శ్వమునందగస్త్య — వీ.శ.ష. కొన్ని ప్రతులు. 3 శృంగము — పెక్కు ప్రతులు. 4. నేగ — కొన్ని ప్రతులు

136 వ. అందును గోదానభూదానహిరణ్యదానంబు లాదిగాఁ బెక్కుదానంబులు సేసి యజ్ఞార్థంబుగా భూసురోత్తములకు గోసహస్రంబు లిచ్చి ప్రాగ్దేశంబున కరిగి నైమిశారణ్యంబునందు జగన్నాథు నారాయణు నారాధించి యుత్ప[1]లిని విపులఁ గౌశికియు నందయు నపరనందయు గయయు [2]గంగయు గంగాసాగరసంగమంబును జూచుచు.

137 క. ఏలావనరమ్యములగు, వేలావనములను బవనవిచలద్వీచీ
లాలితసముద్రనిద్రుము, మాలాపులినస్థలముల మసలుచు లీలన్.

138 వ. కళింగవిషయంబు [1]సొచ్చునంతఁ దోడిబ్రాహ్మణు[2]లు కొందఱు కళింగద్వారంబునఁ గ్రమ్మఱి యుత్తరకురుదేశంబులకుం [3]జనిన [4]నందుఁ గతిపయబ్రాహ్మణసహాయుండయి పార్థుం డరిగి పూర్వసముద్రతీరంబునఁ బురుషోత్తమ[5]దేవరకు నమస్కరించి మహేంద్రపర్వతంబు చూచుచు.

139 సీ. దక్షిణగంగ నాఁ దద్దయు నొప్పిన [1]గోదావరియు జగదాది యైన
భీమేశ్వరంబును బెడఁగగుచున్న శ్రీపర్వతంబును జూచి యుర్విలోన
ననఘమై శిష్టాగ్రహారభూయిష్ఠమై ధరణీసురోత్తమాధ్వరని[2]ధాన
పుణ్యస[3]మృద్ధమై పొలుచు వేంగీదేశవిభవంబుఁ జూచుచు విభుఁడు దక్షి

తే. ణాంబురాశితీరంబున కరిగి దురిత, హారి యైన కావేరీమహాసముద్ర
సంగమంబున భూసురేశ్వరుల కభిమ,తార్థదానంబు[4]ఁ జేసి కృతార్థుఁడగుచు.

136 1. లియు — కొన్ని ప్రతులు. 2. గంగయు — పెక్కు ప్రతులలో లేదు

138 1. సొత్తెంచునంత — ఋ.ఎ 2. లుకళింగ — వా ; లు కొందఱు కళింగ—వి.శ.ప పెక్కు ప్రతులు. 3. జనిరి కతిపయ — చ.ద.వీ.శ.ష 4. నందు — పెక్కు ప్రతులలో లేదు. 5. దేవునకు — కొన్ని ప్రతులు

139 1. ఇచ్చట గోదావరి ప్రశంస పి.పి.యస్. ప్రతియందు మాత్రము కలదు. పుట 1332. 2 తాన — ఈ ఊ.ప ఓ.ర. 3. మృద్ధియై పొలుచు—ఈ జ ; మృద్ధిమై— అ.ఆ ఋ ఖ.ట వ 4. లిచ్చి — ఋ.బ.స.

—: అర్జునుండు చిత్రాంగదను వివాహంబగుట :-

సం. 1-207-14

140 వ. పదుమూఁ[1]డగుమాసంబున [2]మణిపూరపురంబునకుంజని యందున్న రాజుఁ జిత్రవాహనుం గని వానిచేతం బూజితుండయి తత్పుత్త్రిఁ జిత్రాంగద యనుదాని వివాహంబు గా నపేక్షించిన నయ్యర్జునునభిప్రాయం [3]బాప్తుల [4]వలన [5]నెఱింగి చిత్రవాహనుం డర్జునున కిట్లనియె.

141 క. [1]ధన్యుండ నైతి నీకీ, కన్యక నీఁగాంచియైనఁ గలతెఱఁగు జగ
న్మాన్య యెఱిఁగింపవలయున, నన్యమనస్కుండవయి దయన్ విను మనఘా.

142 క. మాకులమునందుఁ దొల్లి ప్రభాకరుఁడను రాజవరుఁ డపత్యము దనకున్
లేకున్న నుమేశ్వరునకుఁ, బ్రాకటముగ భక్తితోఁ దపం బొనరించెన్.

143 వ. పరమేశ్వరుండును వానికిం గరుణించి నీకు నొక్కపుత్త్రుం [1]డుద్భయించు నీకులంబున వారికెల్ల సంతానం [2]బిట్ల యగునని వరంబిచ్చిన నదిమొదలుగా [3]మావంశంబు[4]న వారికెల్ల నొక్కొక్క [5]పుత్త్రుండ కా జన్మించుచు వచ్చిన నిప్పుడు నాకు నిక్కన్యక పుట్టె నేను దీనిం [6]బుత్త్రీకరణంబునం [7]బెనిచితి.

---

140 - 1. డవ — కొన్ని ప్రతులు 2 మణలూరు — చ.శ.ష.స. పి.పి.యస్. ప్రతియందు మణలూరు అనియు, చిత్రశాలా ప్రతియందు మణిపూర మనియు కలదు. 3. బాప్తచరులవలన—ఆ 4. చేత నెఱింగి—జ 5. విని—ఊ.క.

141 1. ధన్యుడనైతినినీకి - కొన్ని ప్రతులు.

143 1. డుద్భవిల్లు — వా. కొన్ని ప్రతులు ; డుదయించు — పెక్కు ప్రతులు 2 బిట్లనయగు — ఐ.డ. 3. మాకులంబున – కొన్ని ప్రతులు 4. న- పెక్కింట లేదు. 5. పుత్త్రుండు జన్మించుచు — పెక్కు ప్రతులు. 6. బుత్రాకారంబున- ఉ.ఎ ; బుత్రికాకరణంబున - కొన్ని ప్రతులు : పుత్రకారణంబున – కొన్నిప్రతులు. 7 వర్ధంచితిమి — బు స ; రక్షించితిమి — ర.స.

144 తే. ఇందుఁ[1]బుట్టిన [2]సుతుఁడు [3]నాకిందువంశ్య, వంశ[4]విస్తారకుండు గావలయు నిదియ
యాలతాంగికి నుంకు [5]విట్లీఁగనోపు, దేని పెండిలియగుమ యాయింతిఁ బ్రీతి.

145 వ. అనిన నర్జునుండు చిత్రవాహానువచనంబున కొడంబడి చిత్రాంగద వివాహంబై.

146 ఉ. అంగజరాజ్యలక్ష్మి [1]పొడవైనది యొక్కొ యనంగ నొప్పు [2]చి
త్రాంగద యందుఁ బార్థుఁడు మహాప్రణయప్రవణాంతరంగుఁడై
యంగజభోగసంగమున [3]నమ్మణిపూర పురిన్ సమస్తలో
కాంగణరంగసంగతవిహా[4]ర [5]యశోంగదుఁ డుండె లీలతోన్.

—: అర్జునుఁడు పంచతీర్థంబులం దప్సరసలను శాపవిముక్తల నొనరించుట :-

సం. 1-208-1

147 వ. ఇట్లుండి యొక్కనాఁడు తపోధనబ్రాహ్మణసమేతుండై తత్సమీపంబున సముద్రతీరతీర్థంబు[1]లు చూచుచుం జని సౌభద్రం బను తీర్థంబుఁగని యందు స్నానంబు సేయ సమకట్టిన నర్జునుం జూచి [2]యందుల మునులిట్లనిరి.

148 తరలము. ఇది సొరంగ [1]నసాధ్య మెవ్వరి కిందువంశవరేణ్య వి
న్మిదియ కా దివి యేనుతీర్థము లీసముద్రతటంబునన్
విదితముల్ దురితాపహంబులు వీని [2]నెన్నఁడు నాడ[3]నో
డుదురు నమ్మను లిందుఁ గోల్మొస[4]ఖుల్ గొనున్ వడిఁ [5]జొచ్చినన్.

144 1. బుట్టెడు - అ 2. కొడుకు - ఊ ఎ 3. దానిందయుండి-ఐ.స, మాకిందయుండి- పెక్కు ప్రతులు. 4 నిస్తారకుండు — వా. కొన్ని ప్రతులు. 5. విట్టీఁగ — ర.

146 1. కెనవైనది — జ 2. నయ్యంగనయందు — ఒ.ఖ.జ.బ.య. 3. నమ్మణలూరు పురంబునంద్రిలో — చ.ద.శ.ప.స. 4. రి — పెక్కు ప్రతులు 5 యశోధనుఁడు ; యశోఘనుఁడు — కొన్ని ప్రతులు.

147 1. లాడుచుంజని — కొన్ని ప్రతులు. 2. యందలి — కొన్ని ప్రతులు.

148 1. నశక్యమేరికినిందు — పెక్కు ప్రతులు ; నభేద్య, నయోగ్య — అనియు పాఠములు. 2 నెవ్వరు - ఆ.తి. 3. నల్కుదురు — పీ.స. 4. ఖుల్ - శ.ప. కొన్ని ప్రతులు ; లుల్ — ఏ ఖ ; డుల్ — భాసం.తి.వా.సం.సూ 5. జొచ్చినన్ - పెక్కు ప్రతులు ; జొచ్చుదున్ — వా.

149 వ. సౌభద్ర పౌలోమ [1]కారంధమ ప్రసన్న భారద్వాజంబు లను నామంబుల [2]దక్షిణ [3]సముద్రతీరంబునం [4]బ్రసిద్ధంబులయిన యిప్పంచ తీర్థంబు లిప్పుడు నూఱేండ్లంగోలె నుగ్రగ్రాహగృహీతంబులయి దుర్జనగృహీతంబులయిన రాజుల విభవంబులుంబోలె సాధుజనవర్జితంబులయి యుండు ననిన విని విజయుం డశేషతీర్థసేవార్థినయి వచ్చిన నాకు నీతీర్థంబు [5]లాడకునికి [6]పౌరుషంబు గాదని యందు.

150 క. [1]సాహసికుండై నరుఁ డవ్వ,గాహము [2]సేయుటయు జలము గ్రక్కదల మహో
గ్రాహము [3]బీభత్సుబృహ,ద్బాహుబలుం బట్టికొనియెఁ బఱతెంచి వడిన్.

151 ఆ. దాని నశ్రమమునఁ [1]దజ్జలాశయము వె,ల్వడఁగ వైచె నరుఁడు బాహుశక్తి
నది [2]యుఁ దత్క్షణంబ యభినవయౌవనో,ద్భాసమానదివ్యభామ యయ్యె.

152 ఉ. ఆ లలితాంగిఁ జూచి నరుఁ డద్భుతమంది మృగాయతాక్షి యి
ట్లేల జలేచరత్వమున నిజ్జలధిన్ వసియించి తిప్పు డి
ట్లేల సురూపభామ వయి తెందుల [1]దానవు నీవు నావుడున్
[2]బాలిక పాండుపుత్త్రునకుఁ బార్థున కిట్లని [3]యెం బ్రియంబు [4]నన్.

149 1 కారండవప్రసన్న — కొన్ని ప్రతులు, కారసంక్రమ — కొన్ని ప్రతులు కాని యిక్కడ మూలమున. అగస్త్యతీర్థం సౌభద్రం పౌలోమంచ సుపావనం కరం ధర్మప్లవం చైవహాయమేధ ఫలం చయత్, భారద్వాజస్యతీర్థంచ పాపప్రశమనం మహత్ ఏతానిపంచతీర్థాని అని కలదు పి పి ఎస్ ప్రతి. పుట 1334. 35, మఱియు వావిళ్ల తెలుఁగులిపి మూలప్రతియందు. కారంధమం ప్రసన్నంచ. (పుట 429) అని తెలుఁగుభారతమునందున్నట్లే కలదు 2 దక్షిణాపథంబున — చ.ట.ర. శ.ప.స. 3. సముద్ర — పెక్కు ప్రతులలో లేదు. 4. ప్రశస్తంబులైన — య. 5. లాడకుండుట — ఔ.గ 6. పౌరుషంబేయని — ఆ

150 1. సాహసకరుఁడై — న; సాహసముచేసి — బ. 2. సేయుడును — ఆ.ఉ.ఋ. ఏ న ల.వీ. 3. వివ్వచ్చు — కొన్ని ప్రతులు.

151 1. దజ్జలాశయమున వెల్వడంగవైచె విపులశక్తి — న. 2. యునతక్షణంబ — ఒ.ఖ.చ.జ ద.య.ర.శ ష; యునాక్షణమున — మ వీ.

152 1 చానవు — చ.శ. 2 బాలకి — పెక్కు ప్రతులు. 3. యెన్మొదంబునన్ — ఉ ఋ.ఏ 4 తోన్ — కొన్ని ప్రతులు.

153 వ. ఏను [1]వందయను నప్సరసఁ గుబేరునుంగ నాసఖులు సౌరభేయియు సమీచియు [2]బుద్బుదయు లతయు ననువారలు [3]నలువురు నాయట్ల యత్తీర్థంబులం దున్నవారలు [4]వారిని శాపవిముక్తలం జేసి రక్షింపుమనిన దానికి నర్జునుం డిట్లనియె.

154 క. వనజాక్షి యేమి కారణ,మున నుగ్రగ్రాహరూపములు దాల్చితి రీ
రని యడిగిన వేడుక[1]నా,తని కది యిట్లనుచుఁ జెప్పె దద్విధమెల్లన్.

155 వ వినవయ్యా దేవా మేము పురము నఖిలలోక[1]పాలపురంబులు చూచుచు భూలోకంబునకు వచ్చి యొక్కవనంబునం దుగ్రతపంబు సేయుచున్నవాని నత్యంతశాంతు నేకాంతచారి [2]నగ్నికల్పు నొక్కబ్రాహ్మణుం గని వాని తపంబునకు విఘ్నంబు సేయ సమకట్టి

156 క [1]వేడుక నమ్మునిముందటఁ, బాడితి మాడితిమి పెక్కుపరిహాసంబుల్
[2]రూఢిగఁ బలికితి మెట్లుం, జూడఁడు మా[3]వలను నీరసుం డన నుండెన్.

157 క. ధృతి[1]హీనుల చిత్తము,లట్లతివల యందేల తగులు నత్యంతదృఢ
వ్రతులమనంబులు వారల, మతులఁ దృణస్త్రైణములు సమంబు[2]ల కావే.

153 1 వంద — పెక్కు ప్రతులు భండార్కరు ప్రతి యధస్సూచికయందు, వర్గా, పర్చా, వృందా, వర్దా, వంచా, పిందా, నందా యనువిధముగాఁ బెక్కుపాఠములు గలవు వర్గాయనునది ముఖ్యపాఠముగా స్వీకరింపఁబడినది. పుట 817 2. తాళపత్ర ప్రతులలో నీ పేరులు పెక్కురీతుల నున్నవి. మూలభారతమునందు అహంచ సౌరభేయీచ సమీచీ బుద్బుదా లతా. అని కలదు. వావిళ్ల వారి తెలుఁగు లిపి ప్రతి పుట 430. 3. నలువురు — చ.ద.య శ ష ప్రతులలో లేదు. 4. వారలను నాయట్ల శాపవిముక్తలం జేసి —— ఏ.ఖ

154 1. నాతని కిట్లని యెలుఁగ జెప్పె — ల.

155 1. పాలురపురంబులు —— ఆ ఉ.ఖ.ల.వీ ; పాలకపురంబులు — చ ద.శ ష
2. నగ్నికల్పుండను నొక్కబ్రాహ్మణుం —— ట.వ.

156 1. ఈ పద్యమున డ — ఢ ప్రాసము 2 రూఢిగ — ద.వీ.భాసం.సూ. 3 వలన — పి శ ష. కొన్ని ప్రతులు

157 1. రహితులు—చ.ద.భాసం వీ.శ.ష. 2. లుకా(గాం)వే — వీ.శ.ష. కొన్ని ప్రతులు.

158 వ. ఏము రాగకారణ [1]వికారంబులు గావించిన నవి దనకుం గోపకారణంబు లయిన నతికుపితుండయి బ్రాహ్మణుండు మమ్మేవురను [2]మహోగ్రగ్రాహంబులుగా శపియించిన నమ్మునివరునకు ముకుళిత [3]హస్తలమై యిట్లంటిమి.

159 చ. అలుగుదురయ్య విప్రులు మహాపురుషుల్ [1]పరుషాపరాధముల్
[2]దలిఁగెడువారు ధర్మువులు దప్పక సల్పెడువారు సత్యముల్
పలికెడువారు వారల కపాయము డెందములం దలంచు మూ
ర్ఖులకు విధాతృ[3]చెయ్వున నగున్ దురితంబులు దుర్యశంబులున్.

160 వ. కావున మాచేసిన [1]యజ్ఞానంబు సహించి మాకు శాపమోక్షంబుఁ బ్రసాదింపు మనిన నవ్విప్రుండును గరుణించి యెవ్వండేని మీచేత గృహీతుండయి [2]మీయున్న జలాశయంబు మిమ్ము వెలువరించు నాతండ మీకు శాపమోక్ష[3]కారణుం డగుననిన.

161 సీ. అట్టి మహాబాహుఁ డత్యంతబలుఁ డెవ్వఁ డగునొక్కొ యనుచు నేమరుగుదెంచు
వారము త్రైలోక్య [1]వర్తి నంబుజభవ[2]ప్రభవు నారదుఁగని భక్తితోడ
మ్రొక్కిన మమ్మునమ్ముని చూచియిట్లేల వగఁబొంది [3]కందినవారలనియు
నడిగి మావృత్తాంత మంతయు మాచేతవిని విప్రునలుకయు విధికృతంబుఁ

ఆ. గ్రమ్మఱింప [4]లావె కావున దక్షిణ, జలధితీరమునఁ బ్రశస్తపంచ
తీర్థములకు నేఁగి ధృతినందు [5]నూఱేఁడు,లుండుఁ డట్లుమీర లుండునంత.

158 1. విధానంబులు — ఓ.జ.య 2 మహోగ్ర గ్రాహంబులుగా — పెక్కు ప్రతులు. 3. హస్తులమై—పెక్కు ప్రతులు ; కరకమలలమై—ట.మ.వ.భాసం.

159 1. పురుషాపరాధముల్ — పెక్కు ప్రతులు. 2 దలఁగెడువారు — అ.ఆ.ఐ. య.ల.వీ. 3. చేతనయగున్ — ఐ గ

160 1. యపరాధంబు—ఋ. 2. మిమ్ముల జలాశయంబు వెలువరించు—కొన్ని ప్రతులు. 3. కరుండగు — ఋ.ఖ.చ.ద.వీ.శ ష ; ణంబు సేయంగారణంబగు ననిన — ర.

161 1. వంద్యు — భాసం స. 2 సద్భుఁనారదుఁగని సవినయముగ — గ$_1$.చ.ద. భాసం.మ.వీ శ.ష. 3. కుందినవారలు — ఔ.ల; వందినవారలు — కొన్ని ప్రతులు. 4. రాదు గావున — ఆ.ట; గలమె - న ; గలరె - ఙ. 5. నూరేండ్లునుండుడట్లు — కొన్ని ప్రతులు.

162 క. జనమతుఁడు పాండుతనయుఁడు, ధనంజయుఁ డశేషతీర్థదర్శనకాంక్షం
జనుదెంచి మీకు దయ న, మ్మునిచెప్పిన యట్ల శాపమోక్షము సేయున్.

163 వ. అనిన నన్నారదువచనం[1]బులు విని యచ్చి మహోగ్రగ్రాహములమై భవదా
గమనంబు [2]ప్రతీక్షించుచు నిప్పంచతీర్థంబులనుండి నేఁడు నీకారణంబునం
గృతార్థుల మయితి మనిన నర్జునుండును గరుణాయత్తచిత్తుండయి [3]వంద
చెప్పిన యన్నలువురకు శాపమోక్షణంబు సేసిన నమరకన్యక లతిహర్షంబున
నమరేంద్రనందను దీవించి దేవలోకంబున కరిగి రది మొదలుగా
నిప్పంచతీర్థంబులు [4]నారీతీర్థంబులునాఁ బరగె నర్జునుండును గ్రమ్మఱ
[5]మణిపూరపురంబునకు వచ్చి రాజ్యలీల సుఖంబుండి చిత్రాంగదయందు
బభ్రువాహనుండను [6]పుత్త్రుం బడసి చిత్రవాహనునకు వంశ[7]కరుంగా నిచ్చి
వానివీడ్కొని గోకర్ణంబుఁ జూచుచుఁ బశ్చిమసముద్రపార్శ్వంబునఁ
బ్రభా[8]సంబను తీర్థంబు[9]నకుఁ జని యందులకు [10]ద్వారవతి పురంబు[11]కుఱం
గలి యని విని.

164 సీ. అందుల[1]కేఁగి యే నిందీవరశ్యాము నరవిందనాభు నంబురుహనేత్రు
సన్మిత్రుఁ జూచి నాజన్మంబు సఫలంబు సేయుదు నఘములు వాయఁబోలె
నదియునుం గాక మున్ గదుఁడను వానిచే వింటిఁ దిలోత్తమకంటె రూప
వతి [2]యట్టె సద్గుణాన్విత యట్టె నాకట్టి భద్రేభగమన సుభద్రఁ జూచు

ఆ. వేడుకయును గలదు విష్ణుభట్టారకు, దయనభీష్టసిద్ధి దనరు [3]ననుచుఁ
దద్ద సంతసిల్లి తద్ద్వారకాపురి, కరుగ నిశ్చయించె నర్జునుండు.

163 1. బున భవదాగమనంబు - పెక్కు ప్రతులు. 2 నిరీక్షింపుచు – గ. 3. నంద చెప్పిన - కొన్ని ప్రతులు 4. నారీతీర్థంబులు — కొన్ని ప్రతులలో లేదు 5. మణలూరు – చ.ద.శ.ష. 6 కొడుకుం బడసి - కొన్ని ప్రతులు. 7. కరుం డుగా - కొన్ని ప్రతులు. 8. స యను – కొన్ని ప్రతులు. 9. గనియందులకు - కొన్ని ప్రతులు. 10. ద్వారావతి, ద్వారకా – అని పాఠములు. 11. కుఱంగట, కుఱంగటి - గి.చ.ద.ర.శ ష.

164 1. కరిగి - కొన్ని ప్రతులు. 2 యఁట...... యఁట – ద.శ.ష ; యటె...... యటె — పీ. కొన్ని ప్రతులు. 3. ననుచు — పెక్కు ప్రతులు ; ననియె - వా; ననియు - చ.ద.పీ.శ.ష.

165 వ. మఱియు నప్పురంబునం [1]దన్నొరు లెఱుంగకుండవలయు ననియు యాదవులు యతుల[2]కతిభక్తు లనియును [3]మనంబునం దలంచి కృతకయతివేషధరుండయి.

166 క. పరమబ్రహ్మణ్యు జగద్గురు గరుడధ్వజు ననంతగుణు నేకాగ్ర
స్థిరమతియై నిజహృదయాంతర[1]సుస్థితుఁ జేసి భక్తిఁదలఁచుచు నుండెన్.

167 క. నరునునికి యెఱిఁగి కృష్ణుఁడు, తిరముగ దయతోఁ బ్రభాసతీర్థమునకు నొ
క్కరుఁడ చనుదెంచె సర్వేశ్వరుఁ డెప్పుడు భక్తులకుఁ బ్రసన్నుఁడ కాఁడే.

—: అర్జునుండు ద్వారకానగరంబునకుఁ జనుట :—

సం. 1-210-4

168 వ. ఇట్లు దనకడకు వచ్చిన [1]యాదిదేవునకు [2]దేవకీనందనునకు నతిసంభ్రమంబున నమస్కరించి పురందరనందనుం డానందజలభరితనయనుండయి యిట్లనియె.

169 ఉ. ద్వాదశమాసికవ్రతము ధర్మవిధిం జలుపంగ నేఁగి గం
గాదిమహానదీ హిమవదాదిమహాగిరిదర్శనంబు మీ
పాదపయోజదర్శనముఁ బన్నుగఁ జేయుటఁ జేసి పూర్వసం
పాదితసర్వపాపములుఁ బాసె భృశంబుగ నాకు నచ్యుతా.

170 వ. అనిన విని నగుచు నబ్జనాభుం డర్జును నతిస్నేహంబునం గౌఁగిలించుకొని యెల్ల[1]వారల కుశలంబును నడిగి యాతని తీర్థాభిగమన[2]నిమిత్తంబును సుభద్రయందు బద్ధానురాగుండగుటయు నుపలక్షించి ద్వారకాపురంబునకుఁ దోడ్కొని యరిగి.

165 1. దన్యులు తన్నెఱుంగకుండను — ర. పెక్కు ప్రతులు. 2. కువిధేయు లనియు — చ ద.శ.ష. 3. మనంబునందలచి — పెక్కుప్రతులలో లేదు.

166 1. సంస్థితు — వ.

168 1. యాదిదేవుండయిన — ఐ.గ.చ.ట.ద య,ల వీ.శ.ష 2. దేవకీనందనునకు — కొన్ని ప్రతులలో లేదు.

170 1. వారి కుశలంబడిగి — పెక్కు ప్రతులు. 2. నిమిత్తంబడిగివిని — ల.

171 ఉ. భ్రాజితశాతకుంభగృహపంక్తులఁ బుష్పితవల్లివేల్లితో
ర్వీజ వనావృతిన్ విమలవిద్రుమవజ్రవిచిత్రవేదికా
రాజిఁ గరంబు రమ్యమగు రైవతకాచలకందరంబునన్
రాజకులైకసుందరుఁ బురందరనందను [1]నుంచి లీలతోన్.

172 క. శ్రీపతి గడునెయ్యంబున, నాపోవక పార్థునొద్ద నారాత్రి ప్రియా
లాపములఁ దగిలి యుండెను, దీపమణుల్ వెలుఁగ భువన[1]దీపుఁడు దానున్.

173 వ. ఇట్లు పరమపురుషులయిన నరనారాయణులు దమపూర్వజన్మ సహవా
సంబున యట్లప్పుడు పరమానందంబునఁ బరస్పరప్రియమధురసంభాష
ణంబుల నొక్కటనుండి యారాత్రి సలిపి రంతఁ బ్రభాతంబ వాసుదేవుండు
వాసవనందను నందయుండం బంచి కాంచనరథారూఢుండయి పురంబు
నకుం జని పౌరజనప్రధానసమక్షంబున [1]రైవతకమహోత్సవంబు
ఘోషింపం బంచిన.

174 చ. పొలుపుగఁ బూసి కట్టి తొడి భూరివిభూతి ప్రకాశితంబుగాఁ
గలయఁగఁ దత్పురీజనులు కాంస్య[1]మృదంగ[2]ముకుందవేణుకా
హాళ[3]పటహధ్వనుల్ చెలఁగ నాటలుఁ బాటలు నొప్ప నెల్లవా
రలుఁ జని చేసి రర్చనలు రైవత[4]కాద్రికి నుత్సవంబుతోన్.

175 చ. గురుకుచయుగ్మముల్ గదలఁ గ్రొమ్ముడు[1]లందుల పుష్పముల్ పయిం
దొరఁ[2]గ నిదాఘబిందువితతుల్ [3]చెదరన్ మదిరామదంబునం

171 1. నుంచెఁ బ్రీతితో — ల.వీ.శ ష.స. కొన్ని వ్రాఁతప్రతులు.

172 1. దీపకుఁడంతన్ — భాసం.వీ.

173 1, రైవతకాద్రికి — బు.ప.

174 1. మృదంగకశంఖభేరి — చ.ద.భాసం.వీ.శ.ష. 2. నినాదమొప్పగా — ఏ.
3. మురళీ — డ. 4. కాచలకందరంబునన్ — ఓ.

175 1. లందలి — గ్రి$_1$.చ ద.శ.ష. 2. గగఘర్మబిందు — ఉ. 3. చెలఁగన్ — అ

బరవశలయ్యు నింపెసఁగఁ బాడుచుఁ దాళము గూడ [4]మెట్టుచుం
దరు[5]ణియ లొప్పనాడిరి ముదంబునఁ [6]దమ్ము జనాలి మెచ్చఁగన్.

176 సీ. సారణ [1]సత్య కాక్రూర [2]విదూరథ సాంబ సంకర్షణ శంబరారి
భానుసుషేణోగ్రసేన శైనేయానిరుద్ధ హార్దిక్య గదోద్ధవాది
యాదవు లధికప్రమోదులై యొక్కటఁ దరుణులుఁ దారును గరికరేణు
హయశిబికారూఢులయి తదుత్సవమున కరిగిరి మఱి జగద్గురుఁడు గృష్ణుఁ

ఆ. డింద్రలీలతో నుపేంద్రుండు రుక్మిణీ, దేవి మొదలుగాఁగ దేవులెల్ల
[3]నొప్పుతోడ రాఁగ నప్పర్వతమునకుఁ, జనియె సకలజనులుఁ[4]దనకు నెరఁగ.

177 వ. ఇట్లరిగి జనార్దనుండు ధనంజయుం దలంచి తత్సమీపగతుండయి [1]తోడ్కొని యాతనికి నప్పర్వతరమణీయప్రదేశంబు[2]లం జూపుచు విహరించి యొద్దఱు నొక్క విమలమణివేదికయం దభిమతసంభాషణంబుల నుండునంత.

178 చ. క్వణ[1]దణుకింకిణీకలితకాంచనకాంచికలాపముల్ రణ
న్మణికలనూపురంబులు [2]సమధ్వని నొప్పఁగ భక్తిఁ బాదచా
రిణి యయి కన్యకాజనపరీత సుభద్ర తదద్రిపూజన
[3]ప్రణతులు సేసె నింద్రసుతుఁ బార్థు నిజేశ్వరుఁగాఁ దలంచుచున్.

4 బెట్టుచుం, దట్టుచుం — అని పాఠములు. 5 ణులునొప్పనాడిరి — ఋ.ఓ.చ.ద.భాసం.ర.వీ శ.ష. 6 కాంతులు తమ్ముఁజూడగన్, గాంతలు తమ్ము చూడగన్, పౌరులు తమ్ముఁజూడగన్ — అని పాఠములు.

176 1 సాత్యకాక్రూర - శ.ష. పెక్కు ప్రతులు. 2 విదూరణ — కొన్ని ప్రతులు. 3. నొప్పితోడరాగ — పెక్కు ప్రతులు. 4. సన్నుతింప - ఔ.వ ; సంతసిల్ల — ఖ ; నొనరనడవ — ల.స.

177 1. తోడ్కొని — పెక్కు ప్రతులలో లేదు. 2 లు జూపుచు — కొన్ని ప్రతులు.

178 1 దురుకింకిణీ - ఏ.య ర ; దనుకింకిణీ - చ.ట.డ బ.వీ.శ.ష. 2. సమద్యుతి నొప్పసభక్తి — స ; సమధ్వని మ్రోయుచునుండ — ఉ.ఋ.ఓ.న.ల. 3. ప్రణుతులు సేసె — ర.

179 ఉ. దాని సుభద్రఁగా నెఱిఁగి తత్క్షణజాతమనోజసంచల
న్మానసుఁడైన యవ్విజయు మానుగఁజూచి [1]మునీంద్ర నీకుఁ జ
న్నే నలినాక్షులందు [2]మది నిల్పఁగ నంచును మందహాసగ
ర్భాననుఁడై రథాంగధరుఁ డాతని కిట్లనియెం బ్రియంబునన్.

180 వ. నీవు సుభద్రయందు [1]బద్ధానురాగుండ వగుట తొల్లియు నేనెఱుంగుదు నోడకుండుము నీకోర్కి [2]వసుదేవదేవకీదేవులకుం జెప్పి సఫలంబు సేయుదు నని యర్జునునకు హృదయానందంబుగాఁ బలికి యప్పుడ వడిగల చారుల [3]రావించి ద్వారవతియందర్జునుండున్నవాఁ డ[4]ను కుశలవార్త ధర్మజున కెఱింగింప నింద్రప్రస్థ పురంబునకు [5]బుచ్చియున్నంత నచ్చటికి వచ్చి బలదేవాదియాదవు లతిభక్తులై యతియ కాఁ[6]వగచి యర్జునునకు నమస్కరించి యాతనివలన సర్వతీర్థంబులుఁ దత్సేవాఫలంబులును విని సంతసిల్లి యివ్వర్షా[7]కాలంబు మాయందయుండి చాతుర్మాస్యంబు సేసి మమ్ముం గృతార్థులం [8]జేయుండని ప్రార్థించి పార్థుం దోడ్కొని చని వానికి నన్న [9]పానాదివిధులం [10]బరిచరింప సుభద్రంబంచి [11]కన్యాపురంబునందు నివాసంబు[12]సేసిన.

—: అర్జునుండు యతిరూపంబున కన్యాపురంబున నుండుట :—

సం. అను 1—114—64 పంక్తి

181 క. అందు ధృతిమందరుండు పురందరనందనుఁడు దనకు [1]రమణిగుణశ్రీ
సుందరి సుభద్ర నెయ్యం,బొందఁగఁ బరిచర్య సేయుచుండఁగ నుండెన్.

179 1, యతీంద్ర – అ. 2 నుతి – ఏ.న.ర

180 1. బద్ధస్నేహుండవగుట – పెక్కు ప్రతులు. 2. దేవకి వసుదేవులకుం జెప్పి – మ.ర. 3. రావించి గోప్యంబున ద్వారవతి – ప ల.స. 4 ని – కొన్ని ప్రతులు. 5. బంచి – పెక్కు ప్రతులు. 6. దలంచి – ఈ.ఐ. 7. కాలం బిందయుండి – కొన్ని ప్రతులు; కాలంబు మాయొద్ద (న) యుండి – ఏ.ఓ. 8. జేయుమని – పెక్కు ప్రతులు. 9. పానవిధులొనర్ప – ఓ. 10 పచరింప – అగ్ని$_1$ య 11. కన్యాంతః పురంబునందు, కన్యాగారంబునందు — అని పాఠములు. 12. చేయించిన — వ.

181 1. రమ్యగుణశ్రీసుందరి — పి.స.ల ; రమణిగుణశ్రీసుందరి — ఆ.ఈ.బు.ఎ.బ. భాసం.య.ర.న ; రమణ – వా. కొన్ని ప్రతులు.

182 క. ధీరుఁడు యతిరూపంబున, [1]నారఁగ నిందున్న యాతఁడర్జునుఁడని స
త్యారుక్మిణులకుఁ జెప్పె ము,[2]రారాతి రహస్యమున ననంతప్రీతిన్.

183 చ. అలయక[1]నాఁడునాఁటికి లతాంగి [2]యపూర్వములైన భోజనం
బులు గడుభక్తిఁ బెట్టుచు నపూర్వ[3]ములైన [4]వపుర్విలాసయు
క్తులు వెలయించుచుం ముదముతోఁ జెనిచెన్ [5]మఱినాఁడునాఁటి క
గ్గల మగుచుండ నెయ్యమును గామవికారము సవ్యసాచికిన్.

184 వ. [1]మఱియును.

185 సీ. అలినీలకుంతలుం డనియును హరి నీలసమవర్ణుఁ డనియు నాజానులంబి
తాయతస్థిరబాహుఁ డనియు[1]ను రక్తాంతనలినదళాకారనయనుఁ డనియు
నుత్తుంగఘనవిశాలోర[2]స్కుఁడనియును గవ్వడి యనియును గరము వేడ్క
విన్వచ్చు నెప్పుడు [3]విని యెదునది దనవిన్నట్లు యతిఁజూచి వీఁడు విజయుఁ

ఆ. డొక్కొ యనుచు సంశయోపేతచిత్తయై,యుండి [4]యుండనోపకొక్క నాఁడు
భోజనావసానమున నున్న య[5]మ్మునిని, కిందువదన ప్రీతి నిట్టులనియె.

182 1. నారయనిందున్నవాఁడు — స.ల. 2. రారి రహస్యమున దానినంతయు ప్రీతిన్ — న.ర.

183 1. నాఁటినాఁటికి — గ్రి$_1$.వి. 2 మనోహరమై — జా స. 3. విలాస విశేషభక్తి యుక్తులు — ఓ.క.ఖ.న.బ.య.ల. 4. వచోవిలాసయుక్తులు — వ. 5. మదినాడు నాటికి — ఆ.న.మ.ల.స, మరినాడు నాటికి — ఉ.ఋ.ఐ.ఓ.బ; మఱునాఁడు నాఁటికి — వా. కొన్ని ప్రతులు.

184 1. కొన్నిటలేదు.

185 1 నురక్తాంతనలిన — పెక్కు ప్రతులు; నారక్తాంత — వా. కొన్ని ప్రతులు. 2. స్థలుఁడనియు గవ్వడి — అ.ఆ.ఎ.ఒ.ఓ.డ.బ. 3. వినియుండునది — ఉ.ల.వి; విని మఱియది — గ్రి$_1$.చ.ద.శ.ష. 4 యుండి యోపకొక్కనాడు — ఉ. 5 మ్మునికిట్టులనియెఁ ప్రీతినిందువదన — గ్రి$_1$.చ.ద.ఖాసం.వి.శ.ష.

186 వ. మునీంద్రా [1]నీయాడని తీర్థంబులుం జూడనిపురంబులు నెఱుంగని రాజకులంబును [2]లేదని విచా[3]రింతు.

187 సీ. అమరావతికి [1]నెనయనంగ నివ్వసుమతిం బరగు నింద్రప్రస్థపురవరంబు
చూచితె పాండు[2]సుతు లందు సుఖమున్న వారె మాయత్తయంభోరుహాక్షి
కుంతీమహాదేవి [3]కుశలయే [4]యమ్మహావీరుం డర్జునుండు జితారి తీర్థ
గమ[5]నోత్సుకుం డయ్యెం గ్రమ్మఱి వచ్చెనే యెఱుంగుదురేని నాకెఱుంగం
జెప్పం

ఆ. దనిన నేన చూవె యయ్యర్జునుండ నీ,యొద్ద నివ్విధమున నున్నవాఁడఁ
దరుణి నీకు నాకు ధరణీధ[6]రుండను, జలజభవుఁడు సేసె సంగమంబు.

188 వ. బ్రాహ్మంబు మొదలుగాఁగల యెనిమిదివివాహంబులయందును గాంధర్వరాక్షసంబులు క్షత్త్రియులకు నుత్తమవివాహంబులు గావున నిది గాంధర్వవివాహం[1]బున కవసరం బనిన సుభద్ర లజ్జావనతవదన యయి.

189 తే. [1]నన్ను నీ సర్వులెల్ల నిందున్నవారు, [2]వారయెఱిఁగి చేయుదురు వివాహమనుచు
వనజనే[3]త్ర [4]యంతఃపురంబునకుఁ జనియె, నరిగెఁ దనలతాగృహమున కర్జునుండు.

186 1 మీ - పెక్కు ప్రతులు. 2 లేదని - వా 3 రింతుకావున నొక్కటి యడిగెదనని యిట్లనియె - ఏ

187 1. నెనయనగ బొల్పెసగుచుబరగు — య. 2. సుతులు సుఖంబున్న - చ.ద.శ.ష. 3. కుశలినియే మహావీరుఁడ — ఋ.ఓ.గ్రి$_{1}$.ద.పీ.శ.ష; కుశలియే — కొన్ని తాళపత్ర ప్రతులు 4. మఱి మహావీరుడ — అ.ఐ.ఓ.ఔ.క.డ.మ.ల.స. 5. నోత్సుంకుండయ్యె - పెక్కు ప్రతులు; నోద్యతుండయ్యె - వా; నోన్ముఖుండయ్యె — ఋ ఏ.ఐ.ఓ.క.జ బ.భాసం మ.వ.పీ స. 6 రుండును — వా. కొన్ని ప్రతులు; రుండను — అ.ఓ.ఖ.డ.పీ

188 1. బునకు సమయంబనిన — క.గ్రి$_{1}$.ద.భాసం.పీ.శ.ష.

189 1. నన్ను నీకియ నర్వు లిందున్నవారు - క ల. 2. వారలెరిగి — కొన్ని ప్రతులు. 3 త్రి — పెక్కు తాళపత్ర ప్రతులు. 4 యంతఃపురంబునకు — పెక్కు ప్రతులు; కన్యాపురంబునకు — వా.శ; కన్యాగారమునకు, కన్యాగృహమునకు — అని పాఠములు.

—: అర్జునుండు సుభద్రను వివాహం బగుట :-

సం. అను 1-144-270 పంక్తి

194 వ. ఇట్లు వాసుదేవుండు వసుదేవాక్రూర సారణసాంబ సాత్యకిసహితంబుగా
నంతర్ద్వీపంబుననుండి వచ్చిన యనంతరంబ యమరావతినుండి యమరసిద్ధ
సాధ్యమునిగణపరివృతుండై యమరేంద్రుండు వచ్చె నంత బృహస్పతి
యిచ్చిన [1]యుత్తమలగ్నంబున నగ్నియమ[2]నిర్ఋతివరుణవాయు ధన
[3]దేశానాదిసురవరులు నత్రిభృగునారదవసిష్ఠవామదేవ ప్రభృతిమహాముని
లును సదస్యులుగాఁ గశ్యపప్రజాపతి హోమకర్తగా నరుంధతియు
శచియు సత్యభామయు రుక్మిణియు నప్సరోగణంబులతోడం బురంధ్రీ
కార్యంబులు [4]నిర్వహింప సుభద్రార్జునుల వివాహమహోత్సవం బతి
రమ్యం బయ్యె నంత.

195 తరువోజ. అనిమిషప్రభుండు నిజాత్మజు ననఘు నర్జునుఁ బ్రీతితో నభిషిక్తుఁ జేసి
[1]మనుజేంద్రుఁ గాంచనమణిమయోత్తుంగమకుటవిభూషణ మస్తకుఁ జేసి
యనుపమకేయూరహారాదిభూషణాభిశోభితుఁ జేసి యప్పుడా నంద
జనితాంబు[2]కణికార్ద్రిచతుస్సహస్రజలరుహంబులు దాల్చె[3]సమ్మదం
బెసఁగ.

196 మాలిని. నరున[1]కు దయ నిట్లానంద మొందించి యింద్రుం
డరిగె దివికి దివ్యానంతరత్నాంశుజాల
స్ఫురితసురవిమానంబుల్ నభోభాగ మెల్ల
[2]న్మెరసి వెలుఁగుచుండన్ నిర్జరశ్రేణితోడన్.

194 1. శుభ — కొన్ని ప్రతులు, యుత్తమ — పెక్కింట లేదు. 2. నిర్ఋతి — పెక్కు ప్రతులలో లేదు 3. దాదిసురవరులు — కొన్ని ప్రతులు. 4. సేయ — పెక్కు ప్రతులు.

195 1. మనుజేంద్రుగా మణిమయసముత్తుంగమకుటవిభూషితమస్తకు జేసి — అ.ఈ.ఖ.ర. 2. కణసాంద్రచతుస్సహస్ర — ర 3. సమ్మతులెసఁగ — ర; సంరంభ మెసగ — అ.

196 1. కొనరనిట్లానంద — బు. 2. న్, మెరసి — ఆ.ఉ.ఓ.డ ద.బ.మ; న్, నెరసి — భాసం.వా శ కొన్ని ప్రతులు.

197 వ. ఇట్లు నారాయణుండు [1]నిజారంభంబు సఫలంబగుటకు సంతసిల్లి సంప్రాప్త
మనోరథుం డయిన యప్పార్థుం గౌఁగిలించుకొని య[2]క్షయ బాణతూణీర
బాణా[3]సన[4]సనాథంబయి పవనజవనహయంబులం [5]బూన్చిన యక్కాం
చనరథంబెక్కి సుభద్రం దోడ్కొని యింద్రప్రస్థపురంబున కరుగుమని
[6]పంచి యనంతరం బంతర్ద్వీపంబున [7]కరిగిన.

198 క. హరి పంచినమార్గంబునఁ, గురువిభుఁడు సుభద్రఁ దోడుకొని చను నెడఁ ద
[1]త్పురపరిరక్షకు లతి భీకరులు [2]పృథుశ్రవసుఁ డాదిగాఁగల వీరుల్.

199 ఉ. వీరుఁడు [1]వీఁడు పాండవుఁడు వృష్ణికులోత్తములైన సీరదై
త్యారు లెఱుంగకుండఁగ మహారథుఁడై తరుణిఁ సుభద్ర సం
భోరుహనే[2]త్రఁ దోడ్కొనుచుఁ బోయె[3]డి నీతనిఁ బోవనిచ్చినన్
[4]ధీరుఁడు మాధవుండు బలదేవుండు నల్గుదు రంచు నడ్డమై.

200 క. వీఁకఁ బఱతెంచి నలుగడఁ, దాఁకిరిఁ గడునలిగి ఘోరతరశరహతి న
మ్మూఁకలువిఱియఁగ నర్జునుఁ, [1]డాఁకరమున నేసె నుగ్రుఁడయి రణభూమిన్.

201 చ. హరితనయుండు పార్థుఁడు రయంబున నందఱ నాహవక్రియా
[1]విరతులఁ జేసి యప్పురము వీథుల వేదుల రమ్యహర్మ్యగో
పురములఁ దద్గిరీంద్ర[2]మణిభూముల భూరితటాకపంకజా
కర[3]నవనందనావళులఁ గాండమయంబులఁ [4]జేసె నీసునన్.

197 1 నిజప్రారంభంబు — కొన్ని ప్రతులు. 2 [illegible] — కొన్ని ప్రతులు. 3 సనోపేతంబయి — ఉ.ప. 4 సన్నద్ధంబై, సన్నాహంబై — అని పాఠములు. 5 బూనిన — కొన్ని ప్రతులు 6. పంచి యంతర్ద్వీపంబున — వా. కొన్ని ప్రతులు. 7. కుంజనియెనంత — కొన్ని ప్రతులు

198 1. త్పురి — కొన్ని తాళపత్ర ప్రతులు. 2. శ్రుతశ్రవసుడాది — ఋ.ఓ.బ

199 1. పాండవుండు యదువృష్ణి — కొన్ని ప్రతులు. 2. త్రి — పెక్కు తాళపత్ర ప్రతులు 3. డు నీతని — భాసం. వీ శ.ష. కొన్ని ప్రతులు 4. ధీరులు — ల.

200 1. డాఁకతమున — అ.క ; మూకలు, ఆకరముగ — తి. (అర్ధబిందువు లేని రూపములు) ; డాఁకరమున — శర.

201 1. విరథుల — కొన్ని ప్రతులు ; విరహుల — గ$_1$.చ ద వీ.శ.ష. 2. తల భూముల — న 3 [illegible]ల నందనావళుల — పెక్కు ప్రతులు. 4. నేసె నీసునన్ — కొన్ని ప్రతులు.

202 క. అమరేంద్రసుతుఁడు దనకుం, గమలాక్షి సుభద్ర [1]రథముఁ గడపఁగ ననిలో
నమితయదుసైన్యముల నశ్రమమున నోడించి లబ్ధజయుఁడయి యరిగెన్.

203 వ. అంత సభాపాలుండు ప్రబలజలధరధ్వానగంభీరభేరీధ్వనిచే నర్జును పరాక్రమం బెఱింగించిన దాని విని యంతర్ద్వీపంబున నున్న బలదేవాది యాదవులందఱు [1]నాక్షణంబ పురంబునకు వచ్చి సభాసీనులయి.

204 క. యాదవుల నాదరింపక, యాదవిఁ [1]దోడ్కొని కిరీటి యరిగెను గంభీ
రోదధిఁ [2]గరముల నీఁదం, గాదనక కడంగె నధికగర్వోద్ధతుఁడై.

205 మత్తకోకిల. ఏల పార్థుపరాక్రమంబు సహింప నాతని నాహవ
వ్యాలు నిప్పుడ పట్టి తెత్తము వాతధూతదవానల
జ్వాలకున్ వనరాశివేల కసంఖ్యయాదవసేనకున్
[1]దేలిపోవక చక్కనయ్యెడు ధీరులెవ్వరు [2]పోరిలోఁ.

206 వ. అని విజృంభించి విలయసమయసముద్ధూతవారాశియుంబోలె ఘూర్ణిల్లుచున్న యాదవవీరుల వారించి వాసుదేవుం జూచి బలదేవుం డిట్లనియె.

207 క. నీ వెఱుఁగకుండ గర్వము, తో విజయుఁడు దా సుభద్రఁ దోడ్కొని బలిమిం
బోవఁగ నంతసమర్థుఁడె, నావుడుఁ గృష్ణుండు రామునకు నిట్లనియెన్.

202 1. తేరుగడపఁగ — ఉ ప ఐ.న వ.

203 1. నక్షణంబ — కొన్ని ప్రతులు.

204 1. గొని పాండుతనయుఁ డరిగెను — ల. 2 జేతుల — స ల.

205 1 దేలిపోవక — పెక్కు ప్రతులు; బేలుపోవక ... వీరులెవ్వరు — స.ల; దీలపోవక — వా. 2 పోరులన్ — పెక్కు ప్రతులు.

208 సీ. భరతకులాగ్రణి పాండవ [1]సింహుండు సర్వధర్మజ్ఞుఁ డాసవ్యసాచి
దనమేనమఱఁదలి ధవళాక్షిఁ దోడ్కొని చనియె నాతని కది చనదె [2]చెపుడ
యప్పార్థుపిఱుఁద మీరరుగంగ వాఁడంత యశ్రమసాధ్యుఁడె యాహవమున
నఖిలాస్త్రవిదుఁడు ద్రోణాచార్యశిష్యుండు జిత[3]కాశియని వానిఁ జెప్ప[4]వినరె

ఆ. వలవ దుడుగుఁ డనిన వామనుపలు[5]కను, వేలఁ గడవ దయ్యె వృష్ణిభోజ
యాదవాంబురాశి యట దనంజయుఁ డవి, జేయుఁ డభిమతార్థసిద్ధిఁబొంది.

-: అర్జునుఁడు సుభద్రాసహితుండై యింద్రప్రస్థపురంబునకుఁ జనుట :-

సం. 1-213-13

209 వ. [1]ఇట్లింద్రప్రస్థపురంబున కభిముఖుండై [2]యానర్తక[3]దేశంబులకుం జని
యందు ముందఱ ముకుంద[4]ప్రేషితులయిన దాశార్హవీరులతో నగణ్యా
రణ్యంబులు గడచుచుఁ బుణ్యతీర్థంబుల [5]నాడుచు నానాజనపదంబుల
విహరించుచు వచ్చి యింద్రప్రస్థపురసమీపంబున

210 ఆ. ఘనభుజుండు నరుఁడు దన[1]తోఁట్లుపట్టుల, విశ్రమించి భువనవిశ్రుతుండు
మతిఁ దలంచి యాత్మహితమగునట్లుగా, నిష్టమున సుభద్ర కిట్టులనియె.

211 వ మన మిట్టిధంబునఁ జనునప్పుడు నిన్నుఁజూచి ద్రుపదరాజపుత్త్రి యప్రి
యంబులు వలుకునో యప్పరమపతివ్రతపలుకు నిక్కువంబగుం గావున
నీవేకతంబ గోపాలబాలికలతో ముందఱ నరిగి యక్కోమలిం [1]గనుమని
పనిచిన సుభద్రయు నిజేశ్వరుపంచినమార్గంబున నింద్రప్రస్థపురంబునకుం
బోయి కుంతీదేవికి ద్రౌపదికి మ్రొక్కిన.

208 1 సింహుండు — ఏ ఐ జ న. 2. చెపుమ — కొన్ని ప్రతులు. 3. వైరియని'
శత్రుఁడని — పాఠములు 4 వినమె — పెక్కు ప్రతులు 5. కులవేల — మ

209 1. అట్లింద్రప్రస్థ, ఇట్లింద్రప్రస్థ — అని పాఠములు 2 అనేక దేశంబులకు —
ఎ.గ్రి$_1$.జ ద.శ ష. 3. దేశంబునకు — కొన్ని ప్రతులు 4. ప్రేరితులైన —
పెక్కుప్రతులు 5. నాడుచు — ర ల వీ స, చూచుచు — వా పెక్కు ప్రతులు.

210 1. తోఁటపట్టుల — ఐ ఔ.క.ఖ గ.మ ల శ.స ; మూలము. క్రోశమాత్రే పురస్యా
సీత్ గోష్ఠం పార్థస్యశోభనం. పి.పి ఎస్ ప్రతి. పుట 1388.

211 1. గని యడుగులంబడుమని పంచిన సుభద్రయు — వీ.శ.ష. కొన్ని ప్రతులు

212 తే. పంకజాక్షి నీపతి ప్రతిపక్షవీర, విజయుఁ [1]డయ్యెడు నీవును వీరపుత్త్రి
జనని వగుమని దీవించె సంతసంబు, తోడ వసుదేవపుత్త్రి నాద్రుపదపుత్త్రి.

213 వ. ఇట్లు ద్రోవదిచేత దీవనలు [1]సేకొని కుంతీదేవియొద్ద సుభద్ర యున్నంత నట యర్జునుండును నసం[2]ఖ్యాతదాశార్హసైన్య[3]సమేతుండై యనేక బ్రాహ్మణాశీర్వాదంబు లెసంగ నింద్రప్రస్థపురంబుం బ్రవేశంబు సేసి ధౌమ్యు[4]నకు ధర్మరాజునకు భీమునకుఁ గుంతీదేవికి మ్రొక్కి తనకు మ్రొక్కిన కవలం గౌఁగిలించు[5]కొని పర[6]మానందంబున నుండు నంత.

214 క. చెలియలు [1]మఱఁదియుఁ జని యి,మ్ముల నింద్రప్రస్థనగరమున నభిమతబంధులయొద్ద నున్నవారని, జల[2]శయనుఁడు విని కరంబు సంతుష్టుండై.

—: శ్రీకృష్ణబలదేవాదులు పాండవులకుఁ గానుకలు తెచ్చియిచ్చుట :—

సం 1—213—23

215 సీ. బలదేవ సాత్యకి ప్రద్యుమ్న వసుదేవు లాదిగా [1]బెరసిన యాదవాగ్ర
గణ్యులుఁ దాను నగణ్యమహావస్తువాహనంబులు గొని వాసుదేవుఁ
డనుజకు నరణ మీ నర్థితోఁ జనుదెంచె హరిరాక యెఱిఁగి ధర్మాత్మజుండు
[2]గరము గారవమునఁ గవలను గృష్ణున కెదురు పుత్తెంచిన [3]నింద్రలీల

---

212 1. డయ్యెడ — య.ర. కొన్ని ప్రతులు.

213 1. వడసి — ఆ.ఏ.ఖ.ర ; గొని - గ్ర$_1$ వీ.శ.ష. కొన్ని ప్రతులు. 2. ఖ్యాదాశార్హ — కొన్ని ప్రతులు. 3. సమన్వితుండై — కొన్ని ప్రతులు. 4 లకు — ఆ.ఋ.ఓ 5. కొని ద్రౌపదీహృదయానురాగకరుండయి పరమానందంబున—వా. 6. మానురాగంబున — కొన్ని ప్రతులు

214 1. మఱఁదియు జనియి, మ్ముల — అ గ.చ జ.ద.భాసం వీ.శ ష ; మఱందియు నుని, మ్ముల — వా. కొన్ని ప్రతులు, 2 జాతుఁడువిని — ఎ.ఐ.ఖ.ర.

215 1. గలిగిన — ఆ.ఈ.ఉ. కొన్నిప్రతులు ; బరఁగిన — భాసం.వీ.శ.ష. కొన్నిప్రతులు. 2. గౌరవంబున భీముఁగవల నాకృష్ణున — స. ఇచ్చట మూలము — తతో యుధిష్ఠిరోరాజా శ్రుత్వా మాధవమాగతం, ప్రతిగ్రహార్థం కృష్ణస్య యమౌ ప్రస్థాపయద్గృహాత్. పి పి.ఎస్. ప్రతి.పుట 1395 3. ముదముతోడ — ఏ.జ.ట.బ.

ఆ. నిందువంశ[4]విభుఁ డుపేంద్రుఁ డింద్రప్రస్థ,పురము సొచ్చె సతివిభూతి[5] మెఱసి
యనుజవరులతోడ నంతఁ బ్రత్యుద్గతుం,డై యుధిష్ఠిరుండు హర్ష మెసఁగ.

216 వ. వసుదేవాది యాదవవృద్ధుల కెల్ల మ్రొక్కి బలదేవవాసుదేవ సాత్యకి సారణ ప్రద్యుమ్నాదుల నుచిత[1]ప్రియపూర్వకంబున సత్కృతులం జేసిన.

217 ఉ. ఆనకదుందుభి[1]ప్రభృతియాదవులుం గురుముఖ్యులున్ మృదం
గానకదుందుభుల్ సెలఁగ నత్యనురాగముతో నిరంతర
శ్రీనుతు లొప్ప నుత్సవము సేసిరి సప్తదినంబు లిష్టస
[2]మ్మానములన్ మహీసురసమాజ[3]సమీహిత[4]పూజనంబులన్.

218 వ. [1]అంత.

219 క. నిరుపమపరార్ధ్యరుచిసుం,దరరత్నావళుల శోభితము లగువానిన్
వరదుఁడు సహస్రసంఖ్యా,భరణంబులఁ జార్థునకు సుభద్రకు [1]నిచ్చెన్.

220 వ. [1]మఱియును.

221 సీ. అవిరళ[1]చరితదానార్ద్ర గండస్థలగజసహస్రంబును గనకరత్న
రచితమై తురగసారథి [2]సహితంబైన రథసహస్రంబును రమ్యభూష
ణాలంకృత స్త్రీసహస్రంబుఁ గాంచనశిబికాసహస్రంబుఁ జిత్ర[3]లలిత
గతినొప్పు నేనూఱు [4]గాడిదలను సింధు బాహ్లిక కాంభోజ పారసీక

4. వరుదుపేంద్రు — ఎ.ప.ఐ ఖ.గ న ర. 5. మెఱయ — ఖ.న.ర.

216 1. ప్రతిపత్తి — ఒ.

217 1. ప్రముఖ — క.ట.ల 2. న్మానములన్ — కొన్ని ప్రతులు. 3. సమాహిత — అ.ఈ.ఎ.ఓ.గ.డ. 4 కార్యపూజలన్ — ఓ.

218 1. కొన్నిట లేదు.

219 1. నొసఁగెన్ — వ.

220 1. కొన్నిట లేదు.

221 1. గళిత, స్ఫురిత — అని పాఠములు. 2. సమేతంబైన — ఉ.ప.ఖ.న.ల.వ. 3. రూప, లీల — అని పాఠములు. 4. గాడి(ద)దెలను — అ.ఆ.ఇ.ఊ.ఎ.ఐ. ఓ ఔ.ఖ.త ప.ర; గాడిలు మఱిసింధుజ — ఈ.గ. గ[1].జ.ద.వి శ.ష. శర.సం, గార్దభంబులు — వీ; ఖరములు మరి — క.ల; ఘనతరోష్ట్రంబులు — బ;

ఆ. జాతమైన తురగశతసహస్రము లక్ష,[5]గోధనంబు నధికఘోరవీర
[6]దర్పయుక్తులైన దశలక్షదాశార్హ,వరుల నరణ మిచ్చె వామనుండు.

222 క. క్రమము[1]నను గొంతిదేవిని, యమనందను భీముఁగవల నాద్రౌపది ను
త్తమరత్నాభరణాదుల, నమరఁగ వేర్వేఱ నెయ్యుఁడయి పూజించెన్.

223 వ. మఱి[1]యు బలదేవాదియాదవముఖ్యులెల్ల సుభద్రార్జునులం బూజించి పాండవులచేతం బ్రతిపూజితులై ద్వారవతికిం జని రుపేంద్రుం డింద్రనందనుతోడి యిష్టవినోదంబుల నింద్రప్రస్థపురంబున [2]నుండెనంత

—: అభిమన్యుప్రభృతుల జననము :—

సం. 1—213—58

224 ఉ. ధన్యుల కాసుభద్రకు శతక్రతుపుత్త్రున కుద్భ[1]వించె స
[2]మ్మాత్మ్యయశుండు పుత్త్రుఁ డభిమన్యుఁడు [3]వైన్యవిభుం డనన్య సా
మాన్య [4]పరాక్రమప్రబలమాన్యుఁడు పుణ్యచరిత్రుఁ డన్యరా
జన్యభయంకరుండు [5]రణశౌర్యుఁడు పాండవవంశకర్తయై.

గంధర్వహయంబులు — నభాసం ఇచ్చట మూలము. తథైవాశ్వతరీణాంచ దాంతానాం వాతరంహసామ్. పి పి ఎస్. ప్రతి. పుట 1398. 5. గోగణంబు — ఉ. 6. దర్పయుక్తులైన దాశార్హపతులను, మరవెకరణమిచ్చె మాధవుండు — క.

222 1 నఁగుంతీదేవిని — పి శ.ష. కొన్ని ప్రతులు.

223 1 యు వసుదేవ బలదేవాది — కొన్ని ప్రతులు. 2 నుండునంత — కొన్ని ప్రతులు

224 1. విల్లె — ఆ.డ.వ. 2. న్మాన్యయశుండు — కొన్ని ప్రతులు. 3. సూర్యనిభుండు — ప ; ధైర్యఘనుండు — మ. 4. పరాక్రముండు శతమన్యుని పౌత్త్రుఁడు పోరనన్యరాజన్య—ఉ.న ; పరాక్రముండుశతమన్యుని పౌత్రుఁడు పుణ్యుఁ డన్యరాజన్య—ప ; పరాక్రమ ప్రబలమాన్యుఁడు—ఆ క.గ$_1$.ట.డ ద.వీ శ.ష య ర ; పరాక్రమ ప్రబలమన్యుఁడు — వా. కొన్ని ప్రతులు. 5. పటుశౌర్యుఁడు — ల.వీ.

225 చ. సుతజననోత్సవంబున విశుద్ధయశుండు యుధిష్ఠిరుండు సం
భృతహృదయప్రమోదుఁడయి పెంపున నిచ్చె సువర్ణభూషణ
ప్రతతు[1]లు గోధనాయుతము బ్రాహ్మణముఖ్యులకున్ నిరంతర
వ్రతులకు వేదవేదులకు వారిజసంభవు [2]నట్టివారికిన్.

226 వ. ఇట్లుదయించిన యభిమన్యుండు దల్లిదండ్రులకు సకలజనులకు నానందం
బొనరించుచు ధౌమ్య[1]నిర్మితజాతకర్మచౌలోపనయనుండయి [2]పెరుఁగుచు.

227 మత్తకోకిలము. ఆదిఁ గోలెను గృష్ణుచే దయ[1]నాదృతుండయి ధౌమ్యుతో
వేద [2]మంగయుతంబుగాఁ జదివెన్ ధనంజయుతో ధను
ర్వేద మిమ్ముగ నభ్యసించెఁ బ్రవీర[3] వైరిపతాకినీ
భేదమార్గము లెల్ల నేర్చె [4]నభేద్యవిక్రమసంపదన్.

228 వ. అంత ద్రుపదరాజనందనయుం గ్రమంబునఁ బాండురాజనందనులవలనఁ
బ్రతివింధ్య శ్రుతసోమ శ్రుతకీర్తి శతానీక శ్రుతసేనులను [1]వారిఁ
బంచోపపాండవులను సుపుత్త్రులం బడసిన.

229 క. [1]సుతవంతులయి విశుద్ధశ్రుతనయవంతులయి పాండుసుతు లతుల [2]గుణా
న్వితులు జగజ్జననుత [3]వి, శ్రుతులు మహారాజ్యలీల సుఖమున్నంతన్.

---

225 1. లతోదరత్నములు — ఐ. 2. నంత, వంటి — అని పాఠములు.

226 1. నిర్వర్తిత — ఉ.ల. 2. పెరిగి, పరగి — అని పాఠములు.

227 1. నాదృతుండయి — ల. 2. మర్థయుతంబుగా — అ. 3. వైరిసమూహాని. ర్భేద — ల. 4. నుపేతవిక్రమసంపదన్, నుపేంద్రవిక్రమసంపదన్ — అని పాఠములు.

228 1. నేవురసుపుత్రుల — గ$_1$,చ.భాసం.వీ.శ ష.

229 1. మతిమంతులయి — ఏ.న. 2. గుణోన్నతులు — కొన్ని ప్రతులు; గుణో న్నత కీర్తిసమేతులు వి/శ్రుతులు — వ. 3. విశ్రుతచరితులు, రాజ్యపేల — పెక్కు ప్రతులు.

230 చ. ఉరుతరదావపావకశిఖోత్కలిత[1]శ్వసనంబులున్ [2]సితే
తరగతి తీవ్రతిగ్మకరధామసహస్రము[3]లుఁ బహుప్రవా
హరహితనిమ్నగాతతులు నై కడుదీర్ఘములై నిదాఘవా
సరములు సర్వజీవుల కసహ్యము లయ్యెను దారుణంబులై.

231 వ. అట్టి ఘర్మ[1]దివసంబులు సహింపనోప [2]కర్జునుం డొక్కనాఁడు కృష్ణున కిట్లనియె.

232 చె. జలరుహనాభ రమ్యగిరి[1]సానువనంబుల వేఁటలాడుచున్
[2]జలుపుద మీ నిదాఘదివసంబు[3]ల నీవును నేను [4]నున్మిష
న్నలినరజస్సుగంధియమునా[5]హ్రదతుంగతరంగసంగతా
నిలశిశిరస్థలాంతరవినిర్మితనిర్మలహర్మ్యరేఖలన్.

233 వ. అని పురందరనందనుండు గోవిందునను[1]తంబు వడసి మిత్రామాత్య భృత్యసమేతులయి యిద్దఱు నరిగి [2]యథారుచిప్రదేశంబుల [3]విహరించుచు నొక్కనాఁడు ఖాండవ[4]వనసమీపంబున నొక్కచందనలతా [5]భవన చంద్రకాంతవేదికయందు [6]మందశీతలసురభిమారు[7]తం బనుభవించుచు నిష్టకథావినోదంబుల నుండునంత.

230 1. శ్వసనంబులన్ – కొన్ని ప్రతులు ; శ్వసనంబులై – ఆ ; శ్వసితంబులున్ – స
2. నిరంతరగతి — కొన్ని ప్రతులు. 3. లన్ – కొన్ని ప్రతులు ; లై – ఆ

231 1. దివసంబులయందర్జునుండొక్క – గ$_{1}$.చ.ద.వీ.శ.ష 2. కయర్జునుండొక్క – కొన్ని ప్రతులు.

232 1. సానుతలంబుల – ఋ. 2. జలుపుదమే – ఔ. 3. లు – పెక్కు ప్రతులు.
4. ప్రీతితో – ఆ.క ; నిచ్చలుఁ – ఔ.న. 5. నది – అ.పం.ఐ.బ.య.సం.

233 1. తి వడసి – ఋ ఔ. 2. యథార్థప్రదేశంబుల — న.బ.ల ; యథార్థచిత్ర– ఖ.భాసం.య.ర ; రుచిర ప్రదేశంబుల – గ$_{1}$.చ.ద.వీ.శ.ష. 3. విశ్రమింపుచు – ఎ.ఔ. 4. వన — పెక్కు ప్రతులలో లేదు. 5. భవనంబున — ల. 6. మంద స్మితసురభి — కొన్ని ప్రతులు. 7. తంబులు పై వీచుచుండగ – ఋ.ఓ.

-: అగ్నిదేవుఁడు ఖాండవసమీపమున విహరించుచున్న కృష్ణార్జునుల కడకు వచ్చుట :-

సం. 1-214-29

234 మాలిని. అసితపథుఁడు విప్రుండై మహాక్రాంతలీలన్
మసృణకపిలకేశశ్మశ్రు లొప్పంగఁ దేజం
బెసఁగ [1]ముదముతో నయ్యుద్దలన్ డాయ వచ్చెన్
వసునిభు లగువారిన్ వాసవిన్ వాసుదేవున్.

235 వ. వారు నవ్విప్రు నతిభక్తిం బూజించిన వారలకు నవ్విప్రుం డిట్లనియె.

236 క. ఏ నమితభోజనుండ న, హీనాగ్నిబలుండ నాకు నిష్టాన్నము స
మ్మానముగఁ బెట్టుఁడో పుదు,[1]రేని [2]సుతృప్తుండ నగుదు నే న ట్లయినన్.

237 వ. అనిన నీ[1]కెద్ది భోజనం బిష్టంబు దానిన పెట్టెద మడుగు మనిన వారికి
నవ్విప్రుం డిట్లనియె.

238 ఆ. అగ్ని నేను నాకు నాహార మయ్యెంద్రు, ఖాండవంబు [1]దీనిఁగాల్పఁగడఁగి
[2]యెగువఁబడితి ముంద రింద్రుపంచిన మహా, దారుణాంబుధరశతంబుచేత.

239 వ. తక్షకుండను పన్నగేంద్రుఁడింద్రున కిష్టసఖుండ[1]యి ఖాండవంబు[2]నం
దుండుటం జేసి దీని నమృతంబు రక్షించు[3]న ట్లతిప్రయత్నంబున నింద్రుండు
రక్షించుకొనియుండు నది నిమిత్తంబుగా సర్వ[4]సత్త్వంబులు నిందు సుఖం

234 1. ప్రియముతో — ల.

236 1. రేనిని దృప్తుండ — చ.ర.శ ష ; రేనియుఁ దృప్తుండ — ఏ ఔ. 2. సతృప్తుండ — వా.

237 1 కెట్టిభోజనంబు - కొన్ని ప్రతులు.

238 1. దాని — కొన్ని ప్రతులు 2. యెగువఁ బడితి — పెక్కు ప్రతులు ; యెగవఁ బడితి — వా ; యెగువఁ బడితి ముందరేనింద్రుపంచిన దారుణాంబు — ర.

239 1. యిక్ఖాండవంబున — ర ; యిఖ్ఖాండవంబున—ల. 2. న నాశ్రయించియుండు— కొన్ని ప్రతులు. 3. చునదినిమిత్తంబుగా—కొన్ని ప్రతులు. 4 జంతువులు—ఖ.

బుండు మీరు మహాసత్త్వుల రక్షలాస్త్ర[5]విదుల రమరేంద్రుండు గావించు విఘాతంబులు మీయస్త్రబలంబున వారింప నోపుదు రేనును దీని [6]ననాకులంబున నుపయోగించి కృతార్థుండ నగుదు.

240 క. అని యగ్ని దేవుఁ డయ్యర్జున దామోదరుల శౌర్యశోభితులఁ బ్రియం బునఁ బ్రార్థించెను బలసూదనరక్షితఖాండవప్రదాహోత్సుకుఁడై.

241 వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె.

242 ఆ. ఏమి కారణమున నింద్రుఖాండవ మగ్ని, దేవుఁ డట్లు గాల్పఁ దివిరె దీని విప్రముఖ్య నాకు వినఁగ వేడుక యయ్యె, నెఱుఁగఁ జెప్పుమయ్య[1]యిదియు ననిన.

—: శ్వేతకియను రాజర్షి వృత్తాంతము :-

సం. 1-215-11 (అను 1-18)

243 వ. [1]జనమేజయునకు వైశంపాయనుం [2]డిట్లనిచెప్పెఁ దొల్లి శ్వేతకి యను రాజర్షి ఘృతసంపూర్ణదక్షిణానేకాధ్వరుండయి శతవార్షికసత్త్రి యాగంబు సేయ సమకట్టి ఋత్విజులం బ్రార్థించిన ఋత్విజు[3]లు నేము నిరం తరక్లేశంబున [4]కోపము నీవనవరతయజనశీలుండవు [5]నీకు నీశ్వరుండ యాజకత్వంబు సేయ నోపుంగాని యొరు లోపరని [6]విసివి పలికిన నాతండును గైలాసంబున కరిగి కైలాసవాసు నిఖిలలోకవంద్యు నిందుశేఖరు నీశ్వరునుద్దేశించి యుగ్రతపంబు సేసినఁ బరమేశ్వరుండు [7]ప్రత్యక్షంబయి వాని కిట్లనియె.

5. వేదులరు — కొన్ని ప్రతులు. 6. నిరాకులత్వంబున — ఖ.ర.

242 1 యిదియుననిన — పెక్కు ప్రతులు ; యిద్దచరిత — భాసం.వా.శ.

243 1. అనిన జనమేజయునకు - కొన్ని ప్రతులు. 2. డిట్లనియె — కొన్ని ప్రతులు. 3. లునునేము — అ.ఋ.ఎ. 4. కోర్వము — ఈ.ర. 5. నీయాజకత్వంబు నీశ్వరునకు సేయనోపుంగాని మేమోపమనిన — ఓ. 6. విసివి — కొన్నింట లేదు. 7. ప్రసన్నుండై — ఐ ; ప్రత్యక్షుండయి — చ.వి.శ ష.

244 క. శ్వేతకి నీతపము[1]నకేఁ, బ్రీతాత్ముఁడ నయితి నీకుఁ బ్రియ మెయ్యది వి
ఖ్యాతముగ నిత్తు దానిన, యాతత[2]మతి వేఁడు మనిన నన్నరపతియున్.

245 వ. దేవా నీప్రసాదంబున శతవార్షికసత్త్రియాగంబు చేసెద నాకు [1]నీవు ఋత్విజుండవు గావలయునని ప్రార్థించినం గరుణించి యాజకత్వంబు బ్రాహ్మణులకు [2]విధిదృష్టం బగుటం జేసి దాని నొరులకుఁ జేయం గాదు గావున నింక నీవు బ్రహ్మచర్యంబునఁ బండ్రెండేండ్లు నిరంతర[3]ఘృతధారం జేసి హుతాశనుఁ దృప్తుం జేయు మనిన వాఁడును బరమేశ్వరు పంచిన [4]విధంబున నగ్నితర్పణంబు సేసిన సంతుష్టుండై యీశ్వరుండు వాని పాలికి వచ్చి యప్పుడ [5]దుర్వాసు రావించి.

246 క. ఈతఁ డనవరతయజన, ప్రీతుం డీతనికి దురితభీతునకు మనః
ప్రీతిగ నార్త్విజ్యమ్ము మ,హాతేజోధికుఁడ చేయుమని [1]దయఁ బంచెన్.

247 వ. శ్వేతకియుఁ దనకు దుర్వాసుండు ఋషిగణంబు[1]లతో ఋత్విజుండుగా నభిమతంబయిన సత్త్రియాగంబు సేసె [2]నట్లా శ్వేతకి చేసిన. [3]నిరంతర [4]ఘృతధారాకారణంబున [5]నగ్నిదేవుండు దన కగ్నిమాంద్యంబును దేజోహీనతయు దప్పియు నైనఁ బితామహు పాలికిం జని తన శరీరస్థితి చెప్పినఁ బితామహుండును దాని నపరిమితఘృతోపయోగంబున నయిన మహావ్యాధిఁగా [6]నెఱింగి యగ్నిదేవున కిట్లనియె.

244 1 నకుం బ్రీతాత్ముఁడ — ల. 2. ముగ — కొన్ని ప్రతులు.

245 1. నీవు—పెక్కు ప్రతులలో లేదు. 2. విధికృతంబు, విధియుక్తంబు — అని పాఠములు. 3. ఘృతధార—ఖ $గ_1$ చ.ద.భాసం.పి.శ.ప ; ఘృతవసుధార — వా.శ. కొన్ని ప్రతులు. మూలము సతతం త్వాజ్యధారాభిః యది తర్పయసేఽనలమ్—పి పి యస్. ప్రతి. పుట 1416. 4. మార్గంబున — బొ. 5. దూర్వాసు — పెక్కు తాళపత్రప్రతులు ; దుర్వాసు — $గ_1$.చ.భాసం.వా.పి.శ.ప.

246 1. నియమించెన్ — ఋ.గ.

247 1. ల — పెక్కింట లేదు. 2. నట్టిశ్వేతకి - కొన్ని ప్రతులు. 3. నిరంతర — కొన్నింట లేదు. 4. ఘృతవసుధారా - వా. కొన్ని ప్రతులు; ఘృతధారా — చ.ద.పి.శ.ప. 5. నగ్నికి నగ్నిమాంద్యంబు — ఉ.ఐ.ఓ. 6. నెరింగి యిట్లనియె — పెక్కు ప్రతులు.

248 క. ఈవ్యాధి[1]యొంటఁ దీఱదు, దివ్యౌషధయుక్తమైన [2]దివిజవనంబున్
హవ్యాశన భక్షింపు మ,హావ్యాధిశమంబు దాన నగు నీ కనినన్.

249 క. చని ఖాండవంబుఁ [1]గాల్పఁగ, మొనసి మహాహస్తియూథములఁ బోని ఘనా
ఘనములచే బాధితుఁడయి, వనజజుకడ [2]కరిగి హవ్యవాహనుఁ డనియెన్.

250 వ. ఏను [1]మీయానతిచ్చిన విధంబున ఖాండవం బుపయోగింపం బోయి తద్రక్షకులు గావించు విఘాతంబులు వారింపనేరక [2]యేడుమాఱులు విఫల ప్రయత్నుండనైతి [3]నింక నెద్ది యుపాయంబు నాకు నెవ్విధంబున ఖాండవభక్షణం[4]బు [5]దొరకొను నని దుఃఖించిన యతనిం జూచి కమలభవుండు కరుణించి [6]భావికార్యం బప్పుడు దలంచి[7]యుఁ గొంతకాలంబునకు నరనారాయణులను నాదిమునులు నరలోకంబున దేవహితార్థం బర్జునవాసుదేవులయి జన్మించి యాఖాండవసమీపంబున విహరింతురు వారు భవత్ప్రార్థితులై తమ యస్త్రబలంబున నఖిలవిఘ్నంబుల నపనయించి నిరాకులంబున నీకు ఖాండవోపయోగంబు [8]ప్రసాదింతు రనిన నగ్నిదేవుండు గరంబు [9]సంతసిల్లి కమలజువచనం బవలంబంబుగాఁ బెద్దకాలంబుండి తద్వచనమార్గంబున నప్పుడు కృష్ణార్జునులం గని ఖాండవదహనార్థంబు ప్రార్థించిన నగ్నిదేవున కర్జునుం డిట్లనియె.

248 1. యిట్లుదీఱదు — వ. 2. దేవవనంబున్ — ఉ.

249 1. గాల్వఁగ — అ.ఆ.ఋ.ఖ. 2. కేగి — పెక్కు ప్రతులు.

250 1. మీరానతిచ్చిన — గ.గి$_1$.చ.జ.ద.శ.ష. 2. యేడుమాఱులు — గి$_1$.చ.ద.శ.ష. 3. నింకెద్ది — కొన్ని ప్రతులు; నింకేది — కొన్ని ప్రతులు. 4. బెన్నండు దొరకొను — కొన్ని ప్రతులు. 5. దొరకునని — ఖ.గి$_1$ చ.ట.బ.ల.శ.ష. 6. భావికాలకార్యంబు — చ.ద.పీ.శ.ష. 7. యు — కొన్ని ప్రతులలో లేదు. 8, నిత్తురని — ఋ.ప. 9. సంతోసిల్లి — అ.ఎ.ట.

—: అగ్నిదేవుండు కృష్ణార్జునులకుఁ జక్రకార్ముకాదు లొసంగుట :—

సం. 1-215-12

251 సీ. వారణహస్తానుకారంబు లగువారిధారలు గురియు దుర్వారఘోర
తరవారివాహప్రకరములు వారింప సుర[1]నివహంబుతో సురగణేశు
నైన నోర్వను[2]శక్తమైన మహాదివ్యశరసంచయము నాకపరిమితంబు
[3]గల దట్టిసాయకావలికి నాదగుభుజబలశీఘ్రసంధానములకుఁ దగిన

ఆ. ధనువు సర్వవహనఘనరథాశ్వములుఁగృష్ణునకు నాయుధములు నవఘ యిపుడు
లేమిఁజేసి చూవె[4]యీమహాకార్యంబు, [5]గడఁగకున్న వార మెడయిుఁజేసి.

252 వ. అనిన నగ్నిదేవుండును నప్పుడ వరుణుం దలంచి వానిం దనకు సన్నిహితుం జేసికొని తొల్లి [1]నీకు సోముండిచ్చిన బ్రహ్మనిర్మితకార్ముకంబు [2]నక్షయ తూణీర[3]యుగళంబును గంధర్వ[4]జహాయంబులం బూన్చిన రథంబు నియ్యతి రథుండయిన యర్జునున కిమ్ము మఱి చక్రంబును గదయును వాసుదేవున కిమ్మని పంచిన.

253 మ. అమరాహీంద్రవియచ్చరాదుల [1]కజేయం [2]బప్రధృష్యం బభే
ద్యము వజ్రస్థిరమన్యసాధనఖిదాదక్షంబునై సర్వలో
కమనోజ్ఞం బయి దివ్యమై వెలుఁగు నగ్గాండీవ [3]మన్ చాపర
త్నము నిచ్చెన్ వరుణుండు పార్థునకు నుద్యద్విక్రమోదాత్తసికిన్.

251 1. గణంబులతోడ – అ బు.గ్రి$_1$.చ.ద.శ.ప ; నికరంబుతో – అ.ఎ.ఔ.క.జ.డ. 2. శక్యమైన – ఆ.బు.ఐ.ఖ.న ల. 3 గలవట్టి – అ ఒ.క.ఖ.ట డ. 4. నీ – అ ఒ.ఓ.గ.జ.య 5 దొడఁగకున్న – భాసం.వీ.శ.ష. కొన్ని ప్రతులు ; దొడర – బు.స.

252 1 నీకు – పెక్కు ప్రతులలో లేదు. 2. నక్షయతూణీర – అ,ఆ.ఈ.బు.ఐ.క. గి.చ.శ.ష , నక్షయబాణతూణీర – వా.వీ. కొన్ని ప్రతులు. నక్షయతూణీరంబు లును—అని పాఠము. 3. యుగళం— పెక్కు ప్రతులలో లేదు ; 4. జ – పెక్కు ప్రతులలో లేదు

253 1 కజయ్యంబును – భాసం. 2. బప్రతర్క్యంబభే – వీ. 3. ముంజాపరత్నము– ఒ ఓ.క గ.ట.బ.య.ర ; మన్జాపరత్నము – ఖ.గ్రి$_1$.

254 వ. మఱియు బ్రతిపక్ష సంక్షయకరంబులయిన [1]యక్షయబాణంబులుగల తూణీరంబులును వివిధాయుధభరితంబై సింహాలాంగూల[2]కపిధ్వజ విరా[3]జమానంబై మహాంబుధరధ్వానబంధురంబై మనోవాయువేగసిత వాహవాహ్యమానంబై రణిత[4]రమణీయ మణికింకిణీకలాపాలంకృతంబై సకల దిగ్విజయాధిష్ఠానంబై యొప్పుచున్న దివ్యరథంబు నర్జునునకిచ్చి సహస్ర కర [5]సహస్రదుస్సహ [6]మహఃపటలభాసురంబగుచు దేవ దైత్యదానవ యక్షరాక్షస పిశాచోరగ ప్రశమనంబయి వెలుంగుచున్న సుదర్శనం బను చక్రంబును గౌమోదకి యను గదయును నారాయణున [7]కిచ్చె నట్లు సంప్రాప్తదివ్యచాపరథాయుధులయి యున్న నరనారాయణులం జూచి యగ్నిదేవుం డిట్లనియె.

255 క. ఘనభుజ యిది గాండీవం,బనఁ బరగిన ధనువు దీని నస్త్రావలి పె ల్చన తాఁకి భగ్నమగు స,త్యనుపమవజ్రాభి[1]హతశిలావలివోలెన్.

256 క. ఈరథ మప్రతిహతము స, మీరజవోపేతహయసమేతము దీనిన్ భూరిబలుఁ డెక్కి పోముఁడు, ధీరుండయి తొల్లి యెల్ల దిక్కు[1]ల నోడిచెన్.

257 క. ఈ చక్రము మధుసూదన, నీచేత విముక్తమగుచు నీరిపులఁ [1]గ్రియా మాచరులఁ జంపి క్రమ్మఱ, నీచేతికి వచ్చు దేవనిర్మితశక్తిన్[2].

254 1. యక్షయ్యాశరథులును — వా. కొన్ని ప్రతులు; యక్షయ బాణాదులు - ఓ. యక్షయ బాణంబులు గల తూణీరంబులను — చ.ద.వీ.శ.ష. 2. కపిధ్వజ — గి ద.భాసం.వీ.శ.ష, లాలిత గోలాంగూల - వా. కొన్ని ప్రతులు. 3. జితంబై — కొన్ని ప్రతులు. 4 రమణీయ — పెక్కు ప్రతులలో లేదు. 5. సహస్ర — ఎ బ. ప్రతులలో లేదు; సహస్రకిరణ దుస్సహ — ద.ష. 6. ప్రభాపటల — పెక్కు ప్రతులు. 7. కిచ్చిననట్లు — కొన్ని ప్రతులు.

255 1. హతినగావళిపోలెన్ — కొన్ని ప్రతులు.

256 1. లునోర్చెన్ — పెక్కు ప్రతులు; ల నొంచెన్ — మ; ల గెల్చెన్ - ల.స; లు గలిచెన్ — ఉ.ఐ.

257 1. క్రియాగోచరుల — ఎ.ప ఓ.ఔ.గ.జ డ. 2 దీని తరువాత ఈ గదయు సర్వ మాయాభేదనకారణంబై దైత్యదానవప్రాణాపహారణంబై యుండునని — అన వచనము. భాసం.ల.వీ ప్రతులందు కలదు.

-: కృష్ణార్జును లగ్నిహోత్రునిచే ఖాండవంబు దహింపఁజేయుట :-

సం. 1-216-28

258 వ. అని తత్ప్రభావప్రకారం[1]బు చెప్పినఁ గృష్ణార్జునులు సంతసిల్లి సన్నద్ధులయి రథంబెక్కి యగ్నిదేవుం జూచి సురాసురపరివృతుండయి సురపతి వచ్చినను జయింతు మింక శంకింపక ఖాండవదహనార్థం బుపక్రమింపు మనిన నగ్నిదేవుండు హర్షించి [2]తైజసంబయిన రూపంబు ధరియించి.

259 చ. పెడిలి సువర్ణపర్వతము పెక్కు[1]దెఱంగుల వ్రయ్యునట్టు ల
ప్పుడు వివిధప్రకారముల భూరిశిఖా[2]వలి ఖాండవంబున
గ్గడఁ గడుఁ బర్వఁగాఁ [3]బెఱిగి [4]కాల్పఁదొడంగె హుతాశనుండు [5]సే
ద్పడఁగ వనంబులోని మృగపక్షిభుజంగమభూతసంఘముల్.

260 వ. [1]అంత.

261 సీ. చక్రధరుం[1]డయ్యు జలరుహనాభుండు గాండీవధరుఁ[2]డయ్యుఁ బాండవుండు
నుండి రవ్వనమున [3]కుభయపార్శ్వంబులఁ దొల్లింటి[4]యట్టులు పెల్లురేఁగి
యనలంబు నార్పంగ నార్చుచుఁ బఱతెంచి వనరక్షకులు పార్థునిశితాస్త్ర
ధారల నపగతదర్పులై యరిగిరి యమ[5]సదనంబున కమితబలులు

ఆ. శిఖయు నుగ్రదీర్ఘజిహ్వలు సాఁచియు,ద్ధురసమీరణంబు తోడుసేసి
కొని [6]యుగాంతకాలకుపితానలాకారుఁ,డయ్యె ఖాండవమున[7]కద్భుత
ముగ.

258 1. బులు — కొన్ని ప్రతులు. 2. తేజోమయంబయిన — కొన్ని ప్రతులు.

259 1. విధంబుల — ఆ.జ.న.ల. 2. తతి — కొన్ని ప్రతులు. 3. బెరసి — గ$_1$.చ.ద.శ ; గణఁగి — న. 4. కాల్వదొడంగె — ఆ.ఋ.ఖ. 5. చేద్వడఁగ — ఐ.ఖ.గ$_1$.డ.శ.ష.

260 1. అంత — పెక్కింట లేదు.

261 1. డయి — గ$_1$.చ.భాసం.పీ ; శ.ష. 2. డయి పాండవుండు — గ$_1$.భాసం.పీ.శ.ష. 3. నుభయపార్శ్వ — న.పీ.శ.ష. కొన్ని ప్రతులు. 4. యట్లను బెల్లురేఁగి — ఆ.ఓ.క.చ.శ.ష. 5. సాదనంబున — ఖ. 6. యుగాంత్యకాల — పెక్కు ప్రతులు. 7. నద్భుతముగ — చ.ద.భాసం.పీ.శ.ష.

262 మ. ఘనధూమధ్వజదహ్యమాన [1]లవలీ కర్పూర తక్కోలచం
దన కాలాగరు సల్లకీ తరు[2]ల యుద్యద్ధూమ[3]ధూపానువా
స[4]న నొప్పెన్ సురభీకృతంబు లగుచున్ సంక్రీడమానామృతా
శనవిద్యాధరసద్విమానవితతుల్ సావిత్రవర్త్మంబునన్.

263 చ. జ్వలనశిఖాలియుఁ[?] విజయు [1]సద్విశిఖాలియుఁ జుట్టుముట్టినం
దలరి భయాకులంబులగు తద్వనజీవుల యార్తనాద[2]మం
దులియుచు నొక్కపెట్ట దివి నుద్గతమయ్యెనమందమందరా
చలపరివర్తన[3]ప్రసభసంక్షుభితార్ణవ [4]ఘోషఘోరమై.

264 క. [1]నెగయుడు నెగసి పిఱుందం, దగిలెడు [2]మిడుఁగుఱులచేత దగ్ధచ్ఛదమై
గగనమునఁ బఱవ[3]నోపక, ఖగనివహము వహ్నియంద [4]కడువడిఁ
బడియెన్,

265 క. తన తేజోజాలము ప్రర్విన దగ్ధములగు ననేకవిధ[1]దేహుల దే
హానికాయంబుల బహువిధ, తనువులు గలవాఁడపోలె దహనుం డొప్పెన్.

266 చ. అమితకృశానుదగ్ధ మగు నయ్యమరేం[1]ద్రువనంబులోని యు
త్తమసలిలాశయావళుల తప్తజలంబులయం దపేతజీ
వములయి తేలుచుండె [2]వరవారిచరంబులు వారిపక్షులుం
[3]గమరె నశేషకోకనదకైరవపంక్తులు శైవలంబులున్.

262 1. కదలీ — ఈ. 2 సముద్యద్ధూమ — ఋ.ల 3. ధూపాది — ఋ. 4. నబొల్చెన్ — ఋ

263 1. శస్త్ర — ఖ.వ. 2. మెందులియుచు — చ.ద వీ.శ.ష ; మట్లులియుచు — ఖ; మందొలయుచు — ల. 3. ప్రభవ — అ.గ.జ.ల ; ప్రళయ — న. 4. ఘోరఘోషమై — కొన్ని ప్రతులు

264 1. ఎగయుడు — కొన్ని ప్రతులు. 2. మిణుగురు — కొన్ని ప్రతులు. 3. నేరక — పెక్కు ప్రతులు 4. క్రమ్మర — ఆ.

265 1 జీవుల — ఉ.ఖ.

266 1. ద్రునికానలోని — వ. 2 వనచారి చయంబులు — ల ; ఘనవారి చరంబులు — ఋ.ఖ.న ; వనరాశిచరంబులు — గ. 3. గమిరె, గమిలె — అని పాఠములు.

267 క. అలుగు[1]లపడి ఖాండవమునఁ, గలయాశీవిషమహోరగము లెల్ల విషా
గ్నులు గ్రక్కుచు నత్యుగ్రా, [2]నల బహులజ్వాలలందు నాశము వొందెన్.

268 వ. అంత దేవతలెల్ల [1]మహావహ్నిశిఖాహతికిఁ [2]వెఱచి దేవేంద్రుపాలికిం బోయి ఖాండవంబునకైన యకాండప్రళయంబు సెప్పిన విని [3]యదరిపడి యింద్రుండు తటకరతు[4]ణాపేతు ననేకధారాధరనివహంబుతో [5]నతి త్వరితగతి ఖాండవంబునకు వచ్చి హుతాశనుమీఁద మహావారిధారలు గురియించిన.

269 క. ఆవారిధారలెల్ల మహావహ్ని శిఖాహతంబులయి శుష్కములై లావఱి నడు[1]మన యడఁగుటఁ, జావకుపయి నొక్కచినుకుఁ బడదయ్యె వడిన్.

270 క. ఉఱుముచు [1]మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నలుగడలఁ బడ నవారిత వృష్టుల్
గుఱుకొని కురియఁగఁ బంచెను. మఱియును నయ్యనలు మీఁద మఘువుం [2]డలుకన్.

267 1. లు — ఖ.ర. 2. నలతీవ్రతరార్చు లందనాశము వొందెన్ — న.స.

268 1. మహావహ్నిశిఖాహతికి — పెక్కు ప్రతులలో లేదు. 2. వనరి — న. 3. యుదరిపడి — ఐ ఒ ఓ ఖ.ట.డ వీ. 4. ణార్థంబుగా — చ ద శ.ష. 5. నతిత్వరితగతి — చ.ద.శ ష. ప్రతులలో లేదు

269 1. మనెయుడుగుచు — $గ_1$ ట.ద శ.ష ; మన యుడుగుడు — ఖ

270 1 మెఱయుచు, మెఱియుచు — ఆ.క.సం.$గ_1$.చ.ద్వి.శ.శక.ష. 2. డలుకన్ — ఇచ్చట 'స' ప్రతియందు అధిక పాఠము గలదు అంత నగ్నిదేవుండు వెఱచి యర్జునున కిట్లనియె.

కం. వానకు నోడుదు సకలో
ర్వీశాథా వజ్రికైన వెఱవఁగిరీటీ
వానసుమీ వానసుమీ
వానను నీవోర్వ నేను వాసవుగెలుతున్"

'ఆ' ప్రతియందు కొంత భేదముతో నిట్లున్నది.
"వాన సుమీ నన్నొడుచును
వానకునై వెఱతుఁగాని వాసవుగెలుతున్
అనిన నగ్నిదేవు నోడకుమని"

271 క. పాండుసుతుఁ[1]డంత నానా, కాండసహస్రముల[2]నేసి ఘనముగఁజేసెన్
ఖాండవ[3]గృహమున ఖండా, ఖండలధారలకుఁ దూఱఁ[4]గాకుండంగన్.

272 వ. [1]ఇట్లు కావించిన.

273 తే. దాని వెల్వడనేరక [1]తద్వనంబు, జీవులెల్లను పావకశిఖలఁజేసి
దగ్ధులగుచున్నఁ దక్షకతనయుఁ డశ్వసేనుఁడను [2]భుజంగము మగ్నిశిఖల
కపుడు.

274 ఆ. వెఱచి తల్లిఁదోఁకఁ గఱపించుకొని దివిఁ, బఱచు[1]వానిఁజూచి పార్థుఁ[2]డలిగి
వానితల్లి శిరముతోన తత్పుచ్ఛంబు, దునిసి యగ్నిశిఖలఁ దొరఁగనేసె.

